ఆంధ్ర మహాభారతము

సంశోధిత ముద్రణము

అరణ్యపర్వము

శాంతిపర్వము

భారత ప్రభుత్వ - ఆంధ్రప్రభుత్వముల
ధన సహాయముతో ముద్రితమైనది.
1972

294.5923
AND

C1

ANDHRA MAHABHARATAMU

CRITICAL EDITION

VOL. VI

SANTI PARVA

ANDHRA MAHABHARATAMU
(Critically edited for the first time)

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

Published with the financial assistance of the Government of India and the Government of Andhra Pradesh, by the Department of Telugu, Osmania University, Hyderabad – (India)
1972

2

AOUA105B153

శ్రీమదాంధ్రమహాభారతము

సంశోధిత ముద్రణము

ఆరవ సంపుటము

శాంతిపర్వము

శ్రీమదాంధ్రమహాభారతము

సంశోధిత ముద్రణము

కార్యవర్గ సంపాదకులు

ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం (అధ్యక్షులు)

ఆచార్య దివాకర్ల వేంకటావధాని

సలహా సంఘము

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి

శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి

భారత ప్రభుత్వ - ఆంధ్ర ప్రభుత్వముల

ధనసహాయముతో ముద్రితము

1972

ANDHRA MAHABHARATAMU

(Santi Parva)

Vol. VI

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10248

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
10248

Critically edited by

Prof. K. Lakshmi Ranjanam
Siromani Sri C. Rangacharyulu
Dr. K. V. Gopala Krishna Rao
Dr. M. Kulasekhara Rao

TELUGU DEPARTMENT
Osmania University
Hyderabad (India)
1972

FIRST EDITION
COPIES 3000
PRICE Rs. 15/- (Rupees Fifteen only)

T
294.5923
LAK

All rights Reserved

Printed at Andhra Writers' Co-operative Society Limited. Printing Press; 1-9-669.
Vidyanagar, Hyderabad - 44. A. P.

6

శ్రీమదాంధ్రమహాభారతము

సంశోధిత ముద్రణము

శాంతిపర్వము

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

సంపాదకులు

ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం
డాక్టరు కె. వి. గోపాలకృష్ణరావు

శిరోమణి శ్రీ చెలమచెర్ల రంగాచార్యులు
డాక్టరు మడుపు కులశేఖరరావు

తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయము
హైదరాబాదు
1972

ప్రథమ ముద్రణము
ప్రతులు : 3000
వెల. రూ. 15/ (పదిహేను రూపాయలు)

సర్వస్వామ్యములు
ఉస్మానియా విశ్వవిద్యాలయము వారివి

ముద్రాపకులు
ఆంధ్రరచయితల సహకారసంఘ ముద్రణాలయము
1-9-669, విద్యానగర్, హైదరాబాదు - 44
1 9 7 2

8

President of India

Southern Camp
Bolarum - A.P.

I am delighted to go through the volumes of Andhra Mahabharatha edited by Professor K. Lakshmi Ranjanam and other scholars. I wish this great work by these estimable persons and scholars every success.

Sd/-
(V. V. Giri)
9-10-69

వ్రాత తప్పువలన వాచకులకు
తప్పు గలిగెనేని తగిన యెడల
వలయు నక్షరములు వర్ణించి దిద్దుడీ
సుకవులైనవారు సురుచిరముగ.

VI Canto: The scribebegan copying Santiparva from Viswavasu Sravana Bahula 10 Thursday and completed it on Kartika Suddha 9 Thursday. Chapter headings are given on the lefthand side of the manuscript.

15. ౯. Andhra Sahitya Parishat, Kakinada - No. 172/15. Santi parva. Complete. Condition Fair. Leaves 148.

Ramanna, Karanam (village Accountant) of the village of Konduru copied the manuscript and handed over the copy with blessings to Raghava Reddi son of Mara Reddi who is moon to the ocean of family of Devaraya. Date Salivahana Saka 1730 Bahudhanya, Sravana Suddha Panchami (8-8-1807).

16. ౘ. Andhra Sahitya Parishat, Kakinada–No. 156/16. Santiparva. Incomplete. Ends with verse 572 in Sixth Canto. Condition Fair.

17. ౙ. Osmania University Library No. 588 Santiparva. Complete. Leaves 276. Damaged at the left side of the manuscript. Gandavarapu Bhagavanlu copied the manuscript for Sadu Mutyam who belonged to the village of Mangalapalli near Ibrahimpatnam (Vibhuramapatnam). Mention is made of Paidimarri Lingambhatlu of the same place to whom the copyist offers salutations. Date: Krodhi Kartika Bahula 10. The week day is not given.

18. ౚ. Sri Kanyaka Parameswari Devasthanam. Vayalpad, Chittor District- No. 192. Manuscript contains Stri, Santi,

Aranya Parvas. Complete. Leaves 23–172. Condition very good. Patibanda Pitchaiah copied Santi Parva for Polepalli Ramanna. Dates are given at the end of each parva. At the end of Santiparva the following details are given.

I Canto-Vikari Pushya Bahula Padyami Saturday.

II „ „ „ „ 8 (No week day)

III „ „ „ „ 30 Monday (Amavasya)

IV „ „ Magha Suddha 10 Wednesday (3-2-1840)

V „ „ Phalguna Suddha 7 Wednesday

VI „ „ Phalguna Bahula 2 Thursday.

19.ఌ. Sri Kanyaka Parameswari Devasthanam Vayalpad, Chittoor District-No. 194. Santiparva. Complete. 148 leaves. Condition very good.

20. ఠ. Tanjore Maharatta Serfoji Saraswati Mahal Library. Tanjore. No. 83/D. 114 Santiparva. Condition good.

Incomplete up to Fifth Canto. ize $18\frac{1}{2}$ x $1\frac{5}{8}$. Leaves 231 No date and no information about the scribe.

21. డ. T. M. S. S. M. Library Tanjore. No. M. 84/D. 115 Santi parva. Condition not good. Breaks off at 6th Canto 574 Verse. Incomplete. Size 18 x $1\frac{1}{4}$. Leaves 142. No date and no information regarding scribe.

22. ఢ. Theosophical Society Library, Adyar, Madras-No.75050 Santi parva. Incomplete 132 leaves, Condition fair. Manuscript also contains Anusasanika Parva. Ramalingayya son of Sadasivayya, grandson of Omaudur Mollu Yellappa copied for self. Date, Dundubhi Adi month 5 Sunday (18-7-1802)

23. ణ. Brown Readings (Green ink)

24. త. Brown Readings (Blue ink)

Governor of
Uttar Pradesh

Camp:
RAJ BHAVAN
Hyderabad
January 30, 1971

Osmania University, Telugu Department, is doing a monumental work in editing and publishing the ANDHRA MAHABHARATA, a greatest classic of the Telugus. They are verifying the text from many manuscripts and are making it an appropriate and correct version. Four volumes are already published and with four more volumes to be published, the scheme will be complete.

I commend the volumes published by the Osmania University to all the Libraries in the country where they want to keep Telugu books.

Sd/

(B. GOPALA REDDI).

—

Dr. R. Satyanarayan
B.A. (Osm); A.R.C.S.,
B. Sc. (Hons.), Ph.D. (Lond).
Vice-Chancellor.

OSMANIA UNIVERSITY
HYDERABAD-7, A. P.
INDIA

No. VCP-212 *Dated 24th February*, 1971

My dear Principal,

Subject: –Critical Edition of Andhra Mahabharata published by the University.

You may be will aware of the efforts of the Telugu Department of this University to bring out the much desired Critical Edition of Andhra Mahabharata, the foremost classic of Telugu Literature. The project achieved considerable success. Four volumes are already published and four more will come out in quick succession. The enclosed leaflet will give you details

As it is University publication and the first venture made by our University in the cause of the Telugu Language, I hope that you will appreciate the need for encouraging it by purchasing the volumes for College Library. It can be used even for prize purposes. I have pleasure in recommending the volumes of Telugu Mahabharata as a worthy publication.

Yours sincerely,

Sd/

(R. Satyanarayan),
Vice-Chancellor.

12

భద్రం కర్ణేభిః శృణుయామదేవాః ।
భద్రం పశ్యే మాక్షభి ర్యజత్రాః ॥

ధర్మార్థకామ మోక్షార్థైః
సమాస వ్యాసకీర్తనైః
తథా భారత సూర్యేణ
నృణాం వినిహతం తమః॥

ANDHRA MAHABHARATA
CRITICAL EDITION - VOLUME VI

PREFACE

The Editorial Board of the Andhra Mahabharata Project, Osmania University has pleasure in presenting to the Assemblies of Learned men of Andhra the VI volume of the Critical Edition consisting of Santi Parva. In an elaborate metaphor on Mahabharata, the great epic is compared to a mighty tree of which the Adiparva is the trunk, Bhishmaparva is the big branches, Karnaparva is flowers and Santiparva is the excellent fruit. In the Parva Sangraha Adhyaya the contents of this Parva are thus set forth "the twelfth Parva i.e. the Santiparva is a feast to the intellect, wherein king Yudhisthira deeply mourns the numerous close relatives that were slain in the mighty battle. In this Parva Bhishma, the old hero, lying on the arrow-couch expounds to Yudhisthira various Dharmas. The rules of political Science which should be known by all Kings desirous to know the art of Government, the rules of conduct for extraordinary situations; and the science of Divine Life which has been set forth in great detail. This Parva is the delight of wise men".

The description that santi Parva is the fruit of the tree of Mahabharata is very apt and justified. Apart from rules of conduct for special situations, the Santiparva is a mine of information on ancient Hindu Polity and Philosophy. It is true that

శాంతనవుడు రెండు మూడు మారులు పలికెను. అయినను పరాత్మవివేకశాలియైన దేవకీనందనుడు వేరుగా నిర్ణయించెను. దీనికి ఒకటి రెండు కారణము లూహింపవచ్చును. శ్రోతయైన ధర్మరాజు కన్న శ్రీకృష్ణుడు వయసునందు చిన్నవాడు. పిన్నవారు పెద్దవారికి ధర్మోపన్యాసముచేయుట అసంబద్ధము కాకపోయినను చూచువారికి వింతగా నుండును. తత్కాలీనక్షత్రియసమాజమునందు శాంతనవునికన్న వయోవృద్ధుడును, జ్ఞానమహితుడును లేకుండుట తెల్లము. కావున భీష్ముడు ధర్మజున కుపదేష్ట అగుటయే అత్యంత సముచితమని బుద్ధిశాలియైన శ్రీకృష్ణుడు నిర్ణయించెను.

మరియొక హేతువుకూడ యోచింపదగియున్నది. శ్రీకృష్ణుడు మోక్షధర్మవేత్తలలో అగ్రేసరుడైనను రాజధర్మమునందు నిశితానుభవము కలవాడుకాడేమో అను సందియము కలుగుచున్నది. ఆతడు మహాయోధ్ధ జీవితములో విశేషభాగము దుష్టశిక్షణమునందు గడుపవలసిన వాడాయెను. యాదవులకు రాజ్యార్హతయు లేకుండెను. కావున శ్రీకృష్ణునకుగల రాజధర్మానుభవము దేవవ్రతుని అపారానుభవముతో సరితూగదు. రెండు మూడు తరముల పర్యంతము భీష్ముడు కౌరవరాజ్యకర్ణధారి. శంతనుడు వయసుమీరినను వనితాభిలాషియైనట్లు కాన్పించును. చిత్రాంగదుడు యౌవనముననే మరణించెను. విచిత్రవీర్య ధృతరాష్ట్రులకాలమున భీష్ముడే రాజ్యమున పెద్ద. ఈ విధముగా రాజుకాకున్నను గాంగేయుడు మహారాజ్యసంవిధాతగా నెగడినవాడు. ఆయనకు రాజ ధర్మానుభవము అపారముగ సిద్ధించినది. మరియు ఎంతకాదన్నను సమకాలసమాజమునందు శ్రీకృష్ణుని యెడ కొందరకు ఒక అపోహ యుండెను. ఆయన పాండవపక్షపాతియనియు సమర్థుడయ్యును కురుపాండవులకు సంధి సమకూర్పలేదనియు ఒక విమర్శయుండెను. మహర్షి సంఘమునందుకూడ కొందరిట్లు తలచినవారు లేక పోలేదు. దీనికి ఉదాహరణము ఉదంకమహర్షి. ఈయన వృత్తాంతము అశ్వమేధపర్వమునందు వచ్చును. పక్షపాతబుద్ధియై కురుపాండవులకు సంధిగావింపక లోకక్షయకరమైన మహాసంగ్రామమునకు కారకుడయ్యెనని ఉదంకుడు శ్రీకృష్ణుని ఆతని సమక్షముననే విమర్శించి శపించుటకు ఉద్యుక్తుడయ్యెను. ఇట్టి ఉచితానుచితవిమర్శలకు దూరముగా నుండుటకై ధర్మరాజు ననుశాసించుటకు శ్రీకృష్ణుడు భీష్మునే ఒప్పించెను. శరీరవేదనయు, మానసిక వైకల్యమును, ఆకలిదప్పుల బాధయు లేకుండునట్లు ఆతడు గాంగేయు ననుగ్రహించెను.

శాంతిపర్వమునందలి విషయసామాగ్రి ఏమని సంగ్రహముగా నిర్దేశింపదగును. భారతదేశపు ప్రాచీనవిజ్ఞానమునకు వివృతభాండాగారము _ శాంతిపర్వము. దీనిలో ఇదియున్నది ఇదిలేదను మాటయేలేదు.

'యదిహాస్తి తదన్యత్ర _ యన్నేహాస్తి నకుత్రచిత్'

అను ప్రశంస ప్రధానముగ శాంతిపర్వమునకే తగియున్నది. దీనియందు

1. రాజధర్మవివరణము పుష్కలముగా కలదు. రాజ్యము లెట్లేర్పడినవి, దండనీతి ఆవిర్భావము, రాజులకుండవలసిన అర్హతలు, మంత్రి దండనాథాదుల యోగ్యతలు, రాజు బండారము నెట్లుసేకరింపవలెను, రాజ్యముచేయుట పాపహేతువుకాదా, దండ్యులను దండించు

టచే హింసాదోషముకలుగదా - మున్నగు పెక్కు సమస్యలు ఉత్థాపితములై పరిష్కరింప బడినవి.

2. సాంఘికవ్యవస్థ, వర్ణాశ్రమధర్మములు, గృహస్థ ధర్మప్రాముఖ్యము, ఉత్తమ విప్రు లెట్టి వారు, విప్రులు దండార్హులా, దానములు, పుణ్యక్షేత్రములు ఆపద్ధర్మములు.

3. ఆధ్యాత్మికతత్వము, సృష్టిక్రమము పంచమహాభూతములు, ప్రళయము, మృత్యుస్వరూపము, క్షరాక్షర వివేచనము, యోగము, సౌఖ్యము, శివపారమ్యము, విష్ణుపారమ్యము, వేదప్రామాణ్యము, యజ్ఞము, హింసాహింసలు, పెక్కు ఉపగీతలు, బ్రహ్మస్వరూపము. ప్రాప్తి.

4. పెక్కులౌకికనీతులు, పశుపక్ష్యాదుల కథలు. సంవాదములు, శాంతిపర్వములో సమగ్రములు కాని ప్రస్తావనలు ఆనుశాసనిక, అశ్వమేధపర్వములలోనికి కొనిరాబడినవి. అవి శాంతిపర్వమునకు అనుబంధము లన్నను తప్పులేదు. మహాభారతపర్వములలోని యెల్ల శాంతిపర్వమే పెద్దది. నన్నయభట్టు ప్రకారము శాంతిపర్వమునందు 14525 శ్లోకములుగలవు. మూలభారతమునుబట్టి దీనియందు 14732 శ్లోకములు కలవు. నన్నయ పరిగణనము మూలమునకు చాల సన్నిహితముగ ఉండుట గమనింపవచ్చును. శాంతిపర్వము మూలమునం దిట్లు ప్రశంసింపబడినది.

రాజ భిర్వేధత వ్యాప్తే సమ్యక్ జ్ఞాన బుభుత్సుభిః
ఆపద్ధర్మాశ్చ తత్రైవ కాలహేతు ప్రదర్శినః
యాన్ బుద్ధ్వా పురుషస్సమ్య క్సర్వజ్ఞత్వమ వాప్నుయాత్
మోక్షధర్మాశ్చ కథితా విచిత్రా బహువిస్తరాః

శాంతిపర్వము మూలభారతమునుబట్టి రాజధర్మ, ఆపద్ధర్మ, మోక్షధర్మములను మూడువిభాగములు కలిగియున్నది. పర్వసంగ్రహమునందు నన్నయభట్టుకూడ వీనిని నిర్దేశించియున్నాడు.

"ధర్మజునకు శరతల్పగతుండైన భీష్ముండు ధర్మవిదులైన రాజులకెల్ల హితంబుగా రాజధర్మంబులు, నాపద్ధర్మంబులు నేవాని నెఱింగిన సర్వజ్ఞానసంపన్నులగుదు రట్టి మోక్షధర్మంబులుఁ జెప్పుటయు" 1_1_57.

కాని రచనాప్రణాళికయందు తిక్కనసోమయాజి ఏకారణముననో ఈ త్రివిధవిభాగమును పాటింపలేదు. ఆయా విభాగముయొక్క సీమారేఖలు అంతస్పష్టముగాలేవని ఆయన భావించియుండనోపును. ఒక విభాగమునందు మరియొక విభాగముయొక్క అంశములు ప్రవేశించుచుండును. రాజధర్మ, ఆపద్ధర్మపర్వములు మైథిలీప్రతిలోను (బెంగాలీ), కొన్ని దాక్షిణాత్యప్రతులలోను వేరువేరుగా నిర్దేశింపబడలేదని భండార్కరు సంస్థవారు గుర్తించినారు. తిక్కనసోమయాజి ఈ సంప్రదాయమును పాటించి యుండును. మూలమునందు రాజధర్మపర్వము 1_128 అధ్యాయముల

ideas. They are like little canoes loaded with cargo more than they can carry comfortably. Add to this the numerous philosophical passages make the Santiparva a heavy fare for the reader. Fortunately the monotony is partly relieved by the presence of numerous stories and fables of animals, birds etc. which enrich the Santiparva. They are introduced to illustrate virtues and vices. The story of Chirakari, the young man who did a thing only after prolonged deliberation; the story of the faithful crane, Nadijangha; the pathetic story of the humane pigeons and the cruel hunter; the fable of the three fishes; the story of the intelligent mouse that baffled all its enemies and a number of other beautiful moral-bearing stories enliven the pages of this parva. Somayaji has a knack in narrating these interesting fables·

With the publication of Santiparva constituting the sixth volume of the Critical Edition, the Project may definitely be said to have sighted the other shore. Only two more volumes remain to be published. We are fortunate in receiving the blessings of no less a parsonage than Sri V. V. Giri, the President of the Indian Republic. We are equally encouraged by the message of Dr. B. Gopal Reddy, Governer, Uttar Pradesh. Much of the success which attended the Project may be put down to the active sympathy of successive Vice-Chancellors of Osmania University like Dr. D. S. Reddy and Dr. R. Satyanarayana. Some persons are eclipsed in office and out of office. Some shine in office and are eclipsed out of office. Some are effulgent in office and out of office. We are happy to state that Dr. D. Sadasiva Reddy-Garu adorns the last category of administrators. The successful completion of the Project is assured by the assumption of office by Sri N. Narotham Reddy, the present Vice-Chancellor. He is associated with the Project from its inception and advocated the wise policy that the Osmania University should finance the Scheme to consummation, seeking the aid of Central and State Governments at the same time.

This is not to say that the Project has no financial worries· They are there, staring bleakly at the Project. It is strongly hoped that the Government of Andhra Pradesh will in the near future sanction an additional grant of Rupees Two lakhs for the

final stages of the Mahabharata Project. It is also hoped earnestly that all Educational Institutions and Public Libraries in Andhra Pradesh would purchase these volumes and patronise their national epic. We are reminded of the significant observation of Poet Gurazada Appa Rao on patriotism "Country does not mean the physical earth on which people live, country means the men tnd women who live upon it". Similarly love of Telugu literature should include the love of standard books of that language.

I thank all our Editors who laboured over years to give shape to the Critical Edition. I hope that they will crown their efforts by sending in the special contributions on the various aspects of Andhra Mahabharata which we promised at the end of the IV volume. I am happy with the tiny office of the project. Kumari G. Sumathi and Kumari S. Yethirajavalli have been very helpful in editing work; Sri N. S. Sundareswara Rao furnishing Critical references and Sri Kamalakar Bagre pushing on the sale of volumes. If Mahabharat blesses all of them to worthy lives in the years to come, the list may include even the boy P. Krishna Rao who carries the sacred book here and there. We are obliged to the Andhra Writers' co-operative Society Printing Press for speedy printing of the Santiparva.

29-1-1972.

K. Lakshmi Ranjanam
Executive officer

Critical Apparatus

Santiparvamu

1. ఆ Andhra Sahitya Parishat, Kakinada. No. 173/15 - Santi parva. Palmleaf. Complete. 142 leaves. Condition Fair. No details of Scribe are given.

2. ఆ Andhra Sahitya Parishat, Kakinada. No. 133/15- Santi Parva. Palmleaf. Complete. Condition fair. 149 leaves. No details of the scribe are given.

3. ఇ Andhra Sahitya Parishat, Kakinada. No. 130/15. Santi Parva. Palm leaf. 228 leaves. Condition Fair. Gollapudi Veeresam copied Santi Parva completely on Pramoduta Chaitra Suddha 9 Friday(13-4-1810). There is an invocation to Sri Yenamadala Gopala Swami. The scribe probably belongs to Enamadala village.

4. ఈ Andhra Sahitya Parishat, Kakinada. No. 259/16 - Santi Parva. Complete. Condition good. 219 leaves. Jonnalagadda Kamayya, son of Vyasulu copied Santi Parva from the manuscript belonging to Maddikonda Pallam Raju for self on Rudhirodhgari Pushya Suddha 3 Monday (11-1-1864).

5. ఉ Andhra Sahitya Parishat, Kakinada. No. 129/15. Santi, Anusasanika Parvas. Santi complete in first 200 leaves. At the end of 2nd canto of Santi Parva it was mentioned that Venkatappa son of Sakala Rama Swamishetti copied it on Paridhavi Ashada Bahula 10. Since the week day is not given, it is not possible to fix the date.

6. ఊ Andhra Sahitya Parishat, Kakinada. No - 147/15. Santi, Anusasanika Parvas. Complete. 372 leaves. Santi Parva 1 - 210, but leaves are missing between 5th and 6th Cantos.

Condition fair. Story headings are given at the left hand side of the manuscript. Invocation to God Sri Lavanapuri Kesava and Amaralinga. The copyist may belong to the village of Lavanapuri which may be Uppuluru. Amaralinga may be God Amareswara of Amaravati, Guntur Dist. At the end of Anusasanika it is mentioned that Villi Ramanavya copied the manuscript for Akkappa on Salivahana Saka 1770 Vilambi Jyestha Bahula 12(19-6-1848) No week day is given. List of titles in Santhi Parva are given at the end of the manuscript.

7. ౨ Andhra Sahitya Parishat, Kakinada. No. 180/15. Santi Parva. Complete. Leaves 172. Condition good. No details of the scribe are given.

8. ౨ Andhra Sahitya Parishat, Kakinada. No. 138/15. Santi Parva. Complete. Good manuscript. No mistakes. Leaves 128. Condition Fair. Scribe and date: Vibhava Ashada Suddha 1? Wednesday (?9-6-1748) Ravu Kondaiah son of Papaiah, copied Santi Parva complete.

9. ౫ Andhra Sahitya Parishat, Kakinada. No. 37/15. Santi Parva. Complete and in good condition. Leaves 115. Leaf is as thin as Sri Tala. Letters very small and close. At the end of Santi Parva the following verse is found.

ఒకమాటు శాంతిపర్వము
సకలము వ్రాసినను వినిన చదివిన చాలున్
సకలాగమములు చదివిన
సుకృతులు చెందియు నరుండు సుజ్ఞాని యగున్.

10. ౬ Andhra Sahitya Parishat, Kakinada. No. 221/16 Santi Parva. Complete and condition good. 248 leaves. Malyala Papaiah son of Kamaraju is the scribe. Dates are given at the end of each parva.

I Canto, Paridhavi Aswija Suddha 15 Wednesday (27-17-1852)

II Canto, Paridhavi Aswija Suddha 2 Tuesday.

III Canto, Ananda Phalghuna Bahula 30 Sunday. 18th March 1855.

IV Canto, Pingala Aswija Suddha I Saturday. (19-9-1857)

V Canto, Pingala Kartika Suddha 15 Sunday.

VI Canto, Pingala Pushya Bahula 13 Monday.

Invocation to God Kukkuteswara with his divine consort Rajarajeswari Devi. There is a temple of God Kukkuteswara at Pithapuram, East Godavari Dist. The scribe may belong to Pithapuram.

11. ౬. Andhra Sahitya Parishat, Kakinada - No. 225/16. Santi Parva. Complete. 276 leaves. Insects damaged the leaves here and there. Nanduri Soma Raju, copied Santi Parva at the request of Vaddiparti Venkayya, who is like bee to the lotus feet of God Vishnu. He adopted as his original the manuscript written by Voleti Krishnayya and which was available with Chimalakonda Sastrulu garu.

There is mention of other dates also.

a) At the end of 1st Aswasa. Plavanga, Sravana Bahula 3 Saturday ?

b) At the end of 3rd Aswasa. Plavanga, Bhadrapada Bahula 6 Friday.

c) Plavanga Kartika Suddha 7 Monday. (15-11-1847)

12. ౭. Andhra Sahitya Parishat, Kakinada. 28/15. Santi Parva. Incomplete (Available upto Aswasa 6.336 Verse). Condition Fair. Writing close but clear: 106 leaves. Mode of writing good. Missing verses are written on the left hand side of the leaf. Velevela Subbarayudu copied Santi Parva for Medida Appanna. Dates are given at the end of each canto as follows:

I Sowmya Bhadrapada Suddha 10 (2 -9-1849) Jayavaram (Tuesday)

II Sowmya Aswija Suddha 10 Wednesday.

III „ Kartika Suddha 15 Wednesday.

IV „ Margasira Suddha 8 Saturday.

V „ Pushya Suddha 14 Friday.

13. ౯. Andhra Sahitya Parishat, Kakinada - No. 188/15 - Santi Parva. Complete in 212 leaves. Condition good but slightly damaged at the end. Following are the two invocatory Verses found at the beginning of Santiparva.

తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటినందన నీకు మ్రొక్కెదన్
ఫలితము సేయవయ్య నిను ప్రార్థనచేసెద ఏకదంత నా
వలపలిచేతి గంటమున వాక్కున నెప్పుడు బాయకుండుమీ
తలపున నిన్ను వేడెదను దైవగణాధిప శ్రీ గణాధిపా.
సాటోపార భటీకఠోరతర సంధ్యానృత్య కేళీనిరా
ఘాట ప్రౌఢ నిరూఢగూఢ పదరా ట్ర్రైవేయ భాస్వజ్జటా
జూటాంతర్విలు తత్తరంగ సుమనః స్రోతస్వినీ నిర్ఝర
వ్యాటీకోత్కట చాటు వాక్యవటిమన్ వర్ణించెదన్ శారదన్.

Pullabhotla Lakshminarayana copied the manuscript of Santiparva 6 cantos on Raudri Pushya Bahula 5 Thursday (31-1-1861) as offering to Lord Krishna.

14. ౩. Andhra Sahitya Parishat, Kakinada - No. 167/15. Santi Parva. Condition Fair. Complete. Leaves 227. Vakka-Lanka Pattabhiramudu son of Papaiah copied Santi Parva as fouud in the original. The following dates are found.

I Canto: Viswavasu Bhadrapada Bahula 5 Friday.

II Canto: Viswavasu Bhadrapada Bahula 12 Friday.

III Canto Viswavasu Aaswija Suddha 5 Saturday.

వ్రాల శబ్రలు తప్పులు
చాలంగలవేని శబ్దసంగతు లెరుగన్
గేలింబెట్టక నవ్వక
పోలంగా దిద్దరయ్య బుధజనులారా.

వ్రాత తప్పువలన వాచకులకు
తప్పు గలిగెనేని తగిన యెడల
వలయు నక్షరములు వర్ణించి దిద్దుడీ
సుకవులైనవారు సురుచిరముగ.

VI Canto: The scribebegan copying Santiparva from Viswavasu Sravana Bahula 10 Thursday and completed it on Kartika Suddha 9 Thursday. Chapter headings are given on the lefthand side of the manuscript.

15. ౫. Andhra Sahitya Parishat, Kakinada - No. 172/15. Santi parva. Complete. Condition Fair. Leaves 148.

Ramanna, Karanam (village Accountant) of the village of Konduru copied the manuscript and handed over the copy with blessings to Raghava Reddi son of Mara Reddi who is moon to the ocean of family of Devaraya. Date Salivahana Saka 1730 Bahudhanya, Sravana Suddha Panchami (8-8-1807).

16. ౬. Andhra Sahitya Parishat, Kakinada–No. 156/16. Santiparva. Incomplete. Ends with verse 572 in Sixth Canto. Condition Fair.

17. ౭. Osmania University Library No. 588 Santiparva. Complete. Leaves 276. Damaged at the left side of the manuscript. Gandavarapu Bhagavanlu copied the manuscript for Sadu Mutyam who belonged to the village of Mangalapalli near Ibrahimpatnam (Vibhuramapatnam). Mention is made of Paidimarri Lingambhatlu of the same place to whom the copyist offers salutations. Date: Krodhi Kartika Bahula 10. The week day is not given.

18. ౮. Sri Kanyaka Parameswari Devasthanam. Vayalpad, Chittor District- No. 192. Manuscript contains Stri, Santi,

Aranya Parvas. Complete. Leaves 23–172. Condition very good. Patibanda Pitchaiah copied Santi Parva for Polepalli Ramanna. Dates are given at the end of each parva. At the end of Santiparva the following details are given.

I Canto-Vikari Pushya Bahula Padyami Saturday.

II „ „ „ „ 8 (No week day)

III „ „ „ „ 30 Monday (Amavasya)

IV „ „ Magha Suddha 10 Wednesday (3-2-1840)

V „ „ Phalguna Suddha 7 Wednesday

VI „ „ Phalguna Bahula 2 Thursday.

19.ఙ. Sri Kanyaka Parameswari Devasthanam Vayalpad, Chittoor District-No. 194. Santiparva. Complete. 148 leaves. Condition very good.

20. ఙ. Tanjore Maharatta Serfoji Saraswati Mahal Library. Tanjore. No. 83/D. 114 Santiparva. Condition good.

Incomplete up to Fifth Canto. ize $18\frac{1}{2}$ x $1\frac{5}{8}$. Leaves 231 No date and no information about the scribe.

21. ఙ. T. M. S. S. M. Library Tanjore. No. M. 84/D. 115 Santi parva. Condition not good. Breaks off at 6th Canto 574 Verse. Incomplete. Size 18 x $1\frac{1}{4}$. Leaves 142. No date and no information regarding scribe.

22. ఙ. Theosophical Society Library, Adyar, Madras-No.75050 Santi parva. Incomplete 132 leaves, Condition fair. Manuscript also contains Anusasanika Parva. Ramalingayya son of Sadasivayya, grandson of Omaudur Mollu Yellappa copied for self. Date, Dundubhi Adi month 5 Sunday (18-7-1802)

23. ఙ. Brown Readings (Green ink)

24. ఙ. Brown Readings (Blue ink)

25. వా Vavilla Text Andhra Mahabharata.

26. వీ. Veeresalingam edition 1901.

27. శ. London Printed Edition.

28. ష. 1852 Printed Edition.

29. స. Vavilla Text Footnotes.

(For full descriptions of these symbols, please see the Introduction of Vol.I Adi & Sabhaparvas.)

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము

—(o)—

మహాభారతసంహితకు శాంతిత్రయము అనగా శాంతి, ఆనుశాసనిక, అశ్వమేధపర్వములు ఆత్మభూతమైనవి. అందును శాంతిపర్వము కొలికిపూసవంటిది. మహాభారతమునకు కురుపాండవుల కథ దేహ సదృశమైనది. అందలి ధర్మప్రపంచమే దాని ఆత్మసారము. సంగ్రామములెన్ని జరుగలేదు. మహావీరు లెందరు వానిలో పాల్గొనలేదు. ఎన్ని సమరాంగణములు లేవు. అవన్నియు మహాభారతయుద్ధమువలె అభ్యర్హితములు కాగలిగినవా? లేదు. ధర్మక్షేత్రమను పవిత్రనామము కురుక్షేత్రమునకే కలిగినది కాని ఇతర సమరాంగణములకు లభింపలేదు. కారణము సువ్యక్తమే. ఈ మహాయుద్ధము ధర్మసంరక్షణకొరకు జరిగినది. ధర్మపక్షము గెలిచినది. అయినచో ధర్మమనగా నేమి? దాని స్వరూపమెట్టిది? అను ప్రశ్నలకు సమాధానమింకను ఈయవలసియే ఉన్నది. ఇంతకు పూర్వపు పర్వములలో ధర్మమును గూర్చిన ప్రసంగములు. అప్పటప్పట వచ్చుచునే ఉండినవి. భవగద్గీతవంటి అమృతనిష్యందము రక్తనదులతో కలిసి జన్యభూమియందే జాలువారినది. కాని ఆ పర్వము లందుండిన రాగద్వేషవాతావరణములో పరమధర్మసంలాపములు మహాబధిరశంఖారావములైనవి. ధర్మస్వరూపమును విస్తరించుటకు అచ్చటయనువైన వాతావరణమును లేదు. అధికారముగల వక్తృశ్రోతలును కొరవడిరనియే భావింపవలెను. కావుననే భగవానుడు కృష్ణద్వైపాయనుడు ధర్మప్రపంచమునంతను తిరిగి క్రోడీకరించి అనుకూలమైన వాతావరణములో అర్హతములైన వక్తృశ్రోతల మూలమున లోకమునకు అందించియున్నాడు. ధర్మరాజ్యప్రతిష్ఠాపనమై ప్రజల మనస్సులు శాంతిభరితములైయున్నవి. మహావిజ్ఞానియైన శాంతనవుడు వక్త. శ్రోతనుగూర్చి భీష్ముడే ఇట్లు ప్రశంసించినాడు.

కామముననైన విపులార్థకారణమున
నైన భయముననైనను నపథవర్త
నంబునకుఁ జొరఁడెవ్వాఁడు నన్నునేమి
యడుగఁదలఁచె నాధర్మజుం డడుగు గాక.

12_2_151

యుధిష్ఠిరునకు ధర్మములు బోధింపుమని శ్రీకృష్ణుడు భీష్ము నేల నియోగించెను? మహాధర్మవేత్తయైన తానే ఈ కృత్యమునేల నిర్వహింపలేదు? శ్రీకృష్ణుడే ఈ గురుత్వమునకు అర్హతముదని

శాంతనవుడు రెండు మూడు మారులు పలికెను. అయినను పరాత్మవివేకశాలియైన దేవకీనందనుడు వేరుగా నిర్ణయించెను. దీనికి ఒకటి రెండు కారణము లూహింపవచ్చును. శ్రోతయైన ధర్మరాజు కన్న శ్రీకృష్ణుడు వయసునందు చిన్నవాడు. చిన్నవారు పెద్దవారికి ధర్మోపన్యాసముచేయుట అసంబద్ధము కాకపోయినను చూచువారికి వింతగా నుండును. తత్కాలీనక్షత్రియసమాజమునందు శాంతనవునికన్న వయోవృద్ధుడును, జ్ఞానమహితుడును లేకుండుట తెల్లము. కావున భీష్ముడు ధర్మజున కుపదేష్ట అగుటయే అత్యంత సముచితమని బుద్ధిశాలియైన శ్రీకృష్ణుడు నిర్ణయించెను.

మరియొక హేతువుకూడ యోచింపదగియున్నది. శ్రీకృష్ణుడు మోక్షధర్మవేత్తలలో అగ్రేసరుడైనను రాజధర్మమునందు నిశితానుభవము కలవాడుకాడేమో అను సందియము కలుగుచున్నది. ఆతడు మహాయోధ్ధ జీవితములో విశేషభాగము దుష్టశిక్షణమునందు గడుపవలసిన వాడాయెను. యాదవులకు రాజ్యార్హతయు లేకుండెను. కావున శ్రీకృష్ణునకుగల రాజధర్మానుభవము దేవవ్రతుని అపారానుభవముతో సరితూగదు. రెండు మూడు తరముల పర్యంతము భీష్ముడు కౌరవరాజ్యకర్ణధారి. శంతనుడు వయసుమీరినను వనితాభిలాషియైనట్లు కాన్పించును. చిత్రాంగదుడు యౌవనముననే మరణించెను. విచిత్రవీర్య ధృతరాష్ట్రులకాలమున భీష్ముడే రాజ్యమున పెద్ద. ఈ విధముగా రాజుకాకున్నను గాంగేయుడు మహారాజ్యనంవిధాతగా నెగడినవాడు. ఆయనకు రాజ ధర్మానుభవము అపారముగ సిద్ధించినది. మరియు ఎంతకాదన్నను సమకాలసమాజమునందు శ్రీకృష్ణుని యెడ కొందరకు ఒక అపోహ యుండెను. ఆయన పాండవపక్షపాతియనియు సమర్థుడయ్యును కురుపాండవులకు సంధి సమకూర్పలేదనియు ఒక విమర్శయుండెను. మహర్షి సంఘమునందుకూడ కొందరిట్లు తలచినవారు లేక పోలేదు. దీనికి ఉదాహరణము ఉదంకమహర్షి. ఈయన వృత్తాంతము అశ్వమేధపర్వమునందు వచ్చును. పక్షపాతబుద్ధియై కురుపాండవులకు సంధిగావింపక లోకక్షయకరమైన మహాసంగ్రామమునకు కారకుడయ్యెనని ఉదంకుడు శ్రీకృష్ణుని ఆతని సమక్షముననే విమర్శించి శపించుటకు ఉద్యుక్తుడయ్యెను. ఇట్టి ఉచితానుచితవిమర్శలకు దూరముగా నుండుటకై ధర్మరాజు ననుశాసించుటకు శ్రీకృష్ణుడు భీష్మునే ఒప్పించెను. శరీరవేదనయు, మానసిక వైకల్యమును, ఆకలిదప్పుల బాధయు లేకుండునట్లు ఆతడు గాంగేయు ననుగ్రహించెను.

శాంతిపర్వమునందలి విషయసామాగ్రి ఏమని సంగ్రహముగా నిర్దేశింపదగును. భారతదేశపు ప్రాచీనవిజ్ఞానమునకు వివృతభాండాగారము - శాంతిపర్వము. దీనిలో ఇదియున్నది ఇదిలేదను మాటయేలేదు.

'యదిహాస్తి తదన్యత్ర - యన్నేహాస్తి నకుత్రచిత్'

అను ప్రశంస ప్రధానముగ శాంతిపర్వమునకే తగియున్నది. దీనియందు

1. రాజధర్మవివరణము పుష్కలముగా కలదు. రాజ్యము లెట్లేర్పడినవి, దండనీతి ఆవిర్భావము, రాజులకుండవలసిన అర్హతలు, మంత్రి దండనాథాదుల యోగ్యతలు, రాజు బండారము నెట్లు సేకరింపవలెను, రాజ్యముచేయుట పాపహేతువుకాదా, దండ్యులను దండించు

టచే హింసాదోషముకలుగదా - మున్నగు పెక్కు సమస్యలు ఉత్థాపితములై పరిష్కరింప బడినవి.

2. సాంఘికవ్యవస్థ, వర్ణాశ్రమధర్మములు, గృహస్థ ధర్మప్రాముఖ్యము, ఉత్తమ విప్రు లెట్టి వారు, విప్రులు దండార్హులా, దానములు, పుణ్యక్షేత్రములు ఆపద్ధర్మములు.

3. ఆధ్యాత్మికతత్వము, సృష్టిక్రమము పంచమహాభూతములు, ప్రళయము, మృత్యుస్వరూపము, క్షరాక్షర వివేచనము, యోగము, సౌఖ్యము, శివపారమ్యము, విష్ణుపారమ్యము, వేదప్రామాణ్యము, యజ్ఞము, హింసాహింసలు, పెక్కు ఉపగీతలు, బ్రహ్మస్వరూపము. ప్రాప్తి.

4. పెక్కులౌకికనీతులు, పశుపక్ష్యాదుల కథలు. సంవాదములు, శాంతిపర్వములో సమగ్రములు కాని ప్రస్తావనలు ఆనుశాసనిక, అశ్వమేధపర్వములలోనికి కొనిరాబడినవి. అవి శాంతిపర్వమునకు అనుబంధము లన్నను తప్పులేదు. మహాభారతపర్వములలోని న్లల శాంతిపర్వమే పెద్దది. నన్నయభట్టు ప్రకారము శాంతిపర్వమునందు 14525 శ్లోకములుగలవు. మూలభారతమునుబట్టి దీనియందు 14732 శ్లోకములు కలవు. నన్నయ పరిగణనము మూలమునకు చాల సన్నిహితముగ ఉండుట గమనింపవచ్చును. శాంతిపర్వము మూలమునం దిట్లు ప్రశంసింపబడినది.

రాజ ధిర్వేధత వ్యాస్తే సమ్యక్ జ్ఞాన బుభుత్సుభిః
ఆపద్ధర్మాశ్చ తత్రైవ కాలహేతు ప్రదర్శినః
యాన్ బుద్ధ్వా పురుషస్సమ్య క్సర్వజ్ఞత్వమ వాప్నుయాత్
మోక్షధర్మాశ్చ కథితా విచిత్రా బహువిస్తరాః

శాంతిపర్వము మూలభారతమునుబట్టి రాజధర్మ, ఆపద్ధర్మ, మోక్షధర్మములను మూడువిభాగములు కలిగియున్నది. పర్వసంగ్రహమునందు నన్నయభట్టుకూడ వీనిని నిర్దేశించియున్నాడు.

"ధర్మజునకు శరతల్పగతుండైన భీష్ముండు ధర్మవిదులైన రాజులకెల్ల హితంబుగా రాజధర్మంబులు, నాపద్ధర్మంబులు నేవాని నెఱింగిన సర్వజ్ఞానసంపన్నులగుదు రట్టి మోక్షధర్మంబులుఁ జెప్పుటయు" 1_1_57.

కాని రచనాప్రణాళికయందు తిక్కనసోమయాజి ఏకారణముననో ఈ త్రివిధవిభాగమును పాటింపలేదు. ఆయా విభాగముయొక్క సీమారేఖలు అంతస్పష్టముగాలేవని ఆయన భావించియుండనోవును. ఒక విభాగమునందు మరియొక విభాగముయొక్క అంశములు ప్రవేశించుచుండును. రాజధర్మ, ఆపద్ధర్మపర్వములు మైథిలీప్రతిలోను (బెంగాలీ), కొన్ని దాక్షిణాత్యప్రతులలోను వేరువేరుగా నిర్దేశింపబడలేదని భండార్కరు సంస్థవారు గుర్తించినారు. తిక్కనసోమయాజి ఈ సంప్రదాయమును పాటించి యుండును. మూలమునందు రాజధర్మపర్వము 1_128 అధ్యాయముల

వరకును, ఆపద్ధర్మపర్వము 129_167 వరకును, మోక్షధర్మపర్వము 168_353 అధ్యాయముల వరకును వ్యాపించి యున్నవి. తెలుగుభారతమునందు 12_1_335 వచనమునందు రాజధర్మ ఆపద్ధర్మ ప్రశంసకలదు.

శాంతిపర్వముమీద పెక్కు వ్యాఖ్యలు సంస్కృతమునందు కలవు. అందును మోక్షధర్మ పర్వము బహుళ పఠన పాఠన వ్యవహారమునందున్నది. మహాభారత వ్యాఖ్యలలో పేర్కొనదగినవి:

1. అర్జునమిశ్రుని భారతార్థదీపిక
2. నీలకంఠుని భారతభావదీపిక
3. పరమానంద భట్టాచార్యుని మోక్షధర్మటీక
4. విద్యాసాగరుని వ్యాఖ్యాన రత్నావళి. (ఇది మోక్షధర్మ విభాగమునకే కలదు)
5. వాదిరాజుని లక్షాలంకారము– (ఇది శాంతిపర్వమున కంతకును వ్యాఖ్య).
6. దేవబోధుని జ్ఞానదీపిక
7. విమలబోధుని దుర్ఘటార ప్రకాశిని (ఇది శాంతిపర్వము నంతను వ్యాఖ్యానించుచున్నది.)

భారతము లక్ష్మీపతిసోమయాజి 'మహాభారత కూలంకష' వ్యాఖ్యయు, తెలుగునందు నేలటూరి పార్థ సారథిఅయ్యంగారి ఆమ్నాయకళానిధి వ్యాఖ్యయు తెలియవచ్చుచున్నవి.

యుద్ధమునందుపడిన భీష్ముడు కురుక్షేత్ర సమీపమున శరతల్పగతుడై యుండెను. ఇది దృషద్వతి సరస్వతీనదుల ఉపకంఠము. హస్తినాపురము గంగానదిపై నుండెను. ధర్మరాజు మున్నగువారు ప్రతిదినమును హస్తినాపురమునుండి బయలుదేరి భీష్ముని యుపదేశము విని రాత్రికి మరల వచ్చుచుండినట్లు చెప్పబడినది. కురుక్షేత్రము - హస్తినాపురముల నడుమ దూరము 100 మైళ్ళని భండార్కరు ప్రతిలో వివరింపబడినది. భీష్మునకు సమ్మర్ధము వలన శ్రమ కలుగకుండు టకై ధర్మరాజు పరిమితజనమునకే ఆయనవద్దకు పోవుటకు అనుమతినిచ్చెను. 12-2-129,130.

శాంతిపర్వము - వృత్తాంతసంగ్రహము

ధర్మరాజు మనోవేదన

మహాభారతయుద్ధము ముగిసిన తరువాత పాండవులు గంగాతీరమున విడసి సంగ్రామ మృతులకు ధర్మోదకములు విడిచి ఆశౌచము నపనయించుటకై ఒకమాసముండిరి. జ్ఞాతివధమునకే మిక్కిలి కుందుచున్న ధర్మరాజునకు కర్ణుడు కౌంతేయుడను విషయము తెలిసి యాతని పశ్చాత్తాప మునకు మేరలేకుండెను. నారదాది మహర్షు లందరును ధర్మవిజయము సాధించిన యుధిష్ఠిరుని అభినందించుటకు వచ్చిరి. కాని యా రాజు వారి యభినందనములకు ప్రమోదిల్లక సకల బంధు

వినాశన మొనర్చిన తనకు రాజ్యస్వీకారము సమ్మతము కాదనియు, గృహమును రోసి వనమునకు పోయి పరివ్రాజకచరితముచే బంధువధ పాపమునకు ప్రతిచర్యచేయుదుననియు దుఃఖముతో పలికెను. ఆతని మనస్సు కలకతేర్చి రాజ్య స్వీకారమున కాతనిని సుముఖునిగా చేయుటకై మహర్షులును ఆతని తమ్ములును, ద్రౌపదియు, శ్రీకృష్ణుడును ఎన్నియో విధముల ప్రసంగించిరి. యుధిష్ఠిరుని ఇప్పటి చిత్తవృత్తి ఇట్లున్నది.

మనకేటి రాజ్య మొండొక
జనపదమున కేఁగి భైక్షచర్యావిధి జీ
వనము నడిపికొని యుండుద
మనఘా యట్లయిన సుఖుల మవుదము సుమ్మీ. 12-1-43

క్షత్రియునకు వేదబుద్ధి తగదనియు మహాసంగ్రామములో విజయము సాధించి భిక్షావృత్తి నవలంభించిన లోకులు పరిహసింతురనియు కలిమికలిగిననే బంధువులు కలుగుదురనియు రాజైనవాడు అవసరమైనచో జ్ఞాతివధయైనను కావించి, రాజ్యమును పొంది యజ్ఞాది కర్మలచే దేవతల నారాధించుట వేదమతమనియు - ఈ మున్నగు హితవచనములచే యర్జునుడు అన్న మనస్సును తేర్పయత్నించెను. భీముడు ఘరికొంత నిశితముగ అగ్రజుని మందలించి ప్రజాపాలనోన్ముఖుని జేయ భాషించెను. "హింసవలన దోషంబు గలుగునను శంకకు పనిలేదు. పరులను వధింపక ఏమహారాజులు రాజ్యము చేయగలిగెను" అనెను. కర్ణుడును కౌరవసోదరులును నిండుసభయందు తనకు చేసిన యవమానము నుగ్గడించి అట్టివారిని దండించుట పాపమేలయ్యెనని ద్రౌపది పలికెను. భైక్షమాచరించుట మహారాజునకు తగదనియు ఈ సందర్భమున జనకమహారాజునకును ఆతని సతీమణికిని జరిగిన సంవాదమును తెల్పి యర్జునుడు గృహస్థధర్మమును ప్రశంసించెను. దేవస్థానుడను మహర్షి కర్మత్యాగముకన్న కర్మాచరణమే ప్రశస్తమని ధర్మజు నొప్పింప జూచెను. రాజుదండనీతి పరుడగుట ఉత్తమధర్మమని నుడువుచు పారాశర్యమహర్షి శంఖలిఖితులను సోదరమునుల వృత్తాంతము నుపన్యసించెను. నరునకు సుఖదుఃఖములు, బంధులాభవినాశములు కాలాధీనములై సంభవించు ననియు కావున వానికై మోదవిషాదములొందుట తగదని చప్పు జనకఅశ్మక సంవాదమును కూడ వ్యాసమునీంద్రుడు ధర్మజునకు వచించెను. మరణమనునది సర్వజీవసామాన్యమనియు పృథివియందు ప్రసిద్ధిచెందిన షోడశమహారాజులు కూడ మృతులైరి కావున రణనిహతులైన బందుగుల గూర్చి వగవలదని శ్రీకృష్ణుడు భాషించెను. ఎవరెంతగా చెప్పినను ధర్మరాజు నావరించిన మనోవైక్లబ్యము తొలగదయ్యెను. "రాజ్యంబును ధర్మచర్యయు బరస్పరవిరుద్ధంబులయినట్లున్నవి" అని యా రాజు పలికెను. అయునచో భీష్మునివద్ద ధర్మాధర్మములు తెలియుమని కృష్ణద్వైపాయనుడు హితబోధ చేసెను. చ్యవనుడు, మార్కండేయుడు, వసిష్ఠుడు మున్నగు మహనీయుల వలన గాంగేయుడు ధర్మప్రపంచము నంతను అధ్యయనము చేసెను. అయనను ఉపాసింపుమని అందరును చెప్పగా యుధిష్ఠిరుడు వల్లెయనెను.

ధర్మరాజు పట్టాభిషేకము

మునివాక్యములవలన కలకదేరిన మనస్సు గలవాడై భూభారవహనమునకు ధర్మజు డున్ముఖు డయ్యెను అప్పుడు వారందరును గంగాతీరమునుండి హస్తినాపురమున కేగిరి. ప్రజల యానందము మిన్నుముట్టెను. యుధిష్ఠిరునకు పవనతనయుడు సారథియైరథము నడిపెను. అర్జునుడు వెల్ల గొడుగు పట్టెను. కవలు వింజామరలు వీచుచుండిరి. శ్రీకృష్ణుడు మహర్షిగణమును వెంటరాగా మహావైభవముతో వారు కరిపురము ప్రవేశించిరి. ధౌమ్యుడు వేదమంత్రములతో అగ్నిని ప్రేల్చెను. శ్రీకృష్ణుడు ధర్మరాజునకు రాజ్యాభిషేకము చేసెను. విప్రాశీర్వాదంబులు వెల్లు చెలగెను. ఇట్టి మహోత్సాహ సమయమున దుర్యోధనుని మిత్రుడగు నొక చార్వాకుడు మత్సరగ్రస్తుడై బ్రాహ్మణవేషముతో వచ్చి 'గురువులను బంధువులను నిర్దయగా సంహరించిన ఈ ధర్మజు డెట్టి ధర్మాత్ముడు' అని నిందించెను. కాని త్వరలోనే వాడు మాయావిగా గుర్తింపబడి విప్రశాపదగ్ధుడయ్యెను. పట్టాభిషేకానంతరము ధర్మనందనుడు బంధువర్గమును ప్రీతితో సంభావించెను. వృద్ధులగు గాంధారీ ధృతరాష్ట్రుల యోగక్షేమము విషయమై ప్రత్యేకశ్రద్ధ వహించెను. భీముని యువరాజుగా నిర్ణయించెను. ఆయవ్యయము లెరుగుటకు సంజయుని నియోగించెను. సేనల కొలందు లెరుగుటయు భృత్యులకు జీవితంబులు పెట్టుటయు నకులుని పరము గావించెను. సహదేవునిజూచి 'నీవు మదీయ గోపన పరుండవై సర్వావస్థలయందును మత్సమీపంబున నిల్చునది' అని పలికెను. ప్రజాహితతత్పరుడైన యారాజన్యుడెన్నియో ప్రతిష్ఠాపనములు గావించెను.

చలివందిరులును సత్రం
బులుఁ బెట్టించెను దటాకములు దేవగృహ
మ్ములుఁ గల్పించెను బంధు జ
నులకు సుగతియగుటకై వినుత భంగిన్నృపా. 12-1-333.

భీష్మ సందర్శనము

పట్టాభిషేకానంతరము శ్రీకృష్ణుడు ధర్మజుని భీష్మసందర్శనమునకై ప్రోత్సహించెను. 'సర్వ విద్యాధార భూతుడైన యాత డస్తమించినచో సకలజ్ఞానంబులు నన్నాశ్రయంబులై పొనుగువడును' అని త్వరపరచెను. అక్కడ భీష్ముడు శ్రీకృష్ణుని మహిమను యెరిగిన వాడగుటచే సాంఖ్యయోగాత్మకుడైన ఆ మహాపురుషుని వేదమంత్రభాషములచే స్తుతించుచుండెను. పాండవులును శ్రీకృష్ణుడును ఓఘవతీతీరమున శరతల్పగతుడై యున్న శాంతనవుని చేరి కుశల మడిగిరి. అచ్యుతుడు భీష్ముని ప్రశంసించిన విధము మిక్కిలి యుక్తముగా నున్నది. 'రాజవె రాగహీనుడవె' 12-2-103. అంతట ధర్మరాజు మహర్షుల యనుమతితో గాంగేయు నిట్లు పృచ్ఛించెను.

ధర్మవిదులు రాజు ధర్మస్వరూపుఁగాఁ
జెప్పవిందుఁ దద్యశేషవృత్తి

భరముగాఁదలంతు నరవర చెప్పవే
మున్నురాజ ధర్మముల తెఱంగు. 12–2–162

రాజధర్మము

తనకు మేలుకోరురాజు దేవతలను, భూదేవతలను మన్నించవలెను. ఉద్యోగము, దైవము రెండును కార్యసిద్ధికి మూలములు. ఆత్మజయముచేసి శీలవంతుడైన పృథ్వీపతియే మేలుకాంచును. అతడు దండనీతిని మెలుకువతో ప్రయోగింపవలెను. మేదినీపతి యతిమృదువును. అతికఠినుడును కారాదని బృహస్పతి మతము. రాజు దండమును ఇచ్చవచ్చినట్లు కాక 'పరీక్షా విశుద్ధి పూర్వకముగ' విధింపవలెను. 'బృహస్పతి, మహేంద్ర, భరద్వాజ ప్రముఖులగు రాజధర్మానుశాసకులు రాజత్వ మూలకారణంబు ప్రజాసంరక్షయ యనిరి' 12–2–193. అయినచో దండనీతి యావిర్భావ మెట్టిదని యుధిష్ఠిరు డడుగగా భీష్ముడిట్లు వివరించెను. కృతయుగమున (అనగా ఆదిమ కాలమున) జనులను శాసించు రాజనువాడు లేకుండెను. ప్రజలందరును అన్యోన్యరక్ష చేసికొనుచు నిర్మత్సరులై యుండిరి. తరువాత వారియందు రాగద్వేషములు ప్రబలుటచే వారు విశృంఖలవర్తను లైరి. అట్టిప్రజలను వారివారి నియతమార్గములందు నిలిపి నడుపుటకై బ్రహ్మదేవుడు దండనీతిని వివరించు బృహద్గ్రంథమును ఆవిష్కరించెను. అది మిక్కిలి పెద్దదియగుటచే విశాలాక్షుడు, ఇంద్రుడు, బృహస్పతి, శుక్రుడు మున్నగువారు దానిని సంక్షేపించి వేయి యధ్యాయముల శాస్త్రముగా రూపొందించిరి. ఏతచ్ఛాస్త్రవిధానంబున లోకంబు నడుపుటకు రాజనువాడు విష్ణుని యంశంబున అవతరించెను. 'అట్లగుటంజేసి దైవనిభుండగు రా జెల్లవారిచేతను మ్రొక్కుంగోనఁజాలు'. 12–2–216.

రాజ్యావతరణమును గూర్చి తత్వవివేచనము చేసిన పాశ్చాత్య చింతకులును ఇట్లే భావించుచున్నారు. రాజ్యమునందన్ని హక్కులును పౌరునివి. సువ్యవస్థ కొరకును అరాజకము కాకుండుటకును ఆతడు తన హక్కులలో కొన్నింటిని రాజను నామము ధరించిన వ్యక్తికి అర్పణ చేసినాడు. 'పరిశిష్టమైన స్వత్వము లన్నియు పౌరునివే' అని రూసో మున్నగువారి భావన. రాజరికము నాతడు 'Social contract' సాంఘిక ఒప్పందము అని భావించును. రాజుదైవాంశ సంభూతుడని మన ప్రాచీనులు భావించినట్లే పాశ్చాత్యులందును 'The divine right of King' అను వాదము మధ్యయుగాంతము వరకును ప్రచారములో నుండెడిది.

తదనంతరము భీష్ముడు ధర్మజునకు వర్ణాశ్రమధర్మములను వివరింప మొదలిడెను. అన్నివర్ణములవారికిని కోపము లేకుండుట, సత్యప్రియత్వము, నిజదారపరత్వము, శుచిత్వము, అద్రోహము అనునవి నియతధర్మములని నుడివెను. దమము అధ్యయనము బ్రాహ్మణున కవశ్యధర్మములు. అనురాగముతో ప్రజలను పాలించుట, విగతభీకుడై సమరముచేయుట నృపధర్మములు. శుద్ధార్జనమున ధనము సంచితము చేయుట, పసుల రక్షించుట వైశ్యధర్మములు. ఈమూడు వర్ణముల వారిని సేవించుట శూద్ర ధర్మము. త్రైవర్ణికులకును యజ్ఞము పరమధర్మము.

గురుశుశ్రూష, ఆగమాధ్యయనము, బ్రహ్మచారికి చెప్పబడినవి. నిజదారపరత్వము, తాల్మి, దేవపిత్రతిథిపూజలు, సకలాశ్రమములవారిని యథాశక్తి పోషించుట యనునవి గృహస్థుని విధులు. భార్యయు తానును గూడి కాని, తానొంటరిగాకాని మహారణ్యమునకు పోవుట, మానాహం కృతులూడ్చుట, తాపసశాస్త్రములు చదువుట వానప్రస్థుని వర్తనము. ఎక్కడైనను నిల్చుచు ఆకటికి నేమేని భుజించుచు, ఇంద్రియ జయము కలిగి నిందాస్తుతులయందు తుల్యవృత్తియగుట పరివ్రాజకుని విధము.

ప్రజాధర్మము

'ప్రజలెట్టివారు కావలెను' అని యుధిష్ఠిరు డడుగగా గాంగేయుడు చెప్పెను. ఉత్తమగుణ శోభితుడైన వ్యక్తిని రాజుగాచేసికొని, ఎల్లకార్యములను తన్ముఖమున జేయుచు సుఖ ముండవలెను. రాజనువాడు లేకున్నచో జనులు దుశ్చేష్టితులై చిన్న చేపలను పెద్ద చేపలు తినునట్లు అన్యోన్యము హింసింతురు. వా రన్యోన్యదారహరణము చేయుదురు. కృషియు, బేహారము, గోరక్షణము నశించును. ఒకాప్పుడు జనులు భూపాలకుడు లేకుండ ఉండిరి. శాంతియు, ధర్మమును రూపుమాసెను. ప్రజలు దురపిల్లి బ్రహ్మదేవుని తమకొక ఉత్తమనృపుని ఇమ్మని వేడిరి. ఆయన మనువును ఈ కార్యమునకై నియోగించెను. మనువు దానికి ఉత్సహింపలేదు. అప్పుడు ప్రజలందరును ఆతనిని ప్రార్థించిరి. తమ పశువులయందును, పసిడియందును ఏబదవ భాగమును, ధాన్యమునందు పదవ భాగమును బండారమున కిత్తుమనియు, శస్త్రోపజీవులందరు ఆతని వశమై యుందురనియు, తామందరు ఆతనిని అనుసరించి నడతు మనియు వాగ్దానము చేసియొప్పించిరి. ఈయుపాఖ్యానముచే దండధారియగు నృపాలుడు లేకుండుట ఎంత అనర్థదాయకమో విదితమగుచున్నది. రాజును ప్రజలు ఎన్నుకొనుచుండిరో, లేక రాజత్వము వంశానుగతముగానుండెనో శాంతనవుడు వివరింప లేదు. రాజునకు ప్రజశరీరమనియు, రాజు ప్రజకాత్మయనియు భీష్ముడు చక్కగా చెప్పెను.

రాజ్యరక్షణము

రాజు మొదల తన్నుతాను జయించి అనగా, ఇంద్రియనిగ్రహము సాధించి ప్రజారక్షణకు పూను కొనవలెను. ఆరామాది నిజసంచారస్థలములకును, దేశసంధులకును, నగరమునకును రాజు రక్ష యొనర్పవలెను. పరరాజులకడను, స్వరాజ్యమునందు బాంధవామాత్యులకడను వేగులను ఏర్పరుపవలెను. బలవంతుడైన శత్రువు తనదౌర్బల్యమును గుర్తింపక ముందేవానితో సంధి యొనర్పదగును. కయ్యమునకు కాలు త్రవ్వరాదు. సామదాన భేదములచే శత్రువును చెరుపవలెను. ప్రజలను తండ్రివలె కాపాడుచు, వనములు, గోవులు, నిధులు మున్నగు ఆదాయసాధనములనుండి ఆరవపాలు సేకరింపదగును. తనరాజ్యమునందలి కోటలను ఏమరక ఆభీల యంత్రములతోను, ఆప్తవీరులతోను, రస్తు సామగ్రితోను నింపియుంచవలెను శత్రువు తనపై దండెత్తివచ్చు మార్గమున తృణకాష్ఠములు, ధాన్యతోయములు లభింపకుండ జాగ్రత్త వహింపవలెను. తన కాప్తులైన రాజులను శత్రువుపై దండెత్తివచ్చునట్లు చేయుటతగును. రాజ్యసప్తాంగమును గన్నిడి యరయుచు ధర్మసేవ

సంతతము చేయుట ఉత్తమము. దుర్మంత్రులకుటిలవాక్యములకు లోనుగాక నయవిక్రమజ్ఞులైన యమాత్యులతో దైవమానుషచింత సలుపుట విజయహేతువు. రాజు తనభృత్యుల నెట్లు నమ్మదగునని ధర్మజు డడిగిన దానికి భీష్ము డిట్లు బదులిడెను.

నమ్మమి మృత్యువు పెద్దయు
నమ్ముట యపమృత్యువగుట నరపతి నమ్మీ
నమ్మక పనిగొనునది సి
త్యమ్మును సూక్ష్మమతిఁ దాను నరయఁగ వలయున్. 12-2-351

అధములైన కపటోద్యోగులు రాజ్యప్రజను పీడింపకుండ చూడవలెననుటకు కాలకవృక్షేయక్షేమదర్శి సంవాదంబు చెప్పబడెను.

రాజు-బండారము

రాజు బండారము సేకరించుటయందు మిక్కిలి మెలకువకలవాడు కావలెను. ప్రజలను పీడించి అధికముగా పన్నులు గొనుట పాడిపశువులను నిర్దయగా పితుకుట వంటిది. రాజు ఆదాయమునకు మూలమైనవారు క కులు, వణిజులు, గోరక్షకులు. పులి కూనలను తిన్న విధమునగాక భూమీశుడు జలగ రక్తము త్రాగినట్లు ప్రజలకు తెలియకుండ వారినుండి ధనసేకరణము చేయవలెను. ఆదాయమువచ్చు వెరవులను వృద్ధిపొందింపదగును. దుష్టులైన ధనవంతులసంపదలను రాజు బండారమునకు చేర్పవచ్చును. కాని యాతడు తనపాలితవర్గములోని సంపన్నులయెడ ఈర్ష్య వహింపరాదు. ధనము సేకరించి దుర్వ్యయ మొనర్చిన ఫలమేమి? ఉచితమైన వ్యయములే రాజ్యసిరికి రక్షకములు. అర్థసిద్ధికంటె ధర్మసిద్ధి యధికమని వామదేవుడను ముని వసుమనుడను రాజునకు బోధించెను.

యు ద్ధ నీ తి

సామదానభేదదండములేకాక ఉపేక్షయను పంచమోపాయముగలదని శుక్రమతము ముల్లునుముల్లుతో పుచ్చినట్లు శత్రువులు తమలో పోరి నశింప తాను ఉపేక్షానైపుణ్యము నవలంభింపదగును. ధర్మయుద్ధము శ్రేష్ఠము. విషలిప్తమైన శస్త్రమును అమిత్రునిపైనైనను ప్రయోగింపరాదు. శత్రువు నగరమును విధ్వంసము చేయవచ్చును కాని శత్రురాజ్యమందలి ప్రజలను బాధలుపెట్టుట అధర్మము. సంగరమునందు వెన్నీయక వీరమరణమునొందు శూరులనుగూర్చి శక్రాంబరీషసంవాదము స్తుతించుచున్నది. పరరాజ్యముపై దండెత్తుటకు అనుకూలమగు కాలమును విధానమును భీష్ముడు వివరించెను. (12-3-3) ఇరకాటకమైన అదనుచూచి శత్రువుపై పడవలెను. చతురంగ సైన్యములలో వేనికి ఎట్టి రణభూమి అనుకూలముగనుండునో శాంతనవుడు విస్తరించెను.

ధ ర్మ సూ క్ష్మ ము లు

ధర్మము బహుశాఖలు గలియున్నది. అన్నియు అనుష్ఠించుట సాధ్యముకాదు. తల్లియు, తండ్రియు, గురుడును సేవనీయులు. వారియందును తల్లి గౌరవమున ఎక్కుడు. సత్యము పలు

కుట సర్వధర్మములకునుమిన్న. అయినను భూతములకుబాధకలిగించు సత్యములు పాతకములు. భూతములకు హితముచేయు బొంకులైనను వరధర్మమని చెప్పుదురు. (12_3_45)

నృపాలుడు మనసునం దిడుకొనవలసిన కొన్ని ముఖ్యనీతులను పశు పక్ష్యాదుల కథల మూలమున ప్రకటించుట శాంతిపర్వమునందు తరచు కనబడును. సౌమ్యులను, అసౌమ్యులను సమ్యఙ్నిరూపణచే వేరుచేయవలెనని బోధించుటకు వ్యాఘ్ర గోమాయువు సంవాదమును; అసహాయత్వము భూమీశునకు ప్రమాదకరమని చెప్పుటకు ఒక యొంటె కథయు వివరింపబడినవి. అల్ప సత్త్వుడైనరాజు బలవంతునితో స్పర్థకు దిగక వేతనవృత్తినవలంభింపవలెనని బోధించుటకు సముద్రసరిత్సంవాదముప్రవృత్తమైనది. నీచకులజుడు బాధ్యతగల స్థానములందు నియోగించుటకు తగడని యొకమారు చెప్పనైనది. అయినను శీలవంతుడు ఏకులమునకు చెందినను యోగ్యుడని ప్రశంసనీయముగ ఉక్తమైనది.

శౌర్యము సత్యంబును స
త్కార్య జ్ఞానమును భక్తితాత్పర్యము గాం
భీర్యము గలిగినఁ గురుకుల
వర్య కులంబేల సిరికి వాఁ డుక్కుఁ డగున్. 12-3-99.

ధర్మార్థకామముల నెట్లుసేవింపవలెనని యుధిష్ఠిరు డడుగగా భీష్ముడిట్లు చెప్పెను. కామ పరతంత్రుడైన వాడు సుపథంబున నడువడు. దుష్ట దండనము చేయడు. కావున సాధువులువానిని పరిహరింతురు. ధర్మసాధనమునకు అత్యవసరమైన అర్థమునందు నిష్ఠకలిగి ధర్మప్రధానముగ పరిపాలింపవలెను. శీలవంతుడైన భూమీశుని సిరి వరించును. శీలమనగా నెట్టిదన 'మనోవాక్కాయంబుల అఖిలభూతముల యెడలను అద్రోహభావము, అని సమాధానము. బండారముపెరుగని జనపతికి బలమును మిత్రసంపదయు కొరవడును. కావున నరపతి బండారమును ఏవిధముననైన వృద్ధి పొందించుకొనవలెను. అట్లని తన శక్తికి మించిన ఉద్యమము తలపెట్టినచో తొంటికలిమికిని హాని సంభవించును. దారి దోపిడి మూకలను రాజు చేరదీయరాదు. కావవ్యుడను బోయయొకడు బలవంతుడై యుండగా కొందరు దస్యులాతనిని తమకు నాయకుడవు కమ్మని కోరిరి. ఆతడు వారి కొక కట్టడిచేసెను. శిశు, ముని, స్త్రీ జనంబుల చంపరాదు. అంగనలను చెఱపట్టరాదు. సస్య క్రియావిఘాత మొనరించుట పాపము. దస్యులును ఆకట్టడి కంగీకరించి కావవ్యునితో పాటు కీర్తి వృద్ధుల నందిరి. రాజు దూరదృష్టి కలవాడై రానున్న యాపదలను ముందే గుర్తెరిగి రక్షాతత్పరుడు కావలెనను నీతిని బోధించుటకై శాంతనవుడు దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘసూత్రుడు అను మత్స్యముల వృత్తాంతమును వినిపించెను. హీనబలుడైన నరపతిపై పెక్కురు శత్రువు లేకకాలమున వచ్చిపడినచో నెట్లు ఆత్మత్రాణము కావించుకొన వలెనని యడిగిన ధర్మనందనునకు సమాధానముగ భీష్ముడు పలితరోమశులను మూషిక మార్జాలముల వృత్తాంతము నుపన్యసించెను.

కణికనీతి

నరపాలుడు మిత్రులనుగాని, శత్రువులనుగాని ఎంతవరకు నమ్మవచ్చును అనునది రాజనీతిలో ఒకముఖ్యసమస్యగా పరిగణింపబడినది. దీని విషయమై రెండు పక్షములును గలవు. కార్యవశమునశత్రువుతో మైత్రిచేయవలసి వచ్చినను వానిని గాఢముగా విశ్వసింపరాదనునదియే బృహస్పతిముఖ్యుల మతమని నుడువబడెను. బ్రహ్మదత్తుడు-పూజని ఇతిహాసము దీనినే నిదర్శించును. ఈ యంశమును ఒత్తిచెప్పుటకై కణికనీతి ప్రసక్తమైనది. ఆదిపర్వమునందును దీని సందర్భము కలదు. భారద్వాజుడైన కణికుడు సౌవీరపతియైన శత్రుంజయునకు నీతి విషయక బోధ చేసెను. దాని సారాంశమిది. శత్రువులకు హితులగు వారియెడ భూపాలుడు వికచముఖుడై నాలుక బెల్లము, ఎడద కత్తెర అయి యుండవలెను. జ్ఞాతుల తోడ్పాటుతో అరివర్గమును నిర్మూలించి అజ్ఞాతులను విశ్వసింపక పాము సంచరించు గృహమందున్న వాడువలె మెలకువతో నుండవలెను. బలవంతుడైన ప్రత్యర్థిని కాల మనుకూలించు వరకును మూపునయెత్తిమోసి సమయమాసన్నమగుడు కుండను చట్రాతిపై పడవేసినట్లు శత్రువును పడద్రోయవలెను. ఇష్టములేని కార్యమును చేయనని ఖండితముగ చెప్పక ఆసలు పుట్టించుచు జాగుసేయవలెను. కాలము గడచిన కొలదిని విఘ్నములు పెరుగును. కార్యాభావమును విఘ్నములపై పెట్టి రాజు తాను తప్పించుకొనవచ్చును.

వినివినని వాఁడ పోలెఁ
గని కానని వాఁడ పోలెఁ గావలయు విభుం
డొనరింపదలఁచిన పని
కనువగు నంతకు నభేద్యుఁడై జనుల యెడన్. 12-3-273.

కణికనీతిని, చాణక్యనీతిని కొందరు ధర్మవాచకప్రవీణులు కుటిలరాజనీతియని విమర్శింతురు. కాని ఉన్నదున్నట్లు చెప్పుటయే ఇందలి దోషము. సర్వప్రపంచమునను గూఢ రాజనీతి యిట్లేయుండుట తజ్ఞులకు అనుభవగోచరము.

ఆపద్ధర్మములు

కరువు మున్నగు బాధల మూలమున ఆహార సంపాదనము దుర్ఘటమైనప్పుడెట్లు వర్తించవలెనని కౌంతేయాగ్రజుడడిగిన ప్రశ్నకు ఉత్తరముగా గంగానందనుడు విశ్వామిత్ర చండాల సంవాదము వివరించెను. శరణాగతరక్షణము పరమపుణ్యమని స్థాపించుటకై బోయ-కపోతముల మంజులాఖ్యానమును ప్రపంచించెను. బుద్ధిపూర్వకముగ కాక యాదృచ్ఛికముగ పాపము కలిగిన నేమి చేయవలెనని ధర్మజు డడుగగా పశ్చాత్తాపము నొందుటచేతను, క్రియాపరుడయి మేలుచేసియు ఆపాపమును కొంతత్రోపుడు చేయవచ్చునని గాంగేయుడు పల్కెను.

నిజకార్యార్థులైన కపటజనులు చేయు మాయావాదములకు బుద్ధిమంతుడు మోసపోరాదని హెచ్చరించుటకై భీష్ముడు గృధ్రజంబుకోపాఖ్యానమును ప్రకటించెను. దుర్బలుడైనవాడు మత్సరించి యధికబలునితో వాదు సలిపినచో అపాస్తవిభవుడగునని సూచించుటకు బూరుగు

చెట్టు-వాయుదేవుల ఉపాఖ్యాన మారంభింపబడెను. నీతిబోధకములైన ఈ కథలన్నిటికిని చివర ఫలశ్రుతి పఠింపబడుట ఒకవిశేషము.

పాపమున కేది యధిష్ఠానము

మనుష్యుడు పాపమేలచేయును అని ధర్మనందను డడుగగా లోభమే పాపాచరణమున కధిష్ఠానమని మందాకినీనందనుడు పల్కెను. దీనికి కామలోలతయు, క్రోధము, మత్సరద్రోహములు, పరధన, పరదారవాంఛలు మున్నగునవి దోహదము చేయును. ధర్మములు నానాప్రకారములుగా నున్నవి. వీనిలో విశిష్ట ధర్మమేదియని మనుమడు తాత నడిగెను. దమము సర్వధర్మములలో శ్రేష్ఠమని యాతాత చెప్పెను. అది ధర్మసారమట. శీలము, మైత్రి, కరుణ, అలోలుపభావము. తితిక్షమున్నగు సద్గుణము లన్నియు దమముయొక్క మారురూపములేయని యాయన వచించెను.

మోక్షధర్మదేహళి

రాజధర్మమును చాలవరకు విస్తరించి చెప్పినవాడై ఆధ్యాత్మికధర్మోపన్యాసమునకు ఉపోద్ఘాతముగ శాంతనవుడు దమము, తపస్సు సత్యము. అరిషడ్వర్గము మొదలగువానిని గూర్చి వివరించుట కుపక్రమించెను. "సమస్త ధర్మములకును కుదురు సత్యము. అసత్యముకంటె ఒండు పాపములేదు. యోగమోక్షములు సత్యకార్యములు" అని యా కురువృద్ధుని యనుశాసనము (12-3-419)

పరస్పర చర్చలు

గాంగేయు డుపన్యసించిన మహావిషయములపై పాండవులును విదురాదులతో పరస్పర చర్చ చేయుచుందురు. ఇవి హస్తినాపురిలో జరుగు చుండును. ఒకనాడు ధర్మనందనుడు తమ్ములను విదురుని చూచి త్రివిధ పురుషార్థములలో ఉత్తమ మధ్యమాధమత్వంబులు నిరూపింపుడని కోరెను. ధర్మమువలననే అరకామములు ప్రభవించునని విదురుడు వక్కాణించెను. అర్థము ధర్మకామములకు మూలమని పార్థుడు నుడివెను. నకుల సహదేవులు అర్థ ధర్మము లితరేతరాశ్రయములనిరి. అర్థ ధర్మసారమైన కామము అధమ మని తలచుట వివేకము కాదని వాయునందనుడు వాదించెను. అది దధిసారము వంటిదని యాతని మతము. అంతట కురునాథుడైన యుధిష్ఠిరు డిట్లు పరిష్కరించెను. విదురుడు చెప్పినది తథ్యము. తక్కినవారి వాక్యములు పాక్షిక సత్యములు. భూతములు జరా మరణోపేతములుగావున ఆరెంటి కతీతమైన మోక్షస్థితిని వాంచించుటయే పరమశ్రేయము. అదియు కోరినంతమాత్రమున లభ్యము కాదు.

అవాంతర విషయములు

రాజునకు వలయువారును వలవనివారును ఎట్టివారని యుధిష్ఠిరు డడిగెను. భృత్యులైన వారు తాలిమి, సత్యము, ధర్మవిధిజ్ఞత, శీలము, పొందికగా పలుకనేర్చుట మున్నగు సద్గుణములు

కలిగి యుండవలెననియు, వారే భూమీశునకు వలయు వారనియు గాంగేయుడు చెప్పుచు దుష్ట భృత్యులలో కృతఘ్నుడత్యంత హీనుడని నిరూపించుటకై నాడీజంఘుడను విశ్వాసపాత్రుడైన ఒక రాజు పుణ్య వృత్తాంతమును వచించెను.

మోక్షధర్మ ప్రవచనము

ఇట్లు రాజధర్మమును విస్తారముగా విని సకల భూతములకును హితకరమైన పరమ ధర్మమును బోధింపుమని కోరగా మోక్షావలంబియైన ధర్మమే పరమధర్మమని మందాకినీనంద నుడు ఒక్కమాటలో చెప్పెను. ఏదిమోక్షధర్మము అన్నచో ప్రియాప్రియములైన విషయములందు తుల్యవృత్తి గలిగియుండుట యని సమాధానము. సేవజిత్తను రాజు పుత్రు మరణ శోకార్తుడై దుఃఖించుచుండ అప్పుడైన విప్రుడొకడు ఆయన నిట్లు ఓదార్చెను.

కదియుంగాష్ఠము గాష్ఠము
నదిలో మఱికొంతసేపునకుఁ బాయును నె
మ్మది నట్లుగఁ దలఁపగ పల
వదె పితృ పుత్రాది బంధువర్గమున నధిపా. 12-4-10

నిర్వేదము పరమ సుఖమని చెప్పినట్లయ్యెను. ఆశయే దుఃఖమూలమని సూచించుటకు పింగళయను వేశ్యకథ యారబ్ధమాయెను. కాలము అనతిక్రమణీయము. అది భూతక్షయావహము. ఇందుల కేది యుపాయమని కురుపుంగవు డడుగగా భీష్ముడు మేధావి యను బ్రాహ్మణకుమారునకు తండ్రితోనైన సంవాదమును తెలియజేసెను. బుద్ధిమంతుడైన మేధావియు తన జనకునిట్లే పృచ్ఛించెను. గృహస్థధర్మము నవలంబించి యజ్ఞములుచేసి, శాంతుడవై వనమునకేగి తపస్సు చేసి ముక్తి సాధింపుమని తండ్రి బోధించెను. కుశాగ్రబుద్ధియైన కుమారుడు దీనిని ప్రత్యాఖ్యానము చేసెను. మృత్యువు అనుక్షణమును వెన్నంటియుండ ఈసుదీర్ఘజీవిత తంత్రము సాధ్యపడునని తలచుట ఆభాసమని యాతని నిశ్చయము. కాకయు యజ్ఞము హింసాత్మకము.

విను పశుయజ్ఞముహింసన
మనంత ఫలదంబుగా దహంకృతి సహితం
బనఘా! వాఙ్మనసనియమ
మనుయాగం బిచ్చు నవ్యయానందంబున్ 12_4-28.

కామక్రోధములు విడిచి నిన్ను నీలో వెదకికొనుమని జ్ఞానవంతుడైన పుత్రుడు తండ్రికి దారి చూపెను.

ఎట్టి నడత వలన మనుజుడు వీతశోకుడై పరమగతి పడయునో అని కుంతీనందను డడుగగా, గాంగేయుడు అజగరచరిత వ్రతమున అని ప్రతివాక్యంబిడెను. అజగరవ్రతమనగా సుఖ దుఃఖముల యందు, సరసాన్నమునందును తెలికపిండి యందును, నార చీరలయందును చీనాం

బరములందును సమవృత్తి కలిగియుండుట. నిత్యతృప్తి, శౌచనిరతి, తాల్మి, సమత్వముకలిగి ఆత్మజ్ఞాన సుఖము న దుట అజగరవ్రతము. ఋతు విశేషములనుబట్టి చెట్లయందును లతల యందును కుసుమములు ఫలములును ఆవిర్భవించును అట్లే కష్టసుఖములును కాలవశమున సంభవించును. కావున వానికై ఖేదమోదము లొందరాదని భీష్ముడు చెప్పెను.

పృథివ్యాది భూతోత్పత్తి

ఈ సృష్టి యెట్లుజరిగినది. ఎవనిచే జరిగినది. దానిస్థితి సంహారములెట్లు సాగును అనునవి వేదాంతములోన తొల్తటి ప్రశ్నలు. ధర్మరాజు ఈ ప్రశ్నచేసిన దేవవ్రతుడు భృగు భరద్వాజ మహర్షుల నడుమ జరిగిన గోష్ఠిని వివరించెను. అవ్యయుడు, అనంతుడు అయిన నారాయణుడు సృష్టిచేయ నిచ్ఛించి, అవ్యక్త తత్వమును మనసునుండి కల్పించెను. దాని వలన మహత్తత్వము కలిగెను. అప్పుడు బ్రహ్మ జనియించి ఆకాశమును, దానినుండి జలమును, జలమునుండి అగ్నిని, దానినుండి వాయువును అగ్ని పవన సమ్మేళనమున భూమిని సృజించెను. ఈ పంచ మహాభూతముల లక్షణములేవియన వాయుచేష్టారూపము, ఆకాశము శబ్దగుణకము, జలము ద్రవరూపము, అగ్నితేజోమయము, మేదిని కాఠిన్యయుతము, మనుజుడు వీని నెట్లనుభవించునను ప్రశ్నకు సమాధానము, ఇంద్రియములు విషయముల గ్రహించును. వాని మూలమున మనస్సున కవియెక్కును. అంతరాత్మ వీని ననుభవించి తద్గతమైన మోదఖేదముల నందును. అంతరాత్మనే పురుషుడు, క్షేత్రజ్ఞుడు అనుటయు కలదు. పురుషుడు గుణాతీతుడై యుండవలెను, సత్వము, రజస్సు, తమస్సు అనునవి త్రిగుణములు. వీనిలో సత్వము శ్రేష్ఠము. అది సుఖాత్మకము, రజస్సు దుఃఖమయంబు. తమస్సు జ్ఞానమునకు నిఘాతకరమైనది.

యోగప్రకారము

మనసు ఏకాగ్రమై నిశ్చలవృత్తి కలిగియుండుటయే యోగము. పవనము మనస్సును సంచలింప జేయును కావున మారుతమును ధరించుటయే మనస్సు స్థిరవృత్తికి మూలము. మారుతమును బంధించుట సులభకార్యముకాదు. అభ్యాసవశమున క్రమముగా వానిని నిరోధింపవలెను. మనస్సు చంచలమని భగవద్గీతయందు ప్రతిపాదింపబడియే యున్నది.

'చంచలం హిమనః కృష్ణ। ప్రమాది బలవద్ధృఢమ్। తస్యాహం నిగ్రహం మన్యే। వాయోరివసుదుష్కరమ్,

ఓ కృష్ణా! మనస్సు అతిచంచలమైనది. ప్రమాదభూయిష్టమైనది. వాయును నిగ్రహించుటవలె మనస్సును నిగ్రహించుట దుష్కరమనివించుచున్నది. శ్రీకృష్ణుడిట్లు బదులిడెను. ఓ అర్జునా! మనస్సు చంచలమైనది. దుర్నిగ్రహమైనది అనుటలో సందియములేదు. వైరాగ్యముచేతను, అభ్యాసవశమునను దానిని అదుపులో పెట్టవలెను. ఎందుచేతననగా మనస్సంయమనములేని వానికి యోగమలవడదని నా దృఢాభిప్రాయము,

జపశీలుర విధానమును, వారు పోవుగతియు వివరింపగోరిన ధర్మరాజునకు భీష్ముడు యమ కాల భూసురేక్ష్వాకుల సంవాదమును తెలిపెను. కౌశికుడను బ్రాహ్మణుడు సంహితా జపము చిర కాలము చేసెను. ఆతనిని పరీక్షింపగోరి ధర్మదేవత వచ్చి, తనువు విడిచి పుణ్యలోకములకు రమ్మని కోరెను. తనువు విడిచి పోవలసిన లోకములు తనకు వలదని యా భూసురుడు నిరాకరించెను. ఇక్ష్వాకుడను రాజు కౌశికుని కడకు అతిథిగా వచ్చి, ఆతని జపఫలమును తనకిమ్మని కోరెను. కౌశికుడంగీకరించెను. క్షత్రియుడనైన నేను ఇతరుల నుండి ప్రతి గ్రహముచేయుట తగదని స్మరించి కౌశికుని జపఫలమును గైకొన నొల్లడయ్యెను. తీసికొమ్మని కౌశికుడును, వలదని ఇక్ష్వాకు డును వివాదము లోనికి దిగిరి, వారి ధర్మనిష్ఠకు బ్రహ్మాదులు మెచ్చిరట. తుదకిద్దరును బ్రహ్మ రంధ్రమును భేదించి పుణ్యగతులకు వెళ్ళిరి. జపశీలత యోగము వంటిదని చాటుటకు ఈ యుపా ఖ్యానము ప్రవృత్తమై యుండును.

జ్ఞానయోగము

మను బృహస్పతి సంవాదమను ఉపాఖ్యాన మాధారముగ భీష్ముడు జ్ఞానయోగమును వివ రించెను. మనువు బృహస్పతిని ఈ రహస్య మడిగెను. ఫలాపేక్ష విడిచి సత్కర్మాచరణము చేయు టచే పరమసిద్ధి కలుగునని బృహస్పతి వచించెను. పరవస్తువు (బ్రహ్మము) శబ్ద స్పర్శరూపరస గంధముల కతీతమైనది. దానియందు స్త్రీ పురుష భేదమునులేదు. అది జ్ఞానస్వరూపము. ఇంద్రియ ముల కగోచరమైనంత మాత్రమున పరతత్వము లేదనరాదు. అమావాస్యయందు చంద్రుడు కాన్పిం పడు. అంతమాత్రమున సుధాకరుడు లేడనవచ్చునా. జ్ఞానము ప్రదీపించుటకు మాయఅనునది ప్రతి బంధకమని బృహస్పతి వక్కాణించెను. మాయయొక్క స్వరూప మిట్టిదని వర్ణింపరాదు. భూమి మీద పాదములు మోపని జంతువు యొక్క గమనము నిర్ణయించుటకు సాధ్యముకాదు. సత్వరజ స్తమో గుణములు ఆత్మను ఆవరించి యుండును. వానిని వైరాగ్యమను కొడవలితో ఛేదించ వలెను. ఇంద్రియములను మనస్సునందును, మనస్సును బుద్ధియందును, దానిని మహత్తత్వము నందును, మహత్తును కాలమునందును సంక్రమింపజేసిన అది మధ్యాంతర హితుడైన దేవేశుడు ప్రకాశించును అని బృహస్పతి వచించెను.

శ్రీకృష్ణుని ప్రభావమును వినవలతునని యుధిష్ఠిరుడు కోరగా శంతనునూనుడు దానిని సవిస్త రముగ తెలిపెను. కృష్ణుడు విష్ణువేయనియు, ఆతడే పాంచభౌతికమైన సృష్టికి హేతువనియు, ఆతడు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధరూపముల ధరించుననియు భీష్ముడు చెప్పెను. ఆ విష్ణుస్వరూపుని వాసుదేవ మంత్రముచే జపించుచు అనుస్మృతిని పాటింపవలెను. పాండవాగ్రజుని ప్రార్థనపై గాంగేయుడు ఆధ్యాత్మ విద్యాస్వరూపమును వివరముగ ఉపన్యసించెను. వార్ష్ణేయ నామకు డగు మునిని ఆతని శిష్యుడు మోక్ష విద్యతెలుపుమని కోరగా ఆ గురువు విస్తరించిన విషయమే ధర్మజుని ప్రశ్నకు సమాధానమైనది. గురువు శిష్యున కిట్లుబోధించెను. కాలము అనంతమైనది. సృష్టియు ప్రళయమును దానియందు పెక్కుమారులు జరిగినవి. చైతన్యశక్తి పురుషసమేతత్వమున ప్రకృతిని గనెను. ప్రకృతినుండి బుద్ధియు, దానినుండి అహంకారమును గలిగినవి. అహంకారము

నుండి ఆకాశము, దానినుండి వాయువు, అగ్ని, జలము, భూమి క్రమముగా తత్పూర్వ భూతము నుండి ఆవిర్భవించినవి. బుద్ధినే మహత్తత్వము అనియు చెప్పుదురు. ఐదు కర్మేంద్రియములు, ఐదు జ్ఞానేంద్రియములు శబ్ద స్పర్శ రూప రసగంధములు, మనస్సు కలిసి షోడశ వికారములన బడును. పురుషుడు నవద్వారపురి (శరీరము) యందు శయించును. ఆ పురుషుడమేయుడు, అమరుడు, అజరుడు, అవ్యయుడు. చెట్టునందగ్నివలె యాతడు దేహమునందు నిభృతుడై యుండును. యోగమను మథనముచేత ఆతేజము భాసించును.

వ్యక్తమైన మహదాది సప్తకమను అంచులును, అవ్యక్తమను నాభియు, షోడశ వికారము లను మండలమును గల చక్రము ఆత్మాధిష్ఠమై పరిభ్రమించు చుండును. విశుద్ధుడైన అంతరాత్ముని గాలియందు ధూళివలె సత్వరజస్తమో గుణములు ఆవరించును. ప్రవృత్తి యనియు నివృత్తి యనియు లక్షణములు రెండు విధములు. దేహాభిమానము ఎంతశాంతులకును సులభముగా త్యజింప రానిది. భగవద్గీతయు ఇట్లేవాకొనుచున్నది. 'ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి' దేహాభిమానము తొలగు మార్గము నాశ్రయింపవలెను. స్మృతి, ప్రసన్నత మొదలగు గుణములు సత్వోదితములు. రాగలోభరోషాదులు రాజసములు. దర్పశోకాదులు తామస జన్యములు, జ్ఞాన ప్రాప్తికి గుణము లడ్డంకులు గావున వానిని జయించవలెను. జీహోత్పత్తిని తరవాత భీష్మడెరుక పరచెను స్త్రీలు మోహకారణము గావున వారితో సంభాషణ పరిహాసాదులు కూడవని హెచ్చరిం చెను. జ్ఞానమును ఇంధనముగా జేసికొని విజ్ఞానాగ్నిని ప్రజ్వరిల్ల చేసినచో జరామరణ దుఃఖములు నశించి యక్షర పరబ్రహ్మము తోచును. బ్రహ్మచర్యము, అహింస అనునవి పరమ ధర్మములు అవియే యుత్తమ తపము.

జనకమహారాజు వృత్తాంతము

మిథిలాధిపతియైన జనకునకు విద్వాంసులగు నూరుగురు గురువులుండిరి. ఎవ్వరేది బోధించి నను ఆయన చిరునవ్వుతో ఆమోదించుచుండును. ఒక్కనాడు తత్త్వజ్ఞానఘనుండును నిర్ద్వంద్వు డును అగు పంచశిఖుడను మహర్షి జనకుని కడకు రాగా, మోక్షవిద్య నుపదేశింపుమని మహారాజు ఆయన నడిగెను. ఆయన ఇట్లు ప్రసంగించెను. 'ఆవిద్య కామమును గల్గించును. దానిచే కర్మ సంతానము పుట్టును. లోభమోహములను ప్రియాప్రియములను ఆత్మయందుచేర్చి శాంతినొందుట మోక్షహేతువు' అని పంచశిఖ మహర్షి తెల్పెను. కేవల వైరాగ్యము మోక్షహేతువగునా యని జనకమహారాజు ప్రశ్నించెను. గుణత్రయమును ఆత్మతత్వమునందు లీనము చేయవలెనని ముని వరుడు పలికెను. పాము కుబుసమును వీడినట్లు యోగివర్యుడు కర్మ బంధమును వీడవలెను. పంచ శిఖునిచే ప్రబోధితుడై జనకమహారాజు నిర్ద్వంద్వుడై తన పురమైన మిథిల కాలుచున్నను తన కేమియు కాలదని పలికెనట.

ఇచ్చట పాఠకుడు మెలకువతో నుండవలెను. తన ఊరు కాలుచున్నను తాను తామసవృత్తి నవలంబించి నిష్క్రియుడు కావలెనని దీని తాత్పర్యముకాదు. రోము నగరము కాలిపోవుచున్నను నీరో చక్రవర్తి తన వీణను వాయించుకొనుచు కూర్చుండెనను ఐతిహ్యము కలదు. అతడు జనకుడు

కాడు. రాగద్వేషములు సుఖదుఃఖములు అను ద్వంద్వముల నధిగమించిన ధీరుడగుటచే ఆవాక్యము జనక మహారాజునకు చెల్లెను కాని సామాన్య మానవుల కది వర్తింపదు. మిథిలా నగరము కాలు చుండగా జనకుడు నిష్కిలయుడుగా ఉండెననుటకు ఆధారమును లేదు.

భీష్ముడు వినిపించిన ఇంద్ర ప్రహ్లాదసంవాదము కూడ ఈ యర్థమునే దృఢీకరించును. అనహంకారుడును శుల్యనిందాస్తుతియు అగు ప్రహ్లాదుని కడకు ఇంద్రుడు వచ్చి ఇట్లనెను. "నీవు రాజ్య నాశనమునకు విచారింపవు. మందునివలె నున్నావు. బేలవుకదా" దానికి ప్రహ్లాదుడిట్లు సమాధానము చెప్పెను. 'కలిమిలేములు మానవాధీనము లనుట వెఱ్ఱి, మనుష్యుడు తాను కర్తకాడు. కర్తననుకొనుట అహంకారము. భూతముల అనిత్యత నెరిగి, సిద్ధ్య సిద్ధులందు తుల్యవృత్తి కలిగి శాంతుడనై యున్నాను; ఇంద్రుడు ఆశ్చర్యపడి నీకీ శాంతి ఎట్లు అలవడెనని యడిగెను. ఆర్జవము, ప్రసన్నత, వృద్ధసేవాభినిరతి వలన కలిగెనని హిరణ్యకశిపునందనుడు బదులు పలికెను.

ఇంద్రబలిసంవాదము కూడ సంపద్దారిద్ర్యములు విధికృతంబులని నుడువును. బలి చక్రవర్తి యొకప్పుడు వైభవము కోలుపోయి ఖరరూపము ధరించి తిరుగు చుండెను.ఇంద్రుడాతనిని ఉల్లసమాడదలచి యాదానవేంద్రుని కడకుబోయి ఇట్లు పలికెను. "ఏనుగులు చుట్టిరాగా, మదపు టేనుగుపై కూర్చుండివచ్చి మమ్మునీవు కానికి కొనకుందువు. ఇప్పుడు గాడిదవై చెత్తాచెదారము తినుచున్నావు గదా". 'అర్థా నర్థములు. సుఖదుఃఖములు, జీవన్మరణములు విధి చరితములని తలచి నేను సమత్వముతో నుందు' నని చెప్పి బలిచక్రవర్తి ఇంద్రుని పంపించెను. రాక్షసేంద్రుడైన నముచికిని, నముచిసూదనునకును ఒకప్పుడిట్టి సంభాషణమే జరిగెను. సంపద పోయినను చింతవడక తరంగములు శాంతించిన సంద్రమువలెనున్న నముచికడకు ఇంద్రుడు పోయి 'పేదవడివావు. పరివారములేదు. ఎంత దుఃఖించుచున్నావో గదా' యని ఆశ్వాసించెను. వివేకశాలియైన నముచి దానవేంద్రుడు దీనికి సముచిత సమాధాన మిచ్చెను.

మేలుఁగీడును నరుఁబొందుఁగాలములన
వశ్యమును వానిఁగోరిన వచ్చుట యును
వినుము శోచినఁబోవుటయును సురేంద్ర
కలదెవానికిఁగావున వలదుచింత. 12-4-416

ఇంద్రుడాతని సమచిత్తవృత్తికి ఆశ్చర్య చకితుడై వెడలిపోయెను.

శకునకును బలిచక్రవర్తికిని మరియొక సంవాదము జరిగెను. దుర్దశకలిగినప్పుడు మానవు డెట్టి వర్తనము కలవాడుగా నుండదగునని యుధిష్ఠిరుడడుగగా భీష్ముడు ఇంద్రబలి సంవాదమును చెప్పెను. ఆపదలందు ధృతి కలిగియుండవలెననియు, జయాపజయములు కాలాధీనములై ప్రాపించుననియు ఈ యుపాఖ్యానము ప్రకటించుచున్నది. ఇది మున్ను చెప్పిన ఇంద్ర నముచి సంవాదమునే పోలియున్నది.

లక్ష్మి యెచ్చట నిలుచును

ఒకప్పుడు ఇంద్ర నారదులు మందాకినియందు స్నానము చేయుచుండ ఆకాశమునుండి లక్ష్మివచ్చి ఇంద్రున కభిముఖియయ్యెను. నీవు నాకడ కేల వచ్చితివని యడుగగా శ్రీదేవి యిట్లు విన్నవించెను. "ఇదివరలో నేను రక్షసులకాడ వర్తించితిని. వారు శ్రద్ధయు. ధృతియు, మేధయు కలిగియుండుటచే వారినిమెచ్చి వారివద్దనుంటిని. వారిప్పుడా సద్గుణముల వీడి గర్వ సంరంభితు లగుటచే వారిని విడినాడి సత్య ధర్మపరుండ వగుటచే నీపాల వసియింప వచ్చితిని" అనెను.

ఎట్టియాచారముచేతను, ఏట్టిశీలముచేతను నరుడు ముక్తినొందునని ధర్మజు డడుగగా భీష్ముడు దేవన జైగీషవ్య సంవాదమును వివరించెను. పరమశాంతుడైన జైగీషవ్యుని అసితుండగు దేవలు డిట్లేయడిగెను. దానికాతని ప్రతివచనము ఇట్లున్నది. 'ఒకరన్నను పొగడినను, ఒకరు నిందించినను ప్రియాప్రియంబులు నేను పొందను. ఒకటి కావలెనని నేను వాంఛింపను. ఉపలబ్ధమైన దానితో తృప్తిపొందుదును. విఘటితమైన పనికి వగవను. చుట్టములు పగవారు అనుబేధము నాకు లేదు. ఇంద్రియముల గెల్చి హృదయశాంతిని అనుభవింతును'. అనెను. నారద మహర్షిని అందరును పొగడుదురు. అతడంత గొప్పవాడాయని వసుదేవుడొకప్పుడు శ్రీకృష్ణు నడిగెను. ఆమహర్షి నిస్సంశయముగ అట్టివాడేయని శ్రీకృష్ణుడు వక్కాణించి నారదునియందలి విశిష్టగుణములను కొనియాడెను. ఆగుణములివి 'శ్రుతము, ఆచారము, అహంకారము లేకపోవుట, మంచిశీలము నిర్వికారమైన వేషము, గర్వమత్సరరాహిత్యము, ధైర్యము, వచనమాధుర్యము ఇవి యాతని సొమ్ములు. ఈర్ష్య, అసూయ, ఔద్ధత్యము ఆయనయందు మందునకైనలేవు. అట్టి నారదమహర్షిని లోకము పొగడుటలో వింతలేదని దేవకీనందనుడు నుడివెను.

సృష్ట్యాదికథనము

కాలముయొక్క విభాగములను భూతసృష్టి ప్రకారమును తెల్లము సేయుమని కౌంతేయాగ్రజు డడుగగా మందాకినీసుతుడ ఇట్లుపక్రమించెను. ఇట్టి ప్రశ్నను శుకమహర్షి వేదవ్యాసునడిగెను. ఆతని సమాధానమును వినుము. ఈ ప్రశ్నోత్తరములన్నిటిలోను ఒక విశేషము కన్పించును. ఏయంశమును శంతననూనుడు తానై, తెలిసికొని చెప్పినట్లు చెప్పుడు. ఎవరో పెద్దల సంభాషణ, మునను, సంవాదమునను వినవచ్చినట్లు తెల్పును. ఇది భారతీయుల తత్వచింతనమందలి అపూర్వ రీతి. ఇది యాకథకుల అనహంకార పరత్వమునకు నిదర్శనము. వేద ఋషులైనను బ్రహ్మమును గూర్చి తర్కించునప్పుడు 'నేనిట్లు చెప్పుచున్నాను. ఇదినామతము' అని ప్రసంగింపరు. "బ్రహ్మ వాదినోవదంతి" అనుటయే వారిమకుటము. అనగా బ్రహ్మవేత్తలైన మహర్షు లిట్లు వాకొనుచున్నారు. అనుటయే భారతీయసంప్రదాయము. ఈ యుత్తమ సంప్రదాయమునే మహాభారతముకూడ పాటించినది. భీష్ముడును పాటించెను.

దేవవ్రతుడు కాలవిభాగములను సూక్ష్మాతి సూక్ష్మములుగను, యుగములు, కల్పములు పర్యంతము విస్తరించెను, మనుష్యమానములు. దేవమానములు తెలిపెను. సృష్టి క్రమము నిట్లు వివరించెను. 'బ్రహ్మము తేజోమయము అది దినారంభమున (అనగా సృష్ట్యాదిని) మేల్కొని

బహువిధ భూతసృష్టిచేయును. సృష్టిస్థితి కాలము బ్రహ్మమునకు పగలనియు, విలయకాలము రాత్రి యనియు వేదాంతుల సంకేతము. దానినుండి మహత్తత్వము, మనస్సు, పంచమహాభూతములు ఒక దానినుండి యొకటి ఈ సప్తకము ఆవిర్భవించును. వానినుండి శబ్దస్పర్శరూపరస గంధములను గుణములు ప్రభవించును. పై సప్తకము కూడినచో సృష్టియు వేర్పడినచో ప్రళయమును అగును. పౌరుషము ఫలప్రదమని కొందరును, దైవము ఫలదమని కొందరును, ఫలము భూతస్వభావమని కొందరును వాకొందురు. తపస్సు శివకరము. దానికి శమదమసంపద మూలము స్వాధ్యాయముకూడ తపస్సు వంటిదే. బ్రహ్మము శబ్దబ్రహ్మమని పరబ్రహ్మమని రెండు తెరగులు. శబ్దబ్రహ్మపరుడు పరబ్రహ్మము నందును. పరబ్రహ్మము తాను నిష్క్రియమయ్యును ప్రకృతి మూలమున సృష్టిని నిర్వహించును. ఈ పదార్థములన్నియు క్రమముగా ఒక్కొక్కటి. పూర్వ పదార్థమునందు లయించి సమస్తమును బ్రహ్మమునందు సంక్రమించుటయే విలయము.

యోగరథము

జ్ఞానమను తెప్పనూదినవాడు సంసారమను నదిని దాటగల్గును కాని కామక్రోధా విలుడైన వాడు దానిని గడచుట అరుదు. జ్ఞానము వడయుటకు వాఙ్మానసములు నియతము కావింతురు. వారు ఆత్మ నియతి కలిగి యుందురు. ఇంక యోగరథమెట్టిదన – దీనికి సదాచారమునేమి, ప్రాణము నొగలు, ఉపాయాపాయములు కూబరము, జ్ఞానము సారథి, ఘ్రాణశ్రవణములు వాహనములు, త్యాగము పగ్గపుత్రాడు. ఇట్టి యోదరథము నధిరోహించి నేర్పరియైనవాడు పంచమహాభూతముల డిందు వడజేసి ప్రకృతి పని మాన్చును.

పరబ్రహ్మప్రాప్తి

పరబ్రహ్మమును పొందుటకు యజ్ఞమా, జ్ఞానమా, యోగమా, సాంఖ్యమా – ఏదియుత్తమ సాధనమని ధర్మనందనుడు ప్రశ్నించెను. భీష్ముడు వ్యాసశుకసంవాదమునే అనుగమించెను. 'ఈ చెప్పినవన్నియు బ్రహ్మప్రాప్తికి మేలైన సాధనములే, తపస్సును, ఇంద్రియనిగ్రహమును, రాగద్వేషాభావము, జ్ఞానమునుగల పుణ్యుడు బ్రహ్మమును పొందునని పారాశర్యుడు నిశ్చయించెను. పంచజ్ఞానేంద్రియములు బ్రహ్మదర్శనమునకు నిరోధకములు. కావున వానిని మనసునందు గుదియింపవలెను. నిరంజనుడైన పరముని సందర్శించిన మునులు సమదర్శులు. (విద్యావినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని। శునిచైవశ్వపాకే చ పండితాస్సమదర్శినః – గీత) ఆత్మకు క్షరాక్షరములు రెండు రూపములు. క్షరమేమృతము. అక్షరము అమృతము నవద్వారపురము(శరీరము)నందు హంసుడుండును. అతడే యక్షరుడు. కామక్రోధనిద్రా మోహములు నిందితములు. మనసు ఏకాగ్రముగ నున్నచో ఆత్మసందర్శన మగును.

కర్మము – నిష్కర్మము

వేదములు కర్మాచరణము విధించును. కర్మ పరిత్యాగమును కూడ బోధించును. వీనిలో నేది యుత్తమముఅని శుకుడు తండ్రినడిగెను. ఆయన ఇట్లు చెప్పెను. 'కర్మ ప్రవృత్తికరము.

బంధహేతువగును. నిష్కర్మము బంధరాహిత్యము కలిగించి మోక్షహేతువగును. కర్మ అవిద్యాత్మకము. నిష్కర్మ విద్యా స్వరూపము. కర్మము గుమ్మడిపువ్వు. తేనే (ఈ యుపమానమును తిక్కన సోమయాజి వాడెను) నూయి. చంద్రకళవంటిది. విద్య అనగా జ్ఞానము తేచెవెఱ, నది, పూర్ణ చంద్రుడువంటిది. బ్రహ్మవిద్యాప్రాప్తికి బ్రహ్మచర్యము ముఖ్య హేతువు. అట్టియోగివలన భూతములకు భయములేదు. అతనికి భూతములవలన భయములేదు. హృదయమను వేదికపై తేజోమూర్తియై వెలుగు నాత్మయందు ప్రాణములను వేల్చుట అంతర్యాగ మనబడును. ఆ ఆత్మయను తీర్థము సందర్శించినవారికి ఇతరములైన పుణ్యతీర్థములతో పనియేమి. ఆరంచులును. పండ్రెండు ఆకులును గలిగి వివృతాస్యమై లోకమును గ్రసించు కాలచక్రము అంత రాత్మయను గుహయందు అడగియుండును. ఇంద్రియములను సంయమనము చేయలేనివాడు దుష్టాశ్వములు పూన్చిన రథమునెక్కి నరథికునివంటివాడై కీడొందును. శమనిరతియు, ఆత్మజ్ఞాన మును మోక్షసాధనకు పరమోపాయములు.

శమప్రాధాన్యము

అధ్యాత్మవిద్యాప్రాప్తికి దేహేంద్రియ ప్రశమనము ప్రాధాన్యమునుగూర్చి అడుగడుగునను నొక్కిచెప్పబడుచుండును. వేదములును తదంగములును సాంగముగా చదివినను, యజమానియై ఎన్నియో యాగములు చేసినను ప్రశాంతిచే దక్క బ్రాహ్మణత్వ మలవడదని వేదవ్యాసమునీంద్రుడు తన కుమారునుద్బోధించెను.

ఒరులకుఁ దావెఱవ కతన
కొరులు వెఱపకుండ నట్టి యొప్పెడు సమతం
దిరమైన నడవడిం గల
పరిణత చిత్తుండు నూవె బ్రాహ్మణుఁడనఘా. 12–5–188

బంధనములలోనెల్ల కామము పరమ బంధనము. దానిని త్యజించిన మేఘ పటలము తొలగినప్పుడు చంద్రుడువలె ఆత్మప్రకాశించును.

మృత్యు స్వరూపము

మృత్యువన నెట్టిది. ఈ మహాసంగ్రామమున ఇందరను గ్రసించినది అని విచారముతో కుంతి పెద్దకుమారుడడిగెను. శాంతనవు డిట్లు వివరించెను. ఒకప్పుడు జీవులు మరణింపకుండిరి. జంతుసంతానము పెరిగి సమ్మర్ధము దుర్భరమయ్యెను. అప్పుడు బ్రహ్మదేవుడు హాహాకారము చేయగా తదీయాంగములనుండి యొక అంగన పుట్టెను. అజుడామెను మృత్యువా! అనిపిలిచి భూతసం హారము చేయుమని నియోగించెను. లోకకంటక కరము, నింద్యము అయిన ఈ పని చేయజాలనని మృత్యువు పారిపోయి తపస్సునకు బూనెను. బ్రహ్మదులెట్లో ఆమెను బ్రతిమిలాడి, రోగాదులు, మాత్సర్యాదులు నీకు సాధనములు కాగలవు. వానిచేతనే భూతములు నశించును. నీవు నిమిత్త మాత్రముగనుండి లోకోపకారమైన ఈ విధిని నిర్వహింపుమని ఒప్పించిరి. ఈ యుపాఖ్యానముచే మృత్యువుకూడ లోకకల్యాణ దాయకమే అను నంశము ప్రతిపాదింపబడినది. అది యట్టిదియే, జీవులకు అపమృత్యువు వారింపదగినదేకాని మృత్యువు కానేకాదు.

ధర్మ స్వరూపము

సజ్జనులు ధర్మమునకు వెరతురు. ధర్మస్వరూపము వివరింపుమని యుధిష్ఠిరుడు కోరెను. దేవవ్రతుడిట్లు చెప్పెను. 'వేదములమీద భక్తియు, సమ్యగాచారమును ధర్మమని కొందరందురు పాడి దప్పియు, బొంకియు ధనముకూర్చుట ఎల్ల పాపములకును ఎక్కుడు. పరులసొమ్మున కాసపడ కుండుటయు, బొంకమియు ధర్మములలో అధికతరములు. 'విధివిహితము కాని ధర్మము, చవిటి నేలలో విత్తనములు చల్లుట వంటి'దని భీష్ముడు చెప్పెను ఈ యంశమున ప్రాచీనుల మతము నకును, ఆధునికులమతమునకును భేదము కలదు. అదియట్లుండె

ఒరులేమేమి యొనర్చిన
నరవర యప్రియము దనమనంబునకగుఁ దా
నొరులకు నవిసేయకునికి
పరాయణము పరమధర్మపదముల కెల్లన్. 12_5_220.

ఇంత కరతలామలకముగా ధర్మసారమును నిర్దేశించుట జితేంద్రియుడైన గాంగేయునకే చెల్లునుగాని ఎవరికినిగాదు మరియు శాంతనవుడిట్లు వచించెను. వేదము ఆచారములను వివిధగతుల చెప్పును. మహాత్ములేదియాచరించిరో దానినరసికొని నడువవలెను.

ఈ యర్థమును సమర్థించుటకై జాజలియను తపోనిధి యొక్కయు, తులాధారుడను వణి జునిదియు వృత్తాంతము ప్రసంగింపబడెను. జాజలియను ముని కృచ్ఛ్రతపముచేయుచుండ ఆతని యొడలిపై పుట్టలు లేచెను. పిచ్చుకలు గూళ్ళు కట్టుకొని సంసారములు చేయుచుండెను. ఇదిచూచి జాజలి నాయంత తపోధనుడు కలడాయని గర్వించి పలికెను. అశరీరవాణి యాతని గర్వమును సహింపక తులాధారుడైన ఇంత గర్వియై మాటలాడడని మ్రోసెను. తులాధారుడను వణిజుడు వారణాసియందున్నాడని విని మత్సరముతో జాజలి వానిని చూడనేగెను. తులాధారుడు వణిగ్వీధి యందు బేరసారములలో నిమగ్నుడై యుండెను. జాజిలిని చూచి 'మహాత్మ ! పిచ్చుకలు గూళ్ళు కట్టుకొని నీపై నివసింప తపమెట్లు సాగుచున్నది' అనెను. ఆ వణిజుని జ్ఞానదృష్టికి విస్మితుడై జాజలి 'నీవు వర్తకము చేయుచు ఇంత ధర్మదృష్టి యెట్లు నీకలవడె'నని యాతనినడిగెను. ధర్మా త్ముడైన యా బేహారి ఇట్లు సమాధానమిచ్చెను. "అమ్ముటయందును కొనుటయందును నేను మోసము చేయను. అర్హలాభమునే తీసుకొందును. సిద్ధ్యసిద్ధులు, నిందాస్తుతులు నన్ను కదల్పవు. హింసయు, ఆత్మప్రశంసయు నాయెడ లేవు. భోగముల కోరను. ఎవ్వరికైన ఇంతచేసితినని గర్వింపను. సంసారమునందుండుచు నళినీదళగతజల బిందువు వలెనుందును" అని తులాధారుడు అనెను.జాజలి ఒకసందేహమును వెలిబుచ్చెను. 'నీవు తపస్సును,యజ్ఞములను ధర్మములుగచెప్పలేదు. అవి సంభావ్యములు కావా ? తులాధారుడు ప్రత్యుత్తరించెను"అహంకారయుక్తమై కామసంశ్రితమైన తపస్సును, ఫలాభిసంధితో చేయు జన్నములును దేవతలకు మెచ్చుకావు. 'అయినచో నీవు కర్మము నేల త్యజించవు' అని జాజలి ప్రశ్నించెను. నిస్సంగతితో ధర్మార్థమైచేయు కర్మము నిష్కర్మ

వంటిది. కారణమును పురస్కరించుకొని చేసినకర్మము అంచితగతికి కొనిపోవదు. కర్తవ్యమని చేసినకర్మము ఉత్తమగతికి సోపానమగును.

బ్రహ్మగీతలు

ఇంతటితో ఆగక తులాధారుడు జాజలి మహర్షికి కొన్నిమహావిషయములు తెలిపెను. ఇవియే బ్రహ్మగీతలు (12-5-246) యాగమును శ్రద్ధాయోగముతో చేసిన అశుచియైనవాడు శ్రద్ధ లేని శుచియైన యజమానుని కంటె అధికుడు. వడ్డీలకిచ్చి సంపాదించియు, దానపరుడైన జనుడు వేదవిదుడయ్యు లోభియైనపురుషునికంటె శ్రేష్ఠము. మత్సరాదిమాలిన్యములు శ్రద్ధగల చిత్తమునందు నిలువవు. ధర్మవృద్ధులచే నేను తత్వమును వినకుండుటచే నేనిట్లయితిని అని జాజలి తులాధారునితో పలికి శాంతినొందినవాడై మరలిపోయెను. వృద్ధాచారము ధర్మమునకు ఒరవడియని తైత్తిరీయోప నిషత్తునందు ప్రతిపాదింపబడినది. "అథయదితే కర్మవిచికిత్సా, వృత్తవి చికిత్సా వాస్యాత్- యేతత్ర బ్రాహ్మణాః సంమర్శినః - యుక్తా ఆయుక్తాః - అలూక్షా। ధర్మకామాస్స్యుః - యథాతత్రవర్తేరన్- తథాతత్రవర్తేథాః।"

కర్మ విషయమైకాని, నడవడి విషయమైకాని సందేహము జనించినపుడు ఏదేశము, ఏకాలము, ఏకులమునందు పురుషుడు జన్మించెనో ఆకాలమున, ఆదేశమున వర్తించువారును, రాగద్వేషరహిత ముగ శాస్త్రపరిశీలనము చేయుటచే చక్కని వీక్షణము కలవారును, తమకు విధివిహితములైన ఆచార విధులను లెస్సగా పాటించువారును, విశిష్టముగ పాటించువారును, క్రోధరహితులును, ధర్మ కాములును (లాభమును ప్రశంసను కోరక ధర్మమునే అనుష్ఠించువారనుట) అగు బ్రాహ్మణులు ఆయా సందేహస్థానము లందెట్లు వర్తింతురో అట్లు ప్రవర్తింపవలెను. జాజలి తులాధారుల వృత్తాంతము ఆరణ్యపర్వమునందలి కౌశిక ధర్మవ్యాధుల వృత్తాంతమును పోలియున్నది.

కార్యమెట్లు చేయదగును

కార్య సమీక్ష చిరముగా చేయవలెనా, అచిరమా అను సంశయమును స్థాపించుటకై భీష్ముడు మేధాతిథియను ముని కుమారుడైన చిరకారి కథను నుడివెను. కార్యము త్వరితపడి చేయక దీర్ఘ ముగా ఆలోచించి చేయవలెననుటకు ఇది నిదర్శనము. ప్రజలను శిక్షించుట యెట్లని కౌంతేయాగ్రజు డడుగగా గంగానందనుడు ద్యుమత్సేన సత్యవంతుల సంవాదము తెలిపెను. వధము ధర్మమని తండ్రియనెను 'హింస ధర్మమగు నేని ఇంక అధర్మమేదియని తనయుడు వ్యతిరేకించెను. ద్యుమ త్సేనుడిట్లనెను. నేరమునకు దృష్టిదండ. వాగ్దండ, ధనదండ, తనుదండములు విధింపబడియున్నవి. చంపదగిన తప్పునకు మరియొక రీతిదండము తగియుండదు. నృపాలుడు దోషమరసి, కామరోష రహితుడె వైషమ్యములేక వధదండమును విధించుట ధర్మమునకు పోషకమేయగును.' అని నిష్కర్ష చేసెను. విప్రులకు ఎల్లవిధముల అహింసకర్తవ్యమగును. ప్రజావళిని వారికి కీడుగలుగకుండ కాపా డుటయే నృపులకు అహింసయగును.

గృహస్థ-పరివ్రాజక ధర్మములు

గృహస్థ ధర్మము అవశ్యకర్తవ్యమా? తత్పరిత్యాగమా ?అని ధర్మరాజు ప్రశ్నింపగా భీష్ముడు కపిలగో సంవాదమను చర్చను ప్రారంభించెను. కపిలుడను సంయమి నహుషునిచే సంభావితమైన ఒక గోవునుగాంచి 'నీవు వేదస్వరూపవుకావా' యనెను. ఇది వేదములన నాదరణ చేయుటయని భావించి, అచ్చటనేయున్న స్యూమరశ్మియను ముని గోవునందు ప్రవేశించి కపిలునితో వివాదించెను. నాలుగు ఆశ్రమములలో ఉన్నవారును వేదవిహితాచారములు పాటింపవలెను. అయినను హింసచేయ దగినదియా కాదా యని కపిలుడనెను. ఈశ్వరుడు పశువులను, ధాన్యమును యజ్ఞార్థము కల్పించెను. గృహస్థు యజ్ఞములు చేయుట హింసయగునా యని స్యూమరశ్మి ప్రతి ప్రశ్నచేసెను. ఆశ్రమము లలోనికెల్ల గృహస్థాశ్రమము, ఇతరాశ్రమస్థులకును ఆలంబనమగుటచే శ్రేష్ఠతరమని స్యూమరశ్మి భావము. కపిలుడిట్లు సమాధానము చెప్పెను. "కర్మేంద్రియములను నిగ్రహించిన పురుషులకు తపస్సులు, యజ్ఞములతో పనియేమి. ద్వంద్వములను నిర్జించినవాడు ప్రకృతి వికృతులను గనును. ఫలకాంక్షియైన పురుషుడు కర్మవశతును చెందును".

స్యూమరశ్మిచే అభ్యర్థింపబడినవాడై కపిలుడింకను విశేషముల నుడివెను. 'జ్ఞానము నాశ్ర యించిన వానికి కీడువాటిల్లదు. ప్రజ్ఞానరహితుడు కర్మసమితియందు చిక్కుకొనును. వేదములు పరమ ప్రమాణములు. గృహపతియైనవాడు అసూయారహితుడై శమదమవంతుడై, అతులజ్ఞానియై వేదచోదితాచారములను నడపును. శాంతులైన విప్రులును, రాజన్యులును గృహమునందుండియే శాశ్వత పదమును పొందుదురు. ఆశ్రమ చతుష్టయమును మోక్షసాధన హేతువే' యని కపిలుడు ప్రవచించెను.

హింసాహింసలు

భీష్ముడింకొక ధర్మసూక్ష్మమును దెలిపెను. ఉంఛవృత్తియగునొక బ్రాహ్మణుండు అహింసా పరుడగుటచే పశువిశసనము మాని ఫలమూలాదులతో యజ్ఞముచేయ పూనుకొనెను. అది విధివిహి తము కాదని ఆతని భార్యచెప్పదలచియు శాపభయముచే ఊరకుండెను. అప్పుడు ధర్మదేవత ఒక లేడి రూపమున ప్రత్యక్షమై ఆ విప్రునిట్లు ప్రబోధించెను. "అర్హంబగు హింసావిశేషం బహింసా వ్రతహాని చేయదు. క్రతువుగదా యని అనర్హ హింస కర్తవ్యంబు గాదు".

ముక్తిమార్గము తెలుపుమని పాండునియగ్రనందను డడుగగా దేవవ్రతు డిట్లుచెప్పెను. "క్షమచేత క్రోధమును, సంకల్పరాహిత్యముచేత కామమును, సత్వముచేత చిరనిద్రను,గాఢధైర్యము చేత రాగద్వేషములును, నిత్యసంతోషముచేత లోభగుణంబును జయించుట ముక్తికి త్రోవ". తృష్ణ నడగించు ఉపాయము తెలుపుమని ధర్మజుడు కోరగా శాంతనవుడు జనక మాండవ్యసంవాదమును ప్రపంచించెను. మాండవ్యుని ప్రశ్నకు సమాధానముగ జనకరాజిట్లు వాక్రుచ్చెను. "అర్థములు దుఃఖదోషాకరములు. నాబంధులు, నాధనములు అను భావమును మనస్సునుండి వెడలించినచో తృష్ణకు ఆలంబనములేక ఇంకిపోవును. ఒడలు ముడిసినను తృష్ణ ముడియదు. కామములను

వర్జించుటయే దానిని నిర్జించుటకు సాధనము; ఎట్టి శీలముగలవాడు బ్రహ్మపదమును పొందును అని ప్రశ్న. మితాహారియై, ఇంద్రియజయము కలిగి, మోక్షధర్మ సారమును అనుష్ఠించువాడు అని సమాధానము.

హారీతవృత్రగీతలు

హారీతుడను మహర్షి విద్వజ్జనంబులకు పరివ్రాజకుని ధర్మములు బోధించెను. ఇదియే హారీతగీత. ఆతడిట్లు చెప్పెను "పరివ్రాజకుడు నిష్ఠతో ఇలువీడి, కోర్కెలనెల్ల ఉపసంహరించి, జనుల నిందాస్తుతులకు కలగక, సర్వజీవులయందును మైత్రియు, కరుణయు, సమత్వమును భావించుచు, వాఙ్మనోవర్తనములందు ఇతరులకు కీడుతలంపక, ఒక శూన్యగృహమునో, ఆలయమునో, వృక్షమూలమునో నివాసస్థానముగ చేసికొనుచు భైక్ష్యముచే జీవించుచు ఆత్మారాముడై చరించవలెను," ఇట్టి యుత్తమస్థితి తనకెట్లు సాధ్యమని చింతాగ్రస్తుడైన ధర్మనందనుని దేవవ్రతుడిట్లు ఉత్సాహపరచెను. "వేగమేల అన్నియు కాలాధీనములు. కాలముతోడనే వచ్చును. వర్ణధర్మములను బట్టి మనఃపరిపక్వము ఏర్పడును. నృపకుమారుడు భోగములనందక సన్న్యసించుట కెట్లు తగియుండును."

ఈ సందర్భముననే మందాకినీసూనుడు వృత్రగీతలు ఉపన్యసించెను. ఇంద్రునకు ప్రత్యర్థియైన వృత్రుడు యుద్ధమునందోడియు విచారింపక నిర్లిప్తుడుగ ఉండుటచూచి అసురగురవగు శుక్రుడు నీకు మనోవ్యథ ఏలలేదు అని యడిగెను. దానికా రాక్షసవరేణ్యుడిట్లు బదులు చెప్పెను. "కలిమియు లేమియు కాలవశతను గలుగును. జ్ఞానహీనులు మాత్రమే వాని లాభనష్టములకు హర్షశోకములను పొందుదురు. నేను కోరినచో ఇప్పటికిని తపస్సుచేసి విజయము సాధింపగలను. కాని ఇంక నాకట్టి ఇచ్ఛలేదు. నేను సుకృత దుష్కృతముల కతీతుడనై, అనుపముడు, అవ్యయుడు, అనంతుడునగు విష్ణుని భజించి ముక్తిగాంతును. ఆ విష్ణుని మహత్వము తెలుపవే." అనిన భార్గవుడు విష్ణుమహాత్మ్యము నుగ్గడించెను. జీవుని యవస్థలు ఆరుఛాయలై యుండుననియు, అవి కర్మవశమున ఆతని పొందుచుండుననియు, జీవుడు శుక్లచ్ఛాయ గతుడైనప్పుడు విష్ణుని భావించుటకు నేర్పరియై యుండుననియు ఉశనుడు ప్రసంగించెను. వృత్రుడానందభరితుడాయెను.

భీష్ముడు చెప్పిన పరాశరగీతలును ఇట్టివే. జనకుడు పరాశరుని ధర్మసంబోధనముకోరెను. ధర్మమున సౌఖ్య సంసిద్ధి కలుగునని ఆమహర్షి పెక్కుముఖముల వివరించెను. తపముచేతను ధర్మనిరూఢిచేతను అనర్హుడు అర్హుడగును. మర్త్యుల జీవన మనిత్యమని యెరిగి ధర్మము నేమరకుండుట అన్నిజాతులకును ఉపాయము, ధర్మలబ్ధమైన ధనము అల్పమైనను దాన విధి యందది శ్రేష్ఠము. రాజు ధర్మయుద్ధమునే చేయవలెను. పడిన వానిని, పారిపోవువానిని, ఆయుధములు పెట్టినవానిని చంపకూడదు. ఏధర్మములును అహింసను పోలవు. క్షణ భంగురమైన ఈ జీవితమునకై ధర్మమును విడనాడుట తగునా? తలకు మించిన భారముతోనిండిన యోడ మునుగునట్లే, లౌకిక వాంఛలతో నిండినవాడు సంసార సముద్రము తరింపలేడు."

అమరనదీనందనుడు వ్యాఖ్యానము చేసిన 'హంసగీతయు ధర్మాధిక్యమును బోధించుటకే ప్రవృత్తమైనది. ఒకప్పుడు బ్రహ్మదేవుడు క్రీడార్థమై పసిడి యంచరూపు గైకొని విహరించుచుండ సాధ్యులు (దేవయోనులు) ఆ హంసను పొగడి పురుషుడు అఖిలబంధ మోక్షము దేనివలన పొంద గల్గునో తెలుపుమని వేడిరి. స్వర్ణహంస ఇట్లని బదులాడెను. "క్షమ, దమము, సత్యము అమేయ మహిమాస్పదములు, ధర్మమునందెల్ల నవి పరమధర్మములు. అవి హృద్గ్రంథిని భేదించుట యందు సమర్థములు. పరుషవాక్యముల నాహంస నిరసించెను.

పరమర్మ భేదులును, నయ
విరహితములు, ధర్మకార్య విముఖంబులు, ని
ష్ఠురములునగు మాటలు స
త్పురుషుండా డఁడవి సత్యములుగా కునికిన్. 12-5-546

వేదసారము సత్యము. సత్యసారము దమము. దమముయొక్క సారము మోక్షము. ఒరులపై నిందలు మోపుట పాపము. నిందకు గురియైనవాడు పాపముల బాయును. నిందించినవాడు పాపములకు గురియగును. సత్సాంగత్యము ముఖ్యకార్యము.' ఈ హంసగీత చాల ప్రశస్తమై మంజుల ధర్మప్రవచనముతో నొప్పుచున్నది.

యోగతంత్రము

సాంఖ్యయోగముల స్వరూపములును తారతమ్యములును వినగోరిన మనుమనితో కురువృద్ధుడిట్లు పలికెను. "సాంఖ్యయోగములు వేరుకావనియు రెండును ఒక్కటియే యనియు నాకుతోచుచున్నది. రెండుపథముల వారును తమతమ మార్గమేమేలని చెప్పుదురు. దర్శన భేదమే కాని ప్రాప్యము ఇరువురకును ఒక్కటియే. యోగపరులు ప్రత్యక్షవాదులు. సాంఖ్యులు శాస్త్రార్థనైపుణ్యముగలవారు. ఇరువురకునుభూతహితము, సద్వ్రతచర్య. శౌచము – ఇవి నియతకృత్యములు" అనెను. భగవద్గీత యందును సాంఖ్యయోగములు ఒక్కటియే అని నుడువబడినది.

"సాంఖ్యయోగౌ పృథగ్బాలాః
ప్రవదంతి నపండితాః
ఏకమప్యాస్థితస్సమ్య
గుభయోర్విందతేఫలమ్
యత్సాంఖ్యైః ప్రాప్యతేస్థానమ్
తద్యోగైరపిగమ్యతే.

నీలకంఠీయ వ్యాఖ్యయందు సాంఖ్యయోగములభేదమిట్లు వివరింపబడినది. సాంఖ్యులీవిధముగ భావింతురు. 'మసక చీకటియందు రజ్జువును చూచి పురుషుడు సర్పభ్రాంతిని పొందుచున్నాడు. భయాదులకు లోనగుచున్నాడు. దీపసహాయమున అధిష్ఠానగతమైన ఈ భ్రాంతి తొలగగనే వాస్తవిక జ్ఞానము కలుగుచున్నది. ఇట్లే పురుషుడు అజ్ఞానావరణముచేత మహదాది సకారణమైన జగత్తును ఆత్మయందు భావించి బద్ధుడగును. సమ్యగవేక్షణము వలన అధిష్ఠాన సంబంధమైన సత్యజ్ఞానము

కలిగి సంసారముయొక్క ఉచ్ఛేదము జరుగును; యోగమతమువారు సంసారము దుఃఖమయము, హేయము అని బోధించి, మహదాది ప్రపంచమునుండి దృష్టిని మరల్చి, దృష్టిని ద్రష్టయందే నిలుపుటను కీర్తింతురు. 'యోగశ్చిత్తవృత్తి నిరోధః' అను వాక్యమున కిదియే అర్థము. చిత్త వృత్తి నిరోధముచేత ద్రష్ట తన స్వస్వరూపమునందే దృష్టిని నిలుపును. ఇదియే కైవల్యము.

భీష్ముడు ఇంకను ఇట్లు వివరించెను. యోగులు యోగబలమున రాగమును మోహమును, క్రోధమును జయింతురు. ప్రపంచసంబంధమైన మాయా వాతావరణము వారి నరికట్టజాలదు! బలవంతమైన చేప, బలవంతమైన వన్యమృగము తమను బంధించువలను ఛేదించుకొని పోవునట్లే యోగియైన పురుషుడు సంసారోచ్ఛేదనము చేయును. దుర్బలుడైనయోగి, దీప్తిలేని అగ్ని సమిధల భారముచే అవసన్నమగునట్లు సంసారముచే బద్ధుడగును. రథికునకు సారథివలె, నౌకకు కర్ణధారి వలె యోగము ఆత్మకు సుపథ వర్తనము కలిగించును.

శాంతనవుడు సాంఖ్యమునిట్లు ప్రతిపాదించెను. "జ్ఞానముచేత విషయముల విధములిట్టివని గట్టిగా తెలియవలెను. తిర్యక్కులు, మనుష్యులు, అమరులు మున్నగువారియందు విషయము లెట్లుండునో యెరుగవలెను. సత్వరజస్తమోగుణముల ప్రవర్తనములును గమనింపవలెను. పంచేంద్రియములును ఇంద్రియార్థములందు సక్తములనియు, పంచమహాభూతములన్యోన్య సక్తములనియు, మోహము తమస్సునందును, లోభము రజస్సునందును, సత్వము ఆత్మయందును లగ్నములని గుర్తింపవలెను. ఆత్మ నారాయణుడు, మహేశుడనబరగు పరమునందు తగులును. పరము మోక్షమునందు సక్తమగును. మోక్షము దేనియందును తగులదు. ప్రకృతి పదునారు వికారముల కాశ్రయము. ఆత్మ ప్రకృతియు వికృతియుకాదు. పురుషుడు గర్భవాసాది దుఃఖమును పొందుటను జూచినచో సంసారసంగము తొలగును. చంద్రుడును, సముద్రమునుగూడ వృద్ధిక్షయములకు లోనగుచుండ, అజ్ఞుడు బంధునాశమునకై వగవనేల. జీవులలో వేయింటి కొకడైనను విముక్తిని పొందుటకై ఉద్యోగింపడు. దీనికి అహంకృతి కారణము. తనదేహము నందలి దోషములను పురుషుడెరుగవలెను. దేహదోషము లేవియన కామము, క్రోధము, భయము, నిద్ర, నిశ్వసనము. క్షమచేత క్రోధమును, సంకల్పవర్జనముచేత కామమును, అప్రమాదముచేత భయమును, సత్వసంవేదనముచేత నిద్రను, లఘుభోజనముచే నిశ్వాసమును అధిగమింపదగును. విష్ణుమాయచేత ఈ లోకములు బుద్బుదాకృతిగ తోచునని తెలిసి బుధుడు ప్రపంచమును సరకుచేయక మోక్ష మార్గము వెదకికొనును.

సాంఖ్యమును యానపాత్రముగా నవలంబించి బహిస్స్పర్శంబుల తపోరూపదండమున దూరముగా వెడలించి, ప్రజ్ఞయను కర్ణధారసామర్థ్యంబున దుఃఖోదకమును, వ్యాధి మృత్యుమహాగ్రాహమును అను సంసారసాగరమును ఆర్యుడుత్తరించును. ఆ సుకృతి రజస్సత్వముల నధిగమించి పరమునందు కలిసి అమృతత్వమునందును; అమృతత్వముపొందిన యామహాత్ముడు తన పూర్వవృత్తము తలచునా యని ధర్మజుడడిగిన దానికి భీష్ముడిట్లు బదులిడెను. "ఇంద్రియములు పురుషుని ఎరుగవు. ఆతడు వానిని మనస్సు ద్వారమున చూచును. ముక్తత్వస్థితి యందు మనస్సు

విరమించుటచే ఇంద్రియములును విరతములగును. మనస్సులేక అవి పనిచేయజాలవు. ముక్తదశ యందు ఇంద్రియములు నిర్విష భుజంగములట్లు చేష్టలుడుగును. అవి యుండియు లేనివియే. భూతములనుగుణములందును. మనస్సును బుద్ధియందును అడగించి జీవుడు నారాయణుని పొందును. ఆస్థితియందాతనిని పుణ్యపాపము లంటవు. పరమాత్మను చెందిన పురుషుడు పునరావర్తన రహితుడు, పునరావర్తన రహితస్థితినే మోక్షమందురు. బ్రహ్మభావమును భజించుటకు సాంఖ్యమువంటి ఉత్తమమార్గము మరియొకటిలేదు.

క్షరాక్షర వివేకము

గాంగేయుని అపారజ్ఞాన వైభవమునకు ధర్మజుడు ఆనందవివశుడయి ఇట్లు ప్రశంసించెను. 'నీవు పరమజ్ఞాన నిధివని వేదసంవేదులగు విప్రులును సాంఖ్యయోగ ప్రవీణులైన యతులును చెప్పుచుందురు. కురువంశంబునకు ప్రజాఘృత ప్రదీపితంబగు దీపంబవుకావె. అక్షరమననేమియో క్షరమన నేమియో తెలియ ననుగ్రహింపవే' అనిన జాహ్నవీనందనుడు వసిష్ఠజనక సంవాదమును అవతరింపజేసెను. ఆద్యంత పరిక్షయ రహితమై అద్వితీయమైన తత్వము అక్షరము దాని నుండి ప్రభవించిన ఇరువదినాలుగు తత్వములను క్షరమందురు. అక్షరము విక్రియమంది ప్రకృతి సంభవించును. దీనినే ప్రధానము, అవ్యక్తమునని పిలుతురు. దీనినుండి మహత్తు జనించును. దానినుండి యహంకారము పుట్టును. దానినుండి భూతపంచకము, శబ్దాదిపంచకము, ఇంద్రియదశకము (జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు) మనస్సు ఆవిర్భవించును. పంచవింశతితత్వమైన అక్షరము అవిజ్ఞేయము, అమృతము, అవ్యయము, సత్వరజస్తమో గుణప్రభావముచే ఆయా యోనులందు ప్రతిబింబించిన యాతత్వము అవియే తానని భావించును. ఇట్లు అక్షరము నిర్గుణమయ్యు గుణ సంయోగముచే నానాత్వమునందును. గుణములు ప్రకృతికి సంబంధించినవి అవి మహేశ్వరునకు గుణిత్వావేశము కలిగించలేవు.

ప్రకృతి సహజముగ లింగరహితము. దానినుండి పుట్టినవి సలింగములు, ఇతరసమయము లందు మూర్తిరహితమయ్యు ఋతువేళ ప్రకృతి పుష్పఫలాదికముచే రంజిల్లును. ఆత్మకు నానాత్వము, ఏకత్వము, అవిద్య, విద్య కలదని చెప్పుచున్నారు. దానిని వివరింపుమని జనకుడు వసిష్ఠుని ప్రార్థించెను. అంత వసిష్ఠుడు యోగ సాంఖ్యముల తెరగులు తిరిగి స్పష్టీకరించెను. రాగ రహితమైన ధ్యానము యోగము. మితాహారియై ఇంద్రియ సంరంభము నుడిపి మనస్సు నాత్మయందే నిలిపి, నివాత దీపమువలె నుండునుయోగి. సాంఖ్యులు ప్రకృతివాదులు. ప్రకృతి ప్రసవ ధర్మిణి యని వారు తలతురు. ప్రకృతి తనను బుద్ధ్యహంకారములుగను పంచభూతములుగను విస్తరించును. పురుషుడు దీని కంతకును అధిష్ఠా . ప్రకృతికి క్షేత్రమనియు నామము కలదు. జీవుడాక్షేత్రమునెరుగును గావున క్షేత్రజ్ఞుడనబడుచున్నాడు క్షేత్ర క్షేత్రజ్ఞులు వేరు. అవ్యక్తము (ప్రకృతి) జ్ఞానము. పురుషుడు జ్ఞేయుడు. ప్రకృతి సగుణాత్మక. పురుషుడు నిర్గుణుడు. చతుర్వింశతి తత్వముల నేర్పరించి పురుషుడు తన్నుతాను చూచుట కైవల్యము.

విద్యావిద్యలు

ఇరువదియైదవ తత్వమైన అక్షరమే విద్యయనబడును. ప్రధానము (ప్రకృతి అవిద్యయని తెలియవలెను. ప్రకృతిగుణములైన మహదహంకారాదుల గూడినప్పుడు అక్షరుడైన పురుషుడు కూడ క్షరము అని చెప్పదగియుండును. ప్రకృతి తానని భావించుట అజ్ఞత. చేప నీళ్ళయందు వసించుచున్నను నీళ్ళ కంటె భిన్నమైనట్లే పురుషుడు ప్రకృతి మధ్యస్థుడైనను ప్రకృతికంటె భిన్నుడు.

క్షరాక్షరములను మించిన మరియొక తత్వమును కలదు. దానిని పలువురెరుగరు. సాంఖ్య సూక్ష్మతత్వదర్శు లెరుగుదురు. ఈ పరతత్వమునే షడ్వింశతత్వమందురు. క్షరాక్షరపరతత్వములు అప్రబుద్ధ, బుధ్యమాన, బుద్ధములని వేదాంతవ్యవహారము. భగవద్గీత పురుషోత్తమప్రాప్తియోగము నందు ఈ పరతత్వనిరూపణము కలదు.

'యస్మాత్క్షరమతీతోఽహమ్
అక్షరాదపిచోత్తమః
అతోఽస్మి వేదే లోకేచ
ప్రథితః పురుషోత్తమః'.

షడ్వింశము విమలము, అప్రమేయము, సనాతనము. జీవపరతత్వములకు బ్రహ్మసమాఖ్య కలదు. ప్రకృతి కది లేదు. పంచవింశకుడు ప్రకృతితో సంగము నెడబాసి షడ్వింశకునియందు కలయ, ఆ పరతత్వలక్షణములు జీవునియందును సంక్రమించును.

భీష్ముడు చెప్పిన జనకయాజ్ఞవల్క్య సంవాదమునందు మనస్సు ఇంద్రియముల కధిపతి యని నిరూపింపబడినది. మనస్సు వేరుగా నున్నచో ఇంద్రియములు పనిచేయవు. యాజ్ఞవల్క్యుడు అధ్యాత్మ, అధిభూత, అధిదైవ వివేకమును బోధించెను. కర్మేంద్రియములు అధ్యాత్మబీజములు, వాని వ్యాపారములు అధిభూతములు ఆయా దేవతలు వాని కధిదైవములు. ఇట్లే మనస్సు, బుద్ధి, అహంకారములకును ఈవింగడింపు సూచితమైనది. సత్వాదిగుణత్రయము పురుషునియం దెట్టి స్వభావమును నెలకొల్పునో వివరింపబడినది. జీవుడు తన్నెరిగినచో ప్రకృతి మాయలకు లోను గాడు. పురుషుడు చైతన్యశీలి. ప్రకృతి అచేతనము. అజ్ఞానమువలన కర్మపరత్వము గలుగును. దానివలన జననమరణపరంపర యేర్పడును. సమ్యగ్జ్ఞానమువలన మోక్షము సిద్ధించును.

గృహస్థధర్మము మోక్షానుకూలియా

గృహస్థధర్మమును వీడక మోక్షము పడయుట కలుగునా యను సందేహమును కుంతీ తనయుడు ప్రకటింపగా దానికి సమాధానముగా శాంతనవుడు జనక సులభాసంవాదము నుపక్రమించెను. సులభ యను పేరుగల మహాయోగిని జనకచక్రవర్తిని పరీక్షించుటకై ఒక సుందర తరుణీ రూపము ధరించివచ్చి యాతనియందు కామవికారమును ప్రదర్శించెను. జనకుడు రాజ్యపాలనము

సేయుచుండియు విమలయోగధర్మలంపటుడై యుండెను. సులభను ఆత డిట్లు మందలించెను "పంచశిఖుడను పరమమునీశ్వరునిచే సాంఖ్యయోగ భూపరిపాలనములందు శిక్షింపబడితిని. చందన మున పూసినను, కత్తితో వ్రేసినను నేను ఆ చేసినవారిని సమముగా చూతును. గృహస్థధర్మము కీడని కొందరు పరివ్రజింతురు. పరివ్రాజకచిహ్నములైన దండకమండలములచేతను, ముండితము చేతను వైరాగ్య మలవడునా. నీవు పరవనితవు. నాయందు మారవికారమొందుట యనుచితము" అనెను. సులభాయోగిని చతురభాషణములతో జనకునిట్లు ప్రత్యాఖ్యానము చేసెను. "ప్రధానము (ప్రకృతి) లోకమునంతను ఆవరించియుండగా, ఎవరు ఎవరివారు! ఎక్కడివానవు, ఎవరివానవు, అని యడుగుట బేలతనము. నృపతులు వర్గత్రయమును ఉపాసించుటయందు సక్తులు. వారికి మోక్షచింతన ఏడ. నీవు నిర్వికారుడవైనచో నీ హృదయము నాదు హృదయము చొచ్చుటకు కలగనేల. నీవు దాంభికముక్తిని ప్రకటించుచున్నావు" అని పలికి "మహాత్మా! అగ్నిచల్లనో వెచ్చనో తెలియగోరుటవంటిది నిన్ను పరీక్షించుట. నీవు గృహమునందుండియు మహాయోగివి" అని సులభ జనకు నభినందించెను.

శుకయోగీంద్రుని ఇతిహాసము

వైరాగ్యబోధకమును, పరమ శాంతిభరితమును అగు నీమహాపర్వము శుకయోగీంద్రుని వృత్తాంతముతో ముగింపునకు వచ్చుట బంగారమునకు తావి యబ్బినట్లైనది. వైరాగ్యమునకు పరమోదాహరణము ఆరణేయుడైన శుకమహర్షి. శుకుడు వైరాగ్యసంపన్నుడెట్లయ్యెనని ధర్మనందనుడు జాహ్నవీతనయుని అడుగగా ఆతడు శుకవృత్తాంతమును విస్తరించి చెప్పెను. వేదవ్యాస మహర్షికి ఘృతాచియను అప్సరసయందు శుకుడు జనించెను. ఈ లోకోత్తర పురుషుడు అరణియందు పుట్టుటచే ఆరణేయు డనియు ప్రతీతి కలదు. ఈశ్వరుని వరప్రసాదముచే వేదవ్యాసునకు శుకుడు జన్మించెననియు చెప్పనైనది. శుకుడు బాల్యమునందు క్రీడాసక్తుడై ప్రాకృతునివలె సంచరించుచుండ తండ్రి యాతనికి నిట్లు బుద్ధులుచెప్పెను" ఇంద్రియములను ఉత్పథమున బోనీకుము. అక్రోధము, సత్యము, శమము, తపము, ధర్మము, అహింస వీనిని పాలింపుము. చూచుచుండగనే జీవితము చెల్లిపోయి పురుషుడు మృత్యువు పాలగును. మృత్యువెవ్వరి కొరకును వేచియుండదు.

'జరయు మరణంబు మర్త్యుని జన్మమాది
గాఁగ వెనువెంటఁ దగులు నగ్గంబువేచి
యెల్లిసేసెద ననక మేలిపుడచేయు
తనయవార్చునె మృత్యువు జనుల పనులు' 12_6_234.

తండ్రి బోధలు మనమున బెట్టికొని శుకుడు వేదాధ్యయన సంపన్నుడయ్యెను. బృహస్పతివద్ద రాజనీత్యాదిసకల విద్యల నేర్చెను. తండ్రి యాతనిచే సాంఖ్యయోగ శాస్త్రములు పఠింపించెను. మోక్షమునకు తెరువు చూపుమని శుకుడు తండ్రిని ప్రార్థింపగా మిథిలానగరమునకు పాదచారివయి పోయి జనక చక్రవర్తిని సందర్శింపుమని యాదేశించెను. జనకుడును శుకుని గౌరవించి తగుమాటలిట్లు

తెలిపెను. "విప్రుడు వేదాధ్యయనముచేసి నాలుగాశ్రమములను అనుష్ఠింపవలెను. ఒక్కొక్కచో ప్రథమాశ్రమమునందే మోక్షజ్ఞానము కలుగుటయు కలదు. ఆత్మజ్ఞానవంతుడై విశ్వమంతయు తనలోను, తనను విశ్వమునందంతటను యోగి సందర్శించును కోరికయు, ఒల్లమియులేక భూతములకు చెరుపు చేయక కామాధీనుడు కాక తపోరతి నున్నచో బ్రహ్మమును పొందును."

శుకుడు యౌవనమునందే సంసార త్యాగముచేయ నిశ్చయించెను. జనకచక్రవర్తి యుపదేశ మాతని నిశ్చయమును దృఢపరచెను. ఆతడు హిమవంతమునందున్న తండ్రికడ కేతెంచెను. వ్యాసమహర్షి శిష్యవాత్సల్యమునందు నిరుపమానుడు. ఆయన శిష్యులు అధ్యయనము పూర్తిచేసుకొని తనను విడిచిపెట్టి పోవుటయే భరింపలేడు. పుత్రుని వీడగలుగునా. ఒకనాడా మహర్షి స్నానార్థమేగిన సందర్భమున నారదుడువచ్చి శుకునకు మరికొన్ని యధ్యాత్మ విషయములు బోధించెను. తండ్రి యనుమతిగొని శుకుడు యోగిసేవితమైన కైలాసమువంక నరిగెను. వేదవ్యాస మహర్షి తన్ను వెదకికొనుచు వచ్చినచో మీరాయన పిలుపునకు సమాధానమిండని వనవృక్షలతలకు చెప్పి ఆమహనీయుడు అనన్యప్రాప్యమైన స్థానమున కెగసెను. మందాకిని యందు నగ్నలై స్నానముచేయుచున్న యప్సర స్త్రీజనము ఆయనరాకకు గాంచియు సిగ్గువడరైరి. శుకుని నిర్వికార చిత్తమున కిది నిదర్శనము. ఇంతలో కృష్ణద్వైపాయన మహర్షి పుత్రవియోగమును సహింపలేక అరణ్యముల వెంటబడి కుమారుని పేరు ఆక్రోశించుచు వెడలెను. శుకుడు బోధించినట్లే తరు లతాదులు 'ఓ' యని యా మునీంద్రునకు బదులిడెను. శ్రీశుకుడు మోక్షపథంబుననట్లే యంతర్హితుడయ్యెను. మహేశ్వరుడు ప్రత్యక్షమై వేదవ్యాసుని ఓదార్చితేర్చెను. పరమ మునీంద్రులైన శుక వ్యాసుల భవ్య వృత్తాంతమునే భాగవతము 'సముఁడై యెవ్వఁడు ముక్తకర్మచయుఁడై' అను గొప్ప పద్యమున చిత్రించుచున్నది.

విష్ణుమహిమ

నాలుగాశ్రమములవారును ఉత్తమసిద్ధికై ఆరాధింపదగుదైవ మెవరని ధర్మసూనుడడిగిన దానికి సమాధానముగ జాహ్నవీసూనుడు విష్ణుమహిమ నుపన్యసించెను. ఇది నారదనారాయణ సంవాదరూపముననున్నది. ఈ సందర్భముననే ఉపరిచరవసువు వృత్తాంతమును ప్రసక్తమయినది. ఆదిపర్వమునందును గిరికావసురాజుల కథనముకలదు. ఇక్కడగల విశేషమిది. వసురాజు విష్ణుభక్తుడును, అహింసావ్రతుడును అయియుండెను. యజ్ఞమునందాతడు పశువులను విశసింపక ఆరణ్యకోద్గీతమైన విష్ణుస్తవమును పఠించెనట. హరిసంతుష్టుడై స్వయముగవచ్చి ఆతని యాగమునందు హవిర్భాగములు స్వీకరించెను. ఇది సమ్మతముకాని కొందఱు మునులు పశువిశసనము లేకుండ అశ్వమేధమెట్టిదని యాక్షేపించిరి. వివాదములు రేగెను. ఉభయపక్షవాదులును ధర్మనిర్ణయమునకై వసురాజు మాధ్యస్థముకోరిరి. దేవతల యాగ్రహమునకు భయపడి యారాజు ఛాగమును విశసనము చేయవలెనని తీర్పుచెప్పెను. ఇది వేదవాక్య విరుద్ధంబని కొందరు మునులాభూమీశుని శపించిరి. తరువాత విష్ణువునిగూర్చి తపస్సుచేసి యాతడు శరీరముతో బ్రహ్మలోకమున కేగెను.

నారాయణుడు నారదమహర్షికి ఇట్లు తత్త్వము నుపదేశించెను. "నేను ఇరువదినాలుగు తత్వముల కతీతుడనైన పంచవింశుడను. ఇంద్రియములకందను. త్రిగుణరహితుడను. సర్వసాక్షి, అజుడు, నిష్కలుడనగా ఆత్మరూపమున ఉందును. వాసుదేవ, సంకర్షణ. ప్రద్యుమ్న, అనిరుద్ధులని నారూపములు. పరమపురుషుడను. నాకంటె పరములేదు". జీవశరీరములు వేర్వేరని తెలియవలెను. ఏకాంతిక భక్తిచేగాని విష్ణుని కనలేరు. వైష్ణవయాగమనునదికూడ ఇచ్చట చెప్పబడినది. విష్ణునామముల నిర్వచనమును వివరింపబడినది.

శివకేశవుల యభేదము

దక్షాధ్వర ధ్వంసము వేళ విష్ణువుయజ్ఞపురుషునకు శరణమిచ్చినందున శివకేశవులకు దారుణ సంగ్రామమయ్యెను. లోకములన్నియు గగ్గోలువడెను. అంత బ్రహ్మదేవుడేతెంచి ఆ దివ్య మూర్తుల సంరంభమును శాంతింపజేసెను. బ్రహ్మ ఈ రీతిగ వారిని ప్రార్థించెను.

నిగమ వేద్య మద్వంద్యంబు నిర్గుణంబ
మూర్తమనియెడు తత్వంబు మూర్తిభేద
కలనమున లోకమున ద్వికాధాకారియయ్యె
గాక హరియననీవనఁగలదె వేఱు. 12-6-447.

హరిహరులు సంప్రీతినొంది సఖ్యము పాటించిరి. లోకములును చల్లబడి యుల్లసిల్లెను.

ఈ యదుననే వైశంపాయనుడు జనమేజయునకు విష్ణుని హయగ్రీవాతారమును వర్ణించెను. మధుకైటభులను దానవులు వేదముల నపహరింప నారాయణుడు హయగ్రీవరూపము దాల్చి వానిని సంపాదించి బ్రహ్మకు తిరిగి ఇచ్చెను.

ఏకాంతికధర్మము

ఏకాంతికులను ప్రశంసించితివి. ఏకాంతిక ధర్మమెట్టిదని జనమేజయుడడుగగా వైశంపాయన మునీంద్రుడిట్లు తెల్లముచేసెను. "ఇది నారాయణోదితము సాంఖ్యయోగ పరమసారభూతము. ఏకాంతికత్వమునకు మూలము అహింస. హరి దానివలన ప్రీతుడగును. హరియన్నను, క్షేత్రజ్ఞుడన్నను ఒక్కటే. ఆయన చతుర్వ్యూహముల నొందును. తపము, శమము, దమము, ఏకానూన భక్తి-వీనికి మాత్రమే హరి యందును. ఇంద్రియముల కందడు. సాత్వికులైనవారు ఏకాంతింక ధర్మమునకు సమీపస్థులు."

జనమేజయుడు మరల నిట్లు ప్రశ్న లేవదీసెను. "వేదములు, సాంఖ్యము, యోగము, పాశుపతము, పాంచరాత్రము అని భిన్న ప్రస్థానములు విందును. అవి భిన్ననిష్ఠోదితములా? ఏకనిష్ఠోదితములా? వైశంపాయనుడు చెప్పిన దాని సారాంశమిది. "ఇవియన్నియు నారాయణుని పొందుటకు ఋజుపథములు". వాని ప్రవర్తకులు వేరుగ కాన్పింతురు.

వేదవిభాగము చేసిన కృష్ణద్వైపాయనుడు పూర్వజన్మమునందు అపాంతరతముడను నామము గలిగియుండెను. అతడు నారాయణనందనుడు. పూర్వయుగమున వేదములను చిక్కుతీసి విభాగము లేర్పరచెను.

అత్యుత్తమ ధర్మము

కురువంశనిధియైన ధర్మరాజు సర్వధర్మములను శ్రద్ధతోవిని అమరతటినీతనూజుతో నిట్లు విన్నవించెను. "నీకారుణ్యవశమున రాజధర్మము మొదలగు సమస్త ధర్మములను తెలిసి కొంటిని. వీనిలో నత్యుత్తమ ధర్మము చెప్పవే' అనివేడెను. గంగానందనుడిట్లు సమాధానము చెప్పెను. 'ధర్మములు అనేకములు. అందేదియు నిరర్థకముకాదు. ఎవ్వరికేది రుచించునో వారా ధర్మము ననుష్ఠింతురు. అయినను నారదమునీంద్రుడు ఆఖండలునకు చెప్పిన యొక ఇతిహాసము కలదు. దానియందు నీప్రశ్నకు ప్రత్యుత్తరము లభించును. వినుము' అని రెండు వృత్తాంతములను వివరించెను. అందొకటి భృగువను విప్రునకును పద్ముడను నాగరాజునకును సంబంధించినది. భృగువు ధర్మనిత్యుడు, సత్యవ్రతుడు, అహింసాశాలి. న్యాయార్జితమైన విత్తముతో అతిథి సంతర్పణము చేయుచు గృహమేధియైయుండెను ఒకనాడు తనయింటికి అతిథియై వచ్చిన ఒక సుహృదు భావునితో తన మనోగతము నిట్లు వెలువరించెను 'నేను ఆత్మావలోకనము చేయుదునని యత్నింతును. అదినాకు సాధ్యపడుటలేదు. నాకు మార్గముపదేశింపుము' అని విన్నవించెను. ఆగంతకుడిట్లు చెప్పెను "నేనును నీవలెనే ఆత్మసందర్శనమునకై తపించుచున్నాను. అది నాకలవడుటలేదు కొందరు బ్రహ్మచర్యమునను, కొందరు గార్హస్థ్యమునను, మరికొందరు వానప్రస్థముచేతను, తపముచేతను, దానములచేతను, నిష్క్రియత్వముచేతను, యజ్ఞములచేతను, మాతాపితృభక్తి గురుభక్తి, అహింస, సత్యము మొదలగు అనంత పథముల మోక్షపదము చేరవచ్చునందురు. అందరకును అది లభించునా. నేనొక్క ఉపాయము చెప్పెదను. నైమిశారణ్యమునందు గోమతీ తీరమున పద్ముడను నాగరాజుకలడు. ఆతనిని సేవింపుము అని పంపించెను.

భృగువు ఎంతయో మార్గాయాసము సహించి పద్ముని నగరమున కేగెను. ఆ సమయమునకు నాగరాజు సూర్యుని రథము వగ్గముగా సేవించుటకై పోయియుండెను. ఎట్టకేలకు నాగరాజు వచ్చెను. వారి సంభాషణమునందు తగిలిన ఒక ముఖ్యాంశమేమన - పరముడు, అద్వయుడు, నిరంజనుడు. శాశ్వతుడునగు పరమాత్మ సూర్యమండల మధ్యస్థుడై యుండును. నాగరాజు ఆ విప్రునకు ఉంఛవృత్తిచే జీవించువాడును రవి సమతేజుడును అయిన యొక మహీసురుని వృత్తాంతము తెల్పెను. ఉంఛవృత్తి విప్రుడు అలోలుపుడు. అస్ఖలిత నియముడు. ఏదియు కావలెనని కోరడు. ప్రాప్తమైన వస్తువులతో తృప్తిపడును. సర్వభూత దయాపరుడు, భృగుపద్మ సంవాదమున తేలిన అత్యుత్తమ ధర్మము లేవియన (1) సర్వభూతములయందును తన యందును ఉన్న ఆత్మయొక్కటే, సర్వభూత సమదర్శనమే పరమధర్మము. (2) సర్వసమతా సముపహితంబైన అనాకాంక్షిత్వము. (అలోలుపత) ధర్మోత్తమంబు. అది నిరతిశయానందమునకు నిధానము.

శాంతిపర్వము సందేశము

శాంతి పర్వము సులభ ప్రవేశము కాని ధర్మకాంతారము. భారతీయ విజ్ఞానమునకు సర్వస్వము. దీని సందేశమునిట్లు క్రోడీకరింతము.

1. ప్రజాహితమును మాత్రమేకోరి ఆత్మనిగ్రహము కలిగి భూపరిపాలనముచేయుట ఉత్తమ రాజధర్మము.

2. మోక్షధర్మము బహుభంగుల విన్యాస మొనర్పబడినది. అహింసయు, సత్యము, అలోలుపత, దానిశిరోభూషణములు.

3. హరిహరాభేదమూర్తియే ఉపాస్యదైవము. అదియే పరతత్వము.

ధర్మాద్వైతమే మహాభారతమునందును తత్రాపి శాంతిపర్వమునందును (12-6-476) కవిబ్రహ్మ తిక్కన సోమయాజి సందర్శించిన ధర్మసారము.

9-1-1972 ఖండవల్లి లక్ష్మీరంజనం

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము

—(o)—

శ్రీవైష్ణవమతము - మహాభారతము

'వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః'.

వ్యాసమహర్షి:

బద్ధులగు జీవకోటి నుద్ధరించుటకు పరమకారుణికుఁడగు శ్రీమన్నారాయణుఁడు ఆయా యుగములలో పలువిధములైన అవతారములను తాల్చెను. అట్టివానిలో ఒకటి వేదవ్యాసావతారము. వ్యాస పదవాచ్యులు పెక్కురుండినట్లు తెలియుచున్నను అందు సత్యవతీపరాశరుల పుత్రుఁడైన శ్రీకృష్ణ ద్వైపాయనుఁడే ఇట ప్రస్తూయమానుఁడు. ఆమహర్షి ధర్మార్థ కామమోక్షములనెడి చతుర్విధపురుషార్థములకు సాధనభూతములైన కర్మజ్ఞానాదికముల స్వరూపనిరూపకములగు ప్రామాణికగ్రంథములలో అగ్రగణ్యమును, ధర్మమూలముగా ప్రఖ్యాతినందినదియు, స్వతః ప్రమాణమైనదియు, అగు వేదరాశిని ఋగ్యజుస్సామాది చతుర్విధముగా విభాగించి సాధకులకు అందు సులభప్రవేశము కలుగఁజేసెను. అప్పటికిని గహనమైన వేదార్థము సాధారణ ప్రతిభాపంతులైన జిజ్ఞాసువులకు అందుబాటులోనికి రామిని ఆ పరమదయాళువు

'ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్'

అను న్యాయముచే వేదార్థమును ఆఖ్యానోపాఖ్యానముల ద్వారమున విస్తరిల్లఁజేసి సుబోధకము గావించుటకు పురాణసంహితను వెలువరించెను. మహాభారతేతిహాసమును ఈ వేదార్థోపబృంహణమునకే ఈ మహర్షి నిర్మించెను. ఈ వేదపురాణములలో నిరూఢమైన పరతత్త్వ విషయమున తలయెత్తిన పలువిధములైన మతములను పరిశీలించి సిద్ధాంతరూపముగా పరతత్త్వనిరూపణముచేయు అభిప్రాయముతో ఈ బ్రహ్మవేత్త బ్రహ్మసూత్రగ్రంథమును విరచించెను.

బ్రహ్మర్షులకు నిలయమైనది వ్యాసభగవానుని పుణ్యవంశము. ముత్తాత వసిష్ఠమహర్షి బ్రహ్మణ్యులలో అగ్రగణ్యుఁడు. రఘువంశీయులకు ఆచార్యుఁడై సకలసుగుణాభిరాముఁడైన

శ్రీరామదేవుని సాన్నిహిత్యసౌభాగ్యమునందిన ధన్యజీవనుఁడు. తాతయైన శక్తిమహర్షియు అట్టి సుకృతశాలియే. తండ్రి పరాశరమహర్షియు, కుమారుఁడు శుకయోగియు బ్రహ్మవిదగ్రేసరులు ఇఁక తాను తానేకదా! అందఱును గుమ్మడికాయంత ముత్యములే! బ్రహ్మవిద్యకు పంటపొలమైన ఈ కొలము భగవద్విభవావతారములలో అతిముఖ్యములైన శ్రీరామ కృష్ణావతారములతో ప్రత్యక్ష సంబంధము కలిగి తల్లీలామృతమును పుక్కిలిబంటిగా క్రోలి చరితార్థమైనది. ఒక ప్రణాళిక చొప్పున తండ్రికొడుకులను కలుపుకొని ఈ బాదరాయణుఁడు శ్రీవిష్ణు తత్త్వనిరూపణప్రచారములను నిర్వహించినట్లు తోఁచును. శ్రీవిష్ణుపురాణమును రచించి తండ్రి పరాశరులు ఈజ్ఞానయజ్ఞమునకు తొడంగఁగా, తాను బ్రహ్మసూత్ర, మహాభారత, భాగవతాదులను వ్రాసి ఆవాఙ్మయక్రతువును విస్తృతరూపమున సాగించెను. ఈ పావనసవనఫలమును తనపుత్రుఁడైన శుకమహర్షికి అందింపఁగా ఆమహాయోగి తద్దివ్యఫల రసామృతమును ముముక్షులోక హృదయాలలో వర్షించెను.

"పరబ్రహ్మ శ్రీమహావిష్ణువే" యను సిద్ధాంతమునకే శ్రీవైష్ణవమత మని పేరు. శ్రీవైష్ణవ మతమును, ఋషులును, ఆచార్యులును, పెక్కురు ప్రచారముగావించిరి. శ్రీమద్రామానుజులు, శ్రీపూర్ణప్రజ్ఞులు (శ్రీమధ్వాచార్యులు), శ్రీవల్లభాచార్యులు, మున్నగువారు శ్రీవైష్ణవమతాచార్యులలో ముఖ్యులు. వారివారి సంప్రదాయ సిద్ధాంతములలో కొన్నిభేదములున్నను 'శ్రీమన్నారాయణుఁడే పరమాత్మ' అను అంశములో వీరందఱును ఏకీభవించు వారే!

శ్రీవైష్ణవ మతము - తత్త్వత్రయము :

సంగ్రహముగా ఈ వైష్ణవమత స్వరూపమిది :—

ఇందు అచిత్తు, చిత్తు, ఈశ్వరుఁడు అను తత్త్వములు మూఁడు. ఇవి నిత్యములు.

1. అచిత్తు

అక్షరము, అవ్యక్తము, ప్రకృతి, ప్రధానము, మాయ మొదలైనవి దీని పర్యాయపదములు. ఇది కాలము, మూలప్రకృతి, శుద్ధసత్త్వము అను మూఁడువిధములై యుండును. ఈ అచిత్తు జీవేశ్వరులవలె అనాది; నిత్యము; సర్వవ్యాప్తము.

1. కాలప్రకృతి :

అఖండమయ్యు వ్యావహారికముగా ఘటిక, దినము, యుగము, కల్పము, మహాకల్పము వంటి విభాగములు కలదై భాసించును.

2. మూలప్రకృతి :

ఇదియే జగత్తునకెల్ల ఉపాదానకారణమైనది. విశ్వమునందలి స్థావరజంగమరూపము లన్నింటి కిని ఇది మూలము. దీని మొదటి వికారమునకు 'మహత్తు' అని పేరు. సాత్త్విక, రాజస తామస

రూపమున ఈ మహత్తు మూఁడు విధములు. ఈ మహత్తునుండి తిరిగి సాత్త్వికాది రూపమైన త్రివిధాహంకారము పొడముచున్నది. అందలి సాత్త్వికాహంకారమునుండి మనస్సు కలుగును.

మనస్సు :

అంతః కరణమనియు దీనినందురు. సమస్తమైన జ్ఞానమునకును ఇది జన్మస్థానము. దీనికి హృదయకోశము స్థానము.

జ్ఞానేంద్రియములు - కర్మేంద్రియములు :

రూప, రస, స్పర్శ, ఘ్రాణ, శ్రవణేంద్రియములును దీనివలననే కలుగును. పృథివ్యాదులైన పంచభూతములును దీనివలననే యేర్పడును, ఈ సాత్త్విక రాజస తామసాహంకారములు ఈశ్వర సంకల్పానుసారము ఈ విశ్వమునందలి సమస్త రూపములుగా పరిణమించును.

3. శుద్ధసత్త్వ ప్రకృతి :

ఇది భౌతికమైన ఈ జగత్తునకన్న మిక్కిలి భిన్నమైనది. విలక్షణమైన ఇది నిత్యవిభూతి యనఁబడు శ్రీ వైకుంఠమే. సర్వేశ్వరుడగు శ్రీమన్నారాయణునకు నెలవు. సర్వేశ్వరుఁడును ఆతని విశేషానుగ్రహపాత్రులగు అనంత, గరుడ, విష్వక్సేనాదులగు నిత్యులును, ముక్తులును కోరినపుడు వారి మనోరథానుసారముగా ఆయామూర్తులు ఈ శుద్ధప్రకృతినుండియే కలుగును.

2. చిత్తు

జీవాత్మయనియు దీనికి పేరు. ఇదియు నిత్యమైనది. చిత్తు అణువు - జ్ఞానస్వరూపము. జీవాత్మదియైన ఈ జ్ఞానము, పరమాత్మదియైన జ్ఞానమువలె నిరవధికము కాదు. కర్మాదులవలన జీవాత్మ జ్ఞానమునకు సంకోచాదులు కలుగును. జగత్కర్తృత్వాది విశేషశక్తులవిషయమున తక్కతక్కిన గుణములలో ఈ జీవాత్మకు పరమాత్మతో పోలికకలదు. అఖండము, నిత్యము, జ్ఞానానందమయమునైన ఈ జీవాత్మ కర్మబద్ధమై నిజశక్తులనుకోల్పోయి, మోక్షప్రాప్తి కలిగిన మీదట స్వస్వరూపమున వెలుఁగొందును.

జీవాత్మలు అసంఖ్యాకములు - అనంతములు. ప్రకృతిలో ప్రతి అంశము దీనికి శరీరము. ప్రతిజీవియు ఈశ్వరునకు శరీరము. పరమాత్మ శరీరి. ప్రకృతి శరీరకమైన జీవాత్మకు, అంతర్యామియైన సర్వేశ్వరుఁడు శ్రీమన్నారాయణుఁడు నియామకుఁడు. దేహమున ఈ జీవాత్మకు స్థానము హృదయము. జీవులు నిత్యులు, ముక్తులు, బద్ధులు అని ముత్తెఱంగులవారై యుందురు.

నిత్యులు :

అనంత, గరుడ, విష్వక్సేనాదులగువారు కొందఱు నిత్యులు. వీరు శ్రీమన్నారాయణుని విశేషానుగ్రహమునకు పాత్రులు. వీరికి కర్మబంధముగాని, ప్రపంచసంబంధముగాని లేదు. సర్వే

శ్వరుని దివ్యమంగళ విగ్రహమును సేవించుచు ఆనందామృతము ననుభవించువారు. శ్రియఃపతికి నిత్యకింకరులు.

ముక్తులు :

కర్మబద్ధులై యుండియు సదనుష్ఠానముచేతను, ఆచార్యానుగ్రహముచేతను కర్మబంధవిముక్తులై పరమపదమునుచేరి సర్వేశ్వరుని సేవించుచు, ఆనందించు జీవులు. నారదాదులిట్టివారు.

బద్ధులు :

కర్మవశులై జన్మ - మృత్యు చక్రమున దగిలియున్న సామాన్యజీవులు. దేవతలు, మానవులు, పశుపక్ష్యాదులును ఈకోవకు చెందినవారు.

3 ఈశ్వరుఁడు

ఆత్మ, పరమాత్మ, బ్రహ్మ, పరబ్రహ్మ, సత్తు, నారాయణుఁడు, వాసుదేవుఁడు, పరవాసుదేవుఁడు, విష్ణువు, మహావిష్ణువు, పురుషోత్తముఁడు మొదలైనవి ఈ యీశ్వరునకు పర్యాయపదములు. ఈశ్వరుఁడు నిత్యుఁడు, సత్యస్వరూపుఁడు, జ్ఞానమయుఁడు, అనంతుఁడు, విభువు, సర్వజ్ఞుఁడు, సర్వశక్తియునైనవాఁడు, విశ్వమున కీతఁడు ఉపాదాన కారణము, నిమిత్తకారణము, సహకారి కారణముకూడ నైనవాఁడు. చిదచిత్తులతో ఈశ్వరుఁడు అపృథక్సిద్ధ సంబంధము కలిగియుండును. చిద, చిత్తులీతనికి శరీరము. ఈతఁడు శరీరి. ప్రళయదశలో చిదచిత్తులు ఈశ్వరునియందు సూక్ష్మరూపమునజేరియుండును. వ్యష్టిసృష్టిలో చిదచిత్తులు స్థూలరూపమున విస్తరిల్లగా తచ్ఛరీరకుఁడై ఈశ్వరుఁడు వెలయుచుండును. ఈపేర్కొన్న సూక్ష్మచిదచిద్విశిష్టుడైన ఈశ్వరునకును స్థూలచిదచిద్విశిష్టుండైన ఈశ్వరునకును భేదములేదు. కాఁబట్టియే శ్రీవైష్ణవమత సంప్రదాయమునకు 'విశిష్టాద్వైత' మనియు నామాంతరము కలిగినది.

* అద్వైతులు జీవేశ్వరులకభేదమును చెప్పెదరు. 'జీవేశ్వరులు భిన్ను' లనునది విశిష్టాద్వైత సిద్ధాంతము. ఈ సిద్ధాంత ప్రవర్తకులు ఇందుకు ప్రమాణముగా ప్రదర్శించు ఉపనిషద్వాక్యములివి కొన్ని :-

1. 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి॥' (శ్వేతాశ్వతరో. I .6.)

జీవాత్మను, వానికి ప్రేరకుఁడైన పరమాత్మను భిన్నులుగా ఎఱిఁగినవాఁడు అమృత పదమునందును.

---

* జీవేశ్వరాభేద సిద్ధాంతమునకు అద్వైతులు చూపు ప్రమాణవాక్యములలో కొన్నియివి :-

1. 'అయమాత్మా బ్రహ్మ' (మాండూ. ఉప. I . 2

ఈ జీవాత్మయే పరమాత్మ

2. 'నేహనా నాస్తి కించన, మృత్యోః సమృత్యుమాప్నో, యఇహనానేవ పశ్యతి.'

(బృహదా, VI. 4. 19; కఠో. IV. 10.)

ఇందు నానాత్వము బొత్తిగాలేదు. ఎవఁడు దీనిని భిన్నముగా చూచునో వాఁడు మృత్యుచక్రములో చిక్కుకొని పోవును.

2 'సోఽశ్నుతే సర్వాన్కామాన్ సహబ్రహ్మణా విపశ్చితేతి'. (తైత్తిరీయో. II. 1. 1)

భగవదను గ్రహప్రాప్తినందిన ముక్తజీవి ఆ పరమాత్మతోకూడ సమస్త దివ్యభోగముల ననుభవించును,

3. 'ఆత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతమ్' (మహానారాయణో. 11. 3)

పరమాత్మయే జీవకోటికెల్ల ప్రభువు. మంగళకరుఁడు. అవ్యయుఁడు.

4. 'క్షరం ప్రధాన మమృతాక్షరం హరః। క్షరాత్మనా వీశతే దేవ ఏకః,(శ్వేతాశ్వతరో. I -10)

సర్వేశ్వరుఁడొక్క డే జీవ-ప్రకృతులను రెంటిని ఏలువాఁడు.

5. 'ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం-పరిషస్వజాతే।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్నన్నన్యో అభిచాకశీతి।' (శ్వేతాశ్వతరో. IV. 6)

రెండుపక్షులు (జీవేశ్వరులు) నెయ్యముతో ఒకచెట్టును (సంసారవృక్షమును) ఆశ్రయించి యున్నవి. అందొకటి దానిఫలములను తినుచున్నది. రెండవది ఫలానుభవము లేకయే వెలయు చున్నది. జీవుఁడు కర్మఫలమనుభవించును. పరమాత్మకు తదనుభవము కలుగదు-అనిభావము.

---

3. 'స దేవ సోమ్యేద మగ్ర ఆసీ దేక మేవా ద్వితీయమ్' (ఛాందోగ్యో VI. 2. 1.)

నాయనా! సత్తు ఒకటే తొలుతఉండెను. ఒక్కటియే, రెండవది యేదియులేదు.

4. 'యదాహ్యేవైష ఏతస్మిన్నుదర మంతరం కురుతే। అథ తస్యభయం భవతి
(తైత్తిరీయో. II. 7. 11.)

ఎవనికి ఆతనిలో ఏకొంచెమంతైనను, భేదజ్ఞానము కలుగుచో అట్టివానికి సంసారభయము తప్పదు.

5. 'త త్త్వ మసి.' (ఛాందోగ్యో. VI. 8.7.)

నీవే ఆపరమాత్మవు.

6. 'ఆత్మే త్యే వోపాసీత' (బృహదా. 1, 4.7.)

ఆ పరమాత్మను జీవాత్మనుగానే ఉపాసింపవలెను.

7. 'అథ యోఽ న్యదేవతా ముపాస్తేఽన్యోఽసావన్యోఽహ మస్మీతి న స వేద'
(బృహదా. I. 4.10.)

తాను వేఱనియు తానుపాసించు దేవత వేఱనియు ఎవఁడు దేవతను ఉపాసించునో వాఁడేమియు ఎఱుంగని అజ్ఞుఁడు.

8. 'తద్యోఽహం సోఽసౌ యోఽ సౌ సోఽ హ మస్మి' (ఐతరేయారణ్యక. II. 2.4.6.)

నేనే ఆ యుపాస్యమైన దేవత, ఆదేవతయే నేను.

NARLA ... V.R. ... DP ... ACC No.

6. 'సకారణం కరణాధి పాధిపః న చాస్య కశ్చి జ్జనితా న చా ధిపః'
(శ్వేతాశ్వతరో. VI. 9.16)

ఇంద్రియాధిపతియగు జీవునకు పరమాత్మ ప్రభువు. ఈ పరమాత్మ ఎవరివలనను జనించినవాఁడు కాఁడు. అతనిని మించినవాఁడును లేఁడు.

7. 'అంతఃప్రవిష్టః శాస్తా జనానామ్.' (తైత్తిరీయారణ్యకో. III . 24.)
ప్రాణులలో ప్రవేశించియున్న ఆ పరమాత్మయే అందఱను శాసించువాఁడు.

8. 'సోఽకామయత; బహుస్యాం ప్రజాయేయేతి తత్సృష్ట్వా తదే వాను ప్రావిశత్
(తైత్తిరీయో. II . 6.1.)

'నేను అనేకము. (జీవప్రకృతిరూపమైన బహుప్రకారము) కావలతును'; అని యాతఁడు కోరెను. తన సంకల్పము చొప్పున సృష్టించిన యాసృష్టిలో తాను (అంతర్యామిగా) ప్రవేశించెను.

9. 'య ఆత్మని తిష్ఠన్ ఆత్మనో అంతరోయం ఆత్మా నవేద య స్యాత్మా శరీరమ్।
య మాత్మాన మంతరో యమయతి స త ఆత్మాంతర్యా మ్యమృతః' (బృహదా. III. 7.22.)

అతఁడు (పరమాత్మ) జీవునిలో నున్నాఁడు. జీవుఁడాతనికి శరీరము. అయినను జీవుఁడాతని నెఱుఁగఁడు. అతఁడే జీవుని నడపువాఁడు. అతఁడమృతస్వరూపుడైన అంతర్యామి.

10. 'యస్య పృథివీ శరీరమ్‌యః పృథివీ మంతరే సంచరన్; యం పృథివీ న వేద।సర్వభూతాంతరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' (సుబాలో. VII . 1.)

అతనికి భూమి శరీరము. అతఁడాభూమిలో సంచరించుచునే యుండును. కాని భూమివాని నెఱుంగదు. పాపవిదూరుఁడు. అట్టివాఁడొక్కఁడే. ఆతఁడు శ్రీమన్నారాయణుఁడు.

పరబ్రహ్మసగుణుఁడే :

ఈశ్వరుఁడు సకలకల్యాణగుణాకరుఁడు. 'నిర్గుణం నిరంజనమ్' అను అథర్వమహానారాయణోపనిషద్వాక్యమునకు ఈశ్వరుఁడు గుణములు లేనివాఁడు - వర్ణములేనివాఁడు అని అర్థము కాదు. అట్లయిన సత్యకామ, సత్యసంకల్పాది గుణములు కలవాఁడు. 'హిరణ్యవర్ణుఁడు'అని ఆ పరమాత్మను కీర్తించిన వైదిక వాక్యములకు సమన్వయము కుదురదు. కాఁబట్టి 'నిర్గుణ పదమునకు హేయగుణరహితుఁడు—అనఁగా కల్యాణగుణ సంపన్నుఁడనియే అర్థము చెప్పవలెనందురు. ఇందుకు ఉపష్టంభకముగా—

1. 'యః సర్వజ్ఞః సర్వవిత్' (మాండూక్యో. I. 1.9.)
అతఁడు సర్వజ్ఞుఁడు సర్వవేత్త.

2. 'పరా స్యశక్తి ర్వివిధైవ శ్రూయతే' స్వాభావికీ జ్ఞానబల క్రియా చ' (శ్వేతాశ్వతరో. VI. 8)

ఆ సర్వేశ్వరుని శక్తి బహువిధ మైనది. జ్ఞాన, బల, క్రియా రూపముల నది విలసిల్లు చుండును. అదియాతనికి నైసర్గికము.

3. 'ఏష ఆత్మా అపహతపాప్మా జరో విమృత్యు ర్విశోకో
విజిఘత్సోఽ పిపాసః సత్యకామః సత్యసంకల్పః' (ఛాందోగ్యో. VIII. 1. 5.)

ఈ పరమాత్మ పాపఁదూరు డు. జరామరణాది రహితుఁడు. సత్యకామ సత్యసంకల్పములతో వెలయువాఁడు.

మొదలైన వాక్యములను ఈ భావమున తెలిపెను. కళ్యాణగుణ పౌష్కల్యము చేతనే శ్రీహరి భక్తభోగ్యుఁడగుచున్నాఁడు. గుణకీర్తనముచేతనే ఆ పరమాత్మ శీఘ్రముగా ప్రసన్నుఁడగు చున్నాఁడు. విభవావతారములలోను అతని కమనీయగుణములే భక్తహృదయాకర్షకము లైనవి.

'కో న్వస్మిన్ సాంప్రతం లోకే
గుణవాన్ క శ్చ వీర్యవాన్'

మొదలుగా వాల్మీకి మహర్షి ప్రశ్నముతోను,

'బహవో దుర్లభా లోకే
యేత్వయా కీర్తితా గుణాః'
మునే వక్ష్యా మ్యహంబుద్ధ్వా
తైర్యుక్త శ్రూయతాం నరః
'ఇక్ష్వాకువంశ ప్రభవో
రామో నామ జనై శ్రుతః।
నియతాత్మా మహావీర్యో
ద్యుతిమాన్ ధ్రుతిమాన్ వశీ॥'

అని వెడలిన నారదమునీంద్రుని సమాధానముతోను ప్రారంభమైన శ్రీమద్రామాయణము శ్రీరామదేవుని కల్యాణగుణరత్నాకరమే కదా ! అట్లే శ్రీమద్భాగవతము శ్రీకృష్ణస్వామి లీలామృతసాగరమేయగును. శ్రీమహాభారతామ్నాయమునను భీష్మస్తవాదులలో భగవద్గుణవర్ణనము విశేషముగా గోచరించును. కాఁబట్టి శ్రీమన్నారాయణుని పరవ్యూహ విభవాంతర్యామ్యర్చామూర్తు లన్నియును కల్యాణగుణసంపన్నములే యనియు, ఆయా నిత్య, ముక్త, బద్ధాదు లగువారు తమ తమ అధికారానుగుణముగా ఆ సర్వేశ్వరుని గుణగ్రామమును కీర్తించి ఆ దివ్యమంగళవిగ్రహమును దర్శించి, ఆనందించు చుందు రనియు శ్రీవైష్ణవసంప్రదాయజ్ఞుల అభిప్రాయము.

పంచవిధ భగవత్స్వరూపము :

'అంత ర్బహి శ్చ త త్సర్వం వ్యాప్య నారాయణః స్థితః'–
'విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్'–

మొదలైన ప్రమాణవాక్యములవలన సర్వేశ్వరుడు శ్రీమన్నారాయణుఁడు జగత్తునందతటను నిండి విశ్వాత్మయై, విశ్వేశ్వరుఁడై వెలయువాఁడు. అట్లయ్యు ఆదేవదేవుఁడు ఐదు స్వరూపములతో సాధకుల ననుగ్రహించును. ఆ స్వరూపము లివి: –

1. పరస్వరూపము, 2. వ్యూహస్వరూపము, 3. విభవస్వరూపము, 4. అంతర్యామి స్వరూపము, 5. అర్చాస్వరూపము.

1. పరస్వరూపము:–

ఇది పరమేశ్వరుని శుద్ధసత్వతత్త్వము. సమగ్రములైన జ్ఞాన శక్తి బలైశ్వర్య వీర్యతేజో రూపములగు షడ్గుణములకును ఈ మూర్తి నిలయము. పరవాసుదేవాభిదమగు ఈ మూర్తి త్రిపాద్విభూతికి చెందినది. ఇది నిత్యముక్తానుభావ్యము.

2. వ్యూహ స్వరూపము:–

వ్యూహమనగా విభాగము. ఇది సంకర్షణుఁడు, ప్రద్యుమ్నుఁడు,అనిరుద్ధుఁడు అనివ్యవహరింపఁబడు చుండు. అంశత్రయాత్మకరూపమైన పురుషోత్తముని సమగ్రములైన ఆఱుగుణములు రెండేసి చొప్పున విభక్తములై యేర్పడినది.

ఈ పరవ్యూహస్వరూపములను శ్రీ పరాశరభట్టాచార్యు లిట్లు వివరించిరి–

'షాడ్గుణ్యా ద్వాసుదేవః పరఇతిసభవాన్ ముక్తభోగ్యోబలఢ్యాత్,
బోధాత్ సంకర్షణ స్త్వం హరసి వితనుషే శాస్త్ర మైశ్వర్య వీర్యాత్
ప్రద్యుమ్నః సర్గధర్మౌ నయసి చ భగవన్ శక్తితేజోఽ నిరుద్ధః
।భాణః పాసి బిత త్త్వంగమయసి చ తథా వ్యూహ్య రంగాధిరాజ'

(శ్రీరంగ. స్తవ. ఉ. శ. 39)

శ్రీరంగాధీశ్వరుఁడవుగా వెలసిన ఓజగన్నాయకా! సంపూర్ణమైన షడ్గుణ సంపత్తిచే సర్వవ్యాపకుఁడవై, సర్వాధికుడవై, వాసుదేవపరబ్రహ్మ మనఁబడుచు, నీవు ముక్తులకే గోచరుఁడవు భోగ్యుఁడవు. బలజ్ఞానములచే సంకర్షణాఖ్యవహించి లయకారివియు, వేదాది శాస్త్రచక్షుర్దాతవునగుదువు. ఐశ్వర్యవీర్యములచే ప్రద్యుమ్నాభిధేయుఁడవై సృష్టికృత్యమును, ధర్మపాలనమును, కావించుచుందువు. శక్తి, తేజస్సులచే అనిరుద్ధనాముఁడవై స్థితికృత్యమును, సద్గతిప్రాపకత్వమును నెఱపుచున్నావు.

3. విభవస్వరూపము:—

ధర్మమునకు దెబ్బతగిలి, అధర్మము పెచ్చుపెరిగి, లోకస్థితి చీకాకునొందు సమయమునం దెల్ల దానిని చక్కదిద్దుటకును, దుర్జనులను శిక్షించి సజ్జనులను రక్షించుటకును,సర్వేశ్వరుఁడు తన నిత్యవిభూతినుండి ఆయా యవసరమునుబట్టి దేవ, మనుజ, తిర్యగ్రూపములలో ఏదేని రూపమును గ్రహించి లీలావిభూతిలోనికి దిగివచ్చును. ఇదియే అవతారము. ఇదియే విభవస్వరూపము.

భగవద్గీతలో—

'యదాయదాహి ధర్మస్యగ్లానిర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజ్యాహమ్'
'పరిత్రాణాయ సాధూనాం వి నాశాయ చ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' (భ. గీ. 4అ. 7–8)

అను విధముగా భగవంతుఁడు తానవతరించు నవసరమును ప్రయోజనమును ఆనతిచ్చెను. మత్స్య, కూర్మాదులు తిర్యక్స్వరూపములు కాఁగా రామకృష్ణాదులు మానవ స్వరూపావతారములు. వీనిలో కొన్ని అంశావతారములు. శ్రీరామకృష్ణావతారములు మాత్రము పూర్ణావతారములని విజ్ఞులు నిర్ణయించిరి. ఇట్టి అవతారములయందు ప్రపత్తిచేయుట సుకరమే కాని భ్రాంతి భూయిష్ఠమైన మనోధర్మము ఆయా అవతారములయందు సమకాలికులకు పరమేశ్వరత్వబుద్ధి కలుగఁనీయదు.

ఈవిషయమును లీలామానుషవిగ్రహుఁడగు శ్రీకృష్ణభగవానుఁడు స్వయముగా ఇట్లు వాక్రుచ్చెను—

'అవజానంతి మాం మూఢాః మానుషీం తను మాశ్రితమ్
పరం భావ మజానంతో మమభూత మహేశ్వరమ్.'

(భ. గీ. 9అ. 11.)

ఆసురభావముతో నిండిన యవివేకులు స్వేచ్ఛతో లోకశ్రేయస్సుకొఱకు మానవుఁడనై జన్మించిన నన్ను సర్వనియంతయగు పరమేశ్వరునిగా గుర్తింపక రాగద్వేషాదులతో మెలగుచు పరిభవింతురు—'

భగవత్స్వరూప తత్త్వజ్ఞాన రసికులగు శ్రీపరాశరభట్టాచార్యులవారు—

'గరీయ స్త్వం పరిజానంతి ధీరాః
పరం భావం మనుజత్వాది భూష్ణు,
అజానంత స్త్వవజానంతి మూఢాః
జనిఘ్నంతే భగవన్ జన్మకర్మ—' (శ్రీరంగస్తవ. ఉ. శ్ల. 50)

ఓ పుండరీకాక్షా! నీవు మానవాద్యాకృతులలో అవతరించినను జ్ఞానులు నీవు పరబ్రహ్మమని గుర్తింతురు. మూఢులో! జన్మరాహిత్య కారణములగు నీ అవతారములను గ్రహింపనేరక అవ

మానింతురు. అని విజ్ఞులే భగవదవతారయాథార్థ్యమును తెలిసికొనఁగలరను భావమును విశదీకరించిరి.

4. అంతర్యామి స్వరూపము:--

జీవరాసియెల్ల పరమపురుషునకు శరీరమువంటిది. చరాచరాత్మకమైన జగత్తునందంతటను వ్యాపించియున్నవాఁడగుట నితనే పరబ్రహ్మ వాసుదేవుఁడని కీర్తింపఁబడుచున్నాఁడు. గీతాచార్యుఁడే—

'విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితోజగత్'
(భ. గీ. 10అ. 42.)

అంతర్యామి రూపములో ఈజగత్తునందెల్ల వ్యాపించియున్నాననియు;
'సర్వస్య చా హం హృది సన్నివిష్టః' (భ. గీ. 15అ. 15.)

సకలప్రాణి సమూహముయొక్క హృదయమున నేనున్నాను అనియు,

'ఈశ్వరస్సర్వ భూతానాం హృద్దేశేఽర్జునతిష్ఠతి।
భ్రామయన్ సర్వభూతాని యంత్రరూఢాని మాయయా॥. (భ.గీ. 18అ. 61)

సర్వభూతముల హృదయముల యందును నిలిచినవాడను నేనే. ఆ భూతరాశినెల్ల రంగులరాట్నంవంటి యంత్రము మీఁదనున్న వారిని త్రిప్పినట్లు నామాయచే త్రిప్పుచున్నాను అనియు, తన అంతర్యామి స్వరూపమును స్పష్టపఱచినాడు. అంతియేగాక—

'త మేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత।
తత్ప్రసాదా త్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్॥ (భ. గీ. 18అ. 62)

అట్టి సర్వప్రాణి హృదయ పీఠాధిష్ఠితుఁడగు అంతర్యామిస్వరూపుడైన భగవంతుని యనుగ్రహమున సంసారోపద్రవములెల్ల తొలఁగి శాంతినెలకొనును. ఆ స్వామిని శరణుపొందుము. శాశ్వతమైన మోక్షపదము లభించును. అనియు జగదాచార్యుఁడు అంతర్యామ్యుపాసనము నాదేశించెను.

5. అర్చాస్వరూపము:—

నిరాకార సాకారోపాసనలు రెండును వైదికమార్గములేయైనను సాధకునకు సాకారోపాసనమే సుకరమని తద్విదులు భావించిరి.

'క్లేశోఽధికతర స్తేషామ్ అవ్యక్తాసక్తచేతసామ్।
అవ్యక్తా హి గతి ర్దుఃఖం దేహవద్భి రవాప్యతే॥ (భ. గీ. 12అ. 5.)

అవ్యక్త తత్త్వము, అవాఙ్మానసగోచరము కావున తదుపాసకులగు ముముక్షువులకు క్లేశమెక్కువ. వారికి ముక్తి దొరకదని కాదు – దొరుకును, కాని అది మిక్కిలి కష్టసాధ్యము. సాకార

మైనచో అది సాధకుని దేహేంద్రియమనోబుద్ధుల కందునట్టిది కావున విశేషక్లేశములేకుండగనే ఫలకారి యగునని యభిప్రాయము.

కప్యాసుఁడు, పుండరీకాక్షుఁడు, సహస్రశీర్షుఁడు, సహస్రాక్షుఁడు, సహస్రపాత్తు అను విధముగా పురుషోత్తముని; పద్మహస్త, పద్మాలయ, పద్మపత్రాయతాక్షి అను రీతిగా శ్రీదేవిని వర్ణించుచు నడచిన వైదికవాఙ్మయచ్ఛాయలు సాకారోపాసనాభావమునకు ప్రాతిపదికలైనవి.

పరబ్రహ్మయగు శ్రీమహావిష్ణువును దివ్యమంగళ విగ్రహుడుగాను, అఖిలహేయ ప్రత్యనీక కళ్యాణగుణపూర్ణుఁడుగాను తత్త్వదర్శనులు రూపొందించుకొనిరి. 'మంత్రాధీనంతు దైవతమ్' అను రీతిగా దారు, శిలా, లోహాది నిర్మితములైన అర్చామూర్తులందు మంత్రానుష్ఠాన ప్రభావ మూలమున ప్రాణప్రతిష్ఠాదులు జరిపి, సర్వేశ్వర సాన్నిధ్యమును సాధించుకొన్నారు.

అర్చావతారమునకు సంబంధించిన ఆలయ నిర్మాణము, మూర్తిరూపకల్పనము, ప్రతిష్ఠా విధి, మంత్రజపహోమ నిత్యార్చనా పద్ధతులు మొదలైన సమస్తమును తెల్లముచేయుచు సాధకులకు మార్గదర్శకములుగా పాంచరాత్రాదులగు ఆగమశాస్త్రములు వెలువడినవి. ఈ ఆగమములు శ్రుతులవలె పరమ ప్రామాణికములైనవనియు, ముముక్షువుల ననుగ్రహింప, శ్రీమన్నారాయణుని చేతనే ఉపదిష్టములైనవనియు, విజ్ఞానధనులగు దేశికులు నిర్ణయించిరి.

భగవదనుగ్రహప్రాప్తికిఁగల మార్గములలో అతిముఖ్యమైన అర్చాస్వరూపోపాసన మార్గమునుపదేశించునది కావున పాంచరాత్రాగమ శాస్త్రమునకు 'ఏకాయనశాస్త్ర' మని ప్రసిద్ధి కలిగినట్లు తెల్లమగుచున్నది.

'శృణుధ్వం మునయ స్సర్వే వేద మేకాయనాభిధమ్
మోక్షాయనాయ వైపంథా ఏత దన్యో న విద్య తే
తస్మా దేకాయనం చేతి ప్రవదంతి మనీషిణః–'

మోక్షమున కింతకన్న మించిన మార్గములేదు. కావున నిది ఏకాయనమనఁ బడుచున్నది. ఇది వేదమే.

'ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం, సామవేద
మథర్వణం, వాకోవాక్య మేకాయనం చేతి–' (ఛాందోగ్యో.)

అని చతుర్వేదములతోపాటు ఈ భగవచ్ఛాస్త్రమైన ఏకాయనము పేర్కొనఁబడుట చూడ దీని ప్రాముఖ్యమును, ప్రామాణ్యమును ఎట్టివో స్పష్టమగుచున్నవి.

అట్టి శాస్త్రము లుపదేశించిన మార్గము ననుసరించి ప్రతిష్ఠితములైన భగవన్మూర్తులలో ఆపర బ్రహ్మ దివ్యశక్తి సంపూర్ణముగా ప్రసరించి భక్తుల అభీష్టములను ఈడేర్చునని విశిష్టాద్వైత సిద్ధాంతానుయాయుల యభిప్రాయము.

సాధకస్య తపోయోగాత్ పూజాయాశ్చాతిశాయనాత్
ఆభిరూప్యాచ్చ బింబస్య సదాసన్నిహితోఽస్మ్యహమ్–'

సాధకుఁడు కావించు తపశ్శక్తివలనను, ఆతఁడొనరించు పూజా విశేషమువలనను, మూర్తి సౌందర్యాధిక్యము వలనను స్వామి ఆయా విగ్రహములలో సన్నిహితుఁడై యుండునని ప్రమాణ వాక్యము.

సగుణోపాసకుఁడగు భక్తుఁడు గృహార్చామూర్తినిగాని, ఆలయ ప్రతిష్ఠితమైన మూర్తినిగాని త్రికరణ శుద్ధితో– అభిగమనము, ఉపాదానము, ఇజ్య, స్వాధ్యాయములను విధముగా భక్తితో సమీపించి ఫలపుష్పాదులు సమర్పించి. అనన్యభావముతో పూజించి, ఆయామూర్తుల కనుగుణముగా నిర్దిష్టములైన మంత్రములను జపించి, ధ్యానించినచో సర్వేశ్వరుని అనుగ్రహమున ఆభక్తునకు అజ్ఞానధ్వంసకమగు జ్ఞానము పొడమును. దివ్యదృష్టికలుగును. ఆదివ్యదృష్టిచే ఆ భక్తవరునకు ఆ విగ్రహమునందే త్రిపాద్విభూతిలోనిదియు, దివ్యతేజోమయమైనదియు నగు పరబ్రహ్మస్వరూపము గోచరించును. విభవమైన కృష్ణావతారములో అర్జునునకు వసుదేవపుత్రుఁడుగా, బంధుఁడుగా, నెచ్చెలిగా, సాధారణుఁడుగా అంతవఱకు కనుపించుచుండిన శ్రీకృష్ణపరమాత్మ ఆయర్జునునకే దివ్యదృష్టియనుగ్రహించిన పిమ్మట

'తత్రైకస్థమ్ జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకథా
అపశ్యద్దేవదేవస్య శరీరేపాండవస్తదా ॥, (భ. గీ. 11అ. 13.)

అన్నట్లు విశ్వేశ్వరుఁడుగా. అనంతవీర్యామితవిక్రముఁడుగా గోచరించినాడుఁగదా! ఈ నితి సాధకున కర్చామూర్తియందును సంభావ్యమే, సాధ్యమే. దృఢతరమైన భక్తితో భగవదర్చామూర్తి నారాధించు భక్తునకు ఆస్వామి అనుగ్రహమున్ననేముక్తిలభించుననునది సదాచారులగు భారతీయులందఱి విశ్వాసమగుటయేకాదు. యుగయుగములుగా కలుగుచువచ్చిన అనుభవమును, అనుభూతమగుచున్న సత్యముకూడ.

దివ్యక్షేత్రములలోని భగవన్మూర్తులు కొన్ని స్వయంవ్యక్తములనియు, కొన్నిఋషి ప్రతిష్ఠితములనియు, కొన్ని మహాభక్త ప్రతిష్ఠితములనియు. ఆయా స్థల పురాణాదులు పేర్కొనుచున్నవి. స్వాచార్య నియమనముచేగృహములందు నెలకొల్పుకొని ఆరాధించునవి గృహార్చామూర్తులనఁబడును. నిత్యముక్తులగు ఉపాసకులకు ఇవియన్నియు నేకరూపములే. 'ప్రతిమాయాం విష్ణుభావః.' 'సాల గ్రామే హరిభావదర్శనమ్' అన్నట్లుగా వారికి ఆయాఅర్చామూర్తులన్నింటి యందును శ్రీమన్నారాయణాభేదాధ్యవసాయమే. ఆదివ్యానుభూతియే.

పరిపక్వజ్ఞానమూర్తులనఁబడిన ఆళ్వారులును, వేదవేదాంతశాస్త్ర పారంగతులైన ఆచార్యవర్యులును, అవిదిత విషయాంతరులైన మహాత్ములును ఎందఱెందరో శ్రీరంగము, శ్రీవేంకటాద్రి మొదలైన దివ్యక్షేత్రములందు వెలసియున్న అర్చామూర్తులయందే తమ ప్రపత్తినిష్ఠను నెఱపి, తరించి ముముక్షువులకు మార్గదర్శకులైనారు.

కావున ప్రపత్తినిష్ఠకు అర్చావతారమూర్తి అనుకూలమైనదని సారాంశము.

మోక్షపురుషార్థ సాధనములు

కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపత్తులు మోక్షపురుషార్థ సాధనములుగా విశిష్టాద్వైతసిద్ధాంతము పేర్కొన్నది. మహాభారతమున ఈ సాధన చతుష్టయము సవిస్తరముగా ప్రదర్శింపఁబడినది. ఉపనిషత్తులు, పాంచరాత్రాగమము, భాగవతము మొదలైన ఆకరగ్రంథములలో నిరూపితములైన మోక్షోపాయములివియే వీని సంగ్రహ స్వరూపమిది:

కర్మయోగము :

'శ్రుతి స్మృతీమమై వాజ్ఞా' అనుటచే శాస్త్రవిధి భగవదాజ్ఞయే. విధివిహితమైన కర్మానుష్ఠానము భగవదాజ్ఞా పరిపాలనముగా పర్యవసించి సాధకునకు భగవదనుగ్రహ సంపాదకమగును.

'తస్మా చ్ఛాస్త్రం ప్రమాణం తేకార్యాకార్య వ్యవస్థితౌ
జ్ఞాత్వా శాస్త్ర విధానోక్తం కర్మకర్తు మిహార్హసి—' (భ. గీ, 6అ. 24 శ్లో.)

శాస్త్రదృష్టిచే కార్యాకార్యములనుగుర్తించి, విహితకార్యములను నిష్ఠతో ఆచరింపవలెను. కామక్రోధాదిరహితుఁడైన కర్మయోగియు మోక్షమునందుకొనుననుచు గీతాచార్యుఁడిట్లు తెలిపెను—

'ఏతై ర్విముక్తః కౌంతేయ! తమోద్వారై స్త్రిభి ర్నరః
ఆచరత్యాత్మనః శ్రేయ స్తతోయాతి పరాంగతిమ్'

ముముక్షువైన సాధకుఁడు కర్మమార్గమున ఎట్లు ముక్తినొందునో ఆ విధానము గీతలో ఇట్లు విశదీకరింపఁబడినది

'స్వేస్వేకర్మణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః
స్వకర్మ నిరతః సిద్ధింయథా విందతి తచ్ఛృణు
యతః ప్రవృత్తి ర్భూతానాం యేన సర్వమిదంతతమ్
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః' (భ. గీ. 18అ. 45, 46 శ్లో.)

సృష్ట్యాది సమస్త వ్యాపారములును ఆ సర్వేశ్వరుని వలన కలుగుచున్నవి. విశ్వమందెల్ల ఆ పరమాత్మ వ్యాపించియున్నాఁడు. అందుచే సాధకుఁడాచరించు సత్కర్మము లన్నియు సాక్షాత్తుగానో పరంపరగానో ఆతనికే చెంది తత్పూజగా పరిణమించును. దానిచే ఆ సాధకుఁడు సిద్ధిని పొందును

యజుర్వేదము కర్మయోగమును అవిద్య అను పదముతోను, జ్ఞానయోగమును విద్యయను పదముతోను వ్యవహరించి కర్మయోగము జ్ఞానయోగమునకు సహకారిగా చెప్పి దానిచే మోక్షము లభించునని ఇట్లు ప్రకటించెను—

'అవిద్యయామృత్యుంతీర్త్వా
విద్యయాఽమృత మశ్నుతే'

ఈశ్వరార్పణ బుద్ధితో నిష్కామముగా ఆచరించు సత్కర్మ మంతయు యజ్ఞమేయగును. అట్టి కర్మయోగికి కర్మబంధములేదు.

'కర్మజం బుద్ధియుక్తాహి ఫలం త్యక్త్వామనీషిణః
జన్మబంధ వినిర్ముక్తాః పదంగచ్ఛం త్యనామయమ్' (భ. గీ. 2అ 51శ్లో.)

కర్మఫలత్యాగి జన్మబంధమునుండి ముక్తుఁడగును. అట్టివారు మనీషులుగా ప్రశంసింపఁబడుట గమనింపఁదగినది. వారు మోక్షపదము నందుదురని కంతోక్తి.

జ్ఞానయోగము :

జ్ఞానయోగము మిక్కిలి పవిత్రమైనది. దానికి సాటివచ్చునది మఱియొకటి లేదని గీతాచార్యుఁడాదిని ఉగ్గడించెను.

'నహి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే
తత్స్వయంయోగ సంసిద్ధః కాలేనాత్మని విందతి' (భ. గీ. 4అ. 33శ్లో.)

నిష్కామ కర్మయోగి తానుచేయు సాధనమువలన క్రమముగా ఈ జ్ఞానమును పొందును.

కర్మనిష్ఠ - జ్ఞాననిష్ఠ - అను రెండును మిక్కిలి పురాతనములైన మార్గములే. తొల్లి సర్వేశ్వరుఁడే యీ రెండు యోగములను ముముక్షువుల కుపదేశించెనఁట. వీనిలో జ్ఞానయోగమును మొదట సూర్యున కుపదేశించెను. క్రమముగా మనువు, ఇక్ష్వాకుఁడు వంటివారికి ఆయోగము లభించెను. అట్టి జ్ఞానయోగము కాల ప్రభావమున కాఁబోలు లోపించిపోయినది. ఆ పురాతనమైన జ్ఞానయోగమును శ్రీకృష్ణభగవానుఁడు అర్జునునకు ఉపదేశించెను. ఈ భావము భగవద్గీతలో ఇట్లు వివరింపఁబడినది :

లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురాప్రోక్తా మయాఽనఘ !
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్
ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్
వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽ బ్రవీత్
ఏవం పరంపరాప్రాప్త మిమం రాజర్షయో విదుః
సకాలేనేహ మహతా యోగోనష్టః పరంతప !
సఏవాయం మయాతేఽద్యయోగఃప్రోక్తః పురాతనః' (భ. గీ. 4అ. 2,3 శ్లో.)

భగవంతుని భజించువారు ముఖ్యముగా నలుతెఱంగులఁట !

'చతుర్విధా భజంతేమాం జనాః సుకృతినోఽర్జున
ఆర్తో, జిజ్ఞాసు, రర్థార్థీ. జ్ఞానీ చ భరతర్షభ' (భ. గీ. 7అ. 16 శ్లో.)

ఆర్తాదులగు భక్తులలో పూర్వపూర్వుల కంటెఉత్తరోత్తరులు గుణోత్తరులుగా భాసింతురు. వీరిలో జ్ఞాని అందఱికన్న మిన్న. ఆతఁడు నిత్యయుక్తుఁడు. కామ్యఫలాసక్తుఁడుకాఁడు.

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తి ర్విశిష్యతే
ప్రియోహి జ్ఞానినోఽత్యర్థ మహం సచమమప్రియః' (భ. గీ. 7అ. 17శ్లో.)

అనన్య భక్తితో నన్ను సేవించువాఁడగుటచే ఆతఁడు నాకు ప్రియుఁడు. నేనును ఆతనికి కూర్చు వాఁడను. వేయిమాటలేల ! ఆతఁడు నా ప్రాణమే !

'జ్ఞానీత్వాత్మైవ మే మతిః' (భ. గీ. 7అ. 18శ్లో.)

స్థూలదృష్టికి కర్మయోగ జ్ఞానయోగములు వేర్వేఱు సాధనములుగా కనఁబడినను లోఁతుగా పరిశీలించినచో ఈ రెండును భిన్నములుకావని తెల్లమగును. నిష్కామమైన కర్మయోగము జ్ఞాన యోగములోనే పర్యవసన్నమగును.

'సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతిన పండితాః
ఏకమప్యాస్థితః సమ్యగుభయోర్విందతే ఫలమ్' (భ. గీ. 5అ. 4శ్లో.)

ఈ రెండు యోగములు భిన్నములైనవని అజ్ఞులందురు పండితులట్లనరు. ఏయొక యోగము ననుష్ఠించినను ఆతఁడు రెండింటి ఫలమును పొందునని భావము.

భక్తియోగము :

మోక్ష ప్రాపకములైన యోగములలో భక్తియోగమునకు విశిష్టమైన స్థానము కలదు.

'మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవగరీయసీ'

అని శాస్త్రోక్తి. లౌకిక విషయములలో కలుగు ప్రీతి, ఆసక్తి, రతి అనఁబడుచుండు చిత్తవృత్తిని భగవత్పరముగా మరల్చి ఆతనియందే నెక్కొనఁజేసినచో అది భక్తిగా పరిణమించును. ఈ భక్తి తైలధారవలె ఎడతెగనిదై సాగవలెను. సర్వేశ్వరుని అఖిల హేయ ప్రత్యనీక కల్యాణగుణములను కీర్తించుట, తల్లీలాదులను స్మరించుట, తన్మంగళమూర్తిని దర్శించుట దాని నర్చించుట భక్తివెలయించు కృత్యములు.

'ఆత్మావారే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో
నిదిధ్యాసితవ్యః—'

అను బృహదారణ్యక వాక్యము ఈ భక్త కృత్యములనే తెలుపుచున్నది.

భక్తియోగ ప్రాశస్త్యమును శ్రీమద్భాగవత మిట్లు ముక్తకంఠముగా ప్రకటించినది:—

'మత్కర్మభిర్యత్తపసా జ్ఞానవైరాగ్యతశ్చయత్
యోగేన దానధర్మేణ శ్రేయోభిరితరైరపి
సర్వం మద్భక్తి యోగేనమద్భక్తో లభతేం జసా'

కర్మజ్ఞానాదులగు పెక్కు సాధనములచే క్లేశపడి యేది సాధించునో అది యంతయు భక్తియోగపరుఁడు అనాయాసముగాను శీఘ్రముగాను పొందఁగలుగును - అని భావము.

సర్వపాపములను పటాపంచలుచేసి సాధకు నుద్ధరించు మహిమ భక్తియోగమునకే కలదని వ్యాసోక్తి :

'యథాగ్నిః సుసమృద్ధార్చిః కరోత్యేథాంసి భస్మసాత్

తథా మద్విషయాభక్తి రుద్ధవైనాంసి కృత్స్నశః (భాగ. 11స్కం 14అ. 19శ్లో.) భగభగమంట లెగయు అగ్గి కట్టెలను బుగ్గిచేసినట్లు ఓ ఉద్ధవా! నాభక్తి భక్తుని పాపములనెల్ల నశింపఁజేయును.

కర్మచే ఎట్టి పాపినైనను, జాతిచే ఎంతటి నికృష్టునైనను దృఢమైన భగవద్భక్తి పవిత్రుని చేసి ఉద్ధరించును. అటి భక్తియొకటియే చాలును నన్ను తనియించుటకు. దానికే నేను పట్టువడుదును - అన్నాఁడిట్లు సర్వేశ్వరుఁడు భక్తాగ్రేసరుఁడగు ఉద్ధవునితో—

భక్త్యాహమేకయాగ్రాహ్యః శ్రద్ధయాత్మాప్రియః సతామ్
భక్తిః పునాతి మన్నిష్ఠాశ్వపాకా దపి సంభవాత్' (భాగ. 11స్కం. 14అ. 22శ్లో.)

ప్రపత్తియోగము :

మోక్షప్రాప్తికి ప్రపత్తిని మించిన సాధనము లేదని పరమ భాగవతసిద్ధాంతము. సాధకుఁడు సర్వేశ్వరునకు తన్ను సమర్పించుకొనుటయే ప్రపత్తియోగము. దీనికి శరణాగతి యని ప్రసిద్ధ నామము. త్యాగము, న్యాసము, భరన్యాసము, సన్న్యాసము, సాధ్యభక్తి - మొదలైనవి దీనికే పర్యాయములు. సర్వశ్రేష్ఠమైన ఈ ప్రపత్తి దర్శనము వేదము, ఉపనిషత్తులు, ఆగమశాస్త్రము, పురాణములు, మహాభారతము (భగవద్గీత) మొదలైన ప్రామాణిక గ్రంథము లన్నింటిలోను ప్రతిపాదితమైనది. బ్రహ్మ, శివుడు, నారదమహర్షి, కపిలాచార్యుఁడు, ప్రహ్లాదుఁడు, భీష్ముఁడు అర్జునుఁడు మొదలైన పలువురిచే అనుష్ఠింపఁబడినది. శ్రీవైష్ణవసిద్ధాంతమున కిది జీవగఱ్ఱ. ఆళ్వారులు, ఆచార్యులు దీనిని పరమాదరముతో ఆచరించిరి.

వేదములో ప్రపత్తి ధర్మము :

అఖిల ధర్మములకును మూలమైన వేదములో ఈ ప్రపత్తి ధర్మము ఇట్లు ప్రతిపాదింపఁబడినది :

'తం పత్నీభి రనుగచ్ఛేమ దేవాః
పుత్రైర్భ్రాతృభిరుత వాహిరణ్యైః
నాకంగృహ్ణానా సుకృతస్యలోకే
తృతీయే పృష్ఠేఽధిరోచనేన—' (యజు. 15. 50)

ఈ మంత్రార్థమిది :

'పుణ్యభాజనులగు భక్తులకే ప్రవేశింప నలవియైనదియు, స్వర్గాదిలోకములకెల్లపైన దివ్యకాంతులతో విలసిల్లుచు త్రిపాద్విభూతియనఁబడుచుండు నీసన్నిధిని, పరమపదమును పొందుటకై ఓ స్వామి! మా స్త్రీలతోను, మా సంతానముతోను మాకుఁగల సర్వసంపదలతోను నిన్నే శరణు పొందుచున్నాము. ఈ వేదవాక్యమువలన ముముక్షువగు మానవుడు తన సర్వస్వమును భగవదర్పణము కావించి శరణాగతి చేయవలెనను ఉపాయ ముపదిష్టమైనది.

తైత్తిరీయారణ్యకములో :

ఆరుణి 'ఆత్మోద్ధరణమునకు సాధనములెవ్వి అని తన తండ్రియైన ప్రజాపతి నడిగెను. ఆ బ్రహ్మవేత్త సత్యము, తపము, దమము, శమము, దానము, ధర్మము, ప్రజోత్పత్తి, అగ్నిపూజ,

అగ్ని హోత్రము, యజ్ఞము, మానసోపాసనము, న్యాసము - అనునవి ఆత్మోద్ధరణకు సాధనములని చెప్పెను. ఆమాటవిని 'ఈ పండ్రెండు సాధనములలోను శ్రేష్ఠతమమైనదేది' ? అని ఆరుణి తిరిగి యడిగెను, అంత ప్రజాపతి

'తాని వా ఏతాన్య పరాణి పరాంసి న్యాస
ఏవాత్యరే చరేత్' (తై త్తి. 18, 78)

'నాయనా ! ఈ చెప్పిన సత్యము మొదలు మానసోపాసనమువఱకు గల పదునొకండు సాధనములును సహకారి కారణములే. న్యాసమనెడి భగవచ్ఛరణాగతియే మోక్షమునకును ముఖ్యోపాయము' అని వివరించెను.

తైత్తిరీయముననే మఱియొకచోట న్యాసవిద్యయిట్లు చెప్పఁబడినది:

'ఓం వసురస్యో విభూరసి ప్రాణేత్వమసి సంధాతా
బ్రహ్మన్త్వమసి విశ్వధృత్, తేజోదాస్త్వమసి
వర్చోదాస్త్వమసి చంద్రమసః, ఉపయామగ్రహీతోఽసి
బ్రహ్మణేత్వామహసే'

'ఓ మిత్యాత్మానం యుంజీత; ఏతద్వైమహోపనిషదమ్,
దేవానాంగుహ్యమ్; య ఏవం వేద; బ్రహ్మణో మహిమాన
మాప్నోతి; తస్మాద్బ్రహ్మణోమహిమానమ్' (తై త్తి. 10, 72)

'పురుషోత్తమా ! నీవు తేజోమయుఁడవు ; సువర్ణస్వరూపుఁడవు ; సర్వవ్యాపకుఁడవు : జీవిలోకమునకు చైతన్యశక్తి ననుగ్రహించువాఁడవు. ఈ విశ్వమునెల్లనీవేధరించుచున్నావు; అగ్నికి తేజస్సును, చంద్రునకు కాంతిని ప్రసాదించుచున్నవాఁడవు నీవే ! అట్టి నిన్నే ముక్తికై శరణు వేడుచున్నాను'

'ఓమ్ - అను ప్రణవమును భావించి తనను పరమాత్మకు సమర్పించుకోవలెను. ఇదియే సర్వోపనిషత్తులసారము. ఇది దేవతలకుఁగూడ గుహ్యమైనది. ఈన్యాసవిద్య నెఱిఁగిన సాధకుఁడు ముక్తి నొందును.'

ఈ వేదవాక్యములలో పరబ్రహ్మస్వరూపస్వభావములు లెస్సగా ప్రస్తుతింపఁబడినవి. జీవలక్షణము నిర్దిష్టమైనది. జీవునకు కర్తవ్యమైన శరణాగతి యుపదిష్టమైనది. తదనుష్ఠాన ప్రక్రియయు ప్రదర్శితమైనది. ప్రణవానుసంధానముననే ముముక్షు వీప్రపత్తితత్త్వమును గుర్తింపఁగలఁడని సూచింపఁబడినది.

ముండకోపనిషత్తులో :

సాధకుఁడు ప్రణవముతో అనుష్ఠింపవలసిన యీన్యాసవిద్య ముండకోపనిషత్తునందు రూపకాలంకారశోభితముగా ఇట్లు చిత్రితమైనది :

'ప్రణవోధనుః ; శరోహ్యాత్మా ; బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం ; శరవత్తన్మయో భవేత్' (ముం. ఉ. 2-4.)

'ఓంకారమే విల్లు; జీవాత్మయే అమ్ము ; పరమాత్మయే గుఱి. సాధకుఁడనువిలుకాఁడు, మిక్కిలి మెలకువతో ఆగుఱిని కొట్టవలెను. అమ్ము వెళ్లి గుఱిలో చొచ్చుకొనిపోయినట్లు జీవాత్మ పరమాత్మను చేరును:_ అనిభావము.

శ్వేతాశ్వతరోపనిషత్తులో :

మోక్షేచ్ఛగల సాధకులు శ్రియఃపతినేశరణువేడుకొనవలసియున్నదను పరమార్థమును శ్వేతాశ్వతరోపనిషత్తు కూడఇట్లు నిర్దేశించినది.

'యో బ్రహ్మాణం విదధాతి పూర్వం
యోవై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై
తగ్ంహ దేవ మాత్మబుద్ధి ప్రకాశం
ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే'

తొలుత చతుర్ముఖ బ్రహ్మను సృష్టించి వేదములనాతని కనుగ్రహించి సర్వాత్మ ప్రకాశకుఁడుగా వెలుగొందుచున్న ఆ దేవదేవుని ముక్తికొరకై శరణు పొందుచున్నాను. అని తాత్పర్యము

పాంచరాత్రము :

భాగవత ధర్మములకు ప్రధాన ప్రమాణములలో ఒకటియైన పాంచరాత్రాగమశాస్త్రము మోక్షసాధనములలో న్యాసము ఉత్తమోత్తమమైనదిగా వాకొన్నది :

'ప్రపత్తిం తపసామేషాం న్యాసాఖ్యామాహురుత్తమామ్
సన్న్యాస స్త్యాగ ఇత్యుక్తః శరణాగతి రిత్యపి' (విష్వ. సం. 4. 6.)

'మోక్షసాధనములైన నిష్ఠలన్నింటిలో న్యాసమనునదియే మేటి. సన్న్యాసము. త్యాగము, శరణాగతి అనునవి దీనికే నామాంతరములు' అనిభావము.

లక్ష్మీతంత్రమనెడి ఆగమశాస్త్ర గ్రంథములో ఈ న్యాసము ఒక యజ్ఞముగా రూపింపఁబడినది_

'జీవాత్మానం హవిః కృత్వాతచ్ఛరీరం మహీయసి
బ్రహ్మాగ్నౌ జుహుయాదో మిత్యనేనామ్నాయరూపిణా
ఇతి ప్రపత్తే రాఖ్యాతః ప్రయోగః ప్రణవాత్మనా
తస్యైవ విదుషోయజ్ఞః శరీరేతత్ర కల్పితః'

జీవాత్మయను హవిస్సును పరమాత్మయను అగ్నిలో ప్రణవ మంత్రముతో మము చేయవలెను ముముక్షువైన సాధకునకు సాధనముగా వేదవిహితమైన యజ్ఞము ఈ ప్రపత్తియోగమే.

మహాభారతములో :

ప్రపత్తినిష్ఠకు లక్షణమును లక్ష్యమునుగూడ ప్రకటించినది పంచమవేదమైన భారతము మోక్షధర్మపర్వము, నారాయణీయము, భగవద్గీతాదిఘట్టములలో ప్రపత్తి లక్షణము నిరూపితమైనది వ్యాసభీష్మార్జునాదుల చరిత్రలయందు దానికి లక్ష్యసమన్వయము చేయఁబడినది.

'యచ్ఛ్రేయః స్యాన్నిశ్చితం బ్రూహితన్మే
శిష్యస్తేహం శాధిమాంత్వాం ప్రపన్నమ్' (భ. గీ. 2. 7)

నీశిష్యుఁడను. నిన్నే శరణుబొందినాను. నాకుమేలుకూర్చునదియేదియో సెలవిమ్ము:— అని అర్జునుని ప్రపత్తితో ప్రారంభింపఁబడినది యీయోగశాస్త్రము.

నడుమనడుమ పెక్కుచోట్ల ఈ ప్రపత్తిప్రస్తావింపఁబడుచు వచ్చినది:

'యేయథామాంప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్' (భ. గీ. 4. 11)

'ఎవరెట్లు నన్ను పానింతురో వారికి నేనట్లే ఫలప్రాపకుఁడనగుదును'

'మామేవ యే ప్రపద్యంతే మాయామేతాంతరంతితే' (భ. గీ. 7_14)

'నన్నే ప్రపత్తితో కొల్చినవారు సంసార సంబంధియగుమాయను దాటి ముక్తినొందుదురు'

'మాంహిపారవ్య పాశ్రిత్యయేఽపిస్యుః పాపయోనయః
స్త్రియోవైశ్యాస్తథా శూద్రాతేఽపియాంతి పరాంగతిమ్' (భ. గీ. 9_32)

'నన్నుశరణుపొందిన వారెట్టి వారైనను ముక్తిని బడయుదురు'

'తతః పదంతత్పరి మార్గితవ్యం
యస్మిన్‌గతా ననివర్తంతి భూయః
తమేవచాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ' (15_4)

'చిరంతనమగు మాయాశక్తి ఏ పరమాత్మనుండిబయలుదేరినదో ఆపరమాత్మనే శరణు పొందెదను. అను భావముతో పునరావృత్తిరహితమైనముక్తిపదమును వెదుకవలెను'

'తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత
తత్ప్రసాదాత్పరాంశాంతిం స్థానంప్రాప్స్యసి శాశ్వతమ్' (18. 62)

'మనోవాక్కాయ కర్మలతో ఆపరమాత్మనే శరణుపొందుము . వానియనుగ్రహమున నీవు ముక్తినొందెదవు'

గీతశాస్త్రపరిసమాప్తిలోకూడ భగవానుఁడు ప్రపత్తి ధర్మమునేయిట్లు బోధించెను-

'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వాసర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః' (18.66)

సకల కర్మఫలత్యాగముచేసి నన్నే శరణుపొందుము. పాపములు సోఁకకుండఁజేసి నీకు ముక్తి నొసఁగుదును. చింతింపకుము'

విశిష్టాద్వైతసిద్ధాంతానుయాయులు దీనినే చరమశ్లోకమందురు. ఇది ముముక్షువులకు ముంగొంగు బంగారము.

ఈరీతిగా గీతాశాస్త్రము ఆదిమధ్యావసానములయందంతటను ప్రపత్తి ధర్మమును పదర్శించినది.

శ్రీమహాభారతము - విశిష్టాద్వైతసిద్ధాంత సమన్వయము

వేదవ్యాస మహర్షి ఉపనిషత్ సిద్ధాంతసారమును శారీరిక మీమాంసాశాస్త్రమున సూత్రరూపమున ఉపనిబద్ధించెను. శంకర, రామానుజ, పూర్ణప్రజ్ఞాదులగు ఆయా మతాచార్యులు ఆ సూత్రములకు భాష్యములు వెలయించిరి. బోధాయనాది మహర్షుల వృత్తుల ననుసరించి భగవద్రామానుజాచార్యులు శ్రీ భాష్యమనుపేర రచియించిన శారీరిక మీమాంసాభాష్యము వ్యాసమహర్షికి విశిష్టాద్వైత సిద్ధాంతముననే తాత్పర్యమని నిరూపించినది. ఆ మహర్షి తన ఈ బ్రహ్మమీమాంసాశాస్త్రములో ప్రతిపాదించిన శ్రీవైష్ణవతత్త్వ సిద్ధాంతమునే తన మహాభారతగ్రంథమునను స్పష్టాక్షరముగా ఆఖ్యానోపాఖ్యానములలో విస్తరించి ప్రదర్శించెనని విశిష్టాద్వైత సిద్ధాంత బద్ధాదరులగు విద్వాంసుల యభిప్రాయము.*

పరతత్త్వము :—

శ్రీమన్నారాయణుఁడే పరతత్త్వమనునది విశిష్టాద్వైత సిద్ధాంతములో మేరుపూన. ఈ పరమార్థమునే వ్యాసభగవాను డు మహాభారతములో నిరూపించినది. మహాభారతము నందలి మోక్షధర్మపర్వమున (శాంతిపర్వమునందలి అవాంతరపర్వము) ముముక్షువునకు ధ్యేయుఁడైన వాఁడెవడని ఒక ప్రశ్న ప్రకరణవశమున ఎదురైనది. జగత్కారణమైన వాఁడే ధ్యేయుఁడను అర్థము నిచ్చు

'కారణంతు ధ్యేయః' (అథర్వశిఖో.)

అను వాక్యమునందలి కారణ పదమునకు నిష్కృష్టార్థము తేలినగాని ధ్యేయమైన దేవత ఎవరో తెలియదు. కాఁబట్టి ఈ ధ్యేయమైన కారణము ఏది అను ప్రశ్న సంభవించుట యుక్తమే. భిన్నమతములవారి దృక్పథమును బట్టి ఈ కారణము భిన్నభిన్నముగా సంభావితమైనది. మోక్షధర్మపర్వమున ఈ ప్రశ్నకు వేదవ్యాసమహర్షి సిద్ధాంతరూపమైన సమాధానము నిట్లు చెప్పెను:—

'తత్త్వం జిజ్ఞాసమానానాం
హేతుభి స్సర్వతోముఖైః
తత్త్వమేకో మహాయోగీ
హరి ర్నారాయణః పరః'

ఏది తత్త్వమను విచికిత్సలో ఈ పరతత్త్వము శ్రీమన్నారాయణుఁడే యనునది నిశ్చప్రచము' ఈ సిద్ధాంతము వివిధములైన హేతువులచే వినిశ్చితమైనది - అని తాత్పర్యము.

ఈ సమాధానము జగత్కారణ విషయమునఁగల వివిధదృక్పథములను మనస్సున నుంచుకొని చెప్పఁబడినది. జగత్కారణము మెత్తముమీఁద భిన్నమార్గానుయాయులైన ఐదుగురిచే ఐదు

* ప్రాచీనులైన శ్రుతప్రకాశికాకారులు మొదలు, అధునాతనులైన వ్యాససిద్ధాంత మార్తాండ కర్తల వఱకును గల పెక్కురు విద్వాంసులు.

విధములుగా ప్రదర్శితమైనట్లు మహాభారతములోనిదేయైన ఈ క్రింది శ్లోకముచే స్పష్టపడును. ఈ ఐదు విధములైన కారణమును శ్రీమన్నారాయణుఁడే అనునది వ్యాసమహర్షి కావించిన సిద్ధాంత సమన్వయము. ఆశ్లోకమిది:—

'ప్రధానం కారణం యేషాం
పురుషశ్చాపి కారణమ్।
స్వభావశ్చైవ కర్మాణి
దైవం యేషాం చ కారణమ్॥
పంచకారణ సంఖ్యా
నిష్ఠా సర్వత్ర వై హరిః'—

ప్రకృతియే జగత్కారణమని కొందఱనఁగా జీవుఁడే తత్కారణమని కొందఱన్నారు. స్వభావమే కారణమని మఱి కొందఱనఁగా కర్మకాండయే కారణమని అన్యులు తలఁచినారు. కాదు; దైవమే కారణమని తదితరులు భావించినారు. ఇట్టి కారణవైవిధ్యమును పేర్కొని అన్నిటికిని శ్రీమన్నారాయణుని యందే తాత్పర్యము కావున ఆ పురుషోత్తముఁడే కారణమనునది వ్యాసమహర్షి చేసిన సమన్వయ సిద్ధాంతము.

జగత్కారణ బోధకములుగానున్న వైదికవాక్యములలో ఏకదేశములను మాత్రమే పరికించి ఆయా ప్రధానము, పురుషుఁడు, స్వభావము మున్నైనవే జగత్కారణముగా తత్తన్మతకర్తలు ప్రతిపాదింపఁగా వేదవ్యాసమహర్షి వివిధములైన జగత్కారణబోధకవాక్యములను సమగ్రముగా పరిశీలించి ఒండొంటిని సమన్వయించి శ్రీమన్నారాయణుఁడే పరతత్త్వమని దృఢతర హేతుబద్ధముగా సిద్ధాంతీకరించెనని స్పష్టపడుచున్నది.

ఈ సందర్భములో ఆయా కారణవాక్యములను పరిశీలించి వాని కన్నింటికిని ఎందు తాత్పర్యమో నిర్ణయింపవలసి యున్నదనియు అట్టి పరిశీలనమే తాను బహుముఖములైన హేతువులతో కావించి యీ నిర్ణయమునకు వచ్చితి ననియు 'హేతుభిస్సర్వతోముఖైః' అను పదప్రయోగముతో వ్యాసమహర్షి సూచించెను. ఇది ఆ పరిశీలన సరణి :

ఉపనిషత్తులందలి జగత్కారణ వాక్యములందు జగత్కారణముగా ఏది వివక్షితమగునో అదియే పరతత్త్వము. ముముక్షువున కదియే ధ్యేయము. ఈ కారణవాక్యములు వివిధములై యున్నందువల్ల వాని తాత్పర్య నిరూపణమున కొన్ని కట్టుబాట్లు అవసరములగును. కారణవాక్యములలో కొన్ని మఱియొకచో చెప్పిన దానికి కేవలము అనువాదరూపకములు. కొన్ని వాక్యములలో ఈ కారణము సాధారణములైన శబ్దములచే ప్రతిపాదితమైనది. మఱి కొన్నిటియందు ఆయా కారణము చేతనవిశేషమునందు ప్రసిద్ధములైన పదములచే ఉపదిష్టమైనవి. అదెట్లనఁగా:—

1. 'యతో వా ఇమాని భూతాని జాయంతే
యేన జాతాని జీవంతి,

యత్ప్రయంత్యభి సంవిశంతి
తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మేతి–'

ఇత్యాదులు అనువాదవాక్యములు. ఏది జగజ్జన్మాది కారణమో, దానిని బ్రహ్మగా తెలుసుకో! అని కారణమును అనువదించి అందు బ్రహ్మత్వమును ప్రతిపాదించు చున్నవీవాక్యములు.

2. 'సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్–'

మొదలైన వాక్యములలో సత్-బ్రహ్మ మొదలైన పదములు అనేకార్థకములైన సాధారణ శబ్దములచే జగత్కారణము నిర్దిష్టమగుచున్నది

3. 'సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ
సముత్పద్యంతే, ఆకాశం ప్రత్యస్తం యంతి–'

అను నిట్టి వాక్యములలోఁగల జగత్కారణ వాచకముగా దోచు ఆకాశాది పదములు ప్రసిద్ధములైన ఆకాశాదులే జగత్కారణముగా వాకొనుచున్నవి.

4. 'ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మా మాయు
రమృత మిత్యుపాస్వ–'

ఇది ఇంద్రవాక్యము. దీనివలన ముముక్షూపాస్యుఁడు ఇంద్రుఁడనియు, అతఁడే జగత్కారణ మనియు భావమేర్పడుచున్నది.

5. 'హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్యజాతః
పతిరేక ఆసీత్.'

ఇట్టి వాక్యములు చేతనులలో ఒకరైన చతుర్ముఖబ్రహ్మాదులయందు రూఢములైన 'హిరణ్య గర్భుఁడు' మున్నగు పదములచే జగత్కారణము నిర్దిష్టమైనది.

6. 'యదా తమస్తన్నదివా, న రాత్రి ర్నాన న్న
చా న చ్ఛివ ఏవ కేవలః–'

ఇట్టి వాక్యములలో శంభునియందు ప్రసిద్ధమైన శివ, రుద్రాది పదములచే కారణవస్తువు ప్రతిపాదిత మైనది.

7. ఏకో హ వై నారాయణ ఆసీ న్నబ్రహ్మ
నేశానః–'

ఇత్యాది వాక్యములలో దేవతావిశేషమున కసాధారణవాచకమైన నారాయణ శబ్దముతో జగత్కార ణము ఉపనిబద్ధమైనది.

ఇట్లు కారణవాక్యములు భిన్నరూపములుగా తోఁచుటవలన సిద్ధాంతవాక్యముగా తీసికొనఁ దగు దానియందు నిర్దిష్టమైన కారణము హేత్వంతరముచే బాధితము కానిదిగా నుండవలెను. అప్పుడే

దానికి సర్వజగత్కారణము, ముముక్షూపాస్యత్వము అవికంపితమై నిలుచును. ఈ దృష్టితో పరిశీలించినచో తక్కిన కారణములెల్ల బాధక వాక్యములచే బాధితములుకాఁగా. అవికంప్యమై నిలచు వాక్యము శ్రీమన్నారాయణుఁడే జగత్కారణమను భావమును ప్రదర్శించువాక్యము—

'ఏకో హ వై నారాయణ ఆసీ న్న బ్రహ్మా నేశానః—'

అనునదియే.

ఆయా ఇతరకారణములు ఎట్లు బాధితములైనవో ఈ క్రింది వాక్యములవలన తేటపడును:- ఆకాశమును జగత్కారణముగా పేర్కొను

'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంతే, ఆకాశం ప్రత్యస్తంయంతి.' అనువాక్యము -

'అథ పురుషోహవై నారాయణోఽకామయత
ప్రజాః సృజాయేతి, నారాయణాత్ప్రాణో జాయ
తే మనస్సర్వేంద్రియాణిచ, ఖం వాయుః
జ్యోతిః ఆపః పృథివీ విశ్వస్య ధారిణీ...'

ఇత్యాది ఉపనిషద్వాక్యములలో నారాయణునినుండియే ఆకాశాదులుత్పన్నములైనట్లు స్పష్టపడుటచె, (ఆకాశమె జగత్కారణమనుట) బాధితమగుచున్నది. అచేతనమైన ఆకాశము జగత్కారణమనుట హాస్యాస్పదము. సర్వజ్ఞ సత్యసంకల్పాదులుగల జ్ఞానానందమయుఁడుగదా! జగత్కారణమైన పరబ్రహ్మ!

ఇంద్రు డు జగత్కారణమను వాక్యములో మాం = నన్ను (అనగా ఇంద్రుని); ఉపాస్వ = ఉపాసించు అనుచోట ఆయింద్రుడు ప్రసిద్ధుఁడైన నాకాధిపతి అన్నచో పొస గదు. ఇంద్రుఁడు పృజ్య కోటిలోనివాఁడేగాని స్రష్టఁకాడు.

'ప్రజాపతి రింద్ర మసృజత'—

అని ఆ యింద్రుఁడు ప్రజాపతిచే సృష్టింపఁబడుట స్పష్టము.

'హిరణ్యగర్భ స్సమవర్త తాగ్రే'

ఇత్యాది వాక్యములలో చతుర్ముఖబ్రహ్మ జగత్కారణముగా చెప్పినదియు సంగతముకాదు.

'యో బ్రహ్మాణం విదధాతి పూర్వం, యోవై
వేదాంశ్చ ప్రహిణోతి తస్మై'

అను ఉపనిషద్వాక్యాంతరముచే శ్రీమన్నారాయణుఁడే ఈ చతుర్ముఖబ్రహ్మను సృష్టించి ఆతనికి వేదములొసఁగినట్లు విశదమగుచున్నది.

శివుని జగత్కారణముగా వర్ణించు

'యదా తమ స్తన్నదివా, న రాత్రి ర్నాస న్న
చా స చ్ఛివ ఏవ కేవలః'

ఇత్యాది వాక్యములందలి శివ, రుద్రాది పదములు ప్రసిద్ధమైన శంకర శంభ్వాది పదములకు పర్యాయమైన వనుట విచారసహము కాదు. ఈ శివుఁడు బ్రహ్మేంద్రాదులవలె సృజ్యకోటిలోని వాఁడే అను విషయము

'నారాయణా ద్బ్రహ్మ జాయతే-' 'నారాయణా ద్రుద్రోజాయతే-'

మున్నైన శ్రుత్యంతర వాక్యములచే తెల్లమగుచున్నది. ఇట్లు ఆయా కారణవాక్యములు వాక్యాంతరములచే బాధితములైనవి. ఇఁక మిగిలినది :

'ఏకో హవై నారాయణ ఆసీ న్న బ్రహ్మ నేశానః'

అను వాక్యమున జగత్కారణముగా చెప్పఁబడిన శ్రీమన్నారాయణుని విషయములో ఇట్టి బాధక వాక్యములేవియు లేవు. నారాయణ శబ్దము * సంజ్ఞాశబ్దమేగాని యౌగికార్థము చెప్పవీలు పడనిది, కాఁబట్టియు, కోశాదులలో విష్ణువాచకముగానే పఠింపఁబడినదగుటయు, ఉపనిషత్పురాణ మహాభారతాదులలో ఈ యర్థముననే ప్రయోగ సంపత్తి లభించుట చేతను, ఈ శ్రీమన్నారాయణుఁడే జగత్కారణమనుట సుసంగతము

'శాశ్వతం శివమచ్యుతమ్-
నారాయణం మహాజ్ఞేయమ్'

ఇత్యాదులయందు శివాదిపదములు నారాయణునకు విశేషణములుగా ప్రయోగింపఁబడినవి ఇచట శివపదమునకు పరిశుద్ధమైనవాఁడు అను నర్థమే వివక్షితము.

ఉత్పత్తివిషయమునవలెనే ప్రళయవిషయమునను కారణము నారాయణుఁడే. ఈసందర్భమున

'మహాన్ అవ్యక్తే లీయతే అవ్యక్త
మక్షరే లీయతే, అక్షరం తమసి లీయతే
తమః పరేదేవ ఏకీభవతి'-

అను ఉపనిషద్వాక్యము ప్రమాణమగుచున్నది. ఇందలి దేవశబ్దము ఈ ఉపనిషత్తునందే

'నేహ కించనాగ్ర ఆసీత్, దివ్యోదేవ ఏకోనారాయణః'

అనువాక్యమున ప్రతిపాదితుఁడైన శ్రీమన్నారాయణుఁడే అనుట స్పష్టము.

---

* 'పూర్వపదాత్ సంజ్ఞాయా మగః' (అష్టా, 8-4-3)
అను సూత్రముచే సంజ్ఞార్థముననే ణత్వము విధింపఁబడినది.

ఇట్లు సర్వజగత్కారణము శ్రీమన్నారాయణుఁడే అను విషయము సునిరూపితమైనదను భావమునే వ్యాసమహర్షి మహాభారతమున ఆనుశాసనికపర్వములో సర్వశాస్త్రసార నిర్ణయాధ్యాయము నందు ఈవిధముగా ప్రకటించెను :-

ఆలోడ్య సర్వశాస్త్రాణి
విచార్యచ పునః పునః
ఇదమేకం సు నిష్పన్నం
ధ్యేయోనారాయణస్సదా,'

అతిగహనమైన వేదాంత విద్యను లెస్సగా మథించి, మథించి, పెక్కుసారులు ఆలోచించి ఆలోచించి నేను తెల్సుకొన్నది శ్రీమన్నారాయణుఁడే జగత్కారణమని-అతఁడే సర్వవిద్యోపాస్యుఁడు-అని. ఈ పద్యమునందు 'పునః పునః విచార్య' అనుటచే తాను శారీరిక మీమాంసా శాస్త్రములో 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' అను ఘట్టమున కావించిన 'ఈక్షతేర్నాశబ్దమ్' అను విధముగా ఆయా అధికరణములలో కావించిన బహువిధమైన శాస్త్రవిచారమును సూచించినాఁడు ఈ శ్లోకమునందలి రెండవ భాగము బహువిధ చర్చకు ఫలము • శ్రీమన్నారాయణుఁడే ఉపాస్యుఁడనుటను ప్రకటించినది. ఈ నిర్ణయము మిక్కిలి దృఢమైనది, ప్రమాణబద్ధమైనది-అనుభావమును 'సునిష్పన్నమ్' అను పదమునందలి 'సు' అను ఉపసర్గతో తెలిపినాఁడు.

జగత్కారణముగా నిరూపితుఁడైన ఈ శ్రీమన్నారాయణుఁడు జగదుపాదానకారణుఁడును, జగచ్ఛరీరకుఁడును అగును. మహాభారతములో మోక్షధర్మపర్వములోనే జనమేజయుఁడు వైశంపాయనుని, ఇట్లుప్రశ్నించెను :- 'ఆత్మైక్యము సిద్ధాంతమా ? ఆత్మబహుత్వమా ?' ఆత్మ బహుత్వమే సిద్ధాంతమైనచో ఆ ఆత్మలలో శ్రేష్ఠుఁడెవరు ? ఉపాదాన కారణమెవరు ?

ఇందుకు వైశంపాయనుఁడిట్లు సమాధానము చెప్పెను.

కపిలమతానుయాయులకును హిరణ్యగర్భమతానుయాయులకును ఆత్మబహుత్వమే అభిమతమైనది. వీరుభయులును జగత్కారణముగా ఒక పురుషోత్తముని అంగీకరింపరు ఈ జీవాత్మల కన్నిటికిని కారణముగా చెప్పఁబడు పురుషోత్తముని నేను నీకు తెలిపెదను' అనిపలికి అందుకు పురుషసూక్తవాక్యములను ప్రమాణముగా ప్రదర్శించెను. కపిలాదుల మతమును వివరించి తన గురువైన వ్యాసమహర్షి పురుషైకాత్మ్యమునే బోధించెనని చెప్పి ఈ అర్థము తెల్లమగుటకు బ్రహ్మ రుద్రసంవాదమును ఉట్టంకించెను. వైజయంతమను కొండమీఁద బ్రహ్మ ధ్యానయోగ నిష్ఠుఁడై యుండెను. యాదృచ్ఛికముగా అచ్చటికివచ్చిన రుద్రుఁడు ఏకాగ్రబుద్ధితో నీవు ధ్యానించుపురుష

• ఈ సందర్భమున అథర్వశిఖోపనిషత్తులోని శివపారమ్యస్ఫోరకముగా నున్న 'భగవన్కి మాదౌ ప్రయుక్తం ధ్యానమ్... కశ్చధ్యేయః'...అను ప్రశ్నము, 'ఓమిత్యేతదక్షర మాదౌ ప్రయుక్తం ధ్యానమ్... శివఏకోధ్యేయః, శివంకరః, సర్వమన్య త్పరిత్యజ్య...' అను సమాధానముల సమన్వయము, అవి విష్ణుపరములే అను సిద్ధాంతము 'వ్యాససిద్ధాంతమార్తాండ' గ్రంథమున విస్తృతముగా నిరూపితములైనవి.

దెవరని యాతని ప్రశ్నించెను. అందులకాతఁడు నేను ధ్యానించు పురుషుని స్వరూపమిదియని యిట్లు చెప్పెను :-

'ఆతఁడు బహురూపమైన ఈజీవులకు ఏకయోనియైనవా డు. ఆతనికి వృద్ధిక్షయములు లేవు. సర్వవ్యాపకుఁడు. నీచేత గాని నాచేతఁగాని, ఒరులచేతగాని చూడనలవిగానివాఁడు. శరీరములన్నింటి యందున్నవాడైనను కర్మములచే స్పృశింపఁబడడు. మనబోటి జీవుల కందఱకును అంతరాత్మ యైనవాఁడు. సహస్రశీర్షుఁడు, సహస్రపాత్తు, సహస్రాక్షుఁడు. క్షేత్రజ్ఞ శబ్దాభిధేయు డు. ఆతని గమనాగమనములు దుర్విజ్ఞేయములు. అత్యంతమైన మహత్వము పౌరుషము గలవాఁడగుట మహా పురుషు డన బడువాఁడు. ఒక్కఁడయ్యును విశ్వరూపమైనవాఁడు. వీనినే పరమాత్మ యని వైదికులు వచింతురు. సాంఖ్యులున్నైన ఇతరులు ఈతనిని జీవాత్మగానే భావింతురు. ఈయాత్మద్వయ ములో 'పరమాత్మ ఎల్లప్పుడును సత్వాది గుణత్రయ వర్జితుఁడై యుండును. కర్మఫలము లాతని నంటవు. ఆపరమాత్మ శ్రీమన్నారాయణుఁడే. అన్యుఁడు జీవాత్మ. ఆతఁడు కర్మవశ్యుఁడు. ఆతనికి శరీరసంసర్గము కలుగును. వీఁటలో ఆ పరమపురుషు డు బ్రహ్మాదులను సృజించును. వాసుదేవ సంకర్షణాదిరూపములతో విభక్తు డై స్వేచ్ఛాధీనుఁడై విహరించుచుండును.-' ఈ బ్రహ్మ రుద్ర సంవాదమునకు తాత్పర్యము వ్యాసాభిప్రాయమైన ఆత్మబహుత్వమునకు ఉపష్టంభకముగా నున్నదని వైశంపాయనుని భావము.

మహాభారతములో వైశంపాయను. డిట్లు చెప్పెను.

'ఉత్సర్గేణాపవాదేన
ఋషిభిః కపిలాదిభిః
అధ్యాత్మచింతామాశ్రిత్య
శాస్త్రాణ్యుక్తాని భారత...'
'సమాసేనతు యద్వ్యాసః
పురుషైకాత్మ్యముక్తవాన్...
తత్తేహం సం ప్రవక్ష్యామి. ...'

కపిలాదులగు ఆచార్యులు తమతమ సిద్ధాంతములను (ఉత్సర్గములుగాను, అపవాదములు గాను) వెలయించిరి. వ్యాసభగవానుఁడు సంగ్రహముగా చూపిన పురుషైకాత్మ్య సిద్ధాంతమును నీకు వివరింతును-అని ఉపక్రమించి జీవాత్మపరమాత్మలస్వరూపస్వభావముల భిన్నత్వమును తెలిపి, ఈశ్వరుని జగత్కారణత్వమును నిరూపించెను. ఈ సందర్భములో వ్యాసుని మతముగా చెప్పఁబడిన 'పురుషైకాత్మ్యము' అనగా 'ఏకాత్మత జీవేశ్వరుల అభేదము వివక్షితము కాదనునది స్పష్టము. జీవప్రకృతులు ఆసర్వేశ్వరునకు శరీరములను సిద్ధాంత ప్రతిపాదనమునే ఈ ఐకాత్మ్యమను పదము సూచించును. ఒకటే ఆత్మగలవి ఏకాత్మలు;వానిభావము ఐకాత్మము; పురుషుల ఐకాత్మ్యము- పురుషైకాత్మ్యము. అనఁగా సమస్తమునకును ఆత్మయైన దనుట, దీనివలన సర్వేశ్వరుఁడే చిద చిత్తులకు ఆత్మభూతుఁడైనవాఁడనునది సిద్ధించును.

పరమపదము :—

శ్రీమన్నారాయణునకు స్థానమైనది పరమపదము. వైకుంఠము, మోక్షము, అనియు ఇది వ్యవహృతము. దీనిని చేరి భగవత్సాధర్మ్యమునుపొంది తద్దివ్య మంగళవిగ్రహ సందర్శనమునంది ఆనందించుననునది విశిష్టాద్వైతసిద్ధాంతము. ఇది ప్రకృతిమండలమున కతీతమైనదనియు శ్రీమన్నారాయణునకు స్థానమైనదనియు, వారిసిద్ధాంతము. ఈసందర్భములోమోక్షధర్మ పర్వములో శుకానుప్రశ్నము అనుదానియందు ఈ పరమపద స్వరూపవైలక్షణ్యాదులు లెస్సగా వర్ణింపఁబడినవి.

శుకమహర్షికి వ్యాసభగవానుఁడు ఇట్లు వివరించెను :-

'విద్యయాతదవాప్నోతి యత్రగత్వా న శోచతి ॥
యత్రగత్వా నమ్రియతే యత్రగత్వా న జీర్యతే ॥
నపునర్జాయతే యత్ర యత్రగత్వా నవర్ధతే ॥
యత్రతద్బ్రహ్మ పరమమ్ అవ్యక్త మచలం ధ్రువమ్ ॥
అవ్యాకృత మనాయాసమ్ అమృతంచావిరోగిచ ॥
ద్వంద్వైర్యత్ర న బాధ్యంతే మానసే న చ కర్మణా ॥
సమాః సర్వత్రమైత్రాశ్చ సర్వభూతహితేరతాః ॥'

ఈ మోక్షస్థానము ఉపాసకుఁడు పరవిద్యోపాసనచేతనే పొందుననియు, అందు చేరినవానికి జనన మరణాది క్లేశములుండవనియు, అది పరమాత్మకు నెలవనియు, అందలి ముక్తులు ద్వంద్వాతీతులనియు, అందఱ యందును శుభభావన కలవారేయనియు, సర్వభూతహితము నభిలషించువారే యనియు దీనిభావము.

ఈముక్తి పదము అప్రాకృతమనియు, విశేషమహిమాన్వితమనియు, మోక్షధర్మపర్వములోనిదే యైన జాపకోపాఖ్యానమున నిట్లు యుధిష్ఠిరునకు భీష్ముని ప్రతివచనముగా వర్ణింపఁబడినది.

'అమూనియానిస్థానాని దేవానా మమలాత్మనామ్
నానాసంస్థానవర్ణాని నానారూప ఫలానిచ
దివ్యాని కామచారీణి విమానాని సభాస్తథా
ఆక్రీడా వివిధా రాజన్ పద్మిన్యశ్చామలోదకాః
చతుర్ణాం లోకపాలానాం శుక్ర స్యాథ బృహస్పతేః ॥'

అనిప్రారంభించి

'ఏతే వైనిరయాస్తాత స్థానస్య పరమాత్మనః
అభయం చా నిమిత్తంచ నతత్క్లేశ సమావృతమ్
ద్వాభ్యాం ముక్తం త్రిభి ర్ముక్తమ్ అష్టాభి స్త్రిభిరేవచ
చతుర్లక్షణ వర్జంతత్ చతుష్కారణ వర్జితమ్
అప్రహర్ష మనానందమ్ అశోకం విగత క్లమమ్ ।

కాలం న పచతే తత్ర న కాలస్తత్ర వై ప్రభుః
స కాలస్య ప్రభూ రాజన్ సర్గస్యాపి తథేశ్వరః
ఆత్మా కేవలతాం ప్రాప్తః తత్రగత్వా నశోచతి
ఈదృశం పరమంస్థానం నిరయాస్తేచ తాదృశాః ॥'

ఈ వర్ణనను బటి ఈ పరమపదము ప్రకృతి మండలమునకు పరమందున్నదనియు అది లోకపాలుర స్థానములకన్నను భోగ్యమై భోగోపకరణపౌష్కల్యముకలదనియు స్పష్టపడును. అది త్రికాలాబాధితమనుటచే నిత్యము. గుణవర్జితమనుటచే అప్రాకృతమనియు తెల్లమగుచున్నది. నిత్యముక్త సేవ్యమును శ్రీమన్నారాయణాధిష్ఠితము, సర్వోత్కృష్టము నైన ఈమోక్షస్థానమును-శ్రీవైకుంఠమును చేరుటకు ఒక నిర్దిష్టమార్గము విశిష్టాద్వైత సిద్ధాంతములో ప్రదర్శితమై యున్నది. దాని అర్చిరాది మార్గమని పేరు.

భారతము-అర్చిరాదిమార్గము:—

మహాభారతము మోక్షధర్మపర్వములో ఈ అర్చిరాదిమార్గ మిట్లభివర్ణింపఁబడినది:—

'తరంతి యతయః సిద్ధాః జ్ఞానయోగేన భారత
తే తీర్త్వా దుస్తరం జన్మ విశంతి విమలం నభః
తతస్తాన్సుకృతీన్ సర్వాన్ సూర్యో వహతి రశ్మిభిః
పద్మతంతువ దావిశ్యప్రవహన్ విషయాన్ నృప
తత్ర తాన్ ప్రవహో వాయుః ప్రతిగృహ్ణాతి భారత
వీతరాగాన్ యతీన్ సిద్ధాన్ వీర్యయుక్తాంస్తపోధనాన్
సూక్ష్మశ్శీత స్సుగంధిశ్చ సుఖస్పర్శశ్చ భారత
సప్తానాం మరుతాం శ్రేష్ఠోలోకాన్ గచ్ఛతి యశ్శుభాన్
స తాన్వహతి కౌంతేయ నభసః పరమాం గతిమ్
నభో వహతి లోకేశ రజసః పరమాం గతిమ్
రజో వహతి రాజేంద్ర సత్వస్య పరమాం గతిమ్
సత్వం వహతి శుద్ధాత్మా పరమ్ నారాయణం ప్రభుమ్
ప్రభుర్వహతి శుద్ధాత్మా పరమాత్మాన మాత్మనా
పరమాత్మాన మాసాద్య తద్భూతా యతయోఽమలాః
అమృతత్వాయ కల్పంతే ననివర్తంతి చా భి భో
పరమా సా గతిః పార్థ నిర్ద్వంద్వానాం మహాత్మనామ్'॥

దీనినిఁ బట్టి భక్తిప్రపత్త్యాదినిష్ఠుఁడైన సాధకుఁడు ప్రాకృతికమైన తనదేహమును విడచి పరమపదమునకు చేరు మార్గము విశదముగా చూపఁబడినది. అతఁడు తొలుత సూర్యమండలమును చేరును. పిమ్మట వాయుమండలమును, అటుపిమ్మట మనస్తత్వాధిష్ఠాతయైన ప్రద్యుమ్నుని, అటుపైన తమశ్శబ్ద

వాచ్యమైన ప్రకృతికి అధిష్ఠాతయైన వాఁడును మహదాదులకు సృష్టికర్తయునైన అనిరుద్ధునిచేరును. అటనుండి రజశ్శబ్ద నిర్దిష్టమగు జీవునకధిష్ఠాతయైన సంకర్షణుని చేరును. అటనుండి శుద్ధ సత్త్వమున కధిష్ఠాతయగువ్యూహవాసు దేవుని, అటువిమ్మట పరమాత్మయగు వరవాసుదేవునిచేరును. అంత ఆతని కమృతత్వము సిద్ధించును. శ్రీయఃపతి సాధర్మ్యము లభించును. ఇఁక ఈముక్తునకు పునరావృత్తి యుండదు.

మోక్షధర్మ పర్వములోనే నారాయణీయమునను ఈ మోక్షమార్గము కొంచెముమార్పుతో ఇట్లే అభివర్ణింపఁబడినది.

వశిష్ఠ కరాళ జనక సంవాదములో ముక్తుఁడు పరమాత్మ సాధర్మ్యమును పొందునను విషయము లెస్సగా అభివర్ణింపఁబడినది.

'ఏవమేష ప్రముచ్యేత నాన్యథేతివినిశ్చయః
పరేణ పరధర్మాచ భవత్యేష సమేత్యవై
విశుద్ధధర్మా శుద్ధేన బుద్ధేన చ స బుద్ధిమాన్
విముక్తధర్మా ముక్తేన సమేత్య పురుషర్షభ
వియోగధర్మణా చైవ వియోగాత్మా భవత్యపి
విమోక్షిణా విమోక్షీ చ సమేత్యేహ తథాభవేత్
శుచికర్మణా శుచిశ్చైవ భవత్యమిత దీప్తిమాన్
విమలాత్మా చ భవతి సమేత్య విమలేన వై
కేవలాత్మా తథాచైవ కేవలేన సమేత్యవై
స్వంతంత్రశ్చ స్వతంత్రేణ స్వతంత్రత్వ మవాప్నుయాత్-'

ఈఆత్మ పరమాత్మతోఁగూడి తత్సమానమైన ధర్మములు కలవాఁడగును. అనఁగా జీవుఁడు కర్మ కృతమైన శక్తి సంకోచాదులు తొలఁగి సర్వసాక్షాత్కర్తృత్వము, సంసార బంధరాహిత్యము సర్వ దుఃఖాభావము, అనువిశేష మహిమలతో వెలయువాఁడై పరమానందానుభవము కలవాఁడగును.

ఈప్రస్తావమున వ్యాసమహర్షి కావించిన ముముక్షు, ముక్తిస్థానముల స్వరూపనిరూపణ మునకు మూలమైనది.

'పరంజ్యోతి రుపసంపద్య స్వేన రూపేణ అభినిష్పద్యతే'

అను శ్రుతివాక్యము.

సర్వదేవాత్మకుఁడు శ్రీమన్నారాయణుఁడే:—

శ్రీమహావిష్ణువేసర్వదేవతలకును అంతరాత్మయై వెలయువాఁడనియు, బ్రహ్మాదులను సృష్టించి వారికి విశేషప్రభావము సిద్ధించుటకై వరములిచ్చి ఆయాపదవులలో ప్రతిష్ఠాపించిన వాఁడును శ్రీమన్నారాయణుఁడే అను శ్రీవైష్ణవ సిద్ధాంతాంశము భారతమునవెక్కుతావులఁగనఁ బడును.

నారాయణీయములో-

'మయా సృష్టః పురా బ్రహ్మ
మాంయజ్ఞ మయజత్ స్వయమ్
తత స్తస్మై వరాన్ ప్రీతో
దత్తవా నస్మ్యనుత్తమాన్
మత్పుత్రత్వం చ కల్పాదౌ
లోకాధ్యక్షత్వ మేవ చ
అహంకార కృతం చైవ
నామ పర్యాయ వాచకమ్
త్వయా కృతాం చ మర్యాదామ్
నాతిక్రాంస్యతి కశ్చన
త్వం చైవ వరదో బ్రహ్మన్
వరే ప్సూనాం భవిష్యసి
సురాసుర గణానాం చ
ఋషీణాం చ తపోధన...'
'ఏవం రుద్రాయ మనవే
ఇంద్రాయామిత తేజసే
అహం దత్వా వరాన్ ప్రీతో
నివృత్తి పరమోఽభవమ్...'
'అస్యైవ చానుజో రుద్రో
లలాటాద్య స్సముద్థితః
బ్రహ్మానుశిష్టో భవితా
సర్వభూత వరప్రదః.'

దేవతలకు ఉపదేశముగా చెప్పిన ఈభగవద్వాక్యములలో బ్రహ్మరుద్రేంద్రాదులు భగవంతునిచే సృష్టింపఁబడి వరప్రదానముచే అనుగ్రహింపఁబడిన వారని స్పష్టపడుచున్నది. ఇట్టి ప్రమాణములు పెక్కులుగలవు.

ఈ రీతిగా శ్రీమన్నారాయణుఁడే పరమాత్మ యనువిషయము వ్యాసప్రోక్తమైవెలయు చుండగా ఈ మహాభారతమునందే కొన్నితావులలో సర్వేశ్వరుని అవతారమైన శ్రీకృష్ణుఁడు శివుని ఆరాధించి పుత్రార్థము వరము పొందెనను నిట్టి కథాంశములను బట్టి అట్టివరమిచ్చిన శంకరుఁడే వరముగైకొన్న శ్రీకృష్ణుని కన్న శ్రేష్ఠుఁడగుట తెల్లమగుచున్నందున ఆశివుఁడే పరమాత్మయనుట సమంజసముకాదా? అనుసందియము జిజ్ఞాసువులకు కలుగుట సహజము. ఈ అంశమును చర్చించి ఆవరదాన-ప్రతిగ్రహణములయందలి తత్వమును విశిష్టాద్వైత సిద్ధాంతవిదులు తేల్చి ఇట్లు సమన్వయపఱచినారు:-

బ్రహ్మరుద్రాదులకు శ్రీమన్నారాయణుఁడు వరములిచ్చి అనుగ్రహించెనను విషయము పూర్వోక్తములైన భారత వాక్యములచేతనే నిర్దిష్టమైనది కదా! అట్టి వరములలో రుద్రునికిచ్చిన వరమేది? సంహారకశక్తి, భూతగణాదుల కాధ్యక్ష్యము మొదలైనవి ఈ వరములని తెలిసినది. అంతియేగాక అంతకన్న మఱియొక విషయము వరాహపురాణమువల్ల తెలియుచున్నది. అందు రుద్రగీతలలో ఆవర స్వరూపమిట్లు నిరూపితమైనది:—

'ఏవ ముక్తే పునర్వాక్య ముపాచోమావతి స్తదా
అన్యం దేహి వరందేవ ప్రసిద్ధం సర్వ జంతుషు
మర్త్యో భూత్వా భవాన్ దేవ మా మారాధయ కేశవ
మాం వహస్వచ దేవేశ వరం మత్తో గృహాణచ
యేనాహం సర్వదేవానాం పూజ్యాత్ పూజ్యతమో భవే...'

శ్రీభగవానువాచ—

'దేవకార్యావతారేషు మానుషత్వ ముపాగతః
త్వా మేవారాధయిష్యామి త్వమేవ వరదోభవ'

ఈ రుద్ర - కేశవ సంవాదములోని సారమిది:— 'ఓ ప్రభూ! నాకు మఱియొక వరమిమ్ము. దాని వలన దేవతలందఱలో నాకు విశేష ప్రతిష్ఠకలుగును. నీవు మానవుఁడవై అవతరించినపుడు నన్నారాధింపుము. నాచేత వరములు గొనుము—' అని శివుడు కేశవునడిగెను. అందుకు శ్రీహరి 'నీవు కోరినట్లే దేవకార్యార్థము నే నాయా మానవావతారముల నెత్తినప్పుడు నీవలననే వరములను పొందుదును—'

దీనినిఁబట్టి మానవావతారములలో తన అమానుష శక్తులను ప్రదర్శింపక చాలవఱకు మానవుడుఁగనే ప్రవర్తించుచు వచ్చిన లక్ష్మీపతి తానుమున్నిచ్చిన మాట చొప్పున ఈశ్వరునివలన వరము పొందెనని స్పష్టపడును. అది ఆతనికి అపకర్షాహేతువు కాక ఔదార్యాతిశయమునే వెల్లడించును, సర్వజ్ఞుఁడైన తాను శ్రీరామావతారములో వశిష్ఠ విశ్వామిత్రాదులవలన విద్యలునేర్చెను. కృష్ణావతారములో సాందీపనిని శిష్యుఁడై సేవించెను. ఇట్టివి యాతని లీలలుగా భావింపఁబడినవి గాని ఆతని సర్వేశ్వరత్వమునకు భంజకములుగా కావు.

ఈ విషయమున మహాభారతమునందలి శాంతిపర్వమున నారాయణీయమునందలి శ్రీకృష్ణార్జునుల సంవాదము పరిశీలింపఁదగి యున్నది.

అందు అర్జునుఁడు 'సర్వేశ్వరుఁడవైన నీకీ రుద్రుని వరమడుగుట ఎట్లు సంభవించినది' అని ప్రశ్నించెను. దానికి శ్రీకృష్ణుఁడు ఇట్లు సమాధానము చెప్పెను:—

'కపర్దీ జటిలో ముండః శ్మశాన గృహ సేవకః
ఉగ్రవ్రతధరోరుద్రో యోగీ పరమ దారుణః
దక్షక్రతుహర శ్చైవ భగనేత్ర హర స్తథా

నారాయణాత్మకో జ్ఞేయః పాండవేయయుగే యుగే
తస్మిన్ హి పూజ్యమానే వై దేవదేవే మహేశ్వరే
సంపూజితో భవేత్ పార్థదేవో నారాయణః ప్రభుః
అహమాత్మా హి లోకానాం విశ్వేషాం పాండునందన
తస్మాదాత్మాన మేవాగ్రే రుద్రం సంపూజయామ్యహమ్
యద్యహం నార్చయేయం వై ఈశానాం వరదం శివమ్
ఆత్మానం నార్చయేత్కశ్చిదితిమే భావితం మనః
మయా ప్రమాణం హి కృతం లోకః సమనువర్తతే
ప్రమాణాని హి పూజ్యాని తత స్తం పూజ యామ్యహమ్'

ఓ అర్జునా! శివుఁడు ఈయీ గుణవిశేషములు గలవాఁడు. అని కపర్ది, జటిలుఁడు మున్నైన విశేషణములతో ఉగ్గడించి ఆతనిని పూజించినచో శ్రీమన్నారాయణుని పూజించినట్లే యగునని చెప్పెను. ఎట్లంటే లోకమున కంతటికిని నేను (విష్ణువు) ఆత్మయైన వాఁడనుగదా? కావున నేను రుద్రుని పూజించుట నన్ను నేను సంభావించుకొనుటయే. ఆతఁడిచ్చిన వరము నేనాతని కిచ్చిన వరప్రభావ ఫలితమే. నేను లోకమునకు నా ఆచరణము వలన ఒక ఒజ్జబంతిని చూపఁదలచితిని. నేను పూజించినచో నలుగురును ఆతనిని పూజింతురు. ఇదియే నేను పుత్రార్థినై వరము కోరుటలోని రహస్యము'

ఈ రీతిగా వివరించి, పిమ్మట తన సర్వేశ్వరత్వమును, తాను ఒరులకు వరమొసఁగువాఁడే గాని వరముపొందవలిసిన వాఁడుకాదనుటను, స్పష్టీకరించుట కిట్లనుడివెను :—

న హి విష్ణుః ప్రణమతి కస్మైచిత్ విబుధాయ వై
ఋతే ఆత్మానమే వేతి తతో రుద్రం భజామ్యహమ్
సబ్రహ్మకాః సరుద్రాశ్చ సేంద్రా దేవాః సహర్షిభిః
అర్చయంతి సురశ్రేష్ఠ దేవం నారాయణం హరిమ్
భవిష్యతాం వర్తతాం చ భూతానాం చైవ భారత
సర్వేషా మగ్రణీ ర్విష్ణు స్సేవ్యః పూజ్య శ్చ నిత్యశః'

విష్ణువు ఒరులకు నమస్కరింపఁడు తానే రుద్రుఁడు గనుక అవతారమందైనను ఆ రుద్రుని పూజించి వరమడుగుట సంభవించినది. బ్రహ్మరుద్రేంద్రాది దేవత లెల్లరును, ఋషులందఱును, సర్వ సురశ్రేష్ఠుఁడైన శ్రీమన్నారాయణునే పూజింతురు. భూతభవిష్యద్వర్తమాన కాలములందంతటను పూజ్యుఁడైన వాఁడును, అగ్రేసరుఁడైన వాఁడును ఆ శ్రీమహావిష్ణువేయని తాత్పర్యము.

ఇతరములైన భగవదవతారములలోను ఆయా భగవన్మూర్తులు కావించిన అన్యసేవాదులకును ఇదియే పరిష్కార మార్గమని తత్వజ్ఞులు భావించినారు. కావుననే సర్వశాస్త్రార్థసారముగా వ్యాసమహర్షి

'తత్వం జిజ్ఞాస మానానాం హేతుభిః సర్వతోముఖైః
తత్వమేకో మహాయోగీ హరిర్నారాయణ ప్రభుః'

అని శ్రీమన్నారాయణుఁడే పరదైవమని ఉద్ఘోషించెను.

శ్రీకృష్ణవైభవము భక్తావభవము :

అవతారము మొదలు నిర్యాణము వఱకు శ్రీకృష్ణుని మహాద్భుత చరితము నుగ్గడించుటకు మూఁడు మహాగ్రంథములు కావలసి వచ్చినవి. అవి శ్రీమద్భాగవతము, మహాభారతము, హరి వంశము ననునవి. ఇవి చాలక గర్గ భాగవతాదులు మఱికొన్నియు ఈ కార్యార్థమే వెలువడినవి. అట్లయ్యు ఆ యోగీశ్వరుని లీలలు సమగ్రముగా నిరూపితములైనవని విజ్ఞులు తలంచుట లేదు. భారతరంగమున కాలిడు నాఁటికీ లీలామానుష విగ్రహుఁడు అన్నిటియందును ఆఱితేఱినవాఁడుగా బాల్య, కౌమార, యౌవనములను కడచి ఒరులకు ఆయా విషయములలో మాధ్యస్థ్యము వహించి న్యాయమైన తీర్పులు చెప్పి మన్ననలకు పాత్రుఁడగుచున్న ఒక పెద్దమనిషిగా గోచరించును. ఆనాఁటి వారిలో కొందఱాతని విశ్వేశ్వరునిగా తొలినుండియు గ్రహించియున్నారు. వ్యాస, శుక, విదుర భీష్మద్రోణాదులిట్టివారుగా కన్పట్టుదురు. కొందఱు కొంతకాలమునకు విమ్మట ఆతని విశ్వేశ్వరత్వమును గుర్తించినవారు. యుధిష్ఠిరార్జునాదు లీకోవలోనివారు. కుంతీ ద్రౌపదులును ఇట్టివారలే. కొందఱు కడవఱకును ఆతని అతిమానుషత్వమును గ్రహింపనివారు. జరాసంధ, శిశుపాల, కర్ణ, దుర్యోధనాదు లీవరుసలోనివారు. తమ తమ యెఱుకలనుబట్టి వారు వారు శ్రీకృష్ణ దేవునితో వ్యవహరించినారు. తత్త్వవిదులైనవారిలో భీష్మాచార్యుని తత్త్వవేత్తృత మహాభారత మున ఎట్లు చిత్రితమైనదో దిఙ్మాత్రముగా నిట ప్రదర్శితమగు చున్నది :

భీష్మాచార్యుఁడు :

బ్రహ్మరులగు వ్యాసాదుల విమ్మట శ్రీకృష్ణతత్త్వవిదులగు రాజర్షులలో శిరోమణి యఁనదగిన మహనీయుఁడు భీష్మాచార్యుఁడు. వసువులలో ఒకఁడగుట నిర్జరకోటిలోనివాఁడుకావున గాంగేయున కీ దివ్యజ్ఞానము జన్మాంతరసంక్రాంతమైనదేమో !

భీష్మాచార్యుని తత్త్వవేత్తృత తొలసారిగా వ్యక్తీకృతమైనది భారతమున సభాపర్వములో- అది ధర్మజుని రాజసూయము. అధ్వరారంభమున ప్రథమపూజ్యుఁడు కాదగినవాఁడెవఁడను ప్రశ్న వచ్చినది.

'స్నాతకుండును ఋత్విజుండును సద్గురుండును నిష్ణుఁడున్
భూతలేశుఁడు సంయుజుండును బూజనీయులు, వీరిలోఁ
బ్రీతినెవ్వఁడు సద్గుణంబులఁబెద్ద యట్టి మహాత్ముని
ఖ్యాతుఁబూజితుఁజేయు మొక్కనిఁ గౌరవాన్వయ వర్ధనా !' (2-2-4)

అని చెప్పిన పితామహునకు యుధిష్ఠిరుఁడు అట్టి వానిని నీవే నిర్ధారణచేసి తెలుపవలసినదిగా మనవి చేయును. అంత శాంతనవుఁడు

'—సత్యేవ్యుండు పుండరీకాక్షుండు గృష్ణుఁడనాదినిధనుఁ
డబ్జనాభుఁడుండ నర్ఘ్యంబునకు నిందు నర్హులొరులు గలరె! యజ్ఞపురుషు
నఖిలలోక పూజ్యునచ్యుతుఁ బూజింపు మధిప ! యదియ చూవె యజ్ఞ ఫలము-' 2-2-6

అని వెదకు కొనకుండఁగా నిస్సంకోచముగా పలికెను. సదస్య లోకమెల్ల హర్షించినది ధర్మతనయుఁడు వాసుదేవునకు శాస్త్రదృష్ట విధానమున అర్ఘ్యంబిచ్చి యగ్రసన్మానముఁ గావించెను ఇట్టి నిర్ణయముఁగావింపఁగల్గుట భీష్మునివంటి తాత్త్వికునకే చెల్లును.

ఈ సముచితనిర్ణయము సధిక్షేపించిన యజ్ఞాని శిశుపాలునితో ధర్మరాజు-

'పరమార్థప్రతిభఁ దమోహరు నచ్యుతు భీష్ము డెఱిఁగినట్లెఱుఁగగనీ
కరిది శిశుపాల ! పెద్దలచరితం బల్పులకు నెఱుఁగ శక్యమె యెందున్ ' (2-2-19)

అనును. ఈ మాట నిక్కమేకాదా !

'ఇట్టి యధిక్షేపకులున్నారే నాయజ్ఞము నిర్విఘ్నముగా కొనసాగునా-' అని వెఱచుచున్న ధర్మరాజుతో భీష్ములవారన్న యీమాటలు శ్రీకృష్ణస్వామియందాతనికిఁగల సర్వేశ్వరత్వ భావమును దృఢతర ప్రత్యయమును ప్రకటించును

'నీ యజ్ఞమునకు విఘ్నము సేయఁగ నోపుదురె యొరులు జితదైత్యుఁడు నా
రాయణుఁడు యజ్ఞ పురుషుఁ డజేయ పరాక్రముఁడు దీనిఁజేకొని కావన్-'(2 - 2 - 37)

దేవవ్రతుని శరణాగతి :

శాంతిపర్వమునందు ద్వితీయాశ్వాసములో శాంతనవుని శరణాగతినిష్ఠ పరాకాష్ఠనందిన స్థితి గోచరించును. సంస్కృత భారతములో వ్యాసమహర్షి వాక్కులందు నిర్దిష్టమైన ప్రపన్న స్థితిని అంత విస్తృతిరూపములో గాకున్నను తెలుఁగులో కవిబ్రహ్మయు మిక్కిలి నేర్పుతో హృదయమును గరఁగించు రీతిగ పొందుపరచినాఁడు. అది నిర్యాణోన్ముఖుఁడై దేవవ్రతుఁడు ఉత్తరాయణమును వేచికొనియున్న సమయము. భీష్మరవి యస్తమింపనున్నాఁడు. ఆబాల్యము విమల జ్ఞాన భాసితుఁడగు నాపుణ్యమూర్తికి అంత్యకాలమున అచ్యుత సంస్మరణము కలుగుట యందాశ్చర్యమేమున్నది !

'కృష్ణుం జిత్తంబున నిరతశయనిష్ఠ నిలిపికొనియుండి
చేతులు మొగిడ్చి సపుష్టస్వరంబున నిట్లనిస్తుతించె-' 12 - 2 - 19

అని ప్రారంభించి యాభక్తశిఖామణివలెనే భక్త్యావేశముతో సోమయాజి మహోదయుఁడు ముత్యాలవంటి ముప్పదియాఱు పద్యాలతో స్తోత్రమాలికను సంతరించి వనమాలికి సమర్పించిన సొగసే సొగసు ! ఆ భాగవతాగ్రగణ్యుని హృదయమున పరిణతమై వెలయుచున్న భాగవత ధర్మమూర్తి కది మణి దర్పణమనఁదగినది. శరణాగతి సమన్వయ మీతావున చక్కగా పొడగట్టును

'శరణాగతుండ భక్తుఁడఁబరమపదవి గోరెదను శుభంబుగ నన్ను
బరికించి యెదిమేలయ్యెరవు దొరకొనంగఁ దలఁపవే కమలాక్షా!_' (12 - 2 - 54)

అనుచు శరణాగతి పదోచ్చారణ పూర్వకముగా శరణాగతి జేయించుట ముచ్చటగా నున్నది. ఇందొక శ్రీ వైష్ణవ సంప్రదాయ విశేషము ధ్వనితమైనది. ప్రపన్నుఁడు తాను పరమ పదవినే కోరును అంతకన్న మించినది కోరఁదగినదేదియు లేదు. ఇంకను ఒక యడుగు ముందు వైచి యా స్వాతంత్ర్యము అనఁగా ఇదియిమ్ము!' అను స్వాతంత్ర్యము తన కెక్కిడిది యని భావించి యా భాగవత తల్లజుఁడు స్వామి! నేను (జీవుఁడు) త్వదధీనుఁడను, 'కావున నన్ను బరికించి యేదిమేలయ్యెరవు దొరకొనంగఁ దలఁపవే కమలాక్షా-' అనుటయే స్వరూపానురూపము. ప్రపత్తి నిష్ఠాదర్శన మనఁదగిన యీ స్తోత్రములో భగవంతుని దశావతారములు వర్ణించుటకు పది పద్యముల నుపయోగించుట పైఁడికిఁ బద్మరాగంబుతోడి సంపర్కసిద్ధి యన్నట్లయినది. ఇది గతానుగతికముగానో, యాదృచ్ఛికముగానో జరిగినట్లు తోఁచదు. ఒక విశేషార్థ సమన్వయము కొఱకు సప్రయత్నముగా కూర్చినదియే యీ దశావతారస్తుతి. ఆ పరమాత్మయగు పర వాసు దేవుఁడే సుమీ! ఆయీ విభవావతారమూర్తి గుర్తుంచుకో!

'అవజానంతిమాం మూఢా మానుషీం తను మాశ్రితమ్

శిశుపాలాదులవలె ప్రవర్తింపకు అని హెచ్చరిక!

'మన్మనాభవ మద్భక్తో మద్యాజీమాం నమస్కురు - మామేవైష్యసి'

అను ఉపదేశము :— దీనిలో ఇమిడి యున్నది.

ఈ స్తోత్రమొక వాఙ్మయాధ్వరమఁట!

'తపమునకు విద్యకును జనుఃస్థానమైన
జనన రహితుని యజ్ఞాత్ము శౌరి వాఙ్మ
యాధ్వరార్చితుఁజేసితి నా జనార్ద
నుండు మద్భజనమునఁ బ్రీతుండు గాత!' (12-2-55)

భీష్ములవారిదే కాదు ఈ వాఙ్మయాధ్వరము - వ్యాసుల వారిది, కుండలీంద్రులదియు నగును. లోకోత్తరమైన యిట్టి వాఙ్మయాధ్వరమునకు యజ్ఞఫలభోక్త యజ్ఞేశ్వరుఁ డా పీతాంబరుఁడు ప్రీతుఁ డగుట సాజమే కదా!

అర్జున యుధిష్ఠిరాదులగు ప్రపన్నుల ప్రపత్తి సమన్వయ మిట్టులే చేసికొనఁ దగియున్నది.

'మంగళము విష్ణుదేవుఁడు
మంగళమెమ్మైఁ దలంప మధురిపుఁడుద్య
న్మంగళ మంభోజాక్షుఁడు
మంగళ మఖిలము విహంగమధ్వజుఁడరయన్_' (12 - 2 - 51)

చెలమచెర్ల రంగాచార్యులు

విషయసూచిక

శాంతిపర్వము - ప్రథమాశ్వాసము

విషయము	మూలము	పుట
మహర్షులు పాండవులం జూడ వచ్చుట	12-1-1	1
నారదుండు ధర్మరాజునకుఁగర్ణుని చరితంబు సెప్పుట.	12-2-1	4
ధర్మరాజు స్త్రీలకు రహస్య రక్షణంబు లేకుండ శపియించుట	12-6-11	9
అర్జునుఁడు ధర్మజున కుచితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట	12-8-1	11
నకులుఁడు ధర్మజునకు మనస్తాపోపశమంబు సేయుట	12-12-1	15
ద్రౌపది ధర్మజునకు హితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట	12-14-1	18
జనకున కతని సతితోనైన సంవాదం బర్జునుఁడు ధర్మజునికిఁ జెప్పుట	12-18-1	23
దేవస్థానుండను ముని ధర్మజునకు హితోపదేశంబు సేయుట	12-20-1	26
పారాశర్యుఁడు సుద్యుమ్న చరితంబు ధర్మజునకుఁ జెప్పుట	12-24-1	29
లిఖితుండు సుద్యుమ్నునిచేత నిక్కృత్తకరుండగుట	12-24-19	30
పారాశర్యుఁడు ధర్మజునకు సేనజిత్తువాక్యంబు లుపన్యసించుట	12-26-13	34
జనకున కశ్మకుండు సెప్పిననీతి వ్యాసుఁడు ధర్మజునకుఁజెప్పుట	12-2-82	38
ధర్మరాజునకుఁ గృష్ణుఁడు షోడశరాజుల చరిత్రంబులు సెప్పుట	12-29-16	42
శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బర్వత నారదుల వృత్తాంతంబు సెప్పుట	12-30-4	49
శార్దూలంబుచేఁజచ్చిన, సువర్ణష్ఠీవి నారదువలనఁబునర్జీవితుఁడగుట	12-31-41	54
కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు ధర్మాధర్మంబు లెఱింగించుట	12-35-1	59
వ్యాసుఁడు ధర్మజునకుఁబ్రాయశ్చిత్త విశేషంబు లెఱింగించుట	12-36-1	61
కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు నపాత్రపురుషుల నెఱింగించుట	12-37-23	67
ధర్మరాజు సపరివారంబుగాఁ గరినగరంబు బ్రవేశించుట	12-38-34	72
చార్వాకుండను రాక్షసుఁడు బ్రాహ్మణనిగ్రహంబునఁ జచ్చుట	12-39-22	75
ధర్మరాజు పట్టాభిషేకమహోత్సవము	12-40-9	79
ధర్మజుఁడు శ్రీకృష్ణు నుచితవచనంబుల స్తుతించుట	12-43-1	83

శాంతిపర్వము - ద్వితీయాశ్వాసము

ధర్మనందనుని ప్రవర్తనము	12-45-3	89
ధ్యానాసక్తుఁడైన శ్రీకృష్ణునిం గని ధర్మజుఁడు సంభాషించుట	12-45-13	90

విషయము		పుట
భీష్ముఁడు శ్రీకృష్ణుని భక్తియుక్తుండై స్తుతించుట	12_47_7	95
శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁబరశురాముని చరిత్రంబు చెప్పుట	12_49_1	105
పరశురాముఁడు కార్తవీర్యార్జునిఁ జంపుట	12_49_41	108
భూదేవి కశ్యపునితోఁ బరశురామునిచేఁ జావనిరాజులఁజెప్పుట	12_49_66	111
కృష్ణుఁడు ధర్మజునకు ధర్మము లుపదేశింప భీష్ము నియమించుట	12_50_29	116
ధర్మరాజు కృష్ణాదులతోడ భీష్మపాలికింబోవుట	12_53_27	121
భీష్ముడు ధర్మరాజును సప్రేమంబుగా గారవించుట	12_55_1	126
భీష్ముఁడు ధర్మజునకు విప్రులలో దండార్హుల నిరూపించుట	12_56_29	130
భీష్ముండు ధర్మజునకు దండనీతి జన్మప్రకారం బెఱింగించుట	12_59_11	136
వైన్యుండనురాజు చరిత్రంబు భీష్ముఁడు ధర్మజునకుంజెప్పుట	12_59_201	139
భీష్ముఁడు ధర్మజునకు వర్ణాశ్రమ ధర్మంబు లెఱింగించుట	12_60_1	142
రాష్ట్రజనుల కర్హధర్మంబులు భీష్ముఁడు ధర్మజునకుఁ దెలుపుట	12_67_2	149
బృహస్పతి వసుమనుండను రాజునకుంజెప్పిన రాజధర్మప్రకారము	12_68_1	152
వాయుదేవుఁడు పురూరవునకుఁ జెప్పిన రాజధర్మప్రకారము	12_73_2	159
శకయరాజ రాక్షస సంవాదప్రకారము	12_78_6	166
కాలకవృక్షీయక్షేమదర్శి సంవాద ప్రకారము	12_83_1	171
బండారంబు వృద్ధిసేయు తెఱంగు భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట	12_89_1	177
మాంధాతృన కుతథ్యుఁడు సెప్పిన హితవాక్యముల ప్రకారము	12_91_1	180
వసుమనుండను రాజునకు వామదేవుండు సెప్పిన ధర్మప్రకారము	12_93_1	181
ధర్మజునకు భీష్ముండు సమరంబున పాడిదెల్పుట	12_96_6	183
ఇంద్రాంబరీష సంవాదప్రకారము	12_99_1	185
సమరానివర్తనంబు వలని ఫలము	12_100_1	188

శాంతిపర్వము - తృతీయాశ్వాసము

కాలనిరూపణాదులగు రణోపాయంబుల ప్రకారంబు	12_101_2	191
ధర్మజునకు భీష్ముఁడు శకునాపశకునముల దెల్పుట	12_103_2	194
రాజు పగఱయెడ నుండవలయు విధము	12_104_2	196
కాలకవృక్షీయమహాముని క్షేమదర్శికిఁ జెప్పిన హితవాక్యములు	12_105_2	197
ధర్మజునకు భీష్ముండు గణజనులం బాలించు ప్రకారంబు సెప్పుట	12_108_10	200
ధర్మరాజునకు భీష్ముండు ధర్మసూక్ష్మత తెఱం గెఱింగించుట	12_109_3	201
పాపనిస్తరణ ప్రకారము	12_111_2	202

విషయము		పుట
జాజలి తులాధారుల సంవాదప్రకారము	12-252-1	416
తులాధారుఁడు జాజలికిం జెప్పిన బ్రహ్మగీతలు	12-256-7	422
చిరకారియను మునికుమారుని చరిత్ర	12-258-2	429
కపిల గో సంవాద ప్రకారము	12-260-5	435
కపిలు డు స్యూమరశ్మికి వేదంబులు ముఖ్యప్రమాణంబులుగాఁ జెప్పుట	12-262-1	441
కుండధారుండను దేవానుచరుని వృత్తాంతము	12-263-2	444
నారద ప్రవర్తితంబగు నితిహాసము	12-264-2	447
భీష్ముఁడు ధర్మజునకు ముక్తిమార్గము దెల్పుట	12-265-2	448
పితాపుత్ర సంవాదము		452
హారీతుండు విద్వజ్జనులకుపదేశించిన తత్త్వప్రకారము	12-269-2	455
వృత్రగీత	12-270-13	456
ఇంద్రవృత్రాసురుల యుద్ధప్రకారము	12-272-7	460
దక్షమఖధ్వంసంబు నప్పుడు శివునివలన జ్వరం బుద్భవించిన ప్రకారము	12-274-4	464
శాస్త్రతత్త్వంబెఱుంగని వాఁడు సేయవలసిన విధము	12-276-3	466
అరిష్టనేమియను ముని సగరున కుపదేశించిన ధర్మప్రకారము	12-277-2	468
శుక్రనామంబు భార్గవునకుంగలిగిన విధము	12-278-4	470
జనకునకుఁ బరాశరముని యుపదేశించిన ధర్మప్రకారము	12-279-3	472
జనకునకుఁ బరాశరముని వివరించిన హింసాహింసల ప్రకారము	12-280-12	479
హంసగీత	12-288-1,2	483
భీష్ముఁడు ధర్మజునకు యోగతంత్రప్రకారము చెప్పుట	12-289-2	488
భీష్ముఁడు ధర్మజునకు సాంఖ్యస్వరూపఁ నిరూపణంబు సేయుట	12-290-3	494
ఆత్మ పరమపదంబుఁ బ్రాపించెడు ప్రకారము	12-290-80,81	497

శాంతిపర్వము - షష్ఠాశ్వాసము

భీష్ముని ధర్మజుండు ప్రశంసించి యక్షరతురంబుల నడుగుట	12-291-1	503
వసిష్ఠ జనకరాజ సంవాద ప్రకారము	12-291-7	504
వసిష్ఠుఁడు జనకున కక్షరక్షర తత్త్వంబుల తెఱంగెఱింగించుట	12-291-13	508
విద్యావిద్యల ప్రకార నిరూపణము	12-295-1	511
యాజ్ఞవల్క్య జనకరాజ సంవాద ప్రకారము	12-298-3	517
అధ్యాత్మాధి భూతాధి దైవత ప్రకారము	12-301-1	519
యాజ్ఞవల్క్యుఁడు జనకునితో మరణ సూచకంబులఁ జెప్పుట	12-305-7	525
విశ్వావసునకు యాజ్ఞవల్క్యుఁ డుపదేశించిన తత్త్వ ప్రకారము	12-306-30	528

విషయము		పుట
భీష్ముఁడు ధర్మరాజునకు జనక సులభా సంవాదంబు సెప్పుట	12_308_3	533
జనకునిప్రశ్నంబులకు సులభ ప్రత్యుత్తరంబు లిచ్చుట	12_308_95,96	536
వేదవ్యాసుఁడు శుకున కుపదేశించిన వైరాగ్య ప్రకారము	12_309_2	542
భీష్ముఁడు ధర్మరాజునకు శుకుని జన్మప్రకారంబు సెప్పుట	12_310_1	546
జనకుఁడు శుకున కుపదేశించిన మోక్షధర్మ ప్రకారము	12-313_9	553
శుకుండు హిమవంతంబుననున్న వ్యాసునియొద్దకు వచ్చుట	12_314_2	554
నారదుఁడు శుకున కుపదేశించిన తత్త్వప్రకారము	12_316_5	558
వ్యాసుఁడు వెనుకొన శుకుఁడు యోగమార్గంబున నదృశ్యుండగుట	12_320_3,2	561
భీష్ముడు ధర్మజునకు నారదనారాయణ సంవాదంబు సెప్పుట	12_321_7	565
ఏకద్వితత్రితులు బృహస్పతికి విష్ణుదేవుమహిమ సెప్పుట	12_313_19	568
శ్వేతద్వీప వాసియగు నారాయణుండు నారదున కుపదేశించిన తత్త్వము	12_326_10.11	571
విష్ణుఁడ దృశ్యరూపంబున బ్రహ్మదేవతల కుపదేశించిన హిత ప్రకారము	12_327_47_48_49	576
భగవన్నామ నిర్వచన ప్రకారము	12_318_3	580
శివకేశవుల పరస్పర కోప ప్రసాదముల విధము	12_309_2	582
నరనారాయణ నారద సల్లాప ప్రకారము	12_331_36	587
హయగ్రీవదేవ మహాత్మ్యాభి వర్ణనము	12_335_9,10	590
వైశంపాయనుఁడు జనమేజయున కేకాంతికధర్మ మెఱింగించుట	12_336_8	593
వేదవ్యాసునకు నారాయణనందనత్వంబు గలిగిన ప్రకారము	12-336-24	598
ఇంద్రునకు నారదుడు సెప్పిన భృగునామక విప్రుని చరిత్రము	12_340-4,5	602
భృగుండును విప్రుండు పద్ముండను సర్పరాజుం గనవచ్చుట	12-343_2	606
పద్ముఁడను సర్పరాజు భృగుడను విప్రుం గానవచ్చుట	12_349-23	611
ఉంఛవృత్తిమహిమ	12_350_8	613

శ్రీమదాంధ్ర మహాభారతము

శాంతిపర్వము - ప్రథమాశ్వాసము

—x—x—

1. క. శ్రీ సంగ్రామణనిపుణవి
లాసకటాక్షా నివృత్తిలంపటచిత్తో
ల్లాసనదక్షా వేద
వ్యాసవచోవిభవలక్ష్య హరిహరనాథా.

మహర్షులు పాండవులం జూడవచ్చుట
సం. 12 – 1 – 1

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సకలబంధుమిత్ర జనంబులకు నుదక[1]కర్మం బాచరించి పాండవులు గంగాతీరంబున నశుచిత్వం బపనయించుట[2]కయి యొక్క సమస్థలంబునం బటకుటీర సంవిధానంబు సేయించి ధృతరాష్ట్రవిదురసర్వ[3]భరతభార్యాసమేతంబుగా నచ్చట మాస [4]మాత్రంబు నిలిచి రట్టియెడం గృష్ణద్వైపాయన నారద దేవల దేవస్థాణు కణ్వులు మొదలుగాఁ గల మునీంద్రు లనేకులు శిష్యవర్గ[5]సహితంబుగా ధర్మ నందను సందర్శనంబునకుం జనుదెంచిన నజ్జననాథుండు ప్రత్యుత్థానప్రణామ పాద్యా[6]సనాకలనంబులను దత్కాలోచితార్చనంబులను నమ్మహాత్ములం బ్రీతులం గావించి [7]కృష్ణనిజానుజయుక్తంబుగా వారల నుపాసించియుండ వారలు బహువిధంబు లగు ప్రియవచనంబుల నక్కురువంశ[8]సత్తము సంభా

---

2. 1. ధర్మంబాచరించి – ట 2 కునై – కొన్ని ప్రతులు 3 భారతభార్యా – ఖ.శ.ష 4. త్రయంబు – పెక్కుప్రతులు; వాసర త్రయంబు – శ; మాసమాత్రము అని చిత్రశాలాప్రతి. శౌచంనివర్త యిష్యంతో మాస మాత్రం బహిః పురాత్ 12–1–1

5. సమేతంబుగా – కొన్నిప్రతులు 6. సనకలనంబు – కొన్నిప్రతులు. ఆసనమ్, ఆసనా రెండురూపములును గలవు 7. కృష్ణానిజానుజ – డ 8. సంభవు – ఖ.ఘ.వ

[9]వింప నారదుం డమ్మహనీయద్విజులం గలయం గనుంగొని యక్కాంతే యాగ్రజుతోడం దాను గుశలప్రశ్నంబు లగుమాట లాడంగలవాఁ డగుట వారి కెఱింగించి యమ్మహీపతి యానసం బాలోకించి.

3. శా. గోవిందుం డనిశంబు శోభన మెదం గోరంగఁ బార్థుండు ద
ర్పా[1]వేశోజ్జ్వల బాహుసారమహనీయస్ఫూర్తి [2]శోభిల్ల గాం
డీవోల్లాసవిభాసియై సమరపాండిత్యంబు [3]వాటింప సం
భావింపఁ జగమెల్ల [4]రాజ్యమిటు లొప్పం [5]గొంటె రాజోత్తమా.

4. చ. భువనభయంకరంబు లగు పోరులఁ దమ్ములతోడఁ గూడ నీ
వు వెడలఁబాటు లెస్స యలవుం జలమున్ వెలయించుచోట ధ
ర్మువున కొకింతయుం దొలఁగఁ ద్రొక్కమి యెంతయు మేలు దీనఁ గౌ
రవకులముఖ్య యుమ్మలిక గ్రాఁచితె చిత్తముఁ బ్రీతిఁ బొందెనే.

5. వ. అనిన విని యజ్జనవిభుం డమ్మని[1]విభున కిట్లనియె.

6. సీ. కృష్ణుండు మామీఁదఁ గృపసేయుటయు బ్రాహ్మణానుగ్రహంబున ననిలపుత్ర
పార్థులపటుబాహుబలమున మేదిని యంతయుఁ [1]జేకుఱు నట్టిదయ్యె
నై నను నతిఘోర మగునఖిలజ్ఞాతివధ మొనరించుటవలన నధిక
గుణుని సౌభద్రునిఁ గులభూషణంబుఁ [2]బాంచాలీతనూజపంచకముఁ గోలు

తే. పోకఁజేసియు గెల్పు గెల్పుగ మదీయ, బుద్ధి గైకొనదయ్యెడు సిద్ధముఖ్య
యదియుఁగాక వేఱొక్కండు మదిఁ గలంచు, చున్నయది దాని నేర్పడ
విన్నవింతు.

7. చ. ఘనభుజవిక్రమోన్నతుఁడు కౌరవకోటికిఁ బట్టుకొమ్మ మ
మ్మనిమొనఁ దూలపుచ్చిన మహాత్ముఁడు గర్ణుఁడు గొంతితో ల్తచూ

---

9. వించిరి - కొన్నిప్రతులు

3. 1. వేళంబున - ట స 2. సంశోభి - అ.ఇ.ఈ.ఊ.ఎ గ.డ.స 3. గావింప - ఖ.ఘ
4 సౌఖ్య - అ 5. గొంటి - కొన్నిప్రతులు

5. 1. వల్లభునకు - శ.ష

6. 1 సమకూరినట్టి - అ.ఉ.క త.శ.ష 2 బాంచాలీకరూ - ౨.వీ.శ.ష; బాంచాల తనూజ - వా. కొన్నిప్రతులు

లని యుదకప్రదానసమయంబున నాయమచేత వింటి నా
తని కుదకంబు లిచ్చుటకుఁ దా మముఁ బంచుట గోరి చెప్పినన్.

8. వ. [1]అప్పుడు దొడంగి యంతరంగంబు నిప్పులం [2]బొరఁటినట్లయ్యెడి నక్కుంతీ మహాదేవి దాను దివాకరువరంబున నప్పురుషవరుం బడసి పాఱవైచుటయుం బిదప నతండు ధార్తరాష్ట్రులపాల దొరయైయుండ మాకును వారికిం గలహంబు వుట్టిన నది మాన్పించుటకై యక్కొడుకు కడకుం జని యేకాంతంబునం బుట్టువు దెలుపుటయు లోనయిన తద్విషయవార్త లను దినంబును జెప్పుచుండు.

9. సీ. [1]ఆయమ దనపుత్రుఁ డవుట యెఱింగించి తమ్ములలోనికి రమ్ము [2]నీవు
నావుడు నాతండు నాకుఁ గృతఘ్నత వాటిల్లదే కురుపతిఁ దొఱంగి
వచ్చిన నదిగాక వాసవితోడికయ్యంబున కితఁడోడె ననరె యతఁడు
బెరయనొండెను నన్ను బెరసియుండెను నేవు రింతియకాని నీవెపుడు నీకుఁ

ఆ. దనయు లార్వు రనకు మనియె [3]నిద్దేవి ద,క్కనుజు లెల్లవారి కభయ మొసఁగు
మనిన నట్లకాక యని మమ్ము నలువురఁబట్టెఁ గాని తెగఁడ ప్రాణములకు.

10. ఆ. తొల్లి తాన దాఁచెఁ దల్లి పదంపడి యతఁడు సెప్పవలవ దనఁగ దాఁచె
నిట్లుగాగ నెఱుఁగ [1]మేవురమును నతం [2]డిట్టిఁడగుట దాన నింత వుట్టె.

11. క. ఆతఁడు దుర్యోధనునకుఁ బ్రీతిగ జూదంబునాఁడు పెక్కాడెను ధ
ర్మేతరములు వానికి మ,చ్చేతోగతి కోపభరము సెందక యుండున్.

---

8. 1. అప్పటినుండి – ల 2. బొరలినట్లయ్యెడి – పెక్కుప్రతులు; పొరపినట్లయ్యెడి–స

9. 1. ఆతడుదన–కొన్నిప్రతులు 2. వత్స–ఉ.ఊ.ఖ.ఘ.ణ.ల 3. గవ్వడిదక్కననుజ–శ.ష

10. 1. మేమేవురమునతం – ఉ.ణ.త.శ.ష.స 2. డిట్టులగుట – క.ఖ.ల

11. 1. దానికి – కొన్నిప్రతులు 2. రోషభరము – కొన్నిప్రతులు

12. ఆ. అతనిమేను కుంతియట్టులకైవడి, యరయ నేను జూచి యాత్మ నెద్ది
కారణంబొ యిట్లు గా ననుచుండుదు, నేమి సేయువాఁడ నింకఁ జెపుము.

13. క. కౌరవులు సేయు నవమతి, కారణముగఁ గోపమెత్తు ఁ గర్ణునివదనాం
భోరుహముం గనుఁగొన శమ, మారుఁ నావశము గాక యంతన బుద్ధిన్.

14. ఉ. గాండివి నొవ్వఁ బల్కి తిటు గర్ణునిఁ జంపక వచ్చితేని త
మ్ముండవు గావు నాకు నని మూర్ఖత సోదరఘాతి నైన క
ష్టుండ మనంబునం [1]బెఱుగు శోకము నెట్లు సహింతుఁ దప్పె నా
తండును నేము నైన విబుధప్రకరంబును మాకు నడ్డమే.

15. వ. అని పలికి మునీంద్రా యమ్మార్తాండనందను [1]రథచక్రంబు భూమిం గ్రుంగు
టకుం గారణంబెద్ది దాని నవ్వీరుండు పరశురామునిచేత [2] శప్తుం డయిన
తెఱంగును నెఱింగింపవలయు భువనంబుల వర్తనంబులు [3]నీకుం దేటపడని
యవి లేవు గావున నిన్నడిగెద నని ప్రార్థించుటయు నవ్విధం బంతయు
వివరించెద విను మని యమ్మహీపతి కమ్మహాత్ముం డిట్లనియె.

-:నారదుండు ధర్మరాజునకుఁ గర్ణునిచరితంబు సెప్పుట:-

సం 12-2-1

16. సీ. మునిదత్తమగుమంత్రమునఁ గొంతి కన్నియనాఁడు వేడుక
దిననాథుఁ దనకుఁ
బ్రత్యక్షముగఁ జేసి పడయుటఁ దా సిగ్గుపెంపున సుతు వెలయింప దయ్యెఁ
గన్యాత్వవికలత గాకుండఁ[1] దాసూర్యవరము [2]గల్గుటఁ జేసి వంశవర్య
యై పొల్చె దేవరహస్య మిత్తెఱఁ గిట్లు పాఱవైవఁగఁ బడ్డపట్టి సూతుఁ

---

14. 1. గదురు, బరగు - అని పాఠములు

15. 1. నరదంబు - కొన్నిప్రతులు 2 శాపగ్రస్తుండైన - పి శ. ష కొన్ని ప్రతులు
3 నీకునడ్డే - ఏ

16. 1. నా సూర్య (ర్య) వ-కొన్నిప్రతులు 2 పెంపుగజేసి-ఒ.ఓ 3 బెరగె-క.ఖ శ.ష
4. మెయిఱిగ్గి - ఒ.ఓ 5 జెందు - క శ ష

తే. దెత్తికొనిపోయె సూతజుం డితఁడనంగఁ, [3]బెరిఁగి కర్ణుండు నీనేర్పు
భీములావు
నరుని[4]విలుబల్మి యతనికి హరికిఁగలుగు, చెలిమి గని తద్ద వగఁ [5]బొందుఁ
జిత్త మెరియ.

17. క. నకులసహదేవనయశా, స్త్రకళా[1]వేదిత్వమునకు జను లనురాగా
ధికులై మిమ్ముం గొనియా, టకు నాతఁడు మనసు [2]చేడ్వడం జింతిల్లున్

18. వ. అది తదీయస్వభావం బట్లుంగాక దైవఘటనంబు నట్టిద యమ్మాత్సర్యంబున
నక్కర్ణుండు మీయెడ నీసు గలవాఁడయి దుర్యోధనుం గూడికొనియెఁ
బదంపడి ధనంజయు ధనుర్విద్యాతిశయం బుపలక్షించి కుంభసంభవుపాలికిం
జని యేకాంతంబునం దనకు బ్రహ్మాస్త్రంబు సాంగోపాంగంబుగా నుపదే
శింపవలయు నని యడిగి యేను సమరంబున సవ్యసాచికి[1]సమానుండ నగుటఁ
గోరి వచ్చితి నీవు సర్వశిష్యసమాదరుండవు భవత్ప్రసాదంబునం గృతా
స్త్రుండ నయి వెలయ[2]వలదే యనవుడు నద్దినాథనందనునకు నగ్గురుం
డిట్లనియె.

19. తే. వ్రతసమన్వితభూసురవర్యుఁ డొండె, నిరుపమానతపఃపుణ్యనృపతియొండెఁ
గాని యన్యులు బ్రహ్మాస్త్రదానమునకుఁ, బాత్రములు గారు
నీకు నీఁ[1]బాడి గాదు.

20. వ. అనుటయు నట్లకాక యని నిజమందిరంబునకుం జని మఱునాఁడు గదలి
మహేంద్రమహీధరంబున కరిగి పరుశురామునిం గాంచి వినయంబునం
బ్రణమిల్లి యేను బ్రాహ్మణుండ భృగువంశజాతుండ నస్త్రవిద్యాపేక్ష
నిన్నాశ్రయింప వచ్చితి ననిన నమ్మునివరుండు ప్రీతుండై కర్ణుం బరి
గ్రహించి యస్త్రపరిశ్రమంబు సేయించుచుండె నట్టియెడ నాశ్రమపరిసరం
బున నొక్కచోఁ దనయంతన లాఘవాభ్యాసంబు సేయుచుండ నొక్కమహా

---

17. 1. పరిణత్వమునకు – ద 2. గేడ్వడం – ఏ ఒ.ఓ ఔ ట.స

18. 1. సముండగుట – కొన్నిప్రతులు 2. పలవదే – అ ఔ.డ

19. 1. యగునె, లేదు – అని పాఠములు

20. 1. వారిన–కొన్నిప్రతులు 2. శపియించిన–కొన్నిప్రతులు 3. మొదలుగా–ఖ.గఘ.వీ.

ద్విజుని హోమధేనువువత్సం బడ్డంబు [1]వాటి బాణగోచరంబై మృతిం బొందిన గని యవ్విప్రుండు గోపంబున శాపం బిచ్చిన దానం దేరు ధరణిం గ్రుంగె జామదగ్న్యుండు [2]శపించిన తెఱంగునుం జెప్పెద నవ్వీరుం డతనికి భక్తుండై పరిశ్రమం బాచరింప నతండు బ్రహ్మాస్త్రంబు [3]లోనుగా ననేకా స్త్రంబు లొసంగెఁ బదంపడి యొక్కనాఁడు.

21. తే. కర్ణునుత్సంగమున మస్తకంబుఁ జేర్చి,గురుఁడు నిద్రింప వికృతాతిఘోరరూప
[1]మళకమనియెడునొకకీటమద్దినేంద్రతనయు[2]క్రీఁదొడఁదొలిచెసత్వరముగాఁగ.

22. వ. అతండును [1]గురునకు నిద్రాభంగం బగుట కోర్వక ధైర్యంబునం[2]గీటకృతం బున కోర్చి యచలుండై యుండె నెత్తు [3]రొండండ పరఁగి పరుశురామశరీ రంబుసోఁకిన నమ్మహాత్ముండు మేల్కని రక్తంబెక్కడి దని యడిగినఁ దొడ యెత్తి కీటంబుంజూపి యిది దొలుఁచు చుండ మీనిదుర సెడుటకుం[4] జాలక కదలకుండితి [5]ననియె నమ్మును గనుంగొనిన నక్కీటంబు.

23. క. మృతిఁబొంది రాక్షసుండై , ఖతలంబుననుండి[1]పలుకుఁ గరుణాకర నీ
కతమున దారుణశాప, ప్రతిహతి వాటిల్లె నిపుడు ప్రకృతి వడసితిన్.

24. వ. [1]గ్రస్తుండను పేరం బరఁగు నొక్కరక్కసుండ భృగుపత్ని నపహరించి తదీయ శాపంబునఁ గీటంబనై యుండి భవదీయవిలోకనామృత[2]సేకంబున సుఖనైతి నని చెప్పి నమస్కరించి నిజేచ్ఛం జనియె రాముండు రాధేయుధైర్యంబు మనంబున నిరూపించి యతని తోడ.

25. క. ఈతాల్మి లేదు బ్రాహ్మణ, జాతికి నీవెవ్వఁడవు నిజం బనవుడు నే
సూతజుఁడ ననియె వెఱచుచు, నాతం డామునివరేణ్యుఁ డతికుపితుండై .

---

21. 1. మగునలర్క నామకకీట-వీ; మైనమలినపు కీటకమర్ది-ఉ.ణ 2. క్రిందొడ-ల.శ.ష. పెక్కు ప్రతులు

22. 1. గురుని నిద్రాభంగంబునకు - శ.ష. కొన్నిప్రతులు. 2. కీటక కృత్యంబునకు - పెక్కుప్రతులు 3.రువరదయై పరగి - కొన్నిప్రతులు. 4. కోర్వజాలక - ఈ.ఏ.క. ణ.ల శ.ష. 5. ననిపలికిన నమ్మని - ఐ.ల

23. 1. పలికె - అ ఉ ఘ.ల

24. 1. దంసుండను - వీ, దంశుండు అని చిత్రశాలా ప్రతి 12-3-19 సోఽబ్రవీదహమా సంప్రాప్త దంశోనామమహా సుర్వా 2. సేచనంబున - కొన్నిప్రతులు

26. వ. నీవు బ్రాహ్మణుండ నని కపటంబున మత్పరిగ్రహంబు వడసితివి తత్ఫలం బనుభవింపు మని యస్త్రవిద్యావిభవంబు [1]వికలంబుగా శపింయించెఁ గర్ణుం డునుం జేయునది లేక వగచుచు వచ్చి దుర్యోధనుం గాంచి

27. ఆ. అధిప పరశురాము నాశ్రయించితిఁగృతా, స్త్రుండ నైతి నన్ను భండనమున
మార్కొనంగలేరు మగ[1]లిజ్జగంబున,ననుడు నతఁడు ప్రముదితాత్ముఁడయ్యె.

28. వ. ఇవి మీయన్న వోయిన పోక లిట్లు దుర్యోధనునకు [1]ననుంగైయుండఁ గళింగపతి యగు చిత్రాంగదుండు [2]శుభాంగి యను నిజపుత్రికి స్వయంవర మహోత్సవంబు సేయించు వాఁడై చాటించిన శిశుపాలుండును నీలుండును జరాసంధుండును రుక్మియు లోనుగా రాజు లనేకులు తదీయ రాజధాని యగు రాజపురంబునకుం జని[3]రి దుర్యోధనుండు[4]ను దోహలంబున సముచితచతురంగ బలసమేతుండును గల్పితరథారూఢుండును గర్ణసహాయుండునునై యరిగె నట్లు గూడిన భూపతులకుం దగుసంవిధానంబు [5]లాచరించి.

29. సీ. కాళింగుఁ డాత్మీయ కన్యాస్వయంవరకార్యంబు నడప నక్కన్యసఖులు
దాదులు [1]పేర్వేర ధరణీపతులఁ జూపి చెప్పంగఁ జూచుచుఁ జేతఁ బుష్ప
మాలిక యొప్పఁ దన్మధ్యవీథికి నల్ల నడచుచుఁ గురుపతిఁ గడచి [2]పోయె
నతఁడల్గి యచ్చపలాక్షిఁ బోనీ కాఁగి పట్టి రథంబుపైఁ బెట్టఁ [3]బనిచి
ఆ. యేఁగుచున్న రాజులెల్ల సంక్షోభించి, కూడుకొని యుదగ్రఘోరభంగిఁ
దాఁకి రవ్విభుండుఁ దలఁకక బలశౌర్యములు పొగడ్త కెక్కఁ బోరె నధిప.

30. వ. అట్టియెడ.

---

26. 1. విఫలంబుగా - కొన్నిప్రతులు

27. 1. లేజగంబున - ల. కొన్నిప్రతులు

28. 1. ననుంగు మానిసియైయుండ - కొన్నిప్రతులు 2. శుభ్రాంగి - ఈ ఊ 3, 8 తెరంగున నానాదేశాగతులైన రాజపుత్రులు చతురంగబల సమన్వితులై యయ్యుత్సవంబునకు వచ్చి యున్నం దదీయాలోకనా పేక్షితుండై దుర్యోధనుండును - ఖ ఘ.ల 4. మనాహావదోహలంబున - ఐ వీ ష 5. లుగావించి - ట

29. 1. వేర్వేర - పెక్కుప్రతులు 2. పోవ - కొన్నిప్రతులు 3 బనిచెయెరిగియున్న - ల.వీ స; బనిచె వెరిగి యచటి - శ స. కొన్నిప్రతులు; బనుచు బెరిగి యచటి-ష.స

31. శా. భల్లంబుల్ వరఁగించి యుగ్రముగ భూపాలోత్తమాంగంబులఁ
డొల్లం జేయుచుఁ జిత్రలాఘవము నాటోపంబు దర్పంబు [1]రా
జిల్లం గుంభిఘటారథవ్రజహయశ్రేణీపదాతిప్రతా
నోల్లాసంబుల రూపుమాపుచు నవార్యుండయ్యెఁ గర్ణుం డనిన్.

32. వ. ఇవ్విధంబున విక్రమించు నవ్వీరవర్యుని శౌర్యబాహువీర్యంబులకు భయంబుఁ
గొని హతశేషు లయిన భూపతులు పఱచినం బ్రీతుండగుచు నక్కురు
కుమారుండు గన్యారత్నంబుఁ గొని కరినగరంబున కరుగుదెంచె నప్పగ
మనంబునఁ [1]బెట్టికొని పదంపడి జరాసంధుం డక్కమలబంధుపుత్రు నెక్కటి
[2]పోరికిం బిలిచినం బోయి.

33. సీ. ఎక్కటెక్కటి పోరి [1]యిద్ధ దివ్యాస్త్రసంచయవంతుఁడగు జరాసంధు బాణ
ధనురాది వివిధసాధనములు దనచేతఁ దనయస్త్రశస్త్రసంతాన మెల్ల
[2]నాతనిచే మడియంగ రథంబులు దిగ్గి పెంపారెడు నగ్గలికల
నాతండుఁ దాను బాహాసంగరమునకుఁ జొచ్చి పెనంగఁగ నొచ్చి యతని
ఆ. యంగసంధి వికల మగుటయుఁ బోరు సాఁలించి యతఁడు గారవించి తనకు
మహితవిభవమైన [2]మాలినీనగర మీ, నధికతేజ మెసఁగ నరుగుదెంచె.

34. వ. [1]ఈరెం డవదానంబులు నీవును గొంత యెఱుంగు దిట్లు ప్రసిద్ధబలపరాక్ర
ముండైన కర్ణునుదీర్ణత్వంబు సెఱుచుటకు నై సహజ కవచకుండలంబులు[2]
భిక్షించి పుచ్చుకొని నాకలోకపతి నీకు హితం [3]బాచరించె దానంజేసి ధనం
జయుం డతనిం దెగటార్పం జాలె నని చెప్పి వెండియు.

---

31. 1. రంజిల్లం—కొన్నిప్రతులు

32. 1. బెట్టుకొని - పెక్కుప్రతులు 2. కయ్యమునకు - ఖ.ఘ ల

33. 1. రిద్ధదివ్యాస్త్ర - ఆ.ఙ.ష; రిద్ధరు - శ; రిద్ధరు విద్యాస్త్ర - ఔ 2. నగడగి యాతని చేత మడియంగ రథములు - వీ.శ.ష కొన్నిప్రతులు 3. మానినీ నగర - కొన్నిప్రతులు; ఇచ్చట మాలినీ నగరమనునదే ఉత్తమపాఠము చూ. చిత్రశాలా ప్రతి 12-5-6

34. 1. రెండువిధంబులు - శ. ష. కొన్నిప్రతులు; రెండువిధానంబులు - ఇ. ఈ. ఊ.ఎ.వీ. కొన్ని ప్రతులు. 2. వేఁడించి భిక్షారూపంబున పుచ్చుకొని - ఆ.ఈ:ల వేఁడించి పుచ్చుకొని-ఐ.క.గ.శ.ష 3. బొనరించె - ఆ.త

35. చ. [1]వినుము నరేంద్ర విప్రుఁడలివెఁ జమదగ్నిసుతుండు శాపమి
చ్చె నమరభర్త వంచనముసేసె వరం బని కోరి కుంతి మా
న్చె నలుక భీష్ముఁ డర్ధరథుఁ జేసి యడంచెఁ గలంచె మద్రరా
జనుచిత మాడి శౌరి విధి యయ్యె నరుం[2]డనిఁ జంపెఁ గర్ణునిఁ.

36. వ. అట్లుంగాక.

37. క. హరసురపతియమవరుణులు, గురుకృపులను దివ్యబాణకోటు లొసఁగుటన్
నరుశక్తి కర్ణుతేజ, స్స్ఫురణము [1]నార్పంగఁ జాలెఁ జువ్వె నృపాలా.

38. వ. అనిన విని శోకవ్యాకులుండై యన్నరపతి గన్నీరొలుక నిట్టూర్పు నిగిడించి
నం దత్సమీపంబున నున్న కుంతి గనుంగొని యడ లుడుపుటకై యతనితో
నిట్లనియె.

39. చ. జననముఁ [1]దెల్పి యేఁ బిలువ సత్యము [2]సుమ్మర కుంతిబాషణం
బని తనుజత్వజాతకృప నంబుజమిత్త్రుఁడు వల్కె [3]నేమిటఁ
గొనకొన నేరఁడయ్యె నినుఁ గూడ సుయోధనుఁ బట్టి యట్టిక
ర్ణునకయి నీకు నేటికి మనోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రకా.

40. వ. అనుటయు నవ్వచనంబులు దనకు నసహ్యంబు లైనం గటకటంబడి యద్దేవి.
నాలోకించి భవదీయమంత్రకార్యగోపనంబునం గాదె యింత పుట్టె నని పలికి
యంత నిలువక.

-:ధర్మరాజు స్త్రీలకు రహస్యరక్షణంబు లేకుండ శపియించుట:-

సం 12-6-11

41. తే. అంగనాజనమ్ములకు రహస్యరక్షణంబునందలి శక్తి మనంబులందుఁ
గలుగకుండెడు మెల్లలోకముల నని శపించె నాధర్మదేవతాప్రియసుతుండు

42. వ. ఇట్లు మహాతేజోధనుం డగు నజ్జననాథుం డట్లు శపియించి కుంతిచేసిన
కర్ణగోపనంబు ప్రసంగంబు గా నంతరంగంబు గృతపడిన కార్యంబులదెస

---

35 1. కనుక నరేంద్ర విప్రుడలిగెన్-ఆ.ల 2. డటజంపె-వీ; డిటుజంపె-కొన్ని ప్రతులు
37. 1. నోర్వంగ మాన్పంగ - అని పాఠములు
39. 1. జెప్పియేదెలుప - అ ఖ.మ.త.స 2. సుమ్మది గొంతి భాషణం - ఒ. ఓ. క. శ
3. నర్మిలిన్ -ఔ

నిగుడం దనకతంబున మృతిఁ బొందిన యుభయపక్ష బంధుమిత్రకోటులం దలంచి [1]యుమ్మలించి విశేషించి కర్ణుచావునకుఁ దూర వగచి విహ్వలించి వివ్వచ్చునాననం బాలోకించి యిట్లనియె.

43. క. మన కేటిరాజ్య మొండొక, జనపదమున కేఁగి భైక్షచర్యావిధి జీ
వనము నడిపికొనియుండుద,మనఘా యట్లయిన సుఖుల[1]మవుదుము సుమ్మీ
44. వ. అని వెండియు.

45. సీ. జ్ఞాతుల నందఱఁ జంపితి మది యాత్మవధము కాదే రాజవర్తనంబుఁ
గాల్పు మహింస నిక్కము దాల్మి మత్సర[1]వర్జన మిది వనవాసజనుల
కాగమవిహితంబు లటె యింత యొప్పునే వనమున వసియింప వలయు [2]వింటె
యసుఖదంబైన రాజ్యామిషంబునకుఁ గుక్కలభంగిఁ దమలోనఁ గాటులాడి
తే. కులము నెల్లను బొలియింపఁ గుత్సితంపు బ్రదుకువచ్చెనె యను
వగపాలువడఁగఁ
బ్రమద మొసఁగదు త్రైలోక్యరాజ్యమైనఁ, గాన నేనొల్ల మహి మీర
కైకొనుండు

46. మ. ధృతరాష్ట్రుండు దనూజు[1]కీడు సమబుద్ధిం జూడ కన్నీచుఁ డే
గతిఁ జన్నం జననిచ్చెఁ గాని మగుడం గాఁ [2]దివ్వఁ డయ్యెఁ నిరా
[3]కృతశీలుం డగు నాసుయోధనుఁడు సంక్షీణంబు సేసెం గులం
బతనిం జంపఁగఁ గోప మాఱె మది[4]శోకాక్రాంత మయ్యెం దుదిన్.

47. వ. ఆదుర్జనుండు కర్జం బెఱుంగక దుర్మానంబు వాటించిన సైరించి తొలంగ నైతి రాజ్యపరిగ్రహపరత్వంబు మచ్చిత్తంబునం గలిమింజేసి కిల్బిషం బత్యంతంబు నాచరింప వలసెఁ బరిగ్రహదోషంబు పరిగ్రహత్యాగంబునం గాని [1]పోదు పరిగ్రహత్యాగశీలుండు జన్మమరణ దుఃఖంబులం బొరయం డని

---

42. 1. కళవళించి - అ క.డ.ల వీ శ ష
43. 1. మగుదుము - పెక్కుప్రతులు
45. 1. వర్జితమిది - కొన్నిప్రతులు 2. నిట్టి - ట 3. పదవియైన - ఇ.ఊ
46. 1. నందు, మమ్ము - అని పాఠములు 2. దిప్పడయ్యెన్ - కొన్నిప్రతులు 3 కృతిశీలుండగు - వీ ష.స 4. దుఃఖాక్రాంత - ఐ త
47. 1. పొలియదు - ఎ

శ్రుతులు సెప్పెడు నొకనికి సకలధర్మంబులు ననుష్ఠింప శక్యం బగునే య పరిగ్రహం బొక్కటన శుద్ధుండ నయ్యెద మీరు భూమిపాలనపరిగ్రహ తత్పరత్వంబున వర్ణాశ్రమధర్మరక్షణంబు సేయుం డేను గాననంబునకుం జని మునిజనసంకాశంబున సుఖనై యుండెద ననిన విని యింద్రాంశసంజని తత్వకలితతేజోధనుం డగు నద్ధనంజయుండు దనయూష్మలత్వంబునకు నవ్వాక్యంబులు దుస్సహంబులైనం బదరి దరస్మితంబునఁ దద్వికారంబుఁ గప్పి యప్పుడమి ఱేని కిట్లనియె.

-:అర్జునుఁడు ధర్మజున కుచితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట:-

సం. 12-8-1

48. క. ఓహో యిట్టివిగలవే, బాహా[1]దర్పమునఁ బరులఁ బరిమార్చి తుదిన్
మాహా[2]త్మ్యం బెడలఁగ [3]భిక్షాహారత నొందఁ దలఁప నగునె నరేంద్రా.

49. సీ. ధర్మపథంబున ధరణి[1]సేకుటినఁ బాలింపక సత్త్వంబు పెంపు [2]మాలి
విడుచుట యొప్పునే విను మిట్టులైన మున్నేల భూపాలుర నెల్లఁ జంపి
[3]తడలి రాజ్యము దక్కి యడవికిఁ జనిన బే[4]లందురు గాక మే లంద్రె జనులు
కిల్బిషశంక గల్గిన నశ్వమేధాది పుణ్యకర్మంబులఁ బోదె వంశ

ఆ. ధర్మ మెడలఁ గృపణకర్మంబుఁ గోరి త, ర్థంబు [5]సువ్వె సకలధర్మకారి
[6]యొడమి లేనివాఁడ నడపీనుఁ గను నహుషోక్తి వినమె దాని నూఁదవలదె.

50. క. సరిగా నెన్నుదు రార్యులు, దరిద్రునిం బతితునింగృత[1]ఘ్నుని జడునిన్
దొరకొను ధర్మముఁ గామముఁ, బరమ[2]గతియు నర్థమునన పౌరవముఖ్యా.

51. క. కలిమియ చుట్టలఁ జేర్చుం, గలిమియ చెలులను ఘటించుఁ గలిమియ శౌర్యో
జ్జ్వలుఁ డనిపించుం గలిమియ,పలువురు సద్బుద్ధి యనఁగఁ బరఁగం జేయున్.

---

48. 1. గర్వమున - అ.ఇ.ఉ.ఊ.ఉ.ణ. 2. త్మ్యమెడల తుదభిక్షా - ఉ.ణ. 3. భైక్షా హారత - అ. క

49. 1. సేకూర బాలింపక-ఆ.ఇ.ఈ ఊ.ఏ ఐ.ఒ ఓ.ఔ.క 2. దూలి-క ట.శ 3. తొడరి-కొన్నిప్రతులు 4. లంద్రుగాక - స. కొన్నిప్రతులు 5. సూవె - పెక్కుప్రతులు 6. పుడమిలేని - అ.ఈ 7. నూనవలదె - అ.ఎ.ఔ.త

50. 1. ప్రజ్ఞులకున్ - త.పీ స. కొన్నిప్రతులు 2, పదవి యర్థమునన - ట

52. క. ఏవాని బంధుమిత్రులు, జీవధనంబులును డప్పిఁ [1]జెందును గృశునిం
గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవల తనుకార్శ్యయుతుఁడు గృశుఁడె నరేంద్రా.

53. వ. కావున నర్థోపార్జనంబును బంధుమిత్రపరి[1]తోషణంబును భూపతులకుం
బరమ పురుషార్థం బదియునుంగాక.

54. తే. జ్ఞాతినాశనమునఁ గాదె సకలదేవతలు ప్రవర్ధనమొందుట ధనము లడిచి
పొడిచి యొప్పని వారిచేఁ బుచ్చికొనక, యడఁగియుండంగఁ జేరునే
యంద్రు బుధులు.

55. వ. వేదంబులు నిట్లు సెప్పుఁ బృథివి [1]బలువునం గైకొని పార్థివు లర్థంబు
లుపార్జించి పర్జన్యాదు లగు నాదిత్యుల నధ్వరక్రియాజాతంబునం బ్రీతులం
జేసి యుత్తమలోకంబులు వడయుదు రిత్తెరువు వట్టి దిలీప నృగసగరనహు
షాంబరీషమాంధాతలు నడచుట వినమె తత్పదవి నీ కొదవి యున్నయది
తదీయప్రకారంబున బహుళదక్షిణవిధానంబు[2]గాఁ బ్రభూతంబులై నయజ్ఞం
బులు సేయవై తేనిఁ జూవె సకిల్బిషుండవగుట యశ్వమేధంబు సేసిన రాజు
లెల్ల నవభృథంబునం బరిపూతాత్ము లగుదు రని పలికిన నయ్యజాత
శత్రుండు.

56. క. వెడవెడ యప్పులుకులు చెవి, నిడి కొండొకసేపు చింత యెసకంబునపా
ల్పడి యూరకుండి చిత్తం, [1]బడలునఁ జిక్కువడ నిట్టు లను నర్జునుతోన్.

57. క. సేమపుఁ దెరు వొక్కటి గల, దే మెచ్చితి దాని నడుగు మెయ్యది యని సు
త్రామసుత యడుగ కున్నను, నేమి వినుము చెప్పెదను
మునీంద్రుల కెక్కన్.

58, సీ. సారహీనము లగు సంసారసుఖములు విడిచి యేకాకినై యడవి కేఁగి
తాపసవాక్యామృతములు వీనులఁగ్రోలి చెలిమి వేర్పాటను చిరమరలకుఁ

---

52. 1. జేడ్వడు - ఐ.ఔ.గ.ల

53. 1. పోషణంబును - పెక్కుప్రతులు

55. 1. బలుపు, బలిమి - అని పాఠములు. 2. గాబ్రభ స్తప్రమాణంబులైన - ల

56. 1. బడలగ—శ ష. కొన్నిప్రతులు

జొరక నిందాస్తుతుల్ సరిగాఁ గోసుచుఁ గత్తినొకఁడు వ్రేసినను
వేఱొ[1]క్కరుండు
చందనం బలఁదిన డెంద మయ్యురువుర యెడ సమంబుగ మూఁగ జడుఁడనంగ

తే. మెలఁగి తగువేళఁ బర్ణశాలలకు నరిగి, యెత్తగా భిక్ష యెవ్వార లెట్టు లేమి
యిడినఁ గైకొని నాలుగే[2] నెడలమాత్రఁ, గన్నదానఁ దృప్తుండనై
యున్న మేలు.

59. క. అటుగాక కర్మగతిలం,పటుఁడ నగుదు నేని నల్పఫల[1]భాగితమై
నట యిట దిరుగుచు మోక్షని,కటవృత్తికి బాహిరుండఁ గానె కుమారా.

60. వ. కావున నాకు దొరకొన్న విమల [1]ప్రజ్ఞామృతం బనుభవింపక తక్కుదునే
యిది శాశ్వతపదప్రదం బనిన విని యనిలతనయుం డతని కిట్లనియె.

61. క. శ్రుతివిహితకర్మజాత, స్థితియోగ్యుఁడ వైన నీకుఁ జేయఁగ వశమే
యతిలోకజ్ఞానసమ,న్విత యతిజనకృత్య మటు వివేకింపు [1]మెదన్.

62. చ. అడలున రాజధర్మములయందు జనించె నసూయ నీకు ని
ప్పుడు మును [1]నిస్పృహుండ వయి పోవఁగఁ గన్నఁ గులంబు వారు ని
ప్పుడమి నృపాలురున్ బ్రతికి పోదురు నెమ్మది నట్టులైన నే
ముడుగుదు మస్త్రజీవనసముద్ధతిఁ [2]జొత్తుము భైక్షవృత్తికిన్.

63. క. వాఁడి యగు నలుక లోకము, పోఁడిమి నెడఁ గయ్యమట్లు పొడిచి వనటమై
నేఁడింక నడవికిం జను, వాఁడం గా కనినఁ బుడమివారలు నగరే.

64. సీ. పనివడి [1]త్రవ్వి కూపమునందు నుదకంబు పానంబు సేయని వాని భంగి
యున్నతతరు వెక్కి జున్ను సేకుఱఁ గొని తేనియ యానని వానిభంగి

---

58. 1. ఱొకడు గ్రుచ్చి - ఉణ 2. గేనిండ్ల మాత్ర. గేనిళ్ళ మాత్ర - కొన్నిప్రతులు
59. 1. భోగితమై - శ. కొన్నిప్రతులు.
60. 1. జ్ఞానామృతంబు - కొన్నిప్రతులు
61. 1. మదిన్ - కొన్నిప్రతులు
62. 1. నిష్క్రియుండవయి - శ 2. నోర్తుము, యోర్తుము - అని పాఠములు

యాఁకొని యొడఁగూర్చి యన్నంబు తళియకు వచ్చినఁ గుడువని వాని భంగి
తమకించి యొకభంగిఁ దనవశంబుగఁ జేసి మానినిఁ గవయని వానిభంగి

ఆ. గాదె కురువరేణ్య ఘనశక్తిశౌర్యసం,పన్నులైన పగఱ భండనమున
నోర్చి పూజ్యరాజ్య మొల్లక యడవికి,[2]నేఁగు టీవ యెఱుఁగు దిత్తెఱంగు.

65. క. నీ వడవి కరుగ నొడఁబడి, నీవెనుకన వచ్చునపుడు నిందింతురు మ
మ్మీ వెఱ్ఱు లితని మాన్పం,గా వలఁతులు [1]గార యని జగజ్జను లధిపా.

66. క. భోగములఁ బాపి నిందా, భాగులఁగాఁ జేసి యడవి [1]పాల్వఱిచెదవే
నీ [2]గారవంపుఁ దమ్ముల సాగరవృతధరణిఁ గలుగు జనములు [3]వగవన్.

67. వ. అని వెండియు.

68. క. కేవల నిష్కర్మత మో,క్షావహ మగునేని గిరులు నవనీజములుఁ
భూవర ముక్తిం బడయం, గా వలవదె యడవి నునికి [1]కైవల్యదమే.

69. క. ఫలముల యెడ బ్రహ్మార్పణ, కలనపరుం డగుచుఁ [1]గార్యకర్మము నడపఁ
వలయుం దత్త్వ[2]జ్ఞానము, దలకొనినం గర్మ[3]శమము దానై కలుగున్.

70. వ. కావునం గర్మహీనత్వం బపవర్గ[1]కరంబు గా దనవుడు నర్జునుండు ధర్మనందను
నుద్దేశించి దేవా యొక్క యితిహాసంబు గల దవధరింపు మని యిట్లనియె.

---

64. 1. తొడగి కూపముద్రవ్వియుదకంబు - పెక్కుప్రతులు 2. నరుగు దీవ యెరుగు
దత్తెరంగు - కొన్నిప్రతులు.

65. 1. గారెయని—పెక్కుప్రతులు

66. 1. పాల్పరచెదవే - పెక్కుప్రతులు 2. గారవపుందమ్ముల - ఒ.ఓ 3. పొగులన్,
నవ్వన్ - అని పాఠములు

68. కైవల్యంబే - ఐ.క

69. 1. గాల్య, గామ్య-అని పాఠములు 2. మ్మానము-స 3. ఫలముదానే-త.ల.శ.ష.
వశము - కొన్నిప్రతులు.

70. 1. దంబు - ఐ.శ

71. సీ. కొందఱు బ్రాహ్మణుల్ [1]గొందుక లాత్మకులోచితాచారంబు లుడిగి కాన
లకుఁ జన్న వజ్రి వారికిఁ గృపచేసి పత్త్రిరూపమునఁ దత్పార్శ్వమునకు
నరిగి మీకై కొన్న తెరు వొప్ప దనవుడు విని వార[2]ఖలమార్గవేది యద్భు
తాస్పద మీపక్షి యని దాని కభిముఖులై సత్పథం బెద్ది యనఘ చెపుమ

తే. యనిన నలు[3]గాలివాన గోవును నశేష,శబ్దములమంత్రమును లోహజాతిఁగాంచ
నమును [4]మనుజుల విప్రుండు సమధికత్వ,భాజనము లంద్రు వేదప్రపంచవిదులు.

72. వ. ఇట్లుత్తముండైన విప్రుం డుత్తమమంత్రోపాశ్రితంబు లగు విహిత కర్మం
బులు నడపుట రత్నకాంచన సాంగత్యంబునుం బోలె లోకసంస్తుత్యం
బై యుండు నాలస్యంబునఁ గ్రోధంబున శోకంబునఁ దదనుష్ఠానంబు విడు
చుట పాతకం బజ్ఞానులగు నర్థహీనులు సన్న్యాసకాల[1]వివేకంబు లేక వేగిర
పడి యుభయభ్రష్టు లగుదురు గృహస్థధర్మంబున వర్తించి యతిథిదేవ పితృ
[2]సంతృప్తి సేయుచు శిష్టాన్నభోజనపరు లగు పుణ్యులకుం బుణ్యలోకంబు
లఱచేతిలోనివి గావె బ్రహ్మార్పితం బయిన సత్కర్మకలాపంబు మహానందంబుఁ
జేయు ననుటయు.

73. క. విని వారు దెలిసి మరలం, జనిరి గృహస్థత్వధర్మ[1]సదనుష్ఠానం
బునకు నటు లగుట నేలుము, జనవల్లభ పుడమి నడపు జన్నము లెలమిన్.

74. వ. అని చెప్పె నప్పుడు నకులుం డన్నరనాథున కిట్లనియె.

-నకులుఁడు ధర్మజునకు మనస్తాపోపశమంబు సేయుట:-

సం, 12-12-1

75. సీ. దేవతల్ వేదవిధిప్రవర్తకులు బ్రాహ్మణులును వారల యట్ల శ్రుతుల
కింకరులై కాదె కిల్బిషంబులఁ [1]బాసి వారిచందమున శాశ్వతవిభూతి

---

71. 1. కొండిక - ల.వీ.శ.ష. కొన్నిప్రతులు: గురుతర నైజకులాచారంబు - అ; కొండికవారు కులోచితా - ఒ.ఓ.ఔ ఖ 2. లఖలార్థవేది - ఐ.క.ల.ష 3. గాళ్ల లోన - వీ; కాలిలోన - ఏ.ఔ.ఖ.గ.ల.స 4. జనులందు-వీ సం స; నరులందు-ఒ.ఓ

72. 1. విశేషంబెరుంగ లేక-అ.త 2. పూజసేయుచు-ఒ.ఓ ఔ

73. 1. సమనుష్ఠానం-కొన్నిప్రతులు

75. 1. బాచి-కొన్నిప్రతులు 2. వాడెపో సంపరిత్యాగి-క.ల.శ; వాడకో సంపరి త్యాగి - ఖ.ఘ ట.స; వాడొక సంపరిత్యాగి - వా 3. త్యాగె - కొన్నిప్రతులు. ప్రశ్నార్థక రూపము లేక అన్వయము చక్కగా కుదురుట లేదు.

నొందుట యజ్ఞాదు లుడుగుట సంపరిత్యాగమే పాడిమై నర్థముల ను
పార్జించి దేవతా బ్రాహ్మణ పూజగా నిడుచుఁ దత్ఫలకోటి విడుపుగాక

ఆ. క్రోధశోకహర్ష కోటుల గృహముతో,విడిచియోగమూఁది వృక్షమూల
వాసనిరతి నుండు[2]వాఁడెపో సంపరి,[3]త్యాగి నృపుల కది సమర్హ్యమగునె.

76. క. తక్కిన మూఁడాశ్రమములు, నొక్కదెస గృహస్థధర్మ [1]మొకదెసఁ దులయం
దెక్కింప వాని[2]తో న,య్యొక్కటి సరిదూఁగె నందు రుర్వీశ బుధుల్.

77. వ. కావున గృహస్థధర్మంబ యాచరణీయం బట్లుంగాక.

78. క. జతనంబున [1]నర్థము సం,చితముగఁ గావించి క్రతువిశేషంబుల దే
వతలం దృప్తులఁ జేయమి, యతికిల్బిషకారి యందు రాగమవేదుల్.

79. చ. వినుము తమోమయం బయిన విశ్వముఁ దావెలిఁగించు నీశ్వరుం
డన నొకరుండు వర్ణతతి నాశ్రమకోటిని వాడుఁగాదె చే
సె నిఖిలకర్మయోగసవిశేషత గల్గుటయుం దదీయక
ల్పనమ తదాజ్ఞకుం దొలఁగఁ బాడియె శోకము గారణంబుగన్.

80. వ. హింసాదోషంబు గలుగు నను శంకకుం బని లే దవధరింపుము.

81. క. పరుల [1]వధింపక యెవ్వఁడు,ధర యేలెం జెపుమ పూర్వధరణీశులలోఁ
బొరయరు పాపము సుగతిక,యరిగిరి వా రీవు నట్ల యగు టొప్పు నృపా.

82. క. [1]రక్షణ ప్రజ గోరు నిజయో,గక్షేమార్థముగ జన సుఖస్థితి నడపన్
దక్షుఁడగు రాజు నడప కు,పేక్షించినఁ బాప మొందదే కురుముఖ్యా.

83. తే. గోవులను మోటకంబులఁ గుంజరముల,
దాసులను బ్రీతి ని మ్మెల్లధాన్యములను
[1]గ్రామముల మందిరముల నిష్కముల వేడ్క,
నొసఁగు తత్తత్సుపాత్రత్వ యుక్త విధుల.

---

76 1. మూడినతులయం—ఖ.ఘ 2. తోననయొక్క, తోడనయొక్క—అని పాఠములు.

78. 1. ధర్మము—ఒ.ఓ ఔ.ట.

81. 1 వధియింపకెవ్వడు—క.ఖ ఘ ల

82. 1. రక్షణముగోరు—అ త

83. 1. గ్రామములు మందిరములు నిష్కములు—పెక్కుప్రతులు

84. వ. వీని నన్నింటి రిత్తవో విడిచి పోయెద ననుట నీయట్టిమహానుభావునకుం [1]దగునే యని పలికినం దదనంతరంబ సహదేవుం డమ్మహీపతి కిట్లనియె.

85. సీ. [1]వెలివెలి వస్తువుల్ [2]విడిచెఁ బోనరుఁడు [3]గర్మిష్ఠతం గాదె శరీరయాత్ర
నడపువాఁ డది మోక్షణంబు గా నేరదు శారీరసౌఖ్యసంసక్తి వదలి
బాహ్యపదార్థముల్ పాటించి నిజవంశధర్మముల్ వదలక తగఁ జరింపు
మమత బంధంబు నిర్మమత మోక్షంబును జేయు నింత యెఱింగి
చేసి [4]రధిప

తే. రాజ్య మెలమి మన్నాదు లరణ్యమునకు,నరిగి [5]నీవందు వలయు ద్రవ్యముల మీఁదఁ
జేయవలదె మమత్వంబు వేయునేల, యదియు సంసారచక్రవాహకము గాదె.

86. తే. నీవ చుట్టంబుఁ బక్కంబు నీవ చెలియు, నీవ తల్లియుఁ దండ్రియు నీవ గురువు
నీవ దైవంబుఁ గావున నావిషాద, భాషణంబులు [1]సైరింపు భరతముఖ్య.

87. క. తథ్యము లైనను దలఁప న, తథ్యము లైనను సభక్తితాత్పర్యము [1]వై
తథ్యంబుఁ [2]బొరయకుండఁగఁ, బథ్యంబుగఁ గొనుము నాదు పలుకులు కరుణన్.

88. వ. అనియె నిట్లు దమ్ములందఱును బోధించు పలుకులు విని ధర్మనందనుం డూరక యుండె నతనియెడ సవిశేషబహుమానయు నతనిచేత సంతతోప లాలితయు ధర్మాధర్మనిదర్శనశీలయు నగుపాంచాలి భద్రగజప్రతిమానులైన

84, 1. దగవగునే-శ ష. మున్నగు ప్రతులు

85. 1. వెడవెడవస్తువుల్—క.వీ.శ.ష.స 2. వీటిబోనరుడు—ఎ 3. కర్మిష్ఠుండు—అ ఉ.ణ 4 రనఘ—కొన్ని ప్రతులు. 5. రేయందు వలయు—ల; యచ్చట వలయు,యందును వలయు—అని కొన్ని పాఠములు.

86. 1. సైపుము—ఆ.ఇ.ఊ ఎ.ఏ.డ.న.ల.శ.ష

87. 1. లైమిథ్యాత్వ మొరయకుండగ బథ్యము లుగ- వీ; వైకథ్యమున,బొరయకున్నను బథ్యములుగ - గ ల; లైతథ్యంబు బొరయుచుండగ బథ్యములుగ — ష; లందథ్యంబు బొరయుచుండగ బథ్యములుగ—శ; 2. బొందకున్నను బొరయకున్నను— అని కొన్ని పాఠములు

య ప్పవమానతనయధనంజయనకులసహదేవుల మధ్యంబున యూథపతివోలె నున్న యన్నరేంద్రు నల్లన చేరి యేనును నాయెఱింగినంత సెప్పెద నని యనుజ్ఞఁగొని యవ్విభువదనంబున నిజవిశాలలోచనరోచులు పరఁగ వినయం బాననంబున నతిశయిల్ల నిట్లనియె.

ద్రౌపది ధర్మజునకు హితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట

సం. 12- 14- 1

89. సీ. శోకాగ్ని దనికిన [1]సొగయు నీతమ్ముల నుపపన్న వాక్యామృతోపయుక్తిఁ
దేర్పుము గానలం ద్రిమ్మరునాఁడు వీరాయాసములఁ బడు టవధరించి
సమయకాలము సన్నఁజని సుయోధనుఁజంపి భోగంబులను బహుత్యాగ ములను
యాగంబులను సద్విహారముల్ సలుపుద మని యూరడింపవే యరిగణంబుఁ
తే. ద్రుంచి రాజ్యంబు [2]సేకొంటి [3]తొఱఁగిపోదుఁ,గాక యని యిప్పు డుడికింప నీకుఁ దగునె
ధర్మమును సత్యమును నుచితంబు నిన్నుఁ గడవ నెఱిఁగెడు వారలు గలరె యధిప.

90. వ. అని ముట్టనాడి మఱియును.

91. క. పేదమన సగుట [1]ధర్మువు, గాదు నరేంద్రునకు జగము గావం బ్రోవం
గాదె నృపు లోకపాలాం, శోదితుఁ గాఁ జేసెఁ బద్మయోని చతురతన్.

92. క. నరరూపంబున [1]బరఁగెడు, పరదేవత గాక నృపుఁడు బాలుఁ డయిన న
ప్పురుషునెడ నేమి వొమ్మని, తిరిగిన దుర్మతులఁ బొందదే కీ డధిపా.

93. ఉ. నేరక [1]చేర నొక్కనిన నీఱుగఁ జేయుఁ గృశానుఁ డిద్ధ ధా
త్రీరమణాగ్ని గాల్చు నతితీవ్రత వంశము నెల్ల [2]నిట్లుగాఁ

---

89. 1. సొగియు–స 2. సేకొని – వీ. శ. ష. స కొన్ని ప్రతులు 3. తొలగిపోదు–కొన్ని ప్రతులు 4. చెపుమ – క. శ. ష.

91. 1. ధర్మము – కొన్నిప్రతులు

92. 1. దిరిగెడు – ఒ. ఓ. ఔ ఘ. ట స.

93. 1 చేరు నొక్కరుని – వీ ష 2. నీఱుగా – అ. గ. ణ. ల. వీ. ష 3. త్రప్పతాప మున – శ; త్రప్పకోపమున – పెక్కుప్రతులు.

గౌరవకోటి దర్పమునఁ గానక నిన్నుఁ బరాభవించి దు
ర్వారభవత్ప్రకోపశిఖిఁ గ్రాఁగె మదిన్ వగ పేల దీనికిన్.

94. సీ. నృపునందు విధి దండనీతి ప్రతిష్ఠించెఁ గావున నపరాధగతి యెఱింగి
దండించు నృపతికి రెండులోకంబులుఁ జేకురు దోషంబు సేయ నుదుట
నచ్చొత్తి వెడలంగ నడుచు విప్రునినైన భూవరుం డిది మెచ్చు దేవకోటి
సభ కేకవస్త్ర రజస్వల యనక నన్ దలవట్టి యీడ్చిన తప్పుఁ దనదు

తే. తొడలు సూపిన తప్పును దుష్టకష్ట, తరవచనములఁ బలిచిన తప్పు [1]ననుజు
నందు దుర్యోధనునియందు [2]ననుఁగునందుఁ, గాంచి దండించి
తిట్టిది కల్మషంబె.

95. క. గరదుని గృహదాహకు మం, త్రరహస్యవిభేది వధవిధాయిఁ బరసతీ
హరు బంధుఘాతిఁ [1]బరధన, హరణపరునిఁ జంపి పుణ్యుం డగు నృపుఁ
డనఘా.

96. క. దండార్హు లైనవారల, దండింపక యున్నఁ [1]జువ్వె ధాత్రీవిభు నా
ఖండలసన్నిభు నైనఁ బ్ర, చండపుఁ గిల్బిషము వొందు జగతీనాథా.

97. క. పేదలకును సాధులకును, వేదములకుఁ దాపసులకు వేయేల సమ
స్తాదిత్యకులను దండమ కాదె బ్రదుకుఁ జేయు రాజు గావింపంగన్.

98. వ. కావున.

99. ఆ. ఉచితదండవృత్తి నుర్వీప్రజాభిరక్షణము [1]నోపి చేఁత గాక రాజ
వంశజునకు ధర్మ వా భూసురార్హంబు లైన శమదమాదు లాత్మ నిడుట.

100. వ. అని యంత నిలువక చనవు మెఱసి మేలంపుఁజందంబున.

101. ఉ. వైదిక[1]ధర్మచారి జనవత్సల నీమదిఁ బట్టుకొన్నయు
న్మాదము హీనమానవుమనంబునఁ బుట్టిన వెఱ్ఱివోలె [2]న
ట అ

---

94. 1. గర్ణునందు – వీ శ. ష. పెక్కుప్రతులు. ఈ పాఠమున క్రమాలంకారము తప్పినది. 2. ననుజునందు. పెక్కు ప్రతులు.

95. 1. నర్థ నిర్హారణు బతితుజంపి – ఆ. ఔ

96. 1. జూవె – కొన్నిప్రతులు.

99. 1. నూది – అ

101. 1. కర్మ వృత్తి - అ; ధర్మశాలి – ల. శ. ష; కర్మచారి – ద. 2. వన్యాదుల కొన్ని ప్రతులు. 3. బుద్ధికిన్ పెక్కుప్రతులు.

స్యాదులఁ దీర్చు టొప్పదు నిజానుజవర్గము మీఁదఁ గల్గున
త్యాదర సాంద్రసారకరుణామృత మానఁగ నిమ్ము [3]నెమ్మదిన్.

102. వ. అని పలికి యిట్లనియె.

103. క. నాయట్లు వడిన యంగన లేయెడలం గలరె యిట్టి యేనును ధర్మా
పాయము నీకగు ననువెఱఁ బాయన గృహధర్మ[1]వృత్తిఁ బౌరవముఖ్యా.

104. వ. అని వెండియు.

105. క. కౌరవులు దమదురిత[1]మునఁ దా రెరిసిరి కల్మషంబు దానఁ గలదె భూ
భారము వహింపు బహుయజ్ఞారంభణ మాచరింపు మఖిలహితముగన్.

106. క. సురగురుఁడును శుక్రుండును బరిపాటిగ దండనీతిఁ బలికిరి దానం
బరిణతుఁడవు నీ వనుజులు పరికరముగ నడపు ధర్మభాసుర దానిన్.

107. వ. అనినం బాంచాలితో మఱుమాట లాడక యూరక యున్న
యన్నరేంద్రునకు నింద్రనందనుం డిట్లనియె.

108. సీ. దక్షుఁడై భూపతి దండనీతి [1]నయింప కున్న సన్న్యాసులు నుత్పథప్ర
[2]వర్తను లగుదురు వావిరి నన్యోన్య ధనధాన్యపశుభూమిదారహరణ
మాచరింతురు జను లప్పాప మవ్విభు [3]నొందు దండము హింసయుఁగఁ
దలంప
వలదు దుర్వృత్తుల వధియించు రుద్రుని గోవిందు వాసవు గుహునిఁ జూడు
తే. [4]మా మహాత్ములు దక్కు [5]సున్మార్గచరుల దండితులఁ జేఁత వినమె
యధర్మ [6]మడఁగు
ధర్మమెసఁగు దండమున నర్థంబుఁ గామమును నదూష్యంబు లై సిద్ధిఁ
బొందు నధిప.

---

103. 1. యుక్తి – స

105. 1. మఱఁదార చెడిరి – ల. వీ. శ. ష. స

108. 1. వహింపకున్న – అ. క. ఖ ఘ. త. న. ల 2. వర్తకు లగుదురు – అ. ఉ. ఓ. ఓ. డ. ణ. త. ద. వీ శ. ష 3. బొందుదండము హింసముగ – ఇ. ఉ. ఊ. ఏ. క.ణ ఆకారాంత స్త్రీ లింగమైన 'హింసా' శబ్దము 'హింస' అని కాదగును. దీనికి అమర ద్వాచక మువర్ణము వచ్చుట తాళపత్రప్రతులందు కాన్పించుచున్నది. 4. మామఱియువారు – వీ (ఉభయయతి) 5. దుర్మార్గచరుల – అ. శ. ష; నన్యాయ – ఐ. ఖ. ఘ 6. ముడుగు – కొన్నిప్రతులు.

109. వ. దండంబున సకలజన[1]శ్రీరక్షణంబు సేయం బూనిన భూనాథునక[2] యేల
యోగ్యహింసకుం దొలంగ నెట్టివారికి వశంబు గా దవధరింపుము

110. ఉ. కాయల (బండ్ల [1]నీళులను గల్గవె సూక్ష్మపుజంతువుల్ మునుల్
సేయరె హింస [2]వాని నుపజీవితఁ ద్రవ్వరె కందమూలముల్
[3]నీయెడఁ జూడు ప్రాణములు నిల్వఁగ నేర వహింస నేరికిన్
వేయును నేల భక్ష్యముగ వేధ విధింపఁడె ప్రాణిఁ బ్రాణికిన్.

111. క. విను పశుహింసాకృతయాగనిరూఢుని ధర్మపరునిఁగా వేదంబుల్
గొనియాడెడు సముచితహింసన మరయ నహింస గాన జగతీనాథా.

112. క. అరివీరుల ఘోరంబగు దురమున వధియించుటేల [1]దోసం బయ్యెన్
ధరణీశ పాండుపాలితధరావలయ మాస[2]పడుట దగదే నీకున్.

113. క. ఇల నీకైకొన్న తెఱఁగు దలఁపఁగ ధర్మంబొ కాదొ [2]దైవం బెఱుఁగున్
వలవని చింత యుడిగి ధృతి దలకొని పాలింపు యజ్ఞదక్షుఁడ వగుచున్.

114. క. అని పలుకు పార్థుపలుకులు విని పలుకక యున్న మనుజవిభుదెసఁ గోపిం
చిన తనమది [1]వెడఁ గుడుపుచు ననిలసుతుం డిట్టులనియె నాతనితోడన్.

115. ఉ. నీవు సమస్తధర్మ[1]పరినిశ్చయవేదివి నీచరిత్ర మే
మే వసుధేశ వంకయని మెచ్చక చక్కఁగఁ జేయువార మే
నీ వచనప్రపంచముల కింకఁ జొరం జొరనంచు నుండియున్
వావిరిఁ జెప్పఁగా వలసె వాలినదుఃఖము దాల్మిఁ గ్రాఁచినన్.

116. వ. అవధరింపుము.

117. క. ఒడఁగూడినసామ్రాజ్యము నడలున దిగఁ[1]ద్రావి చనిన నిఖిలజనులు నిన్
గడుఁ బేదమనసువాఁ డని చెడ నాడుదు రనిన మము నిసీ [2]యను టరుదే.

---

109. సంరక్షణము – కొన్నిప్రతులు; స్త్రీ సంరక్షణము – ఇ. ఊ 2. కేలహింసయగు–ల.

110. 1. నీరునను – ఒ. ఓ; నీళ్ళులను – గ. ణ. శ. ష; నీరులను – ఇ 2. వారు – స
3. నీ యెదజూడు – ఎ. వీ.

112. 1. దోషంబరయన్ – కొన్నిప్రతులు 2. పడగదగదే – గ ణ. వీ శ. ష.

113. చేగొన్న – కొన్నిప్రతులు 2. దైవమెఱుంగున్ – క. వీ. శ. ష.

114. 1. వ్యధ – అ; వెగడుడుపుచు – ఆ. ఏ. ఖ. ఘ. డ. ల; వెళ – న. శ.

115. 1. పథనిశ్చయ – అ. ఇ. ఉ. ఊ. గ. త. న. శ. ష

117. 1. విడిచి – అ; ద్రోచి – ఉ. ఔ ఘ ట డ ణ. శ. ష; 2 యనినగరే – ద

118. మ. కపటద్యూతమునం బరాభవము రాఁగా సూనృతం బూఁది భూ
మిప మమ్ముం జులుకంగఁ జేసి నినుఁ బేర్మిం బాపికొంచుఁ దురం
తపుదుఃఖంబుల కోర్చి[1]పోయి తది యుద్ధక్రీడ నప్పాపక
ర్మపుజాతిం దెగ[2]టారఁ జేయఁగఁ బ్రకీర్త్యం బయ్యె లోకంబులన్

119. వ. దుర్జయు లగు విరోధుల నిర్జించి యుపార్జించిన పృథివీప్రముఖ
పదార్థంబులు నిరర్థకంబులు సేసి వనంబునకుం [1]జను చులుకఁదనం బేమిటం
బాపికొనువాఁడ [2]వట్లుంగాక.

120. సీ. ఆసభలోఁ బడినట్టి బన్నంబును నడవులఁ దిరిగెడు నపుడు దుష్ట
దైత్యులచేత సైంధవునిచే [1]నొఱపులఁ బడ్డవిషాదంబుఁ బరమదైన్య
మున కోర్చి కొలిచి మాత్స్యనిపాలనున్నదుఃఖంబును ద్రోహులఁగనుపుగొట్టి
వెలువరించె నని తలఁచి కృష్ణునినిశ్చయం బూఁది ధర్మంబ యగుటఁ దెలిసి
తే. రణమొనర్చితి నిను ధార్తరాష్ట్రు లొండె నీవు వారల నొండెను జావఁ జూడ
వలయు టప్పు డెఱుంగవే వసుమతీశ [2]యిప్పు డడలుట నింద్యంబ
యింత నిజము.

121. క. పను లేము సేయఁగా దుర్జనులం జెఱుచుచును సాధుజనుల మనుచుచుఁ
జననాథ మహాయజ్ఞము లొనర్చు[1]చును వెలయు కురుకు[2]లోత్తంసమవై.

122. వ. అనిన విని ధర్మతనయుం డిట్లనియె.

123. చ. మదమును రాగముఁ భయము మానము లోనగు కిల్బిషంబులఁ
హృదయముఁ జొన్పి భూజనుల నేలుట మేలని[1] పల్కె [2]దార్తి కా

---

118. 1. పోరుతరి – అ; పోయితుని – ఆ. ఉ. ఎ. ఔ. ల; 2. టార్పజేయగ – ఇ. ఎ. ఓ. శ కొన్నిప్రతులు.

119. 1. జనినంజులుక – వీ; జనిన జులుకదనంబు – శ. ష. కొన్నిప్రతులు 2. వదియు నుంగాక – క. శ ష.

120. 1 నొరువుల – స. కొన్నిప్రతులు 2, యిపుడుగలుగుట నింద్యంబ – అ. ఆ. త. ద. కొన్నిప్రతులు.

121. 1. రింపుచు – అ 2. కులోత్తమ యనఘా – ఖ. ఘ. ణ.

123. 1. నెదీవుధాత్రి – అ; ని పల్కితార్తి – ఆ. ఈ. ఓ. ఓ. ఘ. ల 2 ధాత్రి – క. ట. ణ. ద 3. నుదరంబొకండ – అ. ఆ. ఇ. ఉ. ఊ. ఎ. ఒ. ఓ. డ. ణ. త. ద. న. ఇచ్చట మూలమునంది ట్లున్నది "య ఇమామఖిలాం భూమిం శిష్యాదేకో మహీపతిః తస్యాప్యుదర మేకం వైకి మిదం త్వం ప్రశంససి" 12–17–3 చిత్రశాలాప్రతి 4. కంబుకంద్రున్న – ల శ

స్పదమని రార్యు లామిషముపై తగు లిమ్మహి యెల్ల నేలినం
దుది [3]నరకం[4] బొకండ నృపతుల్ సుఖులే యుపశాంతి యొప్పదే.

124. తే. కామభోగముల్ మేలనఁ గాదు వాని విడిచి [1]చూడుము [2]పొందెడు
విపులసుఖము
కాయ లాకులు నీళ్లును గాలి యనుభవించి యున్న మునీంద్రులు వెట్టివారె.

125. క దుర్మతు లామిషగతమగు కర్మము వాటించి బంధకలితు లగుదు ర
య్యార్మి గడిచి సువిచారులు నిర్మమతను ముక్తివడయ నేర్తురు వత్సా.

126. వ. జనకుని వచనంబులు వినమే వాని నీకుంజెప్పెద నాకర్ణింపుము.

127. ఆ. ఒకటిదెసను దృష్ణ యొలయదు గావున నేమి [1]యర్థములును [2]లేమి లేదు
కాలఁ జొచ్చె మిథిల గాలదు నాకు నం దొక్కఁడైన నింత నిక్కువంబు.

128. క. అని పలుకు జనకుఁ దెగడిరె జను లుల్లము శాంతిఁ బొంది సంసారం బొ
ల్లనివాఁడు నింద కర్హుండని పలుకుట నీక యొప్పు [1]నధికవిచారా.

129. తే. వినుము [1]ప్రజ్ఞాధిరూఢుఁడై వనట దక్కి [2]సంస్కృతిక్లేశపరుల భూస్థలిఁజరించు
వారి నచలంబుపై నున్నవాఁడు సూఁచునట్ల చూచుట సూవె
నే ర్పమలహృదయ.

-:జనకున కతనిసతితోనైనసంవాదంబర్జునుఁడుధర్మజునికిఁజెప్పుట:-

సం. 12-18-1

130. వ. అని పలికి మఱి పలుకకున్న యప్పుడమి ఈనికిం గవ్వడి యిట్లనియె.

131. క. జననాథ నీవు సెప్పిన, జనకనృపాలునకు నతివిశదమానస యా
తని భార్యకు నీక్రియ న,య్యెను సంవాదంబు దాని నేర్పడ వినుమా.

---

124. 1. చూపునం బొందెడు విపుల — ఆ. ఈ. ఒ. ఓ. లో చూపు పొందెడు — క; చూడుమా — కొన్నిప్రతులు 2. పొందెడు విపుల — గ; పొందెడి — అ

127. 1. వస్తువులును అ. డ. త; 2. నేమిలేదు — ఒ. ఓ ఘ. ల

128. 1. నమల విచారా — ఆ

129. 1. ప్రజ్ఞానధీరుడై — అ. ణ; ప్రజ్ఞాని — క. గ. డ. న; 2. సంస్కృతి, సంశ్రిత. సంస్థిత — అని పాఠములు.

132. వ. అమ్మహీపతి పూజ్యరాజ్యంబొల్లక విడిచి భిక్షావృత్తికి వెడలఁ జూచినం దదీయ భార్య యతని కిట్లనియె.

133. సీ. పుడమి యేలుట [1]డిగ్గవిడిచి భిక్షార్థివై పోయిన నతిథి సంపూజనంబు
దేవ[2]తర్పణపితృదేవతర్పణములుఁ గలుగునే కాషాయములు ధరించి
ముండుఁడై [3]నతఁ డన్నమునకు గృహంబుల కరుగక యున్నె గృహస్థుఁడెల్ల
వారికి నన్నంబు [4]గారుణ్యమునఁ బెట్టు నన్నదానము సేఁత యధికధర్మ
ఆ. మనుట వినమె పెట్టు నతనిఁ జేయొడ్డెడు, వానిఁ దలఁప నందు
వరుఁడు పెట్టు
వాఁడ యగుట నిక్కువం బింత సూడక, యిట్లు దీనవృత్తి [5]కేఁగఁ దలఁతె.

134. క. త్రైవిద్యు లగుమహాత్ములు, నీవలనన బ్రదుకఁ దలఁప [1]నిష్క్రియత
మెయిన్
నీవిందఱఁ [2]జెఱిచెద విది, దేవా ధర్మంబుగాదు దీని [3]నుడుగవే.

135. తే. అధిప మీతల్లి [1]యుల్లంబు నడలు వెల్ల, ముంచి సతి శోకసంతాపమూర్తిఁ జేసి
వంశవిహితధర్మంబుల వదలి వెడలి, పోయి యేగతిఁ బోయెదవో యెఱుఁగ.

136. క. చలిపందిరి చందంబున, ఫలభరితంబైన తరువుభంగిఁ బ్రజల డ
ప్పులు దీర్ప నమరియుండెడు, నలఘుచరిత్రునకు లఘుత యగునే కోరన్.

137. వ. ఇది ధర్మవిరోధంబు దీన మోక్షంబు గలుగు ననుట నాకుం జూడ [1]సందియం బని చెప్పె ననపుడు నయ్యజాతశత్రుండు పురుహూతపుత్రున కిట్లనియె.

138. మ. శ్రుతివాక్యంబులు కర్మనిష్ఠ [1]వినుతించుఁ నిష్క్రియత్వంబు స
ద్గతిఁ గావించుట యూఁది చెప్పు నిటు చిత్తప్రక్రియల్ రెండు[2]చో
దితముల్ వానిని వింటి మన్న[3]కలుచఁ దీపించునే తత్త్వసం
గతబోధంబు సుకర్మతం గలుగు [4]నాకం బాత్తవీరవ్రతా.

---

133. 1 దిగవిడిచి – కొన్ని ప్రతులు 2. తర్పణము పిత్పప్రీణనంబును – ఔ. డ 3. యతడు – కొన్ని ప్రతులు 4. గారవంబున – ల 5. నేగదలతె – ద. స. పెక్కు ప్రతులు.

134. 1. నిష్కృపణతమై – ఈ. గ 2 విడిచెద విది – అ. త, 3. నెరుగవే – ఉ. ణ

135. 1. దండ్రుల – ఔ. ఘ. ల. స.

137. 1 సందేహంబు – కొన్ని ప్రతులు.

138. 1. వినిపించున్ – ల. స; 2. బోధితముల్ – ఇ. ఈ. ఊ. ఐ. ఒ. ఓ. ల. వీ. స 3. కథలందీపించునే – ఒ. ఓ; పెలుచన్ – ల 4. నాక ప్రాప్తి ఔ. ఖ. ల.

139. తే. తత్త్వబోధంబు గలుగు నతండు నన్నుఁ,
దెగడ నేరఁడు నీవుభ్రాతృత్వసౌహృ
దమునఁ గర్మంబు విడుచు [1]టధర్మ వనిన,
పలుకు [2]ప్రియమ [3]జగన్న్యాయ [4]పథము గనుట.

140. సీ. వడముడియును నీవు వాయు[1] వాసవులశక్తులు ధరియించిన దుర్జయులరు
హరికరుణాతిశయమునఁ దత్తేజంబు మీయందుఁ దగ సంక్రమించి యుండు
మీరు సంగరశాస్త్రసారపారగులరు గాక [2]తత్త్వజ్ఞానఘనమతులరె
యనఁటికంబమునట్ల యనిరి నిస్సారత సంసార [3]మనఁగ [4]నిస్సంప్రబుద్ధు

తే.లది ప్రసిద్ధము విను తృష్ణ యడఁచి కర్మ,వృత్తి విడిచి నిరాలంబచిత్తుఁడైన
యాతఁడో సుఖ దోషదుఃఖాకరంబు, లగు ధనంబులు [5]గోరెడునతఁడో
చెపుమ.

141. ఉ. ఆదటఁ బూర్వశాస్త్రములయర్థము లారఁగఁ గ్రోలి తత్త్వసం
వేదసుధారసంబున చవిం జిరసౌఖ్యముఁ బొంద [1]నేర కి
మ్మేదిని నెందునుం దిరిగి మేలని కర్మ [2]మ యూఁది చెప్పుచుం
గా దని శాంతి యొప్పనిదిగాఁ జెడనాడుదు రల్పబోధనుల్.

142. క. విమల [1]జ్ఞానులు శమమును, దమమును ద్యాగంబు శాశ్వతప్రచురానం
దమునకు మూలము లంద్రు ని, జముగాఁగై [2] కొందు రవి ప్రసన్న
వివేకుల్.

---

139. 1. ట ధర్మమనిన - పెక్కుప్రతులు; 2 నిజము - ద 3 జగన్మాన్యపథము - శ ష. స; జగరన్యాయపథము - కొన్నిప్రతులు. అర్థము విచార్యము; ఛందస్సును సరిపడుట లేదు. 4. పదమునగుట - శ. ష. స. కొన్నిప్రతులు

140. 1. జంఖారుల - ద 2. దివ్యజ్ఞాన - ద 3. మునగని, ముగగని - అని పాఠములు; మునగని సంప్రబుద్ధు - ఆ. ఈ త. ద. ల 4. సంప్రబుద్ధి-ఇ. ఏ. గ 5. గోరెడియతడో - వీ. శ. ష.

141. 1. నేరికిన్ - కొన్నిప్రతులు 2. ముల్లెల్ల చెప్పుచున్ - అ ఉ.జె.గ.ట. డ. త. ప; మయాది చెప్పుచున్ — ఆ. ఈ ఒ. ఓ. ఖ ఘ. ద. బ. వీ. శ. ష; మచెల్లఁ జెప్పుచున్ - వా.

142 జ్ఞానముదపమును - అ. ఈ. ఔ. ఖ ఘ. త. బ. వీ. శ. ష 2. కొంద్రవియప్రసన్న వివేకుల్ వీ. శ. ష (కొంద్రవియ ప్రసన్న వివేకుల్ అని యవధారణార్థముగా గ్రహించుట వీరి మతమేమో).

143. వ. అనిన విని దేవస్థానుం డమ్మానవపతి కిట్లనియె.

దేవస్థానుం డను ముని ధర్మజునకు హితోపదేశంబు సేయుట

సం. 12-20-1

144. సీ. ధనము లుత్కృష్టంబు లనుధనంజయు మాట పాటిగాఁ గొనుము
సోపానభంగి
నున్నది మార్గంబు యోగసమారోహణమునకు దానన నడచి కాక
వడి [1]నుల్కిపడ నీకు వచ్చునే ధనసంగ్రహంబు భోగార్థకృతంబు దుష్ట
మగుటయుఁ గలదు యజ్ఞార్థకృతం బైన నదియ నిచ్చెన బ్రహ్మపదము
నొంద

తే. యజ్ఞపరిశిష్టధనభోగమాత్మకలఁక, యుడుపు నమ్మెయి
శమదమయుక్తి గలుగు
శమము దమమును దత్త్వవిజ్ఞానదములు, గాన దక్షిణాధిక
యజ్ఞకర్త వగుము.

145. చ. హరుఁడును [1]సర్వమేధ మను యాగమునం బ్రచురప్రకాశతం
బొరయఁగ వేడ్కఁ జేసె విధిపూర్వదిగీశముఖామరుల్ మహా
ధ్వరములఁ గాదె పేర్కొనుట ధాత్రి [2]సధర్మత నేలి యజ్ఞత
త్పరత వెలుంగరే నృపులు పార్థివముఖ్య మరుత్తముఖ్యులున్.

146. వ. వినుము దివస్పతి యడుగ బృహస్పతి[1] సన్మార్గ [2]నిర్దేశకుండై చెప్పిన
[3]మార్గంబు.

---

144. 1. నుల్కిపడ - వీ. శ. ష. పెక్కుప్రతులు; నుర్కిపడ - బ. సూ; నురికిపడ కొన్నిప్రతులు. కాని ఛందోభంగమగుచున్నది; నుర్కి పడ - వా.

145. 1. నశ్వమేధమను - అ. ఆ. ఎ. ఒ. ఓ. క. ఖ. ఘ.త. ద. న. ల శ. ఇచ్చట మూల మిట్లున్నది.
"మహాదేవ స్సర్వయజ్ఞో మహాత్మా। హుత్వాత్మానం దేవదేవోబభూవ.
12-20-12. చిత్రశాలాప్రతి
2. సమగ్రతనేవి - అ. ఆ. ఒ. ఓ; సమగ్రత - బ

146. 1. తి బ్రహ్మార్థంబుగా సన్మార్గ - ఐ. గ 2. నిదర్శకుండై - ఇ. ఎ. ఏ. క. న; దర్శకుండై దేశికుండై -అని పాఠములు 3. వాక్యంబులు-వీ. శ.ష. పెక్కుప్రతులు.

147. ఉ. కామము గ్రోధముఁ మనసుఁ గాడఁగఁ జాఱుట [1]మాన్పి యింద్రియ
స్తోమవిమార్గవర్తనము ద్రుంచుచు నెవ్వగ లేక రక్షణం
బేమర కెవ్వరిం జెనకి [2]యించుక [3]నొంపక లోక మేలఁగా
నా మహితాత్ము సర్వమహిమాతిశయంబును జెందు వాసవా.

148. వ. అనియె మఱియు నాకర్ణింపుము.

149. ఉ. కర్మము మేలు [1]నా విగతకర్మము మే లన రెండు నొప్పునే
కర్మఫలంబు నర్పితము గాఁ దగ నీశ్వరునందుఁ [2]జేఁత స
ద్ధర్మము గా కనంగ [3]వివిధంబగు ధర్మపథంబులోన మేల్
ధార్మిక[4]వర్య యేర్పఱుపఁ దా వశమే వగ బుద్ధి [5]గుందఁగన్.

150. ఉ. కావున సిద్ధ్యసిద్ధుల వికారముఁ బొందక ద్రోహ మెయ్యెడన్
వావిరిఁ జేయ కేలు భువనంబు భవత్కులధర్మ [1]రక్షివై
భూవరు [2]లిట్లు సేసి తుదిఁ బుత్రుల గద్దియలందు నిల్పి కా
దే వనవాసులై రి [3]దృఢదీప్తనిరంజన బోధసంపదన్.

151. వ. అనిన విని నిర్విణ్ణమానసుండై యున్న యన్నకు నర్జునుం డి ట్లనియె.

152. సీ. క్షత్రియ[1]ధర్మ[2]నిష్ఠాపరత్వంబున సమరంబు సేసితి శస్త్రనిహతిఁ
బూతాత్ములై రిపుల్ వోయిరి సద్గతి కమ్మెయి రాచకర్మ మ్మొనర్చు
విప్రునకైనను సుప్రశస్తం బది రౌద్రం బగుట బాలురకును దెల్ల
మైనను నిట్లుండు నార్యోక్తి నృపనీతి దురితంబు సేయునే యొరుఁడువెట్టఁ

---

147. 1. మాన్పి - కొన్నిప్రతులు; దూల్చి - ఔ 2. యేపక నొంపక - శ. ష; 3. నొవ్వక - ఉ. ఖ. ఘ. ణ.

149. 1. నాఁ గనునకర్మము - వీ. స; 2. శాంత సద్ధర్మ - ఈ. ఖ 3. విదితంబగు ధర్మ ఐ. ఒ. ఓ. ప. ల. శ. ష 4. వంద్య - ట 5. కందగన్ పొందగన్ అని పాఠములు.

150. 1. రక్షకై - వీ. శ. ష. స కొన్నిప్రతులు 2. విట్లడేలి - ల 3. దీప్తి - కొన్ని ప్రతులు.

151. 1. విషణ్ణ - వీ. శ. ష. పెక్కుప్రతులు.

152. 1. కర్మ - ఉ. ట. ణ 2. రక్షా - ఐ

ఆ. గుడువ నృపతిమాత్రకునకును [3]గాదన్నఁ గౌరవాన్వయాగ్రగణ్యుఁడైన
[4]నీకుఁ దగునె విడువు శోకంబు వజ్రస, న్నిభము గాదె నృపుల నెమ్మనంబు.

153. వ. అట్లుంగాక.

154. ఉ. వైరివధంబు నీకును నవశ్యముఁ జేయక పోవరానిదై
వైరులకుఁ భవత్సమరవాంఛన సద్గతి కేఁగఁ బాలిదై
చేరె విధాతృసంఘటనఁ జింతకుఁ గారణమేమి ధర్మవి[1]
స్తారవిదుండ వీ వకట ధైర్యసమగ్రుఁడ వై వెలుంగవే.

155. వ. రాజధర్మ[1]పాత్రంబై భవదాయత్తం బైన పూజ్యసామ్రాజ్యంబుఁ బరి
పాలించుచుఁ బుణ్యక్రియానుష్ఠానపరుండ వగుమని పలికిన మఱుమాట
వలుక కున్న యన్నరేంద్రునకు మునీంద్రవర్యుం డగు పారాశర్యుం
డి ట్లనియె.

156. సీ. అర్జునుపలుకు సత్యంబు సమీచీన [1]మార్యజనంబు గృహస్థధర్మ
ముత్తమం బని చెప్పు నుర్వీశ పశుపతు లాదిగా జీవుల కాశ్రయంబు
నృపులకు నది దక్కఁదపమును దమమును బ్రహ్మచర్యమును ధర్మములుగావు
ధనములఁ దనియుట యని కోహటించుట ప్రజల రక్షింపమి రాజకోటి

ఆ. కరయఁ బాతకంబు లంద్రు నీవక్కడ, వేద[2]చోదనాప్రవీణ మయిన
మనసు నేల [3]యి ట్లమార్గవృత్తికిఁ జొర, నిచ్చె దోపి ధరణి యేలు మనఘ.

157. క. నీ వార్యబోధితుండవు, గావే వర్ణాశ్రమప్రకారములు వినం
గావలయునె ధర్మంబులు, భూవరునకు దండనీతిఁ బోలం గలవే.

158. వ. సుద్యుమ్నుం డను ధరణీశుండు దండనీతిన కాదె యపవర్గంబు వడసె
ననుటయు నజాతశత్రుం డాసుద్యుమ్ను వృత్తాంతంబు విన వలతు నా
నతి మ్మనిన నమ్మహీపతి కమ్మునిపతి యి ట్లనియె.

---

3. గాదంద్రు - ణ 4 నీకునగునె - ఈ ఉ. ఒ ఓ ణ. త. ద. శ. ష

154. 1. నిస్తార విదుండవు - న. ప. బ. శ. ష. పెక్కు ప్రతులు.

155. 1. పార్జితంబై పూజ్య సామ్రాజ్యంబు - గ.

156. 1. మార్జవంబనఘ గృహస్థ - అ; మార్యసమ్మతము గృహస్థ - క. బ. 2. చోదిత ప్రవీణ - ఖ. గ. ఘ. ద. బ. వీ. శ. ష. 3. నిట్లమాన - అ.

పారాశర్యుఁడు సుద్యుమ్నచరితంబు ధర్మజునకుఁ జెప్పుట

సం. 12-24-1

159. క. విను శంఖుండును [1]లిఖితుం, డన నిరువురు విప్రవర్యు లన్నయుఁ దమ్ముం
డును గలరు బాహుదాతీ. రనివాసులు [2]ధర్మతత్పరమనోవృత్తుల్.

160. సీ. వారియాశ్రమ[1]ముల భూరిపుష్పఫలాభివృద్ధి నొప్పారెడి వివిధభూరు
హంబులు గల వొకయపుడు శంఖుండు గృహమ్మున లేకుండ ననుజుఁడచటి
కరిగి యం దొక ప్రూన నారఁ బండిన పండ్లు గని వేడ్కమైఁ
గోసికొని తినంగ

[2]నయ్యన్న యేతెంచి యనుజ యీఫలము లెక్కడియవి చెప్పు
నావుడును వార్చి

తే. ప్రణతుఁడై యిచ్చటివ యని పలికె లిఖితుఁ డాతఁ డనుమతి లేక
కోయంగఁ [3]దగునె
ప్రుచ్చిమియ కాదె యది పాప మచ్చుపడియె నృపతిచే దండితుండ వై
నీఁగి కొనుము.

161. వ. రయంబున రాజసన్నిధికిం జని భవత్కర్మం బుపన్యసించి దండించుట వేఁడు
మని పలికినం దెలిసి యట్లకాక యని లిఖితుండు సుద్యుమ్నుఁ గానం
బోయి నగరి వాకిట నిలిచినం [1]బ్రతిహారు లమ్మ[2]హాత్ము నరుగుదెంచుట
యమ్మహీపతి కెఱింగించిన నతండు సంభ్రమంబున సామాత్యుండై
[3]యాసంశితవ్రతుం డున్న యెడకుం [4]జని వినయంబు సేసి మీర లిచ్చటికి
[5]వేంచేసిన ప్రయోజనం బేమి యానతిండు మీ చెప్పినట్ల [6]చేసెద నని విన్న
వించిన నావిప్రవర్యుం డాతని కిట్లనియె.

---

159. 1. లిఖితుడునన - వీ. శ. ష. పెక్కు ప్రతులు. 2. ధర్మమార్గ రమణీయ మతుల్ - గ.

160. 1. ములో - శ. ష. 2. కని యన్నయే తెంచి యనఘ యీ - ఈ. ఔ. క. ఖ. ఘ. ట. ప. 3. నగునె - కొన్ని ప్రతులు

161. 1. ఫణిహారి - ఆ. ఈ. ఒ. ఓ. క. ఘ. 2. హాత్ముండరు గుదెంచుట - శ. ష. కొన్ని ప్రతులు. 3. సంశ్రిత - అ. క. గ. డ. ప. బ. ష. 4. విజయం చేసి-ల. 5. విజయం చేయుటకు ప్రయో - త. ద. ప. బ. వీ. శ. ష. సం. విచ్చేసిన - కొన్ని ప్రతులు. 6. చేయంగలవాడ - గ. ల.

162. ఆ. చెప్పినట్ల యేను జేసెద నని యొడం, [1]బడినవాఁడ వింకఁ బలుకు దిరుగఁ
గామి మఱవ కుండఁగా నీకు వలయుఁజుమ్మయ్య దండ [2]ధారకాగ్రగణ్య.

163. వ. అని యూఁది పలికి మద్గురుని యనుమతి లేక తదీయతరు ఫలంబులు గోసి
కొని యుపయోగించితి నది ముచ్చిమి ముచ్చుల దండించు తెఱంగున
దండించి నన్ను గత[1]కల్మషుం జేయుము రాజదండితునకు యమదండంబు
లే దని పెద్దలు సెప్పుదురు [2]నిన్నును దండధారణవై కల్యకిల్బిషంబు వొరయ
కుండ వలయు నని తేటపడనాడిన నమ్మాటలకు మనంబున విషాదంబునొంది
యమ్మేదినీవరుండు భూసురవరుం బ్రార్థించి.

164. ఆ. అనఘచరిత యిట్లు నను నియోగించుట యుడుగు మని యమాత్య
యుతము గాఁగ
భక్తి మెఱసి యెన్నిభంగులఁ జెప్పిన నియ్యకొనక యున్న
నెట్ట కేని.

లిఖితుండు సుద్యుమ్ననిచేత నికృత్తకరుం డగుట

సం. 12-24-19

165. వ. నిశ్చయించి సముచితదండనీతివ్రతశీలుం డగు నన్నరపాలుం [2]డమ్మహా
[3]ద్విజునిం గరయుగచ్ఛేదనంబున దండితుం జేసిన నతం డతని దీవించి మగిడి
చని శంఖునిం గని నికృత్తంబు లైన హస్తంబులు సూపి సమ్యగనుభూత
[4]దండితుండ నైతి ననిన నాతండు ప్రీతుండై.

166. తే. ధర్మ[1]మార్గ ముల్లంఘింపఁ దగదు గాన వలసె నిష్కృతి కులమెల్ల
వెలసె నీక

---

162. 1. బడితి గాననింక - ఉ. క. ణ 2. ధారణాగ్రగణ్య - కొన్నిప్రతులు

163. 1. కిల్బిషుంజేయుము - ఔ. ప 2. నన్నుదండ దారణ - శ. ప; నన్నుదండధర వైకల్యంబు - ప

164. 1. నెరిగి - ఈ ణ

165. 1. సమంచిత - కొన్నిప్రతులు 2. డాశంసితవ్రతుని - ఉ.ణ 3. బ్రాహ్మణుని - పెక్కుప్రతులు 4. దండుండనైతి - కొన్నిప్రతులు.

166. 1. మార్గంబు దప్పింప - గ

తమున సురమునిపితృతర్పణములు సేయు
మరిగి బాహుదాపుణ్యతోయముల నవఘ.

167. వ. వినుము.

168. తే. కల్లు ద్రావుట గురుపత్నిఁ గవయుటయును
విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయ[1]మైన
[2]మ్రుచ్చిలుటయును నివి గల క్రూర[3]జనులఁ
బ్రీతిఁ [4]బొందుటయును మహాపాతకములు.

169. వ. ఇమ్మహాపాతకంబు [1]లేనింటిలోన నెద్ది సేసిన నేజాతివాఁడును దండనీయుండ విశేషించి తస్కరుండు శారీరదండయోగ్యుండు రాజదండితులు సుకృతవంతుల భంగిఁ బుణ్యలోకప్రాప్తు లగుదురు నీ వమ్మహారాజుచేత దండింపం[2]బడుటం బుణ్యాత్ముండవును వంశోద్ధరణసమర్థుండవు నైతివి సంతోషింపుము పొమ్మనినం బోయి లిఖితుండు.

170. తే. బాహుదానదియం దవగాహనంబు సేయఁ బ్రభవించె నాతని చేతులపుడ
విస్మయం బంది యతఁడు వేవేగ వచ్చె,నన్నపాలికి మగుడఁ బ్రహర్ష మెసఁగ.

171. వ. వచ్చి యరుణకమలంబులం దెగడు తనకరంబుల జూపిన నతండు దీనికి నచ్చెరువడ నేల యిది మదీయతపోవిభవంబున దైవకృతంబైన విశేషంబు నీవు శుచివగుట దైవంబున కెక్కె సుద్యుమ్నుండును నీపుణ్యానుష్ఠానంబున నిజపితృవర్గసహితంబుగా నిర్మలాత్ముండయ్యె ననియె నట్లగుటం జేసి.

172. చ. జననుత నీవునుం దగఁ బ్రజాపరిరక్షణ మాచరింపు నీ
యనుజునిమాట వేదవచనార్థనిరూఢము రాజనీతి దం
డనమునఁగాని [1]ముండనమొడంబడ దెన్నఁడు [2]నార్యకోటియం
దును వగ దక్కు మేలు మిలఁ దుష్టిగఁ జేయుము మేటి జన్నముల్.

---

168. 1 ధనము – ఈ. ఏ. ఖ. ఘ. ల 2 మ్రుచ్చిమియు నివి గలిగిన – ఉ. ణ; మ్రుచ్చిలుటయును విన – ప. బ 3. మతుల – ఒ. ఓ 4. గూడుటయును – ల. శ. ష. కొన్నిప్రతులు

169. 1. లైదింటిలోన – కొన్నిప్రతులు 2 బడిన కతంబున – ఒ. ఓ

172. 1. ముండన మొడంబడదెన్నడు – ప. బ. వీ. శ. ష. కొన్నిప్రతులు; యొండున నొడంబడదెన్నడు – వా 2. శార్యకోటి – ప బ

173. వ. అని చెప్పి మఱియు నిట్లనియె.

174. సీ. అడవుల మీ రున్నయపుడు నీతమ్ములు వివిధమనో[1]రథావేశకలిత
హృదయులై యుండుదు రదయత వీరి నుపేక్షింప కిల యేలి యెల్లభోగ
ములకును భాజనంబులఁగా నొనర్పుము తురగమేధాదిక్రతుప్రయు[2]క్తిఁ
బరఁగుము వీరలు బహుయజ్ఞములు సేయువా రటమీఁద నిర్ద్వంద్వ[2]వృత్తి

తే. [3]వెడలెదవు గాక విను మేము వెఱ్ఱివార, మే మహీశ్వర నీమది మేలుగంటి
మతిధి సురపితృ విషయమునప్పు[4]చిక్కు గలిగియుండంగ నది నీకు గాదు గాని

175. ఆ. న్యాయశాస్త్రవేదియై యింగితాకార చేష్టలెఱిఁగి జనుల శిష్టదుష్ట
తావిశేష మరసి దండనీతి యొనర్చు పతికి నెల్లమేలుఁ బడయ వచ్చు.

176. క. అరి యాఱవపాలు గొనుచుఁ గరుణ గలిగి [1]ప్రజలఁ దండ్రిగతి మధ్యస్థా
చరణంబునఁ బాలించుట పరమపదముఁ జేర్చు విడువు భయసంశయముల్.

177. ఆ. ఇట్టివిధంబు గాక క్రొవ్వి కామక్రోధ [1]కలితచిత్తవృత్తిఁ [2]దొలఁగ నడచు
పతికి నగుఁ జతుర్థభాగంబు ప్రజ సేయు, పాపములఁ గులప్రదీపచరిత.

178. చ. క్రమమున[1]నైన శాత్రవుల గ్రందునసైనను జావఁజేత ధ
ర్మము విను పాపకర్ములగురాజులతోఁ దగసంధి సేఁతఁ దో
షము విభుఁ డుర్వి [2]యమ్ముకొని సంగరముం దొలఁగింపఁ [3]గూడునే
సమరజితావనీభరణశాలితఁ బోలునె [4]యొండు ధర్మముల్.

179. వ. కావున.

---

174. 1. వ్యథావేశ - గ. ల 2. యుక్తి - అ. ఐ ఒ. ఓ. త. బ 3. వెలసెదవుగాక - ప. బ. శ. ష 4. త్రిక్కు - ఔ. స

176. 1. జనుల - ప

177. 1. చిత్తవృత్తిదొడగి చేసినడచు - ప. బ. శ 2. గలుగనడచు - గ. ష

178. 1. నెట్టి - ఇ. ఊ. వీ. శ. ష; నేని - ప. బ. కొన్నిప్రతులు 2. యోమికొని - ఉ. ణ. స; యేలుకొని - ల 3. కాడిమే - ఐ. ఖ. ఘ 4. మేటిధర్మువుల్ - అ.

180. క. పోరుడుగను సమకూరద కౌరవపతితోడ సంధిగావింపమి హిం
సారుచి నైతి ననుట యవిచారత నృపవంశ[1]కలిత[2]జని యగు నీకున్.

181. శా. భూవిస్తారము నాక్రమించి ప్రజలం బ్రోవంగ దండింపనుం
గావఁ నేర్చి మఖక్రియల్ నడపి సంగ్రామాగ్ని కాజ్యాహుతుల్
గా వైరిక్షతజంబు వ్రేల్చి తను[1]షంగక్షేపకుండై హయ
గ్రీవుం డుత్తమసిద్ధిఁబొందె రణ [2]ముల్ గీడే నృపశ్రేణికిన్.

182. వ. [1]సంగరంబునం జంపుటయుం జచ్చుటయును బ్రజాపరిపాలనంబును దగిన తెఱంగున దండించుటయును నుత్తమక్షత్రధర్మంబులు గావున హింసవలని శంక విడిచి యాన్వీక్షకీ త్రయీవార్తాదండనీతు లనురాజవిద్యలయందును బ్రవీణులగు సహాయులతోడం గూడి సర్వవ్యవహారంబులు నిర్వహింప నిర్వాణం బనతిదూరం బగుఁ గలంక దక్కు మని [2]పలికె సకలలోకగ్రాహ్యవచనుం డగునమ్మహాముని యిట్లు సెప్పం దెలివొందక యున్నధర్మనందనుం గనుంగొని పురందరనందనుం డుల్లంబునం గోపంబు గదుర మొగంబునం దోఁపనీక యుండె నప్పాండవాగ్రజుం డత్తపోధన[3]వర్యువదనంబునం జూడ్కి నిలిపి నిభృతంబుగా నిట్లనియె.

183. క. పతులు మృతులైనఁ బొగిలెడు సతుల విలాపములు శోకసంతాపంబు
త్థితముగఁ జేయఁగ నే వసు, మతి యేలిన కలచుకలఁక మానునె బుద్ధిన్.

184. వ. అనుటయు నమ్మునివరుం డతని కి ట్లనియె.

185. సీ. దుఃఖంబుఁ బొమ్మని [1]త్రోవ సుఖంబు రమ్మని తెచ్చికొన వశమయ్య వానిఁ
దొలుబామునందలి దుష్కృతంబును సుకృతంబు హేతువులుగఁ
[2]దగిలి[3]చేయుఁ

---

180. 1. విదిత - గ; తిలక జయమగునీకున్ — బ 2, జనివగునీకున్ — శ. ష

181. 1. సంగక్షేప - పెక్కుప్రతులు 2. ముల్గ్రిడల్ నృప - వీ. శ. ష

182. 1. సమరంబున - పెక్కుప్రతులు 2. పలుక - వీ. శ. ష. కొన్నిప్రతులు.
3. సత్తము - ప. బ. వీ. శ. ష

185. 1. త్రోచి - ద. బ. శ. ష 2. దవిలిచేయు - కొన్నిప్రతులు 3. చేరు ఘ.

బురుషునికాలంబు దిరములు[4] గా వవి పొరిఁబొరి వచ్చుచుఁ బోవుచుండు
నర్థముల్ దుర్బుద్ధికై నను సిద్ధించు నగుకాలమున నార్యులయ్యుఁగాని

ఆ. కాలమున ఘటింపఁగా[5]నేర వనిలవ,ర్షాతపేందురుచులు నధిపకాల
కల్పితములు మంత్రిశిల్పౌషధంబులు, మేలుసేఁత కాల[6]కీలితంబు

186. క. కమలంబులుఁ దొవలు వికా,సముఁ బొందుట లతలుఁ దరులు
సకుసుమఫలభా
వముఁ బొందుట పశులును మృ,గములును మద[1]కలము లగుట
కాలకలితముల్.

187. వ. మఱియు జననమరణంబులును హానివృద్ధులును లోనుగా సకలంబును గాలాధీనంబ కావున నీకు శోకింపం బనిలేదు తొల్లి సేన[1]జిత్తను మానవపతి పుత్రమరణ శోకార్తుండై యురడి తనలోనన తెలిసి సజ్జనసన్నిధి నుపన్యసించిన వాక్యంబు [2]లాకర్ణింపుము.

-: పారాశర్యుఁడు ధర్మజునకు సేనజిత్తువాక్యంబు ఉపన్యసించుట :-

సం. 12-26-13

188. సీ. తారు గొందఱకు బాధకు లయి నడచుట పరులచే బాధలఁ బడుట గలుగు
నివి కాల[1]భావ్యంబు లెఱుక కల్గిన నొరుఁ బఱిచితి నొరులచేఁ బడితిననుచుఁ
బురుషుండు ప్రియశోకముల బొందఁ డర్థదారాపత్యబాంధవహాని కాత్మఁ
గుందంగ నడలుట మందబుద్ధిత్వంబు వగఁ గీడు మానునే వలవ దడల

తే. శోకభయకారణంబులు లోకమున న,
నేకములు దానఁ దలసూపు శోకములకు
భయములకు బుద్ధి నెడయూఁడు పండితుండు
మూఢుఁ డవి త్రోవ[2]నేరండు మునుఁగు వగల.

---

4. గాదవవీ - ల 5. నేరరనిల, నేరదనిల - అని పాఠములు 6. లీలఁదలప - క. బ. ల. శ. ష

186. 1. యుతము - వీ. స

187. 1. జిత్తుండను - కొన్నిప్రతులు 2. లుగలవవధరింపుము - ఆ

188. 1, భోగ్యంబు, బాధ్యంబు - అని పాఠములు 2. నేరక మునుగు - కొన్నిప్రతులు

189. క. వినుడీ సుఖమును దుఃఖము ననిత్యములు గాన వానియాగమకాలం
బున ముదమును శోకము మొగ కొనమి[1]యు చు మ్ముఅవు శాంతి
గోరుజనులకున్.

190. తే. మూఢతమబుద్ధులగువారుఁ బ్రౌఢతమవి, వేకు[1]లును సుఖులట్టులుగాకకొంత
ప్రజ్ఞ గలవారలై యపప్రతిభులైన జనులు దుః[2]ఖార్తు లగుట
నిస్సంశయంబు.

191. వ. అనియె నాసేన[1]జితుం డుదాత్తవివేకనిరూఢుం డతని వచనంబులు విద్వ
దాదరణీయంబు [2]లిందలి యర్థంబు నీచిత్తంబున నలవరింపుము వగయుజ్జ
గింపు మని వెండియు.

192. తే. వర్ణముల నాశ్రమంబులవలను మెఱసి, యరసి చక్కని[1]తెరువున నరుగఁజేసి
ధరణి పాలింపు సముచితదండధరణ, మాచరింపుము నీకిది యర్హవృత్తి.

193. క. దివికింజని ను నెవ్వని వివిధగుణము లఖిలజనులు వినుతింతురు వాఁ
డవనీశ్వర సత్పురుషుం,డవునని కయికొంద్రు బుద్ధి నార్యజనంబుల్.

194. వ. కావున సకలజనహృదయప్రియహితంబగు పృథ్వీపరిరక్షణంబు నీకుం గుల
ధర్మంబై కర్తవ్యం బగుట [1]యుఅవుగాదె యనినయమ్మునీంద్రునకు
నమ్మనుజేంద్రుం డిట్లనియె.

195. తే. మఱవ వచ్చునె నా కభిమన్యుద్రౌప,దేయులను గర్ణు
మత్స్యభూనాయ[1]కుండు
ద్రుపదనృపతియు ధృష్టకేతుండు మానసమునఁ బాయుదురే యెట్లు
శాంతిగలుగు.

---

189. 1. యురువుసూవె (జువ్వె) శాంతి - కొన్నిప్రతులు
190. 1. లగువారు సుఖులు - ఔ. ప. వీ. శ. ష 2. ఖాత్ములగుట - కొన్నిప్రతులు
191. 1. జిత్తుండుదాత్త - శ. ష. కొన్నిప్రతులు; జిత్తుడుదాత్త - కొన్నిప్రతులు
2. లిందరి యర్థంబు - కొన్నిప్రతులు
192. 1. తెరువుల - కొన్నిప్రతులు
194. 1. యుచితంబకాదె - అ. త; యురువుకాదె - కొన్నిప్రతులు.
195. 1, కులను - క. ప. వీ; కులును - శ; కునిని - అ. ఒ. ఓ. గ

196. సీ. తొడలపై నర్మిలి నిడికొని నన్నుపలాలించుచుండు బాల్యమున నట్టి
భీష్ముని జంపితి బీభత్సభల్లముల్ దనువు[1] సెక్కంగ నాతఁడు శిఖండిఁ
[2]జూచుచు నుండుటఁ జూచితి నది యుల్ల మలమటఁ బెట్టెడి నట్లు గాక
యాభంగినున్నప్పు డాతఁ డాద్రుపదజు నేయమి దలఁచిన నెరియు మనసు

తే. పరశురాముని నోర్చినబల్లిదుండు కాశిరాజకన్యకలకుఁగాఁగఁ బుడమి
నరపతుల నెల్ల గెలిచినబిరుదు[3]గలన,నాఅడియ పడు టూహింప
నడలు గదురు.

197. ఆ. అల్పకాల[1]భోగ్యమైనరాజ్యమునకుఁ గా ననల్పకీర్తిఘనుని [2]జరఠ
సింహకల్పు వంశశేఖ[3]రజన్ముఁ [4]ద్రుంచితి మనంబు వగలఁ [5]జివుక కున్నె.

198. మ. జనసంపూజ్యపదారవిందుఁ డగునాచార్యుండు శోకించి నం
దనుచో ప్పారయ [2]వేఁడి పెద్దయు ననుం దా నమ్మి యర్థింపఁ జా
వనివానిం గరిచావు బుద్ధి నిడి యశ్వత్థామ నచ్చెఁ నిజం
బని యే బొంకితి మేదినీభరణ మర్హంబే గురుద్రోహికిన్.

199. ఆ. రాజ్యలాభలోభరతుఁ[1]డయి కడుఁ బాపమైన బొంకుమాట లాడి గురునిఁ
గూల్ప [2]నేర్చినట్టి క్రూరాత్ముఁడేగతిఁ బోవువాఁడు సెపుమ బుధవరేణ్య.

200. క. భ్రాత మహాత్ముఁడు గర్ణుం డాతనిఁ జంపించి యేలు నవనీరాజ్యం
బాతురత సేయుఁగాక,సుఖాతిశయము మతికి నొసఁ [1]గునయ్య మునీంద్రా.

---

196. 1. ననాటనాతఁడు – ఉ. ణ. శ.ష 2. జూడకుండుటయును జూచితి – వీ.శ.ష; జూడక యుండంగ జూచితి – అ. ఆ. ఈ. ఒ. ఓ శి. మగడు – ఒ. ఓ. గ. వీ. స; మగని నారడియపోక యుహింప – ప. బ. శ.

197. 1. భోజ్యమైన – అ. త; భాగ్యమైన – ద. 2. భీ. ష్మ – గ. వీ: చండ– ఆ. ఉ. ణ 3. రు భీష్మ – ల. శ. ష. 4. జంపుట మనంబు వగల బొగులకున్నె – క. 5. చెందకున్నె – అ. ఘ. న. బ.

198. 1. వెండి పెద్దయు – ష.

199. 1. డ నై – వీ. శ. ష. 2. నోర్చినట్టి – పెక్కుప్రతులు.

200. 1. గదయ్యె – అ

201. చ. కడిఁదిమగండు కుంభజుఁడు గానఁగ [1]నొడ్డినమంటవోలె నుం
డెడిమొనఁజూచి చూచి యిది[2]డెప్పర మన్వగలేక[3]పంచితిం
గొడుకుఁ జొరంగ నత్తెఱఁగు క్రూరత [4]సైఁప సుభద్రయట్లుఁ గ
వ్వడిక్రియ నేర్తురే యొరులు వల్లభుఁ డేలగు[5]నట్టిఁ దుర్విధిన్.

202. చ. అడ లెదఁబొందఁగా దగనియట్టిది ద్రోవది మేరుకల్పులం
గొడుకుల నేవురన్ [2]జముఁడు గొన్న నలందురఁ జూడనేర్తునే
పుడమి గిరీంద్రపంచకము పోయినఁ బాడఱినట్టులున్న య
ప్పడఁతుక యెట్టులోర్చు గృహభారము నెమ్మది నిర్వహింపఁగన్.

203. క. ప్రాయోప[1]వేశమున [2]ని, క్కాయంబు దొఱంగు తలఁపు గదిరెడి సంతా
పాయత్తచిత్తున [3]కటక, టాయని పోనిండు నను దృఢవ్రతయుక్తిన్.

204. వ. అని పలికి బంధుమరణశోకవ్యాకులుం డయి యున్న యన్నరనాథవరే
ణ్యుతో నమ్మునినాథవరేణ్యుం డిట్లనియె.

205. ఆ. ఇట్లనంగఁ దగునె యిమ్మెయి నడల నీ,యట్టిధైర్య[1]ఘనున కగునె యనఘ
బుద్ధి సెప్ప వలసెఁ బునరుక్తభాషలఁ జెవులు మరియుఁగూడఁజేర్చ వినుము.

206. తే. పొదలుఁ దఱుఁ గుటకై పొడ[1]వొదవుఁబడుట,కై కడుంజేరుఁ బాయుటకై
జనించుఁ
బొలియుటకునై సుఖంబులఁబొందు దుఃఖ, మొందుటకునై పదార్థము
లెందు నధిప.

---

201. 1. నొట్టిన – ఆ. ఇ. ఊ. డ. స, 2. దెప్పరమన్ – కొన్నిప్రతులు, 3. పుచ్చితిన్ – గ; 4. కోర్చి – అ; కోర్వ – గ; సైప – శ. ష (అర్ధానుస్వార రహితరూపము) 5. కట్టి దుర్విధిన్ – స.

202. 1. అడలది – శ. కొన్నిప్రతులు; అడలెద – ష; అడలడి – వా 2. మృడుడు గొన్న – ఐ.

203. 1. నంబున – త. న. స. కొన్నిప్రతులు. 2. నీకాయము పేక్షించుతలపు – ఉ. ట. ణ; కాయము వెళ్ళించుతలపు – ద. 3 కునకటా – కొన్నిప్రతులు.

205. 1. ధనుని – కొన్నిప్రతులు.

206. 1. వెదుగు – బ. వీ. శ. ష. స.

207. ఉ. మిత్రుల[1]చేతలన్ సుఖము మేకొను నంటయుఁ జెందు దుఃఖముల్
శత్రులచెద్దు నంటయును [2]సన్మతి దా ధనమూల మంటయున్
గోత్రవరేణ్య భోగములకున్ ధనముల్ గరణంబు లంటయుం
జిత్రచరిత్రుఁడై నవిధిచేష్టదొఅంగిన [3]నీటిప్రాలగున్.

208. వ. కావున నెవ్వగ నొందం బనిలేదు.

209. ఆ. ధాత [1]నిన్ను నేమి ధర్మంబు నడపుట, కై సృజించె దాని [2]నాచరించి
యుండు [3]నీవు నీక యొడయుండవే ధాత్రి, [4]నోదితప్రవర్తనుఁడవు గాక.

210. వ. అని పలికి యప్పారాశర్యుండు వెండియు నిట్లను విదేహరాజగు జనకుండు
వివేకపరిపాకంబు నొందక మున్నొకసమయంబున బంధువియోగంబు
వాటిల్ల విషాదంబు నొంది గృహంబు దొఅంగి వెడలువాఁడయ్యె నట్టియెడ
నతని పాలికి నళ్మకుం డనువిప్రవర్యుండు వచ్చిన నవ్వసుమతీపతి సముచిత
ప్రకారంబుం బూజితుం జేసి.

-:జనకున కళ్మకుండు సెప్పిననీతి వ్యాసుఁడు ధర్మజునకుఁ జెప్పుట:-

సం. 12-2-82

211. తే. అర్థములు బంధువులుఁ గల్గినపుడు తద్వి, యోగమైనట్టియెడను మర్త్యునకు నెద్ది
తలఁపుమై నున్న మదవిషాదంబు లడర, కుండుఁ జెప్పవె యది కృపాయుక్తి నవఘ.

212. వ. అని యడిగిన నాతం డిటనియె.

---

207. 1. చేతలన్ — పెక్కుప్రతులు; చెద్దులన్ — వా, 2. సమ్మతి — ఏ. ఒ. ఓ. ఔ ట. బ. వీ. శ. ష, 3. నిట్టివేలగున్ — కొన్నిప్రతులు.

209. 1. నెమ్మి నిన్ను — ఉ. ణ. 2. నాదరించి — ఇ. ఊ. గ, 3. నీకు నీవ — పెక్కుప్రతులు. చోదితప్రవర్తిజుడవు — స. అర్థము విచార్యము; చోదిత — కొన్నిప్రతులు.

213. సీ. దుఃఖంబు సుఖమును [1]దోడివ సంపారమునకుఁ దద్వశగతిఁ బోవునరుని
యాత్మ నంబుదము గా డ్పపహరించినవిధంబున నవిసెఱుచు [2]నేపున సుఖైక
[3]భాగియు [4]దుఃఖైకభాగియు లేమి లోకంబునం దెలియంగఁ గనుట మందు
వానికి విను [5]జర రా నీక త్రోవంగఁ జావక యుండ వశంబె జలధి
తే. వలయ [6]వేష్టితక్షితి నేలువానికైన, నధిప యెద్ది వాటిల్లిన ననుభవించు
నపుడు ప్రాప్తవ్యమిది యని యంతరంగ, విభ్రమము లేక యునికి వివేక
సరణి.

214. క. నరవర సరసాన్నంబులుఁ బరిమళ [1]సద్వస్తువులును బరమశయనవి
ష్టరములుఁ గారాధీనత, నరుఁబొందుం బాయు వాని నమ్మమియ[2]యుఱున్.

215. చ. వల నధికంబుగాఁ గలుగు వైద్యులు శాస్త్రము లభ్యసించి మం
దుల నొడఁగూర్ప నేర్చి తనుదోషము లారయు బుద్ధి గల్గి యా
ర్తులకుఁ జికిత్స [1]సేసెదరు రోగము వాయమి లేదె వారు రో
గులగుట గానమెట్లు ప్రతికూలవిధిన్ నరునేర్పు [2]ద్రోచునే.

216. సీ. సద్వంశజన్మంబు సౌందర్యమును బలంబును సుభగతయును భోగములును
భవితవ్యతానురూపం [1]బులు పేదలై [2]పెంచుట కలయంగఁ బెల్లు పుట్టు
దురు ప్రజలెంతయు సిరిగలవారు గోరంగఁ బుట్టరు దరిద్రపుజనంబు
[3]లాఁకటం దిని జాలు నటిగించుకొందురు భోజ్యసంపన్నులు భోజనంబుఁ
తే. బూర్ణముగఁ జేయఁజాలరు భూపవర్య, వెలఁది జూదంబు పానంబు వేఁట
యతిని
[4]షేవితములు గాఁదగ దని చెప్ప వినుచు, వలను గలవారచెడుదురు వానివలన.

---

213. 1. దొడరగసంసార – ష; దొడిదొడి – శ; దోడిద–గ. త. 2. నేర్పున సుఖైక–కొన్నిప్రతులు, 3. భోగియు – అ. ఉ. ఐ. క. గ. డ. ణ. ప బ, 4. లేమినిబరగు దుఃఖంబు లోకంబు – ఒ. ఓ, 5. ముతద్ద్వంద్వంబు ద్రోవంగ – అ, 6. వేల్లిత – కొన్నిప్రతులు.

214. 1. మృదువస్తువులును – ఐ, 2. దగున్ – అ. ఒ. ఓ.

215. 1. సేయుదురు – క. బ. ల. వీ. శ. ష, 2. ద్రోచునే – కొన్నిప్రతులు.

216. 1. బుల – కొన్నిప్రతులు; బులఁబేద – శ. ష, 2. పేర్పుట కలయంగ – అ. ఇ. ఉ. ఊ. ఎ. ఏ. ణ, 3. లంగదదిని – అ. డ, 4. షిద్ధములుగాగ దగదనిచెప్ప – వీ. శ. ష; షిద్ధములుగాన తగవని – ఒ. ఓ. ఘ. స.

217. వ. అట్టివి దైవకృతంబులు గావున నిష్టానిష్టప్రాప్తులకుం గారణంబులు గనికొన లేవు బాంధవలాభంబును [1]దద్వియోగంబును [2]వఱదం గాష్ఠంబులు సంగతం బులై పదంపడి [3]పాసినచందంబు.

218. తే. మాతృపితృదారపుత్రకభ్రాతృశతస, హస్రకంబులు [1]సంసృతి ననుభవింపఁ బడియె [2]నిందులో నెవ్వరి కడలువాఁడు, నరుఁడనిత్యత [3]యూహించు టరయ నుఱవు.

219. క. జననజరామరణగ్రా, హ [1]నిబిడకా [2]లాబ్ధిమగ్న మని జగము నెఱిం గినవాఁడు ధర్మవర్తన, మున నుండుం జింత దక్కి భూపవరేణ్యా.

220. క. తన [1]యొడ లెర వనినను మను, జునకును బంధుతతి [2]సతమె శోకించిన వ చ్చునె చచ్చినజంతువు నె,మ్మన మధికము నొచ్చుఁగాక మహిత [3]వివేకా.

221. ఉ. కావున నెవ్వగల్ విడువు గైకొను మాత్మకులార్హకర్మసం
సేవనతత్పరత్వము విశిష్టజనంబులసంగతిన్ భవ
ద్భావము కల్మషంబు దెగఁ [1]బాచి [2]శుచిత్వముఁ బొందు లోకసం
భావిత [3]కీర్తి వయ్యెదు నృపాలక నాపలుకూఁదు [4]పాటిగాన్.

222. వ. అనుటయం దెలిసి జనకుం [1]డమ్ముని నామంత్రితుం జేసి నిజకర్మతంత్ర [2]నిర్వ హణంబునకై గృహంబున నిలిచె నీవు నట్ల యుమ్మలికం బుజ్జగింపు ముత్త మశాస్త్రసరణి[3]సాధితంబైన భూవలయంబుఁ బాలింపుము తక్కటితలంపులు

---

217. 1. నందుల వియోగంబు — అ. ఇ. ఊ. ఏ. ఐ. న, 2. వరుతంగాష్ఠంబు — ఆ. ఇ, 3. పాసిచనినచందంబు, పాసిపోయిన చందంబు — అని పాఠములు.

218. 1. సంప్రీతి — కొన్నిప్రతులు, 2. నందెవ్వరికినని యడలు — ప. పీ, 3. యూహింపుడరయు — ఆ. ఆ; యూహించుడరయు — కొన్నిప్రతులు.

219. 1. నిభృత — ఆ. ఇ. ఊ. న, 2. లాగ్ని — కొన్నిప్రతులు. (పాఠము రూపకోచితముగాలేదు.)

220. 1. తను వసత్యమను నమ్మను — అ. 2. నిజమె — ఉ. ఔ. ట. ణ. న, 3. విచారా- పీ. శ. ష.

221. 1. బాసి — కొన్నిప్రతులు, 2. సుఖత్వము — స. కొన్నిప్రతులు, 3. వృత్తి వయ్యెదు — పెక్కుప్రతులు, 4. పాడిగన్ — శ. ష. స. కొన్నిప్రతులు.

222. 1. డమ్మకుని — ల. కొన్నిప్రతులు, 2. నిర్వాహంబు — శ. ష, 3. భాసితంబైన- కొన్నిప్రతులు.

దక్కుమని పలికిన విని పలుకకున్న యగ్రజుం జూచి సవ్యసాచి జనార్దనుతో ని ట్లనియె.

223. క. బహుబంధుమరణశోక
ప్రహతవివే [1]కమయి ధర్మరాజునకు మనో
మహిమ వికలమయ్యెం బర
మహితవచో [2]వృత్తిఁ దేర్పు మహితవిచారా.

224. వ. అనిన నచ్యుతుండు పాండవాగ్రజుఁ జేరంజని యభివందనం బాచరించి యతని కరంబు వట్టికొని వదనంబు విరిదమ్మిచందంబు నొంద మధురాక్షరవిన్యాసం బుగా ని ట్లనియె.

225. మ. పురుషవ్యాఘ్ర మనంబు గుంద వగలం బొందంగ నీ కేల సం
గర కేళిన్ భవదీయబంధు లతిలోకంబైన [1]తెం పొప్పఁ బో
యిరి నాకంబున కట్లుగాక [2]కలగాదే రాజవృత్తంబు దా
నరయన్ రాజుల యేల యేజనులు నిత్యాయు [3]ర్ధనుల్ సెప్పుమా.

226. వ. అని పలికి వెండియు.

227. తే. తొల్లి సృంజయుఁడను మహీవల్లభుండు
పుత్రశో [1]కాతురత్వంబుఁ బొందియున్న
నుపశమంబుగఁ [2]బ్రాక్తనన్నృపులఁ జెప్పి,
తెలిపె నిమ్మోని యంతకుబలిమికలిమి.

228. వ. అని [1]యెఱింగించి నారదుం జూపి యిమ్మహాత్ముం డట్లు మరుత్తసుహో త్రాదులగు రాజులపరమోత్కృష్టకర్మంబులును [2]నట్టివారికిం గాల [3]వశత్వం

223. 1. కుడగుధర్మ — ఒ. ఓ. 2. యుక్తి — ఘ.

225. 1. తెంపొప్ప — శ. ష. స. పెక్కుప్రతులు; పెంపొప్ప — వా, 2. వలదేరాజైక — ట. శ. ష (యతిభంగము), 3. ర్ధనుల్ సెప్పుమా — పి. శ. ష. స. పెక్కు ప్రతులు; ష్యులేసెప్పుమా — వా.

227. 1. కామయత్వంబు — బ. శ, 2. పూర్వంపున్న — క. ట. శ. ష.

228. 1. యగ్గించి — అ. ఆ. ఇ. ఊ. కొన్నిప్రతులు, 2. నెట్టివారికిం — క. న. శ 3.వశతం బొందకుండ — కొన్నిప్రతులు.

బునం బొందకుండ రామియుం దెలియ నుపన్యసించిన వాక్యంబు లభిమన్యు మరణశోకవ్యాకులుండ వగు నీకుం దాపోపశమంబుగాఁ గృపాతిశయం బునం బరిపాటి వీరలు సెప్పి రని పారాశర్యమునీశ్వరు [4]నిర్దేశించి వీరివచనం బుల యేనునుం జెప్పెద నాకర్ణింపు మని యి ట్లనియె.

-: ధర్మరాజునకుఁ గృష్ణుఁడు షోడశరాజులచరిత్రంబులు సెప్పుట :-

సం. 12.29.16

229. సీ. సంవర్తుఁడను[1]మహాసంయమి దేవతా
గురుతోడియీాసున నరుగుదెంచి
పూని యుపద్రష్టయై నడపంగ హి
మాచలపాదంబునందు శక్ర
వరుణప్రభృతులై నసురలు మహామునీం
ద్రులును సహాయులై [2]మెలఁగుచుండ
శాలాప్రముఖభవ్యసాధనమ్ములు గన
కమయంబులుగ వస్త్రకాంచనాఢ్య
ఆ. దధిపయఃఫలాదితర్పణద్రవ్యస,
మృద్ధి సకలజనులుమెచ్చఁ బెక్కు
లధ్వరములుసేసె నట్టిమరుత్తుండు,
నిత్యపదవి [3]నుండ నేర్చెనయ్య.

230. సీ. సన్మార్గమున రాజ్యసంపదనొంది భూ
సురపూజలొనరించి సువ్రతముల
బృందారకులఁ బ్రీతిఁబొం [1]దింపఁ దనకర్థిఁ
బర్జన్యుఁ డేఁటేఁటఁ బసిఁడివాన

4. 4. నుద్దేశించి – అ. ఆ. న. ల. శ. కొన్నిప్రతులు.

229. 1. రాజసంయమి – అ. త. ఇచ్చట మూలము "సంవర్తోయాజయామాసయ వీయాన్ సబృహస్పతేః" 12–29–11. చిత్రశాలా ప్రతి సంవర్తుడు యాజ్ఞికుడగుటచే రాజసంయమి అనుట ఉచితము కాదు. 2. వెలుగుచుండ – ప. బ. వీ.శ. ష. 3. నొంద, బొంద – అని పాఠములు.

230. 1. దించి తన – కొన్నిప్రతులు.

కనకమయములైన కర్కటరుషనక్ర
కూర్మచయముతోడఁ గురియుచుండ
నయ్యర్థమెల్ల ధనార్థులకిచ్చుచుఁ
గురుజాంగలంబునఁ బరమనిష్ఠ

ఆ. నశ్వమేధముఖములైన రాజార్హాయ, జ్ఞములు పెక్కు సేసి సకలజనులు
పొగడునట్టిపాటనెగడె సుహోత్రుఁడ, విభుఁడు దెగియె ననుట వినమె
యధిప.

231. సీ. కాంచనాలంకారకాంతంబులై రూఢికెక్కినగజములు పెక్కువేలు
జవసత్త్వరూపాదిసకలగుణములఁ బెం [1]పెసఁగినహయము లనేకలక్ష
లమ [2]లినస్వర్ణమయములగుకొమ్ములం గొమ [3]రారుపశువులు గోటు లూర్జి
తాంగకవిలసదజా [4]వికంబులు గణనాతీతములు గన్య లప్రమేయ

ఆ. [5]లఖిలరత్నవిరచితాభరణంబు ల, నల్పములు మహీసురావళులకు
నిచ్చిచేసెఁ గ్రతువు లెన్ని యేనియు నంగుఁ,డతఁడు[6]నన్యలోకగతుఁడుగాఁడె

232. సీ. ఏడుదీవులయందుఁ గ్రీడాగతులఁ దనరథము చరింప నరాతు లనఁగ
వినియు నెఱుంగక విభవమార్జించుచోఁ బ్రజల నొప్పిం [1]పని పరమపుణ్య
కర్మంబునకు మెచ్చి గారవంబునఁ దన కక్షయసాధనము ఫాలాక్షుఁడొసఁగ
నశ్వమేధములు జాహ్నవిపొంత శిష్టజనాకీర్ణములుగఁ బె క్కాచరించెఁ

ఆ. దారకములు వృష్టిధారలు లెక్కింప, వచ్చుఁగాని యతని యిచ్చుగోవు
లెన్నఁగొలఁదిగాదు సన్నుతిపాత్రమా, శిబికి నుర్వి నునికి సేల్లె [2]సెట్లు.

233. సీ. యౌవనంబునఁ దప మాచరింపఁగఁ దండ్రిపంపున నరిగినపెంపుకలిమి
సేతువుజలధిఁబ్రఖ్యాతంబుగానొనర్చిన మర్త్యలోక [1]పావనవిభూతి
త్రైలోక్యకంటకు దశముఖ బంధయుక్తంబుగాఁ జంపినకలితనమ్ము
బాలురమరణంబు [2]వాటిల్లకుండంగఁ జేసినయత్యంతచిత్రమహిమ

---

231. 1. పలరిన – ఘ, 2. ల సువర్ణ – ప. బ. వీ. శ. ష. స; రిసువర్ణ – కొన్ని ప్రతులు. 3. రైన – కొన్ని ప్రతులు 4. దికంబులు – కొన్నిప్రతులు; నీకములుగణ – ఈ. ఏ. ఒ. ట. ఖ. గ, 5 మఖిలరత్న – అ. ఆ. శ. కొన్నిప్రతులు, 6. పుణ్యలోక – ఆ. ఈ.

232. 1. పమిఁబరమ – ట. శ. ష, 2. నయ్య – అ.

233. 1. పాలన – ఆ. క. స, 2. పాటిల – కొన్నిప్రతులు,

ఆ. గలిగి యశ్వమేధములు మున్నుగా ననే, కాధ్వరములొనర్చి యఖిలజనులఁ
దల్లివోలె నరసి దశరథరాముండు, [3]కాలవశతనొందెఁ గాదె యధిప.

234. సీ. పూర్వవంశ్యులఁగావఁబూని వియద్గంగ నవని భాగీరథియనఁగఁ బఱపి
శక్రుండు మెచ్చఁ బరాక్రమంబునఁ బేర్చి యప్రతిహతముగ నశ్వమేధ
యాగంబు లొనరించునప్పుడు [1]వేయువేలరథంబులందుఁ గన్యల నలంకృ
తలఁ జేసి యునిచి రథంబు రథంబున కిభములు నూఱునూ [2]ఱేసి యేనుఁ
తే. గేనుఁగునకు గుఱ్ఱములు వేయేసి [3]పాటి, హయముహయమున కట్ల
గోచయ మమర్చి
భూరి [4]భూరియుతంబుగ భూసురులకు, నొసఁగినట్టి భగీరథుం డున్నవాఁడె.

235. సీ. అర్థి విశ్వావసుం డాదిగాఁ గలుగు గంధర్వులు హృద్య [1]వాదన మొనర్ప
నప్సరోనికురుంబ మాటలుఁ బాటలు నై వినోదింపగ నమరగణము
బహువిధాలంకారభంగుల [2]విన్నాణువులు సూప దివ్యమునులు నుతింప
మనుజలోకంబెల్లఁ గనకాన్నవస్త్రభూషణదానములఁ దృప్తిసనఁగ నశ్వ
ఆ. మేధసమితిఁ జేసి [2]మెప్పించె నింద్రుని, శతతమాధ్వరమున నతఁడు హయము
నాసపడిన నిచ్చె నాదిలీపునిఁజూపు, మా ధరిత్రి నిపుడు మనుజనాథ.

236. సీ. జనన మాదిగఁ బాకశాసనుకరమునఁ
బ్రభవించునేయును బాలు ద్రావి
ద్వాదశదినము లాతఁడు గారవింపంగ
వర్ధిల్లి పంద్రెండువత్సరముల
ప్రాయమై రాజ్యసంప్రాప్తికి నేతెంచి
యర్కునియుదయంబు నస్తమయము
నగుపట్లు పొలిమేరలైన మహాక్షేత్ర
మంతయు నొక్కండ యనుభవించె

---

3. బ్రహ్మావళత బొందె పార్థివేంద్ర — ఉ. ణ.

234. 1. వేవేలయరదంబు — వీ. శ. ష, 2. ఱేచ్చ — స. కొన్నిప్రతులు, 3. వాసి — స; జేసి — ఉ. ఎ, ణ; పాడి — గ. ట. డ, 4. భూమియుతంబుగ — ఆ. ట; భూతి — ఉ. ణ.

235. 1. వాద్యము లొనర్ప — అ. గ. డ. 2. విన్నాణములు — వీ శ. ష పెక్కుప్రతులు, 3 మెచ్చించె — కొన్నిప్రతులు.

ఆ. నన్నపర్వతముల నాజ్యనదుల విప్ర
భోజనములొనర్చి రాజసూయ
ములును నశ్వమేధములుఁ జేసె మాంధాతృఁ
డిందు నిలిచెనే నరేంద్రముఖ్య.

237. సీ. అనిమిషాసురయుద్ధమున నసురావళి
సమయించి వర్ణాశ్రమముల నేర్ప
రించి భూమి యలంకరించి యగ్నిష్టోమ
హయమేధవాజపేయాతిరాత్ర
పౌండరీకములనఁ బరగిన యధ్వరంబు
లనేకములు సేసి భూసురులకు
నఖిలభూములఁగల యర్థంబులెల్లను
దనకని యేమియు నునుప కిచ్చె

ఆ. శుక్రునల్లుఁడనఁగ శోభిల్లి తనయందు, ధర్మతత్త్వ మూర్జితముగ నియమ
నిష్ఠుఁడై యయాతి నెగడె శాశ్వతుఁడయ్యె, నే నృపాల యమ్మహీశ్వరుండు.

238. సీ. ఓర్వక పెక్కండ్రు రుర్వీశు లొక్కటఁ
బైనెత్తివచ్చిన భండనమున
వారిహేతిచ్ఛత్త్రవాహనధ్వజములు
నఱకిన నడునడ నడిఁకి వార
లభయంబు వేఁడిన నందఱఁగృపగాచి
[1]యేచి యీపెన్నేలయెల్లఁ బాన
కొని యధ్వరములు పెక్కొనరించి వేడుకఁ
బాయసంబులు నపూపములు మోద

ఆ. కములు లోనుగాఁగఁగలవంటకముల ను, ర్వీసురావళులకుఁ బ్రీతిఁజేసి
దక్షిణలుగ మణివితానంబు లిచ్చిన, యంబరీషుఁడేమి యయ్యెఁ జెపుమ.

239. సీ. లక్షభార్యల నుపలాలించి యొక్కొక్క
వెలఁదికి వేవురు వేవు రాత్మ

---

238. 1. యేల నీపెన్నేల – బ. ల. శ. ష. కొన్నిప్రతులు.

జులు గాఁగఁ బదికోటు లలఘుమూర్తులఁగాంచె
వారును దోర్బలోజ్జ్వలులు నార్య
చరితులునై పేర్చి తురగమేధంబు
లందఱు బహుదక్షిణోదాత్తభంగిఁ
జేయుచుఁ దనపంపు సేసి వర్తింపంగఁ
దానును విశ్రుతాధ్వరము [1]లొప్పఁ
తే. బెంపుసొంపును సువ్రతసంపదయును
నిర్మలశ్రద్ధయును గర్మనిపుణతయును
నెఱయ శశిబిందుఁ డొనరించి నెగడె నతఁడు
వడయఁ జాలెనె యెన్నఁడుఁ జెడని యొడలు.

240. సీ. అధికతపంబున నగ్ని నారాధించి
ప్రత్యక్షమగుటయు బ్రహ్మచర్య
వృత్తంబు దమమును వేదవిత్త్వము నహిం
సయుఁ బాత్రదానంబు శమము వరము
గాఁ గోరికొని వేదికాస్థలి మణికన
కాత్మికయై ముప్పదాఱుయోజ
నములదైర్ఘ్యము నంత కమరువిస్తారంబుఁ
గలుగంగ నొనరించి క్రతువు సేసి
తే. విప్రవితతికి [1]దానమతిప్రియముగ నిచ్చెఁ
దనపేర గయ నుతి [2]కెక్క వటము
పొగడు వడయంగఁ బుణ్యుఁడై నెగడె
గయుఁడు భూవరోత్తమ యతఁ డెందుఁ బోయెఁ జెపుమ.

241. సీ. ఇరువదివేవురు పరిణతపాచకు
లభ్యాగతులకును నతిథులకును
బాటించి క్రొత్తగాఁ బవలును [1]రేయును
వలయునన్నము లిడ వెలసి పశువు

---

239. 1. లోలి – ఉ. ఓ. ఔ. ప. ల.

240. 1. దానమతి ప్రియముగ – వీ. శ. ష; దాని నతిప్రియమున – వా, 2. కెక్కఁ జేసి – వీ శ. ష.

241. 1. రేలును – శ. ష. కొన్నిప్రతులు.

లర్థి నుత్తమగతికై తార చనుదేర
విశ [2]సించు చమరులు వేడ్కతోడఁ
బొడసూపి కడు [3]పారఁ గుడువ హవిర్భాగ
ములు వెట్టు నివ్విధంబున మహోద్భు
తే. తముగనొనరించె సత్త్రియాగము తదుత్స,
వంబు గొనియాడ వచ్చినవారలెల్లఁ
[4]బ్రచురపుణ్యాత్ముఁ డన నొప్పె రంతిదేవుఁ,
డవ్విభునకును వలసె లోకాంతరంబు.

242. సీ. శరభ [1]సింహోత్యుగ్రసత్త్వచయంబుల [2]నేడక లెట్లట్ల యెక్కి యాడి
కట్టుచు విడుచుచుఁ గణ్వాశ్రమంబున దమియింపఁగా సర్వదమననామ
మిడియె నమ్ముని పదంపడి మహారాజ్యపదస్థుఁడై కాళిందితటమునందు
భాగీరథీతీరభాగంబునను సరస్వతిసమీపమునను వాజిమేధ

తే. రాజసూయాదివివిధాధ్వరము లొనర్చి, కనకనిర్మితకరితురంగమరథంబు
లసదృశప్రీతి [3]విప్రుల కొసఁగె భరతుఁ, [4]డన్న రేంద్రచంద్రుం[5]డును
[6]జన్నవాఁడ

243. సీ. మిట్టుపల్లంబునై మెలఁగంగఁ దనరథ
ప్రముఖవాహనములఁ బఱప ననువు
గాకున్న మేదినిఁ [1]గని సమస్థలియుగ
వెరవున నొనరించి విశ్రుతముగఁ
దన పేరఁ బృథివినాఁ జనఁ జేసి గోరూప
మైన యివ్వసుమతి నమర [2]నగముఁ

---

2. సింప నమరులు – ల. వీ. శ. ష; సించి యమరులు – కొన్నిప్రతులు, 3. ప్రీతి– ఒ. ఓ. ఔ. ఖ. ప. బ. 4. బ్రకట – క. గ. బ. వీ. శ. ష.

242. 1. సింహవ్యాఘ్ర – వీ. శ. ష. కొన్నిప్రతులు; కంఠీరవ – ఉ. న. 2. నెకిరింత లెట్లట్ల నెక్కి – ఇ. ఊ. 3. నర్థుల–ఊ. 4. దన్నరేశ్వరచంద్రుండు నున్నవాడె – లం 5. డిలనున్నవాడె – శ. ష. 6. నున్నవాడె – కొన్నిప్రతులు.

243. 1. గడు – ఒ. ఓ. ఔ. ప. కొన్నిప్రతులు, 2. గణము – అ. ఈ. ఏ. ఐ. ఔ. క. గ. ప.

బనిచి యోషధులునుబ హురత్నములుఁ బిది
కించి [3]జనంబుఁ బోషించెఁ బృథుఁడు
తే. సేసె నానాధ్వరము లవి సెప్పనేల
సకల [4]ధాత్రి బ్రాహ్మణులకు సత్కరించె
నమ్మహాభావునకు నతులయశమ
కాక సుస్థిర మయ్యెనే కాయ మనఘ.

244. సీ. బ్రహ్మవిద్వేషంబుఁ బరికించి కోపించి
యవిజేయుఁడైన సహస్రబాహుఁ
బరిమార్చి నృపతులఁ దరమిడి తునుమాడె
నిరువదియొక్క [1]మాఱెల్ల చోట
నంద [2]అయేలెడు నన్నిభూములుఁ దాన
యేలె ధర్మోజ్జ్వలపాలనమున
రాజయోగ్యములు ధరామరార్హంబులు
నగునధ్వరములు పె క్కాచరించెఁ
ఆ. గశ్యపునకు నిచ్చి కాశ్యపియను పేరఁ, జనఁగఁ జేసె నుర్వి జామదగ్న్య
[3]వినమె యామహాత్ముఁడును ససంతోషవి, భ్రాంతి గలిగెనేని [4]బ్రదుకలేఁడు.

245. వ. అని చెప్పినయప్పుండరీకాక్షునితోఁ బాండవాగ్రజుండు సృంజయసుతుం డైన సువర్ణష్ఠీవిజన్మంబును వాఁడు మృతుండయినవిధంబును వినినది యయినను సువ్యక్తంబుగా వినవలతుం జెప్పవే యనిన నతం డతని కిట్లను నీకు నాఁడు కృష్ణద్వైపాయనుం డక్కుమారువృత్తాంతంబు నారదునధీనం బగుటంజేసి తద్వ్యాపారంబు [1]సెప్పెఁ బర్వతునిం జెప్పండు గాని పర్వతుం డును సహకారి యత్తెఱం గాకర్ణింపుము.

---

3. జగమ్ము - బ. వీ. శ. ష. స. 4. ధాత్రియు ద్విజులకు - ఖ.

244. 1. మాఱెల్ల - డ. ణ. న. స. కొన్నిప్రతులు, 2. ఉనేలెడు - అ./ఆ. శ. కొన్ని ప్రతులు, 3. వినవెయాతడును పరితోష - వీ; వినవె యమ్మహాత్ముడును బరితోష - బ. ఆ. శ. ష. స. 4. బ్రతుక - పెక్కుప్రతులు.

245. 1. సెప్పెంగాని పర్వతునిం జెప్పండు పర్వతుడును సహకారి గావున యత్తెఱం - ప. బ. వీ. శ. ష. కొన్నిప్రతులు.

-:శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బర్వతనారదులవృత్తాంతంబు సెప్పుట:-

సం. 12-30-4

246. సీ. అధిప నారదు చెలియలి కొడు కప్పర్వ
తుం డిద్దఱును మహీమండలమునఁ
ద్రిమ్మరువేడుక దివినుండి యొక్కటఁ
జనుదెంచి తమలోన సమయ మధిక
నిష్ఠమైఁ జేసిరి నిజచిత్తవృత్తు లొం
డొరులకు దాఁపక యుండువార
మటుకాక దాఁప శాపార్హత వాటిల్లఁ
గలయది యని యిట్లు గలయఁబలికి
తే. యుచితవర్తనమున నుండి యొక్కనాఁడు
సృంజయునిఁ గాంచి యతఁడు [1]విశిష్టభక్తి
నర్చనము సేసినను భవదాలయమున
ననఘ వసియింతుమే కొన్నిదినము లనిరి.

247. వ. అని పలికిన నాపృథ్వీపతి ప్రియంబంది సుకుమారి యనుపేరం బరగిన నిజ నందన రావించి యిక్కన్నియ మీకుం బరిచర్యసేయ [1]సమాధానంబున నుండుండని య[2]న్నెలంతతో నీవు దేవోపచారంబుల వీరి నారాధింపు మని నియోగించి వలయువస్తువులు సమగ్రంబులుగా సమకట్టినం బ్రీతులై యమ్మునులు సుఖం బున్నసమయంబున.

248. సీ. [1]అల్లదనంబున యనువు మైకొనఁ జూచు
నడపుకాంతికి వింతతొడవుగాఁగ
వెడవెడనూఁగారు వింతయై [2]యేర్పడఁ
[3]దారనివళులలో నారు నిగుడ

---

246. 1. విశేష – కొన్నిప్రతులు.

247. 1. సమవధానంబున – ఔ. ఖ. ట. ప, 2. న్నెలతుక – ట.

248. 1. ఉత్తర వర్ణనాసందర్భమున గల పద్యమే (4–1–245.) కొలదిమార్పులతో ఇచ్చటను వేయబడినది. 2 యేర్పడుటారని వళులతో–ప. బ. క.శ.ష.స; యేర్పడు నా మృదువళులతో – ఒ. ఓ. ఔ. ఘ. ల; యేర్పడు డాతరి – ట, 3. దేరని వళులలో – వా. దారనివళులలో – కొన్నిప్రతులు,

నిట్టలు ద్రోచుచు నెలవులకలమేర
లెల్లను బిగియొక్కి యేర్పడంగఁ
దెలుపును [4]గప్పును వెలయంగ మెఱుఁగెక్కు
తారకంబుల గల్కితనము దొడరఁ

ఆ. జరణములును నడుముఁ జన్నులుఁగన్నులు, జవ్వనంబుచెన్ను నివ్వటిల్లు
చునికిఁదెలుప సృంజయునిపుత్రి మెలఁగువి, ధంబునారదునకుఁదగులొనర్చె.

249. క. నారదుఁడు మదనబాణా, సారము దనుఁబొదువ ధైర్యసారమెడలి దు
ర్వారమనోవ్యథ వంతం, గూరి క్రమంబునఁ గృశాంగకుం డయ్యె నృపా.

250. వ. అట్లు కాముబారిం బడి నలంగియుఁ దనతో [1]నుగ్గడింప సిగ్గువడి.

251. చ. వెనుఁబడుచిత్తవృత్తియును వెల్వెలఁబాఱెడునాననంబు నై
యనిశముఁ గుందుమామఁ గని యల్లుఁ డితం డిటు లేల వంతఁబొం
దెనొ యనుచింతనొంది తనదివ్యమతిం బరికించి కాంచి కూ
డునె సమయంబు దప్పఁగఁ గడుంగుటిలాత్ముఁడ వైతి నాయెడన్.

252. ఆ. రాచకూతుమీఁద రాగంబువుట్టుట, నాకుఁ జెప్పవైతి నీకు శాప
మిత్తు నమ్మృగాక్షి నీవువరింపక, నిలువలేవు మరుఁడు బలియుఁడగుట.

253. వ. పాణిగ్రహణానంత [1]రంబ వానరవదనుండవగు మనవుడు నారదుండు నీకు
నాకలోకంబునకుం జనుట లే[2]కుండెడు మని ప్రతిశాపంబిచ్చినం బర్వతుం
డచ్చోటు వాసిపోయి భూజనంబులు పూజింపఁ బ్రవర్తిల్లుచుండె.

254. శా. శాపప్రాప్తికినోర్చి తా నడిగి యాచంద్రాస్య నన్నారదుం
డాపృథ్వీపతి యీఁబ్రియంబున వివాహంబయ్యె [1]నమ్మాత్రలో
భూపా యమ్ముని వానరాననతమైఁ [2]బొ ల్పేద నక్కాంత త
[3]ద్రూపప్రాప్తి [4]విరక్తగాక తగఁ బ్రీతుం జేయుచుండెం బతిన్.

---

4. గెప్పును — కొన్నిప్రతులు పాఠము చింత్యము.

250. 1. సిగ్గుపడి యుగ్గడింపక — అ. ఉ. ఎ. శ.

253. 1. రంబున — పెక్కుప్రతులు, 2. కుండెడమని — ఆ. ఇ. ఊ. ఐ. ఖ. గ. ఘ. ట డ. ప.

254. 1. దన్మాత్రలో — ఇ. ఏ. ఐ న, 2. బొల్పొం (ద) దె — కొన్నిప్రతులు; బొల్చె న్వెసంగాంత — ప. బ. శ, 3. ద్రూపావాప్తి నిరక్త — ఎ ఏ ఉ డ. ల; ద్రూప వ్యక్తి — ఐ. ఘ. 4. కినార్తకాక — ప శ.

255. వ. ఇట్లు పతివ్రతయై సుకుమారి నారదు నారాధించుచుండెఁ బదంపడి యొక్క నాఁ డేమేనియుం బనికి వనంబునకు నారదుండు వోయినయెడం బర్వతుండు [1]డబ్బాటుగాంచి నమస్కరించి నాకిచ్చిన శాపంబు మరల్పవే యనుటయు నారదుండు నీవుగావె మున్ను శపియించినవాఁడవు ముందర నీయిచ్చిన శాపంబు మరల్పందగు నని పలికిన నతండట్లకాక యనియె నివ్విధంబున నొడంబడి యిరువురు నొండొరువులశాపంబులు మరల్చి రయ్యల్లుండును మామతోడన వచ్చి మందిరప్రవేశంబు సేయుసమయంబున నారాజనందన [2]నిజపురుషుం జూచి పరపురుషుండకాఁ దలంచి [3]మఱిచూడక మాఱు మొగంబు వెట్టికొని పోవుటయు.

256. ఆ. నగుచుఁ బర్వతుండు నాతి నీపతియగు, విశ్వసింపు మని సవిస్తరముగ [1]శాప
ములును మోక్షసంవిధానములును, జెప్పి[2]తేర్చె దానిచిత్తవృత్తి.

257. వ. ఇట్లు నారదుండును బర్వతుండును బరస్పరప్రియకారులై రి. కౌరవోత్తమా [1]నీయడిగిన సువర్ణష్ఠివివృత్తాంతంబు నిమ్మునివరుండు దేటపడం జెప్పెడు నని సృంజయపుత్రచరిత్రకథనంబు నారదుకృత్యంబుఁగాఁబలుకుచు నతనిం జూపిన నాతం డిప్పుడు శౌరి చెప్పినయంతయు నిట్టిద యక్కుమారుతెఱంగుఁ జెప్పెద నాకర్ణింపు మని యప్పాండవాగ్రజున కభిముఖుండై యిట్లనియె.

258. సీ. అవ్విధంబున నేను నల్లుండు సంప్రీతి
సృంజయుపాల వసింపఁ గొన్ని
సంవత్సరంబులు ససినఁ దదాశ్రిత
బ్రాహ్మణోత్తముల సంప్రార్థనంబు
గలుగంగ మాకును గమనేచ్ఛ పుట్టంగ
నారాజునకు నుపకార [1]మొకటి
సేయఁ దలంచి యే మాయనసన్నిధి
కరిగి కోరుము వర మంటి మనిన

---

255. 1. డచ్చోట – కొన్నిప్రతులు, 2. ప్రియపతిం – ఔ. ప, 3. మఱలి – ఆ. ఏ.

256. 1. శాపమునకు మోక్షసంపాదనంబును – ల, 2. తీర్చె – శ. ష. కొన్నిప్రతులు.

257. 1. నీ వడిగిన – పెక్కుప్రతులు.

258. 1. మొకడు – కొన్నిప్రతులు.

ఆ. నతఁడు మీరు ప్రీతు[2]లయినకంటెను నొందు,
గలవె వరము లనిన గారవించి
యనిమిషులను మిగులుతనయునిఁ బడయంగ,
వలచి యుండు దట్టివానిఁ గనుము.

259. వ. [1]అంటి మట్టియెడ నింద్రతేజోరక్షణాయత్తచిత్తుండగు నప్పర్వతుం డప్పుడమి ఱేనితో విను మక్కుమారుండు దీర్ఘాయురుపేతుండు[2]గాకుండు ననియె దానికి నమ్మానవపతి యుమ్మలించి యమ్మహాత్మునాననం[3]బునం జూడ్కి నిలిపి యిట్లేల యుష్మదనుగ్రహం [4]బనూనంబు గావలవదే యని ప్రార్థించిన నమ్మాట కమ్ముని మఱుమాట వలుక కున్న నే నన్నరనాథు[5]పైఁ గలుగు కరుణావిశేషంబున.

260. తే. వలదు శంకింప నింద్రునివలనఁ బుట్టు
నెడరు వొందక యుండంగఁ గొడుకు నోపి
నంత [1]గావుము గావంగ నైన చావు
నపుడు నన్నుఁ దలంపు మే నది మరల్తు.

261. వ. అక్కుమారుండు [1]నిజనిష్ఠీవనాదులు సువర్ణమయంబు లగుటం జేసి సువర్ణష్ఠీవి [2]యనం బరగుఁ బ్రమోదంబునం బొందుము.

262. క. అని యూఱడిల్లఁ బలికిన
విని యాతఁడు సంతసంబువెల్లిందేలెం
జని యే మిప్సితవర్తన
మున నుండితి మవ్విభుండు పుత్రునిఁ గాంచెన్.

---

2. లైనంతకంటెనుగలవె – స. పెక్కుప్రతులు.

259. 1. అట్లింద్రతేజోరక్షణాయత్త – కొన్నిప్రతులు; అనినప్పు డయ్యింద్రతేజో – ఉ. ఎ. ణ; అట్లంటిమింద్రతేజో – న; అని యింద్రతేజో – ల. మూలమునందీ సందర్భమున పర్వతుడే ప్రసంగించినట్లు కలదు. 12-31 అధ్యాయము. చిత్రశాలా ప్రతి, 2. గానేరండని – ఖ. ల. 3. బాలోకించి - కొన్నిప్రతులు, 4. బున నూనంబు – కొన్నిప్రతులు. 5. పయింగలుగు – కొన్నిప్రతులు.

260. 1. కాలము కావంగనైన – ఇ ఊ ఏ. ఒ ఓ క. న. ల.

261. నిజమూత్ర పురీషనిష్ఠీవ – ఖ ప. శ, 2. యను పేరంబరగు – వీ. శ. ష.

263. వ. వాఁడును మలమూత్రలాలాశ్రు[1]స్వేదంబులు గనకమయంబులయి తొరుగం బెరుఁగుచుండె నాసమయంబున నెడరువేచి వెంగలు లగుమ్రుచ్చు లబ్బాలుం బట్టి నోరం జీర [2]దుఱిమి యడవికిం గొనిపోయి యొడలు జల్లించి పసిండి గానక పీనుంగు వైచి పోయిరి. సృంజయుండును దనకొడుకు నింద్రుం డపహరించె ననుతలంపున శోకార్తినొంది పలవించుచు నన్నుం దలంచినం బోయి నీకుం బుండరీకాక్షుం డిప్పుడు సెప్పినయాదిరాజవిషయంబు లగు శోకోపశమనవచనంబులు సెప్పి యంకిలి దేర్చి యవిచారపరులగు తస్కరు లాశిశువుం జంపుట యెఱింగించి.

264. క. మ్రుచ్చులమూఢత్వమునం
జచ్చి నరకవాసమునకుఁ జనిన తనయునేఁ
[1]దెచ్చి మగుడంగ వే నీ
కిచ్చెద వగ పుడుగు మింకనేనియు నధిపా.

265. వ. అని చెప్పి యేనును.

266. క. భావమున నమ్మెయికిఁ దగు
దీవన యిచ్చుటయు నరుగుదెంచె సువర్ణ
ష్ఠీవి గడునద్భుతమ్ముగ
నావిఁభుడుఁ బ్రమోదసంభృ[1]తాత్ముం డయ్యెన్.

267. తే. అతని [1]వీడ్కొని సంప్రీతి నరుగుచుండి
యింద్రుఁచేత గా దిది విను మిక్కుమారుఁ
జంప నింద్రుడు [2]వేచు రక్షణము మఱవ
[3]వలదు నీ వని చెప్పితి వసుమతీశ

---

263. 1. స్వేదంబులు – కొన్నిప్రతులలో లేదు, 2. దుఱిగి – వీ. శ. ష. సూ. కొన్ని ప్రతులు.

264. 1. దెచ్చెద మగుడగ వే నీ కిచ్చెద – శ. ష. కొన్నిప్రతులు.

266. 1. తాత్మకుడయ్యెన్ – కొన్నిప్రతులు.

267. 1. దోడ్కొని – ఉ. న, 2. వెరచురక్ష – అ. ఆ. ఉ. ఎ. ఐ. ఒ. ఓ. క. ఘ. ట. త. న. బ. ల, 3. వలవదని చెప్పిరతనికి వసుమతీశ – గ; వలవదని బుద్ధిసెప్పితి వసుమతీశ – ప.

-: శార్దూలంబుచేఁ జచ్చిన, సువర్ణష్ఠీవి నారదువలనఁ బునర్జీవితుఁ డగుట :-
సం. 12-31-41

268. వ. ఏను బోయినకొండొకకాలంబునకు నాఖండలుం డక్కుమారుండు దన్ను మిగులునని శంకించి చం[1]పింపందలంచి నన్నుం బర్వతునిం దలంచి పుయిలోడి బృహస్పతితో విచారించిన నతం డతనిభయం బుడిపె నతండును దివ్యంబగుట [2]సబుద్ధికంబైన వజ్రంబు నాలోకించి నీవు శార్దూలరూపంబున సృంజయ సుతుండగుసువర్ణష్ఠీవిం జంపు మనుటయు నప్పని పూని యది సను సమయంబున.

269. సీ. సృంజయుం డుజ్జ్వలశ్రీసముల్లాసప్ర
హర్ష [1]మొప్పంగఁ బ్రియాంగనలును
దానుఁ గుమారయుక్తముగ భాగీరథీ
తీరకాంతారప్రదేశనిత్య
వసనేచ్ఛమెయి నుండి కుసు[2]మాపచయముఖ
బహువిధకేలితత్పరత నొంది
యొండుదలంపు లేకుండ నద్దంభోళి
వంచన నయ్యెడఁ బొంచి నిలిచి

తే. తెఱపి గాంచి శార్దూలమై యుఱికి వార
ణేంద్రసమయాను నమ్మానవేంద్రతనయు
ప్రచ్ఛి యంతర్హితంబయ్యెఁ జచ్చె వాఁడు
దాది యాక్రోశ[3]మున నార్తనాద మెసఁగ

270. క. విని సృంజయుండు[1]ను బ్రియా
జనములు వేపాఱుదెంచి చచ్చినబాలుం
గని బహులశోకపూరం
బున మునిఁగిరి విప్రలాపములు [2]పెల్లెసఁగన్

---

268. 1. పింపసూహించి, పింపనుంకించి, పింపనూకించి - అని పాఠములు, 2. సమధికంబైన - గ.

269. 1. ముప్పొంగ - కొన్నిప్రతులు, 2 మోపచయముఖ - ఆ. ఇ. ఈ. ఉ. ఊ. ప. బ, 3. మార్తనాదములు సెలగ - శ; నార్తనాదంబు సెలగ - ఎ. స; నార్తనాద మెసగ - పెక్కుప్రతులు; యార్తనాద మెసగ - వా.

270. 1. నుంబ్రియజనములు — కొన్నిప్రతులు, 2. పెల్లెగయన్ - ఎ. శ. ష.

271. ఆ. అట్టి యవసరమున నమ్మహీపతి నన్నుఁ,దలఁచె నప్పుడేను బలవిరోధి
మదివిరోధ ముడిపి మసలక వచ్చి య,బ్బాలు ప్రాణ[1]మెత్తి ప్రమద [2]మెసఁగ.

272. వ. ఉచితసల్లాపంబుల నించుకసేపు నిలిచి యన్నరపతి యనుమతి సేయ నరి
గితి సువర్ణష్ఠీవియుం దండ్రికి సం[1]తసం బెసంగు తెఱంగునం బ్రవర్తిల్లియతని
పిమ్మటం బృథ్వీభారంబు పూని [2]శిష్టానుగ్రహదుష్టనిగ్రహంబులు నడపుచు
[3]జన్నంబులు సేయుచు శతాధిక [4]సహస్రవర్షంబులు రాజ్యంబు సేసె నని
చెప్పి నారదుండు వెండియు.

273. చ. హరియుఁ బరాశరాత్మజుఁడు నాదరణాతిశయంబునన్ సవి
స్తరత నుపన్యసించిన వచఃప్రకరంబు మహార్థ[1]గాఢ మి
ప్పరమహితోపదేశములు పాటిగఁ బట్టి [2]వసుంధరాధురా
ధరణమొనర్పు మయ్యెడు ను[3]దాత్తయశంబును ధర్మవృద్ధియున్.

274. వ. అనిన నజాతశత్రుం డూరకున్నఁ బరాశరపుత్రుండు పరమకరుణావిధేయ
చిత్తుండై యతని నుద్దేశించి యి ట్లనియె :

275. సీ. క్షత్రియులకుఁ బ్రజాసంరక్షుఁ గడచిన
ధర్మంబు గలుగునే దానివలన
వేదసంచోదితవిప్రకర్మంబులు
లెస్స లయ్యెడు నదిలేకయున్నఁ
జెడియెడు లైస్సెనఁ జెడినను రాజున
కగుఁ బుణ్యపాపంబు లగ్గలములు

---

271. 1. మిచ్చి - ఘ; మిస్తి - ఒ. ఓ. వ్యావహారిక రూపముండుట విశేషము,
2. మొసగి - ట. ప.

272. 1. తోషంబగు తెరగు చరితంబుర బ్రవర్తిల్లి - కొన్నిప్రతులు, 2. శిష్టజనానుగ్రహ - శ. ష, 3. యజనంబులు - ఉ. ఎ. ణ, 4. సంవత్సరంబులు రాజ్యంబు- ఇ. ఓ. న. ల.

273. 1. గూఢమి - ఆ. ఘ. ల; రూఢమి - ఈ. ఒ. ఓ. 2. మహావసుంధరా - పి. శ. స; వెసన్ వసుంధరా - ల, 3. దారయశంబును - శ. ష.

గాన [1]జనాభిరక్షణ మొనరింపుము
నావుడు నన్నరనాథుఁ డిట్లు

తే. మీరు సెప్పంగ నురియాట మేలె రాజ్య
కాంక్షమిగిలి యేఁజంపంగఁగాని యట్టి
వారిఁ బలువురఁ జంపిన క్రూరతావి
శేషమాత్మదహించుటఁ జేసికాక.

276. వ. అనిన విని యమ్మునిపతి యమ్మహీపతి కి ట్లనియె.

277. చ. మనుజులు సేయ నెవ్వరు సమస్తము నీశ్వరునాజ్ఞఁ జెల్లెడు
న్వినుము కుఠారపాణి ధరణీరుహముల్ నఱకంగఁ బాపమొం
దునొకొ కుఠారమున్ జనులు దోసముఁ బొందరు కర్త యీశ్వరుం
డనియెడి నిశ్చయంబు దృఢమై మదినిల్చినఁ జాలు [1]భూవరా.

278. వ. కర్మఫలం బీశ్వరునియదియ తదర్పణబుద్ధిసహితంబుగాఁ బ్రబుద్ధులు వేద చోదితకర్మంబు లనుష్ఠింతురు.

279. తే. ఒప్పకున్నను నాత్మకులోక్తకర్మ
మూర్ధ్వగతిఁ జేర్చుఁ బరకర్మ మొప్పెనేని
నార్యజనములు గిల్బిషమంద్రు దానిఁ
గాన నడపుము నిజవంశకర్మ మధిప.

280. క. అరివధము పాప[1]మని మది
మెరమెర[2]గలిగినను దగినమెయిఁ జేయుము భూ
వర ప్రాయశ్చిత్తము [3]గృహ
ధురయుడుగుట మేలె కీడుతోఁ [4]జన నగునే.

---

275. 1. ప్రజాభిరక్షణ - వీ శ. ష. స.

277. 1. పుత్రకా - కొన్నిప్రతులు.

280. 1. మేయని మెరమెర - కొన్నిప్రతులు; మనియెడు మెరమెర - ల, 2. గలదేని తగిన - వీ శ. ష, 3. నృపధుర - ఖ; గృహధురముడుగుట - ల. వీ. శ. ష. స (ధురము అని అకారంతనపుంస కలింగరూపమునచు ఆకరము కనుగొనవలెను. 4. జానగునే - ఆ. డ. స; బోనగునే - కొన్నిప్రతులు.

281. వ. అనుటయుఁ గౌంతేయాగ్రజుండు సాత్యవతేయునాననం బాలోకించి పుత్రులుం బౌత్రులు నన్నలుం దమ్ములు జనకులుం దాతలు మామలు గురువులు సంబంధులు సఖులు నల్లురు బావలు మఱందులు మఱి[1]యుఁ బవిత్త్రులగుధాత్రీపతులు నాచేతమడిసిరి తదీయస్త్రీజనంబులు పతిసుతసోదర పితృమరణశోకసంతాపాతిశయంబునం బలవించి పలవించి ప్రాణంబులు విడుతురు గావున దాని సూక్ష్మంబుగా విచారించిన వనితావధపాతకంబునుం బాటిల్లె నెయ్యది కడగా నిష్కల్మషుండ నగుదు నను[2]వెగడున మునింగిన మనంబు మహీభరణంబున కెట్లు సొచ్చు నుగ్రంబైనతపంబునం దనువు దొఱంగుటదక్క నొండువిధంబు నాకుం జూడ లేకున్నయది యనిన విని యమ్మునీశ్వరుండు నిజబుద్ధి నిపుణంబుగా నరూపించి యన్నరపతి కిట్లనియె.

282. సీ. విడువు ముమ్మలికంబు వినుము నీచెప్పిన
యందఱు భూముల కాసపడియుఁ
బెంపును దేజంబుఁ బేరును గోరియు
నీసున సమరంబు సేసి చచ్చి
రాపని కిల్బిషం బగునె నీకట్లును
గాక వారల నెట్టి కర్మగతులు
మృతులఁ గావించెనో మతి నెఱుంగుదె వాని
నెఱుఁగుఁ గాలుఁడు చావనేరికెద్ది

తే. తఱి యతండప్పు దెగటార్చు దాని నీవు
సేసినాఁడవుగా మదిఁ జింత సొనిపి
యుడుకు [1]టొకవెఱ్ఱ దీని[2]పై నొల్లగృహము
విడుతుఁ గా కనుటిదిపెద్ద వెఱ్ఱియధిప.

283. క. నేర్పరి పెక్కువిధంబుల
నార్పఁగ బొమ్మలు గడంగి యాడెడు చందం
బేర్పడఁ గాన్పుము కాలస
మర్పితకార్యకరులైన మానవులదెసన్.

---

281 1. యుమిత్రులగు – వీ 2. వెడంగు – ల. వీ స.

282. 1. డొకవెఱ్ఱి – న కొన్నిప్రతులు, 2. కైయొల్ల – కొన్ని ప్రతులు.

284. వ. నీకుం బాపంబునకుం బనిలేదు [1]పనిగా కుండుంగాక.

285. క. [1]ఇచ్చుకృపకల్మి యొప్పదె
చచ్చినవరపతులయేలుజనపదములు నీ
విచ్చెదవు గాక మనమునఁ
బొచ్చెము లేక తగ వారిపుత్రుల కధిపా.

286. ఆ. కొడుకు లేనిచోటఁ గూఁతుఁ బ్రతి[1]ష్ఠింపు
దానఁ జేసి వారితల్లు లధిక
హర్ష మొందుదురు ప్రియంబును నీకగుఁ
బుణ్యమును యశంబుఁబొందునిన్ను.

287. మ. అనుమానింపకు తోడఁబుట్టువులు గారా తున్మితూఁటాడె నెం
దును గ్రొన్నెత్తురు [1]లేఱులై పఱవ నింద్రుండుగ్రతన్ దైత్యులన్
మునులవ్వీరు భజింపరే క్రతువు లామోదంబుతో నమ్మహా
త్ముని జేయింపరె యూర్ధ్వలోకమదిగాదో యేలఁడోనాకమున్.

288. శా. నీవున్ ధర్మవిరోధులైన జనతానిందాత్ములం బుణ్యమా
ర్గావష్టంభము దేజరిల్ల నృపవంశాచార మొప్పారఁ దో
డై వీరానుజులుల్ల సిల్లఁగ మహోగ్రాజిం దెగం జూచి తా
దేవా[1]ధీశుఁడపోలె [2]శిష్టపరిషత్సేవ్యుండవై [3]తాపనిన్.

289. ఆ. వలయు[1]నేని యధిప వాసవుచాడ్పునఁ
గ్రతుపరుండ వగుము రాజధర్మ
కలితమైనపుడమిఁ గైకొమ్ము తొలిదొలి
యశ్వమేధయాగ మాచరింపు.

---

284. 1. వగవకుండుదు గాకయని – క. శ. ష; పనిగాకుండుటంగాక – ఊ. ణ.

285 1. ఇచ ఁగృపకల్మి – ప. ల. శ. ష. స. పెక్కుప్రతులు.

286. 1. ష్ఠింపదాన – కొన్నిప్రతులు.

287. 1. లేరులై – పెక్కుప్రతులు.

288. 1. ధీశుడువోలె – శ. ష; ధీశునిమాడ్కి – అ, 2 నిష్ఠ – శ, 3. తారయన్ – అ.

289. 1. నేని నధిప – అ. ఇ. ఊ. వీ ష.

290. వ. అనిన విని యంకిలి దేఱిన డెందంబుతో ధర్మనందనుం డెట్టికర్మంబులు పాపంబు లేపాపంబున కెద్దిప్రాయశ్చిత్తంబు మునీంద్రా యెఱింగింపవే యనుటయు నతనికి నమ్మహాత్ముం డి ట్లనియె.

-:కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు ధర్మాధర్మంబు లెఱింగించుట:-

సం. 12-35-1

291. ఆ. ఆగమోక్తకర్మ మాచరింపమియు"ని
షిద్ధమైనదానిఁ జేయుటయును
[1]బ్రాజ్ఞజనులు ధరణిపాలవరేణ్య చె
ప్పుదురు పాపములుగ బోధ్య[2]తతికి.

292. వ. ఇది కల్మషసామాన్యనిర్దేశంబు విశేషంబు వినుము.

293. సీ. [1]ఆదిత్యునుదయాస్త[2]మయకాలములనిద్రఁ
బొందుటయును బాత్రభూతుఁడింటి
కరుగుదెంచినఁ బూజ యాచరింపమియును
బరదారగమనంబు గురుల కెదురు
సేఁతయు గ్రామంబు సెఱుచుటయును వేద
విక్రయంబును [3]రసవిక్రయంబు
[4]భృత్యుఁబ్రోవమియు"నసత్యోపచారంబు
గహనదాహము నన్య[5]కర్మకృతియుఁ

తే. దనదుకర్మంబు విడుచుటయును వృథాప
శుప్రహరణంబు మేదినీసురులకలిమిఁ

---

291. 1. బాత్రజనులు – శ. ష, 2. గతికి ల.

293 1. మార్తాండు – ఐ. ఔ ఖ ఘ. శ. ష, 2. మగుకాల – ల స, 3. నన్నవిక్ర – ఆ. ఈ. ఏ. ఓ. ఓ క. ఇచ్చట మూలమునందు రస విక్రయమనియే కలదు – 'రసానాం విక్రయశ్చాపి తిర్యగ్యోని వధస్తథా – 12-34-11 చిత్రశాలా ప్రతి 4. భృత్యుల బ్రోవమిసత్యాప – ఏ. ఐ. ఘ. ల, 5. కర్మక్రియయు – అ. (ఇచ్చట 'క్రి' పూర్వవర్ణము లఘువుగా చదువవలెను); కర్మధృతియు – ఇ. ఊ,

గొనుటయును శరణార్థిఁ జేకొనమి [6]విప్ర
[7]వధయుఁ బాపంబు [8]లందురు బుధజనములు.

294. వ. [1]పాపంబులుంబోలె నుండియు దూష్యంబులు గానివానిం జెప్పెద నాకర్ణిం పుము.

295. క. దురమునఁ గైదువుఁ గొని తనుఁ
బొరిగొన నేతెంచునట్టిపురుషుని వేదాం
తరహస్యవేది నయినను
బొరిగొనిన[1]ను గిల్బిషంబు వొందదు వత్సా.

296. క. ధరణీసురవిత్తము నప
హరింపఁగాఁ గని వధించు నతఁడు దురితముం
బొరయఁ డొకయించుకయు నని
నరేంద్ర చెప్పుదురు ధర్మనానార్థ: దుల్.

297. క. జీవితసంశయవేళను
భూవర యొండన్నపానములు [1]దొరకమిఁ గల్
ద్రావినఁ గల్లగు టెఱుఁగక
త్రావిన నద్దురిత మధికధర్మమునఁ జెడున్.

298. క. గురుసంరక్షణమునకును
బరమాపదయైనయెడను బ్రాహ్మణధనముల్
[1]విరహితములుగాఁ బెఱచోఁ
జొరఁగానగు ముచ్చిమికి వసుమతీనాథా.

---

6. స్త్రీవధయు — ఎ. ట. ద; బాలవధయు — బ; యువతివధయు — గ. ల,
7. వధము — కొన్నిప్రతులు, 8. లంద్రు విద్వజ్జనములు — ఉ. ఎ. ణ.

294. 1. దూష్యంబులబోలె — గ.

295. 1. నంబాతకంబు — క. గ. వీ. శ. ష. నంగల్మషంబు — ఐ. ఘ.

297. 1 లేమివిగల్ — శ. ష. కొన్నిప్రతులు.

298. 1 పరిహారములు, పరిహారములు — అని పాఠములు.

299. తే. ప్రాణహాని దప్పించుచోఁ బరిణయంబు
నందు గురుజనకార్యార్థమయ్యు నంగ
నా[1]జనముతోడిసంభాషణమున సర్వ
ధనముఁ జెడియెడునెడ బొంకఁజను నృపాల.

300. క. కలలోనఁ జరమధాతు
స్ఖలనము గలిగినను బ్రహ్మచర్యము సెడ దు
జ్జ్వలవహ్ని నేయివేల్చినఁ
దొలఁగుం గిల్బిషము దురితదూరచరిత్రా.

301. ఆ. అన్న పతితుఁడైన నటుగాక సన్న్యాసి
యయ్యె[1]నేని తమ్ముఁ డాతఁ డుండ
దారసంగ్రహంబుఁ దాఁ జేసి పాపంబుఁ
బొరయఁ డంద్రు బుధులు కురువరేణ్య.

302. తే. అడవి గోవులకై కాల్చు టధ్వరమునఁ
బశువుఁజంపుట దాన మపాత్రభూతుఁ
డగు టెఱుంగకయిచ్చుట దగనిబంటుఁ
బ్రోవకుం[1]డుట [2]గీడులు గావు వత్స.

303. వ. తపంబుల దానంబుల మఱియునుం దగినపుణ్యకర్మంబులనుం బాపంబులు పరిక్షీణంబు లగు ననునిది సామాన్యవచనంబు ప్రాయశ్చిత్తవిశేషంబు లెఱింగించెద.

–:వ్యాసుఁడు ధర్మజునకుఁ బ్రాయశ్చిత్తవిశేషంబు లెఱింగించుట:–
సం. 12–36–1

304. సీ. వినుము కర్మము దెల్పుచును గపాలంబున
[1]నెత్తిన భిక్షాన్న మేకకాల

---

299. 1. జనులతోడి – పెద్దప్రతులు.
301. 1. నేనిదమ్ముఁడా – వీ. ష. వీరు ఏని ద్రుతాంతముగా గ్రహింతురు.
302. 1. దుటయును గీళ్ళుగావు – ష. కొన్నిప్రతులు, 2. దురితముల్ గావు – ఒ. ఓ.
304. 1. నెత్తి భిక్షపుటన్న మేక కాల – కొన్నిప్రతులు,

మశనంబు గొనుచు ఖట్వాంగచిహ్నము బ్రహ్మ
చర్యంబునై యధశ్శయనమాచ
రించుచు నిట్లు పండ్రెండువర్షంబులు
వ్రతవృత్తినడపంగ బ్రహ్మహత్య
కిల్బిషంబు [2]దొలంగుఁ గృచ్ఛ్రముల్ నడపిన
నాఱువత్సరముల నడఁగు మూఁడు

తే. హోయనంబులు నడపఁ జాంద్రాయణములఁ
బోవు నిష్ఠానిరతి మాసభోజియైన
నబ్దమునఁ [3]బాయు నటుగాక యశ్వమేధ
యాజియగు నేని వలదు భిక్షాదు లధిప.

305. క. అవనీశ యశ్వమేధము
నవబృథమున నీరఁగ్రుంకి [1]యన్యుఁడు శుద్ధుం
డవుఁ బాపుఁడైనఁ దత్క
ర్త విశేషము లోకపూజితం బగు టరుదే.

306. తే. పుష్టగోలక్షయొండెఁ గాంభోజవాజి
శతకమొండెను భూసురతతికి నొసఁగఁ
బాయుబ్రాహ్మ[1]ణార్థాహవప్రాణహాని
యైన నొండెను జెడు బ్రహ్మహత్యకీడు.

307 సీ. కల్లుద్రావినపాతకం బది యగ్నివ
ర్ణముగాఁగఁ గాఁచి పానంబుసేయఁ
గను మూసి యుఱుకంగ ననలంబుఁజొర మహా
ప్రస్థాన మాచరింపంగఁ బాయు
నట్లునుగాక బృహస్పతిసవనమ
న్కృతువొనరించిన నతివిశిష్ట

---

2. దొలంగు — పెక్కుప్రతులు, 3. బోవు — కొన్నిప్రతులు.

305. 1. నవ్వుడుశుద్ధుం — ఖ. ల.

303. 1. ణార్థము నిజప్రాణ — గ. వీ. స; ణార్థాపహప్రాణ — శ. ష. కొన్నిప్రతులు. అర్థము స్పష్టము కాలేదు.

భూమిదానమునను బోవు నక్కీడ్గురు
తల్పగుం డనలప్రతప్తమైన
ఆ. యాయసాంగనాంగ మాలింగనముసేసి
యైనఁ గోసి కరమునందు మేహ
నముధరించి యంబరముఁజూచు చరిగియే
నియును జచ్చి యఘము నిస్తరించు.

308. క. గురుతల్పగుండు రణమున
గురునకునై చచ్చి[1]యేని కురువర ధరణీ
సురులకు నర్వధనము భ
క్తిరతినొసఁగి[2]యేని పాతకిత్వముఁ దొఱఁగున్.

309. క. ధరణీసురుస్వర్ణము నప
హరించినతఁ డంతకనక మట్టిద వినయో
త్తరుఁడై మగుడఁగనిచ్చినఁ
బరిహృతమగుఁగల్మషంబు పౌరవముఖ్యా.

310. క. అనృతోపచారకలనం
బునఁ బుట్టిన[1]పాతకంబు వోవుం దా నె
వ్వని[2]నపచరించెఁ దగ నా
తనిఁ బ్రీతుంజేయ ధర్మతత్త్వప్రవణా.

311. క. గురువునకు మాఱువల్కుటఁ
బొరసినకల్మషము వాసిపోవు నతనికిం
బరితోషముగా [1]వినయపు
వెరవున నుపహారమిచ్చి వినతుండయినన్.

---

308. 1. యైన – పెక్కుప్రతులు, 2. యేనిపాతకిత్వము – వీ. శ. ష. (ఏనిద్రుపాంత మని వీరి భావము).

310. 1. కల్మషంబు, కిల్బిషంబు - అని పాఠములు, 2. గాసి చేసెతగనా – అ; నివచి యించెదగనా – ఆ; మోసపుచ్చెతగనా – కొన్నిప్రతులు.

311. 1. దగియెడు వెరవున – ఒ. ఓ. ఔ. ప. ల.

312. క. పరదారగమనదోషము
పరిహృతమగు నొక్కయేఁడు పరమ[1]నియతుఁడై
చరియించినఁ గృచ్ఛ్రంబులు
గురుకులజలనిధిశశాంక గుణమణినికరా.

313. ఆ. వావిగానియట్టివనితఁ బొందినపాప
మాఱునెల[1]లఁబాయు నార్ద్రవస్త్ర
ధరణభస్మశయన[2]పరతఁబాటించుచు
నియతి నుండెనేని నృపవరేణ్య.

314. క. పరపురుషసంగమంబునఁ
బరిహృతయైయున్నయట్టిభామిని శుద్ధిం
బొరయు రజస్వలయై కం
చరయఁగ భస్మమున [1]శుద్ధమైనవిధమునన్.

315. అ. నఱకఁదగనిమ్రాను నఱకినఁ దిర్యగ్వ
ధంబుఁ జేసినను నఘం[1]బుఁ బాచి
కొను నరుండు మూఁడుదినములు దనచేత
పలుకుచును సమీరభక్షుఁ డయిన.

316. వ. అని చెప్పి వెండియు.

317. క. మితభోజియై వివిక్త
క్షితి సావిత్రీజపంబు [1]సేయునది యహ
స్స్థితియు [2]నిశాసీనత్వము
మతి నేమఱ[3]కట్టులైన [4]మడియు నఘంబుల్.

---

312. 1. నియతిమై – కొన్నిప్రతులు.

313. లనారు – కొన్నిప్రతులు, 2. సరణి – ప.

314. 1. శుద్ధియైన – కొన్నిప్రతులు.

315. 1. బునాసి – శ. ష; బునాపి – ఔ.

317. 1. సేయుట యర్హస్థితి – ఉ. ఐ. క. ట. ణ. శ. ష. ల; సేయునది మహా – న,
2. న్కిశాశ్వతత్వ – ఖ; నిశావీనత్వము – ఒ. ఓ, 3 కెట్టివైన – కొన్నిప్రతులు,
4. మడియు – శ. ష. పెక్కుప్రతులు; మాను – వా.

318 తే. పుణ్యకర్మముల్ సేయుచు భూసురులకు
వివిధధనములు ప్రీతితో వినయమొప్ప
నొసఁగుచుండెడువారు పూర్వోపచితము[1]
లైనకిల్బిషములఁ బాతు రవనినాథ.

319. క. విను మాస్తికతాశ్రద్ధా
వినయంబులు గలుగువారు వీనికి నెల్లన్
జననాథ యర్హు లవి లే
నినరులు పాపములఁ [1]దొలఁగ నేర్తురె యెట్లున్.

320. వ. ఆస్తికతాశ్రద్ధావినయంబులు నీకు [1]సహజంబులు గావే కావునఁ బ్రాయశ్చిత్తంబు లల్పంబులైనను బాపంబులం బాపనోపుఁ బాపంబని నీవు శంకించు కర్మంబు భారతయోధవధంబ కాదె యది యాత్మరక్షణంబునకై చేయుటం జేసియు నుత్తమక్షత్త్రధర్మంబగుట నిరూపింపం బాపంబుం బొరయకున్న యది యట్లుంగాక భవదంతఃకరణంబున జనియించిన కరుణ[2]యుం బశ్చాత్తాపంబును నిన్నుం బరిశుద్ధునిం జేసె నీవు ప్రాణబాధకంబు లగు తపశ్చరణంబు ల[3]కుం జొరం జూడకుము కురుకులచూడామణిత్వంబునకు మూలం బయిన మహీపాలనం బాచరింపు మనిన నబ్బాదరాయణుతో నమ్మేదినీరమణుం డపేయంబులు నభోజ్యంబులు నెయ్యవి యపాత్రభూతపురుషు లెట్టివారు మహాపురుషా యెఱింగింపవే యని యడిగిన నతం డి ట్లనియె.

321. క. తురగియు నుష్ట్రియు ఖరియును
గురిసినదుగ్ధములు నింద్యకోటి[1]గణితముల్
ధరణీసురాదిజను ల
ప్పారువునఁ బోయిన నఘంబుఁ బొందుదు రధిపా.

---

318. 1. దితంబులైన — ఇ. ఊ.

319. 1. దొరగ — కొన్నిప్రతులు.

320. 1. సహాయంబులు — ఒ. ఓ, 2. యుంగగ్మ శ్రద్ధయు బశ్చాత్తా — ఆ. ఈ. ఏ. ఒ. ఘ. వ, 3. లంబొరయం — ఔ. ఖ. ట. వ.

321. 1. కధితముల్ — పెక్కుప్రతులు.

322. సీ. [1]మానుషీక్షీరంబు నీనినపదినాళ్ల
లోనిధేనువుల పాలును నపేయ
ములు ప్రేతవిషయాన్నమును సూతకాన్నంబుఁ
దలవరియన్నంబుఁ గులటయన్న
మును వనితోపజీవనశీలునన్నంబు
నాడెడుపాడెడునట్టివాని
యన్నంబు జూదరియన్నంబు సూనరి
యన్నంబు బహివెట్టినతనియన్న

ఆ. మును నిజాగ్రజునకు మును పెండ్లియాడిన
పురుషునన్నమును నభోజ్య మంద్రు
వందియన్న మధికనిందాస్పదంబు ప
ర్యుషితశుష్కములను నుడుగవలయు

323. క. విను సురతోఁగూడఁగఁ దె
చ్చినయట్టిది యెద్దియును భుజింప రభోజ్య
త్వనిరూపణ నిపుణత గల
మనుజోత్తము లఖిలలోకమాన్యచరిత్రా.

324. క. పులగముఁ బాయసమట్టులుఁ
బలలము నర్చనకుఁగాక పక్వములయినం
గలుగు నభోజ్యత్వము వి
చ్చలవిడి వంటకము సేసి చనదు భుజింపన్.

325. వ. అని వెండియు.

---

322. 1. మాహిషి — ఉ. ఒ. ఓ. ఔ. ఖ. డ. ఘ. ణ. త. ఇచ్చట మూలము" మానుషీ ణాంమృగీణాంచనపిబేత్" 12—36—25 చిత్రశాలా ప్రతి. ఏడకానాంమృగోష్ట్రీణాం సూకరాణాం గవామపి మానుషీణాంఖరీణాంచనపిబేద్బ్రాహ్మణఃపయః — పి. పి. యస్. శాస్త్రి ప్రతి - 12—37—20.

"సూతికానాంగవామ్" అనునదే యుక్తపాఠముగా తోచును.

326. తే. అతిథి [1]పితృదేవతాపూజ లాచరించి
కాని గృహమేధులకు భోజ్యమైనఁ గుడువఁ
దగదు యజ్ఞ [2]శిష్టం బమృతంబు గాఁగ
నార్యజనములు సెప్పుదు రధిపవర్య.

327. క. ఆలును బిడ్డలు బంధులు
నైలీలఁ జరించుచును గృహస్థుఁడు దత్త
ల్లోలత్వరహితచిత్తత
మేలుగ నలవఱుప వలయు మీఁదెఱిఁగినృపా.

-:కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు నపాత్రపురుషుల నెఱింగించుట:-

సం. 12 - 37 - 23

328. వ. అని యిట్లు చెప్పి యపాత్రభూతపురుషుల నాకర్ణింపుమని పలికి.

329. సీ. పాడియు నాడియు బ్రదుకువారలఁబరి
హాసకు దుర్జను నంగహీను
మత్తుని ప్రుచ్చు నున్మత్తు నపుంసకుఁ
జెనఁటిమాటలఁ[1]దేల్చు మనుజుఁ గులము
చాలమి వేదంబుచదువమి నిజవృత్తి
హీని దుర్వృత్తి గలట్టివాని
దానపాత్రంబులుగా నియ్యకొనరు పె
ద్దలు దీనుఁ[2]డును విపద్బాధితుండు

తే. నీగి కర్హులు దయపేర్మినిచ్చుచోట
[3]నైన నవగుణమెక్కుడై కానఁబడిన
నిందితాత్ముల కిచ్చుట నిష్ఫలంబు
పాత్రనిశ్చయ మిట్టిది పౌరవేంద్ర.

---

326. 1. దేవతాపిత్ర – శ. ష. పెక్కుప్రతులు, 2. శేషంబ – కొన్నిప్రతులు.

329. 1. దెచ్చు–ఔ. 2. లును విపద్బాధితులును. శ. ష, 3. గాకయవ–ఔ. వ. పీ. ప.

330. క. [1]శిల చేవమ్రాను దెప్పగ
జలనిధిఁ గడ[2]వ దొరఁకొనినచాడ్పగుఁ బాత్రం
బులు గానియెడల దానం
బులఁ బాపము నిస్తరింప [3]బుద్ధిఁ దలఁచినన్.

331. ఆ. పునుకఁ గుక్కతిత్తిఁ బోసినపాలు నీ
ళ్లధిక[1]నిందఁ బొరయు నట్లు దుష్ట
మై యపాత్రవిషయమగు నీగి వృథవోవు
నిచ్చుచోటఁ బాత్ర మెఱుఁగవలయు.

332. తే. షండునకు బిడ్డనిచ్చినచందమొందు
బూదిలో నేయి[1]వేల్చుటఁబోలు నోటి
కడవ నీళ్లులు వెట్టినకరణియగు న
పాత్రజనులకుఁ బెట్టుట పౌరవేంద్ర.

333. క. దానవిధి యరయ నసమీ
చీనంబగునేని కీడుసేయుం గురుధా
త్రీనాథ మఱియుఁ బాత్రం
బై నను గొన్నతని కిచ్చునతనికి నెట్లున్.

334. క. కావున విను పాత్రము మే
లై విహితాచరణ[1]సౌమ్యమగుదానము ధా
త్రీవర [2]దాత్రాదాతలఁ
దా వెలయించు భువన[3]ద్వితయరంజకతన్.

---

330 1. శిలదేవ మ్రానుగా గొని - మ (ఆమ్నాయ కళానిధి వ్యాఖ్య నేలటూరి పార్థ సారథి అయ్యంగారు) కాని శిలయు, చేవమ్రానును అనుటయే మూలసమ్మతము. ఇచ్చట మూలము "యథాఖాదిరమాలంబ్య శిలాం వా ప్యర్ణవం తరన్ 12-36-40 చిత్రశాలా ప్రతి. 2. వంగగోరుచాడ్పగు - అ. ష, 3. బోలునెయధిపా - అ.

331. 1. నింద్యమైన యట్లుదుష్ట - బ. మ. శ. ష

332. 1. వేల్చిన పోల్కి - బ. మ. వీ. శ. ష. శర. స.

334. 1. సౌఖ్యమగు - ఒ. ఓ. క. 2. పాత్రముదాతల - ఎ. మ, వీ. ష; పాత్రోదారుల - శ; పాత్రపుదాతల కొన్నిప్రతులు 3. త్రితయ - ఇ. ఊ. ఎ. ఏ. మ. ల. వీ. శ. ష.

335. వ. అని చెప్పి యేను నీకు బుద్ధులు సెప్పం జొచ్చి సంక్షేపరూపంబునం గీడు మేలెఱింగించితి నిప్పలుకులు పాటిగాఁగొని విహితానుష్ఠానపరుండ[1]వగు మనుటయు నమ్మనుజపతి యమ్మునిపతితో మహాత్మా భవదనుగృహీతంబు లైన యివ్వాక్యంబులు హర్షంబునావహించె నెప్పాట ధర్మంబగు మార్గం బవలంబించి రాజ్యతంత్రంబు నడపి యశుభంబునం [2]దొడరక జయింతు నట్టితెఱంగు గలుగం గృపసేసి రాజధర్మంబులుం దక్కునుం గలుగు వర్ణాశ్రమధర్మంబులు నాపద్ధర్మంబులును లోనుగా నెఱుంగం దగు ధర్మంబు లెల్ల నెఱింగింపవే నాకుం జూడ రాజ్యంబును ధర్మచర్యయును బరస్పర విరుద్ధంబులయినట్లున్నవి గావున నివ్విధంబున విన్నవింప వలసె నని చెప్పుటయు నత్తాపసోత్తముండు ప్రీతచిత్తుండై యతండు విన నారదుతోడ నీభూ[3]పతి భీష్మపాలికిం బోవలయు నయ్యార్యవర్యుచేత సకలధర్మంబులు వినువాఁడగుట యర్హప్రకారం బనవుడు నారదుం డిది లెస్సయని వలికిన నప్పరాశరపుత్రుండయ్యజాతశత్రున కిట్లనియె.

336. ఆ. కురుపితామహుండు గురుబుద్ధి నింద్రాదు
లకును మాననీయుఁ డకుటిలాత్మ
కుండు పరశురాముకోదండవిద్యాది
[1]సుగుణములకునెల్లఁ జొచ్చినిల్లు.

337. క. సురతటినీపుణ్యతమో
దరమున జన్మించినాఁ డుదాత్తవ్రతత
త్పరుఁ డతని కెల్ల ధర్మముఁ
గరస్థలామలకసన్నికాశం బధిపా.

338. క. చ్యవనుఁడు మార్కండేయుం
డు వసిష్ఠుఁడు లోనుఁగాఁ బటుప్రాజ్ఞులు గా
రవమున వినిపింపఁగఁ దెలి
య వినియె ధర్మప్రపంచమతఁ డఖిలంబున్.

---

335. 1. వుగమ్మనుటయు - మ. శ. ష. కొన్నిప్రతులు, 2. బొరయక – మ. ష, 3. పతికి భీష్ము - కొన్నిప్రతులు.

336 1. భూరికళల కెల్లపుట్టినిల్లు - క.

339. తే. శాంతమానసుఁడైన యాశాంతనవుఁడు
విస్మయావహచరితుండు వినుము[1]వలసి
నపుడు విడుచుటకై ప్రాణ మాఁగినాఁడు
గాదె యొరులంతవా రెందుఁగలరె [2]నరులు.

340. చ. అతనికి నీపయిం గరు[1]ణ యగ్గల మట్లగుటం గురుత్వమా
పతివర పొమ్ము నీవతనిపాలికి నాతఁడు [2]నిన్ను సంప్ర[3]బో
ధితుఁడుగఁ జేయు ధర్మములు దేటపడంగ నుపన్యసించు మా
మతమిది దీనఁ గీర్తియు సమంచితధర్మముఁ బెంపు నొందెడున్.

341. వ. అయ్యుత్త[1]మోత్తమునకు నూర్ధ్వలోకగమనంబునకు సమయంబాసన్నం
బగుచు వచ్చెం దడయ కట్లు సేయుమనిన విని యవ్వసుమతీపతి మునీంద్రా
బహుబంధు [2]వధపాతకంబాచరించి యమ్మాననీయాత్ము నెదిరికెట్లువోదు
[3]నట్లుంగాక యకృత్రిమసమరశీలియగునగ్గుణశాలిం గృత్రిమసమరంబునం
గూల్చి క్రమ్మఱ నమ్మహాత్ము మొగంబు సూచి నాకు ధర్మంబు లుపదే.
శింపవేయని [4]యడుగ నేర్తునే యనుటయు నజ్జననాథునకు జనార్దనుం.
డి ట్లనియె.

342. తే. ఇంత నిర్బంధ మేటికి నిమ్మునీంద్రు
పనుపు సేయుదుగాక యిప్పాటనెల్ల
పెనుపులకుఁ బాత్ర[1]మయ్యెదు వనటతోడ
నెద్దియును నేల పురమున కేఁగు మిపుడు.

343. వ. మరల గాంగేయుకడకు వత్త మది మేలు లెమ్మని పలికి వెండియు.

---

339. 1. వలచినపుడు — కొన్నిప్రతులు, 2. చెపుమ — ఉ. ణ.

340. 1. ణ మగ్గల - ఏ. ఖ. గ. ట. మ. శ. ష, 2. నిన్ బ్రసన్నబోధితు - శ, 3 మోదితు - ఒ. ఓ

341. 1. మాత్మునకు - పెక్కుప్రతులు, 2. ఘాతంబాచరించి - ఉ. ఎ. ణ. 3. నది యునుంగాక - కొన్నిప్రతులు, 4. యెట్లడుగ నేర్తు - శ. ష.

342. 1. మయ్యెదు - పెక్కుప్రతులు.

344. తే. తమ్ములును విప్రవరులును ధరణిఁగల్గు
బహువిధంబులప్రజలును [1]బార్థివేంద్ర
చాతకప్రకరములు పర్జన్యుఁగోరు
నట్లు నినుఁ[2]గోరుదురు కృపనాదరింపు.

345. వ. ఈసర్వజనంబుల మనోరథంబును సఫలంబులు సేయు మని ప్రార్థించె నివ్విధంబునం గృష్ణద్వైపాయన నారదదేవలదేవస్థాణు[1]కృష్ణులులోనుగాఁ బెక్కండ్రు పెక్కుదెఱంగులఁ జెప్పిన వాక్యంబులఁ జిత్తంబు కలంకదేఱి కౌంతేయాగ్రజుండు రాజ్యభారనిర్వహణోత్సాహం బంకురింప శిశి[2]రాపగమసమయకమలంబు ననుకరించునాననంబుతో నప్పారాశర్యప్రముఖమునివరులకుం బ్రదక్షిణంబును దండప్రణామంబును నాచరించి వారలవలన వసుమతీ[3]వహానానుజ్ఞయు వివిధాశీర్వాదంబులుం బడసి వెలింగె వారును నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ.

346. సీ. దేవభూదేవపూజావిశేషము లాచరించి
యక్కురుకులశ్రేష్ఠుఁడుర్వి
నెడనెడ బ్రుంగుడువడి యున్నరాజులు
సనుదెంచి కనునవసరము వేచి
యునికి కృష్ణునిచేత విని పూసి తొడికట్టి
కొలువిచ్చి మణిహేమకుంజరాశ్వ
కాంతాదులగు తగుకానికల్ గైకొని
యానృపాలురకుఁ బ్రియంబొనర్చి

తే. యమ్ముకుందుండు వారును దమ్ముగమియుఁ
దక్కుఁగల బంధుమిత్రులు ధౌమ్యముఖ్య

---

344. 1. పౌరవేంద్ర – ల, 2. గోరుదురు కృపనాదరింపు – వీ. శ. ష. స. కొన్ని ప్రతులు; గోరు టతికృపనాదరించి – వా.

345. 1. జిష్ణులు – కొన్నిప్రతులు. 2. రాగమసమయ – క. గ. ప. బ. మ. శ. ష. కొన్నిప్రతులు, 3. పాలనాను – మ. వీ. శ. ష; నిర్వహణాను – గ. ల.

సూరిజనములు [1]బలయంగఁ దారకముల
మధ్యమున [2]నొప్పు చంద్రునిమాడ్కిఁ బొలిచె.

347. వ. మఱునాఁడు [1]కల్యంబునం గాలోచితకృత్యంబు లాచరించి ధవళానులేపన మాల్యవస్త్రాభరణంబుల నలంకృతుండై.

348. క. నవమగురథమున షోడశ
ధవళహరులఁ బూన్పఁ బనిచి ధరణీపుఁడు విధుం
డవిరళసుధారథం బె
క్కువిధము దోఁపంగ నెక్కెఁ గురువంశనిధీ.

349. శా. సారథ్యం[1]బు వహింప భీముఁడు సితచ్ఛత్రంబు గాండీవి [2]సె
ల్వారంబట్టఁగఁ జామరల్ గవలిడన్ హారిప్రభంబయ్యె న
త్తే రం దేవురు నగ్నిపంచకము వేదిం బొల్చున ట్లొప్పి రం
భోరాశిధ్వనివోలెఁ దూర్యనికరంబుల్ మ్రోసె నొక్కుమ్మడిన్.

-: ధర్మరాజు సపరివారంబుగాఁ గరినగరంబుఁ బ్రవేశించుట :-

సం. 12-38-34

350. వ. ఇట్లు నితాంత[1]కాంతప్రకారుండై పాండవాగ్రజుండు పాండురాజాగ్రజు నతనిదేవిం బ్రభూతాందోళికారూఢులం జేసి పురస్కరించుకొని శైబ్యసుగ్రీవ మేఘపుష్పవలాహకంబులనువాహనంబులు పూనినరథంబున సాత్యకిసహితుండయి వెలుంగువెన్నునిం బిఱిందిదెసం బెట్టికొని యతనికెలన మనోజవంబులగుహయంబులంబూన్చినయవదాతస్యందనంబున యుయుత్సుం డరుగుదేర నుచితవాహనారూఢుండై విదురుండు కుంతీప్రముఖకురుస్త్రీజనంబులనందలంబుల నిడికొని వెనుకనడవ నరేంద్రులు నానాముఖంబులం దమతమసేనలతోడం గూడఁగొలిచి చనుదెంచుచుండం జనునప్పుడు.

---

346. 1. కొలువంగ, బెరయంగ - అని పాఠములు, 2. నొప్పు - పెక్కుప్రతులు; బొల్చు - వా.

347. 1. కాల్యకరణీయంబులు నిర్వర్తించి (దీర్చి) ధవళాను - ప. మ. వీ. శ. ష. స.

349. 1. బొనరింప - కొన్నిప్రతులు, 2. పొల్పారం - ఓ. మ. శ. ష; బెంపారం - అ, త.

350. 1. కాంతిప్రకాశుండై - త. బ. మ. ల. శ. ష. కొన్నిప్రతులు.

351. క. ద్విరదంబుల నరదంబులఁ
దురగంబులఁ గాల్బలములఁ దూర్యంబుల సీ
[1]గిరులన్ గొడుగులఁ బడగలఁ
బరిస్ఫురితమయ్యె నతని పయనంబు గడున్.

352. వ. మఱియును.

353. క. వందిజనులుఁ బాఠకులుం
గ్రందుకొనం బొగడఁ జదువఁగా మాగధు లా
[1]నందముగఁ బాడనుచితపు
మందత్వము గమనమునకు మహిమ యొనర్పన్.

354. వ. అన్నరనాథుండు నడచి నాగనగరంబు ప్రవేశించె నంతకుమున్న యందలి జనంబులు గలువడములను దోరణంబులను గ్రముకకదళీస్తంభపూర్ణకుంభ స్థాపనంబులను గస్తూరికలయంపులను గర్పూరపుమ్రుగ్గులను బుష్పోపహారం బులను బ్రాలంబమాలికలను నొప్పుమిగుల నప్పురం బలంకరించి యాబాల వృద్ధంబుగాఁ బరమాంబరా[1]నులేపనమాల్యభూషణంబులం బొలిచి బహుల ప్రమదంబున సమ్మర్దంబులగుసంచారంబులం జారుత్వవిశేషంబుల వహించి రక్కురురాజోత్తముండు రాజమార్గంబు [2]దఱసి చను[3]సమయంబున.

355. తే. హర్మ్యములనుండి పణ్యపుణ్యాంగనాని
కరము లక్షతయుతమౌక్తికములసేస
[1]లలుకఁ గల్పలతానిచయములు పుష్ప
వృష్టి పెల్లుగఁ గురిసినవిధము దోఁచె.

356. వ. అట్టియెడఁ జూడం బరతెంచిన పౌరజానపదజనంబులు దమలోన.

---

351. 1. విరులన్ – కొన్నిప్రతులు.

353. 1. నందమున – వీ. శ. ష. కొన్నిప్రతులు.

354. 1. భరణమాల్యానులేపనంబులం – శ. ష, 2. దరియంజను – కొన్నిప్రతులు.
3. నవసరంబున – కొన్నిప్రతులు.

355. 1. లొలుకఁగల్పలతాచయంబులనుఁ బుష్ప – మ. వీ. శ. ష. స.

357. సీ. దిగ్విజయంబునం దేజస్వియయ్యు న
జాతశత్రుండనఁ జను నితండె
రాజసూయమహాధ్వరము సేసి విప్రులఁ
గనకరత్నాదులఁ దనిపె నితఁడె
నిత్యవ్రతంబుగా సత్యంబు[1]పాలించు
నిష్ఠయస్ఖలితగా నెఱపె నితఁడె
ధర్మైకనిరతుఁ డీతం డొక్కరుఁడ[2]చువ్వె
యని పల్కుటకుఁ బాత్రమయ్యె నితఁడె
తే. బలముఁ దగవును ధర్మంబు వెలయఁ బగఱ[3]
ననవశేషంబుగాఁ దెగటార్చె నితఁడె
యనఁగ మఱియును వివిధకీర్తనల హర్ష
వచనముల నుల్లసిల్లు రవంబు మిగిలె.

358. క. లావులు వెరవులుఁ దాల్మలుఁ
జేవలు నస్ఖలితములుగఁ జెల్లు పనులు నా
నావిధములఁ బేర్కొనుచుం
బావని నరుఁ గవలఁ బొగడు పటురవమెసఁగెన్.

359. క. వ్రతచర్యయు భాగ్యంబును
ధృతియుమతియు నరయ ద్రౌపదికి నెనయగు భూ
పతివల్లభాజనము లీ
క్షితిఁ గలరే యనురవంబు సెలఁగెం గలయన్.

360. వ. ఇట్లు[1]పెల్లయినమ్రోఁతను దరంగితంబులైన [2]నెరవుల పెంపునఁ బురంబు చంద్రోదయఘూర్ణమానంబైన మహార్ణవంబు ననుకరించె నాధర్మరాజు రాజమందిరద్వారంబు సేరంజనియె నప్పుడు బహువిధంబులగుశోభనద్రవ్యంబులు గరంబులం గొని భవ్యభూసురులును బుణ్యాంగనలును నెదుర్కొన వానినెల్లం గైకొనుచుం బ్రవేశించి యతం డేనుంగుమొగసాల

---

357. 1. పాటించు - శ. ష. కొన్నిప్రతులు, 2. చూవె - పెక్కుప్రతులు. 3. రననిన శేషంబుగా - శ.

360. 1. పెల్లెసగు — అ. త, 2. తేరుల - వీ; యిరవుల - మ; నెలవుల — ల,

నరదంబు డిగ్గి ధౌమ్యధృతరాష్ట్రపురస్సరంబుగా నభ్యంతరనివాసంబుసొచ్చి గృహదేవతలం బూజించి మగుడ బహిరంగణభూమికి వచ్చి [3]నగరదేవతా పూజలు సేయింపం దగువారలం బనిచి బ్రాహ్మణసంఘంబులం గానిపించు కొని కనకంబులును గోవులు మొదలైన వివిధవస్తువులు నొసంగె నప్పు డాశీర్వాదనాదంబులను శంఖభేరీప్రముఖమంగళతూర్య[4]రవంబులను రోదసి పిక్కటిల్లెఁ దదనంతరంబ నిశ్శబ్దంబై యున్న సకలజనంబులును నజ్జనపాలు నానను బాలోకించు చుండి రట్టియెడ దుర్యోధనసఖుండైన చార్వాకుం డను నొక్కరక్కసుండు విప్రాకారంబు గైకొని త్రిదండివేషం బలవడ నయ్యవనీదేవతాకోటిలో నిల్చి యన్నరనాథున కిట్లనియె.

-:చార్వాకుం డనురాక్షసు డు బ్రాహ్మణనిగ్రహంబునఁ జచ్చుట:-

సం. 12-39-22

361. చ. వినుము నరేంద్ర సర్వమగువిప్రజనంబును గూడి నన్నుఁ బం
చిన విధమీతఁడేటి[1]పని సేసినపాపము పెద్ద చంపుచో
జనకుఁడు భ్రాత పుత్రుఁ డనుశంక యొ[2]కించుక లేదు సద్గురుం
డని యెడికొంకు బుద్ధి నిసుమంతయుఁబుట్టదు వీనిఁ గాల్పనే.

362. వ. అను మని రని పలికి వెండియు.

363. ఆ. ఇట్లు శిష్టజనము లేవగింపఁగఁ జేయు
రాజ్యమేల బంధురాజినెల్లఁ
బొలియఁ జేసి యెట్టి భోగంబులనుభవిం
చెదవు కల్మషంబు చిక్కె నీకు.

364. వ. అనిన విని యవ్విప్రు లత్యంత వ్యథితాంతఃకరణు లగుచు నొం[1]డొరుల మొగంబులు సూచి యిట్లు వుట్టం బనియేమి యనువచనంబులతోఁ దిరుగుడు

---

3. నగరంబున దేవతా – కొన్నిప్రతులు, 4. రావంబులను రోదసి- కొన్నిప్రతులు.

361. 1. పని – ఐ. ట. శ, 2. కింతయు – గ. వి.

364. 1. డొరువుల - ఆ. ఐ. ట,

వడిరి ధర్మనందనుండు లజ్జావనతవదనుండై యూరకుండి వారలవలను గనుంగొని కేలుమొగిచి ఫాలభాగంబునఁ[2] గదియించి యి ట్లనియె.

365. తే. మ్రొక్కి వేఁడెద నను మీరు ధిక్కరింప
కాదరింపుఁడు మునిసమూహానుమతుఁడ
నై వినిశ్చయపరికలితాంతరంగ
వర్తనముతోడ నిచటికి వచ్చినాఁడ.

366. వ. అనవుడు భయసంభ్రమ[1]భరితు లగుచు నా భూసురులు దేవా యీ వాక్యం బులు మావలనం బుట్టినవి గావిది యేమియో కాని నీ వుత్తమక్షత్త్రి ధర్మంబున సముపార్జించిన యుజ్జ్వలశ్రీ సుస్థిరతం బొం[2]దెడుమని యతనికి [3]నాశ్వాసం బొనర్చి యమ్మాయాభిక్షువు నాలోకించి పరమ[4]బోధంబున నప్పురుషాధము నెఱింగి యమ్మహీపతితో వీఁడు దుర్యోధనసఖుం డగు రాక్షసుండు సన్న్యాసివేషంబున నేతెంచి యతనికి హితం బాచరించువాఁడై యీ దుర్వచనంబు లాడె నీకుక్క మొఱఁగినయంతన పాలమున్నీరుం బోని నీకుం గలంగనేల ధర్మాత్ములగు తమ్ములు [6]పనుపుసేయం బూజ్యం బగు సామ్రాజ్యంబు [7]వహింపుమని యాదరించి.

367. క. ఆరాక్షసుఁ గనుఁగొని కో
పారంజితనేత్రు లగుచు నవ్విప్రులు హుం
కారముఖరు లగుటయు నతి
ఘోరాకృతితోడ వాఁడు గూలెం బుడమిన్.

368. తే. బ్రహ్మతేజోనిహతి నిట్లు పడి మహోశ
నిప్రహతిపాతితోర్వీజనిభత నొంది
యున్నయద్దానవునిఁ జూచి యన్నరేంద్రుఁ
డెలమి సొంపు వహించెఁ [1]దమ్ములును దాను.

---

2. నమాపికొనియిట్ల - కొన్నిప్రతులు; ననిడికొని యిట్ల — ఎ.

366. 1. కలితులగుచు - ఒ. ఓ. ఔ. ట. ణ, 2. దెసమని — కొన్నిప్రతులు; దెసమ(వ)ని - గ. ణ. మ. వీ. ష. స. 3. నాశీర్వాదంబు లొనర్చి — వీ. శ. ష. కొన్ని ప్రతులు, 4. మునులప్పురుషా — అ. ఈ. ఎ. ణ. త, 5. రింపువాడై - శ, 6. పనులు సేయ - త. ప. బ. ల. కొన్నిప్రతులు. 7. బనుభవింపుమని - అ. మ. శ. ష. కొన్నిప్రతులు.

368. 1. బంధులును - కొన్నిప్రతులు.

369. వ. ఇట్లు ప్రీతుండై యజాతశత్రుం డవ్విప్రసమూహంబునకు సవిశేషార్చనం బొనర్చి వీడుకొలిపె నవ్వు డచ్యుతుండు బ్రాహ్మణస్తుతిసేసి యజ్ఞనపతితో నిట్లనుఁ గృతయుగంబునం జార్వాకుం డను దైత్యుండు తపం [1]బొనరించి పద్మభవుండు ప్రత్యక్షంబయిన నఖిలభూతంబుల [2]వలనను నభయంబు వేఁడిన నద్దేవుండు భూదేవతల కనిష్టంబులైన పనులు సేయకుండువాఁడవు చేసితేని యదియ నీకుఁ దుది యని పలికి యవ్వరం బొసంగె నట్లు లబ్ధవరుండై వాఁడు గర్వించి గీర్వాణుల బాధింపం దొడంగిన వారు విరించింగాంచి యారక్కసుండు సేయు బాధలు సెప్పిన నమ్మహాత్ముండేను మున్న యెఱింగి యొనర్చినవాఁడ దుర్యోధనుం డను రాజునకు నెచ్చెలియై యచ్చపలుండు [4]తత్కార్యం బాచరింపం జొచ్చి మహీసురులకు మనోవ్యథాకరం బగు కర్మంబు సేయు నప్పనికారణంబుగా వారల కోపంబునం [5]గూలం గలవాఁడని పలికె నద్దానవుండు నేఁడిట వచ్చి తన దుర్వినయంబున బ్రహ్మదండనిహతుండై పడియున్నవాఁ డని చెప్పి యప్పీనుండు [illegible] యాభూపాలు నుద్దేశించి వెండియు.

370. ఆ. మాఱుకొన్న[1]వారి నీఱు సేయుము ప్రజ
నరసి మనుపు ధరణి[2]సురులఁ బ్రోవు
నఖిలబంధుజనుల నాశ్రితులను సుఖ
వృత్తి మనుపు పెంపువెలయ[3] నధిప.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No. 10248

371. వ. రాజ్యాభిషేకశోభనం బనుభవింపుమని పలికి [1]యాభిషేచనిక [2]ద్రవ్యానయనంబునకుం దగువారిం బనిచి బయలి పెద్దకొలువుకూటంబున నమ్మహీపతికి మహోన్నత హేమమయసింహాసనంబు వెట్టించి వలయువారలకెల్ల సముచిత సమంచితపీఠంబు లుపచరింప నియోగించిన నప్పాండవాగ్రజుం డుల్లంబు కలంక యెల్ల డిగ్గిద్రావి యిచ్చం దెలివొంది చెలువొందు నిజ

---

369. 1. బాచరింప – మ. వీ. శ. ష. కొన్నిప్రతులు, 2. యందునభయం – ఆ. ఈ. ఏ, 3. రాక్షసుడు– పెక్కుప్రతులు. 4. వానికి హితంబాచరింపబూని – మ. శ. ష; హితంబొనరింప జొచ్చి – ల. 5. గూలునని – కొన్నిప్రతులు.

370. 1. నియతి – ఒ. ఓ, హేతి – ఔ, 2. సురల – పెక్కుప్రతులు, (సాధుత్వము చింత్యము), 3. యువధిప – కొన్నిప్రతులు.

371. యభిషేచనిక – ఆ. ఈ. ఉ. ఏ. క. ఖ. గ. వీ. 2. ద్రవ్యాయత (ద్రవ్యానయన) సంభారంబులు సమకట్టింపందగు – మ. వీ. శ ష. స. కొన్నిప్రతులు,

పీఠంబునం బూర్వాభిముఖుండై కూర్చుండె నతని కట్టెదురం గనత్కాంచ నాసనంబున సాత్యకిసమేతంబుగా శౌరియు వలపటను దాపటను మణిపీఠంబుల వడముడియుఁ గవ్వడియును వెనుకం గనకాయుతకుబ్జాసనంబులం గవల నిరువంకల నునిచికొని కుంతీమహాదేవియు దామోదరుని దక్షిణదిక్కున [4]నర్చిస్సముజ్జ్వలంబగు నాసనంబున ధృతరాష్ట్రుండును దదీయ ప్రాక్ప్రదేశంబునం బ్రస్ఫురితపీఠంబుల విదురుండును ధౌమ్యుండును ధృతరాష్ట్రుని పిఱుంద నర్హపీఠంబుల గాంధారీయుయుత్సుసంజయులునుం గూర్చుండి రా సమయంబున నంబుజాక్షుండు గృపావిశేషంబునఁ గృపాచార్యుం దగు తెఱంగున నయ్యజాతశత్రుం [5]గానిపించి యోగ్యాసనంబున ధౌమ్యుసమీపంబున నతని నునిచె నంత నప్పుడమిఱేఁడు సితకుసుమాక్షత కాంచన రజత రత్నగర్భాస్పర్శనం బాచరించెఁ దదనంతరంబ.

372. సీ. విద్వత్సమూహంబు వివిధదేశాధీశ
సంఘంబుఁ గార్య విచారపరులు
నర్థార్జనాది కృత్యంబుల వారలు
బహు[1]పరిచర్యలఁ బరఁగు జనులు
వైశ్యప్రముఖపౌరవర్గంబులును ముఖ్య
హాలికాదిజానపదావలులును
వైణికగాయకవాంశి[2]కాదివినోద
కరులును వారసుందరులు లోను

ఆ. గాఁగఁ[3]దగినవారు గాంచి యవ్విభునిస
త్కారములఁ బ్రమోదితాత్ములగుచు
భావములు దలిర్ప సేవించియుండ న
క్కొలువు సాల నొప్పెఁ గురువరేణ్య.

---

3. యుదఁ త్పార్శ్వంబుల మణిమయాసనంబులవడ - బ. మ. శ. ష, 4. నమర్చిన సముజ్జ్వలసమున్నతాస - వీ. శ. ష. స, 5. గాను పించి — పెక్కుప్రతులు.

372 1. విధచర్యల - అ. ల, 2. కోటి జనపదావలులు మరియు - మ. శ. ష, 3. నేగు దెంచికాంచి — మ. వీ. శ. ష. కొన్నిప్రతులు.

-:ధర్మరాజు పట్టాభిషేకమహోత్సవము:-

సం. 12-40-9

373. వ. అంత నాభిషేచనికద్రవ్యసంచయంబు సన్నిహితం బగుటయు మాధవాను మతుండై ధౌమ్యుండు ప్రాగు[1]దక్ప్లవనంబైన వేదికాతలం బలంకరించి యందు జాతరూపనవరత్నఖచితంబును దృఢపాదంబు నగు భద్రపీఠంబు ప్రతిష్ఠించి శార్దూలచర్మాస్తరణశోభితంబు సేసి యర్చించి కాంచనదామ జుష్టంబగు నుత్కృష్టఘనశంఖంబు సమంచితస్థండిలంబున నిలిపి పూజించి దానును దానిచుట్టునుం బార్థివంబులు హైమంబులు రాజతంబులు రత్న మయంబులు నగుకుంభంబు లొనర్చి వానను గాంగంబు లగుజలంబులు [2]నినిచి యన్నింటికి రత్నమంగళతరుత్వక్పల్లవకుసుమంబులను బంచగవ్యంబు లను సమంత్రకంబుగా సంస్కారంబు నిర్వర్తించి.

374. సీ. వీర్యవంతము లగువివిధమంత్రంబుల
తోఁ [1]గూడ సద్ద్విజస్తోమపరివృ
తునిఁ జేసికొని రాజుఁ దోడ్కొనియేఁగియా
వినుతపీఠంబున నునిచి శోభ
నాలంకరణమున నభిరామయైనపాం
చాలిఁ దద్వామపార్శ్వమున సహ[2]స
మాసీనఁగావించి యగ్నిముఖము సేసి
కొనిహోమతంత్రవర్తన మొనర్చె

తే. నంత నూర్జితశుభవేళయగుడు శంఖ
చక్రధరుఁడా[3]సమర్చిత శంఖమెత్తి
పృథివి కధిపతి వగుమని ప్రీతి నాప్త
థాసుతుని నభిషిక్తునిఁ జేసె నధిప.

---

373. 1. దీచీప్లవంబైన – ప. మ. ల. శ. ష. కొన్నిప్రతులు, 2. నినిచి – పెక్కు ప్రతులు; నిలిపి – వా.

374. 1. గూడగ సద్విజకోటి గూడి – క. బ. మ. ల. శ. ష, 2. సుఖాసీన – కొన్ని ప్రతులు, 3. సమంచినశంఖ మెత్తి – అ. ఆ. శ. ష. కొన్నిప్రతులు. ఇచ్చట మూలము "పాంచజన్యాభిషిక్తశ్చ రాజ్యామృత ముఖ్యోఽభవత్" 12-40-17 చిత్ర శాలా ప్రతి.

375. వ. అప్పుడు చిత్తంబు త్తమప్రకారంబై యాంబికేయుండు ప్రసన్నవదనుండగు చుం బ్రతిష్ఠితంబు లయినకలశంబులలో నుజ్జ్వలం బగు నొక్కటి ధౌమ్యుం [1]డంది యీ నెత్తి యాభూపోత్తము నభిషేకించె మఱియుం బ్రభూతాత్ము లగురాజులను బ్రకృతులలోనం దగువారును దదభిషేకశోభనంబాచరించిరి శంఖానకదుందుభిప్రభృతిమంగళ[2]తూర్యంబులు గంభీరనాదంబులం జెలంగె నివ్విధంబున సుహృజ్జనహృదయంబు లానందింప ధర్మనందనుండు సామ్రాజ్యపదస్థుండై భూసురదీనానాథప్రముఖ పాత్రంబులకు వివిధబహు ధనంబు లొసంగె నట్టియెడ విద్యావిశిష్టబ్రాహ్మణాదిపురుషసత్తము లక్కు రుసత్తమున కభిముఖులై దేవా దైవమానుషంబులకలిమి నతిమానుషం బగు నీవిజయంబును వసుధాధిపత్యసంప్రాప్తియు నింతయొప్పునే యనిన విని వారలతో నవ్వసుంధరావల్లభుండు.

376. సీ. కలిగె లేకుండె [1]నిట్లలఘుగుణంబులు
వాక్రుచ్చి మీయంతవార లిట్లు
గొని[2]యాడఁ బాండునందనులు [3]ధన్యాత్ముల
యని పల్కి యంబికాతనయుఁ జూపి
తండ్రియు గురువును దైవంబు నీతఁడ
మాకు మీరెల్ల నీమనుజవిభుని
పనుపు సేయుటయు నీతనికిఁ బ్రియంబుగా
వించుటయును మమ్ము వేన[4]వేల

తే. విధులఁ బ్రీతులఁ జేత యుర్వీజనములుఁ
బౌరులును మీరలును దొంటిభంగిఁదప్ప
కిమ్మహారాజునెడ వినయమ్ముతోడ
నడచు[5]చుంటయ యెంతయు నాకుఁ బ్రియము.

---

375. 1. డెత్తియీ – కొన్నిప్రతులు, 2. తూర్యరావంబులు వీరనాదం – మ. వీ. శ. ష.

376. 1. నిట్లలపుగుణంబులు–ఖ. ట. డ. న. ల. స 2. యాట – కొన్నిప్రతులు 3. ధన్యాత్మకులని – మ. వీ. శ. ష. 4 వేలు – కొన్నిప్రతులు 5. పుచుండుట, చుచుండుట – అనిపాఠములు.

377. క. జ్ఞాతివధ మట్లు సేసియు
నీతనిఁ గొల్చుటకుఁ గాఁగ [1]నీగృహధర్మో
పేతత్వ[2]ము బొరసితి [3]భూ
భూతికి మనకు విభుఁ డీప్రభువ మఱవకుఁడీ.

378. వ. అని చెప్పి నిజేచ్ఛ వర్తించి సుఖంబుండు[1]వారుగాఁ బ్రార్థించి వినయంబుతో ధృతరాష్ట్రగాంధారుల నగరిలోని కరిచి పౌరులను జానపదులను బోవం బనిచి సగౌరవంబుగాఁ గృపాచార్యు నిజనివాసంబున కరుగ వీడ్కొలిపి యువరాజపదంబున భీమసేను నిలిపి కర్తవ్యవిచారంబునకు దదీయనిశ్చయంబునకును సంధివిగ్రహాది[2]షాడ్గుణ్యచింతనంబునకును విదురునిం బ్రియవచనపూర్వకంబుగా నియోగించి వలయుపనులు వెనుక ముంద రరసి యెఱింగించుటకు నాయవ్యయంబు లెఱింగించుటకును సంజయుం జొనిపి [3]సేనలకొలందులను గనుంగొనుటకు భృత్యులకు జీవితంబులు పెట్టుటకుఁ గర్మకలాపంబులు సేయించుటకును నకులు నాజ్ఞాపించి దర్పితుల మర్దించుటకుఁ బరచక్రంబు లాక్రమించుటకు నర్జును నిర్దేశించి బ్రాహ్మణకార్యంబులకు శ్రౌతస్మార్తకృత్య[4]సమనుష్ఠానంబునకు ధౌమ్యుం జాలించి సహదేవుం జూచి నీవు మదీయగోపనపరుండవై [5]సర్వావస్థలయందును మత్సమీపంబున నిల్చునది యనీ పలికి మఱియుం గరణీయంబు లగునధికారంబులనెల్లను [6]గల్పించి వీరలమీఁదన పెట్టి యుయుత్సుం గనుంగొని విదురసంజయుల నాలోకించి మీర లనుదినంబును నవధానంబు గలిగి [7]రాచవారియోగ

---

377. 1. నిగ్రహధర్మో – ఆ. త; నేగృహధర్మో – మ. శ. ష. 2. ముకొప్పితి – ఒ. ఓ. 3. నీభూపతికి – త. మ. వీ. శ. ష. స. కొన్నిప్రతులు; నీభూతలి – శ

378. 1. నట్లుగాఁ బ్రార్థించివినయం – శ. ష. కొన్నిప్రతులు. 2. షడ్గుణచింత – వీ. శ. ష. కొన్నిప్రతులు 3. దర్పితులగు మహీపతుల – మ. వీ. శ. మూల మునందు నకులుని విధులను గూర్చిచెప్పిన తరువాత నేయర్జునుని విధులు చెప్పబడినవి. 4. సదనుష్ఠానంబునకు – న. ల. 5. సర్వస్థలంబులయందు. సర్వకార్యంబులయందు – అని పాఠములు 6; గలాపించి వీరలు వీరలని వారి వారి మీదను (వారలమీఁదన) పెట్టి యుండక యుయుత్సునిం గనుంగొనినీవును నిర్వహింపుమని పనిచి – స; దలపించి– కొన్నిప్రతులు. 7. రాచవారి అనగా గాంధారీ ధృతరాష్ట్రులను భావముతోచుచున్నది (చూడు-మ) ఇచ్చట మూలమున నిట్లున్నది. "విదురం సంజయం చైవ యుయుత్సుంచ మహామతిమ్ అబ్రవీత్పరవీరఘ్నో ధర్మాత్మా ధర్మవత్సలః ఉత్థాయోత్థాయ తత్కార్యమస్య రాజ్ఞః పితుర్మమ సర్వం భవద్భిః కర్తవ్యమ ప్రమత్తైర్యథాయథమ్" పౌరజానపదానాంచయాని కార్యాణి సర్వశః రాజానం సమనుజ్ఞాప్యతాని కర్మాణి భాగశః 12-41-17, 18, 19.

క్షేమంబు లే నె ట్లట్ల నిర్వహింపవలయుఁ బురజనంబుల భూజనంబుల కర్జం బులు రాచవారి కెఱింగించి పంచినట్లు నడపంగలవార లని యప్పగించి యభ్యంతరమందిరంబునకు విజయంచేయు మని కుంతీదేవినిం బాంచాలీసహి తంబుగాఁ బుచ్చి.

379. తే. ప్రేమసంప్రీతివినయమిశ్రితవిలోక
నంబు గృష్ణుని ముఖకమలంబునందు
[1]మాసరంబగు వికసనమధువునకు మ
ధువ్రతం బయి నిగుడ నాసువ్రతుండు.

380. వ. అమ్మహాత్ముని సాత్యకిసహితంబుగా వీడుపట్టున కనుప ననుజన్ముల ననిచి యుచితవర్తనంబున నుండి పదంపడి భండనంబునం జచ్చినవారిం జిత్తంబున నిరూ[1]పించి తొడంగి.

381. తే. బ్రాహ్మణానుజ్ఞతోఁగూడ బంధుజనుల
కందఱకు వేఱువేఱ మహావిభూతి
వెలయ నంచితశ్రాద్ధక్రియలు సభక్తి
కముగ రత్న హేమాదిదానములు మెఱయ.

382. వ. అనుష్ఠించి ద్రోణాచార్యద్రుపద[1]తద్బంధువిరాటతదీయజ్ఞాతులకును బ్రత్యే కంబ కర్ణాభిమన్యుప్రభృతుల కె ట్లట్ల సర్వదక్షిణసామగ్రి [2]వెలయం బరలోక క్రియలు నిర్వర్తింపం జేసి దుర్యోధనాదులకు నంతకంటె విభవం బెసంగ ధృతరాష్ట్రుం డౌర్ధ్వదైహికవిధు లాచరించునట్లుగా నొనర్చి తా నెఱింగిన

---

379. 1. మాధురంబగు - న; మానసంబగు - ల; మానసంబున. - ఔ. ట. శ; మా సరంబుగ - అ. ఆ. గ. వీ

380. 1. పింపందొడంగి_క

382. 1. తద్వంశ - కొన్నిప్రతులు. 2. నెరయ - పెక్కుప్రతులు 3 క్రియలాచ - అ. క. మ. శ. శర. ష.

వారల కెల్ల లగ్గసేయుటకుఁ దగుబంధులు లేనివసుంధరాధిపుల నెల్ల నుద్దే శించి [4]యంచితదానంబులతోఁ జేయ ధౌమ్యుం బనిచె మఱియును.

383. క. చలి[1]వందిరులును సత్త్రం
బులుఁ బెట్టించెను దటాకములు దేవగృహా
మ్ములుఁ గల్పించెను బంధుజ
నులకు సుగతి యగుటకై వినుతభంగి నృపా.

384. క. లోకమునఁ గలుగు భూసుర
లోకమునకు నెల్ల గోవులుం బసిఁడియు నా
నాకల్పంబులు బంధుల
కై కోటివిధముల నిచ్చె నతులితభక్తిన్.

385. వ. ఇట్లు సకలబాంధవసుహృజ్జనంబులకుం [1]బారలౌకికక్రియలు సేసి [2]యనృణ త్వంబున వెలింగి [3]జగంబులచేతం బొగడు వడసి గృతకృత్యతం బొందె నివ్విధంబున [4]ప్రాప్తసామ్రాజ్యుండయిన పాండవాగ్రజుం డొక్కసముచి తావసరంబున గోవిందున కభిముఖుండయి వినయంబునం గేలు [5]మొగిచి.

-: ధర్మజుఁడు శ్రీకృష్ణు నుచితవచనంబుల స్తుతించుట :-

సం. 12-43-1

386. తే. అమలభవదీయసుప్రసాదమునఁ జేసి
పితృపితామహక్రమయోగ్యపీఠమైన
వినుతసామ్రాజ్యమున కేను విభుఁడనై కృ
తార్థతానందపూర్ణుండ నైతిఁ గృష్ణ.

387. వ. అని మఱియును.

---

4. యుచిత - గ. న

383. 1. పందిళ్ళను - అ. ఇ. ఉ ఎ. గ. డ. మ. వీ. ష; విందిళులు. పందిరులు - స

385. 1. బరలోకక్రియలు - శ. ష; కొన్నిప్రతులు 2. సుగుణత్వంబున - ఒ. ఓ. 3. జనంబులచేత - కొన్నిప్రతులు. 4, సంప్రాప్త - ఈ. మ. వీ. శ. ష. 5. మొగిడ్చి - వీ. శ. ష. కొన్నిప్రతులు.

388. క. బావలు మఱఁదులు ననుచును
నీవు కృపాతిశయమెసఁగ [1]నెమ్మిని మమ్ముం
గావను బ్రోవను దలఁచి ర
మావర కలిపికొని తిరిగి [2]మన్నించుటలన్.

389. వ. తేఁకువలేక మెలంగితిమి గాక భవదీయమహానుభావం బున్నరూపెఱుంగను
దగం గొనియాడను నే మెంతటివార మని పలికి వెండియు.

390. క. ఆదిమపురుషుఁడ వగుటను
వేదంబులు సెప్పు నవియువెఱచుఁ బలు[1]కఁగా
నీదృక్ప్రకారుఁడని దా
మోదర నీపెంపెఱుంగ నొరుల కలవియే.

391. క. దురితములఁ జెఱుప శుభములఁ
బెరిఁగింపం జాలునట్టి [1]పేళ్లులు నీకుం
బురుషోత్తమ [2]కడుఁబెక్కవి
పరమార్థద్యోతకములు భావింపంగన్.

392. తే. ప్రయతులగు సద్ద్విజులు వానిఁ బరమభక్తి
యుక్తినెపుడుఁ[1]బఠించుచు భుక్తిముక్తి
దాయి వగు నిన్ను సతతంబుఁ దలఁచుచును న
మస్కృతులుసేసి యవ్యయమహిమఁ గంద్రు.

393. వ. అని పలికి విష్ణు[1]విశ్వాత్మ జిష్ణు శర్వహంస దామోదర శంభుప్రముఖంబులగు
ప్రభూతనామంబులం బ్రస్తుతించినఁ బ్రీతుండై పుష్కరాక్షుండు పుష్క
లంబైన వాగ్విశేషంబుల నాధర్మనందను నభినందించెఁ దదనంతరంబ కొల్చి

---

388. 1. నెమ్మిని - పెద్దప్రతులు; నిర్మలశ్రద్ధాపమున నెరిగి కాచితి శ్రీవల్లభనిన్ను నెపుడు జింతింతుమదిన్ - ట; నెమ్మది- వా. 2. మరగించుటలన్ -త. ద. బ. వీ. స; మరలించుటలన్ - ప;

390. 1. కనేతాదృక్ప్రకా - వీ స.

391. 1. పేరులు - ఒ. ఓ. ఔ. క. ప. బ. మ. వీ. శ. ష. 2. కలుగుటయది - అ. ఉ. ఎ. ణ; కలవటయవి - క. బ. శ.

392. 1. భజి చుచు - ఒ. ఓ. ఔ. ఖ

393. 1. జిష్ణు, వాసుదేవ, జనార్దన, దామోదరప్రముఖ - మ. శ. ష; హంస, శంభు మున్నగు నామములును మూలమునందు కలవు.

యున్నజనంబుల నిజనివాసంబులకుం బోవం బనిచి యక్కురుసత్తముండు దమ్ముల నాలోకించి.

394. మ. అటవీదేశములందు [1]గాఢబహులాయాసంబులం [2]గంది దు
ర్ఘటమత్స్యేశ్వరుసేవఁ గుంది బహుసంగ్రామంబులఁ విద్విష
త్పటునానాస్త్రమహోగ్రశస్త్రచయనిర్భగ్నాంగతం బొంది యు
త్కటదుఃఖంబుల మీరలొందితి రభేద్య స్థైర్యులై నాకుఁగాన్.

395. వ. నన్నుం గృతకృత్యునిం జేసితిరి కృష్ణప్రసాదలబ్ధం బయిన యీజయశోభ నంబు నిజేచ్ఛాకలిత[1]సుఖావాప్తిలీల ననుభవించుచు స్వాత్మప్రియ[2]ప్రకారంబుల వర్తించుచు నవధానంబుతో రాజ్యాంగసప్తకం బరయుం డని చెప్పి యాంబికేయు [3]ననుజ్ఞతోడ.

396. సీ. బహురత్నమయఘనప్రాసాదమండప
దాసదాసీజనోద్భాసితంబుఁ
దత్తుల్యవైభవ తదధికధనధాన్య
ముఖవస్తుసంచయ సుఖకరంబుఁ
గిన్నరవల్లభగృహసమానత్వ మ
హావిభూతిస్ఫురణాంచితంబు
సర్వసంపత్స్ఫూర్తిచారువామా[1]క్షీ ప్ర
చారసంశోభిత[2]స్థలచయంబు

తే. నైన[3]వాని రారాజుని ల్లనిలజునకు
దుస్సనేనుమందిరము పార్థునకు వరుస
తోడ దుర్మర్షణునియును దుర్ముఖునియు
నిండ్లు గవలకు సంప్రీతి నిచ్చె నృపతి.

---

394. 1. మున్ను - ఓ. ఓ; తాప - గ 2. గుంది - ఓ. ఓ. ఔ. గ. డ

395. 1. సుఖలీల - మ. ష 2. దానంబులకు నర్థులర్థించుచుండ - ఉ ఎ. 3. ననుజ్ఞఁగొని - మ. శ, ష

396. 1. క్షీసంకులపరి - కొన్నిప్రతులు 2 తాగారచయము - ఎ. శ. 3. దాని - అ. ఉ; ఎ. ఓ ఓ. ఔ ట. ణ. స ల. శ

397. వ. మఱియు విదురయుయుత్సు సంజయ ధౌమ్యులవదనంబు లాలోకించి మీమీని కేతనంబులు మీరలు గైకొనుం డని నియోగించి పెద్దనగరిలోన [1]ధృత రాష్ట్రుండు [2]పున్న పన్నుగా వసియించు హర్మ్యంబున నజ్జనపతి నునిచె నివ్విధంబున గృహంబులు విభజించి యిచ్చి కృష్ణసాత్యకుల సవ్యసాచిసద నంబున నిల్చునట్లుగా నిర్దేశించి యందఱం బోవం బనిచి యభ్యంతరమంది రంబున కరిగె నాభీమసేనాదు లమ్మహనీయవాసంబులు సేకొని యంతేదుం బ్రభూతాన్నపానాద్యనుభవంబుల సుఖించియుండ నవ్విభుండు నిజేచ్ఛవిహ రించె నని యిట్లు ధర్మపుత్రుచరిత్రంబు సెప్పిన విని యబ్భంగిం బ్రాప్త సామ్రాజ్యుండై పాండవాగ్రజుండు పదంపడి యెత్తెఱంగున వర్తించె సకలజగద్గురుండగుకృష్ణుం[4]డు మఱి యెట్లుండె నెఱింగింపు మనుటయు.

398 శా. భక్తాంభోరుహబాలసూర్యదనుజప్రధ్వంసనాచార్య సు
వ్యక్తావ్యక్తనిజప్రకార సదయవ్యాపార దాంతిక్షమా
సక్తస్వీకృత నిత్యవేదపరిషత్సంస్తుత్య మాయావిని
ర్ముక్తద్యోతన తార్క్ష్య [1]శాక్వరమహామూర్తిస్ఫురత్కేతనా.

399. క. భవదుఃఖ[1]భరనిరాస
[2]ప్రవీణనానాభిధాన పారాశర్య
స్తవనీయగుణనిధాన స
మవబోధనిరంతరా విదాత్మాధీనా.

---

397. 1. వృద్ధరాజు - మ, శ. ష 2. మున్ను వసియించు - వీ. 3. దుసమస్తవిభవాను భవం - క. బ. మ. శ. ష 4. డెట్లుండెనె ఱింగింపు - క. గ. మ. శ. ష

398. 1. శాశ్వతమహా-మ. వీ. శ. ష. కొన్నిప్రతులు. కాని యిచ్చట శాక్వర(శాక్కర) శబ్దమే ఉచితము - శాక్వర, శాక్వర - Anon Apte's Dictionary. హరి హరనా ధుడు గరుత్మంతుని చేతను వృషభముచేతను ప్రకాశించు కేతనముగలవాడు

399. 1. భవ - ఇ. ఉ. ఊ. ల మ. వీ శ. ష; భయ - అ. ఈ. 2. ప్రవణ ప్రగుణాభి రామ - స; ప్రవణానానాభిధాన - అ. ఎ. ణ. క, శ

400. మాలిని. ప్రకృతిపురుషయోగీ [1]భక్తతాత్పర్య[2]రాగీ
సకృపహృదయపద్మా [3]శాంతిచిత్తైకసద్మా
వికృతిరహితమూర్తీ విశ్వభూతప్రవర్తీ
సుకృతఫలమయాత్మా సుస్థి[4]రానందవర్త్మా.

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్రబుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబయిన శ్రీ మహాభారతంబున శాంతిపర్వంబు నందుఁ బ్రథమాశ్వాసము.

---

400. 1. భక్తి - అ ఓ మ; భవ్య - ఐ. డ 2. యోగీ - ఒ ఓ ఖ 3. శాంత - ప. మ. ల. శ. ప. కొన్నిప్రతులు 4. శానంద - కొన్నిప్రతులు

శ్రీమదాంధ్ర మహాభారతము

శాంతిపర్వము - ద్వితీయాశ్వాసము

—x—x—

1. క. శ్రీశుచితా [1]ధృతి[2]కరణక
లా [3]శాండకటాక్షలీల లౌల్యరహితలో
[4]లా శక్తిత్రయసమయు
క్త్యాశోభిత[5]రూప హేల హరిహరనాథా.

-: ధర్మనందనుని ప్రవర్తనము :-

సం. 12-45-3

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నిట్లు సమధిగతసామ్రాజ్యుండై ధర్మనందనుండు దేజో[1]విశేషంబున మహోజ్జ్వలత్వంబు నొంది మహీసురుల నాశ్రితజనంబుల నర్థులం గృతార్థులం గావించి ధృతరాష్ట్ర [2]గాంధారీవిదురులకు రాజ్యంబు సమర్పించి మీర లింతటికి నొడయుల రేను మీపనిచినపని సేసి [3]పెట్టినయట్లు గుడిచి యుండంగలవాఁడ ననిపలికి నిత్యంబును వారలయనుమతిగొని భవ్యమార్గంబునం [4]బ్రజలం బాలించుచు[5]వారికిం బూర్వప్రకారంబుకంటె [6]నతిశయిల్ల నెల్లవర్తనంబులు సంప్రీతిం జెల్లించుచు [7]విపతులైన సతుల నుమ్మలికంబు[8] వొరయకుండం గరుణ నరయుచుఁ

---

1. 1. దృక్కరుణ - ఎ. గ 2. కరుణ - ఓ. ణ. ప. బ. 3, శాంత - పెక్కుప్రతులు. 4. కాశక్తి - ఉ. ణ. 5. హేలలోల -, హేలరూప -, రూపకేళి - అనియుపాఠములు.

2. 1. విశేషత్వంబున - ఐ. ట. డ. న. 2. గాంధారీ కుంతీవిదు-అ. ఐ. డ. 3. మీరు పెట్టిన-ఒ. ఓ. 4. బ్రజాపాలన చేయుచు - ఎ. గ. 5. వారినిందొల్లింటికంటె - ఎ. గ. 6. నతిశయంబుగా - అ. 7. రహితపతులైన-ఇ. ఊ; విగతపతులైన - గ. 8. బొరయకుండ - ఉ. ఊ. ఔ. ణ.

గృప యుయుత్సు సంజయులకుం గౌరవామాత్యులకు మన్ననలు సలుపుచుఁ గుంతీదేవికి [9]శుశ్రూష [10]యాచరించుచుఁ బాంచాలికి [11]సౌమనస్యం బాపాదించుచు ధౌమ్యునకు సగౌరవంబుగా సకలసంపదలు నొసంగి తన్ముఖంబు[12]న దేవపితృపూజనంబులు నతిథి[13]తర్పణంబులు వైదేశికవిప్రార్చనంబులు దీనానాథపోషణంబులుం బరమసంతోషంబుతో నడపుచుం గృష్ణు నారాధించుచు సమస్తపౌర[14]జనపదకోటులమనంబులఁ బ్రమోదంబు పరిపూర్ణం బగునట్లుగా నివ్విధంబునఁ బ్రవర్తిల్లుచుండి యొక్క నాఁడు రేపకడ [15]కృష్ణునియున్నమందిరంబునకుం బోయి.

-:ధ్యానాసక్తుఁడైన శ్రీకృష్ణునింగని ధర్మజుఁడు సంభాషించుట:-

సం. 12-45-13

3. సీ. మణి[1]హేమపర్యంక మహితోప[2]వేశు[3]ను
సురుచిరాభరణవిస్ఫురితగాత్రుఁ
గౌస్తుభరత్న[4]వికాసివక్షస్థలుఁ
బీతకౌశేయ[5]సంవీతమూర్తి
మేరు[6]తటీగతమేఘసంకాశు న
క్షత్రగణావృతగగనసదృశు
[7]నూతనోదితరవిద్యోతితోదయగిరి
నిభు[8]రుక్మబద్ధేంద్రనీలతుల్యు

---

9. మన్నన (లు) - ఒ. ఓ. 10. సేయుచు - కొన్ని ప్రతులు. 11. సౌమ్యంబాపా- ఒ. ఓ; సౌమనస్యంబు వాటింపుచు - అ. ఎ; సౌమనస్యంబాచరింపుచు - ఉ. 12. నసభ్యాగతదేవ - ఓ. నభ్యాగతపితృ - ఒ; 13. సంతర్పణంబులు-ఇ. ఊ. ఓ. ఓ. న, పూజనంబులు-ఉ. ఔ. ట. ణ. 14. జాన పద—అ. ఆ. ఉ. ఎ; జనజానపద— గ. ల. శ. ష. 15. కృష్ణుఁడున్న — అ. ఉ. ఖ. ణ. న.

3. 1. మయ — ఆ ఈ. 2 వేశుని — గ. ల 3 సంసురుచి — క. ణ. వీ. శ. ష. 4. వికాస —. వికాసిత — వికాశ — అనియు పాఠములు. 5. సంస్థిత —, సంవిహిత— సంవిహిత — సంచిత — అనియు పాఠములు. 6. తటిర్గత — గ ట; తటిర్గత — ఉ. ణ. 7 సూతమోదిత — ట. 8. రుక్మబద్ధ —. రత్నబద్ధ —, రుక్మిఖండేంద్ర — అనియు పాఠములు.

ఆ. నమ్ముమారిఁగని కృతాంజలియై భక్తిఁ
జిత్త[9]వృత్తి గరము జొత్తిలంగ
నంతకంత కాననాంబుజ మలరంగ
నిట్టులనియెఁ దియ్య[10]మెసకమెసఁగ.

4. తే [1]కడపితే రాత్రి సులభ[2]సౌఖ్యంబుగా మ
నంబు గాఢ[3]ప్రసన్నమే యంబుజాక్ష
దైవియగునీదుబుద్ధి కతమునఁగాదె
ధర్మ[4]గతిఁ బ్రాభవంబుఁ బొందంగఁగంటి.

5. వ. త్రిభువనవ్యాప్తవిక్రముండవగు నీ [1]కటాక్షంబునకలిమింగాదే జగత్త్రయ సంభావ[2]నీయుండనై వెలింగితి ననుచుం జేరంబోయి.

6. క. తనయుచితాలాపములకు
మనుజేశ్వర మాధవుండు మఱుమాట యొకం
డును బలుకక [1]భవ్యధ్యా
నని[2]రూఢత నున్నయపుడు నరపతి యతనిన్.

7. వ. నిరూపించి యిట్లనియె.

8. సీ. పంచాత్మకం [1]బైనపవనంబు నిగ్రహీత
మైనది భవదింద్రియములు మనము
నం దాఁగఁబడ్డవి యవియును నదియును
బుద్ధియం దొదిఁగించి శుద్ధమైన
[2]నాలవతెరువున లోలతారహితముల్
గాఁగ నిన్నియును సంకలితములుగ

---

9. మతిశయమ్ము – ఆ. 10. మెసఁగనెసఁగ – ఆ.

4. 1. కడపిరే–, కడపితివె –, కడపితివి – కడపితినీ కడపితివి – అనియు పాఠములు. 2. సౌఖ్యములు – ఉ. ణ. 3. ప్రసన్నమై – ఇ. ఊ. ఎ. ఔ. ణ. 4. రతిగౌరవంబు – ఇ. ఊ.

5. 1. కటాక్ష వీక్షణకలిమి – అ; కటాక్ష లక్షణంబుకలిమి – ఖ 2. నీయవిక్రముండనై – కొన్నిప్రతులు.

6. 1. భగవధ్యాన – క. 2. నిరూఢినినున్న – ఇ.

8. 1. బగు – కొన్నిప్రతులు. 2. నాలవు – ఆ. ఈ. ఖ; నాళపు – క.

నంచిత క్షేత్రజ్ఞునందు గూర్చినవాఁడ
వీపరమధ్యాన మేమికతన

తే. నొలసెనొకొ లోకములకు నొండొక్కవింత
లేక నెమ్మదియున్నది యేకరంబు
విస్మయముఁ బొందె నామది వినఁగ నర్హా
మేని వినిపింపవే నాకు నిత్తెఱంగు.

9. వ. అని యిట్లు ధర్మనందనుండు నివాతనిశ్చలదీపప్రకారంబున నున్న యప్పరమ పురుషుం బ్రార్థించి మఱియును.

10. తే. క్షరము నక్షరమును నీవ కర్తయును వి
కర్తయును నీవ యాద్యంతగతులు నీవ
యొక్కఁడై వెలిఁగెడు పురుషోత్తమాభి
ధానవాచ్య వినమ్రవాత్సల్యకల్య.

11. వ. ప్రసన్నుండ వగుము నాడెందంబు సందియంబు వాయంజేయవే యని విన్నవించినం బాంచజన్యధరుండు బుద్ధియు మనంబు నింద్రియంబులును గోచరత్వసంప్రాప్తంబులు గావించి కొంచెపునగవున నెమ్మొగంబొప్ప నప్పుడమి ఱేని నాలోకించి యిట్లనియె.

12. సీ. గంగ యెవ్వనిఁ దనగర్భంబునం దతి
శ్లాఘాసమేతయై సంభరించె

---

3. వాఁడవిట్టిరర-ల. 4. శ్లాఘ-వ. 5. యేమికతననొండొక్క-వ. 6. నొండొకచింత - ఉ. ణ. 7. యేకతంబు - పెక్కుప్రతులు. 8. వలయు నాకేతెఱంగు - ఇ. ఊ. 9. వాకిప్పుడిత్తెఱంగు — ఉ. ఉ.

9. 1. నియమయోగప్రకారంబున - ట; నివాతనిశ్చలప్రదీప - ఐ. ఖ; నివాతనిశ్చల దీపంబునను కరించియున్నయప్పరమ - ఉ. ఉ

10. 1. నఖలమునకుఁగర్త - ఐ. ల. ష.

11. 1. ఉవుగమ్ము ఖ. బ. శ. ష. 2. నవ్వునెమ్మొగం —. నవ్వునెమ్మొగం — అనియు పాఠములు. 3 నెమ్మనంబునకొప్ప - అ; నెమ్మొగంబునకొప్ప - ఆ. గ.

12. 1. నందిడి - కొన్నిప్రతులు 2. సమేతుగా జనితుఁజేసె - అ. 3. సంచరించె - ఉ. ఉ. ఖ. గ. ల. శ.ష; సభరించె - కొన్నిప్రతులు.

భార్గవుం [4]డెవ్వనిఁ బరమ[5]శిష్యుఁడుగాఁగఁ
బడసి గురుత్వ మెక్కుడుగ [6]నెగడె
నారాముఁ డెవ్వని[7]తో రాసి యిరువది
[8]మూఁడు దినముల[9]కు వాఁడి [10]దఱిఁగె
గాశీశుక[11]న్యలు గారణంబుగఁ బోరి
యెవ్వని కోడి రనేకనృపులు

తే. వేదములు నాలుగును ధనుర్వేదమును మ
హాస్త్రములుఁ జెంది యెవ్వనియందు వెలిఁగె
నట్టి భీష్ముండు నన్నిప్పు డాత్మఁ దలఁచు
చునికిఁ దద్గత మయ్యె నామనము నధిప.

13. క. అనలము [1]శమించు చాడ్పున
[2]ననఘ యతండు పరమోన్ముఖాత్ముండై తా
ననుఁదలఁచె నింద్రియంబులు
మనమునఁదగ నిగ్రహించి మహిత[3]సమాధిన్.

14. క. శర[1]తల్పగతుం డతఁడే
శరణంబుగ నాశ్రయించి సద్భావవ్యా
ప్తిరతుం డగుటను విను త
త్పరత నతనియందు నాదు [2]భావంబెలసెన్.

---

4. డెవ్వఁడు-ఆ. ఈ గ. డ. 5. శిష్యుండుగాఁబడసి - ఉ. ఔ. ట. ణ; శిష్యునిఁ గాఁగ - న. శ. ష. 6. బడసె - ఔ. క. ప; గనియె-బ, 7. ననిడాసి - శ. ష. 8. యునుమూఁడు - ఇ. ఊ. 9. కుక్కుదఱిఁగె - ఇ. ఊ. 10. దొరఁగె - దొలఁగె అనియుపాఠములు. 11. కన్యలకలహంబుగా - ట.

13. 1. దమించు అ. త; రమించు - ఇ. వహించు-ఉ. 2. ననఘా యాతండును పరమాత్మోన్ముఖుఁడై-బ; ఘనుఁడగునతఁడుఁబరమో - క. శ; ఘనుఁడగు నతఁడు నుపరాఙ్ముఖాత్ముండై తా-బ. 3. విచారా-ట.

14. 1. తల్పుండగునతఁడే అ. క. ఖ; తల్పగుఁడగునతఁడే - ఐ. డ. వీ శ. ష; తల్పగుఁడై యతఁడే - ఎ. గ. 2. భావ బొలసెన్ -, భావంబెలఁగెన్ -, భావంబలరెన్ -, భావముగలసెన్ - అనియు పాఠములు.

15. వ. ఇది మదీయధ్యానంబు తెఱం గమ్మహాత్ముండు [1]వసిష్ఠశిష్యుండు భూత భవిష్యద్వర్తమానవేది సర్వవిద్యాధారభూతుం డాతం డస్తమించిన ధాత్రి యస్తమితసుధాగభస్తియగు [2]రాత్రియుంబోలె నగు సకలజ్ఞానంబులు [3]సనాశ్రయంబులై పొనుంగుపడుం గావున నీ వతనిపాలికింబోయి [4]నీయడుగం దలంచిన యఖిలధర్మంబులు నడిగి చెప్పించుకొని [5]నిశ్శేషనిరస్తసంశయుండవు [6]గావలయు నని యానతిచ్చిన నమ్మానవపతి గద్గదకంఠుం డగుచు నావైకుంఠున కిట్లనియె.

16. ఉ. [1]శంతనుసూను గౌరవము సర్వము మున్నును వింటి విప్రు ల
త్యంతము వేడ్కఁ జెప్ప నతఁ డట్టిఁడ యాతని నీవు మున్నుగా
నెంతయు భక్తిఁ గాంచుటకు [2]నే మదిఁ[3]గోరెద నమ్మహాత్ముఁడుఁ
సంతసమందు నీదయిన సన్నిధిఁ గాంచిన భక్తవత్సలా.

17. వ. ఉత్తరాయణంబు [1]వేచికొనియున్న యన్నరోత్తముండు [2]బ్రహ్మమయనిధి యయిన నీసందర్శనంబు గోరు నామీఁది యనుగ్రహంబునను నతనియెడం గలుగు పరిగ్రహంబునను దేవా నీవిట్లు [3]సేయవలయు ననుటయు నద్దేవకీనందనుండు సమీపగతుండగు సాత్యకిం గనుంగొని రథంబు సమకట్టుమని [4]దారుకునకుం జెప్పుము భీమార్జున నకులసహదేవులను గృప[5]యుయుత్సు సంజయులను రావింపు మనిన నతం డట్లచేసె దారుకుండును దే[6]రాయితంబు [7]గావించె.

18. క. అది రత్నరుచుల పెల్లున
నుది[1]తార్కునిఁ బోలి వెలుఁగు[2]చుండెను జవసం

---

15. 1. గరిష్ఠనిష్ఠాతిశయుండు భూత - గ; విశిష్టశిష్యుండు - క. 2. రాత్రివోలె - పెక్కుప్రతులు. 3; వర్ణాశ్రమధర్మంబులు - ఖ. 4. నీయడుగవలసిన సకల — అ; నీయడుగవలసిన యఖిల - ఉ. ణ 5. విశేష - ట. 6. గమ్మనియాన - క.

16. 1. శంతనసూతి - ఖ. 2. నెమ్మది - ఒ. ఓ. గ. ట. 3. ఁగోరుదు - కొన్నిప్రతులు.

17, 1. వచ్చునంతకువేచి - అ. ఆ. 2. బ్రహ్మమయుండవయిన - న. 3. విచ్చేయవలయు - శ. 4. దారకున కుం - కొన్నిప్రతులు. దారుకుఁ డనియేమూలము 5. యుయుత్సు-కొన్నిప్రతులు. 'యుయుత్సు'వనుఉకారాంతమే మూలానుగుణము 6. రాయత్తంబు - ఆ. 7. గావించెనప్పుడు - క. వీ. శ. ష; సేసె -, సేసి -, జేసె - అనియు పాఠములు.

18. 1. తార్కునిఁగ్రేణిసేయు చుండెను - ఖ. ల. 2. చుండుడు - ఒ. క.

పదుదీర్ణసత్త్వసారా
స్పద సుగ్రీవాదిరథ్య సంశోభితమై.

19. వ. ఆసమయంబున నక్కడం బారాశర్య నారద దేవల దేవ[1]స్థాణు వాత్స్య [2]దేవ రాత ప్రభృతి పరమ[3]మునీంద్ర పరి[4]వేష్టనంబు గలిగి గాంగేయుండు గ్రహ [5]గణపరివృతుండై న [6]చంద్రుండునుంబోలెఁ దల్పీభూత శాత[7]శరశతంబులచేత శోభిల్లి సందర్శనీయగభస్తివితానుండగు నస్తమయసమయభానుం గ్రేణి సేయుచుఁ గృష్ణుం జిత్తంబున నిరతిశయనిష్ఠ నిలిపికొనియుండి చేతులు మొగిడ్చి సుపుష్టస్వరంబున నిట్లని స్తుతియించె.

-:భీష్ముఁడు శ్రీకృష్ణుని భక్తియుక్తుండై స్తుతించుట:-

సం, 12_47_7

20. సీ. శుచియును హంసుండు శుచిషత్తుఁ బరముండుఁ
బరమేష్ఠియును నగు భవ్యుఁ గొలుతు
మునులును సురలు నెవ్వనియున్న రూపెఱుం
గరు సర్వవిదుని నప్పురుషుఁ గొలుతు
శ్రుతులు సెప్పఁగ మహామతులు దుఃఖౌషధం
బుగ నెఱింగెడు పుణ్యమూర్తిఁ గొలుతు
లోకంబులెల్లఁ గల్గుట [1]నిల్చుటొదుఁగుట
తనయంద యగుమహోత్తరుని ఁగొలుతుఁ
తే. బక్షి రత్నచయంబుఁ బుష్పవ్రజంబుఁ
బంజరము త్రాడు నార యుపాశ్రయముగ
నుండుచాడ్పున విశ్వంబు నుండుటకు సు
ఖాస్పదంబగు పుండరీకాక్షుఁ గొలుతు

19, 1. స్థాణ - ద. వీ. 2. దేవక్రత - పెక్కుప్రతులు; వాసుదేవ - ల. శ. ష. 3 మునిపరి-కొన్నిప్రతులు. 4. వేష్టితంబుగా - బ. 5. సమృతుం(డై డైన-కొన్ని ప్రతులు. 6 చంద్రు చందంబునందద్వికూత - శ. ష. 7. శరంబులచేత - ఎ. ఏ. ఔ. క; శిత శరంబుల - ఐ ఔ. బ; శరతల్పంబుల - ఐ. ఓ.

20. 1. నిల్చుటడఁగుట - వీ. శ, నిల్చుటొయగుట - అ.

21. ఆ. హరి సహస్రశీర్షుఁ బరము సహస్రాక్షు
వేదమయు సహస్రపాదు నలఁతు
లైనవారికంటె నలఁతి పెద్దలకును
జాలఁ బెద్దయగు దయాళుఁ గొలుతు.

22. క. అమృతమయు ఋగ్యజుస్సా
మముల యుపనిషద్వచస్సమాజములకు వా
చ్య మయిన పురుషోత్తము ని
క్కముమరూపగువాని [1]భక్తి[2]గమ్యుఁ దలంతున్.

23. ఆ. అరణి నగ్ని [1]వొడముకరణి దేవకియందు
విప్రకర్మ యజ్ఞ వేదగుప్తి
కై జనించె నెవ్వఁ డవ్వసుదేవ నం
దను భజింతు నేకతా[2]నిరూఢి.

24. తే. ఒకఁడు పంద్రెండుమూర్తులై యుండునట్లు
గా హిరణ్య[1]వర్ణంబగు గర్భ[2]మదితి
దాల్చి యెవ్వానిఁ[3]గనియె దైత్యఘ్ను నట్టి
దేవు సూర్యాత్మకునిఁ [4]బ్రణుతింతు విష్ణు.

25. క. సురపితృకోట్లం బూర్వా
పరపక్ష[1]దినముల నమృతపాన ప్రీతిం
బొరయం జేయుచు వెలిఁగెడు
హరి సోమాత్మకునిఁ [2]గొల్తు [3]నాత్మేశ్వరునిన్.

---

22. 1. నట్టిగమ్యు - డ. 2. గమ్యుం గొలుతుఁ -, గమ్యునిదలతుఁ - అనియు పాఠములు.

23. 1. వుట్టు - న. 2. నిరూఢు - ఏ. ట. డ.

24. 1. కవర్ణంబు - బ. ల. శ. 2. మందు - ట. 3. గాంచె - అ. ఖ. త. న. ల. 4. వినుతింతు - ఔ

25. 1. ములందు నమృత - డ. ష, 2. దలఁతు - ఎ. ఐ. 3. నాత్మేశుహరిఁ క. ఐ.

26. తే. విశ్వసృజులను మునులచే [1]విత్తతమగు స
హస్రవత్సర కలిత మహాధ్వరమునఁ
గశ్యపబ్రహ్మ యెవ్వానిఁగనియెఁ గనక
పశుఁదార్క్ష్యాత్ముఁ [2]దలఁతు నప్పద్మనాభు

27. క. సువ్యక్తక్షేత్రంబున
నవ్యక్తాకృతినిరూఢి నాసీనుండై
భవ్యత[1]నుండెడు క్షేత్రా
త్మవ్యప[2]దిష్టుఁ బ్రణుతింతు దామోదరునిన్.

28. క. ప్రకృతివికృతులను షోడశ
వికారముల బెరసి ప్రకృతివికృతిత్వము లొం
దక యుండఁ గాంతు రెవ్వని
సకలమునులుఁ [1]దలఁతు నట్టి సాంఖ్యాత్ము హరిన్.

29. క. అంతశ్చరమారుతములు
శాంతములుగఁ జేసి [1]యనలసత్వము శమము
దాంతియుఁ గలజనములు గను
నంతర్హితుఁ గొలుతు జలశయను యోగాత్మున్.

30. క. [1]ఉపరమముం బ్రాపించిన
యపుణ్యాపుణ్యములు [2]గలుగు నతిశాంతులు భ
వ్యపుగతిఁ బొందెడు నానం
దపురూపుని విష్ణుఁ దలఁచెదను [3]మోక్షాత్మున్.

---

26. 1. విదితమగు - కొన్నిప్రతులు. 2. గొలుతు - అ. ఐ. వ.

27. 1. నొందెడు - ఎ. వీ. ష. స. 2. దిష్టితుని గొలుతు - ఎ. గ.

28. 1. గాంతురట్టి - ఆ.

29. 1. యమల - శ.

30. 1. అపరభవము - అ. ఊ. వీ. శ. ష; అపరమము - ఆ. ఏ. 2. దలఁగు - వ. వీ.
3. మోక్షాపేక్షన్ - క. (చందోభంగము)

31. తే. [1]చరణనాభిశీర్షంబులు ధరయు నంత
రిక్షమును దివమును జగచ్చతురగ్ని
దిశలు దృఙ్ముఖశ్రోత్రముల్ దీప్తు [2]లెమ్మ
హాంగునకు నట్టి హరిని లోకాత్ముఁ దలఁతు.

32. క. భూతములమ్రింగి లోక
వ్రాతము జలమయముఁ జేసి వశ్యాత్మత ని
ద్రాతిశయంబున బాలుం
డై తేలెడువానిఁ దలఁతు హరి మాయాత్మున్.

33. తే. అంబుదంబులు గేశంబులందు నదులు
సర్వతనుసంధులందును జలధు లుదర
దేశమునయందు నున్నట్టిదేవదేవుఁ
గొలుతుఁ దోయాత్ము దేవకికొడుకుఁ గృష్ణు.

34. తే. వదనబాహూరుపదములెవ్వాఁడు విప్ర
రాజవైశ్యశూద్రులకు సంప్రభవదేశ
ములుగ వెలుఁగొందు నమ్మహామూర్తి విభవ
దీప్తు వర్ణాత్మకునిఁ బ్రణుతింతు విష్ణు.

35. క. మాసర్త్వయనాబ్దమయో
ద్భాసితరూపుఁడయి సృష్టిఁ బ్రళయంబు ఁదగం
జేసిపొలుపారు శౌరి ను
పాసింతును [1]యోగిభోగ్యబలుఁ గాలాత్మున్.

---

31. 1. చరణనాసికశీర్షముల్ ధర - బ - ఇటసాధ్యసమాసము; చరణనాభిశేషంబులు - అ. 2. లేమహాత్మునకు - ల. ష; లెమ్మహాత్మునకు - ఈ. వీ లేమహాత్మునహరినట్టి సర్వలోకా - క. శ.

35. 1. యోగ్యభోగబలు - ప; యోగిభాగ్యబలు - క; యోగభోగ్యబలు - శ.

36. క. [1]మును దివిజాదికలోకము
లనంతుఁడన జగతి కెల్ల నాధారంబై
పెనుపొందెడు శేషాత్ముని
వినుతింతుఁ విష్ణుభక్తి విభవవిధాయిన్.

37. క. ఆదిత్యమరుద్వసురు
ద్రాది దివిజగణము లెల్ల నవయవరూపో
త్పాదకలితు లెవ్వానికి
నాదేవుని సంస్తుతింతు హరి [1]దేవాత్మున్.

38. క. సర్వమునందును దానుఁ
సర్వము దనయందు నుండు [1]సంచారంబుఁ
సర్వమునకు దనవలనన
సర్వాత్మకు నట్టి [2]వృష్ణిసత్తముఁ [3]దలఁతున్.

39. క. మీనయి తా నతలగతం
బైన నిగమచయముఁ దెచ్చి యజునకు నొసఁగం
గా నేర్చిన సుమన[1]స్స
మ్మానితవిగ్రహు భజింతు మత్స్యాత్ము హరిన్.

40. క. అమృతమథనమున [1]మంథన
గము లీలోద్ధరణకేళిఁ గైకొని సురసం
ఘమునకుఁ బ్రియమొసరించిన
యమేయుఁ గూర్మాత్ము నంబుజాతుం గొలుతున్

---

36. 1. ముని – వా; మును – కొన్నిప్రతులు.

37. 1. వేదాత్ముఁ – ఇ. ఊ, శ. ష.

38. 1. సంచారంబుల్ – వీ. శ. ష. 2. సృష్టి – ఈ. 3. గొలుతుఁ – ఉ. గ.

39. 1. సన్మానసతత్పరు – కొన్నిప్రతులు; సమ్మానసతత్పరు – గ, స.

40. 1. మందర – క.

41. క. వారాహరూపమునఁ బెం
పారిన తనదంష్ట్ర నొకట నవలి సగిరికాం
తారంబుగ నెత్తిన యా
శౌరిం గ్రోడాత్ముఁ [1]దలఁతు [2]సమ్యగ్భక్తిన్.

42. ఆ. నార[1]సింహ[2]వపురుదారభావమునొంది
ఘను హిరణ్యకశిపు [3]ఖరనఖముల
వ్రచ్చి [4]దీప్తమూర్తి వఱలునృసింహాత్ము
నాత్మభవుని [5]భక్తి నాశ్రయింతు.

43. క. వామనరూపంబున ను
ద్దామబలుఁ బలి నడంచి త్రైలోక్యాతి
క్రామితఁ బేర్చిన యద్భుత
ధాముం [1]గ్రాంతాత్ముఁ [2]దలఁతు దామోదరునిన్.

44. ఆ. పరశురాముఁడనగ [1]భవ్యుఁడు జమదగ్ని
కుద్భవించి యిరువదొక్కమాఱు
మనుజపతులనెల్లఁ దునిమిన క్రోధాత్ము
నధికభక్తి శార్ఙి నాశ్రయింతు

45. క. [1]క్షత్రాత్ముఁ [2]గొలుతు దశరథ
పుత్రుఁ శ్రీరాముఁడనఁగఁ బొలిచిన దేవుఁ
శత్రుభయదు రావణునొక
మాత్రం దునుమాడినట్టి మధుసూదనునిన్.

---

41. గొల్తు - ష. 2. సమ్యగ్భంగిఁ - డ.

42. 1. సింహరూపుదార - అ. 2. వపువుదార - ఈ. క. ఖ. ట. ల. 3. ఁగర - ల స. మరికొన్ని ప్రతులు. 4. దివ్య - ఔ. డ. వ. 5. నాత్మ - అ.

43. 1. ఖర్వాత్ము - ల. 2. గొలుతు - గ.

44. 1. భవ్యుండు - వీ. శ; భవ్యుఁడై అ.

45. 1. క్షేత్రాత్ము - అ. 2. దలఁతు - ఎ.

46. క. హలముసలధరునిఁ గరుణా
నిలయహృదయు రాము రౌహిణేయు సితాంగుఁ
[1]జలదసభాంబరు[2]ని శుచిం
దలఁతును గోవిందు శౌర్యధను [3]భోగాత్మున్.

47. మ. యదువంశంబున వాసుదేవుఁడనఁ గ్రీడార్థంబు జన్మించి దు
ర్మదదైత్యావలిఁ గూల్చి పార్థునకు సారథ్యంబు త్రైలోక్యస
మ్మద మారంగ నొనర్చి దేవమునిసమ్మానోద్ధృతిఁ భూభరం
బు దొలంగించిన చక్రి నంబురుహనాభుం గొల్తుఁ గృష్ణాత్మునిన్.

48. క. కలికాలచలితధర్మము
నిలుపం[1]గలయట్టి విష్ణునిం గల్కాత్మం
దలఁతుఁ దురగవాహను [2]మ్లే
చ్ఛుల నెల్లం గీటడంచు శుభచారిత్రున్.

49. ఆ. ఉరములైన భూతసంఘంబులం దెల్ల
నతురస్వరూపుఁడై వెలుంగు
సకల బుద్ధి[1]వృత్తి సాక్షి [2]సాక్ష్యాత్మ న
స్పందబోధఘను ముకుందుఁ [3]దలఁతు.

50. సీ. పరమేశ [1]పుణ్య సుబ్రహ్మణ్య భక్తవ
త్సల మహాదేవ విశ్వ[2]ప్రకాశ
[3]కరణ హృషీకేశ వరద నారాయణ
రాజీవనయన హిరణ్యనాభ
యఖిలలోకనమస్కృతాంఘ్రిసరోరుహ
యజ్ఞాంగ యచ్యుత యమృతరూప
నీకు మ్రొక్కెదఁ గరుణింపవే యతసీకు
సుమవర్ణపీతాంబరము ధరించి

---

46. 1. బలునీలాంబరు - ఆ. క. ఖ. గ. 2. నీశుని 2, నీశు 2, శుద్ధుని - అనియుపాఠములు. 3. బోధాత్మున్ - ట. ల.

48. 1. దగునట్టి - న. 2. ప్రముచ్చుల - ద.

49. 1. వృద్ధి ఒ. ఓ. 2. సాంఖ్యాత్మ - ఊ. ఐ; సూక్ష్మాత్మ - త. 3. గొలుతు - ఈ ట.

50. 1. కేశవబ్రహ్మణ్య - ణ. వ. 2. ప్రకార - స. కొన్నిప్రతులు. 3. శరణు - గ. ఐ. వీ. శ. ష. స; కరుణ - ఉ. ణ.

ఆ. యున్న నిన్ను నెవ్వ రుల్లంబునందుఁ ద
లంతు రట్టివారలకు భయంబు
గలుగ దెందు నేమి కార్యంబు[4]లం దెప్డు
వినుత మంగళాయతనమ వగుట.

51. క. మంగళము విష్ణుదేవుఁడు
మంగళ మెమ్మెఁ దలంప మధురిపుఁ డుద్య
న్మంగళ మంభోజాక్షుఁడు
మంగళ మఖిలము విహంగమధ్వజుఁ డరయన్.

52. క. నారాయణపరములు నిజ
మారయ బ్రహ్మంబుఁ [1]బరము నంచితసత్యో
దారతపంబులుఁ గావున
నారాయణపరత [2]వీని నాశ్రయిటి నిచ్చున్.

53. తే. విష్ణుమయ మగ్ని హవియును విష్ణుమయము
విష్ణుమయము సర్వంబును విశద[1]బుద్ధి
[2]నిట్లగుటఁ [3]గందుఁ గావున నించుకేనిఁ
గల్మషము నాకు లేకున్కి గానవచ్చు.

54. క. శరణాగతుండ భక్తుఁడఁ
బరమ[1]పదవి గోరెదను శుభంబుగ నిన్నుం
బరికించి యేది మేల
య్యిరవు దొరకొనంగఁ [2]దలఁపవే కమలాక్షా.

55. తే. తపమునకు విద్యకును [1]జనుస్థానమైన
జననరహితుని యజ్ఞాత్ము శౌరి వాఙ్మ
యాధ్వరార్చితుఁ జేసితి నాజనార్ద
నుండు [2]మద్భజనమునఁ బ్రీతుండు గాత.

---

4. లందును – ఒ. ఓ. ఖ. ణ. ప; లెప్పుడు–ల.

52. 1. పదములు కొన్నిప్రతులు. 2. వినిన – ఎ. పి. శ.

53. 1. భంగి – ఒ. ఓ. 2. నిట్టులగుటకుఁగావున – క. బ. 3. యుండు అ.

54. 1. పదము – అ. ఆ. ఎ. గ. బ. 2. వలవదేకమలాక్షా – క. ట. బ.

55. 1. నిజస్థాన – కొన్నిప్రతులు; జనిస్థాన – త. ద. జనస్థాన – కొన్ని ప్రతులు.
2.మద్వచనమున – గ. ద.

56. క. అని యిట్లతులస్తోత్రం
బున హరిఁబూజించి గంగపుత్రుఁడు మదిలో
న నమఃకృష్ణాయ యనుచు
[1]వినతశిరస్కుఁడయి మ్రొక్కె విశ్రుత భక్తిన్.

57. వ. అని పలికె నని చెప్పి వైశంపాయనుం డిట్లనియె.

58. క. స్తవరాజం బనఁగ ముని
స్తవనీయం బైన యీ[1]వృషాకపిభవ్య
స్తవనామృతార్ణవము సం
స్తవనంబున నిచ్చు సుగతి జగతీనాథా.

59. క. విను జనమేజయభూవర
యనుత్తమం బయిన యిమ్మహాస్తవము పఠిం
చిన వినినను వ్రాసిన శ్రీ
యును నాయువుఁ బెంపుఁ బేరు నొనఁగు జనులకున్.

60. వ. అని చెప్పి వైశంపాయనుండు [1]వెండియు నిట్లనియె.

61. తే. అట్లు హరిఁబ్రస్తుతించి శాంతాత్మవృత్తి
నూరకున్న శాంతనవుని భూరితేజు
[1]నమ్ముకుందునిఁ గీర్తించి రచటనున్న
పరమమునులు గద్గదికతోఁ గురువరేణ్య.

62. వ. అంత నిక్కడ.

63. ఉ. ఆ దివిజాపగాతనయు నంచితభక్తికిఁ [1]బ్రీతిఁబొంది దా
మోదరుఁ డప్పు డన్నరవరోత్తముచిత్తమునందు సర్వలో
కాదృతదివ్యబోధమహిమాతిశయం బుదయింపఁ జేయుచుం
దా దయతోడ నెజ్జడిగి ధర్మజుమోమునఁ జూడ్కి పర్వఁగన్.

---

56. 1. వినుతించుచునలరి మ్రొక్కె - స.

58. 1. సుధారుచి - ఎ.

60. 1. జనమేజయునకు వెండియు - కొన్ని ప్రతులు.

61. 1. నమ్మహాత్ముని - ట.

63. 1. మెచ్చి ప్రీతిదా - త. 2. గాంచుచుం - ఏ.

64. వ. భీష్మపాలికిం బోదము రమ్మని పలికి కృతపరికర[1]బద్ధుండై వెడలి రథం బెక్కి సాత్య[2]కిం దన పిఱిందివలనం బెట్టికొనియె ధర్మనందనధనంజయు లొక్క తేరును మారుతి నకుల సహదేవు లొక్కయరదంబును గృపయుయుత్సు సంజయు లొక్కస్యందనంబును నెక్కి తదీయంబులగునే మీనినాదంబులు దిక్కులం బిక్కటిల్ల నుచితపరివార పరివృతులై నడచి రట్లరిగి యస్థికేశ బహులంబును బహుద్విప[4]కుంభ ఖండనరకపాల[5]పాళి నిబిడంబును నై ప్రేత పత్యనుభూతోజ్ఝితంబై న[6] యాపానభూభాగంబు ననుకరించు కురుక్షేత్రంబు దఱియు సమయంబున నయ్యంబుజాక్షుండు పాండవాగ్రజు[7]తోడ.

65. తే. దూరమున నైదుమడువులు దోఁచుచున్న
యవి నరేశ్వర[1]మును [2]వీనియందుఁగాదె
పరశురాముండు సేసెఁ దర్పణము నృపుల
రక్తమున భూరితరపితృభక్తి వెలయ.

66. మ. క్షితి[1]నెందుం జరియించి భూపతుల నిశ్శేషంబుగా నేకవిం
శతివారంబులు ద్రుంచి యాతఁడు [2]దుదిన్ [3]శాంతత్వముం బొందె సు
వ్రతుఁడై నావుడు నమ్మహీశుఁ డతఁడీక్రౌర్యంబు సేఁయుంగనే
ల తొడంగెన్ నృపులెట్లు గల్గి రిలయెల్లం గైకొనం గ్రమ్మఱన్.

67. వ. అనుటయు నచ్యుతుండు నప్పరశురామజన్మప్రపంచంబును దదీయ క్రోధ కారణంబును నృపలోకమారణంబును భూపాలవంశపునస్సంభవప్రకారంబును మునులవలన వినిన చొప్పునం జెప్పెద నని యజ్ఞనపతి కి ట్లనియె.

---

64. 1. బంధుండై – ఐ. 2. కినందుఁబిఱిందు – ఔ. బ. ల. 3. వలననునిచి – క. వీ. శ. 4. కుంభతుర (రం) గాంగ రథావయవనవరత్నకనక మయభూషణ గణఖండ నరపాల – ఉ. ల. వీ. శ. ష. స. 5. పాళీ – వా (1969) శ. 6. యావావ – యౌధాన –, యాన – అనియు పాఠములు. 7. తోడనిట్లనియె – క.

65. 1. వర – ఈ. న. ప. ల. 2. విను – ఔ. 3. మెఱయ – ఒ. ఓ.

66. 1. యందుం – కొన్నిప్రతులు. 2. మదిన్–ఇ.ఈ. ఖ. 3. శాంతాత్మతన్ జెందె–అం.

—: శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బరశురాముని చరిత్రంబు చెప్పుట :—

సం. 12–49–1

68. సీ. కలఁడు జహ్నుం డనఁగాఁ దొల్లియొక మహీ
పతి[1]యు జహ్నుండు దత్సుతుఁడు వాని
కుదయించె [2]వల్లభుం డుర్వీశ యాతని
కొడుకు తపోనిష్ఠుఁ గుశికుఁ డింద్రు
మెచ్చించి జగములమేటి నాఁదగు పుత్త్రు
వేఁడిన దాన నవ్విభున కుద్భ
వమ్మయి కౌశికుఁ [3]డిమ్మహి గాధినా
మమ్మునఁ బరగె నమ్మనుజవిభుఁడు

తే. సత్యవతి యను తనకన్య సంప్రమోద
మున [4]ఋచీకునకిచ్చె నమ్ముని సుకర్మ
[5]నిరతి సంతానవాంఛమైఁ జరుయుగంబుఁ
దనకు మామకు నై కల్పితముగఁ జేసి.

69. వ. ఆ భృగునందనుం డచ్చరువులు నిజభార్య ముందటనిడి క్షత్త్రియాజేయుం డును క్షత్త్రియసూదనుండును నగు క్షత్త్రియోత్తముం డిచ్చరువున జన్మించు [1]దీని మీతల్లికి నిము తపో[2]ధృతిశమంబుల నుత్కృష్టుం డగు [3]ద్విజశ్రేష్ఠుండు దీని[4]వలనం బుట్టు [5]నిది నీ వుపయోగింపుమని వాని

---

68. 1. మూలమున నిట్లున్నది:- జహ్నో రుజహ్నుస్తనయో వల్లభ స్తస్యచాత్మజః'- పి. పి. యస్. శాస్త్రిప్రతిని (12–44–3)బట్టి జహ్నుని కుమారుఁడు 'ఉజహ్నుఁడ' మనట్లున్నది. జహ్నోర జస్తుతనయోబలా కాశ్వస్తు తత్సుతః (చిత్రశాలాప్రతి. 12–49–3.) అనికలదు. దీని వలనజహ్నుని కుమారుఁడు అజుఁడని తెలియుచున్నది. అజహ్నుడు - వా. వీ. శ. ష. మున్నగు ప్రతులు; యుజహ్నుఁడు - ఆ. డ. ణ. 2. సంస్కృత మూలమును (పి. పి. యస్. శాస్త్రిప్రతి) బట్టి 'వల్లభుఁడు' అని తెలియు చున్నది. ఇదియే చిత్రశాలాప్రతిలో బలాకాశ్యుఁడు అనికలదు. వల్ల వుండు - వా. శ. ష. మున్నగు ప్రతులు; వల్లభుండు-ఓ. ఔ. ట; బౌలశ్యుఁడు - ఆ. 3. డిమ్మెయిగాధి - క. ల, శ. 4. 'ఋచికుఁడు' అనుహ్రస్వరూపము పెక్కు ప్రతులందు కలదు. రుచికుఁడని వ్రాత ప్రతులు. 5. నిరత - ఆ; బరత - ఉ. ణ,

69. 1. నిది - ల. 2. దమ - అ. 3. విప్ర - అ. ఇ. ఊ; సద్ద్విజ - ఐ. డ. 4. వలన జన్మించు - బ. శ. ష. 5. దీని-కొన్ని ప్రతులు.

నేర్పరించి భవజ్జననీజనకులిప్పుడు వచ్చెదరని చెప్పి నదీస్నానార్థియయి యరిగెం దదనంతరంబ తదాశ్రమంబునకుం దీర్థయాత్రాపరుండయి గాధి గృహిణీసహితంబుగాఁ [6]జనుదెంచిన సత్యవతియు నిజభర్త గావించిన చరు ద్వయంబు మాతకుం జూపి తత్ప్రభావభేదం బుపన్యసించినం బ్రీతయై యద్దేవి పరమపావనస్నానం బాచరించి చరువుపయోగించునప్పు డజ్ఞానం బునం దనచరువు కూఁతునకిచ్చి కూఁతుచరువు దానుపయోగించె నయ్యువ తియుం దలంపులేమి నాలేమ యిచ్చిన భంగిన [7]కుడిచె నంత భార్గవుండు వచ్చి పత్నింజూచి దివ్య[8]బోధనంబు నెఱింగి [9]క్షత్రియాంతకరంబగు గర్భంబు ధరియించిన దాన వనవుడు నత్తరుణియుఁ దత్పాదంబులకుం బ్రణ తయై మీరిట్లానతీఁదగునె యని వడవడ వడంకుచుఁ గేలుమొగిచి నిలిచిన నత్తపోధనుం డత్తెఱవతో నత్తెఱంగు నాతలంపున వచ్చినదిగాదు భవన్మాతృ బుద్ధిహానింజేసి [10]చరువ్యత్యాసంబున నయ్యె నీకుఁ గ్రూరకర్ముండును [11]మహాబలుండును నగు పుత్రుం డుద్భవించు నాయమకు బ్రహ్మభూతుండును దపోధనుండును నగువాఁ డుదయించు నేను దపంబున విశ్వబ్రహ్మంబు నచ్చరువున నావహించినవాఁడ నని పలుకుటయు.

70. క. అమ్ముగ్ధ యతని కిట్లను
నిమ్మౌఁడుజగములు మీర లితరంబులుగాఁ
[1]గ్రమ్మనఁ జేయఁగఁ జాలుదు
రెమ్మెయినైనఁ గృపసేయరే నామీఁదన్.

71. వ. [1]క్రూరుండగు కొడుకుంగనుట కోర్వ ననుటయు ననుగ్రహాతిశయంబున నమ్మహాముని యవ్విశేషంబు నాపుత్రునకు లేకుండెడుఁ బౌత్రునియం దావహిల్లెడు నీకెట్లు ప్రియం బట్లకాఁగలయది యనియె [2]నట్ల యత్తన్వి

---

6. నేతెంచిన-ఖ. 7. కుడిచినభార్గవుం - పెక్కుప్రతులు 8. బోధంబున - పెక్కు ప్రతులు. 9. క్షత్రియాంతః కరణంబగు - పెక్కుప్రతులు. 10. చరువువ్యత్యా సనంబున - ల; చరువువ్యత్యాసనంబున - ఇ. ఐ; చరువు విపర్యాసంబున - క. 11. బాహాబలుండును - కొన్ని ప్రతులు.

70. 1. గ్రమ్మర (ఐ) - వీ. స. మరి కొన్నిప్రతులు.

71. 1 క్రూరకర్ముండగు - కొన్నిప్రతులు. 2. నంతనత్తన్వి - ఉ; ననంగత్తన్వి-వ.

[3]తపోనిరతుండును [4]దాంతుండును శాంతుండును నైన జమదగ్నిం గనియె బ్రహ్మర్షి [5]సదృశుండగు విశ్వామిత్రుని గాధిపత్ని గాంచె.

72. క. జమదగ్ని సర్వవిద్యా
సమేతుఁడు [1]నుదారగుణుఁడుఁ జాపాగమవే
[2]దిమతియు నగు రామునిఁగాం
చె మహీపతిహననశీలు శిఖినిభమూర్తిన్.

73. వ. అక్కాలంబునందు హైహయవంశవరుండు.

74. ఉ. దుర్జయవిక్రమోజ్జ్వలుఁడు దోషవివర్జిత[1]బుద్ధి కార్తవీ
ర్యార్జునుఁ డేడుదీవులు నయాన్వితశూరత నేలుచుండు ధ
ర్మార్జనలోలబుద్ధియు మహాస్త్రబలంబు సహస్ర[2]బాహుతా
స్ఫూర్జనముఁ వెలుంగఁగ నృపుల్ దనయాజ్ఞఁ దలఁ వహింపఁగన్.

75. క. ఆరాజు నగ్నిదేవుఁడు
గారవమున నడుగ నతఁడు [1]గడుఁ బెంపున నా
హారముగ నిచ్చె గిరినగ
రారణ్యగ్రామఖర్వటాదు లతనికిన్.

76. వ. ఇచ్చిన నగ్నిదేవుం డాహారంబుగాఁ గొను [1]తరువాత మిత్రావరుణనందను నాశ్రమకాననం బతండు లేనిసమయంబున సమసిన[2] నమ్మహాత్ముం డెఱింగి వచ్చి యాసర్వ[3]భక్షకునకు రక్షణం [4]బాచరించుచు వర్తించు కార్తవీర్యునిం గని కనలి నీవు మదీయ తపోవనంబు పరిహరింపక గహనసామాన్యబుద్ధిం

---

3. తపో ధనుఁడును – ఈ. ఎ. ఔ. డ ల. 4. దాత్తుండును–ఆ. ఇ. ఈ. ఊ. ఏ. ఐ. ఓ. ఓ. ౏. సదృశసత్తయుండగు – అ.

72. 1. నుదారుఁడు దివ్య – ఈ 2 దిమహితుడగు – బ. వీ. శ. ష.

74. 1. మూర్తి – ఎ. ఏ. ఐ. ట. ల. 2. బాహువి – ఆ. ఉ. ణ.

75. 1. గరిమంబున – ఐ. ల.

76 1. తఱిమిత్రా – ఆ. గ. ల. వీ. 2. నంగాల్చె – బ. శ. ష; సమయించిన –, సమయఁ జేయ – అనియు పాఠములు. 3. భక్షునకు – కొన్నిప్రతులు. 4. బుగా వించు – ఐ.

[5]గాల్చితి గావున [6]బాహులు రాముండు నఱకువాఁడని శాపంబిచ్చె సహస్రబాహుండును [7]దానికి విషాదంబు నొంది యధికతాత్పర్యంబుతో ధర్మకార్యంబుల నడపుచుండె.

77. క. శాపము గారణముగ నా
భూపతి కవినీతులైన పుత్రులు సబలా
టోపాత్ములు పలువురు సిం
హోపములు[1]జనించి ధాత్రి నుద్భట [2]వృత్తిన్.

78. వ. ఎందునుం జరియించువా రొక్కనాఁడు జమదగ్నియాశ్రయంబునకుంబోయి [1]యతండునుం [2]జామదగ్న్యుండును నయ్యెడ లేకుండ హోమధేనువును [3]వత్సంబునుం దమమందిరంబునకుం గొనివచ్చి రిట్లు దెచ్చుట సహస్ర బాహుం డెఱుంగఁడు.

79. క. అట రాముఁ డెఱిఁగి పరమో
ద్భటమగు [1]కోపమునఁ జాపపరశుముఖమహో
త్కట శస్త్రాస్త్రంబులతోఁ
బటుగతి వచ్చెను సహస్రబాహునిమీఁదన్.

-: పరశురాముఁడు కార్తవీర్యార్జునిఁ జంపుట :-

సం. 12-49-41

80. ఆ. వచ్చి ముట్టి కయ్యమిచ్చిన నవ్విభు
నొంచి బాహువనముఁ జంచదుగ్ర
పరశుఘోరధారపాల్ సేసి పోయి ని
జేచ్ఛ నుండె మేదినీశవర్య.

---

5. గాల్పించితి - న; గాల్చితినీ-వ; గాల్చి తిగావున నీ-శ. ష. 6. బాహులు పరశు రాముఁడు - అ. 7. మనంబున - బ. శ. ష.

77. 1. లుదయించిరవని - ఆ; లుదయించిధాత్రి - ఔ. వ. 2. భంగిన్ - ఉ. ణ.

78. 1. జమదగ్నియు రాముండును - క. 2. రాముండును - అ. గ. వీ. శ. ష. 3. వత్సంబునుంబట్టి - శ.ష; వత్సకంబునుం - ఏ.

79. 1. వేగమున - బ.

81. చ. అతఁడు సమిత్కుశాభిహరణార్థము గానకు నేఁగి యుండఁగా
నతికుపితాత్ములై కడఁగి యర్జునసూనులు [1]వోయి ముట్టి త
త్పితృశిర[2]ముఁ వెసం దునిమి ప్రీతిమెయిం జనుదెంచి రమ్మహో
ద్ధతుఁడట వచ్చి వారిచరితం బెఱిఁగెం దమతల్లి సెప్పఁగన్

82. వ. అట్లెఱింగి.

83. శా. రాముం డుద్ధత[1]రోషపావకశిఖాప్రస్ఫీతుఁడై [2]తున్మదుఁ
భూమీ[3]శాలిఁ గుఠారధార నని విస్ఫూర్జద్గతిఁ హైహయ
స్తోమం బాదిగఁ జొచ్చి రాజకులముం [4]దున్మాడి చేసెఁ [5]సము
ద్దామక్రీడను రౌద్రమొప్ప నిల రక్తస్యందసంసిక్తఁగన్.

84. వ. ఇట్లుసేసి పరమ[1]కృపావిష్టహృదయుండై తపోవనంబునకుం జనియెఁ బదం
పడి బహువత్సరంబులు సనిన విశ్వామిత్రపౌత్రుండైన పరావసు వనురాజు
[2]దుర్వినీతుండై [3]గర్వోద్రేకంబునం బరశురాము నధిక్షేపించి రాజులకు
వెఱచి డాఁగి [4]యున్నవాఁడ వని విశిష్టజనసన్నిధిం బలికి బాలవృద్ధ[5]భావంబున
నుపేక్షితులై యతనిచేత మున్నుచావకయున్న [6]ప్రతర్దనాదుల నుగ్గడించి.

85. ఆ. నృపులు గారె వారు నీవు మిథ్యాప్రతి
జ్ఞాభిమాని వనుడు నతఁడు మగుడ
[1]రోషమెత్తి కడఁగి క్రూరత నాబాల
వృద్ధముగ నరేంద్ర వితతి [2]నఱకె.

---

81. 1. సుట్టు – ఖ. ల. 2. ముగ్రతం దునిమి – అ.

83. 1. కోప – అ. 2. ప్రేల్మిడిఁ – వీ. ప. 3. శాళి – అ; శారి – ఈ. 4. దున్మాడె నా సైన్యము–ఆ. 5. మహో – కొన్ని ప్రతులు.

84. 1. కృపావిశిష్ట –, కృపావేశ –, కృపాదృష్టి –, కృపార్ద్ర – అనియు పాఠములు 2. దుర్విచారుండై – ఓ. ఓ. 3. దర్పోద్రేకంబునం – ప. 4. వచ్చిన – పెక్కు ప్రతులు; వచ్చినాడవని – జౌ. 5. రూపంబు (న) – ఇ. ఊ. 6. ప్రవర్ధనాదుల – పెక్కుప్రతులు. మూలమున ప్రతర్ధన ప్రభృతయోరామ కింశ్రియానత్ (పి. పి. యస్. శాస్త్రి ప్రతి; 12_44_53) అని ప్రతర్ధనపదమే కనఁబడుచున్నది.

85. 1. కోపమెత్తి – ల. 2. గూల్చె – ఎ.

86. వ. [1]గర్భంబుల నున్న యర్భకులను మఱియు వివిధప్రకారంబులఁ బోరం దప్పి [2]పోయి పుడమి యేలురాజులం గాలాంతరంబుల వెదకివెదకి వధియించె నిట్లిరువదియొక్క [2]మాఱు నేల నిఃక్షత్త్రంబుఁ గావించి యశ్వమేధయాగంబు సేసి దక్షిణగా నీక్షితి యంతయుం గశ్యపు[4]నకిచ్చెఁ బదంపడి [5]యమ్ముని యాజామదగ్న్యతో నిట్లనియె.

87. తే. అశ్వమేధయాగంబున నవనియెల్ల
నాకు దక్షిణగా నిచ్చినాఁడ వింక
నాధిపత్యంబు నీకు లేదరుగు దక్షి
ణాబ్ధి[1]పారదేశమునకు ననఘ[2]చరిత.

88. వ. [1]అని పలికి యెందేని నేమేనియుం దెఱంగున శేషించిన [2]రాజపింఛంబునకు నిశ్శేషత్వంబు [3]వాటిల్లకుండం బరిహరించుబుద్ధిం బలికిన నప్పురుషసింహుండు నట్లకాక యని పోవ నతనివలని వెఱపున నవ్వలనిసముద్రుండు శూర్పాకారప్రదేశంబు బెరయం గొంతదేశం బతనికి విహార[4]స్థానంబు గా[5]వించె నివ్విధంబునం గశ్యపమునీంద్రుండు [6]పరిగ్రహించి [7]భూమి భూసురప్రకరంబుల కిచ్చి తపోవనంబున కరిగె భూమియు నతనిపేరఁ గాశ్యపి యనఁ నెగడెఁ గొండొకకాలంబునకు వైశ్యశూద్రప్రముఖులు [8]దర్పితులై వివిధప్రకారంబుల విప్ర[9]దారధనధాన్యాదు లపహరింపం దొడంగిరి.

89. సీ. పదపడి విప్రులు [1]పథము దప్పి వధంబు
మద్యపానంబు సన్మార్గవర్తు

---

86. 1. గర్భరూపంబులను _ , గర్భస్థులను _ , గర్భమునన్న _ అనియు పాఠములు. 2. పొడమి - కొన్నిప్రతులు. 3. మాటు _ పెక్కుప్రతులు 4. నకొసంగె _ కొన్నిప్రతులు. 5. యాజ్ఞవల్క్యుఁడు _ అ; యతఁడు రామున కిట్లనియె - ఏ. గ.

87. 1. తీర _ ఖ. ల. 2. వర్య _ బ.

88. 1. అనుచు నెందేని _ ల. వీ. శ. ష. 2. రాచపీఁచంబు _ కొన్నిప్రతులు; రాజవంశంబు _ కొన్నిప్రతుల; రాజపంచత్వంబునకు _ ఐ. 3. బాపాదిల్లకుండం _ డ. 4. స్థలంబుగా _ ఖ. 5. నిచ్చె _ ఈ. ఒ. వీ. శ. ష. 6. ప్రతి _ పెక్కుప్రతులు. 7. భూమిసుర _ ఉ. ణ. ల. 8. గర్వి - ఈ. 9. దారా _ క.

89. 1. పరమదప్పిరి చాలమద్య _ అ; పరములుదప్పియు మద్య _ ఉ. ణ; పదముదప్పి వధంబు _ ఔ.

లైన [2]సాధుల ధన మపహరించుటయును
మొదలుగాఁగ నకృత్యములకుఁ జొచ్చి
రధ్వరాదికసత్క్రియల్ [3]ప్రవర్తింపక
తెక్కలి [4]బంది యేదిక్కులందుఁ
దఱుచయ్యె నిమ్మెయి ధర్మంబు సెడి యధ
ర్మంబు వర్తించి యరాజకత్వ

ఆ. దోషజాతమైన దురితబాహుళ్యంబు
గుతిలపెట్ట భూమి యతలమునకుఁ
బోవ నెఱిఁగి కశ్యపుఁడు నిజోరువు[5]నెఱి
గ్రుచ్చి దాపుగాఁగ నిచ్చి యెత్తె.

90. వ. అది కారణంబుగా ధరణి యుర్వియనం బ్రసిద్ధి వహించె నయ్యుద్ధరణసమయంబునం గాశ్యపి గశ్యపుని వేఁడుకొని యుత్తమక్షత్రియులు దండనీతిప్రయోగంబునం జేసి ధర్మంబు రక్షించి తన్ను సురక్షితం జేయువారుగా వరంబు [1]వడయుటకై యమ్మహామునితో నిట్లనియె.

-: భూదేవి కశ్యపునితోఁ బరశురాముఁచేఁ జావనిరాజులఁ జెప్పుట:-

సం. 12 - 49 - 66

91. క. నాయం దచటనచట రా
మాయతబాహావిభూతి కగపడని [1]ఘనుల్
[2]ధీయుక్తులు గల రన్నర
నాయకులను [3]వినుము పనుపునను రక్షింపన్.

---

2. వారల - ఉ.ణ. 3. ప్రవర్తింప(వ)పు-కొన్నిప్రతులు. 4.బందియ-గ. ద; బుద్ధి-ట. 5. నేల - ఒ. ఓ; జీర్చి -, నేర్చి - అనియుపాఠములు.

90. 1. వేడుటకై - అ. ఇ.

91. 1. విభుల్ - ఈ; ధనుల్ - ట. 2. ధీయుక్తిమన్నయారర - అ. 3. విలిచి - అ,ఇ, ఊ. ఎ. త; నీవు పనుపు - గ. 2. వారల - ఉ .ణ.

92. వ. అనిపలికి యద్దేవి [1]దన[2]సురక్షితత్వంబున హైహయులు గొందఱు చావునకుం దప్పుటయుఁ బౌరవాన్వయ[3]ప్రభవుండగు విదూరథసుతుండు [4]ఋక్షవత్పర్వతంబున ఋక్షంబులచేత రక్షితుం డగుటయు సౌదాసవంశజనితుం డొక్కరుండు పరాశరసంయమి[5]వరు నధ్వరకాలంబునం జేరినఁ [6]గారుణ్యాతిశయంబున నమ్మహాత్ముండు వాని [7]శూద్రప్రవర్తనంబున సర్వకర్మంబులుఁ జేయించుకొని రక్షింప సర్వకర్మ్మండనం బరగుటయు శిబిమనుమఁడు [8]గోపతి యనువాఁడు వనంబున గోవులు రక్షించిన బ్రతికియునికియుం [9]బ్రతర్దనపుత్రుఁడు వత్సాభిధానుఁడు వత్సంబులు గోష్ఠంబున [10]రక్షణం [11]బాచరింప సంచరించుటయు [12]దివిరథ[13]తనయుండగు దధివాహను కొడు [14]కంగుం డనువాఁడు గంగా[15]కూలంబుల గౌతమ[16]మునీంద్రుని రక్షం జేసి నిర్భయుండై వర్తిల్లుటయు బృహద్రథ [17]కులజాతుండు [18]భూరినా [19]మధేయుండు గృధ్రకూటశైలంబున గోలాంగూలంబులు రక్షించుటవలనఁ గలిగి యుండుటయు మరుత్తసంతానసంభవులు చతుర్వర్ష వయస్కు లగువారు ముప్వురు సముద్రుండు రక్షకుండై పెనుపం దత్తీరంబునం బెఱుంగుటయుం జెప్పి వారుత్తమక్షత్రియులు వారలు సమ్యక్పరిపాలనంబున నన్నరయు వారు గా ననుగ్రహించిన నచలితనై యుండెద.

93. క. వారలపెద్దలు నాకై
పోరఁబరశురాముచేతఁ బొలిసిరి నాకున్
వారి నధిపతులఁ జేయుట
గోరందగుఁ గాన యిట్లు గోరితి [1]ననఘా.

---

92. 1. తనచేత – అ ఊ. ణ. 2. సురక్షితంబున – పెక్కుప్రతులు. 3. ప్రవరుండగు – ఉ. ఎ. గ. ణ; ప్రభుండగు – ఐ. 4. ఋక్షపర్వతంబున – కొన్నిప్రతులు. 5. వరుని యధ్వర – కొన్నిప్రతులు. 6. గరుణా – ల. 7. శూద్రవర్తనంబున – కొన్ని ప్రతులు. 8. గోమతి – ఎ. ఏ 9. బ్రవర్ధన–పెక్కుప్రతులు. 10. సంరక్షణం – ఇ ఊ. 11. బాచరించుట యుదివి – ద. ల. 12. దిలీపరాజ – అ. త; దివిజరాజ తనూజుం – ఉ. గ. ణ. 13. తనూజుండగు – పెక్కుప్రతులు. 14. కంగజుండు – , కంగదుండు – , కనంగుండు – అనియు పాఠములు. 15. తీరంబున – ద. 16. మునిరక్షణంబుజేసి – అ. 17. నామధేయుండు – వీ. 18. భూతి – పెక్కుప్రతులు. 19. భూతిపరిష్కృతుండై గృధ్ర – వీ.

93. 1. మిమ్ము – గ.

94. తే. అనిన విని వారి రావించి యమ్మునీంద్రుఁ
డందఱను జూచి యాధిపత్యమున కిమ్మ
[1]హాభుజులు [2]దగువారని యవనిఁ దగిన
యట్లు విభజించి యభిషేక మాచరించె.

95. క. ఆనృపుల[1]వంశముల నా
నానృపతులు పుట్టి రిట్లు నరవర నృపసం
తానములు పెక్కు గలిగి మ
హీనాథత్వమున [2]వ్రాలె నెందును గలయన్.

96. క. అప్పరుసునఁ [1]బెరిఁగిన నృపు
లిప్పుడు భారతరణోపహృతులై పలువుర్
గుప్పలు గొనఁబడి రనికిం
దప్పిన వాఁడొకఁడొకండ [2]ధర నంతంతన్

97. వ. నీవడిగిన [1]పూర్వవృత్తాంతంబు చిత్తాయత్తంబుగా [2]నెఱింగించితి ననవుడు ధర్మనందనుండు గోవిందుతోడఁ బరశురాముఁ డింతటివాఁడగునే కోపంబును విక్రమాటోపంబును జిత్రంబుగా ధాత్రి [3]నిఃక్షత్త్రియంబు సేసె నని పలికె వెండియు.

98. తే. ధరణియును ఋతువులుఁ బరాశరుఁడు గోస
మూహములు వత్సములు గౌతముండుఁ గపులుఁ
దోయధియు నింతపుణ్యంబు సేయునే జ
నంబు భాగ్యంబు నభివర్ణనమున కెక్కె.

---

94. 1. హాపిభులు - ట. 2. దగిన - జౌ. ప.

95. 1. యంశమున - అ. ఉ. ఒ. ఓ. ణ. 2. వాలిరెందును - అ. అ. న; వెలసె నెందును - ట.

96. 1. నందఱు - ఎ. 2. ధరలోనంతన్ - ఆ; తగనంతంతన్ - డ.

97. 1. పూర్వుల - పెక్కుప్రతులు. 2. ఇప్పితి - ఖ. 3. నిః క్షత్రియత్వంబు - ఖ.

99. వ. అని యిట్లు సల్లాపంబు సేయుచు మాధవధర్మజు లరిగి యోఘవతీతీరంబున శరతల్పగతుండై గాంగేయుం డున్నెడ కనతిదూరంబున రథావతరణంబు సేసిన భీమసేనప్రముఖులుం గృపాదులు నరదంబులు డిగ్గిరి ట్లందఱు నంత రంగంబు లేకాగ్రంబులు సేసికొని చేరం జని సాత్యవతేయప్రభృతిమునీంద్రు లకుం బ్రణమిల్లి మఱి [1]భీష్ముం గాంచి రట్లు [2]సముచితప్రకారంబునం గని యతనిం బరివేష్టించి యాసీనులై రప్పు డచ్యుతుం డమ్మహాత్ము [3]నాలో కించి [4]యుమ్మలించుచు నతని[5]తోడ.

100. సీ. నీకు మున్నోలె నవ్యాకులమైయున్న
యదియె చిత్తంబు దేహంబుపీడ
ఘనము మనఃపీడ[1]కంటె నందురు బుధు
లొకముల్కి యొడలిలో నున్ననలఁత
సేయు నెమ్మెయి బహుసాయక[2]కీలిత
మైన యంగంబు నొవ్వడుగనేల
యిట్టు లుండియు నించుకేనియుదుఃఖంబుఁ
బొరయమి పితృవరస్ఫూర్తిఁ గాదె

ఆ. దేవతలకునైన నీవుపదేశింతు
కలిమిలేములకు వికార మొంద
కుండ బోధ[3]వృద్ధు లొరులు [4]నిన్దేర్పంగ
వలవకునికి నిజ మవార్య[5]తేజ.

101. క. [1]భూతంబుల సంసరణము
భూతభవద్భావికార్యములు [2]గర్మసము

---

99. 1. భీష్ము సమీపంబునకుఁబోయి సముచిత – ఖ. 2. సమంచిత – డ 3. నానను బాలోకించి – క. 4. యుమ్మలికించుచు – బ. 5. తో (తోడ) నిట్లనియె – అ. క. శ. ష.

100. 1. కంటెను నెక్కుడుయొకముల్కి–ఏ.ఖ. 2.పీడిత–ట; కలిత–ఓ,శ.3.వృత్తినొరులు–వృత్తులొరులు, వృద్ధగురులు. వృ వరులు, వృద్ధయొరులు – అనియుపాఠములు 4. నిన్నేర్పంగ – వీ; నీకునుజెప్ప – ఉ. ణ. 5. చరిత–ఐ.

101. 1. భూతముల (కు) సంసరణములు – అ. ఊ; భూతంబులకును మరణము – ఆ. 2. ధర్మ – కొన్నిప్రతులు.

ద్యోతనభంగియు నీయఱ
చేతివి కావె కురువంశశేఖరజన్మా

102. వ. అని వెండియు.

103. ఉ. రాజఱె [1]రాగహీనుఁడఱె రాజితసుందరమూర్తి యట్టె వి
భ్రాజిత సంపదున్నతి [2]విభాసితవర్తనుఁ డట్టె కామినీ
రాజి [3]మనోజ్ఞభంగి చతురత్వ[4]ధనుం డఱె బ్రహ్మచర్యదీ
క్షాజితమన్మథుండు నఱె జన్మము లిట్టివి [5]యెందుఁ గల్గునే.

104. క. సురలును నసురులు యక్షులు
నురగులు గంధర్వులును మహోద్ధతిఁ బైపై
[1]నురవడి వచ్చిన నొకఁడవ
పరాజితులఁ జేయు దుగ్ర[2]బాహాస్ఫురణన్.

105. చ. దమమును సత్యముం దపము దానము వేదములందుఁ జాపవే
దమునను గల్గు [1]నైపుణియు ధర్మవిధిజ్ఞతయుఁ విరోధి భూ
రమణ విమర్దనక్రమవిరాజితశౌర్యము నీకుఁ బోలె నై
జము లగువాఁడు వేఱొకఁడు శంతనునందన పుట్టఁ డెన్నఁడున్.

106. క. వేయేల సంభవించునె
సాయకతల్పమున నుండి చావఁగ నొల్లఁ
నా[1]యిచ్చఁ గాక యనునరుఁ
డే యుగమునఁ జూడ వినఁగ నెచ్చటనైనన్.

107. తే. వసువు[1]లందును [2]బెద్దవు [3]వాసవాది
సురుల మిగులుదు గుణముల ధరణిసురులు

---

103. 1. రోగ - కొన్నిప్రతులు. 2. విభాజిత - ఇ. ఊ. ఘ. 3. మనోజ - ఏ. క. 4. ఘనుండఱె - కొన్నిప్రతులు; తనుండఱె - ల. 5. గల్గనేర్చునే - ట.

104. 1. రురవడి - కొన్నిప్రతులు. నురువడి - కొన్నిప్రతులు గమనిక -ఉఱవడి - అని శకటరేఫతోడిరూపమును కొందఱర్వాచీన కవులు వాడిరి; నురవాణించిన నొక్కడ పరా - ఘ. 2. బాహు -, భావ -, బాణ అనియుపాఠములు; బలివిస్ఫురణన్ - ఘ; బాణస్ఫూర్తిన్ - ద

105. 1. నైపుణము - అ. న.

106. 1. యిచ్ఛ - కొన్నిప్రతులు.

107. 1. లందెల్ల - ఖ. 2. గల్గియు - గ. 3. వాసవాదిసురుల - సంస్కృతసమాసఘటిత

సెప్ప విందు నీమహిమ నా[4]చిత్తమునను
గందు [5]ననుపమతేజ గంగాతనూజ.

108. వ. అని పలికి పాండవాగ్రజుం జూపి.

-: కృష్ణుఁడు ధర్మజునకు ధర్మము ఉపదేశింప భీష్ము నియమించుట :-

సం. 12-50-29

109. ఉ. నీవు తపో[1]విశేషమహనీయతఁ జేసి జగంబు లన్నియుఁ
భావమునం గనుంగొని నృపాల మహోత్తర [2]చాలు దీతఁ డ
త్యావిలచిత్తుఁ డయ్యె సుహృదాప్తమృతిఁ [3]దురటిల్లు నెవ్వగం
బోవఁగఁ ద్రోవు నీదయిన పుణ్యతమస్ఫుటవాక్యపద్ధతిన్.

110. ప. నాలుగు వర్ణంబులకును నాలుగాశ్రమంబులకు నిట్టిట్టి[1]వి యర్హంబులని
నాలుగువేదంబులం జెప్పిన ధర్మంబులు నీకు [2]విదితంబులు ప్రవృత్తినివృత్తు
లును సాంఖ్యయోగంబులును బురాణేతి[3]హాసంబులు ధర్మశాస్త్రంబులు
నవగతంబులు సర్వసంశయచ్ఛేదనదక్షుండ [4]వీ వీక్షితిపతి నాదరింపుము శోక
మోహగ్రస్తంబగు [5]జనంబు [6]నిస్తరింపం జేయుట గదా మిముఁ బోటుల
బుద్ధివిస్తారంబునకు ఫలం బనిన విని మొగం బించుక యెత్తి కృతాంజలియై
గాంగేయుండు గోవిందున కిట్లనియె.

111. క. కర్తయును భర్తయును సం
హర్తయు జగములకు నీవ యాశ్రితజనఘో
రార్తి [1]నిరాసనిపుణసం
కీర్తన యోగీశ్వరేశ కృష్ణ[2]వరేణ్యా.

మైన సురశబ్దము కావుస్త్రీసమము కాదు. అందుచే వాస వాది సురులనుటయే యుక్తము. వాసవాదిసురలని కొన్నిప్రతులలో కలదు. 4. చిత్తమందుఁగందు - అ. ఇ. ఈ. ఊ. 5 నసమాన - అ. త.

109. 1. విశిష్ట - ప. 2. బాలుఁడీతఁడ - ఇ. ఊ. ఔ. క. ఘ. 3 దురపిల్లి -, దురపిల్లు -, దురపిల్లె అనియుపాఠములు.

110. 1. విమహనీయంబులని - ఔ. ప. వియర్హకర్మంబులని - అ; వహర్హంబులని - ఒ. 2. గరతలామలకంబులు - అ. ఇ. ఊ. ఎ. త. 3. హాసధర్మ - పెక్కుప్రతులు. 4. వగునీవీ క్షితిపతి - పెక్కుప్రతులు, వగునీవీక్షితినాథు - ఈ. 5. జననంబు - ఈ. క బ శ; జనంబులనిస్త - అ. ఉ. ఖ. ప. 6 నిస్తరితం - ఔ.

111. 1. నిరసన - న. 2. ముకుందా - శ. ష.

112. వ. అని మఱియు ననేకప్రకారములం బ్రశంసించి నాకు మేలెయ్యది దానిని నీదివ్యచిత్తంబునం దలంపు మనవు[1]డు [2]నద్దేవుం డిట్లనియె.

113. తే. అచలభక్తి నిత్యంబు నాయందు నీకుఁ
గలిమిఁ జేసి నీయంతరంగమున నాదు
దివ్యరూపంబు నొలయించితిం బ్రమోద
భాజనం బైతి భీష్మతపస్స్వరూప.

114. వ. మేలు వేఱ తలంపనేల యని వెండియు.

115. క. భక్తియు నార్జవమును సం
యుక్తములై యున్నయట్టి యుల్లంబున నా
సక్తి నిలుతు నిందొకఁడు వి
యుక్తంబైనను వసింప [1]నుర్వీనాథా.

116. తే. అనఘ యినుఁ డింక నేఁబదియాఱు దివస
ములకుఁ [1]దానుత్తరాయణమునఁ జరింపఁ
దొడఁగు నీవప్పు డేహంబు విడిచి యేఁగు
ద పునరావృత్తిపదమున కభి[2]నుతముగ.

117. వ. వీరె వసువులు విమానంబులతో నంతరిక్షంబున నంతర్హితులై నీరాక [1]ప్రతీక్షించి యున్నవా రది యట్లుండె నీవు సన్న నీలోకంబుననెఱుక పొనుంగుపడుం గావున వీరెల్ల సకలధర్మవివేకలబ్ధికి నయి యరుగుదెంచి పరివేష్టించి యున్నవారని తత్కాలసమాగతయోగ్యజనంబులం జూపి ధర్మపుత్రు నుపలక్షించి శోకోప[2]హతబహుశ్రుతుండగు నితండు దెలివొందునట్లుగా [3]ధర్మార్థసమాధియుక్తంబు లగు [4]నుక్తివిశేషంబుల ననుగ్రహింపవలయు ననుటయు నద్దేవకీనందనునకు దేవవ్రతుం డిట్లనియె.

---

112. 1. డప్పుండరీకాక్షుండు నతని కిట్లనియె - ఉ, ణ. 2. కృష్ణుం డిట్లనియె - ఔ. ప.

115. 1. నుర్వీశవరా - పెక్కుప్రతులు.

116. 1. నపు డుత్త - ఈ. 2. మతముగ - పెక్కుప్రతులు; ముఖముగ - క. ఖ. ఘ. స.

117. 1. ప్రతిపాలించి - పెక్కుప్రతులు; కెమరుచూచుచు నిలిచి - ఎ; నిరీక్షించి - క; వేచి - ణ. 2. హతమనస్కుండ (డైన) గు - ఔ, ప; హతంబుగా బహు - క. 3 ధర్మాధర్మ - కొన్నిప్రతులు. 4. యుక్తి -, యుక్త -, సూక్తి - అనియు పాఠములు. 5. పు మనుటయు - ఒ. ఓ.

118. క. శివనారాయణ యచ్యుత
భవదీయము లైన [1]మధురభాషణములు నా
చెవు లానిన నమృతరస
ప్లవనంబునఁ బోలెఁ బ్రమదభరితుఁడ నైతిన్.

119. తే. [1]వాగ్విభుఁడ వైన నీవచోవైభవంబు
లో సమస్తంబు [2]నుండుట లోకనాథ
నీదుసన్నిధిఁ బలుకంగ నేరరాదు
పద్మభవునకు నేనెట్లు పలుకువాఁడ.

120. వ. విషానలసదృశంబు లగు శరంబులు సేయు వేదనం జేసి యంగంబులు నంత రంగంబు నవశంబులై యున్నయవి [1]ప్రతిసంభాషణక్షమ [2]లేదు దౌర్బల్యం బునం నెలుంగును నాలుకయుం బ్రస్ఫుటవర్తనంబులు గావే నెవ్విధంబున [3]భాషింప నుత్స[4]హింతుఁ బ్రతిభాషాశక్తి [5]లేమి సహించి నాదెసం బ్రస న్నుండ[6] వగుము ధర్మపుత్రున కెయ్యది హితం[7]బది నీవ చెప్పుము నీవుండ నేను జెప్పుట గురుండుండ శిష్యుండు సెప్పిన[8]విధంబు గాదె యనిన విని భక్తార్తిహరుండైన హరి యతనితో నిట్లనియె.

121. క. కురువంశధురంధరుఁ [1]డగు
పరమార్థజ్ఞునకు వినయపణితిం దగు ని
ర్భరశరవేదన సెప్పితి
వరములు మూఁడిత్తుఁ గొనుము వసుధాధీశా.

122. క. శరముల వలనను మూర్ఛం
బొరయక యొక్కింత డప్పిఁ బొరయక [1]నొప్పిం
[2]బొరయక యవిద్ధగాత్రుని
కరణి సుఖాత్ముఁడవు గమ్ము కౌరవనాథా.

---

118. 1. యమృత - అ. ఏ.

119. 1. వాగ్విభవుడైన - అ. 2. నొందుట - ఐ.

120. 1. ప్రతిభసంభా - ఈ. ఒ. ఓ. ద; ప్రతిభవసంభా - ఉ. ణ. 2. గాదు - పెక్కు ప్రతులు. 3. సంభాషింప - కొన్ని ప్రతులు. 4. హింపుదు - శ. ష. 5. లేమిం జేసి - క. బ. ల. శ. 6. డవుగమ్ము - ష. 7. బు దానినీవ. ద. 8. చందంబుగాదె - కొన్ని ప్రతులు.

121. 1. నకు - అ. త.

122. 1, వేధం - ఆ. 2. బొరయని విశుద్ధ - ట; బొరయకవిశుద్ధ - ఒ. ఓ. ఏ.

123. ఆ. అనఘ నీరువట్టు నాఁకలియును [1]నెడ్డుఁ
[2]బొరయకుండునట్టి భూరిశక్తి
నీకుఁ గలుగ [3]నేను నెమ్మ[4]నంబునఁ దలం
చితిఁ దదీయపీడఁ జెందకుండు.

124. క. విను సకలభూతముల వ
ర్తనములు గనునపుడు బుద్ధి దవులఁబడక యెం
దును బరగి దివ్య[1]బోధం
బున నలవడు నట్టిపెంపుఁ బొందు [2]మనింద్యా.

125. వ. [1]మత్ప్రసాదంబున నీదృశ[2]ప్రభావనిరూఢుండ వయి నెగడు మని పల్కుటయుం బారాశర్యాది పర[3]మార్యు లప్పద్మనాభుం బ్రశంసించిరి దివంబున దేవదుందుభులు మొరసె మురారి భీష్మధర్మజులమీఁదం గుసుమవర్షంబు గురిసె నప్సరోగణగానంబు వీతెంచె నచ్చటియందఱు నాశ్చర్య ప్రమోద భరిత [4]హృదయులైరి తదనంతరంబ [5]యంబుజాప్తుం డపరగిరి శిఖరం బలంకరించె నప్పుడమ్మును లచ్యుతగాంగేయ కౌంతేయాగ్రజుల [6]నామంత్రితులం జేసి గమనోన్ముఖు [7]లగుటయు నమ్మాధవ[8]యుధిష్ఠిరులును సాత్యకియును భీమార్జున[9]యమళులును గృప యుయుత్సు సంజయులును వారలకుం బ్రణమిల్లిరి వారలను రేపు వచ్చెద[10]మని నిజ[11]స్థానంబులకుం జనిరి కృష్ణాదులును దేవవ్రతున కభిముఖులగుచు నట్లపలికి వలగొని యరిగి యరదంబు లెక్కిరి వారిపిఱుంద మున్నువచ్చిన వారణరథ[12]తురగపదాతులు బలసి కొల్చిపోవం బురంబునకు వారు వోవుసమయంబున.

---

123. 1. నిద్ర - క. బ. శ. ష; నొప్పు ఆ, 2. బొడమ - కొన్ని ప్రతులు. 3. నట్లు - ఐ. 4 ది లోదలంచితి - ఏ.

124. 1. రూపంబున - పెక్కుప్రతులు. 2. మహాత్మా - అ.

125. 1. మత్ప్రభావంబున - క. ట. డ. 2. ప్రబోధనిరూఢుం -, బోధరూఢుం - అని యుపాఠములు. 3. మాప్తులప్పుడప్పద్మ -, మాప్తులాపద్మ -, మాప్తులప్పద్మ - అనియు పాఠములు, మార్యు (ప్తు) లప్పరమాత్మునా పద్మనాభుం - ఒ, ఓ. 4. మానసులైరి - ణ. శ. ష. 5. యరుణకిరణుండపర - ఒ. ఓ. 6 నామంత్రణంబు - అ. ఇ. ఊ. ఎ 7. లైరి - ఎ 8. ధర్మపుత్రు - ఔ. 9. యములును -, కవలును -, నకుల సహదేవులును -, మాద్రేయులును - అనియు పాఠములు. 10. మనుచు - పెక్కుప్రతులు. 11. నివాసంబులకు - ఐ. 12. తురంగ - ఆ. ఈ. ఏ. ఐ. ఔ.

126. చ. దినమున నెల్ల నుష్ణకరదీప్తులు పర్వి రసంబుఁ బీల్వ వం
దిన సకలౌషధిప్రవితతిం [1]దెలివొందఁగఁ జేయునేర్పు గ
ల్గిన తనరశ్మిజాలమున లీలఁ [2]జకోరములన్ మదింపఁ జే
య నుదయమై వెలింగె నమృతాంశుఁడు [3]సేవకుఁ దన్ప[4]సేయుచున్.

127. వ. ఇట్లుదయించిన సుధామరీచి లోచనప్రీతి యాచరింపం బెంపుసుభగంబుగా శౌరిప్రముఖులు పురప్రవేశంబు సేసి నిజనివాసంబుల నుచితవర్తనంబుల నారాత్రి గడిపిరి [1]ప్రభాతం బగుటయు.

128. తే. మంజుపాఠకరవమును మధురమాగ
ధ[1]స్వనంబును వినుచు మాధవుఁడు మేలు
కాంచి తత్కాల సముచిత [2]కర్మజాత
మాచరించి భూసురులకు నర్చలిచ్చి.

129. వ. మంగళ[1]ప్రకారంబున నలంకరించి నిజాకృతి [2]యాదర్శంబునందు దర్శించి యప్పుడు సన్నిహితుం డైన సాత్యకివదనం [3]బవలోకించి భీష్మపాలికిం బోవుటకుం బాండవాగ్రజుం [4]డాయితం బగుట యెఱింగి [5]మన[6]వెలువడు చునికి యెఱింగింపు మని పనిచె నంతకుమున్ను యక్కురుపుంగవుండుఁ బుణ్య[7]సంకీర్తనాశీ[8]ర్వాదంబులను భద్రగాన[9]నాదంబులను వీనులు [19]వికసిల్ల మేలుకాంచి సమయకృత్యంబు లనుష్ఠించియుండ నాకృష్ణానుజుం డతనిం గని గాంగేయుకడ కరుగుటకై రథంబు సన్నద్ధంబు సేయించి నీరజనాభుఁడు నీరాక [11]వార్చి యున్నవాఁడని చెప్పుటయు నమ్మనుజపతి పార్శ్వగతుం డగు పార్థుం గనుంగొని మనయరదంబు [12]సంఘటింపుము

---

126. 1. దెలివొంద - ఇ. ఊ. గ. 2. జకోరకముల్ - ఉ. ఓ. 3. సేవ - పెక్కుప్రతులు. 4. బెంపు -. నింపు - అనిపాఠములు.

127. 1. ప్రభాతసమయంబగుటయు - అ. ఇ. ఊ. ఎ.

128. 1. స్వరంబును - ఇ. ఊ. ఎ. ఔ. 2. కార్య - ఉ. ప. శ. ష,

129. 1. ప్రభావం - ఓ. 2. యాదర్శనంబునందు - పెక్కుప్రతులు. 3, బాలోకించి - బువిలోకించి - అనియు పాఠములు. 4. డాయత్తం - ఉ. ఓ; డాయిత్తం - ఔ. ఓ.ణ.వీ. 5 మనము-పెక్కుప్రతులు. 6. వెలువడి నడచుచునికి-ల. శ. ష. 7.సంకీర్తనంబుల-అ.ఇ ఊ, 8.ద్వాదనాదంబుల(లు)ను-ల.శ.ష. 9.రవంబు-ఆ. 10.విలసిల్ల-ఇ.ఊ.వీ, 11. వేచి, గాంచి, కెదురుచూచుచు-అనియు పాఠములు. 12. పన్నింపుము - ఈ; సంఘటింపఁ (బంపుము) బనుపుము - ఐ. ఘ, ల. శ. ష.

నేఁడు మొదలుగా నయ్యెడకు సైనికుల [13]రానీకు మంతః పరివారం బును వచ్చుటుడుపుము శాంతనవుండు సందడింబడ నర్హుండుగాఁడు విశేషించి పరమగుహ్యార్థంబు లగువాక్యంబులు మనకు ననుగ్రహింపం గలవాఁడు గావున [14]నిస్సమ్మర్దంబుగా నుపాసింప వలయునని పలికి యొక్కింత విచారించి తగు[15]రాజులం గొందఱం బేరుకొని ధృతరాష్ట్ర విభుండును వారును వచ్చువారు వారింబిలువం బంపు మనవుడుఁ బిలిపించి యతండు.

-:ధర్మరాజు కృష్ణాదులతోడ భీష్మపాలికిం బోవుట:-

సం. 12_53_57

130. క. అరదము [1]పన్నిన నాభూ
వరుఁ డతఁడును దాను [2]నెక్కి వడముడి వేఱొ
క్కరథమునఁ [3]బిన్నతమ్ముల
నిరువురఁ గలపికొని [4]యెలమి నేతేరంగన్.

131. క. వినుము మహాభూతము లే
నును [1]సమధికరూపమున వినుతభంగిఁ దగం
జనుతెఱఁగు దోపఁ నెలమిం
జనియెను వసుదేవసుతుని సదనంబునకున్.

132. వ. రథ[1]గమనరవంబునం గృప యుయుత్సుసంజయులుం గూడుకొని రంత.

---

13. రావించకు - ఖ. ల. 14. నతనిసధర్మంబుగా- ఈ; నతనిసమర్థంబుగా - ల. 15. వారల - ల. 16. రాష్ట్రగాంధారీ విదురులను - ల; రాష్ట్రవిదురులును, నాడువారును; రాష్ట్రగాంధారులును, విదురుండును - అనిపాఠములు.

130. 1. పన్నించినతూవరు-ఈ, 2. నెక్కె-శ.ష. 3.చిన్న-ట.4.నెమ్మినేతేరంగన్-ఐ.

131. 1. సముచిత - పెక్కుప్రతులు.

132. 1. గమనంబునంగృప - ఎ. ఐ. డ. న; గమనవేగమునంగృప - అ. క గ. త. ఐ. ష., గమనరయంబున -గొన్నిప్రతులు.

133. క. దారుకుఁడు వన్ని తెచ్చిన
[1]తేరను వెలువడియె వాసుదేవుండును న
త్తేరులు [2]నాలుగు నేమిక
లారవ మెసఁగంగ [3]బెరసి యరిగె నరేంద్రా.

134. క. జనమేజయనృప [1]యంతకు
మును నారదముఖ్యులైన మునివర్యులు శాం
తనవుని పాలికి వచ్చిరి
వనజభవునికడకు సురలు [2]వచ్చువిధమునన్.

135. వ. అట్లు సంయమివర[1]పరిషత్పరివృతుండై యున్న యద్దేవ [2]వ్రతునికడ చేర
నరిగి శౌరిప్రముఖులు రథంబులు డిగ్గి.

136. ఆ. తత్సమీపమునకు ధర్మనందనపుర
స్సరత[1]నరిగి [2]తొలుత సకలమునులఁ
బ్రణతిఁ [3]దెలచి కదిసి బలసి యుపాసించి
రన్నదీతనూజు నధికభక్తి.

137. వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె.

138. మ. శరతల్పంబునఁ [1]బొల్చు భీష్మకడకున్ సంప్రీతి నక్కారవే
శ్వరుఁడుం దమ్ములుఁ గృష్ణుఁడుం జని మునివ్రాతంబుతోఁ గూడ న
ప్పరమోదాత్తునిచుట్టు నున్నయెడ నెబ్బంగిం బ్రవర్తించె వి
స్తరమాధుర్యమనోజ్ఞసత్కథలు [2]విస్పష్టంబుగాఁ జెప్పవే.

139. వ. అని యడిగిన [1]నమ్మహీవిభునకు వైశంపాయనుం డిట్లనియె మున్ను ధర్మ
పుత్రుండు రావించిన ధృతరాష్ట్రుండును రాజులు [2]నతనిపజ్జనరిగి వారును

---

133. 1. తేరున – పెక్కుప్రతులు. 2. మేలగు – ఖ, నాల్గును–గ. 3. బలసి – ల.
134. 1. సత్తమ – ఒ. ఔ. 2 వచ్చినభంగిన్ – బ.
135. 1. పరివృతుండై – అ. ణ 2. వ్రతుండున్నయెడజేరనాశాశి – పెక్కుప్రతులు.
136. 1. ముగానరిగి – క. 2. మునుపు – ఔ. గ. 3. దేల్చి –, దెలిచి –, దెలిసి – అనిపాఠములు.
138. 1. నున్న – అ. 2. విస్తారంబుగా – ల.
139. 1. నమ్మహీపతికి –, నమ్మేదినీపతికి – అనిపాఠములు. 2. ను వారి – ఔ. ప; నవనీపతి – డ.

గాంగేయు నుచితప్రకారంబునం గాంచి కొల్చియుండి రట్టియెడ నారదుండు ధర్మపుత్రాదుల నమ్మేదినీపతులం గలయం గనుంగొని.

140. క. శంతనునందనుఁ డపరది
గంతప్రాప్తరవి [1]యట్టిఁడయ్యె నితఁడు లో
కాంతరగతుఁ డగుటకు ము
న్నంతఃకరణముల సంశయము వాయంగన్.

141. వ. సకల ధర్మప్రకారంబు[1] నడిగి తెలిసికొం డనినఁ బ్రశ్నపాటవంబులేమి నందఱు నొండొరువుల మొగంబులు చూచుచుండఁ బాండవాగ్రజుండు పుండరీకాక్షు[2]న కిట్లనియె.

142. తే. నీవు [1]తక్కంగ మందాకినీతనూజు
తోడి సల్లాపములకు [2]నుక్తులు ముకుంద
కలరె యెందును దర్మవే[3]దులకు నెల్లఁ
గురుఁడ వీవ సంభాషణపరుఁడ వగుము.

143. వ. [1]అనుటయు నచ్యుతుండు భీష్ముని కత్యాసన్నుండై శారీరమానసకుశల ప్రశ్నంబుఁ జేసిన నతండు.

144. ఉ. దేవ భవత్ప్రసాదమునఁ [1]దీఱె శరీరమునొప్పి డప్పి మ
ద్భావము నింద్రియంబులును బాటవసంపద [2]నొందె [3]వేదవి
ద్యావిభవంబు నాకుఁ బరతత్త్వపరిస్ఫుటబో[3]ధయుక్తమై
భావిత మయ్యె నాత్మఁ బరిపక్వదయా[4]కరచిత్త మాధవా.

---

140. 1. యట్టులయ్యె - ఒ. ఓ.

141. 1. బులునడిగి-పెక్కుప్రతులు; బులునెఱింగి - ఉ.ణ; బెఱింగి - ఒ.ఓ. 2. విలోకించి యిట్లనియె - ల

142. 1 దప్పంగ - ఎ. 2. శక్తులు - ఎ. ట. డ. వీ శ. ష. 3. దేవతలకెల్ల - ఔ.

143. 1. అనవుడు - ఎ.

144. 1. దేఱె - ల. 2. బొందె - కొన్నిప్రతులు. 3. బెద్ద - ట. 4. పర ఇ. ఊ.

145. వ. [1]దేవర దివ్యచిత్తంబున నన్నుం దలంచినదానం జేసి బృంహింతుండనయ్యును [2]గొండుకప్రాయంబువాఁడునుం బోలె నయితిఁ జెప్ప వలయు వాని నెల్లం జెప్పెదఁ బాండవశుభకరం [3]బైనదాని నీవేలచెప్పవు నీతలం[4]పేమి సెప్పవే యనినఁ గృష్ణుండు గాంగేయున కిట్లనియె.

146. తే. అనఘ శ్రేయస్సునకు యశంబునకు [1]నేను
మూలకందంబ విను చంద్రముండు శీత
[2]కిరణుఁ డనుమాట విస్మయకరమె చెపుమ
యశము[3]పార్జింపఁ గ్రొత్తపెంపగునె నాకు.

147. క. పరమమగుయశము నీకును
ధరణిం గలిగింపఁ [1]బూని తాత్పర్యమునం
బురుషవర నాదుబుద్ధి
స్ఫురణము నీ[2]మనమునందుఁ జొనిపితి [3]నెనయన్.

148. తే. ధరణి యెందాఁకనుండు సుస్థిరత నీదు
కీర్తి యందాఁక [1]నక్షయస్ఫూర్తిఁ దాల్చి
[2]నడవఁగల యది నీవు సెప్పెడి సువాక్య
ములును వేదతుల్యంబు లై వెలయుచుండు.

149. క. ధర్మజునకు[1] నీచెప్పెడు
ధర్మ[2]స్థితి వాక్యసమితి తాత్పర్యముతో
నిర్మలులై కొనియాడెడు
ధార్మికులకు [3]నుభయజగదుదాత్తత[4] కలుగన్.

---

145. 1. దేవా (నీ) దివ్య – ఐ. ఘ. ల. దేవరచిత్తంబున – న; దేవా భవదీయ – బ. 2. గొండొక – కొన్నిప్రతులు. 3. బైనయట్టి –, బగునట్టి – అనిపాఠములు. 4. పెయ్యది – అ.

146. 1. నేన – శ. ష. 2. కరుడయనుమాట – ఊ; కరుఁడనిపలుకుట – గ. 3. వాటింప – ఐ.

147. 1. గోరి –, దలచి–, అనిపాఠములు. 2. బుద్ధియందు – ఈ. 3. ఈ. నెరయన్ – ఈ; నేనున్ – ట.

148. 1. నజ్జ్వల – క. బ. శ. ష. 2. నడుపగల, నడువగల, నడపగల – అని పాఠములు.

149. 1. కీవు (నె) చెప్పెడి –, కీపుడుచెప్పెడి – అనిపాఠములు. 2. స్థిర – బ. శ. ష. 3. నిఖిల – డ. బ. 4. గతులగున్ – వీ.

150. వ. కావున నిట్లు సేసితి భవదీయ ధర్మవేది [1]త్వంబును సవిశేష [2]ప్రకారంబు[3]గా నీ మనుమలుధర్మజభీమార్జున నకులసహదేవులు[4]భద్ర[5]భాజనంబులుగా నీయున్న మహీపతు[6]లు విని కృతార్థజన్ములు గా [7]నఖిలధర్మ[8]ప్రకారబోధకంబు లగు వాక్యంబులు సెప్పు మనుటయు శాంతనవుం డట్ల చేసెదనని పలికి యాదర భరితుం డయి యిట్లనియె.

151. సీ. ఎవ్వఁడు పుట్టిన నెల్లమునీంద్రులు
నత్యంత సంప్రమోదాత్ము లై రి
పరమధార్మికులైన [1]భరతుల యందును
నెవ్వరు నెవ్వని నెనయలేరు
సత్యంబు దాంతియు శౌచంబు శాంతియు
నలవడ యెవ్వనియందు [2]వెలయుఁ
బాత్రదానాధ్వరబంధురక్షాది ధ
ర్మంబు లెవ్వనికిఁ బ్రియంబు లెపుడుఁ
తే. గామమునకైన విపులార్థకారణమున
కైన భయమునకైనను [3]నపథవర్త
[4]నంబునకుఁ జొరఁ[5]డెవ్వాఁడు నన్ను [6]నేమి
యడుగఁ దలఁచె నాధర్మజుం డడుగుఁ గాక.

152. వ. అనుటయు నతనితో నచ్యుతుండు.

153. చ. గురులను బంధుమిత్రులను గ్రూరశరంబులఁ గూల్చె నుగ్రతన్
నరుల ననేక[1]కోటుల రణంబునఁ దాఁ దెగటార్చెఁ [2]గాన యి

---

150. 1. త్వంబువిశేష - పెక్కుప్రతులు; త్వంబునవిశిష్ట - ఐ. త్వంబునశేషంబు - ఎ. 2. ప్రకాశింపగా - ఎ. 3. గా గోరి నీమనుమలు-శ. ష. 4. ప్రబోధ - అ. త. 5. జ్ఞానంబులు- ఘ. 6. లును - కొన్ని ప్రతులు. 7. నిఖిల-న. ల. 8. బోధప్రకారంబులగు వాక్యం - ఓ. ఓ.

151. 1. భరతవంశ (జులందు) మునందు - క. శ. ష. 2. వెలుఁగు - ఎ. 3. నపర - ఐ. 4. నమునఁ జొరఁజాలఁ డెవ్వాఁడునన్ను నెలమి నడుగ వలసె నాధర్మజుం- క. 5. డెన్నఁడు- అ. ఊ. ణ. 6. దెలియ నడుగ - అ.

153. 1. కోట్లను-ఎ. డ. బ. శ. ష. 2. చాన-డ.

క్కురుపతి [3]నీసమక్షమునకుం గదియం బుయిలోడెడుం గృపా
విరహితకార్యకర్మఠుఁడు వీఁడని [4]యాడుదొ యఁ తలంపునన్.

154. వ. అనిన విని వాసుదేవునకు దేవవ్రతుం డిట్లనియె.

155. సీ. విపుల కధ్యయనప్రదానాధ్వరా
ద్యము లగు కర్మము లట్ల రాజు
లకు సంగరము తండ్రులను బుత్రపౌత్రుల
గురులనైనను బాపపరులఁ బోరఁ
జంపుట ధర్మంబు సమయంబు విడిచి లో
భంబున నన్యాయపథమునందు
వర్తించువారి నెవ్వరి నాహవంబునఁ
బోరి[1]పుచ్చఁ గలిగినఁ బుణ్యకృతియ.

ఆ. యట్లుఁగాక శోణితాంబుపూరముఁ గేశ
శైవలంబుఁ గాఁగ సమర[2]భూమి
[3]నక్కజపునదీచయం బొనర్చిన రాజు
ధర్మ[4]విదుఁడనంగఁ దగు ముకుంద.

-: భీష్ముఁడు ధర్మరాజును సప్రేమంబుగా గారవించుట: -

సం. 12_55_1

156. చ. అన విని ధర్మసూనుఁడు కృతాంజలియై తగ భీష్ము డాయ న
ల్లన చని కేలఁ బాదకమలంబు లమర్చి శిరంబుసోఁక వం
దన మొనరించినం బిలిచి తా నభినందితుఁ జేసి మస్తకం
బునఁ గడు నర్మిలిం దనదుమోమిడి మూర్కొని సాదరంబుగన్.

---

3. సన్నిధానమునకుం_ఈ. 4. యాడెదొ-ల. ప; యాడుదురన్_ఖ. యాడుదొయన్ భయంబునన్ _ ఉ.ఒ. ఓ ఔ. ట. ణ ప.

155. 1. వుచ్చిననునదిపుణ్యా_పెక్కుప్రతులు. 2. ధరణి _ ఉ. ణ. 3. నక్కుజంబుక్రీడనం బొనర్చిన _ అ. 4. పరుఁడనంగ _ ఐ.

157. వ. భీష్ముం డాభీమాగ్రజుం గూర్చుం[1]డం బనిచి శంకింపక నన్నేమియైన నడుగు మనిన [2]నమ్మహీపతి మాధవునకుం బ్రణమిల్లి [3]పారాశర్యప్రభృతి మునివరులకు [4]నభివాదనం బాచరించి సర్వకౌరవుల యనుమతి [5]వడసి యప్పితామహున కభిముఖుండై నమస్కరించి యిట్లనియె.

158. చ. అరయఁగ రాజధర్మము [1]సమాశ్రయమై నడపుం ద్రివర్గముఁ
[2]గురుతర మోక్షధర్మమునకుం [3]దలఁపం దన[4]ప్రాప యూఁత భూ
వర విను ఘోటకంబునకు వాగెయు దంతికి నంకుశంబు నే
కరణి [5]నివారకంబులు జగంబు[6]లకట్టుల తాను నెమ్మెయిన్.

159. క. వ్యాకులతఁ బొంది రూపఱు
లోకస్థితి తొంటిరాజలోకముచే నం
గీకృత మగు ధర్మ మనం
గీకృత మగునేని [1]వీతకిల్బిషచరితా.

160. క. తరణి పొడిచి తమము చెఱుచు
కరణిని లోకమునఁ గలుగు కల్మష మెల్లఁ
[1]ధరణిపతి ధర్మ [2]మాత్మ
స్ఫురణంబునఁ జెఱుచు విమల[3]బోధనచరితా

161. ఆ. అనఘ నీదు బుద్ధి యతిలోక మగుటయుఁ
దెలిసికొనఁగ నాకు వలయునట్టి

---

157. 1. డ నియోగించి – ఈ; డ నియమించి – ఒ. ఓ. 2. నమ్మనుజపతి – కొన్ని ప్రతులు. 3. పారాశర్య ప్రముఖమునివరులకు – పెక్కుప్రతులు; పారాశర్యాది మునీంద్రులకు – అ. ఇ. ఊ. 4. నభివందనం – కొన్నిప్రతులు. 5. గొని – కొన్ని ప్రతులు.

158. 1. సమాశ్రిత – అ. ఇ. ఊ. ఎ; నసాశ్రిత – క. 2. గురువర – న. బ. 3. దన ప్రాభవమూఁతగాఁగ – ఒ. ఓ. 4. యాజ్ఞ – గ. 5. నివారణంబులు – ఖ. ల. శ; నిదారకంబులు – అ. ఇ. ఐ. 6. నకట్లగుఁదాను – కొన్నిప్రతులు.

159. 1. విగత – ఇ. ఎ. ఐ.

160. 1. ధరణీపతి ధర్మాత్మస్ఫుర – ఒ. ఓ. ల. 2. మార్గ – ఔ. డ. స. 3. బోధ చరిత్రా – శోభనచరితా – అనిపాఠములు.

ధర్మకోటి నీవ తగఁజెప్ప విన వల
యుటయుఁ జెప్పె నంబుజోదరుండు.

162. ఆ. ధర్మవిదులు రాజు ధర్మస్వరూపుఁగాఁ
జెప్ప విందుఁ [1]దద్విశేషవృత్తి
భరముగాఁ దలంతు నరవర చెప్పవే
మున్ను రాజధర్మముల తెఱంగు.

163. చ. [1]అనుటయు [2]నాపగేయుఁడు మహత్త్వసమంచిత మైనధర్మము
న్వినుతవిధాతృభావమహనీ[3]యుఁడు గృష్ణు[4]ని వేదమూర్తి నాఁ
జనుధరణీసురావలిఁ [5]బ్రసక్తిఁ దలంచి నమస్కరించి య
జ్జనపతివక్త్ర మాదర[6]రసప్లుత[7]దృష్టిని జూచి యిట్లనున్.

164. క. నృపధర్మము లన్నియు నీ
కుపదేశించెద విసంశయోక్తుల మఱియున్
విపుల ఫలవంత మగుధ
ర్మపథంబు[1]ను నడుగునెడఁ గరము [2]వివరింతున్.

165. వ. [1]అవహితమతి వై యాకర్ణింపుము.

166. ఆ. మేలు దనకుఁ గోరు మేదినీశుఁడు మున్ను
దేవతలకు [1]భూమిదేవతలకుఁ
బూజయాచరించు [2]నోజ యత్నముఁ జేయ
వలయు రెండుఁ గార్యఫలకరములు.

---

162. 1. దద్విశిష్ట - కొన్నిప్రతులు.

163. 1. అనవుడు - క. 2 నాపగాతనయుఁడాత్మ సమంచిత - ట. 3. యుని - ణ. వీ. స. 4. డు - కొన్నిప్రతులు. 5. ప్రశస్తి -, ప్రశంస - అనియు పాఠములు. 6. ససంవృత - ట. 7. దృష్టుల - ఆ. ఇ. ఉ. ఎ.

164. 1. పథంబును నడిగియెడ-వా. కొన్నిప్రతులు; మునడుగునెడ-వీ. శ.మ. మరికొన్ని ప్రతులు. 2. వినుపింతున్ - ఇ.

165. 1. అవహితుండవై-కొన్నిప్రతులు.

166. 1. ధరణి-బ. 2. భోజన - ట.

167. మ. విను ముద్యోగము రెంటియందుఁ [1]బర ముర్వీనాథ యుద్యోగవం
తునకుఁ దైవము దోడ్పడంగ ఫలసిద్ధుల్ సేకురుఁ మానుషం
బున కొక్కొక్కెడ సిద్ధి దప్పిన వగల్ వొందంగ రానీక య
ప్పని దైవోపహతంబుగాఁ [2]గనుట భూపాలార్హ[3]వృత్తంబగుఁ.

168. క. దాంతి[1]యు విజితాత్మత్వము
శాంతియు శీలంబుఁ గలుగు జగతీ[2]శుఁడ శ్రీ
మంతుండు యశస్వియునై
యెంతయు సౌఖ్యంబు నొందు నిభ[3]పురనాథా.

169. తే. ప్రకృతు లేడింటి [1]నెఱి నడపంగ వలయు
దాని కార్జవసత్యముల్ దావలములు
దండనీతివిధాన మంతటికి రక్ష
యర్హమగు మెల్పుతోఁ జేయనది వెలుంగు.

170 వ. అదియును బుద్ధిమంతులు బ్రాహ్మణుల[1]వలనం బ్రయోగింప రయ్యర్థంబు
నకు [2]మనువాక్యంబులు గల వాకర్ణింపుము.

171. ఆ. ఇనుము ఱాత [1]నీర ననలంబు విప్రుల
వలన రాజు లుద్భవంబుఁ బొందు
టిది నిజంబు [2]తత్సమిద్ధతేజములెందుఁ
[3]జెల్లుఁ బుట్టినెడలఁ జేటు [4]నొందు.

---

167. 1. గర - కొన్నిప్రతులు; భర - డ. 2. గొనుట - ఓ. ఘ. ల. 3. కృత్యంబ
గున్ - అ. ఉ. ఓ. ఓ. ణ.

168. 1. యుఁ బ్రియవాదిత్వము - బ. పీ. శ. ష. స; యునజితా - పెక్కుప్రతులు.
2. పతి - ఐ. 3. పురి - ల.

169. 1. దగ - క. బ. శ. ష.

170. 1. యెడం బ్రయో - పెక్కుప్రతులు. 2. మనువువాక్యం - అ.

171. 1. నీట -, నీళ్ల - అనిపాఠములు. 2. వత్సయిద్ధ - అ; తథ్యమిద్ధ - ణ. 3. జెందు
-. ఈ. 4. వెచ్చు - ఎ; బొందు - డ.

172. క. శిలఁ [1]ద్రెంపఁబోయి యినుమును
జలములు గొని కాల్పఁ గడఁగి చని యనలంబుం
బొలియును రాజును విప్రుల
[2]కలిగి చెఱుపఁ[3]బోయి [4]తాన యనయంబు జెడున్.

173. శా. ఈవాక్యంబులు రెండుఁ జిత్తమున నీవెల్లప్పుడున్ నిల్పి భూ
దేవశ్రేణియెడం గృపాన్వితుఁడవై దీప్తార్హదండంబు స
ద్భావం [1]బొప్పఁగ నొందెడన్ నడపు శాంతక్ష్మా[2]సురోదారజి
హ్వావిశ్రాంతవు బ్రహ్మమట్లగుట దైవం బంద్రు విప్రున్ బుధుల్.

174. వ. విప్రుని దండించు నెడలునుం గలవు శుక్రుండును జెప్పిన[1]వాఁడు వినుము.

-;భీష్ముఁడు ధర్మజునకు విప్రులలో దండార్హుల నిరూపించుట:-

సం. 12-56-29

175. క. శాంతుఁడు గాకని నాయుధ
వంతుండై కవియు విప్రు వసుధేశుఁడు వే
దాంతినయిన హింసించుట
యెంతయు ధర్మంబు శ్రుతులు నిట్లని చెప్పున్.

176. క. గురుతల్పగు [1]భ్రూణహనున్
నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్ననిఁ బెలుచన్
ధరణి వెడల [2]నడువవలయు
శరీరనిగ్రహము సేయఁజన దెయ్యెడలన్.

---

172. 1. దెవ్వ -, దెంప - అనియుపాఠములు. 2. కలమి - ఎ. 3. దొడఁ (ణ) గి - కొన్నిప్రతులు. 4. తాను -, దారె - అనిపాఠములు; దారయప్పుడనచెడున్ - ఒ. ఓ.

173. 1. బొందఁగ - బ. శ ష. 2. సుధాధార - ఐ.

174. 1. వాక్యంబులు వినుము - కొన్నిప్రతులు.

176. 1. భ్రూణహునిం - డ. న. శ. ష. స. 2. నడువ అ. ఉ. క. ణ. బ.

177. వ. దుర్గంబు [1]లనేకవిధంబులు గలవు వానియందు [2]నరదుర్గంబు [3]వరిష్ఠంబు గావున వర్ణంబులు నాలిగింటిమీఁదను మేదినీశ్వరుండు దయ గలుగవలయుఁ గేవల క్షమావంతుం [4]డగుటకు సాదుచేనుంగుచందంబై యుండు [5]నివ్విషయంబున బృహస్పతివచనంబులు గలవు తదీయార్థంబులు వివరించెద.

178. సీ. మేదినీపతి [1]యతిమృదువైన మావంతుఁ
డేనుంగు [2]నెట్లట్ల యెక్కి యాడఁ
జూచుఁ దేఁకువ సెడి నీచపుఁబ్రజ క్రూరుఁ
డగునేని లోకంబు [3]బెగడు గుడుచుఁ
గాన వసంతంబు భానునిచాడ్పునఁ
దగి[4]యెడు పాటితో ధరణిప్రజల
నుచితవర్తనముల నొందించునది యిది
రాజధర్మములకు రాజుసుమ్ము
ఆ. కౌరవేంద్ర యదియుఁగాక దండము పరీ
క్షావిశుద్ధిపూర్వకముగ వలయుఁ
దనతలంపు[5]వెంటఁ దమకించి ప్రజకు [6]నొ
వ్వుగఁ జరించుటయును దగదు పతికి.

179. క. విను గర్భిణి ప్రజబ్రదుకున
కను రూపము లైనయట్టి యాహారంబుల్
గొనుగతిఁ బతి ధరణీప్రజ
మనికికిఁ దగనడచునది తమకిగా కెపుడున్.

---

177. 1. లనేకంబులు - కొన్నిప్రతులు. 2. గిరి - బ. గమనిక :- (దుర్గేషు చమూరాజ పట్టుయే శాస్త్రనిశ్చితాః. సర్వదుర్గేషు మన్యంతే నరదుర్గం సుదుర్గమమ్) అను మూలమును బట్టి ఇట "నర" దుర్గ మనుట యుక్తము. (పి. వి. యస్. శాస్త్రి ప్రతి. శాంతి. 51 అ. 35 శ్లో.) 3. విశిష్టంబు-క. బ. 4. డైనను - క. బ. శ. ష. డగుటయు - కొన్నిప్రతులు. 5. నవ్విశేషంబున - అ; నివ్విధంబున - క. ట. బ.

178. 1. దయ - ఈ. 2. నంతంత ఎ. 3. వేగు - ఔ. 4. యెడిరీతితో-అ;యెడుపా(వా)డితో - కొన్నిప్రతులు. 5. మెట్ట - క 6. నొప్పిగ - ఏ. ఒ. ల. శ. ష.

179. 1. కూల - ఎ.

180. మ. పరిహాసంబునఁ దేలి భృత్యులయెడం బ్రహ్లాదముం బొందు భూ
వరునాజ్ఞం [1]జన రీగి మెచ్చరు పనిఁ వంచింతు [2]రెగ్గాడఁ జొ
త్తురు కౌతూహలవేషభాషణములం దుల్యత్వముం [3]బొంది యే
తురు వారెల్లవదం[4]బు వేఁడుదురు [5]సింతుర్ భూమి మాఱొడ్డులన్.

181. వ. కావున భృత్యుల[1]యెడ నత్యంతహర్షమునందేలి తేఁకువ నెడఁ జరింపవలదు సప్తాంగంబులయెడ విరోధం బాచరించువాని నెవ్వనినైనను విడువవలయు నని చెప్పి వెండియు.

182. క. [1]అవలేపంబునఁ గర్త
వ్యవివేకము లేక [2]వలసినట్టుల యెవ్వం
డవినీతి సేయు ధరణీ
ధవుఁడు విడువవలయుఁ దనకతఁడు గురుఁడైనన్.

183. వ. అని [1]మరుత్తుం డను మహారాజునకు బృహస్పతి యొడంబడం బలికె నట్లగుట గురుండు మిత్త్రుండు పుత్త్రుండని మన్నింప [2]వలవదు తప్పుగలిగిన ధరణీపతులకు దండింపవలయు సగరుండు దనకొడుకు నసమంజసునిం బౌరబాలబాధకుండుగాఁ దెలిసియు నుద్దాలకముని నిజతనయు శ్వేతకేతుని విప్రులయెడ మిథ్యోప[3]చారకుండని యెఱింగియుఁ బరిత్యజించిరన వినమె యిట్టిచరితంబుల రాజు ప్రజా[4]రంజకుండుఁ గావలయు నిక్కంబును జక్కటియునుం గలిగి జనుల చిత్తంబులు నొప్పింపక పెట్ట వలయు నట్టివి దఱితోన పెట్టుచు సైరణగలిగి వర్తిల్లు [5]భూవల్లభుం డభివృద్ధి నొంది యతిశయిల్లు.

---

180. 1. గొన - ఎ. న. 2. రేగాక - క. సం. 3. బొందనే ... ర్తురు - క. సం. 4. బుఁగోరుదురు - జౌ. క. బ. వీ. శ. ష. 5. శాంతున్-భృత్యులె - అనిపాఠములు.

181. 1. దెస - ఆ. ఏ. డ.

182. 1. అవివేకంబున - పెక్కు ప్రతులు. 2. పంచినట్టుల - ఐ.

183. 1. వసంతుండను - ట. 'మరుత్తీ నహి రాజ్ఞాసేద్గీతః శ్లోకః పురాతనః - అను మూలమును (పి. పి. యస్. శాస్త్రి ప్రతి) బట్టియిట మరుత్తుండను పాఠమే సరియైనది గాతోచును. 2. లేదుతప్పు - పెక్కు ప్రతులు 3. చారుండని - కొన్ని ప్రతులు. 4 రక్షకుండు - స. 5. భూవిభుండు వృద్ధినొంది - ఒ. ఓ, భూవల్లభుండు వృద్ధిబొంది - ఉ. ఓ. గ. ట. డ. ణ. ప.

184. క. తనకీడు వైదికపు వ
ర్తనములఁ గొని యడఁపవలయు దానిం గడవన్
[1]జనపతికి [2]మేలుగలదే
వినుము చతుర్వర్గపరత [3]విహిత [4]మతనికిన్.

185. ఆ. సకల వర్ణధర్మ సంకరరక్షయు
సంధివిగ్రహాదిషడ్గుణములు
నలయ కరయుటయును నర్థసమ్యగుపార్జ
నమును నృపతి యెపుడు నడపవలయు.

186. క. పొనరిచి [1]యాడెడుమాటలఁ
గొనఁ దలఁపక దుర్వి[2]నీతకోటిధనంబుల్
దన కెక్కినట్టితప్పులఁ
గొని సుజనుల [3]కీగి నృపతి గుణమంద్రు [4]బుధుల్.

187. క. కడు[1]నమ్మి యునికియును నె
క్కుడు [2]నమ్మమియును సుశీల కుశలత గా దె
య్యెడ [3]నై నను [4]బుద్ధిసొనిపి
తడవి [5]కనికొనంగ వలయుఁ దగవుఁ దగమియున్.

188. క. ధన మపహరించుటయ తన
కనిశముఁ బనిగాఁగబ్రదుకు నతిలుబ్ధునకున్
విను శత్రులచే నౌటకు
మును దనప్రజ[1]చేన చేటు మూఁడు నరేంద్రా.

---

184. 1. మనుజపతికి - పెక్కు ప్రతులు. 2. మేలగునే - ఐ. 3. వినిహితమతికిన్ - ఇ. ఊ. 4. యతనికిన్ - ఆ. ఐ. క. న ల. స.

186. 1. యాడెడిమనుజుల - అ. 2. నీతికోడి -, నీతిఁ గొట్టి -, నీతిగొంటి - అని పాఠములు. 3. బ్రోవ - ఉ. ణ. 4. నృపా - ఎ.

187. 1. నెమ్మి - ఇ; నమ్మక - ఐ. శ. 2 నమ్మికయును - క. ఖ. శ. ష. 3. నమ్మియు - ట. 4. సొనుపుచు - ఈ. క. 5. కనుంగొనంగ - ఉ. పి. ష.

188. 1. చేఁతఁ జేటు - న. ల. పి. శ. ష.

189. ఆ. ధర్మరతులు [1]నర్థనిర్మాణ[2]చతురులు
లౌల్యరహితులును నలంఘి[3]తాజ్ఞు
లును సునీతినిపుణులును గులజులు నగు
పరిజనములఁ [4]బెనుపు పతికి హితము.

190. చ. కపటము లేక వైభవము గప్పక యొండొరుమీఁద రాజుపై
నపరిమిత ప్రియంబెసఁగ నల్గక యుండు ముదంబుఁ బొంది యే
నృపు విషయంబునం బ్రజ వినిర్మలవృత్తతఁ [1]బుత్రుభంగి నా
నృపు నృపుఁడంద్రు గా కితరునిం దగువా[2]రెద నియ్యకొందురే.

191. క. ధనదారాదికముల నె
వ్వనికిని రక్షించికొనఁగ వసమే రక్షా
ఘనుఁ డగు పతి గల్గినఁ గా
కనఁడే శుక్రుండు సుమతు లభినందింపన్.

192. క. అనధీయానుం డితఁ డనఁ
జను ఋత్విజునట్లు చూవె సంరక్షాక
ల్పనహీనుఁడైన నృపుఁడని
మనువు పలికెఁ గాదె బుద్ధిమంతులు మెచ్చన్.

193. వ. మఱియు బృహస్పతి మహేంద్ర [1]భరద్వాజప్రముఖు లగు రాజధర్మాను
[2]శాసకులు రాజత్వ మూలకారణంబు ప్రజాసంరక్షయ యనిరి గావున నెత్తె
ఱంగున నైనను లోకరక్షణంబు రాజున కవశ్యకర్తవ్యంబు.

194. తే. సంతతోత్సాహవంతుఁడై శత్రుకోటి
నార్జవంబున నైన ననార్జవమున
నైనఁ [1]జెఱుపన వలయు నత్యల్పుఁడైనఁ
బగతుఁ డగ్ని విషంబుల పగిది నొంచు.

---

189. 1. పుణ్యతత్పరమతులును – ఈ. 2. చరితులు – అ. ఉ. ఎ. ఒ. క. ట. డ. ణ.
3. తాత్మ – క. ణ. బ. త. ద. ల. శ. 4. బెనుప – కొన్ని ప్రతులు.
190. 1. జంద్రుభంగి – ఘ. 2. రెడ – కొన్ని ప్రతులు.
193. 1. భార – న. ఐ. 2. శాసనులు – ఏ. ఔ. క. ఖ
194. 1. జెఱుపఁ (పం) గ – అ ఈ. ఉ. ఔ. ణ.

195. క. విను నృప రాజ్యామిషముం
గొనఁ బలువుర[1]చేతఁ బ్రాణగొడ్డంబై యు
న్నను ధీరుఁ డేమఱమి నది
దనకును దక్కించుకొను బుధస్తుత్యముగన్.

196. వ. అనిచెప్పి భీష్ముం డేను రాజధర్మప్రకారంబు సంక్షేపరూపంబున నెఱింగించితి నీకు సందేహంబు గలయట్టిది యెయ్యది యడుగు మనిన ధర్మనందనుం డమ్మహాత్ముని తో నరుణగభస్తి యస్తగిరి సేరెడు నేఁటికింబని వినియెద రేపువచ్చి యడిగెద ననుచుం దత్పాదంబులకుం బ్రణతుండై వీడ్కొనియెఁ బద్మనాభ[1]ప్రముఖులును వీడ్కొనిరి వారలందఱును మునులకు నభివాదనంబు లాచరించిరి మునులు నిజస్థానంబుల కరుగం దారును [2]దృషద్వతి యనుమహానదిం గృతసంధ్యావందనులై చని కరిపుర ప్రవేశంబుసేసి సుఖవృత్తి నారాత్రి గడపి [3]కల్యంబునం గాలోచితకృత్యంబు లాచరించి భీష్ము పాలికింబోయి యంతకు మున్న వచ్చి యున్న మునిలోకంబునకు సమస్కరించి సవినయంబును సకుశలప్రశ్నంబునుంగా నగ్గాంగేయునిం గదిసి బలసి కూర్చుండి [4]రాసమయంబునఁ బాండవాగ్రజుండు ప్రాంజలియై యతని కిట్లనియె.

197. సీ. రాజనామమునకు భాజనంబై మహా
ద్భుత చరిత్రుం డగుపురుషుఁ డొకఁడు
గలిమికి మూలంబు ఘనవిశేషము గల్గ
నోపుఁ గౌరవకులదీపజనన
యదియెఱింగింపవే యవయవంబులుఁ బ్రాణ
మానసంబులు జన్మమరణములు శ
రీరయాత్రలు నెల్లవారికి నెట్లట్ల
కాని [1]విభేదంబు గాన మిట్టి
ట

---

195. 1. లేచి –, వేచి, వైప –, వేవ. చేవ – అనియు పాఠములు.

196. 1. ప్రభృతులును – అ. ఇ. ఊ ఎ. 2. వృషద్వతి – కొన్ని ప్రతులు; దృషణ్వతి – న. గమనిక:– 'దృషద్వతీం చాప్యవగా హ్యాసువ్రతాః' అను పి. పి. యస్. శాస్త్రి ప్రతి మూలమును బట్టి 'దృషద్వతి' అనుటయే యుక్తము. 3. కాల్యంబునం– పెక్కు ప్రతులు. 4. రిఁబాండ – పెక్కు ప్రతులు.

197. 1 విశేషంబు – కొన్ని ప్రతులు.

ఆ. రాజొకండు [2]శూరతేజస్వి [3]బుద్ధి[4]మ
జ్జనుల నెట్లు దనవశంబు సేయ
నిలుపఁ జెఱుప నెల్లయిలయును నేల దై
వనిభుఁ డగుచు మ్రొక్కుగొనఁగఁ జాలె.

-: భీష్ముండు ధర్మజునకు దండనీతిజన్మప్రకారం బెఱింగించుట :-

సం. 12_59_11

198. వ. అదియును వినవలతు[1]నని యడిగిన నమ్మనుజపతి కమ్మహాత్ముం డిట్లనియె.

199. క. విను తొల్లి కృతయుగంబున
మనుజులయెడ దండనీతిమంతుండై రా
జన నొకఁడు గలిగి యరయుట
మనుజేశ్వర లేదు ధర్మమతమంద్రు తగన్.

200. క. ఒండొరులకు రక్షకులై
యుండుదు రట్లుండ [1]దైన్య మొదవిన లోభం
బొండొండ పెరిఁగి ధర్మము
ఖండిత[2]మై మొదలుకొని రకార్యంబులకున్.

201. క. క్రమమునఁ గామము రాగము
దమమనముల నొదవఁగా మదం బెక్కిన వి
[1]భ్రమ మొందుచు [2]విచ్చలవిడి
విమార్గచరితముల వేదవిధ్వంసకులై.

202. క. మనుజులు ధర్మముఁ బొడవడఁ
చిన వేదముఁ గర్మములును జెడుటకు భయ మం

---

2. సూర్య-అ; భూరి - కొన్ని ప్రతులు. 3. బుట్టి - అ. 4. దుర్జనుల - త.

198. 1. నానతియిమ్మనిన - ఖ. ఘ.

200. 1. కామ -, ధైర్య - అని పాఠములు. 2. ముగ - క. ఐ. శ. ష.

201. 1 భ్రమఁబొందియు -, భ్రమమొందియు-, భ్రమమొందిన - అని పాఠములు.
2. దిరుగుదురు విమార్గ - ఏ. ఖ. ఘ. ల.

దినయింద్రాదులు గమలా
సనుఁ గానఁగ మునులుఁ దారుఁ [1]జనిరి నరేంద్రా.

203. వ. చని యద్దేవునింగని మనుజలోకంబున వేదంబులు ధర్మంబులుం బొడవడంగిన నధ్వరరాహిత్యంబున నేమును దుర్బలులమై భయంబంది వచ్చితిమి రక్షింపు మని యవ్విబుధులు విన్నవించిన విరించి దానికిం బ్రతివిధానంబు [1]సేసెద మీరు వెఱవ వలదని పలికి స్వామ్యమాత్య [2]రాష్ట్రదుర్గకోశసుహృద్బలం బులు నాన్వీక్షికీత్రయీవార్తాదండనీతులును నరిమిత్రోదాసీనాదిక ద్వాదశ రాజమండలంబును సంధివిగ్రహ యానాసన ద్వైధీభావ సమాశ్రయంబు లును మొదలుగావలయువానికిం బ్రబోధకంబులగు నానావయవంబులుం గలిగి ధర్మార్థకామమోక్షంబులకు సాధకంబులయి యుండునట్లుగా నూఱువే లధ్యాయంబుల నఖిలలోకహితం[3]బగు నీతిశాస్త్రంబు రచియించి యిది లోకచరిత్ర [4]నిర్మలీకరణంబునకుం గారణం బగునని యనుగ్రహించె నాలోక పితామహులలాటంబున ననాదినిధనుండును విశ్వజగత్కర్తయు సర్వభూతా త్ముండును సనాతనుండును నగు విరూపాక్షుండు విశాలాక్షుం డనునామం బున నావిర్భవించి యాగ్రంథం [6]బధిగమించి దాని నభ్యసించుటకు మర్త్యుల కాయుర్బుద్ధులు సాలవని యుమ్మలించి యమ్మహనీయతంత్రంబు సంక్షేప రూపంబునం బదివే లధ్యాయంబుల వైశాలాక్షంబన నిర్మించె.

204. ఆ. హరునివలనఁ [1]బడసి యాశాస్త్ర మమరేంద్రుఁ
డయిదువేలు సేసె నమరగురుఁడు
దేటపడ [2]నొనర్చెఁ ద్రిసహస్రకాధ్యాయ
రూప[3]సమ్మితముగ భూపవర్య.

---

202. 1. జని మనుజేంద్రా – ఇ. ఉ.

203. 1. గావించెద – ఎ. 2. సుహృత్కోశరాష్ట్రదుర్గబలంబులు – ఆ.ఈ. ఏ. న. వీ. 3. బుగా – బ. వీ. శ. ష. 4. నిర్మలీకరణంబు –, నిర్మల కరణంబు – అని పాఠములు. 5. లేత్మకుండును – ఎ. జౌ. 6. బధికరించి – స.

204. 1. బడసె – ఆ. ఏ. 2. నమర్చె – ఈ. ఉ. ఖ. ణ. 3. సమ్మతము –, నిర్మితము అని పాఠములు.

205. వ. దాని శుక్రుండు [1]సహస్రాధ్యాయపరిమితంబుఁ గావించె మఱియు మను ష్యులశక్తి యెఱింగి మునులు క్రమంబున [2]సంక్షిప్తరూపంబులుగా [3]గ్రంథం బులు గావించి రిది నీతిశాస్త్రప్రవర్తనప్రకారంబట్లు సురలమ్మేలు [4]పడసి విశ్వలోకేశ్వరుండగు [5]విష్ణుపాలికింజని [6]తగంగని కార్యంబు విన్నవించి నీతి శాస్త్రసముద్భవం బెఱింగించి దీని నధిగమింపను దదీయాచారంబు నడపను [7]శక్తుం డగువాని నొక్కరుని నిర్దేశింప వలయునని యభ్యర్థించిన నద్దేవుండు నిజ[8]తేజోమయుండుగా నొక్కమానసపుత్త్రు నిర్మించి విరజుండను పేరి డియె నతండు భూమికిం బ్రభువుగా నొల్లకుండెఁ దత్సుతుండు కర్దముండు నన పేక్షి[9]తరాజ్యుండై తపంబునకరిగెఁదదీయపుత్రుం [10]డనంగుండు దండనీతి [11]నయించి భూప్రజలంబాలించె నతనికొడుకు నీతి యనువా డమ్మహా [12]రాజ్యంబున [13]కభిషిక్తుండై యిద్రియవశత్వంబునొంది మృత్యుపుత్రి [14]సునీథ యనుకామినిం గమనీయాకార నతిమనోహర[15]గుణవిభాసినిం బరిణ యంబైన దాని[16]యందు వేనుండుగలిగి మాతామహ[17]దోషంబునం జేసి రాగద్వేషంబులం బ్రజకు[18]విరుద్ధుండయ్యె నట్లగుటయు మహామునులు గూడి యేతెంచి మంత్రపూతంబులగు కుశసంచయంబుల నతనిం[19]బ్రశమితుం జేసి తద్దక్షిణోరుతలంబు [20]మథించిన.

---

205. 1. ద్విసహస్రాధ్యాయ – గ.ల. సహస్రకాధ్యాయ – ఇ. ఘ. 2. సంక్షిప్తంబుగా మున్నారు – అ; సంక్షిప్తంబులుగా – కొన్ని ప్రతులు. 3. గ్రంథంబు చేసిరి (ర) ది – పెక్కు ప్రతులు. 4. వడసి – వీ. శ. 5. విష్ణుదేవుపాలికిం – ఉ. ణ. 6. సద్భ క్తింగని – అ. 7. శక్తుండెవ్వడగు వాని – క. బ. 8. తన యుండుగా – బ; తేజోమయంబుగా – ఉ. ఎ. ఖ. ఘ. ణ. 9. తుడై తపంబు – క. బ. 10. డంగుండు –, దుసంగుండు –, దుసంగుండు – అని పాఠములు. 11. ననుసయించి–, ననూనయించి–నపనయించిసహించి–,సతియించి–అని పాఠములు. 12. రాజ్యాసక్తుండై యింద్రియ–ట. 13. నమ్మత్తుండై –, నకు నుక్తుండై –, నకు నమరక్తుండై –,నకుని యుక్తుండై ;నకుద్యుక్తుండై –అనిపాఠములు.14.సునీతి–పెక్కుప్రతులు;సునీత–గ.ట. 15. గుణభాసి – కొన్ని ప్రతులు. 16. యందా సక్తుండయ్యెనయ్య త్యాసక్తిం జేసి – పెక్కు ప్రతులు. 17. దోషంబునంజేసి – పెక్కు ప్రతులలో లేదు. 18 విరు ద్ధుండగుటయు –, విరుద్ధంబగుటయు – అని పాఠములు. 19 బ్రశం (శ) సితుం– డ. 20. మథియించిన –, వధించిన –, భేదించిన – అనియు పాఠములు.

206. క. విను కాలినకొఱవితెఱం
గున నల్లఁదనంబు [1]మిగులుకుఱుచయొడలు నె
ఱ్ఱనికన్నులునై యశుచి
త్వనిరూఢుం డొకఁడు పుట్టెధర్మతనూజా.

-: వైన్యుం డనురాజు చరిత్రంబు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట :-

సం. 12_59_201

207. వ. వానింజూచి యాఋషులు [1]నిషీద యనిపలికి [2]వర్జించుటంజేసి తత్సంతాన జాతులు నిషాదులనంబరగి [3]వింధ్యాదిగిరివనప్రదేశంబులఁ గ్రూరత్వంబున వర్తిల్లి రమ్మునులు మఱియు నారాజుదక్షిణబాహువు మథించిన [4]నుజ్జ్వలత్కవచశరశరాసన[5]భాసమానుండును వేదవేదాంగధనుర్వేదపారగుండును [6]నగు పరమాకారవంతుం డుదయించె సకలదండనీతియు నప్పురుషునాశ్రయించె [7]నతం డమ్మహాత్ముల కభిముఖుండును బ్రాంజలియునై వినయంబున

208. తే. వినుఁడు ధర్మార్థ తత్త్వప్రవీణ[2]యగుచు
సూక్ష్మదర్శినియైనది సుకృతులార
నాదుబుద్ధి మీకెప్పని నడపవలయు
దీనఁగొనినన్నుఁ [3]బనుపరే దాని కనిన.

209. వ. వారునుం దత్సమయసమాగతులయిన విబుధులును నవ్వైన్యాభిధాను [1]నభినందించి.

---

206. 1. మిగులఁగుఱుచ -, కలిగికుఱుచ -, గదురఁగుఱుచ - అనియు పాఠములు.

207. 1. నిషేద నిషీద -, నిషిద్ధ - నిషేధ - అనియు పాఠములు. 2. వివర్జించుట - ఈ: వర్జించిన దత్సంతా - ఎ. 3. వింధ్యగిరి - ఒ. ఓ. ఖ. ఘ. 4. నుజ్జ్వలకవచ - పెక్కు ప్రతులు. 5. తూణీరధరుండును - క. శ. ష. 6. పారాచారవంతుం డునగు - శ. ష. 7. నప్పురుషుండ - కొన్ని ప్రతులు.

208. 1. కామ - ఎ. 2. మగుచు - శ. 3. బనుపుఁడెద్దానికైన - ఏ. గ. ల. వీ. శ. ష.

209. 1. నందించి యిట్లనిరి - క. శ. ష.

210. సీ. మానలోభములఁ గామక్రోధములఁ[1] బాసి
సర్వజంతువులకు సముఁడవగుచు
[2]నియతధర్మము నీవు నిశ్శంక[3]నడపుము
ప్రియము నప్రియము నుపేక్షఁగూర్పు
దండనీత్యాశ్రయ[4]ధర్మంబు నాపని
[5]దీనిఁజేయుదు సావధానవృత్తి
రక్షింతు శ్రుతుల వర్ణముల సంకరములు
సార[6]నీ నదండ్యులు ధరణిది[7]విజు
తే. [8]లరయువాఁడ నేభూప్రజ నని ప్రతిజ్ఞ
యను మహోన్నతపద మెక్కు[9]మనుదు నాతఁ
డవనిసురులు సహాయత్వమాచరించి
రేని నట్లగుఁగాకనియెం గుమార.

211. వ. అనిన విని వారలు [1]ప్రీతచిత్తులై యతనికి మహీసురులు సహాయత్వం బాచరించువారుగా ననుమతిసేసి [2]రయ్యవసరంబున వాత్సల్యంబున సకల[3]దివ్యపరివృతులై వచ్చి విష్ణువిధాతలు నమ్మునీశ్వరులును నక్కుమారు [4]నఖిలధరణీసామ్రాజ్యాభిషేకంబు నిర్వర్తించి రవ్విభునకు శుక్రుండు పురోహితుండును వాలఖిల్యులయందు [5]సారస్వత్యగణం బమాత్యులును గర్గుండు సాంవత్సరికుండునై నడచిరి మున్ను మహి విషమయగుటయు నమ్మనుజపతి సమమూర్తి [6]గావించుటయు విందుము కరచరణాద్యవయవంబులతో నవనియు సాగరంబులును [7]మహాగిరులును నగ్గురుప్రభావుని భజియించె.

212. క. సురపతి విభవము మేరువు
హిరణ్యమును గిన్న రేశుఁ[1]డీడిత సంప

---

210. 1. బాచి - స. కొన్ని ప్రతులు. 2. నీతిధర్మము - అ. ఎ. 3. నడుపుచుఁబ్రియ - ఎ. ల. 4. దండంబు - ఈ; ధర్మంబుగా - గ. ల. 5. దీనఁజేయుము - ల. 6. నీక - కొన్ని ప్రతులు. 7. సురలు - ఎ. 8. వరుల నరయుచుండు వాఁడనై భూప్రతిజ్ఞ - అ. 9. నట్టి యాతఁ - క.

211. 1. ప్రీతులై - పెక్కు ప్రతులు. 2. రాసమయంబున - క. ఐ. శ. 3. దేవ - క. ల. 4. నకునఖిల - ఎ; నకునసకల - క, శ. ష. 5. సారస్వత - ఒ. ఖ. ర. గావించెననియు అ. ఎ. వీ. శ. ష. 7 హిమగిరియు - పెక్కు ప్రతులు.

212. 1. డీప్సిత - పెక్కు ప్రతులు.

ద్గురుతయు నొసఁగిరి రథకరి
తురగభటావళులు దలఁపుతో నొడఁగూడెన్.

213. వ. ఇట్లు మహనీయప్రభుత్వపదస్థుండై యమ్మహాత్ముండు శాస్త్రోక్త[1]మార్గం
బున దండనీతివరిపాలనంబు ధర్మతాత్పర్యసమీచీనంబుగా నాచరించె.

214. క. ఉరగాదులవలని భయముఁ
బొరయక యొండొరులతోడ[1]ఁ బొసఁగి రుజలుఁ జి
త్తరుజలు లేక యతనితజీ
ధరణీప్రజ [2]సస్యసంపద[3]యుఁ [4]గల్గి మనున్.

215. తే. బ్రాహ్మణ[1]క్షత్రాణతత్పరతఁ జేసి
క్షత్రియాభిధానంబు రంజనము నెల్ల
ప్రజకుఁ జేయుటకతమున రాజనామ
మును బ్రవర్తిల్లె నానృపాలునకు [2]నధిప.

216. వ. [1]తత్సంతతి[2]జాతులెల్లను దత్కల్పులై [3]రాజత్వంబు వహించి దండనీతి
[4]పాలించిరి రాజనియొకండు గలిగిన తెఱంగును రాజ్యస్థాపనంబును రాజు
మిగిలి వర్తింపం దక్కినజనంబులకు రాకుండుటయు విష్ణువి[5]హితంబులు
విష్ణుండు రాజుల నిజతేజోంశంబుల [6]బ్రవేశించి యుండు నట్లగుటంజేసి
దైవనిభుండగుచు రాజెల్ల[7]వారిచేతను మ్రొక్కుంగొనంజాలుఁ దద్రక్షణం
బును నాచరించు నొక్కనివశంబున [8]లోకంబంతయు [9]వర్తిల్లుటకు [10]దేవ
సంబంధకలితంబయిన గుణంబు వెలిగా నొందుకారణంబు గలదే యాక
ర్ణింపుము.

---

213. 1. ప్రకారంబున – ఈ. జౌ.

214. 1. బొసఁగ – ష. 2. సకల సంపదలు – ఆ. 3. లు – పెక్కు ప్రతులు. 4. గని
రనఘా – అ.

215. 1. క్షతసంత్రాణపరత – వీ; క్షత్రియానుతత్పరత – ఖ. ఘ. న. ల; క్షత్రియ
త్రాణ పరత – ఉ. ఏ. ఐ. గ. ణ. 2. ననఘ – కొన్ని ప్రతులు

216. 1. తత్సంతాన – ఒ. 2. రాజు – క. 3. రాజ తంత్రంబు – అ. ఇ. ఊ. ఎ. త.
4. పరిపాలించిరి – ఉ. ణ; ప్రతిపాలించిరి – ఏ. 5. మయంబులు – ఉ. ణ. 6. బ్రవ
ర్తించి – గ. 7. వారికి –, వారల –, వారిని – అనియు పాఠములు. 8. లో
కంబెల్ల రక్షణీయంబగు దైవసంబంధ – అ. 9. వర్తించు – ఇ. ఊ. ఐ. ల. వీ,
శ. ష. 10. దైవ – పెక్కు ప్రతులు.

217. మ. హరిఫాలంబునఁ బుట్టి ధర్మమునకాలై యర్థమన్పత్రకున్
సిరిగాంచెన్ దగవారు ముప్పురును [1]సుస్నేహోన్నతిన్ సంశ్రయిం
తురు భూపాలకు నాతఁ డన్యజనతాతుల్యోద్భవుం డెట్లు ని
ర్జర[2]లోకార్హ్యసమగ్రపుణ్య[3]వితతి ప్రాప్తుండు గా[4] కారయన్.

218. వ. దివంబుననుండి దండనీతి [1]నయించుటకు వచ్చి వాసుదేవ[2]మహత్త్వ భావి
తుండైన మహానుభావుండు గావున [3]వర్ణంబులు నాశ్రమంబులుం దదా
చారప్రవర్తనంబులైన వేదపురాణేతిహాసంబులును రాజున కధీనంబులు
తదీయమాహాత్మ్యంబున నతనియందు సౌందర్య[4] శౌర్యచాతుర్యాదిగుణం
బులు గలుగ జనంబులు దలంతురు తదాజ్ఞ కులోనై వర్తింతురిది రాజులు దేవ
సములైన తెఱంగు మఱియు నడుగవలయువాని [5]నడుగుమనిన నయ్యా
పగానందనునకుం బ్రణమిల్లి యప్పాండునందనుం డిట్లనియె.

219. తే. అనఘ నాలుగువర్ణము లాశ్రమములు
వెన్నిగల వెవ్విధంబుల నన్నిటికిని
వర్తనమ్ములు [1]వేర్వేఱ వానిఁదెలుపు
[2]విశ్వరాజ ధర్మములను విస్తరింపు.

-:భీష్ముఁడు ధర్మజునకు వర్ణాశ్రమధర్మంబు లెఱింగించుట:-

సం. 12-60-1

220. వ. అని యడిగిన నాదేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లనియె.

221. క. [1]కోపంబులేమి సత్యా
లాపము నిజదార[2]పరవిలాసము శుచితా

---

217. 1. సుస్నేహోన్నతిన్ - ఉ. గ. ల. శ. 2. లోకాగ్ర - ట. న. బ. 3. నిరతి - ఐ. డ. ణ. రతిసంప్రాప్తుండు - ల. 4. గాకుండునే - ట.

218. 1. ననునయించుటకు - అ. ణ. శ. 2. మహాత్త్వ భాసితుండైన - ఖ. ఘ. మహత్త్వ జాతుండైన-ణ. 3. సకలవర్ణంబులు సర్వవర్ణంబులు - అనియు పాఠములు 4. ధైర్య చాతుర్యాది-న; ధైర్య వీర్య చాతుర్యౌదార్యా దిగుణంబులు - అ. 5. నెఱుఁగ - ఐ.

219. 1. నేర్పడ - బ. 2. విప్ర - ఖ. గ. ఘ. న. ల.

221. 1. కోపము ధృతియు - క. 2. వర - ఉ. బ; ధ ర - ఐ; పద - ఖ.

గోపన మద్రోహం బవ
నీపాలక సర్వవర్ణనియతగుణంబుల్.

222. ఆ. బ్రాహ్మణునకు [1]దమము పరమధర్మంబవ
శ్యంబుఁ గృత్య మధ్యయనము దాన
సర్వకర్మములును [2]శాసితంబులు వాని
నడప వలయు నిష్ఠ యెడప [3]కతఁడు.

223. ఉ. కాని[1]పథంబున జనక కారుణికత్వముగల్గి శాంతిమైఁ
దా [2]నడవంగ విప్రున కు[3]దాత్త[4]ధనం బొడఁగూడె నేని సం
తానముఁ [5]గూర్ప [6]నర్హులకు ధర్మనిరూఢతఁ బంచి[7]పెట్ట దు
ర్మాన[8]విదూరుఁడై పరగఁ బాప్తుఁడు [9]కారవవంశదీపకా.

224. చ. యజనము దాన[1]కర్మము[2]ను నధ్యయనంబు[3]ను దస్యుహింసయుం
బ్రజకనురాగ మొందఁ బరిపాలన సేఁతయు సంగరంబున
న్విజిత[4]విభీతిమై నురవణించుటయుఁ నృపధర్మముల్ గురు
[5]వ్రజతిలకాయమాన సమరంబు సుధర్మువు వీనిలోపలన్.

225. తే. అధ్యయనదాన[1]యజ్ఞంబు [2]లధిప వైశ్యు
నకును గృత్యముల్ శుద్ధార్జనమున ధనము

---

222. 1. దపము - శ. ష. మున్నగు పెక్కు ప్రతులు గమనిక:- మూలము ననిటఁ 'దమము' నియే గలదు. 'దమమేవ మహారాజ ధర్మమాహుఃసనాతనమ్' (పి. పి, యస్. శాస్త్రి ప్రతి. శాంతి - 54-11) 2. శాశ్వతమ్ములు -, శాశ్వతంబులు - అనియు పాఠములు. 3. కుండ - కొన్ని ప్రతులు.

223. 1. పదంబురం - ల. 2. నడపంగ - వీ. మున్నగు కొన్ని ప్రతులు. 3. దాంత - ఈ; శుభం బెడఁగూడె - ఓ; ఫలంబొడఁగూడె - న. 5. జేర్ప - చేత - జెప్ప - అని పాఠములు 6. నర్ధులకు - ష. 7. పెట్టి - ప. బ. ల. వీ. 8. నిరాసుఁడై - అ. 9 పౌరవ - ఓ.

224. 1. ధర్మము (ను) లు - ఖ గ. ల. 2. లు - కొన్ని ప్రతులు. 3. ననన్య హింస యున్ - కొన్ని ప్రతులు; దాసహింసయున్ - బ. 4. విభీకుఁడై యు (ర) రు - పెక్కు ప్రతులు. 5. ప్రజ - ఏ. త. ల.

225. 1. ధర్మంబు - ఉ. ణ. ల. 2. మధిప - ఎ.

సంచితవ్యంబు పసుల రక్షించువాఁ డ
తండు వానికి నిది మహాధర్మ మనఘ.

226. క. ఈమూఁడు వర్ణములకును
దా[1]మంచిగఁ బనులు సేఁత ధర్మ్మవు కురుధా
త్రీ[2]మహిళేశ్వర శూద్రున
కామెయి జీవనము వాని కజుఁడు [3]విధించెన్.

227. క. ధనధాన్యంబులు గూర్చుట
జనపతి యనుమతములేక చనదతనికి దా
న నిరూఢి శ్రద్ధగలిగినఁ
జననది సుపవిత్రయగుట జగతీనాథా.

228. తే. అధిప త్రైవర్ణికులకును యజ్ఞవిధుల
శ్రద్ధకలిమికి మిగులు ధర్మంబులేదు
యజ్ఞమునకంటె నధికమైనదియుఁ గలదె
యజ్ఞకర్తయ చూవె సర్వాధికుండు.

229. వ. ఆశ్రమధర్మంబు లాకర్ణింపుము

230. మ. గురుశుశ్రూషయు నాగమాధ్యయనమున్ గోష్ఠినిరాసంబుఁ ద
[1]త్పరతన్ మేఁదొడయంగఁ దాఁజొరమియున్ భైక్షాశనత్వంబు ష
డ్వరకర్మంబులయందు రాగ[2]భరగాఢద్వేషముల్ లేకయె
వ్వరితోడం బగగాక [3]యున్కియును భవ్యబ్రహ్మచరోక్తముల్.

231. మ. నిజదారైకపరత్వముం గరుణయున్ నిక్కంబునుం దాల్మియున్
[1]సుజనాసంగము [2]దేవపిత్రతిథిసంశుద్ధార్చనల్ హవ్యభు

---

226. 1. మచ్చిగ - ఘ ణ శ. 2. మహితేశ్వర -, మహితలేశ - అనియు పాఠములు. 3. సృజించెన్ - డ.

230. 1. త్పరతన్ మేను దొఱంగఁ - అ. ఇ. ఊ. డ. శ. ష. త్పరతన్ బొందొరయంగ - స. త్పరతన్ మేన్ దొడయంగ - అ 2. భవ - ఉ; పర - డ. వ. 3. యెన్ని - ఉ, ణ.

231. 1. సుజన ప్రీతియు - ఉ. ణ. సుజనా నందము - ఎ. 2. దైవ - ఒ. ఓ. ఔ. ల

[3]గృజనంబుఁ సకలాశ్రమస్థులను [4]శక్య[5]ప్రక్రియం బ్రోపుఁ బం
కజగర్భుండు గృహస్థధర్మములు గాఁ గల్పించె నుర్వీశ్వరా.

232. శా. తానుఁ భార్యయు [1]నేఁగుఁ బేరడవికిం దానొక్కఁడైనం జనుఁ
మానాహంకృతు లూడ్చు నింద్రియములఁ మర్దించు నచ్చో జడల్
పూనుం దాపసశాస్త్రములు [2]సదువుఁ జల్పుఁ గోష్ఠితజ్ఞాళితో
వానప్రస్థవిధాప్రవిష్టుఁడు [3]ప్రజావాత్సల్య[4]నిఘ్నాత్మతన్.

233. శా. ఎచ్చోనైనను నిల్చు నాఁకటికి [1]నేమేనిం గొనుఁ రాత్రియై
[2]నచ్చో నెమ్మి శయించు నగ్ని పరిచర్యం బాపి వర్తించుఁ దా
నిచ్చం గోరఁ డొకండు నింద్రియజయం బేపారు భోగంబులఁ
మెచ్చుఁ మ్రొక్కుచు [3]నొల్లకుండు యతిపేర్మిఁ [4]నిర్మముండై నృపా.

234. క. ఈనాలు గాశ్రమములకుఁ
బూని చొరందగినవాఁడు భూదేవుఁడు రా
జైనను [1]వీనను వైశ్యుం
డేనియు వర్తించు శుద్ధహృదయతకల్మిఁ.

235. తే. సుమతిఁ దైవర్ణికులకు శుశ్రూష సేసి
యాప్తసంతానుఁ డయ్యు నిలాధినాథు
ననుమతంబున శూద్రున కాశ్రమాంత
రంబు దగుఁగాదు యతిగాఁగ రాజముఖ్య.

236. క, నిజధర్మ[1]వర్తియగు స
ద్విజుఁ[2]డగుఁ [3]బాత్రంబు దానవిధి[4]మఖముల క

---

232. 1. నేగుదేరడడ విఁకిన్ - ఉ. ఒ. 2. సదువు సల్పున్ - వీ; చదువు సల్పున్ - శ. ష. 3. జగద్వాత్సల్య - అ. ఇ. ఊ. ఐ. త. 4. నిష్ఠాత్మకా - అ. క. వీ. స; సంధాయకా - డ.

233. 1. మున్నేమిన్ -, మున్నేమేన్ - అనియు పాఠములు. 2. నచ్చోటం శయనించు ఒ.ఓ. 3.లేకయుండు - పెక్కుప్రతులు. 4. నిర్మలుండై -వీ. మర్మకొన్నిప్రతులు.

234. 1. మఱి విను -, దీనను -, వినుదగ -, దగువిను-అనియు పాఠములు.

236. 1. వృత్తుఁడగు - ఆ. 2. డును - వీ. కొన్ని ప్రతులు. 3. పాత్రుండు -, ప్రాప్తుండు - అనియు పాఠములు. 4. ముఖములకు - ఒ. త. ద. ల.

ట్ల జనేశ్వర [5]నృప[6]ముఖులకు
నిజ[7]విత్తము లీయమాననీయత గలుగున్.

237. తే. వర్ణములు నాశ్రమంబులు వసుమతీశుఁ
[1]దుక్తపథమున నడపించి యుభయలోక
సిద్ధిగనుఁ దప్పఁ ద్రొక్కని శిష్టజనులు
గలనరేంద్రున కింద్రుండుఁ దలఁప సరియె.

238. వ. అదియునుం గాక

239. సీ. ఏనుంగు [1]హజ్జలో నెల్లసత్త్వంబుల
[2]హజ్జలు నడఁగిన యట్లపోలె
రాజితక్షత్త్రధర్మమునకు లోనయి
సర్వధర్మంబులుఁ జను మఖములు
వేదంబులును శుభవృత్తంబులును దండ
నీతి[3]మానినఁ జెడు భూతలంబు
[4]సంస్కారరహితమై చాల హీనతఁబొందు
నట్లైనఁ బ్రజకుఁ జే టావహిల్లు
తే. రాజు లరసిన [5]నెమ్మది బ్రదుకుఁగాన
[6]రాజు సర్వోత్తముఁడు ధర్మరాజియందు
రాజధర్మంబయెక్కుడు రాజనంగ
ధర్మదేవత యన వేఱె ధర్మతనయ.

240. వ. ఆకర్ణింపుము.

241. తే. తొల్లి మాంధాతృఁడను మహీవల్లభుండు
విష్ణుసందర్శనముసేయ వేఁడి యొకమ

---

5. క్రతు ముఖము(లు) ల - క.బ; నృపతులకును - శ. 6. ముఖ్యుల నిజ - ఇ. ఘ.
7. వృత్తములకు- వృత్తంబులకు -, వృత్తంబునకు - అనియు పాఠములు.

237. 1. దుక్తఫలము (న) లు - ఉ. ణ.

239. 1. నంజలో -క. బ వీ. శ. శర. ష. స. 2. యంజ - క. బ. వీ.శ. శర. ష. స.
3. మానిన - కొన్నిప్రతులు. 4. సంసార - ఎ. ఒ. ఓ. ఖ. 5. నెమ్మెయి - ఉ; మేదిని - ఖ. గ. ల. 6. రాజవరుఁడుత్తముఁడు - ఉ. ణ.

హోధ్వరము నిష్ఠమై ఁజేయ నమరవిభుఁడు
సన్నిహితుఁడయ్యెఁ బ్రీతి నజ్జన[2]విభునకు.

242. వ. అట్లింద్రుండు ప్రత్యక్షంబగుటయు.

243. క. [1]అన్నరపాలుఁడు దానున్
జన్నమునకు వచ్చి[2]నట్టి జగతీశులు భ
క్తిన్నమ్రులై రి దేహము
లున్నెలయు ముదము [3]మనములుం గలయంగన్.

244. వ. అట్లు దండప్రణామంబులు సేసి లేచి చేతులు మొగిచి నిలిచిన సురేంద్రుఁ డన్నరేంద్రునితో నిట్లనియె.

245. ఆ. విష్ణుఁ జూడ నీవు వేడుకపడితి నా
కైన [1]నజునకైన నరిది విష్ణు
దర్శనంబు నీదుతలఁపెద్ది యెఱిఁగింపు
మది యొనర్చెదను మహానుభావ.

246. క. [1]అనవుడు సాంసారిక వ
ర్తన ముడుపుము భైక్షచరణతత్పరత మనం
బున దృఢముగ [2]నొందింపుము
ననుఁ జరితార్థునిఁగఁ జేయు నావుడు నగుచున్.

247. మ. ధరణీశా నృపధర్మ ముత్తమము సద్ధర్మంబులందెల్ల నే
తెరువున్ రాజరయంగఁ గాదె తగ సిద్ధింబొందుఁ గామంబుఁ గ్రో
ధరయంబున్ మగిడించి దండము [1]సమత్వవ్యాప్తిఁ జెల్లించుచున్
ధరఁ బాలించిన రాజు వొందుగతిఁ బొందన్ శక్యమే యేరికిన్.

---

241. 1. నప్పుడజ్జన - ఎ, 2. హితునకు - ట., పతికిని - డ.

243. 1. అన్నరపాలకవర్యుఁడు -, అన్నర నాథుఁడు దానును - అనియు పాఠములు. 2. యున్న - డ. 3. మనుసులుం గదియంగన్ - పెక్కుప్రతులు.

245. 1. నకేని యరిది - డ.

246. 1. అనుటయు - అ. 2. బొందింపుము - ఉ. ణ; నొనరింపుము - ఒ.

247. 1. సమస్త - ఆ. ఏ; సమర్థ - ఘ; సుదుక్త - అ.

248. వ. అని పలికి పురందరుం డందఱు రాజులం గలయం గనుంగొని.

249. తే. లోకపాలా[1]త్ములరు మీరు మీకు భైత
చరణమర్హ[2]మే ప్రజఁ[3]బ్రోపు సనురయుక్త
దేహులగుటయు నమ్మేలు[4]దెచ్చు సంశ
యంబు వలవదు [5]మీపదమధిక[6]తరము.

250. వ. అని చెప్పి దేవేంద్రుండు దివంబున[1]కుం జనియె.

251. చ. అదియొకఁడేల వేదములయందుఁ బురాణములం బ్రసిద్ధకో
విదులు బహుప్రదేశముల వేమఱుఁ గాంచి మనుష్యులెల్ల భూ
మిదయితుకంటెఁ దక్కువ యమేయసుధర్మము లీడుగావు
ర్మదకృతదండనీతి కనరా మనమెల్ల వినంగ [1]నెప్పుడున్.

252. ఉ. కావునఁ [1]గామరోషములఁ గ్రాఁచుచు నాశ్రమకోటిఁ గాచుచున్
భూవలయప్రజన్ సమతఁబ్రోచుచు రాజ్యముసేఁత మెలు
ఙావిధిలోనుగాఁ గలుగు సారపుధర్మములన్ ఘటించు మేల్
వావిరి నప్రయత్నమున వానికి వచ్చు నృపాల యెమ్మెయిన్.

258. చ. అతిథుల దీనకోటుల ధనార్థితలేని యతిప్రజంబు స
మ్మతిఁ బరికింపు హర్షమదమాన[1]విషాదములం జొరంగ నీ
క తొలఁగఁద్రోవు నాయొడలుగావక భూప్రజఁ[2]గాతు నన్విని
శ్చిత దృఢబుద్ధిగల్గు మిదిసేయు సమస్త సుధర్మసిద్ధులన్.

---

249. 1. త్మకులు - ఒ ఓ. క. 2. మె - వీ. 3. బోవు - ఓ.4. తెరువు - ఆ. దెలువు - ఓ. ఔ. క. 5. పథ - ఏ. ల 6. తమము - న.

250. 1. కరిగె - క; బోయె - బ.

251. 1. నేర్పడన్ - ల.

252. 1. మానలోభములుఁ గాఁచుచు - క; గామ లోభముల - అ. ఏ; గామక్రోధముల ఉ. ఐ. ణ. త. తి; గామకోపముల -, గ్రోధకామముల -, గ్రోథకామముల - అనియు పాఠములు. గమనిక :— గామక్రోధముల అను పాఠమున సంయుక్తాక్షరమునకు పూర్వమందున్న మకారము గురువు కావలసి వచ్చును. అయినను రేఫ సంయోగమున పూర్వమునకు గురుత్వము వైకల్పికముగా అంగీకరింపబడి నందున దోషము లేదందురు.

258. [illegible] అ.

254. వ. అనిన విని యజాతశత్రుండు మహాపురుషా వర్ణాశ్రమధర్మంబులవిధంబులుం దద్రక్షణంబు చొప్పును దాన వచు [1]పెంపును నెఱింగించితి రాష్ట్రజనంబు లెయ్యది యాచరించి సుఖులగుదురెఱింగింపవే యనియడిగిన నమ్మహీకాంతునకు శాంతనవుం డిట్లనియె.

-:రాష్ట్రజనుల కర్హధర్మంబులు భీష్ముఁడు ధర్మజునకుఁ దెలుపుట:-

సం. 12-67-2

255. సీ. రాజు నుత్తమగుణభ్రాజిష్ణు నభిషిక్తుఁ
గావించుకొని యెల్లకార్యములును
దన్ముఖంబునఁజెల్లఁ దద్దయు [1]సుఖముండ
బడయుదురొకఁడు భూపాలనంబు
సేఁతలేకున్న దుశ్చేష్టితులై జను
లన్యోన్యదారధనాపహరణ
మాచరింతురు మీలయట్టుల బలవంతు
లల్పులఁ దమకు నాహారములుగఁ
తే. గొంద్రు భూపతిలేకున్న [2] మంద్రజ[3]జనము
లధిప కృషిసేయుటయును బేహారమాడు
టయును గోరక్షగావించుటయును మొదలు
గాఁగ బ్రదికెడు తెరువులు గాసిగావె.

256. వ వినుము.

257. సీ. జనులొక్కతటి దొల్లి సమయంబు దమలోనఁ
జేసి క్రూరతయు ప్రుచ్చిమియు అంకు
సైఁపక యట్టిదుర్జను నందఱును గూడి
శాసించువారుగాఁ జాలి తమకు
నధిపతియుఁగ నొరునాసపడక యుండి
నడవడి బహుకారణములఁ జిక్కు

---

254. 1. పెంపు తెఱంగెఱింగించితి – ఈ. ఏ. ల.

255. 1. సుఖముల – ల. శ. 2. గొఱవి – క. ఖ; గుటిల – ఘ. 3. జమలునధిప – కొన్నిప్రతులు.

వడిన విష్ణుఁడై బ్రహ్మగానగఁ బోయి
మాకు[1]రక్షకుఁడుగ మహిపుఁ డొకఁడు

తే. వలయు రూపింపు మాతనిఁగొలిచి బ్రదుకు
వార మనుటయు ' నజుఁడును వారివలని
కరుణ మనువునిరూపించె నరుల సత్య
[3]చరితులని పాలనమునకుఁ [4]జొరఁడ యతఁడు.

258. వ. చొరకున్న నజ్ఞనంబు లమ్మహాత్మునితో నీకుం బుయిలోడనేల ప్రజలచేతఁ బశువులయందును బసిండిని [1]నేఁబదియగు నంశంబును ధాన్యంబున దశమ బాగంబును భండారంబుగాఁ బుచ్చికొని శస్త్రోపజీవులనెల్ల నీవారిం జేసికొని బలవంతుండవై దుష్టనిగ్రహశిష్ట[2]ప్రతిపాలనం బాచరింపు మేమందఱము నను సరించి [3]నీపనుపు సేయంగలవార మధర్మవర్తనులు నీచేతం జెడువారు ధర్మ వర్తనులు సేసినధర్మంబున నాఱవపాలు నిన్నుం జేరంగలయదిగా నొడం బడితి మింద్రుండు దేవతల రక్షించుమాడ్కి మమ్మురక్షించుకొని సుఖం బుండు మనుటయు.

259. క. అతఁడొడఁబడి యత్తెఱఁగున
నతిబలవంతుఁడయి నీతి నంచితమగు ను
ద్ధతవిక్రమమునఁ[1] దగ నీ
క్షితిఁ బాలించె సుఖులై రశేష[2]జనములున్.

---

257. 1. రక్షకు నొక మహావరుండు – ఎ. శ. ష; రక్షితుడుగ మహితుఁడొకడు – ఏ; రక్షకుఁడుగ మహినొకఁడు – ఐ. 2. నతఁడంత –, న జుఁడట –, నతఁడును – అనియు పాఠములు. 3. నిరతుఁని – స. 4. జొరఁడతండు – ఏ. వీ. శ. ష; జొరకతండు – క; జొరఁడువాఁడు – ఈ.

258. 1. నెనుబది – అ; నెనిమిది – ద. గమనిక:– మూలమున పశూనామధి పంచాశద్ధిరణ్యస్య తదైవచ (చిత్రశాలాప్రతి. శాంతి – 67) 'పశూనామపి పంచాంశం హిరణ్యానాంత దైవచ' (పి. పి. యస్. శాస్త్రి ప్రతి – శాంతి – 61) అని భిన్న పాఠము లున్నవి. 2. పరిపాలనంబును గావింపుము – అ. 3. నీపని – ఉ. ణ.

259. 1. ననతఁడీ క్షితి – ఒ. గ. ప; ననపుడీ – ల 2. జనంబుల్ – ఒ. ఆ. శ. ష.

260. ఉ. కావున మేలు[1]సేయదె జగజ్జనకోటికి రాజునాజ్ఞమైఁ
బోవుట యాతనిం దగినపూజలఁ దృప్తునిఁజేతఁ దేవసం
భావనఁ గొల్వ[2]తం డొకటఁ బాడి దొఱంగిన సైఁచుటిట్లు సం
భావితుఁ జేయఁగా నతని పం పొనరింతురు [3]మ్రొక్కి [4]శత్రులున్.

261. క. తనవారు ద్రోహసేయని
మను జేశు నరాతిజనులు మదిని సరకుగాఁ
గొనరది భూప్రజ కొప్పదు
విను కావునఁ బతికిఁ బ్రజలు వెఱచుట యొప్పున్.

262. తే. వాహనాసనశయ్యానివాసములును
[1]భోజ్యగంధమాల్యాంబర భూషణములు
[2]గుప్తియును నరపతికి నెక్కుడుగ వలయు
ననుతలంపుతో[3] మనుట భూజనుల గుణము.

263. చ. అతఁడును మందహాస[1]సహితాలపనంబును సత్యభాషణ
వ్రతమును సంవిభాగనిరవద్యతయున్ సమభావముం గృత
జ్ఞతయు జితేంద్రియత్వముఁ బ్రసాద[2]ఫలంబును గల్గి భూమికిం
బితృసముఁడై విరోధిజనభీషణసారతనొప్పఁ జెంపగున్.

264. వ. అనుటయుం గౌంతేయాగ్రజుండు మనుష్యులకెల్ల రాజధిపతియును దైవంబునుంగా విప్రులు సెప్పిరట్లగుట యేమిటనో యని యుండుదు నది మీవలనం బ్రస్ఫుటంబుగా వింటినని పలికిన గాంగేయుండంకనుం జెప్పెదఁ దొల్లి [1]వసుమనుం డనుమానవేంద్రుఁడు నీవపోలె వితర్కించి బృహస్పతి నడిగిన నతం డతనికిఁ జెప్పిన[2]భంగి యాకర్ణింపుమని యిట్లనియె.

---

260. 1. సేయు ఁద్రిజగ - ఈ. 2. నందొకట పాడి -, గానతఁడుపాడి -, నాతఁడొక పాడి-అనియు పాఠములు. 3. మ్రుక్కి - క. బ. శ. ష. 4. శాత్రవుల్ - కొన్ని ప్రతులు; శత్రువుల్ - కొన్నిప్రతులు.

262. 1. భోగ్య - ఖ. ల. 2. గొనుటయును - బ. శ; గుప్తి సేయ నృపతికి - ద. 3. న ఁబ్రజలకుమనుట - ఎ. ద. వీ. శ. ష. స; తోనడ (చు) పుటజనుల - అ. త.

263. 1. విహితా - త. 2. గుణంబును - ఒ. ఓ. ఔ. ట, ప. వీ; ఫలత్వము ఏ.

264. 1. వసుమ నస్సను - పెక్కుప్రతులు. 2. తెఱం గాకర్ణింపు-ఒ. ఓ. ఔ. గ. ట.

-:బృహస్పతి వసుమనుం డను రాజునకుంజెప్పిన రాజధర్మప్రకారము:-

సం. 12 _ 68 _ 1

265. తే. లోకములు లోకధర్మంబులును నృపాల
రాజ[1]మూలముల్ రాజవిరహితమైన
పుడమిజనులకు నింకిన మడువులోని
జలచరంబులు పడుపాటు సంభవిల్లు.

266. క. తరణి శశాంకులతేజ
స్స్ఫురణము లేకున్నయట్లు భూజనములు ని
ర్భరదురితతఁ జేడ్పడు[1]దురు
నరపాలక విహితపాలనము లేకున్నన్.

267. క. తనధనమిది యని యూఱడి
[1]మనఁబరిణయ మాదియైన మహితోత్సవముల్
[2]గొనియాడ నెవ్వరికి వ
చ్చునె జనపాలుండు లేనిచో నిర్భయతన్.

268. తే. విభుఁడు లేకున్న జనములు సభయహృదయు
లగుచు హాహానినాదంబు[1]లడరఁ దల్ల
డిల్లుదురు రాజులేమియ యెల్లవారు
లేమి [2]కల్మియ కల్మి దుర్లేప[3]రహిత.

269. క. యాగములును భోగములును
ద్యాగములును బహువిధముల ధర్మములు మహా
భాగా నరపతి రక్షా
యోగంబునఁ [1]జెల్లుఁ బ్రజకు నుల్లాసముగన్.

---

265. 1. మూలము విను రాబరహితమైన - అ. ఊ.

266. 1. కురు - అ.

267. 1. మనమునఁ బరిణామమంది మహితో - ల 2. గొన నెవ్వరికిని - ఈ. బ.

268. 1. లతిశయిల్ల -న. 2. కలిమియె (య) కలిమినిర్లేప - పెక్కుప్రతులు. 3. హృదయ - పీ.

269. 1. జెల్లుఁ బ్రతుకు నుత్సాహముగన్ - జౌ; జెల్లు జనుల కుత్సాహముగాన్ - ఉ; జెల్లుజనుల కుత్సాహముగానె -కొన్నిప్రతులు.

270. క. [1]ఒకరునికి నలిగి యాతని
సకలహిరణ్యంబు రత్నసంచయమును బు
చ్చుకొనుం దనవలచినవా
నికి నిచ్చు ధనేశుఁ డంద్రు నృపు నట్టి[2]తటిన్.

271. తే. చారచక్షుఁడై కనునెల్లజగము [1]నపుడు
సూర్యుఁడంద్రు నరేంద్రు నకార్యకరులఁ
దునుము [2]నయ్యెడ జముఁడు నాఁజను నతండు
దేవతాత్మకుఁడగుట సందియమె యధిప.

272. క. విను నృప సమ్రాట్టు విరా
ట్టనియెడు శబ్దములఁ బొగడు నాగమములు నె
ట్టన భూపాలకు
తనిఁ దగ నర్చింప[2]కుండఁ దగునె యొరులకున్.

273. క. నియతిమెయి నెవ్వఁ డింద్రియ
జయమును భక్తియును జిత్త[1]సారము దృఢసం
[2]శ్రయతయుఁ గలిగికొలుచు నృపు
నయ[3]సంపన్నుఁడుగ జేయు [4]నధిపతి యతనిన్.

274. క. రాజునకుఁ బ్రజశరీరము
రాజు ప్రజకు నాత్మగాన రాజుం బ్రజయుఁ
రాజోత్తమ యనోన్యవి
రాజితులై యుండవలయు రక్షార్చనలన్.

275. వ. అని యిట్లు బృహస్పతి యుపదేశించిన. [1]గౌసల్యపతియగు [2]నవ్వసుమనుండు [3]ప్రయత్నంబునం బ్రజాపాలనం బాచరించె నని చెప్పుటయు ధర్మనందనుండు

---

270. 1. ఒక నరుని కలిగి - ల; ఒకనికిని నలిగి - ష. 2. యెడన్ - ఇ. ఊ. ఐ. త.
271. 1. నడపు -; నెపుడు - అనియు పాఠములు. 2. నందున - బ.
272 1. ననానాతని - వీ; నొగినాతని - ద. 2. కునికి - న.
273. 1. సారత - అ; శాంతియు - ద. ల. 2. శయముగలిగి కొలుచుంగృప - వీ. స.
3. సంపన్నునిఁగ - వీ. స. 4. నరపతి - అ. ఊ. ఐ.
275. 1. గోసలపతి - అ. శ. ష. 2. సవ్వసుమనస్సు - పెక్కుప్రతులు.
3. ప్రియంబునంబ్రజా - ఖ; సప్రయత్నంబునఁ -శ. ష. 4. డతనికిట్లనియె - ప. వీ.

రాజు జనపదపరిపాలనంబును శత్రువధంబును మొదలైనకృత్యంబులు నడపు
తెఱం గెఱింగింపవే యనుటయు భీష్ముం [4]డిట్లనియె

276. క. తను[c]దాన తొలుత గెలువఁ
మనుజపతికి వలయుఁ బిదప మార్తుర గెలువఁ
మనమునఁ దలంచునది[1]యును
దనుగెలువని పతికి గెలువఁదరమే [2]పగఱన్.

277. ఆ. వినుము తన్ను గెలుచుటన వేఱొకండె పం
చేంద్రియములఁ [1]మాలనీక కొలఁది
నాఁగుటయ జితేంద్రియత్వంబు గలరాజు
రిపులఁ [2]జెఱుప జాలు నృపవరేణ్య.

278. క. ఆరామాదిక నిజసం
చారస్థలములకు దేశసంధులకుఁ [1]బురీ
ద్వారములకు నగరికిని ధ
రారమణుఁ డొనర్పవలయు [2]రక్షలు నియతిన్.

279. తే. అరులకడ నిజభూమియం దనుజతనుజ
బాంధవామాత్య [1]మిత్త్రుల పాలవేష
ధరుల వేగులఁగాఁ బెట్ట ధరణిపునకు
వలయు నొండొరు నెఱుఁగని వారిఁగాఁగ.

280. క. తనుహీనుండని యెఱుఁగక
మును ప్రబలుని తోడ శీఘ్రమున సంధానం
బొనరింప వలయు నతనికి
ధనం బొసఁగియైనఁ బతికిఁ దగునిలఁ గావన్.

---

276. 1. మను - వీ. శ. ష. మున్నగుప్రతులు. 2. పరులన్ - ల.

277. 1. బాఱ - అ. ల. వీ. శ. ష. స. 2. గెలువ - కొన్నిప్రతులు.

278. 1. బుర - ఆ. ష; బురి - పెక్కుప్రతులు. 2. రక్షకులందగన్ - అ; రక్షకు నియతిన్ - ఐ;

279. 1. భృత్యుల - ఐ.

281. క. మత్తుఁ బ్రమత్తుని విషయా
యత్తుని దుర్బలునిఁ జూచి యట్టిపగతుపై
నెత్తునది శిఖి విషాదుల
నుత్తలపెట్టునది యతని యుర్విఁ గడంకన్.

282. ఆ. కయ్యమునకు వలదు కాల్ధ్రివ్య నధిప సా
మమున భేదమునను మార్తు మనము
మెత్తజేసి [1]చెఱుచు [2]మెయివడిఁ దప్పించు
కొను తెఱం గెఱింగికొనుట మేలు.

283. చ. జనకుఁడుఁబోలె నర్మిలిఁ బ్రజం బరికించుచు షష్ఠభాగముం
గొనునది వారిచేత నరిఁ గోటివిధంబుల నాప్తదక్షులం
[1]గని వనగోకులాకరనగప్రముఖార్థకరంబు లారయం
బనుచుచు నన్నిటన్ ధరణిపాలుఁడు [2]గన్నిడియున్నఁ బెంపగున్.

284. సీ. కోట యేమఱకెప్డు బాటించి గడ్డియు
ఖాణంబుఁ గొల్చునుగట్టియలును
నేయు నూనియయును నాయుధమ్ములు నౌష
ధములు నాభీలయంత్రములుఁ గూప
ములు లోనుగానందు వలయువాని సమగ్ర
ములుగ సంపాదించి భూరిధైర్య
శౌర్యాదిగుణముల నడిసన్న యాప్తయో
ధులఁ బెల్లమర్చుట యలఘునీతి
ఆ. [1]పగతుఁ డలిగి నడచుపథమునఁ దృణకాష్ఠ
ములును ధాన్యతోయములును లేక
యుండఁజేసి మిత్రమండలేశుల నెత్తి
యరుగుదేరఁ బనుచునది విభుండు.

---

282. 1. చెఱిచి - వీ. స. 2. మేవడిఁదప్పించు - శ. ష.

283. 1. ఘన - ష. 2. గన్నిడియుండఁగాఁదగున్ - బ. శ. ష.

284. 1. బలియుఁడలిగిన — పెక్కు ప్రతులు.

285. వ. మఱియు రాజునకు రక్షింపవలయునది స్వామ్యమాత్యజనపదకోశసైన్య మిత్ర[1]దుర్గంబులను రాజ్యాంగసప్తకంబు గన్నిడి యరయవలయునది సంధి విగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయంబులను షాడ్గుణ్యంబు నడపవలయునది ధర్మార్థకామంబులను వర్గత్రితయంబు పాటింపవలయునది మంత్రప్రభుత్వోత్సాహంబులను శక్తి[2]త్రయంబు నిజవశవర్తిం జేయవలయునది సత్త్వరజస్తమంబు[3]లను గుణత్రికంబు విశేషించి ధర్మసేవ సంతతంబు నాచరింపవలయునది ప్రమాదంబున నర్థకామంబులు హీనంబులైనను ధర్మనిషం జేసి ధరణీపాలనంబు [4]సుస్థిరంబై చెల్లు నాంగిరసభార్గవాదులగు పెద్దలిట్లని చెప్పిరి త్వక్చక్షుశ్రోత్రజిహ్వాఘ్రాణంబులను బుద్ధీంద్రియంబులును వాక్పాణిపాదపాయూపస్థంబులను కర్మేంద్రియంబులును మనంబునుం గూడి నేకాదశసంఖ్యంబైన యింద్రియజాతంబు జయించి కామజంబులగు నక్షమృగయాస్త్రీపానార్థదూషణంబులనుం గ్రోధజంబులగు వాక్పారుష్యదండపారుష్యంబులునైన సప్తవ్యసనంబులం దగులక యజ్ఞాధ్యయనదానతత్పరుం డగుచు దుర్మంత్రుల[5]కుటిలవాక్యంబులకు లోనుగాక నయవిక్రమ[6]క్రమజ్ఞులైన యమాత్యులతో దైవమానుషచింతనంబు సేయుచు దేవబ్రాహ్మణప్రణామతర్పణరక్షణంబులం జేసి [7]యశుభనిరాసనంబును [8]శుభాధానంబును నొనర్చుచుఁ బ్రజలం బాలించు భూపతి యుభయలోకసిద్ధులం బొందు.

286. తే. అనిన విని ప్రీతి ధర్మనందనుఁడు రాజు
దండనీతియు ననఁగ నుదాత్త[1]యుక్త
వస్తువులు రెండు నార్యప్రశస్తకార్య
సిద్ధి గావించు [2]తరములు సెప్పు మనఘ.

287. వ. అని యడిగిన నప్పుడమిఱేనికి [1]సరిత్సూనుం డిట్లనియె.

---

285. 1. దుర్గబలంబులను - అ. 2. త్రితయంబు - ల. 3. లగుసాత్త్వికంబు; లగుగుణత్రయంబు -, లనుగుణత్రయంబు -, లను గుణత్రితయంబు - అనియు పాఠములు. 4. సురుచిరంబై - కొన్నిప్రతులు. 5. వికల - అ. ఇ. 6. కర్మ - పెక్కుప్రతులు. 7. యశుచి - ఇ. ఊ. ఐ. 8. శుభాపాదనంబును - క. ప. బ. వీ. శ. ష; శుభోదారంబును - ఘ; శుభాదానంబును - కొన్నిప్రతులు.

286. 1. యుక్తి -, శక్తి - అనియు పాఠములు. 2. తెఱగులు - కొన్నిప్రతులు.

287. 1. నదీసూనుం - ల;

288. క. భూరమణుఁడు గాలమునకుఁ
గారణ మెట్లన్న ధర్మగతి పూర్ణత నొ
ప్పారంగ దండనీతి స
మారంభము నడపుఁ గృతయు[1]గాగతి [2]నధిపా.

289. వ. అందు.

290. క. [1]ధర్మంబు [2]వెడుఁగు వైదిక
[3]కర్మఫలము లెసఁగు ఋతునికాయము ప్రజకున్
శర్మంబొనర్చు నాయువు
పేర్మిఁ బొరయు దునక [4]పెద్ద పృథివి ఫలించున్.

291. తే. రాజు మూఁడుభాగముల ధర్మంబు నడఁపు
ద్రేత నమ్మెయి[1]నది ప్రజాప్రీతి సలుపు
ద్వాపరంబున [2]నర్ధంబ యోపి[3]చెల్లఁ
జేయు నక్కాల మమ్మాత్రఁ జెందు మేలు.

292. క. నరపతి ధర్మోపేక్షా
పరుఁడగుఁ గలియుగమునందుఁ బాయును ధర్మ
స్ఫురణ మధర్మ బెందును
బరగును [1]వర్ణాశ్రమముల పథములు దప్పున్.

293. వ. కాలప్రభావం బిట్టిద యైనను.

294. ఆ. విభుని సకలధర్మవృత్తి నత్తఱి కృత
యుగముఁబోలు ధర్మయుక్తిమాత్ర

---

288. 1. యుగాకృతి - అ. ఎ. గ. ల. వీ. శ. ష; యుగాదికృతి - ఉ. ణ. 2. ననఘా - అ.

290. కర్మఁబు లెఱుఁగు - ద. 2. తెఱఁగు -, పరఁగు - లెఱుగు - అనియు పాఠములు.
3. కర్మంబులెడఁ దెగవు - ప. బ. 4. యునుబృథివి - ఇ. ఊ. వీ. శ. ష.

291. 1. మిగుల సంప్రీతిసలుపు - ల. 2. ధర్మంబు - ఒ. ఓ; నర్ధంబు పెక్కుప్రతులు.
3. చెల్లు - కొన్నిప్రతులు.

292. 1. ధర్మాశ్రమ - ఇ. ఊ

లరయ [1]విభుల కెట్టులయ్యె [2]నయ్యెతలు
లవుల యుగలముట్ల యగు నృపాల.

295. వ. ఆనుటయు నెట్టివాఁడైన విభునిశుభంబులు వొందు ననుటయు ధర్మనందను నకు మందాకినీనందనుం డిట్లనియె,

296. మ. అరయుం దప్పు కృతంబెఱుంగు మదలోభావేశముల్ [1]లే వము
ష్కరుఁ డాత్మస్తుతి[2]లేదు సేయునియతిం గార్యంబు లీగుల్ ఘన
స్థిరముల్ శూరుఁడు గర్వి గాఁ[3]డశఠుఁ డస్త్రీలోలుఁ డక్రోధనుం
[4]డరి నొవ్వంగొనఁ డన్పొగడ్తఁ గనురా జత్యంతదీప్తుం డగున్.

297. వ. అని చెప్పి వెండియు.

298. ఆ. సాంగవేదవేది యగుపురోహితుఁ డెప్డు
నగర మెలఁగవలయుఁ దగవుఁగృపయుఁ
జక్కటియును గలుగు సచివునప్పనములు
[1]నరులు [2]నరయఁ బనుచునది విభుండు.

299. క. పరుసఁ[1]దనము మెయి నరిగొనఁ
జొరఁదగదది పొదుఁగు గోయు చొప్పగువిను పా
ల్గురియించుకొనఁ దలంచిన
నరయ[2]వలదె గోవుఁ బ్రజయు నట్టిద యధిపా.

300. ఆ. కోరి తోఁటవాఁడు కుసుమఫలంబులు
గోయునట్లు రాజు గొనఁగవలయు
నవ్వనములు నటికి యంగారములు సేయు
భంగియైన భూమి పాడుగాదె.

---

294. 1 విభున కఖిల – ఓ. 2. నట్టితెఱంగులవుల – ఎ. వీ. శ. ష.

296. 1. లేదు, లేవు, లేక, లేద అని పాఠములు. 2. సేయకుండు – క. 3. డజరుఁడ – అ. 4. డరినొవ్వంగఁ గొనం డనం బరఁగు రా – స.

298. 1. నరుల – పెక్కుప్రతులు. 2. నడుగ – బ. వీ. శ.

299. . దనఁబుననరి – ఒ. ఓ. 2. వలయు ఉ. ఓ. ట. ప

301. క. దయఁ బ్రజరక్షించుటకు నె
నయెతపములు నధ్వరములు నరవరదానన్
జయమును లక్ష్మియునుం గీ
ర్తియు సుగతియుఁ గలుగు [1]వసుమతీనాథునకున్.

-:వాయుదేవుఁడు పురూరవునకుఁ జెప్పిన రాజధర్మప్రకారము:-

సం. 12-673-2

302. వ. విశేషించి పురోహితుం బాటింప వలయు వినుము తొల్లి యైలుండగు పురూరవుండు వసుధ విప్రక్షత్త్రియులం దెవ్వానిధనంబై యుండునని వాయుదేవు నడిగిన నమ్మహాత్ముండు చతుర్ముఖుని ముఖబాహూరుపాదంబులు బ్రాహ్మణక్షత్త్రియ వైశ్యశూద్రులకుఁ బ్రభవస్థానంబు లగుట సెప్పి యిట్లుత్కృష్టప్రభవుండై సర్వవర్ణంబులకు నీశ్వరుండగు బ్రాహ్మణుం డీపృథివీధనధాన్యాది సమస్తవస్తువులునుం దా ననుభవింపను [1]నొడ్లకు నొసంగను [2]నుక్తుండగుట దండనీతి [3]ధారణంబునకు క్షత్త్రియుం జొనిపె బ్రాహ్మణశాంతిపరత్వంబున క్షత్త్రియాధిపత్యప్రాప్తి పతిలేమి నంగనదేవరునిం బ్రతిగ్రహించినట్లున్నది యిది భూమి తెఱం గిట్లగుటం జేసి నిజ [4]ధర్మక్షిప్తుండును విద్వాంసుండునుశాంతుండునునగు పురోహితునకు సర్వసంపదలునుసమర్పించి జనపతి శుశ్రూషాపరుండును నహంకారరహితుండునునై దండనీతి [5]నయించి యుభయలోకంబులనుం బెంపు వహించు.

303. క. రసగంధాద్యనుభవములు
[1]పొసఁగవు భీతమగుచిత్తమున భయముం బా

---

301. 1. వసుమతీశునకున్ - ఉ. ణ.

302. 1. నొరుల కొసంగను - అ. వీ. 2. శక్తుండుదండ -, నుక్తుండుదండ -, నుత్తముండుదండ -. నతఁడుదండ - అనియు పాఠములు. 3. విధానంబునకు - ఒ. ఓ. 4. ధర్మవ్రతుండును - వీ. శ; కర్మతృప్తుండును - ఊ. ఒ. ఓ. ఖ. ప; ధర్మతృప్తుండును - పెక్కుప్రతులు. 5. ప్రయోగించి -, వహించి - ధరించి అనియు పాఠములు.

303. 1. పొసఁగఁగనుచితమగు - ఓ; పొసఁగున్నుచితమగు - ద. గమనిక:- ఈ పాఠమున అనునాసిక ద్విత్వసంధి యొప్పుకొనవలసి వచ్చుచున్నది. "అన్నిష్టసఖనూఁది. యున్నదానిని" - ఇత్యాదులయందిది కానవచ్చును.

ప సమర్థుఁడు గావున నృపుఁ
డసమానప్రభుతఁ బొందె నవనీనాథా.

304. క. అని వాయుదేవుఁ డిట్ల
జ్ఞనపతి బోధించె ననుడు శాంతనవున క
మ్మనుజ[1]పతి యిట్టులను నే
పనులఁ బురోహితుఁడు మాన్యభావము నొందున్.

305. వ. అనిన నాధర్మతనయుతో నద్దేవవ్రతుండు పురోహిత విషయంబులుగా శుక్రుండు సెప్పినవాక్యంబులు గల వువన్యసించెద నాకర్ణింపు [1]మని యిట్ల నియె.

306. తే. అమరగరుడగంధర్వవిద్యాధరాది
దివ్యులకు [1]నధ్వరంబులఁ ద్రృప్తిసేసి
పరమశుభములఁబొందు భూవరుఁడు దాని
కెల్ల మూలంబుదగు పురోహితునిబుద్ధి.

307. క. రక్షఃపిశాచ[1]గుహ్యక
యక్షాదులు బాధవెట్టు నవనీనాథున్
దక్షపురోహితమంత్రసు
రక్షాసంస్కారవిధివిరహితుండైనన్.

308. క. వివిధోత్పాతంబులకున్
నవళులలోఁ దోఁచు కీడునకుఁ దోడ్తో భాం
తివిధానంబున నిరసన
మవును బురోహితునిచేత [1]ననవద్యముగన్.

---

304. 1. విభుఁడిట్టు - క. వీ. శ. ష
305. 1. మనిపలికి యిట్లనియే - కొన్నిప్రతులు.
306. 1. నద్భుతఁబుగ - త.
307. 1. జృంభక, జిహ్వాగ - అని పాఠములు
308. 1. ననవద్యముగన్ - ఇ. ఊ ఘ; నవనీ నాథా - ఉ. ణ.

30 వ. ఈవాక్యంబులం దాత్పర్యంబు గలుగుము బృహస్పతియును శాంతికంబును బౌష్టికంబును శత్రునాశంబును [1]మంత్రాధ్యపురోహితసాధ్యంబు లనియెం గావున నీవును సంభావితపురోహితుండ వగుము.

310. క. [1]పరిశుద్ధిలేని కుత్సిత
పురోహితులు నీచదశలఁ బొందుదురు మహీ
వర యల్పమె శుద్ధుండై
పురోహితత్వంబు[2]సేఁత భూపతినగరన్.

311. క. ఆరోగ్యము గలయుత్తముఁ
బౌరోహిత్యంబు నడపఁ బనుచునది ధరి
త్రీరమణుఁ డతఁడు దాను స
మారంభము లెల్ల నేకమతి గను టొప్పున్.

312. క. బ్రహ్మక్షత్త్రములొంది య
జిహ్మములై కృత్యములు విశిష్టత నడపన్
బ్రహ్మాదులు హర్షింతురు
బ్రాహ్మణముఖవర్ణసమితి ప్రమదముఁ బొందున్.

313. వ. ఈయర్థంబునం[1] దైలకశ్యపసంవాదంబను నితిహాసంబు గలదు విను మైలుండు [2]గశ్యపుని బ్రహ్మక్షత్త్రప్రకారం బడిగిన నమ్మనుజపతికి నమ్మునీంద్రుం డిట్లనియె.

---

309. i. మంత్రతంత్రాదులన్న మంత్రాధ్య-అ; మంత్రాధ్యయనంబులను పురోహిత-కొన్ని ప్రతులు.

310. 1.నరనాథవిమము చెప్పెద పురో - ఉ. 2. నడప - అ. డ. త. ద.

313. 1.నన్నైల - నఁబైల - నకుమైల - అనియు పాఠములు. 2. కాశ్యప-పెక్కుప్రతులు. గమనిక:-'మూలములో'పురూరవసఐలస్య సంవాదం మాతరిశ్వినా' (పి. పి. యస్. శాస్త్రి 12-66-3) అనియుండుటచే ఇట ప్రస్తుతింపఁబడినసంవాదము. ఐలవాయు సంవాదముగా తెలియుచున్నది.

314. ఆ. ఉత్త్రమునకుఁ బుట్టఁగాఁ బట్టుబ్రహ్మంబు
బ్రాహ్మణునకు యోని రాజుగాన
యుభయ[1]వర్ధనంబు నొండొంటి [2]విడువమి
వెలుఁగు రెండు మాయు విడిచెనేని.

315. క. తమలోనఁ బొందుగల వి
ప్రమహీశులఁ బ్రజయుఁ బొదువుఁ బ్రజచే మాన్య
త్వము వడయఁగ నేరరు భే
దము గలిగిన నలఁతు రొలసి దస్యులు ప్రజలన్.

316. తే. అట్టి[1]దశఁ బుట్టు రుద్రుని యలుక దాన
సకలమునకు వినాశంబు సంభవిల్లుఁ
గాన యెల్ల విధంబులఁ గలసియుండ
వలయు [2]నృపుఁడుఁ బురోధయు వసుమతీశ.

317. క. వినుము విశేషించి జనన
జనితోన్నతి విప్రుఁ డతని జనపతి వినయం
బున నడపవలయు దానను
మనుగడ యిరువురకుఁ బ్రజకు మహనీయమగున్.

-:కుబేరునకు ముచుకుందునకుఁ గలిగిన సంవాదము:-

సం. 12_75_3

318. వ. అనిచెప్పి పురో[1]హితుని విశేషంబు [2]ముచుకుందుం డను రాజునకు వైశ్రవ
ణునకుం గలిగిన సంవాదంబున బ్రకటం బయ్యె నత్తెఱం [3]గెఱింగించెద.

---

314. 1. వర్తనంబు_త. ద. 2. గడవమి_గడపమి_అని పాఠములు. 3. చుండుమాయు క. బ. వీ. శ.

316. 1 దెస _ ఆ. ఉ. 2. రెండును దద్దయు వ సు _ ఉ. ణ.

318. 1. హితవిషయంబు _ వీ. శ. ష. మున్నగుప్రతులు. 2 ముచికుందుండును _ పెక్కుప్రతులు. గమనిక :_ మూలానుసారముగా నిట 'ముచుకుందుండును' _ అనుటయే యుక్తము. 3 గెఱింగించెద నాకర్ణింపుము క. శ. ష.

319. మ. పిను మారాజు సమస్తదిగ్విజయముఁ విస్ఫూర్తిమైఁ జేసి తాఁ
[1]దన లా వారయుబుద్ధి వైశ్రవణుమీఁదం బోవ నాతండు దై
త్యనికాయంబులఁ బంచినం దెరువునం దత్సైన్యముల్ రాజు మూఁ
క [2]నతిక్షుభ్యము గాఁగఁ జేయుటయు స్రుక్కంబడ్డ చిత్తంబుతోన్.

320. క. నృపతి పురోహితు దూఱినఁ
దపముల మంత్రముల దేవతాపూజల పీ
ర్యపటుత్వ[1]మతనిసేనకు
నపరిమితము సేసె నమ్మహాత్ముం డధిపా.

321. ఆ. బ్రహ్మశక్తిఁ[1]బేర్చి రాజుసైన్యము దైత్య
సేన బడలువడఁగఁ జేయ నాతఁ
డతిరయమున ముట్టె [2]నలకఁ గుబేరుండు
ననికి వెడలె నిజబలాన్వితముగ.

322. వ. వెడలి సమరంబు సేయు[1]సమయంబునం గిన్నరేశ్వరుం [2]డన్నరేశ్వరు
నాలోకించి.

323. శా. దక్షుండై తిటు బ్రహ్మశక్తిన భవద్బాహావిలాసం బమి
త్రక్షోభం బొనరించెనే యనుడు నాతం[1]డిట్లు నీవంటి బ్ర
హ్మక్షత్త్రంబుల కేకయోనిజననం బవ్వేధ గల్పించె యో
గక్షేమా[2]కలనంబు సంగతములై కావింపఁ బంపండొకో.

---

319. 1. దనలోనారయు – త. బ. 2. నతిక్షోభము, నతిక్షుబ్ధము, నతిక్షేపము, నతిక్షిప్తము – అని పాఠములు.

320. 1. ముతమసేనకు – ఎ.

321. 1. జేసి – కొన్నిప్రతులు. 2. నలుక – పెక్కుప్రతులు. (కోపముతో)

322. 1. నవసరంబున – అ. 2. డన్నరేంద్రునాలో – వీ. శ. ష; డన్నరేశ్వరునకిట్లనియె – ఈ. ణ.

323. 1. డిట్లనున్ మున్నబ్ర – క. బ. శ. 2. కలితంబు – త. ద.

324. వ. అనుటయు ధనదుండు సాంత్వన[1]స్వరంబున.

325. ఉ. నాకును నీకు నేటికి రణం బొనరింపఁగ నేనుబంప నీ
వేకముఖంబుగా ధరణి యేలుము నావుడు నవ్వి యవ్విభుం
డీకుపతిత్వమొల్ల నొరునీగి మహత్త్వకరంబె విద్విష
ద్భీకరమద్భుజార్జితమ[1] పెంపొనరంగ [2]భుజింతు దిక్పతీ.

326. వ. అనిన విని పౌలస్త్యుండు నీవధికుండ వట్లుసేయు మని గారవించిన ముచుకుందుండు ముదితుండై చని సకలోర్వియు నిర్వక్రవిక్రమంబున నేలె నని చెప్పిన విని యజాతశత్రుండు రాజధర్మంబులయం దైశ్వర్యపీతిపుణ్యలోకంబులు నిరతిశయంబుగాఁ జేయం జాలునది యెయ్యెది యని యడిగిన.

327. ఆ. అతని కిట్టు లనియె నమరతరంగిణీ
సూనుఁ డధికభీతులైన సజ్జ
నులకు నభయమొసఁగి యలఘు[1]సౌఖ్యాత్ములఁ
జేఁత యెంతయును [2]విశిష్ట [3]మధిప.

328. వ. అని వెండియు.

329. క. విను పర్జన్యుఁడు భూతము
లను బండిన ప్రమాను పశులను బ్రోచువిధం
బున నీవు బంధువుల స
జ్జన[1]యుతముగఁ [2]బ్రోవు మది ప్రశస్తం బనఘా.

---

324. 1. స్వనంబున – ద; వచనంబున – ఒ. ఓ.

325. 1. ముపెంపెఁగంగ – కొన్నిప్రతులు. 2. భరింతు – గ.

327. 1. సౌమ్యాత్ముల – ఒ. ఓ; పుణ్యాత్ముల – ల. 2. విశేష – ఐ. 3. మనమ – ఆ. ఇ ఊ; చరిత – ఎ.

329. 1. నుతముగ – ఈ. ఏ. 2. బ్రోచునది – ఆ. ఈ

330. వ. అనిన విని ధర్మనందనుండు విప్రప్రభృతులకు నిజధర్మవర్తనంబుల జీవనంబులు నడవక తక్కిన నెట్లని యడిగినఁ బితామహుం డతనితో నాపద [1]దనికిన నితరజాతివృత్తంబు గర్హితంబుగా దట్లయినను నాయుధోపజీవనాదిక్షత్రధర్మంబులం జేసి బ్రాహ్మణ్యంబు [2]వట్రపడి బ్రాహ్మణులు క్షత్రసములగుదురు వాణిజ్యప్రముఖవైశ్యక్రియ లాచరించి వైశ్యసములగుదురు నిత్యానుష్ఠానంబులు లోనుగాఁ గలయవి దిగవిడిచి ధన[3]లోభ[4]తాత్పర్యంబున [5]శూద్రప్రాయులై చరించి శూద్రసములగుదురు దక్కిన జాతుల వారందఱుఁ దమతమ తారతమ్యంబులతో నిట్ల [6]నిజజాతివిహీనులగుదు రట్టివారు జాత్యుత్తమ[7]కృత్యంబునకుఁ [8]బాత్రంబులుగారు భూకాంతుం డింతయు నెఱింగి యర్హప్రకారంబులం బ్రజ నడపి రక్షించినం బ్రజాకృతంబగు ధర్మంబునందుఁ [9]జతుర్థాంశంబునకు నుక్తుండగుఁ బ్రజలఁ బాతకంబులం బొరయకుండ నరయంజాలక దండ్యదండనరహితుండైన మహీవిభుని వారల చేసిన పాతకంబుల నాలవపాటువొందుఁ గొందఱు బుధులంతయుం బొందునని చెప్పుదురనుటయు నమ్మనుజనాథుండు.

331. ఆ. వినుము వివిధసుఖము లనుభవింప[1]ఁగ రాజ్య
విభవయుక్తిఁ దిరుగ వేడ్కలేదు
నాకు ధర్మగతుణముమీఁది భరముఁ ద
ల్లోపభయము మనములోనఁ బెద్ద.

332. వ. కావున.

333. చ. అనఘ యనేకదోషమగునట్టి మహీవహనంబు నొల్ల దం
డనపరుషత్వ మేటికి దృఢప్రశమంబున నేను గానకుం
జని యెదనన్న భీష్ముఁ[1]డిది జాడ్యము గాక నృపాలధర్మమే
మనుజవరేణ్య నీమనము మార్దవ మగ్గల [2]మిట్టు నొప్పునే.

---

330. 1. గలిగిన - న. వీ. ష. స; యైనతనికి - అ. త; జిక్కన - ఈ. 2. పట్టువడి -, పట్టువడక -, పనివదలి - అనియు పాఠములు. 3. లాభ కొన్నిప్రతులు. 4. తాల్యంబున-కొన్నిప్రతులు. 5. సేవావృత్తి నడచిన-త. వీ. స. 6. నిజాచారహీను - ఓ. ఓ; నిజాచారులగుదురు - ట. 7. పాతంబుల - కర్మంబుల - అని పాఠము. 8. కృత్యంబులుగా - ట. 9. షష్ఠాంశంబున - గ. గమనిక :- ప్రధానధర్మం నృపతేనియచ్చ తథాచ ధర్మస్య చతుర్థమంశమ్ (పి. పి. యస్. శాస్త్రి 12-69-24) అను మూలమును బట్టియిట చతుర్థాంశంబునకు అనుటయే యుక్తము.

331. 1. ను - ఓ. ఓ. ఔ.

333. 1. డతి-ఎ. 2. మింతయొప్పునే-ఉ. ణ.

334. వ. నిన్నొత్తిచెప్పుటకుఁ బాండువిచిత్రవీర్యశంతనులున్నవారే నాబుద్ధి వినుము.

335. ఆ. ఈఁగకాలియంతయేనియు వీసర
పోవకుండ ధర్మమునన నడచి
రయ్య తొంటిరాజు లక్రోధ[1]కామప్ర
యుక్తదండధరణ మొప్పుఁగాక.

336. క. దానాధ్యయన యజనముల
తోనుర్వీజనులఁ [1]గావఁ దొడఁ[2]గుట పతికిం
దా [3]నజకల్పిత[4]ధర్మము
దీనివిడుపు నరకమునకుఁ దెరువగు [5]నధిపా.

337. క. కావున వర్ణాశ్రమముల
నేవిధమున నైన [1]నడపు [2]మెడలక యుండం
[3]గావంగ నోపునృపతికి
లే వలజ ళ్లుభయలోకలీలల యందున్.

338. వ. ఇట్లగుటం దెలుపునది యొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము.

-: కేకయరాజ రాక్షససంవాదప్రకారము: -

సం. 12-78-6

339. క. పరమ[1]నియతినొకఁ గేకయ
నరపతి యధ్యయనవిధి యొనర్పఁగ నటవీ
పరిసరమున కేఁగినయెడ
ధరణీ[2]శ్వర పట్టె నొక్కదానవుఁ డతనిన్.

---

335. 1. కామత్వయుక్తక్తి - పెక్కుప్రతులు.

336. 1. గాచుత్రోవ నృపతికిన్ - ఎ డ. ప. 2. గనృపతికిం - త. 3. నజగద్ధిత - క. శ. ష. 4. కలితము - ద. 5. ననఘా - ఆ.

337. 1. ధర్మమెడ - అ. ఇ. ఊ. ల. 2. మెడపక - పెక్కుప్రతులు. 3. గావంగా భూపతికిని, గావంగా నరపతికిని, గావఁగఁ దగునరపతికిని - అనిపాఠములు.

339. 1. నియతిమైఁ గేకయ - వా. వీ. శ. ష. 2. వర - ప.

340. వ. పట్టినఁ బ్రబలుండగు నద్ధనుజునిం ద్రోచి పోవం జాలక యమ్మహీపాలుండు వాని కిట్లనియె.

341. సీ. ప్రుచ్చిమియును అంకు నెచ్చోటనైన నా
భూమిలోపల లేదు భూమిసురులు
వేదాధ్యయన యజ్ఞవిధి దానతత్పరుల్
రాజులు బ్రాహ్మణారాధనంబు
జన్నముల్ సేఁతయు సమరానివర్తన
వ్రతములు గలరు గోరక్షణాది
వార్తావినీతులై వైశ్యులు నడపుదు
రమ్మూఁడుజాతుల కధికభక్తి

తే. తోడ శుశ్రూషసేసి శూద్రులు చరింతు
రేమి రంధ్రంబు గాంచి నీవిట్లు వెరవు
మాలి పట్టి తత్యుద్ధతలీల నన్నుఁ
దలఁప నిది నీకుఁ బథ్యమే దానవేంద్ర.

342. చ. అనుటయు నమ్మహాదనుజుఁ డాతనికిట్లను నట్టివానిఁ గా
నినుఁ [1]గని రక్షణము నిర్మలచిత్తతఁ జేయు రాజు కీ
డునఁ బడకున్కి దెల్పఁగఁ గడుం బ్రియమై చనుదెంచితిన్ మహీ
జనపరిరక్ష యస్ఖలిత[2]సౌమ్యత నిట్ల యొనర్పు భూవరా.

343. వ. అని పలికి సఖ్యంబు సేసి చనియెనని చెప్పినం గౌంతేయాగ్రజుండు [1]సంతో షించి జీవనాభావంబైనచో క్షత్రియకర్మానుష్ఠానంబునకు నశక్తుండగు విప్రుండెట్లు బ్రదుకువాఁడని [2]యడిగిన భీష్ముం డిట్లనియె.

344. చ. [1]మనఁజను నుప్పు నువ్వులును మాంసము [2]గోవు వృషంబుఁ గూడుఁ గ
ల్లును [3]ఘృతతైల మాక్షికములున్ ధృతకేసరమైన జంతువున్
ధన మధికంబుగాఁ [4]బడయు దానికినేనియు విక్రయింపఁ గా
దనుమతి యూఁది వైశ్యకృతి నైనను విప్రున కాపదాగతిన్.

---

342. 1. విని - కొన్నిప్రతులు. సౌమ్యత - పెక్కుప్రతులు; సారత - డ.

343. 1. సంతసించి, సంతసిల్లి -అని పాఠములు. 2. నవిని భీష్ముం-ఒ. ఓ.

344. 1. మనుజవరేణ్య మవ్వు - ఈ; మనఁదగు - అ. 2. గోవృషభంబు - కొన్నిప్రతులు 3. దృఢ - ఖ. ఘ. 4. గలుగు - డ.

45. వ. అనిన విని ధర్మతనయుండు యజ్ఞంబు లెట్లయిన సమీచీనంబులగునని యడిగిన ననిమిష[1]నదీనందనుం డతని కిట్లనియె.

346. ఆ. శ్రద్ధ వలయు మిథ్యచనదు వేదంబులఁ
బరిభవింపఁ దగదు [1]భవ్యయజ్ఞ
కర్త కెపుడు నదియుఁగాక దక్షిణలు మం
త్రార్థపోషకంబు [2]లందు రధిప.

347. క. ఈగతి యెఱింగి చేసిన
యాగము సోమాప్తుఁ జేయు నప్పురుషునిఁ ద
[1]ద్యోగ మొనర్చు మహాసుఖ
యోగము [2]సోమాధిరాజ్యయుక్తము శ్రుతులన్.

348. ఆ. అధ్వరంబుకంటె నధికంబు దపము [1]ద
పంబనంగ మేని ప్రన్నఁదనము
నివురఁజేతగా దహింసయు సత్యవా
క్యంబు [2]దమము దయయుగాని యరయ.

349. వ. అనిన

350. చ. ప్రియమున ధర్మనందనుఁడు భీష్మునితో నృపుఁ డెట్టిభంగివా
నియెడఁ గరంబు నమ్మఁదగు నిక్కపు[1]మిత్త్రుఁడు లేని భర్తకున్
నయగతి [2]సెల్ల నేర దనినన్ విని యిట్లను నాతఁడేక [3]బు
ద్ధియుతుఁడవై వినన్ వలయు దెల్లముగా [4]నెఱిఁగింతు భూవరా.

---

345. 1. తటీతనయుండు - అ. గ. ఉ.

346. 2. పరమయజ్ఞ - ఎ. 2. లంద్రుభూప, లంద్రు బుధులు - అని పాఠములు.

347. 1. ద్యాగ - ఉ. ణ; ద్భాగ - ణ- 2. సోమాభి - ఒ. ఓ. క.

348. 1. తత్తపమనంగమేని తరుణదనము - ఒ. ఓ. 2. శమము - ద. త.

350. 1. భృత్యుఁడు - ఉ ణ. బ. 2. లెస్స - ఉ. ణ. 3. భక్తి - ఉ. ణ. 4. వివరింతు- అ. ఖ.

351. క. నమ్మమి మృత్యువు పెద్దయు
నమ్ముట యపమత్యువగుట [1]నరపతి [2]నమ్మి
[3]నమ్మక పని[4]గొనునది ని
త్యమ్మును సూక్ష్మమతిఁ[5]దాను నరయ గవలయున్.

352. తే. [1]తనకు మేలొనరించు నాతండు మిత్త్రిఁ
డతఁడు నడపంగ నెల్లకార్యములు శుభము
నొందు నేమిట నేమఱకునికితోడ
నృపుఁడు మిత్త్రిపైఁ గార్యముల్ [2]నిలుపవలయు.

353. ఉ. మన్ననకున్ మదింప కవ[1]మానము వచ్చిన స్రుక్క కొక్కఁబం
గి న్నెఱిఁ గార్యముల్ విగతకిల్బిషుఁడై [2]తగఁ జేయునట్టి మి
త్త్రి న్నరనాయకుండు దనరూపు [3]గనగ్గలమైన శ్రీయు న
త్యున్నతి[4]యున్ [5]ఘటించు [6]మహిమోజ్జ్వలుఁ జేఁత [7]సుఖావహంబగున్.

354. క. విను మట్టి మంత్రి గామం
బున గ్రోధంబునను లోభమున భయమునఁ గా
ర్యనిరూపణంబు వదలక
[1]వినీతుఁడై నడచు టధికవిభవముఁ జేయున్.

355. వ. అని చెప్పి వెండియు.

356. క. అన్నలుఁ దమ్ములుఁ గలుగుట
[1]యున్నతుఁ జేయు నృపు [2]నెంతయొఱపి ళ్లయినన్

---

351 1. నరవర - క 2. మిత్రున్ - స. మున్నగు పెక్కుప్రతులు; భృత్యున్ - ణ. బ. శ. 3. నమ్మినపనులు - స. మొదలైన పెక్కుప్రతులు. 4. దగఁగొని - బ. 5. దానయరయఁగ - అ. ఐ. క. వీ; దానెయరయఁగ - న. శ. ష.

352. 1. తనదు - డ. 2. నెఱప - క. బ. శ.

353. 1. మాన్యత - ఒ. ఓ. 2. నడపంగ - డ 3. నగ్గల - ఐ ఖ. ల. ల. స. 4. సంఘటించి - ట. 5. ఘటించి పెక్కుప్రతులు. 6. మదినొప్పగు - క. బ; మహితోజ్వలు ణ. 7. సుఖాస్పదంబుగన్, సుఖాస్పందంబగున్ - అనియు పాఠములు.

354. 1. వినతుండై - పెక్కుప్రతులు.

356. 1. యున్నతిఁ - కొన్నిప్రతులు; యున్నతుఁగాఁజేయు నెంతయును నృపతిందాగు. వీ. స. 2. డెంతయోగ్యుండైనన్ - క. బ; డంత మొరవిడులైనన్ - కొన్ని ప్రతులు.

మన్ననయు నీగియును సం
పన్నంబులుగాఁగ వారిఁ బాటించు టురున్.

357. వ. అది యెట్లంటేని.

358. క. బలఁగముగల భూపాలుఁడు
గెలని మహీశ్వరుల బుద్ధికిని ప్రేఁగుచుఁ
బలియుఁడగు లేనివానిం
[1]జులుకంగా [2]జూతు రెట్టి [3]శూరుం డైనన్.

359. క. ఎక్కువతక్కువ మాటలు
నుక్కివములు [1]బందిగీడు లొందించుటలుం
బెక్కు దనయన్నదమ్ముల
దిక్కున నన్నియును [2]సైఁపఁ దేజము సేయున్.

360. క. లోపల [1]రాఁజుచుఁ [2]బొగయుచుఁ
బాపంబులు దలఁతురోపి బలిమియు వెఱపుం
[3]జూపక తక్కరు కెలనికి
[4]నేపాటను వారినడపు టెంతయు నొప్పున్.

361. తే. చాలుదురు [1]వారు నృపతికి మేలుసేయఁ
[2]గీడొనర్పంగఁ గావున గిల్బిషములఁ
బొరయకుండంగ వారల నరసికొనుచుఁ
బొదివి నడపుట కార్యంబు [3]భూవిభునకు.

---

358. 1. జులుకనగా – వీ. 2. దలఁతు రెట్టి – ఎ. ఔ. 3. శూరునైనన్, శూరులనైనన్ – అనియు పాఠములు.

359. 1. నెందు – వీ శ. ష; బ్రతుకు – అ. ఉ. ఎ. గ. ణ ల. 2. సైఁపు – కొన్ని ప్రతులు; నేపు – ఇ.

360. రాయుచు – స. మున్నగు కొన్ని ప్రతులు; రోయుచు – ఈ; వాయుచు – ణ. 2. బొగులుచు – బ. స. 3. జూపరు (క) తక్కొరు – బ. ల. 4. నేపారును – ఉ. ఒ. ఓ. ణ; నేపాటును–నేపాటురు ఘ; నేపాడియు – అనియు పాఠములు.

361. 1. తా(దా)ర –, వార – అనియు పాఠములు. 2. గీడునేయుంగ – కొన్ని ప్రతులు. 3. భూవరునకు – కొన్ని ప్రతులు.

362. వ. అనుటయు ధర్మజుండు ధనార్జనం బేమిటం బ్రస్ఫుటంబై నడచునని యడిగిన నతనికి భీష్ముం డిట్లనియె.

-: కాలకవృక్షీయక్షేమదర్శిసంవాదప్రకారము :-

సం. 12-8:-1

363. క. [1]ఆయతికాఁడు వలయు నర
నాయకునకు వాని కెల్లనరులుం [2]జేటుం
జేయఁదలంతురు దాన[3]వ
ధాయకుఁడై [4]కావవలయు ధరణిపుఁ డతనిన్.

364. వ. ఈయర్థంబున నితిహాసంబు గలదాకర్ణింపుము [1]కాలకవృక్షీయనామధేయుం డగు నొక్కముని క్షేమదర్శి యనియెడు [2]కోసలభూవిభుని భూమికిం బంజర [3]స్థంబుఁ జేసికొని యొక్క కాకంబుఁ దెచ్చి యిప్పక్షి [4]త్రైకాల్యవేది యని యెల్లజనంబులకుం జెప్పుచుం [5]దిరిగి క్రమంబున రాజుం గని యతని కక్కాకంబుఁ జూపి నీయందర్థార్జనాదినృపకార్యంబులవలన నేమఱుట [6]గలదు దానంబుట్టిన సేగి యెల్లనిప్పులుఁగు సెప్పి నీకుందప్పిన ప్రుచ్చులం బట్టింపఁజాలు ననుపలుకు వలికి యమ్మహీవరునాదరంబు వడసి [7]వీడు బట్టున కరిగిన.

365. క. [1]ఆరాత్రి యవ్విభుని యధి
కారులు సంపి రొకభంగిఁ గాకము మఱునాఁ

---

363. 1. ఆయతకరుఁడు - అ; ఆయతికరుఁడు - త; ఆయతికాఁడ్లు -, ఐ. ణ; ఆయతికారుఁడు వలెనర - బ. 2. గీడున్ - జౌ. ప. 3. విధాయకుఁడై - ఉ. ఐ. ణ. 4. యేల - ద.

364. 1. కాలకేఖీయ -, కాలకేయ -, కాలవృక్షీయ - అనియు పాఠములు. 2. కౌసల్యవిభుని - పెక్కుప్రతులు. 3. స్థలంబు - కొన్నిప్రతులు. 4. త్రికాల - వీ. ల. మున్నగు ప్రతులు; త్రిలో(క)క్య కొన్నిప్రతులు. 5 నీక్రమంబున రాష్ట్రం బెల్లఁదిరిగి - అ; రాష్ట్రంబుఁజొచ్చి - త. 6 గలుగు - ఇ. ఒ. ఐ. 7. వీడుపట్టునకు - వీ. ష.

365. 1. ఉ. ణ. ప్రతులలో 365వ పద్యము ఈ క్రిందివిధముగా కలదు.
'ఆరాతిరియవ్వి భునధికారులు చెప్పిరొకభంగి కాకముమరునా
డారాజునకును విప్రుడు కోరిరహస్యంబు చేసికొనియెరిగించన్.

డారాజున కవ్విప్రుడు
గోరి రహస్యంబుఁ జేసికొని యెఱిఁగించెన్.

366. వ. అట్లు నియోగులకపటోపాయంబునం గాకి మృతంబగుట సాభిజ్ఞానంబుగా నెఱింగించి తనపేరుసెప్పి యేను [1]మీతండ్రిసఖుండ నతనిపిమ్మట నిచ్చట నిలువనొల్లక వనంబునకరిగి తపంబు సేయుచుండి [2]నీమీఁది [3]యధికస్నేహం బునం జేసి నీదగు యోగక్షేమంబు లరయ వేఁడివచ్చి యీరాష్ట్రంబునం బురంబునను [4]వర్తించుచు భవదీయరాజ్యలక్ష్మి [5]మధురభంగి యయ్యును [6]నధములగు [7]నానియుక్తులవలనం జో[6]రజనసంవృతంబైన [8]కావేరియుంబోలె నుపయోగ్య గాకునికి యెఱింగి నీకెఱింగించుటకై మిథ్యాభివర్ణితంబైన కాకంబునెపంబిడి [9]చొచ్చితి [10]దుర్మతులైన ద్రోహులు [11]దానింజంపుట కతంబున లోనంగీడు గలుగుట నీకుం గొంతగాననయ్యెఁ గనుగలిగి యరసిన నింకనుం దేటపడియెడు నా[12]యాప్తియును గార్యవివేకంబుకలిమియునమ్మి మదీయోపదేశంబు నాదరింపు మిప్పుడు నన్నాదరింపక విడిచినవాఁడవగుము వంచకులైన యధికారపురుషులకు [13]నేర్పుమైఁ గ్రమంబునఁ బరస్పరవిరో ధంబుఁ గలిగించి సంప్రీతిసెరిచి [14]నీవలసి న నట్లొకనొకని దండింపుమని వారలం [15]బేరుగ్రుచ్చి యుపదేశించిన.

367. క. ఆరాజు నట్లచేసి మ
హారాజ్య[1]స్థితికి నెల్ల నవ్విప్రు మహో

---

366. 1. నీతండ్రి - ణ. వీ. ష. 2. నీయడంగలుగు స్నేహం - క. బ. 3. యతి - కొన్నిప్రతులు. 4. వసియించి - ఒ. ఓ.; వర్తించి - పెక్కుప్రతులు. 5. దూష్యమై యుపయోగ్యగాకునికి యెఱింగినాగరుల యుక్తుల - క. బ. 6. నధమగుణయుక్తు లగు నాయతి (కరుల) కాంద్ర - వీ. శ. ష. 7. నాయకుల -, నధికారుల -, నియు క్తకుల - అనియు పాఠములు. 8. కానయుంబోలెదూష్యంబై యుపయోగ్య - వా (1969) వీ. శ ష. 9. వచించితి - ల; తెచ్చితి - అ. 10. నధర్మరతులైన - ఒ. ఓ; దుర్మంత్రులైన - క; దుర్మతులగు - గ. 11. గాకిం - అ. 12. యాప్త త్వంబును - ఎ. వీ. శ. ష. 13. మెఱయ - అ. 14. నీవలచిననొకని - కొన్ని ప్రతులు. 15. బేరుకొని - ఇ. ఊ. ఎ. ఐ. వీ. ష.

367. . విభూతికెల్ల - ఇ- ఊ.

దార[2]గుణు మంత్రిఁగాఁగొని
సార[3]ధనప్రీతి సుఖయశంబులు వడసెన్.

368. వ. అనిన విని కౌంతేయాగ్రజుండు మంత్రియెట్టివాఁడు గావలయు నెఱింగింపు మనుటయు గాంగేయుం డతని కిట్లనియె.

369. సీ. [1]జ్ఞానపరుఁడుఁ బౌరజానపదాప్తుండుఁ
గార్యజ్ఞుఁడును [2]ధైర్యశౌర్యఘనుఁడు
నక్రూరుఁడును విశుద్ధాత్ముండుఁ [3]బతియెడ
[4]భక్త్యనురాగసంభ్రమము లెసఁగ
సమసుఖదుఃఖుఁడై [5]చెమరు నెత్తురుగాఁగఁ
దలచుచు [6]నరయక తప్పుమీఁదఁ
బెట్టిన నలుకమైఁ దిట్టినఁ గలఁక దా
నొందక తేర్చుచోఁ బొందుసెడక
తే. మెలఁగువాఁడును నిజ[7]రంధ్రములకు [8]మాటు
సేయఁ బర[9]రంధ్రములుగని చిక్కువఱుపఁ
[10]జాలునిపుణుండు[11]నైన విశాలబుద్ధి
గావలయు మంత్రిముఖ్యుండు గౌరవేంద్ర.

370. వ. అని చెప్పి.

371. క. మృదుమధురవాక్యముల [1]నిం
పొదవెడు చిఱునవ్వుతోడ నుర్వీశుఁడు స
మ్మదము సచివులకు బ్రజలకు
నొదవింపఁగ వలయునది మహోన్నతిఁ జేయున్.

---

2. గుణ – కొన్నిప్రతులు. 3. ఘన, మనః – అనియు పాఠములు.

369. 1. జ్ఞానవంతుఁడు – ఒ. ఓ. ఔ. గ. ఘ. 2. శౌర్యధైర్యధనుఁడు – అ. 3. నగువాఁడు – ఎ. 4. భవ్యానురాగ – ట, 5. చెమట – కొన్నిప్రతులు. 6. నలయక – ల. ష. స; నారయ – ప. 7. తంత్ర – గ. 8. మాఱు – ఐ. 9. తంత్ర – గ. 10. జాల, జాలి – అనియు పాఠములు. 11. సువిశాల – వా (1969) ష. స.

371. 1. బెంపొందవెడు – ణ. ల; నింపొదవిన – ఎ.

372. తే. ఈగియును బ్రియవచన సంయోగమునన
కాని జనులకు సంతోషకారిగాదు
పుచ్చికొను[1]నప్పు పల్కులపొందు [2]కలిమి
యెదిరి మదిఁగందనీ[3]దింత యెఱుఁగ మధిప.

373. వ. అనుటయు ధర్మతనయుండు జనంబుల [1]వివాదం బుడుపునప్పుడు పుడమి ఱేఁడు దూఱునుం బాపంబును బొరయకుండు తెఱం[2]గు దెలుపవే యనిన దేవవ్రతుం డిట్లనియె.

374. సీ. వ్యవహారశుద్ధి సర్వప్రజాప్రియ[1]కారి
యదియు భూపతికి ధర్మాతిశయముఁ
గీర్తియుఁ జేయు నక్షీణ[2]సత్యులు ధర్మ
పరులునునైన [3]భూసురులు నీవుఁ
బ్రాసులుంబోని చిత్తంబుల[4]తోడుతఁ
బ్రజవివాదము[5]లెడఁ బక్ష ముడిగి
విని ధనవాంఛమై ధనికులదెస వ్రాలి
తీర్పక ధర్మంబుతెరువు దప్ప
ఆ. కుండఁ బాడిఁదీర్చి దండింపఁ [6]దగునెడ
[7]నను[8]గుణంపు దండ మాచరింపు
మొఱఁగ బలికితేని నుండదు ప్రజడేగఁ
గనిన పులుఁగుపిండు కరణిఁ జెదరు.

375. వ. దండించుట దానును.

376 .క. నఱకుట యర్థముఁ గొనుటయుఁ
జెఱ నునుచుట కట్టియడిచి చేడ్పాటొందం

---

372. 1. వేళ – అ. 2 గామియెదిరి – గ. 3. నిదియింత – పెక్కుప్రతులు.

373. 1. విషాదం – ల. 2. గెఱిఁగింపవే – కొన్నిప్రతులు.

374. 1. కరమదియు – ణ. 2. సత్యులు –. భవ్యులు – అనియు పాఠములు. 3. భూవరులు – ల. 4. తోడను – వీ. శ. ప. మరి కొన్నిప్రతులు. 5. నెడ – ఎ. ల. 6. నగు – ఈ. 7. కను – గ. బ. 8. గుణముగ – ఓ.

బఱచుట మొదలుగఁగల పలు
దెఱఁగులఁ దగవు[1]మెయి నడచు ధీరవిచారా.

377. వ. అనిచెప్పి భీష్ముండు వెండియు నిట్లనియె.

378. క. తనకడకువచ్చి మొగమో
డనివాఁడగు దూత [1]పల్కుటకుఁ గోపింపం
జనదు జననాథునకు దూ
తునిఁ[2]జంపిన నరక[3]మగుట ధ్రువమని రార్యుల్.

379. తే. కులము శీలంబు హిత[1]వాక్యములును నేర్పుఁ
గార్యవాదిత్వ [2]సద్వచోగౌరవంబుఁ
దలఁపుగలుగుట దక్షతయలఘుగుణము
లంద్రు [3]దూతకునియ్యెడు నార్యజనులు.

380. క. మొన [1]దీర్చువెరవు [2]యంత్రము
లనేకము లొనర్చు నేర్పు నాయుధములవి
న్ననువును బోటులకర్జం
బును సేనాపతికి నైజములు గావలయున్.

381. క. తనయులనైనను నమ్మిన
జనపతి సిరి గోలుపోవుఁ జతురతమై న
మ్మినవాఁడపోలె నమ్మక
యునికి సకలజనులయెడల [1]నురవై యుండున్.

---

376. 1. మెయినినడపు - వీ.

378. 1. పలుకులకు - ప; పల్కుట - తిమ్మ. శ. ష. 2. జంపుట - తి. మరికొన్ని ప్రతులు. 3. మునకు ధువమనిరార్యుల్ - కొన్నిప్రతులు.

379. 1. వాక్యములకు - పెక్కుప్రతులు. 2. సత్పథ - ఇ. ఊ. ఎ; చోదిత - ప. 3. దూతకుఁదలఁపంగనార్య -శ'

380. 1. లేర్చు - స; వేర్చు - ఎ. 2. యత్నము - ఈ.

381. 1. నొరపై - అ.

382. తే. అనిన విని పాండవాగ్రజుం డనఘ పురము
భంగి యెట్లైన మేలు సెప్పంగవలయు
[1]ననుడు నమ్మహీవిభునకు ననిమిషాప
గాతనూభవుఁ డిట్లనుఁ బ్రీతితోడ.

383. సీ. పరపులోఁతును గలపరిఘతోఁ బొడవును
ఘనమును[1] నగు[2]కోట గలిగి తగిన
వాకిళ్లు బలుపుఁ గావలి [3]నొప్ప రమ్యగృ
హవ్రాతములు గొమరారువీథు
లందంబు[4]లగు మేటి[5]యంగళ్ల నెల్లవ
స్తువులను శోభిల్ల సుజనబహుళ
మై ధాన్యములును ఘృతాదిరసద్రవ్య
ములును [6]నానాయంత్రములును బహువి
ధాయుధములు బిరుదు లగు యోధులును బండి
తులు [7]విలాసినులును దూతముఖ్య
పరిజనములు నెఱయఁ బరమోత్సవంబులు
[8]మెఱయఁ బురము [9]చెలువు మిగుల వలయు.

384. ఆ. అట్టి[1]పురవరంబునందు రత్నస్వర్ణ
ముఖములగు పదార్థములకు బంధు
తతికిఁ బతిసు రక్షితస్థితి సేయువాఁ
డధిప వినుము భూమి యరయు తెఱఁగు.

385. వ. అనిపలికి మఱియు.

---

382. 1. ననవుడునమ్మహీ - ఈ.

383. 1. నఁగల - ఉ; నుగల - ఊ. 2. కోటయుగలిమిలెస్స - ఈ. 3. యొప్ప - ఆ. ఊ. వీ 4. లుగ - వీ; గను - బ. 5. యంగడులెల్ల - ఒ. ఘ ప. 6. మహాయంత్రములును. జలాంతరములును, అనియు పాఠములు. 7. విధాయకులు - అ. 8. వెలయ - బ. 9. సెలువు - ఆ. ట.

384. 1. పురమునందునఖిలరత్న - బ. వీ.

386. క. స్థలముఖ్యము లయ్యెడు పే
ర్కలయూళ్లుల నెల్ల వెరపు గలిగిన విశ్వా
సులఁ బ్రభుతయిచ్చి భూపతి
నిలుపవలయు వర్ణరక్షణీయత వెలయన్.

387. క. చోరులచేఁ జెడకుండం
గ్రూరులచేఁ జావకుండఁ గువలయజనులన్
జారులచేఁ బడకుండ ధ
రారమణుఁడు నేర్పు గలిగి రక్షింపఁ దగున్.

388. క. [1]అవుబేహారముఁ గృషియు
న్నవరణలును బసులసొంపు[2]నన యట్లగుటన్
భువిఁ బసులుగలుగు కాఁపుల
నవనీశుఁడు గన్నప్రజలయ ట్లరయఁదగున్.

389. క. అరి మిగులఁగొనుట గ్రేపులఁ
బొరిమాలం బిదికినట్ల భూవర కదుపున్
వెరవునఁ [1]బెనిచినయట్టగు
నరపతి ప్రజచేత నప్పనము దగఁ గొనినన్.

-:బండారంబు వృద్ధిసేయుతెఱంగు భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట:-

సం. 12-89-1

390. వ. అనిన విని పాండవాగ్రంజుండు బండారంబు గలిగించు వెర వెట్టిది తెలుపు
మని యడిగిన నాపగాతనయుం డతని కిట్లనియె

391. క. విను కర్షకులును వణిజులు
ననఘా గోరక్షకులు ధరాధీశునకున్

---

388. 1. వ్యవహారంబు (ను) లుఁగృషియు - కొన్నిప్రతులు. 2. సరియట్లగుబన్ -, స (చ) నఁబెంపగుటన్ -, ననపెంపగుటన్ - అనియుపాఠములు.

389. 1. బిదికిన - ఎ.

ధన [1]మొడఁగూడెడు చోటుల
ననేకవిధములకు [2]నెల్ల నాద్యస్థలముల్.

392. తే. ధనములకు ధాన్యములకు [1]నుత్పత్తి[2]తలము
లయినవాని కించుకయును హానిగాక
యుండఁ దనకును [3]బండార మెదవఁ దగు ను
పార్జనము సేయవలయు భూపాలకుండు.

393. క. పుల గూనల దిను చందము
గలిగిన నంతటన నిలుచుఁగాక ధనంబుల్
గలుగునె మీఁదం గావున
జలగ దిగిచినట్లు గొనఁగ జను నిల సొమ్ముల్.

394. క. అరయుటఁ బ్రజ[1]వర్ధింపఁగ
నరి [2]యేఁటఁ గ్రమప్రవృద్ధ మౌనట్టులుగా
నరపతికిఁ గొనఁగవచ్చు
న్వైరవులఁ బెంపఁగఁ జాల [3]నెఱయు ధనంబుల్.

395. క. దమియింపఁ దగినవార
సమయమున[1] దమించి వారిసంపదలు మహీ
రమణుండు దనదుబండా
రముగా సమకూర్చు [2]జనము రాగిల్లంగన్.

396. క. ఆపనికిఁ గీడు రోయుచు
భూపాలుఁడు ధనము గలుగుపురుషులసిరిఁ దాఁ
జూపోపక కొనఁదగదు ద
యాపరుఁడై పెంపవలయు నఖిలజనముల్.

---

391. 1. మెలఁగూడెడి - ఉ; మొనగూడెడిదు - ఏ. బ. 2. నెలవులాన్య - ఈ.

392. 1. సంతతితలంబు - బ. 2. స్థలములైన - ఇ. ఊ. ట. 3. భండార - న. ల.

394. 1. వర్ధిల్లఁగ - వీ. శ. ష. 2. యేఁటేఁట గ్రమవృద్ధి యౌనట్టులుగా - వీ; యేఁటేఁటఁ గ్రమవృద్ధియౌనట్లును - బ; యేఁటేఁటఁ బ్రవృద్ధమగునట్టులుగా అ. న. 3. వెలయు - అ. ఎ. ఐ. ల.

395. 1. దలమించి -, దలపించి - అనియు పాఠములు. 2. జగము - పెక్కుప్రతులు.

397. క. ప్రభువుల నుపచారంబుల
విభుఁ డనురాగిల్లఁ జేసి [1]వెదగొనుఁ గాఁపుల్
సభయులు గాకుండ ధనం
బుభయజగత్సిద్ధి పొంటె నుర్వీనాథా.

398. క. ఆయతి కిమ్మెయిఁ గలుగును
పాయంబులు ధర్మమార్గ[1]ఫలితంబులు గాఁ
జేయుటయు మేలు నృపతికి
మాయాకృతినిపుణుఁడగుట మతి గాదుసుమీ.

399. క. ధనము [1]సవరించినఁ బ్రయో
జనమేమి యపాత్రములకుఁ జల్లి చెఱుచునే
ని నరేంద్రముఖ్య వ్యయములు
విను రక్షయ సిరికిఁ బాత్రవిషయము లైనన్.

400. వ. ఈభంగియైనం గోశమిత్త్రరాష్ట్రబలంబులు వృద్ధిఁబొందు నీవిట్టి తెఱంగు వాఁడవై ప్రజల రక్షింపుము రణంబుల కలయక విరోధుల వధియింపుము [1]మఖంబు లొనరింపుము దరిద్రులైన ధరణీసురాదిసాధుల నరసి కుటుంబ రక్షణంబుసేయుము మాంధాతృనకు నాంగిరసుండగు [2]నుతథ్యుండు సెప్పిన హితవాక్యంబు లుపన్యసించెద నాకర్ణింపుము.

---

397. 1. వెదకుచుఁగాఁపుల్ – కొన్నిప్రతులు; వెడగొను, వెదకుం – న. న.

398. 1. పథితమ్ములగా – ఉ; పథికంబులుగా – ల.

399. 1. ఘటించుటకు – ఎ.

400. 1. మఘంబు – అ. ఈ. ఊ. ఎ. బ. 2. నాచార్యుండు –, చ్యవనుండు –, శైబ్యుండు – అనియు పాఠములు. గమనిక : - యాంగిరాఃక్షత్రధర్మాన్ ఉచథ్యో బహ్మవిత్తమః' (పి. పి. యస్. శాస్త్రిప్రతి. 12-84-1) అను మూలపాఠమునను సరించి ఉచథ్యుఁడనియే యీపేరు యుక్తమగుచున్నది.

-: మాంధాతృన కుతథ్యుఁడు సెప్పిన హితవాక్యములప్రకారము :-

సం. 12-91-1

401. తే. భూతవృద్ధులు ధనలాభములును గలుగు
ధర్మమునను రాజనువాఁడు ధర్మరక్ష
కై జనించెను గావున నతఁడరోష
కాముఁడై ధర్మనిరతుండుగాఁగ వలయు.

402. క. విను ధర్మమునకు బ్రాహ్మణ
జనము జననదేశమగుట జనపతి భక్తిం
గొనియాడి యసూయావ
ర్జనుఁడై తగు విప్రకోటి సంభావింపన్.

403. చ. అనమిషులుం విభీతులగునట్టి[1]పదంబునఁ బేర్చి ముం విరో
చనతనయుండు భూమిసురజాతిసువృత్తి [2]కసూయచేసి నె
ట్టన సిరిఁబాయడే [3]బలిదృఢంబగు భక్తివిశేష [4]మూఁదఁగా
ననఘ యతండు దాఁబిదప నవ్యయసౌఖ్యవిభూతి [5]నొందఁడే.

404. ఆ. ధర్మమునకు సిరికిఁ దగ జనించినయది
దర్ప మనిమిషులు నుదాత్తమునులు
నైన నగ్గుణమున నూనినఁ జెడుదురు
దాని గెలువ వలయు ధరణిపునకు.

405. మ. పర[1]నారీగమనాదిదోషములు భూపాలుండు [2]సేయంగ, ద
ద్ధరకుం వర్షములేక యుండుఁ బ్రజకుం దైన్యంబు వాటిల్లుఁ బె
క్కురుజల్ పైకొను నెందునుం [3]గలయ నుక్కుం దేజముం [4]దక్కును
ద్ధురసైన్యంబుల శత్రు లొత్తుదురు బంధుశ్రేణికిం జేటగున్.

---

403. 1. బలంబున - బ; 2. నసూయ - అ. ఐ. క. బ. ల. శ. ష. 3. పరి - న. 4. మూఁతఁగా - వీ. ష; మందఁగా - బ. 5 బొందఁడే - అ. ఉ. ణ; నందడే - ఔ. ల.

405. 1. దారాగమనాది - న 2 గావింపఁద - బ; నేయంగన - అ. వీ. శ. ష. 3. జయమునక్కుం క.బ ; దప్పును - ఈ.

406. క. కాని[1]చెయిదములు సేయక
నూనపుధర్మమున నడుచు నుర్వీశుఁడు సం
తానము బంధులుఁ బ్రజయును
దానును సేనలును శుభము దలకొనఁ [2]బేర్చున్

407. వ. అని యిట్లు సెప్పినవాక్యంబులం [1]దెలివొంది ధర్మతత్పరుండై మాంధాతృండు మహావిభూతిం బొందినెగడె నీవును నట్లనెగడు మనిన ధర్మతనయుఁడు ధర్మంబున నెగడ దొరకొనుట యెట్టిభంగింగలుగు ననియడుగుటయు నతనితో నక్కురుపితామహుండు దొల్లి కౌసల్యుండగు [2]వసుమనుండనురాజు వామదేవమహాముని నిట్లయడిగిన నతండతనికి నుపదేశించిన తెఱంగెఱింగించెద వినుమని యిట్లనియె.

-:వసుమనుం డనురాజునకు వామదేవుండు సెప్పిన ధర్మప్రకారము:-

సం. 12_93_1

408. ఆ. అర్థసిద్ధికంటె నరయ నెక్కుడు ధర్మ
సిద్ధి దాన సకలసిద్ధులును బ్ర
శస్తభంగిఁ[1]జేరు శాశ్వతకీర్తియు
సంభవించుఁ గలుగు సద్గతియును.

409. క. ధనమునకై ధర్మముదెస
ననాదరము సేసె నేని నాన్నృపతికి న
ద్ధనమును జెడు దుర్యశముం
బనుగొనుఁ దుది దుర్గతియును బాటిలుననఘా.

410. క. లాభంబు ధర్మముఖ్యము
గా భరపడి [1]మార్గశుద్ధిగనుఁగొని కైకో
లా భూవరునకు నిహపర
శోభనములు సేఁత చెప్పు శ్రుతివాక్యంబుల్.

406, 1. తెఱంగులుసేయక - అ. 2. జేయున్, నేర్చున్ - అనియు పాఠములు.
407. 1. దనివొంది - న. 2. వసుమనస్సను - కొన్నిప్రతులు.
408. 1. జేసి - ఉ. గ. ణ; గలుగు - న.
410. 1. మార్గమునమునుగైకొని - క.

411. క. ధర్మప్రవృత్తి యయ్యును
ధర్మము నాకింతకంటెఁ ద త్తద్విధులం
బేర్మిం [1]బొరయవలయు నను
ధార్మికతాతృష్ణ నత్యుదాత్తుఁడు వొందున్.

412. వ. అని తనవచనంబులం దెలివొందిన వసుమనుం డనురాజుతో వామదేవుండు రాజ్యతంత్రంబునకెల్ల నాధారభూతంబులగు సామదానభేదదండంబులం బ్రయోగించు తెఱంగెఱింగించెద నాకర్ణింపు మని యిట్లనియె.

413. క. మూలబలము సంతుష్టం
బై లాలిత మగుచు నున్న యప్పు డసదుఁ జో
టాలోకించి నడవ భూ
పాలకునకు దండ[1]మతిశుభం బొనరించున్.

414. చ. సమరము సాహసం బధికసంపద లమ్మెయిఁ దెచ్చికోలు ప
థ్యమె రిపు లేల కల్గుదు రహంకృతి పెంపును నుత్కటంపుఁ గో
పము మగిడింపఁ జాలు నరపాలునకట్లగుటన్ హితంబు సా
మము దనయంతవాఁడయిన మానవనాథునెడన్ మహీశ్వరా.

415. క. తనభటులు గలఁగినప్పుడు
ధనమిచ్చి విరోధి నల్పతరునై నను శాం
తునిఁ జేయవలయు దానము
నన యధికునిఁ దేర్చుటురవు నరపతి కెపుడున్.

416. తే. ఆయుపాయముల్ [1]మూఁటికి ననువుగాని
యట్టి పగతునియెడ [2]భేదమాచ రింప
వలయు రంధ్రముల్ దగవేచు [3]వలనుగలిగి
తత్పరతఁ జేయఁజాలు సాధకులఁబనిచి.

417. వ. శుక్రమతంబునం బంచమోపాయంబైన యుపేక్ష వర్తిల్లు దానిం బ్రయోగించు భంగియుం జెప్పెద.

---

411. 1. బొరయఁగవలయునుధార్మిక - ల.
413. 1 మతిశుభంబులొనర్చున్ - కొన్నిప్రతులు.
416. 1. నాఁటికి - ల. 2. వైర - బ. 3. వైవు - స.

418. మ. కలహంబుల్ [1]దమలోనఁ జేసిన నుపేక్షానైపుణం బొప్ప శ
త్రులఁ జూడందగు భూతదానవులపోరుం జూచినట్లెమ్మెయి
న్మ్మలు ముంటందగఁ బుచ్చుభంగి గలుగున్భూనాథ కీడైనమం
త్రులయేపున్ విభుఁడిట్లమాపునది నేర్పుం బెంపుఁ బొల్పారఁగన్.

419. వ. అని యత్తెఱంగున వామదేవుండు సెప్పిన హితవచనంబులు వాటించి కోసల
పతి భాసమానుండయ్యె నీవును నట్లవర్తిల్లి వెలయుమనినఁ బాండవాగ్ర
జుండు సమరంబున శత్రుల జయించునప్పటిపాడి యెట్లుండు ననుటయు
భీష్ముం డతని కిట్లనియె

-:ధర్మజునకు భీష్ముండు సమరంబున పాడి దెల్పుట:-

సం. 12-96-6

420. సీ. పగవాఁడు బలములఁ బన్నిత్రోచినఁ దాను
సబలుఁడై యొంటిమై సంగరంబు
గోరిన నమ్మెయి గొనకొని మాయలో
నర్చిన మాయలఁ బేర్చి గెలుపు
గొనునది వెన్నిచ్చినను బ్రమాదంబునం
బడినను గైదువుభగ్నమైన
శరణన్నమ్రొక్కినఁ [1]దురగాళియెడలిన
నొరుతోడఁ బోరుచునున్న నెట్టి

ఆ. పగతునైనఁ జంపఁదగ దధర్మంబునఁ
జంపుకంటె ధర్మసమర కేలిఁ
జావు మేలు రాజు శయ్యఁజచ్చుట గొఱ
గాదు [2]గాన యోడఁగాదు పోర.

421. క. విను [1]చిల్ల యిడిన యాయుధ
మును [2]విషలిప్తమగుశస్త్రమును నెట్టియమి

---

418. 1. మదిలోనఁజేయుట - ల; దమలోనొనర్చిన - డ; దమలోనఁగల్గిన - అ.
420. 1. దురగాదులెఱలిన - అ. న. వీ. 2. గాననోడఁ - వీ శ; గాననొందు-ల.
421. 1. చిల్లమిడిన - శర. 2. విషపరిలిప్తశస్త్ర - అ న. ప బ. ల

త్రునిపైనైనఁ బ్రయోగిం
చినవరపతి నరకమున వసించు నృపాలా.

422. క. తనకుందోడ్పడి యనినొ
చ్చినవానిం గాంచి కడఁగి చేష్టింపక యు
న్నవరేంద్రుఁ బొందు పాపం
బునకుఁ గొలఁది గలదె [1]భరతపుంగవతలఁపన్.

423. వ. అనిచెప్పి వెండియు.

424. చ. అరిపయిఁబోయి వానిపుర మగ్గలికం జెఱుపం[1]గఁ దద్ధరం
బరఁగుప్రజం జలంబుమెయి బాధలఁ బెట్టు టధర్మ మట్టిని
ష్ఠురత యొనర్చు టప్పటికిఁ జూడఁగ మానఁగ రాదయేని భూ
సురగృహ దేవగేహములచూఱ నవశ్యము మాన్చుటొప్పగున్.

425. వ. అనినవిని యజాతశత్రుండు రాజధర్మంబుకంటె బాపకర్మంబులేదు పొమ్మని పలికి యిట్లేని రాజున కెట్లును నధోగతి వాటిల్లుఁగదే యనుటయు నాప గా తనయుం డిట్లనియె.

426. క. శరణాగతుఁగాచియు నని
నరిపోటులఁ బడ్డఁ దెచ్చి యరసియు ధరణీ
సురులం బ్రోచియు నానా
ధ్వరములు సేసియును రాజుదలుఁగు దురితముల్.

427. క. అనవిని యమ్మను జేశ్వరుఁ
డని [1]ననివర్తులయి శౌర్య మభినుతి కెక్కం
దనువుఁ దొఱంగినవారికి
ననఘా యెబ్భంగిలోక [2]మగునని యడిగెన్.

---

422. 1. ధర్మపుంగవ - ప.

424. 1. దగన్ ధరన్ - పెక్కుప్రతులు.

427. 1. సమవర్తులయి - న. 2. మనియడుగుటయున్ - బ.

428. వ. అడుగుటయు నమ్మహీకాంతునితో శాంతనవుండు శక్రాంబరీషసంవాదంబు చెప్పెద దాన నీయడిగినయది దేటపడునని యిట్లనియె.

-: ఇంద్రాంబరీష సంవాదప్రకారము :-

సం. 12 - 99 - 1.

429. సీ. అంబరీషుండు [1]నానాధ్వరంబులు సేసి
కడచని వాసవుకడకు నేఁగి
యచట నుజ్జ్వల విమానారూఢుఁడును మనో
హారి సంక్రీడనోదారచరితుఁ
డునునై వెలిఁగెడు తనదుబంటు సుదేవుఁ
డనువానిఁ జూచి యయ్యనిమిషేంద్రు
తోడ మదీయ భృత్యుఁడు వీఁడు క్రతుముఖ్య
కర్మముల్ సేయఁ డెక్కారణమున
తే. నసఘ నాకంబుఁ గడుఁబేర్చియునికి గలిగె
[2]ననుడు నాజిష్ణుఁ డిమ్మహాత్ముని తెఱంగు
సెప్పఁ [3]జిట్టలు వినఁగ వాంఛించితేని
వినుము చెప్పెదనని యిట్టులనియెఁ బ్రీతి

430. వ. శతశృంగుం డనియెడు దానవునితనూజులు సదముండును విదముండును దముండును ననియెడు వారలు.

431. శా. బాహా[1]గర్వము సూపఁగోరి పటుదర్పంబొప్ప నుగ్రాహవో
త్సాహం బూర్జితభంగి[2]గా భయదఘోషస్ఫీతనానావిధ
వ్యూహంబుల్ ధరణీప్రకంపనములై యుద్దామసర్వాంగస
న్నాహత్వంబునఁ బేర్చి తోడనడవ న్సంరంభశుంభద్గతిన్.

432. ఉ. మంచి[1]మగండవైన నినుమార్కొనువారయి దాడివెట్టి యొ
క్కించుకశంకలేక ప్రజయెల్లను బిగ్గిలముట్టి యర్థముల్

---

429. 1. మహాధర్వంబులు - ల. 2. ననిననాయింద్రుఁడమ్మహా - న. 3. జేష్టలు - అ.
431. 1. దర్పము - ఔ. ప. 2. రాభయద - ఉ; గాఁగభయఘోష - ట.
432. 1. సుగంధమైన - న.

గొంచు ధరిత్రిగై కొనుటకుం గన లగ్గలమొంది యీతనిం
బంచితి సైన్యయుక్తముగఁ బార్థివ [2]యిట్లని పల్కి తత్తఱిన్.

433. మ. పసగఁ వేచని దోర్బలంబున రణప్రావీణ్యముం [1]జూపి నీ
వసురానీకముఁ ద్రుంచి భూప్రజలకుఁ హర్షంబు [2]గావించి రా
కసుమీ రాక జయంబులేక ప్రజ దుఃఖంబొందఁగారాక నీ
యసువర్గంబుల పోకగా నెఱుఁగు పెక్కాడంగ నింకేటికిన్.

434. మహాస్రగ్ధర.

అనినఁ సంగ్రామకేళీవ్యసనరసికుఁడై యట్లకాకంచు నిఁ వీ
డ్కొనిని యీతండేఁగి [1]తానప్పు దనుజతతి యాటోపముఁ గూఢచారుం
డనుదృష్టింజూచి తానిట్లను మనమున సైన్యంబుచేటేల శత్రుం
గొననీనేలా పురారిం గొలుతు నతనికిం గోసి యిత్తుఁ శిరంబున్.

435. మ. అని [1]నిశ్చాయకుఁడై రణం బుడిగి సైన్యం బంతయుం గ్రమ్మఱం
జనఁగాఁ జేసి పరేతభూమికి దృఢోత్సాహంబునం బోయి శం
భునిఁ జిత్తంబునసిల్పి వాలును గళంబుం గూర్చినఁ సత్కృపా
ఘనుఁ డద్దేవుఁడు ముందటఁ నిలిచి ఖడ్గంబుం దొలంగించుచుఁ.

436. మ. చనునే సాహస మిట్లుసేయ నిది [1]కర్జంబే కతంబేమి యి
ప్పని కన్నంగని చక్కఁ[2]జాఁగి ధరయుఁ ఫాలంబునుం బొంద వం
దనముంజేసి యితండు నీపలుకులున్ దై తేయులందాఁక నొ
ల్లనివాఁడైన తెఱంగుఁ జెప్పె శివునుల్లం బార్ద్రితం బొందఁగన్.

437. ఉ. ఆపరమేశ్వరుం డితని కప్పుడు [1]దివ్యరథోత్తమంబునుం
జాపము నస్త్రకోటియుఁ బ్రసన్నతనిచ్చి రణంబునందు నీ

---

2. యీతనిఁబల్కి - ఉ. ఓ.

433. 1. దోఁప - పెక్కుపఱులు. 2. వాటించి - ల. శ. ష.

434. 1. యవ్వీడునుదనుజుల - అని పాఠములు.

435. 1. తానిశ్చయుఁడై - ఉ గ. ణ.

436. 1. గర్జంబేమిటంగాదు - ఘ. 2. సాగిలిపరన్ - ల. ష.

437. 1. మెచ్చి మహారథంబునన్ - ఇ. ఊ; రథ్యయుఁగంటకంబునుం - క.

యేపున కోర్వ దేవతలకేనియు దైత్యులకేని రాదు పొ
మ్మే[2]పగఱేని గెల్వుము మహిం జరణం బిడకుండు మాజిలోన్.

438. మ. అని వీడ్కొల్పిన నీతఁ డుబ్బుమదిఁ బొంగారంగఁ దేరెక్కి వే
చని దైత్యధ్వజినీప్రతాపమహిమోత్సాహంబులం జీరికిం
గొన కుగ్రోద్ధతిఁ దాఁకి పీనుఁగులపెంగుప్పల్ గొనంజేసె న
[1]య్యనిఁబైఁ ద్రోచిన నిద్దఱం దునిమె దైత్యాధీశులన్ ప్రేల్మడిన్.

439. వ. ఇవ్విధంబున సదముండును దముండునుం బడినంగని కోపోద్దీపితుండై.

440. స్రగ్ధర.

వీరోదారోగ్రలీలన్ విదముఁడు సమరోర్విన్ [1]బలోల్లాస మొప్పం
జేరెన్ బాహాసముల్లాసిత[2]ఘనరుచిరాసిప్రభా[3]భాసురుండై
యారక్షోనాథుపైఁ బేరలుక మఱపుఁ జేయంగ నీతండు డిగ్గెం
దే రుద్యత్ఖడ్గ[4]దీప్తుల్ దెసలనిగుడ దైతేయవీరుల్ చలింపన్.

441. వ. ఇట్లు విధాతృవశంబునఁ బాదచారియై.

442. మ. దనుజుందాఁకి కృపాణఖేలనము చిత్రంబై వెలుంగొందఁ ద
త్తనుసంఛేదనకేలిసల్ప నతఁడుం దన్నుం బటుప్రస్ఫుర
ద్ఘనకౌక్షేయకధారఁ జీరఁబడియెం దానాతనిం గూల్చెఁ ద
క్కిన దైత్యావలి విచ్చె నల్గడఁ బరిక్షీణోద్యమత్వంబునన్.

443. వ. ఇట్లు నిశ్శేషంబుగాఁ బరవీరులం బరిమార్చిన నీరాజ్యంబు పూజ్యంబై
వెలసె భూప్రజయుం బ్రమోదంబు నొందె నిత్తెఱంగున నీసుదేవుండు
సుకృతవంతుండై [1]యింతటిపదంబున కర్హుండయ్యెనే[2]యజ్ఞంబులును
సంగ్రామయజ్ఞంబునకు సదృశంబులుగావు వినుము వీరమస్తక[3]రాశి[4]వేదికగాఁ

---

2. పగఱైన–,పగవారి – అనియు పాఠములు.

438. 1. యనిపైఁ దోఁచిన యిద్దఱం వీ. సు; యనిపైఁ దోఁచినయందఱ – ష.

440. 1. బటూల్లాస – ఇ. క. గ. ల. ఓ. సిత – కొన్నిప్రతులు. 3. భాసితుండై – పెక్కుప్రతులు. 4. రోచుల్ – అ.

443. 1. ఉత్తమ – ఖ. బ. 2. జయంబులును – ఐ; 3. రాజి – అ. క. 4. వేదిగా – పెక్కుప్రతులు.

గృపాణబాణాదిసాధనంబులు [5]సమిత్రుస్రుక్స్రువంబులుగా శోణితంబాజ్యం బుగా మాంసంబు పురోడాశంబుగా వీరవ్రతదీక్షితుండు సమరాధ్వరంబుసలిపి రుధిరజలపూరయు మస్తిష్కకర్దమయుఁ గేశశైవాలయు నాంత్రఫేనయు భేరీమండూకయు హేతిమీనయు గజకళేబరపులినయునగు సమరపుణ్యానది నవభృథస్నానంబు సేసి మదీయలోకంబున సుశ్లోకుండై నిత్యస్థితి నత్యుదాత్త పదవిం బ్రవర్తిల్లుఁ బుణ్యతముండగుటకుం దనువుదొఱంగ వలయునని లేదు తెగువతోడి [6]యని వర్తనగతియ చాలు నిట్టిది రణాచరణప్రభావం బేనును బ్రబలదై తేయ[7]వ్రాత[8]శాసనసుకృతంబునం గాదె యీదేవేంద్రత్వంబు నొందితి నని పలికిన నంబరీషుండు సమరశూరులసమధికపుణ్యత్వంబు దెలిసి సంభావించెనని చెప్పి దేవవ్రతుండు వెండియు.

-: సమరానివర్తనంబు వలని ఫలము :-

సం. 12-3-1

444. క. జనకుఁడు [1]ప్రతర్దనునకుం
దనకును రణమైన యపుడు తనయోధులకున్
విను నాకంబును నరకముఁ
గనుఁగొనుఁ డని చూపి చెప్పెఁ గౌరవ[2]ముఖ్యా.

445. తే. పుణ్య[1]తమము భోగాస్పదంబును మనోహ
రాంగనాజనబహులంబు నైనయది ర
ణంబు బిరుదులై చేసిన నరులనెలవు
[2]దూరఁ బందలచోటిది దుఃఖమయము.

446. వ. అని తనమాహాత్మ్యంబునం జూప నోపిన యుభయస్థలంబులుం జూపం జూచి యేచి యవ్వీరులు దెంపు వొంపిరివోవం దఱియ [1]నుఱికి వైరుల జయించిరి

---

5. సమిత్కుశస్రుక్స్రువంబులుగా -, సుక్స్రువ బుగా - అనియు పాఠములు.
6. నియత వర్తనగతియ - ల. 7. ఘాతసుకృంతంబున - అ. 8. ఘాతన -, శాసన -, ప్రవర్తన -, ప (పా) తన - అనియు పాఠములు.

444. 1. ప్రవర్ధనునకుం - కొన్నిప్రతులు. 2. నాథా - పెక్కుప్రతులు.

445. 1. తరము - ఐ. డ. ణ . 2. దురముపందలతోటిది - కొన్నిప్రతులు.

446. 1. నుఱికియవ్వీరులు - కొన్నిప్రతులు.

సమరంబు తెగువ దీప్తలక్ష్మీం గరం బొనర్చుఁ బుణ్యాతమలోకంబు లిచ్చుం గావున శూరుం డధికపుణ్యోదారుం డని యిట్లు దేవవ్రతుండు ధర్మ[2]శూరునకు సమరానివర్తన జనవిశేషం బెఱింగించె నని చెప్పిన విని యటమీఁద వారల సంప్రశ్నోత్తరంబులు [3]ప్రవర్తిల్లినవిధంబులు [4]వినుపింపు మనుటయు.

447. మ. [1]పరమాయుః [2]పరమార్థ సిద్ధి [3]పరమ ప్రావీణ్య సంపాదనా
దర సంభావిత భక్తలోక నిగమాంత స్ఫీతహార్మ్యగ్రసం
చరణప్రౌఢమయూర చిత్రమహిమా [4]సర్వాత్మవిజ్ఞాన సం
పరిపాకప్రకటాకృతీ శమ[5]దమోద్భావాహితస్వీకృతీ.

448. క. యమనియమాద్యష్టాంగ
క్రమాభ్యసననిర్మథిత వికారసుచేతః
కమలామోదమయాత్మా
[1]సమతారాహిత్య [2]శస్య సర్వనమస్యా.

449. మాలిని. సమధికనిర[1]వద్య స్వైరనిత్యప్రభుత్వా
విమల[2]మహిమ [3]హేలావిర్భవత్సర్వ[4]సత్త్వా
నమదమలిన[5]చిత్తోన్నత్య దివ్యన్మహత్త్వా
దమమహితతపస్సద్భావసంవేద్యతత్త్వా.

గద్యము—ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధన విరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన [1]శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

---

2. సూను - పెక్కుప్రతులు; నందనునకు - ఎ. 3. ప్రవర్తించిన - పెక్కు ప్రతులు.
4. వివరింపు - పెక్కుప్రతులు.

447. 1. పరమాయాపరమార్థ - ఇ. 2. పరిమాణ - ఐ.;పరిపూర్ణ - శ. ష. 3. సువిధ - ఐం
4. సర్వార్థ - అ. త. వీ. శ. ష. బ. 5. దమాభావాహిత - గ.

448. 1. సమాన - పెక్కుప్రతులు. 2. వశ్య,సర్వ,సస్య అనియు పాఠములు.

449. 1. వద్యా - ఈ. ఉ. ఖ. డ. శ. 2. మహిత - ఆ. క. శ. 3. శాలీ - ఔ. 4 సత్యా, పాలా - అనియుపాఠములు. 5. చిత్తోన్మత్త - అ. త. ద.

450. 1 శ్రీ మహాభారతంబున - పెక్కుప్రతులలో లేదు.

శ్రీమదాంధ్ర మహాభారతము

శాంతిపర్వము - తృతీయాశ్వాసము

—x—x—

శ్రీధుర్యకరణసమ్య
గ్రోబధాత్మవిహరణదివిజ[1]పూజ్యచరణయా
రాధకభరణనిరాధి
వ్యాధికరణసౌమ్యకిరణహరిహరనాథా.

- కాలనిరూపణాదులగు రణోపాయంబుల ప్రకారము:-

సం. 12_101_2

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు శూరులు పుణ్యతమ పురుషు [1]లని విని కుంతీనందనాగ్రజుండు గంగానందనునితోఁ గాల నిరూపణాదు లగురణోపాయంబు లెఱింగింపు మనుటయు నతండు భరితా దరుండై.

3. సీ. [1]వానయు [2]సీతును వర్జించి మండువే
సవి గాకమున్న సస్యములపంట
లొదవెడుతటి [3]నెత్తునది శత్రుపయిఁ బూరి
గట్టియల్ నీళ్లులుఁ గలుగు తెరువు
గాఁజూచి నడచుట కర్జంబు సిడములుఁ
గంకటంబులును బల్కలును విండ్లు

---

1. 1. పూజితచరణా - అ. ఆ. ఉ. ణ. త. శ
2. 1. లగుటవిని - పెక్కుప్రతులు
3. 1. ఇచ్చట మూలము 'చైత్ర్యాం వా మార్గశీర్ష్యాం వా సేనాయోగః ప్రశస్యతే' 12-100-10 చిత్రశాలాప్రతి. 2. శీతంబు - కొన్నిప్రతులు 3. బోవునది - పెక్కుప్రతులు.

మొదలగునాయుధంబులు రథగజహయం
బులసవరణలునపూర్వభంగి
తే. నొప్పి యరి[4]భీకరంబులై యుండవలయు
శంకకాహళపటహనిస్సాణముఖము
లైనతూర్యముల్ మంచివియైన లెస్స
యధిప విడిదల సమతలమగుట మేలు.

4. క. చరులఁ బనిచి యరుల తెఱం
గరయుచు వారెదురు నడచునట్టి [1]దయిన [2]దె
ప్పరపుందెరువున డప్పిం
బొరసినయెడ విడియుచోటఁ బొడుచు టురవగున్.

5. ఆ. నిదుర పోవుచోట నీరు[1]దవై వడఁ
బడినయెడను [2]గూడు [3]దడసి సొలసి
నపుడుఁ జెదరి యున్న యవసరమునఁ బగ
వారిఁ [4]బొడిచి చెఱుపవలయు నధిప.

6. సీ. చెట్టును [1]ఱాయియు మిట్టయుఁ బల్లంబుఁ
[2]గలిగినచోటు గాల్బలమునేల
వినుము నీళ్లును రొంపియును లేక సమవిశా
లము నైనచోటు గుఱ్ఱములనేల
కమ్మి గ్రుంగక [3]గదుగదుప రొంపులు గలు
గమి నొప్పుచోటు రథములనేల
యెడనెడ మ్రాఁకులు మడువులుఁ గలచోటు
కురునాథ యెఱుఁగుము కరులనేల

---

4. భీషణంబులై – మ. వీ. శ. ష.

4. 1. దెలి – ఎ. ణ. 2. దెప్పరమున నలసిన – ప

. 1. ద్రావెడుచోటఁగూడు తినెడుచోటఁ గొదిగి (కి). త. మ. వీ. శ. ష. – ఘ 2. చాలదడసి – ప 3. వలసి – ఘ. 4. బొదివి – అ. శ. ష 5. చాల – ప.

6. 1. ఱాయును – వా. కొన్నిప్రతులు; ఱాయియు – ష 2 గలుగని – మ. వీ. ష 3. కడకడప – వీ. ప; కరకడప – మ. శ. ష; గదగదప – ప.

ఆ. యేబలంబు దనకు నెక్కుడు గలిగె న
బ్బలమునేల పోరుగలను గాఁగ
నినుఁడు [4]పేతుగాలి వెనుకగా మొననడ
పించి పొడువ సంభవించు[5]జయము.

7. చ. పలకల[1]వార లగ్రమునఁ బన్నఁగ విందులవారిఘోటకం
బులఁ గరులఁ రథంబులను భూవర [2]వెన్వెనుకం గ్రమంబునఁ
నిలిపినఁ గూడి నిల్చినయనీకమునం గడుమంచియోధులం
గలయఁగ నెందు నయ్యయిప్రకారము వారల నిం[3]ల్ప బల్పగున్.

8. ఆ. [1]బంటు లుత్సహించి పగఱ పోయిరి పోయి
రంచుఁ గడఁగి బొబ్బలార్పు లెసఁగ
నతిరయమున [2]నడరునట్లుగ దొర సము
ద్ధతి యొనర్పవలయుఁ దాఁకుదలల.

9. వ. అనుటయుఁ గౌంతేయాగ్రజుండు శాంతనవునితో బంట్లెట్టివారు గావలయు
నని యడిగిన నతం డిటనియె.

10. తే. ఏనుఁగేనుంగుఁ బేర్చిన ట్లెసకమెసఁగు
నంగముల [1]సొంపుఁ బులికిని సింగమునకు
బుట్టినట్టియుగ్రతయును [2]గట్టిమెఱయ
వలనుఁ గలయోధవీరులు వలయుననికి.

11. వ. దేశవిశేషంబు లాకర్ణింపుము [1]గాంధారసింధుసౌవీరులు కఠారంబుల[2]సబళం
బులం బరిశ్రమంబు గలిగి బలశౌర్యసమగ్రులై సర్వసమరంబులకుఁ జాలి

---

4. శశియు - ఘ. డ. న. బ. 5. గెలుపు - కొన్నిప్రతులు.

7. 1 వారినగ్రమున - కొన్నిప్రతులు 2. వెన్కగ్రమ క్రమంబునం - మ. శ. ష.
3. ల్పజెల్వగున్ - ఈ ఐ; ల్పబట్టగున్ - ఆ. ఘ

8. 1. భటులు నుత్సహించి-కొన్నిప్రతులు, 2. గడగునట్లు నడచునట్లు-అని పాఠములు

10. 1. యొప్పు - ల. 2. గట్టిమెరయు వలను - మ. ల వీ. శ. ష; ఘారిబలమువలను - ఉ ఎ. ణ.

11. 1. ఇచ్చట మూలము "గాంధారాస్సింధుసౌ వీరానఖర ప్రాసయోధినః" 12_92_3 పి. పి. యస్ శాస్త్రిప్రతి 2. నఖరంబులు - మ. వా (1969).

యుండుదు రౌశీనరు లెల్లకైదువులకు నేర్చి సత్త్వవంతులై యుండుదురు ప్రాచ్యు లేనికకయ్యంబునకు [3]నేర్తురు కపటయోధులై యుండుదురు యవనులుఁ గాంభోజులును మథురచుట్లదేశంబులవారును గుఱ్ఱపుబవరంబులకు నలవడి యుండుదురు ఘూర్జరులు [4]బ్రద్దపరుల నడిదంబులం బరిణతులై యుండుదురు మాళవులు రథంబులు మొదలైన చతురంగబలంబుల సగరంబులం జతురులై యొక్కఁడొక్కండ పెక్కండ్రకైన నోర్చియుండుదురు గొందఱఁగొందఱ [5]నిర్దేశించితి మఱియు ననేకదేశంబులవారు వివిధప్రకారంబుల నుండుదు రయ్యెతెఱంగు లెఱింగి పెనంగించి జయంబు [6]గొనునది యనిన ధర్మనందనుండు జయించుసైన్యంబులం దోఁచులక్షణంబులు విన వలతు ననవుఁడు భీష్ముఁ డతని కిట్లనియె.

-: ధర్మజునకు భీష్ముఁడు శకునాపశకునములు దెలుపుట :-

సం. 12_103-2

12. క. సైనికులమనము లుత్సా
హోనూనము లగుచునుండు హాయ[1]హేషణముల్
వీనులకును సొగియించు గ
జానీకము లుబ్బ విజయమగు సైన్యమునన్.

13. క. మృగములుఁ బక్షులు ననులో
మగతిం జరియించు వెనుక మందానిలుఁ డిం
పుగ వచ్చి [1]మెలఁగుఁ గడుమే
లగుమాటలు వొడము గెలుచునట్టిబలమునన్.

---

3. నేర్చికపట - అ. మ. ల. వీ ష 4. పట్టిసంబుల నడిదంబుల - మ. వా (1969) వీ. ష 5. నుద్దేశించితి - పెక్కుప్రతులు. 6. గొనవలయు - కొన్నిప్రతులు

12. 1. హేషణముల్ - ఆ. డ. త. న. ప. బ. మ. ల. శ. ష; ఘోషణముల్ - వా

13. 1. పరగు - కొన్నిప్రతులు

14. క. [1]వెలదునెడఁ దెలివితో న
గ్నులు వలపల సుడియు శిఖలఁ గొమరగుఁ దూర్యం
బులు గంభీరధ్వనులం
జెలఁగును జయముగొనునట్టిసేనఁ గుమారా.

15. క. అని చెప్పి మఱియు నతఁడి
ట్లను [1]ముట్టినపగఱసొంపు నడఁచుట యొప్పుఁ
విను కయ్యమునకుఁ గాల్దీ
వినఁ బాటిలు దురిత మెట్టివిభునకు నైనన్.

16. క. [1]చెఱువునడు మవిసినను బెను
[2]వెఱమెకములు సెదరినను వివేకనిధీ యు
క్కఱి బహుళసైన్య మఱిముఱిఁ
బఱచిన నాఁగంగరాదు బలియుర కైనన్.

17. క. విను [1]కొందఱైనఁ గడుఁదెం
పున మార్కొని కడిమి మీఱి పొంగి యడరినఁ
మొన యెంతయైన విఱుగుం
జనునే కయ్యంబు వొడువ [2]శక్తులకైనన్.

---

14. 1. వెలలునెడ - ఎ. మ. వీ. శ. ష. స; వెలువడునెడ తెలివితో నగ్నులు - త. బ. ల - తృతీయావిభక్తి ప్రత్యయము హ్రస్వముగా నుండుట గమనింపదగినది. ఇచ్చట మూలము "ప్రసన్నభాః పావక ఊర్ధ్వరశ్మిః ప్రదక్షిణావర్త శిఖోవిధూమః" 12_99_3 పి. పి. యస్. శాస్త్రిప్రతి

15. 1. బుద్ధినవగఱ - ప. ల. పెక్కుప్రతులు (ఉపాయముతోనే శత్రువును జయింపవలెననుట)

16. 1. ఇచ్చట మూలము "భగ్నాఇత్యేవభజ్యంతే విద్వాంసో ఽపి నకారణం, ఉదారసారమహా తీరురు సంఘోపమా చమూః 12_102_19 చిత్రశాలాప్రతి. 2. పెరమృగములు - ఆ. ల (పెర = బృందమైన)

17. 1. కొందరు బెడగగు దెంపున - ఇ. ఊ; కొండలైన - త. ఇచ్చట మూలము "పరస్పరజ్ఞాః సంహృష్టాస్త్యక్తప్రాణాః సునిశ్చితాః అపిపంచాశతం శూరా నిఘ్నంతిపరవాహినీమ్" 12_102_20. చిత్రశాలాప్రతి 2. శత్రునకైనన్ - ఏ. క. మ. త. ల. వీ. శ. ష

18. క. ఉమ మేలగు నైన నతి
ఉమదైన్యముఁ దెచ్చు [1]నెదురు గర్వించినఁ గ
య్యము వొడిచి గెలిచి యరిశే
షమునెడ సదయుఁడమావిశదుఁ డగు టొప్పున్.

-: రాజు పగఱయెడ నుండవలయువిధము :-

సం. 12_104-2

19. వ. అనిన నప్పాండవోత్తముండు పుడమిఱేఁడు పగఱయెడ నెట్టివాఁడు గావలయు ననవుడు నాభూపతితో భీష్ముండు బృహస్పతి దివస్పతి కెఱిం గించిన తెఱం గుపదేశించెద నని యిట్లనియె.

20. చ. విను మరిఁ జంపనుం జెఱుప వేఁటఁ లెస్స ప్రతాపభాషణం
బున వెడ [1]నుల్లికుట్టులను బొంకుల వానిఁగలంగఁజేసి రేఁ
చినఁ దన[2]పూఁపు దప్పు [3]నఱ సేయనిచందము నమ్మియున్న చా
డ్పును మెఱయంగఁ బల్కుచుఁ గడుఁ మది నమ్మక యుండఁగాఁ దగున్.

21. చ. అరిపయి వీఁక నెత్తి చనునప్పుడుఁ దేనియ లుట్టునట్లుగా
నరపతి వానివారలు వినం బ్రియమాడుట మేలు పక్షిఁ దాఁ
దిరముగఁ జేయఁగా మృగముతేఁకువ వాపను వేఁటకాఁడు త
త్స్వరములు సూపి కాదె తుదిఁ జంపఁ దెగుం దనబారిఁ బాఱినన్.

22. ఉ. వేమఱు శత్రునిం బరిభవించుట రిత్తకు రిత్తవైరముం
దా మదిఁ బెట్టికోలు సుఖతంత్రము గాదు సుసంధికాలముఁ
సీమ దగంగ [1]రూపడఁగఁ జేయుటయుఁ వల దగ్గమైనవాఁ
డేమెయి నైన వధ్యుఁడను నిట్టి వినిశ్చయ మాత్మఁ [2]గల్గినన్.

---

18. 1. నెదిరి - శ. ష

20. 1. నుల్లికుట్టు - వీ. శర; సిల్లికుట్టు - ప. కొన్నిప్రతులు 2. చూపుదప్పు - శ. ష. కొన్నిప్రతులు 3. వడజేయని - వీ

22. 1. రూపడక చేయుట - ప. కొన్నిప్రతులు; రూపడల - ఎ. ణ 2. గల్గినన్ - ప. బ. మ. వీ శ. ష. కొన్ని ప్రతులు; గల్గుటన్ - వా.

23. క. కాలవిపర్యయమున నర
పాలుఁడు దాఁమొక్కి[1]యైనఁ బగతుఁ గలసి త
చ్ఛీల మెఱిఁగి తఱియైనం
గాలునిపురి కనుచునది సుకరముగ వానిన్.

24. క. అనదతనంబును బెడిదపుఁ
దనమును లేకుండఁ బరగి దరి యొత్తెడు నే
ఱునుబోలె నొత్తవలయును
మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా.

25. క. పెక్కండ్రతోడ [1]నీరస
మొక్కతఱిన కొనక తఱిఁగియున్న [2]పగతుతో
నుక్కాడి బంధుభావముఁ
దక్కటిపగఱయెడ వలయుఁ దా నెఱపంగన్.

-:కాలకవృక్షీయమహాముని క్షేమదర్శికిఁ జెప్పిన హితవాక్యములు:-

సం. 12-105-2

26. వ. అనిన శంతనుపుత్రుతో నజాతశత్రుండు నిజపరివారదోషంబున నైనను బరులచేత నేనియు సంపదసెడుట నాపదం బొరసినధరణీశుండు నెవ్వగ నెవ్విధంబునం బాపికొను నెఱింగింపు మనుటయుఁ దొల్లి కోసలపతి యైనక్షేమదర్శి విదేహపతిచేత భూమి గోల్పోయి వగం బొంది మున్ను దనకు మంత్రియై యుండి తాను రాజ్యంబు సేయుచుండు బరమశాంతినొందివనంబునకుం జనిన కాలకవృక్షీయు నాశ్రయించి యిట్ల యడిగిన నమ్మజపతికి నమ్మునిపతి సెప్పిన వాక్యంబులు సెప్పెద వినుమని యక్కురుపితామహుం డిట్లనియె.

27. తే. అర్థవంతుఁడై భోగంబు లనుభవించు
చున్నయప్పు[1]డు యిది యిట్టులుండ నేర

---

23. 1. యేని - కొన్ని ప్రతులు
25. 1. వైరం బొక్కఱి - కొన్ని ప్రతులు 2. పగరతో - ఒ. ఓ. క. వీ.
27. 1. డేనిది యిట్టు - అ; డునిది - ఆ

దస్థిరమ తాను లోనుగానని యెఱుంగు
నతఁడు వగఁబొందఁ డేది యెట్లైన నధిప.

28. క. కానియటు లుండి నెఱిఁబడు
నైన తెఱఁగు దోఁచి మాయమగు నిబ్బంగిఁ
మానసమున కుబ్బు వగయుఁ
దేనోపుం బనులు బుధుఁడు దేలఁడు రెంటన్.

29. క. [1]జననీజనకులును సుహృ
జ్జనులును దెగు[2]నపుడు గావఁ జనమి దెలియదే
ధనములు వారలకంటెనె
మనుజేశ్వర వగపువాని మగిడించునొకో.

30. క. గతమునకును వగవ కనా
గతమునకును నోరు దెఱచి కడుఁ గోరక దీ
నతఁ బొందక దైవంబే
గతిఁ [1]బుచ్చిన దానఁ బోదుఁ గా కనవలయున్.

31. క. వెరవును లావును గలిగిన
పురుషులులేరెట్లు లోకమున నెవ్వరికిఁ
సిరి శాశ్వతంబె యని వగఁ
బొరయఁడు ధీరుండు గలిమిపోకకు నధిపా.

32. క. సారవు [1]సిరిచేటు నరుఁడు
గోరకయే వచ్చునట్లు కోరక యుండఁ
శ్రీరాక గలుగు దైవము
కారుణ్యము గలిగెనేని గాఢవివేకా.

---

29. 1. అనుజులు. తనుజులు – అ ఇ. వేళగావ – అ

30. 1. బంచిన – మ. ల. వీ. శ. ష

32. 1. సిరి కై నరుడటు కోరంగా రానియట్లు – అ. ఉ. ఎ. ణ; సిరి చెడునరుడుం గోరి ననేవచ్చు – డ. న.

33. క. సిరి విడుచును బురుషుని విను
పురుషుఁడుసిరిఁదొరగు నిది యపూర్వమె ఫలమూ
లరతుండై వాజ్ఞియతిం
బొరసి యునికి యట్టిచోటఁ బురుషున [1]కమరున్.

34. క. కలఁగినపెద్దమడువు విను
తెలివిఁ బొరయునట్లు [1]దానధీరుం [2]డట్ల
గ్గలము లయినదురితంబులఁ
గలఁగియుఁ దనయంతఁ దేఱు గౌరవమొప్పన్.

35. వ. అని చెప్పి యిది యుపశమనప్రకారంబు నీతి యెఱింగించెద నాకర్ణింపు మనుటయు నమ్ముమనివరుతో నమ్మనుజవరుండు మహాత్మా నిన్నుఁజేరి యేను దురితంబులం దొలంగ వలదె యాన తిమ్మనిన నతం డతని కిట్లనియె.

36. సీ. తద్దయు శాంతుఁడై తక్కువ కోర్చిశ
త్రునిఁగని యొడఁ[1]గూడి మనగవలయు
[2]మన్నెరాజులభూమి మర్దించి సైన్యము
ల్లనకూర్చి వై [3]పైఁ జనఁగవలయుఁ
బ్రబలునిఁజేరి యారాధించి యాతని
సేనతోడుగ నరిఁజెఱుపవలయుఁ
విషమున మాంత్రికవిధిఁ[3]బంపుపోటున
నలయక రిపుఁ దెగటార్పవలయుఁ
తే. బొంచి భేదంబొనర్చి కలంచి యేని
నంగనలఁ గొని వారిమాయలఁ దగిల్చి
యైన మఱియును బహువిధోపాయములను
దెగువడింపక పగ[4]తు సాధింపవలయు.

---

33. 1. కొప్పున్ - కొన్ని ప్రతులు.

34. 1. మిగులధీరుండయి - ల 2. డయి యగ్గల - వ. న. మ. వీ. శ. ష.

36. 1. బడిమనగ - జా ప 2. నన్యరాజుల భూమి నర్ధించి - వీ. స. కొన్ని ప్రతులు; మన్యరాజన భూమి - త. బ. ల. శ. ష. (అగ్ధమువిచార్యము); మన్యరాజన - మ (ఈపాదము నకు ఆధారమైన భావము మూలములో కన్పించలేదు) 3. దప్పు పోటున - ఈ. వ; వెంపు పోటు - ల; 4. అసాధింప - మ. వీ. ష

37. వ. అని చెప్పెననిచెప్పి గాంగేయుండు వెండియు జెప్పు నాకౌసల్యుం డధర్మో పాయవిధాయకంబు లగునుపాయంబులకుం జొరంజాల ననిన నమ్ముని తద్వి రోధియగువిదేహవిభు రావించి యేకాంతంబున నాక్షేమదర్శిం బేర్కొని నీవతనిరాజ్యంబు గొనియున్నవాఁడ వన్నరపతి యొండుమైఁ గార్యంబు సూచుట యొప్పదు సంధిసేయుమని వెరవుకలిమి నొడంబఱిచి యిరువుర కును సంధియొనర్చి నెయ్యంబు చాటించి వీడుకొల్పినఁగౌసల్యుం దోడ్కొని చని యతనికిఁ దనకూఁతునిచ్చి కరితురగాది వివిధపదార్థంబు లొసంగి విదేహజనవల్లభుం డవ్వసుమతీవల్లభుని నిజపురంబున కనిచిపుచ్చె రాజులకు జయాపజయంబు లనుభావ్యంబులు మదవిషాదంబు లనాదరణీయంబుల నవుడు ధర్మనందనుండు పరిజనంబులయందు గణంబులై యున్నవారిం బరిపాలించు సమ్యక్ప్రకారంబు సెప్పుమనుటయు నమ్మహీకాంతునకు శాంతనవుఁ డిట్లనియె.

-: ధర్మజునకు భీష్ముండు గణజనులం బాలించు ప్రకారంబు సెప్పుట:-

సం. 12–108–10

38. క. విను మర్థార్థకులును గా
ర్యనిపుణమానసులు నాయుధజీవులుఁ ద
క్కునుగలపనులజనులుఁ గల
రనఘా [1]యొక్కిండ్లవార లైనజనంబుల్.

39. క. వారు గదాగణములు పతి
వారలలోఁగలసి మెలగువడువున నయ్యై
వారితెఱఁ గెఱుఁగవలయును
వారికి నెమ్మిగలిగించు వలనొదవుటకున్.

40. సీ. కులమొక్కఁడైన దేఁకువలేక బుద్ధియు
శౌర్యంబుఁ బెంపును సరకుగొనక
యెట్టివారలతోడ నెవ్వరైనను మత్స
రంబు గల్గుదురు గణంబు జనులు

---

38. 1, మొక్కింత వారలైన - ఎ. ఏ. ఐ. మ. ల. వీ, శ. ష

దాన నంతర్భేదమైనశత్రులు వాపి
కొంద్రు గొందఱ నదిగ్రొచ్చు రాజ్య
మూలంబుఁ గావున మున్నుభూపాలుండు
వారి నందఱఁ దగువచనరచన.

తే. నీగి మన్ననఁగలగంగ నీక పొదివి
యధికముగ గణముఖ్యుల నాదరించి
పనులు గొనునది తమలోనఁ బాయకుండఁ
[1]బ్రోవు లెడలిన రాజ్యంబు పొలుపు దప్పు.

41. క. [1]ఎక్కార్యములను గణజను
లొక్కటియై మెలఁగుచున్న నుర్వీశునకుఁ
మిక్కిలిసిరి యగుఁగావునఁ
[2]దక్కక యరయంగవలయుఁ దగ గణవిధముల్

-: ధర్మరాజునకు భీష్ముఁడు ధర్మసూక్ష్మత తెఱంగెఱింగించుట :-
సం. 12-109-3

42. వ. అనుటయు ధర్మజుండు ధర్మంబులు బహు[1]శాఖలు గలిగి యుండు నన్నియు ననుష్ఠింపవచ్చునే యెయ్యది యాచరించి పురుషుండై హికాముష్మికసుఖంబులం బొందు ననిన మందాకినీనందనుం డతని కిట్లనియె.

43. సీ. విను తల్లియును దండ్రియును గురుండును సేవ
నీయులు సద్భక్తి నిత్యనిరతి
వారలఁ గొలుచుచు వారెద్ది సెప్పిన
నది యాచరించుట యధికధర్మ
మాగమత్రయమును నగ్నిత్రయంబు లో
కత్రయంబును దేవతాత్రయంబు

---

40. 1. బ్రోలు వెడలిన – స; బ్రోవు వెడలిన – శ. ష. కొన్ని
41. 1. ఎక్కార్యములను – కొన్ని ప్రతులు 2. దక్కక – దక్కొని – వా
42. 1. ముఖంబులం – ఊ. ఎ. ణ. స.

ననువస్తువులు [1]వార లందును జనని గౌ
రవమున నెక్కుడు రాజ[2]వర్య
తే. యీజగంబున దివమునం బూజవడయు
మాతృభక్తుండు పితృభక్తిమానసుండు
నట్ల యవ్యయానందసంప్రాపణంబు
గురుపదాబ్జసమారాధకుండుఁ గాంచు.

44. వ. అనవుడు నజాతశత్రుండు గంగాపుత్రునితో సత్యానృతంబులు జగంబులం బరగియుండుఁ బురుషుండు వానియెడ నెబ్బంగివాఁడై ధర్మపరుం డగు నని యడిగిన నమ్మహీపతి కమ్మహాత్ముం డిట్లనియె.

45. సీ. సత్యంబు వలుకుట సర్వధర్మములకు
మిక్కిలి యనృతంబు మేటిపాత
కము తద్విశేషంబు గలదు చెప్పెద నొరు
నర్థం[1]బుఁ బ్రాణంబు నపహరింపఁ
జూచుపాతకులతో సూనృతం బాడుట
పాపంబు బొంకులు వలికి [2]యట్ల
వారి హింసించుట వరధర్మ మిది యొక్కఁ
డేల భూతములకు హితము సేయు
తే. బొంకు లెల్లను ధర్మముల్ భూతబాధ
కంబులగు నిక్కములు పాతకములు వినుము
భూతముల దుష్టశిష్టత్వములు వివేక
[illegible]త్మతావేద్యములు వానిఁ జూడవలయు.

-: పాపనిస్తరణ ప్రకారము :-
సం. 12-111-2

[illegible]యాగ్రజుం డెట్టివారు దురితంబులు నిస్తరింప నేర్తు రని నదీసూనుం డిట్లనియె.

[illegible]దును - మ. ల. వీ. శ. ష. ; వారి యందును - కొన్ని ప్రతులు
[illegible] వీ. శ ష; వంద్య - ఐ.
[illegible] - మ. వీ. శ. ష 2. యట్టి - పెక్కు ప్రతులు

47. సీ. వర్ణాశ్రమాచారవంతులు నవిషయా
సక్తులుఁ బ్రతికారశక్తులయ్యుఁ
[1]దిట్టాట వడి సైఁచు ధీరు లుదారులు
నతిథిపూజకులు నధ్యయనరతులు
నగ్నిహోత్రపరులు నాజిఁ బిఱిందికి
నడుగు వెట్టక తెగి నడచువారు
సత్యవాదులు సాధుజనపోషకులు సర్వ
దేవతాసములు నై భావ మెందు.
తే. నిలిచె నమ్మూర్తి భక్తిమైఁ గొలుచువారు
దురిత[2]దుర్గముల్ [3]నిస్తరింతురు పురాణ
పురుషుఁ డవిచింత్యుఁ డచలుండు పుండరీక
లోచనుండు సద్భక్తులఁ గాచు [4]నధిప.

48. క. విను మగ్గోవిందుఁడు సఖుఁ
డును బంధుఁడుఁ గార్యకర్మకుఁడు నై నిన్నుం
గొనియాడుచుండ దురితం
బను పేరును గలదె నీకు ననఘచరిత్రా

49. ఆ. ఇంద్రుఁ డజుఁడు [1]విష్ణుఁ డెవ్వాని వైదిక
స్తోత్రములఁ బ్రసాది[2]తునిఁగఁ జేసి
యెలమిఁగొలుతు రమ్మహేశ్వరుఁగొలుచు[3]వా
రెందు నెపుడుఁ గీడు నొంద రధిప.

---

47. 1. దిట్టులువడి - వీ. శ. ష. కొన్ని ప్రతులు; దిట్టాటవడి - స: దిట్టాడు - వా. కొన్ని ప్రతులు 2. వర్గంబు - ఓ. క. మ. వీ. శ. ష; వర్గముల్ నిస్త - బ. స 3. లుత్తరింతురు - ల 4. ననఘ - కొన్ని ప్రతులు.

49 1. రుద్రుడెవ్వాని - మ; ఇచ్చట ప్రతులన్నియు "విష్ణుడెవ్వాని" అనుపాఠమునే ప్రదర్శించు చున్నవి. మూలము "యం విష్ణురింద్రశ్శంభుశ్చ బ్రహ్మాలోక పితామహః।స్తువంతి వివిధై స్స్తోత్రై ర్దేవదేవం మహేశ్వరమ్। తమర్చయంతి యేశశ్వ ద్భక్తాన్యతి తరంతితే" 12-101-32. పి. పి. యస్. శాస్త్రి ప్రతి. చిత్రశాలా ప్రతి యం దీశ్లోకము లేదు. ఇచ్చట నారాయణస్తవమే కలదు. భండార్కరు ప్రతి యందును యిట్లేయున్నది. 2. తుడుగ - పెక్కు ప్రతులు. 3. వారందు నిందు గీడు - అ. ఉ. ఊ. ఎ. ణ; వారెందు నిందు - స.

50. క. విను మివ్వాక్యము లెవ్వఁడు
గొనియాడుఁ బఠించు విప్రకోటికిఁ జెప్పున్
జననాథ వాఁడు దురితం
బనుదుర్గము నిస్తరించు నక్లేశమునన్.

51. వ. అనిన విని ధర్మనందనుండు.

-: వ్యాఘ్రగోమాయు సంవాదము :-

సం - 12 - 112 - 2

52. క. సౌమ్యు లసౌమ్యులభంగి న
సౌమ్యులు సౌమ్యులవిధమున జనవర చిత్తా
గమ్యతఁ దోఁతురు వారిని
సమ్యఙ్నిశ్చయతఁ గాంచుచందము సెపుమా.

53. వ. అనుటయు నాపగాతనయుం డేతత్ప్రయోజనం బైన వ్యాఘ్రగోమాయు సంవాదం బనునితిహాసంబు గల దాకర్ణింపు మని యిట్లనియె.

54. ఆ. పురిక యనఁగఁ [1]నెగడుపురిఁ బౌరికుండను
నృపతి క్రూరకర్మనిష్ఠఁ బరగు
నవ్విభుండు సచ్చి యధిప గోమాయువై
పుట్టెఁ బుట్టెఱుంగు బుద్ధితోడ.

55. వ. ఇబ్భంగిం బుట్టినయానక్క మహితవ్రత[1]శీలం బయి మాంసంబు దినక హింస సేయక వనంబునం బతితఫలంబులుఁ బత్త్రంబులు నాహారంబులుగా [2]వర్తించు చుండఁ దోడినక్క లిది [3]యేటివ్రతంబు మాంసం బేము దెచ్చి యిచ్చెద ముపయోగించి సుఖవై యుండు మని ప్రార్థించిన నమ్మెయికిం జొరక దృఢ[4]నిశ్చయంబై యుండె నంత నొక్కనాఁడు మృగంబుల కెల్ల ముఖ్యం బై నశార్దూలం బత్తెఱం గెఱింగి వచ్చి యగ్గోమాయువుతో నిట్లనియె.

---

54. 1. నెగడు - అ. ఇ. ఊ. న. ల; బరగు - వా. కొన్ని ప్రతులు

55. 1. శీలమై, శీలయై - అని తాళపత్రప్రతులు. మహతీ వాచకమునకు ప్రసక్తి కానరాదు. 2. వర్తింపుచుండ - శ. ష. కొన్ని ప్రతులు. 3. యెక్కడి - కొన్ని ప్రతులు 4. నిశ్చయతనుండ - అ. మ. వీ. శ. ష

56. క. నిను సౌమ్యుఁడ వని యెఱిఁగితి
ననఘా ననుఁ జెంది నిలిచి [1]యతులసుఖము లం
దిన మేలు నన్నుఁ గ్రూరుం
డను [2]లోకం బిదియు నుడుప నగు నీశిక్షన్.

57. వ. నా[1]తోడిబాంధవంబు సేయు మనిన నగ్గోమాయు విట్లనియె.

58. క. నీ వాశ్రయణీయుండవు
గావే విను భోగపరము గా కున్నది మ
ద్భావం బటు గావున నా
కీవచనము లింపు సేయ విద్ధగుణాఢ్యా.

59. వ. అది యట్లుండె భోగంబులు గాకున్న నేమి నీకుం గార్యాకార్యంబులు నాయెఱింగినతెఱంగున నుపదేశించుచు మైత్రి వాటించి యునికి గర్హణీయంబై భవదీయమూలభృత్యు లసూయ సేసి భేదింతురు దాన నొప్పమి వచ్చు నీవు [1]వారలు గలంచినఁ గలంగ కుండుటకును నాబుద్ధి పాటించుటకును సమయంబు సేసి నన్ను మన్నించికొని యుండు మట్లైన నీకడ వర్తించి యుండెద ననుటయు నావ్యాఘ్రం బాభంగి నడపం గల[2]యది యై యియ్యకొని.

60. ఆ. సంతసంబుతోడ సమయంబు సేసిన
నెలమిఁ బొంది నక్క పులికి బుద్ధి
సెప్పికొనుచుఁ దగ వసించెఁ దదీయ ని
కేతనమునఁ బులియుఁ [1]బ్రీతి నలిపె.

61. వ. కొండొకకాలంబునకు నమ్మృగరాజు మన్నించువిధంబును నగ్గోమాయువు దదీయహితాహితంబు లరసి బుద్ధిసాచివ్యంబు సేయుతెఱంగును జూచిచూచి చూపోపక యప్పులిమూలభృత్యులు దమలోనం గూడికొని యొక్కనాఁడు.

---

56. 1. యఖిల - కొన్ని ప్రతులు 2. లోకము నింద యుడుప - వీ. స.

57. 1. తోడ - కొన్ని ప్రతులు

59. 1. వారు - పెక్కు ప్రతులు. 2. యదిమైయియ్య కొని - వీ. శ. ష; యదియై - వా. కొన్ని ప్రతులు.

60. 1. గ్రీడ - ఉ. ఎ. ణ

62. క. పులి [1]నమలెడు మాంసము వెర
వలవడఁ [2]దా మపహరించి యానక్కకు ని
మ్ముల నిల్వం గావించిన
నిలయంబున గొందిఁ బెట్టి [3]నేర్పారంగన్.

63. వ. ఉన్నంత [1]భక్ష్యపదార్థపరిరక్షణంబును దాన చేయునది గావున నగ్గోమాయు వప్పనికిం జొచ్చి మాంసంబు గానక యెవ్వరేని ముచ్చిలి కొనుటగా నెఱింగినదియై శార్దూలంబున కేఱింగించిన నాముచ్చిమి యప్పులి యరయం దొడంగిన నెప్పటి భృత్యులు గపటోపాయంబు వన్ని.

64. క. [1]నెమకుపరివార మమ్మాం
సము గనుతెఱఁగును ఘటింప శార్దూలము చి
త్తము నక్కవలన విరస
త్వము నొందిన నెఱిఁగి భృత్యతతి యిట్లనియెన్.

65. ఆ. నక్క కేటివ్రతము స్రుక్కక యిమ్మాంస
మపహరించినపుడ యబ్బెనేని
నేమియైనఁ జేయు నిది పాపశీలంబు
గపటధర్మకంచుకంబు [1]సువ్వె

66. క. [1]తానటె మాంసముఁ దిన దటె
యానక్కయు బేలువెట్టె నిన్నాళ్ళను నీ
యాన మఱుమాట [2]వలుకం
గా [3]నోడితి మిది[4]య నడపఁ గార్యములయెడన్.

67. క. అనుటయు మృగపతి మనమునఁ
[1]గన లడరిన నక్కఁ బట్టఁగా బంచి వధిం

---

62. 1. దినియెడు - క. 2. దా రపహరించి - కొన్ని ప్రతులు 3. నేర్ప మరంగన్ - ల.
63. 1. భక్షణ పదార్థ - బ మ. వీ. శ. ష. స. కొన్ని ప్రతులు.
64. 1. నెమకి - కొన్ని ప్రతులు; నెమకెడు పరివారము మాంసము - ఐ. క. ల.
65. 1. సూవె-పెక్కు ప్రతులు
66. 1. తానట - మ. శ. శర. ష. కొన్ని ప్రతులు. 2. లాడంగా - పెక్కు ప్రతులు. 3. నోడుదు మిదియ - పెక్కు ప్రతులు. 4. యునడప - కొన్ని ప్రతులు.
67. 1. గనలు గదిరి నక్క - బ. మ శ. ష. స.

పను [2]బుచ్చె దాన నంతయు
విని యప్పులి తల్లి గరము వెసఁ జనుదెంచెన్.

68. వ. చనుదెంచి యావ్యాఘ్రవరునితో నిట్లనియె.

69. క. ఇట్టి[1]వి కృత్రిమములు గల
[2]వట్టిదె యానక్క బేలవై తివి భృత్యుల్
వుట్టినకోలెను గుటిలత
[3]లెట్టెట్టివి సేయ రకట యెఱుక గలఁగెనే.

70. తే. బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధికు
వలన హీనులు రూపసివలనఁ [1]గొనటి
వా రసూయలుసేయుదు రీరసమున
నింత యెఱుఁగంగవలవదే యీవు గొడుక.

71. క. ధర్మ మధర్మముభంగి న
ధర్మము ధర్మంబుమాడ్కిఁ దనయా తోఁచున్
నిర్మలమతి నరయ వలయు
ధార్మికతం గోరువాఁడు దన కేర్పడఁగన్.

72. క. విను మీగోమాయువు వ
చ్చినయంతటనుండి మనకుఁ జేసినహితముల్
[1]గనికొన వలవదె యీ[2]తర
మున వాఁ డిటు సేయఁ దను[3]సమూహాయు వలదే.

---

2. బనిచె - అ. ఆ. ఇ. ఈ. కొన్నిప్రతులు; బనిచినదానంతయు - శ. ష.

69. 1. యకృత్యంబులు గలయట్టి దె - క. గ. బ. వీ. స 2. యట్టిదె - మ. శ, ష 3. నెట్టెట్టివి - పెక్కుప్రతులు.

70. 1. తెనటి - మ. వీ. శ. ష; కొరటి - ల

72. 1. గనుగొనవలదెయీ - మ. వీ. శ. ష 2. తెరువున వాడిటు - ఒ. ఓ. ల. శ; వెరవునవాడిటు - ప. 3. చనూహావలవదే - ల. శ; సమూహాత వలదే - బ. మ. ష. కొన్నిప్రతులు.

73. క. హితుఁ డగుమంత్రిం గుటి[1]లుల
యతికపటోపాయములకు నగపడి చెఱుపన్
[2]మతిఁ దలఁతురె పతి సుపరీ
క్షితంబు గావింప కొకటి సేయం దగునే.

74. చ. అనవుడు నక్క రాఁ బనిచి యప్పులి గౌఁగిటఁ జేర్చి బాష్పము
ల్గనుఁగవఁ గ్రమ్మ[1]నుం బలుకులం దగఁ బెద్దయు [2]గారవించి న
న్వినుము మృగేంద్ర మున్నటుల నీవు సభన్ నను ఏఁడు మంచివాఁ
డని కొనియాడి యిప్డు దెగటార్చితి పెంపును నాదుమానమున్.

75. వ. అని పలికి యగ్గోమాయువు వెండియు.

76. క. నను నీవుపదస్థునిగా
ననఘా చేయంగఁ దలఁచినప్పుడ నీభృ
త్యనికాయము కఱపులఁ బడ
కునికియు నాబుద్ధి వినుటయును మఱవమికిన్.

77. వ. బాస సేయవే యట్లుంగాక.

78. ఆ. ఎఱిఁగి యైన నెఱుఁగ కేనియు నొక్కని
భంగపెట్టి పిదప సంగతుఁడుగఁ
జేసికొనుట మేలె సిరి గలవారికి
నట్టినిలుపు వాని కగునె హితము.

79. క. అని పాసి యరణ్యమునకుఁ
జని యనశనదీక్ష నొంది సద్భావభ్యా
తి నెఱయఁ బరమస్థానం
బున కగ్గోమాయు వరిగెఁ బురుషవరేణ్యా.

80. వ. ఈకథ పూర్వాపరవాక్యంబులయందలి తాత్పర్యంబు నిరూపించి.

---

73. 1. లతనతికపటో - అ. ఉ. ఎ. క. ణ; లరయతికపటో - కొన్నిప్రతులు 2. మతిని దలంతురె సుపరీక్షితంబు - ప. మ. ల. శ. ష

74. 1. బల్కులదగం గడుపెద్దయు - మ. ల. వీ. శ. ష. స. 2. నాదరించినన్ - క

81. క. వావిరిమాటలఁ దేలక
భావంబునఁ గీడు మేలుఁ బరికించి యస
ద్భావుని సద్భావుని [1]నవ
నీవర [2]యేర్పఱుప నెఱుఁగ నేరఁగ వలయున్.

- భీష్ముండు ధర్మజునకు సహాయ సంపన్నత్వం బావశ్యకం బగుట సెప్పుట -

సం. 12-113-1, 2

82. వ. అనిన[1] విని సంతోషించి కౌంతేయాగ్రజుం డేమిభంగివర్తనంబున భూపాలుండు సుఖియై యుండు ననుటయు నన్నరపతికిం గురుపితామహుం డిట్లనియే.

83. సీ. ఆలస్యమును నసహాయత్వమును నొప్ప
వవి లేనిపతి సుఖి యై చరించు
విను తొల్లి యొకయుష్ట్ర మనితరసాధ్యత
పంబు సేయఁగ మెచ్చి బ్రహ్మవచ్చి
యర్థించినది యేమి యనిన నా[1]లొట్టియ
యొప్ప నామెడ శతయోజనప్ర
మాణం బగుట కోర్కి వాణీశ నావుడు
నట్లగుం గాకని యతఁడు ననియె
తే. నదియు వరగర్వమున సహాయంబు నొల్ల
కలసభా[2]వంబుతో నుండి [3]వలచి యొక్క
నాఁడు దనయట్టు సాఁచి కాననములోన
[4]దీనుకొని మేయఁగాఁ బెనువాన వచ్చె.

---

81 1. ధరణీవర - బ. మ. శ. ష. 2. నీవేర్పరింప నేరగవలయున్ - ఊ. న. బ. స

82. 1. చెప్పిన సంతోషించి (సంతసిల్లి) - పెక్కుప్రతులు.

83. 1. లొట్టియ యొప్పనామెడ - క. ఖ. బ. మ ల. వీ. శ. ష. 2. వతనుండుచు - బ. మ. వీ. శ. ష 3. వలసి యొక్క - కొన్నిప్రతులు. 4. వంగికొని - బ. మ. ల. వీ. శ. ష

84. క. వచ్చినఁ దన మెడ [1]సాఁగిన
యచ్చటిగుహలోన నుత్తమాంగం బిడి తా
నిచ్చమెయి నిదురపోవఁగ
విచ్చలవిడి నొక్కనక్క వెలఁదియుఁ దానున్.

85. వ. ఆగుహ సొచ్చెం జొచ్చి యాఁకటిపెల్లున నాలుం దానును నొక్కట నా[1]లొట్టేనుఁగుకుత్తుక కబళించి నెత్తురుం గండలు నొండొండ మ్రింగం దొడంగిన నదిమేలుక[2] నియాలొట్టియ మెడ [3]పొరల్చునంతకు నానక్కలు నరంబులు ద్రెవ్వంగఱచిన నెఱిదప్పి యయ్యుష్ట్రంబు నిర్గతప్రాణం బయ్యె నట్టిచందంబు [4]గాక నీవనాలస్యుండవును సహాయసంపన్నుండవును నై నెగడు మనిన నజ్జగతీశుం డతనితో శత్రుం డధి[5]కుం డైన నల్పబలుం డగు రాజేయోజ నాపద నిస్తరించు ననవుడు నతండు సముద్రసరిత్సంవాదం [6]బాకర్ణింపుము దాన నీయడిగిన యర్థంబు దేట పడియెడు నని పలికి యిట్ల నియె.

—:సముద్ర సరిత్సం వాదము:—

సం 12_114_2

86. తే. ఉదధి సుఖగోష్ఠి [1]నున్నప్డు నదులతోడ
మీతటంబుల తరువులు మీరు వొంగి
తఱిమిపాఱినఁ గూలు వేత[2]సము లేల
పెఱికి[3]పోవవి మీకేమిప్రియ [4]మొనర్చె.

87. వ. వాని నున్మూలింప మీకు శక్యంబు గామిం జేసియో వానికిం జేటు వాటిల్ల దిదియేమి యనవుడు నదులందు గంగ యిట్లనియె.

---

84 1. సాచిన యచ్చటి - కొన్నిప్రతులు.

85. 1. లొట్టియకుత్తుక - వీ. శ. ష 2. నియాలొట్టియ మెడ - కొన్ని ప్రతులు; నిమెడ - వా. కొన్నిప్రతులు. 3. మరల్చు - కొన్నిప్రతులు. 4. నొందక - పెక్కు ప్రతులు. 5. కబలుండైన - వీ.. 6. బుగలదాకర్ణింపు - అ. ఉ. ఊ, ఏ. ణ.

86. 1. నుండి తానదుల - క. బ. మ. శ. ష 2. సచయంబు - ఆ; సమువేళ్ళు - ఈ; 3. పోనమి - ఈ. క. మ. 4. ముచేసె - ఒ. ఓ.

88. క. [1]బిగు వెడలక నిలిచి పడున్
నగములు వేతసచయంబు నమ్రంబై పె
ల్లగుమావేగము గడపి [2]యె
సఁగుఁ బూర్వస్థితిన బ్రదుకు సమకూరంగన్.

89. వ. అనియె [1]నాప్రబ్బలిచెట్ల తెఱంగు [2]కనికొని

90. ఆ. అరినృపాలుపెంపు నాత్మీయశక్తియు
నెఱిఁగి[1]మూర్ఖవృత్తి నెదురుపడక
యుచిత[2]వృత్తి నతని యుద్ధతి [3]మేవడి
గడపి హీనబలుఁడు సెడక నిలుచు.

91. వ. అనిన విని యుధిష్ఠిరుండు దగుపదంబులకుఁ [1]గులవంతు లగుపరిజనులు దొర కొనకున్న నరనాథుండేమి సేయంగలవాఁ డని యడిగిన నప్పుడమిఱేనికి భీష్ముం డిట్లనియె.

-: కుర్కుర నీచత్వాముం దెలుపునట్టి యితిహాసము :-

సం 12-117_2

92. సీ. విను మొక్కయితిహాస మనుపమం బగుతపం
బునఁ బేర్చువాఁ డొక్కమునివరేణ్యు
నాశ్రమంబునఁ దద్దయావిశేషంబున
నఖిలజంతువులును నచట [1]నచట
వసియించి సుఖముండు వానిలో నొక్కకు
ర్కుర మెప్పుఁ భక్తిమైఁ గొలిచి [2]తిరుగు

---

88. 1. బిగి వెడలక - ఈ. ఏ. ఘ. 2. యెసగొనుపురాస్థితి - వీ. స.

89. 1. నప్పలివె చెట్ల - ఇ. ఉ. ఊ. స. కొన్నిప్రతులు. 2. కనుంగొని - ఇ. ఊ. మ. వీ. ష; గైకొని - అ. ఆ. ఉ. ఎ. ఏ. న. ల. కొన్నిప్రతులు.

90. 1. మూర్ఖుపగిది - ఆ. 2. వినతి - క. న. బ 3. మైవడి - పెక్కుప్రతులు.

91. 1. గుళల - అ.

92. 1. టబ్రితి వసియించి - మ. వీ. శ. ష 2. యుండు - డ

నమ్ముని మెలఁగిన యచట నెల్లను దాను
వర్తింప నొకదువ్వు వైర మెత్తి
తే. కలవ వచ్చిన నమ్ముఁకడకుఁ బాఱు
తెంచె నాకుక్క నాతఁడు దీప్తరూప
మైన [3]దువ్వుగాఁ జేసిన నది గడంగి
కవియ భయమంది [4]పాఱె మున్కవియు దువ్వు.

93. సీ. అట్లు బెబ్బులి వచ్చి యడరిన బెబ్బులిఁ
గాఁ జేసి [1]గెలిపించెఁ గరుణ మెఱయ
నొకమత్తకరిఁ [2]జూచి యోటమై నొదిఁగిన
నుద్ధత[3]కరిఁ జేసి యొసఁగె జయము
సింహంబు దెసఁ భీతి[4]బెడి పాఱు తెంచిన
ఘనసింహముఁగఁ జేసి గర్వ మిచ్చె
శరభంబు[5]ధాటికిఁ జకితమైన నుదగ్ర
శరభంబుఁ జేసి [6]యుత్సాహిఁ జేసె
తే. నిట్లు దివసక్రమంబున నెక్కుడైన
సత్త్వముగఁ జేయఁగాఁ గుక్క శరభభావ
మండితం బయి తిరుగుచు నుండి పూర్వ
వాసనా[7]నీచ మగు మనోవర్తనమున.

94. వ. ఇట్లని విచారించె.

95. చ. ననుఁగని యొండుసత్త్వము మనంబున బెగ్గిలి [1]పాఱునప్పు డి
మ్మనివరుఁ డి ట్లపోలెఁ గృప మొక్కలమై శరభంబు గాఁగఁ జే

---

3. దుప్పిగా-అ. ఒ. ఓ.బ. మ. శ. ప; దుప్పుగా-ఆ. ఈ. ఉ. ఊ. ఎ. కొన్నిప్రతులు. ఇచ్చటమూలము "తతోభ్యయాత్ మహావీర్యోద్విద్విపేక్షతజభోజనః" 12-116-11; చిత్రశాలాప్రతి ద్విపేక్షుప్రవ్యాఘ్రః; దువ్వి - వీ. శర 4 పోయె-ఆ. ఈ.

93. 1. మెరపించె-ఔ. 2. వచ్చియుగ్రత గవిసి-అ. ఇ. ఉ. ఊ. ఎ. క. ణ; జూచియోలమై -ప. 3. తిగరిజేసి - మ. వీ శ. ష. కొన్నిప్రతులు. 4. జెడిపాఱు తెంచిన - ఔ. ఖ. గ. న. ప. మ. వీ ష; జెంది పార్తెంచిన - వా 5. గాలికి - పెక్కుప్రతులు. 6. యుత్సాహమిచ్చె - క. గ 7. నాయుక్తమగు - అ; నిచయమగు - ఆ. ఔ.ట. త. న. ప. బ; నాశిభ మగు - ద.

95. 1. డాయునప్పుడు - శర

యునొ తగ దాని నట్లయిన నుద్ధతి నాకుఁ జరిం[2]ప లేదు గా
వున నితనిఁ వధింతు వెరవుఁ బలముఁ [3]సరి నుల్లసిల్లఁగన్

96. తే. అనువిచారంబు దివ్యబో[1]ధాఢ్యుఁడైన
యమ్మునీశ్వరుఁ డెఱిఁగి యీయధమజాతి
యున్నతస్థితి యెఱుఁగునే మున్నపోలెఁ
గుక్క యయి యుండుఁ గా కన్నఁ గుక్క యయ్యె.

97. వ. కావునం గులహీనులు మాననీయులుగా రట్లుంగాక విశేషం బాకర్ణింపుము.

98. చ. కుల మని పట్టి చిత్తమునఁ [1]గూరినకీ డరయంగ లేక య
గ్గలపువిభూతి దుష్టునకుఁ గల్గఁగ జేయుట గర్జ మెట్లు భృ
త్యులమది యున్నరూపరసి యుత్తమ మధ్యమహీనరూపమా
త్రలకుఁ దగంగ నయ్యయి[2]పదంబుల నిల్పుట [3]నీతి భర్తకున్.

99. క. శౌర్యము సత్యంబును స
త్కార్యజ్ఞానమును భక్తితాత్పర్యము గాం
భీర్యముఁ గలిగినఁ గురుకుల
వర్య కులం బేల సిరికి [1]వాఁడుక్కుఁ డగున్.

100. క. ఇది సిద్ధాంతం బన రా
దుదితయశా యెట్టులైన [1]నున్నతవంశ్యుఁ
విదితగుణుం డగుపురుషు
న్వెదకి నిలుపవలయు మాననీయ పదమునన్.

101. వ. అది యెట్లంటేని.

102. ఉ. ఒక్కటి యేను జెప్పద మహోగ్రపుఁ గేసరి[1]కైనఁ దోడుగా
నుక్కును లావునుం గలుగు నుజ్జ్వలసత్త్వచయంబుఁగొన్నఁగా

---

2. పఁగాదు – వీ; పరాదు – అ. న 3. మది – ఎ. ణ.

96. 1. ధాత్ముడైన – అ. బ. మ. ల. శ. ష.

98. 1. గూడిన – కొన్నిప్రతులు 2. విధంబుల – అ. ఇ. ఊ. ఎ 3. రూఢి – న.

99. 1. వాడర్హుడగున్ – న.

100. 1. నుత్తమ వంశ్యున్ – అ. ఈ. ఉ. గ ణ.

102. 1. యైన – వీ శ. ష. కొన్నిప్రతులు.

కెక్కుడుకృత్యముల్ నడపనెట్లగు నిట్టివి చాలునంచుఁ దాఁ
గుక్కలఁ గూర్చి చేయఁ దనకుం దలఁపుల్ [2]దలకూడ నేర్చునే.

103. చ. వలనుఁ గులంబు లేనిపరివారము గోటియు నేల నేర్పు న
గ్గలిక[1]యు భక్తి పెంపు మదిఁగల్గి సుహృజ్జనమిశ్ర[2]మౌబలం
బిలువడి గల్గెనేని నిలయెల్లను నేలఁగఁ[3]జాలు వేయు[4]రా
జుల వినురాజు నేర్పరియు శూరుఁడుఁ గావలయుంజుమీ నృపా.

104. వ. అని చెప్పి వెండియు.

105. సీ. వినుము మయూరంబువిధమున బహుచిత్ర
భంగులఁ బ్రజయంతరంగ మాత్మ
వశముసేయుచు మృదువాక్యముల్ వలుకుచు
మంత్రంబునెడఁ దనమాటవెడల
కునికి శరత్సమయోచితక్రియచాడ్పు
గాఁగధర్మంబు శిఖాప్రకార
మొంది [1]తనర్ప సముల్లాసపటుమై
యానంబు గైకొంచు నధికతరస
తే. మున్నతత్వంబు సంశ్రయయోగ్యమగుటఁ
గాంచుచును దటీవచ్చినఁ గారుకాల
[2]మేచుతెఱఁగున నేచుచు నీచకుటిల
గతులఁ దునుముచు [3]నెగడుట పతికి నీతి.

106. క. కిరణముల భంగిఁ జతురపుఁ
బరిజనవుల నెందుఁ జొనిపి పరకృత్యంబుల్

---

2. సమకూడ, సమకూర - అనిపాఠములు.

103. 1. యునొప్ప భక్తి మదిగల్గి - ప.ల. స. పెక్కు ప్రతులు 2. మై - పెక్కుప్రతులు 3. జేయు జాలు రాజుల - న 4 రజ్జులవిను - వా; రాజులవిను - ఇ. ఐ. గ. బ మ వీ. శ. ష. స; నాజులవిను - ఇ. ఉ. ఘ. ప. ల. స; వాజులవిను - కొన్నిప్రతులు అర్థము చింత్యము.

105. 1. తలిర్ప - ఔ. న. ప, ల. 2. మెచ్చుతెరగునవెచ్చుచు విచ్చగుటిల - ల. శ నెచ్చుచు 3. మెలగుట - డ

నిరతంబును [1]గనుఁగొనుచును
దరణి[2]కరణి వెలుగుఁటొప్పు ధరణీశునకున్.

107. తే. అలుక గూరిమి ఫలదంబు లగుచునుండఁ
గృత్యములఁదా నెఱుంగుచు నిత్యవిధుల
నాయములును వ్యయంబులు నరసి [1]కోశ
సంపదలు గాంచి యునికి రాజన్యగుణము.

108. వ. అనిన విని యుధిష్ఠిరుండు రాజులకు [1]దండంబు సర్వసాధారణంబు తదీయస్వ
రూపంబు విన వలతుం [2]జెప్పుమనిన నన్నరదేవునకు దేవవ్రతుం డిట్లనియె.

-: భీష్ముఁడు ధర్మజునకు దండనీతిప్రభావం బెఱింగించుట :-

సం. 11-121-8

109. సీ. అసితోత్పలచ్ఛాయ[1]మై దంష్ట్రికాచతు
ష్టయమును భుజచతుష్టయము జిహ్వా
కలు రెండుఁ బాదాష్ట[2]కంబును శంకుక
ర్ణములును బహునయనములుఁ గల్గి
[3]యూర్ధ్వరోమంబులు నుగ్రారుణాస్యంబుఁ
గపిలజటాజాలకంబు నొప్ప
నసిగదాశక్తి శరాసన ముసల చ
క్ర ప్రాస [4]శర తోమర త్రిశూల
తే. పరశుముఖసాధనంబులఁ బాపజనులుఁ
దరతరంబ సంఛేదనతాడనాదు

106, 1. గనికొనుచును - న. ప బ. మ. శ. ష పెక్కు ప్రతులు 2. గతివెలుంగు టొప్పు - కొన్నిప్రతులు.

107. 1. కొనుచు - ఓ. ట ల.

108. 1. ధనంబు - న. పెక్కు ప్రతులు 2. జెప్పవే యనుటయు - కొన్ని ప్రతులు

109; 1. మైదంష్ట్రికా - గ. ట. న. ప 2. కంబుర సంఖ కర్ణ - ఇ. గ, మ. ల. శ. ష; కంబును శంఖ వర్ణములు - కొన్ని ప్రతులు3. తామ్ర రోమంబు దారుణాస్యంబును - ఉ ఎ ణ 4 ఘన(నఖ)తోమర - అనిపాఠములు; నఖ - ల. శ. ష.

లైన వివిధ ప్రహతుల నేపడఁచుచును జ
రించు దండంబు [5]సుజనులుప్రియమునొంద.

110. సీ. పరుఁ డసంగుఁడు ధర్మపాలుండు ధర్మ్మండు
విజయుండు [1]శాస్త్రంబు విశసనుండు
గ్రహమతురుఁడు ప్రజాగ[2]రము దురాసదుఁ
[3]డతిసత్యగుండు నిత్యగుఁడు శాస్త
ప్రాగ్వచనుండు శస్త్రంబు బ్రహ్మము [4]తీక్ష్ణ
వర్ష్మండు మనువు శివంకరుండు
కౌమారిసుతుఁడు శ్రీగర్భుండు వ్యవహ[6]ర
తంత్రంబు సంగుప్తమంత్ర మనఁగఁ
తే. బరఁగు[5]పేరుల నొప్పి యధ్వరమయాత్ముఁ
డైనపిష్టుండ దండమై యావహిల్లు
శ్రీసరస్వతి యనునివి [6]శిష్టదండ
నీతినామాంతరంబులు నృపవరేణ్య.

111. వ. ధర్మాధర్మంబులు సుఖదుఃఖంబులు నయానయంబులు నర్థానర్థంబులు బలాబలంబులుఁ [1]బ్రసాదాప్రసాదంబులుమొదలైన సకలావస్థలునుదండంబున సమ్యగసమక్ప్రకారంబులం గలుగుం గావున సమ్యక్ప్రకారంబుచేతదండంబున రక్షింపంబడినప్రజ రాజు నభివృద్ధినొందించు నట్లగుట దండంబు రాజునకుం బరాయణంబు.

---

5. సజ్జనుల్ - పెక్కు ప్రతులు.

110. 1. శాస్త్రుండు - ఖ. ఘ. ణ. బ. మ. శ. ష 2. రుడు - ఒ. శ. ష 3. డతిసత్యగుండు - మ. ష; డత్యంత సత్యుండు నిత్యకుండు - క. బ. శ; డతిసత్యగుండు వేదాంత వేది - ఇ. ఊ. ఒ. ఓ. గ. ప; డత్యంత సత్యుండు నిత్యకుండు శాస్త్ర వాగ్వచనుండు శస్త్రంబు బ్రహ్మము శిష్టధర్ముఁడు మను శివకరుండు - శ 4. శిష్ట వర్ష్మండు - బ. మ. ప; దీక్షవర్ష్మండు - ఉ. గ. ణ. ప. 5. పేరుల. పేళ్ళుల - అని పాఠములు 6. సిద్ధదండ - పెక్కు ప్రతులు.

111. 1. బ్రసాదా ప్రసాదంబులు - పెక్కు ప్రతులు; బ్రమాదా ప్రమాదంబులు - వా

112. క. సత్యప్రకారధర్మము
నిత్యానుష్ఠేయమది సునీతమగుచు నా
దిత్యపతిఁ బ్రీతుఁజేయఁగ
నత్యున్నతి నెసఁగు నాతఁ డన్నప్రదుఁడై.

113. వ. దానంజేసి దండంబు [1]ప్రసన్నంబై వెలుంగుఁ దదీయాభిధానంబులు మఱి యునుం గల వాకర్ణింపుము.

114. ఆ. పురుషుఁ డీశ్వరుండు భూతాత్మకుండు జీ
వుండుప్రాణుఁ డక్షయుండు సత్త్వ
మనఁగ నేడుపేరు లష్టమంబు ప్రజాప
తి యనఁబరగు దండదేవుపేరు.

—:వసుహోముఁడు మాంధాతృనకుఁ జెప్పిన దండోత్పత్తి ప్రకారము:—
సం. 12_122_1

115. వ. దండంబు సాక్షాద్దేవుం డట్లగుటఁ దెలిపెడునది యొక్కయితిహాసంబు గల దంగదేశాధీశుండు వసుహోముం డనురాజు హిమశైలంబున [1]ముంజపృష్ఠం బనం బ్రసిద్ధం బగుశృంగంబునకు దేవీసహితంబుగాఁ జని యందు వసియించి మునిగణపూజితం బగువృత్తంబున నుదాత్తుండయి యుండ నమ్మహీపతి కడకు మాంధాతృండు సనుదెంచి సవినయంబుగాఁ బ్రణమిల్లిన నాభూవల్లభు నకు నతం డర్ఘ్యపాద్యాదు లగునుపచారంబు లాచరించి వచ్చిన[2]పని యేమి యని యడిగిన నప్పుడమిఱేఁడు సవిస్తరంబుగా దండప్రకారంబు వినుటకై నిన్నా[3]శ్రయింప వచ్చితి ననవుడు నమ్మహాత్ముం డతని కిట్లనియె.

116. సీ. అజుఁ డధ్వరంబు సేయంగఁ దలంచి ఋ
త్విజు నాత్మసదృశుని వెదకి యెందుఁ
గానక తానొక్కగర్భంబు ధరియించి
వేయేండ్లకును దుమ్మి వెలువరించె

---

113. 1. ప్రశంసకు నెక్కి - వీ. శ. ష

115. 1. ముంజీ పృష్ఠం - శ. ష. కొన్ని ప్రతులు 2. కార్యంబేమి - పెక్కు ప్రతులు.
3. శ్రయించితి ననవుడు - శ. ష

ఋతసంభవతఁ జేసి ఋతుఁ డను పేరిటఁ
బరగెడు నాప్రజాపతియు ఋత్వి
జుండుగఁ గ్రతు వొనర్చుచునుండ నంతర్హి
తంబయ్యె వలచుచందమున నడచు

ఆ. నట్టి దగుట దండ మధిప కార్యాకార్య
తంత్రభేద మెడలెఁ దానఁ జేసి
మహి గలంగెఁ గడు నమర్యాద వర్తించెఁ
గమలజుండు విష్ణుకడకుఁ జనియె.

117. క. చని సంప్రార్థించి యతనిఁ
గొని రుద్రునిఁ గాంచి నీసఖుం డీతఁడు వ
చ్చిన కార్యము గృపతోడను
విను మని దండంబు తెఱఁగు వినిపించెఁ దగన్.

118. వ. అట్లు లోకరక్షకుం డగుపుండరీకాక్షు దండగొని దండాభావంబున జగంబు గలంగు టెఱింగించిన నవ్విరించి పలుకులు మనస్కరించి మహాదేవుండు నిజప్రభావంబు దండంబుగాఁ గల్పించి దండనీతి కాశ్రయుండై పరగు చుండె.

119. సీ. వినుము ఋగ్వేదాది వేదముల్ నాలుగుఁ
గల్పాదులైన యంగంబు లాఱు
బెరసి విద్యలు పది పేర్చు పురాణంబు
లన్నియు నొకవిద్య యధిప ధర్మ
విదులు సెప్పెడు శాస్త్రవితతియంతయు నొక
విద్య సర్వన్యాయవిస్తరంబు
నొకటి మీమాంస దానొక్కటి యిట్టులు
వివరింపఁ బదునాల్గు విద్యలయ్యె
తే. వైద్యకోదండగాంధర్వవిద్య లర్థ
శాస్త్రమగునీతివిద్య తత్సహితవృత్తి
వెలయఁగాఁ బదునెనిమిది విద్యలభవుఁ
డేర్పరించె జగత్త్రయహితముపొంటె.

120. వ. ఇట్లు సమకట్టి దండంబును దండనీతిప్రపంచంబు లయిన యవ్విద్యలను విష్ణువశ గతంబులు సేసె నాసర్వేశ్వరుం డత్తమ్మిచూలికిఁ దుమ్ము ఘటించి యీభంగిం బ్రజాపతి ప్రసవంబు గావించె దండనీతి సమగ్రరూపయైచెల్లె నెల్లజగంబులుం బ్రియంబందె నరవిందభవునియాగంబునుసుప్రయోగంబై నడచెవిష్ణుండు దండ నీతిశాస్త్రంబు సకలంబు నాంగిరసునకిచ్చె నాంగిరసుండింద్రమరీచులకు మరీచి భృగునకు భృగుం డనేకమునులకు నిచ్చె నీక్రమంబున నది జగంబులం బరగె దండంబు జాగరణంబున లోకంబు మర్యాదామహితంబై వర్తిల్లెఁ గపర్ది శంకరుండు రుద్రుండు భవుండు స్థాణుం డుమాపతి యనుపేళ్లం బరగు నద్దండదేవుని నతులధర్మంబు[1]న నయించుభూపాలుం డైహికాముష్మిక సిద్ధులం బొందు.

121. క. అని వసుహోముఁడు సెప్పిన
విని మాంధాతృండు దండవిభవజ్ఞుండై
యనఘ మహీపరిపాలన
మొనరించెను [1]నీతిదండయుక్తి వెలయఁగన్.

122. క. ఈయాఖ్యానము విని భూ
నాయకుఁ [1]డెవ్వం డిలాజనంబుల నతుల
న్యాయంబునఁ బాలించుఁ జి
రాయుష్మిరపుణ్యభాగి యగు నతఁడు నృపా.

—: *భీష్ముఁడు ధర్మరాజునకు ధర్మార్థకామంబుల తెంబం గెఱిగించుట* :—
సం. 12-12ఓ-3

123. వ. అనిన విని ధర్మనందనుండు ధర్మార్థకామంబుల నడవడి యెట్లయిన మేలై చెల్లునని యడిగిన భీష్ము ండిట్లనుఁ దొల్లి [1]యాంగరిష్ఠుం డను నరవరుండు

---

120. 1. లననూనయించిన - శ. ష పెక్కు ప్రతులు.
121. 1. నిశిత దండ - మ. శ. ష; విహిత దండ - ట
122. 1. డెవ్వడిలలో జనం - క. ఘ. బ. మ. వీ. శ. ష
123. 1. అంగరిష్ఠుడు - చిత్రశాలాప్రతి; అరిష్ఠుడు - పి. పి. యస్. శాస్త్రి ప్రతి 12 - 114 - 10; యంగ పతియగు వరిష్ఠుడుఁ గరిష్టుడు. నరిష్టుడు - అ.ఆ.మ.శ.ష. కొన్ని ప్రతులు

కామందకనాముం డైనముని నిట్లని యడుగ నతం డతనికిఁ జెప్పినభంగిం
జెప్పెద నాకర్ణింపుము.

124. చ. అనయముఁ బేర్చుకామమున నర్థము ధర్మముఁ గ్రాఁగుఁ గామతం
త్రనిరతుఁడైనవాఁడు సుపథప్రతిపన్నుఁడు గాఁడు దుష్టదం
డన మొనరింపఁ డట్టిపతి డాయరు సాధులు నార్యులున్ సుహృ
జ్జనులును దానఁ జేటునగుఁ జావును బాటిలు నెల్లభంగులన్.

125. ఉ. కావున ధర్మసిద్ధికి ముఖంబగు నర్థమునందు నిష్ఠమై
నేవిధినైన ధర్మరతి యెక్కుడుగా మదిఁ జొన్పుటొప్పుఁ గా
మావిలబుద్ధిగాక యుచితాగతసౌఖ్యము లాచరించుచున్
భూవిభుఁ డెప్డు భూమిసతిఁ బొంది రమింప మహోన్నతుం డగున్.

126. క. అన విని ధర్మతనూజుఁడు
జనమ్ము [1]శీలమ్ము నధికసంస్తుత్యముగాఁ
గొనియాడుఁ దత్స్వరూపం
బనఘా వివరింపవే దయారతి [2]నాకున్.

127. వ. అనుటయు నాపగాతనయుండు వినుమని యతని కిట్లనియె.

128. క. మున్నింద్రప్రస్థంబున
నున్నతి మెయి ననుజతనుజయుక్తంబుగ నీ
వున్నతెఱఁగు దుర్యోధను
కన్నులు [2]గమరింప నతఁడు గడు వగ నొందెన్.

129. వ. భవదీయసభయొప్పునకును రాజసూయంబు[1]చెల్లినయుల్లాసంబునకును నట్ల
సహ్యాపడి ధృతరాష్ట్రునితో భవద్గృహంబున నిచ్చలుం బదివేవురు భూసురులు
పసిండిపళ్లెరంబులం బాయసాహారంబులు గొనుట మొదలుగాఁగ లక్ష్మిపెం
పుగ్గడించి తనవగపుదోఁపం బలికిన నతం డతని కిట్లను మధురాన్నపానమణి

---

126. 1 శీలంబు - పెక్కు ప్రతులు 2 మాకున్ - కొన్ని ప్రతులు.

128. 1. మైనను. గానను - అని పాఠములు. 2. గమలింప - అ. క.

129. 1. సేసిన - అ. బ. మ. వీ ష. కొన్ని ప్రతులు.

భూషణవరవాహనాదులం జేసి యుజ్జ్వలంబై యున్నది గాక నీయైశ్వర్యం బసదేపాండవాగ్రజుం డెక్కుడు మెఱసియునికియుం గలదు వినుము చెప్పెద.

130. ఆ. శీలవంతులైన సిరిఁ బొందుదురు ధర్మ
తనయునింటిసిరికి నెనయనంగ
నెక్కుడనఁగ లక్ష్మి యెసకం బెసఁగ నీవు
శీలమలవరింపు చిత్తమునను.

131. వ. మాంధాతృండు నాభాగుండు మొదలయిన మేదినీపతులు శీలంబునంగాదె యీలోకంబునం బెంపువడసి రివ్విషయంబునకు నొక్కయితిహాసంబుగల దాకర్ణింపుము.

132. క. దనుజవిభుఁడు ప్రహ్లాదుం
డనిమిషపతి రాజ్యలక్ష్మి యతులితశీలం
బునఁగొని త్రైలోక్యంబును
దనకు వశగతంబు సేసె [1]ధర్మం బలరన్.

133. క. దానికి రోసి బృహస్పతి
తోనమరేంద్రుండు మేలు దొరనువిధమె
ట్లోనావుడు భార్గవునిం
గానఁగ జను మతఁడు సెప్పుఁ గరుణాన్వితుఁడై.

134. క. అని గురుఁడు [1]వంప నింద్రుఁడు
సని భార్గవుఁగాంచి మేలు సమకూరుతెఱం
గనఘా యుపదేశింపవే
యనినం బ్రహ్లాదుఁ జెందు మతఁ డెఱిఁగించున్.

135. ఆ. అతని నాశ్రయించి యవ్వెర విప్పించి
కొనిన మేలువొందు ననియె భార్గ
వుండు వజ్రి బ్రాహ్మణుండయి ప్రహ్లాదుఁ
జేరి శిష్యవిధులు సేయుచుండె.

ఒ. నికియుం గలదు - కొన్ని ప్రతులు; నికిం గలదు - వా. కొన్ని ప్రతులు.

132. 1. దర్పం బలరన్ - ఆ. ఊ. ఎ. ఏ. త. ద. ప. ల. కొన్ని ప్రతులు.

134. 1. బనుప - పెక్కు ప్రతులు.

136. వ. అంత నద్దానవేంద్రుండు ప్రసన్నుండై భూసురాకృతి [1]యయినసురపతితో సంభాషించిన నతఁడు నీకుఁ దైత్రిలోక్యరాజ్యంబు సంప్రాప్తంబైన కారణం బేమి యెఱిగింపవే యనుటయు.

137. ఆ. దనుజనాథుఁ డిట్టులను రాజనను గర్వ
మున ధరామరులకు మనసు గందఁ
జేయ నెపుడు నేనసూయాదు లమ్మహా
త్ములకు ధనము లిత్తు నెలమితోడ.

138. వ. వారలు మెచ్చునట్టిశీలంబునం బ్రవర్తి[1]ల్లు దానంజేసి మహోన్నతుండనైతి.

139. క. అనవుడు నీశీలమునా
కనఘా దయనొసఁగవే మహాత్ములఁ దగఁ జెం
దినవారు బ్రదుకవలదే
యని దీనత దోఁప ననిమిషాధిపుఁ డరిగెన్.

140. క. విని ప్రహ్లాదుఁడు గృపదన
మనమునఁ గదురంగ విప్రమాత్రుఁడు గాఁడీ
తనిభంగిఁ జూడ ననువెఱ
పును బుట్టుఁగనిచ్చె శీలముం బెంపెసఁగన్.

141. తే. పడసి యింద్రుండు [1]శీలసంపన్నుఁ డగుచుఁ
జనియెఁ దదనంతరంబ యద్దనుజ[2]వరుని
తనువునందుండి [3]తేజిష్ఠతనువిలాసుఁ
డైన పురుషుండు వెడలిన నతఁడు సూచి.

142. వ. నీవెవ్వండవన నప్పురుషుండేను శీలింబ నీవిచ్చిన యవ్విప్రుపాల వసియింపం జనియెద ననిచెప్పిపోయెం దదనంతరంబ క్రమంబునం దేజోమయరూపం బులు నిజదేహంబుననుండి నిర్గమింప నద్దానవేశ్వరుం డడుగుచు.

---

136. 1. తోనున్న సుర - ఖ

138. 1. ల్లుదు దానం జేసి - ఘ. న. ప. బ, మ. ల

141. 1. హర్ష సంపన్ను - అ. ఒ. ఔ. ఖ. త. ద. న. ప. బ. మ. ల. శ. ష. విభుని - కొన్నిప్రతులు. 2. తేజస్వి తను విలాస - అ.ఆ. క. ప. మ. ల. వీ. శ. ష.

143. క. ఉత్తమధర్మము సత్యము
వృత్తంబు బలంబు [1]నగుట వినఁబడె బడిఁ ద
చ్చిత్తము విషాదమంద మ
హత్తరమూర్తి యొకవారిజానన వెడలెన్.

144. క. వెడలిన నీవెవ్వెతవని
యడిగిన నాతనికి నిట్టులను దీనత న
ప్పడఁతి సిరి నేను బలమె
క్కడకు నరుగు నందుఁబోవఁ గడఁగి వెడలితిన్.

145. చ. అనిన భయంబు నొంది యతఁ డాసతితోఁ బరమేశ్వరీ మహా
వినయమతిన్ దనుం గొలిచె విప్రవరుం డతఁ డెవ్వఁడన్న న
వ్వనిత సురాధినాథుఁడు భవద్ఘనరాజ్యవిభూతి యింతయుం
గొనుటకు నిన్నుఁ జెందె నిటు గోల్పడి తీవును నీదుశీలమున్.

146. వ. వినుము చెప్పెద శీలంబున ధర్మం[1]బు వెలయు ధర్మంబున సత్యంబు దొరకొను సత్యంబున వృత్తంబుసొప్పడు వృత్తంబున బలంబు వాటిల్లు బలంబున నేను గలుగుదుం గావున సమస్తంబునకుమూలంబు శీలంబనిచెప్పి సిరి పురందరు పాలికి ధర్మాదులతోడఁగూడం జనియె ననుటయు దుర్యోధనుండు శీలం బెట్టిదనిన ధృతరాష్ట్రుం డతని కిట్లనియె.

147. క. [1]ఒలసి మనోవాక్కాయం
బుల [2]ద్రోహాభావ మఖిలభూతముల యెడం
గలిమి విను శీలమది మే
లొలయించును దాన నుల్ల[3]మూన్పుము పుత్రా.

148. క. పరహితము సిగ్గుపాటుం
బొరయక యుండంగ నెదిరి బోధించుటయున్
నరసముదయంబు వొగడెడు
చరితము శీలమున కంగసంపద వత్సా.

---

143. 1. నమట విని పదపడి - ఒ. ల; లగుట విను పదపడి తచ్చిత్తము - బ. శ. ష.

146. 1. బెలయు - ఆ. జౌ. ట. డ

147. 1. ఎలమి - కొన్ని ప్రతులు 2. దోషాభావము - మ; స్నేహపు భావమఖిల - ప
3. మున్పుము - మ. వీ; మూనుము - క; మూరడు - గ. ల

149. క. అనియె ననిచెప్పి భీష్ముం
డనుధర్మజుతోడ నీకు నదినై జమ యే
ను బోధించితి శీలము
మనమ్మునం దిరము సేయు మనుజాధీశా.

150. వ. అనిన విని యజ్ఞనపతి భీష్ముని తో నాశ యనునది యనంత[1]యై యుండునది నిరర్థకయైన నయ్యెడు దుఃఖం బధికం బది దుర్యోధనుం బేర్చి కలసియుండం జూచితి నమ్మహాత్ముండు దేఱక మదీయాశఁ గుంఠితంబుఁ జేసి నన్ను దుర్బుద్ధిం గావించె నది విషాదంబు సేయు నాశ నడంచుట యరిది గదే యనుటయు నాశాదోషనిరాసకంబైన యొక్కయితిహాసంబు గలదు [2]వినుమని యక్కురు సత్తముం డిట్లనియె.

-:భీష్ముఁడు ధర్మజునకు సుమిత్రుఁ డనురాజు చరిత్రంబు సెప్పుట:-

సం. 12_125_8

151 సీ. హైహయుండు సుమిత్రుఁ డనురాజు వేఁటవో
యినచోటఁ దనచేత నేటువడిన
మృగ మమ్ముతోఁ బాఱఁదగిలె వెన్వెంటన
యదియును నొక[1]మరి యగ్గమయ్యు
నొకమరి దవ్వయ్యు నొకమరి దృష్టిక
గోచరం బయ్యును ఖుర[2]పదంబు
[3]లరసిపాఱిన నింతనంతఁ[4]దోఁచియు నాశఁ
బెనుచుచుఁ జని మహావనముసొచ్చె

ఆ. నవ్విభుండు డస్సి యచ్చట నొకముని
పల్లెకేఁగి మునులు ఫలజలములఁ
దృప్తుఁ జేయ డప్పిదేఱి యున్నెడ ఋష
భాఖ్యుఁడైనపసి యతనితోడ.

---

150. 1. తంబై యుండు - కొన్ని ప్రతులు. 2. దాకర్ణింపుమని - బ. మ. వీ.

151. 1. చోటనగ్గ మయ్యు - అ. ఆ. వ. కొన్ని ప్రతులు. 2. పుటంబు - ఘ. బ. మ. శ. ష. 3 లలసి - మ. వీ. శ. 4. దోచుచు - మ. వీ. ష

152. క. వనమున నెక్కటి నీవే
పనికై చనుదెంచి తేల పరమవిషాదం
బునఁ [1]బొందెదనిన నాతం
డను నొకమృగమమ్ముతోడ నరుగఁగ వెనుకన్.

153. క. ఆసాసల వచ్చితి నను
గా[1]సిం బెట్టి యది యడవిఁ గలసెను మృగయా
వ్యాసక్తుఁడు వగచుం దన
యేసిన మృగ[2]మనఘ తప్పి యేఁగుట[3]కుఁ గడున్.

154. వ. ఆశ యింత దుర్నివా[1]ర యగునే యనిన నమ్మునిపతి యమ్మనుజపతి కిట్లనియె.

155. క. విను తీర్థయాత్ర సని యే
నను త్తమంబైన బదరికాశ్రమమున నొ
క్కనిఁ గాంచితిఁ గృశగాత్రునిఁ
దనుఁడను పేరింటివానిఁ దాపస[1]వర్యున్.

156. క. కని భక్తిం బ్రణమిల్లుడు
ముని యాతిథ్యంబొనర్ప మోదంబున నా
తనిపాల ధర్మఫణితులు
వినుచుండఁగ నొక్కధరణివిభుఁ డేతెంచెన్.

157. వ. విషాదవివర్ణుం డగుచు సపరి[1]వారంబును సదారంబునుగాఁ జనుదెంచి యజ్ఞపతి మునిపతిం గాంచిన నతం డతిథిపూజాసత్కారంబులు సేసి యాగమన కారణం బడిగిన నన్నరనాథుండు.

158. చ. తనయుఁ డొకండ వాఁడు గుణధాముఁడు క్రీడ నవాంఛసాంద్రకా
ననమునకేఁగి కాడుపడినం దడవం జనుదెంచి యెందుఁ గా

---

152. 1. గుందె, వందె – అని పాఠములు.
153. 1. సిల్లగ జేసి యడవి – అ. 2. మపుడు తప్పి యేగిన కతనన్ – ఆ 3. కతనన్ – ప
154. 1. రంబగునే – ఖ. మ. పీ. శ
155. 1. ముఖ్యున్ – ఆ
157. 1. వారంబుగా – అ. ఆ. మ. పీ. ష. స. కొన్ని ప్రతులు.

నన మదియాశ ద్రిప్పికొనినన్ వెగడందుచు వచ్చినాఁడ న
న్న నతఁడు వల్కకుండె వదనం బొకయించుక వాంచి చింతతోన్.

159. క. చింతించునతనితో భూ
కాంతుం డిట్లనియె మఱియు గాఢతరాశా
క్రాంతత దుర్లభఫలయగు
టింత యసహ్యమగునయ్య యెడఁద మునీంద్రా.

160. వ. అనుటయు నత్తాపసోత్తముం డమ్మహీపతియాననం బాలోకించి.

161. క. ఏనరుఁడు మానసము ధృతి
నూన నుచితవృత్తి నుండు నుదిలగొనక యెం
దైనను నెయ్యదియేనియు
వానికి దుర్లభము లేదు వసుధాధీశా.

162. క. [1]అర్థాదులగుఫలంబులు
ప్రార్థించినచోట సిగ్గువఱుపక తగ న
[2]య్యర్థి సులభార్థు జేయు కృ
తార్థుఁడు దుర్లభుఁడు దలఁప నఖిల[3]జగములన్.

163. వ. అని పలికి పూర్వాచారస్మారకత్వంబున నిట్లనియె.

164. క. వినుము గుణవంతుఁ డొకరుఁడు
ధనవంతుండైన యొక్కధరణీనాథుం
దనకూడుసీరకై కాం
చనమడిగి తదీయ బాలిశత్వము పేర్మిన్.

165. క. విహతాశుండై లజ్జా
మహితంబగు నాశ దొఱఁగు మదితో సకల
స్పృహయును నెవ్వనియందును
వహింపనని యతులమైనవ్రతముం బూనెన్.

---

162. 1. అర్థార్థులగు జనంబులు - త 2. య్యర్థుల సార్థుల జేయు - ల; య్యర్థుల సంతస పెట్టు కృతార్థుఁ - అ 3 జనములన్ - ఆ. త. ద

166. వ. అని చెప్పి యప్పార్థివుం దొల్లి తాను ధన మర్థించి యఫలితప్రయత్నుండై తత్కాలజనితవైరాగ్యంబునం దపస్వియగుట దేటపఱచి వెండియు.

167. చ. వడఁబడి యీనివానియెడ నుల్లమునందుఁ గృతఘ్నతం గడుం
జెడుగగు దుర్వినీతునెడఁ జిత్తము కోర్కికిఁ బట్టుసేసి లే
వడి యగునీచకాంతయెడ వారక యాసలు సాఁగు [1]నిట్లు పె
క్కెడలను బాఱు నాసగమియెల్లఁ దొఱంగుము సౌఖ్యమొందెడున్.

168. వ. అని యాసపజ్జంబోవమి సుఖకరంబగుటం దెలిపి యవ్వీరద్యుమ్ననకుం గరుణించి యతనికొడుకు భూరిద్యుమ్నుం దనతపోమహిమ నాకర్షించి వీడు కొలిపె ననిచెప్పి ఋషభుండు సుమిత్రునిచిత్తంబు మృగయాశాయత్తంబు గాకుండునట్లుగా బోధించెఁ బాండవాగ్రజా నీవును నివ్వాక్యంబు లాదరించి సుస్థిరుండవై నిరాశ[1]త్వంబున సంతాపంబుదక్కి సుఖ[2]విగమ్మని పలికిన భీష్ముని తో నబ్భూపతి భవదీయవచనామృతాస్వాదనంబున మనంబు దృప్తి సనదింకను ధర్మప్రకారంబులు వివరింపు మనిన నతం డతని కిట్లనియె.

169. క. తనభూమిఁ బరులభూమిని
ధనము లుపార్జింపవలయు ధరణీశునకున్
ధనములు మూలము రాజ్యం
బునకును మూల మగుధర్మమునకు నరేంద్రా.

170. క. అది బెట్టిదంపువెరవున
మృదుభూతోపాయమునను మెయికొనద ప్రజం
బొదువవలయు నాజ్ఞాసం
పద గల[1]సాకతముతోడఁ బతి యవహితుఁడై.

171. క. విను బండారము వెరుఁగని
జనపతికి బలంబు మిత్రసంపదయును గ
ల్గునె బలమిత్రవిహీనున
కొనరువె రాజ్యంబు విభవ మున్నత మగునే.

---

167. 1. నట్లు - కొన్ని ప్రతులు.

168. 1. త్వంబున - అ. మ. పి 2 వగుమని - కొన్ని ప్రతులు.

170. 1. స్వాగతము తోడ - అ. మ. ల. శర. స

172. ఉ. కావున నర్థసంపదలు గల్మియ యింతకు మూలమైన ను
ర్వీవరుఁ డాత్మశక్తి కతిరిక్తములైన సముద్యమంబులం
దా[1]వెలయం దలంచి సముదగ్రతఁ గైకొనుటొప్ప దవ్విధం
బావిభుతొంటికల్మికిని హానియొనర్చు హరించుఁ బ్రాణముల్.

173. క. తనకొలఁది నుపాయంబులు
వొనరిచి ధనవంతుఁడగుట భూపగుణము ని
ర్ధనుని నిజప్రజయును గై
కొనదు విరోధులును సరకు గొనరు కుమారా.

174. క. తెరువాటు[1]న ప్రుచ్చిమి ను
ద్ధరులగు క్రూరులకు మూఁక దోరంబగు న
వ్వైరవరిదొరల బలంబుగ
ధరణీశుఁడు గూర్చుకొనుట దైన్యము దెచ్చున్.

175. క. అన్యాయంబునఁ [1]బొదలిన
సైన్యముచే [2]సమరజయము సమకూర దనూ
నన్యాయపరులు గాంతురు
మాన్యత్వము [3]దస్యులైన మనుజాధీశా.

176. వ. ఇట్లగుటకు నుదాహరణం బగునొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము.

-:భీష్ముండు ధర్మజునకుఁ గాపవ్యోపాఖ్యానము సెప్పుట:-

సం. 12-91-1

177. సీ. అవనీశ పాఁయాత్రాచలంబున నుండు
నొకబోయ ధర్మసంయుక్తబుద్ధి

---

172. 1. వెలయం దలంచి - ప. మ. ల. పీ. శ. ష; వలియం దలంచి - వా. కొన్ని ప్రతులు.

174. 1. నుముచ్చిమి - కొన్ని ప్రతులు.

175. 1. బొదివిన - అ. ఊ. ఎ. శ. ష. 2. జయము కలన సమ - జౌ. ప 3. ధన్యులైన. ధన్య లేని, ధన్యలగుచు - అని పాఠములు.

వింట నేర్పరి మృగవితతి[1] ప్రకారజ్ఞుఁ
డారణ్యదేశసంచారశాలి
తల్లికిఁ దండ్రికిఁ దద్దయుభక్తుఁడై
ఫలమూలమధుమాంసములును మేలి
కూడుగూరలు [2]దొరకొల్పి వారికిఁ దృప్తి
యావహించుచు శయనాసనాదు

తే. లగుపదార్థముల్ హృద్యంబులుగ నొనర్చు
వలయునాహారములు మునివరుల కిచ్చుఁ
[3]బగఱఁ దోఁచినఁ బరిమార్చు భండనమున
నొకఁ[4]డ వేవుర నైన మహోగ్రగతుల.

178. క. [1]కాపవ్యుండను పేరను
దీపించిన యతనిభూరితేజము గని ర
ణాపరుఁడు వలయు మనకని
యాపొలమునఁ గల్గు దస్యులందఱుఁ దమలోన్.

179. ఆ. అతనిఁ దమకు నెల్ల నాధిపత్యముసేయు
వానిఁగా వరించువారు గాఁగ
నిశ్చయించి కూడి నెమ్మిమైఁ జనుదెంచి
కాంచి యిట్టు లనిరి గారవమున.

180. క. బలవిక్రమసంపన్నుఁడ
వలఘుచరిత్రుఁడవు మమ్ము నందఱఁ బ్రభువై
తలకొని రక్షింపుము నీ
వలచినపని గొనుము పుత్త్రవర్గముఁ బోలెన్.

181. వ. అనిన విని యతండు వారల కిట్లనియె.

---

177. 1. ప్రమాణజ్ఞుడు – ఆ. ఔ. క. ట. 2. సమకొల్పి – గ. స 3. బగర దొడరిన – అ. ఉ. ఎ. త మ. ల శ. ష; బగరు దాకిన – న; బగరు దోచిన – ఏ. గ 4 డువెరవున నైనమహోగ్ర – ఏ

178. 1 కాపత్యుం. – అని పాఠము

182. సీ. శిశుజన మునిజన స్త్రీజనంబులఁ జంపఁ
గాదెట్టివాఁడైనఁ గడఁగి మీఁదఁ
గవియక పొడుచుట కల్మషం బంగనఁ
జెఱపట్టఁ దగదు విశేషమొకఁడు
వినుఁ [1]డెల్లసత్త్వంబులను [2]బెంటిఁ జంపుట
పాపంబు గోవుల బ్రాహ్మణులను
సంకటపెట్టంగఁ జనదు తదీయహి
తము గోరి పూని యుద్ధంబు సేఁత
తే. యధికపుణ్యంబు సస్యక్రియావిఘాత
మాచరించుట గడుదోష మవనిప్రజకు
బాధ గావించి కుడిచి శవంబు దొలుచు
[3]ప్రువ్వుగతి నది వొలియంగఁ బొలియు [4]నతఁడు.

183. వ. అని చెప్పి మీర లీధర్మాధర్మంబు లెఱింగి నాపంచిన తెఱంగున [1]బ్రదికెద రేని మీకు ముఖ్యుండు నయి [2]సఖ్యంబు సౌఖ్యంబుఁ బెనుప మీయోగ క్షేమంబు లరసెద ననియె దానికి వారలందఱుఁ [3]బ్రీతిం బొంది యాతని [4]వశంబున వర్తించె వర్ధిల్లి రిట్లు కాపవ్యుండు సాధులకు హితంబగునట్లుగా దస్యులం బాపంబులకుం బాపి తానును వారును నిహపరసిద్ధులం [5]బశస్తి వహించె.

184. క. కాపవ్యోపాఖ్యానము
పాపహరము దీనిశ్రవణపఠనము లటవీ
వ్యాపార క్షేమంకర
రూపములగు [1]దస్యుమృగవిరోధము లడఁచున్.

---

182. 1. డెట్టి సత్త్వ జాతిని - వీ 2. బట్టి చంపుట - కొన్ని ప్రతులు 3. పురువు. పుర్వు - అని పాఠములు 4. నరుడు - కొన్ని ప్రతులు.

183. 1. దిరిగెద రేని - మ. వీ. శ. ష; బరగెద రేని - ప 2. సత్యంబు - గ. వీ. 3. బ్రియంబు నొంది - కొన్ని ప్రతులు 4. వచనంబున - మ. వీ, శ. ష. స. 5. బ్రసిద్ధి వహించిరి - మ. ల. శ. ష. పెక్కు ప్రతులు; బ్రశస్తి వహించె - వా. (పోల్చుము. బాల. వ్యా. క్రియ— 120)

184. 1. వన్య మృగ - ఒ. ఓ. క

—: భీష్ముడు ధర్మజునకు దీర్ఘదర్శి మొదలగు మత్స్యముల తెఱం గెఱింపుట :—

సం. 12-135-1

185. వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లను దీర్ఘదర్శియుఁ బ్రాప్తకాలజ్ఞుండును దీర్ఘసూత్రుండును ననుమత్స్యంబులు మూఁడు జలచరబహుళం బగునొక్క యేటిమడువునఁ దమలోనం బొందు గలిగి [1]యుండునవి వేసవిసొచ్చిన దీర్ఘదర్శి [2]దక్కటి రెంటినిం గూడం బిలిచి.

186. క. మడువింకఁగఁ బాఱెడు నీ
రెడత్రెవ్విన నొండుసోటికేఁగఁగ రా దె
ప్పుడు నింకని[1]నీళ్లులుగల
మడువునకుం బోవవలదె మనకిట్టియెడన్.

187. తే. అనినఁ బ్రాప్తకాలజ్ఞుఁ డిట్లనియె నేది
ప్రాప్తమయ్యె నక్కార్యంబుభంగి నెఱిఁగి
యప్పటికిఁ దగునట్లు సేయంగవలయు
మానితోపాయవృత్తి నేమఱుట లేక.

188. వ. అనిన నయ్యిరువురుదఱంగుల పలుకులు విని దీర్ఘసూత్రుం డిట్లనియె.

189. క. జడనిధిచందంబున ని
మ్మడు వొప్పఁగ నిప్పుడేమి [1]మాఁడెనె యిమ్మై
నడిచి[2]పడ రిత్తనెవ్వగ
లుడుగుఁడు నుఱిచూచికొంద మొయ్యన తఱితోన్.

190. క. అనుటయు నిది కరముగా
దని పల్కుచు దీర్ఘదర్శి యంబుస్రోతో

---

185. 1. యుండ వేసవి - శ ష కొన్ని ప్రతులు. 2 దక్కిన - కొన్ని ప్రతులు

188. 1. నీళ్ళుంగల - కొన్ని ప్రతులు

189. 1. మాలెను నిమ్మై - వీ. స; మాడెను నిమ్మై - ష; మాడినవిమ్మై - కొన్ని ప్రతులు; మాటికి నిమ్మై - ఈ. ఖ. ఘ. ల. 2. పడిమెదరు నెవ్వగ - ఎ. స.

జని[1]తాయమగుపథమునఁ
జని చొచ్చెం బెద్దమడువు సమ్మదలీలన్.

191. వ. తక్కి నరెండును నంద నిలిచె నిట్లు నిలిచిన యమ్మత్స్యద్వయంబునకు భయంబు జనియింపం గతిపయదవసంబులకు.

192. క. పాఱెడునీ రెడ్రెవ్వఁగఁ
[1]దాఱ బెడిదమైనయెండ దనుకఁగ నివురం
బాఱె మడువంతవేడుక
కాఱులు జాలరులు [2]సొచ్చి క్రందుకొనంగన్.

193. క. వెఱవున [1]నూఁతల[2]నెత్తెలఁ
గరముల మత్స్యములఁ బట్టి కడుసంతసముం
బొరయుచుఁ ద్రాళ్ళం గ్రువ్వఁగ
గరమూహించి[3] మదిఁ బ్రాకాలప్త[4] జ్ఞుండున్.

194. క. ఇందొకత్రాడు గఱచి యే
నొందంగాఁ గ్రుచ్చినట్ల యుండెద వీరిం
క్రందుకొనుట మానంగ న
మందత నది యెడల విడిచి మడువు దరిసెదన్.

195. క. అని యొక గుదిమీల నడుమ
నెనయంగాఁ దూఱి కఱచి యిరుదౌడలఁ ద్రా

---

190. 1. తాదర మగు – క. శ; తాశయ మగు – ఈ. ఖ. ఘ.

192. 1. దార, ధార – అని పాఠములు కలవు. ఈ పాఠమున సాధురేఫ ఫకట రేఫములకు ప్రాస కూర్చినట్లగును. పెద్ద తాళ పత్ర ప్రతులలో మొదటి పాదమున 'పారెడు' అని సాధురేఫముతో గ్రహింప బడినది కాని 'పాఱు' – ప్రవహించు ననునర్థమున నిది సాధురేఫముతో నుండుట ప్రాచీన కవులందు కానరాదని శ. ర. 2. జూచి – కొన్ని ప్రతులు.

ప నూదిన – ఆ. ఊ. ఐ. ట. ద.

2 నేతల – కొన్ని ప్రతులు 3. చుకొని ంపి – న. వీ 4. జ్ఞుడనున్ – బ. మ. ల. శ. ష. స.

డొనరంగఁ బట్టుకొని [1]క్రు
చ్చినచందము దోఁప మూర్ఛఁజెందిన భంగిన్.

196. వ. ఉన్నంత [1]వేఁటదీఱ యగ్గుది గలయతండు.

197. క. తెలినీట రొంపివోవం
దొలుచునెడం ద్రాడు విడిచి [1]దురితంబునకుం
దొలఁగి పొరదప్పి యందొక
జలచర[2]మున్న యెడ కేఁగె సంభ్రాంతగతిన్.

198. క. ముట్టఁబడి దీర్ఘసూత్రుం
డిట్టట్టరుగఁగ నుపాయ[1]మేది యొకనిచేఁ
బట్టువడెఁ దనదుడెందము
పట్టు[2]వదలి చకితవికలభావేంద్రియుఁడై.

199. క. విను దౌదవ్వులఁ గార్యము
గని[1]కొని వలయుపని మున్నకావింపఁగ నే
రని[2]జడుఁడు దీర్ఘసూత్రుం
డను నమ్మత్స్యంబుభంగి నాపద నొందున్.

200. తే. అప్పటికిఁ దోఁచినట్టులు దప్పకుండ
ననువుతో ధృతిగల్గి కార్యంబు నడపు
నతఁడు ప్రాప్తకాల[1]జ్ఞాఖ్యు నట్లపోలెఁ
బరమ[2]సంశయమయ్యెడు బ్రదుకు గాంచు.

201. క. ధుర్యత ననాగతములగు
కార్యము లూహించి పనితగం జేయునయా

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R I.
Acc. No.

---

195. 1. గ్రుచ్చిన - మ. వీ. శ. ష
196. 1. వేటకారులు పంక ప్రక్షాళనంబున కుద్యోగించు నెడ గుది గలయ గనుంగొని యా ప్రాప్త కాలజ్ఞుండున్న ఁగుది గల యతడు - ఈ. ఏ. ఓ. ఖ
197. 1. దూరంబుగ బాతొలగి - ఇ. ఊ 2. మున్నెడకు జనియె సంభ్రమ మతియై-అ
198. 1. మెడలి - అ. ఆ. పెక్కు ప్రతులు. 2. గదలి - కొన్ని ప్రతులు.
199. 1. కొనవలయు - వీ. శ. ష. - కొన్ని ప్రతులు. 2. జనుడు - అ. బ. మ. శ. ష
200. 1. జ్ఞాని యట్ల పోలె - క. మ. వీ. శ. ష 2. సమ్మద మగు నట్టి పదము గాంచు - అ

చార్యుఁడు సౌఖ్యముఁ బొరయును
నార్యస్థితి దీర్ఘదర్శియనుమీను[1] క్రియన్.

202. వ. అనిన విని ధర్మనందనుండు పెక్కండ్రు [1]పగఱకు నగ్గమై హీనబలుండైన నరపతి [2]యెప్పరుసున నాపద నిస్తరించువాఁడని యడిగిన నప్పుడమిఱేనితో భీష్ముండు మార్జాలమూషికసంవాదం బను నితిహాసంబు గలదది నీదగు ప్రశ్నంబునకు సదుత్తరంబగు వినుమని యిట్లనియె.

-: పలితరోమశులను మూషిక మార్జాలంబుల సంవాదప్రకారము :-

వం. 12-136-18

203. సీ. అడవిలో నొకమఱ్ఱియడుగున లాఁగలఁ
బలితుండు నానొక్క యెలుక యుండు
నమ్మహీజము మీఁద ననిశంబు రోమశుం
డనుపిల్లివసియించు నాసమీప
మున [1]సంజకడ నిత్యమును మృగంబుల కురు
లొడ్డి వేకువ వచ్చి యొక్కమాలఁ
డగపడ్డవానిఁ గొంచరుగు నొకప్పు డా
హారంబునకుఁ బిల్లి యచటఁ దిరుగఁ
తే. బోయి యురిఁబడియుండఁగఁ బొంచి చూచి
భయము దక్కి యచ్చోటన పలితుఁ [2]డెరకుఁ
గ్రుమ్మరఁగఁ జంద్రకుం డను గూబపులుఁగు
[3]హాలికుఁడనుముంగియు నింతనంతఁ దోఁచె.

204. వ. ఎరలకై వచ్చి యిట్లు దోఁచిన నయ్యెలుక యారెంటిబారికిం దప్పిపోవ రామి దలంచి వెగ్గలించియు ధైర్యంబుకలిమిం గార్యంబూహించి యప్పిల్లిం గొండొకసేరం [1]జనుచు దానితో నిట్లనియె.

---

201. 1. గతిన్ - కొన్ని ప్రతులు.

202. 1. పగ తురకు - పెక్కు ప్రతులు. 2. యెవ్వె రవుర - అ. ఆ. కొన్ని ప్రతులు.

203. 1. సంధ్య - కొన్ని ప్రతులు. 2. డెఱకు - (అలఘు రేఫము) శ. ష 3. హారితుడని యెడు ముంగియు నంత - వీ స; హారి కయని యెడు ముంగియు నంత - న. బ. మ. శ. ష

204. 1. జనుదెంచి దాని - వీ. ఐ. డ. ల.

205. క. ఉరిద్రెవ్వఁ గొఱికి యిప్పుడ
వెరవారఁగ నీకునేను [1] విడుగర సేయం
దొరకొనుట నీదుభాగ్యం
బరిత్వము దొఱంగి మైత్రి యలవఱుపు మదిన్.

206. క. ముంగికి గూబకు నగపడి
యంగంబులు వడఁకుచున్నయవి నాకిమ్మై
సంగతి గలిగిన నీయు
త్సంగంబున నుండి భయము దక్కుదు నేనున్.

207. చ. అనవుడుఁ బిల్లి [1]యిట్టులను నార్తశరణ్యుఁడ వయ్యె దిట్టినీ
కనఘ హితంబు సేయవలదయ్య జగత్పతిసాక్షి గాఁగ ని
ప్పని దగఁ బూనితిన్ వెఱ[2]పుఁ బాచి ననుం గదియంగ రమ్ము వ
చ్చిన నకులంబు గూబయును [3]జేరఁగ నేరవు నాకు నోడుటన్.

208. ఆ. అనిన నట్ల యగుట నాత్మ నెఱింగియ
కాదె సంధియైన నాదుబ్రదుకు
నీదు[1]విడుగరయును నిజమగు[2]టూహించి
నిన్నుఁ [3]జెందె బుద్ధి నిశ్చయంబు.

209. క. అని పలికి పిల్లి [1]పొదిగిట
ననయము నిశ్శంకవృత్తి నయ్యెలుక వసిం
చినఁ జూచి యయ్యులూకం
బును నకులము నచటు వాసిపోయె నిజేచ్ఛన్.

210. క. [1]నకులము నులూకమును బో
కకు సంతసమందియుండి గ్రక్కున నమ్మా

---

205. 1. విడుదల - అ; విరుగడ - కొన్ని ప్రతులు.

207. 1. యిట్లనియె - కొన్ని ప్రతులు 2. పువాసి - న. బ మ. వీ. శ. ష 3. జేరవు నాకవి మున్న యోడుటన్ - ఇ. ఊ

208. 1. కీడు కరము నిజముగా నూహించి నిన్ను - బ 2. డూహించి - ఆ. ఇ. కొన్ని ప్రతులు 3. జెంద బుద్ధి - కొన్ని ప్రతులు.

209. 1. దగ్గరి యనయము - ఐ. మ. వీ. ష; యరుకట - త

210. 1. నకులో లూకంబుల పోకకు - ఘ. మ. శ. ష

షిక మయ్యురిచేరులు గొఱు
కక యలసత నల్లనల్లఁ గఱచుచు నుండెన్.

211. వ. అమ్మెయిఁ బలితుండు గొనకొని యయ్యురిం [1]గొఱక కుండుట యెఱింగి రోమశుం డిట్లనియె.

212. క. తగునే యిట్లు కృతార్థుఁడ
వగునీ కురి గొఱుక కిట్టు లాలస్యము సేఁ
[1]త గటా కృతఘ్నతకు నెల
వగు టొప్పునె కొఱుకు కడఁక నద్రోహుఁడవై.

213. చ. అనుటయు నెల్క యిట్టులను నాశ్రితరక్షణశీలు నిన్నుఁ గీ
డునఁ బొర[1]యింతునే యిది కడుం జెడుగుం దన మేను భీతి నూ
నిన మదితోడ నమ్మమిన నెట్టన యియ్యురిఁ ద్రెంప [2]నయ్యెదన్
మనమున నెగ్గుగాఁ గొనకు మాలనిఁ గాంచిన యప్డ త్రెంచెదన్.

214. క. ఉరిఁ బాసియేమి దలఁతో
యరిత్వమున వినుము ప్రబలుఁడైన యతనితో
వెరవున సంధియొనర్చియుఁ
గరంబు నమ్మమియ నీతిగాఁ గొంద్రు బుధుల్.

215. ఉ. మాలనిరాక చూచి భయమర్దిత మైన మనంబుతోడ న
క్కాలమునందు నీకుఁ జనఁగా వలయున్ వెస ప్రమానిపైకి నా
యాలయముం జొరన్ సమయ మప్పుడ నాకును గాన యత్తఱి
న్మేలొనరింతు నమ్ము మిది నిక్కము గర్జము నీవెఱుంగవే.

216. క. అనవుఁడు నట్లేలతలఁప
వినుము భవత్ప్రాణరక్ష వెసఁ జేసితి నే
ననఘా నీవును నమ్మెయి
నను నాపదఁ బాప వలదె నమ్మి రయమునన్.

---

211. 1. గొఱుక కుండుట - వీ. శ. ష

212. 1. తగుట కృతఘ్న తకును నెలవగు - మ. ల. వీ. శ. ష

213. 1. యంగ నిత్తునె - క. మ. వీ. శ. ష. స 2. నియ్యెడన్ - మ. వీ. శ. ష. స

217. ఆ. అనినఁ బిల్లి కిట్టులను నెల్క వేగిర
పడకు ముచితకాలభావ్యమైన
యత్నవిధి గదా సమగ్రఫలత్వంబు
నొందు నొందు దలఁప కూరకుండు.

218. వ. అని యి ట్లప్పలితుండును రోమశుండును నొండొరులతో మాటలాడు
[1]చుండ వేకువయయ్యె నట్టియెడ.

219. క. తనతోఁ [1]గొందఱు గుక్కల
గొని యేతేరంగఁ గేలఁ గ్రూరకృపాణం
బును భీకరభంగిగ వెసఁ
జనుదెంచెన్ మాలఁ డధికసంరంభమునన్.

220. ఆ. పరిఘనాముఁడైన పాపాత్ముఁగని భయ
మడరఁ బిల్లి యిట్టులనియె నింక
నేమిసేయువాఁడ నిదె వచ్చె జముదూత
వోలె సత్వరముగ మాలవాఁడు.

221. క. అనిన విని యోడ కోడకు
మనుచుం దెగఁ గొఱికె వేగమయ్యురిఁ బలితుం
డనయముఁ జకితాత్ముండై
చనియెన్ రోమశుఁడు నవనిజముపైకి వెసన్.

222. చ. ఎలుకయు బొక్కలోపనికి నేఁగి ముదంబునఁ బొంచి చూడ సం
కులముగ నేఁగుదెంచి పరిఘం డురి నుగ్గగుటెల్లఁ జూచి ని
ష్ఫలతకుఁ జిత్త మెంతయు విషాదము [1]వొందఁగఁ బోయెఁ బిల్లి య
య్యెలుకకు ని ట్లనుం జెవికి నింపగురీతి నుదాత్తభంగిగన్.

223. ఆ. మేలుసేసి తగినమిత్రునిఁ బడసి త
త్సచరితముల వచ్చు సుఖము లనుభ

---

213. 1. నంత – పెక్కు ప్రతులు.

219. 1. గొన్నిటి – శ

222. 1. వొందగ – కొన్ని ప్రతులు.

వింపఁ జూచుటుడిగి [1]వేర్పడి యుండుట
యరయ సీతివిదుల తెరువుగాదు.

224. చ. అనఘ భయంబు నొందు టిదియారయ [1]బేలతనంబు నెమ్మిమై
మును నను నమ్మి [2]చెంది భయమోక్షణముం గని నాకుఁ జాల మే
లొనరఁగఁ జేసితివు తుదినుల్లమున దగ విశ్వసింప కి
ట్లునికి సుఖంబె నాదుసిరికు క్తుఁడ వయ్యెదు రమ్ము ప్రీతితోన్.

225. క. బలవంతులైనచుట్టం
బులు నేనును నీకు మేలు [1]వొనరింపఁగ ని
మ్ముల మనుట యొప్పదే ననుఁ
గలసి మెలఁగు విడువుశంకఁ గనుమభిమతముల్.

226. వ. అనిన విని యప్పలితుండు రోమశునితో నీపలుకు లుచితంబులు నా
మాటలు విను మని యిట్లనియె.

227. చ. అరులను మిత్రులం దెలియ నారయు [1]టెంతయు సూక్ష్మకృత్య మ
వ్వైర వతి దుర్లభం బరులు వీరననుండియు మిత్త్రభావముం
బొరయుటయున్ సుహృజ్జనులపోలికి గల్గియు శత్రుతాగుణ
స్ఫురణ [2]మొకప్పు సూపుటయుఁ జూతుము గాదె ధరిత్రి నెల్లెడన్.

228. వ. కావున నిన్నుఁ [1]బెద్దగదియుట కర్జంబు గాదు నీవును మద్వశగతిం బొందుటఁ
జూచితేనియు నేమఱం [2]జన నెట్లంటేని.

229. క. బలవద్రిపులుప్రయోజన
ములకై లోఁబడుటగల్గుఁ బొల[1]ముల నేనుం
గులు దీమంబులపజ్జఁ ద
గిలి నెట్టన పట్టువడినక్రియఁ జతురమతీ.

---

223. 1. వేర్పేర నుండుట - అ; వెల్వడి యుండుట - ట
224. 1. బేలుదనము - కొన్ని ప్రతులు. 2. వెండి - ఘ. బ. మ. శ. ష; వేడి - క
225. 1. బొనరుపగా నిమ్ముల - డ; బొరయింపగ - ఉ. ఎ. ణ.
227. 1. టెల్లను - శ. 2. మొకండు - ణ
228. 1. బెద్దయుం గదియుట - కొన్ని ప్రతులు 2. జాలనది యెట్లం టేని - ఔ.
229. 1. మున - కొన్ని ప్రతులు.

230. చ. అరియెడ మిత్రభావ మొకయప్పుడు కార్యముపొంటెఁ గల్గిన
న్వైరవునఁ బాముఁ బట్టునెడ నిక్కము నమ్మక దాని[1]వాతికిం
గరముదొలంగఁ జేయునరుకర్జము వట్టి చరించుటొప్పదే
[2]పొరుగున నుండి నీకు హితముం దగఁ జేసెద [3]నెప్డు పంచినన్.

231. మ. విను నీకామిష మేను నీయెడఁ గడున్ విశ్వాసముం బూని చే
[1]రిన నీచిత్త మొకప్పు [2]డుద్గతవికారీభూతమై దుర్వినో
దనహింసా[3]రుచి నొందు నీసుతసుహృద్బంధువ్రజం బేని మున్
ననుఁ[4]గన్నన్ సహియింప దాత్మఁ గరుణ న్మన్నింపు మిట్లుండెదన్

232. వ. అని యంత నిలువక.

233. క. [1]బలుపుటురిఁజిక్కి పేరాఁ
కలితో రేయెల్లనున్నకతమున నీకుం
జలిది వలసి పిలిచెద విటు
వలయునె నీపలుకు నమ్మి వత్తునె చేరన్.

234. ఆ. అనుడు నిట్లు దలఁప నగునె మత్ప్రాణర
క్షకుఁడ వై ననిన్ను శత్రుఁగాఁగఁ
దలఁతునే [1]కృతజ్ఞతయుఁ బౌరుషంబును
గలుగ నేను వెఱవ వలవ దనఘ.

235. వ. అనిన రోమశునకుఁ బలితుం డిట్లనియె.

236. క. నీవలన నేను బ్రదికితి
నీవును నాక[1]తన మాలనికి నగపడ వై

---

230. 1. పాలిన్ - ఈ. ఘ; బారిన్ - ఔ. 2. పొరువు - పెక్కుప్రతులు 3. నేమిపంచి నన్ - ఇ. ఉ. ఊ. గ. ల

231. 1. సిన నీచిత్త మొకప్పుడుం గదిసి కోపీ భూత - ట 2. డుద్ధత వికారీ - అ. ఈ. ఖ. ఘ. 3. రతి నొందు - క. బ. మ. శ. ష. స 4. గన్నంత సహింపరాత్మ - ల; గన్గొన్న సహింప రాత్మ - ఆ. ఇ. ఊ

233. 1. బలితపు టురి బడి - క. ప. బ. మ. పీ. శ. ష. స; బలుపగు నురిబడి - ణ.

234. 1. కృతఘ్నత యును పౌరుష్యంబు గలుగు - అ. ఏ. ఔ. ఘ. ట. బ.

236. 1. వలన మాలనికి - ఓ. ఓ. ఔ. గ. ణ. న. ప

తీవిధమునఁ గల్గుసుహృ
ద్భావమ చాలు [2]నినుఁ జేరఁ దగ దిటమీఁదన్.

237. వ. ఇవ్విధంబునకు శుక్రువాక్యంబులుం గల వాకర్ణింపుము.

238. క. బలవంతుఁడై నశత్రుని
వలనఁ బ్రయోజనము గలిగి వలనుకలిమిఁ దాఁ
గలసియు నది గడచనఁగాఁ
దొలఁగ వలయు నమ్మెనేనిఁ దుదిఁ [1]గీడొలయున్.

239. ఆ. నమ్మఁదగనివారి నమ్మకయున్నది
తగినవారినైనఁ దద్దనమ్మి
యుం[1]డఁదగదు తన్ను నొరులు నమ్మెడునట్ల
యుండి యొరుల నమ్మకునికి నీతి.

240. వ. ఇట్టిద [1]బ్రమకుఁ దెరు వగుటం జేసి.

241. క. నిను బోంట్లను నమ్మక యే
నును బ్రతికెద ననఘ నీవునుం [1]గని చండా
లుని యట్టివారి మాయలు
నినుఁబొందక యుండ బ్రదుకునెఱిఁ బొమ్మింకన్.

242. క. అనిన విని సిగ్గువడి తన
చనుచోటికిఁ జనియెఁ బిల్లి సమ్మతిఁ బలితుం
డును వేఱొక[1]తగులాఁగకుఁ
జని సముచితవర్తనమున సౌఖ్యముఁ బొందెన్,

---

2. కడు జేర - పెక్కు ప్రతులు.

238. 1. గీడొదవున్ - డ

239. 1. డ వలదు - మ. శ. ష. పెక్కు ప్రతులు

240. 1. బ్రతుకు - శ. ష. కొన్ని ప్రతులు.

241. 1. దగ జెండాలుని - మ. శ. ష. రూపము చింత్యము.

242. 1. లాగు నకును - మ. శ. ష

243. క. [1]బలుపగఱ వలనియాపద
దలఁగుటకును రిపునిహీనత[2]రునైనఁ దనుం
గలపికొని బదుకుటకు ని
య్యెలుకయుఁ బిల్లియును వెరవు లెఱిఁగించెఁ దగన్,

244. వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవునితో నెవ్వరియెడను విశ్వసింప కున్నం జిత్తంబునకు విశ్రామంబు గల్గదు విశ్వసించిన దురితంబులు దొడరు [1]నట్లగుటం జేసి విశ్వసించుటయు విశ్వసింపక యుండుటయు ననురెంటిలో ననుం బరమకర్తవ్యంబెయ్యదియో నిశ్చయింప [2]నేరననుటయు నమ్మహీపతి కమ్మహాత్ముం డిట్లనియె నీయర్థంబు దేటపఱుచునట్టియితిహాసంబు [3]సెప్పెద నాకర్ణింపుము.

-:బ్రహ్మదత్తునితోఁ బూజనియను శకునికైనసంవాద ప్రకారము:-

సం. 12_137-4,5

245. సీ. బ్రహ్మదత్తుండనఁ బరఁగిన నరపతి
నగరఁ[1]బూజని యనునామ మొప్పఁ
జతురభాషిణి యొక్క [2]శారిక వర్తించు
నదిపిల్లఁ బెట్టి యింపారుపండ్లు
దెచ్చి యర్మిలి దానికిచ్చుచో మేలేఱి
యధిపుపుత్రునకిచ్చునందుఁగొన్ని
వాఁడును మచ్చిక వచ్చి యప్పిల్లతోఁ
[3]జల్లాట మాడుచు సంచరించు
ఆ. నొక్కనాఁడు దాది యొద్ద లేకుండ న
ద్దారకుండు పిల్లతల [4]నొగిల్చి

---

243. 1. పలు పగఱ - డ. వీ. 2. తరునైన - అ. ఇ. ఐ. ఒ. మ. శ. ష; తరునెన యదమం - స

244. 1. నంటివి దానంజేసి - ఎ. ణ. 2. నేర నయ్యెద - ఈ. ఉ. ఏ. ఖ. డ. ణ. 3. గలదాకర్ణింపుము - కొన్ని ప్రతులు.

245. 1. జాన యను - ఒ ట. 2. శకుని వర్తిలు - వీ. స 3. చల్లాట, సల్లాప - అని పాఠములు. 4. నగల్చి - మ. వీ. ష. స; బగల్చి - క

చంపె దానితల్లి సనుదెంచి కని మది
నిట్టు లనియె శోకమెసక మెసఁగ.

246. తే. అకటకూడి మెలంగి యేమొకటియైన
నర్థి నిదియును దానును ననుభవించుఁ
బట్టియాడుచు నుండు నిప్పాపజాతి
పడుచు చంపునె యిటుదీని మిడుక మిడుక

247. ఆ. రాచకొడుకుగాఁడె రాచవారికి నేటి
పరిచయంబు వేగకరుణ విడుచు
[1]హితవు [2]మఱచు రాజు లెందు నమ్మికకుఁ బా
త్రములె సమదమతులు క్రౌర్యరతులు.

248. వ. అని నిందించి.

249. క. ఈపగదీర్చెద నంచుం
గోపంబున రాజుకొడుకు [1]గ్రుడ్డులు రెండుం
[2]బోపడునట్లుగ గోళ్ళన్
వేపెఱికి రయమున గగనవీథికి నెగసెన్.

250. వ. ఎగసి యచ్చోట నిలిచి బ్రహ్మదత్తుండు విన నిట్లనియె.

251. క. చేసె నఘము దత్ఫలముం
జేసేతం గుడిచెఁ గాని శిశువునెడన్ నా
చేసినక్రౌర్యము లేదేఁ
జేసితి మాఱొందుగీడు సెందదు నన్నున్.

252. చ. అనవుడు బ్రహ్మదత్తుఁ డది యట్టిద నీదెసఁ గీడు లేదు నీ
చనుటకు నామనం బతివిషాదముఁ బొందెడుఁ దొంటియట్ల నె
[1]మ్మిన నిలు మన్నఁ బూజని శమించునె యొండొరుచేతఁ బడ్డ యీ
పెను పగ[2]నొంచి మాటపస [3]బేల్పడిక్రమ్మఱఁ జేరు టొప్పునే.

---

247. 1. హితము - ఈ. ఖ. గ ఘ. ట. 2. విడుచు - ఉ. ఎ. ణ

249. 1 గ్రుడ్లును రెండున్ - కొన్ని ప్రతులు. 2. జేపడునట్లుగ - మ. వీ. శ. ష

252. 1. మ్మినిలువు మన్న - ఊ ఎ. మ. వీ శ ష. కొన్ని ప్రతులు. 2. నొంది - మ. శ. ష; నొచ్చి - ఈ 3. బెవరి, వెల్వడి - అని పాఠములు.

253. వ. అనిన విని యతండు.

254. క. చేసినదానికి మాఱుగఁ
జేసినఁ బగ యంతతోడఁ జెడుఁగాక గుణుల్
డాసిన [1]నమ్మెలు విడిచి
దోసముఁ బట్టుదురె యెట్టి తుచ్ఛులుఁ జతురా.

255. వ. అనిన నతనికి [1]శారిక యిట్లనియె.

256. క. నెయ్యము సెడినను మాటల
తియ్యఁదనము వట్టి పగమదిన్ మఱచినఁ జా
[1]వయ్యెం జేటయ్యెఁ గలఁక
యయ్యె నొకటి మూఁడుఁగాక యడి మేలగునే.

257. ఆ. [1]వినుము నేల దోఁచికొనినను డాయాదు
లైన మాటమాట [2]కేనినాఁడు
వారి యెడను గీడు వారక చేసినఁ
బగ జనించు [3]నిట్లు భంగు లైదు.

258. ఆ. పగయుఁ గల్గెనేని పాయునె గూఢమై
మ్రాన నగ్ని యున్నమాడ్కి నుండుఁ
గాన నమ్మి [1]బేలకాలాంతరంబున
నైనఁ జెడును సందియంబు [2]వలదు.

---

254. 1. నిమ్మెయి విడుచుట - క. బ. మ. శ. ష.

255. 1. శకుని - వీ.

256. 1. వయ్యెగల కయ్యెమఱి చేటయ్యె నొకటి - మ. వీ. శ. ష; వయ్యెం గాదేనియు జేటయ్యె నొకటి - ఘ.

257. 1. ఇచ్చట మూలమిట్లున్నది "వైరం పంచ సముత్థానం తచ్చ బుధ్యంతి పండితాః। స్త్రీకృతం వాస్తుజం వాగ్జం సపాపత్నా పరాధజమ్" సాపత్నం = జాతివైరం. అపరాధజం = ఆవయోః అసివ్యాఖ్య. చిత్రశాలాప్రతి 12 - 139 - 42. 2. కైన-ప మ. ల. వీ. శ. ష. 3. నిట్టి భంగు లైదు - మ. వీ. శ. ష; నట్టి భంగు లివియు - అ నెట్టి భంగినైన - ఖ. గ. ఘ. ట ల.

258. 1. చేరగా లాంతర - ఓ. క. మ. శ. ష. 2. లేదు - కొన్ని ప్రతులు.

259. క. జననీజనకసహోదర
తనూభవుల సఖుల నమ్మఁదగ దనిన[1]మనం
బునఁ బగ గల్గినవారలఁ
జనునే నమ్మంగ విడువు చతురవచనముల్.

260. వ. అనుటయు బ్రహ్మదత్తుం డిట్లనియె.

261. క. కాలవశంబునఁ గీడు
న్మేలును జనులకును మూఁడు నీకును నాకుఁ
వాలి యని సేయవచ్చునె
బేలనె యేనంత యేల పెడఁబాయంగన్.

262. వ. అనిన విని [1]శారిక యతనిమొగంబు [2]దేఱకొనం జూచి.

263. క. విను చల్లనిమాటలలో
మునిఁగి యలుక గుబ్బతిలు సముద్రజలములో
ననయుండి యాఱకెప్పుడు
గనగన మనుబాడబాగ్నికరణి నరేంద్రా

264. క. అని పలికి యవిశ్వాసము
మనమున నెలకొల్పి రాజుమాటలకుం దే
లని వెరవుతోడ నాపూ
జని దనకిమ్మైనయెడకుఁ జనియెఁ గుమారా

265. వ. అదియునుం గాక.

266. క. జననాథునకు నవిశ్వా
సనిరూఢత వలయు నెల్లజనములయందుం
దనుఁ దనసిరిఁగాచుటకై
యని నీతులు సెప్పుదురు బృహస్పతిముఖ్యుల్.

---

259. 1. మనెమ్మనమున బగగల - వా. వీ. శ. ష; మనంబున బగగల్గిన - పెక్కు ప్రతులు.

262. 1. శకుని - వీ 2. నఁజూడ్కి నిలిపియిట్లనియె - వీ. శ. ష.

-: కణికుఁడు శత్రుంజయున కుపదేశించిన హితవచనముల ప్రకారము :-

సం. 12-138-4

267. వ. అ వ్వాక్యంబు లాదరింప వలయు నని పల్కి వెండియు భీష్ముండు పాండ వాగ్రజుతో సౌవీరపతి యగు [1]శత్రుంజయునకు భారద్వాజవంశవర్యుండైన కణికుం డుపదేశించిన హితవచనంబులు గలవు వానిం జెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె.

268. క. వికచముఖుఁడగుచు శాత్రవు
లకు హితులగునట్టివారలంగని భూపా
లకుఁ[1]డెడ్డ కత్తెరయు నా
లుక బెల్లమునై [2]మనంబులుం గనవలయున్.

269. ఉ. జ్ఞాతుల [1]నమ్మి తోడుకొని శత్రుల నోర్చి యహీనరాజ్యముం
బ్రీతి[2]యెలర్పఁ జేకొనిన పిమ్మట సౌఖ్యసమృద్ధితోషిత
జ్ఞాతినికాయుఁడై మది నజస్రము నమ్మక [3]సర్వసంయుతం
బై తనరారురమ్యనిలయంబున నున్నటు లుండఁగాఁ దగున్.

270. వ. అని మఱియును.

271. క. వినుము తటి వేచి రిపుమూఁ
పున మోవఁగ వలయు సమయముం గనికొని గ్ర
క్కునఁ గడవ శిలాస్థలి వై
చినచాడ్పున నేర్పు మెఱయఁ [1]జెఱుచుటయొప్పున్.

272. క. పానము జూదము వేఁటయు
మానినియును భూపతులకు మధురవినోద

---

267. 1. శత్రుంతపునకు - కొన్ని ప్రతులు; శత్రుంతపుడు - కొన్ని ప్రతులు.

268. 1. డెవ కత్తెరయును - మ. వీ శర. శ. ష. కొన్ని ప్రతులు 2 కలయఁ బలుకఁగా - బ మ. శర. శ. ష.

269. 1. నెమ్మి దోడు కొని - కొన్ని ప్రతులు. 2. దలిర్ప - పెక్కు ప్రతులు. 3. సర్వ సమ్మతంబై - ణ బ. ల. శ; సర్వ సంయు తంబై - ప. ఇచ్చట మూలము "నిత్యశశ్వోద్విజేత్త స్మాద్గృహాత్సర్వయుతా దివ" చిత్ర శాలా ప్రతి. 12_140_15.

271. 1. జెరుపగవలయున్ - కొన్ని ప్రతులు.

స్థానము లగు నైనను దగ
వైన విధము దక్కఁ దగుల మాపద దెచ్చున్.

273. క. విని విననివాఁడపోలెం
గని కాననివాఁడపోలెఁ గావలయు విభుం
డొనరింపఁ దలఁచినపని
కనువగునంతకు నభేద్యుఁడై జనుల యెడన్.

274. క. ఒల్లని కార్యం బాసల
నల్లన కాలగతిఁ గడపునది కాలముచేఁ
బెల్లొదవు విఘ్నములు భూ
వల్లభునకు [1]నెపము వెట్టవచ్చుం బిదపన్.

275. తే. బహుళమగుగర్వమునఁ గార్యభంగియును న
కార్యసరణియు నెఱుఁగ కనార్యవృత్తిఁ
గాని తెరువున [1]నడచుచున్నేని గురుని
నైన శాసింపఁగాఁ దగు నంధ్రు బుధులు.

276. క. తెగఁ దీర్పక [1]తగనార్పక
తెగటార్పక కడమకొంత [2]ద్రిక్కఁగ నున్నన్
జగతీశ యప్పునగ్నియుఁ
బగయును [3]గడుఁ బెరుఁగుఁ గీడు వాటిల్లుఁ దుదిన్.

277. ఆ. మార్దవమున మృదువు మర్దింపఁగావచ్చు
మార్దవము[1]న ఖరవిమర్దనంబుఁ
జెల్లు మార్దవమునఁ జెల్లనియదిలేదు
గాన మృదువ తలఁప [2]ఖరము సువ్వె.

---

274. 1. దప్పు వెట్ట - కొన్ని పతులు.

275. 1. నడచిన యేనగురుని - ఒ ఓ. ఔ. ట. ప. వీ.

276. 1. తెగ నార్పక - క. ఖ. గ. ప. బ. మ. ల. ష. స. 2. ద్రిక్కక యున్నన్ - అ. ఆ. ప. శ. కొన్ని ప్రతులు. అర్థము సుసంగత మగుట లేదు. 3. మఱి పెరుగు - మ. వీ శ. ష.

277. 1. నఁబర - ఆ. ఇ. క. గ. మ. ల. వీ. శ. ష. 2. ఘనము - అ. ఇ. ఊ.

278. వ. అనిన విని యజాతశత్రుండు ధర్మంబు నడవక యవగ్రహాదిదురింతంబులు దుస్తరంబు లయిన నాహారంబులు దొరకొననియట్టిచో ద్విజాతులేమిభంగిం బ్రాణంబులు రక్షించుకొనువారనుటయు నాపగానందనుండు విశ్వామిత్ర చండాలసంవాదం బనునితిహా[1]సంబుగలదది భవత్ప్రశ్నంబునకు నుత్తరంబై యుండు నాకర్ణింపుమని యిట్లనియె.

-: విశ్వామిత్ర చండాల సంవాదము :-

సం. 12-139-12

279. క. ఏపారి తొల్లి త్రేతా
ద్వాపరములసంధి నొక్కవఱపు ధరిత్రీ
తాపంబుఁ జేసె జనముల
పాపంబున వత్సరములు పండ్రెండధిపా.

280. సీ. ఏఱులుఁ జెఱువులు నివురఁ గర్సనము లెం
దును జెడఁ దరులతాదులును గమర
భూమియుఁ [1]బసమాల గోమహిషాదిజీ
వధనంబు వొలియ భూవరులు మేర
దప్పి లోకములోని ధాన్యముల్ గొన నధ
ర్మం బంతకంతకుఁ [2]బ్రబ్బ నధికు
[3]లనదలఁ జెఱుపంగ యాగముల్ దేవతా
పూజలు నెడలంగ భూసురప్ర
ఆ. ముఖములైన వర్ణములచొప్పు దప్పనా
హారరహితజనము లచట నచటఁ
బడఁగఁ జూడ ఘోరభంగిగాఁ దఱచయ్యె
డొక్కలున్నవారి కెక్క భయము.

281. వ. అట్టి సమయంబున.

---

278. 1. సంబుగలదది భవ - వీ. శ. ష; సంబుభవ - వా. కొన్ని ప్రతులు.

280. 1. బసఁదూల - మ. వీ. శ. ష. స. 2. బ్రబలనధికు - ఒ. ఓ. గ. ట. ప. వీ. స. 3. లధముల - కొన్ని ప్రతులు.

282. క. మునిపతి విశ్వామిత్రుఁడు
దనయాఁకలి కెందు మెలంగి ధైర్య మెడలి యో
దనమాంసమూలఫలములు
జనుల నడిగి [1]యెందుఁ బడయఁ జాలక డప్పిన్.

283. వ. తూఁగాడుచుం [1]జనువాఁడు ముందట.

284. చ. పసర[1]పుటెంపప్రోవులును బందులడొక్కలుఁ గుక్క[2]గుట్టలుఁ
ముసుఁగువడంగ భూమితలముం దఱచారఁగఁ గప్పుచుఁ మదిం
బస యొక యింత లేక పెఱ ప్రాణులనుం బొరిగొంచు నెప్డు దు
ర్వ్యసనతఁ గూరియున్న వెలివాండ్రుర [3]పల్లియఁ జేరి యయ్యెడన్.

285. వ. ఆర్తి నొంది యిట యట వోవంజాలక నేలంబడి యుండి ప్రాణంబులు
వోవుట [1]యుపేక్షింపం దగదు ప్రాణరక్షణంబ పరమధర్మంబని [2]వితర్కించి
తగునుపాయంబు చింతించు వాఁడప్పుడ చంపి [3]తిత్తొలిచి గాలిగొన వైచిన
కుక్క[4]కడిమంబుఁ గనుంగొని.

286. క. ఇది దప్ప నిప్పు డియ్యెడ
నొదవదు ప్రాణంబు గావ నొండొకఁ డిదియుఁ
మది నూహింపఁగ ముచ్చిమి
[1]నొదవించికొనంగ వలసియున్నది నాకున్.

287. తే. ప్రాణములు వోవ కుండంగఁ బరిహరింప
నొందుపాయ మెయ్యదియు లేకుండెనేని

---

282. 1. యెట్లు - కొన్ని ప్రతులు.

283. 1. జను వాడు ముందట - వీ. శ. ష; జనువాడు - వా. కొన్ని ప్రతులు.

284. 1. పుంబ్రేవు ప్రోవులును - మ. వీ. శ. ష; దిప్ప ప్రోవులును - ప 2. పుట్టెలును - మ. వీ. శ. ష. స; మాంసముల్ - ల 3. పల్లెకు - పెక్కు ప్రతులు.

285. 1. కు నుపేక్షింపం - వీ. శ. ష 2. విచారించి - మ. వీ. శ. ష; కీర్తించి - న 3. తోలొలిచి - పెక్కు ప్రతులు 4. కలిమంబు - ఐ. మ. వీ.శర. శ. సూ; కళేబరంబు - ఇ. ఈ. ఊ. ఏ. ల.

286. 1. నొదలించి కొనగ - బ. స.

ప్రుచ్చిమియు ధర్మనుగు నధమునిధనంబు
గొనుట యెందును [1]ముఖ్యమై చనుట గలదు.

288. వ. కావునఁ జండాలధనం బగుసారమేయమాంసం బపహరించి ప్రాణహాని పరిహరించికొందునని నిశ్చయించి యుండ నర్ధరాత్రం బగుటయుఁ జండాలు రెల్ల నిద్రింప నల్లన లేచి చని యమ్మాంసంబు పట్టి తిగిచిన నచ్చేరువ నిద్రించు చండాలుండు విధివశంబున [1]మేలుకని నీవెవ్వండవు మాంసంబు ప్రుచ్చిలించెదవు నిద్రవోవం జుమ్ము నిన్నుఁ బొరిగొనియెద ననుటయు భయంపడి గ్రక్కున నమ్మునిపతి యేను విశ్వామిత్రుండ నని పలికిన వాఁడు వినయంబున శయ్య డిగ్గి కరుణం గన్నీరొలుకం బ్రణమిల్లి కేలుమొగిడ్చి మహాత్మా నీతలంపేమి యని యడిగిన నతండు సాంత్వనవచనంబుల నిట్లనియె.

289. చ. దరికొను నాఁ[1]కలిం దను విదాహము వుట్టినఁ బ్రాణహానికిం
బరిహరణంబు సేఁత కిది పాపమయైనను గుక్కనంజుఁడే
భరపడి ప్రుచ్చిలించెద విభావసుఁ డెంతశుచిత్వసంపదం
బొరసియు సర్వభక్షకతఁ బొందును నన్నును జూడు మట్లుగన్.

290. వ. అనిన విని చండాలుండు.

291. తే. కుక్క మృగములలో నెల్లఁ గుత్సితంబు
దీనిఁ దిని ధర్మమున కేల హాని సేయ
నొం డుపాయంబు వెదకికొ మ్ముజ్జ్వలాత్మ
యనుడు వానికి ముని యిట్టు లనియె నధిప

292. క. విను బ్రహ్మ వహ్ని నాకుం
బెనుఁబ్రాపై యుండ నేను వెఱతునె యెట్టె
ననుఁ బోవ నీక ప్రాణము
దనువున నిల్పుటయ చూవె ధర్మం బరయన్.

---

287. 1. దుఃఖమై - ల.
288. 1. మేల్క (ల్కొ) ని - కొన్ని ప్రతులు.
289. 1. కటం - కొన్ని ప్రతులు.

293. ఆ. బ్రదికియున్న నేఁ దపంబున విద్యను
[1]బాచికొనఁగ నేర్తుఁ బాతకంబు
నట్టులగుట జీవితాధారమైన యీ
నంజు డిప్పు డెట్లు నమల కుడుగ.

294. చ. అనుటయు నంత్యజుండు నగి యట్టివిధం బధమంబు గాక నె
ట్టన యది ధర్మమే కటకటా మిముబోంట్లకు నిట్లు సేయగాఁ
జనునొకొ యన్న నమ్ముని ప్రశస్తుఁ డగస్త్యుఁడు [1]దైత్యమాంసముం
దినఁడె నశించెనే యతనితేజముఁ బెంపును [2]నంతనుండియున్.

295. వ. అనవుడు వాఁ డిట్లనియె.

296. క. పరహితము సేయఁబూనిన
పురుషుఁడు పాపంబు[1]సేసి పొందఁడు గీడుం
బరమముని యగునగస్త్యుఁడు
పరోపకారార్థకృతి నభవ్యుం డగునే.

297. క. నావుడు మదాత్మ బ్రాహ్మణ
తావిద్వత్తాస్పదంబు దానికిఁగా నే
నీవిధి యొనరించుట పా
పావేశము లేదు దీని కడ్డ[1]పడకువే.

298. క. అని ముని వల్కిన నంత్యజుఁ
డను మాంసము విడువనోప కనుటగఁ దలఁపం
జనునె భవదీయతేజో
ధనహానికిఁ గరుణ వుట్టదా యెవ్వరికిన్.

299. వ. అనవుడు గాధినందనుండు

---

293. 1. బాపి కొనగ - పెక్కుప్రతులు
294. 1. దైత్య మాంసమున్ - ఘ. డ. ణ. 2. నాటనుండియున్ - ల.
296 1. సేయ బొందడు - వీ. శ. ష.
297. 1. పడకుమి - మ. వీ. శ. ష; పడుదురే - ల.

300. తే. కరుణ గల[1]వేనిఁ బ్రాణంబు గాచికొనఁగఁ
[2]దలఁచునాకు నిమ్మాంస మిమ్మలఘుచరిత
యట్టులైన ప్రుచ్చిమియు లే[3]దనృత మెడలి
పడయువస్తువు సేయదు పాతకంబు.

301. వ. అనిన విని చండాలుం డిట్టనియె.

302. క. అతిశయితపుణ్యదీప్తులు
ప్రతిగ్రహము నీచనరునిపాలం జేయఁ
మతిఁదలఁపఁ గూడునే వి
శ్రుతగుణ యేవెఱతు నింకఁ జుఱచుఱఁబల్కన్.

303. వ. నీవలచినయట్లు సేయుమని సారమేయమాంసం బిచ్చినఁ బుచ్చికొని దానం బ్రాణంబులు రక్షించుకొని విశ్వామిత్రుండు సనియె నింద్రుడు తదనంతరంబు లోకంబులవడ[1]దేఱ వర్షించె నంత హర్షించి యత్తపస్వివర్యుండు దపోవిశేషంబున దోషంబు నీఁగికొని మనీషిజనస్తుత్యం బగునిత్యవ్రతంబున విలసిల్లె నాపత్సమయసమా[2]చారం బిట్టిద యని చెప్పిన భీష్మునితో భూవల్లభుండు ధర్మసూక్ష్మప్రకారం బింత దురవగాహం బగునే యీయితిహాసం బాకర్ణించుట నాడెందంబు విషాదంబు నొందె ననవుడు నతండు ధర్మంబు బహుశాఖాసమన్వితంబై యుండు రాజులకు నెల్ల[3]తెఱంగులు నెఱుంగవలయు విషాదంబేల యనవుడు నజ్జనవిభుండు.

—: *భీష్ముఁడు ధర్మజునకు శరణాగత రక్షణ సుకృతం బెఱింగించుట* :—

సం. 12_141_4

304. క. శరణాగతసంరక్షణ
పరులకు సమకూరు నెట్టిపాటిఫలము ని
ర్భరకరుణాకర పరమా
దరమున నెఱిఁగింపు నాకు దానితెఱంగున్.

---

300. 1. దేని - కొన్ని ప్రతులు 2. వలయు నాకు - అ. ఉ. గ. త. ద. ల. 3. దండు?
బుధులు - ఉ. ఎ. ణ.

303. 1. దీలు వర్షించె - మ. ల. వీ. ష. 2. చరణం బిట్టి - ఆ. ఇ. 3. తెరువులు - పెక్కు ప్రతులు.

305. ఆ. అనిన భీష్ముఁ డిట్టులను ముచికుందుండు
నాఁగఁబరఁగు ధరణినాయకుండు
దనుజమంత్రిచేత వినినదియొకకథ
యఖిలపాపహరణ మాచరించు.

306. వ. అయ్యితిహాసంబు సెప్పెద దాన నీయడిగిన యర్థంబు [1]దెలియు నవహితుండవై యాకర్ణింపుము.

307. సీ. పాపాత్ముఁ డొకబోయ పశుల వధియించి
తినియును బెక్కమ్మికొనియు నదియ
[1]బ్రదుకుగా దానికి బహుసాధనంబులు
సవరించుకొని మహాటవిఁ [2]జరింప
నొకనాఁడు పెనువానయును గాలియునుముట్టి
సకలజీవులకు నాశంబువుట్టు
నట్టిదియై కాన యంతయు జలమయం
బైన బెగ్గిలి యన్నరాధముండు
తే. [3]వేగ వట్టోడి యెల్లను వెడలి మిఱుత
నొకవనస్పతిజొంపమై యున్నదానిఁ
జెంది రాతిరి యగుటయు శిలయసెజ్జ
గాఁగ శీతార్తుఁడై యుండెఁ గౌరవేంద్ర.

308. క. ఆలుబ్ధకుఁ డత్తరువర
మాలోకించి కడుభక్తి ననియె నిచటి ఘా
తాలిం గొలిచెదఁ గరుణా
శీలత ననుఁ గాచుటకు విశిష్ట వినీతిన్.

309. వ. అని యిట్లప్పక్షిధ్వంసకుండు శయనంబు[1]ప్రాపించియుండ నమ్మహీరుహంబు కోటరంబున వసియించి యుండునది యొక్కకపోతంబు దనవల్లభ యెట యేని మేఁతకుం బోయి రాక తడసిన శోకించి.

---

306. 1. తేటపడు - ఆ.

307. 1. బ్రతుకు - కొన్ని ప్రతులు 2. జరించు - పెక్కు ప్రతులు 3. వెఱవుతో నల్ల నల్లన - వీ. స; వెఱవు తోడను మెల్లన - శ; వెల్లువట్టోడి బడియంత నుల్లి మిఱుత - స; వేగనలి దొట్టి యల్లన వెడలి - ల; వేగ సగతోడి యల్లన - ప.

309. 1 ప్రార్థించి యుండ - కొన్ని ప్రతులు.

310. సీ. ఎచటనున్నది యొక్కొ యింతపొద్దొక చోట
నుండునే ననుఁబాసి యుజ్జ్వలాంగి
యేకారణంబున నేమయ్యెనో వాన
యేపునఁ దెగియెఁ గానోపు నకట
యమ్మేను లేకున్న నిమ్మేనికలిమిని
రర్థకంబధికానురాగయుక్త
యగుసతి గుణముల యైహికాముష్మిక
సుఖసాధనంబులు సువ్వెపతికి
తే. నేమిసేయుదు మందిరం బిపుడు పాడు
వాఱుచున్నది యనఁగ నప్పలుకులెల్ల
బోయవలలోన [1]నున్నకపోతి విని మ
నంబు సంతోషపూరమగ్నంబుగాఁగ.

311. క. పతిమదికి నింతయెక్కిన
యతివగదా పుణ్యవతి ప్రియాలాపము లీ
గతి వినఁ గాంచితి జన్మము
గృతకృత్యం బయ్యె నాకు గెలిచితి జమునిన్.

312. వ. అని యుల్లంబునన యుగ్గడించి పతికిం దన తెఱం గెఱింగించి విధికృతంబు నకు వగవం బని లేదని పలికి మఱియు నిట్లనియె.

313. చ. శర[1]ణము సొచ్చినం దగఁ బ్రసన్నతఁ గైకొని రక్షణంబు సా
దరముగఁ జేయు టత్యధికధర్మముగా బుధకోటి సెప్పు నీ
వరసి మహార్తు వీని శరణాగతు నోపినభంగి నాపదం
బొరయక యుండఁ జేయుము ప్రభూతపుసీతునఁ గొంకు వోయెడున్.

314. క. [1]అని యేర్పడ భాషించిన
విని శోకము డిగ్గ విడిచి విహగము గరుణం

---

310. 1. నుండి - కొన్ని ప్రతులు.

313. 1. ణని సొచ్చినం - పెక్కు ప్రతులు.

314. 1. అని యిట్లేర్పడఁ బలికిన విని - బ. మ. వీ. శ. ష.

దనజాతి సెప్పి తగని
ట్లనియె మనుజభాషణముల నాలుబ్ధకుతోన్.

315. క. ఓయన్న డస్సినాఁడవు
మాయింటికి నతిథివై తి మసలక నీకుం
జేయవలయు నాతిథ్యం
బేయది భవదీప్సితార్థ మెఱిఁగిం[1]పవనా.

316. చ. అనవుడు నుల్లమెంతయుఁ బ్రియంబు వహింపఁగఁ [1]బక్షివై రి సీ
తున సకలాంగకంబులుఁ [2]బ్రతున్నము లయ్యెడు దీనిఁ బాపవే
యనిన విహంగమంబు రయ మారఁగ నచ్చటిపుల్లలెల్ల ము
క్కునఁగొని [3]తెచ్చి ప్రోవిడి యకుంఠితమైనదయాగుణంబునన్.

317. వ. ఆపొంతపల్లియకు రయంబునం జని పుల్లతల సంగతంబైన యింగలంబు.

318. క. కొనివచ్చి పుల్లప్రోవునఁ
దనుకంగాఁ జేసి నెమ్మి దళుకొత్తఁగ ని
ట్లను బోయతోడ మేనీ
యనలంబునఁ గాఁచికొనుటకై [1]లెమ్మనఘా.

319. చ. అనవుడు వాఁడు గువ్వహృదయం బలరం ననయంగకంబు ల
య్యనలశిఖాకలాపమున నల్లన యల్లన కాఁచి శీతబా
ధనముడుగంగఁ జేయఁగఁ బదంపడి యాఁకలి సాలఁదోఁచెఁ దోఁ
చిన నెఱిఁగించె గువ్వకదిసేయ నుపాయము లేక యాత్మలోన్.

320. వ. వగచి వెలువెలంబాఱి [1]తలంచికొని వాని కిట్లనియె.

321. తే. ఖగములకు జీవనం బనఁ గలదె స్రంగ
హించినట్టిది యాఁకలికేమియైన

---

315. 1. పు తగన్ – ఘ. మ. వీ శ. ష. స.

316. బక్షివర్య – అ. ఈ. ఐ. గ. త. ద. బ. మ. ల. శ. ష. 2. బ్రధూనము లయ్యెడు – ఉ. ఎ. గ. ణ. వీ. స 3. వచ్చి – శ. ష. కొన్ని ప్రతులు.

318. 1. రమ్మనఘా – క. బ. వీ శ.

320. 1. తలవంచికొని – ట. మ. ల. శ. ష.

మాకు దొరకొన్నఁ దిందుము గాకయైన
నీవు డస్సితి వాతిథ్య నియతివలయు.

-: కపోతంబు దన శరీరమును బోయ కాహారంబుగా నిచ్చుట :-

సం 12-142-41

322. వ. నాశరీరం బాహారంబుగా [1]నిచ్చెదఁ గొనుము.

323 క. అని పలికి యగ్ని వలగొని
తనదేహము దానిలోనఁ దడయక యిడినం
గని బోయ విస్మయంబున
మనమూనఁగఁ గొంతసేపు మ్రాన్పడి యుండెన్.

324. వ. పదంపడి.

325. మ. కలదే యిమ్మెయి పౌరుషంబు జగతిం గారుణ్య మేపార ని
ప్పులుఁ గిట్లిచ్చునె మేను నాదుచరితంబుల్ నిందకుం [1]బట్టులై
తలఁపన్ వచ్చిన నింతకీడగునె యేతత్క్రూరతాఘోరచే
ష్టలు మానంగలవాఁడ బక్షిగురువై సంధించె [2]సద్బోధమున్.

326. వ. అని యంతరంగంబున వైరాగ్యంబు నిరంతరం బగుటయు నంత నిలువక.

327. మ. ఇది యిట్లాలిని బంధులం దొఱఁగి తానీయగ్నిలోఁ గూలె నొ
ప్పిదమై యుండఁగ నిట్టితెంపువెలయం బెంపారువైరాగ్యసం
పద పాపంబుల నెల్ల ద్రుంపఁగ మహాప్రస్థానపుణ్యాత్వ మొం
దెదనే నిప్పుడ యంచు మానసము శాంతిం బొంద నిర్మోహుఁడై.

328. క. వలలోన నున్నపులుఁగుల
వెలువడఁగా విడిచి వలయు వెండియుం దనకుం

---

322. 1. నేసెదంగొనుము - ఉ. ఎ. ణ.

325. 1. బాత్రమై - అ. ఎ. ఏ. ణ. ద. ల; బుట్టులై - ఈ. గ. ట. 2. సంబోధముల్ - డి. ట

గలపక్షినిహతిసాధన
ములు నచటనె యుండఁబోయె బోయ [1]నియతుఁడై.

329. ఆ. అక్కపోతినాథుఁ డగ్నిలోఁ బడుటకు
శోకవహ్నిఁజిత్తమాకులముగ
నెలుఁగు రాలుపడఁగ నిటని [1]పలవించె
నశ్రుజలతరంగితాస్య యగుచు.

330. క. నాయాఁకలి కోర్వవెపుడు
వేయైనను నేఁగొనంగ వెండి యనుభవిం
తాయాసపడుట గనుఁగొని
[1]నోయుదు ననుఁబాసి యిటుసనుట దగవగునే.

321. వ. అని వెండియు.

332. సీ. ఇగురుజొంపంబుల నింపారువిరులను
బొలుపైనపొదలక్రేవలకుఁ దార్చి
సెలయేఱు లందలి తెలినీటఁ దనుపుసొం
పెలసినగిరుల [1]తెప్పలకుఁ జేర్చి
మావిమ్రోకల నెలదీవలఁ జెన్నొందు
తోఁటలకడ [2]నలితోడఁ జెంది
యలరునెత్తమ్ములకలిమిఁ జెల్వగుడిగ్గి
యలతీరధూముల నల్లఁ బొంది
తే. నన్ను [3]మనమునఁ దేల్చి యానందమొందఁ
గేలి సలిపెడునీదగులీల మఱవ
నావశంబె ప్రాణేశప్రా[4]ణంబు లిపుడ
నిన్నుఁగూర్చి యేతెంతు నీచన్నకడకు.

---

323. 1. నిజేచ్ఛన్ - ఏ.

329. 1. విలసించె - కొన్ని ప్రతులు.

330. 1. కూయుదు నమబాసి చనుటకుం దగవగునే - మ. ల. వీ. శ. ష: యీమెడనము బాసి చనుట యిది తగవగునే - ఉ. ఎ. ఏ. ణ.

332. 1. దెంపలకు - స. ర కొన్ని ప్రతులు. 2. నర్ది - అ. ఉ. ఎ. ణ. స; లీల తోడ - బ 3. ముదమున - పెక్కు ప్రతులు. 4. ణములు నిలుప - పెక్కు ప్రతులు

333 వ. అట్లుంగాక.

334. క. [1]ఱేనియను[2]మరణమునఁ దన
మేను విడిచినట్టికాంత మేలిపదవికిం
దాను నతండును నరిగి య
నూన[3]స్థిరసుఖము లందుచుండు[4]ట విందున్.

335. క. అని పలికి యపుడ యనలము
ఘనముగ దరికొల్పి మది వికాసముఁ బొందం
దనవల్లభుఁ దలఁచుచు వల
గొని లీలంజొచ్చి యతనిఁ గూడం జనియెన్.

336. క. స్ఫురితవిమానముమీఁద న
మరతతి వేష్టింప రత్నమయభూషణసుం
దరదివ్యమూర్తి [1]వెలిఁగెడు
వరునిఁ గలసి పరమసౌఖ్యవైభవ[2]మెసఁగన్.

337. తే. లీల[1]మూరిఁబో నచ్చరలేమపిండు
బలసి యభి[2]నందము సేయఁ బొలిచె నిట్లు
సనిన పక్షియుగ్మంబు వర్తనము దోఁచెఁ
బుణ్యవర్తనుఁ డగుట నాబోయ కపుడు.

338. వ. తోఁచిన నతండు

339. క. ఏనును నిట్లగు[1]దు ననుచు
నూనిన కౌతూహలమున నుల్లము వొదలఁ
మేనెల్ల [2]ముండ్లు సింపఁగఁ
గానఁ దఱిసి గళితరక్తకలితాకృతియై.

---

334. 1. పూని యనుగమనమున - బ; పూని యనుమరణమున - ప 2. గమనమున - ల 3. స్థితి సుఖము - ఉ. ఏ. ట. ణ 4. దురెందున్ - బ.

336. 1. నొప్పెడు - పెక్కు ప్రతులు 2. మొదవన్ - బ. మ. శ. ష.

337. 1. నట బోవనచ్చర - త. మ. శ. ష. కొన్ని ప్రతులు; మీరనచ్చర - ఒ. ఓ; నరిమురి నచ్చర - ఈ. ప 2. వందనము - వీ. శ. ష. పెక్కు ప్రతులు.

339. 1. దంచును నూని - ఉ. ఎ. ణ. మ. శ. ష 2. ముళ్ళు - ఈ. ఒ. క. ఘ.

340. తే. అరుగుచుండువాఁ డొకచో దవానలంబు
గట్టెదిరి కాననంబెల్ల ముట్టి మండ
సంప్రమోదితచిత్తుఁడై చక్కఁజొచ్చి
యొడలు దొఱఁగి దేవత్వంబు వడ[1]సి యొప్పె.

341. ఉ. ఈ యితిహాస మర్థిమెయి నెజ్జనముల్ వినినం బఠించినం
బాయు సుదాత్త గోహననపాతకమైనను భూరిసౌఖ్యముల్
వేయువిధంబులం బొరయు విన్మి తగన్ శరణార్థిఁ [1]దోషితుం
జేయనినాఁడు కల్మషముఁజెందు నొకప్పుడుఁ [2]బాయదేమిటన్.

342. వ. అని యిట్లు శరణాగతరక్షణఫలవిశేషప్రకటనంబగు లుబ్ధకకపోతాఖ్యానంబు సెప్పిన విని యప్పితామహునిమీఁదం బ్రీతివినయవిస్తారవిలోకనం బెలయ నప్పాండవాగ్రజుండు.

343. క. పాపంబు బుద్ధిపూర్వ
వ్యాపారము గాక తొడరినప్పుడు మనుజుం
డేపాట దానినంతయుఁ
బాపికొనంజాలు సుజనబాంధవ చెపుమా.

344. వ. అని యడిగిన నయ్యార్యవర్యుం డాధరణీభరణధుర్యునకు నిట్లనియెఁ దొల్లి పరీక్షిత్తనయుండగు జనమేయుండను మహారాజు [1]తన కబుద్ధిపూర్వక బ్రహ్మహత్య వాటిల్లినం దత్కిల్బిషంబు వాపికొనియె నది పురాణకథయై మునులవలన వినంబడు నత్తెఱం గెఱింగించెద నాకర్ణింపుము.

345. క. పాపంబు దొడరుటయు నా
భూపాలకుఁ బ్రజయు విడిచె భూసురులును నిం

---

240 1. సె నధిప - బ. మ. వీ. శ. ప.

241. 1. బోషితుం జేయని - ఒ. క. గ. ఘ. ట. త. ద. బ. మ. ల. శ. ష 2. బాయఁ డేమిటన్ - మ. ల. వీ. శ. ష.

244. 1. తనకు బుద్ధి పూర్వక - మ. ల. శ. ష. కొన్ని ప్రతులు. కాని యిచ్చట అబుద్ధి పూర్వక మనియే మూలము "ఆసీ ద్రాజా మహా వీర్యః పారిక్షిజ్జనమేజయః। అబుద్ధిజా బ్రహ్మ హత్యా త మాగచ్ఛ న్మహీపతిమ్" పి. పి. యస్. ప్రతి. 12-185- 3

దాపాత్రంబుగఁ జేసిరి
తాపము మదిఁ గదిరి యతఁడు తల్లడమందెన్.

346. తే. అట్లు జనమేజయుఁడు వగ నారఁగూరి
పురము[1]వెడలి యొక్కరుఁడును బోయి కాన
నాంతరము సొచ్చి శౌనకుం డనుమునీంద్రు
నాశ్రమము రోసికొని చని యమ్మహాత్ము.

347. వ. కాంచి దండప్రణామం బాచరించి సవినయంబుగఁ గరంబులు [1]మొగిచి నిల్చినం జూచి యతండు.

348. చ. పెనుఁబొల వల్చుచున్నయది పీనుఁగుఁ జూచినయట్లు లయ్యెడున్
నినుఁ గనుఁగొన్న నీయెడకు నీవిది యేటికి వచ్చెఁ దెక్కడేఁ
జనుము శిరంబు క్రిందుగ నజస్రము వ్రేలఁ గలాఁడ వీ[1]భవం
బున తుదిఁ గ్రూరకాకచయముల్ దొలువన్ నరకాధివాసివై.

349. చ. అనుటయు గర్హ్యకర్హ్యుఁడగునట్టి దురాత్మునిఁ [1]బూజితవ్రతుల్
గని యిటు లంట యుక్తమటుగాన కదా భవదీయపాదవం
దన మొనరించి మీవలన దారుణపాపము [2]వాచికొందునే
నను[3]మది వచ్చినాఁడ సదయంబగు చూడ్కిఁ బరిగ్రహింపవే.

350. వ. అనిన విని కరుణాయత్తచిత్తుండగు నత్తపోధనసత్తముం డిట్లనియె.

351. క. విను కొంద అల్పబుద్ధులు
నను నెంతయు ధిక్కరింప నవ్వఁగ వారిం
గొనక బుధులై నవిప్రులు
ననిమిషులును మెచ్చుచుండ ననియెద నీతోన్.

352. క. హీనప్రజ్ఞుఁడకార్యము
లై నవి సేసి తుది వగచు నతులప్రజ్ఞా

---

346. 1. వెల్వడి - కొన్ని ప్రతులు.
347. 1. మొగిడ్చి - కొన్ని ప్రతులు.
348. 1. ఫలంబున - బ. శ.
349. 1. జూచి సువ్రతుల్ - ఉ. ఎ. ఏ. ణ. బ. ల. 2. వాపి కొందు - బ. మ. వీ. శ. వ. కొన్ని ప్రతులు. 3. మతి - పెద్ద ప్రతులు.

[1]సానుమదారూఢుఁడు వగ
నూనఁడు దురిత[2]మను వఱితి కోడక యునికిన్.

353. వ. ప్రజ్ఞాకార్యంబులైనవి యనుష్ఠింప వలయువానిం జెప్పెద నీకుం బాపంబు నెడ ననుతాపంబు గలిగి ధర్మ[1]ప్రవణుండ వైతే యనుటయు నమ్మను జనాథుండు.

354. క. తాపసవర తీవ్రంబగు
పాపాగ్నిజ్వాలచయము పాలుపడి పరీ
తాపము నొందుచు ధర్మ
వ్యాపారజలాభిలాషినై యున్నాఁడన్.

355. వ. [1]భవదీయ కృప నాశ్రయింప వచ్చితి నన్ను రక్షింపవే యనవుడు నమ్మునీం ద్రుండు.

356. క. భీతి యొకటి గోరుటయును
నీతలఁపు[1]లలోన దీని కిది గతమనఁగా
నేతెరువును గలుగదు మ
చ్చేతోగతి ధర్మవృత్తిఁ జిక్కుట దక్కన్.

357. క. ఆతురత నీవు నాకడ
కేతెంచినదానఁజేసి యెలసిన ధర్మ
ద్యోతనకౌతూహలమున
నీతోఁ బడవలసె వినుము నిశ్చలమతివై.

358. క. భూవిబుధుల కెయ్యది హిత
మావిధమున నడచు[1]వాఁడ వగునది ద్రోహా

---

352. 1. నూన రథా రూఢుడు - ద. మ. ల. శ. ష. 2. ముల విరతి కోపిక - మ. పీ. శ. ష; ముల విరతి కోపక యుండన్ - స; మ(గు)ను రీతి కోడక యుండన్ - ఒ. ఓ. ట. ప.

353. 1. ప్రతుండ వైతే - కొన్ని ప్రతులు.

355. 1. నిన్నాశ్రయించితి రక్షింపవే - ఉ. ఎ. ణ.

356. 1. నఁదోడ దీనికేది గతమునానే - ఉ. ఎ. ణ. పీ.

358. 1. టొప్పు నదియును ద్రోహ - ఈ. ఖ ఘ.

భావంబు ప్రతిజ్ఞాతం
బై వెలయఁగ వలయు నీకు నాజాతి యెడన్.

359. చ. అనవుడు ధర్మవృత్తము మదాత్మకు నైజము దోషవృత్తికిన్
మునివర యేను భీతుఁడ సముజ్జ్వల విప్రకులంబు నాకు మ
న్ననలకుఁ బాత్ర మెవ్విధమునం దెగి ద్రోహము [1]దానియందు నా
మనము దలంప దింతకును మాన్యభవచ్చరణంబు లంటెదన్.

360. వ. అనుచుఁ దదీయపాదస్పర్శనంబుసేసి యవ్విధంబునం గృత[1]శపథుం డగు
టయుఁ గరుణాగోచరంబగు చిత్తంబుతో నత్తపోధనవర్యుం [2]డాదరమే
దురావలోకనం బాభూపాలునిమీఁద [3]నొలయ నిట్లను నట్లేనిం జెప్పెద
నవహితుండ [4]వయి యాకర్ణింపుము.

361. సీ. శ్రీమంతుఁడును బలశ్రేష్ఠుండు నగురాజు
భోగంబు దర్పంబుఁ బోవవిడిచి
ధర్మంబుగైకొని తపమును దానంబు
నధ్యయనంబును యాగవిధులు
నాచరింపగఁ జూచి యచ్చెరువడి యను
గ్రహముసేయదె భూతరాజి యతని
కధిప యయాతివాక్యము నర్థ మెఱిఁగింతు
వినుము సరస్వతియును దృషద్వ
తే. తియును ననుపుణ్యనదులందుఁ దిరిగి తీర్థ
సేవ సేయుచు నధ్యయనావధాన
దాననిర్ధూతరాగత్వదయలు గలిగి
పరగఁ బాపకళంక లేపంబు వాయు.

362. వ. అదియునుంగగాక యొక్క పరమస్మృతి సెప్పెద వినుము.

---

359. 1. వారియందు - కొన్ని ప్రతులు.

360. 1. ప్రతిజ్ఞుండగుటయు - ఆ. ఈ. ఊ. ఐ. 2. దుతన మధురావ లోకనం - ఐ. ఓ. 3. నెఱయ - శ. ష. కొన్ని ప్రతులు. 4. వగుము - కొన్ని ప్రతులు; వైవినుము - కొన్ని ప్రతులు.

363. చ. దురితపుసేసితాపమునఁ దూలిన నింకిటు సేయ నన్మతిం
బొరసిన ధర్మసంచరణబుద్ధియ మేలని యూఁదినం [1]గ్రియా
పరుఁడయి మేలు సేసినను బాదము పాదముగాఁ గ్రమంబునన్
విరియు సమస్తముం దదభి[2]విష్టకళంకము [3]నిర్భయంబుగన్.

364. చ. నరవర వాసవుం డడిగినన్ గురుఁ డిట్లని చెప్పె బుద్ధితోఁ
బొరయని పాతకంబులు నబుద్ధికపుణ్యములన్ నశించు నం
బరమునఁ బట్టినట్టిమలపంకము గారములోన [1]నద్దఁగా
విరసినయట్లు నమ్ముమిది వేదము సెప్పిన నేనుఁ జెప్పితిన్.

365. వ. అని యిట్లు బహుప్రకారంబులం గారుణికోత్తముండగు నత్తాపసోత్తముం డాభూవరు బోధించి తీర్థసేవాది[1]పునశ్చరణంబుల బరిపూతాత్ముం గావించి యశ్వమేధంబు సేయించిన నుజ్జ్వలుండయి యజ్జనమేజయుండు నిజరాజ్యంబు పరిపాలనంబు సేసెనని చెప్పి వెండియు.

—: *భీష్ముఁడు ధర్మజునకు గృధ్రజంబుకోపాఖ్యానము సెప్పుట* :—

సం - 12 - 149 - 1

366. సీ. గాంగేయుఁ డిట్లనుఁ గౌంతేయపూర్వజు
నకు [1]విదిశాపట్టణమున నొక్క
బాలుండు మృతుఁడైన బంధులు ప్రేతభూ
మికిఁ గొనిపోయి యమేయశోక
వివశాత్ములై పలవింపఁగా గ్రద్దయొ
క్కటి వచ్చి మీరలిక్కడ భయంబు
దక్కి యేడ్చుచునుండఁ దగదిదె క్రుంకెడుఁ
బ్రొద్దు [2]రాక్షసులును భూతములుఁ బి

---

363. 1. గృపాపరుడయి - అ. ఈ. ఉ. ఎ. ఖ. ఘ. ణ. ల. 2. నిష్ట కళంకము - ఉ. ఒ. ఓ. ట ణ. ల. 3. నిర్భరంబుగన్ - ల.

364. 1. నందగా - కొన్నిప్రతులు.

365. 1. పురశ్చరణంబులం - అ. ఇ. ఈ. ఉ. ఊ. కొన్ని ప్రతులు.

366. 1. నునైమిశ పట్టణ-వీ; మిథిలా పట్టణ-క. బ. శ. 2. రక్కసులు - కొన్నిప్రతులు.

తే. శాచములు [3]వ్రచ్చి తిన నిపుడేచివచ్చు
జననమరణముల్ వింతలె చన్నశిశువు
తోన యందఱుఁ జనుటకుఁ బూనియుండు
వారలే పొందుపీనుంగు వైచి వేగ.

367. క. తెగిపోయినవారేడ్చిన
మగుడుదురే వెఱ్ఱులార మానుఁడు మీరుం
దెగుదురు తడసిన నావుడు
నగు నట్టిద కర్జమనుచు నందఱు భీతిన్.

368. వ. శవంబు విడిచిపోవం జూచిన నొక్క నక్క [1]బొక్కలోనుండి [2]వెడలి
వారలతోడ నిట్లనియె.

369. సీ. గ్రద్దమాటలకేల కడుభీతిఁ బొందితి
రక్కటా బాలుని నజ్జవదను
నిటు వైచి పోవఁ గాళ్లెట్లాడె నేడ్వుఁడు
శోకంబు వోవ నిచ్చోటఁ గొంత
ప్రొద్దంతలో విధిక్రూరుండు గాకున్నఁ
బ్రాణంబు గ్రమ్మఱ రాకగల్గు
నో యెఱుంగుదురే యినుండును నస్తాద్రిఁ
జేరఁడు వెఱవక మీరు నిలువుఁ

తే. డనిన వారును మనమున నాసపుట్టి
మగిడివచ్చిన గ్రద్ద యిమ్మందబుద్ధి
యైన నక్కమాటలు విననగునె వికృత
మయ్యెఁ బీనుంగు వచ్చునే యసువు లింక.

370. క. కడు బెట్టిదుండు కాలుఁడు
మిడుక మిడుక నపహ[1]రించు మీరీయాసల్

---

3. వచ్చి తినుటకు నేచి తిరుగు జన - మ. వీ. శ. ష; వ్రచ్చి తిను నిష్టనేచి - ప. బ.

368. 1. బొక్క - న. ప స, కొన్ని ప్రతులు 2. వెలువడి - అ. ఆ. ఇ ఊ. ఐ.
3. తోడ నిట్లనియె - క. శ. ష; తోడ - వా. కొన్ని ప్రతులు.

370. 1 రించె మీరీ - శ. ష

విడువుఁడు బాలుని[2]కి సుగతిఁ
బడయుఁడు దానాదులైన బహుధర్మములన్.

371. వ. అని పలికిన నాగృధ్రంబు[1]వచనంబు లాక్షేపించి యజ్జంబుకంబు వారల నుద్దేశించి.

372. క. [1]క్రూరంబు గృధ్ర మిట్టికు
మారకునిం జూచి చూచి మసలక పోవఁ
మీరె[2]ట్లోర్చెదరో క
న్నీరిటు [3]ననుబోఁటులకును నిలువ [4]కొలికెడున్.

373. క. దయమాలి పోవనేటికిఁ
బ్రయత్నమునఁ బొదువ దైవబలమున మీకుం
బ్రియమెసఁగ బ్రదుకు బ్రదుకం
డయినకు మఱిపోవరాదెయని చెప్పుటయున్.

374. వ. [1]గ్రద్ధ యిట్లనియె.

375. ఆ. ఏను బుట్టి వేయునిన్నూఱుమున్నూఱుఁ
గలవు వత్సరములు గాన నెందు
బాలు యౌవనస్థుఁ బ్రౌఢుని వృద్ధునిఁ
జచ్చిపోయి మగిడి వచ్చువాని.

376. క. ఒకటి గలదు వత్తురు వే
ఱొకగర్భంబున[1]కు మృతులు [3]నుక్కివ మౌన
క్కకు నేటిబుద్ధి పీనుఁగు
నకు బ్రదుకఱె గలుగు నిట్టినవ్వులు గలవే.

---

2 మగతికి - వీ

371, 1. పలుకులాడే - కొన్ని ప్రతులు.

372. 1. క్రూరమతి గృధ్రము - ఐ. ఒ. ఓ. త. మ. వీ. శ. ష. 2. ట్లొడ బడితిరో - ఖ. ఘ. 3. మము బోటుల - మ. ల. వీ శ. ష. 4. దొలి కెడున్ - ఆ. ఏ. ఖ. ఘ. డ. ల.

374. 1. గృధ్రం బిట్లనియె - క. బ. వీ. శ. ష.

376. 1. నను బుట్ట నుక్తి నిజమెన - మ. ష; 2. యుక్తి(సమమె) నిజమె - ఆ. ఇ. ప. వీ. శ. స.

377. సీ. అనవుడు [1]నెగవెక్కి యాబిడ్డ వైచిపో
యెడువారలకు నడ్డపడుచు నక్క
వినుఁడు రాఘవుఁడు నేర్పున బ్రదికింపఁడే
మృతుఁడైన భూసురసుతుని మగుడ
సృంజయుకొడుకు సచ్చిన నారదుఁడు ప్రభా
వంబునఁ గ్రమ్మఱ వానిఁ దేఁడె
యట్టుల యొకసిద్ధుఁ డమరుండు మీయేడ్పు
లాలించి దయ బాలునసువు లొసఁగె
ఆ. నేని మేలకాదె యిదియేల పోయెద
రనిన వారు మగిడి యరుగుదెంచి
[2]శిశువు శవముచుట్టుఁ జేరి పెల్లేడ్చిరి
పనవి పనవి యంత నినుఁడు గ్రుంకె.

378. వ. ఆగృధ్రంబును జంబుకంబును నాఁకలిచేత వందురుచుండి తాన తాన బాల శవంబు నాహారంబు గొనుటకై యివ్విధంబునం దమతమ పల్కు నేర్పున నజ్జనంబుఁ గ్రమ్మఱించెఁ బ్రొద్దుగ్రుంకినం దానచ్చోట నిలువనేరదు గావున గ్రద్ద యటమున్నవారు వోవునట్టితెఱంగు మాటలాడె రాత్రియైనం దనకు మేలు గావున నక్క వారలు దడయుటకుం దగినచందంబుఁ జెప్పె నది వానితెఱంగు ప్రేతవనవిహారనిరతుం డగుశంకరుండు కరుణా[1]కింకరుం డగుట నప్పుడు.

379. ఆ. అట్లు పనవి యేడ్చు నజ్జనంబునకు బ
త్యక్షమై వరంబు లడుగుఁ డనిన
సంప్రమోదభక్తి సంభ్రమభరితులై
చక్క నవనిఁజాఁగి మ్రొక్కి వారు.

380. క. బాలమరణశోకంబునఁ
దేలక యుండంగఁ గావు దేవోత్తమ నీ

---

377. 1. వెక వెక్కి, వగ వెక్కి, వెస వేచి - అని పాఠములు. 2. బిడ్డ చుట్టుముట్టి పెల్లుగా నే - మ. శ. ష.

378. 1. చారసపూర వశంకరుం డగుట - క శ. ష; చాంకి తుండగుట - గ. ట.

వాలించిన బ్రదికితిమి ద
[1]యాళుహృదయ పార్వతీప్రియాచంద్రధరా.

381. వ. [1]అనుచు [2]లేచి నిలుచుటయు శివుం డాశిశువుప్రాణంబు లొసంగి వీఁడు శతాయు[3]స్సంపన్నుండగువాఁడని యానతిచ్చి యాగృధ్రజంబుకంబులకు నాఁకలియెన్నండును లేకయుండం బ్రసాదించి యంతర్హితుండయ్యె సంతోషంబున నంతరంగంబులు నంగంబులుం బొదల నజ్జనంబులు బాలునెత్తికొని పలుమఱుం జూచుచుం గౌఁగిలించుచుం జనిరి గృధ్రంబును జంబుకంబును ముదంబునం [4]బొంగుచుం బోయి తమతమకులంబులలోఁ బ్రభూతంబులై ప్రవర్తిల్లె నార్తజనబాష్పప్రమార్జనంబు ప్రభువులకుం గర్తవ్యంబగుటకును నిజకార్యార్థులగుకపటుల నేర్పుమాటల తెరువు లెఱింగికొనుటకును నుదాహరణంబైన యీగృధ్రజంబుకోపాఖ్యానంబు.

382. క. వినినఁ బఠించినఁ వ్రాసినఁ
గొనియాడిన దురిత[1]పీడకుం [2]దొలఁగి నరుం
డనుపమధర్మములకు భా
జనమగు నాయుఃప్రవృద్ధిసంపదనొందున్.

-: భీష్ముఁడు ధర్మజునకు బవనశాల్మలీతరుసంవాదంబులు సెప్పుట :-
సం. 12-150-1

383. సీ. అని [1]వినతుండగు నాధర్మసుతునకు
ముదమునఁ జెప్పి భీష్ముండు మఱియు
నిట్ల[2]ను నిది యొక్కయితిహాసమధిప యా
కర్ణింపు హిమవన్నగంబునందుఁ
గల దొక్క[3]బూరువు గడుఁ బెద్దకాలంబు
ముదురు శాఖాశోభిమూలదృఢము

---

380. 1. యాలోలా - అ; యాలలితా - క.

381. 1. అని యనేక విధంబుల వేడుటయు - వీ. 2. సవినయులై నిల్చిన - ణి. 3. స్సమేతుండగు - ఇ 4. బొదలుచు - మ శ ష.

382. 1. వేదనకుం దొలంగు - జౌ 2. దొ(ల)రగు - పెక్కు ప్రతులు.

383. 1. వినీతుండగు - పెక్కుప్రతులు. 2. నుదగ నొక్క - ణ. వీ. 3. బూరుగు - ఎ. వీ శ. ష.

నారదముని యొక్కనాఁడత్తరువుపొంతఁ
జనిచని వేడ్క నిట్లనియె నెమ్మి
తే. బూరువా యింతపఱపును బొడవుఁ గల్గి
నీవు మృగపక్షిసంశ్రయణీయమగుచు
నునికి గని ప్రీతి నడిగెద ననిలుచేతఁ
బడు[4]నొకప్పుడు తరులు నీపడమె యెట్లు

384. క. పవనునకును నీకును బాం
ధవముగలదొ యతఁడు నిన్ను దయ రక్షింపన్
సవినయవృత్తిని బ్రతికితొ
చెవులకు నింపెసఁగ నిజము సెప్పుము నాకున్.

385. క. అనిన విని బూరువిట్లను
ననిలుని బల మస్మదీయమైన బలముతో
నెనగా దేర్పడ విను పదు
నెనిమిది యగునంశమునకు నెనయ[1] దరయఁగన్.

386. వ. అని పలుకుటయు నమ్మునీంద్రుండు.

387. ఆ. అమ్మచెల్ల యిట్టు లనకుము కొండలు
లోనుగాఁగఁ బవనుచే [1]నపాస్త
[2]మహిమలగుట యెఱుఁగుమా భూతముల చేష్టి
తములు వాయువశగతములు గావె.

388. క. అనుటయుఁ బెలుచని యెలుఁగున
ఘనమూలప్రబలశాఖకాదుర్జయు న
న్నును దాఁకిన నతని ప్రభం
జనుఁ డను నామంబునకు న[1]సత్యత[2]వచ్చున్.

---

4. మహీజంబు లెల్లనీ - ప. మ. వీ. శ. ష. స.

385. 1. లేదరయన్ - మ; లేడరయన్ - శ.

387. 1. నుధ్వస్త - ఉ. ఎ. గ. ణ. 2. మహిమ ములగు టెఱుగు - వీ. స; మహిమ ములగుట యెరుగు - కొన్ని ప్రతులు; మహిమ గలుగు టెఱుగు - వా, కొన్ని ప్రతులు.

388. 1. సత్యము - కొన్ని ప్రతులు 2. గలుగున్ - ఒ ఓ. ట.

389. వ. అని [1]గర్వంపుమాటలాడిన యాశాల్మలిం జూచి సురమునిప్రవరుండు.

390. చ. మఱవకయుండు నీబిరుదుమాటలు నీవిటులంట మారుతుం
దెఱిఁగెడు నెట్లునంచు వెసనేఁగి సమస్తముఁ జెప్ప నాతఁడే
ద్రైఱఁ జనుదెంచి నీ[1]వలె కడింది మగండవు నిన్నుఁ దాఁకినం
జెఱుతలె పేరు బూరుగ నశించితి గాకిట పల్కు లేటికిన్.

391. మ. అని కోపంబునఁ బల్క నప్పవనుతో నాభూరుహం బింతపె
ల్చన నీవాడె[1]డునంతతక్కువనె బేలా లోకసామాన్యవృ
క్షనికాయంబును నన్ను నొక్కటిగ నిచ్చం జూచితే యన్న న
ల్లనినవ్వొప్పఁగ నాసమీరణుఁడు హేలా[2]స్ఫారుఁడై యిట్లనున్.

392. క. ఒకనాఁ డజుండు నీనీ
డకు డబ్బా టరుగుదెంచుటయు నమ్మేలా
త్మకు వ్రేఁగై మన్నించిన
మెకమెక పడి తిట్లపలుకు మీతగ రేపున్.

393. వ. అని పలికి బలుమొగంబుతోడం బోయిన నబ్బారువు దలంకి.

394. చ. మనుగడ దప్పునొక్కొ మునిమాటలు [1]గైకొనవైతి నాబలం
బన నదియెంత యుగ్రతమహాబలురాకకు నోర్వఁజాల నా
తని నొకభంగి గెల్తునని దాఁదలపోసి హరించె నాకులుం
గొనలును జొంపముల్ నిడుదకొమ్మలు రేయగుడున్ [2]రయంబునన్.

395. వ అట్లు తన్నుం దాన విఱుచుకొని యున్నంత వేగుటయు.

396. చ. ప్రతినకు నీడుగా భయదభంగిఁ బ్రభంజనుఁడేఁగుదెంచి యా
క్షితిరుహముం గనుంగొని యిసీ యిది నాపని నీవ చేసి తీ

---

389. 1. గర్వించి యాడిన - బ. మ వీ. శ ష.

390. 1. వట కడింది - మ. వీ. శ. ష. కొన్ని ప్రతులు.

391. 1. దవంత తక్కువ - మ. వీ. శ. ష. స. 2. స్వాంతుడై - ఎ. ణ. ద. ల.

394 1. చేకొనవైతి - ల. పెక్కు ప్రతులు. 2. గ్రమంబున్ - కొన్ని ప్రతులు.

[1]ధృతిమతి సంతసింపు మిట తేజముఁ బొందుము నీదుబాంధవ
ప్రతతికి నివ్విధంబు సదుపాయము మేలెఱిఁగింపు [2]పెంపునన్.

397. వ. అని యుల్లసంబాడి సముల్లసద్గతి నాసదాగతి సనియె నట్లు శాల్మలి పవను చేత భంగంబునొంది వగంగుందెఁ బ్రబలునితోడ దుర్బలుండు దొడరి మత్సర గ్రస్తుండయిన నపాస్తవిభవుం డగునని తెల్పు నప్పవనశాల్మలీసంవాదంబు [1]పుణ్యప్రదం బయిన యుపాఖ్యానంబని చెప్పిన.

398. ఆ. పాండవాగ్రజుండు పాపంబునకు నధి
ష్ఠాన మెద్ది భరతసత్తమాగ్ర
గణ్య దాని నెఱుఁగఁగాఁ జెప్పు [1]మనుడు నా
తనికి భీష్ముఁ డిట్టులనియెఁ బ్రీతి.

399. సీ. వినుము పాపములకెల్లను నధిష్ఠానంబు
లోభంబ యది కామలోలతయును
గ్రోధంబు మత్సరద్రోహంబులును బర
ధనదారవాంఛలు దైన్యపాటు
వ్రీడాక్షమాసత్యవిముఖభావం[1]బును
గలిగించి ధర్మంబు గలఁచి నరునిఁ
[2]బ్రయిమాలి యేమిటికయినను [3]గర్ధించు
వానిఁగా సమకట్టుఁగాన లుబ్ధ
ఆ. జనులఁ దొఱఁగి లోభమను[4]తిరింబడనిస
త్యవ్రతులను బరమధార్మికులను

---

396. 1. మ్మతినిక సంతసింపు మిటు(మన్నన)మాన్యత బొందు - ణ. వీ. స. 2. పెంపగున్ - కొన్ని ప్రతులు.

397. 1. పుణ్యాఖ్యా నంబని - ణ. వీ

398. 1. మనిన - పెక్కు ప్రతులు.

399. 1. బులు గల్గించు - కొన్ని ప్రతులు. 2. క్రియమాలి - ఆ. ఒ. ఓ. త. ద. స. ల. శ. ష; గతిమాలియేమిటికై నను - కొన్ని ప్రతులు; బ్రియ, దయ - అని పాఠములు 3. బొంకించు - మ. ల. వీ. శ. ష; నర్ధించు, కుందించు, గట్టించు - అని పాఠములు. 4. మరిం బడని - ఏ. ఖ. గ. డ. ణ. న. మ. ల. వీ శ. ష; తీపి బడని - త. ద; రీతి బడని - అ. ఆ. ఒ. ఓ.

బాపభీతమతులఁ జనిగొను లోభంబుఁ
జెంద నీకు నీదు చిత్తవృత్తి.

400. వ. అనిన విని యజాతశత్రుం డజ్ఞానం బాపదలకును దుర్గతికిని మూలం బని విందు దాని తెఱం గెఱిఁగింపుమనిన నాపగాతనయుం డమ్మనుజపతి కిట్లనియె.

401. క. రోషము శోకము రాగ
ద్వేషము [1]లభిమానదర్పవేగాలస్యా
శ్లేషము లజ్ఞానమని మ
నీషిజనము సెప్పు మాననీయ చరిత్రా.

402. క. విను లోభము నజ్ఞానం
బును సదృశఫలప్రదముల పుట్టును లోభం
బున నజ్ఞానము గావున
జననాయక లోభ ముడుగ సౌఖ్యము లొందున్.

403. ఆ. అనిన ధర్మపుత్రుఁ డనఘ ధర్మంబు నా
నా ప్రకారగతి వినంగఁబడు మ
దీయచిత్తమునకుఁ దేటపడంగ వి
శిష్టధర్మమెద్ది సెప్పు మనుడు.

404. వ. ప్రియంబంది భీష్ముం డతని కిట్లనియె.

-: భీష్ముఁడు ధర్మజునకు దమంబు ప్రభావం బెఱింగించుట :-

సం. 12-154-6.

405. క. తమతమ కలవడువిజ్ఞా
నముల తెరువు లాదరించి నానాగతులన్
సుమతులు ధర్మము దెలిపిరి
దమము పరాయణము ధీరతమ యన్నిటికిన్.

---

401. 1. లభి మాన - పెక్కు ప్రతులు.

406. తే. దమము నిశ్రేయసము పుణ్యతమము ధర్మ
సారమది వెలిగా ధర్మసంచయంబు
సిద్ధిఁబొందునె దమముతో బుద్ధిపొందు
గనినఁ బొందనియున్నతుల్ గలవె యధిప.

407. క. దమముం గడచిన సద్ధ
ర్మము లేదని [1]విందు నాశ్రమములన్నిటికిన్
దమవంతుఁడు గామము గ్రో
ధము [2]లోభము మత్సరంబు దర్పను గెల్చున్.

408. క. శీలంబు మైత్రి కరుణ య
లోలుపభావము తితిక్ష లోనగు-మునిలో
కాలంబ[1]నీయసద్గుణ
జాలంబు దమంబు రూపసంపద యధిపా.

409 క. గుహయందు [1]నిహిత మనియెడు
మహనీయబ్రహ్మపదము మహితదమత్వో
పహితుండగువానికి స
న్నిహితంబని చెప్పుదురు మనీషిజనంబుల్.

410. వ. అని విశదంబుగా వివరించె.

411. ఆ. అట్లు దమము మహిమ యాదరంబువ విని
యమృతసేవసేసి నట్లపోలె
హర్షమయమనస్కుఁడై భీష్ముఁనడిగె నా
ధర్మనందనుండు దపము విధము.

412. వ. అడిగిన నతం డతని కిట్లనియె.

---

407. 1. విందు మాశ్రమము - కొన్ని ప్రతులు 2. శోకము - ల.

408. 1. నమగు సద్గుణ - మ. వీ శ. ష.

409. 1. నియతి మనియెడు - మ. వీ. శ. ష; నియత మనియెడు - ఒ. ఓ. ఖ. వ. ల

-: భీష్ముఁడు ధర్మజునకుఁ దపంబువిధము సెప్పుట :-

సం. 12 - 155 - 1

413. క. తపము నిదానము ధర్మ
ప్రపంచమునకెల్ల దానిఁ గ్రమమున వ్రతతం
త్రపరాయణు లొనరింతు ర
ధిప ఫలమూలాంబువృత్తిఁ దృప్తిఁ బొరయుచున్.

414. క. విను మశననిగ్రహము దప
మనునభిధానంబు గలమహాధర్మము త
ద్ధనవంతుచిత్తవశగతిఁ
జను నఖిలస్థావరములు జంగమ[1]తతులున్.

415. తే. పంచవిధవృత్తులగు మహాపాతకములును
లోనుగాఁ గిల్బిషము లెల్ల లుంఠితంబు
లగుఁ దపంబున సత్యశౌచాదులొలయు
నఖిలసిద్ధులు నఱచేత నావహిల్లు.

416. వ. అనిన విని దేవపితృభూదేవగణంబులు సత్యంబు ప్రశంసించుఁ దదీయస్వరూ
పంబును నది దొరకొను తెఱంగును నెఱింగింపు మని యడిగిన నజాతశత్రునకు
శంతనుపుత్రుం డిట్లనియె.

-: భీష్ముఁడు ధర్మజునకు సత్య స్వరూపాదులు సెప్పుట :-

సం. 12_156_3

417. క. సమతయు దమముఁ దితిక్షయు
నమత్సరము హ్రీయు ధృతియు ననసూయార్య
త్వములు నహింసాదాన
క్షమా[1]త్యజనసూనృతములు సత్యము మూర్తుల్.

---

414. 1. చయముల్ - అ. ఉ. ఎ. ణ.

417. 1. యజన - ఖ. ణ. మ; ధ్యయన - ల.

418. క. సత్యాకృతులగుగుణములు
నిత్యానుష్ఠితసమగ్రనిర్మలయోగ
స్థిత్యభిముఖునకు సులభము
లత్యంతసుఖప్రదంబు లవికార్యంబుల్.

419. చ. కుదురు సమస్తధర్మములకుఁ విను సత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు పాప మసత్యముకంటె నొందు లే
దు దలఁప నశ్వమేధములు దొమ్మిదినూఱులు వెండి నూఱునై
యొదవిన నీడుగావు భరతోత్తమ సత్యముతోడ నారయన్.

420. వ. అనిన విని ధర్మతనయుం డరిషడ్వర్గం బేమిట నుదయించు నెట్లు సమయు నెఱింగింపవే యనుటయు ననిమిషనదీనందనుండు ధర్మనందనున కిట్లనియె.

-:భీష్ముఁడు ధర్మజున కరిషడ్వర్గాదులు దెలుపుట:-

సం. 12 - 157 - 3, 4

421. సీ. మనుజేంద్రసంకల్పమునఁ బుట్టుగామంబు
రూపఱుదేహనిరూపణమునఁ
బరులదోషంబునఁ బ్రభవించుఁ గ్రోధము
క్షీణతమాయుక్తిఁ జేసిపొలియు
భూతాస్థిరత్వంబు బుద్ధిఁగానమి లోభ
మనఘ జనించుఁ గాంచిన నడంగు
నజ్ఞానమున మోహ మావహిల్లు నధర్మ
లేపవర్జనమున లేకతక్కుఁ

తే. గులమునను విద్యధనమునఁ గలుగు మదము
మరలి వానిపెం పూహింప మ్రందిపోవు
సాత్త్వికుఁడు గామిఁ బొడము మాత్సర్యమిదియుఁ
జెడుఁ గురూత్తమ సాధుసంసేవనమున.

422. క. ఈయాటింటను సకలా
పాయంబులు మానవులకుఁ బాటిలు వీనిం

బాయఁ[1]గ జడియ నోపిన
ధీయుతునకు శుభము సద్గతియు సమకూరున్.

423. క. ఇవి [1]దోఁడేళులభంగి
గవియుఁ బురుషధైర్యహానిఁ గనుగొని ధైర్యం
బవలంబించిననరుఁ జే
రవు వీనికి నిదియ తెఱఁగు రాజవరేణ్యా.

424. తే. అధిప యివి ధార్తరాష్ట్రుయందుఁ జాలఁ
గలిగియుండు నీబుద్ధి నొ[1]క్కండుఁ జొరదు
సారధీరతాసంప దుదారమతివి
గాన యింకను నిర్జింతు వీనినెల్ల

425. వ. అని వెండియు.

426. క. హింసావిహారియైన నృ
శంసుండీయాఱుఁగలుగు జనుకంటెను గీ
డంసప్రదేశలలితో
త్తంసీకరణోపలాల్య ధరణీవలయా.

427. క. మేలనుభవించుఁ జుట్టము
లాలోకింపగఁ గుజనుఁ డదియు నృశంసా
శీలమ పంచి కుడుచు నతఁ
డేలోకంబునను బేర్మి యెసఁగ సుఖించున్.

428. వ. అని చెప్పి వెండియు.

429. ఆ. విను కుటుంబభృత్యజనజీవనంబుఁ ద్రి
వర్షములకుఁ గల్గు వాఁడు నధిక
మొదవినట్టి యతఁడు నుర్వీశ యర్హులు
మాననీయసోమపానమునకు.

---

422. 1. గజదియ నోపిన - ఓ. ఘ. మ. వీ. ష.

423. 1. తోడేడుల - శ. ష. కొన్ని ప్రతులు; తోఁడేడు రూపము శ ర లో లేదు; తోడేలు, తోడేలుపు రూపము లీయ బడినవి.

424. 1. కడును జొరదు - ణ; క్కటియు జొరదు - గ. బ; క్కడును జొరదు - ఉ.

430. క. క్రతువు లొనరించు భూసుర
తతికిఁ గ్రియా[1]శేషయోగ్యదానాదులు దు
ర్గతిఁ గొఱఁతవడిన ధరణీ
పతి నెఱపఁగవలయు వానిఁ బరికించి తగన్.

431. క. ధనధాన్యపశుసమగ్రుం
డనఁ బరఁగెడునట్టి వైశ్యుఁడధ్వరముం జే
యనినాఁడు బ్రాహ్మణాధ్వర
మునకు నతనిసొమ్ము రాజు పుచ్చి యిడఁ దగున్.

432. క. కుడువక పెట్టక శూద్రుఁడు
కడునెక్కుడు గూర్చినట్టికనకము గొలుచుం
బుడమిపతి ధర్మకృతులకు
ని[1]డునది సగముగొని మేదినీశ్వరవర్యా.

433. క. విను విప్రులు పేదలగుట
మనుజేంద్రుని[1] బుద్ధిలేమి మాతాపితృభా
వన నతఁడు వారిఁ బ్రోచినఁ
గను మేలున[2]కెల్ల గలదె కౌరవనాథా.

434. క. ఆమద్రవ్యము మణియును
రామయు శుచులగుటఁగాదె రామారత్నా
రామత దగవగు దుష్కుల
మై మెచ్చమి దోఁచెనేని నరిరి మునీంద్రుల్.

435. క. అమృతము విద్యయుఁ బరమహి
తముసేయుటఁబుచ్చికొంద్రు దానిని [1]దానిన్

---

430. 1. యోగ్య భూరి దానా - న. శ.

432. 1. డఁదగు - బ. మ. వీ. శర. శ. సూ.

433. 1. దు బుద్ధి నెరిగి - కొన్ని ప్రతులు; దు బుద్ధి లేమి - బ. మ. ష; దు బుద్ధి కలిమి - ఊ. ఘ. శ. 2. కెన్న గలదె - ఆ; కెనయ కలదె - ల.

435. 1. సుమతుల్ - మ. వీ. శ. ష. కొన్నిప్రతులు

[2]సుమతులు విషమువలననై
న మహీశ్వర నీచమగుజనముచే [3]నైనన్.

436. క. భూపాలక విను పంచమ
హాపాతకకరులుఁ బతితు లక్కీడులు ప్రా
ణాపాయాంతప్రతికృతిఁ
బాపుదు రత్యధికపుణ్యపరతను బాయున్.

437. క. యానాసనాన్నపానవి
ధానాదులఁ బతితు[1] బెరసి తాఁ బతితుఁడగుఁ
మానవుఁడు దపోముఖధ
ర్మానుష్ఠానములఁ బాను నక్కిల్బిషముఁ.

438. క. అనృతము పాతకమగునై
నను వనితలయెడను బెండ్లి[1]నవ్వున మృతివ
చ్చిన సర్వధనముఁ జెడుచో
విను మది పాపంబుగాదు విమలచరిత్రా.

439. క. ఏపాపమేని లేనిది
కాపురుషత నొకనిమీఁదఁ గలిగించిన న
ప్పాపము సేసినవాఁడగు
నా[1]పొలువ యనంగ విందు మార్యులచేతన్.

440. ఆ. తల్లిఁ దండ్రిఁబాయఁ దగదకారణమునఁ
బాసెనేని వాఁడు పతితుఁ డాస
నంబు సెజ్జ భోజనము చీర వటుకుమా
రులకుఁ బ్రీతి నొసఁగఁబొలియుఁ గీడు.

---

2. దమకున్ - వీ శ. ష. కొన్నిప్రతులు 3. నేనిన్ - కొన్ని ప్రతులు.

437. 1. తుఁ జేరితాఁ బతితు - మ. శ. ష.

438. 1. నాఁడును - వీ. స; యప్పుడు - మ. ల. పెక్కు ప్రతులు.

439. 1. పలువ - ఉ ఎ. ణ. ల; పాలసుడనగు - క. శ.

441. వ. అనియె నట్టియెడం గృపాణ[1]రణనిపుణుండగునకులుండు సకలాస్త్రశస్త్ర సారవిశారదుండైన యబ్భాగీరథీసుతునకు సవినయంబుగాఁ బ్రణమిల్లి ధనువుత్తమాయుధంబని చెప్పుదు రది సర్వజనసమ్మతంబు ధనువునకు బాణంబులకు వైకల్యంబు వాటిల్లినయెడం బరవీరప్రహరణంబునకు నాత్మత్రాణంబునకుం గృపాణంబు మేలనియుండుదు నాతలంపెట్టిదియో తెలిసికొనవలయు దత్ప్రభవ[2]ప్రభావంబులుం దదీయపూర్వాచార్యునిం జెప్పవే యని యడిగిన.

-: భీష్ముఁడు నకులునకు ఖడ్గప్రభావంబు తెలుం గెఱింగించుట :-

సం. 12-160-9

442. సీ. అతనికి నాతఁడిట్లను బ్రహ్మజగములు
సృజియించి భూత[1]సంసృష్టిసేయ
దివిజ[2]మర్త్యాదిజంతువు లమ్మహాత్ముని
ధించినతెరువులఁ దిరిగి బ్రదుకు
చుండ దైత్యులు సముద్దండత నన్యాయ
వర్తులై సురమునివ్రాతములకు
బాధలొనర్ప నప్పరమేష్ఠి హిమశైల
తటమున వేయివత్సరములధిక

తే. నియతిమెయిఁ దపమొనరించి నిష్ఠఁగ్రతువు
సేసె నయ్యగ్నిఁ బుట్టె నశేషలోక
భీతికరమగు[3]నుగ్రంపుభూతమొకటి
ప్రాంశుకృష్ణమై దంష్ట్రలు ప్రజ్వరిల్ల.

443. ఆ. అప్పుడినుఁడు మాసె ననిలుండు సుడివడి
వీచె నుల్కలురలె వెఱఁదలంకు
సురల మునులఁ జూచి సరసిజభవుఁడిది
నాదుమతము యొండు గాదు వినుఁడు.

---

441. 1. ణధారణ - అ 2. ప్రకారంబులు - కొన్ని ప్రతులు.

442. 1. సమృద్ధి సేయ - ఐ 2. దైత్యాది - పెక్కు ప్రతులు. 3. నత్యుగ్ర - కొన్ని ప్రతులు.

444. వ. ఇది రాక్షసనాశనంబునకుం దోఁచినయుత్పాతంబు [1]లోకంబుల రక్షింపను రాక్షసుల వధియింపను సాధనంబుగా ఖడ్గంబుఁ గల్పించితి నని పలుక నా భూతం బారూపంబు విడిచి ఖడ్గాకృతి గైకొని తనమెఱుంగులు దిక్కుల దీటుకొనం బొల్చిన.

445. క. కమలాసనుండు నిజచి
త్తము భక్తిమయంబుసేసి తలఁచె హరునిపా
లము కంటిమంటతో న
య్యమర[1]వరదుఁ డేఁగుదెంచె నచటికి నెమ్మిన్.

446. ఉ. వచ్చినఁ దత్పదాంబురుహవందనపూర్వముగాఁగఁ బద్మజుం
డిచ్చెఁ గృపాణ మవ్విభుఁడహీన[1]సముద్యమలీలఁ గ్రాలుచుం
బుచ్చికొనంగ నాసభ యపూర్వమనఃప్రమదంబు [2]తోడి పే
రచ్చెరువాటు నొందె నటు లయ్యసిఁ గైకొని మేను వెంచుచున్.

447. తే. హరుఁడు బెట్టుగ నవ్వి పెల్లార్చుటయును
విని సముద్ధతరయమున దనుజకోటి
మునుగఁ బఱతెంచి తాఁకిన మునుముకొని వ
ధించి యిలయెల్ల నెత్తుట ముంచె నతఁడు.

448. ఉ. దైత్యుల [1]నిట్లు గీటడఁచి ధర్మము నిల్పి ప్రసన్నమూర్తిసాం
గత్యమునొంది యప్పరమకారుణికుండు త్రిలోకరక్షణా
దాత్త్యమునన్ వెలుంగుహరిఁ దద్ధయు వేడుకఁ బిల్వఁబంచి సం
ప్రీత్యభిరాముఁడై యొసఁగెఁ బెంపుగ నమ్మహనీయఖడ్గమున్.

449. వ. అట్లొసంగినం గైకొని దుష్టదమనం బాచరించుచునుండెడు నవ్విష్ణుండు మహాస్త్రరూపం బగునయ్యాయుధంబు పదంపడి మరీచికొసంగె మరీచి భార్గవునకు భార్గవుం డనేకమునులకు మును లింద్రునకు నింద్రుండు లోకపాలురకు నొసంగెఁ గ్రమంబున మనుప్రభృతులైన మానవేంద్రులు వడసి

---

444. 1. సురల రక్షింపను - ఇ. ఊ. క. స.

445. 1. వరుం డరుగు దెంచె - కొన్ని ప్రతులు.

446. 1. సముజ్జ్వల లీల - గ.ల 2. తోడఁ బే రచ్చెరు - మ. ల. వీ. స. సూ.

448. 1. నెల్ల - కొన్ని ప్రతులు.

నిజసంతతికి నిచ్చుచు వచ్చి రందు దుష్యంతుండు భరతున కిచ్చె నాభరతు వంశంబునందు ఖడ్గసంప్రదాయంబు గలిగి వచ్చె నొకముని యనుగ్రహింప ద్రోణుం డధిగమించి కృపునకిచ్చెఁ గృపునిచేత మీరేవురుం బడసితిరి విశేషించి యీవిద్యయం దత్యంతాదరణవంతుండ వగుటంజేసి దీనివలన వెలసితివి నిస్త్రింశంబునకు నక్షత్రంబు గృత్తిక యగ్ని యధిదేవత గురుండు రుద్రుం డని చెప్పి వెండియు నిట్లను నసి విశసనంబు ఖడ్గంబు తీక్ష్ణ[1]ధారంబు దురాసదంబు శ్రీగర్భంబు విజయంబు ధర్మపాలంబన నెనిమిదిపూజ్యనామంబులం బరఁగి కృపాణంబు ప్రహరణంబులలోనం బ్రధానంబై నెగడుచుండు.

450. క. సుమహితమగునీఖడ్గా
గమమగుపుణ్యకథ వినఁగఁ గాంచిన పురుషుం
డమితయశంబును నధిక
ప్రమదంబును సద్గతియును బడయుఁ గుమారా.

451. క. అని యిట్లు నకులునకు భీ
ష్ముని చెప్పిన కథ సుచిత్తమున విని కుంతీ
తనయాగ్రజుండు పురికిం
జనియెడు ప్రొద్దగుడు వినయసంభృతుఁడగుచున్.

452. వ. సముచితంబుగా నమ్మహాత్ముని వీడ్కొని చని యోగ్యవర్తనంబు లాచరించి వినోదగోష్ఠినుండి విదురునిం దనతమ్ముల నుపలక్షించి ధర్మార్థ కామంబుల యం దుత్తమ మధ్యమాధమత్వనిరూపణంబు సేయుఁడు చూతమని పల్కిన నవ్విభునకు విదురుండిట్లనియె.

-: *ధర్మజునితో విదురాదులు ధర్మార్థకామంబుల తారతమ్యంబు సెప్పుట* :-

సం. 12-161-4

453. క. విను ధర్మంబున ధనమగు
ధనమున సిద్ధించుఁ గామతంత్రం బటు గా
వున మధ్యమంబు నధమము
ధనకామము లుత్తమంబు ధర్మం బధిపా.

---

449. 1. వర్మంబు - పెక్కు ప్రతులు.

454. చ. అనవుడు బార్థుఁడిట్టులను నర్థము మూలము ధర్మకామవ
ర్తనములకట్లు గాక యు విరక్తతనొంది జటాదిధారణం
బునఁ జరియించువారికిని భూవర యర్థము దేహకృత్యసా
ధన [1]మసురేజ్యకణ్వులును దానిన మేలని పూని చెప్పరే.

455. వ. కావున నర్థంబు ప్రధానంబనుటయు నకులసహదేవు లేకవాక్యత నిట్లనిరి.

456. తే. అర్థధర్మంబు లితరేతరాశ్రయములు
గాన వానిలో నొకఁడూఁదు మానవేంద్రు
జగము [1]వోకలఁ బుచ్చుసంభృతార్థుఁ
డై నవానికిఁ గామ మప్రాప్యమరయ.

457. క. తమలో సరి ధర్మము న
ర్థము నర్థంబునకుఁ గామతంత్రము ఫలరూ
పము గావున నప్పురుషా
ర్థమునుం గొని యాడవలయు ధరణీనాథా.

458. వ. అనిన విని పవననందనుం డిట్లనియె.

459. క. దధిసారముచందంబున
నధిపా ధర్మార్థసారమగుకామరసం
బధమ మనుతలఁపు సుఖసం
విధానబాహ్యమని నీవివేకమ యెఱుఁగున్.

460. క. విను మళి యలరునఁ దేనియఁ
గొనుగతి నత్యంతసుఖము గొననగుఁ గామం
బున నధికసుఖములొందని
జనుసిరి [1]దాఁగొల్చులేని సస్యమ కాదే.

461. తే. అనఘ ధర్మార్థకామంబులందు నొకట
నర్థిఁ దగిలినమానవుం డధముఁ డొకటి

---

454. 1. మని ర్యైశ్యకణ్వులును - అ.

456. 1. వోకుల బుచ్చు - ఈ. డ. ప. స.

460. 1. యును కొలుచు లేని, యును కోలు లేని - స.

మాని వర్తించునాతఁడు మధ్యముండు
నడపు నన్నింటి నుత్తమనాయకుండు.

462. క. అని యిట్లందఱుఁ జెప్పఁగ
విని చిఱునవ్వున ముఖారవిందము చెలువం
బినుమడిగా ధర్మజుఁ డి
ట్లను వారలఁ గలయఁజూచి యాదర మెసఁగన్.

463. వ. ఏ నడిగినతెఱంగునకు విదురునివాక్యంబు సిద్ధాంతంబు దక్కటివారివచనం
బులు నొక్కొక్కమెయి నాదరణీయంబు లదియట్లుండె నామతంబువినుండు.

464. క. భూతములు జరామరణో
పేతంబులు గాన మోక్షమెదఁగోరుట మే
లాతతవర్గత్రయసం
జాతమనోదుఃఖభార[1]సహుఁడగుకంటెన్.

465. వ. అదిగోరిన దొరకొనునే యందుమేని.

466. క. మనమున ధర్మము నర్థం
బును గామముఁ గీలుకొనక పొరపొచ్చములై
చన సుఖదుఃఖంబుల మద
మును దైన్యముఁ బొందకునికి మోక్షకరమగున్.

467. వ. అనిన విని వారలందఱు నభినందించిరి మఱునాఁడు నదీనందనుం గొలిచి
యుండి ధర్మనందనుండు నరపతులకు వలయువారును వలవనివారును
నెట్టెట్టివారని యడిగిన నమ్మహాత్ముండు నమ్మహీపతి కిట్లనియె.

468. ఉ. తాలిమిఁ బేర్చువారలును ధర్మవిధిజ్ఞులు సత్యవంతులుఁ
లోలత లేనివారు మదలోభనిరర్థకకోపహీనులు
న్నీలసమేతులుం బలుక నేర్చుట కార్యము కాన్పు పెంపుమైఁ
జాలుట గల్గుభృత్యులును సంపదసేయుదు రాత్మభర్తకున్.

---

464. 1. జడుడగు – అ. ఆ. ఇ. ఉ. ప.

469. ఉ. క్రూరుఁడు లోభియుఁ శఠుఁడుఁ గొండియుఁడుఁ జడుఁడుంగృతఘ్నుఁడుఁ
నేరనివాఁడు బొంకరియు నిందకు [1]నోర్చునతండుఁ బందయుఁ.
ధీరత[2]లేమి దుర్నయమతివ్యసనత్వము గల్గువారలుం
జేరువ నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా.

470. క. ఒప్పనిగుణములఁ బరఁగెడు
నిప్పురుషాధములలోన నెల్లఁ గృతఘ్నుం
డొప్పడు గడు నిట్లగుటం
జెప్పెడు నితిహాసమొకటి సెప్పెద నధిపా.

471. వ. అది కాశ్యపగౌతమాఖ్యానం బనం బెద్దల గోష్ఠిం బ్రవర్తిల్లు.

-: భీష్ముఁడు ధర్మజునకు నాడీజంఘునిచరిత్రంబు సెప్పుట :-

సం. 12 _ 162 _ 281

472. చ. విను మొకబ్రాహ్మణుండు కులవృత్తము [1]పెంపుఁ దొఱంగి బోయెదా
ని నొక[2]తె నాలిఁ జేసికొని నెమ్మిఁ గిరాతులఁ గూడి వేఁటకుం
జనుఁ దిను మాంస మద్దురితసక్తుఁడు భోగపరుండు గావునఁ
ధనము ఘటింపఁగాఁ దగు విధంబని చూచి వణిగ్జనంబుతోన్.

473. వ. చెలిమి చేసి కొందఱు [1]కోమట్లు బేహారంబు వెంట దేశాంతరంబునకుం జనఁ
దానును వారితోడం గూడి పోవం బోవ గిరిగహనదుర్గమస్థలంబున నొక్క
వనగజంబు.

474. ఆ. సాతులోని కుఱికి జనముల నున్మద
లీల నేలఁబెట్టి కాలఁ జమరఁ

---

469. 1. నోర్చిన దుష్టబుద్ధులున్ - క. మ. శ ష 2. లేని దుర్నయమతి - కొన్ని ప్రతులు.

472. 1. లెల్లఁదొరంగి - ఖ. మ. వీ. శ. ష. స; లెల్ల దొలంగి - కొన్ని ప్రతులు. 2. తె నాలి - ఉ. ణ. త. బ. మ. ల. వీ. శ. ష; తెఱెల్మి, తెగల్కి, తెఱెల్మి - అని పాఠములు; తెగర్తి - వా.

473. 1. వర్తకులు - అ.

జొచ్చుటయును భీతివిచ్చి నల్దిక్కులఁ
బఱచి రెల్లవారుఁ బటురయమున.

475. క. ఆయనయుఁ గాందిశీకుం
డై యుత్తరదిక్కు వాఱె నతిదూరముగా
నాయెడ నొకమారముగని
పోయెను [1]దాను నటపోవఁ బోవం గెలనన్.

476. తే. పొదలతఱచున జొంపమై పొడవు బఱపుఁ
గలిగి వట్రువఁదనమునఁ జెలువు మిగిలి
యున్న వటభూరుహముఁ గని యుల్లమచట
నిలువఁగోరిన నామ్రానినీడఁ జేరి.

477. క. వనలతల కుసుమగంధము
గొని సుడివడు[1]గాడ్పు డప్పిఁ గొండొక దేర్పం
దనుపార నచటఁ గూర్చుం
డె నతం డట్లుండ నచ్చటికి లలితగతిన్.

478. వ. ఒక్కమహాబకంబు వచ్చె నది పద్మభవునకుం బ్రసాదపాత్రంబగుచు [1]నాడి జంఘుండును రాజధర్ముండు ననుపేళ్లం బరఁగు నాకొక్కెరకు నమ్మఱి నివాసంబై యుండు నప్పక్షి యట్లేతెంచి యవ్విప్రునిం గాంచి ప్రియంబు దలకొనుచూడ్కి నాదరించి.

479. క. ఎందుండి యెమిపనికై
యెందుల [1]కరిగెదవు భూసురేశ్వర ప్రీతిం
బొందితి నినుఁగని తగియెడు
విందవయితి నాకు నీదు విధముం జెపుమా.

---

475. 1. దానట్లు పోవఁ బోవం - బ. మ. వీ. శ. ష.

477. 1. చల్లగాడ్పు కొండొక వీవన్ - బ. మ. శ. ష; చల్లగాడ్పు కొండొక దేర్పన్ - ల.

478. 1. నాళీ జంఘుడు - శ. ష. పెక్కు ప్రతులు.

479. 1. కేఁగెదవు - బ. మ. వీ. శ. ష.

480. వ. అని యడిగిన నతం డేను మధ్యదేశీయుండ గౌతముండ నొక్క మహనీయ చరిత్రునిపుత్రుండ నాలస్యంబున వేదాధ్యయనాది విప్రకర్మవిరహితుండ నయి కామలోలత్వంబున బోయత యిలాలుగా బోయలంగలసి యుండి పేదరికం బునకు నలసి బేహారులవెంట నొక్కసాతుంగూడి పరదేశంబున కరుగుచోట గిరిగహనదుర్గమప్రదేశంబున.

481. క. వనకరి యొక్కటి యాసా
తునకుఁ[1]గవిసి జనచయంబుఁ ద్రుంపఁ[2]దొడఁగుడున్
విను మెల్లవారునుం గను
కనిఁ బఱచిరి భీతినేను గానన భూమిన్.

482. ఆ. పఱచి దిక్కుదప్పి భాగ్యంబుకల్మి నీ
ద్వైననిలయమునకు నరుగుదేరఁ
గంటిననిన మేలుగాక నీదారిద్ర్య
మపనయింతుఁ జింత యపనయింపు.

483. వ. అంతకు నియ్యాతిథ్యంబుఁ గయికొను మని రుచిమంతంబులగు మందాకినీ మీనంబులు సుపక్వంబులుసేసి మధురంబు లగువన్యఫలంబులు దెచ్చి తృప్తి యగునట్లుగా నతనికి [1]నాహారవిధియొనర్చి రాత్రియగుటయుం బల్లవపుష్ప సాంద్రంబగుశయనంబు గల్పించి యబ్బకపతి యద్ధరణీసురునితోడి సముచిత సల్లాపంబులను సుఖనిద్రను[2] నారాత్రిగడపి వేగుటయు నవ్విప్రు నాలోకించి.

484. క. విను మిత్త్రుండును రజతముఁ
గనకము బుద్ధియును నాల్గుగారణములు మ
ర్త్యుని దారిద్ర్యము నాయుట
కని దేవగురుండు సెప్పె నన్నిటిలోనన్

485. క. మిత్రుం డెక్కుడు కాశ్యప
పుత్రుఁడ[1]వగు నీకు నేను భూసురవర స

---

481. 1. గదిసి - కొన్ని ప్రతులు 2. గడగుదున్ - వీ. శ.
483. 1. నొసంగి రాత్రి - వీ. 2. చేసి యారాత్రి - వీ. శ.
485. 1. వగు నీకు నేను భూసుర - పెక్కు ప్రతులు; నగు నేను నీకు భూసుర - వా. కొన్ని ప్రతులు.

నైమ్రతి యనుష్ఠించెద నటె
పాత్రము గాకుండుదే యపారశ్రీకిన్.

486. తే. నాసఖుండు విరూపాక్షనామధేయుఁ
డతనిపురము మధువ్రజ మదియు మూఁడు
యోజనము లిచ్చటికి దాని[1]కుల్ల తెరువు
వట్టి వేచని యాదైత్యభర్తఁగనుము.

487. క. కాంచి యతనితో నేఁ బు
త్తెంచితి నని చెప్పు మతఁ డతిప్రీతుండై
కాంచనమును రత్నంబులు
నంచి[1]తుగాఁ జేసి యిచ్చు నప్పుడ నీకున్.

488. క. అని యప్పురిదెస సెప్పినఁ
జని యాతం డతనిఁ గాంచి సముచితభంగిన్
వినిపించె రాజధర్మన
కను[1]గల మగుసఖుఁడననియు నతని పనుపునన్.

489. తే. అరుగుదెంచితి ననియు [1]ధనార్థిననియు
నిట్లు వినిపించుటయు రాక్షసేశ్వరుండు
[2]దేఱకొనఁజూచి యాత్మనిష్ఠాఱుఁ డధముఁ
డగుట దోఁచుచు నున్నది యడుగవలయు.

490. వ. అని తలంచి.

491. క. కులమును విద్యయు వృత్తముఁ
గల రూ పెఱిఁగింపు మనినఁ గలఁగక తన్నుం

---

486. 1 యున్న తెరువు – మ. వీ శ. ష; కున్న తెరువు – ల. స; కొయ్య తెరువు, కొనరు తెరువు – అని పాఠములు.

487. 1. తమతి తోడ నిచ్చు – అ.

488. 1. గత మగు సఖుడ – కొన్ని ప్రతులు; గుణమగు సఖుడ – అ.

489 1. ధనార్థి నయి – వీ. శ. ష. పెక్కు ప్రతులు; ధర్మార్థి – వా. 2. దేఱికొన – వీ. శ. ప; పరగ గనుకొని యాత్మ – అ.

దెలియంగఁ జెప్పె విప్రుం
డలఘుండగు నసురపతియు నవికృతుఁడగుచున్.

492. క. ఇతఁడెట్టిఁడైన నేమగు
నతనికి సఖుఁ డట్టె[1]బకమహాత్తరసఖ్యం
బితనిం బాత్రముఁ జేయదె
యితనికిఁ దృప్తి యగునట్టు లిత్తుధనంబుల్.

493. వ. అని నిశ్చయించి యతనికి నాహార[1]సంఛాదనంబులు సమీచీనంబులుగా నిర్వర్తింపఁదగువారి నియోగించి మఱునాఁడు కార్తికపౌర్ణమాసియైన భూసుర సహస్రంబులు దనగృహంబున బసిండిపళ్లెరంబుల భోజనంబులు సేయను బహుళదక్షిణలు [2]ప్రతిగ్రహింపనుం గలనైమిత్తికక్రియానుష్ఠానంబులు గలిగిన నమ్మహాజనంబులలోఁ గలపి యత్యంతాదరంబున.

494. క. మహనీయబహుళపూజా
సహితంబుగ భోజనంబు [1]సంతృప్తిగ న
మ్మహి[2]తాత్ముండు నడపి దు
ర్వహభారముగాఁగఁ గనకరాసియు మణులున్.

495. చ. కుడిచినపళ్లెరంబును నకుంఠితహర్షముతోడ నిచ్చినం
గడుముదమంది యెత్తికొని గాఢభరంబున [1]మార్చి మోవఁగా
మెడయును వీఁపు మూఁపులును మిక్కిలినొవ్వునఁ గొంకువోవ నె
క్కుడువెస నేఁగుదెంచెఁ గని కొక్కెర [2]సమ్మదమంద మట్టికిన్.

496. తే. అట్లు సంతోషమునఁ దేలి యతని డప్పి
వోవ బకవల్లభుఁడు పక్షపుటయుగమున
నల్ల[1]వీచి యాహారసమర్పణంబు
సేసి నిసియైన సుఖనిద్ర సేయుచుండ.

---

492. 1. బకమహాత్తరుసఖ్యం - పెక్కుప్రతులు, బకమహాత్మునిసఖ్యం-అ. ఏ.గ.త.ద. ల.
493. 1. సంఛా రంబులు - ఐ. మ. వీ. శ. ష. స. 2. పరిగ్రహింపను - వీ. శ. .
494. 1. సంప్రీతిగ - ఖ. ఘ. బ. మ. వీ. శ. ష. స. 2. తాత్ముడు నడపెను - బ. మ.
495. 1. కోర్చి మోవగా - అ. ఆ. మ. వీ. శ. ష. 2. సంతసమంద - పెక్కు ప్రతులు.
496. 1. విసిరి - కొన్ని ప్రతులు.

-: నాడీజంఘుఁడు దుష్టబ్రాహ్మణునిచే మృతుండై మరల జీవించుట :-

సం. 12 - 166 - 2. 3

497. వ. ఆదుర్బ్రాహ్మణుండు [1]దనరేపటిపయనంబునకు నాహారంబు చింతించి యి
మ్మహాబకశరీరంబు గ్రోవ్వియున్నది దీనియందు మాంసబు సాలం గలదిది
యేమఱి నిద్రవోయెడుఁ జావనడిచి [2]చెండికొని పోయెదంగాక యని పా
పనిశ్చయుండై చీరసక్కం గట్టికొని యొక్కకాష్ఠంబు గరయుగంబునం
[3]జిక్క నమర్చికొని.

498. క. అందంద మేడయుఁ దలయు న
మందాటోపమునఁ బెక్కుమాఱు లడిచి చా
వుం దెలియఁ జూచి యలరెడు
డెందముతో నీఁక లన్నిటిని వెస [1]నూడ్చెన్.

499. తే. [1]ఊడ్చిబొందువుద్రచ్చి [2]పే వురిపి నంజు
డంతయును బుచ్చి పొదకగా నమరఁగట్టి
కొనుచు వేగుఁబోకగుటయుఁ జనియెనట్టి
సమయమున మేలుకని దనుజప్రభుండు

500. క. పొలవలచె నేమి కీడొకొ
కలిగెడు ననితలఁచి మనసుగలఁగఁగఁ దన వా
రలతోడ నుగ్గడించుచుఁ
జలియించుచు నుండఁ బ్రొద్దు జామెక్కుటయున్.

501. వ. రాజధర్మునిం దలంచి.

502. ఉ. నిచ్చలువచ్చు రేపకడ నెయ్యమెలర్పఁగ మత్సఖుండు నేఁ
డిచ్చటికేలరాఁడు గుణహీనత విప్రునియందుఁ గల్మినా

---

497. 1. దనకు రేపటి - మ వీ. శ. ష. 2. చలిదికొని పోయెద - ఉ. ఎ. ణ. శ; వండికొని పోయెద - ఒ. ఓ. క. ట. 3. జక్క నమర్చి - పెక్కు ప్రతులు.

498. 1. నులిచెన్ - వీ; నూచెన్ - ఇ. ఈ. ఉ. ఊ. ఎ. ఖ. ఘ. స; దులిచెన్ - ట.

499. 1. ఉలిచి బొందువు ద్రచ్చి మేనురివి - వీ. స. 2. మేనుచ్చి - కొన్ని ప్రతులు; మేనురివి - బ మ. శ. ష.

యిచ్చఁ దలంచితిం దులువ యేమిదలంచెనొ యక్కటా మదిం
బొచ్చెములేదు నమ్ము బకపుంగవుఁ డెట్లగునొక్కొ దైవమా.

503. క. అని తూర వగచి యారయఁ
బనిచెం బనిగఱపి భటులఁ బలువురవారుం
జని బకము[1]డొక్క యేర్పడఁ
గని యతనికిఁ జెప్పివుచ్చికడువేగమునన్.

504. వ. అవ్విప్రుని [1]చొప్పు వట్టి పోయి.

505. చ. పరిమెయిఁబాఱి వానిఁ గని పట్టి [1]వడిం బెడగేలుగట్టి తె
చ్చి రసురభర్తసూచి యిటుసేరఁగఁ దేవల దీక్షితఘ్నునిం
బొరిగొని వే తినుండనినఁ బోకడమాలినవారమయ్య యి
ద్దురితశరీరముం దినఁగ దోసము మాకని వార లొల్లమిన్.

506. వ. అతండు.

507. క. తినుఁడు తిన[1]కుఁ డొండేమై
ననుజేయుఁడు వీని నేల నాముందటికిం
గొనివచ్చితి రని పలికిన
దనుజులు పురివెడలఁ దెచ్చి తద్గాత్రంబున్.

508. క. వెడ[1]గోఁతల నెత్తురొలుకఁ
బడఁద్రోచిన వచ్చి కుక్కపదుపు వెనుకకుఁ
జడిసెఁ గబళింప నొల్లక
కడుపులు నకనకఁబడంగఁ గౌరవముఖ్యా.

509. వ. అని చెప్పి భీష్ముండు.

510. క. విను మది యట్టిద కుక్కలుఁ
దినఁగా రోయుం గృతఘ్ను దేహము మాంసం

---

503. 1. దిక్కు - ఒ. ఓ.

504. 1. చొప్పు వట్టి పోయి - ఈ. ఔ. ఖ. ఘ; చొప్పు వట్టి - వా. కొన్ని ప్రతులు.

505. 1. వెసన్ - పెక్కు ప్రతులు.

507. 1. కుండ డేమైనను - మ. వీ. శ. ష. పెక్కు ప్రతులు.

508. 1. గండ నెత్తురొలుకం - కొన్ని ప్రతులు.

బనిచెప్పునాగమంబులు
మనుజేశ్వర తెల్లమయ్యె మన కిచ్చోటన్.

511. వ. అని పలికి వెండియు నిట్లనియె.

512. క. పురపురఁ బొక్కుచు బకపతి
కరంక[1]ముం దేరఁ బనిచి గారవమున నె
య్యురుఁ దాను నగ్నియిచ్చి య
సురపతి యున్నంత వచ్చె సురపతినెమ్మిన్.

513. క. కని యతఁడు సంభ్రమంబును
వినయంబును బెరయ గారవించి యడిగె నా
తని రాజధర్మ నీవే
యని దైన్యము దోఁప వగచి యశ్రులు దొరఁగన్.

514. వ. అడిగిన నమరవిభుండు నీసఖుండు చతుర్ముఖునకు సఖుండగుటయెఱుంగవే
వానికి వగవనేల యవ్వారిజాసనుండు దనపాలికి ననుదినంబు వాఁడువచ్చుటం
[1]గోరుచుండుం గావున.

515. క. పలుమాఱును రామికి ను
త్తలపడియెడు దాన నిట్టిదళ నతఁ డొందెం
జెలియగుట నితని డొక్కకు
నలఘువిధిన్ వహ్నియిచ్చి తది మేల కదా.

516. వ. అట్లగ్నిసంస్కారంబు సేసి వచ్చిన యనంతరంబ తచ్చితాసమీపంబున.

517. క. కడు నర్మిలిఁ గ్రేపుం జను
గుడుపఁ దొడఁగె నొక్కసురభి [1]గుఱుపాల్బెరయం
బడు వత్సవక్త్రఫేనము
సుడిగాలిం దూలిపడియె సొదపై ననఘా.

---

512. 1. మఱ దేర - మ. వీ. ష.

514. 1. గోరి యుండుం గావున - శ. ష.

517. 1. కురి పాల్బెరయం, గుచి నాల్బెరయం, గురు వాల్బెరయం - ప. ల. స. (అర్థము విశదము కాలేదు); గురి సెంబాల - మ. ష.

518. వ. దానం జేసి యన్నాడీజంఘుండు సంజీవితుండయి యెప్పటియట్లయొప్పెడు నాకారంబుతో నరుగుదెంచుచున్నవాఁ డిట్లగుటకుం గారణంబును నద్దేవుని దివ్యచిత్తంబు మహానుభావంబ.

519. క. అని చెప్పె నంత బకపతి
సనుదెంచెను దనుజపతికి సమ్మదమెసఁగన్
మును వాసవుఁ డజువాక్యము
నన పాశనిబద్ధుఁ జేసినాఁ డవ్విప్రున్.

520. క. ఆనాడీజంఘుండును
దాని నెఱిఁగి భూసురునకుఁ దనకతమున న
ద్దీనదశ యగుట కోర్వక
వాని విడుపుగోరి వేఁడె వరముగ నింద్రున్.

521. చ. అతఁడును దివ్యబోధమున నాసమయంబున బ్రహ్మసత్కృపా
న్వితుఁడగు టేర్పడం గని వినీతతముండగు రాజధర్మవాం
ఛిత మొనరించె విప్రునకుఁ జేర్చిరి తెచ్చినవారు తద్ధన
ప్రతతియు దైత్యనాయకుఁడు పంప బకాధిపుఁ బ్రస్తుతించుచున్.

522. వ. అవ్విప్రుండు ధనసంచయంబు మోచికొని మరలి మరలిచూచుచు సంభ్రమం బునం బోయెఁ దదనంతరంబ.

523. క. సురపతియుఁ ద్రివిష్టపమున
కరిగె బకాధీశుఁడును నిజాలయమునకున్
గరిమంబు[1]మెఱయఁ జనియెం
బరితుష్టుం[2]డగుచు దైత్యపాలుం డనుపన్.

524. క. అని చెప్పి తాత యిట్లను
మనుమనితో నాదరమున మఱియును బ్రహ్మ
ఘ్నునకును నిష్కృతి గలుగును
వినుము కృతఘ్నునకు లేదు విమలచరిత్రా.

---

523. 1. వెలయ - అ. ల. 2. దైన దనుజ పాలకు డనుపన్ - పెక్కు ప్రతులు.

525. క. ఆరయ మిత్రద్రోహము
దారుణమగుపాతకము గృతఘ్నతకంటెన్
వైరముగొని విడువవలయు
నారెండుదెఱఁగులవారి నాప్తులనైనన్.

526. క. మిత్రుండై హితకములు నా
ముత్రికములునైన భద్రములు దలకొలుపున్
మిత్రధనంబులలోనను
మిత్రుఁడ యెక్కుడనుమాట మెత్తురు ప్రాజ్ఞుల్.

527. క. ఉత్తమకులజుఁడు సుగుణా
యత్తుండు సస్నేహమతియు నగుమిత్రునకుం
జిత్తమెలర్చుతెఱంగునఁ
బొత్తు మనఁగవలయు శుభముఁ బొందవలసినన్.

528. వ. అని యిట్లు కృతఘ్నతయు మిత్రద్రోహంబును నధికపాతకంబు లగుటయు సన్మిత్రుం బాటించుట శుభంబుఁ జేయుటయు భీష్ముండు భీమాగ్రజునకుం జెప్పె ననిన విని యయ్యుత్తమపురుషుల [1]యడుగుటలును నుత్తరంబిచ్చుటలును నింత లెస్సలై చెల్లెడునే యటమీఁద జెల్లినతెఱంగు లెఱింగింపుమనుటయు.

529. చ. స్మయభయదర్పితక్షుభితసామజమర్దనరక్షణక్రియా
శ్రయణవిలాసభాసురభుజా చరణ ప్రణతామరవ్రజా
జయ[1]విభవప్రభుత్వధనసంపదుదాత్తచరిత్రకీర్త్యుపా
నయనకృతార్థసేవకజనా మునిసంభృతయోగపూజనా.

530. క. తరణిశశినేత్ర జగదుప
[1]కరణీయచరిత్ర బోధగాత్రతపస్సం
భరితశమమునిమనోజ్ఞా
భరణీయప్రాజ్ఞ విశ్వభారవిధిజ్ఞా.

---

528. 1. సంప్రశ్నోత్తరంబులట మీద నెట్లు సెల్లె నెఱింగింపు - మ. వీ. శ. ష.

529. 1. విజయ - బ. మ. స.

530. 1. కరణ చరణ చరిత - త. బ. మ; కరణ చరణ చతుర - ప; కరణ చణ చరిత్ర - వా. పెక్కు ప్రతులు;

531. మాలిని. వరదచరణలీలా వైకృతాగమ్యశీలా
విరతినిరతసేవ్యా వేదవిద్యావిభావ్యా
నిరవధికవిభూతీ నిశ్చయాతీతరీతీ
భరితకరుణదృష్టీ భక్తమాధ్వీకవృష్టీ.

గద్యము: ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము

—x—x—

శాంతిపర్వము — చతుర్థాశ్వాసము

శ్రీ శ్రితవక్షస్థలగౌ
రీశ్రితవామాంగసుభగ రేఖాసంప
త్త్యశ్రాంతనూలలిత స
మాశ్రితజననిత్యఫలిత హరిహరనాథా.

—:భీష్ముఁడు ధర్మజునకు సర్వోత్తమంబగు ధర్మంబు సెప్పుట:—

సం. 12_163_2

2. వ. దేవాపైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు బహుప్రకారంబుల శాంతనవుండు వివరింప రాజధర్మంబులు విని ధర్మనందనుండు దమ్ములుం దానును బ్రియం బందె నమ్మందాకినీనందనుం డతనితో నాయెఱింగిన తెఱంగునం బ్రజ్ఞా[1]కరంబులగు వాక్యప్రకరంబు లుపన్యసించితి నింక నేమి వి[2]న నిచ్ఛసేసెద వనిన నాదేవవ్రతునకు నన్నరదేవోత్తముండు వినయం బెసఁగ వినతుండై.

3. క. రాజోచితధర్మంబు ల
యోజ విశదభంగిఁ జెప్పి తుజ్జ్వల[1]విసర
త్తేజోధన నాకు సకల
భూజన పరమహితధర్మముం దెలుపు దయన్.

---

2. 1. కరణంబులగు - అ. త. మ. వీ. 2. నంబృచ్ఛ - మ. వీ. స.

3. 1. విలసత్తేజో - అ. న. ప. బ. మ. ల. శ. ష.

4. క. ఉత్తమమెయ్యది నావుడు
నత్తటినీనందనుఁడు సమాదరసమ్య
క్చిత్తుఁడగుచు నక్కురుభూ
పోత్తమునకు నిట్టులనియె నుర్వీనాథా.

5. తే. విను మనేకవిధంబుల విస్తరిల్ల
ధర్మములయం దొకండును దలఁప నిష్ప
లంబు లేదాత్మ మోక్షావలంబియైన
ధర్మ ముత్తమ మంద్రు తత్త్వజ్ఞు లధిప.

6. క. ప్రియములు నప్రియములును హృ
దయమునఁ బొరయమియ మోక్షదంబగు ధర్మం
బయమహితా తద్బోధవి
షయమగు నితిహాసముం బ్రసన్నాకృతిగన్.

7. వ. చెప్పెద నాకర్ణింపుము సేన[1]జితుండనురాజు పుత్రశోకార్తుండయి యున్న యెడఁ దదాప్తుండగు విప్రుం డతని కిట్లనియె.

8. క. ఇదియేమి శోకమున వం
దెదు పుట్టినవారి కెల్ల దెరు వారయఁగా
నిదియె భవత్సుతుఁ డొకనికె
వదలు వనట మూఢునట్లు వనరం దగునే.

9. వ. అనిన విని యజ్ఞనపతి నీవేమిటంజేసి వగపు వారిం తనవుడు నతం డతని కిట్లనియె.

10. క. కదియుం గాషముఁ గాషము
[1]నదిలో మరికొంతసేపునకుఁ బాయును నె
మ్మది నట్లుగఁ దలఁపఁగ వల
వదె పితృపుత్రాదిబంధువర్గము నధిపా.

---

7. 1. జిత్తనురాజు – ప. బ. మ. ల. వీ. స.
10. 1. నదిరయమున కొంత – ట. ల.

11. క. తనకుం దానెరవనినను
విను బంధులు సతమె [1]యన్వివేకంబున నే
జనులపయిఁ జేయనర్మిలి
నను వగవొందదది కారణముగ నరేంద్రా.

12. క. నరనాథ సుఖము దుఃఖముఁ
బరువడి మైఁబొరయుఁగాక పన్నుగనరునిం
బొరయునె యందొక్కటి యవి
పొరసిన వల దూఁద మోదమును ఖేదంబున్.

13. క. ఇది నాయది యనుఁ నూఁత
న్మది నెయ్యది పట్టుకొల్పినను వాసితమై
తుదిఁ జేటునొంది వానికి
నదిశోకము నావహించు నత్యంతంబున్.

14, క. [1]వినుము పురాతనజన్మం
బునఁ జేసినయట్టి కర్మములఫలములు ప్రా
జ్ఞునినైనఁ బొందువానికి
మనుజేశ్వర మందు ధైర్యమహిమయ చుమ్మీ

15. క. పరమసుఖము దృష్టయుడుగు
టరయఁగ నిట్లగుట పింగళాలాపములం
బరిబోధితమగు ధరణీ
శ్వర చెప్పెదఁ దెలియు వినుము వానితెఱంగున్.

16. వ. పింగళయనువేశ్య దనకూర్చువానిరాక వార్చి పెద్దయుంబ్రొద్దు వోవు
నంతకునుండి వాఁడు రాకుండుటయును.

17. ఆ. ఏనువేఁదుఱగుడు వాని నివ్వేదుఱ
[1]పట్టఁ జదురుగలదె భ్రాంతి దొఱఁగి

---

11. 1. యన్వి వేకంబున - ఖ ట. ణ. ప. బ. మ. ల. వీ. స.
14. 1. విమడు పురుషుండు పూర్వంబున జేసిన - ఔ. ఖ. ఘ. బ.
17. 1. పట్టి చదురఁ గలదె - మ. వీ. స; పట్టి జదువు - అ. ఏ. ప. ల. స.

యొంటికంబమొప్పు నింటివాకిళులు దొ
మ్మిదియు నెఱయమూసి నిదురవోదు.

18. క. పొంతకు వచ్చినవాని న
కాంతునిగాఁ గొనుచు నొరునిఁగాంక్షింపక యే
నెంతయు నూఱడి మనమునఁ
జింతయొకఁడు లేకయున్నఁ జెందు సుఖంబుల్.

19. క. ఆశయ యింద్రియజయము వి
నాశముఁ బొందించుఁ గావునం దొఱఁగెద నే
నాశను సౌఖ్యము నిచ్చు ని
రాశయ యనిపలికి యట్టిదై న్రిదించెన్.

20. వ. అని విప్రుం డుపదేశించిన వాక్యంబులం గలంక దేఱి సేనజిత్తు సుఖ యయ్యె నీవును నందలితాత్పర్యం బనుసంధించి శాంతినొందుమని చెప్పినఁ గుంతీతనయాగ్రజుండు శాంతనవుతో భూతక్షయావహం బగుకాలం బతిక్రాంతం బగు చున్నయది యట్లుండ జనంబుల కెయ్యది కర్తవ్యంబు లుపదేశింపుమనిన నమ్మనుజపతిం బ్రీతింగనుంగొని యమ్మహితాత్ముండు పితాపుత్త్ర సంవాదంబను నితిహాసంబు గల దాకర్ణింపుము దాన నీయడిగినయది దేటపడునని పలికి యిట్లనియె.

-: మేధావియను బ్రాహ్మణకుమారుఁడు దనతండ్రితోఁజేసిన సంవాదము :-

సం. 12-169-2

21. సీ. వేదవిదుండగు విప్రనందనుఁడు మే
ధావినామకుఁడు మేధావివరుఁడు
సత్సమయంబున జనకుతో నాయువు
జనులకు వేగంబ చనుచు నుండు
దీనిపైఁ గనువెట్టి ధీరత దలకొల్పి
మేలు వాటిల్ల నెమ్మెయిఁ[1]జరించు

---

21. 1. జరింపనౌ నొకో - పి.

వారొకో యనవుడు వానికి నిట్లనుఁ
దండ్రియాలును నపత్యంబుగలుగు
ఆ. తెఱఁగు నడపి యజ్ఞతృప్తనిర్జరుఁడయి
శమమునొంది కాననమున కేఁగి
సౌమ్యవృత్తి ముక్తిసాధించి మృత్యువు
నలఘునియతి గెలువవలయు ననఘ.

22. వ. అనినవిని మేధావి దండ్రి కిట్లనియె.

23. సీ. నిక్కమ కాలంబు నీకుఁ గొంతగలట్లు
వలికెదు నీవుగర్భంబు సొచ్చి
నప్పటినుండియు నన్వేషణముసేయుఁ
గొనిపోవుటకు మృత్యువని యెఱుంగు
మివిరెడు [1]నీటిమీనవుగావె దారపు
త్త్రాదిసక్తుం డగునతనిఁ గాన
నమున సుప్తుండైన నరుఁ బులిగొనుపోవు
నట్టులు సూ మృత్యు వపహరించుఁ
తే. జేసినది సేయుచున్నది సేయవలయు
నది యనంగల కార్యంబులందుఁ దగులు
వాని [2]మృత్యువేపునఁ దనవశముఁజేయుఁ
గాన కాలంబు [3]నేమనఁగాదు తండ్రి.

24. క. భీరుఁడు శూరుఁడు జడుఁడు వి
శారదుఁ డబలాత్మకుండు సబలుండన తే
దేరినయిన మృత్యువు దు
ర్వారంబై యపహరించు వైదికవర్యా.

25. క. విను సంసృతి మృత్యువు ప
ట్టనఘా నిస్సంగవృత్తి యమరగృహము నె
ట్టన నిట్లగుటం గనికొని
తునుముము సంసారరజ్జు దురితవిదూరా.

---

23. 1. నిట్ట మీనవు; నింట మీనవు - స. 2. మృత్యుదేవత - క. 3. నేమఱఁగాదు - న.
ప. బ. మ. ల. వీ శ. స.

26. క. అమృతము మృత్యువు ననస
త్యము మోహముగాన విను మహాత్మా యే స
త్యమునన మృత్యువు గెల్చెద
సమసుఖదుఃఖుండ నగుచు శాంతిపరుఁడనై.

27 తే. నాకుఁ బ్రజగతినిచ్చు ననంగవలవ
దేన ప్రజనయి పొడమెదఁగాన యేను
నన్నుఁగనుచున్ననది మోక్షణంబు సేయు
నాశపడ నట్టు లగుటఁ బ్రజాభియుక్తి.

28. క. విను పశుయజ్ఞము హింసన
మనంతఫలదంబు గాదహంకృతి సహితం
బనఘా వాఙ్మనస [1]నియమ
మను యాగంబిచ్చు నవ్యయానందంబున్.

29. వ. కావున నీవును.

30. క. కామక్రోధాద్యములగు
నీమానసవికృతు లుడిపి యేకాంత[1]గుహా
రాముఁడవై నిను వెదకుట
సూమే లొండెల్ల నుడుగు సులభవివేకా.

31. క. అని పుత్త్రుం డుపదేశిం
చిన జనకుం డట్లచేసి చెందె సుఖంబున్
మను జేంద్ర యవ్విధము[1]గని
కొని[2]యూఁదుము సత్యధర్మ కుశలత్వంబున్.

32. వ. అనిచెప్పిన విని యజాతశత్రుండు శంతనుపుత్రునితో జగంబున ధనవంతులు నధనులుంగలిగి యుండుదురు వారలలోన సుఖులెవ్వరు దుఃఖులెవ్వరని

---

28. 1. మయంబను యాగం - వీ. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు; యమంబను - స; ఉయంబను - ల.

30. 1. గృహారాముఁడవై - ఏ. ఒ. ఖ. గ. ఘ బ. వీ. శ. ష.

31. 1. గైకొని - ఉ. ఎ. ణ. 2. యాడుము - కొన్ని ప్రతులు.

యడిగిన నక్కురుపితామహుండు [1]శమ్యాకుండను నొక్కశాంతిపరాయణ బ్రాహ్మణుండు సంసారంబు వదల విడిచి కూడుసీరకు నవసియుండునట్టి వాఁడు దొల్లి నాకడకువచ్చి గోష్ఠిప్రసంగంబున నుపదేశించిన వచనంబులు గలవు వాని వినుమని భవత్ప్రశ్నంబునకు నుత్తరంబులై యుండునని పలికి యిట్లనియె.

33. తే. ధనము కలిమియు లేమియుఁ ద్రాసునందు
నిలిపి యెత్తంగములుసూపె నిర్ధనత్వ
మెక్కుడై దానిదిక్కున నెట్టులన్న
వినుము గుణదోషములభంగి విస్తరింతు.

34. క. ధనముగలవాఁడు మృత్యు[1]వ
దనమున నున్నట్లు భయము దనచిత్తమునం
దనుకఁగ నుల్లల నుడుకును
విను శిఖిచోరాదిముఖ్యవిషయాపదకున్.

35. క. కోపంబును లోభంబును
నేపారి మనంబుగలఁప నెప్పుడుఁ జింతా
తాపంబునొందు సధనుం
డాపద గాకవ్విధము సుఖావహ మగునే.

36. క. ఎచ్చోటనైన నధనుఁడు
విచ్చలవిడి నుండులేదు వెఱపించుకయుం
[1]బొచ్చెపుఁజందం బొల్లఁడు
మెచ్చరె సురలైనఁ బలుకుమృదువై యుండున్.

37. క. లోకముచందము గనిగొని
యీకానఁగనగు ధనాదులెల్లను గాల

---

32. 1. శంపాంకుడను - వీ; ఆచ్చట చిత్రశాలా ప్రతి 'శంపాకే నేహాముక్తే నగీతం శాంతి గతే న చ" 12 – 176 – 2.

34. 1. మ్యావుధనము - కొన్ని ప్రతులు.

36. 1. బొచ్చెంపు చందమొల్లడు - మ. వీ. శ. ష.

వ్యాకులతఁబొందఁ గలయవి
గాకుండమి యెఱిఁగి [1]విడుపుగడుఁ జదు రెందున్.

38. క. [1]ధనవ త్త్వము దుఃఖకరం
బని కని తత్కాంక్ష విడుచు నతని క ధనతా
జనితాత్మాధీనత్వం
బనుపమసౌఖ్యంబు సేయు నక్షీణముగన్.

—:భీష్ముఁడు ధర్మజునకు మంకి యను బ్రాహ్మణుని చరిత్రంబు సెప్పుట:—

సం. 12_171_4

39. వ. అనిచెప్పె ననినవిని ధర్మతనయుండు పితామహుతో ధనతృష్ణాభిభూతుం డగుపురుషుండేమిట సుఖియగు ననుటయు నయ్యమరనదీనందనుండు ధనార్జనంబుతోడివిసువుటం బుట్టినవిడుపున సుఖంబుగలుగు నయ్యర్థంబుఁ దెలిపెడునది యొక్క యితిహాసంబు గలదు వినుమని యిట్లనియె.

40. సీ. మంకినాఁ బరగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై
వర్తించు శిక్షింప వలయునట్టి
గుజ్జు[1]దోయిని [2]జట్టిగొని ప్రీతి లంకించి
యుండ లంకియతోన గండు[3]మీఱి
పాఱె నక్కోడియల్ పడియున్న [4]గనపలో
ట్టేనుంగుపైనది యెగసి పఱవ
నుభయపార్శ్వంబుల నురిపో[5]సిన ట్ల వి
ప్రేలి చచ్చినఁ జూచి విప్రుఁ డడలి
తే. రత్నములుఁబోసి వత్సతరంబు లకట
ప్రేలుచున్నవి [6]లొట్టేన్గు వెంటఁ దవిలి

---

37. 1. విడువు కడు - గ. ఘ. ట. డ. బ. శ. ష.

38. 1. ధనికత్వము - ఈ. ఔ. క. ఖ. ఘ. బ.

40. 1. కోడెల - అ. క. ఉ. త. మ. ల. శ. ష. 2. జంట గొని - శ; రెంటి గొని - అ. 3. మెరసి - క. 4. చనుప లొట్టేనుంగు - శ. ష. 5. వోసినట్ల - వీ. శ. ష. లొట్టియ - పెక్కు ప్రతులు.

యనుచు నిర్వేదమొంది యిట్లనియెఁ దన్నుఁ
గరుణతోడఁ గనుంగొను నరులతోడ.

41. తే. సారమతిఁ బరికింపంగఁ బౌరుషంబు
కంటె దైవంబు ముఖ్యంబు గార్యసిద్ధి
కెచటనేనియుఁ బౌరుష [1]మెసకమెసఁగె
నేని యది దైవదత్తంబ యింత నిజము.

42. వ. కావున.

43. క. మనమునకు సుఖముగోరెడు
జనులకు నర్థక్రియావిశారదభంగుల్
పొనువడ విడిచి భరములే
కునికియ యూహించిచూడ నురవెబ్భంగిన్.

44. వ. అనిపలికి యుద్ధామంబైనకామంబు విడువు వడకున్నఁ జిత్తంబునకు [1]నిర్వృతి గలుగునే యనువిచారంబు వుట్టి త[2]దీయోత్సారణం బూహించి యాచిత్త ధర్మంబు నుద్దేశించి.

45. క. నీమూలం బే నెఱిఁగితిఁ
గామమ సంకల్పమునన కలిగెదు సంక
ల్పా[1]మర్శరహితమగుచే
తో ముద్రం దాల్తునేను దుదియది నీకున్.

46. వ. అని కామం బనునది గోర్కిగావునఁ గోర్కియొప్పమి దేటపఱుపందలంచి.

47. తే. సొమ్ము గోరిన యంతన సుఖము గలుగ
దది యుపార్జింపగా సిద్ధియగుట నిజమె
కలిగెనేని యనేకచింతల నొనర్చుఁ
జెడుట చావుతోఁదుల్య [1]మయ్యెడుమ యేల.

---

41. 1. మెసగనెన్నయది - కొన్ని ప్రతులు.

44. 1. నివృత్తి - వీ. శ. ష. మున్నగు పెక్కుప్రతులు. 2. దీయోత్సాహ కారణంబు - ఔ. క. ఖ. ఘ. త. బ. ల. శ.

45. 1. మర్షరహిత - ఆ. ఉ. ఎ. ణ. బ. వీ. శ.

47. 1 మయ్యెడునదేల - స. మయ్యెడుమలేల - వీ. శ. ష. మున్నగు పెక్కుప్రతులు.

48. వ. ఇచ్ఛానిరసనంబు సుఖంబని [1]వెండియు.

49. క. శోకశ్రమతృష్ణలకున్
నీకలిమియ [1]యోలమగుట నీకగపడువాఁ
డే కర్తవ్యము గానం
డో కామమ నిన్నుఁ దొఱఁగియుండెద సుఖినై.

50. క. నీవాసపఱుప ధనములు
గావించెదఁబో వినాశ[1]కముల నుడుపఁగా
నీవశమె [2]కాన నీచెడు
టేవగపుం దేదు పెనుపదే దైన్యంబున్.

51. చ. సులభమొ దుర్లభంబొ యనిచూడ నెఱుంగవు గన్నదానిపై
నలముదు కామమా యిడుమలందఁగఁ జేయుదు [1]నిండుటేమిటం
గలుగదు [2]నీకు నీతెఱఁ గగాధరసాతలభంగి నీవుస
న్పొలమునఁ బోవకుండ నినుఁబుచ్చెద బచ్చెనరూపు [3]పోకలన్.

52. తే. ధనముచేటున విసివి నామనము నిన్ను
[1]నీడవిడిచెనో కామమ యేను శాంతి
దాంతిసత్యక్షమాభూతదయలఁ జెంది
నాఁడ లోభాదులొందవు నన్ను నింక.

53. తే. కామసుఖదివ్యసుఖములు కాంక్షదొఱఁగు
మేలిషోడశాంశంబునఁ బోలలేవు
గాన కామమ నిను శత్రుకరణిఁజంపి
బ్రహ్మపురమునను ండెద [1]రాజుఁబోలె.

---

48. 1. విందుము - అ. ఆ. ఇ. ఊ. ఐ త.

49. 1. మూలమగుట - శ. ష. మున్నగు పెక్కు ప్రతులు.

50. 1 కత నుడుపంగా - వీ. స. మున్నగు ప్రతులు. 2. కామమా చెడవే వగపున్ లేదు పెనుపవే దైన్యంబున్ - మ వీ. శ. ష. స.

51. 1. నిండుడేమిటం - కొన్ని ప్రతులు 2 మూడ - అ. ఇ. ఊ 3. పోలికన్ - ఈ. ఔ. ఖ. ఘ. ట.

52. 1. నెడల - ష.

53. 1. భ్రాంతివక్కి - క. మ. శ. ప; పరవసమున - ఈ. ఔ. ఖ.

-: అజగరచరిత వ్రతము :-

సం. 12 - 172 - 2, 3

54. వ. అనిపలికి యివ్విధంబునం గోడెలు సచ్చినం బుట్టిన నిర్వేదంబున సకల కామంబులం బరిత్యజించి దేవసముండై యుండెనని చెప్పిన విని పాండవాగ్రజుం డేమివర్తనంబున నరుండు వీతశోకుండగుచుఁ జరించు నెద్దానం జేసి పరమగతి వడయు ననుటయు ననిమిషనదీనందనుం డజగరచరితం బను నితిహాసంబు వినుము దాన నీయడిగినయర్థంబు దేటపడు దానిం జెప్పెద [1]నాజగరనామధేయుండగు నొక్కబ్రాహ్మణునిఁ బ్రహ్లాదుండు శమప్రకారం బుపదేశింపు మని యభ్యర్థించిన నతం డతని కిట్లనియె.

55. క. అనిమిత్తము భూతంబుల
జననం బవిరూపు సెడుట సంపన్నములై
యునికి విషాదము మోదం
బును జేయఁగలే వనిత్యములుగ నెఱిఁగినన్.

56. తే. [1]వఱదఁ గాష్ఠముల్ గూడిన వడువు బంధు
సంగముం బవి వాసినచాడ్పు తద్వి
యోగ మింతసూచిన వాని [2]నుమ్మలికము
వొరయనేరదు దానవవరతనూజ.

57. వ. ఈతెఱంగు లే నెఱుంగుదు నాదెసఁ బ్రశాంతిం గని కాదె నీవుశమోపదేశం బర్థించితివి వినుము.

58. క. మే లర్థింపను గీడున
జాలింబడి తొలఁగఁద్రోవ సరిఁ[1]దూష్ణింభా
[2]వాలంబి మనస్కుఁడనై
యాలంబుగఁ జేసి నడతు నయ్యురుదెఱఁగున్.

---

54. 1. నజగర నామధేయ - పెక్కు ప్రతులు

56. వఱుక - త. ద. స. 2. కుమ్మలికము - మ. వీ. శ. ష.

58. దూష్ణిభావ - పెక్కు ప్రతులు. 2. వాలంబమున - కొన్ని ప్రతులు.

59. క. సరసాన్నముఁ బిణ్యాకము
[1]సరిగాఁగ భుజింతు మృదులశయ్యాతలముఁ
ధరణియు శయనరుచికి నా
కరయంగా నొక్కరూప యసురప్రవరా.

60. ఆ. నారచీరయేనిఁ జారుచీనాంబరం
బైనఁ గట్టికొనినయపుడు హృదయ
మొప్ప దొప్పుననక యుండు రూపాదుల
నలమికొనవు చతురాదికములు.

61. వ. అని వెండియు.

62. ఆ. చలనమేది పుట్టుఁజావునుం బిరువెట్టి
యామిషార్థిజనుల నపహసించు
చెలిమితోడ లేమికలిమి వాటింపని
రమణనునికి యజగరవ్రతంబు.

63. ఆ. అనియతంబులైన యాహారవిహరణ
శయనముల విధాతృసంప్రయుక్త
ంబగు నంతరంగ [1]నిర్భారవ
ర్తనము కలిమి యజగరవ్రతంబు.

64. ఆ. నిత్యతృప్తి శౌచనిరతితాత్మిసమత్వ
మారఁ గలిగి చిత్సుఖానుభవము
ప్రచురమగుట యజగరవ్రతమది విను
యజ్ఞదుర్లభంబు పాజ్ఞభూమి.

65. వ. ఇది శమప్రకారంబనియెనని చెప్పి భీష్ముండు.

66. క. అజగరచరితము దనకును
నిజముగ నలవ ఉప నేర్చు నిర్మలమతికిఁ

---

59. 1. గాఢుజియింతు - వీ. శ. ష.

63. 1. నిర్బాధ - ఈ ఏ. ఔ. ఖ. ఘ. బ. ల. శ. స.

వృజిన భయమన్యశోకము
లజేయములు గావు మోక్ష మాయత్తమగున్.

67. వ అనిన విని యజాతశత్రుండు బంధు[1]మత్త్వకర్మ[2]విత్తప్రజ్ఞలయం దెయ్యది నరునకు సుప్రతిష్ఠం జేయునని యడిగిన నాపగాతనయుం డతని కిట్లనియె.

68. క. ప్రజ్ఞయ ప్రతిష్ఠ లాభము
ప్రజ్ఞయ నాకం బనంగఁ బ్రజ్ఞయ [1]చువ్వే
ప్రజ్ఞయ కై వ[2]ల్యంబును
బ్రజ్ఞ్యాసాధ్యములు గాని పనులుం గలవే.

69. వ. బలి ప్రహ్లాద మంకి ప్రభృతులు ప్రజ్ఞనకాదె సమాధానసంపన్నులయిరి కాశ్యపనామధేయుం డగు ధరణీసురోత్తముం డొక్క యుద్ధతపురుషుని రథంబు దాఁకి పడి తదవమానదూయమానమానసుండై [1]యసుపరిత్యాగపర వ్యవసాయుం డగుటయు నింద్రుండు సృగాలరూపంబున నమ్మహాద్విజుని పాలికి వచ్చి ప్రజ్ఞా[2]సంబోధకంబగు సంవాదంబునం జిత్తప్రసాదంబుకావించె నని విందు మెల్లభంగులఁ బ్రజ్ఞ యుత్తమాధిరంబనిన విని ధర్మతనయుండు.

70. క. నరవర దానముఁ దపమును
గురుశుశ్రూషయును యజ్ఞకోటియు నెల్లై
పరిణతిఁ బొందం గలయవి
పురుషున కత్తెఱఁగు దెల్లముగ విన వలతున్.

71. వ. అనుటయు దేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లను [1]మేలు లనుబంధించు మేలు లట్ల కీళ్లును ననుస్యూతంబు లయి తొడరు నాకర్ణింపుము.

---

67. 1. మమత్వకర్మ - శ. ష. మున్నగు పెక్కు ప్రతులు; మిత్రకర్మ - అ; బంధుత్వ - త. ట. మ. 2. వృత్తి - శ. ష; వృత్త - ఏ. గ. డ. ల.

68. 1. చూవే. - కొన్ని ప్రతులు 2. కైవల్యదమును - ఉ. ఎ. ణ. వీ. శ. స.

69. 1. యప్పరిభవత్యా గవ్యవసాయుండు - ఏ; యప్పరిభవప్రతికారవ్యవ - క. 2. సంపాదకంబగు - ఉ.డ.ణ.న. ప. స; సంవాదనంబగు - అ. ఐ. త. ద; సాధకంబగు - ఏ. గ.

71. 1. మే లనుసంధింప మేలునట్ల - ఈ. గ, త. న. మ. ష: మేలు లను నంధించు మేలు - వీ. శ. మున్నగు కొన్ని ప్రతులు.

72. క. కఱవుపయిఁ గఱవు వొరయుచు
వెఱపుపయిఁ వెఱపుదోఁప విడువని యిడుమం
దొఱఁగమిపైఁ బురుషుఁ డిడుమఁ
దొఱగమిఁ జేడ్పడుచు నడచు దుష్కర్మములన్.

73. వ. అని మఱియును.

74. ఆ. ఉత్సవంబు మీఁద నుత్సవ మందుచు
సుఖము మీఁద సుఖము సొప్పడంగఁ
బుణ్యపదము మీఁదఁ బుణ్యపదంబున
కరుగు నరుఁడు సుకృతియైన నధిప.

75. క. పులుఁగులలోఁ [1]బూత్యండక
ములు సారములై నధాన్యములలోనం బొ
ల్లులు బోలెను జూవె మను
ష్యులలో ధర్మరహితాత్ము లుర్వీనాథా.

76. క. చనినఁ జను నున్న నుండు
న్మనుజుఁ డొకటిసేయఁ జేయు [1]నరనాయక తో
డన తగిలి నీడవోలెను
విను చేసినకీడు మేలు విడువవు వానిన్.

77. క. సమయంబైనను గుసుమఫ
లము లెట్టులు దోఁచుఁ దరువులం దఱితోఁ గ
ర్మములం బొడముఁ సుఖదుః
ఖము లట్టుల నిష్ప్రయత్నకలితోద్భూతిన్.

78. క. తెలిసికొనఁ బడయ రొరు లా
ర్యులపోయెడితెరువు లరసియును జదలం బ
డులు నీళ్ళలోన మీనం
బులు వోయెడుత్రోవ లెఱుఁగఁ బోలునె యధిపా.

---

75. 1.జాత్యంధక - కొన్ని ప్రతులు.
76. 1. మనుజాధిప - పెక్కు ప్రతులు.

79. క. ఐనను [1]గాథనిరూపణ
మానసుఁడై [2]యార్యజనుల మహితవచనముల్
వీనుల [3]నినుచుచు ధర్మము
లైనవి సేయంగఁ దప్పకగుఁ దత్ఫలముల్.

80. వ. అనిన విని కౌంతెయాగ్రజుండు శాంతనవునితో భూ[1]తసృష్టి యెవ్వానివలన నెబ్బంగినైనయది యెఱింగింపు మనవుడు నతం డిదియును మఱియుం గొన్నియర్థంబులు భరద్వాజుం డడిగిన భృంగుడు[2]సెప్పె నప్పరిపాటి యుపన్యసించెద నాకర్ణింపుమని యతని కిట్లనియె.

– *:భీష్ముడు ధర్మరాజునకుఁ బృథివ్యాది భూతోత్పత్తిక్రమం బెఱింగించుట :–*

సం. 12 – 175 – 5.

81. సీ. కైలాసశైలశిఖరమునఁ దేఁజోవి
రాజితు భృగు భరద్వాజుఁ డధిక
వినయంబుమైఁ జేరి మునినాథ భూతసృ
ష్టిప్రకారము నాకుఁ జెప్పు మనిన
నమ్మహితాత్ముఁ డిట్లను విను నారాయ
ణుం డవ్యయుం డనంతుండు భూత
సృజనంబు దలఁచి మున్ సృజియించెఁ దనదు స
హస్రాంశకమున నవ్యక్తుఁడనఁగ
తే. మనమునన యజరామరు ననుపమాను
నతనివలన మహత్తత్త్వ మావహిల్లె
నతఁడు దివ్యతేజోమయం బైనపద్మ
మొకటి గలిగింప బ్రహ్మయం దుద్భవించె.

---

79. 1. గార్యనిరూపణ – ల. వీ. 2. సూరి జనుల – కొన్ని ప్రతులు. 3. నూమచు – బ. మ. వీ. శ. ష. స; నించుచు – కొన్ని ప్రతులు.

80. 1. తసంసృష్టి – ఖ. ఘ. బ. మ. శ. ష. 2. సెప్పిన పరిపాటి – బ. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు.

82. తే. అతని తలఁపు[1]నఁ బ్రభవించె నాకసంబు
దాని[2]యందు జలంబు లుద్భవము నొందె
సలిలమున నగ్ని మారుతజనన మొనరె
ననల పవనయోగమున మేదిని జనించె.

83. వ. ఆబ్రహ్మ యఖిలభూతాత్మకుం డెట్లనిననతనికిఁ బ్రాణంబు లస్థులు మేదిని మేదో మాసంబులు సముద్రంబులు రుధిరం బాకాశం బుదరంబు పవనుండు నిశ్వాసం బగ్ని తేజంబు సరిత్తులు [1]సిరలు రవిచంద్రులు నయనంబు లూర్ధ్వలోకంబు శిరంబు పాతాళంబు పాదంబులు దిశలు బాహువు లిట్లనంతాత్మకుండగు వాఁడు విష్ణుం డిత్తెఱుంగున విశ్వంబు విష్ణునివలనం గలిగె ననిన విని భరద్వాజుం డాకాశాదిభూతంబు లేనింటి ప్రమాణంబులు నడిగిన భృగుండతి యనంతంబులు దేవతలకుం గొలఁది వెట్టరాకుండు నొక్కచోటు నిరూపించి యీభూతం బింతటనుండి యట లేదనరాదు పంచభూతంబులు నిరవధికంబు లది యెత్తెఱం గనిన విష్ణునకు [2]గౌణంబై యనంతుండను నామంబుగలదు గాదె విష్ణుండు జగన్మూర్తి విష్ణుత[3]నుభూతంబయిన మహాభూతపంచకం బప్రమేయంబు గాక తక్కునే యని యెఱింగించిన.

84. సీ. విని భరద్వాజుండు మునినాథ పుష్కరం
బునఁ బుట్టె నన్నప్డపుష్కరంబు
బ్రహ్మకు నాదినాఁ బట్టయ్యె నెట్టకో
నావుడు విష్ణుమానసభవుండు

---

82. 1. న ఉనియించె - వ. శ. ష. 2. వలనను మాపు తోద్భవము నయ్యె; వానివలనను తేజంబు. వానివలన, సలిలమా సలిలంబున నిలజనించె - అ. ఈపాఠమున చెప్పబడిన క్రమము ఉపనిషద్వాక్యానుసారముగా ఉన్నది. "ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః అపఃపృథివీ; కాని ఇచ్చట తిక్కనసోమయాజి రచనము మూలానుగుణముగనే యున్నది. "ఆకాశాదభవ ద్వాయి, సలిలా నగ్ని మారుతౌ, అగ్నిమారుత సంయోగాత్ తస్మాత్ భవన్మహీ పి. పి. యస్. శాస్త్రి ప్రతి. 12 - 170 - 17; ఇట్లే చిత్రశాలాప్రతి యందును గలదు.

83. 1. శిఖలు - మ. వీ. శ. ష; సంధులు - అ. ఆ. 2. గారణంబైన - కొన్ని ప్రతులు 3. తనూభూతంబైన - ఉ ఎ. ఐ.

బ్రహ్మయాద్యుఁడు పుష్కరము దదాసనరూప
ముగఁ గల్పితంబయ్యె మున్నుపిదప
ననునిశ్చయంబు లేకునికిఁ బద్మజుఁ డన
వలసియునుండు నయ్యలఘుతేజుఁ
తే. బద్మమది భూతధాత్రి యప్పద్మమునకు
గగన[1]మూర్ధితమగు మేరునగము రుచిర
చారుకర్ణిక యందుండి సకలజంతు
సృజనధుర్యత్వమహిమ నయ్యజుఁడు వెలుఁగు.

85. వ. అని భృగుండు సెప్పినవిని భరద్వాజుండు భూతంబులైదగుట యేమిటనని యడిగిన నతం డతని కిట్లనియె.

86. క. వాయువు చేష్టారూపము
మ్రోయునెడ నభంబు ద్రవము మునివరజల[1]మూ
ష్మాయిత మనలము గాఠి
న్యాయితము ధరిత్రి యిట్టు లైదు దెఱంగుల్.

87. వ. ఈయయిదింటనకాదె జంగమంబులు స్థావరంబులు నైనయవి యనుటయు భరద్వాజుండు స్థావరంబులయందు భూతగుణంబు లేమిటం గంటి మని యడిగిన భృగుం డిట్లనియె.

88. సీ. అశనినిర్ఘోషంబు నాకర్ణనములేక
వికృతినెట్టులు వొందు వృక్షమాక
సముశక్తిసూవె శ్రోత్రము నిదాఘంబు సోఁ
కునవాడుఁ [1]జోఁకెఱుంగుట సమీర
శక్తిమార్గముఁ గని చాఁగెడుఁ గనుట తే
జశ్శక్తి పాదపసంజ్ఞఁబరగుఁ

---

84. 1. మూర్ధ్నితమగు - ఘ. న, శ; మూర్జితమగు - అ. ఔ. ట. ప. ల; ముచ్ఛ్రితమగు - ఉ, ఎ. ణ.

86. 1. ముష్టాయిత - వీ. శ. ష. మున్నగు కొన్ని ప్రతులు.

88. 1. పోకెరుంగుట - మ. వా. (1969)

బాదజిహ్వాలఁగొని బానంబుసేయుట
జలశక్తి జిహ్వానైజంబు లైన
తే. కుసుమ ధూపాదిగంధముల్ గొనుట నెలమిఁ
దాల్చునని చెప్పుఁ దరువు వేదంబు ఘ్రాణ
మూర్విశక్తి యిట్లయిదును నుల్లసిలుట
ననఘ భూజంబు పంచభూతాత్మకంబు.

89. వ. శైలాదులయందు నిట్ల యూహింపఁ బెఱభంగులం గలిగియుండుఁ బంచ భూతాత్మకంబు గానిభూతంబు లేదనుట వేదనిశ్చయంబనిన విని భరద్వాజుండు.

90. క. భూముఖ్యంబగు భూత
గ్రామంబు గుణంబు లైన గంధాదులఁ దే
జోమహిత యనుభవించుట
[1]యేమెయి నెద్దాని [2]కావహిల్లుచు నుండున్.

91. తే. అనిన భృగుఁ డిట్టులను విషయములు నింద్రి
యములు మనసును గ్రమసాధనములు గాఁగ
నంతరాత్మ ప్రదర్శియై యనుభవించి
తత్కృతములగు మోదఖేదములఁ బొందు.

92. వ. అప్పురుషుండు.

93. క. క్షేత్రజ్ఞుం డనఁగ నిఖిల
గాత్రవ్యాప్తత్వమహిమగలిగి సమీరా
సూత్రణమున జీవుండును
గోత్రమునై [1]సర్వవర్తకుం డగుచుండున్.

94. క. అగునీతత్త్వము సత్త్వా
దిగుణత్రయవికృతి [1]కత్యతీతంబై పూ

---

90. 1. యేమిట - వీ. శ. స. మరి కొన్ని ప్రతులు. 2. నావహిల్లుచు - అ. ఆ. త. ప. బ. మ. శ. ష.

93. 1. సర్వవర్త్మకుండగు - ణ. స; సత్త్వవర్తకుండు - ఇ; సర్వవర్ధకుండగు - త.

94. 1. గత్యనీతంబై - ఘ. డ. న. ల. స.

ర్వగురుత్వంబునకుం జన
విగతత్వంబునకు నెలవు విమలవిచారా.

95. ఆ. బుధుఁడు సూక్ష్మవిమలబుద్ధి నప్పురుషుని
నరసి కాంచి యతనియంద మనసు
దిగ్గవిడిచి యెగ్గు లగ్గును బొందక
శుద్ధశాంతిఁ బరమ[1]సుఖము బొందు.

96. వ. అని వెండియు.

-: భృగుమహాముని భరద్వాజునకుం జెప్పిన వర్ణాశ్రమాచారక్రమము :-
సం. 12 - 181 - 1.

97. సీ. ఆగమ సత్యధర్మాచార తపముల
కునికిపట్టులు గాఁగ వనజభవుఁడు
గలిగించె మునుబ్రాహ్మణుల మఱికల్పించె
నృపవైశ్యశూద్రుల నిర్మలాత్మ
బ్రాహ్మణాదికముగఁ బరగు నన్నాలుగు
జాతుల యుజ్జ్వలచ్ఛాయ లోలి
సొంపారుఁ దెలుపును గెంపును బసపుచా
యయుఁ గప్పు[1]నయ్యు నంద్రార్యవర్యు

ఆ. లాత్మకర్మమెడలి యనులోమవృత్తి నె
జ్ఞాతిసొచ్చు నన్యజాతిపనికి
దాని కట్టి భంగి దలకొనుఁ బెక్కులు
పనులఁ జేసి జారతనము వచ్చు.

98. క. సితరక్తపీతనీలము
లతులమతీ మొదలుదొడఁగి యంతంతకు హీ

---

95. 1. సిద్ధి బొందు - కొన్ని ప్రతులు.

97. 1. నైయని యందు రార్యు - వీ; నైయుందు రార్య వర్యు - ఉ. ద. న; నని యందు రార్య - మ. శ ష.

నతఁ దాల్చుఁ గాన యెఱిఁగిం
చితి నీపరిపాటిఁ గర్మశీలత కొఱకున్.

99. వ. అని మఱియును.

100. క. సత్యమ[1]బ్రహ్మము దపమును
సత్యమ ప్రజలను సృజించు సత్యమలోక
స్థిత్యా[2]ధానముఁ జేయును
సత్యం బనృతంబుచేత సంపిహితమగున్.

101. వ. అట్లుంగాక ధర్మాధర్మంబులనఁ బ్రకాశతమంబులన బోధాజ్ఞానంబులన స్వర్గనరకంబులన సుఖదుఃఖంబులనఁ బరగు బుధజనవ్యావహారికశబ్దంబులకు నర్థంబులై సత్యానృతంబులు ప్రవర్తిల్లుం గావున.

102. క. అనఘా దుఃఖాత్మకమగు
నన్నృతం బడగించుటకుఁ బ్రయత్నమున సుధీ
జను లాచరింతు రనిశం
బును మోహవి[1]ఘాతి నియమములు నిష్ఠమెయిన్.

103 క. ఒలయు జరావ్యాధిప్రభృ
తులు శారీరములు గాఢతోదకశోకా
దులు మానసములు దుఃఖం
బులు రెండువిధముల నిట్లు పురుషు నలంచున్.

104. క. శారీరమానసము లగు
నీరెండువిధములు దన్ను నేఁపక యుండం
గోరికొని నియమములఁ బ్రతి
కారం బొనరింపఁగా సుఖం బొందు నరున్.

---

100. 1 ధర్మము - అ. ఎ. ఏ. మ. వీ. శ. ష. స. 2. ధారము - ఔ. క. ఖ. న. ల. వీ. స.

102. 1. ఘాతనియమ - మ ల. శ. ష.

103. 1. తోషక - శ. ష. మున్నగు కొన్ని ప్రతులు.

105. క. విను దుఃఖంబులఁ[1] దెగఁదో
చిన పురుషుఁడు [2]సౌఖ్యసక్తచిత్తుఁడు గాకా
[3]రినవై రాగ్యముఁ జెందిన
ననుపమమగు పరమపదము నమ్మెయి సేర్చున్.

106. వ. అనిన విని భరద్వాజుం డాశ్రమధర్మప్రకారంబులు సువ్యక్తంబులుగా నెఱిం గింపు మనుటయు భృగుం డిట్లనియె.

107. సీ. గురునకు భక్తుఁడై పరమాదరమున వే
దాభ్యాస మెప్పుడు నాచరించు
చును శౌచశీలత వినయంబు త్రిషవణ
స్నానంబు భాస్కరానల సపర్య
పాటించు చుండుట బ్రహ్మచారికి వృత్తి
ధనధాన్యములు గర్హితంబు గాని
తెరువునఁ బడసి యతిథిపూజ మున్నుగా
నన్నపానాదిభోగానుభవముఁ
తే. బొందువాఁడు గృహస్థుండు గందమూల
శాకఫలము లాహారంబు శయ్య భూమి
వననివాసికి నిస్సంగవర్తనమున
భిక్షబ్రదుకుగ యతిశాంతిఁ బేర్చియుండు

108. క. ఫలకాంక్షిగాక నియతిం
జలిపిన నీయఖిలకర్మజాతంబును ని
ర్మలమోక్షపదముఁ జేర్చుట
గలుగు నవశ్యంబుఁ బుణ్య[1]కరణప్రవణా.

109. వ. అనిన విని భరద్వాజుండు పరలోకంబన నొకండు గల[1]దం ద్రిలోకంబునకును నాలోకంబునకును విశేషంబెట్టిది యెఱింగింపవే యని యడిగిన భృగుం డతని కిట్లనియె.

---

105. 1. దిగఁద్రాచిన - మ. ల. వీ శ. ష. 2. కామ్య - ల. 3. దిన వైరాగ్య - న. ప. ల. వీ స; దిని వైరాగ్య - మ. శ. ష.

108. 1. కర్మ ప్రవణా - ఆ. ఉ. ఎ. గ. ణ. ప,

109. 1. దంటి వీలోకంబు - పెక్కు ప్రతులు.

110. క. ఇది కర్మభూమి భోగా
స్పద మాలోకంబు ధర్మపరులకు సులభం
బది సత్యశౌచసౌజ
న్యదయాదులు లేనివారి కప్రాప్య మగున్.

111. క. ఈలోకము [1]దుఃఖబహుళ
మాలోకము భూరిసుఖనిరంతర మందే
జాలియును లేక యొండొరు
తో లెస్సగఁ బొందియుండుదురు జను లనఘా.

112. తే. హస్తిమశకాంతరము గల దరసిచూడ
వాసగృహ శయనాసనవసనగంధ
మాల్య [1]తౌర్యత్రికారామ మానినీజ
నాదిసుఖసాధనములకు నందునిందు.

113. వ. అని వెండియు.

114. క. ఇవి పుణ్యలోకవిషయ
వ్యవసితవచనంబు లధమమగులోకము ధ
ర్మ[1]విదూరజనులు వొందుదు
[2]రవిరత బహుదుఃఖనిలయ మది విప్రవరా.

115. క. విను మమకారవివర్జిత
మనసుల్కలకుఁ బుణ్యపాపమార్గంబులు లే
మిని లోకంబులఁ ద్రిమ్మ[1]ర
రనఘా పొందుదురు శాశ్వతానందంబున్.

116. వ. అని చెప్పి భృగుండు బ్రహ్మనిహితంబులగు ధర్మంబులు [1]సంక్షేపరూపంబున నెఱింగించితి ననిన భరద్వాజుండు ప్రముదితాత్ముండగుచు నమ్మహాత్ముం

---

111. 1. బహుదుఃఖం బాలోకము – ఆ. ఇ ఊ.
112. 1. తూర్యత్రయారామ – శ. ష. స. మున్నగు పెక్కుప్రతులు.
114. 1. విరహిత – ఔ. ఖ. ఘ. బ. మ. శ. ష. 2. రవిరళ బహు – అ. ఔ. ఖ. ల.
115. 1. రకనఘా – అ. ఐ. క. బ. మ. వీ. శ. ష. స.
116. 1. క్షేపంబుగనే – మ. శ. ష.

బ్రశంసించి వినతుండై పీడ్కొనియె నతనిచేత [2]విన్నంతవట్టును నీకుం జెప్పితి నీవింక [3]నెయ్యది వినవల[4]తనుటయు ననిమిషనదీనందనుతో ధర్మ నందనుం డాచారవిధి వినువాంఛ నామంబునం బేర్చియుండు ననవుడు నతం డతని కిట్లనియె.

—:భీష్ముఁడు ధర్మజునకు నాచారవిధి యెఱింగించుట:—

సం. 12–186–2

117. సీ. సజ్జనులం దురాచారవంతుల దురా
చారంబు గష్టత్వకారి యట్లు
గావున నాచారగతి వింటగడులెస్స
రాజమార్గంబున రచ్చమంద
మూత్రపురీష విమోక్షంబు సేయమి
శౌచియై వార్చి నిష్ఠను జలంబు
సొచ్చుట సంధ్యల సూర్యుసేవించుట
యర్కోదయాస్తమయముల నిద్ర
తే. వోవకుండుట పంచార్ద్రభావమొంది
కుడుచు[1]టన్నంబు దెగడమి వడిపదములు
గలుగ నిదురకుఁ జొరమి సత్కర్మవేది
నారదుఁడు వివరించె నాచారములుగ.

118. తే. ఉదయమగు సూర్యుఁ గనుఁగొను టొప్పదన్య
వనిత నగ్నయై యుండంగ వలదుచూడఁ
దనపురీషంబు సూచుట ధరణినాథ
కీడు నిజపాపగుప్తి యకృత్య మరయ.

119. క. సురతంబు గుప్తమగుటయు
గురుశుశ్రూషయును బ్రహ్మకులభజనము నా

---

2. విన్నయంత – కొన్నిప్రతులు. 3. నేమివిన – ఘ. న. బ. వీ. శ. ష. 4. తువ నుటయు – వీ శ. ష. మరికొన్ని ప్రతులు.

117. 1. చన్నంబు, నన్నంబు – అనియు పాఠములు.

యురవాప్తిఁ జేయు లక్ష్మి
కరంబులగు నూర్ధ్వలోక[1]గతియు నొనర్చున్.

120. వ. అనిన విని యుధిష్ఠిరుం డధాత్మవిద్య వినవలతుం జెప్పవే యనిన నతనికి దేవవ్రతుం డిట్లనియె.

121. సీ. [1]జలధితరంగలచాడ్పునఁ బొడముచు
నడఁగుచు నుండు భూతాత్మనందు
భూమిప్రభృతిభూతములు వానిగుణములు
గంధాదు లింద్రియగ్రాహ్యకోటి
యనఘ శ్రోత్రంబాదియగు నింద్రియశ్రేణి
దర్వియుఁబోలె సాధనతనొందు
మన సింద్రియములకుఁ బెనుఁబ్రాపు బుద్ధిత
న్మఖమున నిశ్చయంబునకుఁ దేరఁ
తే. బురుషుఁ డవ్విషయంబులఁ బొందునిట్లు
గాకయుండ నింద్రియములఁ గ్రమ్మఱించి
మనసుతోఁగూర్చి బుద్ధిలోనన యడంప
బుద్ధినిర్విషయస్థితిఁ బురుషునొందు.

122. క. విను మాత్ముఁడు క్షేత్రజ్ఞుం
డన భూతాత్ముఁడనఁ బురుషుఁడనఁ బరమేశుం
డన బుద్ధిసాక్షియనగా
జననరహితుఁ డనఁగ బరగు శాంతిప్రవణా.

123. క. తన[1]యంద తోఁచు విషయము
లనుభవగోచరములగుట యవిమాయాసం
జనితస్వప్నంబై యా
త్మునికిం దనుగాన[2]లేమి మోసము దెచ్చున్.

---

119. 1. గతుల – వీ. శ. ష.

121. 1. జలనిధి తరగల – మ. ల. వీ. శ. ష.

123. 1. యెడల తోచు – అ. 2. లేమి – స. మరి కొన్ని ప్రతులు; 2. లేనిమోసము – వా

124. క. విను గుణములు మాయకునొడ
లని యెఱిఁగి తమోరజస్సు లడఁచి సుసత్త్వం
బున నిలిచి సద్వివేకం
బున నదియుం ద్రోచి విమలబోధాత్ముఁడగున్.

125. తే. అరసిచూడ సత్త్వంబు సుఖాత్మకంబు
సాంద్రదుఃఖమయంబు రజస్సుబోధ
మాంద్యమూర్తి తమస్సుసమత్వ మూఁది
యీయవస్థలఁ బొరయమి మాయపోక.

126. వ. అని యధ్యాత్మప్రకారంబు నిర్దేశించి భీష్ముండు వెండియు యోగంబు
సెప్పెద నాకర్ణింపుమని యమ్మనుజపతి కిట్లనియె.

—: *ధర్మజునకు భీష్ముఁడు యోగప్రకారంబు సెప్పుట:—*

సం. 12 - 188 - 1

127. సీ. తెలివొంది మనసు నిశ్చలవృత్తి నేకాగ్ర
మైయున్కి గోరి నిష్ఠాతిశయము
కలిమి కృత్యంబు మేఘంబున మెఱుఁగును
నలినపత్రంబున సలిలకణముఁ
బోలె మంతవ్యంబుపొంతఁ జరించుమ
నంబు దానికిఁ బవనంబుగతియ
గతిగాన హితము మారుతధారణము పవ
మానంబుగ్రమమునఁగాని నిలువ
ఆ. దలయ విసువఁగాదు తలకొని యమ నియ
మాదు లెనిమిదియును నభ్యసింపఁ
గా విచారమొలయుఁ గలుఁగు వితర్కంబు
మఱి వివేక [1]మనిలు నెఱికిఁ దెచ్చు.

---

125. 1. ఖాస్పందంబు - ఈ. ఎ ఒ. ఔ. క. ఖ. బ. మ.

127. 1. శీలు నెరికి - బ: మనిలు నెఱుక దెచ్చు - క. ల.

128. క. విను మంతర్నాడిం జనఁ
బనుపడి పవనంబు బ్రహ్మపదమొందఁగ శాం
తినిరూఢమైన చిత్తము
గను నానందంబు [1]నంద కలయుం బిదపన్.

129. వ. అనిన విని కురుపతి కురుపితామహునితో జపవిధిప్రకారంబును జపశీలురగు వారు పోవుగతియును నెఱింగింపవే యనుటయు నమ్మహీవిభునకు నమ్మహాత్ము డిట్లనియె జప్యంబువిషయంబుగా యమకాలమృత్యుభూసురేశ్వాకులకు సంవాదంబు ప్రవర్తించె నయ్యితిహాసంబునుం జెప్పెద మున్ను నాయెఱింగిన తెఱంగునుం జెప్పెద నాకర్ణింపుము.

—: యమకాల మృత్యు భూసురేశ్వాకుల సంవాదము :—

సం. 12-189-6

130. సీ. వేదాంతవిదు లనుమోదించు నట్టిది
జపకర్మ మత్యంతశౌచశాలి
యై కు[1]శాస్తీర్ణసమావనీతలమున
గుశముష్టి సేకొని విశదచిత్త
వృత్తి నింద్రియములు విషయసక్తంబులు
గాకుండ [2]నిలిపి తదేకపరత
మత్స రాహంకార మాన దంభా పగ
మంబును బ్రహ్మచర్యంబుఁ గలిగి
తే. జపము సెల్లించుపురుషుండు సర్వలోక
విజయనిస్స్పృహమగు జపవిధివిశోక
హర్ష రాగాదికంబును నవ్యయంబు
నైన పదముఁబొందించు నృపాగ్రగణ్య.

131. క. శౌచాదిగుణము లెడలుట
నీచత్వము వాటిలంగ నిశ్చలమతి దు

---

128. 1. నందు - కొన్ని ప్రతులు.

130. 1. శాస్తరణ - క. గ. 2. నుడిపి. నుడిచి - అని పాఠములు.

ష్టాచరితమైన జపవిధి
నాచెప్పిన సుగ[1]తిలేదు నరకముఁ దెచ్చున్.

132. వ. అని చెప్పి వెండియు నిట్లనియె.

133. సీ. వేదవేదాంగసంవేది గౌశికుఁడను
ధరణీసురుఁడు సంహితాజపంబు
విహితశీలతఁ జేయ వేయువత్సరములు
సనిన సావిత్రి యమ్మునివరునకుఁ
బొడసూపి తనుఁజెప్పఁ గడుభక్తితో నతం
డెఱిఁగిన నిచ్చెద నిష్టమడుగు
మనిన నాతండు జపాతినిష్ఠయ కోర
నది యిచ్చిదేవి నీకత్యుదాత్త
తే. గతియు నగుధర్మమర్థి నీకడకువచ్చు
యముఁడుఁ గాలుండు మృత్యువు నరుగుదెంతు
రనఘ నీకును వారికి నావహిల్లు
వాదమని చెప్పి చనియె భూవరవరేణ్య.

134. క. ధరణీసురుఁడును జపత
త్పరుఁడై దివ్యాబ్దములు శతంబు గడపె న
ప్పురుషవరుకడకు ధర్మము
పర[1]మప్రీతిఁ జనుదెంచెఁ బౌరవముఖ్యా.

135. తే. అట్లు సాకారమైవచ్చి యతనితోడ
నీజపంబున సిద్ధించె నిరతిశయము
లైనపుణ్యలోకములు నీవందుఁ జనుము
తనువుఁ[1]జిత్తంబు విడిచి యుత్సవమెలర్ప.

136. వ. అనిన విని యమ్మని ధర్మంబున కిట్లనియె.

---

131. 1. తిలేదు – వీ. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు; తిఁదేదు – వా.

134. 1. మాదరమునను వచ్చె – ల; పరమోత్సాహమునవచ్చె – అ.

135. 1. చింతయు విడిచి – ఆ. ఈ. ఊ గ. వీ. స.

137. క. తనువు దొఱఁగి పను లోకము
లనఘా యేనొల్ల మేలయైనను దుఃఖం
బునకోర్చి నా[1]తపంబున
కనుగుణమై యుండ దీని నగునె తొఱంగన్.

138. వ. అనుటయు ధర్మంబు.

139. క. ఒడలెట్లు విడువవలదే
కడురమ్యము నాకమింత గానవొకో నా
వుడుమేను వెలిగ నటవో
నొడఁబడనని పలికె బ్రాహ్మణోత్తముఁ డధిపా.

140. వ. అని పలికిన ధర్మంబతనితో నీవొడలు విడువనొల్లవు పో యమకాల[1]మృత్యువులు వీరెవచ్చిరి చూడుమనియె నయ్యవసరంబున వారలువచ్చి యమ్మహీసురవరుముందఱ నిలిచి తమ్ముంబేర్కొని రాతని నుద్దేశించి యముండు నీజపంబుఫలంబు సిద్ధించెననియుఁగాలుండునీకు నాకలోకారోహణంబునకుం గాలంబైనం దోఁచితి ననియును మృత్యువు కాలచోదితనై నిన్ను నేఁడు గొనిపోవచ్చితి ననియుం బలుకుటయు నమ్మాటలు గీటునం బుచ్చుచు వారలవదనంబులు విలోకించి సవినయవ్యాహృత[2]స్వాగతుం డయియవ్విప్రుం డేనుమీకు నెప్పని సేయువాఁడుడననిపలికెనట్టియెడఁ దీర్థయాత్రాపరుండైన యిక్ష్వాకుం డచ్చటికి నేతెంచి వారలందఱకుం బ్రణతుండై బ్రాహ్మణుం డతిథింగా నిరూపించి యాదరభరితుండై.

—: *కౌశికునకు నిక్ష్వాకుమహారాజునకు నయినసంవాదము* :—

సం. 12-192-2,3.

141. క. నాకలిమితోడ నిచ్చెద
నీకెయ్యది యిష్టమనిన నృపతి నృపులు దా

---

137. 1. తపంబున - బ; తలంపున కనుగుణ - వా. మున్నగు పెక్కు ప్రతులు.

140. 1. మృత్యువులదె వచ్చిరి, మృత్యువులిదె వచ్చిరి - అని పాఠములు 2. స్వాంతుండై - ఒ. ఓ. ట. ప మ. ల. శ. ష

నైకపరులు గొనువారలె
యేకామ్యములైన నిత్తు నీవడుగు తగన్.

142. వ. అనిన విని విప్రుం డవ్విభున కిట్లనియె.

143. క. కొనువారు ప్రవృత్తులుగా
క నివృత్తులు గొందురయ్య కామ్యంబులు నా
మనమున లేవే నేమియుఁ
గొన నిత్తున కావ యధిప కోరుము తగఁగన్.

144. వ. పూజారూపంబున [1]నిచ్చినయది యతిథిగైకొనుట యెగ్గుగాదనుటయు నమ్మనుజపతి నీవిచ్చువాఁడవయేని నీసకలజపంబుఫలంబును నిమ్మనిన నమ్మహీదేవుండు.

145. క. జపఫలమున సగమిచ్చెద
నృప యంతయునైనఁ గొనుము నీవనవుడు న
జ్జపముఫలం బెయ్యదియని
నృపుఁ డడిగిన నాతఁ డేను నిరపేక్షుండన్.

146. క. కావున ఫలమిట్టిది యని
భావింప నెఱుంగనొరులఁ బనివడి యడుగన్
నీవా ఫలంబు గొనుమది
దా వినఁబడుఁ బిదప ధర్మతత్త్వజ్ఞులచేన్.

147. వ. అనుటయు నయ్యినతనయుండు ఫలంబి[1]ట్టిదని యెఱుంగవేనిం గొన నొల్ల ననవుడు నతం డితని కిట్లనియె.

148. క. నీవడిగి తేను[1] నిచ్చితి
భూవల్లభయింక సత్యమున కూనకు గా
దే వరియింపమి నావుడు
నావసుధాధీశుఁ డద్ధరామరవరుతోన్.

---

144. 1. వచ్చినయది - అ. క. త. ద. ల.

147. 1. దియని - కొన్ని ప్రతులు.

148. 1. నొసంగితి - అ.

149. వ. రాజులకు యుద్ధంబు సుకర్మంబుగావున నీతో వివాదయుద్ధంబు సేసితి ననిన నతండు నీవేమిసేసితేమి యది యట్లుండనిమ్ము.

150. క. వినుమిచ్చెద నని యీమియుఁ
గొనియెదనని పలికి పిదప ఁగొనకునికియు న
త్యనృతంబులు సత్యవ్రత
మునకుం దొలఁగంగ మనకు భూవర తగునే.

151. క. సత్యమ తపమును యజ్ఞము
సత్యమ వేదంబు దాంతిశాంతులు నగుటన్.
సత్యమ [1]దొఱఁగుట నిర్మల
నిత్యానుష్ఠానములును నిష్ఫలములగున్.

152. వ. అనిన విని ధర్మంబు వారల నుద్దేశించి యమాదులు విన వీరికి వివాదంబు వలదు విప్రుండు దానఫలంబును రాజు సత్యఫలంబును బొందువా రనియెనట్టి యెడ నాకంబు నరాకృతి దాల్చివచ్చి తన్నెఱింగించి యయ్యిరువుర నాలోకించి వాదేల మీరిద్దఱుం దుల్యఫలప్రాప్తుల రయ్యెద రిట్లు సేయుం డని పలికె నవ్విభుండట్లేని నితండును నాయిచ్చునది గొనవలయు ననుటయు నమ్ముని యేనుదపస్స్వాధ్యాయనిరతుండం బరిగ్రహ[1]విధియందు విరతుండ.

153. క. అనవుడు నరనాథుఁడు నా
కును నీకును సరియ కాఁగఁ గోరెద సత్క
ర్మనిరూఢి మత్సుకృతఫల
మనఘా కొనవే యనుగ్రహంబు దలిర్పన్.

154. వ. అని ప్రార్థించె నప్పుడు వికృతవేషులగు పురుషు లిరువురు దమలో వివా దంబు సేయుచువచ్చి యవ్విభుండు మనల శాసింప నొడయుం డనుచు నిష్వా కుముందఱ నిలిచిరి వారితెఱంగు వినుము.

155. తే. ఒకఁడు గోదాన మొనరింప నొక్కరుండు
తత్ఫలము వేఁడఁ బ్రీతి నాతండు నొసఁగఁ

---

151. 1. దొలగిన - ఈ. ఖ. ఘ. బ; దొరగిన - కొన్ని ప్రతులు.

152. 1. వృత్తి - ఈ ఔ. ఖ. ఘ. మ. పీ. శ. ష; యుక్తి - బ.

గొనినవాఁ డిది దక్కువ దనకు నని త
లంచి యుత్తమగోయుగళంబు విలిచి.

156. వ. సత్పాత్రదానక్రియ నిర్వర్తించి తత్ఫలంబు మున్నుదనకు గోదానఫలం బిచ్చిన యతని కిచ్చువాఁడయిన నతండు గొనువాఁడయియుండి కొనక యెడసేసి తిరుగం దిరుగ నప్పుడు ముట్టం బట్టినవాడు పుట్టిన వచ్చినవారై రత్తెఱంగెల్ల నుక్తిప్రత్యుక్తుల నప్పుడమిఱేనికి నేర్పడం జెప్పిరట్లు సెప్ప వినిన యవ్విభునితోడఁ దొలుత నొసంగినవాఁ డితం డడిగిన నెమ్మిం బ్రతిగ్ర హింపఁగా నొసంగితిఁ బ్రతిగ్రహం బొల్లనినన్ను నితండు నిర్బంధింపం దగునేయని చెప్పినఁ బిదపటియాతం డితండు గొనియెదనని యొడంబడి కొనమి పాతకం బగుట కర్మకాండవిదులెల్ల నెఱుంగుదు రనవుడు గౌళికుం డిక్ష్వాకు నుద్దేశించి వింటె యప్పురుషుని వచనంబు లనిపలికి వెండియు.

157. క. నృప నీవు మదీయంబగు
జపముఫలంబడిగి తేను సమ్మతి నీఁగా
విపరీత ఫణితు లాడిన
శపియింతుఁ జుమీ యెఱుంగఁ జాటితి నీకున్.

158. తే. అనిన నాతఁడు భయమంది యాత్మలోన
నొరుల యీగికి నకట చేయొడ్డకుండు
నట్టి [1]నాకిది వలసెనే యనుచుఁ గరము
సాఁచె నవ్విప్రుదెసకు నిశ్చయముతోడ.

159. వ. అతండు ననేకవర్ష్ణంబులు సేసిన జపఫలంబంతయు నీకిచ్చితి ననుచు ధారవో సిన నమ్మహీసురవరు నాననం బాలోకించి భూపాలుండు నాకరంబున జ లంబులు వడియె మనకు నిద్దఱకును సత్కర్మ సమత్వంబు గలుగవలదే నా యదియైన యాగఫలం బేనును నీకిచ్చెదఁ గైకొనుమని పలికె నట్టియెడ వికృతవేషులగు నప్పురుషు లిరువురు నన్నరనాథు నుద్దేశించి యేము కామ క్రోధులము ధర్మయమాదుల చేతను మాచేతను మీరిద్దఱుం బరీక్షితులరై తి రింతియ కాని యిచ్చుటయుఁ గొనుటయును నివి దైవాచరితంబులు మీ కుంబని గాదని పలికిన విని యవ్విప్రుండు భూవిభునితో నిట్లనియె.

---

158. 1. వానికి - కొన్ని ప్రతులు.

160. ఆ. శ్రద్ధయును బలంబు జపవిధియందు సా
విత్రి నాకు నిచ్చె వేఱ జపము
నాచరింపఁ [1]దగదు నైనను నిందఱ
యెదుర నీవు [2]గోరి తివ్విధంబు.

161. క. కావునఁ బ్రార్థన సెఱుపం
గా వెఱచెద [1]నట్లకాక గైకొంటి ధరి
త్రీవల్లభ నీసుకృతం
బే వెంటం[2]దిగిచె నరుగు మీ[3]వగ్గతికిన్.

162. వ. అనియె నయ్యిరువుర సత్కర్మనిష్ఠావిశేషంబునం బ్రీతులయి బ్రహ్మాదిదేవతలు వారలమీఁదం బుష్పవృష్టి గురియించుచు నయ్యెడకు నరుగుదెంచి యభినందించిరి దేవతూర్యంబులు మొరయ నప్సరోగణంబు లాడుచుం బాడుచు నుల్లసిల్లె నయ్యవసరంబునం గౌశికు నిక్ష్వాకు నుద్దేశించి నాకం బిట్లనియె.

163. తే. అనఘులార [1]సంసిద్ధులరై తి రింకఁ
దడయనేటికి నిర్మలోదాత్తగతికి
నుత్సహింతురు గాకన్న మత్సరాది
బంధకంబులఁ బోఁద్రోచి బ్రాహ్మణుండు.

164. వ. ధర్మయమాదులను నాదిత్యసంఘంబును సవినయప్రణామ సహితంబుగా నామంత్రితులం జేసి.

-: కౌశికేక్ష్వాకులు బ్రహ్మపదప్రాప్తులగుట :-

సం. 12-193-18

165. క. వాయువుల నియతవృత్తిమ
నోయంత్రణ బొమలనడుమ నూల్కొలిపి విచే

---

160. 1. దగునె యైనను - శ. ష. స. మున్నగు పెక్కుప్రతులు; దగదు నైనను - వా.
2. పలికి తివ్విధంబు - ఉ. ఎ. ణ,
161. 1. నట్లుగాన - క. స. 2. దిగుచు - కొన్ని ప్రతులు. 3. తద్గతికిన్ - వీ. శ. ష.
163. 1. సంశుద్ధులైతిరి - శ. ష. మున్నగు ప్రతులు; సంసిద్ధులైతిరి - వా.

ష్టాయితశరీరుఁడై మూ[1]
ర్ధాయోజితములుగఁ జేసి [2]యత్తలఁ జేర్చెన్.

166. వ. అప్పుడు తదీయ బ్రహ్మరంధ్రోద్గతుండును[1] మహాజ్యోతిర్జ్వాలాకృతియుం బ్రాదేశమాత్రుండును నగుపురుషు నెదుర్కొని పరమేష్ఠి సమాధానంబున వచ్చితే యని పలికి వెండియు.

167. తే. జాపకులకు యోగులకును సమమ పుణ్య
గతివిశేషంబు ప్రత్యక్షకలితమందు
జాపకులు [1]నిర్భరోత్థానశక్తి నధికు
లనుచు వక్త్రంబు విచ్చి రమ్మనియె నధిప.

168. వ. అనుటయు.

169. తే. బ్రహ్మరంధ్రనిర్గతుఁడైన బ్రాహ్మణుండు
బ్రహ్మవదనంబు సొచ్చె భూపతియు నట్ల
వెడలి తద్వక్త్ర మెప్పటి [1]వికసనంబు
బొంద నందుఁ బ్రవేశించె భూపవర్య.

170. క. దేవత లచ్చెరువడి య
ద్దేవుని నయ్యిరువురను నుతించి రజుఁడు సం
భావించె ధర్మమును నవ
నీవర [1]యప్పరమవిభుఁడు నిరుపమలీలన్.

171. వ. తదనంతరంబ యంతర్హితుండయ్యెఁ దక్కినవారును నిజస్థానంబుల కరిగిరి జాపకప్రకారంబును దదీయసుగతివిశేషంబు నెఱింగించితి నీవింక నెయ్యది వినవల తనవుడు నాపగాసుతునితోడం గుంతీతనయాగ్రజుండు నిరతిశయ జ్ఞానయోగంబు విధంబు వినువాంఛ నాకుం గలదు సెప్పవే యనిన నప్పురుషుం డప్పారవోత్తమున కిట్లనియె మను బృహస్పతి సంవాదంబను

---

165. 1. మూర్ధ్నా యోజిత - అ. ఐ. క, ఘ. న. ప. బ. శ. 2. యాత్మను - క.
166. 1. మునగు పురుషు నెదుర్కొని - ల
167. 1. నిర్భరోదార - బ. మ. వీ ష. స; నిర్భరోద్ధామ - కొన్ని ప్రతులు.
169. 1. విలసనంబు - బ మ వీ శ. ష, స.
170. 1. యప్పద్మ విభుడు - ల.

నితిహాసంబుగల దది సీయడిగిన యర్థంబునకు బోధకంబయి యుండు నాక ర్ణింపుము మను వాత్మీయగురుండగు [1]దేవగురునకుం బ్రణమిల్లి యిట్లనియె.

—: మను బృహస్పతి సంవాదము :—

సం. 12-194-2

172. సీ. జ్ఞానయోగము కృపాసంపన్నబుద్ధి నా
కెఱింగింపవే యన్న నెలమి నాతఁ
డత[1]నికి నిట్లను ననఘ సత్కర్మయో
గశ్రద్ధ దానికిఁ గారణం బ
నిష్టంబు ద్రోవను నిష్టంబు దేరను
నరుఁడు కర్మాచరణం బొనర్చు
నెయ్యవి సుఖము లొక్కింతకాలమునకు
నవియ దుఃఖంబులై యావహిల్లు
ఆ. నింత యెఱింగి ఫలమునెడ నిరపేక్షుఁడై
[2]నతఁడు సౌఖ్యదుఃఖయమముఁ ద్రోచి
కామముఖ్య విపదకంపితజ్ఞాన వి
శేషబుద్ధిఁ బరమసిద్ధిఁ బొందు.

173. వ. అని వెండియు.

174. క. అసమాలంబ మశబ్దము
రసగంధస్పర్శరూపరహితం బగుటం
బ్రసరించు నింద్రియములకు
వసంబు గాదొందఁ బరమవస్తువు పుత్రా.

175. క. స్త్రీపున్నపుంసకత్వము
లాపరతత్త్వమున లేమి నది విను తత్త

---

171. 1. దేవతా గురునకు - కొన్ని ప్రతులు.

172. 1. నికిట్లను ననఘాత్మ - మ. వీ. శ. ష. 2. సమత సౌఖ్య దుఃఖ చయము ద్రోచి - మ. వీ. శ. ష. స.

ద్వ్యా[1]పారాపేతంబయి
దీపించుచు నుండు బోధ [2]దేహత్వమునన్

176. తే. వెలుఁగుచుండెడి దీపంబు వేఱవస్తు
వులఁ బ్రకాశింపఁజేయున ట్లలఘునిత్య
బోధనజ్యోతి యిద్రియంబులను మాన
సమును దనప్రభ విగతజాడ్యములఁ జేయు.

177. క. విను పురుషున కింద్రియములు
మనంబు గలిగించుఁ గ్రియల మనుజేశునకుం
దనతనతెఱఁగునఁ గార్యము
లనేకములు సూపు సచివు లట్టుల వత్సా.

178. వ. అని మఱియును.

179. చ. అనలము దోఁచునే తరువునందుఁ గుఠారముఖంబులైన సా
ధనములఁ [1]ద్రవ్యసజ్జనహితా తగఁద్రచ్చినఁగాక యట్ల యి
త్తనువు నలంగఁజేసి పరతత్త్వముఁ గాంతుమనంగ రాదు వి
న్ననువున నాగమోక్తమథనం బొనరించినఁ గాని యారయన్.

180. క. ఎందమున కింద్రియములకు
నొందఁగ రాకున్నలేక యున్నే తత్త్వం
బెందు నపరభాగంబునఁ
బొందవు చూడ్కు లదిలేక పోవునె సుమతీ.

181. క. వల యురి యోదము గాలము
గలిగికదా మృగముఁ బక్షిగజము ఝషము ద
క్షులు వట్టుదు రట్టుల త
జ్ఞులు విజ్ఞానంబుకలిమిఁ జూతురు పురుషున్.

182. క. పామెఱుఁగుఁ బాముకాళులు
ధీమంతుం డెఱుఁగ నేర్చు ధీసాక్షిత్వ

---

175. 1. పారో పేతంబయి - ఆ ఈ. ఓ. క. గ. బ. శ. ష 2. దీప్తత్వమునన్ - డ.
179. 1 ద్రవ్య - వీ. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు; బ్రవ్య - వా; ద్రెవ్య - స.

శ్రీమంతుఁ బరమపురుషుని
ధీమలనిర్మోచనంబు తెఱఁగు నెఱిఁగినన్.

183. క. కలుగుం దోఁపమి యమవసఁ
గలుగునె యంతటన యమృతకరునకు నాశం
బలఘుపరవస్తువునకుం
గలదె యభావంబు మనసు గానని [1]కలుచన్.

184. క. రవిబింబము రాహువుపయిఁ
గవిసినఁ బాసినను దోఁపకయుఁ దోఁచియు నుం
డువిధమ యజ్ఞానంబున
యవిరతి విరతుల యధీనుఁడగు[1]టాత్మునకున్.

185. క. విను మానసప్రసన్నతఁ
దనుఁ గనుపురుషుండు గలుషతం గానఁడు దే
ఱినీట రూపు సూడఁగ
ననువై కలఁక నదిలేని యట్టుల పోలెన్.

186. తే. ఇంద్రియంబులు దమయిచ్ఛ నిట్టునట్టుఁ
దిరిగెనేని[1]యు దుఃఖముల్ దెచ్చునవియ
కట్టువడి సుఖమొనరించుఁ గానయాత్మఁ
గావవలయు నింద్రియ చోరగణమువలన.

187. క. పాపక్షయమున బోధం
బాపాదింపఁబడి మెఱుఁగుటద్దము కరణిం
జూపునకు వచ్చుఁ దనుఁ దా
నాపురుషుఁడు గాంచుపనికినై తన్మయతన్.

---

183. 1 కతనన్ - ఆ. బ. మ; కలఁకన్ - శ.

184. 1. నాత్మునకున్ - వీ. శ. ష. స. సూ. మరి కొన్ని ప్రతులు; డాత్మునకున్ - ఆ. ఎ. డ. ణ. బ.

186. 1. దుఃఖంబుల దెచ్చు - వీ. శ. ష. మరి కొన్ని ప్రతులు.

188. తే. ధ్యానయోగ[1]నిశ్చలమగు నంతరంగ
మెడల విడుచు గుణంబుల నిద్ధశాంత
మైన నిర్గుణవస్తువు నందుఁ గలయుఁ
బరమపదమది దానికిఁ బరము లేదు.

189. వ. అని పలికి సమగ్జ్ఞానంబునకు మాయమాటుగావున దానిమొఱంగు తెఱంగు
దేట[1]పఱుపం దలంచి యిట్లనియె.

-: బృహస్పతి మనువునకు ఉపదేశించిన మాయా ప్రకారము :-
సం. 12 - 198 - 1,2.

190. క. విను మాయావిధమెట్టిది
యని యారయ వెరవుగలుగదవనిం జరణం
బనఘా మోపనిజంతువు
సను చొప్పరయంగరాని చందం బొందున్.

191. క. గుణమూర్తి మాయ దానిని
గణుతించెద నన్నఁ[1]దెగడు గ్రాహ్యత్వంబున్.
గుణములఁ బెడఁబాపంగా
గణనాతీత మగువెలుఁగు గనుఁదాన[2] తనన్.

192. తే. విను నృప సత్త్వమును రజస్సును దమస్సు
ననఁగ గుణములు ముప్పిరి గొనుచు నాత్మఁ
జుట్టుకొను నొండుమెయిఁ దెగ విట్టలముగ
నొలయు వైరాగ్య మను కొడవలిన కాని.

193. వ. అని నిర్దేశించి వెండియు.

194. ఆ. మణిమయములుఁ గనకమయములు రజతమ
యములు మఱియు మృణ్మయాదికములు

---

188. 1. నిశ్చయమగు - ఈ. క. ఖ. గ. ట. డ. ప. బ. మ. శ. ష.

189. 1. పడం జెప్పదలంచి - మ. వీ. శ. ష.

191. 1. గదుగ్రాహ్యత్వంబుఁ - మ. 2. నతనుఁ - కొన్ని ప్రతులు; నంతఁ - మ.

నైన పెక్కుపూసలందుఁ ద్రాడున్నట్లు
భూతకోటియందుఁ బురుషుఁ డుండు.

195. క. ఏకరస మయ క్షేత్ర మ
నేకౌషధిరసమయం బయినయట్లు సుమీ
యేకవిధమైన బుద్ధి య
నేకము లగుకర్మముల మెయిం బోకన్నృపా.

196. ఆ. జలము పృథివికంటె జలముకంటెను దేజ
మంతకంటె వాయు వాకసంబు
దానికంటెఁ బెద్దవాని కెల్లను బెద్ద
మనసు బుద్ధిపెద్ద మనసుకంటె.

197. తే. ధరణి మొదలైన పంచభూతములకంటె
మనసుకంటెను బుద్ధికంటెను మహత్త
రంబు గాలంబు గాలతత్త్వంబు మిగిలి
యుండు [1]విష్ణుఁడీజగముల కొడయుఁ డతఁడు.

198. క. ఆదియు మధ్యము నంతము
నాదేవేశునకు లేమి నవ్యయుఁ డతఁ డీ
వేదములకు నానావిధ
వాదములకుఁ జేరుగడ భవక్షేపి నృపా.

199. క. అనుభవము [1]మ్రింగు శాంతిం
గనునది నిర్భేదసత్ప్రకాశంబది దా
విను తలఁపునకును బలుకున
కు నగమ్యము గర్మముల కగోచర మనఘా.

200. క. మనసు గొని మనసు బుద్ధిం
గొని బుద్ధిని దర్శనంబుగొని దర్శనమున్

---

197. 1. విష్ణుఁడీజగముల - పెక్కు ప్రతులు; విభుడిజ్జగంబుల - వా. వీ. ఇచ్చట మూలము "మనసోమహతీ బుద్ధిర్బుద్ధేః కాలోఽమహాన్ స్మృతః, కాలాత్స భగవాన్ విష్ణుర్యస్య సర్వ మిదంజగత్" 12 - 206 - 12. చిత్రశాలాప్రతి.

199. 1. మ్రింగి శాంతిం - ఏ. ఒ. ఔ. ట

వినుక్రమమున నొదిఁగించినఁ
గను బుధుఁ డతురుని విష్ణు ఘనబోధమయున్.

201. క. అమృతం బచ్యుత మమలం
బమేయ మవ్యయ మనంత మవ్వెలుగు యమా
ద్యముల నలవడినచిత్తము
శమాతిరేకమునఁ బొంద సంవేద్యమగున్.

202. క. అని గురుఁ డుపదేశించిన
విని మనువు గృతార్థుఁడయ్యె విద్వన్నుత నీ
వును నలవరింపు[1]మీ మన
మున నివ్వాక్యముల యర్థముం దత్పరతన్.

203. వ. అనిన విని పరమహర్షంబునం బాండవాగ్రజుండు పితామహుం బ్రశంసించి మహాత్మా మహనీయుం డగుకృష్ణుని మాహాత్మ్యంబు వినవలతుం జెప్పవే యని యడిగిన నతం డమ్మహీపతితో నారదజామదగ్న్యమార్కండేయవ్యాస వాల్మీకిప్రభృతిమునీంద్రులు సెప్ప వినినతెఱం గెఱింగించెద నాకర్ణింపుమని యిట్లనియె.

204. క. కృష్ణుఁడు బ్రభవిష్ణుండగు
విష్ణుం డనిలాగ్నితోయ వియదిలలఁగ్రియా
నిష్ణాతత్వవినోదన
తృష్ణం గల్పించెఁ దనదు దివ్యవిభూతిన్.

205. తే. అట్లుకల్పించి జలములయందు భవ్య
తల్పగతుఁడైన [1]నాభిఁబద్మంబు దోఁచె
నందజుఁడు పుట్టి సృజియించె నందనుల మ
నంబునన సప్తసంఖ్యుల నరవరేణ్య.

206. వ. మరీచియు నత్రియు నంగిరసుండును బులస్త్యుండును బులహుండును గ్రతు వును దక్షుండుననం బరగు వారలయందు మరీచికిం గశ్యపప్రజాపతి

---

202. 1. నీమనమునన్ – కొన్ని ప్రతులు.

205. 1. నాభి పద్మంబు – మ. వీ. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు.

జన్మించె నతనివలన సురాసురగరుడనాగాది[1]జాతిసంభవంబునుం గలిగె నత నికి సూర్యుండును నత్రికి సోముండును నుదయించి రాజవంశంబులకుఁ గూటస్థులైరి సూర్యసోమాన్వయజాతు లై నృపతు లనేకులనేకదేశంబులేలిరి దేశకాలనిశేషంబుల నృపకులంబులు బహుశాఖంబులై వర్తిల్లు వానినెల్లం దన[2] వలసినయప్పుడు విష్ణుండు పరస్పరవిరోధజనితసంగ్రామంబులు నిమిత్త మాత్రంబులుగాఁ గలవిశేషప్రకారంబుల నుపసంహరించు నద్దేవుండు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధాత్మకంబులగు చతుర్విధదివ్యస్వరూపంబులు గలిగి జగద్భరణం బాచరించుచు నిట్లులీలాజన్మంబులం బొందిక్రీడసలుపుననికృష్ణునిం జూపి యీభూతేశ్వరు మానుషసామాన్యదృష్టిం జూచుట యజ్ఞానంబు గృష్ణుండు భక్తపరతంత్రతం జేసి యుత్కృష్టచరితుల యారాధనంబునకు భాజనంబయి భోగమోక్షంబులు గరుణామయకటాక్షంబుల నొసంగుననినం బ్రీతుండై భీష్మునకుం బ్రణమిల్లి యుధిష్ఠిరుండు.

207. క. ము[1]నిజనవినుతచరిత్రా
మనుజుం డెవ్వనిఁ దలంచి మహనీయనిరం
జనసిద్ధిఁ బొందఁ[2]గనునే
యనువు దలఁపు నలవరించునని యడుగుటయున్.

-:భీష్ముఁడు ధర్మజునకు విష్ణుమంత్ర ప్రభావంబు తెలుం గెఱింగించుట:-

సం. 12-200-3

208. వ. ఆధర్మతనయుతోడ నద్దేవవ్రతుండిట్లను నారదునిచేత వినినతెఱంగు వివరించెద నాకర్ణింపుము.

---

208. 1. భూత - డ. వీ. 2. వలచిన - కొన్ని ప్రతులు.

207. 1. ఇచ్చట ధర్మరాజు ప్రశ్నయు, దానికి సమాధానరూపమైన విష్ణుస్తవ ప్రశంసయు భండార్కరుప్రతి లోను చిత్రశాలాప్రతిలోను చేర్పబడలేదు. భండార్కరుప్రతియందు శాంతిపర్వము 202వ అధ్యాయము నకును, 203వ అధ్యాయము నకును నడుమ ఒక ప్రక్షిప్త భాగము కలదని చెప్పబడినది. ఈభాగము శాంతిపర్వము చివర అనుబంధములో '17B' అనుబంధముగా ఈయ బడినది. (చూ.పుట 2027) ఈయధ్యాయము యొక్క ఆరంభమిట్లున్నది "పితామహ మహాప్రాజ్ఞ! సర్వశాస్త్ర విశారద! ప్రయాణ కాలేకిమ్ జాప్యం మోక్షిభిస్తత్వ చింతకైః! కిమను స్మరన్ కురుశ్రేష్ఠ మరణే పర్యుపస్థితే! ఇత్యాది. ఈప్రక్షిప్తభాగము పి పి. యస్ శాస్త్రి ప్రతియందు శాంతి 195, 196 అధ్యాయములుగా ఈయబడినది. 2. దగునేయనువున - శ. ష. మున్నగు కొన్ని ప్రతులు.

209. తే. పరము నతురు విష్ణునిఁ బ్రస్తుతించి
నారదమునీంద్రుఁ డంజలి నమితమైన
మస్తకముఁ జేర్చి భక్తిసమగ్రచిత్త
వృత్తి నల్లన యిట్లని విన్నవించె.

210. క. దేవా మోక్షార్థిజనము
లేవెరవున నిన్నుఁ దలఁతు రేజప్యము సం
భావింతురు నాకానతి
యీవే భక్తపరతంత్ర యేర్పడఁ గరుణన్.

211. తే. అనిన నద్దేవమునిపలు కాదరించి
వరదుఁ డగు విష్ణుఁ డిట్లనుఁ బరమభక్తి
నిర్మలశ్రద్ధ యింద్రియనిగ్రహంబు
మన్మయధ్యానమునకు నమాత్యకోటి.

212 క. విను వీతకల్మషున కవి
పనుపడుఁ గల్మషములెల్లఁ బాపఁగ నామె
చ్చిన యట్టి పరమసాధన
మనుస్మృతి జపించునది నియతిమెయి దానిన్.

213. తే. ప్రణవపూర్వక మగునమఃపదము పొంత
షడ్గుణైశ్వర్యవాచకసర్వవసన
నిర్వచనశబ్దములు గ్రమనిష్ఠమెయిఁ జ
తుర్థిఁ గూర్పంగ మంత్రంబు తోఁచు[1] బెరసి.

214. క. తొలితొలి యిమ్మంత్రము ని
శ్చలమానసుఁడై జపించి జపియింపంగా
వలయు ననుస్మృతి దానం
గలుగుఁ జతుర్వర్గసాధకత పురుషునకున్.

215. క. అని మఱియు దయ ననుస్మృతి
యనుపేరం గలుగుదాని నమ్మునిపతి కి

---

213. 1. బలసి, వెలసి, మెఱసి - అని పాఠములు.

ట్లనిచెప్పె నచ్యుతుఁడు నిజ
మనఃప్రియంబైన యట్టి మహితస్తవమున్.

216. సీ. అవ్యక్తు శాశ్వతు నఖిలప్ర[1]భవభూమి
భక్తవత్సలు విష్ణుఁ బరమపురుషు
నతియుఁ బ్రాంజలియై యాశ్రయించెదఁ
బుండరీకాక్షుని భువనసాక్షి
నిత్యుఁ బురాణు వర్ణించెదఁ బరు సహ
స్రాక్షునక్షరుని లో[2]కైకనాథు
భవ్యుఁగొల్చెద భూతభ[3]వ్యభవత్ప్రభు
సర్వతోముఖు భూతసంప్రవర్తి
ఆ. నమృతు నచ్యుతుని ననంతు హృషీకేశు
రవిసహస్రనిభు హిరణ్యగర్భు
నబ్జనాభు [4]సత్యు నాద్యంతరహితు భూ
గర్భుఁబ్రభువు భక్తిగమ్యుఁ దలఁతు.

217. తే. అచలు సూక్ష్మ[1]వరేణ్యు సహస్రశీర్షు
నభయకారి [2]సశీర్షు నారాయణుని స
నాతనుని యోగమూర్తి లోకాతిరిక్తు
ధ్రువుని నీశ్వరు హరి భక్తితోడఁ [3]గొలుతు.

218. క. [1]ఎవ్వఁడు సచరాచరగురుఁ
డెవ్వని నాభీసరోజమీనె విధాతన్
నివ్వటిలు జగములన్నియు
నెవ్వనిచే నమ్ముకుందు నెప్పుడుఁ గొలుతున్.

219. తే. స్థావరములు జంగమములు ధాతలోను
గాఁగఁ బ్రళయంబు నొందినకాలమునను

---

216. భవునీశు - ల. 2. లోకాధినాథు - పెక్కు ప్రతులు. 3. భవ్యు జగత్ప్రభు - మ. వీ. శ. ష స. 4. నిత్యు - ల.

217. 1. శరణ్యు - మ. స. 2. నశీర్షు - అ. గ. ట. డ. ణ. న. మ. ల. వీ. 3. దలతు - ఐ. ఔ. ల.

218. 1. ఎవ్వండు చరాచర - వీ స; ఎవ్వండు పరావర - స.

నిలుచు నెవ్వఁ డొకండ యానిత్యసత్య
లలితు శార్ఙ్గి [1]బ్రపన్నుఁగాఁ గొలుతు నియతి.

220. క. కాలముఁ బర్జన్యుండును
నేలయు సస్యంబుఁ గ్రియయు నిష్క్రియయును ధ
ర్మాలోకమునై మహిమ
న్లీల సలుపు వాసుదేవునిం బ్రణుతింతున్.

221. క. అనలునకు రవి[1]కిని శశాం
కునకును గ్రహతారకములకును దేజం బె
వ్వనివలన నావహిల్లెడు
ననుపాధిక తేజుఁగొల్తు నవ్విశ్వాత్మున్.

222. తే. [1]నాలుగింటను వెండియు నాలుగింట
రెంటనై దింట మఱియును రెంటవేల్చి
యజ్ఞశీలు రారాధించు[2]నట్టివిష్ణుఁ
డిష్టదాయి ప్రసన్నుఁడ[3]య్యెడును నాకు

223. ఆ. యజ్ఞధరుఁడు పంచయజ్ఞుండు లక్ష్మికి
నునికిపట్టు యోగమునకు నెలవు
సర్వమునకు నిష్టసదనంబు గానొప్పు
వాని నాశ్రయింతు వరదుఁ బరము.

---

219. 1. ప్రసన్న - అ. బ. మ. వా (1988) సూ.

221. 1. శశాంకులకును గ్రహగణ తారక - మ.

222. 1. ఇచ్చట మూలము "చతుర్భిశ్చ చతుర్భిశ్చ ద్వాభ్యామ్ పంచభిరేవచ/ హూయతే చ పునర్ద్వాభ్యాం సమే విష్ణుః ప్రసీదతు" 'మ' ప్రతి అనగా నేలటూరి పార్థసారథి అయ్యంగారి 'ఆమ్నాయ కళానిధి' వ్యాఖ్యయందు ఈపదార్థమిట్లు వివరింపబడినది. 'ఆశ్రావయ' 'అస్తు శ్రౌషట్' అను మంత్రములు రెండును నాల్గేసి అక్షరములు కలవి. 'యేయజామహే' అనునది ఐదు అక్షరములు కలది. 'వషట్' అనునది రెండు వర్ణములు కలది. ఈయైదు మంత్రములును గూడి పదియేడక్షరములు గలిగి యజ్ఞములందు విష్ణుదేవుని తృప్తుని చేయుచున్నవి. 2. తురట్టి విష్ణు - గ. మ. ల. వీ. శ. ష. స. 3. డయ్యెడమ మాకు - ఘ. ట. ణ. న. ప.

224. క. అగమనుని[1]ం బాంథు నఖిల
జగద్భరణపరు న[2]మూర్తి సాగర[3]నిభబో
ధగరిష్ఠుఁ బంచకాల
జ్ఞు గుణాత్మకు నిర్గుణత్వశోభితుఁ గొలుతున్.

225. క. వ్యక్తమునకుఁ బ్రభవం బ
వ్యక్తం బాతత్త్వమునకు నవుల యనువచో
యుక్తికిఁ బరాయణంబగు
భక్తపరాధీను భవ్యభావ్యు నుతింతున్.

226. క. జ్ఞానధ్యానపరాయణు
లైన మహాత్ములు జితేంద్రియత్వమహితు లె
వ్వానిం బొందిన మరలరు
వాని [1]శరణుఁజొచ్చి బ్రదుకువాఁడ సుకృతినై.

227. క. లోకం బంతయు నెవ్వం
డేకాంశంబునన నిర్వహించుచు నగ్రా
హ్యాకారుండై వెలుఁగు ద
యాకరు నప్పద్మనాభు నభివర్ణింతున్.

228. వే. అయిదుదెఱఁగులఁ బ్రకృతిఁ బంచాననముల
లనుభవించు క్షేత్రజ్ఞుసత్త్వాదిగుణచ
యంబు లీల భుజించు మహత్త్వకలితు
సంశ్రయింతు మదాత్మ[1]ప్రసక్తిఁగోరి.

229. క. మతిగలసాంఖ్యులు యోగా
న్వితులు నగుమహాత్ము లెవ్వనిం గని పునరా
గతిలేని సుగతివడయుదు
రతర్క్యవైభవునిఁ దలఁతు నప్పరమాత్మున్.

---

224. 1. నబోధ్యుని - అ. ఉ. మ. ల. వీ. స; నిగమనుతు, బోధ్యుని నఖిల - శ.
2. మూర్తి సంగరుని ప్రబోధ - బ. 3. రునిఁ బ్రబోధ - మ. వీ. శ. ష.
226. 1. మరుగు (మరువు) సొచ్చి - ఊ. ఐ.
228. 1. ప్రశాంతి గోరి - మ. వీ. శ. ష. స; ప్రశస్తి గోరి - కొన్ని ప్రతులు.

230. క. ఇనునడుమ వెలుంగుచు సో
మునిమధ్యమునం జలత్వముం బొందనిని
ల్పున వెలయుదీప్తి యగు వా
ని నిరంజను నంతరాత్ము[1]నిం బాటింతున్.

231. క. సోమార్కాగ్నిమయముఁ దా
రామయమును నిత్యసుస్థిరంబును నగుతే
జోమయతత్త్వము నాత్మా
రామత్వంబున నిరంతరంబును జూతున్.

232. క. గుణములకు నాదియై ని
ర్గుణమ్ములకు నాద్యుఁడగు [1]నరూపుని లక్ష్మీ
ప్రణయ[2]వరునజునిసూతుమ్మనిఁ
బ్రణుతింతుఁ బ్రసన్నుఁ[3]గాఁ బరము సర్వగతున్.

233. క. కలయంగ నెలయెడలుం
దలలును లోచనములును వదనములు నగుని
ర్మలు నిర్వికారు నిన్నుం
గొలిచెద సత్త్వైకసాక్షి గోవింద హరీ

234. క. నినునెఱుఁగకున్న సంసా
రనిమగ్నత [1]వోదు గోచరము గావు మనం
బునకు నఖిలేంద్రియములకు
నను నేమనువాఁడ నింక నారాయణుఁడా.

235. క. రోషముఁ గామము రాగ
ద్వేషములును లేకభక్తి తిరమై యేకా

---

230. 1. నింబ్రణు తింతున్ - అ.

232. 1. స్వరూపుని - బ. మ. పీ. స. 2. పదునజుని - గ. ణ. ఆ. 3. గాగఁబరు సర్వగతున్ - స

234. 1. పొందు - పీ. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు.

[1]శ్లేషిణిగాఁ గొలుతు రవి
శ్లేషమనోనిలయవృత్తి సిద్ధులు నిన్నున్.

236. క. ఫలములు గోరక కర్మం
బులు నడపుచు వాని విమలబోధాగ్ని[1]హతిం
బొలియించుచు నిర్ద్వంద్వత
నెలకొను నే[2]కాంతిజనులు నినుఁ గంద్రు హరీ.

237. క. దేహస్థు నదేహు నఖిల
దేహిసముఁ నిన్నుభక్తిఁ దెలుతురు దురిత
వ్యూహమ్ముఁ బుణ్యచయమున
మోహత నిరసించు యోగిముఖ్యులు కృష్ణా.

238. చ. ప్రకృతియు బుద్ధ్యహంకృతులు భావము భూతచయంబు నింద్రియ
ప్రకరముఁ గేశవా భవదుపాశ్రయభా[1]సితవర్తనంబు లా
సకలమునందు నీవును బ్రసన్నత నిల్తవి నీకు నీవు వా
నికి నిలువంగఁ బట్టగుట నిక్కముగా నిటులై వెలుంగవే.

239. క. ఏకత్వం [1]బన్యత్వమ
నేకత్వము గలుగు నీమహిమచందం బా
లోకింప నిపుణు లగు సు
శ్లోకులకుం బరమపదము సులభము శార్ఙ్గీ.

240. తే. అచరములును జరంబులు నై నభూత
సముదయంబులు మణులు సూత్రమున నున్న
కరణి నీయంద యున్నవి గాన సమత
నేకభక్తినేఁ గోరెద నిమ్ము దేవ.

---

235. 1. శ్లేషునిగా గొలుతు - అ. ఐ. వీ. ష; శ్లేషా నిరతిగ గొలుతు విశేషమనో - ఒ. ఘ. ట.

236. 1. వడిన్ - కొన్ని ప్రతులు. 2. కాంతజనులు - ఒ. వీ.

238. 1. భాషిత - అ. ఒ. బ; భావిత - వా.

239. 1. బవ్యక్త మనేకత్వము - అ. మ. శ. ష; బమృత్వ మనేక - స; బమృతత్వ మనేక - ణ.

141. క. హేతురహితుఁడ[1]వు కర్తవు
భూతస్రష్టవు సమస్తభోక్తవ తత్త్వం
బై తత్త్వమునగుదు జగ
న్నేతవు కూటస్థుఁడవును నీవ ముకుందా.

242. సీ. ద్వేష్యంబుఁ బ్రియ మనువేర్పాటు లేదు భూ
తములయందెల్లను సముఁడ[1]నాకు
భూతసంయోగంబు బుద్ధ్యహంకారయు
క్తియు [2]గుణత్రయసంగతియునులేవు
ప్రారంభణంబు ధర్మాధర్మములు నింద్రి
యములపొందు విషయాభిరతియుఁ
బరిహృతంబులు జరామరణమోక్షార్థినై
శరణంబువేఁడెదఁ గరుణనాదు
తే. ఘ్రాణజిహ్వాలు మహి నుదకమున దృక్కు
త్వక్కు దేజంబునందును వాయువునను
శ్రోత్ర మాకాశమునఁ గ్రమసూత్రితముగఁ
బొందఁజేసి గోవింద యానంద మిమ్ము.

243. సీ. ఇలజలంబుల జలంబులు శిఖిశిఖి వాయు
వునవాయు వంబరంబునను నంబ
రంబు చిత్తంబునఁ జిత్తం బహంకృతి నహం
కృతి బుద్ధిఁదగ నొదిగించి యింత
వట్టునుగూడ నవ్యక్తంబుఁజేర్చి య
వ్యక్తంబు నిజభంగియైనఁ ద్రిగుణ
సామ్యవ్యవస్థితి సడిసన్నఁ గారణ
భూతతన్మాత్రలు పొదువకుండఁ
తే. దొలఁగఁ బెట్టుట దొరకొనవలయు దానఁ
బరమ[1]మున కేవలము నగుపదముగలిగి

---

241. 1. వకర్తవు - వా. మున్నగు ప్రతులు.
242. 1. డునాగ - మ. వీ. శ. ష. స; ముడవీవు - అ. ల. 2. గుణాశ్రయ - అ.
243. 1. మును గేవలము - ఘ. ట. డ. ణ. బ. వీ. శ; ముగేవలమును నగు - మ. ష.

యేన నీవను నైక్యంపుటెఱుక [2]వొడముఁ
గాత గమనాగమనములు గ్రాఁగిపోవ.

244. క. హరియం దేనును నాయం
దరయంగా హరియుఁ గలము హరి నాకును నా
హరికేను [1]ననశ్వరులము
హరి[2]ప్రసాదోదయము మహత్తర మహిమన్.

245. తే. బుద్ధియు ప్రాణమును నిన్నుఁబొరయఁ జేయఁ
జాలు భక్తి నాకొసఁగుము జలధిశయన
పూర్వకర్మఫలంబులు పొందుఁగాక
యవి ఋణంబులు గడతేఱుటై సుఖంతు.

246. తే. నిన్ను నెప్పుడుఁ దలఁచెద నన్ను నీవు
వత్సలుఁడ వయి వీఁడు నా వాఁ డనంగ
వలయుఁ జుమ్మయ్య మఱవక వాసుదేవ
దేవదేవ మునీశ్వరభావనీయ.

247. క. తనుఁ దనయంద నిలిపి పే
రనువున బుద్ధి[1]కడ వెలుఁగు నచ్యుతుని సనా
తను నగ్రాహ్యునిఁ జిన్మయు
ననుస్మరించునది యపునరావృత్తికినై.

248. క. పరమాత్ముని నారాయణుఁ
జిరంతనుని భక్తకేముషీనిష్ఠాస్వీ
కరణైకాయనుని నమ
స్కరణంబునఁ దలఁతు నతుల షడ్విధభూతిన్.

249. తే. అని జపించి సర్వావస్థలందు ననువి
శిష్టభక్తి ననుస్మరించిన యతండు

---

2. గలదు గాక - ఒ. ఔ. గ. ఘ. ట.

244. 1. నధీశ్వరులము - వీ. స; నునశ్వరులము - ట. డ. న. బ. మ. 2. సత్కరుణాతిశయ మహత్తర మహిమన్ - అ

247. 1. కట వెలుగు - గ. ఘ. మ. వీ. శ. ష.

సకలపాపంబులను బాసి శాంతినొంది
యవ్యయానందపదమున నతిశయిల్లు.

250. తే. వైష్ణవియుఁ గల్మషవ్రజధ్వంసినియును
నైన యీయనుస్మృతి ప్రాజ్ఞుఁడైన నజ్ఞుఁ
డైన నెవ్వాఁడు పఠియించు యజ్ఞదాన
సమయములవాఁడు తత్ఫలశతము వడయు.

251. క. సురపితృపూజలఁ బావక
పరిచర్యలయందు నన్ను భక్తిఁ దలఁచుచుం
బరమనియతి నివ్వాక్యో
త్కరముఁ బఠించిన యతండు గనుఁ బుణ్యగతిన్.

252. క. వినుపించునది యనుస్మృతి
నను భక్తిం గొలుచు బహుజనముల కమావా
స్యనుబున్నమ [1]బారసిని స
వినయంబుగ దాననెల్ల విభవముఁ గలుగున్.

253. క. జనము లనుస్మృతిఁ జదువఁగ
విని మ్రొక్కిన యంత్యజునకు విశ్రుతగతి గ
ల్గు ననిన స[1]ద్భక్తిజపిం
చిన యుత్తమజాతిజునకుఁ జెప్పఁగ నేలా.

254. ఆ. అఖిలకర్మఫలము [1]నంతవంతంబు మ
ద్భక్తులకు ననంతప[2]దముగలుగు
నట్టు లగుటఁ దలఁపు మమరమునీంద్ర ని
న్నది మదీయ పదమహార్థిఁ జేయు.

---

252. 1. ద్వాదశి - ఒ. ఖ గ. ట మ. శ. ష.

253. 1. భక్తి బఠించిన - ఔ. ట. బ. మ. శ. ష.

254. 1. లంత రంతరము, లంత రాంతరము - అని పాఠములు. నర్థవంతంబు - బ.
2. ఫలము - ఒ. ఔ. ఖ గ. ట. డ. ల.

255. క. జ్ఞానము గేవలకృప న
జ్ఞానికి నుపదేశవిధిఁ [1]బ్రజనితము సేయం
గా నది సకలధరిత్రీ
దానంబునకంటె నధికతరఫలదమగున్.

256. క. కావున నీకేఁజెప్పిన
యీవిధమంతయును శుద్ధహృదయులకుఁ [1]గృపా
శ్రీవెలయఁజెప్పుమీ పు
ణ్యావహశీలురకు సులభమగు సర్వంబున్.

257. తే. అశ్వమేధసహస్రంబు లాచరించి
పడయ రాని మహోన్నతపదము నస్మ
దీయ భక్తిరసైకపరాయణుండు
వడయనేర్చు సుకరముగ బ్రహ్మపుత్త్రి.

258. సీ. అనిచెప్పె నిట్టు లయ్యనిమిషమునిపతి
యడుగంగ శంభుఁ డెయ్యదిసమాద
రంబున నెఱిఁగించె రాజవంశోత్తమ
తెల్లంబుగానది యెల నీకుఁ
జెప్పితి నేకాగ్రచిత్తుండవై పర
మాత్మ నన్నారదునట్ల భక్తి
సంభృతశ్రద్ధానుషంగతాత్పర్యంబు
తో దలఁపుము కృతార్థుండవగుదు
తే. పరమవ[1]రదరహస్యానుభావపూజ్య
మానమూర్తి యనుస్మృతి దీని జపము
బుద్ధిఁ బెనుచు దుఃఖంబులఁబోవఁద్రోచు
బంధములఁబాపు నిత్యశుభంబు నొసఁగు.

---

255. 1. బ్రకాశము సేయం - అ. క. - 3 - 57 అప్పకవి దీనిని 'విశేషవళికి' ఉదాహరణముగ నిచ్చియున్నాడు. మేము చూచిన ప్రతులలో. అప్పకవి పాఠము కానరాలేదు.

256. 1. గృపన్ - ట. మ. వీ. శ. ష.

258. 1. ధర్మ రహస్యాను - బ. మ. వీ. శ. ష. స.

259. క. అని భీష్ముం డుపదేశిం
చిన విని యానందభరితచిత్తుండై పాం
డున్నృపాత్మజుఁ డప్పుణ్యా
త్మునకుం బ్రణమిల్లె వినయమునఁ దనువొప్పన్.

260. వ. ఇట్లు ప్రణామంబు సేసి యాధరణీవరుండు కురుపితామహుతో మోక్షమార్గ బోధనప్ర[1]పంచం బుపదేశింపవే యని యడిగిన నతండు వా[2]ర్ష్ణేయాధ్యాత్మం బనునితిహాసంబుగల దాతంత్రంబు నీ[3]యడిగినది యై యుండు నని పలికి వినుము వార్ష్ణేయనామధేయుం డగువాఁడు.

-: *భీష్ముండు ధర్మజున కధ్యాత్మ విద్యాప్రకారం బెఱిగించుట* :-

సం. 12-203-1,2

261. క. మానిత ముని యొకఁడు సుఖా
సీనుండై యున్న నతనిశిష్యుఁడు వినయం
బూని నిలిచి మోక్షముతెరు
వానతి యీవే దయామయా నాకనుచున్.

262. వ. పాదములకుం బ్రణమిల్లినఁ బ్రబోధమహితాత్ముండగు నమ్మహాత్ముండు.

263. ఆ. భక్తిగలవు నాకుఁ బ్రజ్ఞానఘనుఁడ వ
[1]ట్లగుట నీవు యోగ్యుఁడవు కుమార
సదుపదేశమునకు సమవధానుండవై
వినుము నాదువాక్యవృత్తి తెఱఁగు.

264. వ. అని పలికి యిట్లనియె.

265. తే. కాలచక్రంబు నిరవధికంబు దీన
సర్గములుఁ బ్రళయంబులుఁ జనుచు నుండుఁ

---

260. 1. కారంబు - కొన్ని ప్రతులు. 2. వార్ష్ణేయాధ్యాత్మంబను - శ. ష. మున్నగు పెక్కు ప్రతులు. మూలము నందు 'వార్ష్ణేయ' అనియే కలదు. "తదిదం బ్రహ్మ వార్ష్ణేయ మితిహాసం శృణుష్వయే" !2 - 382 - 11. 3. యభిప్రాయంబు నకు నుదాహరణం బగునని పలికి యిట్లనియె - మ. వీ. శ. ష.

263. 1. వట్లవుట - వా; వట్లగుట - పెక్కు ప్రతులు.

ప్రళయమునఁ బరమాత్ముఁడు ప్రకృతిఁబొంది
యఖిలమును సృజియించుఁ గల్పాదియందు.

266. తే. భూతజాలంబులతో మునిపుంగవులును
దోఁచి మును ప్రళయంబునఁ [1]దోఁపడంగి
చనిన సర్వవేదంబులు శాస్త్రములును
బడ సిరద్దేవు దివ్యానుభావమునను.

267. క. న్యాయాద్యనేకతంత్రము
లాయంచితమతులొనర్చి యఖిలజనాను
ష్ఠేయాచారముఁ బరి
జ్ఞేయములుగ విశదభంగిఁ జేసిరి పుత్రా.

268. క. అవి వినఁగ నెఱుఁగఁజేయను
నవుఁ బరమబ్రహ్మబోధ మమరులకు ముని
ప్రవరులకును దుర్లభమ
య్యవగతము జనార్దనునక యలవడి యుండున్.

269. ఆ. సకలదుఃఖభేషజం బగున త్తెరు
వప్పురాణపురుషు నగ్గలంపుఁ
గరుణ నతనివలనఁ గనిరి మునీంద్రులు
గ్రమముతోడ నర్హ్యగమ్య మయ్యె.

270. క. చైతన్యశక్తిఁ బురుషస
మేతత్వవిశేషమున వహించుఁ బ్రకృతిత
జ్జాతయగును బుద్ధి తదు
ద్భూత మహంకార మదియుఁ బొరయుం జిత్తున్.

271. క. కలిగె విను మహంకారము
వలన నభము దానఁజేసి వాయువు గ్రమసం
కలితజనములఁ దేజము
జలము నిలయుఁ దత్త[1]దాత్తజన్యత్వమునన్.

---

266. 1. దోప కడగి - కొన్ని ప్రతులు.

271. 1. దాత్మ జన్మత్వమునన్ - మ. శ. ప; దాప్త జన్యత్వమునన్ - పెక్కు ప్రతులు.

272. వ. బుద్ధికి మహత్తను తత్త్వనిర్దేశంబునుం గలిగి యుండు.

273. క. వికృతులు మహదాదిక స
ప్తక ముభయవిధేంద్రియములు పదియు విషయ పం
చకమును మనసును గూడఁగ
వికారషోడశక మిది విపేకాభ్యర్థి.

274. క. ఈసర్వము దేహత్వా
భాసిత మిది దేహి యైన పరమాత్ముని వి
న్యాసమునకుఁ గా నొదవి యు
పాసించుం [1]గరుణరూపమై యాకర్తన్.

275. తే. పుత్ర వినుము నవద్వారపుణ్యపురము
నంద[1]చింత్యసంవ్యాపకుఁడై [2]శయించు
నీసమస్తభావంబుల నెనసి యట్టు
లగుటఁ బురుషుండు నాఁజను నవ్విభుండు.

276. క. అమరుం డవ్యయుఁ డజరుం
డమేయుఁ డమలస్వభావుఁ డప్పురుషుఁడు దే
హమున మహీజమునం దన
ల మున్నగతి నుండు మథనలక్ష్యం డగుచున్.

277. ఆ. వినుము యోగమథనమునఁ దోఁచు నత్తేజ
మది ప్రబోధసాంద్ర మఖిలభూత
గణసమాశ్రయంబు గావున శ్రవణద
ర్శనముఖక్రియాకరంబు [1]దాన.

---

274. 1. కరణ రూపమై - వీ శ. ష. మరి కొన్ని ప్రతులు. ఇచ్చట మూలము "దేహి షుజ్ఞాన కర్తారమ్ ఉపాసీన ముపాసతే" చిత్రశాలాప్రతి. 12 - 233 - 10. దేహి యైన పరమాత్మ నుపాసించు ననుటచే 'కరణ' శబ్దమే యుక్తముగానున్నది.

275. 1. చిన్మయ వ్యాపకుడై - ల; నిత్యత వ్యాపకుండై - బ. చింత్యకవ్యాప కుండై - కొన్ని ప్రతులు. 2. చరించు - కొన్ని ప్రతులు.

277. 1. తాన - వీ.

278. క. భూతము లవ్యక్తంబున
జాతములగు నంద పెరుఁగు సమయుఁ దదీయ
స్వీతత్వమునన పురుషుం
డేతద్విధసాక్షితాసమిద్ధుఁడు వత్సా.

-: భీష్ముఁడు ధర్మజునకుఁ గాలచక్రప్రభావం బెఱింగించుట :-

సం. 12-204-7,8

279. ఆ. [1]వ్యక్తసప్తధార మవ్యక్తనాభంబు
షోడశకవికార సుపరిమండ
లంబు ధ్రువమధిష్ఠితం బాత్మచేతఁ జ
క్రంబు దిరుగుచుండుఁ గాలవశత.

280. క. ఈచక్రంబున సకలచ
రాచరమయమైన లోక మవశానిష్ఠా
గోచరమై చరియించుట
సూచికొనఁ వలయుఁ దత్త్వశోధనదృష్టిన్.

281. తే. పొందు సత్త్వరజస్తమంబులు నిశుద్ధు
నంతరాత్ముఁ బాంసువ్రాత మనిలుఁ బెందు
నట్లు సద్వివేకమునఁ దదనంతరంబు
బుధుఁడు గాంచి యగ్గుణములఁ బొరయకుండు.

282. క. వేదాంతవిదుఁడు దుర్లభుఁ
డాదరము ప్రవృత్తి లక్షణాన్విత మగు ధ
ర్మోదయ మంద కలుగునది
లేదరయ నివృత్తి సౌఖ్యలీనత్వమునన్.

---

279. 1. అవ్యక్త నాభమ్ వ్యక్తారం వికారపరిమండలం క్షేత్రజ్ఞాధిష్ఠితం చక్రం స్నిగ్ధాక్షం వర్తతే ధ్రువమ్ - చిత్రశాలాప్రతి. 12 - 211 - 8. ఇది బ్రౌను ప్రతియందు ఉద్ధృతమైనది.

283. క. ఆర్యులుఁ బ్రవృత్తిలక్షణ
కార్యంబులచేఁతఁ జేసి గ్రాహ్యము నగు త
ద్ధుర్యత్వమందు విడువ ర
నార్యములగు మదనమదభయక్రోధాదుల్.

284. తే. వినుము దేహాభిమానికి వీనినెల్లఁ
[1]దొఱఁగ దొరకొన దెంత శాంతునకు నైనఁ
గాన యేమిట దేహాభిమానమెడలు
నట్టి చూపభ్యసించు వేదాంతవిదుఁడు.

285. ఆ. అడవిసొచ్చి యంతకంతకు నవులకు
నతికుతూహలమున నరిగి యరిగి
చూచుచుండునట్లు సూవె సంసారకా
ననమునందుఁ దిరుగు జనులనడవు.

286. క. విను తెవు లుడుపఁగ భేషజ
మునకుం దలకొనిన చందమున మది సత్యం
బును శౌచము శమమును దమ
మును నెలకొలుపంగవలయు మోహచ్యుతికిన్.

287. తే. భూమి మొదలుగఁ గలభూతములకు నింద్రి
యముల కన్నింటికిని సత్త్వ మాదియైన
గుణములకు నెల్లజగములకును దదీశ్వ
రునకు నరయ నహంకార మునికిపట్టు.

288. తే. స్మృతియు సంప్రీతియును బ్రసన్నతయు మఱియు
నీదృశములగు సత్త్వగుణోదితములు
రాగలోభరోషాదులు రాజసములు
దర్పశోక ప్రముఖములు తామసములు.

289. క. జ్ఞానమునకు [1]నగ్గుణసం
తానం బడ్డంబుగాన తత్ప్రతిహతికై

---

284. 1. దొరఁగ – పెక్కు ప్రతులు. (సాధు రేఫము తోడి రూపము)
289. 1. సద్గుణ – వా. (1969).

పూని మును సాత్త్వికమునను
మానస[2]మాన్పంగవలయు మహనీయధృతిన్.

290. క. వినుసాత్త్వికములు మది నెల
కొని రాజసతామసములకును [1]విగతత్వం
బొనరించుఁ బదంబడి[2] స
త్వనిరూఢత బోధసంపదకు హేతువగున్.

291. తే. క్రియ లహంకారమునఁ గల్గుఁ గ్రియలవలన
దేహసంబంధ మెడలక తిరుగవలయు
జన్మపర్యాయములయందు జన్మమనఁగ
మిళిత నవశుక్లశోణిత కలితవృత్తి.

292. ఆ. మూత్రమునఁ బురీషమున నూనుచును గర్భ
మునఁ బ్రవర్ధనమ్ముఁ బొంది వెడలి
సంతతాను[1]బంధసంసారదుఃఖ ని
ర్మగ్నుఁ డగుచు నుండు మానవుండు.

293. క. ఇంతకు మూలము దృష్ణా
తంతులతయ వత్స వినుము దానికి నడరం
గాంతాజనంబు దొలుప్రాఁ
కింత యెఱిఁగి తృష్ణ దొఱఁగు టిచ్చు విముక్తిన్.

294. క. జ్ఞానాజ్ఞానంబులకుం
దాన యుపాశ్రయము బుద్ధి తత్త్వాహంకా
రానూనలక్షణాఢ్యం
బైనయెఱుక దాని జీవుఁడని చెప్పు శ్రుతుల్.

295. ఆ. అతఁడు కాలకలితమైన కర్మమున సం
సారవర్తనంబు సలుపుచుండు

---

2. ముంపంగ - వీ; మూదంగ శ ష. మున్నగు పెక్కు ప్రతులు.

290 1. వినతత్వం - వా. 2. తత్వ నిరూఢత - కొన్ని ప్రతులు.

292 1. బద్ధ బోధ - అని పాఠములు.

స్వప్నసం[1]ప్రవృత్తి సలిపెడు నరుమాడ్కి
నింద్రియములతోడ నెనయ బెరసి.

296. క. రాగపరిలిప్తమానస
యోగంబున నింద్రియంబు లుల్లసితములై
భోగు లగుట యుడిపిన నప
రాగత సంసారదుర్విరామము సేయున్.

297. క. పురుషు లఖిలభూతములను
బురుషులలో భూమిసురులు భూమిసురుల యం
దరయంగ మంత్ర[1]వేదులు
వరు లధికులు బోధయుతులు వారలకంటెన్.

298. క. జ్ఞానంబు దృష్టినరునకుఁ
గాన నయనహీను నడపుకరణి యగుటఁ బ్ర
జ్ఞానవిహీనుని నడవడి
దీని నెఱుఁగవలయు నెఱుక దెచ్చి కొనంగన్.

299. క. క్షమయును సత్యంబును శౌ
చమును సుధర్మములు బ్రహ్మచర్యం బత్యు
త్తమధర్మము వానికిఁ జి
త్తమునలవఱుపంగవలయు ధైర్యముపేర్మిన్.

300. క. పరిహాసము భాషణమును
నిరీక్షణము లోనుగాఁగ నింద్యంబులు సుం
దరులయెడ దీని కేమని
చోరఁ దగ దస్థైన మనసు సొత్తురు సుదతుల్.

301. క. విను మాంసాస్థిమయం బని
వనితాంగము సద్వివేకవైభవమునఁ గాం

---

295. 1. ప్రయుక్తి - ఈ. ఔ. ఖ. ఘ; ప్రవృద్ధి - అ. గ.

297. 1. సాధకవరు - అ.

చిన నందు మది దగుల దా
పనికిని నాడీవిశుద్ధిప్రాపగుఁ బుత్రా.

302. క. శారీరస్థితికిఁ బ్రథమ
కారణమైయుండు నాడికాదశకము సం
చారికలగు నింద్రియముల
కారయ నాడికలు మఱియు నై దమలమతీ.

303. తే. స్థూలభంగులు పదియును సూక్ష్మభంగు
లై దు నివి వీనికంటె నత్యంత సూక్ష్మ
భంగి హృదయంబు నడుమగాఁ బరగియున్న
నాడి యది సర్వగతయగుఁ జూడఁజూడ.

304. క. ఆచూపు మరిగి చిత్తం
బేచవికిం [1]బోదు పోయెనేని మరలుపఁ
గోచరమగు వెలిచవులం
బాచిన లోచవిన నిలిచి పరమాత్మఁ గనున్.

305. క. ఆవిధము శుక్లగతిగను
భావమునకుఁ గాని పట్టువడదు వినుము శు
క్లావేశము సంకల్పజ
మావాసము శుక్లమునకు నఖిలాంగకముల్

306. క. అరయఁగ సంస్పర్శమునన
తిరుగుడువడు శుక్లమనుట తెఱఁగే సంక
ల్ప[1]రతిం గలదే [2]చోఁకెడఁ
జరింప కుండంగవలయు సంకల్పంబుల్.

307. తే. అత్రిముని యింద్రదైవత్య మని జనులకు
దెలిపె నది కారణముగ నింద్రియ మనంగ
బరగు జూవె నృబీజంబు పరమమెల్ల
ధాతువుల కది వినుపుత్ర దానివిధము.

---

304. 1. జొరదు చొచ్చె నేని - క. ఖ. గ. ఘ. ట. డ. ప. వీ. స.

306. 1. రతిగలదె సోకెడలం - వీ. స. 2. సోకిన - బ. మ. ల. శ. ష.

308. ఆ. శుక్లమునకు మనసు సూక్ష్మరూపము మనో
బలము నిల్వరింపఁ బక్వబుద్ధి
యోపుఁ [1]దరుణవృద్ధు లోప రజ్ఞానదా
ర్బల్యమూఢ వికల భావులగుట.

309. క. కావున శుక్లస్థితికిం
గావించిన యట్టి పుణ్యకర్మము లగు స
త్సేవిత యమనియమాదుల
త్రోవ [1]సొరఁగవలయు విషయ దురాత్మకుఁడై.

310. క. అరయఁగ విషయము లెంతయు
[1]దురంతములు వానియందుఁ దొడరినఁ జేటుం
బొరయుదురు దొడరకున్నం
బరమపదవి యమ్మహానుభావులకు నగున్.

311. క. జననము జరయును మరణం
బును మొదలుగఁ గలుగు దుఃఖములు లోకమునం
[1]గనుఁగొని బుధుండు మోక్షం
బున కుద్యోగించు నియతిఁ బూతహృదయుఁడై.

312. తే. వాఙ్మనఃకాయములు శౌచవంతములుగఁ
జేసికొని యనహంకార శీల శాంత
బుద్ధియై నిరపేక్షతఁబొంది యఖిల
భూతదయగల్గి మెలఁగంగ బోధ మొందు.

313. క. మనసును వాక్కును గాయం
బు నియంత్రితములుగఁ జేసి పొందుదురు ధనం
బునకై ప్రుచ్చులు దానిం
గనుఁగొనఁగా వలదె మోక్షకాంక్షికి వత్సా.

---

308. 1. బుద్ధులోపరు - అ. క.

309. 1 సొరను వలయు - మ. శ. ష స. మున్నగు పెక్కు ప్రతులు.

310. 1. దురితంబులు - అ. త. ద. ల.

311. 1. గని కొని - పెక్కు ప్రతులు.

314. ఆ. బుద్ధిఁగొని మనంబు వోనీక నిలిపి [1]మ
నోభియుక్తి నింద్రియముల నాఁగి
విషయసమితి నెడల విడచిన వానికి
ననిమిషులు ప్రసన్నులగుదు రనఘ.

315. క. విను దేవతాప్రసాదం
బున నిర్మలయోగతంత్రములు పనుపడు న
య్యనువున నిశ్చలమతి ని
ల్చునది శిథిలితాన్నపానసుఖతృష్ణుండై.

316. క. శాకకణమూలఫలపి
ణ్యాకాదుల భైక్షమైన యన్నంబున ని
శ్శోకత నాఁకలివుచ్చుచు
లోకాలోకంబున నచలుఁడు గావలయున్.

317. క. జ్ఞానమ యింధనముగ వి
జ్ఞానాగ్నిం బ్రబలఁజేయ జరయు మరణముల్
నానావిధదుఃఖబులు
లేని యమృత మక్షరంబు లెస్సై తోఁచున్.

318. క. విను నిద్రాదోషంబున
గనుకలల రజస్తమోవికారంబులచే
మనసు దిరుఁగ బడఁగాఁ గఱ
చినవి మఱచి యపుడ దుష్టశీలుండ యగున్.

319. వ. అది యోగి కొప్పదు గావున.

320. క. వినుతజ్ఞానాభ్యాసం
బున సమధికజాగరత్వముం బడసి సకృ
జ్జనితంబగు నిద్రాభర
[1]మునఁ బొందును యోగి యదియుఁ బోఁద్రోచుమదిన్.

---

314. 1. మనో నియుక్తి - ఆ. ఐ. గ. ఘ. బ. మ. ష; మనమున శక్తి యింద్రియ ముల - స; మనోభి నియతి - ఇ.

320. 1. మును - కొన్ని ప్రతులు.

321. వ. అని వెండియు.

-: *భీష్ముఁడు ధర్మజునకు స్వాప్నాద్యవస్థల తెఱం గెఱింగించుట* :-

సం. - 12 - 209 - 1, 2.

322. క. విలయం బింద్రియములకుం
గలుగఁగ విషయానుభవము గలిగినభంగిన్
మెలఁగును స్వప్నంబున మెయి
గలయట్టుల దేహి భావగతి [1]యెయ్యదియో.

323. క. అని యిట్లొలయువితర్కం
బు[1]నెడ హృషీకేశుఁడైన పురుషోత్తము ద
ర్శనమును గ్రమమున నెఱిఁగిన
మునివర్గము శిష్య[2]వర్గమున్ బోధించున్.

324. క. క్రమమున నింద్రియములు లీ
నము లగు నది నిద్ర కల యనం దత్సంస్కా
[1]రము మిథ్యావిషయప్రా
ప్త మగుట యప్పుడును దేహి దా సాక్షియగున్.

325. తే. అనిలముఖదోషములను సత్త్వాదిగుణవి
కారముల జాగరంబునఁ గలుగునట్టి
తోఁపు బెరయంగఁ గలయయి తోఁచు నది శు
భాశుభములకు సూచక మనియుఁ గలదు.

326. క. స్వాపావస్థం బ్రకృతి క
దీపిత వాటిల్లునపుడుఁ దెలి వెడలక తా[1]

---

322. 1. యెట్టిదియో - ప. బ. మ. వీ. శ. ష. స.
323. 1. నను - కొన్ని ప్రతులు. 2. సంఘమున్ - మ. ల. శ. ష.
324. 1. రమవిద్యావిషయ - ఖ. ఘ. ట. మ. శ. ష.
326. 1. సందీపించు - ఈ. ఉ. ఓ. ఔ. ఖ. ఘ. శ; యుద్దీపించు - ఆ. ఇ. ఊ. శ. ల.

దీపించుఁ బురుషుఁ డిమ్మెయి
చూపు ప్రబోధంబు పరమ[2]సూక్ష్మత పుత్రా.

327. తే. తెలియ మేల్కనియుండుట గలలు నిద్ర
యను నవస్థాత్రయంబును నవులఁబెట్టఁ
జాలు విజ్ఞాననిర్మలసత్యబోధ
రూపనిర్భరానందస్వరూపుఁ డనఘ.

328. తే. వ్యక్త మవ్యక్త[1]మును రెండు నవగతములు
గాక మోక్షంబు మార్గంబు గానరాదు
వ్యక్త మది మృత్యు వవ్యక్త మమృత మనియె
నతుల విజ్ఞానఘనుఁడు నారాయణుండు.

329. క. అనఘా విను మవ్యక్తం
బనునది త్రైలోక్యమునకు నాధారము దా
ని నివృత్తిలక్షణం బగు
ననుపమధర్మ మని చాటు నాగమఫణితుల్.

330. తే. వినుము బ్రహ్మోదితంబు ప్రవృత్తిధర్మ
మది గతాగతవ్యాప్తుల నావహించు
బ్రహ్మమండ్రు నివృత్తిధర్మంబు నమ్మ
హాశ్రయము మోక్షంబగు నాగములు.

331. క. కట్టినచీరయునుం బైఁ
బెట్టినచీరయును మౌళి బిగి యారంగాఁ
జుట్టినచీరయుఁ బోలెను
నెట్టన పొదివి[1]నది దేహిని గుణత్రయమున్.

332. క. విను సత్త్వరజస్తమముల
పెనఁగువ కవుల వెలుఁగొందు పెంపు గలుగు తు

---

2. సూత్రతము - ప. బ. మ వీ. శ. ష. స.

328. 1. మన - అ. ఆ; మవి - కొన్ని ప్రతులు.

331. 1. నవి - కొన్ని ప్రతులు.

ర్యనిరంజన తత్త్వము పర
మనఘా యది భావనీయ మను వేదంబుల్.

333. క. వాకును మనసులు గాయము
నేకాయనవృత్తి శౌచ మెడలని తపముం
జేకొనునది యది బోధ
శ్రీకి ఘృతంబునకు వెన్న క్రియ జనకమగున్.

334. తే. బ్రహ్మచర్య మహింస నాఁబరగు పరమ
ధర్మములు రెండుసువ్వె యుత్తమతపంబు
దానిఁ గలవాఁడు నిర్మలజ్ఞానయోగ
వంతుఁడై చూడసేర్చు సర్వంబు ననఘ.

335. క. ఆతతసంసారము తృ
ష్ణాతంతుస్యూతిబంధనంబున దృఢమై
చేతస్సంగతిఁ [1]బాయమి
కాతెఱఁగు తపంబు పుత్ర యౌషధము సుమీ.

336. క. వికసిత తృష్ణాలతికకు
నకుటిల మగు తపము దాత్రమై నఱకంగా
వికృతులఁ బ్రకృతినిఁ బురుషుని
నకలంకజ్ఞానదృష్టి నవలోకించున్.

337. క. అని యమ్ముని పలుదెఱఁగులఁ
దనుబోధించినఁ గృతార్థతం బొందెఁ దపో
ధనుఁ డాశిష్యుఁడు నీవును
[1]గనుకొను మేతద్వచోనికాయార్థంబుల్.

338. తే. అనిన విని ప్రీతుఁడై పాండవాగ్రజన్ముఁ
డాపగసూనుతో మిథిలాధినాథుఁ
డైన జనకుండు మోక్షంబు ననఘ యేమి
కృత్యమునఁ గాంచె నది యెఱింగింపు మనుఁడు.

---

335. 1. బొరయమి - కొన్నిప్రతులు.

337. 1. గనుఁగొను - క. వీ. ష.

339. వ. అతం డతని కిట్లనియెఁ దత్సంబంధియైన యితిహాసంబు సెప్పెద.

340. క. విను మాచార్యులు నూర్వురు
జనకనృపాలునకు వారు సతతంబును న
జ్జనపతి [1]వినిపింతురు త
త్త్వనిరూపకశాస్త్రమును పృథగ్విధములుగన్:

341. క. ఏనాఁ డెమ్మెయిఁ జెప్పిన
నావసుధాధిపుఁడు దాని ననుమోదించున్
భావము సంతోషశ్రీ
భావిత మగుచుండఁ గురునృపాలప్రవరా.

342. వ. అట్టియెడఁ దత్త్వజ్ఞానఘనుండును నిర్ద్వంద్వుండును సంశయరహితుండును నగు పంచశిఖుండను మునివరుండు మహిం దిరుగుచుండి మిథిలకుం జనుదెంచె నతండు కపిలాభిధాన యగు కురుకుటుంబిని చన్నుగుడిచి పెరిఁగిన వాఁడగుటం గాపిలేయుండు ననంబరగు నమ్మహాత్ముండు హేతుమద్వాక్యవిశేషంబుల నయ్యాచార్యుల నూర్వుర నయ్యుర్వీపతిసన్నిధిన నిరుత్తరులం జేసిన నాతం డతని విశేషజ్ఞత యెఱింగి వారల విడిచి తన్నుం బ్రబోధించుటకై ప్రార్థించి యతనికిం బ్రణతుండైన నమ్మానవీయుం డనూనదయాయత్తచిత్తుండు గావున నాభూవల్లభునకు [1]మోక్షోపాధిబోధప్రదంబులగు వాక్యంబు లిట్లని యుపదేశించె.

—: పంచశిఖుండను విప్రుండు జనకునకుఁ దత్త్వోపదేశంబు సేయుట :—

సం. 12-211-6, 8

343. ఆ. విను మవిద్య గామమునకుఁ గామము గర్మ
మునకుఁ బుట్టఁ బట్టు లనఘ యింత
వట్టుఁ గారణముగ వచ్చుఁ బునర్జన్మ
మంద్రు తత్త్వవేదులైన మునులు.

---

340. 1. కెరిగింతురు - కొన్నిప్రతులు.

342. 1. మోక్షాపాది - శ. ష. మున్నగు పెక్కు ప్రతులు; మోక్షసాయ - మ.

344. ఆ. [1]ఒలసి లోభమోహములు దోషసంసేవ
నం బొనర్పఁగా ఘనత్వగాఢ
యగు నవిద్య భూమిపై బహుకర్మబీ
జముల కంకురాదిశక్తు లొసఁగు.

345. క. ప్రియములు నప్రియములును హృ
దయవనను జిక్కువడఁ [1]దివ్యఁ దత్తదనేక
క్రియలకుఁ జొచ్చు నరుఁడు మేన్
వ్రయమగు టెఱుఁగఁడు విత్తజనావ్యాధులచేన్.

346. క. ధనములు బంధులు భోగము
లనియెడు నస్థిరము లెల్ల నాత్మకెరవు సే
సిన శాంతి [1]యలవడును మన
మున శాంతిశ్రీసమృద్ధి మోక్షము నిచ్చున్.

347. వ. అనిన విని జనకజనవల్లభుం డమ్మునివల్లభునితోడ.

348. క. కేవలవైరాగ్యము మో
క్షావహ మగు[1]నేని యట్టులైన విరక్తిన్
భావమున నరుఁడు దాల్చెడిఁ
బోవాఁ డవ్యయపదంబుఁ బొందునె యనుడున్.

349. వ. అవ్విప్రవరుం [1]డతని కిట్లనియె.

350. క. వినునృప హర్షంబు ప్రియం
బనూన సుఖ[1]యుక్తి నిర్భరానందము శాం

---

344. 1. ఎలిసి - న. బ. స; వలసి - ల.

345. 1. ద్రిప్ప - వీ. స; జేయ - బ. శ. ష.

346. 1. చొప్పడును - అ. ఆ. ఇ. ఊ ఐ.

348. 1. నేని నట్టులైన - వీ. శ. ష. మఱికొన్ని ప్రతులు.

349. 1. డు మిథిలాధీశున కిట్లనియె - గ.

350. 1. వృత్తి-న. శ. ష.

తినిరూఢి యనఁగ మనమునఁ
[2]బనుపడు నవి సాత్త్వికాఖ్య భావంబు లగున్.

351. క. పరితాప మనభితోషము
నరేశ్వరా[1]శోచనము జనవ్యాపారా
దర మ[2]క్షమ యనియెడు నివి
యరయంగా రాజసంబు లగు భావంబుల్.

352. క. తలఁపులు గ్రందుగఁ బొడముట
గలగను చేమఱుట భ్రమము గదురుట జాడ్యం
బలసత యను నీభావం
బులు దామసకోటి యంద్రు బుధులు నరేంద్రా.

353. క. కారణము గలిగియును ని
ష్కారణకలితంబు లయ్యు జనియించు ధరి
త్రీరమణ మూఁడుదెఱఁగుల
నారయ నివి యస్థిరంబులై [1]తిరుగఁబడున్.

354. చ. జనవర సౌఖ్యముం బొరసి సాత్త్వికభావ[1]సముద్గమంబు సు
మ్మనియును దుఃఖముల్ గదిరినప్పుడు రాజసభావభంగి సు
మ్మనియు జడత్వసంగసమయంబునఁ దామసభావవృత్తి సు
మ్మనియును ద్రోచి [2]వానఁ బడ కాత్మరతిన్ నిలు పిచ్చు మోక్షమున్.

355. వ. ఇవ్వైరవునకు వైరాగ్యంబు మూలంబనిచెప్పి వెండియు.

---

2. పనిగొనునవి - వా మఱికొన్ని ప్రతులు; బనుపడునవి - ప. మ. ల. శ. ష. బను-గొనునవి - అ. ఇ. ఈ. ఉ. ఊ. వీ.

351. 1. శోభనము - పెక్కుప్రతులు. అర్థము విచార్యము. 2. ఉమనియెడు - శ. ష. మున్కగు పెక్కుప్రతులు.

353. 1. కానబడున్ - ఒ. ఓ. ఔ. గ. ఘ. ట. ప. బ

354. 1. సముద్భవంబు - కొన్నిప్రతులు; సముద్గతంబు - ప. శ. ష.; సముద్యమంబు - ఆ. ఎ. ఐ; 2, వానిబడక - న. ప బ. మ. శ. ష; దానఁబడక - కొన్నిప్రతులు.

356. తే. వినుము సత్త్వాదిగుణముల ననఘ యాత్మ
త త్త్వమున లీనములఁ జేయఁ దన్మ[1]యత్వ
దర్శనము దాన నవి మహోదధి నడంగు
నేఱు లట్టుల రూపఱు [2]వేఱులేక.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No

357. తే. నరుఁడు సుఖదుఃఖములవెంటఁ బొరయనీక
మలఁచి యాత్మునిఁ జేర్చిన మానసంబు
లీనమగు నంద జలములలోన నిడిన
లవణకణముచందమ్మున నవనినాథ.

358. క. తోలు దిగవిడిచి నాగము
లీలఁ బొలుచుమాడ్కిఁ గర్మలేపముఁ దనతోఁ
గీలుకొన నీక వెలుఁగు ని
రాలంబన బోధఘనుఁడు రాజవరేణ్యా.

359. వ. అని బోధించె నిట్లు పంచశిఖునిచేత బోధితుండై కాదె జనకుండు దనపురం బైన మిథిల గాలునప్పుడు దుఃఖంబులం బొరయమిం జేసి తనకేమియుం గాలదని పలికెం గౌంతేయాగ్రజా యాకర్ణింపుము.

360. క. అమలంబగు నీయితిహా
సము భక్తిఁ బఠించినం బ్రశాంతి యొలసి దుః
ఖము[1]లం దొఱఁగి మనుష్యుం
డమృతత్వావాప్తి మహితుఁడై వెలుఁగొందున్.

361. వ. అనిన విని ధర్మతనయుండు దేవవ్రతుతో నెట్టివాఁడు సుఖయును మంగళ వంతుండును నిర్భయుండును నై వర్తించునని యడిగిన నప్పుడమిఱేని కప్పురుషవరుం డిట్లను దమసంపన్నునకు నీచెప్పినచందంబు గలుగు నాకర్ణింపుము.

362. తే. సర్వవర్ణాశ్రమములకు శమముఁ దమముఁ
గలిగి యునికి విశిష్టప్రకారమగుట

---

356. 1. యాత్మదర్శనమున – ఇ. ఊ. 2. నెరుకలేక – పెక్కుప్రతులు.

360. 1. లబొరయక – ఆ. ఇ. ఊ. ఊ. ఎ. ఐ.

బ్రాహ్మణునకు విశేషించి రాజవర్య
దమ సమహితవృత్తి పెద్దయును వలయు.

363. వ. దమంబు సద్గుణంబులరాశి యవియెయ్యవి యంటేని.

364. సీ. శౌచ మక్రోధంబు సంతోష మార్జవ
మనసూయ విగతదైన్య[1]త్వ వృత్తి
యప్రమాదంబు దురభిమానరాహిత్య
మతివాదవర్జన మఖిలభూత
దయ గురుపూజ నిందాస్తుతి ప్రవణతా
త్యాగం బపైశునత్వంబు సాధు
జనసంగమం [1]బమృషాభాషణంబుని
స్పృహత యహింస సుశీలభావ
తే. మింద్రియగ్రామజయ మివియెల్ల దమము
నాకృతులు వీనిఁ గలపుణ్యుఁ డభయుఁ డైహి
కములవలనను నాముష్మికములవలన
శాంతి మంగళ నిధిబోధ సౌఖ్యమూర్తి.

365. వ. అనినం బితామహునితోఁ బాండవేయాగ్రజుండు వ్రతస్థు లొక్కొక్కయెడ భోజనంబులు సేయుదురు వారలకు వ్రతహాని లేకుండునేయని యడిగిన నతనితో నతండు.

366. తే. వినుము విప్ర[1]కామార్థభోజనము లోను
గాఁగఁ గలుగువేదోక్తప్రకార భోజ
నములు వ్రతహానిసేయవు నరవరేణ్య
యని నిరూపించి పలికి యిట్లనియె మఱియు.

367. వ. సదోపవాసియు సదాబ్రహ్మచారియు నమాంసభోజియు విఘసాశనుండును నమృతాశియు న[1]స్వప్నుండునుం గావలయుఁ దత్స్వరూపంబు లెట్టివంటేని.

---

364. 1. ప్రవృత్తి - అ. ఆ. ఇ. ఊ ఎ. ఐ. మ. ల. శ. ష. 2. బమృషాభి భాషణము- కొన్ని ప్రతులు.

366. 1. కర్మార్థ - ఈ. ఖ. ఘ; కార్యార్థ - ల.

368. సీ. ఇరుప్రొద్దు గుడుచుచు నెడనెడఁ గుడువక
యుండునాతండు సదోపవాసి
ఋతుకాలమున నాత్మసతియంద రతి సల్పు
భవ్యశీలుఁడు సదాబ్రహ్మచారి
దేవపిత్రతిథిపూజావిధులం దిడి
మఱి నంజుపురుషుఁ డమాంసభోజి
దనయట్లు పంక్తివారును భుజింప భుజించు
నంచితాత్ముఁడు విఘసాశనుండు

తే. భృత్యవర్గంబు గుడిచినపిదపఁ గుడుచు
నాతఁ డమృతాశి దివసంబునందు నిదుర
వోని పుణ్యుఁ డస్వప్నుఁ డిప్పాలము లగు మ
హాధికవ్రతములు దేహబాధకములు.

—: ఇంద్ర ప్రహ్లాద సంవాద ప్రకారము :—

సం. 12-192-2,3.

369. వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవునితోడఁ గర్మంబులు సంస్కార యోగంబున శుభాశుభంబులం బురుషుం బొందించు వానికిం గర్త యప్పురుషుండ యగుట గాకుండుట నిశ్చయింప రాకుండు నాకేర్పడం జెప్పవే యనుటయు నప్పుణ్యుం డక్కురువరేణ్యున కిట్లను నింద్రప్రహ్లాదసంవాద సమాకర్ణనంబున నదిదేటపడు నాకర్ణింపుము సత్త్వస్థుండును సంయమనిరతుండును ననహంకారుండును [1]నమర్షక్రోధదూరుండును దుల్యనిందాస్తుతియును సమలోష్టకాంచనుండును నారాయణధ్యానపరాయణుండును నగు ప్రహ్లాదుం డొక్కయెడ నొక్కరుండ యాసీనుండై యుండ నింద్రుఁ డతని యంతరంగం బారయ వేఁడి చేరంబోయి.

370. క. సంపదలేమికి మదిశో
కింపవు శత్రువుల చేతికిని లోనగు టూ

---

367. 1. స్వాపుండును - శ.

369. 1. హర్ష క్రోధ - శ. ష. మున్నగు పెక్కు ప్రతులు.

హింపవు [1]నిను నూరకునికి
పెంపని పాటించె దిట్ట[2]బేలవు గదవే.

371. వ. అనిన విని హిరణ్యకశిపునందనుఁ డప్పురందరున కిట్లనియె.

372. ఆ. కలిమి లేమి యనఁగఁగల వొక రెండవి
యత్న గౌరవము [1]వియత్నతయును
గలుగవచ్చుననుట గాగదిసూ బేల
తనము వినుము తెలియ ననిమిషేంద్ర.

373. క. తేరకయుండఁగ జేరుం
దేరంగాఁ బొలియు విధియధీనంబులు గా
కారయ [1]విత్తంబులు పురు
షారంభాయత్తములె మహాబుద్ధినిధీ.

374. క. శత్రుజనులు చెఱుచుటయును
మిత్రులు బ్రతికించుటయును మిన్నకయాప
త్పాత్ర[1]తయును సంపదయు వి
ధాతృఁడు సంధించుఁ జూవె తఱితోఁ బురుషున్.

375. ఆ. భావములు నిజస్వభావంబుననతోఁచు
నడఁగునట్లు గాన యస్థిరతకు
నెలవులని యెఱుంగనేర్చిన భావంబు
లందుఁ దగులునెట్లు డెంద మనఘ.

376. ఆ. ఏను గర్తననుట యెఱుఁగమి దాఁగర్త
యేని నేమిఫలము నెడలకుండ

---

370. 1. నీరూరకునికి - స; విరుమూరకునికి - అ. ఆ. ఇ. ఈ. ఊ. ఘ. ట. బ.
2. బేలయుగలడే - మ. వీ శ. ష. స.

372. 1. నయత్నత - ఆ. ఇ. ఉ. ఊ ఎ. ఐ. ణ. మ. ష.

373. 1. చిత్తంబులు - అ. ఔ. ఖ. మ.

374. 1. సంపద యనగ విధాత్రాజ్ఞంగలుగు జూవె తఱి బురుషునకున్ - వీ స; సంపద యనగ విధాతృడు చెందించు - మ. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు.

నఖిలకర్మములును నాచరించుచు నున్న
వాఁడె కాన కర్త గాఁడు దాను.

377. వ. అని పలికి వెండియు.

378. క. అనఘా విధి[1]విహితంబుం
దనచేతఁగ దలఁప ఫలము దగులు నహంకా
రనిరూఢున కనహంకా
రున కదిలేమి ఫలయుక్తిఁ ద్రోవంజాలున్.

379. క. విను విధికృత్యము లూరక
కనుఁగొనుచును సిద్ధ్యసిద్ధికల్పితసుఖదుః
ఖనిరూఢిఁ బొందకుండఁగ
మనముం దొలఁగించు వెరవు మహనీయమగున్.

380. క. కావున భూతానిత్యత
భావించుట యెపుడుఁగల్గిగి బంధచ్ఛేద
ప్రావీణ్యము సంపరితో
షావహముగ నున్నవాఁడ నమరప్రవరా.

381. క. దాంతుఁడు బ్రజ్ఞావంతుఁడు
శాంతుఁడు నగువాని మానసం బాయాస
శ్రాంతముగా దెమ్మెయి ని
శ్చింతుఁడనై యుండుదును విశిష్టవిచారా.

382. క. అనవుడు ననిమిషపతి యే
యనువున నీశాంతి నీకు నగపడియె మహా
జనపూజ్య చెప్పవే నా
కని యడిగిన నిట్టలనియె నతఁ డాతనితోన్.

383. తే. ఆర్జవంబు ప్రసన్నత యాత్మ[1]వత్త్వ
మప్రమాదంబు వృద్ధసేవాభినిరతి

---

378. 1. కృతమగునది తనచే – అ.

383. 1. తత్త్వ – పెక్కు ప్రతులు.

మేలు సేయుఁ బ్రజ్ఞా[2]శాంతిశాలి యగుట
కాలపాకంబుతోఁ దాన కలుగు ననఘ.

384. క. అనిన విని విస్మయము నె
మ్మనమునఁ దళుకొత్తఁగా నమరపతి యభినం
దన మొనరించి పొగడుచుం
జనియె నిజావాసమునకు జగతీనాథా.

385. వ. అని చెప్పిన విని యప్పాండవాగ్రజుండు భూపాలునకు లక్ష్మీభ్రంశంబేమి టఁగలుగు ననుటయు నయ్యాపగానందనుం డతని కిట్లనియె.

386. తే. వాసవునకును బలికి సంవాద మనఘ
కలిగె నయ్యితిహాసంబు గర్ణగోచ
రంబు సేయుము నీదగు ప్రశ్నమునకు
నుత్తరం బది సెప్పెదఁ జిత్తమరల.

387. సీ. ఇంద్రుఁ డబ్జజు కడ కేతెంచి వినతుఁడై
బలి మహాసంపద వెలుఁగుచుండె
నతనినిప్పుడుగాన మాతఁ డెచ్చోనున్న
వాఁడొకో యనుడు నవ్వారిజాస
నుండు నీతలఁ పొప్పకుండుట యెఱిఁగితి
నైనను జెప్పెద నన్యతవాది
గాకుండు మీయుష్ట్రఖరగోహయంబుల
యందుఁ దానొక్కటి చందమొంది
తే. యడఁగి యున్నాఁడు వధియించు టనుచితంబు
వానినని పల్కె నటుసేయువాఁడఁ గాను
[1]మాట వెట్టుదుఁ గన్నచో మాననీయ
వాక్యయని వీడుకొనియె నవ్వాసవుండు.

388. వ. వీడ్కొనిచని జగతిం జరియించి యొక్కచోట ఖరరూపంబున సంప్రీతుండయి యున్న యబ్బలింగని బలారాతి యిట్లనియె.

---

2. శాంతశాలి - కొన్ని ప్రతులు.

387. 1. మాట వెట్టుదు - బ. స.

—: ఇంద్ర బలిచక్రవర్తి సంవాద ప్రకారము :—
సం. 12 - 216 - 2.

389. క. ఏనుఁగులు సుట్టిరాఁ బే
రేనుఁగుపై మణిమయంపు[1]టెల్లులు మెఱయం
గా నీవేతెంతువు మముఁ
[2]గానికిఁ గొనవప్పు డిపుడు గాడిదవై తే.

390. క. కనకమయయూప మొప్పఁగ
ననూనవిభవమున నీవు యాగం బొనరిం
చిన యొప్పును నిప్పటి నీ
యునికియునుం జూచినాకు నుమ్మల మయ్యెన్.

391. ఆ. ఉముక దినుచు నిట్టులుండి నీతొల్లింటి
లీలఁ దలఁచి యుమ్మలింతొ లేదో
యున్నరూపు [1]సెప్పవన్న గార్దభరూప
ధారణైక నిపుణ దానవేంద్ర.

392. సీ. అన విని బలి దేవతాధీశుతో నీకు
నావిభవంబు గానంగరాదు
గుప్తమైయున్నది గుహయందు నాకిచ్చ
పుట్టిన నప్పుడ పొలిచి తోఁచు
నది యటులుండె నీవధికుండ వల్పుల
యెదుర రజ్జులు వల్కుటేటిపెంపు
పొమ్ము దుశ్చవన నీపోయెడు తెరువన్న
నాతండు నవ్వుచు నతనిఁ జూచి
ఆ. మున్ను పలికినట్ల [1]మోమోటలేక ప
ల్కుటయు నతఁడు భూతకోటి మంచు
వోలెఁ దోఁచు విరియు బుద్ధిమంతులు దాని
కిచ్చ వగవ రింత యెఱుఁగ వెట్లు.

---

389. 1. టీలువు మెఱయం - ష. 2. గానుకగొనవి - అ. క.
391. 1. సెప్పమన్న - కొన్ని ప్రతులు
392. 1. మోమోటలేక - వీ శ. ష. మున్నగు పెక్కు ప్రతులు; కన్నోటలేక - వా.

393. వ. అని వెండియు విరోచననందనుండు.

394. క. పొరి నర్థంబు ననర్థము
మరణము జీవితము సుఖసమాగమమును దు
స్తరదుఃఖ సంగమంబును
దొర[1]కొను నేనెపుడు సమతతోడన నిలుతున్.

395. చ. బలమును నొప్పు బుద్ధియును బ్రౌఢతయుం గలవారు లేనివా
రలనక యొక్కభంగిఁ దఱిరాకయ చూచి హరించుచుండు వి
చ్చలవిడిఁ గాలుఁ డట్లగుట సారమతిం గని యున్నవాఁడ ను
మ్మలికయు నుబ్బ నాదుమది మందునకైనను లేదు వాసవా.

396. ఉ. గాడిదరూపుదాల్చి యుముకల్ దినుచుండఁగఁ జూచి యుల్లసం
బాడెదు శక్ర శాంతిసమయం బగుటన్ వినుమింకఁ గొన్ని నీ
వాడిన నాదు చిత్తమున నల్కయొకింతయుఁ బుట్టదిట్లు నీ
వాడితె మున్ను నిన్నెఱుఁగ[1]నా వలదా ననునీ వెఱుంగఁగన్.

397. క. ఎలమియు వాడుటయును దన
వలచిన యట్టివె యెఱుంగవా విధిచరితం
బులు బలవంతంబు లగుట
వలదె వివేకంబు పెద్దవారికి నింద్రా.

398. క. ఇటు గర్వించుట నీచత
యెటవోయెదొ పొమ్ము మానుమీ వలవని త్రు
ళ్లుట వజ్రము నీవును బిడి
కిటితాఁకున నొఱగుదేను గినిసితినేనిన్.

399. క. ఇది మేలపుమాట సుమీ
మది నుద్ధతి లేదు నాకు మహితాశ్చర్యా
స్పద మగు విధాతృచెయ్దిం
దుది నీవును [1]దుస్సువోదు త్రుళ్ళుచెడుగుమీ.

---

394. 1. కొనదే నెపుడు – మ. ష.
396. 1. గావఁదో నను – క. స.
399. 1. మోసపోదు – క. మ. శ. ష.

400. వ. శాంతుఁడ వగుమని పలికె నట్టియెడ నవ్విరోచననందను శరీరంబుననుండి సురూపయు [1]సుగౌరయు నగునొక్క మగువ నిర్గమించినం గని కౌశికుండు విస్మయవికసితాక్షుం డగుచు నతనితో నివ్వనిత యెవ్వత యనిన నాతం డేనెఱుంగ నీవ యీయమ నడుగు మనుటయు నయ్యనిమిషపతి యమ్ముద్రియ మొగంబు గనుంగొని మాకు నిన్నెఱింగింపు మనవుడు నద్దేవి యతనితోడ.

401. క. శ్రీయును భూతియు లక్ష్మియు
నాయభిధానములు మీరు నన్నెఱుఁగమి [1]పె
ద్దే యింద్ర యెజ్జగంబుల
నేయుగముల యందు నెఱుఁగ రెవ్వరు ననినన్.

402. క. అనవుడు నతండు నీవీ
దనుజేశ్వరుఁ బాయుటకుఁ గతంబేమి యొకో
యనిన విని లక్ష్మి సత్యం
బును ధర్మము దమము దానమును నాయిక్కల్.

403. క. అవిగలిగి పరాక్రమయుతుఁ
డవు పురుషునిపాల నిలుతు నమరాధిప యీ
దివిజారి దొల్లి యట్టిఁడ
యవినీతత నిపుడు బ్రాహ్మణాసూయమెయిన్.

404. క. తొల్లిటి సచ్చారిత్రము
లెల్లను దిగవిడిచెఁ గాన యీతనికడ నే
నొల్ల నిలువ వచ్చెద సుర
వల్లభ నీపాల నెలమి వసియింపంగన్.

405. ఆ ఆగుణములు మఱియుఁ నాగమోదిత సమా
చారములును గలిమిఁగోరి యింద్ర
నిన్నుఁ బొంది యేను నిల్చెద నేమిట
నేమఱంగ వలవదెపుడు నీవు.

406. వ. అని పలికె నిట్లు లక్ష్మిచేతం బరిత్యక్తుండై నబలి యాఖండలు నాలోకించి.

407. క. అయనవళంబునఁ దేజో
వియుక్తుఁడై రవి ప్రతాపవిరహితుఁ డగు నా

---

400. 1. సగౌరవయునగు - మ. ల. శ. ష. మున్నగు పెక్కు ప్రతులు.

401. 1. లేదే - ఖ. ఔ. గ. వీ. స.

క్రియఁ బొనుఁగుపడినఁ బొంగకు
జయింతునిను దేవ[1]దనుజ సంగరమగుడున్.

408. వ. అనుటయు మహేంద్రుండు.

409. క. అదియట్టులుండె నీతోఁ
బదరంబని లేదు నాకుఁ బద్మభవునిమా
టదలంప వలయు నీపై
భిదురంబిడ దనుజనాథ ప్రియమందు మెదన్.

410. క. అనినవిని యొండువలుకక
దనుజాధీశ్వరుఁడు వోయె దక్షిణదిశకుం
జనియె ను[1]దఙ్ముఖుఁడై దివి
కనిమిషనాథుండు గౌరవాన్వయముఖ్యా.

411. వ. అని చెప్పి యనిమిషనదీనందనుండు వెండియుఁ బాండవాగ్రజున కిట్లను నింద్ర నముచి సంవాదంబను నితిహాసంబు హృదయప్రసాదకరంబు దాని నాకర్ణింపుము.

—: ఇంద్ర నముచి సంవాద ప్రకారము :—

సం. 12 - 219 - 1, 2.

412. సీ. సిరిఁ బాసియును నొక్క చింతయులేక వీ
చుల [1]క్రందడంగిన జలధివోలె
నముచి యేకాంతస్థలమున నుండఁగ నింద్రుఁ
డచటికి నేతెంచి యతనిఁజూచి
పేదవడ్డాఁడవు ప్రియజనంబును బరి
వారంబు లేదియ్యవస్థ కెంత
వగచెదవో దానవశ్రేష్ఠ నావుడు
నాతండు వగపు నిరర్థకంబు

---

407. 1. దైత్య - ల.
410. 1. ప్రాఙ్ముఖుడై - మ. వీ. శ. ష. స.
412. 1. క్రిందడంగిన - అ. ఆ, ఐ. ఓ. ఓ.

తే. వలయువస్తువు వగచిన వచ్చునయ్య
రామియొక్కటియే శరీరంబు [2]నెయువఁ
దాపమునఁ [3]బొందు వగపున ధర్మమేదు
నేనింత యెఱుఁగుదు వగవనేమిటికిని.

413. తే. సకలభూతంబులకును శాసకుఁడు గలఁడు
గాదె యొక్కరుఁ డాతని కల్పనమునఁ
బ్రాప్తమైనది నీళ్లులు పల్లమునకు
వచ్చుక్రియఁ దాన వచ్చు గీర్వాణముఖ్య.

414. క. ఇది నాకయ్యెం గాఁగల
యదియై యనుగాఢనిశ్చయం బెవ్వని నె
మ్మదిఁగలుగు నుబ్బు వగ సం
పద యాపద గలుగవట్టి భవ్యున కింద్రా.

415. క. ధైర్యంబునఁ వీర్యంబున
శౌర్యంబున బ్రజ్ఞఁ బడయఁజాలునె నరుఁ డె
క్కార్యము నప్రాప్యమయిన
నార్యుండది యెఱుఁగు[1]గాన యడలఁడు శక్రా.

416. తే. మేలుఁగీడును నరుఁబొందుఁ గాలముల న
వశ్యమును వానిగోరిన వచ్చుటయును
వినుము త్రోచినఁ బోవుటయును సురేంద్ర
కలదె వానికిఁ గావున వలదు చింత.

417. క. అని యిట్లు నముచి వలికిన
విని మెచ్చుచు దివికి నమరవిభుఁ డరిగెం బా
వనచరిత యింక నెయ్యది
వినవల తనవుడును భరితవినయుం డగుచున్.

---

2. నెడయు - కొన్ని ప్రతులు. 3. గుందు - మ. వీ. శ. ష. స. మున్నగు పెక్కు ప్రతులు.

415. 1. గాన నడలదు - వీ. శ. ష.

418. క. ఆనరపతి శాంతనవుని
తో నిట్లను నెద్ధియేని దుర్దశయైనన్
మానవుఁ[1]డెట్టిఁ డగుట మే
లానతియీవే దయామయా తేటపడన్.

419. వ. అని యడిగిన నయ్యుధిష్ఠిరునకు బుధశ్రేష్ఠుం డిట్లనియె.

420. క. ఏవిధమున దుర్దశలకు
భూవర ధైర్యంబ మందు భూరిధృతిమెయిం
జేవ గలుగు దృఢనిశ్చయ
భావము నెవ్వగలఁ [1]దొట్రువడ దెబ్బంగిన్.

421. క. ధృతి యారోగ్యము నొసగును
ధృతి యుజ్జ్వలలక్ష్మిఁ దెచ్చు ధృతి గీర్తిసము
న్నతిఁ జేయుఁ గాలగత్యవ
గతి గలిగినఁ గలుగు ధృతివికార విమారా.

—: ఇంద్ర బలి సంవాద ప్రకారము :—

సం. 12 - 220 - 6.

422. వ. ఏతద్విషయం బైనయది యొక్కటి యింద్రబలిసంవాదం బనునితిహాసంబు గల దాకర్ణింపుము దేవాసురులకు సమరంబు సెల్లినందు విష్ణునిమహాను భావంబున దేవతలకు గెలుపై రుద్రాదిత్యమరుద్వ సుగంధర్వసిద్ధాదులు పరివేష్టింప నింద్రుం డైరావతారూఢుండై లీలం ద్రైలోక్యంబును జరించు చుండి [1]యొకప్పుడు సముద్రోపాంతంబుననొక్కగిరిగహ్వా[2]రంబున యంగ ణంబున వైరోచనుం డగు బలిం గని చేరం జని యద్దనుజపతి దన్నుంజూచి నిస్సంభ్రముండును వైమనస్యరహితుండునునై యునికి నిరూపించి యత నితో నిట్లనియె.

---

418. 1. డెట్లడుగుట - ల.

420. 1. దోడ బడదే భంగిన్ - అ. ఆ. న, మ. శ. ష. స; కోటి బడదే భంగిన్ - త. ల.

422. 1. యొక్కనాడు - శ ష. 2. రాంగణంబున - మ. ల. వీ. శ. ష. స.

423. క. హీనస్థానమున విభవ
హీనత నిట్లుండి రిపులయెలమిఁ గనియు నీ
మానసమున శోకింపమి
దానవకులనాథ యెవ్విధంబునఁ గలిగెన్.

424. ఆ. శౌర్యముననొ వృద్ధసంసేవ వలననొ
తపముననొ యుదాత్తతానిరూఢి
గలిగి మమ్ము సరకుగాఁ గొన కున్నాఁడ
వేమికతము దీని నెఱుఁగఁ జెపుమ.

425. వ. అనిన విని బలి యతని కిట్లనియె.

426. ఆ. సరకుసేయ వను[1]చసడ్డమాటలు గొన్ని
యాడినంత నేమియయ్యె నింద్ర
నీదుశక్తి వింతయే దైవవశమున
నెట్టిపాటివారు నెట్లుఁగారె.

427. క. నీవు మును హీనుఁ డగుటయు
నావలనంగాదు నీకు నను హీనదశా
భావితునిఁ జేయ రాదివి
దైవకృతము లట్లుగాన ధైర్యము వలయున్.

428. క. విను పర్యాయంబున సుఖ
మును దుఃఖముఁ జెందుజనులఁ బురుషుఁడు ధైర్యం
బున గర్వంబు విషాదం
బు నడంగింపఁ దగు నంద్రు బుధు లది వినమే.

429. క. చెలులుం జుట్టలును సహో
యులు విభవము [1]పెంపకాలయుక్తి నవస్థం
దొలఁగించుట గలదె మదిం
దెలిసి [2]మనుము మనికి యిట్టిదియ [3]కాదెపుడున్.

---

426. 1. చసడ్డ - కొన్ని ప్రతులు.

429. 1. సేర్పగాల యుక్తి - మ. వీ. శ. ష. స. మున్నగు పెక్కు ప్రతులు.
2. మనువు - పెక్కు ప్రతులు. 3. కానెపుడున్ - స.

430. క. నిను నేగెలుచుట కాలము
ననినీవును గాలయు క్తి ననుగెలిచితి గా
వున నశుభమునకు శుభమున
కును గాలముసూవె కర్త కుశికతనూజా.

431. ఆ. నాకు నీకు నేల నాకేశశత్రుత్వ
మేరికైనఁ గలదె యెందుఁ బాక
మునకుఁ దెచ్చుచుండు జనులఁ గాలము వృక్ష
ఫల విధముగ రజ్జుపలుకు లుడుగు.

432. వ. అని చెప్పి యంత నిలువక.

433. క. కాదిది విక్రమకాలము
లేదిప్పుడు నాకు నలుక లీలాత్మక రో
షాదరము గలిగినను నిను
నీ దగుపరిజనముఁ గూల్పనే పెడసేతన్.

434. వ. అని పలికి వెండియు.

435. క. సిరి పెంపునఁ గడునొప్పెదు
సురనాయక యిపుడు మీఁదఁ జూచెదు నీకుం
బరిభవము దెచ్చుటకునై
కరము వెసఁ వచ్చు చేటుకాలము తెలుఁగున్.

436. తే. ఇంద్రు లెందఱు వో రింద్రు లేల బ్రహ్మ
లుండుదురె తటితోఁ దెగుచున్నవారు
గాక దానవసంఘంబు గాలవశతఁ
బొందుచేటికి [1]సెగ్గింప బొమ్ము నీవు.

437. క. క్రతువులు సేఁతయు [1]దేవ
వ్రతములు సల్పుటయు [2]వృత్తవంతుఁ డగుటయుం

---

436. 1. శంకింప - త. మ వీ శ. ష. స.

437. 1. వేదవ్రతములు - పెక్కు వ్రతులు. 2. విత్తవంతుడగుటయు - ఇ. ఈ. ఉ. ఊ. ఖ. గ. ఘ

గతమే కాలము ద్రోచుట
కతర్క్యవర్తనము గాలమదిగొనదు సుమీ.

438. క. అని యిట్లాడినమాటలు
విని దనుజునిఁ జూచి యమరవిభుఁ డుల్లములో
నన సంరంభంబు నుడిపి
కొనుచు నతని కిట్టు లనియెఁ గురువంశవరా.

439. క. అకట భవచ్చిత్త ని
ర్వికారమై భరితధృతి వివేక వినయశాం
తికమగుచు వెలింగెడు దీ
నికిఁ గారణమైననిష్ఠ నెఱి యెట్టిదియో.

440. క. అనిన నతఁ డతని కిట్లను
విను మనిమిషనాథ యేను వేఱొక చోటం
గొని వచ్చితినే చిత్తం
బున కవి కృతిధృతివివేక ముఖ్యగుణంబుల్.

441. వ. కాలప్రకారం బెఱుంగుదుం గావునఁ గలంగ కుండుదు.

442. తే. చెప్పుచున్నాఁడఁ గాలంబుచేత నెల్ల
విధముఁ జొప్పడు జనులకు వినుముకాల
మప్రమాదవర్తన మధికప్రమాద
సంగ[1]మత్తులు వారెట్లు భంగపడరు.

443. క. కళలుం గాష్ఠలు లోనుగఁ
గల [1]చిదురలఁ గూర్చుకొనుచుఁ గాలంబు జనం
బుల వడ్డి కిచ్చునాతని
[2]వల నలవడఁ బొదివి తనకు వశ్యులఁ జేయున్.

444. క. కాల మడఁగించు జనుఁ గ
ల్లోలిని గిరిఁద్రెంచుకరణి లోభక్రోధా

---

442. 1. వర్తులు - బ. మ. ల. శ. ష; వంతులు - కొన్ని ప్రతులు.
443. 1. చిద్రుపల - అ. క. ల. 2. వలె - వీ. శ. ష. స.

శీలత్వకామభయములఁ
దేలుజనుఁడు కాలవృత్తి తెఱఁగు నెఱుఁగునే.

445. క. ఇంతకు మును సూచితి నతఁ
డెంతయు నొప్పుగొని యుండె నిది గడుఁ జిత్రం
బెంతవెసఁ జచ్చెననుఁ దనుఁ
జింతింపఁడు జనుఁడు మూఢచిత్తత్వమునన్.

446. క. విను భావాభావంబులు
గని యత్యుత్తమతపంబు గైకొనువిద్వ
జ్జనుఁడు గను గాలగతి యె
ల్లను గరతలశోభితామలకముం బోలెన్.

447. క. కాలగతి గనుట శాంతికి
మూలంబై యంతరంగమున కాత్మమయ
త్వాలంబనంబు నిచ్చుఁ ద
దాలీనుండైన పురుషుఁ డక్షోభ్యుఁ డగున్.

448. వ. అనిన విని పాకశాసనుం డతని వివేకపాకంబున కచ్చెరువొంది యభినందించి యతని కిట్లనియె.

449. ఆ. దనుజనాథ యివ్విధంబునఁ గాలచా
రిత్రవేదివై పవిత్రశీల
యుతుఁడవైతి నీవు కృతకృత్యుఁడవు నీదు
వృత్తి గోరవలయు నుత్తములకు.

450. తే. లోకమెల్లను నఱచేతిలోననున్న
యట్లు గనికొని సత్త్వాదులైన మూఁడు
గుణములను బాయఁబెట్టి నిర్గుణత వెలుఁగు
నాత్మఁ గనుచున్నవాఁడ వేమందు నిన్ను.

451. క. కెలనికిఁ జూడఁగ దైన్యా
కలనం బగుచున్న యిపుడు గదిరినదశయుం
దొలఁగుం గావుతఁ గడుమే
లెలసి పరమసుఖముఁ బొందు మిచ్ఛావృత్తిన్.

452. క. అని పలికి యుచితముగ వీ
డ్కొని [1]విభవంబెసఁగ [2]నభ్రకుంజరము పయిన్
వినువీథిఁ జనియె సురలును
మునులును వేష్టింప భూతములు వినుతింపన్.

453. తే. అమృతపానంబుఁ జేసిన యంతకంటె
నద్దనుజపతి మధురవాక్యామృతమున
సంభృతానందుఁడై సురేశ్వరుఁడు దనదు
పురమునకు నేఁగి సుఖముండెఁ గురువరేణ్య.

454. వ. అని యిట్లు ధర్మతనయునకు భీష్ముండు పునర్భూతంబైన యింద్రబలి సంవాదంబు సెప్పె నని చెప్పిన విని మఱియేమి సత్కథలు సెల్లెఁ జెప్పు మని యడుగుటయు.

455. చ. పరమమునీంద్రసంయమన పక్వవివేక విభూతిరమ్య వి
స్తర మహనీయతార్కిక వచఃకలనానభిగమ్య దేవతా
సురపరిరక్షణోన్మథనశోభికటాక్షవిహార నిత్యసుం
దరశుభకాంతిపూర దురితప్రవిదారణ వీతకారణా.

456. క. ఆదిత్యమరుద్వసురు
ద్రాది సకలదేవతామయాత్మక శ్రీసం
పాదన విధావిచక్షణ
పాదసరోజా [1]మహర్ధిభక్తసమాజా.

457. మాలిని. అమలహృదయవేద్యా హవ్యకవ్యప్రసాద్యా
శమసుఖమయమూర్తీ సర్వలోకప్రవర్తీ
కమలభవనిషేవ్యా కామదూరానుభావ్యా
యమనియమవికాసి వ్యాసచేతోనివాసీ.

గద్యము :– ఇది శ్రీమదుభయకవిమిత్ర, కొమ్మనామాత్య పుత్రబుధారాధనవిరాజి తిక్కన సోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబు నందుఁ జతుర్థాశ్వాసము.

---

452. 1. విభ్రమ మెసగ నభ్ర – స. 2. భద్ర కుంజరము – ఒ. గ. ట.

456. 1. మహార్థి – శ. ష. మున్నగు పెక్కు ప్రతులు; మహర్షి – ల.

శ్రీమదాంధ్ర మహాభారతము

—x—x—

శాంతిపర్వము – పంచమాశ్వాసము

శ్రీ కరణనిపుణ చరణ
వ్యాకోచాంభోజనిత్యవాసముదిత సు
శ్లోకమునిచిత్తభృంగ మ
హాకరుణా మిళదపాంగ హరిహరనాథా.

-: శ్రీ శక్ర సంవాద ప్రకారము :-

సం- 12-221-3.

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లింద్ర బలి సంవాద రూపంబునఁ గాలప్రకారంబు విని యుధిష్ఠిరుండు దేవవ్రతునితోడ.

3. క. ఏమిట రూపగుఁ బురుషుం
[1]డేమెయి రూపుసెడు నాకునెఱిఁగింపుము తే
జోమహిత [2]యనిన నతఁ డా
భూమిపతికి నిట్టులనియె భూపప్రవరా.

4. వ. [1]ఇవ్విషయంబునకు నొక్కయితిహాసంబు శ్రీశక్రసంవాదం బనం గలదు దానిం జెప్పెద నాకర్ణింపుము నారదమునీశ్వరుం డెందును నిజేచ్ఛం [2]జరించు చుండి యొక్కనాఁడు మందాకినికిం జని కృతస్నానుండై.

---

3. 1. డేమిట - సూ. మరి కొన్ని ప్రతులు. 2. యన్న నతఁడా, యనుడు నతఁడా, యననతఁడా - అని పాఠములు.

4. 1. ఇవ్విధంబునకు - ఒ. ఓ. గ. 2. దిరుగుచుండి - వీ.

5. క. ఆనదియం దాచరిత
స్నానుండై నియతినున్న శక్రుంగని య
చ్చో నయ్యిరువురు సల్లా
పానందముఁ బొందుచుండ నాకాశమునన్.

6. తే. బాలభానుబింబంబు గీడ్పఱచునట్టి
దీప్తిమండలి [1]దోఁచె నద్దేవ[2]పతియు
మునిపతియుఁ జూచుచుండ గ్రక్కున విమాన
మవతరించి యాసన్నయై [3]యతివయోర్తు.

7. క. పురుహూతుని కభిముఖయై
కరములు మోడ్చుటయు నతఁడు గారవమున నె
వ్వర వజ్జానన యెచటికి
నరిగెద వెందుండి రాక యనియె నరేంద్రా.

8. సీ. అనవుడు నద్దేవి యాదరభరితయై
బాలార్కబోధిత పద్మజాత
యైనట్టిదాన శ్రీయన లక్ష్మి నాభూతి
యనఁగ వెలుంగుదు ననఘ యేను
స్వాహాస్వధామతి శ్రద్ధా [1]ధృతి స్మృతి
మేధల దనుజులమెచ్చి వారి
కడనుండి మెచ్చ కిప్పుడు నీకడకు నేఁగు
దెంచితి ననిన నద్దివిజనాథుఁ
తే. డేమి కారణమున మెచ్చి తేఁతమున
మెచ్చ వైతివి దానవుల [2]నీమెచ్చుచొప్పు
మాకు నెఱిఁగింపు [3]మనిన నమ్మానసీయ
వాక్య యిట్లని చెప్పె నవ్వాసవునకు.

9. క. దానాధ్యయనాతిథి స
మ్మానాది విశిష్టగుణ సమగ్రతకలిమిన్

---

6. 1. దోఁచిన దేవ - పెక్కు ప్రతులు. 2. విభుఁడు - ఖ. 3. యువిదయోర్తు - పెక్కు ప్రతులు.

8. 1. ప్రీతి - ద. 2. నీయిచ్చ - కొన్ని ప్రతులు. 3. మనియె - కొన్నిప్రతులు

దానవుల నియ్యకొంటిని
వాని విడిచి గర్వులగుట వారి విడిచితిన్.

10. వ. సత్యధర్మపరుండ వగుటంజేసి నీపాల వసియింప రుచివుట్టి వచ్చితినని చెప్పి వెండియు.

11. సీ. గురుభక్తినిరతులు సురపితృపూజన
పరులును సత్యసంభాషణులును
దానశీలురుఁ బరధనపరదార ప
రాఙ్ముఖచిత్తులు బ్రాహ్మణప్రి
యులు దివానిద్రావియుక్తులు వృద్ధదు
ర్బలదీనయోషిత్కృపారతులును
శౌచులు నతిథిభోజనశిష్టభోజులు
నేను మెచ్చుజనంబు లిట్లుగాక
తే. ధర్మమెడలి కామంబు గ్రోధంబుఁ జాలఁ
గలిగి గర్వులై బలియు[1]భైక్షంబు నిడక
పరుషవాక్కులఁ గ్రూరంపుఁజరితములను
మిగిలి వర్తించువారు నామెచ్చుగారు.

12. క. బుద్ధియు ధృతియును నీతియు
శ్రద్ధయు [1]సన్నతియు క్షమయు శాంతియు ననఁగా
వృద్ధశ్రవ యేడ్వురు మ
ద్వృద్ధిప్రదదేవతలు శ్రుతిస్మృతి [2]కథితల్.

13. క. అష్టమియగు దేవత నేఁ
గష్టాత్మత యసురులందుఁ గని విడిచితి మ
త్తుష్టికరచరితు లగుటఁ ద్రి
విష్టప[1]సదులకడ నిలిచి వెలసెద ననినన్.

---

11. 1. భిక్షంబులి (ని) డక - పెక్కు ప్రతులు.

12. 1. సన్మతియు, సమ్మతియు - అని పాఠములు. 2. కలితల్ - అ. త.

13. 1. పతుల, సురల - అని పాఠములు.

14. క. అభినందించిరి దేవ
ప్రభుఁడును నారదుఁడు నపుడు పవనంబును సౌ
రభ సుఖసంస్పర్శంబుల
నభిరామం బగుచు వీచె నల్లన యచటన్.

15. ఆ. కురిసెఁ బుష్పవృష్టి మొరసె గీర్వాణ దుం
దుభులు సిరివరింప నభినవోజ్జ్వ
లత్వమొంది దివిజులకు నేత్రపర్వమై
పొలిచి యింద్రుఁ డాత్మపురికి నరిగె.

16. క. శతమఖకమలావాసా
ప్రతిమ సమాగమ విశేష[1]బహుమతమగు నీ
యితిహాసము శ్రుతమైనఁ బ
ఠితమైనను నెఱయ సంఘటించును లక్ష్మిన్.

17. క. [1]ఇందుల [2]తాత్పర్యము నీ
డెందము నొందించి యతిదృఢ[3]కృతశీలా
స్పందితుఁడ వగుము తిరమై
యిందిర నీకడ వసించు నిభపురనాథా.

18. క. అనిన విని ధర్మజుఁడు శాం
తనవునితో జనుల కెవ్విధము నాచారం
బున నెట్టిపాటిశీలం
బున నేవిద్యను మహాత్మ ముక్తి దొరకొనున్.

19. క. అనవుడు నతనికి నతఁ డి
ట్లను విను మితిహాసమొకటి యది నీప్రశ్నం
బున కుత్తరమగు నేర్పడ
వినిపించెద గాధతరవిపేఁ నిరూఢా.

---

16. 1. బహుళంబగు - అ.

17. 1. ఇందలి - అ. ఆ. ఇ ఈ. ఊ. ఐ ల. 2. తాత్పర్యంబును డెందము - ఆ. ఆ.ఐ. ఔ. న. 3. వ్రత - అ.

-: దేవల జైగీషవ్య సంవాద ప్రకారము :-

సం. 12-222-84

20 వ. అసితుం డగు దేవలుండు [1]జైగీషవ్యుండను సంయమితోడ నీవృత్తం బెఱింగి కొనవలయు నెఱింగింపవే యనిన నమ్మహాత్ముం డమ్మునివరున కిట్లనియె.

21. ఆ. [1]శాంతిమంతులైన సౌమ్యుల కెయ్యది
నిష్ఠ దాని యందు నిరతిశయ స
మాదరంబు గలదు నాదుచిత్తంబున
వినుము తద్విధంబు విస్తరింతు.

22. క. వినుతించిన నిందించిన
[1]ననఘా మనమునఁ బ్రియంబు [2]నప్రియమును లే
కునికియు ప్రేసిన నైనను
గనలు వొడమమియుఁ బ్రబుద్ధగణ్యగుణంబుల్.

23. ఆ. ఒకటిగోరి దానికుల్లంబు [1]గందంగ
జాలిఁ బడమి యేమి సంభవించె
నేని దానఁ దృప్తి[2]నూనుట దప్పిన
పనికి వగవకునికి భవ్య[3]గుణము.

24. క. హర్షంబును మానంబు[1]న
మర్షము [2]నపరాధమును సమదభావము ను
త్కర్షాపకర్ష [3]చింతలు
నార్షసమాచారముల నిరస్తగుణంబుల్.

25. క. అవమానమునకుఁ దృప్తుం
డవు నమృతము ద్రావినట్ల యంచితసమ్మా

---

20. 1. జైగీషుండను – పెక్కు ప్రతులు.
21. 1. శాంతవంతులైన – అ. ఏ. క. ప
22. 1. ననఘాత్మమనఃప్రియంబు – ఒ. ఓ. 2. నప్రీతియులే – ఒ. ఓ.
23. 1. గుందంగ – ఆ. ఏ. డ. స. 2. నెనసియు – అ. 3. విధము – పెక్కుప్రతులు.
24. 1. నమర్షణమును వాదమును – అ. 2. నపరాధవమున మద – ఈ. 3. చిత్తులు – కొన్ని ప్రతులు.

నవిధికి నుద్వేగముఁ బొం
దువిషంబునఁ బోలె శమరతుఁడు మునినాథా.

26. క. చుట్టము [1]పగ యనుభేదం
బెట్టి జనుల[2]వలనఁ దగుల దెల్లప్పుడు నె
ప్పట్టున [3]నద్దానను మదిఁ
బుట్టదు సంతోషహాని [4]బుద్ధాత్మునకున్.

27. ఆ. ఇంద్రియములగెల్చి హృదయంబు శాంతిసు
ఖంబుఁబొంద నిర్వికారవృత్తి
యైనవానిపొందు మానితగతి దేవ
తలకుఁ బొంద నరిది ధర్మనిరత.

28. క. అని చెప్పె ననుడుఁ గుంతీ
తనయాగ్రజుఁ డాత్మసమ్మదముఁ బొంద నదీ
తనయునితో నెవ్వఁ డఖిల
జనప్రియుఁడు సకలసత్త్వసమ్మతుఁ డనినన్.

-: ఉగ్రసేన శ్రీకృష్ణ సంవాద ప్రకారము :-

సం - 12_223_23

29. వ. అమ్మహాత్ముం డమ్మహీపతికిట్లను నారదుని విషయంబుగా నుగ్రసేనునకుఁ గేశవునకు సంవాదంబు గలిగె నది నీయడిగిన యర్థంబుఁ దేటపఱుచు దాని నాకర్ణింపుము.

30. క. నరనాథ యుగ్రసేనుఁడు
హరితో నిట్లనియె జనము లభివర్ణనత
త్పరు లగుదురు నారదునెడ
నరయఁగ నతఁ డంతవాఁడె యంబుజనాభా.

---

26. 1. పరుఁడ (ను) న - ఉ. ఎ. ణ. 2. యందుఁ గలుగ దెల్లప్పుడు - పెక్కుప్రతులు.
3. నెద్దానను పెక్కుప్రతులు. 4. బుద్ధ్యాత్మునకున్, - అని పాఠములు.

31. వ. [1]అనుటయు నాకృష్ణుం [2]డగ్గురుమతి కిట్లనియె.

32. సీ. శ్రుతము నాచారంబు నతిశయవంతంబు
[1]లెడ నహంకార మొక్కింతియేని
లేదు శీలము గడులెస్స వేషము నిర్వి
కారం బమర్చ గర్వమదుఁడు
జననంబుఁ దపము దేజంబును బుద్ధియు
వినయంబు నయమును విశ్రుతములు
ధైర్యంబు వచనమాధుర్యంబు [2]శౌర్యదై
న్యక్రోధలోభనిరాసకత్వ
ఆ. మోజ యతనియందు నైజంబు లీర్ష్యయు
నుద్ధతియు నసూయయును నవజ్ఞ
యును నెఱుంగఁ డట్టిమునివరు నారదు
నఖిలజనులుఁ బొగడు టరుదె యధిప.

33. వ. అని చెప్పె నగ్గుణంబు [1]లఖిలప్రియకరంబులు సకలసత్త్వసమ్మతంబు లనిన విని ధర్మతనయుండు శంతనుతనయుతోఁ గాలావయవప్రకారంబులును యుగ ప్రమాణంబులును భూతవిధంబులు నెఱింగింపవే యని యడుగుటయు నతండు శుకుం డడుగ వేదవ్యాసమునీశ్వరుండు సెప్పిన యర్థంబులు నీయడిగి నవియును మఱియు ననేకంబులుఁ [2]గలవు సెప్పెద వినుమని [3]యజ్ఞనపతి కిట్లనియె.

34. క. [1]అనఘుఁ బరాశరసూను స
వినయంబునఁ జేరి భక్తివినతుండై త
త్తనయుండు బుద్ధిసంప
ద్ఘనుఁడు శుకుం డిట్టులనియెఁ గౌరవనాథా.

---

31. 1. అనవుడు - పెక్కుప్రతులు. 2. డన్నరపతికి, డక్కులపతికి - అని పాఠములు.

32. 1. లెవ - ఇ ఉ. ఊ. ఎ. ణ. ల. శ. ష. సూ. 2. చౌర్య - ణ. శ.

33. 1 లఖిలజన ప్రియకరంబులు - పెక్కుప్రతులు. 2. లెరుంగ నగు నెప్పెద - అ. 3. భీష్ముఁ డిట్లనియె - అ.

34. 1. అనఘు - ఆ. ఊ. ఎ. ఒ. క. ఘ. ట. ల.

35. తే. కాలవిధములు భూతసంఘప్రకార
[1]ములును లోనుగ నెఱుఁగంగవలయు [2]వాని
బహులకారుణ్యసంపద పల్లవింప
నాకు నెఱిఁగింపవే మునినాథవర్య.

-: వ్యాసుఁడు శుకునకుఁ జెప్పిన కాలావయవ నిరూపణము :-

సం. 12-224 - 6.

36. వ. అనిన విని భరితాదరుండై వేదవ్యాసమునీశ్వరుం డమ్మహనీయున కిట్లనియె.

37. క. కాలములకు భూతములకు
నాలంబనభూతమగు మహామహిమఁ గ్రియా
లీల వెలింగెడు నప్పర
మాలోకం బెందు నిష్క్రియాత్మక మయ్యెన్.

38. వ. అది భావనీయంబు.

39. క. వినుము నిమేషంబులు పదు
నెనిమిది యగుఁ గాష్ఠగాష్ఠ లిరువదియుం దో
డన పదియుం గళ యఱువది
యును మున్నూఱుఁగళలై ముహూర్తము నడచున్.

40. తే. మూఁడుపదులు ముహూర్తముల్ మోహదూర
మగు నహోరాత్రమట్టివి యన్నిగూడ
మాస మవి రెండు ఋతు వను మహితసంజ్ఞఁ
బరగ ఋతువు లాఱైన వత్సరము వత్స.

41. తే. అందు మూఁడేసి ఋతువుల [1]కయననామ
కంబులగు నుత్తరాఖ్య మొకండు దక్షి
ణాభిధాన మొక్కటియు గుణాభిరామ
యవి యహస్సును రాత్రియు ననఁగఁ బరగు.

---

35. 1. ముల కొలందులు నెరుంగంగ - అ. 2. నవియు - ఆ.

41. 1. నయన - ఇ. ఉ.

42. వ. అది యోగిజనంబుల [1]నిర్దేశంబు.

43. తే. అనఘ యుత్తరదక్షిణాయనము లమ్మ
హోత్ము లగ్నియు ధూమంబు నంద్రు మఱియు
వినుము శుక్లంబుఁ గృష్ణంబు ననుటగలుగు
సుగతి[1]కగతికి హేతువు లగుటఁ జేసి.

44. క. నరుల నెలలు నేఁడులుఁ బితృ
సురులకు దినములగు నంద్రు [1]సూరులు వరుసం
బరగు కృతత్రేతాద్వా
పర కలియుగ వత్సరముల భంగిఁ దెలిపెదన్.

45. వ. ఆకర్ణింపుము.

-: చతుర్యుగ సంవత్సర పరిమితి ప్రకారము :-

సం - 12 - 224 - 18

46 సీ. విబుధుల పంద్రెండువేలేండ్లు సనునంత
నాలుగుయుగములు నోలినడచుఁ
గృతయుగమ్మున కందుఁ జతురంశకములుఁ ద్రే
తకు [1]మూడుపాళ్లును ద్వాపరంబు
భాగద్వయంబునఁ బర్యవసితమగుఁ
గలియుగ మంశ మొక్కటన తీఱు
నిబ్భంగి పాళ్ళకు నిన్నియుగముల కం
బరయుగ్మవసువార్ధి పరిమితములు

---

42. 1. నిదర్శనంబు - న.

43. 1. దుర్గతిహేతు - పెక్కుప్రతులు.

44. 1. సురనుత - ఈ. ఔ.

46. 1. మూఁడు - శ. ష. గమనిక :- సబిందుకమైన మూడు పదము కవిత్రయము వారి ప్రయోగములలోఁగనఁ బడదని శర. దీనిని సబిందుకముగముగానే సూ. ని. గ్రహించినది.

తే. ఖద్వయ ర్తుగుణంబులు గగనయుగళ
వేదనేత్రంబులును నభోద్వితయకరసు
ధాంశు[2]లును వచ్చు మున్నూట యఱువదింట
బెంప మానుషాబ్దంబులై పేర్చియుండు.

47. వ. ఇట్లు గృతయుగంబునకుఁ బదియేడులక్షలు నిరువదియెనిమిదివేలును త్రేతా యుగంబునకుఁ బండ్రెండులక్షలుఁ దొంబదియాఱువేలును ద్వాపరంబునకు నెనిమిదిలక్షలు నఱువదినాలుగువేలును గలియుగంబునకు నాలుగులక్షలు ముప్పదిరెండువేలును మనుష్యవత్సరంబులయ్యె నిందు సంధ్యలును సంధ్యాంశంబులు ననుపేళ్లఁ గొంతేసికాలంబు సెల్లు.

48. క. క్రమమున సంధ్యలు సంధ్యాం
శములు ననంబరగు బుత్ర సకలయుగాద్యం
తములును యుగయుగమునకుం
దమలోన[1]వి సరియ కాలత త్త్వం బరయన్.

49. వ. అది యెట్లంటేని దేవసంఖ్యం జెప్పెద.

50. క. నన్నూఱులు మున్నూఱులు
నిన్నూఱులు నూఱులును మహితవర్షముల
య్యన్ని యుగములకును గ్రమా
సన్నత సంధ్యలను వానిసంధ్యాంశములన్.

51. వ. ఇట్లు కృతయుగంబునకు సంధ్యలక్షయు నలువదినాలుగువేలు దానిసంధ్యాం శంబు నంతియ త్రేతకు సంధ్య లక్షయు నెనిమిదివేలు దానిసంధ్యాంశంబు ద్వాపరంబునకు సంధ్యడెబ్బదిరెండువేలు దానిసంధ్యాంశంబు నంతియ కలి యుగంబునకు[1]సంధ్యముప్పదియాఱువేలు దానిసంధ్యాంశంబు నంతియ యివి [2]మానుషవత్సరంబులు.

---

2. లన-ల. శ.

48. 1. విపర్యకాల, విలయకాల - అని పాఠములు; విపర్యములు తథ్యంబరయన్ - ప. ల. శ.

51. 1. సంధ్యలు - క. వీ. శ. ష. 2. మానవ సంవత్సరంబులు - కొన్నిప్రతులు.

52. క. వరుస గృతత్రేతాద్వా
పర కలియుగములఁ దపంబు భవ్యజ్ఞాన
స్ఫురణము యజనము దోషా
దరమును మానవులకుం బ్రధానతఁ[1]గలుగున్.

53. క. న్యాయంబులు ధర్మంబులు
నాయువులుఁ దనూబలములు నంతంతకు వ
త్సా[1]యెంతయుఁ [2]దఱుఁగుం ద్రే
తాయుగముఁ దొడంగి మనుజతతి కరయంగన్.

54. తే. ఆయుగంబులు నాల్గు మహాయుగంబు
నాఁగఁజనుఁ దత్సహస్రంబు నలువ పగలు
దానికొలఁదియ రేయును దీనినెఱుఁగు
ప్రౌఢజనములు సుమ్మహోరాత్ర విదులు.

55. తే. అతఁడు రాత్రి నిద్రించు నిద్రావసరమ
ప్రళయ మగు లోకములకుఁ బ్రభాతమగుడు
మేలు[1]కను దివమున భూతజాలసృష్టి
పరతఁబొందుఁ బర్యాయ మిప్పాటఁజెల్లు.

56. వ. అని వెండియు.

57. తే. అనఘ బ్రహ్మంబు దేజోమయంబు శుక్ల
మగ్రభాసిత [1]మెద్దాని యతులసార
రసము విశ్వంబు నది యహర్మహితకాల
బుద్ధమై చేయు బహువిధభూతసృష్టి.

58. వ. తత్ప్రకారం బెట్టిదనిన నమ్మహనీయతత్త్వంబువలన.

---

52. 1. గుణంబుల్ – పెక్కుప్రతులు; గతులగున్ – క.

53. 1. యంతకుఁ దఱచగును ద్రేతాయుగము – బ; యంతకు – అ. 2. దొఱఁగుంద్రేతా – ల,

55. 1. కొను – కొన్నిప్రతులు.

57. 1. మైదాని – కొన్నిప్రతులు; మేధావి – న.

59. ఆ. విను మహన్మనో గగన పవ నానల
సలిల భూము లనఁగ సంభవించు
మహితవిభవములు గ్రమంబున నేడురూ
పములు జన్యజనకభావమొంది.

60. క. క్రమయుక్తిని శబ్దస్ప
ర్శములను రూపరసగంధ సద్భావములుం
దమగుణములుగా నాకా
శము మొదలగు భూతములు [1]ప్రశస్తి వహించున్.

61. క. నర[1]నుత విను మీసప్త
స్వరూపములు పురుషులంద్రు సంయమివరు లీ
పురుషులు గూడిన సృష్టికి
[2]వెరవరు లది సంఘటిలదు వేర్పడిరేనిన్.

62. వ. ఇట్టి మహిమ గలిగి.

63. క. తేజోరూపము బ్రహ్మము
ప్రాజాపత్యం బనంగఁ బరగి పురుషుఁడు
[1]ద్భ్రాజిష్ణు సత్యనిత్యా
వ్యాజమహిమ వెలుగుచుండు నకలంకమతిన్.

64. క. వ్యాపకుఁడు స్రష్ట బ్రహ్మప్ర
జాపతి నాఁబరగి నిత్యసత్యాత్మత్వో
ద్దీపితుఁడై పురుషుఁడు ని
ర్లేపుఁ డనిర్దేశముం గలిగి వెలుఁగొందున్.

65. క. సుర సంయమి గరు డోరగ
నర కిన్నర గిరి సరి ద్వన పయోధులఁ ద

---

60. 1. ప్రసక్తి, - అని పాఠము.

61. 1. వర - ఉ. ఐ ఔ. ట. 2. వెరవులనిరి - అ. ఒ. ఓ; వెరవగునది - ఏ. క. ఖ. గ. ఘ. డ. ల. స.

63. 1. భ్రాజిష్ణ - ల.

త్కరణీయములం జేయుం
బురుషుఁడు దివ్యాంతరంగమునఁ దలఁచి సుతా.

66. వ. ఇట్లు గలిగి వర్తిలుచున్న లోకంబులందు.

67. ఆ. పౌరుషంబుసూవె ఫలదమందురు గొంద
అనఘ దైవ మిచ్చు నంద్రు కార్య
ఫలము గొంద ఱెల్ల ఫలము భూతస్వభా
వంబ యంద్రు [1]గొంద అమితతేజ.

68. వ. ఇవి కర్మస్థులతెఱంగులు సత్త్వస్థులు సమదర్శనులయి యుండుదురు విశేషంబు వినుము.

69. క. శివకరము దపము మేధా
ధవ సకలజనంబులకును దానికి మూలం
బవిరళ శమ దమ సంపద
లవుట నివి మనంబుతోడ నలవడవలయున్.

70. వ. స్వాధ్యాయంబు దపంబునకు [1]బలంబిచ్చి [2]తత్ఫలంబు గావించు.

71. క. అరయంగా శబ్దంబును
బరంబు నన రెండు సూవె బ్రహ్మములు గుణో
త్తర శబ్దబ్రహ్మభజన
పరుఁడు పరబ్రహ్మమహితపదముం బొందున్.

72. క. పరమబ్రహ్మము భూతో
త్కరముం గలిగించు మ్రింగు దానిప్రక్రియతా
[1]స్ఫురితం బయ్యును బ్రకృతి
స్ఫురణను [2]శబలత్వమొంది పురుషవరేణ్యా.

73. వ. సృష్టితెఱంగు మున్నె ఱింగించితి సంహారప్రకారంబు సెప్పెద నాకర్ణింపుము.

---

67. 1. గొంద అంబుజాక్ష-పెక్కుప్రతులు; గొంద అనఘ వినుము - అ. ఆ. ఇ. ఊ. ష.

70. 1. ఫలంబిచ్చి - పెక్కుప్రతులు. 2. తత్వంబు - న.

72. 1. స్ఫురణం బయ్యును - కొన్నిప్రతులు. 2. శబ్దత్వమొంది - అ. క. ట.

74. తే. స్థావరములు జంగమములుఁ దన్నుఁగలయ
విలయ మొందిన [1]ఘటపృష్ఠవిధము దాల్చు
భూమి [2]నంబువుల్ మ్రింగు నంబువుల నగ్ని
యగ్ని ననిలుం డనలుఁ ద్రావు నాకసంబు.

75. ఆ. ఆకసమును మనసు హరియించు గంధా[1]ది
యగు గుణాళితోడ నఖిలభూత
ములును నిట్లు లయముఁ బొందిన గ్రసియించు
మనసు నాత్మగుణము నెనసి[2]విధుఁడు.

76. క. అతనిఁ బొదువు [1]సంకల్పం
బతులజ్ఞానంబు దాని నడఁచును విజ్ఞా
[2]నితఁ [3]దద్బలముఁ బురుషదే
హితనుం గాలంబు వరుస నెడలం జేయున్.

77. క. కాలం బెడలిన విద్యో
న్మీలితమగు బోధ మన్య[1]మిశ్రత్వంబుం
దూలించి వెలుఁగుచుండు వి
శాలమతీ బ్రహ్మమది ప్రశస్తము శ్రుతులన్.

78. క. విను మీసంహారణంబును
దనవస మాత్తత్త్వ [1]మవ్విధంబున దివసం
బును రాత్రియు భూతములకు
జననము విలయమును జేయు సంక్రీడమెయిన్.

79. వ. అని చెప్పి పారాశర్యుం డార్యవర్యుం డగు శుకునితో వెండియు నిట్లనియె.

---

74. 1. గతసృష్టి, ఘటసృష్టి, ఘటదృష్టి, ఘటవృష్టి, ఘనసృష్టి - అనిపాఠములు.
2. జలములు - అ.

75. 1. దులగు - ఈ. ఔ. న. 2. బుధుఁడు, విభుఁడు - అని పాఠములు.

76. 1. సంకల్పము లతుల - కొన్నిప్రతులు. 2. న్వితబలమునపురుషుఁడుదేహి - అ.
3. తత్ఫల-ఈ. ఒ. ఓ. గ. ల. శ. ష.

77. 1. మిత్రత్వంబున్ - కొన్నిప్రతులు.

78. 1. మె (మి) వ్విధమున-కొన్నిప్రతులు.

80. సీ. జనియించి విప్రుండు జాతకర్మంబును
చౌలంబు నుప[1]నీతి సంస్కృతియును
బడసి యాచార్యునిపాల నధ్యయనంబు
సేసి తానాతనిచే ననుజ్ఞ
గాంచి తక్కటివి మూఁడంచితాశ్రమముల
యందు నొక్కటి [2]పూననగు గృహస్థ
ధర్మ మాశ్రయమండ్రు తక్కినమూఁటికిఁ
గావున నదిపూని దైవపైత్రు
తే. కంబులైన ఋణంబులఁ[3]గ్రాఁచు వడుగు
నాఁటినడవడి ఋషులఋణమ్ము [4]దీర్చి
[5]వచ్చికాన కాషాయపక్వతఁ బ్ర[6]శుద్ధిఁ
బొంది మఱి యుత్తమాశ్రమ మొందు టొప్పు.

81. తే. క్రతువు సేఁత సేయించుట శ్రుతులు గాఢ
నియతిఁ జదువుట చదివించుటయును ధనము
లీగికొనుట [1]షట్కర్మంబు లింతవట్టు
నర్హకృత్యంబు లండ్రు ధరామరులకు.

—: *దానగుణంబు సర్వావర్ణ సామాన్యంబుగా నిరూపించుట* :—

సం. 12 - 226 - 14, 15.

82. వ. దానానుష్ఠానంబు సర్వజాతిసామాన్యం బయినయుత్తమధర్మంబు పుణ్య [1]పరులకు దాతవ్యంబుగాని వస్తువులేదు [2]కావ్యుం డనురాజు దనప్రాణంబు లిచ్చి

---

80. 1. వీత, నీత - అనియు పాఠములు. 2. పూననది, పూనునది-అనియు పాఠములు. 3. గ్రాఁచి - పెక్కుప్రతులు. 4. దీర్ప - ఏ. క. ఖ. ల. శ. 5. వచ్చుఁగాన - పెక్కుప్రతులు; వచ్చెఁగాన - గ. ఘ. డ. న. పీ. 6. బ్రసిద్ధి - పెక్కుప్రతులు.

81. 1. సత్కర్మంబులు - కొన్నిప్రతులు.

82. 1. పురుషులకు - అ. త. 2. గాళ్యుండు, గాలవ్యుండు. గార్ఘ్యుండు - అని పాఠములు. గమనిక :- 'అనుసీయ తథా కావ్యః సత్యసంధో మహావ్రతః. సైన్యైః ప్రాణైర్బ్రాహ్మణ ప్రాణాన్ పరిత్రాతాది వంగతః (పి. పి. యస్. శాస్త్రిప్రతి. 12-219-6) అను మూలమును బట్టియిట కావ్యుఁడనుటయే లెస్స.

బ్రాహ్మణప్రాణంబులు గాచె నౌశీనరుండగు శిబి [3]యాత్మాంగంబుల [4]నౌరస పుత్రునిని బ్రాహ్మణార్థంబుగా నొసంగెఁ గాశీపతియగు[5]ప్రతర్దనుండు బ్రాహ్మణునకై నిజనయనంబు లిచ్చె విదేహుండును జామదగ్న్యుండును గయుండును నొక్కొక్కతఱి సకలవసుంధరయును బ్రాహ్మణుల కిచ్చిరి పాంచాల్యుండగుబ్రహ్మదత్తుండు శంఖనిధి విప్రోత్తములకు దానంబుసేసె మఱియును బ్రాహ్మణులకుఁ బ్రాణశరీర[6]మణిహిరణ్యకన్యాగవాది ప్రశస్త వస్తువు లనేకు లర్థుల కొసంగిరి వారలకెల్లను సమకూరిన సద్గతుల విశేషంబులం జెప్పం బెద్ద యని వెండియు.

83. క. దానాధ్యయన[1]యజనముల
నానావిధపాపములు వినాశముఁ బొందుం
గాన యవిమేలు హింసా
హీనత ధర్మవిధిలేని యెడఁ గడువలయున్.

84. ఆ. ధూతపాపుఁడైన పూతాత్మకుండు[1]ల
ఘ్వాశి యగుచు నింద్రియముల గెల్చి
[2]మనసులోనఁ గామమును గ్రోధమును జొర
నీక బ్రహ్మపదము నిచ్చఁ గోరు.

85. ఆ. ఇట్టివాఁడు వెడల నీఁదు నింద్రియజల
మన్యుపంకలోభమయ[1]తటాది
ఘోరరూపయగు [2]నసారసంసారవి
శాలనదిఁ బ్రశాంతశాలి హృదయ.

---

3. యాత్మాంగంబులు కపోతరక్షణార్థంబుగా నొసంగె - అ. ఔ. 4. నాంగీరస - ప. ల. 5. ప్రవర్ధనుఁడు - కొన్ని ప్రతులు. గమనిక :- ప్రతర్దనః కాశిపతిః ప్రదాయ నయనేస్వకే బ్రాహ్మణా యాతులాంకీర్తి మిహచాముత్రచాశ్నుతే (పి. పి. యస్. శాస్త్రి ప్రతి 12 - 219 - 20.) అను మూలమును బట్టి యిచట ప్రతర్ధనుఁ డనుటయే యుక్తము. 6. బహు - అ.

83. 1. జపంబుల - క.

84. 1. నల్పాశి - అ. ఆ. ఇ. ఊ. త. 2. మనములోన - కొన్నిప్రతులు.

85. 1. గ్రహాది - అ; తరంగ - ఐ. 2. నపార - అ. ఒ. ఓ. గ.

86. తే. ఘనతరప్రజ్ఞయను [1]తెప్పగలుగువాఁడు
సంసరణనది గడవంగఁ జాలుఁగాక
కామమును గ్రోధమును మదిఁ గలిగి ప్రజ్ఞ
చించునేని [2]నక్కడచుట చిక్కువడదె.

87. క. గతహర్షభయక్రోధుఁడు
ధృతిమంతుఁడు నప్రమత్త [1]ధీమహితుఁడు సం
శ్రితధర్ముఁ[2]డు [3]దాంతుఁడు నగు
[4]నతఁ డవసాదంబు నొందఁ [5]డతులవివేకా.

88. క. ధర్మ మధర్మమవోలె న
ధర్మము దాధర్మవిధి విధంబునఁ దోఁచుం
[1]గర్మసమితి నొక్కొక యెడ
ధర్మగతి యెఱుంగవలయుఁ దచ్ఛాస్త్రములన్.

89. వ. అని యుపదేశించి మఱియును.

90. క. జ్ఞానంబు వడయుటకు వా
జ్మానసము [1]సునియతములు గావింతురు స
మ్మానితశాంతికొఱకు వి
జ్ఞానంబున నాత్మనియతి సల్పుదురు బుధుల్.

91. క. ఈ తెరువున వేదవిదుఁడు
వీతామ్నాయుండు ధర్మవేదియుఁ [1]బాప
స్పృతుఁడు సరియై కడతు ర
నాతురత జరామరణమహాంభోరాశిన్.

---

86. 1. తెప, తేరు - అని పాఠములు. 2. నాకడపట - ఏ. ఒ. ఓ. ఖ. గ. ఘ. ఙ. శ. ష

87. 1. ధీమంతుఁడు - ఒ. న 2. దుదాత్తుఁడు - కొన్నిప్రతులు. 3. శాంతుఁడు - ఙ. 4 నతని కసాధ్యంబు గలదె యతుల - అ; నతఁడవసానంబునొందఁ డతుల - న. ఙ. 5. డమల - డ.

88. 1. ధర్మసమితి - ఇ. ఊ. ఐ. గ. ఙ; ధర్మగతియొక్కొక - బ.

90. 1. నియతములుగ, నియమములు (గ) ను, సునిశితములు - అని పాఠములు

91. 1. బోధా - కొన్నిప్రతులు.

92. వ. ఆచారనేమియుఁ బ్రాణ[1]యుగంబును నపానాక్షంబును [2]హ్రీవరూథంబును నుపాయాపాయకూబరంబును ఘ్రాణశ్రవణవాహనంబును [3]జ్ఞానసాధికరంబు [4]సర్వతంత్రప్రతోదంబును ద్వ్యాగరశ్మియును నగు యోగరథంబు నెక్కి వెరవు గలవాఁ [5]డక్షరపదంబు [6]సారంజనఁజాలు నారథికుం డాతంత్రంబు ప్రభావంబు నంజేసి.

93. క. వరుసన ధరణీపవనా
బర జల తేజముల గెలుచు బలమెక్కి యహం
కరణంబు ద్రోచు బుద్ధిం
బరువడి నడఁగించుఁ బ్రకృతిపనిఁ బెడఁబాపున్.

94. ఆ. భూమిజయము దొడఁగి పురుషుఁ డంతంతకు
వృద్ధిఁబొందు యోగసిద్ధిఁ బొందుఁ
బొగయు [1]మిడుఁగులును [2]బొనుఁగు లేని శిఖయు
[3]బహులశిఖలు నైన పగిది ననఘ.

95. తే. విను మహంకారజయము పృథ్వీముఖంబు
లైనవానిని బుద్ధిప్రధానమును జ
యించు నట్టిసంస్కారంబు నిచ్చుదాన
వగు మహాను[1]భావంబు సంయమివరులకు.

96. వ. ఇది యోగప్రకారంబు.

97. తే. అనఘ యింద్రియముల విషయముల మీఁద
నిగుడనీక మనంబుతో మగుఁడ దిగిచి

---

92. 1. యుగ్యంబు - అ. క. ట. త. శ. ష. 2. హ్రీతూబరంబును, హ్రీకూబరము - అని పాఠములు. 3. బుద్ధి - అ. ఆ. ఇ. ఊ. ఐ. త. 4. ధర్మ ప్రతోదంబులును - స. మున్నగు పెక్కుప్రతులు. 5. డక్షయ - అ. గ. ద. ల. 6. సారంజాలు - పెక్కుప్రతులు; సారంజనంబోలు - ఐ.

94. 1. మిణుఁగులు - కొన్నిప్రతులు. 2. బొలయని శిఖయును - కొన్నిప్రతులు. 3. బహుల విశిఖలైన పగిది - ఈ. ఖ. ఘ.

95. 1. భావములు - కొన్నిప్రతులు.

యాత్మఁగూర్చుట సాంఖ్యుల యనువు సాంఖ్య
యోగములు రెండు నారయ నొక్క[1]తెరువ.

98. క. ఈరెండుప్రకారంబుల
వారలకును మమత విడువవలయుట సరి ని
స్సారపు సంసారమునకుఁ
గారణము మమత్వమగుటఁ గవిజనముఖ్యా.

99. వ. భూత తారతమ్యంబులు సెప్పెద నాకర్ణింపుము జంగమస్థావరంబుల[1]యందు జంగమంబులు లెస్స యవి జారాయువు నండంబును నుద్భిదంబును సేదంబును ననుజనక[2]విశేషంబుల జనియించి బహుపాదంబులును ద్విపాదంబులును నై యుండు నందు మనుష్యులు మేలు మనుష్యులయందు జాతిధర్మోపధారకు లెక్కుడు [3]జాతిధర్మోపధారకులయందు విప్రులుత్తములు విప్రులయందు వేదజ్ఞు లుదాత్తులు వేదజ్ఞులయందు బ్రవచనశీలు [4]రుత్కృష్టులు ప్రవచన[5]శీలురయం దాత్మజ్ఞు లధికులు వారలు సర్వధర్మవిదులు సత్యసంకల్పులు నధిభూతాధి[6]దైవవేదులు నగుదురు వారలం జూవె దేవతలు బ్రాహ్మణు లంద్రు వారెల్ల వారికి నమస్కారాద్యుప[7]చారాదరణీయులు వారికి సరిలేరు వారాధారంబుగా సమస్తజగంబులుఁ బ్రవర్తిల్లుచున్నవి యని చెప్పి యమ్మహాత్ముండు వెండియు.

100. తే. బ్రాహ్మణు[1]నకుఁ బ్రధానవర్తనము వినుము
నిర్మలజ్ఞాన[2]యుక్తుఁడై కర్మసమితి
నలఘు[3]నిష్ఠమైఁ జలుపంగవలయు దాన
సంశయములెల్లఁ [4]బాయుఁ బ్ర[5]సాదమొందు.

---

97. 1. తెరవు – ఈ ఒ ఓ. ట

99. 1. కంటె – ఆ. ఇ ఊ. ట. త. 2. నవిశేషంబుల – కొన్నిప్రతులు. 3. వారలయందు విప్రులుత్తములు – గ. 4. రుదాత్తులు. – అ. 5. శీలు రెక్కు డరయ నందాత్మజ్ఞు – ద. 6. దైవాధ్యాత్మ వేదులు నగుదురు – వీ. శ. ష. మరికొన్ని ప్రతులు. 7. చార సమారాధ నీయులు – పెక్కుప్రతులు.

100. 1. ల – పెక్కుప్రతులు. 2. వృత్తుఁడై, వర్తుఁడై – అనిపాఠములు. 3. నిష్ఠమై సలుపంగ – వీ. శ. ష. 4. విడువ – ప. ల. 5. శాంతమొందు – న.

101. క. ఇయ్యఖిలము సృజియింపఁగ
నెయ్యది ప్రభు వమ్మహామహితభూతము పొం
దయ్యెడి శుభంబు దపమునఁ
జయ్యన సిద్ధించు నది [1]విసంశయ మనఘా

102. క. మైత్రిం బోలెడు [1]ధర్మము
ధాత్రీదివిజు[2]లకు లేదు దాని నడిపినం
బుత్రా యేకర్మంబు ప
విత్రత[3]యును [4]వలవ దది వివేకముఁ జేర్చున్.

103. వ. అనిన విని శుకుం డాసంయమివరున కిట్లనియె.

-: వ్యాసుఁడు శుకున కుపదేశించిన పరబ్రహ్మప్రాప్తి సాధనప్రకారము :-

సం. 12 - 231 - 3.

104. క. పరమబ్రహ్మపదము న
ధ్వరముననో ప్రజ్ఞ పెంపువలననో యోగా
చరణముననో సాంఖ్యసమా
దరణముననో పొందవచ్చుఁ దత్త్వజ్ఞవరా.

105. చ. అనుటయు నమ్మునిప్రవరుఁ డాతని కిట్లను నీవు పేరు గ్రు
చ్చిన[1]యవి యెల్ల [2]మేల సవిశేష[3]తపంబును నింద్రియప్రవ
ర్తనముల నిగ్రహించుటయు[4] రాగము లోభముఁ ద్రోపఁ జాలు నే
ర్పును దృఢవిద్యయుం గలుగుపుణ్యుఁడు వొందఁగ[5]నోపు బ్రహ్మమున్.

---

101. 1. యసంశయ - ఐ. వీ ష.

102. 1. కర్మము - కొన్నిప్రతులు. 2. న - ఆ. ఇ. ఐ. క. ట. 3. యన - ఏ. ఔ. 4. దలపనది, నడపనది - అని పాఠములు.

105. 1. యివి - ఉ. ఎ. ణ 2. మేలు - ఎ. ణ. షు. ల. శ. ష. 3. పరంబును, పథంబులు, పదంబును - అనిపాఠములు. 4. లు - ఏ. ఒ ఓ షు ఐ. 5. నేర్చు జాలు - అని పాఠములు.

106. క. విను [1]మందు నొకవిశేషం
బనఘా బుద్ధీంద్రియంబు లైదును బరముం
గను వెలుఁగున కడ్డము [2]వా
ని నడంగింపంగ మనసు నిపుణత యొప్పున్.

107. క. మనసు నియమింప భూతా
త్ముని యత్నం [1]బోపు నియమమునకున్ లోనై
మన సింద్రియములఁ గుదియిం
చిన శబ్దాదు[2]లు దొఱంగి సిద్ధి దొరకొనున్.

108. ఆ. కనుట వినుట యాదిగాఁగల యింద్రియం
బుల కగోచరంబు బుద్ధి [1]దీప
రూపుగాఁగఁ దోఁచు రూపశబ్దాది గు
ణత్త్వరహితమైన తత్త్వ మనఘ.

109. చ. వినయము విద్యయుం గలుగు విప్రునియందును గోవునందు నొ
ప్పు నెఱయు హస్తియందు నొకపోఁకకుఁ బోవనికుక్కయందు దా
ని నడిచి తెచ్చి వండి తిను నీచపుమాలనియందుఁ దుల్యద
ర్శనులు దదంతరాత్ముని నిరంజనునిం గను[1]నట్టి పండితుల్.

110. క. స్థావరముల జంగమముల
నావిభుఁడు వసించు నతనియందు నవి నిస
ర్గావాసిత నుండును ద
[1]ద్భావన మెఱుఁగుట తదైక్యపదముం జేర్చున్.

111. తే. ఉరము నఉరమును ననంగలవు రెండు
మూర్తు లాత్మ కఖిలభూతములను బూర్వ

---

106. 1. మింక - ఔ. ల. 2. వాని నడప నొపినను మనసు - త; వాని నయడఁ గింపంగ మనసు - అ.

107. 1. బోవ్పు - ట. ల వీ. శ. ష. 2. ఎదొఱంగ - కొన్నిప్రతులు.

108. 1. దెసను - కొన్నిప్రతులు.

109. 1. వారు - అ.

110. 1. ద్భావమెఱుంగుట - కొన్నిప్రతులు.

మొలయు మృతమన దివముననుండు నమృత
మనఁగ నపరంబు రెంటినిగను బుధుండు.

112. క. ఈలోకంబుల నెల్లం
గాలము పక్వంబు సేయఁగా నెవ్వాఁ డ
క్కాలము పక్వముసేయం
జాలుఁ నతం డమృతు నజరు సత్యుఁ గనుటకున్.

113. తే. విను నవద్వారపురమున [1]వెలుఁగుచుండు
హంసుఁ [2]డతనిన యతురుఁ డమృతుఁ డంద్రు
పరమ[3]యోగి యాత త్త్వంబు భంగిఁ గాంచు
యోగ్యసత్క్రియాభ్యాస వైరాగ్యపరుఁడు.

114. వ. అని చెప్పి యప్పారాశర్యుండు వెండియు.

115. తే. అనఘ విను కామమును గ్రోధమును భయంబు
నిద్రయును లోభమును జాల నిందితములు
యోగిజనులకుఁ గావున నుడుగవలయు
వీని నైదింటి నచలావధానవృత్తి.

116. శా. కామంబుం బెడఁబాచుఁ బండితుఁడు సంకల్పంబు వర్జించి ని
ద్రామోహంబు నడంచు సత్త్వగుణచింతన్ లోభముం బ్రాజ్ఞసే
వాముద్రం దొలఁగించుఁ గ్రోధము శమవ్యాప్తిన్ మగుడ్చున్ మతి
శ్రీమాన్యా భయ మప్రమాదమున [1]నిర్జించున్ దృఢస్వాంతుఁడై.

117. తే. శిశ్నము నుదరమును ధృతిఁ జేయుఁ గాలుఁ
జూడ్కిఁ [1]జూడ్కిని వినికిని శుద్ధమాన
సమున [2]మానసవాక్కుల విమలవిద్య
నవహితుండు రక్షించుఁ గులాగ్రగణ్య.

---

113. 1. వెలయు - ఎ. 2. డాతని నతురు - కొన్నిప్రతులు. 3. యోగ తాత్పర్యంబు - ఒ. ఓ; యోగులాతత్త్వంబు - వా. మరి కొన్నిప్రతులు.

116. 1. వర్జించున్ - ఒ. ఓ. గ. న.

117. 1. వినికియు వినుమవిశుద్ధ - వీ. ష. 2. మనసును వాక్కును - అ.

118. వ. మఱియు నొక్క[1]తెఱంగు సెప్పెద.

119. తే. ఇంద్రియములలో నొక్కటియేనిఁ బట్టు
వడక వెడలిన నాగంటిఁ బ్రజ్ఞగాఱు
నట్లు కావున [1]మనసు మున్నాఁగి వినికి
యాదియగు సైదుఁ గ్రమమున నాఁగవలయు.

120. క. మనసును నింద్రియములునుం
దనయం దొడుఁగంగఁ జేయుఁ దానుఁ దెలివి నొం
ది నిరంజనత్వసిద్ధిం
గని [1]యపధూ మానలంబు కరణి వెలుంగున్.

121. మ. మన[1]సేకాగ్రతఁ [2]బొందఁజేయు జనసమ్మర్దంబు వర్జించి శూ
న్యనికేతాద్రి గుహావివిక్త[3]వన దేవాగార ముఖ్యంబులై
న నివాసంబుల నుండఁ గావలయుఁ దన్మన్నించినం గీడు సే
సిన హర్షంబు నమర్షముఁ హృదయముం జెందింప కక్షోభ్యుఁడై.

122. క. సనుదృష్టిని [1]జాయియుఁ గన
కముఁ జూచుచు సత్సమాధికలితంబగు వృ
త్తమునడిపిన శబ్దబ్ర
హ్మము షణ్మాసముల యోగి [2]యతివర్తించున్.

123. క. నుత విను శబ్దబ్రహ్మ[1]ము
నతివర్తించి భువనత్రయమునను యోగా

---

118. 1. విశేషంబు - స.

119. 1. మనము - కొన్నిప్రతులు.

120. 1. గత - వీ శ. ష. మరి కొన్నిప్రతులు.

121. 1. యేకాగ్రత - వీ. శ. ష. 2. నొందఁజేసి, బుద్ధిఁజేసి - అని పాఠములు. 3. తరు దేవా - కొన్నిప్రతులు.

122. 1. లోష్టము - అ; రాయిని - పెక్కుప్రతులు. 2. మతి - అ. ఇ. ఊ. ఐ. వీ. స; యైవర్తించున్ - శ.

123. 1. నియతి - వీ. శ. ష.

న్వితుఁ డగుమని గను [2]నజు శా
శ్వతు నచలుఁ బురాణతము[3] నజరుఁ బరమాత్మున్.

124. వ. అనిన విని శుకుండు వేదవ్యాసమునీశ్వరునితో నిట్లను వేదంబు గర్మముల నాచరించుటయుం [1]బరిత్యజించుటయుం జెప్పు నివ్విధంబులు పరస్పర [2]విరుద్ధంబులై యున్న యవి యిం దెద్దాన నెట్టిగతి సిద్ధించు నేర్పడ నెఱింగింపవే [3]యనుటయు నతం డిట్లనియె.

125. ఆ. విను ప్రవృత్తికర్మ మనఘ నివృత్తి ని
ష్కర్మ మరయ బంధకంబు మోక్ష
ణంబు నగుట బోధనత్వసంపన్నులు
సొరరు కర్మతంత్రకరణమునకు.

126. క. కొందఱు కర్మకరణ మభి
నందింతురు వారలకు జననమరణములం
బొందక పోరాదు మహా
నందముఁ బొందుదురు నిత్యనైష్కర్మ్యపరుల్.

127. ఆ. చిత్తశుద్ధి మాత్రఁ జేసెనేనియు నవి
ద్యాత్మకంబ చూవె యరయఁ గర్మ
మది దొఱంగు టంచితాత్మ విద్యాత్మక
ధర్మ[1]మదియ మోక్షదంబు [2]సుమ్ము.

128. ఉ. గుమ్మడిపువ్వుఁ [1]దేనియయుఁ గూపము నైందవరేఖ కాంతియుం
జుమ్మరయంగఁ గర్మఫలశోభనసంపద జున్ననేఱుఁ బూ
ర్ణమ్మగు చంద్రబింబము ననందగు నిర్మలవిద్యగాఢపా
కమ్ము ఫలోదయం బది యఖండసుఖాత్మపదంబు పుత్రకా.

---

2. నటు - కొన్నిప్రతులు; గొను - ట. 3. నజేయు, నజితు - అని పాఠములు.

124. 1. నిష్కర్మతయును జెప్పు - ప. 2. విరోధంబులై - కొన్ని ప్రతులు. 3. యనుడు (యనుటయు) నతం డతని కిట్లనియె - పెక్కు ప్రతులు.

127. 1. మాత్మ మరయ, యుతము. మోక్ష - అని పాఠములు. 2. సూవె, సువ్వె - అని పాఠములు.

128. 1. తేనెయును - ఉ. ఎ. ణ. ల.

129. వ. [1]కర్మంబునం గానిదియై విద్య నయ్యెడునట్టి తెఱం గెఱింగించెద.

130. క. విను రేఖామాత్రపుఁ జం
ద్రునియట్టుల జీవుఁ డతని [1]దుష్పథముఁ బో
లిన యజ్ఞానము నపగమ
మున బోధానందసాంద్ర[2]పూర్ణతఁ బొలుచున్.

—: బ్రహ్మచర్యంబు బ్రహ్మవిద్యాప్రాప్తికి ముఖ్యకారణంబని చెప్పుట :—

సం. 12 - 234 - 12.

131. వ. అని చెప్పిన విని విద్య యెట్టివారికి నలవడు నెఱింగింపవే యనిన నందను నితో గంధవతీనందనుం డిట్లనియె.

132. తే. బ్రహ్మచర్యసమేతతపంబు [1]విపుల
కాననమున వానప్రస్థగణముపొంత
నిలిచి చేయుచుఁ బర్ణశాలలకు నుచిత
కాలము[2]నఁ [3]జని [4]యెత్తి భిక్షలు భుజించి.

133. క. [1]నుతియు [2]నమస్కృతియును లే
క తిరిగి శుభమశుభమనువగం బొందక గో
ష్ఠి[3]తెరువు సొరకుండుట సు
వ్రతమది [4]యధ్యాత్మవిద్యఁ బ్రచురముఁ జేయున్

---

129. 1. ఈ కర్మంబునం - ల.

130. 1. దుష్పదముం, దుష్పథమున్, దుష్పర్యముం - అని పాఠములు. 2. పూర్ణత, బోలున్, పూర్ణంబగుచున్ - అని పాఠములు.

132. 1. విమల - న. ల. 2. ల - కొన్నిప్రతులు. 3. జనినియతి - ఆ. ఇ. ఊ. 4. దత్త - అ.

133. 1. స్తుతియు, మఱియు-అని పాఠములు. 2. దిరస్కృతియును - న. స. 3. తెరవు, తెరఁగు - అని పాఠములు. 4. తపమధ్యాత్మ, వరయధ్యాత్మ, పరమధ్యాత్మ, మదెయధ్యాత్మ - అని పాఠములు. 5. బ్రచురత - ఏ. ఐ. ఔ. క. డ. న. ల.

134. ఆ. అనుడు నతఁడు కర్మమఖిలంబు [1]నీడఁబో
విడుచు టొప్ప దండ్రు వేదవిదులు
దాని నాదరింపఁ [2]దగదొకో సంయమి
ప్రవర సందియంబు వాపవలయు.

135. వ. అనినం గర్మంబు విడుఁగమియు విడుచుటయుం గలిగియుండుఁ దదీయ యోగ్యతావిశేషంబు లెఱింగించెద.

136. సీ. వినుమని [1]ముని యిట్టులను బ్రహ్మచారి గృ
హస్థ వానప్రస్థయతులు విహిత
కర్మనిష్ఠత సిద్ధిగాంతు రాశ్రమ[2]చతు
ష్కముఁ [3]జతుష్పట్టికాఘటితమైన
నిఃశ్రేణి తుది[4]ముట్టు నెల వెక్కుటకు నిట్టి
క్రమవర్తనము సుకరంపుమార్గ
మాయువు [5]మొదలి [6]నాలవుపాలు గురుపాల
దాసునియట్ల సంతతము బనులు
తే. ప్రీతిఁ జేయుచుఁ గుడిచిన పిదపఁ గుడిచి
శయ్యఁ జెందిన నాతని చరణయుగము
గరయు[7]గంబున నొత్తుచుఁ గలితనిద్రుఁ
డైన నిద్రించు బ్రహ్మచర్యాన్వితుండు.

137. క. రసగంధప్రముఖంబుల
దెస వేడుక లేక గురుమఱికి వచ్చిన య
ట్టిసమయములఁ దగ వేదా
భ్యసనంబులు సేయుచుండు నాతఁడు నియతిన్.

---

134. 1. నద (య) యు, నరయ, నడయు - అని పాఠములు. 2. దగదకో, దగదెపో అని పాఠములు.

136. 1. మఱి - ల. 2. చతుష్కర్మము షష్టికా - అ. త; చతుష్కర్మము చతుఃషష్టిమి - కొన్నిప్రతులు 3. జతుష్వదీషుటిత - వీ. 4. ముట్ట - ఒ. ఔ. క. న. శ. ష. 5. మొదల - కొన్నిప్రతులు. 6 నాలవ, నాలువ, నాల్గవ - అని పాఠములు. 7. తలంబున - ఎ.

138. వ. ఇది బ్రహ్మ[1]చారిప్రకారం బాతం డాశ్రమాంతరగతుండయి వర్తించు విధం[2]బు సెప్పెద.

139. సీ. సవినయంబు[1]నఁ దనశక్తితో గురునకు
దక్షిణయిచ్చి యాతండు వనుపఁ
గా సమావర్తన కార్యంబునడపి వి
వాహమై హవ్యకవ్యముల నతిథి
తోషణబాంధవపోషణంబు[2]ల సత్య
భాషల నిజదారపరతఁ బుత్ర
సంశిక్షఁ గ్రతువిశేషంబుల నొక యాయు
రంశంబు [3]గడపి గృహస్థధర్మ
తే. వృత్తిఁ గృతకృత్యుఁడగు నగ్ని విడువ కడవిఁ
[4]బూరిపంటల ఫలమూలములను [5]భిక్షు
పూజ[6]సలుపుచుఁ బరిశిష్ట[7]ములు భుజించి
తపము సేఁత వానప్రస్థధర్మసరణి.

140. క. వానప్రస్థప్రక్రియ
దా నొక[1]పా లాయువునఁ బదంపడి తుదిపా
[2]లై నను సన్న్యాసాను
ష్ఠానమునకుఁ జొచ్చువాఁడు శాంతాత్మకుఁడై.

141. వ. ఇట్లాయురంశంబుల నాలుగుం జెల్లుట యుత్తమధర్మ[1]స్వరూపం బంశత్రయ [2]కాలాచరితంబై న యాశ్రమ[3]త్రితయంబు ప్రవర్తనంబులఁ [4]గషాయపక్వం

---

138. 1. చర్యాశ్రమ ప్రకారంబు నతఁడా - కొన్నిప్రతులు. 2. బెటింగించెద - అ.

139. 1. గ - వీ. మఱి కొన్నిప్రతులు. 2. సదార సంగ్రహ విధియును సమత - గ. 3. నడపి - అ. ఏ. ఒ. ఓ. ఔ. క. న. 4. భూమి - గ. 5. దేహ - కొన్నిప్రతులు. 6. సేయుచు - ల. 7. మనుభవించు - కొన్నిప్రతులు.

140. 1. పాలయ్యె నంతఁ దడయక తుది - ఈ. ఒ. ఖ. ఘ. న. బ. ల. 2. లూనుడు. లూనుదా - అనిపాఠములు.

141. 1. ప్రకారంబు, ప్రకారంబంశ - అని పాఠములు. 2. కాలాను చరితంబు - ఐ. 3. త్రియంబు - గ. వీ. 4. గాషాయంబులు పక్వంబులగుటయు - ఈ. ఏ. ఖ. ఘ. డ.

బగుటయుఁ జతుర్థాశ్రమంబుఁ జెందుట కృత్యంబు దానితెలుం గెఱింగిం
చెద నవహితుండవై యాకర్ణింపుము.

142. సీ. ఆత్మయం దగ్నిసమారోపణము సేసి
యజనమాంతరముగ నకృతసంధి
విగ్రహుం డగుచుఁ బరిగ్రహావిముఖుఁడై
ముండుండు ననికేతనుండు వృక్ష
మూలవాసియును గపాలధారుండు నే
కాకియు నక్రోధకామశోకుఁ
డును గాఁగవలయు భిక్షునకు నిందాస్తుతుల్
[1]దనయంద యడఁగంగఁ దాను బరుల
తే. దిక్కువలుకక దివియెల్లఁ బిక్కటిలఁగఁ
దానయున్నట్లు గనుచు నేమేనిఁ [2]గుడిచి
యెద్దియేనియుఁ గట్టి [3]యెందే శయించు
నతని దేవతల్ బ్రాహ్మణుఁ డంద్రు పుత్ర.

143. క. జననికరములకుఁ దొలఁగును
ఘనభుజగంబులకుఁబోలెఁ గనుఁ బీనుఁగుఁగా
వనితం దనుఁబాటించిన
ననఘా నరకముగఁ దలఁచు నతఁడు మనమునన్.

144. తే. అతనివలన భూతములకు నభయమగుట
భూతములదెస నభయంబ యాతనికిని
బుత్ర యీగు లెల్లవియును భూతములకు
నభయ మిచ్చోటఁ బోల వం ద్రార్యజనులు.

145. ఆ. జంతుపదములెల్ల దంతిపదంబులో
నడఁగుక్రియ నహింసయందు సకల
ధర్మములు నడంగుఁ గర్మసంత్యాగికి
నైన భూతదయ సమ్యగ్గుణము.

---

142. 1. ద (త) నయందు నడఁగంగ, తనయెడఁ గలుగంగ - అని పాఠములు.
2. గుడుచు - అ. ఉ. 3. యెందేనియుండు, యెందేనరించు - అని పాఠములు.

146. వ. కావున.

147. క. జగములకెల్ల శరణ్యుం
డగుచు నమృతసిక్తమైనయట్టి మనసుతో
విగతాఖిలలేపస్థితి
గగనము నట్లుండు నతఁడు గణనాథుఁడై.

148. వ. అని చెప్పి యప్పరాశరనందనుండు వెండియు నిట్లనియె.

-: వ్యాసుఁడు శుకున కుపదేశించిన యంతర్యాగ ప్రకారము :-

సం. 12 - 314 - 2.

149. తే. హృదయవేదికయందు సమిద్ధమూర్తి
వెలుఁగు[1]చుండు [2]తేజమునందు వేల్చుఁ బ్రాణ
ములను యాజి యట్లంతరమున నొనర్చు
యాగమున వీతకల్మషుఁడై వెలుంగు.

150. క. విను మాత్మతీర్థసంసే
వనము తెఱం గెఱుఁగునట్టివానికిఁ దిరుగం
జనవలయునె పెఱచోటుల
కని చెప్పుదు [1]రాశ్రితులకు నధ్యాత్మవిదుల్.

151. తే. అవనిఁబొందదు దివమున నప్రమేయ
మండజంబు హిరణ్మయమండమధ్య
మున వెలుంగు నుజ్జ్వల పతఘనత దాని
నెఱుఁగు [1]సంతతయోగసమేతుఁ డనఘ.

152. క. విను నూఱంచులుఁ బండ్రెం
డనుపమధారలును నై నిజాస్యము విశ్వం
బును బొదువఁ దిరుగుకాలం
బనుచక్రము దురవబోధ మది యడఁగు గుహన్.

---

149. 1. చుండఁ దేజమునను - ల. 2. తేజంబున వెలయు - ద.

150. 1. రాశ్రితులకు నాగమవేదుల్ - ఔ. గ; రమసులైన యాగమ వేదుల్ - ద.

151. 1. నంతర - ల; నంతన - ఖ. ఘ.

153. ఆ. మనసు నింద్రియములఁ బని[1]గొని పురుషుండు
ప్రచురశిక్ష లేని రథ్యసమితి
నడుపు రథికుమాడ్కి నడవడి నని యీడ్చి
నట్టులైన నశుభ మావహిల్లు.

154. క. తనకు మహితప్రసాదం
బొనరక యున్నేనిఁ గీళ్లు లొలయు నది[1]దృఢ
[2]త్వనిరూఢమైనఁ జేకులు
ననంతపదసిద్ధి దాని కను వెఱఁగింతున్.

155. తే. సర్వసంకల్పరహితుఁడై సత్త్వమున[1] వి
నిశ్చలంబుగఁ జిత్తంబు నిలుపవలయు
సత్త్వసక్తచిత్తంబు ప్రసాద మొసఁగు
దానఁ గాలంబు నడపు టుత్తమవిధంబు.

156. క. వినుము నివాసస్థానం
బునఁ [1]గంపనరహితదీపము వెలిఁగెడు చా
డ్పున నంతరాత్మ వెలుఁగుచు
నునికి ప్రసాదంబుభంగి యుత్తమధిషణా.

157. క. [1]వినుత ప్రసాదవంతుఁడు
దనయందు నిరంజనముగఁ దన్ననిశంబుం
గనుఁగొనుచు నియతి నియతా
శనుఁడై యుండుట యొనర్చు శాశ్వతపదమున్.

158. తే. అతుల వేదాంతశాస్త్ర మహాంబురాశి
ద్రచ్చి పుచ్చి నవనీతమిచ్చి[1]తిని స

---

153. 1. గొను - కొన్ని ప్రతులు.
154. 1. తగన్ - అ. ఇ. ఉ. 2. తనవళమైన - ఆ. ఇ ఉ.
155. 1. వినిశ్చితంబున, వినిశ్చలమ్ముగ - అని పాఠములు.
156. 1. గంపనము లేని దీపము - క.
157. 1. వినుతత్ప్రసాద - వా; వినుతప్రసాద - పెక్కు ప్రతులు.
158. 1. తిపుడు - అ.

[2]మాదరంబునఁ గైకొను మనుసరించు
నిర్మలాత్మ తపస్వికి నీవునొసఁగు.

159. ఆ. సకలరత్నపూర్ణ సర్వవసుంధరా
చక్రదానవిధియు [1]సరియనంగ
[2]రాదు విశ్వవేదరాశి సారాధ్యాత్మ
విద్య యిచ్చుటకు వివేకధుర్య.

160. వ. అని యుపదేశించి యింక[1]నేమి వలతనిన శుకుండు దీనికంటె వినవలయు [2]నది గలదె దీనిన [3]సుదృఢంబుగా ననుగ్రహింపవే యనుటయు ననుకంపా విధేయుండగు [4]సాత్యవతేయుం డతని కిట్లనియె.

161. క. భూతంబులఁ [1]బచరించుచు
భూతాత్ముఁడు వానిఁ దనవిభూతి నడంచున్
భూతాహరణంబు నిజ
ద్యోతనము దదీయవృత్తి దుర్దశపుత్రా.

162. క. అవయవము లెట్లు [1]కూర్మము
[2]నివిడించును లోని[3]కడఁచు నెఱి [4]నట్టుల భూ
తవితతి భూతాత్ముండును
బ్రవర్తన నివర్తనముల పాల్పడఁ జేయున్.

163. క. మాయా[1]శబలుండై యటు
సేయక పోఁడామి భూతసృష్టి యొనర్చున్

---

2. నాదరంబు - అ.

159. 1. సరియురాదు - అ. ఆ. ఇ. ఊ. ఐ. 2. రామరమణవేద - క. ట; రమణ విశ్వవేద - ఆ. ఆ. ఇ. ఊ. ఐ.

160. 1. నేమి యడుగ వలత, నేమి వినవలతనిన - అని పాఠములు. 2. నదియు నుంగలదె - ఆ. ఇ. ఉ. ఊ. ఐ. ఒ. ఓ. 3. సుద్రుపంబుగా - ల. 4. పారాశర్యుండతని - ఎ.

161. 1. బ్రపరింపుచు, బ్రపరించును, బచరించును, వరియించును - అని పాఠములు.

162. 1. గమతము - న. 2. వివిరించును - ద, నివుడించును, - అని పాఠములు. 3. కణఁచు, నిగుడ్చు, కుడుచు - అని పాఠములు. 4. నట్లన - ఉ. ఎ. ణ.

163. 1. శబలుఁడునై - బ.

మాయఁ [2]బెడఁబాప భూతని
కాయాభావమగు నదియ కవిజనముఖ్యా.

164. తే. గగన పవన తేజో జల క్ష్మా గుణములు
సూవె శబ్దాది[1]కంబును శ్రోత్రముఖ్య
కంబునై చెల్లు [2]విషయచయంబు నింద్రి
యవ్రజంబు[3]ను సర్వంబు నడఁచు శమము.

165. క. విను మైదింద్రియములకును
మనంబు షష్ఠంబు సప్తమత్వము బుద్ధిం
[1]బనుగొను భవ్యక్షేత్ర
జ్ఞునియం దష్టమతగల్గు సుగుణాభరణా.

166. తే. [1]తలఁచు [2]మనమందు నిశ్చయదశ యొనర్చు
బుద్ధి [3]సత్త్వైకసాక్షిత్వమున వెలుంగు
నంతరాత్ముండు క్షేత్రజ్ఞుఁ డనఁగ వాని
మెఱపు [4]సత్త్వాదిగుణములై మెఱయు వత్స.

167. తే. [1]స్వస్థతయు దుఃస్థతయు జడత్వమును గ్రమ వి
గణన సత్త్వరజస్తమోగుణము లవి [2]స
మీరితము లగు [3]టడఁగుట యింద్రియంబు
లడరు [4]టొదుఁగుట బుద్ధికృత్యములు [5]పుత్ర.

---

2. వెడవాప, బెడఁబాపు, బెడఁబాపి - అనిపాఠములు

164. 1. కంబులై, కంబైన, కంబులు - అని పాఠములు, 2. విషయంబునందు. నింద్రియ - ఒ. ఓ. ఖ. ఘ. బ. 3. నీసర్వంబు - ల. కొన్నిప్రతులు.

165. 1. బని గొను - స. మరి కొన్నిప్రతులు.

166. 1. తలఁపు - ఒ. ఖ. ల. 2. మనసందు - పెక్కుప్రతులు. మనమున - న. 3. సత్త్వైక - ఘ. ట. ల. 4. సత్త్వాది - ల.

167. 1. సత్వతయు - అ. గ. ఘ. 2. సమీలిత - అ. ఆ. ఐ. ఒ. ఓ. ఔ. గ. ల 3. టడరుట - ల. 4. దొడరుట, దొడఁగుట - అని పాఠములు. 5. వత్స - కొన్ని ప్రతులు.

168. తే. అనఘ యింద్రియములు విషయములు మనసు
బుద్ధియును నాత్మయును గ్రమంబునన యెక్కు
డాత్మ బుద్ధి యనంగ [1]నల్పాంతరంపు
వస్తువులు బుద్ధి యిన్నింట విస్తరిలుట.

169. క. కనుఁ గన్నై వినుఁ జెవియై
కొనుఁ జవి జిహ్వాయయి మూరుకొను నాసికయై
తనువై స్పర్శముగై కొను
ననవద్యా బుద్ధి యాత్మ[1]యంద నిలుచుచున్.

170. క. ప్రీతిం గడుఁబొదలు విషా
దాతురతన్[2] స్రుక్కుఁ దద్ద్వయము లేక సమ
త్వాతిశయంబున నిలుచును
నేతృత్వంబునను బుద్ధి నెఱపు గుణములన్.

171. ఆ. [1]తత్స్వభావమెఱిఁగి తానింద్రియాది స
ప్తకమువెంటఁ బోక తన్నుఁ గనుచు
నున్నవానిఁ బొంద నోపునె దుఃఖదై
న్యంబు సుఖమదంబు నప్రమత్త.

172. ఆ. జలములందు నిలిచి జలపక్షిమునుఁగదు
మేడిపండు మశకపీడఁ బొరయ
దట్ల విషయసమితియందుఁ దానది దన
యందు నుండు వికృతి[1]నొంద దాత్మ.

173. వ. అని చెప్పి మఱియును.

---

168. 1. గ (క) ల్పాంతరంబు - కొన్నిప్రతులు.

169. 1. యందె, యందు - అని పాఠములు.

170. 1. తను - పెక్కుప్రతులు.

171. 1. తత్స్వభావ మెఱింగి, తత్త్వవిధ మెఱింగి - అని పాఠములు.

172. 1. బొందఁడాత్మ, బొందకాత్మ - అని పాఠములు.

174. క. విను మూర్ణనాభి తంతువు
జనియింపఁగఁ జేసినట్లు [1]సత్త్వము గుణసం
జనకం బగు నది [2]పురుషుఁడు
గనుట యుదాసీనతన వికారము గలదే.

175. ఆ. ఆదిని ధనరహితుఁ డగు నిరంజనుఁ జెంది
గుణములెడల విడిచి క్రోధలోభ
ములకుఁ జొరవయీని ముని హృదయగ్రంథి
విరియ నడఁచి మోక్ష[1]విభవమొందు.

176. క. శమసంపద బ్రాహ్మణజ
న్మమునకు [1]సామగ్ర్య మవ్వినయసారము చి
త్తమున కలవడ్డమునికి భ
యము [2]శోకము మదము [3]హర్ష మనునివి గలవే.

177. క. శమనిరతయు నాత్మజ్ఞా
నముఁ జువ్వే బుద్ధలక్షణంబులు [1]పర్యా
[2]ప్తము లివి రెండు[3]నరయ మో
క్షము [4]సాధించుటకు [5]వేఱ కల్పన లేలా.

178. వ. అనిన విని శుకుండు ధర్మంబులకెల్లఁ బరమం బయినధర్మం బెఱింగింపవే యనుటయు వాత్సల్యపరాయణుం డగునబ్బాదరాయణుండు సనాతనంబును మునిసత్తమసంస్తుత్యంబును నగునుత్తమధర్మంబు సెప్పెద నేకాగ్రచిత్తుండ వయి యాకర్ణింపు మని పలికి యిట్లనియె.

---

174. 1. సత్యగుణము సం - స. కొన్నిప్రతులు; సత్యగుణము నన్ - ఏ. ఒ. ఓ. డ. శ.
2. పురుషుం గనుట - అ ఆ. ఇ ఊ. ణ. 3. ను - కొన్నిప్రతులు.

175. 1. విధము నందు - డ.

176. 1. సామాన్య - అ; సామగ్రి యవినయ - శ. ష. 2. సంపద - ల. 3, లోభ - అ.

177. 1. సర్వా - ల. 2. యములవి, యములివి - అని పాఠములు. ప్తములగు - న.
3. గలుగ - ఆ. ఇ. ఊ. శ. ష; ను దా మోక్షము - అ, 4. హరించుటకు - ద.
5. వేఱె - అ. న.

-: ఇంద్రియనిగ్రహం బుత్తమ ధర్మంబుగ నిరూపించుట :-

సం. 12 - 242 - 1,2.

179. తే. ఎల్లకడలకు వెలువడు నింద్రియముల
బాలపుత్రులఁ దండ్రియుఁ బోలె నాఁగు
మవియు మనమును నిశ్చలైకాగ్రభావ
మొందు టుత్తమ[1]తపమది యుజ్జ్వలాత్మ

180. క. అది ధర్మంబుల కెల్లం
దుదియగు ధర్మంబు మనసుతో దానిఁ దగం
గుదియించి [1]మేధతోడం
గదియింపుము నియతిఁ [2]బుత్ర కడుగాఢముగన్.

181. తే. ఇంద్రియంబుల [1]నాఱింటి నిట్లు విషయ
ములకు నొఁలయక యుండంగ [2]నిలువరించి
తలఁపు[3] లుడిగి తేనియఁ బ్రమదమున నాను
భంగిఁ దృప్తుఁడవై [4]యుందు పరముఁ గాంతు.

182. వ. అని వెండియు.

183. చ. తనకుసుమంబులఁ ఫలవితానము మూర్కొన నాన మ్రాను నే
రనిక్రియఁ గాన[1]నేరదు పరంబగుతత్త్వము నైజభంగి వి
[2]న్ననువున నంతరాత్మగను నైష్ఠికతంగను మింతవట్టుఁ బా
మెనసినతోలు వాయుక్రియ నీవు దొఱంగు[3]దు పాపపుంజమున్.

---

179. 1. పదమది - కొన్నిప్రతులు.

180, 1. మనసు తోడన్ - ఎ. ఒ. ణ; మేన తోడన్ - అ. 2. తోడ - అ,

181. 1. నైదింటి, నేనింటి - అని పాఠములు. 2. నలవరించి - ఇ. క. ఖ. ఘ. న. 3. లుడిగితే నాత్మ మోదమును నాను - వీ; లుడిగితే నాత్మ మోదమున నాను - స; లుడిగి తేనియు నమృతమ్ము నాను భంగి, లుడిగి తేఁదగ నమృతంబుఁద్రావు భంగి - అని పాఠములు. 4. యుండి, యుండు - అని పాఠములు.

183. 1. నేరఁడ - ఏ. గ. బ. శ. ష. 2. న్మనమున - ఉ. 3 ము - పెక్కుప్రతులు.

184. వ. ఇవ్విధంబున శాంతినొంది యవ్యక్తసంభవయు సంకల్పకూలయుఁ గ్రోధ పంకయు నింద్రియగ్రాహయుఁ గామ[1]భుజంగయు మోహతృణచ్ఛన్నయు సంసారసాగరగామినియు నై ఘోరప్రకారయగుచు [2]నకృతాత్ములకుం గడవరానియట్టి లోభ[3]వాహిని సత్యతీర్థంబున నుత్తరించి.

185. క. సుత నీవు సుప్రసన్నా
త్మతఁబొంది నగాగ్రగతుఁడు మహివారలఁ జూ
చుతెఱంగున నీభూత
ప్రతతిం గనుఁగొనుచు నుండు పరితృప్తుడవై.

186. క. శాంతము ధర్మప్రచయం
బంతటికి విశిష్ట మిమ్మహావిద్య మదీ
యాంతఃకరణము సాక్షిగ
నెంతయు సంప్రీతినీకు నిచ్చితిఁ బుత్రా.

187. వ. అని యి ట్లుపదేశించి పరమ[1]సంవిదేకాయనుం డగుకృష్ణద్వైపాయనుండు గృతార్థీభూతచేతస్కుండగు [2]నందనుప్రతిపత్తికి నభి[3]నందనవిశేషంబుగా నధ్యాత్మవిద్యావిలాస[4]విషయంబులగు వాక్యంబులు మఱియు ననుగ్రహించె వానిం జెప్పెద.

188. క. వేదములుఁ దదంగములు స
మాదరము[1]న జదివి[2]నను సుయజమానత్వా
పాదకుఁడై నను బ్రాహ్మణ
తా దశ దక్కునె ప్రశాంతిఁ దక్కఁ గుమారా.

---

184. 1. భుజంగియు - ల. కొన్నిప్రతులు; భంగియు - అ. 2. నకృతాత్ములకు - అ. 3. వాహితరణి నుత్తరించి - అ; వాహినీ సత్య తీర్థంబున - ఈ. ల ష.

187. 1. సంవివేకాయనుండగు, సంవిధేయ కారణుండగు, సంవిధేయై కాయ నుండగు - అని పాఠములు. 2. నందమని ప్రపత్తికి - గ. ల. 3. నందించి సవి శేషంబుగా - ఈ. ఓ. ల. వీ. ష. 4. విశేషంబులు మఱియు - ఒ ఓ ఘ. ప. బ.

188. గ - ఘ. ల. 2. తేని యజమాన - క

189. క. ఒరులకుఁ దా వెఱవక తన
కొరులు వెఱవకుండు[1]నట్టి యొప్పెడు సమతం
[2]దిరమైన నడవడింగల
పరిణతచిత్తుండు సూవె బ్రాహ్మణుఁ డనఘా.

190. తే. బంధనంబులలోనెల్లఁ బరమబంధ
నంబు గామంబు దద్వర్జనమున నాత్మ
యభ్రపటలంబు వాసిన యమృతకిరణ
పూర్ణమండలమునుబోలెఁ బొలుచు ననఘ.

191. క. పరతత్త్వోపాసనత
త్పరుఁడై సంక్షీణకామభావత నున్నం
బురుషు సుఖమొందు వృద్ధిం
బొరయుచు [1]వపు డమృతకిరణుఁ బొందినమాడ్కిన్.

192. క. పొరిఁబొరి భూతముల గుణో
త్కర [1]మవిశేషాన్వితముఁగఁ గనుఁగొను సంవి
త్పరు దుఃఖంబు సుఖముచే
విరియుఁ దరణిచేతఁ దమము విరిసినభంగిన్.

193. ఆ. తనది యనక [1]యేమిధనమునఁ బ్రియమందు
నెద్ది గుడువ[2]కుండ నెసఁగుఁ దృప్తి
యిచ్చఁ బొందులేక యెయ్యెడ[3] బలమిచ్చు
దానిఁ గనుట శ్రుతులతలఁపు గనుట.

194. క. పరిపాటిఁ గర్మమెడలఁగ
వరుస గుణము[1]లడఁగ విషయవర్గము పొందుం

---

189. 1. నట్టులొప్పెడు – వీ. ష. 2. దిరమగు నడవడి గల యాపరిమిత – అ.
191. 1. నపుడమృత, కళలమృత, – అని పాఠములు.
192. 1. ము – పెక్కుప్రతులు,
193. 1. యే విధమ్మునఁబ్రియ – ఖ. ఘ. ట. శ. 2. కున్న – కొన్నిప్రతులు. 3 సుఖ మిచ్చు – పెక్కుప్రతులు; ఫలమిచ్చు – ఏ. ఖ. గ. ఘ. బ.
194. 1. లెడల – బ. వీ. శ. ష; లెడర – ఖ. ఘ; లణఁగ – ఇ. ఊ.

బొరయక యుండెడు బ్రాహ్మణు
జరయును మృత్యువును బొరయఁ జాలవు వత్సా.

195. తే. అనఘ దేహంబుకంటె వేఱయిన దేహి
సూక్ష్మరూపము శాస్త్రోక్త సుకృతములఁ బ్ర
శాంతజనములు గాంతురు సాధనముల
నాదరింపరు దర్శనానంతరమున.

196. క. ఇనురూపము జలములఁ దోఁ
చినక్రియ బుద్ధిఁ బ్రతిబింబసిద్ధత వెలుఁగొం
దిన [1]యాత్మను బరమార్థతఁ
గను సత్త్వస్థులకు నిజము గా[2]నంగ నగున్.

197. క. అనఘ దివసంబు రాత్రియు
నను నివి భానునకు లేని[1]యట్టులు సతతం
బును బరమ[2]యోగయుతుఁడగు
మునికి వివేకావివేకములు లేకుండున్.

198. క. [1]కరణంబులు దొడరిన ని
ష్కరణత నున్నను శమంబు గలయోగికి సు
స్థిరమగు సమాధియని ముని
[2]వర శాండిల్యుండు శిష్యవరులకుఁ జెప్పెన్.

199. సీ. విను మోహబీజ [1]సంజనితంబు గామ్రు
మంబు [2]ప్రమాదజలంబు దనకుఁ
బరిషేచనంబుగఁ [3]బెరుఁగు నజ్ఞానస్థి
[4]రాధారకలితమై యందసూయ

---

196. 1. యాత్మని - అ. ఆ. ఇ. ఉ. ఊ. ఎ. ల. 2. గనఁగ నగున్ - ఒ. ఓ.

197. 1. యట్టుల, సరణి, యట్లన - అని పాఠములు. 2. యోగి (గ) విదుఁడు - ఒ. ఓ.

198. 1. కరణములు దొడరినను - అ. ఖ. బ. ల. శ. 2. వరుఁడగు శాండిలుఁడు శిష్య - పెక్కుప్రతులు.

199. 1. సంహితంబు - అ. 2. ప్రమోద - ఆ. ఉ. ణ. న. 3. బరగు - డ. 4. రాగా పాద - ఒ. ఓ.

పత్త్రసంపద [5]యది చిత్రతరంబు మా
నస్కంధదృఢత నున్నతి వహించు
శోకశాఖంబు ననేక [6]చింతోపశా
ఖంబు బురాకృత కర్మసార
తే. ఘనముఁ దృష్ణాలతాపరిగతము నగుచుఁ
బొలుచుఁ దత్ఫలములకు లుబ్ధులు [7]గడంగి
ప్రాఁకిపడుదురు [8]విడువు శస్త్రము[9]గ [10]నదివి
ఖండితము సేసి [11]బుధుఁడు దుఃఖములఁ దొఱఁగు.

200. సీ. పురము శరీరంబు [1]బుద్ధితత్స్వామిని
సర్వార్థ[2]చింతన సచివపదవి
నడుచుచునుండు మనంబు శబ్దాద్యంబు
లై చెల్లువిషయంబు లై దుఁ[3]దగు పు
రోహితవర్గంబు శ్రోత్రాదులగు నింద్రి
యంబులు పౌరజనంబు లిట్లు
పరఁగెడు రాజ్యంబు పరభోగమునకు దూ
షకులైన [4]దొరలు రజస్తమములు
తే. వారి[5]కలపులఁ [6]బడు బుద్ధి నేరకుండి
మనసు[7]తోడ వేర్పడినఁ దానును మనంబు
నేకముఖతఁ గార్యము సూచునేని దుష్టు
లడఁగుదురు భోగ మవ్యయమగుఁ గుమార.

201. వ. [1]అని చెప్పె ననిన విని పాండవాగ్రజుండు భీష్మునితోఁ గార్యబలంబును వీర్య బలంబును మనోబలంబునుం గలుగు నుత్తమక్షితిపతి లనేకు లీకయ్యంబున

---

5 యతిచిత్ర - కొన్నిప్రతులు 6. చిత్తోప - అ. ఇ. ఎ ఒ. ఖ. డ. ల. 7. దొడం (ణం) గి - కొన్నిప్రతులు. 8. విడుప -, ల. విడువ క. 9 న - కొన్నిప్రతులు. 10 వేయు - క. 11. నరుఁడు - ల,

200. 1. బుద్ధియతత్స్వామి సర్వార్థ - ఏ. ఐ. ఓ. బ. ల. స. 2. చింతక - ల. 3. నగుఁబు - వీ; దగఁబు - కొన్ని ప్రతులు. 4. జనులు - ల. 5. కఱపుల - ల. వీ. ష. స. 6. బడి - కొన్ని ప్రతులు. 7. తోడనేర్పడిన, దానేర్పడిన నను - అని పాఠములు.

201. 1. అనియిట్లు పరాశరనందనుండు శుకునకు నుపదేశించెనని చెప్పిన విని పాండవాగ్రజుండు భీష్మునితో గార్యబలంబును - క. శ. ష.

మృతులైరి నిజప్రాణంబునకు నొక్కరుండ నొడయుండులేక [2]తక్కె మృత్యువనునది యెయ్యది యేమిటం గలిగె నెట్లు ప్రజల సంహరించు [3]నెఱింగింపవే యనుటయు [4]నతం డిట్లనియె.

-: *భీష్ముఁడు ధర్మరాజునకు మృత్యుదేవత తెఱం గెఱిఁగించుట* :-

సం. 12-249-7

202. సీ. [1]విను మకంపనుఁడను [2]మనుజేంద్రుఁ డాత్మజుఁ
డాహవంబున మృతుఁడైన వగపు
గదురంగ [3]నుండి [4]నారదు [5]నలవోక వ
చ్చిన[6]వానిఁ గని సవిశేష[7]భక్తి
యుతముగా నాతిథ్యమొనరించి తనవగ
పెఱిఁగించుటయు నమ్మునీశ్వరుండు
గరుణ [8]శోకనిరాసకారణంబైన యా
ఖ్యాన మొక్కటి సెప్పె బానితెఱఁగు
తే. దేటపడునటుగాఁ బరిపాటితోడ
నఖిలమును నెఱిఁగించెద నవహితుండ
వై వినంగ నీయడిగిన యర్థమునకు
బోధకంబగు[9]నది కురుభూపవర్య.

203. వ. అజుండు [1]జగంబులు [2]సృజియింప జంతుసంతానంబు వెరిఁగి సమ్మర్దం బధికంబై [3]యూర్పువోవని యట్లయిన నద్దేవుండు సంకటపడి సంహారప్రకారంబు [4]విచారింపం దదీయ[5]చిత్తంబు కార్యదాహంబున మహోదహనుండు జనియించి జగంబులు దహింపం జొచ్చిన.

---

2. తక్కిరి - పెక్కు ప్రతులు. 3. నేర్పడ నెఱింగింపవే - పెక్కు ప్రతులు.
4. నతం డతని కిట్లనియె - పెక్కు ప్రతులు.

202. 1. అనుకంపకుండను - స. 2. మనుజేంద్రపుత్ర కుం డా - అ. 3. నుండ - అ. ఆ. ఇ. ఎ. డ. శ. 4. నారద మునీంద్రుండు వచ్చిన - బ. 5. డల వోక - కొన్ని ప్రతులు. 6. గనుగొని- అ; మౌనిగని - ఐ. 7. యుక్తి - న. 8. శోకావహకారణంబై న - గ. 9. నదినీకుభూప - ణ.

203. 1. భోగంబులు - ట. 2. నిర్మింప - అ. గ; సృజియింపు చుండ జంతు - న. 3. వోవరాని - వీ. క; పుచ్చరాని - శ. ష. 4. చింతింప - గ. న. 5. చింతాకార్య - వీ; దివ్య చిత్తంబు - ఘ.

204. తే. [1]త్రినయనుఁడు వచ్చి యాతనిఁ దేర్చె నాతఁ
డాతెఱం గెఱిఁగించి యయ్యగ్ని నుడిపె
నపుడు పుట్టెఁ దదీయేంద్రియప్రజమున
నొక్కయంగన రక్తాక్షి యుజ్జ్వలాంగి.

205. వ. పుట్టి దక్షిణాభిముఖయై పోవంగని కమలసంభవుండు [1]పిలిచి [2]మృత్యువు ప్రజలఁ బ్రబలదుర్బలభేదంబు లేక సంహరింపు మనుటయు నవ్వనిత వనటం [3]గన్నీరొలుక నీద్భవించి [4]క్రూరకర్మంబు సేయుదునే ధర్మకార్యంబునకుం బనుపుమనిన పలికిన నయ్యశ్రుబిందువులు దోయిటంబట్టి యద్దేవుం డమ్ముద్ధి యతో నిదియపనిగా [6]నుదయించినదానవు నీవు ప్రజా[7]సంహారంబు సేయ వలయు ననవుడు నాబాల గాలిం దూలు [8]తీవయుంబోలెఁ గంపంబు నొందుచు.

206. క. మనుజుల హరించి బాంధవ
జనము[1]న శోకంబుఁ జూడఁ జాలుదునె తపం
బున కేఁగెద [2]సదయంబుగ
ననుజ్ఞ సేయంగ వలయునని ప్రణమిల్లెన్.

207. వ. దానికి నరవిందసంభవుండు మందస్మితంబుతో నిట్లేలగు జంతుసంహారంబు నీకవశ్యకర్తవ్యంబు దానిం జేయమి సువ్వె యధర్మం బని నిర్బంధించిన నూరకుండి [1]యన్నాతి సదంపడి యల్లన [2]సురిగి ధేనుకాశ్రమంబున [3]కరిగి యత్యంతదీర్ఘ [4]కాలంబు ఘోరతపంబు సేసి కౌశికి గంగ నంద యనునదులకుం

---

204 1. త్రిణయనుఁడు - ఐ. శ. ష. గమనక :- తుఖ్నాది గణములలో త్రినయన పద మును చేర్చి పఠించుటచే ణత్వము రాసిరూపముకూడ గ్రాహ్యమే.

205. 1. నిలిపి - అ. ట. 2. నీవు మృత్యువవుప్రజల - అ. 3. గన్నీళ్లొలుక, గన్నీరొలుక, గన్నీరు దొఱఁగ - అని పాఠములు. 4. నేను క్రూర - ల. 5. యేడ్చిన నయ్యో డం బొడము నయ్యశ్రు - ఉ. ఎ. ణ. 6. నుద్భవించిన - కొన్నిప్రతులు. 7. సంహా రణంబు - అ. ఘ. ల. 8. తీఁగె - కొన్నిప్రతులు.

206. 1. ల - పెక్కుప్రతులు. 2. దయ వెలయఁగ ననుజ్ఞ - అ; నను దయచే ననుజ్ఞ -ఘ

207 1. యన్నారి - ఉ. ట. న. 2. నరిగి, నరిగె - అని పాఠములు. 3. చేరి - జౌ. 4. కాలంబత్యంత ఘోర - ఈ. ఖౌ. లు.

బోయి వాయువాహారంబుగా నతిదుష్కరవ్రతంబు లనేకవర్షంబు లాచరించి హిమ[5]శిఖరిశిఖరంబునకుం జని చతురాననప్రీతికరం బగునిష్ఠాతిశయంబు [6]సంయమంబున దాల్చియుండ నద్దేవుండు.

208. క. సన్నిధిసేసి తపముమెయి
నున్నఁ బ్రయోజనము గలదె యుడుగుము పుత్రీ
యన్న శరణంబు వేఁడెద
నన్ను దయంగావు మనియె నాతి యతనితోన్.

209. వ. అనిన విని యమ్మహాత్ముండు.

210. తే. ప్రజల హరియించుటిది నీకుఁ బరమధర్మ
మేను బొంకెదనే దీని నెల్లభంగి
నాచరిం[1]పన వలయు మత్ప్రార్థనంబు
భగ్న[2]మొనరించు టొప్పదు పద్మనయన.

211. వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద [1]నీయశ్రు[2]జలంబు లేనంజలి పుటంబునం బట్టుటెఱుంగుదు గాదె యని నానావ్యాధిరూపంబుల మానవుల [3]బాధించుఁ గామక్రోధంబులు వానికిం దోడుపడు వారు దానన తెగుదురు నీవు నిమిత్త మాత్రం బింతియ నీకు వరం బిచ్చెద.

212. తే. పురుషుఁడును నంగనయును నపుంసకుండు
నగుము పుత్రిక పురుషుని నంగనను న
పుంసకునిఁ జంపువేళలఁ బొందకుండు
పాప[1]మును నిది ధర్మమై పరఁగునీకు.

---

5. శైల శిఖర, గిరి శిఖర - అని పాఠములు 6. సంయమి మతంబు, సంయమమతంబు - అని పాఠములు.

210. 1. ప(గ), పను - అని పాఠములు 2. ముగఁజేయు టొప్పదు, ముగఁజేయనొప్పదు అని - పాఠములు.

211. 1. త్వదీయాశ్రు - ఖ ఘ. ల. 2. బిందువు - బ. 3. బంధించు - ఐ.

212. 1. మనునది - న; మనునిది - ల.

213. వ. అని పలుకుటయు నప్పాలంతి శాపంబునకు వెఱచియు[1]నది యట్టిదికాక యనుతలంపు దోఁచియుఁ బ్రజాసంహారంబు సేయునధికారంబు పూనె మృత్యుదేవత ప్రాణాపహారిణి యగుఁ బ్రాణిజాలంబు దేహంబులం [2]బాసి [3]దేవాదిభావంబులం బొందుచు మగుడ మనుష్యత్వంబు నొందుచుండు.

214. తే. భీమ[1]నాదుండు భీముఁ డుద్దాముఁ డప్ర
తర్క్యతేజోమయుఁడు జగత్ప్రాణుఁ [2]డొడలు
మనుపఁ జెఱుపంగ నొడయుండు ననుట మగుడ
నరుగుదెంచుట వింత గా ద[3]తని కెందు.

215. వ. అనినం దొల్లియు నిది వింటి నాఁ డత్యంత శోకాక్రాంతుండ నగుట నవ్వినికి రిత్తవోయె [1]నేఁ డీయుపాఖ్యానంబున యర్థంబు పరిజ్ఞాతం బయ్యె.

216. క. అని పలికి [1]యధిప కుంతీ
తనయాగ్రజుఁ డిట్టులనుఁ బితామహుతో స
జ్జనకోటి ధర్మమునకును
మనమున వెఱచునది యింత మాన్యం బగునే.

217. వ. ధర్మంబు తెఱం గిట్టిదని నిరూపించి యనుగ్రహింపుము.

218. సీ. అనుటయు నతఁ డిట్టులనియె వేదంబుల
మీఁదిభక్తియు దృఢస్మృతియు సమ్య
గాచారమును రుచిరాకారములు ధర్మ
మునకుఁ గొందఱు బుధజనము లర్థ
మగుఁ జతుర్థాకారమం ద్రయినను బాడి
దప్పియు బొంకియు ధనము గూర్చు
టెల్ల పాపములకు నెక్కుడు బొంకమి
పరులసొమ్ముల కాస పడమి సర్వ

---

213. 1. యునికి - ఓ. ఖ. ఘ. బ. ల. 2, శాపిన - ఆ. ఊ. 3. దేవాభిధానంబులం - గ.

214. 1. నాముండు - ల. 2. డతఁడు - అ. ఆ. 3. దధిపయెందు - అ.

215. 1. వెండియు నీయుపా - అ.

216. 1. మఱియుం - కొన్నిప్రతులు; నవిని - ట.

ఆ. ధర్మములకు నధికతరములు విధివిహి
తంబు గానియట్టి ధర్మ మనఘ
చవుట నిడిన విత్తుచాడ్పు[1]న రూపించి
చేయ నిహపరములఁ జెందు సుఖము.

219. వ. ధర్మంబు తెఱంగు సూక్ష్మంబు ధర్మంబులు బహువిధంబు లట్లుగావున ధర్మ సర్వస్వనై జస్వరూపనిరూపణంబు సేసి కరతలామలకంబుగాఁ బలికెద నాకర్ణింపుము.

220. క. ఒరు [1]లేమేమి యొనర్చిన
నరవర [2]యప్రియము దనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము [3]పరమధర్మ [4]పదముల కెల్లన్.

221. వ. అని చెప్పినం బ్రీతుండై తాతకుం బ్రణమిల్లి పాండవాగ్రజుండు ధర్మ స్వరూపనిరూపణం బింతయొప్పునే యని యభి[1]వర్ణించి యాగ్రహంబున నేమేనియు [2]నడుగుచున్నవానింగా నన్నుం దలంపవలదు వలవనియట్టిది యడుగం దెలిసికొనుటకై వలయునది యడుగుదు [3]నట్లుంగాక యడిగిన [4]దానిని యడుగుట[5]యుం గలుగుఁ గృప[6]నాదరింపుము సమ్యగాచారంబు [7]ధర్మాకారంబని నిర్దేశించితి వుత్తమాచారప్రకారం [8]బెఱింగింపవే యను టయు నమ్మనుజపతికి [9]నమ్మహితాత్ముం డిట్లనియె.

---

218. 1. నిరూపించి – స. కొన్నిప్రతులు.

220. 1. లేమేని నొనర్చిన – ఏ. ఒ. ఓ. ఘ. బ. ల. వీ. శ. ష; లేమియు నొనరించిన – అ. ఆ. 2. ప్రియ మప్రియంబు నధమున కగుఁ దా – అ; ప్రియ మప్రియము మనము నకుఁ దగుఁ దా – గ. 3 సర్వధర్మ–ఆ. ఇ. ఊ. ఐ. ఔ. ట. 4. పదముల కెల్లన్ – కొన్నిప్రతులు; పరులకు నెల్లన్ – ఈ. ఏ. ఒ. ఓ. ఘ. బ. గమనిక :– ఈపద్యము నీక్రింది విధముగా వాడుకలో కలదు.
ఒరు లేయవి యొనరించిన నరవర యప్రియము దనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమ ధర్మ పథములకెల్లన్

221. 1. నందించి – అ. 2. నడుగుచుండువానిం, నడుగు వానిం – అని పాఠములు. 3. నదియునుం గాక – అ. ఆ. ఇ. ఊ. ఐ. ట. 4. దానిన (నే) – పెక్కుప్రతులు. 5. యునుం గలదు, యునుంగలుగు – అని పాఠములు. 6. నాలింపుము – ల. 7. ధర్మ ప్రకారంబని నిర్దేశించి – పెక్కుప్రతులు. 8 బెఱింగింపవే యని యడుగు టయు భీష్ముండిట్లనియె – అ. 9 నమ్మహాత్ముం డిట్లనియె – ఔ. గ.

222. తే. వేద మాచారములఁ జెప్పు వివిధగతుల
[1]సకలహిత మగునట్టి యాచార మరయ
ననఘ వేఱొండుగలదె మహాత్ము[2]లెద్ది
యాచరించిరి దానిఁ జేయంగవలయు.

223. వ. అని పలికి తొల్లి [1]జాజలి యను మునికిఁ దులాధారుం[2]డను వణిగ్వరునితో సంవాదంబు గలిగె నది యితిహాసరూపంబునఁ [3]జెల్లు నేతద్విషయం బయి యుండు దానిం జెప్పెద నాకర్ణింపుము.

-: జాజలి తులాధారుల సంవాదప్రకారము :-

సం. 12 - 252 - 1.

224. సీ. [1]చలనంబులేక జాజలి తపోనిష్ఠనా
సీనుఁడై యుండఁ బిచ్చికలుగూఁడు
గావించెఁ దన్మస్తకంబున [2]నమ్మిథు
నము గారణముగ నండములు [3]గలిగి
పిల్లలై వర్తించి యెల్లెడ [4]కెరగొన
నరుగుచు మరలుచు నవియు నవియు
నగ్గూఁట వసియింప నతఁడు దయాళుఁడై
[5]వానిఁ జోపక [6]యుండి వత్స తనదు
తే. నియతి [7]కెదమెచ్చి యీధర్మనిష్ఠ యెందుఁ
గలదె యనుటయు మ్రోసె నాకాశవాణి
ధర్మపరుఁడైన యత్తులాధారుఁ డింత
యాడఁ డిట్లాడ నే లని యద్భుతముగ.

---

222. 1. సమహితంబగు - ఔ; సకలహితముగ - ల. 2. లెట్టులాచ - ఓ.

223. 1. జాజిలి, జాబాలి, జాబిలి - అని పాఠములు. 2. డనియెను - కొన్నిప్రతులు. 3. బరగు - ఇ ఊ.

224. 1. చలనమించుకలేక జాబాలి నిష్ఠ-౨. 2. దన్మిథునము-ఔ ల. 3 గలిగె - కొన్ని ప్రతులు. 4. నెరగొన - ఇ. ఏ. ఐ. ఒ. ఖ. ఘ. బ 5. వాటి - ఖ ల. 6. యుండె యుండ - అని పాఠములు. 7 కెడ, మతి - అని పాఠములు,

225. వ. అట్లు మ్రోసిన విని వెఱఁగుపడి [1]యత్తులాధారుం గానవలయు నని తలంచినం దులాధారుండు వారాణసీపురంబున నున్నవాఁడను వాక్యంబును నంబరం బున వీతెంచె నమ్మునియును మత్సరభరితుఁ డగుచు నప్పురంబునకుం బోయి జనసంపూజ్యవాణిజ్యంబునం బ్రవర్తిల్లునతనిం గాంచిన నతండు సముచిత సత్కారం బాచరించి యిట్లనియె.

226. తే. పిచ్చికలుగూఁడు శిరమునఁ బెట్టి తారుఁ
బిల్లలును సుఖలీల వర్తిల్లుచుండఁ
జిత్త[1]వికృతి లేకెట్టులు సేయుదయ్య
తపము సంభావనీయ వర్తనుఁడ[2]వీవు.

227. వ. అనినఁ దదీయ[1]బోధంబున[2]కు విస్మయం బందుచు విప్రోత్తముండు నీవు వణిగ్వర్తనంబున నుండ నెవ్విధం బగుధర్మంబున నివ్విశేషంబు గలిగె నన వుడు నతం డతని కిట్లనియె.

228. సీ. విలుచుట నమ్ముట నొలయదు వంచన
యర్హలాభంబున యనుభవింతు
సరి సిద్ధ్యసిద్ధులు సమలోష్టకాంచన
మైయుండు మనసు నిందాభినుతులు
హింసయు నాత్మప్రశంసయు లేవు భూ
తంబులయందెల్ల దయ ఘటిల్లు
నభయదక్షిణ మగు నంచితసత్యయా
గము సెల్లుఁ గోర భోగమును యశము
తే. నెవ్వరికి మేలుసేసిన నింతసేసి
నాఁడ ననుబుద్ధి మమత యెన్నండు నాకుఁ
గలుగ దేమిటనేనియు [1]వలపునొల్ల
మియును బుట్టదు నిక్కమింతయు మహాత్మ.

---

225. 1. యతం డత్తులా - ఉ. గ. డ. ణ. శ. ష.

226. 1. వృత్తి - ల. 2. వయ్య - కొన్ని ప్రతులు.

227. 1. బోధంబునకు - కొన్ని ప్రతులు, 2. కచ్చెఱువందుచు - క.

228. 1. దలఁపు - ఎ. క. ల. శ.

229. క. లోకం[1]బెల్లను నేఁ[2]జి
త్రాకారము గాఁగఁ జూతు [3]నట్లగుడ మనం
బేకార్యములం దగులదు
కోకనద దళాంబుబిందుగుణ మొనరంగన్.

230. వ. అనిన విని [1]జాజలి తులాధారున కిట్లనియె.

231. తే. తపములును యజ్ఞములు నీవు ధర్మములుఁగఁ
బలుకవైతివి యార్యసంభావనీయ
పదములగు [1]కర్మములలోనఁ బరిగణింపఁ
బడవొకో వేదశాస్త్రతత్పరుల చేత.

232. చ. [1]అనవుడు నాతఁ డిట్లను నహంకృతియుక్తముఁ గామసంశ్రితం
బును నగునేని నట్టితపమున్ ఫలకాంక్ష యొనర్చు యజ్ఞమున్
ఘనతరలోభవృత్తి యనుకాన్పున [2]మెచ్చదు దేవకోటి వా
న నగు గతా[3]గతంపుభ్రమణంబులు గీళ్ళులు గాక మేలులే.

233. ఆ. నిత్యతృప్తుఁడైన సత్యయజ్ఞునియెడ
దేవతలును నధిక తృప్తు లగుదు
రమరతృప్తివలన నవ్యయానందంబు
సంఘటిల్లుఁ జూవె సంయమీంద్ర.

234. తే. అనిన జాజలి [1]యట్లేని ననఘ నీవు
కర్మ ముడుగమి కెయ్యది కారణంబు

---

229. 1. బింతయు - ద 2. చిత్రాకృతియగుఁ గాఁగఁ దలతు - ఒ. ఓ. 3. నటుగాన - కొన్ని ప్రతులు.

230. 1. జాబిలి, జాజిలి, జాబాలి - అని పాఠములు.
గమనిక:- 'జాజలి' యనియే మూలాను గుణమైన పాఠము. (సోరన్‌సేన్ - మ. భా. నామాను క్రమణిక - పు. 346)

231. 1. ధర్మ - ఉ. ఎ. ఘ ణ.

232. 1. అనుటయు - పెక్కు ప్రతులు. 2. మెచ్చరు-ఎ. ఐ. ౫. గతంబు - వీ. శ. ష. స. కొన్ని ప్రతులు

234. 1. యిట్లను - కొన్ని ప్రతులు.

మాకు నెఱింగింపు మనుటయు మహితబోధుఁ
డగు తులాధారుఁ డిట్లను నతనితోడ.

235. క. [1]ధర్మారాముఁడు సంతత
ధర్మసఖుఁడునై యసంగతానిష్ఠ మతిన్
నిర్మలుఁ డగువానికి [2]ని
ష్కర్మత్వానందసిద్ధి గలుగు మునీంద్రా.

236. ఆ. నగములెల్లఁ బుణ్యనగములు నదులెల్లఁ
బుణ్యనదులు వినుము భూసురాగ్ర
[1]గణ్య యకలుషం బకర్దమ మనఁ జాలు
నాత్మతీర్థ మెఱుఁగు నకలుషునకు.

237. క. కారణములవలనఁ గృత
ప్రారంభం బైనకర్మ మంచితగతికిం
[1]గారణమే కర్తవ్య
[2]త్వారబ్ధక్రియల[3]యట్టు లనఘచరిత్రా.

238. వ. అని చెప్పి యంత నిలువక.

239. క. విను మంచివారిచే నై
నను నితరులచేతనేని నాయెఱిఁగిన యీ
యను వొప్పదొ మేలో యను
ననుమానము వాపుదమె మహాదర్మనిధీ.

240. వ. అప్పని మనచేత నయ్యెడి నీవు దండ్రివోలెం బెనిచిన మరిగి నీతో నరుగు దెంచి నీశిరంబు చక్కటిచదలం జేరువం బొలయు నిప్పులుఁగులం బిలిచి

---

235. 1. ధర్మాధారుఁడు, కర్మాచారము, ధర్మాచారుఁడు, కర్మారాముఁడు – అని పాఠములు.

2. నిష్కర్మానందైకసిద్ధి – ల.

236. 1. గణ్య యమలినం బకర్ద, గణ్య యమకర్షం బర్ద, గణ్య యపరుషం బకర్ద, గణ్య మపరశుభదకర్మ మనంజాలు – అని పాఠములు.

237. 1. కారణమయ – ల. శ. ష. 2. ప్రారంభ, ప్రారబ్ధ – అని పాఠములు. 3. యట్ల యనఘ–ఇ. ఈ. ఊ. ఐ. ఔ క. ట.

కరంబుల ధరియించి యుపలాలింపుమా యనుటయు జాజలి [1]వానిం బిలిచిన నవి [2]దివిన నిలిచి [3]యతనితో నిట్లనియె.

241. చ. మునివర ధర్మదేవత మముం బనుపఁ నినునారయంగ వ
చ్చిన భటసంఘ మేము విను చెప్పెద మీసు గలంక పోరితం
బను నివి మత్సరంబు గలయట్టిమనంబునఁ [1]బుట్టు హింస [2]పీ
నన జనియించు సంయమిజనంబు విమత్సరమైన మేలగున్.

242. తే. స్పర్ధసద్ధర్మమునకు నాశని సుధర్మ
నాశనమునఁ జేసి నరుఁడు వినష్టభావ
మొందుఁ గావున సంస్పర్ధ యుడుగవలయు
నిర్మలశ్రద్ధగైకొని నిపుణుఁ డనఘ.

243. క. [1]శ్రద్ధ [2]రవితనయ [3]సాత్త్వికి
బోధ్యవ్యావాప్తి [4]శుభముఁ [5]బొనరించు మన
శ్శుద్ధిస్వరూప వానిఁ బ్రబు
ద్ధుఁడు వాటించుఁ జూవె పురుషాత్మికఁగన్.

244. క. అమరులు విమలశ్రద్ధా
సమేతములు గాని తాపసత్వముఁ గ్రతు మ
త్త్వము గైకొనరా సువిశే
షము గలిగిన మెత్తురది ప్రశస్తం బనఘా.

245. క. విను మునివర వాగ్వృత్తియు
మనః[1]ప్రవర్తనముఁ[2]గాచు మహిత శ్రద్ధా

---

240. 1. బిలిచి నుడివిన నిలిచి - శ. 2. దివికెగసి నిలిచి - అ 3. యతని కిట్లనియె - పెక్కు ప్రతులు.

241. 1. బుట్టి - ఈ. న. శ 2 దీవన - కొన్నిప్రతులు.

243. 1. శ్రద్ధాయుక్తుని సాత్విక - అ. 2. ఋషి - కొన్నిప్రతులు. 3. సాత్విక - పెక్కు ప్రతులు. 4. సుఖము - న. 5. బొందించు - ఔ. డ. ల; బొసఁగించు - అ.

245. 1. ప్రసన్నతయుఁ జూవె - ల. 2. గాంచు - వీ. శ. ష. కొన్నిప్రతులు.

ధనసంపద శ్రద్ధయనం
జను[3]నది జీవాత్మ సుప్రసన్నత సుమ్మి

-: తులాధారుఁడు జాజలికిం జెప్పిన బ్రహ్మగీతలు :-

సం. 12-256-7

246. వ. అని మఱియు నిట్లను బ్రహ్మగీత లనువాక్యంబు లాకర్ణింపుము.

247. క. యాగంబునందు శ్రద్ధా
యోగము గల యశుచి శ్రద్ధ యొనరనిశుచి పు
ణ్యాగమసంపదఁ దుల్యులు
గా గణుతించిరి నిరూపకత నమరవగ ల్.

248. క. [1]విను మజుఁడు శ్రద్ధ యతిపా
వని యదిగలవాఁడు గౌరవ[2]శ్రేష్ఠుం డా
తనియన్నము భోజ్యతరం
బని నిర్దేశించె నెల్ల యమరులు వినఁగన్

249. ఉ. వారక వడ్డికిచ్చి కుడువన్ వెరవారినదానశీలు నె
వ్వారికిఁ [1]జేయుఁ జూపక ధ్రువంబుగ లోభగుణంబ పట్టి ని
స్సారత నుండు వేదవిదు సామ్యముఁ జేర్చి రసుర్త్యులందు న
వ్వారిజసూతి దాని యగువాఁ డధికుం డనియెన్ హవిర్విధిన్.

250. ఆ. దానగుణము శ్రద్ధలేనివానికి లేదు
గాన యివ్విధమునఁ గమలభవుఁడు
నిశ్చయించె నీవు నిర్మలశ్రద్ధాభి
పూతమతివి గమ్ము పుణ్యచరిత.

251. ఆ. వినుము శ్రద్ధ గలుగు మనుజుండు పాపంబుఁ
దొలఁగఁ ద్రోవనేర్చుఁ దోలు డిగ్గి

---

3. నివి, నిది - అని పాఠములు.

248. 1. విని యజుఁడు అని యజుఁడు - అని పాఠములు 2. జ్యేష్ఠుం డా - డ.

249. 1 వృద్ధి - ఎ; వడ్డి - ల. 2. జేయు సూపక - కొన్నిపతులు.

నూడ్వ వెరవు గలుగు నురగంబు చాడ్పునఁ
గానమేలు శ్రద్ధధానుఁ డగుట.

252. వ. అని వెండియు.

253. ఆ. మత్సరాది చిత్తమాలిన్యములు శ్రద్ధ
[1]గలమనంబునందు నిలువనేర
వనినఁ దేటి యిట్టు[2]లనియె [3]జాజలి తులా
ధారు[4]తోడ నిభృతిఁ గౌరవేంద్ర.

254. క. మునులవలనఁ దత్త్వం బే
వినకుండుటఁజేసి యిట్టివిధము గలిగె నా
కనఘా నీవాక్యంబుల
మనంబు దెలివొందె శాంతి మరగెద నింకన్.

255. వ. అనిన నభినందించి తులాధారుండు.

256. క. తనతన [1]తెరువునఁ గర్మం
బనుష్ఠితం[2]బైన మేల యనఘ నివృత్తిం
గని శ్రద్ధఁ గూర్పఁగా నే
ర్పెనయంగా వలయు దానియెడ యం దతఁడున్.

257. ఆ. అట్లకాక యని ప్రియంబుమై వీడ్కొని
జాజలియును జనియె రాజవర్య
యిహ[1]పరముల నెసకమెసఁగ సౌఖ్యము తులా
ధారుఁడును సమున్నతత్వమొందె.

258. క. ఆవణిజుఁడు ధర్మస్థితి
దేవతలును మెచ్చునట్లు దెలియఁగఁ బలికెన్

---

253. 1. గలుఁగు మనము - వీ శ. ష. కొన్నిప్రతులు; నిలువదట్టి మదినిఁ దెలియు మనఘ - అ. 2. లనె మునీంద్రుఁడు తులా - అ. 3. నమ్ముని - ఔ. 4. తోడఁ బ్రీతిఁ గౌర - పెక్కుప్రతులు.

256. 1. వెరవున - అ. ఇ. ఊ. 2. బగుట, ఐయిన - అని పాఠములు.

257. 1. పరంబు లెసక - ఖ ల.

[1]నీవీవాక్యము లన్నిట
భావం బలవఱిచి కసటు వాపుము వత్సా.

259. వ. అని చెప్పినం [1]బ్రమదంబు నొంది.

260. క. సురసరిదాత్మజుతోఁ గురు
నరపాలో త్తముఁడు వినయనమ్రుం డగుచుం
జిరమో కార్యసమీక్ష[2]య
చిరమో వలయునది కరుణఁ[3]జెప్పు మనవుడున్.

261. వ. అతం డతని కిట్లనియె.

262 క. త్వరితముసేయక కార్యము
చిరంతన [1]విమర్శనముగఁ జేసి యొనర్పన్
ధరణీశ్వర [2]యోటువడఁడు
పురుషుఁడు సిద్ధియును వానిఁ బొందు దృఢముగన్.

263. క. తాలిమి లేనిజనంబులు
మే లెఱుఁగక యట్టివాని మీఁదను జాడ్యం
బాలస్యం బిదియని దో
షాలోచన మాచరింతు రది [1]మతి యగునే.

264. వ. అనిచెప్పి వెండియు నిట్లను నీయడిగినయర్థంబు [1]మేధాతిథి యను ముని సుతుండు చిరకారి యన్నువాని వృత్తంబు వినినం దెలియు దానిం జెప్పెద.

---

253. 1 నీవ వ్యాక్యము - వీ శ. ష; నీవాక్యబుల నీవగు, నీవాక్యము లన్నింటను, నీవాక్యంబుల వెంటను, నీవాక్యంబుల నన్నిటి - అని పాఠములు.

259. 1. బ్రమోదంబు నొంది, ప్రియం బంది - అని పాఠములు.

260. 1. తోడన్ నర వర ధర్మజుఁడు - ఆ. 2. కచిర - పెక్కుప్రతులు. 3. జెప్పుము నాకున్, జెప్పుమ యనుఁడున్ - అనియు పాఠములు.

262. 1. విమర్శముగను జేసి - ఆ; విమర్శనమున - వీ. న. 2. యోటపడఁడు - కొన్ని ప్రతులు.

263. 1. మే లగునే - న.

264. 1. మేధానిధి, మేధావి - అని పాఠములు. మేధాతిథి యనియే మూలాను సారి యగు పాఠము (సోరన్ సన్. 477పు.)

-: చిరకారియను మునికుమారుని చరిత్ర:-

సం. 12_258_2

265. క. అతఁడు చిరకాల సువిచా
రితంబుగాఁ జేసి యాచరించుం గురుభూ
[1]పతివర్య యెద్దియును నది
గతముగఁ జిరకారినామకంబునఁ బరఁగున్.

266 సీ. విను మొక్కకారణంబున ముని పత్నిపైఁ
గోపించి చంప నక్కొడుకుఁ [1]బనిచి
యెటయేని వెడలిపోవుటయును బనులెల్లఁ
జిరవిచారముతోడఁ జేయుఁగాన
[2]యచ్చిరకారి యిట్లని విచారించె జ
నకుపంపునేఁత మానంగ రాదు
తల్లిఁ జంపుటయును దగదు తండ్రితలంపు
దప్పింతుఁ గాకని తలఁతునేని
తే. గల్మషం బంద్రుదాని సత్కర్మవిదులు
మాతృరక్షగర్త్తవ్య మెమ్మాడ్కినైనఁ
బుత్రభావ మస్వాతంత్ర్యమునకు నెలవు
పాప మడఁగింప నెవ్వలనోపు నొక్కొ.

267. క. [1]జననీవధంబు సేసిన
ననుమానమె [2]నరకమగుట యని యుడిగితిఁ బో
జనకావమాన మొనరిం
చినవానికి నరకమున వసింపఁగ వలదే.

268. తే. తల్లి [1]భస్త్రిక బీజంబు తండ్రివెట్టు
వంశధరణార్థముగ నిది వారిభంగి

---

265. 1. పతి యెద్దియైన విను మదికతముగ - అ

226. 1. బంచి, పిలిచి - అని పాఠములు. 2. నచ్చిర - వా. 1869. వీ. శ. ష.

267. 1. జనని వధం బొనరించిన - అ. 2. పాపమగుట - అ.

268. 1. ధాత్రిక - కొన్నిప్రతులు.

యేను బొత్తులవాఁడ నయ్యిరువురకును
వీరలం దిప్పు డెవ్వరి విడుచువాఁడ.

269. వ. అని విచారించి తలంచుకొని.

270. క. [1]జనకుఁడ యేనై జన్మిం
చినవాఁడను జనకుపంపుసేసినఁ బాయుం
దనయుని పాపము [2]లనియును
వినియుండుదుఁ దలఁపు లింక వేయును నేలా.

271. క. జనకుఁడు దపమును ధర్మం
బును విద్యయుఁ బరమదైవమును గావున నా
తనికిఁ బ్రియంబగుపని సే
సిన దేవతలెల్లఁ బ్రీతిఁ జెందుట గల్గున్.

272. వ. అని వితర్కించియుఁ దల్లి తెఱంగుఁ దలంచి.

273. చ. కరచరణాదిసంఘటిత[1]కాయము సంజననంబు వహ్ని పు
ట్టరణికిఁబోలెఁ దల్లిదెస నైనది గాదొకొ యట్లుఁగాక దు
ర్భర మగుగర్భ[2]భేదమును బట్టికినై నిజదేహచింతపై
భర మొకయింత లేక పడు పాటులు నక్కట యెక్కు[3]డింతకున్.

274. ఆ. వచ్చిపోయి చూచువాఁడు గాకిడుమలఁ
బడునె తల్లివోలెఁ బట్టితోడఁ
దండ్రి[1]చెప్పు నిట్లు ధర్మశాస్త్రంబులు
నంబ గౌరవమున నధిక యగుట.

---

270. 1. జనకుఁడనై యే జన్మించిన - ల. 2. లన్నియు - అ; లనియే విని - క. ఖ. బ. ల. శ. ష.

273. 1. కాయమునం - అ. ఏ. ఓ. ఔ. క. ట. 2. వేదనల (ము), భేదమున - అని పాఠములు. 3. డెంతయున్ - పెక్కుప్రతులు.

274. 1. సెప్పినట్లు, సెప్పవెట్లు - అని పాఠములు.

275. ఆ. బాలుఁడైనఁ గొడుకు ప్రౌఢుఁడైనను వృద్ధుఁ
డైన నొక్క[1]విధము యర్మిలియును
[2]నరయు[3]భరముఁ దల్లి కాపదార్థంబు జ
గంబు కలిమి కెల్లఁ గారణంబు.

276. ఆ. క్షుద్రజంతువులకు [1]గురులకు [2]నెమ్మెయిఁ
దలఁప నొక్కరూప తల్లివలయు
నూఱఁడిల్లఁ గలదె [3]యొండు[4]సోటుల సువ
స్తువు నివాసమైన చోటఁగాక

277. క. అప్పుడ యసమర్థుండగు
నప్పుడ దుఃఖియగు శూన్యమై తోఁచు జగం
బప్పుడ మాతృవియోగం
బెప్పుడు వాటిల్లె నపుడ యెంతయుఁ దూలున్.

278. క. కలవాఁడు లేని[1]వాఁడు స
బలుఁ డబలుఁడు మూఢబుద్ధి ప్రౌఢుఁ డనంగా
వల [2]దెవ్వరికైన జనని
కలిమియ యత్యంత సౌఖ్యకరమై యుండున్.

279. తే. ఇట్టి జనని వధించుట యెల్ల భంగి
నధికపాపపయోరాశియందు ముంచు
దీని నెఱుఁగండె పసులవాడైన వధకు
నేల తెంపువాటిలుఁ జేతులెట్టు లాడు.

---

275. 1. విధమె, విధియ, రూప – అని పాఠములు. 2. నరయ – వీ. శ. ష. కొన్ని ప్రతులు. 3. విధము – ఈ. ఒ. ఓ. ఘ. ప.

276. 1. సురలకు – పెక్కుప్రతులు. 2. నెమ్మియు, నెమ్మియై – అని పాఠములు. 3 యొండొక చోటను – కొన్నిప్రతులు. 4. చోట్లను – బ. శ; చోటులను – ఔ. న. ల. వీ.

278. 1. వాఁడును బలు – అ. ఒ. ఓ. ఔ. ఘ. ద. న. ల. శ. 2. దేరికైన – అ.

280. వ. అని యిట్లు పెక్కుభంగుల నూహించుచుఁ జిరకారి యగుట నతండు శీఘ్ర కారిగాక యుండం దడవెంతయేనియుం గలిగె నంతకుం దదీయజనకుండు.

281. క. వెడపనికి నాలిఁ జంపం
గొడుకుఁ బనిచి వచ్చినాఁడఁ గ్రూరత్వమునం
గడవంబడు నొకొ పనియని
కడువెసఁ జనుదెంచె నశ్రుకణములు దొరఁగన్.

282. వ. అట్లు సనుదెంచు నప్పుడు.

283. క. చిరకారి [1]యెట్లునుం దన
చిరకారితఁ జూపుఁగాక శీఘ్రపుఁ జేతన్
[2]దురటిల్లఁ జేయునే నను
వెరవరి వాఁ డిట్టిపనికి వేగిరపడునే.

284. వ. అని పుత్రు నుద్దేశించి.

285. చ. [1]చిరముగ గర్భవాసమున జెందితి పుత్ర [2]చిరంబు గాఁగ ని
న్నరసెఁ గదయ్య తల్లియనయంబును [3]నేఁ బనుపంగఁ బూనియుం
[4]జిరమగు[5]నట్టి యిత్తెఱఁగు సేఁత దలంచితయేని సత్కృపా
పర చిరకారి నాఁబరగు భాసితనామము సార్థకంబగున్.

286. ఆ. నాకు నా[1]తపంబునకు నింద[2]రాకుండ
దురితభయము నిన్నుఁ [3]బొరయకుండ
నెమ్మిఁ జేసి తన్న నీచిరకారిత
సకలభూతములును సంస్తుతింప.

---

283. 1. యెపుడునుం దన, యెప్పుడుం దన - అని పాఠములు. 2. దురపిల్ల - అ. ఉ. గ. ణ న.

285. 1. చిరమగు, చిరమున - అని పాఠములు. 2. తిరంబుగాఁగ - ఇ. ఊ. 3. నేనను పంగ - ఈ. ఏ. ఓ. గ. ఘ. న. 4. జిరముగ - బ. శ. ష. 5. నట్టులిత్తెఱఁగు, నిట్టులిత్తెఱఁగు - అని పాఠములు.

286. 1. తరంబునకు - ఈ. ఒ. ఓ. ఘ. 2. గాకుండ - అ. 3. బొందకుండ - ఖ. న.

287. వ. అనుచుం [1]జనుదెంచి నివాసంబు [2]ప్రవేశించినం గని చిరకారి నిజకరంబున నున్న వధసాధనంబు డిగ్గవిడిచి యగ్గౌతమవంశ[3]వర్యు చరణంబులు శిరంబు [4]సోఁకఁ బ్రణామంబు సేసెం బత్నియుం జాఁగిమ్రొక్కె నయ్యిరువురనెత్తి శోకబాష్పంబు లానందాశ్రువులుగా నమ్మునివరుండు దనయుని గాఢాలింగనంబును [5]మూర్ధ్నఘ్రాణంబునుం జేసి [6]దీవనలం బొగడ్తల నభినందించి దానును వారును సుఖాసీనులై యుండి యిట్లనియె.

288. క. కార్యవిచారము [1]చిరముగ
ధైర్యముతో [2]నడపవలయుఁ దత్క్రియలం
దార్యుఁ డనార్యుఁడు వీఁడని
యార్యులు [3]సేయుదురు [4]నిశ్చయము జిరముగన్.

289. క. మిత్రత్వ[1]ము శత్రుత్వముఁ
బాత్రతయు నపాత్రయును బరికించు సుచా
రిత్రుఁడు చిరతరగణనా
సూత్రితముగ దాననెల్ల శుభములు నొందున్.

290. వ. అని నిర్దేశించె న ట్లాచిరకారి చిరకారిత్వంబు సఫలత్వంబు నొంది వినుతిం బొందె.

291. క. కావునఁ గురువంశోత్తమ
నీవును సదసత్ప్రకార[1]నిశ్చయము చిరం
బై వఱలఁ జేయు[2]మీయది
గావించుం జిరములైన కార్య[3]ఫలములన్.

---

287. 1. ప్రవేశించి నివాసంబు సొత్తెంచిన - న. జనుదెంచి నిజవాసంబులు - ఓ. ఓ. 2. ప్రవేశంబు చేసిన - క. బ. శ. ష. 3. వంద్యు చరణంబులు - అ. క. బ. 4. సోఁక దండ ప్రణామ-పెక్కుప్రతులు 5. మూర్ధ్నాఘ్రాణంబు- ఉ. ణ. 6. దీవెన- ఔ. ల.

288. 1. స్థిరముగ, తిరముగ - అని పాఠములు. 2. నడవ - గ. ఘ. డ. త. న. 3. సెప్పుదురు - ఏ. ఒ. ఓ. గ. ఘ. ద. 4. నిశ్చయంబుచిర, నిశ్చయంబుదిర, నిశ్చయమున దిర - అని పాఠములు.

289. 1. మమిత్రత్వము - ఉ. ఎ. ణ.

291. 1. నిశ్చలము, నిశ్చయత - అని పాఠములు. 2. మదియే, మిదియే - అని పాఠములు. 3. ఫలంబుల్ - కొన్నిప్రతులు.

292. క. విను మచిరవృత్తిఁ జేసిన
పని కర్తకు నావహించుఁ బశ్చాత్తాపం
బనఘా [1]చిరభావితశు
ద్ధినిరూపణకృతము శుభము [2]దేజముఁ దెచ్చున్.

293. వ. అనిన విని ధర్మపుత్రుండు ప్రజల [1]శిక్షించువెర వెట్టిదని యడిగిన నాపగానంద నుండు దొల్లి ద్యుమత్సేనుం డను రాజునకు నిజతనూజుం డగుసత్యవంతుని తోడ సంవాదంబు గలిగె నది నీయడిగిన యర్థంబునకుం బ్రకాశం బగుఁ జెప్పెద నాకర్ణింపుము వారిద్దఱుం బ్రజాశిక్షతెఱంగు మాటలాడు సమయంబున.

294. సీ. వధము ధర్మంబుగా బుధులు సెప్పుదు రని
యనుశాసనము సేయుజనకుతోడ
సత్యవంతుఁడు హింసకృత్య కర్మంబగు
నేని నకృత్య మింకేది యనుడు
ప్రుచ్చులు ప్రల్లదుల్ సచ్చువారలయట్లు
[1]గాకున్న బాధలు లోకమునకుఁ
బుట్టవె యనిన నబ్భూపతి యమ్మాట
కతఁడు సంపుటదక్క నన్యదండ
తే. [2]విధిన శిక్షసెల్లించుట వెరవుగాదె
నావుడును బతియట్లేల నడచు దృష్టి
దండవాగ్దండ ధనదండ తనువికార
దండములు సేయునది తప్పు[3]దర మెఱింగి.

295. క. విను చంపఁదగిన తప్పున
కనఘా చంపుటయు వలయు నాప్తుఁడు బంధుం

---

292. 1. చిరభావ విశుద్ధి - ఔ. దెచ్చునృపాలా - న.

293. 1. రక్షించు - పెక్కుప్రతులు.

294. 1. గాకున్న నాధులు - స. 2. విధిని - అ. ఆ. ఐ. క. ఘ. ల. 3. తలమెఱింగి. దలయెఱింగి - స. మున్నగు ప్రతులు,

[1]డను'జుడు దనుజుఁడు ననుమ
న్నన[2]యును దుష్టునెడ రాజునకుఁ బాపమగున్.

296. తే. తాను మున్ను వినీతుఁడై తనదుమంత్రి
వరులఁ [1]బుత్రుల [2]భృత్యుల వరుసతోడ
వినయవంతులఁ జేసి భూవిభుఁడు [3]ప్రజకు
రక్షణము సేయ నిహముఁ బరంబుఁ గల్గు.

297. క. దోష మరసి కామంబును
రోషంబును లేక తగినరూపునఁ జేయం
బోషకమగు ధర్మమునకు
వైషమ్యవిహీనమైన[1]వధము గుమారా.

298. క. చంపఁగఁజూచియు లోభము
పెంపునఁ[1]గ్రోధమునఁ గామపీడను మది శం
కింపక దుష్టులు గీడొన
రింపఁగఁ జూడమె కలంక రేఁగు నహింసన్.

299. ఆ. విను మహింస విప్రజనులకు నెల్లభం
గులను వలయుఁ బ్రజలవలనఁ గరుణ
గలిగి వారిఁ గీడు గదురక యుండంగఁ
[1]గాపు పతి కహింసకత్వ మనఘ.

-:కపిల గో సంవాదప్రకారము:-

సం. 12_260_5

300. వ. అనియె నని చెప్పిన విని యజాతశత్రుండు తాతతో నవశ్యకర్తవ్యంబు గృహస్థధర్మంబో పరిత్యాగంబో నిరూపించి చెప్పవే యనిన నతండు

---

295. 1. డనుజుండు దనుజుఁడను మన్నన - వీ. శ. ష; డనుజ తనూజుండను మన్నన - ఆ. ఊ. ల. 2. యని విడువంగ రాజు - అ.

296. 1. బంధుల - క. 2. మిత్రుల - డ. న. 3. ప్రజల, ప్రజను - అని పాఠములు.

297. 1. వథము - ఎ. ఐ. ఒ. వీ.

298. 1. గాచుటయు దానఁబ్రీతిగ - ఆ. ఇ. ఊ. శ.

299. 1. గావు - పెక్కు ప్రతులు.

రెండును మాననీయధర్మంబుల కపిలగోసంవాదం బను[1]నితిహాసంబు వినుము దాన నీవితర్కంబు వినిశ్చయ[2]దశం బొందు నని పలికి యిట్లనుఁ గపిలుం డను సంయమిసత్తముం డుత్తమాకృతియు [3]భీతిరహితము [4]నహుషసంభావితము నగునొక్కగోవుంగాంచి నీవు వేదస్వరూపవు గావే యని పలికె నమ్మాట వేదంబులవలనియాదరంబు లేమింజేసి [5]వెడలినదిగా నూహించి యప్పుడు గెలన నున్న [6]స్యూమరశ్మి యనుముని సూక్ష్మరూపంబున నగ్గోవు నందుఁ బ్రవేశించి.

301. క. వేదములు [1]డాంబికత్వా
పాదనములు గాఁగ [2]యతులు వలుకుదు రవి స
ర్వాదరణీయంబులు నీ
కాదరపాత్రములు గావొ యని పలుకుటయున్.

302. వ. అగ్గోవున కతం డిట్లనియె.

303. క. వేదములవలన నాకు న
నాదరమును నాదరమ్ము నను [1]రెండును లే
వేది గతంబుగ నడిగితో
నీదుతలం పెఱుఁగునట్టి[2]నేరిమి గలదే.

304. వ. అయినను నాయెఱింగినంత సెప్పెద నాకర్ణింపుము బ్రహ్మచర్య గృహస్థధర్మ వానప్రస్థవృత్తి పరి[1]వ్రజనంబు లనునాలుగాశ్రమంబులును దేవయానంబుల యత్తెరువుల నడచుట సంసారులకు గర్తవ్యంబు గావున.

305. క. వారలకు వేదవిహితా
చారంబులు వలయునది ప్రశస్తము హింసా

---

200. 1. నితిహాసంబుగలదు వినుము - పెక్కుప్రతులు. 2. గతిం బొందునని - న; దర్మనంబగునని - క. బ. 3. నవినీతి రహితయు - ఈ. ఏ. ఒ. ఘ ప. ల. శ. 4. బహుళసంభావితయు - ద. 5. బెవరి - ఖ. ఘ. ల, 6. స్యూమరశ్మి, సోమరశ్మి, శ్యామరశ్మి - అని పాఠములు.

301. 1. దాంభిక - ఎ. ట. ణ. న. 2. బుధులు - ఇ. ఏ. ఒ. ఘ. బ. ల.

303. 1. భేదము - ఘ. 2. నెఱియుం, నెమ్మియు - అని పాఠములు.

304. 1. వ్రజంబులను - కొన్ని ప్రతులు.

ప్రారంభ మాచరించుట
యారయఁగా మేలొ కీడొ యంచితమూర్తీ.

306. వ. అనుటయు [1]స్యూమరశ్మి యతని కిట్లనియె.

307. క. అలఘు[1]మతిని [2]యజ్ఞార్థం
బులుగాఁ బశువులను ధాన్యములఁ గల్పించెన్
జలజభవుం డదిగాకయుఁ
దలకొని యజ్ఞంబు లతఁడు దాఁ జేయఁ డొకో.

308. క. విను మజ్ఞునకు బ్రాజ్ఞున
కును గలయది దివ్యసుఖము గోరుట దివ్య
త్వనిరూఢి యాగకరణం
బునఁ దక్కఁగ [1]నొంటఁ గలుగఁ బోలునె చెపుమా.

309. క. అమలిన గృహస్థ ధర్మో
త్తమముం గల్మషహరంబు దైవతసంభా
వ్యము నైన యజ్ఞకర్తృ
త్వము మునివర హింసగాఁగ దలఁపం దగునే.

310. చ. అనుటయు నిట్లనుం గపిలుఁ డాత్మసుఖైకపరాయణుండు మె
చ్చునె పెఱసౌఖ్యకోటి గతశోకుఁ డకాముఁ డనంగశీలుఁ డా
తని కవియెల్ల నేటికి మదప్రదలోకము లొల్లమిఁ సనా
తన మగు మోక్షముం [1]గొఱలి తావిడుచుఁ గృహధర్మవర్గమున్.

311. వ. అనిన విని స్యూమరశ్మి యా[1]సిద్ధప్రవరున కిట్లనియె.

312. ఆ. ప్రజలు దల్లిఁ జెందు పగిది గృహస్థధ
ర్మంబు నెల్లయాశ్రమములుఁ జేరి

---

306. 1. శ్యామరశ్మి, శ్యూమరశ్మి - అని పాఠములు.

307. 1. మతీయజ్ఞా - ఉ. ఎ. ణ. ల. 2. యజ్ఞాంగంబు - ట. న.

308. 1. నొకటి - క; నొకట - ఖ.

310. 1. తెరలి - స.

311. 1 ముని - డ.

[1]కాదె జీవనంబు గావించుకొను గృహ
యుక్తుఁ డోషధులకు నొడయుఁ డగుట.

313. క. విను మోక్షము గార్హస్థ్యం
బునఁ గాదని యెన్నఁ డెచటఁ బురుషుం డెవ్వం
డు నిరూపించి పలికె స
ర్వ[1]నిధానము గృహము వేద[2]వాక్యఫలజ్ఞా.

314. క. అలసును ధనహీనులు నై
సొలసి క్రియలు విడుతు[1]రది విస్మృతతదానం
గలదే సద్గతి వేదం
బులు విడిచి యఘంబు[2]పరతఁ బోవరె తండ్రీ.

215. క. విదితము గర్భాధానము
మొదలుగ శ్రుతికలితమంత్రములు నిర్మలసం
పదలెల్లను బ్రాహ్మణునకు
నొదవించుట [1]దగునె శ్రుతుల నొల్లకయుండన్.

316. ఆ. అనినఁ గపిలుఁ డిట్టులని వివరించు నా
చారములను దేవసమితి నెల్ల
[1]భూమిసురుల దృష్టిఁబొందింతు రమృత మా
నంగఁ బ్రీతి నిచ్ఛభంగి [2]యొలయ.

317. వ. అది యట్లుండె వినుము చెప్పెద.

318. క. పాణి యుపస్థం బుదరము
వాణి యనఁగ మూయరాని వాకిళ్ళివి గీ

---

312. 1. కావె - ఔ. క.

313. 1. నిదానము, నివాసము - అని పాఠములు. 2. వాక్యవిధిజ్ఞా, వాక్యప్రజ్ఞా - అని పాఠములు.

314. 1. రదియ - ద 2 వఱుత, వఱత - అని పాఠములు.

315. 1. దగదె - ఏ.

316. 1. భూమ్యమరులు - ఔ. ల. 2. వెలయు - ఏ.

ర్వాణులకు[1] వీని బుధుడు పు
రాణపురుషరక్షకై తిరంబుగ మూయున్.

319. తే. పుచ్చికొనఁడు ముందటఁ బైఁడిప్రోకయున్న
నలుకవొడమియుఁ [1]బొడువను [2]నడువఁ దొడఁగఁ
డట్టి యాన్నైష్ఠికునిచేత నడఁగకున్నె
పాణి యనియెడువాఁకిలి బంధురముగ.

320. క. ఏవిధముగ కాంతనైనం
దా విహరణమునకు నెపుడుఁ దార్పఁడు [1]తనయం
[2]దావిష్టము భార్యావ్రత
[3]మావెర వడ్డం బుపస్థ [4]మనువాకిటికిన్.

321. క. తనుయాత్రకుఁగా నశనము
గొనుఁ బూర్ణము[1]గాఁ గొనండు గోరఁడు లౌల్యం
బున రానిదాని నమ్మెయి
ముని యుదరద్వార మోపి [2]పూసెన కాదే.

322. క. పలుకఁ డసత్యము దూఱం
బలుకఁడు బెట్టిదము గాఁగఁ బలుకఁడు వాదం
బులకుఁ జొరఁడు వాణియనం
గలవాకిలి యట్టిబుధుఁడు గప్పంజాలున్.

323. తే. ద్వారములు నాల్గుమూయంగ దక్షుఁడైన
వాఁడచూవె బ్రాహ్మణుఁ డట్టివాని కేల
తపములును యజనంబులు దానములును
వ్రతములును వేదకింకరత్వంబు [1]దొడఁకు.

---

318. 1. కుని విబుదుండు – ట. ల.

319. 1. బొడువంగ – కొన్నిప్రతులు. 2. నడుప – ఔ.

320. 1 తనయుం – ట ల. శ. 2. డావిష్టము – ట. ల. శ. 3. మావిధమడ్డంబు – బ; 4. యను వాకిలికిన్ – పెక్కుప్రతులు.

321. 1. గాఁగఁగొనఁడు – కొన్నిప్రతులు. 2. మూయునకాదె – ఉ. ఎ. ణ. వీ. శ. ష.

323. 1. దొడఁగ, దొడగు, దొడుసు – అని పాఠములు.

324. తే. ద్వంద్వములులేక పేర్మికి వ్రస్సిపడక
ప్రకృతి వికృతులఁ గనుచుండు బ్రాహ్మణత్వ
శాలి యాసదాచారంబు సలుపలేని
వాఁడు ఫలకాంక్షియై కర్మవశతఁ బొందు.

325. వ. అని నిర్దేశించిన గోవునం దడంగి [1]యునికిదక్కి సన్నిహితుండై స్యామరశ్మి తనపేరుసెప్పి యేను ధర్మనిర్ణయం బెఱింగికొనవలసి గోవిలీనుండనై పలుకుచుండితిఁ గాని యొండుగాదు మహాత్మా నిన్నాశ్రయించితి వేదంబులు ప్రమాణంబులగుట యూఁది[2] వర్ణాశ్రమ విహితాచారంబులు నడపుటయుం బరిత్యాగంబునుఁగల దెయ్యది యత్యంతవిధేయంబు సువ్యక్తంబుగా నెఱింగింపవే నీవు ధర్మసూక్ష్మత్వ[3]దర్శి వేను శుశ్రూషకుండ [4]నన్నను శాసింపు [5]మనవుడుఁ గపిలుండు ప్రీతుండై యతని కిట్లనియె.

326. క. జ్ఞానంబు నాశ్రయించిన
వానికి నేపనులఁ గీడు [1]వాటిల్లదు ప్ర
జ్ఞానరహితుండు గామా
ధీనతమెయిఁ గర్మసమితి [2]త్రిప్పున జిక్కున్.

327. క. అనహంకారుఁడు నక్రో
ధనుఁడు నతృష్ణుండునై నతఁడు శుభ మశుభం
బను భేదముఁ బొరయఁడు విడు
పున సమతాసుఖమయత్వముం గనుచుండున్.

328. క. విను మెఱుక[1]గఱర మీరె
ల్లను [2]నేకాత్మత్వసిద్ధిలాభం బెందే
ని నొకని కలవడు నాతం
డనుమానింపఁ డఖిలక్రియలుఁ బోఁద్రోచున్.

---

325. 1. యువిధి సన్నిహితుండై - ఐ. 2. ద్రిపర్ణాశ్రమ - ఈ. ఒ. ఓ. ఔ. గ. ఘ. ప. ల. 3. దర్శనుండ - ప. ల. 4. నన్నుశాసింపు - పెద్దుప్రతులు. 5. మనుటయు - అ. ఆ. ఇ. ఊ. ఐ. ట.

326. 1. వట్టిల్లదు, వర్తిల్లదు - అని పాఠములు. 2. త్రిప్పుల - బ. వీ. శ. ష.

328. 1. గలదె, గలరె, గలద - అని పాఠములు: గలుగదెందెల్లను అ. 2. నేకాంతత్వ - ఔ. ల.

329. వ. అనిన విని స్యూమరశ్మి యమ్మునివరున కిట్లనియె.

330. ఆ. వేద[1]శాస్త్రసరణి విడుచు [2]టున్మార్గవ
ర్తనము మోక్షపదము రాదు దాన
నవఁగ విందు నంచితాత్మ వేదంబులఁ
గైకొనమియ కీడు నాకుఁ జూడ.

331. వ. నామనంబు సందియంబుఁ బాపవే యనినం గపిలుం డమ్మహాద్విజునితో వేదంబుల[1]నేల కైకొనకుండ వచ్చు నవియ చూవె లోకంబులకుం [2]బ్రమాణంబులని [3]పలికి యిట్లనియె.

-: కపిలుఁడు స్యూమరశ్మికి వేదంబులు ముఖ్యప్రమాణంబులుగాఁ జెప్పుట :-

సం. 12 - 262 - 14, 1

332. క. అరయంగా శబ్దంబును
బరంబునన రెండుసూవె బ్రహ్మములు గుణో
త్తర శబ్దబ్రహ్మభజన
పరుఁడు పరబ్రహ్మ మహితపదముం బొందున్.

333. క. మనమున [1]నెద్దియుఁ గోరం
డనసూయయు శమము దమము [2]నతులజ్ఞానం
బును గల గృహపతి ధర్మం
బని నడపును వేదచోదితాచారములన్.

334. క. భూతదయయు ననహంకా
రాతిశయముఁ గలుగు విమలుఁ డప్రాయశ్చి
త్తాతురుఁడు సూవె [1]విధులు సు
నీతములైనను దృఢాత్మనిష్ఠకతమునన్.

---

330. 1. మార్గ - క. న. 2. దున్మార్గ - ఏ. ట; దుర్మార్గ - కొన్నిప్రతులు.

331. 1. నెట్లు - ల. 2. ప్రామాణ్యంబని - ఈ. ఘ. ల. స. శ. చెప్పి వెండియు నిట్లనియె - పీ. శ. ష. కొన్నిప్రతులు.

333. 1. నేదియు, నేమియు - అని పాఠములు. 2. నమిత - ఎ; నమల - డ.

334. 1. విధులనునీవ - కొన్నిప్రతులు; విమల సునీత - కొన్నిప్రతులు.

335. క. విను శాంతులైన విప్రులు
మనుజేంద్రులు గృహమునంద మహితవ్రతసం
జనిత పరిజ్ఞాననిరం
జనులై పడయుదురు సూవె శాశ్వతపదమున్.

336. తే. బ్రహ్మచర్యాదులగు నాల్గుఁ [1]బాదమహిమ
[2]గాఁగఁ బరఁగెడు ధర్మ[3]మొక్కటియ చూవె
యెవ్వఁ డెందు వర్తించిన నేమి సకల
కర్మఫల రూపకత్వ మొక్కటియ కాదె.

337. క. సంతోషామృత సుఖత
స్వాంతుం డగునేని యట్టివాఁడు గృహంబుం
గాంతారదేశమును నొ
క్కంతగ నిశ్చింతవృత్తి నక్షోభ్యుఁ డగున్

338. క. విను తృష్ణారాహిత్యం
బున [1]నాలవునాశ్రమంబుఁ బొందురు మహా
జను లది యుపనిషదుక్తం
బనక యవైదికమనంగ నగునే నీకున్.

339. క. జ్ఞానము ధర్మమున [1]కధి
ష్ఠానము మూలంబు పరమసంతోషము భ
వ్యానూనత్యాగము రూ
పానందము ప్రాఁకు దాని కనువేదంబుల్.

340. క. ఏదియుఁ [1]దలఁప నసేవ్యము
గా దాశ్రమసమితిలోనఁ గావున [2]శుచులై

---

336. 1. భావములును, భావమహిమ, భావమహిమ - అని పాఠములు. 2. గాని, గాన - అని పాఠములు 3. యొక్కటియుఁదక్క - ఒ.

338. 1. నాలవయాశ్ర - ల. వీ. శ. ష; నాల్గాశ్రమములందు - కొన్నిప్రతులు.

339. 1. నధికస్థానము - క.

340. 1. దలఁపఁగ సేవ్యము - ల; దలఁపక నిత్యము - గ; దలఁపద శక్యము - ఘ.
2. సుఖవై శుచివై - అని పాఠములు.

యేదాన నున్న సంసా
రోదధి [3]యాదరికిఁ బోవ నోపుదురు [4]బుధుల్.

341. క. సంతోషంబున [1]నేగతి
శాంతాత్మున కొదవు దాని సద్గతిగా వే
దాంతవిదులు గొనియాడుదు
రింత నిజము దీని నీవు నెఱుఁగు [2]మనిందా.

342. తే. [1]వేదతాత్పర్యమారసి వేదితవ్య
మెఱుఁగువారలు [2]వేదజ్ఞు లట్లుగాని
వారు [3]వేదపాఠకులు సర్వంబు నరయ
వేదపరినిష్ఠితము సూవె విప్రవర్య.

343. క. త్యాగమొక నెలవు శమసం
యోగం [1]బుత్తరము దాని కూర్ధ్వము సంతో
షాగమము [2]మోక్షలాభో
ద్యోగికి [3]నివి [4]గమ్యభూము లుత్తమధిషణా.

344. వ. అని యిట్లుపదేశించి.

345. సీ. వేదితవ్యంబన విదితంబు [1]నాబుతం
బనఁగ సత్యం బన నతిశయిల్లి
సంభృతస్థావర జంగమం బనఁగ స
ర్వాత్మకం బన [2]శుభం బనఁగ వెలసి
యవ్యక్తమనఁగ బ్రహ్మంబు నా నుత్తర
మనఁగ [3]శివంబన వినుతికెక్కి

---

3. తీరఁబుఁజేర - అ; యావలికి - న. 4. రనఘా - ఏ.

341. 1. నెగడిన - ఖ. ల. శ. 2. మునీంద్రా - ఆ. క.

342. 1. వేదతత్వ - ఖ. 2. దేవజ్ఞులట్లు - ఐ. 3. వేదవాదకులు -కొన్ని ప్రతులు.

343. 1. బుత్తమము - ఏ. ఓ. గ. 2. మోక్షలోబోద్యోగికి - ఖ. న. 3. నవ, నిది - అని పాఠములు. 4. ధర్మ, కర్మ - అని పాఠములు.

345. 1. నాఁగృతమనగ, నామకమనగ, నాభూతమనఁగ - అని పాఠములు. 2.శివంబనఁగ పెక్కు ప్రతులు. 3. సుఖంబన - పెక్కు ప్రతులు.

[4]ప్రభవం బనఁగ నివ్యయమన శాంతి నాఁ
దేజంబు నానెందుఁ దేజరిల్లి
తే. [5]ఉమ యనఁగ నంబరం బనఁగా ధ్రువంబు
నా ననామయమన [6]నొప్పి లీనరూప
బుద్ధి[7]సంప్రాప్యమగు తత్త్వమునకు వేద
మానిత బ్రాహ్మణులకు నమస్కరింతు.

346. వ. అని పలుకుటయు స్యూమరశ్మి ప్రీతుండగుచుఁ గపిలునిం [1]బ్రశంసించె నియ్యితిహాసంబు తాత్పర్యంబు నీవుం గనికొనుమని చెప్పినం దద్దయుఁ బ్రియంబంది ధర్మనందనుండు ధర్మార్థకామంబులు మూఁడును వేద[2]శంసితంబులు వీనిలో వెద్దానిలాభంబున విశేషంబు గలిగియుండు నెఱింగింపవే యనిన గాంగేయుండు గుండధారుండనువాఁడు నిజభక్తున కుపకారంబు సేసిన ప్రకారం బితిహాసరూపంబునం బ్రవర్తిల్లు నది భవత్ప్రశ్నంబునకు నుత్తరంబై యుండు వినుము చెప్పెదనని యప్పుడమి ఱేని కిట్లనియె.

—: కుండధారుం డను దేవానుచరుని వృత్తాంతము :—

సం. 12 _ 283 _ 2.

347. సీ. యజ్ఞార్థ మొక్కబ్రాహ్మణుఁడు ధనార్థియై
తపము సేయఁగఁ గుండధారుఁ డనఁగఁ
బరగెడు దేవానుచరుఁ డచ్చటికివచ్చి
యభిలాష మేరూప మనుఁడు నర్థ
సిద్ధిఁ గోరెదనని చెప్పినఁ బ్రీతినా
తఁడు మాణిభద్రుని [1]ధనదభృత్యు

---

4. వైభవంబనఁగ, యభవమనంగ అని పాఠములు 5. ఉయనంగ – ఖ గ. ఘ శ. ఉరమనంగ – ల; ఉమనంగ – ష. 6. నొప్పిన నలినరూప, నొప్పి నీసమస్త, నొప్పిన నీసరూప – అని పాఠములు. 7. సంప్రాప్త – శ.

346. 1. బ్రశంసించిచనియె – కొన్ని ప్రతులు. 2. శాసితంబులు – వీ. స: సంకలితంబులు, సంశ్రితంబులు, సంసిద్ధంబులు – అని పాఠములు.

347. 1. తనదు – ఆ. ఖ. ఓ. ఔ. గ. ఘ. ల.

నియతిఁ దలంప సన్నిధిసేసె నయ్యకుఁ
డతఁడు మదాశ్రితుండైన [2]యితని
తే. ధనసమగ్రునిఁ జేయవే యనిన నెంత
ధనము వలసిన నిచ్చెద [3]ననియె మాణి
భద్రుఁ డమ్మహాత్ముఁడు మర్త్యభావ మస్థి
రత్వదూషిత మను విచారంబువుట్టి.

348. క. ధన[1]మేటికి నీవిప్రుని
మన మొలయఁగ వలయు ధర్మమార్గంబున దా
నన సర్వసంపదలు నగు
నని నిశ్చయమొంది వినయ మతిశయ మందన్.

349. ఆ. [1]యతువరునితోడ నవ్విచారము మృదు
వచనరచనఁ జెప్ప వాఁడు వాని
కాత్మఁ బ్రీతిఁ బొంది యనుమతి సేయంగ
నధికభక్తి[2]నిరతుఁడై యతండు.

350. క. దేవతలను బ్రార్థించిన
నా వసుధామరుని చిత్త మాప్రొద్ద తప
స్సేవన తత్పర మగుడు
న్దేవానుచరునకు నిట్లనియె నతఁ డధిపా.

351. క. అనఘా భవదీయ దయ
న్మనంబు దెలివొందె నిపుడు నాకే నొల్లన్.
ధనము తపంబ యొనర్పఁగ
ననుజ్ఞ సేయంగవలయు నాదరణమునన్.

352. ఆ. అనిన నట్లకాక యాచరింపుము ధర్మ
మనుచు నరిగె నిర్జరానుచరుఁడు

---

2. తపసి - ఊ. ఎ. ణ. 3. గొను మనిమణి - క.

348. 1. మేటికనని విప్రుడు - క. బ. వీ. శ. మేటికనుకు విప్రుడు - అ.

349. 1. యతుఁడతనితోడ - ఘ. 2 వినతుఁడై - అ.

భూసురుండు మూలములును బత్త్రములు నా
హారములుగఁ జేసె నధికతపము.

353. క. క్రమమున జలపవనము లశ
నములుగఁ గొని తపముసేసినం గాయముఁ జి
త్తము మానుషంబు లగుచం
దములు[1] విడిచి దివ్యమహిమ ధామములయ్యెన్.

354. వ. అట్లు సిద్ధుం డగుటయు.

355. క. నను నెవ్వరాశ్రయించిన
ధన మొసఁగుదు రాజ్య మిత్తుఁ దద్దురితములం
దునుముదు నను నగ్గలికలు
మనమున జనియుంపఁ జొచ్చె మనుజాధీశా.

356. వ. అవ్విధంబున మహానుభావుండై.

357. తే. ఆతఁ డతిభక్తిఁ దలఁచె దేవానుచరుని
నపుడ యక్కుండధారుఁడు నరుగుదెంచె
నరుగుదెంచిన నతఁడు నిజానుభావ
జనితగంధపుష్పములఁ బూజన మొనర్చి.

358. ఉ. [1]చక్కఁగఁ జాఁగిమ్రొక్కుటయుఁ జయ్యన నెత్తి మనం బెలర్పఁగా
నక్కునఁ జేర్చి యుట్లనియె నద్దివిజానుచరుండు శంకఁదా
దక్కి ధనంబుఁ గామమును ధర్మముతోఁ [2]గలయంగ నెన్ననే
యక్కట యిట్లు[3]వేదమని యప్పురుషార్థము [4]నోలి మేలగున్.

359. వ. అని [1]ధర్మం బగ్గించి.

---

353. 1. లుడిగిన - ఐ; లూడిచి - ట.

358. 1. చక్కన - ఈ. ఔ. ఘ. ట. డ. 2. నెనయంగ - అ అ. ఇ. ఊ. 3. వేదములు - అ; వేద విధి - ఆ. ఇ. ఊ. ఐ. 4. నూఁద - వీ. శ. ష. స.

359. 1 ధర్మంబు నంగీకరించి - ల; ధర్మంబు నగ్గించి - పెక్కు ప్రతులు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I. 447
Acc. No.

360. క. [1]ఆసుకృతము [2]గడయెద్ది మ
హాసత్త్వా యోగసేవనారామత ను
ద్భాసితుఁడ వగుచు [3]నిష్ఠా
వ్యాసంగవిహారి వగు మనామయలీలన్.

361. క. అని యతఁడు [1]నిజనివాసం
బున [2]కరిగెను విప్రవరుఁడు మునిజనములు పూ
జనము లొనరింప ఖేచరు
లనుమోదింప విహరించె నప్రతిహతుఁడై.

-: నారద ప్రవర్తితంబగు నితిహాసము :-

సం. 12 - 264 - 2.

362. వ. అని చెప్పి యప్పురుషవరుం డప్పాండవాగ్రజుతో వెండియు నిట్లను నొక్క ధర్మసూక్ష్మత సెప్పెద నాకర్ణింపు ముంచవృత్తి యగు విప్రుం డొక్కరుండు భార్యాసహితుండై వనంబున నుండి యజ్ఞాచరణంబునకుం దొడంగి యహింసాపరుం డగుటం [1]బశువిధి యుడిగి ఫలమూలంబుల హవిస్తంత్రంబు నడపంజూచె నది విహితాచారంబు గామి యెఱింగియు శాపభయంబునం దత్పత్ని యమ్మహీసురవరు నెదుర నిలిచియుం బలుకకుండెఁ బాకశాసనాదులు హవిర్భాగంబులు [2]గొనం గడంగమి నగ్నియుం బచనశక్తిం దొఱంగె నట్టియెడ నాసమీపంబునం దిరుగు హరిణంబు మనుష్యవచనంబులం దత్పత్ని దూఱి యమ్మహీసురవరు [3]నెదురనిలిచి తన్నుహింసించి యాగంబు సెల్లింపు మనిన నతం డట్లుసేయం బొమ్మనవుడుఁ గొన్నియడుగులువోయి [4]మగిడి యాకృష్ణమృగంబు నాయిచ్చు దివ్యదృష్టిం గనుంగొను మేను జెప్పినట్లు సేసిన నిన్నభినందించువారై యప్సరఃకాంతలును గంధర్వులును వీరె విమా

---

360. 1. నాసుకృతము - పెక్కు ప్రతులు 2. గడయేది, కలిమియది, కనియెరపు, గడచియదె - అని పాఠములు. 3. నిష్ఠవ్యాసంగ-పెక్కు ప్రతులు, శిష్టవ్యాసంగ-శ ష.

361. 1. తన - ఇ. ఊ. 2. కేఁగుడు - ల. శ. ష; కేఁగెను - పెక్కు ప్రతులు.

362. 1. బశు విశసనం బుడిగి - వీ; బశు శుద్ధి, వశువధ - అని పాఠములు 2. గొనమి యునగ్ని - ల. 3 నిముంద (అ) ట - అ. ఆ. ఇ. ఊ. ఐ. ఎ. టి.. 4. మరలి - పెక్కు ప్రతులు; మగుడి - బ శ.

నంబుల నేతెంచినవా రనుటయు నవ్విప్రుండు విలోకించి దివ్యత్వసిద్ధికై దాని హింసించువాఁ డగుటయు దానం దదీయ తపంబునకు [5]నుత్పాతంబులు పుట్టె నేణరూపంబున వర్తించు నాధర్మదేవత యాభూదేవునకు సన్నిధిసేసి నీయజ్ఞశ్రద్ధకు [6]సంతోషించి [7]ధర్మసూక్ష్మత్వంబు దెలుపవచ్చితి నర్హంబగు హింసావిశేషం బహింసావ్రతహానిం జేయదు క్రతువుగదా యని యనర్హహింస గర్తవ్యంబు గాదని నిర్దేశించి తత్పత్నీసమాధానంబునం దపశ్శక్తి [8]ప్రత్యాసత్తియుం జేసి యాగవిశేషవిధానంబు [9]వరప్రదానంబున నిర్వహించె నయ్యుతిహాసంబు నారదప్రవర్తితంబని చెప్పిన నప్పుడమి[10]ఱేఁడు ప్రీతుండై.

-: భీష్ముఁడు ధర్మజునకు ముక్తిమార్గము దెల్పుట :-

సం - 12 - 265 - 2.

363. క. పురుషుం డేమిటఁ బాపా
చరణమునకుఁ జొచ్చు ధర్మచర్యకు మూలం
బరయఁగ నెయ్యది రెంటిం
బొరయం డెద్దాన నెట్లు వొందును ముక్తిన్.

364. వ. అని యడిగిన నతనికి భీష్ముం డిట్లనియె.

365. సీ. [1]గంధరసాదుల కాంక్ష లోభము మోహ
మును దెచ్చు నద్దోషమునకు మనసు
లోనైన ధర్మవిలోపంబు వాటిల్లు
దానఁ బాపము సేయుతలఁపు [2]లొదవుఁ
బ్రజ్ఞ నక్కీడులు భావించి సద్గోష్ఠిఁ
బరగంగ విషయతత్పరత మాను

---

5. నుత్పాదనంబు(వు)వుట్టె - ఆ; నుత్పాహంబువుట్టె - ఇ. ఉ. ఒ. ఓ. ట. న. బ. 6. సంతసించి - అ. ల; సంతసిల్లి - కొన్నిప్రతులు. 7. ధర్మకృత్య సూక్ష్మత్వంబు - అని పాఠములు, 8. ప్రత్యాసక్తి; ప్రత్యాపత్తి, ప్రతిపత్తి - అని పాఠములు. . నిర్వహించి వరంబు నొసంగె - అ; వరప్రసాదంబున - శ. ష. 10. ఱేనిని మంత్రితుండై - క.

365. 1. గంధసారాదుల - ఘ. వ. ష. స. 2. వొడము - బ.

నది ధర్మబుద్ధికి నాలవాలంబగు
ధర్మాచరణములఁ దనివి సనక
తే. హృద్గతద్వంద్వముల నెల్ల నెడల [3]విడుచు
ననఘ యనపాయమగు నుపాయమున ముక్తి
వడయుఁ బదపడి యేను నీయడిగినంత
వట్టుఁ దెలిపితి ధర్మనిర్వాహి వగుము.

366. తే అనుడు ననపాయమగు నుపాయం బనంగఁ
జెప్పి తొక్కటి మోక్షంబుఁ జెందు తెఱఁగు
దానిఁ దెలియంగ [1]నెఱిగింపవేఁ నరేంద్ర
ముఖ్య యనియె నక్కురువంశముఖ్యుఁ డధిప.

367. వ. అనుటయు నమ్మహీకాంతునకు శాంతనవుం డిట్లనియె.

368. క. [1]వినుము ఘటము సేయుట సా
ధనములు లేకున్న నగునె ధరణిప పూర్వాం
బునిధికిఁ జనుమార్గ మపర
వనరాశికిఁ జనునె [2]వెరవు వలయుం దెలియన్.

369. వ. అడిగి మేలుసేసి తాకర్ణింపుము.

370. సీ. క్షుమఁ గ్రోధ మకృతసంకల్పతఁ గామంబు
[1]చిరనిద్ర సత్త్వసంసేవనమున
గాఢధైర్యమున రాగద్వేషము లుభయ
మప్రమాదమున మోహంబు భ్రమము
వినివర్తనాభ్యాసమున రోగములు నుప
ద్రవములు హితము మితంబుఁ గాల

---

3 విడిచి యనఘ - ఐ.ఓ. ట. వీ. ష. స,

366 1. వివరింపవే నరేంద్ర - పెక్కుప్రతులు.

368. 1. విను ఘటము సేయుటకు - ప. ల. వీ. శ. ష. 2 చెప్పవలయుం - కొన్ని ప్రతులు.

370. 1. చెడునిద్ర - అ. ఐ. గ.

యోజితంబును నగు భోజనంబున జీవ
సందర్శనమున నిశ్శ్వాస మఖిల
తే. విషయములు నంత[2]విరసతా వేక్షణమున
నిత్యసంతోషమున లోభనిరతి కృపన
ధర్మ ముచిత[3]కృతా వేక్ష ధర్మమవులఁ
ద్రోవ నేర్చుట ముక్తికిఁద్రోవ యధిప.

371. తే. తాను గ్రోధాదు లెడలించుఁగాని ముక్తి
దెచ్చి యీదొకభంగి ముక్తికిఁ బథంబు
నగుడ ననపాయమగు నుపాయం బనఁగ
వలసె [1]నీనేర్పు పేరిందు వంశవర్య.

372. చ. అనుడు నజాతశత్రుఁ డిటులన్నలు దమ్ములు లోనుగాఁగ దృ
ష్ణ నఖిలబంధుకోటులను జంపెడు తెం పొలసెఁ మహాత్మ యే
యనువునఁ దృష్ణత్రోపువడు నట్టి సమంచితచిత్త ధర్మముం
బనుపఱుపంగఁ జాలు కలభాషణ[1]పంక్తి ననుగ్రహింపవే.

373. క. అనుటయు దేవవ్రతుఁ డ
మ్మను[1]జపతికి నిట్టులనియె మాండవ్యునితో
జనకుఁడు సెప్పినమాటలు
విను మవి తృష్ణనడఁగించు[2]వెరవు నొనర్చున్.

-: జనకరాజ మాండవ్య మహామునుల సంవాద ప్రకారము :-
సం- 12-268-3.

374. వ. [1]జనకునికడకు మాండవ్యుండువచ్చి [2]వితృష్ణత్వశిక్షఁగోరిన నమ్మేదినీశ్వరుం
డాదరభరితుండై.

---

2. నీర సాపేక్షణమున - అ; విరసతా వీక్షణమున - వీ; విరసనా వీక్షణమున - బ. శ; విరస తేక్షణమున - ఒ. ఓ 3. కృతోపేక్షఁ గర్మములను - ప. ఐ. వీ. శ; కృతోపేక్ష ధర్మమవల, కృతోపేక్ష ధర్మవవల - అని పాఠములు

371. 1. నీనేర్పు నెఱిఁ గురువంశ - ఈ. గ. ఘ. ప. స; నీనేర్పు పేర్మిఁ గురువంశ - ఏ. ఋ; నీనేర్పు లిట్లిందు వంశ - ఒ ఓ.

372. 1. భంగినను - ల; భంగులను - అ.

373. 1. జాధిపు కిట్టులనియె - గ. 2. వెరవొనరించున్ - ల.

374. 1. జనకనృపాలునికడకు - కొన్నిప్రతులు. 2. యతృష్ణత్వ - ఔ. వీ.

375. సీ అర్థముల్ [1]దుఃఖదోషాకరంబులు విను
మేమిటిపై నాశలేమిఁ జేసి
పొరయవు [2]ననుదుఃఖములు మునినాయక
మిథిల గాలంగ నేమియును నాకు
గాలని యట్లుండెఁ గామసుఖంబును
దివ్యసుఖంబును దృష్ణ విడుచు
సుఖముఁ బోలునె యర్థసులభతతోడన
గోవుఁతో [3]బెరిఁగెడు కొమ్ములట్లు
తే. తృష్ణ దానును [4]పెరుఁగుఁ దదీయ[5]సక్త
మమత[6]గలుగు మాబంధులు మాధనములు
మాని[7]వాసంబు లనమి మమతత్వమెదఁ ది
రంబు గాకున్న నింకుఁ దృష్ణాంబురాశి.

376. క. [1]దొరకొన్న ననుభవించుచు
[2]దొరకొనమికిఁ జింతనొంది దురపిల్లక ని
ర్భరుఁడై యున్నను దృష్ణకుఁ
జొరవచ్చునె యతని[3]మనసు సువ్రతశీలా.

377. తే. విడువరాదు [1]దుర్మతులకు నొడలు ముదియఁ
దాను ముదియదు ప్రాణాంతమైన రోగ
మనఘ తృష్ణ వర్జితకాముఁ [2]డై నతండు
దానిఁ బోఁద్రోచి సౌఖ్యసాంద్రత్వ మొందు.

378. క. శోకప్రమదాది ద్వం
ద్వాకులుఁడవు గాక శాంతి నంతఃకరణ

---

375. దుష్టదోషా - ఒ. గ. న. 2. సుఖదుఃఖ - ఒ. 3. బెరిఁగిన - కొన్ని ప్రతులు. 4. పెరిఁగితదీయ-ఇ. ఊ. వీ. శ. ష. 5. శక్తి - క. బ. న. శ. ష. స. 6. గలిగి - బ. వీ. స. 7. వాసములనుపు, వాసంబులనఁగ, వాసంబులనెడి - అని పాఠములు.

376. 1. దొరకినదియనుభ, దొరకినవియనుభ - అని పాఠములు. 2. దొరకమికిని - కొన్ని ప్రతులు 3. మనము - ఆ. ఇ ఊ. ఏ. ఐ. ట.

377. 1. దుర్మదులకు - అ. 2. డైనయతఁడు - వీ. శ. ష. కొన్ని ప్రతులు.

శ్రీకిఁ బరిరక్షసేయుము
నీకు విత్తృష్ణత్వ సౌఖ్య [1]నిత్యత గలుగున్.

379. క. అని చెప్పిన నమ్ముని య
మ్మనుజపతిం బ్రస్తుతించి మనము ప్రశాంతిం
బనుపడఁగఁ బ్రీతి వీడ్కొని
చని వర్తిల్లెను విత్తృష్ణసరణిఁ గుమారా.

- పితాపుత్ర సంవాదము :-

380. వ. అనిన విని ధర్మనందనుండు శంతనునందనుతో సర్వభూత [1]భయావహం బగుచుం గాలం బతిక్రమించు చుండఁ బురుషుం డెద్ది యాచరించుట మేలు దీని మున్ను నడిగి విన్నవాఁడ నిది పెద్దయు వినవలయునది గావున నడి గెదం జెప్పవే యనుటయు నమ్మహాత్ముం డీయర్థంబు దెలియుటకు ముంద రేను జెప్పిన పితాపుత్రసంవాదం బను నితిహాసంబు లెస్స యందుఁ గొన్ని వాక్యంబు లప్పుడు సెప్పనియవియునుం గలవు చెప్పెద విను మధ్యయన పరుం డగునొక్క బ్రాహ్మణపుత్రుం డన్వర్థనామధేయుండు మేధావి యను వాఁడు దండ్రి కభిముఖుండై .

381. సీ. ఆయువు [1]దఱుఁగు నంతంతకు [2]ధీరుఁ డె
య్యది సేయువాఁ డన్న నతఁడు బ్రహ్మ
చర్యంబు వేదాభ్యసనమును సంతాన
సంపాదనంబు యజ్ఞప్రవర్త
నంబును జేసి వానప్రస్థధర్మంబు
నడపి యాచరిత [3]సన్న్యాసుఁ డగుట
కృత్యంబనుడు జరామృత్యువుల్ జననమా
దిగ వెను తగులంగ దిగులులేమి

---

378. 1. నిష్ఠత - స.

380. 1. మయరూపం - న.

381. 1. దఱిఁగెడు నంతకుధీరు - కొన్ని ప్రతులు. 2. బురుషుఁడెయ్యది - ఇ. ఊ. ఐ. ట, 3. సన్యాసియగు(ట)డు - అ. ఇ. ఊ. ఘ. ట.

తే. మీను వలదన్నఁ [4]బొదువుట గాన కిష్ట
వృత్తి విహరించుచుండెడు విధమకాదె
యెల్లి సేసెదననక మేలిపుడ [5]చేయు
మనఘ [6]వార్చునె మృత్యువు [7]జనుల పనుల.

382. వ. అని పలికి పుత్రుండు [1]వెండియు

383. క. కృతమిది యకృతంబిది యిది
కృతాకృతం బనుచు నరుఁడు గింకర్తవ్య
త్వతిరోహితాత్మ హితసం
స్మృతియైనఁ గృతాంతుఁ డతనిఁ జేర్చుఁ దనపురిన్.

384. క. అనఘా మృత్యువు నమృతం
బున దేహమునంద కలవు మోహము మృత్యు
త్వనిరూఢ మున్నరూపుం
గను టమృతత్వోపహితము గాఁగ నెఱుగుమీ.

385. క. ననుబోఁటికిఁ బశుయజ్ఞం
బున హింసకుఁడగుట దగునె భూసురవర హిం
సనరహితమైన శాంతి[1]య
జనమున [2]బ్రహ్మాధ్వరంబు సలిపెద [3]నియతిన్.

386. క. యోగంబుఁ దపంబుఁ బరి
త్యాగంబును గాక [1]యొండు లగునె హితంబుల్
రాగము సరిదుఃఖంబును
ద్యాగముఁ బోలెడి సుఖంబు నరయంగలవే.

---

4. దగులుట, దగులిది, దగులంగ - అని పాఠములు. 5. వలయుననఘ - అ.
6 యోర్చునె. దార్చునె - అని పాఠములు. 7 మనుజు - శ. ష.

382. 1. వెండియు నిట్లనియె - అ. ఇ. ఊ.

385. 1. యజనమను - కొన్ని ప్రతులు. 2. బ్రహ్మోత్సవంబు - ఉ. ఎ. ణ.
3. నెమ్మిన్ - ఘ.

386. 1. యొడ్లఁదగునె, యొడ్లనగునె - అని పాఠములు.

387. క. ప్రజ యేనకాన నన్నుం
[1]బ్రజసుగతికిఁ బుచ్చునని భరంపడి కోరం
బ్రజ [2]విడిచెద నాయం దది
యజేయమును నవ్యయంబు నగుపద మిచ్చున్.

388. ఉ. కావున లోకసంక్షయము గన్గొని యెల్లెడ [1]నిర్మముండవై
నీవును శాంతియున్ సమతనిష్ఠయుఁ బూని [2]గుహాప్రవేశసం
భావన నాత్మదర్శనవిభాసివి గమ్మనినం దదీయవి
ద్యావచనంబులం జనకుఁ డట్టిఁడవై [3]వెలిఁగెం [4]గృతార్థతన్.

389. క. నరనాథ యమృత మగును
న్నరూప [1]గనుదీవు మరగు నాచెప్పినయి
ప్పరమేతిహాస వాక్యో
త్కరంబు నర్థంబు చిత్తగత మగుచుండన్.

390. వ. అనిన విని యుధిష్ఠిరుం డెవ్విధంబు శీలంబుగలవాఁడు బ్రహ్మపదంబు నొందు
నని యడిగిన భీష్ముం డత్యాదరంబున.

391. తే. అధిప [1]లఘ్వాశివై యింద్రియప్రపంచ
జయము గలిగి మోక్షార్థోక్తసారధర్మ
[2]నిరత [3]నుండెడివానికిఁ బరమ[4]మగు ప
దంబు తంగేటిజున్నుచందంబు నొందు.

392. వ. అని పలికి మఱియు నిట్లను [1]హారితగీతి యనువాక్యసంచయం బాకర్ణింపుము
దాన మోక్షధర్మంబులు దేటపడం జెప్పెద [2]హారీతుండను మునివరుండు

---

387. 1. బ్రజగతికిం బుచ్చు, బ్రజసుగతిం బుచ్చ - అని పాఠములు 2. ననిచెద, సనిచెద, నిలిపెద నిలిచెద - అని పాఠములు.

388. 1. నిర్మలుండ - పెక్కు ప్రతులు. 2. గృహప్రవేశ - పెక్కు ప్రతులు. 3. తెలుపన్ - ఐ. 4. దృఢార్థతన్ - ఎ.

389. 1. గను గొను - అ.

391. 1. యల్పాశి - ఆ. ట. 2. నిరత, - అని పాఠములు. 3. నుండెడు - ఆ. ఈ. ఉ. ఎ. ఔ. ణ. 4, ధర్మ - బ.

392. 1. హారితగీత, హారిగీత - అని పాఠములు. 2. హారితుండను - పెక్కు ప్రతులు

విద్వజ్జనంబులు దనవలనం [3]బ్రవ్రజనంబు సమీచీనప్రకారంబుగా నెఱుంగ నపేక్షించిన.

-:హారీతుండు విద్వజ్జనుల కుపదేశించిన తత్త్వప్రకారము:-

సం.-12-269-3

393. సీ. [1]వారికిట్లనియె [2]నిస్థారంభమతి నిలు
వెడలి కోర్కులకెల్ల విముఖుఁ డగుచు
జనముల కీడు వాక్చక్షుర్మనోవర్త
నములఁ గూర్పక మైత్రి సమత గరుణ
గలిగి నిందాప్రశంసల ఖేదమును నుబ్బు
లేక [3]పాడింటను నేకతంపు
గుడి[4]మ్రాని పొంతను గుహాలోన [5]నుండుచు
డంపకములకు [6]వంటకములకును
తే. బోజనములకుఁ దటిమైన ప్రొద్దు గడపి
భిక్ష[7]గొనుఁ బ్రీతి మన్నన పెద్దవెట్టు
నట్టియెఁడ దక్కి క్రొత్తగానరుగు యతి ని
రంతరంబు నాత్మారాముఁడై చరించు.

394. తే. అనిన వారు కృతార్థులై యతనిఁ
బ్రస్తు తించిరని [1]చెప్పె విని నరదేవవరుఁడు
దేవతటినీతనూజుతో భావశుద్ధి
కలిమి యొప్పుఁగదే యని పలికి మఱియు.

---

3. బరి|వాజనంబు, బరివ్రజనంబు, బౌంజనంబు, |బియవచనంబుల - అని పాఠములు

393. 1. హారీతుఁడనియె - వీ. ప; అనియె వారలకు - అ.; హారీతుఁడిట్టులనియె - ఓ. ట. శ. ష. 2 నిరాలంబమతి - కొన్ని ప్రతులు; నిరారంభమతి - పెక్కు ప్రతులు. 3 వాఁడెట్లును - ద; పాటించును - న; పొందించును - క. 4. మ్రాను - కొన్ని ప్రతులు. 5. డాంబికములుకును వంట కములకుఁబోక - ఆ. 6, వంటలకుఁజొరక - వీ 7. గొనిప్రీతి నన్నంబుఁ బెక్కువెట్టు - కొన్ని ప్రతులు.

394. 1. చెప్పవిని, చెప్పినను - అని పాఠములు. 2. దేవుఁడెలమి, దేవుఁడపుడు - అ. పాఠములు.

395. తే. రాజభావంబు [1]తొడుసునఁ గ్రచ్చుకొన్న
మనసుతో నుండ కెన్నఁడో మరలియింద్రి
యముల నిర్జించి సత్త్వాదు లవులఁద్రోచి
యేను శాంతిసుఖంబున కెలయు టనఘ.

396. చ. అనుటయు నాతఁ[1]డిట్టులను నక్కురుభర్తకు వేగమేటికిన్
ఘనభుజ యెల్లచందములుఁ గాలముతోడివ చుమ్ము [2]వర్ణధ
ర్మనిరతి చిత్తపాకము గ్రమంబునఁ దెచ్చుఁ గషాయపక్వతం
బనుపడ కర్హుఁడేలగు నృపాలకుమారుఁడు సన్న్యసింపఁగన్.

397. వ. ఇవ్విషయంబున వృత్రగీత యను నితిహాసంబు గలదు వినుము వృత్రుండు భండనంబునం బడిన నెత్తికొని పోయి పెట్టుకొని యున్నయెడ నయ్యవస్థ నొందియు విషాదంబులేక యున్న యద్దనుజ[1]విభునితో శుక్రుండు [2]వైరి హృతవిభవుండవైన నీకు మనోవ్యథలేమికిఁ గతంబేమి యని యడిగిన నతం డతని కిట్లనియె.

-: వృత్రగీత :-

సం. 12 - 270 - 13.

398. తే. కలిమియును లేమియును [1]విను కాలవశగ
తములు బోధవిహీనుల దర్పదైన్య
కలిత సుఖదుఃఖములఁ బెట్టుగాక యర్థ
ముల యనిత్యత యెఱిఁగినఁ గలదె వికృతి.

399. వ. అర్థంబుల యస్థిరత్వంబ [1]కా దాకర్ణింపుము.

400. క. దైవతమానుష తిర్య
గ్భావంబులఁ బొందుచును వికారిణియై భూ

---

395. 1. తోడనఁగ్రందు, తొడఁకునఁగ్రందు, తొడరునఁగ్రందు - అని పాఠములు.
396. 1. డిట్లనియె - ట. బ. 2. యోగ, నిత్య - అని పాఠములు.
397. 1. వరునితో, వీరునితో, వరుతో - అని పాఠములు. 2. వైరిపరిహృత - బ. ష.
398. 1. రాకగాలవశ - ఓ. ఓ.
399. 1. గదా యాకర్ణింపుము - అ. ఈ. ఏ. ఐ. ఔ. ల.

[1]తావలి దిరిగిన[2]వెంటన
వేవిధములఁ దిరుగుఁ గర్మవివశత్వమునన్.

401. క. ఏనిది యంతయు నెఱుఁగుదుఁ
గాన వగపునుబ్బు నాకుఁ గలుగ[1]వనుడు ని
మ్మానవిహీనపుమాటలు
దానవకులనాథ నీకుఁ [2]దగునే యాడన్.

402. వ. అని యతని మనశ్శుద్ధి యెఱుంగుటకు నై భార్గవుండు.

403. క. అనయము [1]సేసు వొనర్చిన
విని యతనికి నిట్టులనియె వృత్రుఁడు విజయం
బునకునయి తపము సేయనె
మును తత్సుకృతమునఁ గొననె [2]మూఁడు జగములున్.

404. క. ఆయైశ్వర్యము గ్రమ్మఱ
మాయుటకుం గారణంబు మాన్యచరిత లే
దే యొక[1]దుష్కృత మది యిటు
సేయుం గాకేమి యేల చింతింపంగన్.

405. క. విను మనఘ యింక సుకృతం
బునకుం జొర దుష్కృతంబు పొంతకుఁ బోనే
ననుపము నచ్యుతు నవ్యయు
ననంతుఁ జెందెద [1]ననామయత నవ్విష్ణున్.

406. చ. అనిమిషనాథుతోడి యనియప్పుడు గంటి ననంతు నాద్యు వి
ష్ణుని నలవోకఁ దన్మహిమ సుప్రత నాకెఱిఁగింపు [1]కర్మసం

---

400. 1. తావళి - ఆ. 2. వెంటనె - కొన్ని ప్రతులు.

401. 1. ఏనుడు - కొన్నిప్రతులు. 2. దగవే - ఐ.

403. 1. నీసలొనర్చిన, వినుతులొనర్చిన - అని పాఠములు. 2. మూఁడు జగంబుల్ ముల్లోకములన్ - అని పాఠములు.

404. 1. దుష్కృతమునకిటు - వీ; దుష్కృతియునేని - ఏ.

405. 1. ననామయాత్ముని విష్ణున్, ననామయత్వుని విష్ణున్ - అని పాఠములు.

406. 1. సర్వ - అ.

జనితవిశేషతం గలుగుచాయలలోపల నెద్ది యవ్విభుం
గనుటకు నర్హ మయ్యెఱుక గల్గఁగఁ జేయుము నాదుబుద్ధికిన్.

407. ఆ. అనిన నట్లకాక వినుము చెప్పెదనని
యసురగురుఁడు పలుకు నవసరమున
నచటి కరుదెంచె నఖిలమునీంద్రస
మ్మాన్యుఁడగు సనత్కుమారు [1]డధిప.

408. వ. వచ్చి [1]యభిపూజితుండై సమున్నతాసనంబున నున్న [2]యమ్మహాత్ముని తో శుక్రుండు విష్ణుని[3]మాహాత్మ్యంబును వర్ణవిశేషంబులు నిద్దానవేంద్రునకు నెఱింగింపవే యనిన నతండు ప్రసన్నవదనుం డగుచు నిట్లనియె.

409. ఆ. వినుము దనుజనాథ విష్ణునియందఖి
లంబుఁ గలుగు నిలుచు లయముఁ బొందు
నతనిభక్తి నింద్రియజయంబునకు బోలె
దానధర్మవిధులఁ గానరాదు.

410. వ. అవి ప్రయోజనపడుటయుం గలిగి యుండు నదియునుం జెప్పెద మున్ను విష్ణునిమహిమ యాకర్ణింపుము.

411. తే. ధరణిపాదంబు లతనికి శిరము దివము
దిశలు బాహు లతఁడు [1]సర్వదేవమయుఁడు
భూతవిక్షేపసంహారములు దదీయ
[2]మానస [3]స్వైరలీలలు దానవేంద్ర.

412. వ. వినుము జీవావస్థలు [1]ఛాయలై యుండుఁ గృష్ణంబును ధూమ్రంబును హరితంబును హారిద్రంబును రక్తంబును శుక్లంబును నైనవి యాఱుగల వద్దశా విశేషంబులు.

---

407. 1. డనఘ - కొన్ని ప్రతులు.

408. 1. యభ్యర్చితుండై - న. 2. యమ్మహనీయునితో - క. 3. మహత్వంబును - ఔ.

411. 1. జగత్త్రితయమయుఁడు - ఈ. ఐ. ఒ. ఓ. ఔ. ఘ. గ. న. ప. 2. మైనలీలలఁగాఁ జూడు దానవేంద్ర - క; మానసైశ్వర్యలీలలు - ల; స్వైరవిలీల - ఐ.

412. 1. హార్దంబులై యుండు - ఐ.

413. తే. అనఘ విష్ణువిహారంబులైన [1]విషమ
వివిధవిక్షేప సంహారవృత్తు లందు
[2]భ్రమణమొందెడి జీవుని బహుళకర్మ
ముల వశంబున నాతనిఁ బొందుచుండు.

414. తే. తన్ను నుత్తమమధ్యమాధమము లైన
ఛాయ లొందంగఁ బ్రచురపర్యాయవృత్తి
జీవుఁ డమరత్వముఖ్య నానావిధముల
నొంది యెక్కుచు డిగ్గుచు నుండుఁ జూవె.

415. క. మేలొనరింపఁగ దొరకొను
మేలిమిగలచాయ కీడుమెయికొని చేయన్
లోలత్వరహిత చాయకుఁ
జాలం గీడ్పాటు [1]వొలయుచందము వచ్చున్.

416. వ. కావున

417. క. రసకర్మజ్ఞుఁడు [1]దారము
పసిండి సేఁతకుఁ బ్రయత్నపరుఁడై శుద్ధ
త్వసమగ్రము సేయు క్రియ
న్విసువక పరిశుద్ధి జీవునికిఁ [2]జేయు టురున్.

418. క. విను కుసుమంబుల వాసిం
చిన నొప్పనికంపు విడిచి చెందును సౌర
భ్యనిరూఢిం [1]దిల లట్టుల
యనఘా సుకృతముల జీవుఁ డకలంకుఁడగున్.

419. క. అంతంతకు సత్కర్మము
లెంతయుఁ బెనుపొంద జీవుఁ డెక్కుడు చాయం

---

413. 1. విషయ - ఐ. ఖ. బ. లో 2. ప్రమదమొందెడు - ఎ ణ.

415. 1. పొరయు, దొరయు - అని పాఠములు.

417. 1. వాదము - న. 2. జేయఁదగున్. జేయనగున్ - అని పాఠములు.

418. 1. దిలల యట్టుల యనఘా - కొన్నిపతులు.

[1]జింతాకలుషము వాయఁగ
సంతోషామృతమునాని [2]సంశుద్ధుఁ డగున్

420. వ. ఎక్కుఁడుచాయ శుక్లత్వంబు.

421. క. జీవుఁడు శుక్లచ్ఛాయా
భావితుఁడై నపుడు విష్ణు భావించుటకుం
దావెరవరి యగుఁ దద్గత
భావ మొసఁగు [1]గుఱుములేని పండగు నెలవున్.

422. వ. అనిన విని వృత్రుం డదీనంబులు నమృతస్వరూపంబులు నగు భవదీయవచనంబులు వినికిం జేసి విశుద్ధుండనై తి నని పలికి ప్రాణంబులు విడిచి విష్ణునిం బొందెనని చెప్పుటయు నప్పాండవేయాగ్రజుండు వృత్రుని విజ్ఞానంబును విష్ణుభక్తియు నింతయొప్పునే యని యగ్గించి యతండును నాఖండలుండును భండనం[1]బు సేసినతెఱం [2]గెఱింగింపవే యనుటయు ననిమిషనదీనందనుం డతని కిట్లనియె.

-: ఇంద్ర వృత్రాసురుల యుద్ధ ప్రకారము :-

సం. 12-272-7

423. సీ. ఇంద్రుఁ డుజ్జ్వలరథం బెక్కి దేవానీక
సహితుఁడై వృత్రుపైఁ [1]జన నతండు
దనుజసైన్యముఁ గొని తాఁకెఁ దత్సంగర
మవ్వాసవునకు భయం బొనర్చెఁ
బర్వత[2]ప్రతిమరూపమున నయ్యసుర[3] యు
గ్రతఁ జూచి [4]వడఁకు దైవతకులేంద్రు

---

419. 1. వింతయ గుతనువుతోడను సంతోషా - అ; చింతా కలుషత - పెక్కు ప్రతులు
2 సంసిద్ధుఁడగున్, సంతుష్టుఁడగున్ - అని పాఠములు.

421. 1. గుఱుతు - పెక్కు ప్రతులు.

422. 1. బొనరించిన తెఱం - అ. 2. గుచెప్పవే - క.

423. 1. జనిననతఁడు - వీ. పెక్కుప్రతులు; జనియె నతఁడు - కొన్నిప్రతులు
2. ప్రతిభరూపము గలయ సురనుద్ధతి - అ. 3. నుద్ధతి సూప - కొన్ని ప్రతులు.
4. వడఁకు నాదైవతేంద్రు - వీ, కొన్ని ప్రతులు.

నద్దానవుండు మాయాబలంబున మోహి
తునిఁ జేయ [5]సాగయుడు మునిసమాజ
తే. సంస్తుతముగ రథంతరసామశక్తిఁ
జేసి యమ్మూర్ధదేర్చి వసిష్ఠుఁ డతని
తోడ నజుఁడును హరియు రుద్రుండుఁ బోరు
గనుఁగొనంగ వచ్చినవారు గడఁగు మనుడుఁ.

424. చ. అతఁడు గడంగ దేవగురుఁ డప్పు మునీంద్రులుఁ దాను నమ్మరు
త్పతివిజయంబు గోరి హరుఁ బ్రార్థనసేయఁ దదీయతేజ ము
ద్ధతచటులజ్వరం బగుచు దైత్యపతిం బొదివెన్ సురేశ్వరో
ద్యతకులిశంబుఁ బొందె హరి దత్సమయంబునఁ గౌరవేశ్వరా.

425. తే. ఇంద్రునకు రుద్రుఁ డత్తఱి నిట్టులనియె
ననఘ [1]యిరువదివేలు [2]దివ్యాబ్దములు మ
హాతపం బొనరించె నీయసుర వీని
కొసఁగెఁ బద్మజుఁ డధిక మహోగ్రబలము.

426. క. అని చెప్పి యబ్బలము నా
ఘనతేజముచేత నడఁగు గడఁగు మనుడు న
య్యనిమిషనాథుఁడు వజ్రం
బునవైవ నతండు వడియె మునిగణ నులరన్.

427. క. సురలార్చిరి తూర్యంబులు
మొరసె ననేకంబు లపుడు [1]మోదమున మునుల్
[2]హరిహరులం గీర్తించిరి
సురేంద్రు నగ్గించి రధిక శుభవాక్యములన్.

428. క. విను విష్ణుని సంస్పర్శం
బున నప్పుడ చూవె కసటు వోయిన నతనిం

---

5 సాగియుడు - పెక్కు ప్రతులు.

425. 1. యఱువది - వా (1988) 2. మహాబ్దములు - అ.

427. 1. ముదమున మునులున్ - ల. 2. హరిహరు నజుఁ గీర్తించిరి - అని పాఠములు.

గనుటయు [1]శాంతిం బొందుట
యును గురువర కలిగె వృత్రు నుల్లంబునకున్.

429. వ. అని పలికి భీష్ముండు వెండియు నవ్విభున కిట్లను నట్లు వృత్రుని జయించి

430. చ. హరునకు మ్రొక్కి మీకరుణ నార్తి దొఱంగి యనూనసౌఖ్యముం
బొరసితి నంచు [1]వీడుకొనిపోయె మహేంద్రుఁడు బ్రహ్మహత్య యా
సురపతి నప్పు వెన్కొనియెఁ జొచ్చె [2]బిసాంతర మాతఁ డందునుం
బరిగొని యుగ్రవృత్తి నదిపట్టెఁ జలంబున నమ్మహాత్మునిన్.

431. ఆ. బ్రహ్మహత్య దన్నుఁ [1]బట్టిన నమరేంద్రుఁ
డజునికడకు నేఁగి [2]ప్రార్థనంబు
చేసి దీనిఁ బాయఁజేయవే యన నతం
డది దొలంగజేయు ననువు దలఁచి.

432. వ. అగ్నినోషధి వృక్షతృణంబులను వనితాజనంబులను జలంబులను దలంపున రావించి వృత్రునివలన వాసవునకుం బాటిల్లిన బ్రహ్మహత్య చతుర్భాగంబులు సేసితి మీర లొక్కొక్కపాలు గైకొనుండని పనిచెఁ బనిచిన వారు దేవా నీపంపుసేసెదము మాకు నిష్కృతి యెట్టిది దాని నీదివ్యచిత్తంబున నవధరింపవలయు నని పలికిన నగ్నికిని నోషధి వృక్ష తృణంబులకును వనితాజనంబులకును [1]జలంబులకును వరంబులుగాఁ గ్రమంబున నీవు ప్రజ్వలింపక [2]హవిఃప్రదానంబు సేయువాని యందును [3]మీకుఁ బర్వకాలంబుల భేదనచ్ఛేదనంబు [4]లాచరించువానియందును మీరు రజస్వల లై యుండ మీతో సురతంబు సలుపువానియందును మీలో మలమూత్రశ్లేష్మంబులు విడుచు

---

428. శాంతియుఁ బొందుట - వీ. శ. స.

430. 1. వేఁడుకొని - వీ స; వీడ్కొనుచు - ట. 2. రసాతల మాతఁడందునుం- క. బిలాంతర మాతఁ డందునుం - ల.

431. 1. బట్టిన నింద్రుండు బ్రహ్మకడకుఁబోయి ప్రార్థనంబు - అ. యర్చనంబు - క. ఖ. ప. బ. శ.

432. 1. నుదకంబులకును - క. ఘ. ణ. వీ. శ. 2. హవిర్భాగంబు, హవిర్దానంబు - అని పాఠములు. 3. మిమ్ము - ఈ. ఐ. ఉ. ఓ. ఔ. ఘ. 4. సేయువాని లొనరించువాని - అని పాఠములు.

వానియందును మీమీకడనున్న బ్రహ్మహత్య ప్రవేశింపఁగలయది యని నిర్దే శించిన దానికిం బ్రియంబంది యగ్నిప్రముఖంబులు శతమఖు బ్రహ్మహత్య పాళ్ళు ధరియించి రిట్లు విరించి ప్రసాదంబునం గల్మషంబు దొఱంగి యా ఖండలుండు దదనుమతి నశ్వమేధంబుసేసి నాకసామ్రాజ్యంబున సర్వలోక పూజ్యత్వంబు నొంది వెలింగెనని చెప్పి వెండియు నిట్లనియె.

433. తే. [1]ఒదవు వృత్రు రక్తమున బుద్బుదము లెసఁగి
పుట్ట[2]కొక్కులై యవి జనభోజ్య భావ
మొంది విప్రాదిక ద్విజయోగ్యతాభి
పన్నములుగావు ధర్మసంపన్న [3]చరిత.

434. క. ఆవాసవు [1]చందంబున
నీవును శత్రు[2]జయకీర్తనీయుఁడ వగుచుఁ
భూవిబుధుల కెపుడుఁ బ్రమో
దావహుఁడవు గమ్ము భారతాన్వయ[3]ముఖ్యా.

435. తే. పర్వములయందు విప్ర[1]సభను సభక్తి
కంబుగా [2]నెవ్వఁ డీశక్రకథఁ బఠించు
వానిఁ [3]బాపము లొందవు [4]మాననీయ
ధర్మములయందు రతుఁడగు ధర్మతనయ.

436. వ. అనిన [1]నతండు ప్రీతుండై వృత్రుండు జ్వరంబుచేతం బొదువంబడియె నని వింటి దానిజననంబును దత్ప్రకారంబును నెఱిఁగింపవే యనుటయు భీష్ముం డాభూపతికి కిట్లనియె.

---

433. 1. పొదవు, పొదలి - అని పాఠములు. 2. కూకులై - స. కొన్ని ప్రతులు. 3. హృదయ - ల.

434. 1. చరితంబున - ల. 2. జన - కొన్ని ప్రతులు. 3. వర్యా - డ.

435. 1. సభకు - కొన్నిప్రతులు. 2. నెవ్వఁడో శక్రకథ వచించు - ఐ. 3. కలుషంబు లొందవు - అ. 4. వర్ణనీయ - ఆ. ఔ. డ. ల.

436. 1. వినియతండు, ధర్మతనయుండు - అని పాఠములు.

-: దక్షమఖధ్వంసంబు నప్పుడు శివుని వలన జ్వరం బుద్భవించిన ప్రకారము :-

సం. 12 - 274 - 4.

437. సీ. రజతాచలంబున రత్నతటంబున
నంబికాసహితుఁడై హరుఁడు [1]పేర్మి
నమరమునీంద్రయక్షాదులు గొలువంగ
నుండు నట్లుండగ నొక్కనాఁడు
దేవర్షికోటు లతిప్రమదంబునం
[2]జనఁ జూచు వీరేమి పనికి నెచటి
కరిగెద రని పతి నడిగె భవాని యా
తఁడు దక్షుచేయు నధ్వరమునందుఁ
తే. దమ హవిర్భాగములు గొనుదాని కనినఁ
బొలఁతి నీవేల పోవనుపలుకు పలికె
నాకు మునుభాగపరికల్పనంబు లేమి
నతఁడుఁ బిలువఁ డేనును బోవననియె భవుఁడు.

438. క. తనపతికి భాగకల్పన
మొనరింపఁడు దక్షుఁడని మహోగ్రపుఁ గోపం
బున బొమలు ముడివడఁగ న
వ్వనిత పలుకుమాని యుండె వసుధాధీశా.

439. సీ. దేవిచిత్త మెఱింగి దేవుండు ప్రమథసం
ఘంబులు దాను నాక్రతువు సెఱుప
నరిగె యజ్ఞాంగంబు లన్నింటఁ బ్రమథులు
గాసి సేయుచును రక్తములు సల్లి
యార్పంగ మృగరూపమై గగనంబున
కెగసె నధ్వరము మున్నీశునుదుట
నలుకఁబుట్టిన ఘర్మ జలకణ మిలఁబడ్డఁ
బెనుమంట లెగసిన జనితుఁ డయ్యె

---

437. 1. నెమ్మి - క. ఖ. ప. బ. ల. వీ. శ. ష 2. బరికించి - ల.

ఆ. నందుఁ బురుషుఁ డొకరుఁ డరుణనేత్రకము నీ
లంబు నూర్ధ్వరోమకంబు ఘోర
భంగికంబు నైనయంగంబుతో సప్త
తంతుదాహి యగుచు ధరణినాథ.

440. క. సురలు మునులు భయమునఁ బఱ
చిరి నలుగడ బ్రహ్మవచ్చి శివుఁగని వినయో
త్తరముగ మ్రొక్కుచు నమరులు
పరికల్పించెదరు నీకు భాగము భక్తిన్.

441. వ. స్వామీ కోపం బుపసంహరింపుము.

442. క. నావుడు నల్లనగుచు న
ద్దేవుఁడు గరుణించి మునుల దేవతలను సం
భావింప భాగకల్పన
భావించిరి వార లాజగత్ప్రభువునకున్.

443. వ. అప్పరమేశ్వరుండు[1] సుప్రసన్నుండై యనిమిషులకు [2]మునిగణంబులకు నానందం బొసంగె శతానందుం డయ్యిందుశేఖరునితో దేవా నీనుదుటి చెమటం బుట్టిన యప్పురుషుండు జ్వరంబను నామంబునం బ్రశస్తుండయి యెందునుం జరియించు నీజ్వరం బేకముఖత్వంబునం బృథివికి దుర్భరంబగు బహువిధంబుగా సృజియింపవే యనుడు సగ్గిరీశుండు కరులకు శిరస్తాపనంబును భుజంగంబులకు నిర్మోకంబును గోవులకు ఖురాంత[3]ర్బాధనంబును మృగంబులకు నైజస్వరూపదర్శన ప్రత్యవరోధనంబును దురగంబులకుఁ బార్శ్వశోషణంబును మయూరంబులకుఁ బత్త్రోద్భేదనంబును గోకిలంబులకు నేత్రరోగంబును శుకంబులకు హిక్కయు నజంబులకుఁ జిత్తభ్రమణంబును శార్దూలంబులకు శ్రమంబును మనుష్యులకు జననమరణాదులయెడ వేదనావేశంబునుంగా విభాగించె నివి జ్వరప్రకారంబు జ్వరంబు మాహేశ్వరం బగు తేజంబు గావున [4]సర్వజనంబులకు [5]నమస్కార్యంబును మాననీయంబును నై యుండు.

---

443. 1. ను - న. 2. ఋషులకు - ప బ, వీ. శ. ష. 3. తర్బాధకంబును, తర్బాగంబును - అని పాఠములు. 4. ఒనులకు - కొన్నిప్రతులు. 4. నమస్కారార్హంబును, నమస్కరణీయంబును, నమస్కారారాధ్యంబును - అని పాఠములు.

444. క. జ్వరకథ వినినఁ బఠించినఁ
బురుషుం డారోగ్యసిద్ధి బొందలుం దేజ
స్ఫురణముఁ జిత్తసమాధియు
దొరకొనుఁ గోర్కులుఫలించు దురితము లడఁగున్.

445. క. అని చెప్పి యమరతటినీ
తనూభవుం డాదరమున ధర్మసుతునితో
ననఘా నీవింకెయ్యది
వినవల తనవుడు నంతకడు [1]వినయానతుఁడై.

-: శాస్త్రతత్త్వం బెఱుంగనివాఁడు సేయవలసిన విధము :-

12 - 276 - 3

446. తే. శాస్త్రతత్త్వ మెఱుంగక సంశయాత్ముఁ
డగుచుఁ బరమార్థ మిట్టిది యనఁగలేని
యట్టివాఁ డేమికర్మంబు నాచరించు
వాఁడు సెప్పవె ధర్మప్రవర్తనజ్ఞ.

447. వ. [1]అని యడిగిన నమ్మహామతి యతని కిట్లను గురుపూజయు వృద్ధోపసేవనం బును విద్యాశ్రవణంబు నవశ్యకర్తవ్యంబులు మఱియునుం జేయవలయు నవి నారదగాలవ[2]సంవాదంబు వినినం దెలియుచెప్పెద నారదు నాశ్రయించి గాలవుండు.

448. క. నానాశాస్త్రంబుల న
ర్థానేకత్వంబు గనుచు నప్రాప్తసువి
జ్ఞాన పరినిష్ఠ మగుమ
న్మానసముం దేర్పవే సమగ్రవివేకా.

449. వ. అని యభ్యర్థించిన నద్దేవముని [1]యమ్మహాద్విజున కిట్లనియె.

---

445. 1. వినయాన్వితుఁడై - వీ కొన్నిప్రతులు.

447. 1. అనిన నతండిట్లనుగురు - డ. 2. సంవాదంబును నితిహాసంబు వినినం - శ. ష.

449. 1. యమ్మహాత్ముని - ఏ. ఒ ఓ. ఔ. ఘ. ల.

450. క. చతురాశ్రమముల [1]వృత్త
[2]స్థితులు పరీక్షించి యందుఁజెంద [3]దలఁచి త
ద్గతి సూక్ష్మ[4]దృష్టిఁ గనుఁగొని
సతతంబు ద్రివర్గచరిత [5]సౌమ్యుం డగుచున్.

451. తే. పాపకర్మంబు లెల్లను బాయఁబెట్టి
పుణ్యకృత్యంబు [1]లగువాని బురుషుఁ డోపి
నట్లు శుద్ధమనస్కుఁడై యాచరించు
వాఁడు సజ్జనసంగతి వలయునెపుడు.

452. క. విను సర్వభూతములయం
దును మార్దవయుక్తుఁడై మధురవాగ్వృత్తిం
బనుపడఁగ వలయు నార్జవ
మనూనముగ దేవపితృసమర్చకుఁ డగుచున్.

453. క. అనహంకారము నప్రా
ర్థనమును విషయములఁ బెద్ద దగులమియును మే
లనఘా పరు నిందించుట
దను వర్ణించికొను టనుచితము లెయ్యెడలన్.

454. క. విను మలసుండును గర్వియు
ననర్థ [1]భాషియును మత్స[2]రాలీఢుఁడుఁ గ్రో
ధనుఁడునుగా వలవదు శ
క్త్యనురూపతఁ జేయవలయు నాతిథ్యంబున్.

455. క. వేదాధ్యయనంబుఁ దదం
గాదరణము యజ్ఞవిధిసమారంభము ధా
త్రీదైవతసమ్మానము
నేదేశమునందుఁ గలుగు నిరవది నిలువన్.

---

450. 1. చిత్త -, అ; వృత్తి - బ. 2. సిద్ధులు - ఏ. 3. దలఁచెఁద - స. కొన్ని ప్రతులు. వృత్తి గైకొని - శ. ష. 5. సామ్యుండగుచున్ - ఇ.ఈ. ఊ. క. ఘ.స.

451. 1. లందును బురుషు - క. ఖ. బ. శ. ష; లెల్లను బురుషు - ప.

454. 1. వాదియును - అ; భాషణుఁడు - ఏ. 2. రావిద్ధుఁడు - ఇ. ఊ. ఖ. ట.

456. క ఇత్తెఱఁగునఁ బురుషుం డ
త్యుత్తమ చరితముల నడచుచుండఁగఁ బాయుం
[1]జిత్తంబు కలఁక బోధో
త్పత్తికి నది మూల మగు నధర్మవిదూరా.

457. క. అని చెప్పె ననుడుఁ గుంతీ
తనయాగ్రజుఁ డమరతటినీతనయునితో ని
ట్లను [1]గాలపాశసంఛే
దనమును ననుఁబోటి యెవ్విధంబునఁ జేయున్.

458. వ. అని యడిగిన నతం డతని కిట్లనియె.

-:అరిష్టనేమి యనుముని సగరున కుపదేశించిన ధర్మప్రకారము:-

సం. 12 - 277 - 2;

459. ఆ. విను మరిష్టనేమి యనుముని నడిగె నీ
యడిగినట్టి సగరుఁ డమ్మహాత్ముఁ
డన్న రేంద్రునకుఁ బ్రియంబునఁ జెప్పిన
సౌమ్యవాక్యములు ప్రశాంతిఁ జేయు.

460. వ. వానిం జెప్పెద నవ[1]హితుండవై విను సగరుం బ్రబోధించుటకు నరిష్ట నేమి యిట్లను ధనధాన్యపశుకళత్ర [2]పుత్రాదులసందడిం బడి డెందం బాకులం బగునేని [3]ముక్తిమార్గంబు దుర్గమంబై యుండు.

461. సీ. వృద్ధకళత్రంబు బుద్ధి మత్పుత్రుల
విడిచి నిర్భరత వివిక్తదేశ
మునకుఁ [1]బోవలయు సపుత్రుం డపుత్రకుం
డను విశేషంబు లే దతులశాంతి

---

456. 1. జిత్తమకలంక - ఒ. ఓ. న.

457. 1 సంగపాశ - పెక్కు ప్రతులు,

460. 1. హితుండవగుమని - కొన్ని ప్రతులు. 2. పుత్రమిత్రాదుల - కొన్నిప్రతులు.
3. ముక్తిమార్గంబు నాకులంబై యుండు - ఐ.

461. 1. బోవకయునుపుత్రు - అ.

వైరాగ్యములు గలవానికి విను నృప
వర్య బంధులఁ బ్రోవవలదె యనుత
లంపున సంసారలంపటుం డగువాఁడు
బేల దామృత్యువుపాలు వడిన
ఆ. [2]యపుడ వారి నరయ నబ్బునే యద్దళఁ
దలఁచి ముక్తిగోరఁ దగదె యట్లుఁ
గాక తనకు వారు గలుగుదురే యప్పు
డదియుఁ దలఁపవలయు నదియ కాదె.

462. తే. భూతములపుట్టుఁ జేష్టయుఁ బొలియుటయును
జూచునేర్పు గలుగువాఁడు సూడనేర్పు
మోక్షమార్గంబు చిత్తంబు మూఢమైన
సక్తుఁడగు లోకగతి నెట్లు ముక్తిగలుగు.

463. క. అనఘ దురన్నము శాల్యో
దనమును భూమియును మృదుల[1]తల్పము నజిన
మ్మును సురుచిరచీనాంబర
మును సరియెవ్వనికి నతఁడు ముక్తిం బడయున్.

464. తే. నేలయెల్లను నేలిన నృపుల[1]పుట్టు
నీగిపోకయుఁ జూపాదిగాఁగఁ గలుగు
శక్తులెడలినఁ జెడు మేనిచందమును ద
లంప నేర్చునతఁడు మోక్షలక్ష్మిఁ జెందు.

465. క. ధనయోగము దుర్లభమని
యునుగ్లేశము సులభమనియు నూహించుచు నె
మ్మనమున మర్త్యత్వము గీ
డని యెఱుఁగునతండు గను మహానందంబున్.

---

2. వారి నప్పుడరయవచ్చునే - పెక్కు ప్రతులు; వాని నప్పుడరయ వచ్చునే - అ.

463. 1. తల్పంబజినం - కొన్ని ప్రతులు; తల్పంబుచిరం - అ. ఖ. ఎ.

464. 1. బుద్ధి - కొన్నిప్రతులు.

466. క. కావున గృహస్థవృత్తిన్
నీ వతిలోలుఁడవుగాక నెఱిఁజేయుము ర
క్షావిధి ధరణీప్రజకుం
గైవల్యము దాన నీకుఁ గలుగుం జులుకన్.

467. క. అని బోధించిన సగరుం
డనయనముఁ దెలివొంది నియతుఁడై ప్రజరక్షిం
చె నరేంద్ర నీవుఁ దద్వ
ర్తనమున నెగడుము జనాభిరంజన మొప్పన్.

468. తే. అనినఁ బ్రియమంది పాండవేయాగ్రజుండు
ధర్మవిద్వేషపరు లగు దానవులకు
మంత్రియైయుండు శుక్రత్వమహిమ యెట్లు
గలిగె భార్గవునకుఁ బుణ్యగణ్యచరిత.

-: శుక్రనామంబు భార్గవునకుం గలిగిన విధము :-

సం. 12 - 278 - 4.

469. చ. అనవుడు భీష్ముఁ డిట్లనియె నాతఁడు యోగబలంబు పెంపునన్
ధనదుని మోసపుచ్చి తదుదాత్తధనం బవలీలఁ గొన్న నె
మ్మనమున నొచ్చిచెప్పెఁ బురమర్దనుతోడ నతండు దానికిం
[1]గనలున నమ్మహేశ్వరుఁడు గన్నుల నిప్పులు రాలుచుండఁగన్.

470. ఆ. శూల ముగ్రతనెత్తి యెచ్చోటనున్న
వాఁడు భార్గవుఁ డనుచు దుర్వార[1]కోప
వివశుఁడగుటయు నాతఁడు వెఱచి చాల
దూరముగఁ బోయి [2]తుప్పలఁ దూలియుండె.

---

469. 1. గనలుచు, గనలియు - అని పాఠములు.

470. 1. రోష - వ. బ. వీ. శ. ష. 2. తుప్పలదూలి నిలిచె, తుప్పలఁ దూఱియుండె తుప్పలు దూలియుండె, దువ్వలఁదూరియుండె, దువ్వలఁ దూరినిలిచె - అని పాఠములు.

471. క. అమ్మెయి నిలుచుట[1]కును జి
త్తమ్మోర్వమిఁ దల్లంబు దనికినఁ గడు నే
గమ్మునఁ ద్రిపురహరుని హ
స్తమ్మునఁ [2]జొప్పడియెఁ గని యతఁడు వెసమ్రింగెన్.

472. ఆ. కడుపులోననుండి కలగొనఁ బాఱెడు
విబుధవైరిగురుఁడు వెడలకుండు
నట్లుగాఁగఁ దెరువులన్నియు మూసి శి
శ్నంబు మూయ కంగజన్మరిపుడు.

473. క. వెడలుమని తెరువు సూపిన
వెడలెను భృగునందనుండు వెండియుఁ గోపం
బడరఁగ నాతనిఁ గనుఁగొని
యెడు రుద్రునిఁ జూచి దేవి యిట్లనియె నృపా.

474. క. నీకడుపున జన్మించుట
నాకుం గొడుకయ్యె నితఁడు నాసుతునకు సు
శ్లోకా యలుకం దగునే
నీకు సుఖం జేయు మీతనిం గృపతోడన్.

475. తే. అనినఁ దేజస్విఁ జేసి చంద్రార్థమౌళి
శిశ్నమున నిర్గమించుటఁ జేసి యితఁడు
శుక్రుఁ డను పేర వర్తించు సుదతినీకుఁ
బ్రియ మొనర్చితి ననియె సంప్రీతితోడ.

476. తే. అనఘ యిది భార్గవుఁడు శుక్రుఁడైనతెఱఁగు
నావుడును ధర్మజుఁడు శాంతనవుని[1]తోడ
నీదువాక్యామృతమున నానెమ్మనంబు
తృప్తిసనదు [2]సద్ధర్మంబుఁ దెలుపుమనియె.

---

471. 1. కుజింత్త - అ ఐ. క. పీ. శ. ష. 2. బోదువంబడియెనతఁడు -లఙ. ఓ. ఔ. గ. ప. పీ. స.

476. 1. జూచి - అ. 2. ధర్మంబులు - కొన్ని ప్రతులు

477. వ. అనవుడు నమ్మహానుభావుం [1]డమ్మహీనాథుతోఁ బరాశరగీతా శ్రవణ ప్రవణుండవగు మది ధర్మ[2]ప్రబోధకం బగునని పలికి యిట్లనియె.

-: జనకునకుఁ బరాశరముని యుపదేశించిన ధర్మప్రకారము :-

సం. 12-279-3.

478. సీ, జనకభూపతి యడిగినఁ బరాశరముని
ధర్మసంబోధనతానిరూఢీ
నిట్లని యెఱిఁగించె నిహపరసౌఖ్యముల్
ధర్మకార్యము లని [1]తలఁచి నరుఁడు
ఫలము బీజంబునం బడయు[2]నట్టుల ధర్మ
మున సౌఖ్యసంసిద్ధిఁ బొందవలయు
సుకృతదుష్కృతములు సుఖమును దుఃఖంబు
గుడువఁజేయక నరు విడువ వధిప
తే. వాఙ్మనోదృష్టి కలిత ప్రవర్తనములఁ
గాయచేష్టితములను నన్యాయపథముఁ
బొరయ నీకున్న సత్పథనిరతిగలుగు
సత్యశమదమాహింసలు సత్పథములు.

479. క. అనఘుం డింద్రియహయభృత
మనో[1]రథరథంబు నాఁగు మహితజ్ఞాన
త్వ [2]నిరూఢరశ్మి శక్తిని
జననాయక [3]దుష్పథమునఁ జనకుండంగన్.

---

477. 1. డమ్మహీశుతో, డమ్మహీపతితో - అని పాఠములు. 2. ప్రబోధకంబునకుఁగారణంబగునని యిట్లనియె - అ; ప్రబోధకృత్యంబు నగునని పలికి యిట్లనియె - ఎ.

478. 1. తలఁచె - లొ. క. 2. నట్లగ - అ. ఉ ఎ. క. ణ.

479. 1. రథముగాఁగనీతఁడు మహిత, రథమునాఁగవలయు మహిత, రథమునాఁగునతఁడు మహి, రథంబు లెలనాఁగు మహిత, రథవ్రాతంబునాఁడు మహిత - అని పాఠములు 2. నిరూఢి తత్వశక్తి, నిరూఢ ధైర్యశక్తి - అని పాఠములు. 3. యప్పథమున - ఉ.

480. ఆ. [1]పడయరాని [2]యాయు వొడలికిఁ గలిగినఁ
బాపకృతుల దానిఁ బడటఁ గలుప
నగునె పుణ్యవిధి సమాచరణములఁ గై
సేయవలయుఁగాక చెలువు మిగుల.

481. క. దురితంబులు [1]దొడరు మహిత
కరణంబున మేలు వడయఁ గాఁగోరుట భూ
వర దుస్సలిలస్నానా
దరము తెఱఁగు సూవె యెవ్విధంబునఁ దలఁపన్.

482. క. సమదర్శియై యఖిలభూ
తములను దనయట్లకాఁగఁ దలఁచుచు నెవ్వం
డమలన్యాయపరుం డగు
నమరు లతని వందనీయుఁ డంద్రు నరేంద్రా.

483. క. ధన మించుకేని ధర్మం
బునఁ బడసినయట్టి [1]దైన భూవర పాత్రం
[2]బున నిడిన నది మహాఫల
జనకం బగు నంద్రు వేదసంవేదిజనుల్.

484. తే. మునులఋణ మధ్యయనమున ననిమిషుల ఋ
ణంబు క్రతువున నతిథిఋణంబు పూజఁ
దీర్చునది శ్రాద్ధమునఁ బితృదేవతల ఋ
ణంబు నరులఋణము రంజనవ్రతమున.

485. క. నారదపర్వతదేవల
భారద్వాజాదు లైన పరమమునులు ధ

---

480. 1. పడయఁగాని – ఉ. ట. డ. న. బ. 2. యట్టి యొడలికి – ఇ. ఊ.

481. 1. దొడఁగు, దొఱఁగు – అని పాఠములు

483. 1. దాన – అ. 2. బుననిడిన మహాఫలసంజనకంబగు – పెక్కు ప్రతులు.

ర్మారంభంబునఁ బడసిరి
[1]గారవ మ ట్లగుట ధర్మకరణము వలయున్.

486. క. విను మర్హుఁడగు ననర్హుం
డనఘా విష్ణుస్తుతి క్రియం దపము నధ
ర్మనిరూఢి ని[1]వి మనంబున
ఘన పరిబోధంబుఁ గూర్చుఁ గావున నధిపా.

487. ఆ. ఆహితాగ్నిఁ బుణ్యుఁడను శ్రుతిజననియు
జనకుఁడును గురుండు సద్గతియును
దేజమును బలంబు ధృతియును బుద్ధియు
నగ్నియగుటఁ జేసి [1]యమలచరిత.

488. తే. సుజనసంగతి [1]కర్తవ్య కుజనుఁడైన
దాన నిర్మలుఁడయ్యెడుఁ గాన వినుము
శూద్ర[2]జాతి భూదేవ శుశ్రూషఁగాదె
యిహముఁ బరమును బడయుట మహిత వృత్తి.

489. క. అనఘా మర్త్యులజీవన
మనిత్యమని యెఱిఁగి సుఖమునప్పుడు దుఃఖం
[1]బున యపుడు ధర్మమేమఱ
కునికి య యెజ్జాతికైన నుర వూహింపన్.

490. తే. పాపమించుక [1]దొడరిన [2]పనియు నెట్టి
ఫలముగలిగిన [3]వల దల్పఫల విధాయి

---

485. 1. గౌరవ - పెక్కు ప్రతులు.

486. 1. సదనంబున - అ; దనమనమున - ఆ; నీ మనంబున - ఒ. ఓ; వినుమనమున - ఊ. ఐ; విమలంబగు. విమలంబున - అనిపాఠములు.

487. 1. యనఘ - డ.

488. 1. కృత్యంబు, ధర్మంబు - అని పాఠములు. 2. జాతికి విప్రశుశ్రూష - ట.

489. 1. బునపుడు ధర్మంబేమఱ - అ. ఇ. ఏ. జా. వీ. ష

490. 1. దొడరెను, దొడరెడి అని పాఠములు. 2. పనులనెట్టి, పనులనెడ్డి. పనిని నెట్టి - అని పాఠములు. 3. వలదుతత్ఫల - ఒ. ఓ. ఘ;

యైన [4]పుణ్యమిశ్రితకార్య మాచరించు
నది శివంబగు దాన నిహమ్ముఁ బరము.

491. తే. యజ్ఞపరుఁడు రక్షకుఁడు నుపార్జకుండు
విప్రశుశ్రూషకుఁడు గాని విప్రరాజ
వైశ్యశూద్రులు దక్కటివాని నెట్టి
ధర్మములఁ జేసిరేని నధర్మపరుల.

492. ఆ. ధర్మలబ్ధమైనధనము పాతికయేని
[1]బహుళఫలము నిచ్చుఁ బాప[2]వృత్త్యు
[3]పార్జితంబు కోటియైన నిష్ఫలమంద్రు
దానశాస్త్రవిధులు మానవేంద్ర.

493. క. నృప ధర్మవైశ్యధర్మము
లపాపకర్మములు జీవనాభావము పా
లుపడిన బ్రాహ్మణు[1]నకు నర
కపాతమగు శూద్రకర్మ కర్తృత్వమునన్.

494. క. రాజునకును ధర్మము శ
స్త్రాజీవిక యొకఁడ వైశ్యుఁ డాపద యైనన్
రాజవర మధువు మాంసముఁ
దాజట్టి [1]యిడంగఁ [2]బొందు దౌర్గత్యంబున్.

495. క. జనవర కృషిఁ [1]బశుపాలన
మున నేనియు బ్రదుకు ధర్మముగ నార్యులు శూ

---

4. పుణ్యంబు మిత కార్య – ఒ. ఓ. ఘ. పుణ్యమిప్సిత కార్య – అ

492. 1. బహుఫలంబు – ఆ. ట. 2. వత్త్య, కృత్త్య, మృత్త్య – అని పాఠములు. మిశ్రి తార్జితంబు – అ. గ. 3. పార్జితంబు గొనిన పసిఁడినిష్ఫల క. గమనిక :– ఈ పాఠమున అఖండ యతి అంగీకరింప వలసివచ్చును.

493 1. నకుఁదక్క పాతకమగు, నకుదక్క పాపమగు – అని పాఠములు,

494. 1. గొనంగ – క. ఖ. అ. 2. బోలదది నిత్యంబున్ – క.

495. 1. బరిపాలనమున – ఔ క. న. ల. శ.

ద్రునకు విధింతురు జీవన
వినాశమున [2]వాని వృత్తి [3]వినిహత [4]గామిన్.

496. సీ. విను తొల్లి ధర్మవర్తనము లసహ్యంబు
లైన దానవులు మహోగ్రమున
నరులయం దెలసిన నరవర వారలు
దర్ప[1]రోషముల నధర్మవృత్తి
[2]దగిలినఁ గలఁగె వేదములును గ్రతువులు
సురలు విషణ్ణులై పురహరునకు
నంతయు నెఱిఁగింప నతఁడు త్రిశూలంబుఁ
బనుప [3]దైత్యానిష్టభావ మడఁచె
తే. నది మహామునుల్ మృదునిఁ బ్రజాభిరక్ష
ణమునకై నిల్ప శ్రుతులు జన్నములుఁ దొంటి
చందమునఁ జెల్లె నమరులు [4]సంతసింప
ననఘ నీవును బాలింపు మట్ల ప్రజల.

497. క. అని చెప్పి తపము పెంపును
వినిపించుట కిట్టులనియె విద్యాధరస
న్ముని దేవతాగణంబులు
వినుతతపంబు నన మహితవిభవముఁ బొందెన్.

498. చ. కమలభవుండు దాఁ దపము కల్మిన కాదె సృజించె నెల్లలో
కములను నాదిరాజు లధికంబగు పెంపు వహించు టెల్లను
త్తమతప మాచరించుటన తద్దయు సౌఖ్యకరంబు లైన భో
జ్యములును గంధమాల్యములు శయ్యలు భవ్యతపః [1]ప్రభూతముల్.

499. తే. దారధనమిత్రపుత్రకాద్యంబు లగు ప
దార్థము ల[1]సంగమునఁ జిత్త మలఁతఁబొంది

---

2. దానవృత్తి - ఒ. ఓ. క. ఖ ల. 3. విని హతి-కొన్నిప్రతులు. 4. రామిన్-ఒ.ఓ.

496. 1. దోషమున - అ. ఈ. ఐ. ఔ. క. ట. 2. దగిలిన నుడిగె - శ. 3. దైత్యారిష్ట, దైత్యాశిష్ట-అని పాఠములు. 4. సంస్తుతింప, సంతసిల్ల, సన్నుతింప-అని పాఠములు.

498. 1. ప్రభావముల్ - ఒ.

499. 1. సంగముల - ఈ. ఏ. ఒ. ఓ. ఔ. ఘ. వీ.

విసివినప్పుడు నిర్మల విపులతపము
గారణంబగు నుపశాంతి కలిమి [2]కనఘ.

500. క. విను లోభము సంతోషం
బును దుఃఖసుఖప్రదములు పురుషునకవి సం
జనితము లగుట తపములే
కునికిని గలుగుటనుజూవె యుర్వీనాథా.

501. తే. అనఘ సుఖదుఃఖములు వచ్చినపుడు మదవి
షాదములు లేక సంప్రాప్తసముపభోగ
రతుఁడు న[1]ప్రాప్యవాంఛానిరాసకుండు
నగుట సారతపోరూప మంద్రు బుధులు.

502. క. వరధర్మము నర్థంబును
సరసం బగువిషయసుఖము సద్గతియుఁ దపః
పరిపాకమునన కలుగున్
నరునకుఁ దత్త[1]ద్విధాత్త నైపుణుఁడైనన్.

503. వ. అనిన విని జనకుండు వర్ణంబుల యుత్కర్షాప[1]కర్షత్వంబులకు మూలం
బెయ్యది దానిని దాన పుత్రుండై జన్మించు నంద్రదియు [2]విసంశయంబగుట
నెఱింగింపవే యనుటయుం బరాశరుం డతని కిట్లనియె.

504. తే. పద్మభవముఖబాహూరుపాద సంభ
వములు గాన భూసురరాజవైశ్య శూద్ర
భావములు తారతమ్యసంప్రాప్తి నొందె
జననదేశగుణంబుల మనుజనాథ.

505. క. [1]తాన సుతుఁడగుట దెలియం
గా నగు మును లాత్మ[2]వీర్య[5]కలనం బెచ్చో

---

2. నధిప - కొన్ని ప్రతులు.

501. 1. ప్రాప్తభోగ - కొన్ని ప్రతులు.

502. 1. ద్విధార్థ - క. ల. వీ శ. ష.

503. 1. కర్షంబులకు - ఏ. ట. న. ల. వీ. శ. ష. 2. నిస్సంశయంబుగా నెఱింగింపవే - కొన్ని ప్రతులు.

505. 1. తాను - ఐ. ల. శ. 3. కరణంబెచ్చో-ఆ. ఐ. ట.

నైనం జేయఁగ మునిభా
వానూనత ఋశ్యశృంగుఁ డాదిగఁ గనుటన్.

506. ఆ. అనిన జనకు ఁడిట్టులను వినినవియైన
వలయుఁ దెలియ వినఁగ వర్ణధర్మ
సమితిఁ గల విశేష సాధారణత్వంబు
లేర్పరించి చెప్పవే మునీంద్ర.

507. వ. అనుటయు బరాశరుం డిట్టులనియె.

508. సీ. వినుము ప్రతిగ్రహంబును యాజనంబును
నధ్యాపనమును ధరామరులకుఁ
బ్రజరక్ష నృపునకుఁ [1]బశుపాలనము గృషి
వాణిజ్యమును [2]నివి వణిజులకును
శూద్రజనులకు శుశ్రూషయు శ్రుతులు [3]వి
శేష[4]ధర్మములుగఁ జెప్పు సత్య
శౌచంబులును నహింసయు ననసూయయు
శ్రాద్ధంబు నతిథిపూజనము నాత్మ
తే. దారపరతయు సర్వసాధారణంబు
లనఘ [5]వీనను నిజవృత్తులను సమస్త
[6]జాతులును నిహపర సౌఖ్య సంపదలకు
నాస్పదములగు నింద్యంబు లన్యవిధులు.

509. క. భూవర నాకుం జూడం
గా విష్ణుఁడు దైవమట్లు గావున నతనిన్
భావించు టెల్ల వారికిఁ
గావించును మోక్ష[1]మయసుఖము [2]పెన్నింటన్.

---

508. 1. బాశు పాల్యము గృషి - వీ. స. 2. నీలి - న. 3. విశిష్ట కర్మములుగ - అ. 4. కర్మములు - పెక్కు ప్రతులు. 5. యీరీతి, వినంగ, వినుమని, వీనిని - అని పాఠములు. 6. జాతులను నొప్ప నిహపర సౌఖ్యములకు - అ. ఇ. ఉ. ఐ. ట. డ.

509. 1. మయము కరుణామయుఁడై - ద. 2. లన్నింటన్, లెన్నింటన్, లిన్నింటన్ - అని పాఠములు.

510. క. అనినవిని జనకభూవిభుఁ
[1]డనఘ యహింసనము లై నయవి యెయ్యవి య
ప్పను లెఱుఁగఁ జెప్పవే నా
కనుడు నతని కిట్టులనియె నమ్మునీ యధిపా.

—: జనకునకుఁ బరాశరముని వివరించిన హింసా హింసల ప్రకారము :—

సం. 12 _ 280 _ 12.

511. ఆ. శమము దమము లేమి జనులకు హింసనొ
నర్చుఁగాన ధరణినాథ విను య
హింస శమదమములు హృదయంబునకు [1]నెప్పు
నలవడంగఁ జేత యంద్రు [2]బుధులు.

512. వ. అనిచెప్పి వెండియుం బరాశరమునీశ్వరుం డిట్లనియె.

513. క. దురమున జయము గొనుటకై
నరపతులకు వలయు హింసనం బెట్లును ద
త్పరిహరణస్థానములును
ధరణీశ్వర కలవు సెప్పెదను వినువానిన్.

514. క. పడినం బాఱినఁ గైదువు
వడినను వాహనము వడినఁ బార్థివముఖ్యా
పొడువఁదగదు శత్రుని నె
య్యెడల నహింసనముఁ బోలవే సుకృతములున్.

515. క. న్యాయమున సంగరంబుం
జేయఁగ శస్త్రాగ్ని దన్నుఁ జెందిన దానం
గాయంబు విడుచుపురుషు డు
వే యేటికి మోక్షలక్ష్మి విభుఁడగు నధిపా.

516. క. తనతోఁ దుల్యుండైనను
మనుజాధిప యధికబలసమగ్రత్వము గ

---

510. 1. డనియె నహింస - బ. శ. ష.

511. 1. నేర్పు - క. ఖ. నెప్పుడ లవడంగ - ల. శ. ష. 2. మునులు - కొన్ని ప్రతులు.

ల్గిన [1]నని శత్రుని వధియిం
చిన నరపతి పుణ్యలోకసిద్ధిం బొందున్.

517. వ. అని మఱియును.

518. క. భూతంబులు నింద్రియసం
ఘాతము సత్త్వాదిగుణనికాయముఁ గాయం
బై తోఁచు నెఱిఁగినను ధ
ర్మేతరకృత్యములు సేయునే నరుఁ [1]డనఘా.

519. క. జాతుఁడు మృతుఁడగుట ధ్రువము
భూతోల్లాసము లనిత్యములు విను సద్య
పాతియగు శరీరంబున
కై [1]తొఱఁగునె ధర్మ[2]పథము నార్యుం [3]డనఘా.

520. తే. ఉత్తరాయణమును సంగరోత్సవాది
కారణంబులుఁ గలుగు సత్కర్మపరుని
మరణమునకు దుష్కాలంబు గరళరజ్జు
జలముఖములుఁ బాటిలు దుష్టచరితు మృతికి.

521. క. మానవులకుఁ దలఁపఁగ న
జ్ఞానము న[1]ట్టిపగ లేదసంగత కృత్యా
ధీనుండై రూపు సెడును
దానం గావున నుదాత్త ధర్మవిధిజ్ఞా.

522. క. మానుష[1]జన్మము [2]మేలతి
హీనపుజాతిని జనించె నేనియు నన్యం

---

516. 1. యాశత్రుని - కొన్ని ప్రతులు.

518. 1. నధిపా - ఏ.

519. 1. తొలఁగునె - కొన్ని ప్రతులు. 2. పదము - ల. 3. డధిపా - కొన్ని ప్రతులు.

521. 1. వంటి - క. ఖ. ల; నంబుగ జనించు సంగరకాండా - అ.

522, 1 దేహము - డ. 2. యేలది - కొన్ని ప్రతులు.

బైన [3]జననంబుకంటెను
దాన సుగతి వడయ[4]నగుటఁ దత్త్వప్రవణా.

523. క. దానములఁ బుణ్యతీర్థ
స్నానంబుల నతిథిపూజనంబులను ఫలా
దాననిరతుండు గాకీ
మానుష్యము గారవించు మతి [1]నిత్యుఁ డగున్.

524. వ. అనిన విని జనకజనేశ్వరుండు పరాశరమునీశ్వరునితో మేలెయ్యది పరమగతి యెయ్యది [1]కృతంబైన నెద్దానికి [2]నాశంబు లేకుండునెఱింగింపవే యనవుడు నమ్మహిపతి [3]కమ్మహాత్ముం డిట్లనియె.

525. ఆ. అరయ మేలనంగ మంచితజ్ఞానంబు
పరమగతి మహాతపంబు చేటు
లేనికృత్య మిట్లుగా నెఱుంగుట సర్వ
వేదవాక్య తత్త్వ[1]విత్త్వ మనఘ.

526. వ. అని చెప్పి వెండియు.

527. క. విను సుమతి విషయముల నం
దునికి గలిగెనేనిఁ బొందఁ డుదకంబులఁ బొం
దని బిసరుహపత్త్రము చా
డ్పున నది విజ్ఞానఫలము భూపవరేణ్యా.

528. తే. అనఘ మూఢాత్మచిత్తంబునందు విషయ
జాల మత్యంత గాఢసంసక్తి నొందు
లక్కరసము దండాదులఁ జిక్కఁబట్టు
చందమున దీనిఁగనుట ప్రశాంతికరము.

---

523. 1. నిందుయఁడగున్ – పెక్కు ప్రతులు.

524. 1. కృత్యంబైన – ల; కృత కృత్యంబైన – ఎ. ణ. శ. ష. 2. చేటు – ల. 3. కమ్మునీశ్వరుం డిట్లనియె – బ. వీ. శ, ష.

525. 1. విత్తమనఘ – కొన్ని ప్రతులు. వృత్తమనఘ – ఐ. శ.

529. క. [1]ఇనరుచిఁ బాషాణము ర
శ్మినిరూఢం బైనయట్ల చిత్తము సద్భా
వనమున [2]సదాత్మకంబగు
ననామయస్థితికి మూల[3]మది మనుజేంద్రా.

530. క. అరయఁ గదళీగర్భా
సారము సంసార మిట్టిచంద మెఱిఁగినం
జేరవు జననమరణములు
గారించుచు దీనిభంగిఁ గానకయున్నన్.

531. క. ఒరులపనికిఁగా నిజహిత
విరహితుఁ డగునట్లుగాదె వివిధేంద్రియకా
ర్యరహితుండై యాత్మసవు
ద్ధరణంబును జేయకునికి ధరణీనాథా.

532. క. తనగృహమున నభ్యాసం
బున మెలఁగెడు నంధుచందమున సంసారం
బునఁ దిరుగు మూఢుఁ డెఱుఁగఁడు
వినుతంబగు మోక్ష[1]పదము విమలవివేకా.

533. క. వినుము మృణాళంబున నం
టినరొంపి జలంబులం గడిగినను బెడఁబా
సినక్రియ విమలజ్ఞానం
బున సంసారంబు వాయుఁ బురుషు [1]నరేంద్రా.

534. క. నరనాయక శిశ్నోదర
పరాయణుండగుచు నొండు పరికింపని దు
ర్నరుఁ డెలుకఁబిల్లి వొదివిన
[1]పరుసున జరవొదువ ముక్తిఁబడయఁక పొలియున్

---

529. 1. ఇను – కొన్ని ప్రతులు. 2. దదాత్మ కంబగు – గ. ల. 3. మదియ నరేంద్రా– బ. ల. శ. ష.

532. 1. పథము – కొన్ని ప్రతులు.

533. 1. ఉధీరా – అ; దున్నపతీ – ఏ.

534. 1 పరుసన – ల. కొన్ని ప్రతులు.

535. తే. వ్రేఁగు [1]పెద్దైన నోడ వారిధిఁ దరింప
లేని భంగి మనోభవాలీఢవృత్తి
యగుచు నుండు జీవుండు భవాబ్ధియుత్త
రింప లేఁడిది నిజము గరిష్ఠచరిత.

536. క. పడియెడు దుఃఖము లరయం
గడుఁ బెక్కల్పములు గను సుఖంబును వీనం
బడయఁగ నగుమే లెయ్యది
[1]విడుప యురవు శుభము పొందు విద్యాప్రవణా.

537. క. మిత్రులు భార్యలు భ్రాతలుఁ
బుత్రులు నిజకార్యపరులు [1]బోధము సుమ్మా
త్మత్రాణమునకు మూలము
ధాత్రీపతివర్య యెవ్విధంబునఁ [2]జూడన్.

538. ఆ. ధీరుఁడై యభేదదృష్టియ పాటించు
చుండు నట్టి[1]పురుషు నొక్కమాటు
విడువ దర్కు నంశ విభవంబు చాడ్పున
బోధలక్ష్మి పెంపు భూపవర్య.

539. క. అనియిట్లు పెక్కుభంగుల
మునివరుఁడు పరాశరుం డమోఘప్రజ్ఞా
ఘనత యొలయంగఁ జెప్పిన
జనకుఁడు [1]ముదమందె భరతసంతతి[2]వర్యా.

—: హంసగీత :—

సం 12 - 288 - 1, 2.

540. సీ. అనిన ధర్మసుతుండు హర్షమ్ము దనదు చి
త్తమున నిండార శాంతనవుతోడ

---

535. 1. పెల్లైన - ల. వా. (1969) వి.

536. 1. విడివడియనుభవము పొందు, విడు వరనుభవమ్ము పొందు - అని పాఠములు.

537. 1. బోధకమగు నాత్మ - అ. క. ట; బోధమ సుమ్మి - కొన్నిప్రతులు. 2. దల పన్ - ల.

538. 1. పురుషుఁడొక్కమాటు - కొన్నిప్రతులు.

539. 1. ప్రియమందె - ల. 2. ముఖ్యా - ఖ.

దమమును సత్యంబు ఋమయును నెల్లెడ
వినుతింపఁబడు నార్యజనులచేత
నవి యంతలెస్స లేయనవుడు నతనికి
నతఁ డిట్టులను విను హంసగీత
యది యుత్తరంబగు నధిప నీప్రశ్నంబు
నకు దానిఁ జెప్పెద నలినభవుఁడు

తే. పసిడిరాయంచయై [1]కేలిపరత [2]నొంది
తిరుగ నొక్కెడ సాధ్యు లద్దేవుఁ గాంచి
పక్షివర నీవు విద్యలఁ [3]బ్రౌఢుఁ డగుట
సెప్పఁగా విందు మాశ్రయించెదము నిన్ను.

541. వ. ఏము సాధ్యులమని పలికి సవినయంబుగా నిట్లనిరి.

542. తే. ఉత్తమంబెద్ది నీచిత్త మొలయు నెందుఁ
బురుషుఁ డెయ్యది గల్గినఁ బొందు [1]నఖిల
కర్మబంధ[2]మోక్షము నట్టిధర్మ మెఱుఁగఁ
జెప్పవే కరుణాలత చిగురులొత్త.

543. వ. అని యడిగిన నాదరించి [1]యయ్యంచ వారల కిట్లనియె.

544. క. ఋమయును దమమును సత్యము
నమేయమహిమాస్పదంబులన విందుము ధ
ర్మములం దెల్లను నభివ
ర్ణ్యము లవి హృద్గ్రంథి భేదన[1] ప్రౌఢంబుల్.

545. వ. అని చెప్పి వెండియు.

546. క. పరమధర్మ[1]భేదులును నయ
విరహితములు ధర్మకార్యవిముఖంబులు ని

---

540. 1. కీర్తి - ద. 2. నెమఁదిరుగ - కొన్నిప్రతులు. 3. బ్రౌఢనగుట - కొన్నిప్రతులు.
542. 1. సకల - కొన్నిప్రతులు. 2. మోక్షం బట్టి - ల. వీ. కొన్నిప్రతులు.
543. 1. రాయంచ - వీ.
544. 1. ప్రవణంబుల్ - శ.
546. 1. భిదంబులు - వీ. స; భేదములు - అ. ఆ. డ. ప. శ.

ష్ఠురములు నగు మాటలు స
త్పురుషుం డాడఁ డవి సత్యములుగా కునికిన్.

547. క. జనములు దను నవమానిం
చిన నిందించినను మాఱుసేయక సైరిం
చిన శాంతాత్ముఁడు వారల
మును[1]చేసిన యట్టిసుకృతముల నాఁచికొనున్.

548. క. కీడాడిన మేలాడుచుఁ
దాడన మొనరించిరేని దరహాసముతో
నీడం[1]బోదును [2]గ్రోధో
త్పీడ వొరయ దెప్పుడును మదీయ హృదయమున్.

549. తే. వేదసారంబు సత్యంబు వినుఁడు సత్య
సారమూర్తి దమము దమసార మనఘు
లార మోక్ష మీపరిపాటి గారవమున
నాదరించు జనంబుల కందు ముక్తి.

550. క. దమమునఁ గర్మేంద్రియముల
శమియింపఁగ జేఁత యది నిసర్గగుణంబై
రమియించు నెప్పురుషుచి
త్తము దాన నతండు సర్వధర్మకరుఁడగున్.

551. క. ఆతెఱఁ గఘములఁ [1]బాచును
బాతకములు వాయ మొగులు వాసిన సంప్ర
ద్యోతితుఁ డగు నమృతాంశుని
భాతి వెలుఁగు నాత్మమోక్షపద మది [2]సుండీ.

552. క. మనసును వాక్కును రక్షిం
బనుపడు నెవ్వనికి శ్రుతితపస్త్యాగము లా

---

547. 1. చేసిన సుకృత క (ధ) ర్మముల - కొన్నిప్రతులు.

548. 1. బొందుం, బొందుం, బొదునను - అని పాఠములు. 2. ఖేదోత్పీడ - న.

551. 1. బాచును - పెక్కుప్రతులు. 2. సుమ్మి - ల.

తనిచేతిలోని వగునని
మునిజనములచేత విందుము నిరంతరమున్.

553. క. పలుకు వడి నతనిఁ బాపం
బులు విడుచుం [1]బలికి నతనిఁ బొందును బాపం
బులు నొరుపాపము దనపై
నొలయింపఁగ నేల నింద యుడిగినఁ గాదే.

554. క. కుపితుఁ డగువాని వ్రతమును
జపమును దేవార్చనంబు శ్రాద్ధక్రియయుం
దపమును దానము యజనము
నపగతములుగాఁగఁ జేయు నంతకుఁ డలుకన్.

555. చ. పలుకక యుండుకంటెఁ దగఁ బల్కుట మేలు వినుండు సత్యముం
బలుకుట ధర్మమార్గమునఁ బల్కుట సర్వజనప్రియంబుగాఁ
బలుకుట యోలి నెక్కుడగు భంగులు వీని నెఱింగి [1]యొండుమైఁ
బలుకక నాల్గుచందములఁ బల్కఁగ మెత్తురు వాని దేవతల్.

556. క. సత్యక్షమాదమంబులు
నిత్యపదంబునకు నెక్కునిచ్చెన లవి సం
గత్యనుగతములు సత్సాం
గత్యం బటుగాన ముఖ్యకార్యము సుండీ.

557. వ. అని [1]సత్యక్షమాదమప్రకార విషయంబులైన వాక్యంబులు సెప్పిన విని కృతార్థులై సాధ్యులు సంతోషించి వెండియు హంసంబున కిట్లనిరి.

558. క. ఏమిట లోకం బావృత
మేమిటఁ దావెలుఁగకుండు నేమిట మిత్ర
స్తోమంబు విడుచుఁ దనుఁ[1]గా
దేమిట మోక్షంబు మాకు నెఱిఁగింపు దయన్.

---

553. 1. బలుకు నతని - ఎ. ఖ. ఱ.
555. 1. యొండుమేల్ - ఒ. ఓ.
557. 1. సత్య ధర్మ క్షమా - ప. శ. ష
558. . దానేమిట - కొన్నిప్రతులు.

559. వ. అనుటయు.

560. ఉ. ఆనతవైరి [1]యిట్టులను హంసము వారలతోడ లోక మ
జ్ఞానముచేత నావృతము సంభృత మత్సరుఁడైన వేఱగుం
దాను బ్రకాశసంపదకుఁ దఱ విడుచుం [2]దెగి మిత్రకోటిలో
భానుగతిన్ విమోక్షపద మందదు సంగముకల్మి [3]నెమ్మెయిన్.

561. వ. అనిన [1]వారు మరాళంబున కిట్లనిరి.

562. క. ఎవ్వఁడు రమించు [1]నొక్కఁడ
యెవ్వఁడు పెక్కండ్రఁ బ్రీతి [2]నెసఁగఁగ జేయున్
నివ్వటిలు నెవ్వనికి బల
మెవ్వఁడు కలహంబు [3]వెంట కెంతయుఁ [4]దొలఁగున్.

563. వ. అని యడిగిన హంస యిట్లనియె.

564. క. ప్రాజ్ఞుఁడు [1]రమించు నొక్కఁడ
ప్రాజ్ఞుఁడు పెక్కండ్రఁ [2]బ్రీతిఁ [3]బరఁగఁగఁ జేయుం
బ్రాజ్ఞుఁడు బలవంతుం డగుఁ
బ్రాజ్ఞుఁడు [4]కలహమునఁ దొట్టుపడక తొలంగున్.

565. వ. అని చెప్పిన రాయంచతో సాధ్వు లిట్లనిరి.

566. తే. విప్రుఁ డేమిట దేవత్వ విభవ మొందు
నేమికతమున సాధుత్వ మెసక మెసఁగు

---

560. 1. యిట్లనుమ - అ. క. 2 దగ - కొన్నిప్రతులు. 3. నెంతయున్ - ద.

561. 1. వారలు - కొన్నిప్రతులు.

562. 1. నొక్కండెవ్వఁడు. నొక్కెడనెవ్వఁడు, నెక్కుడునెవ్వడు - అని పాఠములు. 2. నెసఁగల జేయున్ - కొన్నిప్రతులు. 3. వెట్టకెంతయు, వెట్టకింతయు - అని పాఠములు. 4. మెలఁగున్ - వీ. శ. ష. స.

564. 1. దమించు - ఇ. ఐ. ఔ. ట. 2. భీతి - అ. 3. బరఁగం జేయున్ - కొన్ని ప్రతులు. 4 కలహంబుతోడ - ఎ. క ల. స; కలహంబుతోడి - ఉ. స; కలహంబు దొట్టి కలహంబు దొంటి, కలహంబువెంట, కలహంబుతొట్రు - అని పాఠములు.

నతని కెద్దియ సాధుత్వ మావహించు
మానుషుండగు నెద్దాన మహితమూర్తి.

567. చ. అనుటయు [1]హంస మిట్టులను నధ్యయనంబున దేవభావముం
గను వ్రతవృత్తి సాధు వనఁగాఁ జరియించు జనం బసాధునాఁ
జనుఁ బరివాదశీలమున శౌచవిహీనత మృత్యుభీతి వొం
దిన [2]మదిలోన నెక్కొనిన దీనత విప్రుఁడు మానుషుం డగున్.

568. క. అని పలికి సాధ్యులకుఁ దన
తనువిభవము సూపి సమ్మదంబున వారల్
దనుఁ గొలువ నిజనివాసం
బున[1]కేఁగె నజుండు నగవు [2]మొగమున [3]నెఱయన్.

569. వ. అని చెప్పి భీష్ముండు.

570. ఉ. సాదరవృత్తి సాధ్యులఁ బ్రహర్షసమేతులఁ జేయఁబూని సం
వాదము సేసె దేవమునివంద్యుఁ డజుం డిది [1]సేయు నాయురు
త్పాదనమిచ్చు సంతతశుభంబులు గీర్తియొనర్చుఁ బుత్రపౌ
త్రోదయ మావహించు భరతోత్తమ తన్ వినినం బఠించినన్.

571. వ. అనిన విని ధర్మనందనుండు శంతనునందనుతో సాంఖ్యయోగంబుల తార
తమ్యంబులుం దత్స్వరూపంబులు నెఱింగింపవే యనుటయు నమ్మహీపతికి
నమ్మహాత్ముం డిట్లనియె.

-: భీష్ముఁడు ధర్మజునకు యోగతంత్రప్రకారము చెప్పుట :-

సం. 12 - 286 - 2.

572. క. తెలుపుదురు సాంఖ్యులును యో
గులుఁ దమతమ తెఱఁగు మేలగుట కారణసం
కలితముగ నాకుఁ జూడఁగ
నలఘుగుణా యొక్కరూప యయ్యిరుదెఱఁగున్.

---

567. 1. బ్రహ్మయిట్టులను - ఐ. 2. మదితోన - ఆ; మదిలోనఁదానొదవు - ఇ. ఊ.
568. 1. కరిగె - ఐ. 2. మోమున - పెక్కు ప్రతులు. 3. బెరయన్ - కొన్ని ప్రతులు
570. . సేయుమీకును - ఎ. క.

573. క. ప్రత్యక్షహేతువాదులు
సత్యపరాయోగపరులు సాంఖ్యులు శాస్త్రా
ర్థాత్యంత నైపుణులు స
ద్గత్యాకలనంబు సరియ తదుభయమునకున్.

574. క. ఆతెరువులు రెంటికి వే
ఱై తోఁచుట దర్శనంబునంద నరేంద్రా
భూతహితము సద్వ్రతచ
ర్యాతిచయము శౌచమును నియతకృత్యంబుల్.

575. వ. అనిన విని యుధిష్ఠిరుండు భూతదయయును సద్వ్రతధారణంబును శౌచంబును దుల్యంబులై సాంఖ్యయోగంబులకు దర్శనంబు వేఱగుట యెట్లు వివరింపవే యనుటయు [1]నన్నరదేవునకు దేవవ్రతుం డిట్లనియె.

576. క. యోగులకు యోగబలమున
రాగము [1]మోహంబునుం జిరస్నేహముఁ గా
మాగమముఁ [2]గ్రోధము గుణా
యోగవము వరుసఁ బెడఁబాప నున్నతి [3]యొలయున్.

577. చ. ఘనరుషమున్ సమద్ధతమృగంబును జాలముగ్రచ్చి వాగురా
వినిహతిఁ జేసి యిష్టపదవిం జనుచాడ్పున యోగతంత్ర[1]రో
ధనమగు లోభజాత దురితవ్రజముం బెడఁ[2]బాచి సత్పథం
బునఁ జరియించు యోగి సుఖమూర్తిత [3]సుస్థితగా వహించుచున్.

578. ఆ. యోగబలము లేని [1]యొకభంగి యోగి బల్
[2]ద్రోపు లేని మీను [3]నేపులేని

---

575. 1. నన్నరేశ్వరునకు - ఔ.

576. 1. మోహమును జిరతర. మోహంబుఁజిరతర - అని పాఠములు, 2. గ్రోధమును గుణయోగము బెడఁబాప వరుస - వీ. శ. ష. పెక్కుప్రతులు. 3. వెలయున్ - ఐ. న.

577. 1. బోధనమున, శోధనమగు - అని పాఠములు. 2. బాసి - పెక్కు ప్రతులు. 4. సుస్థిరగా, సుస్థితిగా - అని పాఠములు,

578. 1. యోగియిబ్బంగి బల్ - ఒ. ఓ. 2. ద్రోవలేని-ల. 3. నెర్పు-ల; మేపు-ఎ. క, ఘ.

మృగము వలయు నురియుఁ దెగిపోవ నుఱుకంగ
లేనియట్ల భవములోన [4]నడఁగు.

579. ఆ. అల్పమైన [1]యగ్ని యడఁగు నింధనములు
మీఁదవె వ బలము మిగులలేని
యోగమట్ల తనకు [2]నురువట్టిదానన
సాద మొందు సకలజనమనోజ్ఞ.

580. ఆ. ఇద్ధమైన యగ్ని యింధనసంపద
[1]నతిశయిల్లు నట్టు లధికబలస
మగ్రసార యోగమహిమయు నంతంత
కగ్గలించు వ్రతము లగ్గలింప

581. క. స్రోతోవేగము పటుగతి
వీతబలుం దిగుచునట్ల విషయము [1]లీడ్చుం
జేతో[2]బల[3]సంభృత యో
గాతిశయుఁడు గానివాని నంచితచరితా.

582. క. నదిరయము [1]వారణేంద్రుఁడు
గుదియించిన యట్లపోలెఁ [2]గురువర దైన్యా
స్పదమగు విషయోల్లాసముఁ
గుదియించును యోగసిద్ధి గురుహృదృలుఁడున్.

583. తే. కుపితుఁ డగునంతకుండును గ్రోధఘోర
మృత్యువునునైన నియమ సమృద్ధ యోగ

---

4. మునుఁగు - ఒ ఓ.

579. 1. వహ్ని-ఓ. 2. నురువట్టి దానన సాదముందు, నురువట్టి దానన సాద్యమొందు, నురువట్టి దానన సాదమందు - అని పాఠము.

580. 1. నతిశయిల్లి నట్లుయధిక - అ,

581. 1. దిగుచున్ - ఎ. క. 2. గతిపకశ్రిత - ఏ. 3. సంశ్రిత, సంపద - అని పాఠములు.

582. 1. ధారుణీ ద్రుమ ఓ. 2. గురుతర - న.

బలుని దెస వోవఁజాల రప్రతిహతముగ
నెందుఁ జరియించు నతఁడు నరేంద్ర[1]ముఖ్య.

584. క. భోగంబుఁ దపముఁ బొరిఁబొరి
రాగవిరాగతల హృదయరంగమునకుఁ గే
లీగతులఁ [1]దెచ్చి యార్చుచు
యోగి యనుభవించుఁ దగిలియుండం డెందున్.

585. క. [1]జగతీశర యోగస్థా
లగతులు సెప్పితి వినంగలదు సూక్ష్మవిధం
బగు మార్గప్రచయము [3]ద
న్నిగదన [4]మవధానమున వినిన మతిదేఱున్.

586. క. ఏమిగతి లక్ష్యభేదముఁ
[1]దా మేలుగఁ జేయు ధన్వితత్పరుఁడై యో
గామలచిత్తుఁడు మోక్షం
బామెయి సాధించువాఁ డహంకృతిదూరా.

587. ఆ. నేతికుండ[1]మోచి [2]యేతెలివున [3]సోబ
నాలు వ్రాఁకు నైపుణంబు గలుగు
[4]పురుషునట్ల యోగపరిణతుండును నాత్మ
నేమఱక విముక్తి కెక్కవలయు.

588. తే. రథికునకుఁ గలమరికి సారథియుఁ గర్ణ
ధారుఁడునుబోలె నాత్మకుఁ దాను సుపథ

---

583. 1. వర్యా - ఇ. ఉ. ఐ. ట. న.
584. 1. బేర్చి - ల. వీ. శ. ష. స. దేర్చి, దేలి - అని పాఠములు.
585. 1. జగతీశ్వర - ఇ. ఉ. ఐ. డ. ణ. న.
3. దన్నిగ మంబవ - ఆ. 4. మవధానముగ - ల.
586. 1. దా మెలఁగఁగ, దా వెలుగంగ - అని పాఠములు.
587. 1. మోచునే - ఘ. 2. యేతెలుంగున, యేతెరువున, యాతెరువున - అని పాఠములు. 3 సోపనములు - అ;సోపనాలు - ట. శర. ష; సోబనాలు-ఉ. క. వా. వీ. శ. మున్నగు ప్రతులు. 4. పురుషుఁడ(ట్లె - ఉ. ఎ. క. డ. ణ. న. ష.

[1]వ ర్తనై కవిధాయి గావలయు యోగ
ధారణా[2]నిశ్చలుం డగు ధీరుఁ డధిప.

589. క. శిరమును నాభియు హృదయము
నురమును గర్ణములుఁ బార్శ్వయుగళము నాత్మా
దరణీయస్థానము ల
య్యిరవులఁ గను యోగి యాత్మ నిభపురనాథా.

590. వ. అనిన నజాతశత్రుం డాసగాపుత్రునితో నిట్లనియె.

591. తే. యోగి యెట్టియాహారంబు లుడుగవలయు
నాతఁ డెబ్బంగి భోజ్యంబు లనుభవించి
బలము వళయు వాఁ డిది నాకుఁ దెలియఁజెప్ప
వే జనస్తవనీయ [1]సమిద్ధబుద్ధి.

592. సీ. అనవుడు నతనితో నతఁడు సుస్నిగ్ధంబు
లైన యాహారముల్ మానువాఁడు
యోగి నీరసముల నుదకంబులను జాల
నాఁకలివుచ్చుచు నవియు నుదర
మధికపూర్ణం బగునట్లుగాఁ గొనక వ
ర్తించుట బలము [1]వర్ధింపఁజేయు
ననిచెప్పి వెండియు ననుఁగామమును గ్రోధ
మును నిద్రయును దృష్ణయును భయంబు
తే. రతియు [2]నరతియుఁ బవనంబు గతియు [3]నుడిపి
ధారణానిశ్చలుండయి తన్నుఁదాన
కనుచు నుండెడు యోగి దుర్గంపుఁజోటు
[4]వెడల నరిగి సుఖస్థానవిభవ మొందు.

---

588. 1. వర్తనైక్య - అ. 2. నిశ్చయుండగు - ల. శ. ష.

591. 1 విశుద్ధ బుద్ధి - ఈ ఏ ఘ.

592. 1. వర్ధిల్ల - అ. ఖ. ల. శ. ష. 2. భ్రాంతియు - ప. ల. 3. నడపి - ఎ. క. ఙ.
4. వేగనరిగి - ఎ. క.

593. క. జనవర యసిధారావ్రత
మనఁ దగియెడు ధారణానియతి [1]పనుపడు నె
వ్వనిచిత్తంబున నాయో
గ నిరూఢుల కరిదియైన కార్యముఁ గలదే.

594. క. యోగనిరూఢుఁడు సంగ
త్యాగానందై [1]కరతుఁ డతనికి జననసం
యోగము మృతిదైన్యంబును
భోగాభోగ సుఖదుఃఖములు [2]లేవధిపా.

595. క. అతనికి సరిత్సముద్ర
క్షితి భృద్ద్వీపములు గేలికిం బట్టులు దా
మతిఁ దలఁచెనేనిఁ బరిశాం
తత నున్నను గుడియు గుహయుఁ దగు మందిరముల్.

596. క. [1]విముఖుం డగుటయుఁ గీళులు
దమయంతన చెందు జనులఁ దావారలకున్.
[2]సుముఖుం డగుటయు శుభములు
సమాకూరును శివునియట్ల చరితము లెల్లన్.

597. వ. అని చెప్పి వెండియు.

598. తే. యోగతంత్రంబు సకల[1]శాస్త్రోదితంబు
విను విశేషించి లోకైకవిభుఁడు సెప్పె
దీని నారాయణుఁడు మునిమాననీయ
మిది మనంబునఁ [2]దెలిసికొ మ్మిద్ధచరిత.

---

593. 1. వనుపడు - వీ. శ. ష; దనుపడు - ట.

594. 1. నిరతుడతనికి జనసం - పెక్కుప్రతులు. 2. లేవనఘా - కొన్నిప్రతులు.

596. 1. విముఖుండైనను కీళ్ళొగి - అ. సుముఖుండైనను శుభములు - కొన్నిప్రతులు.

598. 1. శాస్త్రోత్థితంబు - అ ఊ. ఏ. 2. దెలిసికొమ్మలఘు చరిత, దెలిసికొమ్మ నఘు చరిత - అని పాఠములు.

599. వ. అనిన విని ధర్మతనయుండు యోగతంత్రప్రకారంబు భవత్ప్రసాదంబునం [1]బ్రబుద్ధంబయ్యె సాంఖ్యస్వరూపం బెట్టిది యెఱింగింపవే [2]యని యడిగిన నతనికి దేవవ్రతుం [3]డిట్లనుఁ[4] గపిలాదిమహామునిదర్శితంబైన [5]మార్గంబున వివరించెద.

-:భీష్ముఁడు ధర్మజునకు సాంఖ్యస్వరూప నిరూపణంబు సేయుట:-

సం. 12-290-3.

600. సీ. వినుము దృఢజ్ఞానమున విషయంబుల
భంగి లెస్సగ నారయంగ వలయు
ననియుఁ దిర్యఙ్మనుష్యామరపితృసిద్ధ
గరుడ గంధర్వ కిన్నరుల యందు
వేఱుచందంబులై విలసిల్లు శ్రుతివాక్య
దృష్టంబులగు [1]దానఁ[2]దెలియ నరయు
పరిచయంబున భేద[3]పరబోధ [4]మేమిటి
కనరాదు తోఁచిన యప్పు డవియు
తే. దురితకరముల [5]యనివానిఁ దొడరకుండ
వలదె [6]లెస్సగ [7]నెఱిఁగినవచ్చుఁ దొలఁగ
నేమఱమి దక్క నొండొకండేల [8]చోర
జనులఁ [9]జిట్లంగ నడుచుట కనఘచరిత.

601. చ. తలఁపఁగ నాయు[1]వింతియ కదా యని సౌఖ్యము దుఃఖముం బొరిం
గలుగవె కాలవృత్తినని కర్మము లిట్లని వేద[2]చోదనం

---

599. 1. బ్రసిద్ధం - ఆ. ఈ. ఒ. ఘ. 2. యనిన నతనికి - కొన్నిప్రతులు. శ. డిట్లనియె - అ. ఐ. ఓ. ప. 4. గపిమహా - ఇ ఊ. 5. మార్గంబు వివరించెద - కొన్నిప్రతులు; మార్గవిధంబు వివరించెద - ఔ. న. ల. శ. ష.

600. 1. దాని - ఎ; వాని - శ. ష; దాను దెలియు నరయ - స 2. దెలియు నవియు - ల. శ. స. దెలియవలయు - బ. 3. పరిబోధ - వీ. కొన్నిప్రతులు. 4. యేటికిననరాదు, యెడలివీకనరాదు - అని పాఠములు. 5. యవి - ఈ. ఘ. 6 మేలుగ - డ. న. స. 7. నెఱిఁగింప - కొన్నిప్రతులు. 8. చోఱ జనులు సిట్లఁగ - వీ. 9. బెట్టంగ,చెల్లంగ - అని పాఠములు.

601. 1. వింతయె - అ. 2. చోదితం, బోధనం - అని పాఠములు.

బుల బహుభంగు [3]లిట్టివని బుద్ధికి సత్త్వరజస్తమోగుణం
బులకుఁ బ్రవర్తనంబులివి పొమ్మని కాంచుట చాల మేలగున్.

602. సీ. ఇంద్రియార్థంబుల నేనింటి నైదింద్రి
యము[1]లును గాష్ఠంబునందు వహ్ని
పవనుండు బయలను బావకునందుఁ దో
యములును భూమిదోయముల బలము
గౌశికునందును [2]గ్రాంతి యుపేంద్రుని
యందును నర్థంబునందు లోభ
మున దమస్సున బుద్ధియును రజస్సునఁ దమ
స్సును సత్త్వమున రజస్సును గరంబు
ఆ. దగులు సత్త్వమాత్మఁ దగులు నాత్ముండు నా
రాయణుఁడు మహేశుఁడనఁగఁ బరగు
పరముఁ దగులు నతఁడు పరము మోక్షంబునఁ
దగులు మోక్షు మెందుఁ దగుల దధిప.

603. క. ప్రకృతి బదాఱువికారము
లకు నాశ్రమ మాత్మకది నెలవు విను మాత్మం
డకుటిల తేజోరూపతఁ
బ్రకృతియు వికృతియును గాక [1]ప్రస్ఫురితుఁ డగున్.

604. తే. ఆత్మునకు రెండురూపంబు లనఘ కలవు
విషయ[1]సంగతి నొక్కటి విస్తరిల్లుఁ
దదుపభోగంబులేక మధ్యస్థభావ
మొంది యొక్కఁడు వెలుఁగుచునుండుఁ జూవె.

---

3. లిట్టులని - ఎ. క.

602. 1. లను గాష్ఠంబు (నం) లందు - పెక్కుప్రతులు; లును గోష్ఠంబు నందు - వా. గమనిక:- మూలమున "గోష్ఠేసక్తం తథానలమ్; కాష్ఠేసక్తం తథానలమ్" - అని రెండు విధములైన పాఠములు కనఁబడుచున్నది. అందు కాష్ఠేసక్తం తథానలమ్ - అను పాఠమే యుక్తముగా తోఁచును 2. కాం (గాం) తి - పెక్కుప్రతులు.

603. 1. ప్రజ్వలితుఁడగున్ - బ.

604. 1. సమితికి నొక్కటి - ఆ. ఈ. ఏ. ఒ. ఘ. ట.

605. క. పవనం బేకము ప్రాణా
దివిభేదము [1]లై దు విను తదీయంబులు [2]వా
నివిధంబు లరయ నిశ్చల
మవునది యాసుకృత మంతరాత్మునిఁ జూపున్.

606. క. విను గర్భవాసదుఃఖం
బును జన్మవ్యథయు బాల్యము విమూఢత్వం
బును రాగక్లేశజరా
జనిత [1]కృపణతలును జూపు సంగఘుఁ బాపున్.

607. ఉ. చెందుచునుండుఁ బుణ్యములు సేసి సురత్వము మధ్యకర్ముఁడై
యొందు నరత్వముఁ దురితయోగమునం బశుకీటభావముం
బొందు సుఖంబు దుఃఖమును బొందఁగ జీవుఁడు దీనిభేదశ
క్తిం దెలియంగ నేర్చినమతిం గలయాతఁడు గోరు మోక్షమున్.

608. క. ఉయవృద్ధులఁ జంద్రుఁడు న
ద్ధియు లోనుఁగ బొందుచుండఁ దెలియఁడు బంధు
ఉయమునకు వగచు నజ్ఞుం
డయమహితా దీని నెఱుఁగు[1]టమలతఁ దెచ్చున్.

609. క. తనదేహము[1] దోషములం
గని వేవురలో నొకండు గలుగు విముక్తిం
[2]గనుపని కుద్యోగించుట
కనఘా వెక్కంద్రు లేరహంకృతి [3]కతనన్.

610. వ. అనిన విని యధిష్ఠిరుండు దేహదోషంబు లెవ్వి యెఱింగింపవే యనుటయు
ననిమిషనదీనందనుం డతని కిట్లనియె.

---

605. 1. లేదు - ల. 2. కాని - ల.

608. 1. క్రమణములుఁ జూపు, క్రమణతలుఁ జూపు - అని పాఠములు.

603. 1. డమలత - కొన్ని ప్రతులు.

609. 1. దోషంబులఁగని కొని యునికినొకఁడు వెదవు గలిగియుండి(డు) విముక్తిన్ - అ. బ. 2. గనుటకునుద్యో - ఈ. ఘ. 4. వలనన్ - న.

611. క. విను కామముఁ గ్రోధము భయ
ము నిద్రయు నిశ్వసనము భూవర దేహం
బునఁ గలదోషము లీయై
దును [1]బాపెడి తెఱఁగు సెప్పుదుం దెలియంగన్.

612. సీ. ఇమ క్రోధమునకు సంకల్పవర్జనము గా
మమునకు నప్రమాదము భయంబు
నకు సత్యసంసేవనము నిద్రకును ఘ
భోజితనిశ్వాసమునకు వైరు
లని చెప్పి వెండియు ననుననేకములగు
దోషముల్ దొలఁగంగఁ ద్రోచు వెరవు
లును బెక్కులవి [1]గనికొను వివేకము గల
పురుషుండు దన్మార్గపరిచయమున
తే. విష్ణుమాయను దోఁచు నీవిష్టపములు
భిత్తిచిత్రంబు విధంబున ఫేనభంగి
బుద్బుదాకృతి[2]గాఁగను బుధుఁడు దీని
సరకు సేయక మోక్షంబు తెరువు వెదకు.

-: ఆత్మ పరమపదంబుఁ బ్రాపించెడు ప్రకారము :-

సం. 12 - 240 - 80,81.

613. వ. ఇది సాంఖ్యప్రకారంబు బహిస్స్పర్శంబులు దపోదండంబునం దొలంగఁ జడిసి యానపాత్రరూపంబుగా దీని [1]నవలంబించిన యార్యుండు ప్రజ్ఞాకర్ణధార సామర్థ్యంబున దుఃఖోదంబును వ్యాధిమృత్యుమహాగ్రాహంబును భయోరగంబును హింసా[2]వేగంబును రాగపంకంబును దృష్ణా[3]వర్తంబును నాశాప్రీతిరత్నంబును [4]సత్యతీరంబును నగు సంసారసాగరంబు నుత్తరించు నాసుకృతి నట సూర్యుండు దనరశ్ములవహించి నడపు పద్మతంతుసన్నిభం

611. 1. బాసెడు - కొన్నిప్రతులు.
612. 1. గనుంగొను - వీ. కొన్ని ప్రతులు. 2. నదిగను - పెక్కు ప్రతులు.
613. 1. నారంభించిన - పెక్కు ప్రతులు. 2. తరంగంబును - పెక్కు ప్రతులు. 3. తరంగంబును - స. 4. సనత్య - ఈ. క. ఘ. శ.

బైన మార్గంబు ప్రవేశించి చనంజన సూక్ష్మంబును శీతలుండును సుగంధియు సుఖస్పర్శుండును సప్తమారుతశ్రేష్ఠుండును నగు పవనుం డెమరొక్కని నభః పరమగతిం జేర్చునభంబు తమఃపరమగతినిత మస్సు రజఃపరమగతిని సత్త్వ పరమగతిని సత్త్వంబు నారాయణుని నారాయణుండు పరమంబునం జేర్ప నందుం గలసి తన్మయుండై యమృతత్వనిత్యుం డగునని చెప్పిన విని పాండ వాగ్రజుం డట్లమృత స్వరూపశాశ్వతుం డగు నమ్మహాత్ముండు దనపూర్వ వృత్తంబు దలంచునో తలంపకుండునో దాని నిశ్చయం బతిగహనంబు మోక్షంబు [5]దలంచి పరమజ్ఞానమగ్నుం డగుటం బురుషున కెద్ది దశయో యనువితర్కంబున నది ప్రవృత్తిధర్మంబునకంటె మేలనరాకున్నది యీరెండు దెఱంగులుం దెలుప నీవకాక యీలోకంబున నొరులు గలరే యనుటయు నజ్జపతికి జాహ్నవీనందనుం డిట్లనియె.

614. క. అడిగితి లెస్సగఁ బ్రశ్నము
గడుసంకట మెట్టియెఱుక గలవారలు నె
ప్పుడు సంశయించుచో టిది
దడయక యుత్తరము సెప్పెదం దేటపడన్.

615. వ. కపిలదర్శనవిదు[1]లగు మునీంద్రుల పరమమతంబిది యవహితుండవై యాక ర్ణింపుము.

616. సీ. పురుషుని నింద్రియంబు లెఱుఁగ వవి మన
స్సమములుగావున మనస్సంగమమునఁ
గనువాని నతఁడు ముక్తత్వంబు లేనియ
ప్పుడుఁ గల్గినను నదిపురుషునందు
సమము నిర్విషభుజంగము [1]లట్లనిశ్చేష్ట
నున్న యింద్రియములఁ గన్నఁ గాన
కున్నను నేమి యయ్యుదిత విజ్ఞానామృ
తస్వరూపునకు నాతండు దొఱఁగఁ
తే. గాష్ఠకుడ్య కుసూలాదికముల చంద
మొందు నట్లుగాకయు నింద్రియోత్కరంబు

---

5. దలంచిన - కొన్ని ప్రతులు.

615. 1. లగుపరమ మునివరుల - పెక్కు ప్రతులు.

616. 1. లట్లు - కొన్ని ప్రతులు; లట్ల చేష్టత - వీ.

శరధి ఫేననిభం బయి విరియు నవ్వి
భూతి యీశ్వరు తెఱఁ గాత్మ బొందకున్నె.

617. క. విను మింద్రియసహితముగా
మనుజాధిప బోధ[1]పూరమగ్నత్వము గ
ల్గినను దత్సాక్ష్మగతులఁ
గనుఁ బురుషుఁడు గనియు నిర్వికారత నుండున్.

618. తే. భూతములను గుణంబుల బుద్ధి మనసు
నడఁచికొని జీవుఁ డొందు నారాయణునిఁ ద
దీయమాహాత్మ్యమున [1]మాననీయ[2]పరమ
పదము గనుఁ గాన [3]నిష్పుణ్యపాపుఁ డతఁడు.

619. క. పునరావర్తనరహితుం
డనఘా పరమాత్ముఁ జెందినట్టి పురుషుఁ డ
వ్వినుతావస్థను మోక్షం
బని చెప్పుదు రంతకంటె నధికము గలదే.

620. వ. అని చెప్పి వెండియు.

621. క. గురునివచనంబు తెఱఁగునఁ
బరమార్థ నిరూపణంబు [1]పని నియతిం ద
త్పరుఁడై నడపం జాలిన
పురుషునిఁ దడయక ప్రశాంతివొందు నరేంద్రా.

622. చ. జనవర సాంఖ్యమిట్టిది ప్రజాపతిపూజ్యము బ్రహ్మభావభా
జనత ఘటింప దీనిసరి సమ్యగుపాయము లెందులేవు నె
మ్మనమున సంశయింపక సమాహితచిత్తత దీని[1]నూఁదు ని
స్తనుఁడగు [2]నమ్మహాత్మునకుఁ దాఁ దను వింకిట వేయునేటికిన్.

---

617. 1. రూప - కొన్నిప్రతులు.

619. 1. మహనీయ - ఈ. ఏ. ఓ. ఘ, 2. పదము పరముఁగమ - కొన్నిప్రతులు.
3. మహాపుణ్యపరుఁడతండు - ఘ

621. 1. భంగి, పగిది - అని పాఠములు.

622. 1. నూఁది - ఇ. ఊ న. ప. వీ. శ. 2; నమ్మహాత్మునకు - పెక్కుప్రతులు;

623. తే. వేదశాస్త్రపురాణసంవేదితంబు
లైన బహువిధ సంపరిజ్ఞానములకు
నెల్ల నిది సేరుగడసూవె యేఱులకు స
ముద్రమునుబోలె నుపశాంతి భద్రచిత్త.

624. వ. యోగ్యులును సాంఖ్యులును జూచు[1]వెరవు లాకర్ణించితికాదె యిది యి
ట్లగుటం జేసి దర్శనభేదంబు గలదంటి నదియును నల్పాంతరం బదియునుం
గాక.

625. ఆ. యోగిచూచుభంగి నుర్వీశ సాంఖ్యుండుఁ
జూచు సాంఖ్యుఁ డరయు చొప్పు యోగి
వరుఁడు నరయుఁ గాన వారిద్దఱును నొక్క
తెరువు[1]వార యంద్రు పరమమునులు.

626. క. విను సాంఖ్యమ్మును యోగము
నను [1]పేళ్లుల కాని దీనియం దదియును దా
న నిదియుఁ దోఁచుచు నుండుం
గను దత్త్వవిచారి యొకఁడ [2]కానీరెంటిన్.

627. క. ఈతెరువునఁ జరియించుచు
నేతెఱఁగునసైనఁ దప్పెనేనియుఁ బురుషుం
డాతత నాకసుఖము గనుఁ
దోఁతెంచును మగుడ సద్బుధుల వంశమునన్.

628. ఆ. మఱియు నిత్తెఱంగు మనసుననెలసిన
వినుత మోక్షలక్ష్మివిభుతఁ గాంచు
నిట్టితెరువు సూప నెవ్వరి[1]కలవి నా
రాయణు[2]నకకాక [3]యమలచరిత.

---

624. 1. తెరఁగు - డ. ల.

625. 1. వారలంద్రు - అ. క. బ. శ. ష.

626. 1. పేళ్లవికాని - వ. వీ. శ. ష. స. 2. గాఁగనరేంద్రా - కొన్ని ప్రతులు.

628. 1. కలవు - స. 2. నకుఁగాక - పెక్కు ప్రతులు. 3. యలఘు - కొన్ని ప్రతులు.

629. వ. నారాయణప్రణీతంబై యక్షరప్రదర్శకంబైన యిత్తెఱంగుఁ జిత్తంబున నలవరింపు మని దేవవ్రతుండు ధర్మనందనునకుం జెప్పెనని యిట్లు వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పిన నటమీఁద వర్తించిన విశిష్టసల్లాపంబులు సెప్పవే యని యడుగుటయు.

630. శా. లీలాస్వీకృతచక్రశూల విన[1]తాళీ[2]రక్షణాలోల దు
శ్శీలస్వాంత[3]విదూర వేదజలదశ్రేణీమయూరా సమి
త్కేలీఖండితదైత్య నిర్జరగణక్షేమక్రియానిత్య ని
స్త్రైలోక్యస్వనిరంజనాగ్రవిహృతీ సంస్థాపకవ్యాహృతీ.

631. క. సురమకుటఘటితరత్న
స్ఫురితచరణపింఛదామ భుజగాభరణా
కరుణామయదివ్యాంతః
కరణ జరామరణ [1]నోదకపదస్మరణా.

632. మాలిని. జపయజననిషేవ్యా [1]సంగనిర్ముక్త[2]భావ్యా
విపులదురితభేదే విశ్వలోకప్రమోదీ
యపరిమితవిభూతీ [3]యప్రమాణస్వరీతీ
యుపనిష[4]దవగమ్యా [5]యోగభావ్యైకరమ్యా.

గద్యము:- ఇది శ్రీమదుభయ కవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధన విరాజి తిక్కన సోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందు బంచమాశ్వాసము.

---

630. 1. తాళీ – కొన్నిప్రతులు. 2. రక్షితాలోల – కొన్నిప్రతులు. 3. విధూత – కొన్ని ప్రతులు.

631. 1. మోచక, మోక్షక – అని పాఠములు.

632. 1. సామ్య – ఖ. 2. భవ్యా – ఐ. 3. యప్రమాణావ్యతీతీ, యప్రమాణాధ్యరీతీ యప్రమాణాద్యరీతీ – అని పాఠములు. 4. దుపగమ్యా, దధిగమ్యా, దనుగమ్యా – అని పాఠములు. 5. యోగిభావైక – కొన్నిప్రతులు

633. 1. శ్రీమహాభారతంబున – కొన్నిప్రతులలో లేదు.

శ్రీమదాంధ్ర మహాభారతము

—x—x—

శాంతిపర్వము – షష్ఠాశ్వాసము

శ్రీ సంధానప్రౌఢ ద

యాసంభృత భక్తమోద యఖిలజగద్ర
క్షా [1]సత్తివినోద శమా
భ్యాస నిరతనిర్విభేద హరిహరనాథా.

-: భీష్ముని ధర్మజుండు ప్రశంసించి యక్షరక్షరంబుల నడుగుట :-

సం. 12-291-1.

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు యోగసాంఖ్యవిదు లక్షరంబు నొంది యానందస్వరూపు లగుదురని చెప్పిన విని ధర్మతనయుండు దేవవ్రతునితో నీవు పరమజ్ఞాననిధి వని వేదసంవేదు లగువిప్రులు సెప్ప నప్పలుకులు [1]నిన్ను సాంఖ్యయోగప్రవీణు లయినయతులును మునిపతులును వర్ణింప నవ్వచనంబుల నాకర్ణించుచుం బ్రమోదంబునం బొందుచుండుదుము దక్షిణాయన శేషదినంబు లింక నల్పంబు లర్కుండు మరలంబడినఁ బరమగతిం బ్రాపించెదవు మఱి మేమెవ్వరిచేత పినువారము కురువంశంబునకుం [2]బ్రజ్ఞా ఘృత[3]ప్రదీపితం బగు [4]దీపంబుగావె భవత్తేజంబు నాశ్రయించెద మని తన

---

1. 1. సక్త – అ. ఇ. ఈ. గ. ఘ. త. ప. బ. ల; సత్తి – ఆ. ఉ. ఎ. ఏ. కొన్ని ప్రతులు.

2. 1. నిన్ను యతులును – అ. ఆ. ఇ. ఈ. శ. ష. కొన్నిప్రతులు. 2. జ్ఞాకృత, జ్ఞామృత – అని పాఠములు. 3. ప్రేరితంబగు ప. స. 4. దీపంబవు – ప. బ. ల. వీ. శ. ష. కొన్నిప్రతులు.

వారలం గలపికొని పలికి నీపు నిర్దేశించిన యక్షరం బనునది యెట్టిది క్షరం బెయ్యది యెఱింగింపవే యనుటయు నతండు వసిష్ఠజనకసంవాదంబనం బరగు విశిష్టేతిహాసంబు గలదు దాన నీయడిగిన యవియును మఱియు నెఱుంగవలయునట్టివి యనేకార్థంబులును దెలివిపడు వినుమని సుప్రసాద భరితుండై.

3. సీ. అనఘ సుఖాసీనుఁడైన వసిష్ఠసం
యమిఁగాంచి భక్తిఁబాదములకెఱఁగి
జనకభూనాథుండు వినయంబుతోడ ను
పాసించి మునివర యక్షరం బ
నాది శివంబన నపునరావృత్తిసి
ద్ధిన మగుచుండు నెయ్యది యెఱుంగఁ
జెప్పవే యనుడు నాశ్రితవత్సలుం డగు
నమ్మహాత్ముఁడు దెలియంగఁ జెప్పె
తే. నద్ధ[1]యాళుని చెప్పిన యత్తెఱంగు
ప్రస్ఫుటంబుగఁ జెప్పెదఁ బాండవాగ్ర
జన్మ నీకనిపలికి యజ్ఞోపవీత
నూజుఁ డిట్లను నాననాంభోజ మలర.

-: వసిష్ఠ జనకరాజ సంవాద ప్రకారము :-

సం. 12 - 191 - 7.

4. వ. జనక[1]జనేశ్వరు బోధించుటకై వసిష్ఠమునీశ్వరుం డిట్లనియె.

5. క. నయనముఖపాణిపాదము
లయమహితా యెందుఁ గలిగి యాద్యంతపరి
క్షయవృద్ధిరహితమై [1]ని
ర్ద్వయ మగుతత్త్వంబు నక్షరం బంద్రు బుధుల్.

---

3. 1. ఋఁడు సెప్పిన - అ. క. గ. ప ల. శ. ష.

4. 1. నరేశ్వరు - ఈ. గ. ఘ ల. శ. ష.

5. 1. యద్వయమగు - అ. ల.

6. క. ఋరమంద్రు దానివలనను
ఋరియించిన తత్త్వములను జనవత్సల య
య్యిరువదినాల్గింటిని దర
తరమ విభాగించి చెప్పెదం దెలియంగన్.

7. తే. అక్షరము విక్రియాశబలాత్మకత్వ
మొందు నవ్విక్రియకును బేళ్లొలసెఁ బ్రకృతి
యనఁ బ్రధానంబు నాఁగ నవ్యక్తమనఁగ
దానఁబుట్టు మహన్నామతత్త్వమనఁగ.

8. తే. విను మహంకార మాతత్త్వమున జనించు
దాన భూతపంచకమును దద్గుణంబు
లైన శబ్దాదివిషయంబు లైదు నింద్రి
యములుఁ బదియును మనసును నావహిల్లు.

9. క. ఋరమయ్యిరువదినాలుగు
నరనాథా యక్షరంబునకు నెయ్యెడలన్
ఋరభావము లేదయ్య
ఋరము విలాసములు సూవె ఋరతత్త్వమ్ముల్.

10. వ. ఈచతుర్వింశతి తత్త్వంబులును ఏజ్ఞానగోచరంబులు పంచవింశతితమంబై యక్షరంబనం బరగు నిప్పరమతత్త్వంబు ఏను మవిజ్ఞేయం బవ్యయం బకలంకం బనామయం బమృతం[1]బు.

11. క. జననాథ యక్షరం బెం
దును గ్రీడఁ జరించుఁ ద్రిగుణదోహాలపరమై
తన[1]కుఁ బ్రబోధము లేకు
న్నను నానాయోనిగతజననముల వెంటన్.

12. క. విను సత్త్వరజస్తమముల
యనుసరణమువలన వివిధమగు యోనిగణం

---

10. 1. బనాద్యాతఁబు - ల.

11. 1. కుసుబోధము - న; కుసుబోధము - అ. ఆ. ఇ. ఈ. కొన్నిప్రతులు.

బున నెలసినయాత్మత్త్వము
దనుఁ జూడఁగలేక యవియ తానని యుండున్.

13. ఉ. సత్త్వరజస్తమోగుణవశస్థితి నక్షర మర్హధర్మసం
గిత్త్వము మధ్యకర్మతయుఁ గిల్బిషకృత్యము [1]నొంది యొంది ది
వ్యత్త్వనరత్వగోమృగ ఖగాదిక తిర్యగనేకహీనజం
తుత్త్వములన్ సుఖంబులును దుఃఖములున్ నరకంబులుం గనున్.

14. క. జనవర శుక్లము లోహిత
మును గృష్ణమునైన వర్ణముల నక్షర మొం
దును సత్త్వరజస్తమముల
యనుసారంబున నవర్ణమయ్యు వికృతమై.

15. క. అగుణంబయ్యును నిమ్మెయిఁ
బ్రగుణతఁ బ్రాపించు నక్షర మహంకార
స్థగుణం బూఁదిన విడిచినఁ
దెగునన్నియు నిర్వికార [1]దీప్తంబు నగున్.

16. వ. అని చెప్పి వెండియు.

17. చ. క్రతువులఁ దీర్థయాత్రలను రాత్ర్యశనంబుల భూమిశయ్యలన్
వ్రతపరినిష్ఠలన్ [1]జడలు వల్కలముల్ వివిధంపుదండముల్
సతతముఁ దాల్చుటన్ వపువుసంకటపాటున బెట్టు నాద్య మ
చ్యుత మమలంబు దాను దమఁ జూడక యక్షర మప్రబుద్ధమై.

18. క. అమృతము నభవము నజరము
నమలము నగుతన్ను మృతము నాహితభవమున్
సమధికజరమును మలసహి
తముఁగా నక్షరము మమతఁదలఁచు నరేంద్రా.

19. ఆ. తనకుఁ దాన బంధ మొనరించుకొనియెడు
పొత్తినూలికాయపురువుభంగి

---

13. 1. పొంతయొంది - వా. (1969); నొంది యుండి - ప. స.
15. 1. దీపంబునగున్ - ఐ. పి. స. కొన్నిప్రతులు.
17. 1. జటుల - న. ప. కొన్నిప్రతులు.

నగుణమయ్యు సగుణతావాప్తిబొందు న
ఱరము ప్రకృతిగుణము సంక్రమించి.

20. ఆ. అమలవాయుసేవనము నిర్మలత్వంబు
గలుగఁగాఁ బదాఱుకళలఁ బూర్ణుఁ
డగు సుధాంశుమాడ్కి నఱరమమలినా
ఖండశాంతిబోధఘనత వెలుఁగు.

21. వ. అనిన విని జనకుం డమ్మునీశ్వరున కిట్లనియె.

22. క. వనితకుఁ బురుషునకుం దన
తనయంతన రూపొకం డొదవఁ జేయఁగ వి
న్ననువు గలుగ దొండొరువుల
నెనయుటఁగాని శ్రుతిమతము నిట్ల మహాత్మా.

23. క. వనితగుణంబులు చర్మం
బును మాంసము శోణితంబుఁ బురుషగుణతతిన్
విను మజ్జాస్థిస్నాయువు
లనఘతపోవిభవ యిట్లయని శ్రుతి సెప్పున్.

24. వ. అది తిర్యఙ్మనుష్యాదులైన సకలయోనులయందును [1]జన్యంబు లావహిల్లెడి
తెఱంగు.

25. క. నరనారీసంబంధము
వరుసగదా పురుషునకును బ్రకృతికి నన్యో
న్యరమణ మది సర్వజనన
కర మిట్టులు శ్రుతులు సెప్పుఁ గారుణ్యనిధీ.

26. క. వినుము ప్రకృతిపురుషుల భం
గి నిరూపింపంగ ముక్తికిని మార్గంబుం
గనువెరవు లేకయున్నది
మునినాయక యెఱుఁగఁజెప్పు మోక్షపదంబున్.

---

24. 1. జన్మంబు - ఏ. ఓ.

27. క. అనుపమ మజర మతీంద్రియ
మనామయ మనంత మమల మన వెలుఁగు నొకం
డని వేదశాస్త్రములచే
విని యుండుదు దానిఁ దెలుపవే నాకున్.

28. వ. అని వేఁడిన నమ్మునివరుండు సాదరంబుగా నతని కిట్లనియె.

-: వసిష్ఠుఁడు జనకున కక్షరక్షర తత్త్వంబుల తెలుం గెఱింగించుట :-

సం. 12 - 291 - 13.

29. సీ. గ్రంథంబు [1]ధరియింతుగాని నీ కర్థబో
ధంబు లేదర్థబోధవ్యపేత
మగు గ్రంథధారణ మప్రయోజన మర్థ
నిశ్చయ మెఱిఁగింతు నిపుణబుద్ధి
నవధరింపుము సాంఖ్యమనుసరించును యోగ
తంత్రంబు నదియును దానితెరువు
నొందుఁ గావున సాంఖ్యయోగంబులేకంబ
యని కంద్రు ప్రాజ్ఞులు మనుజనాథ
తే. సాంఖ్యమునకు యోగమునకు జనని శ్రుతియ
పురుషవనితానపుంసకంబులనఁ బ్రకృతి
లింగములు గల వాత్మ్రం డలింగుఁ డతనిఁ
జెంద దది యెద్దియును నని చెప్పు శ్రుతులు.

30. క. విను బీజంబున బీజం
బును దేహమునందు దేహమును నింద్రియముల్
దనతనవలనం దానును
మనంబునకు మనసు పుట్టు మహితవిచారా.

31. తే. ఇతఁ డబీజుం డదేహుం డనింద్రియుండు
వీతమానసుఁడని యాత్మవిధము సెప్పు

---

29. 1. బఠియింతు - ఆ. ఒ. ఓ. ఔ. త. న. ప. ల.

వేదములు భవదుఃఖకర్మాదికములు
నాతనికి లేవు నిర్గుణుం డగుటఁ జేసి.

32. చ. ప్రకృతి [1]యలింగ తజ్జనితభంగలు లింగము లట్టులయ్యు రం
జకగుణశీల లింగచయసంగతిఁ దాను సలింగయయ్యె మూ
ర్తికలన లేక యుండియుఁ బరిస్ఫుట పుష్పఫలాదిసూచక
ప్రకరముచేత మూర్తమయి రంజిలదే ఋతు[2]వేళ సూడఁగన్.

33. క. కావున గుణములు ప్రకృతివ
యేవిధమునఁ జూచినను మహేశ్వరుని గుణి
త్వావేశము పొరయ దస
ద్భావము సద్భావమగునె భరితవివేకా.

34. వ. ఇది యక్షరక్షరవివేకం బేకం బనేకంబు దర్శనం బదర్శనంబు నిస్తత్త్వంబు దత్త్వం బపవర్గంబు వర్గంబని యక్షరక్షరంబుల పర్యాయనిర్దేశంబు లక్షరంబు నప్రబుద్ధులు గానరు ప్రబుద్ధులగుసాంఖ్యులును యోగులును బుద్ధికిం బరంబై పంచవింశతితమం బయినయాతత్త్వంబు నాలోకింతురని చెప్పిన వసిష్ఠుతో నవ్వసుమతీవల్లభుండు

35. సీ. కలదు నానాత్వ మేకత్వమాత్మునకు న
విద్యయు విద్య నావిందు నదియు
నదియును నెఱిఁగింపు మక్షరక్షరభేద
మీవు సెప్పితి బుద్ధి యెంతయేని
నస్థిరగాన యయ్యవబోధమును మాసె
సాంఖ్యయోగంబుల చందనములును
దెలియంగఁ జెప్పఁగావలయు నాకనుడు న
మ్మని యిట్టులనియె నమ్మనుజపతికి
తే. యోగమనఁగను ధ్యానంబు రాగహిత
యదియు వినుము ప్రాణాయామ మనఁగ నొకటి
మనసునేకాగ్రతావృత్తి యనఁగ నొకఁడు
పరఁగు సగుణత్వనిర్గుణభావగతుల.

---

32 1. యలింగ - కొన్నిప్రతులు. 2. వెల్ల జూడగన్ - శ. ష. కొన్నిప్రతులు.

36. వ. తదనుష్ఠానప్రకారంబు సెప్పెద.

37. క. మలమూత్రంబులకాలం
బుల భుక్తికనంతరమున భూవరయోగం
[1]బలవఱుచు రెండుమార్గం
బులును నిషిద్ధంబు లంద్రు పూర్వాచార్యుల్.

38. సీ. కొంచెపుటశనంబు గొనుచు సంగంబులఁ
బాసి యింద్రియములపజ్జఁ జనమి
శబ్దాదియైన విషయజాత మంతరం
గంబున సందడిగాక యుండ
సద్బుద్ధి దృఢమగుసాధనంబుగఁ గొని
మరలిచి [1]యాత్మన మనసు నిలిపి
యపగతసంకల్పుఁడై యుపలస్థాణు
భంగికస్థితిఁ బనుపడి దివంబు
తే. రాత్రియును యోగసేవానురతి నివాత
దీపమునుబోలె వెలుఁగునాత్మీయమూర్తిఁ
గనుచు నెడనెడ నుప[2]రమకాలములు స
నంగ వర్తించి యోగి యానంద మొందు.

39. వ. ఇది యోగప్రకారంబు సాఖ్యంబు తెఱం గెఱింగించెద.

40. తే. ప్రకృతివాదు లవ్యక్తంబు ప్రకృతి యంద్రు
ప్రసవధర్మణియైన యాప్రకృతి దన్ను
బుద్ధ్యహంకారములుఁ బంచభూతములును
విషయములు నింద్రియములుఁ గా విస్తరించు.

41. వ. పురుషునివలన నివి యెల్లనుం గలుగుఁ బురుషుం డింతకు నధిష్ఠాతయై యుండు.

42. క. అనులోమంబున సృష్టియు
జనవర ప్రతిలోమవృత్తిసంహారముఁ గ

---

37. 1. బలవడదు - అ. ఆ. వీ. పెక్కుపతులు.

38. 1. యాతనిమనసు నిల్పి - బ. 2. శమకాలంబులు - అ. ఆ. గ. స.

ల్గును జననప్రళయంబులఁ
దనకు బహుత్వంబు నేకతయు శోభిల్లున్.

43. వ. క్షేత్రంబన నవ్యక్తంబనం బ్రకృతియనం బ్రధానం బనం బరగు తత్త్వం బొక్కటియ దానిన సత్త్వంబు నంద్రు జీవుం డాక్షేత్రంబు నెఱింగెడి వాఁడు గావున క్షేత్రజ్ఞుఁడును నవ్యక్తపురంబున [1]వసియించుటం జేసి పురుషుండు నన వెలుంగు క్షేత్రక్షేత్రజ్ఞులు వేఱగుట ప్రస్ఫుటం బవ్యక్తంబు జ్ఞానంబు పురుషుండు జ్ఞేయుండు ప్రకృతి సగుణాత్మకపురుషుండు నిర్గుణుం డిది సాంఖ్యప్రకారం బిట్లు పరిసంఖ్యానరూపంబునఁ జతుర్వింశతి తత్త్వంబుల నేర్పరించి పురుషుండు దన్నుఁ దాన చూడం గైవల్యంబు సిద్ధించు నిట్టిది యపునరావృత్తిపదంబు తత్త్వసమూహం బప్రబుద్ధం బదిక్షరంబు పంచవింశతి తత్త్వవిశిష్టుం డగుపురుషుండు ప్రబుద్ధుం డక్షరం బనం బరగు నిత్తెఱం గెఱింగినవా రెల్ల వలనను నిర్భయులు భూవర యోగంబును సాంఖ్యంబును నక్షరంబును జెప్పితి విద్యావిద్యలు సెప్పెద నాకర్ణింపుము.

—: విద్యా విద్యల ప్రకార నిరూపణము :—

సం. 12 - 295 - 1

44. ఆ. విద్య యనఁగఁ బంచవింశతితమతత్త్వ
మైనయక్షరంబు మానవేంద్ర
విను మవిద్యనాఁగఁజనుఁ బ్రధానము దేట
పఱిచెదను విశేషభంగులెల్ల.

45. వ. కర్మేంద్రియంబులకు బుద్ధీంద్రియంబు విద్య బుద్ధీంద్రియంబులకు మనస్సును మనస్సునకు భూతపంచకంబును భూతపంచకంబునకు నహంకారమును నహంకారంబునకు బుద్ధియు బుద్ధికి నవ్యక్తంబును నవ్యక్తంబునకుం బంచ వింశతితమతత్త్వంబును విద్యలని చెప్పి వెండియు నమ్మునివరుం డిట్లనియె.

46. తే. క్షరము నక్షరమును ననఁగలుగు రెంటి
నేర్పఱిచి మున్ను సెప్పితి నింకనొకటి

---

43. 1. వసయనించుటంజేసి - పెక్కుప్రతులు.

సెప్పఁగలదు సమగ్రవిశేషకలిత
మహితుండవై విను విదేహాధినాథ.

47. సీ. జీవుండుఁ బ్రకృతియు భూవర యక్షర
క్షరము లీరెంటిని క్షరములనియు
నార్యులు సెప్పుదు రక్షరంబులునందు
రాద్యంతరహితంబు లగుట యీశ్వ
రత్త్వంబుగల్గుట తత్త్వాదికములనఁ
జనుట రెంటికి సదృశంబు సూవె
ప్రకృతిగుణంబులై పరగెడుమహదహం
కారాదికంబులఁ గలసినపుడు

ఆ. క్షర మనంగవచ్చుఁ బురుషుని బ్రకృతిఁ దా
నని తలంచుఁ గాన యదియుఁ బురుషుఁ
బొంద గుణవికారములు లేమి నిర్గుణ
మక్షరం బనంగ నగును దాని.

48. వ. ఎప్పుడు పురుషుండు ప్రబద్ధుం డయ్యె నప్పు డతండు.

49. ఆ. ఇంతకాలమేని యెఱుఁగక సంగాభి
భూతయగుచు నప్రబోధకలిత
యైనయట్టిప్రకృతి యేనంటి నిస్సంగ
బోధమహిమ గానఁ బోలదయ్యె.

50. క. ప్రకృతికి నాకును నుదకము
నకు మత్స్యంబునకుఁ బోలె నైసర్గికమై
ప్రకటం బైనది వేర్పా
టకట యహంకారవశత నది యేనంటన్.

51. క. ప్రకృతి గుణంబులఁగొని బహు
వికృతరూపముల నట్లు వెట్టిగొలిపె నే
నకలంకుండ నరూపుఁడఁ
బ్రకృతి దొఱఁగి నిలిచెదను నిరంజనమహిమన్.

52. తే. ప్రకృతి సేసెనె యీయపరాధ మరయ
నాయదియకాక వేఱొకండే యసంగ
కలితుఁడగునేను దానితోఁ గలయనేల
కలిగె బహురూపములు [1]దానఁ గాదె నాకు.

53. క. మమతంగాదె బహుజ
న్మములయ్యెడు దీని విడిచి నానాయోని
భ్రమణం[1]బుం బాసెద న
త్యమలుఁడ నగునాకుఁ బ్రకృతి యాశ్రయమేలా.

54. తే. ఎన్ని రూపులు గొనివచ్చి యెట్లు పొడవు
సూపెనేని[1]యు బ్రకృతినేఁ జూడ మమత
నా నహంకార మనఁగల్గు వానిఁ జేర
నీక త్రోచినఁ బ్రకృతి దానెట్లు దోఁచు.

55. క. నిశ్చేతనయును నెంతయు
దుశ్చేష్టయు నైనప్రకృతి దొఱఁగి సముద్య
న్నిశ్చయవృత్తి నిరామయ
నిశ్చలనిర్మలపదైక [1]నిరుతుఁడ నగుదున్.

56. వ. అని యిట్లు పరమసంభోధనంబునం జేసి క్షరంబగునవ్యక్తంబు దొఱంగిన పంచవింశకుం డక్షరం బనం బరగు నక్షరంబునకుం బరం బైనదానిం బెక్కం డ్రెఱుంగరు సాంఖ్యసూక్ష్మత్వదర్శకులు గాంతురు క్షరాక్షరపరంబు లప్రబుద్ధబుద్ధ్యమానబుద్ధంబులను నిర్దేశంబులు గలిగి యుండుఁ బరతత్త్వ నిర్దేశంబునం బొల్చు షడ్వింశకంబు బుద్ధంబును విమలంబును నప్రమేయంబును సనాతనంబును నై పంచవింశంబును జతుర్వింశంబునుం గనుచు వెలుంగు నని చెప్పి వెండియు.

---

52. 1. దాని కతన నాకు - ఆ. ఇ. ఉ.

53. 1. బుల బాసెద - ఏ. క. ఖ. బ. శ.

54. 1. యుదానినే జూడ - వా. వీ. శ. ష; యుఁబ్రకృతినేఁ జూడ - పెక్కుప్రతులు.

55. 1. నిష్ఠుడ నగుదున్ - ల.

57. క. విను దృశ్యంబు నదృశ్యం
బును నగు జీవపరతత్త్వములు బ్రహ్మాసమా
ఖ్యను నెగడుఁ బ్రకృతి కదిలే
దనఘా యక్షరము తెఱఁగు నభివర్ణింతున్.

58. ఆ. ప్రకృతి దొఱఁగి తన్నుఁ బరికించు జీవుండు
పరము గాంచునపుడు ప్రకృతిసగుణ
తానిరూఢి యడఁగి తన్మయత్వము నొంది
జీవకేవలత్వసిద్ధి యొలయు.

59. క. విను కేవలుఁ డగుజీవుఁడు
దనుఁ బరముంగాఁగఁ జూచి తల్లీనత్వం
బున వెలుఁగు నది నిరామయ
మనంత మగుపదము సూవె యతులవివేకా.

60. క. ఈనెఱి పురుషునకుం గల
నానాత్త్వైకత్వములును నరనాయక శా
స్త్రానూనదృష్టిఁ గనుఁగొనఁ
గానగుఁ దాత్పర్యశుద్ధికలితాత్మునకున్.

61. క. అనఘా మోక్షము తెఱఁ గిది
విను మోక్షణ మిట్లు పంచవింశకునకుఁ గాఁ
గనినది యతండు ప్రకృతిం
దనుఁగాఁ గొని తద్గుణములఁ దగులుట వలనన్.

62. తే. తగులు [1]వాసి షడ్వింశకత్వమునఁ[2]గలయఁ
దనకు మును లేనికేవలత్వమును నిర్మ
ల త్త్వశుచితాస్వతంత్రస త్త్వపరత
లొందుఁ [3]దద్ధర్మ[4]సమవాయ మొలసి యధిప.

63. వ. అని యిట్లు ప్రబోధించి.

---

62. 1. వాసి - ఇ. ఊ. ఉ ఊ; బాచి - శ. 2. గలయు తనకు - కొన్నిప్రతులు.
3. సద్ధర్మ - ఎ. ట. వ. ల. 4. సముదాయ - అ. ట; సదుపాయ - ఎ ఏ. ఒ. ఓ.
ద. బ. ల.

64. క. శివమును బరమబ్రహ్మము
నవికృతియు సనాతనంబు నగు పదమును భూ
ధవ యెఱిఁగించితి నిర్భయుఁ
డవు గమ్మలవఱుపు మిది దృఢంబుగ నాత్మన్.

65. తే. దీని నెఱిఁగించు నపుడు భక్తియును శమము
దమము సంశ్రయమును వేదతత్పరతయుఁ
[1]గలుగఁ జూచి యెఱింగింపు కానివాని
కీకు మావిద్య పాత్రదానైకనిరత.

66. ఆ. అఖిలరత్నపూర్ణయగు వసుంధరయెల్ల
నొసఁగితేని నొసఁగు యోగ్యతాభి
యుక్తి లేనివాని కొసఁగకు మీవిద్య
తగినపాత్రమైనఁ దడయ కిమ్ము.

67. క. అని చెప్పె నియతుఁడై విని
జనకనృపాలుఁడు గృతార్థజన్ముం డయ్యెన్
మను జేంద్రవర్య నీకే
వినిపించితిఁ దదితిహాసవిధ మేర్పడఁగన్.

68. వ. అని పలికి భీష్ముఁడు పాండవాగ్రజున కిట్లనియె.

69. క. ఇది బ్రహ్మవసిష్ఠునకు
న్సదయుండై చెప్పె నతఁడు నారదునకు సం
విదితంబు సేసె నమ్మని
మదాత్మకుం దేటపఱిచె మహనీయకృపన్.

70. క. ఏను వసిష్ఠువచనముల
కానెఱిఁగించితి మనంబు కలఁక విడిచి యీ
జ్ఞానం బలవఱుపుము పర
మానందప్రదము కౌరవాన్వయముఖ్యా.

---

65. 1. గలుగువారల కెఱింగింపు – న. ల. శ. ష.

71. క. ఋరమును నఋరమును ద
త్పరమును నెఱిఁగితి విశోకభయమోహుఁడవై
కురువర యానిశ్శ్రేయస
కరప్రబోధంబు నూఁదు గాఢాదరతన్.

72. వ. అని చెప్పి వెండియు.

73. సీ. వేఁటవేడుక నడవికిఁ జని వసుమంతుఁ
డనువాఁడు జనకుని తనయుఁ డొక్క
చో భృగువంశతేజోవర్ధనుం డగు
నొకమునీశ్వరుఁ జూచి యుచితవృత్తిఁ
జేరి వినమ్రుఁడై చిత్తానువృత్తిమై
నిహపరంబు కెద్ది హితము సెప్ప
వే యన్నఁ గృప నతం డిట్లను భూత[1]హి
తాహితాచరణంబు లధిప సౌఖ్య
ఆ. దుఃఖముల నొనర్చు దుర్వారతృష్ణిత
న్నిరసనంబు మేలు నరులు జుంటి
చవియకాని [2]నెగులుఁ జలి రయంబున నెక్కి
తారు విఱుఁగఁబడుటఁ దలఁప లేరు.

74. క. ధర్మంబుఁ బరిజ్ఞానము
నిర్మలమతి నభ్యసించి నృప యనిశంబున్
ధార్మికసంగతి గలిగినఁ
బేర్మి యుభయలోకముల నభిష్టుత్యమగున్.

75. వ. అని మఱియును.

76. తే. బ్రాహ్మణప్రార్థితములైనపనులు సేయు
మిమ్ము ధనము పాత్రములకు నిచ్చి వగవ
కుందు మక్రోధకామత్వమొలయఁ జేయు
మతికి ధృతి సాలఁ గల్గుము మనుజనాథ.

---

73. 1. హితాచరణం బెక్కుడధిప సౌఖ్య - వీ. స. 2. కొండ చలి - ఓ. ఔ; మీద - ఉ. ఊ. ఎ. ఐ.

77. వ. ధృతిలేమింగాదె మహాభిషాఖ్యుం డగునృపముఖ్యుండు త్రివిష్టపంబుననుండి విభ్రష్టుండయ్యె ధృత్యాలంబనంబునంగదా యయాతి యాపద నిస్తరించె.

78. క. అనిన విని యానృపతి య
మ్మునివచనము లూఁది కామమునకుం గ్రోధం
బునకుం దొలఁగించి తనదు
మనము ధృతికి ధర్మమునకు [1]మరుగంజేసెన్.

79. వ. ఆనిచెప్పినం బ్రియంబంది మందాకినీనందనుతో ధర్మనందనుండు ధర్మాధర్మ [1]వియుక్తంబును సర్వసంశయవిముక్తంబును జన్మమృత్యురహితంబును నిత్యంబును శుచియును శివంబును నవ్యయంబును బరంబును[2]ననాయాసం బును నగునట్టిదాని నెఱింగింపవే యని ప్రార్థించిన నతండు యాజ్ఞవల్క్య జనకసంవాదం బితిహాసరూపంబునం బ్రవర్తిల్లు నది వినిన భవదభ్యర్థితంబై న యర్థంబు ప్రతిభాసించు మఱియు వలయునవి యెఱుంగనగుం జెప్పెదనని పలికి యతని కిట్లనియె.

-: యాజ్ఞవల్క్య జనకరాజ సంవాద ప్రకారము :-

సం. 1[2] - 288 - 3.

80. ఆ. వినుము సకలలోకవిశ్రుతవిజ్ఞాన
ఘనుని యాజ్ఞవల్క్యుఁ డనుమునీంద్రు
వినయ మొప్పఁ గాంచి వినతుఁడై మిథిలేశుఁ
డైన జనకనృపతి యతనితోడ.

81. వ. ఇంద్రియంబులు నవ్యక్తంబును బ్రహ్మంబును బరంబును భూతసర్గప్రళయం బులును దత్కాలసంఖ్యలును దేటపఱచి భవదీయదయాళుత్వంబు నెఱపవే యనిన నమ్మునివరుం డమ్మహీవరున కిట్లనియె.

82. సీ. అధిప సర్గముఁ బ్రళయంబు నవ్యక్తంబు
దానొనరించుఁ దాత్కాలసంఖ్య
విను కల్పములు పదిదినమున కంతియు
రజనికాలంబు సర్గంబు పగలు

---

78. 1. మరగం జేసెన్ - వీ.

79. 1. నియుక్తంబును ట. ల. శ. 2. ననామయంబును - ఈ. ఒ. ఓ. ఖ. ఘ. వ. ల. ల.

సేయు రేప్రళయంబు సెల్లించుఁ దొలుతన
శేషభూతములకు జీవనముగ
నోషధికల్పన మొనరించు దానికై
హైరణ్యమైన మహాండమున వి
తే. ధాతఁ బుట్టించు నతఁడు భూతముల నెల్ల
జనన మొందించు భూమ్యాది సారభూత
గంధముఖ్యగుణోత్కరగ్రాహకములు
శ్రోత్రముఖములు దత్స్వామి సూవె మనసు.

83. వ. అది యెట్లంటేని.

84. క. వినుటకును గనుటకును సా
దనములైన చెవియుఁ గన్నుఁ దనతన యంతఁ
వినుం గానను నేర్చునె
మనఃప్రభావమునఁ గాక మనుజాధీశా.

85. తే. ఇంద్రియములెల్ల నట్టివ యెలసియొందు
వలన మనసన్నఁ దమతమ వర్తనముల
నిరుడ నేరమి దెల్లంబు నృపవరేణ్య
యిట్టు లగు టజ్ఞులకునైన నెఱుఁగ వచ్చు.

86. తే. మనసుచేతివ యింద్రియమహిమలెల్ల
నుపరతంబైన మనసుతో నుడిగి మడఁగు
నింద్రియములు పరమ మొందెనేని దాన
మనసు మగుడదు విషయతృష్ణన చరించు.

87. క. కావున నింద్రియచేష్టల
నేవలనికిఁ బోవ నీమి యింతకు ముఖ్యం
బై వడిగొను మనసు దిగువఁ
గావలయును మగుడ దీనిఁ గనుఁగొను మనఘా.

88. వ. ప్రళయప్రకారంబు వినుము రాత్రి యగుటయు నవ్యక్తం బహంకృతి పురుషు బోధించిన నతండు పంచ్రెండుమూర్తులు గైకొని రశ్మిజాలంబుల జరాయుజప్రభృతినర్వభూతంబులను రూపుమాపినం గూర్మపృష్ఠంబు

నుంబోని పృథివి జలమయం బగుజలంబు లోకంబులెల్లం దమమయంబ కాఁ
బేర్చి తన్నుం గాలాగ్ని మడియింపం గుదియుఁ బ్రజ్జ్వలజ్జ్వాలాభీలం
బగునయ్యనలం బనిలంబుచేతం జెడు నెందుకుం దానయై పరగు నమ్మహా
బలు నాసంబు మ్రింగు నతివితతం బగు నవ్వియత్తత్త్వంబు మనంబు
గ్రసియించు మనంబు నయ్యహంకారాధిష్ఠితపురుషుండు గబళించు నయ్య
హంకృతి నవ్యక్తంబు లోఁగొను నిట్లు రేయివోయిన నెప్పటివిధంబు
ప్రవర్తిల్లు.

89. క. ప్రీతిగ నధ్యాత్మము నధి
భూతము నధిదైవతంబు భూవరసంప్ర
ద్యోతితములుగాఁ జెప్పెద
నా తెఱఁగు ప్రబోధకారియగు నూహింపన్.

—: అధ్యాత్మాధి భూతాధి దైవత ప్రకారము :—

సం. 12 - 201 - 1

90. సీ. పాదపాయూపస్థపాణివాక్కులు విను
మధ్యాత్మములు దత్క్రమానుయుక్తి
గంతవ్యమును నిసర్గంబు నానందంబుఁ
గర్తవ్యవక్తవ్యకములు నయ్యె
నధిభూతములు వాని కధిదైవములు వరు
సన విష్ణుమిత్రప్రజాపతులును
శక్రపావకులును జక్షువు జిహ్వయు
ఘ్రాణంబుఁ ద్వక్కు శ్రోత్రంబుఁ జూవె
తే. యనఘ యధ్యాత్మములు రూపమును రసంబుఁ
జాలుపడ గంధసంస్పర్శశబ్దములును
దదధిభూతంబు లధిదైవతములు సూర్య
జల మహీ వాయు దిశ లంద్రు శాస్త్రవిదులు.

91. క. మన మధ్యాత్మము దానికి
ననఘా మంతవ్యమందు రధిభూతము చం

ద్రుని నధిదైవతముగ బుధ
జనములు సెప్పుదురు శ్రుతివచఃప్రతిపత్తిన్.

92. తే. బుద్ధి యధ్యాత్మమనఁ జను భూతవర్గ
దాని కధిభూత మంద్రు బోద్ధవ్యమైన
దానిఁ బొల్చు తదీయాధిదైవతంబు
వినుము క్షేత్రజ్ఞుఁడని చెప్పు వేదచయము.

93. క. ఆరయ నధ్యాత్మనుహం
కారం బధిభూతనామకం బభిమానం
బారూఢయశఃపరమో
దారా[1]రుద్రుఁ డధిదైవతం బన నెగడున్.

94. తే. ధరణినల్లభ చిత్తమధ్యాత్మ మనఁగఁ
బరగుఁ [1]జేత యితవ్యంబు భావితాత్మ
లైన మహనీయు లధిభూతమంద్రు బ్రహ్మ
మంచితాధిదైవత మను నాగమములు.

95. వ. అని చెప్పి ప్రకృతిపురుషప్రకారంబులు వినుట మనోనిర్వికారత్వకారణం
బగు ననుపలుకు వలికి యిట్లనియె.

96. క. ప్రకృతి దనయిచ్చఁ గ్రీడా
ర్థకముగ సత్త్వాదిగుణవితానము నానా
వికృతులఁ బొందింప నసం
ఖ్యకవిధమై పరగు చుండునది మనుజేంద్రా.

97. క. దీపమున ననేకములగు
దీపములు పరంపరానుదీప్తాకృతులై
వ్యాపించు చందమున గుణ
రూపంబులఁ [1]బరపుఁ బ్రకృతి రోషవిదూరా.

---

93. 1. బుద్ధి యధిదైవత - ప. పి; "విరించో శ్రాధి దైవతమ్" పి. పి. యస్. శాస్త్రి. ప్రతి. 13 - 296 - 12.

94. 1. చైతన్యమగుదాని - బ. ల; చేతవిత్యంబు - శ. ష.

97. 1. బరగు - పి. శ ష.

98. సీ. సత్త్వగుణంబులు సంతోషమానంద
మారోగ్య మక్రోధ మార్జవంబు
శుద్ధిప్ర[1]కాశత సుస్థిరత్వ మహింస
నిర్మలశ్రద్ధ వినీతిలజ్జ
సత్యంబు శౌచంబు సమత యాచారంబ
కార్పణ్య వైశున్య కామవృత్తి
విను రజోగుణములు విగ్రహదర్పాభి
మాన కామ క్రోధ మత్సరములు
ఆ. కరుణలేమి భోగకాంక్ష యహంకార
ముమ్మలిక తమోగుణమ్ము లప్ర
కాశ మోహ బహుతరాశన వాద ప్ర
మాద [2]మౌర్ఖ్యమరణ[3]ఖేదనములు.

99. క. ప్రకృతికిని గుణములం గొని
యకలంకుండైన యంతరాత్ముని వేవే
ర్వికృతులఁ బొందించుట పా
యక కలుగుం దత్స్వభావ మది యరయంగన్.

100. క. పురుషుఁడు చైతన్యాత్ముఁడు
నరనాయక ప్రకృతి చేతనారహితజగ
ద్ధురఁ బురుషునివెలుఁగునఁ దా
ధరియించుం బురుషుఁ దిగుచుఁ దనమెయిఁ దిరుగన్.

101. ఉ. సత్త్వరజస్తమోగుణ వశస్థితిఁ గేవలపుణ్యమిశ్రకా
రిత్వ విరుద్ధకర్మములఁ బ్రేరితమైకను నూర్ధ్వలోకసే
వి త్త్వము మానుషత్త్వపదవీకలనంబును రౌరవంబు నా
తత్త్వము తన్నెఱుంగమి ప్రధానముచేఁతల నావహిల్లినన్.

102. క. తను నెఱిఁగిన నవ్యక్తము
[1]చనవునఁ బోఁ డాత్ముఁ డజరశాశ్వతవిగతాం

---

98. 1. కారత – ఒ. ఓ శ. 2. మేధ్య, మాంద్య – అని పాఠములు 3. ఖేదములును – శ. ష. పెక్కుప్రతులు.

102. 1. చనవుల – కొన్నిప్రతులు.

జన విమ లాచ్యుతపదముం
గని యక్షరుఁడగు నిజప్రకాశస్థిరతన్.

103. వ. అనిన విని జనకపతి యమ్మునిపతితో ననాదినిధనంబులు నమూర్తంబులు నచలంబులు నగ్రాహ్యంబులు నగుపురుషప్రకృతితత్త్వంబులయం దొక్కటి సచేతనంబై యుండఁ దక్కినయది చేతనారహితం బగుటకుం గతంబేమి యెఱింగింపవే యనుటయు నతం డతని కిట్లనియె.

104. క. సగుణం బగుణం బగునే
యగుణము సగుణమగు నెట్టు లవ్యక్తము ని
త్యగుణసమవేతమై జడ
త గలిగి యుండంగఁ బురుషధర్మము గలదే.

105. క. పురుషుని కలరూ పెఱిఁగెడు
పరిబోధము లేకయుండుఁ బ్రకృతికిఁ బ్రకృతిం
బురుషుఁ డెఱుంగును దనకుం
బరంబు లేదనియుఁ గను శుభస్థిరదృష్టిన్.

106. క. కావునఁ బ్రకృతి యచేతన
భూవల్లభచేతనుండు పురుషుఁడు సమ్య
గ్భావన యలవడిన మునీం
ద్రావలి యిమ్మెయి సునిశ్చయంబుగఁ బలుకున్.

107. వ. అని వెండియు.

108. ఆ. తాను బ్రకృతిఁ బ్రకృతి తనయందు నిల్చు ని
ల్చినను దాన వికృతిఁ జెందకుండుఁ
బురుషుఁ డుదకమత్స్యముల యుదుంబర మశ
కముల సంగమంబు కరణి గలుగ.

109. ఆ. జలముఁ గదిసి[1]యుండ జలముచే నార్ద్రంబు
గాక యుండునట్టి కమలదళము

---

109. 1 యుండి - పెక్కుప్రతులు.

భంగి నంతరాత్మ ప్రకృతిఁ బొందియును ద.
ద్వికృతిఁ బొందకుండు వీతదోష.

110. వ. ఇది సాంఖ్యానుభావంబు యోగంబు తెఱం గెఱింగించెద.

111. క. విను సాంఖ్యసమజ్ఞానం
బును యోగసమానబలము భూవర లేవెం
దును నవి రెండును వేఱుగఁ
గనుఁ బాలిశుఁ డొక్క తెరువ[1]కానేఁ గందున్.

112. క. జననాథ మనోధారణ
యును బ్రాణాయామవిధియు నుపయోగ్యములై
చను నిర్గుణమును సగుణం
బును ననఁగా రెండుతంత్రములు యోగమునన్.

113. క. ప్రాణాయామము గ్రమమునఁ
బ్రాణోత్పీడనము గానిభంగి నడుపుచున్
ఘోణాగ్రస్థితి విషయ
శ్రేణి దొఱఁగి యుండి యోగసిద్ధతఁ బడయున్.

114. వ. ఎట్లంటేని.

115. తే. కరము నియతుఁడై కొంతేసికాలముల శ
రీరధర్మావిరోధిగా రేయుఁ బగలుఁ
బ్రాణసంయమనము నడపంగవలయు
దాన చిత్తంబు దనువు శుద్ధత వహించు.

116. వ. అది [1]సిద్ధత్వసంపదకు మూలం బిది సగుణతంత్రంబు తెఱఁగు నిర్గుణతంత్ర ప్రకారం బెఱింగించెద.

117. తే. ఇంద్రియంబులు మనమునం దివురఁ జేసి
మనసుఁ దిగిచి యహంకారమున నడంచి

---

111. 1. కాననవి నెగడున్ - న. బ. వీ. శ. ష. కొన్నిప్రతులు.

116. 1. శుద్ధత్వ - ఔ. ఘ. ట. డ. స

బుద్ధిలోన నహంకృతిఁ బుచ్చి బుద్ధి
ప్రకృతిఁ గలఁపఁ దద్ధ్యానపరత గలుగు.

118. క. ధ్యానైకతత్పరాత్ముఁడు
గానఁ బడయు నజరు నిర్వికల్పు విమలు ని
త్యానందసత్యశుద్ధ
జ్ఞానమయుం బరము నచలు శాశ్వతుని శివున్.

119. చ. ఉదితసమగ్రబోధుఁ డగు యోగికి నిశ్చలదీపరూపసం
పద సుఖసుప్తుభంగి ఘనపంక్తులు లేనివియత్తలంబు నొ
ప్పిద మొదవుం దరంగములపెల్లునఁ దాఁ జలితంబు గానివా
ర్ధిదళ నతం డకంపుఁ డగు ధీపరివృత్తులు గల్గె నేనియున్.

120. క. భేరీశంఖాదిక నా
నారవములు వొడమెనేని నాతఁడు దానం
గారింపఁబడఁడు వీత వి
కారస్థితిఁ బొలిచి యుండు గగనము భంగిన్.

121. క. తేనియకుండఁ గొనుచు శో
పానము లేమఱుట లేక ప్రాఁకినక్రియ నా
త్మానందరసం బొక కణ
మైనఁ జిలుక నీక తుదికి నాతం డెక్కున్.

122. క. అనఘ యిది యోగపథమిం
దనలసుఁడై చనఁగఁ జాలు నతఁడు కృతార్థుం
డనితరసులభపదప్రా
ప్తినిరూఢుఁ డనామయుం [1]డభిష్టుతుఁ డెందున్.

123. వ. అని యుపదేశించి వెండియు.

124. సీ. నరనాథ యుత్క్రమణప్రదేశంబులు
పాదజంఘాజాను పాయు గుహ్య

---

122. 1. డధిష్ఠితుడెందున్ - శ; డభీప్సితుడెందున్ - గ. ఖ.

ములు నూరుపార్శ్వనాథులు బహువక్షోగ
ళాననశ్రోత్రనాసాంబకములు
భ్రూఫాలమస్తకంబులు నోలి విష్ణుండు
వసుసాధ్యమిత్రులు వసుధయును బ్ర
జాపతి మరుదిందు సంక్రందనస్థాణు
లును నరుం డనుమహామునియు విశ్వ
తే. దేవదిగ్గంధవహులును బావకుండు
నశ్వీపితృశతానందులు నందు వెలుఁగు
చుంద్రు హృన్మయపవనక్రమోత్క్రమముల
నొందు నద్దైవతంబుల యోగివరుఁడు.

-: యాజ్ఞవల్క్యుఁడు జనకునితో మరణసూచకంబులఁ జెప్పుట :-

సం. 12 - 205 - 7

125. వ. అని చెప్పి మఱియు నిట్లను నరిష్టంబుల తెఱం గెఱుంగవలయుం గావున నెఱింగించెద నాకర్ణింపుము.

126. సీ. ధ్రువమండలమున నరుంధతిఁ గనుశక్తి
గంటికిఁ గలుగంగఁ గానకున్న
ముక్కున వలపటఁ జెక్క వాసినయట్లు
దోఁచినఁ బూర్ణచంద్రుండు మలినుఁ
డై కానవచ్చిన నాయువు సంవత్స
రంబునఁ గడచను రాజముఖ్య
కాంతి దొల్లిటియట్లు గాక యంతకు నెక్కు
డైనను గడుఁ జెడ్డ నట్లు ప్రజ్ఞ
తే. క్రొత్తగాఁ బెద్దయైనను గొంచెమైనను
నాఱునెలల మరణదశ యగుట గలుగు
నిందుమండలమున రవి యందు నడుమఁ
దెఱపి గాంచినఁ దెగు నేడుదివసములకు.

127. క. విను గుడిలోనున్న సమయ
మున సురభిద్రవ్యములను బొల వల్చుట గ

ల్గిన నాఱుదివసములఁ గ
ల్గును మృత్యుసమాగమంబు గుణరత్ననిధీ.

128. తే. ముక్కు వ్రాలుట కర్ణముల్ మ్రొగ్గఁబడుట
రదన వైవర్ణ్య మఱి విరాగభావ
మంగమతికృష్ణ మగుటుల్ల మడరఁ జెడుట
సూచకములు సద్యోమృత్యుగోచరతకు.

129. తే. కారణములేక దాపలికను ద్రవించు
నెత్తి చక్కటి ధూమంబు నెగయు నపుడ
మరణదశ యావహిల్లెడు మానవునకు
జనకనృప యిని బ్రహ్మ సెప్పిన విధములు.

130. క. విను యోగివరు డరిష్టము
కనుఁగొని యనిశమును యోగగతియుతసాంఖ్యం
బనపాయత నడుపుచు నా
త్మునిఁ బరముం జేర్చి కాలముం గబళించున్.

131. వ. ఇవ్విధమున నతండు.

132. ఆ. కాలకబళనై కళీలుఁడై మృత్యువు
గెలిచి శాశ్వతము నచలము శివము
నచ్యుతము ననామయము నమృతము నవ్య
యంబు నగుపదంబు నందు నిలుచు.

133. వ. అని పలికి యాజ్ఞవల్క్యమునీశ్వరుండు జనకజనేశ్వరుతోఁ బరంబు దేటపఱుపు
మని నీవడిగి తాప్రశ్నంబు సూక్ష్మం బుత్తరం బవహితుండ వయి విన్నుమని
యిట్లనియె.

134. సీ. మహనీయతపమున మార్తాండు నాకుఁ బ్ర
సన్నుఁగాఁ జేసితి సదయ[1]దృష్టి
ననుఁ జూచి యద్దేవుఁ డనఘ వరంబు నీ
కిచ్చెద నీకోర్కి యెద్ది సెప్పు

134. 1. వృత్తి - ఔ. డ.

మనవుఁడు బ్రణతుండనై [2]యజుస్సంప్రాప్తి
గోరెద ననిన నవ్వారిజాప్తుఁ
డట్లేని వాగ్దేవి నావహించెద వివ్వ
తంబుగాఁ జేయు మాస్యంబు విప్రు
తే. యనియె నవ్వచనము విని యానన మ్ము
సంతసమున విచ్చితి సరస్వతియు నాదు
తనువుఁ జొచ్చెఁ బదంపడి దాహమొంది
తన్ను నెఱుఁగక వెగడొందు నన్ను నినుఁడు.

135. క. కనుఁగొని యించుకసేపునఁ
దనువడు నని పలికెఁ బిదపఁ దనువడుటయునుం
[1]బనుపడియె నప్పుడద్దే
వుని వదనాబ్జమున నాచెవుల కింపారన్.

136. క. భూసురవర వేదము ప్రతి
భాసిల్లుచు సంతతప్రపత్తి గలుగు ను
ల్లాసంబు బుద్ధినొందు స
మాసన్నంబులగు సాంఖ్యమతయోగంబుల్.

137. ఆ. యోగసాంఖ్యసిద్ధి నొందు నిష్టావాప్తి
సనుము సమ్మదమున ననుమృదూక్తు
లుద్భవించె మోద ముత్కటమయ్యె నా
కమృతవృష్టిఁ దోఁగినట్టు లైతి.

138. వ. తదనంతరంబ యద్దేవుం డస్తాచలంబువలని కరిగె నేనుం బరమానందకందళిత మనస్కుండ నగుచు మందిరంబున కేతెంచి సరస్వతిం దలంచు చున్నంత.

139. క. వినుము వినుతస్వరవ్యం
జనభూషిత యగ్రభాగ సంస్ఫురదోంకా
ర నితాంతహృద్యమధుగ
ర్భనిజాకృతి విశదముగ సరస్వతి దోఁచెన్.

---

2. యోగ సంప్రాప్తి - అ. శ. ష.

135. 1. వినబడియె - ఈ. ఔ. ఖ. ప. బ. ల. వీ. శ. ష. స.

-: విశ్వావసునకు యాజ్ఞవల్క్యుఁ డుపదేశించిన తత్త్వప్రకారము :-

సం. 12 - 306 - 30

140. వ. తోఁచిన నత్యంతభక్తిం బ్రపత్తిసేసి సూర్యప్రసాదలబ్ధయుఁ బంచదశశాఖా సమన్వితయు నిఖిలోత్తరసంహితయు నగునయ్యజుర్వచోమూర్తి ధరియించి శిష్యులం బరిగ్రహించి వారల నధ్యయనంబు సేయించుచు నివ్వాజ్మయ బ్రహ్మంబునందు వేదితవ్యం బెయ్యదియో యని విచారింప విరోచను మహానుభావంబునం జేసి యోగసాంఖ్య రూపోపాయప్రకారంబు దోఁచెఁ బదంపడి తదుపేయంబగు వేదవేద్యంబును నద్దేవుని కరుణావిశేషంబునం బ్రతిభాసించెఁ గొండొకకాలంబునకు విశ్వావసుం డను గంధర్వేశ్వరుండు నాకడకుం జనుదెంచి తన్నెఱింగించి యేనుజేయు నతిథిపూజనం బత్యాద రంబున గైకొని విశ్వావిశ్వంబులు మిత్రావరుణులు జ్ఞానజ్ఞేయంబులుఁ దపోతపంబులు సూర్యాతిసూర్యులు విద్యావిద్యలు వేద్యావేద్యంబులుం జలాచలంబులు ననునవి [1]వేదోదితంబులు వానిం దేటపఱుపవే యని యడిగిన నవహితుండవై వినుమని పలికి విశ్వంబు భూతభవ్య [2]భవత్కరం బగు [3]నవ్యక్తం బవ్యక్తనామప్రకృతియ విశ్వంబు నిర్గుణుండగు పురుషుండు మిత్రావరుణులు పురుషప్రకృతులు జ్ఞానజ్ఞేయంబులుఁ దపోతపంబులు సూర్యాతిసూర్యులును బ్రకృతిపురుషుల కానెఱుంగుము విద్యావిద్యా వేద్యావేద్యచలాచలంబు లను శబ్దంబులు వరుసం బురుషునకుం బ్రకృతికిని వాచకంబు లని చెప్పి వెండియు నిట్లనియె.

141. ఆ. అజముల ప్రణంబు లక్షయంబు లతీంద్రి
యములు ప్రకృతిపురుషులనఁగఁ బరగు
రెండుతత్త్వములు నఖండరూపతఁ బొంది
నపుడు ప్రకృతిపురుషు నట్లకాన.

142. వ. అని తెలిపి మఱియును.

143. క. విను వేదవేద్యము నెఱుం
గని యాతని వేదపాఠకలనంబు సుధీ

---

140. 1. వేదచోదితంబు - శ. ప; వేదోక్తంబులు - కొన్నిప్రతులు. 2. భయంకరమగు - వీ. స. 3. నవ్యక్త నామ ప్రకృతి విశ్వంబు - .

ధన వేదభారవహనం
బనఁ జను నింతియ నిరర్థకాయాసంబై.

144. ఆ. ఉరము నఉరంబుఁ గానంగ బోలు వే
దార్థచింతనమున నమ్మిథునము
నందుఁ బూర్వ[1]మురివి యపరంబు సేపట్టి
నిలువ వలయు నధికనిష్ఠ గలిగి.

145 తే. అక్షరం బగుపంచవింశాఖ్యతత్త్వ
తత్పరత నున్నఁ గేవలత్వము ఘటిల్లు
వినుము కేవలత్వమున షడ్వింశదర్శ
నంబు పురుషున కొదవి తన్మయత గలుగు.

146. క. పురుషుని నవ్యక్తము రెం
డురూపులుగఁ జూచుటొప్పెడు తెఱం గతఁడుం
బురుషోత్తముండు నరయఁగ
నిరువురుగా రతఁ డయాతఁ డిది నిజము సుమీ.

147. క. పురుషోత్తమషడ్వింశక
పరమేశ్వరనామకములు పరగును విను మా
పరమునకు నదియ నిష్కళ
నిరంజనానంద బోధనిత్యం బనఘా.

148. వ. అని చెప్పిన విని విశ్వావసుండు పంచవింశకతత్త్వంబునకుం బరంబు గలుగుటయు నది రూపింప నేకంబగుటయు నారద జైగీషవ్య దేవల కపిలశుక [1]సుమంతపైలాదులైన పరమమునుల గోష్ఠివిశేషంబుల విందు వినినను నిస్సంశయంబగు బోధం[2]బుదితంబు గామి నిన్నాశ్రయించితి నీవు సంయమి లోక సురలోక బ్రహ్మలోక ప్రఖ్యాత ప్రజ్ఞాన సంభావనీయుండవు మదీయ సందేహాపనయంబు సేయవే యనుటయు నారదాయత్తచిత్తుండనై.

149. క. మునిగోష్ఠివలని కొఱంతయె
విను భవదీయాంతరంగవృత్తి కలుషమై

---

144. 1. ముడిగి, ముడిపి, ముఁలివి – అని పాఠములు.

148. 1. గౌతమ పులస్త్యాదులైన – వీ. 2. బువిదితంబు – కొన్నిపతులు.

నను సంశయాత్మునింగా
నొనరించుచు నున్న యది సముజ్జ్వలతేజా.

150. వ. ప్రసన్నైకాగ్రచిత్తుండ వై యాకర్ణింపు మని యిట్లంటి.

151. క. పురుషున కవ్యక్తపరి
స్ఫురణ శబలవృత్తి గలుగఁ బోయిన నతనిం
బురుషోత్తముఁ డనరు జనన
మరణాదివికారయుక్తి మాటయి యజ్ఞుల్.

152. వ. అని వెండియు.

153. తే. ప్రకృతి పురుషునిఁ గానదు ప్రకృతిఁ గనుచు
నునికిఁ బురుషుండు పరమునిఁ గనుటలేక
యుండుఁ గనుఁ దద్ద్వయముఁ బరముండు పరమ
వీక్షణము పురుషున కగువెరవు వినుము.

154. క. స్నేహసహవాసములు స
మ్మోహము దలకొలుపఁ గాలమున మునుఁగుచు గా
ఢాహంకారమమత్వము
లీహఁ బెనుపఁ బ్రకృతిఁ బురుషుఁ డేనను చుండున్.

155. క. అది లెస్సగ విడిచి ప్రకృతి
కుదకనిభాకలనమును ఝషోపమ దనకుం
బదిలుఁ డయి చూడనేర్చిన
విదితంబగు దానితోడివేర్పా టనఘా.

156. ఆ. ప్రకృతి దొఱఁగి తన్నుఁ బన్నుగాఁ జూచువి
వేకదృఢతఁ బంచవింశకుండు
సంగరహితమైన షడ్వింశపదము ని
స్సంశయముగఁ గాంచు వంశవర్య.

157. క. జననజరామృత్యుభయం
బున యోగసమేతసాంఖ్యముం దిరముగ నూఁ

దినయతులు [1]నిర్మమత్వం
బునఁ బడయుదు ర[2]ప్పరంబు పొం దచలముగన్.

158. వ. అపునరావృత్తిపదంబగు నప్పదంబు సూవె పరంబని చెప్పి వెండియు.

159. క. నెట్టన చూడమి నయ్యెడు
నట్టిది యొకచూపునం బరానందంబున్
గట్టిగఁ జేయఁగ వికృతులు
పుట్టక పురుషుండు తత్ప్రబోధాత్ముఁ డగున్.

160. క. పురుషోత్తముండు బురుషుఁడు
నిరువు రగుట గలదు గలిగె నేనియుఁ బురుషుం
బురుషోత్తమునందుఁ గలపు
వెరవున నేకత్వమహిమ విజ్ఞాతమగున్.

161. క. ఇది విజ్ఞానము కృత్యము
తుది విజ్ఞానాత్ముఁడు నగు దుర్లభము ప్రశాం
తి దశాహీనాత్ముల క
ప్పదమది మోక్షంబు మమత వాసినఁ గల్గున్.

162 వ. అని యుపదేశించిన విని విశ్వావసుండు ప్రమోదంబు నొంది పథ్యంబును హితంబును దథ్యంబును నగు తెఱం గనుగ్రహించితి భవదీయప్రసాదంబునం గలంకదేఱి నిర్మలుండ నయితి నని పలికి సభక్తికంబుగా బ్రదక్షిణంబును ప్రణామంబునుం జేసి నిజస్థానంబున కరిగె నని చెప్పి యాజ్ఞవల్క్యముని నాథుండు జనకజననాథుతో వెండియు నిట్లనియె.

163. క. మానవపతిసత్తమ యీ
జ్ఞానము బ్రహ్మాదిదివిజసంయమిమత మె
వ్వానికి మోక్షంబునకుం
దాన తెరువుతెరువు లొండ్లు దలఁపం గలవే.

---

157. 1. నిర్మలత్వమున - అ. ఎ. గ. ట. బ. 2. ప్పరంబు పొందు - ట. బ. శ. ష. స; ప్పదంబు పొందు - వా. కొన్నిప్రతులు.

164. ఆ. జ్ఞానమునన కాని జన్మజరామృత్యు
వుల జయించునట్టి యలఘుమోక్ష
పదము గల్గ నేర దదికారణముగ సు
జ్ఞాన మెల్ల భంగి సాధ్యతమము.

165. క. గురుఁ డెవ్వఁ డైన నగు ని
వ్వెర వుపదేశించువాఁడ వేల్పుగ శ్రద్ధా
[1]పరమతి గావలయు జనన
మరణంబులు శ్రద్ధ లేని మనుజునిఁ బొందువున్.

166. క. విను మజ్ఞానంబునఁ గ
ర్మనిరూఢత గలుగు దాన [1]మలఁగవు జననం
బును మరణము సమ్యగ్జ్ఞా
ననిత్యుఁడగువాఁడు మోక్షణముఁ జుల్కఁగనున్.

167. క. ఈ వెరవూఁదుము నృపనను
నీవడిగిన యంతయును వినిశ్చయకృతి సం
భావితముగాఁగఁ జెప్పితిఁ
బోవిడువుము శోకమోహమును నిలుపు ధృతిన్.

168. క. అని చెప్పిన ముదితుండై
జనకుఁడు శోకాదిభావసంగవిరహితం
బును బ్రహ్మధ్యానపరం
బును నగుచిత్తంబుతోడ [1]ముదితుం డగుచున్.

169. వ. ఉండెం బాండవాగ్రజా యీయాజ్ఞవల్క్యమునివరువాక్యరూపంబునన యేనిమ్మహనీయజ్ఞానంబు నీ కుపదేశించితి చెప్పి భీష్ముఁ డతనితో నీవిందుల తాత్పర్యంబు గలిగి యార్యగర్హితంబులగుశోక మోహాదిప్రాకృతభావంబులం దొలంగి సుఖ వగు మనిన విని యక్కాంతే[1]యాగ్రజుండు [2]సంతుష్టాంత

---

165. 1. దరమతి - కొన్నిప్రతులు.

166. 1. మలుగవు - కొన్నిప్రతులు.

168. 1. ముని నతుడగుచున్ - అ. ఆ. ఉ. ఎ. ఐ క. ఖ. గ. ట. డ. ణ. వ.

169. 1. యపూర్వజుడు - కొన్నిప్రతులు. 2. సంతోష తరంగి శాంత రంగుండై - ల.

రంగుండై యగ్గాంగేయునకుం బ్రణమిల్లి గృహస్థధర్మంబు పరిత్యజింపక మోక్షంబు వడియుట గలుగనోపునే మదీయచిత్తంబు సంశయాయత్తం బగుచుండు నిక్కాలుష్యంబు వాపవే యని యభ్యర్థించిన నతండు జనక సులభాసంవాదం బను నితిహాసంబు గలుగు దాన నేతత్సంశయంబు వాయు దానిం జెప్పెద విను మని పలికి యతని కిట్లనియె.

-: భీష్ముఁడు ధర్మరాజునకు జనక సులభా సంవాదంబు సెప్పుట :-

సం- 12-308-3.

170. క. సులభాభిధాన యగునొక
లలన విమలయోగధర్మలంపటు జనకుం
గెలన విని యతనిబోధము
కొలఁది పరీక్షింపఁ దనకుఁ గోర్కి వొడమినన్.

171. వ. నియమాచరణకృశం బగుశరీరంబు యోగప్రభావంబున డాఁచి సుందర సుకుమారం బగునాకారంబు వహించి జనకుం గాంచి భిక్షావృత్తిత్వసూచ కంబు లగువచనంబు లుపన్యసించిన నతం డాసనపాద్యార్ఘ్యాదు లాచరించి మహనీయంబగుభోజనం బొనర్చిన సంతృప్తిం బొంది యవ్విదేహపతికి నాసన్నం బగు నుచితాసనంబున నాసీనయై యుండి యాతండు ముక్తుం[1]డగు గామి గనికొను తలంపున నిజానుభావంబున నతనిచిత్తంబు ప్రవేశించి మార వికారంబు భావించి.

172. క. తనలోచనదీప్తుల న
మ్మనుజపతి మొగంబునందు మల్లడిగొనఁ జే
సిన నమ్మహాత్ముఁ డప్ప
ద్మనయన తలఁ పెఱిఁగి జనిత మందస్మితుఁడై.

173. ఆ. ఎచటనుండి యెచటికేఁగెద వెవ్వరి
దాన వేమి వెంటఁ దగిలి నడతు

---

3. యనోపుట గలుగునే - అ. ఇ. గ. ట. డ.

171. 1. డగుటయు గామియుం గని కొను - ఎ. ప. వీ. శ. ష. స.

సుదతి నాకుఁ జెప్పు మది యట్టు లుండెనా
మాటలీవు విను సమాదరమున.

174. సీ. పంచశిఖుండను పరమమునీశ్వరు
శిష్యుండ నతనిచే శిక్షితంబు
గమలాక్షి సాంఖ్యయోగక్షితిపాలనం
బులఁ ద్రివిధంబగు మోక్షధర్మ
మట్లు గావున సంశయము లేక ముక్తకా
మస్థితి నమ్మూఁడు మార్గములను
నడచి పరంబున [1]కెడపడకుండుదు
ముక్తి వైరాగ్యకమూల సూవె
తే. విను విరక్తి దృఢజ్ఞానజనిత గాన
దీపితజ్ఞానమున విరక్తియు ధరింపఁ
బడిన బుద్ధి నిర్ద్వంద్వతబరగు నింటి
యంద నిల్చి నిస్సంగుఁడనై చరింతు.

175. క. వనితా చందనమునఁ బూ
సినఁగత్తి నిప్రేసినను సుచిత్తత నాక
జ్ఞను లిరువురయందును సరి
కనకము లోష్టమును సమమ కాఁగనుఁగొందున్.

176. తే. జ్ఞానమును గర్మమును రెంటిసంగమంబు
నిష్ఠలుగ మోక్షవిదులు వర్ణింతు రాత్మ
శాస్త్రములు గని మద్గురుశాసనంబు
సుగమ[1]పదము తృతీయంబు సూవె యబల.

177. ఆ. కీడుగని యొకండు గృహధర్మ ముడిగి స
మాశ్రయించు నాశ్రమాంతరంబు
దాన సంగ ముడుగఁ గానేర దది యొల్ల
మియును వలపు గాన మీననయన.

---

174. 1. కెడపక యుండదు - న. బ; మెడయక, మెడపక - అని పాఠములు.
176. 1. పదము తృతీయంబు - శ. ష. పెక్కుప్రతులు; పథమ దృతీయంబు - వా.

178. క. దండముఁ గాషాయంబును
ముండితయుఁ గమండలువును మోక్షమొసఁగ వె
ట్లుండేని లింగములకు న
ఖండజ్ఞానప్రదత్వకలనముఁగలదే.

179. క. మగువా దుఃఖము శిథిలం
బగునని లింగములు దాల్తురమ్మెయి లేదే
ట్లు గొడుగు నందుం గావున
వగవఁగ మోక్షదముగాఁగవలయున్ గొడుగున్.

180. ఆ. జ్ఞానమునన కాని మానిని లింగమా
త్రమున ముక్తి యగఁ నె రాజ్యబంధ
రాగబంధనిఖిలభోగబంధములఁ బ్ర
జ్ఞాసిఁ దునిమినాఁడ నదిగతముగ.

181. వ. ఇట్లు ముక్తుండనై యున్న నాయెడ ముక్తత్వాముక్తత్వంబు లారయ
వేఁడివచ్చి మచ్చిత్తంబు మెత్తనచొచ్చి[1]తిదియ ప్రయోజనం బట్లుంగాక

182. తే. బ్రాహ్మణివి యోగినివి పరభార్య వబల
భర్తప్రోషితుఁడేను నృపాలసుతుఁడ
వినుము గృహమేధి నాచారఘనుఁడ నిట్టి
నేను నీవు రమించుట నిందదేదె.

183. వ. స్వతంత్రవై నీవు చేసిన యీయవినయంబున నెయ్యదివాటిల్లిన నది నీయంద
నిలుచుంగాక యని పలికి వెండియు.

184. క. నావలనిరాగముననే
నీవిట్లైతి ననుగెల్చు నిపుణతకుం గా
కీవెడమాయల నిప్పుడుఁ
బోవిడువవు యోగశక్తి పొలుపు కలిమినే.

185. క. నిను డాఁచి కుటిలభావం
బున దుష్టచరిత్రవైతి ముక్తులతెఱగే

---

181. 1. తిదియ ప్రయోజనంబట్లుం - శ. ష. పెక్కుప్రతులు; తదీయ ప్రయోజన - వా

వనిత యిది యే బయలుపటి
చినసైనను మానవలదె చెన్నఁటి చూపుల్.

186. క. అని తన వైరాగ్యంబును
ఘనబోధము మహిమయుం బ్రకాశింప మనం
బున సరకుగొనక యిట్లు
వ్వనితఁ బలికియన్న రేంద్రవర్యుఁడు మఱియున్.

187. క. తను వొప్పెడునది యౌవన
మును నూతన మిట్టి నీకుఁ బొలఁతీ యోగం
బున నింతచొరవ యెమ్మెయిఁ
బనుపడియెం జెపుమ దాఁపఁ బని లేదింకన్.

188. వ. అనుచు.

189. క. తను సరకుసేయ కిట్లు
జ్జననాథుఁడు వలుక నవ్వచనములు దెలియన్.
విని సులభచతురముగ ని
ట్లను నించుక గొంకులేక యవ్విభుతోడన్.

190. క. శ్రోతకుఁ దనకుం బ్రియమగు
నేతెరువున నట్టిమెయి సమీరిత మైనం
జూ తగువాక్యం బది నృప
సూతీ[1]పెఱపలుకు బాలిశుల చొప్పరయన్.

191. వ. భవదీయవాక్య వైదగ్ధ్యం బట్లుండె నీవు నన్నెవ్వరిదాన వెచ్చటనుండి [1]వచ్చి తెటుపోయెదని తొలుత నడిగి తవహితుండవై వినుము చెప్పెద.

-: జనకుని ప్రశ్నంబులకు సులభ ప్రత్యుత్తరంబు లిచ్చుట :-

సం 12 - 308 - 95, 96.

192. క. విను పాంసూదకములచా
డ్పున జతుకాష్ఠములభంగి భూతంబులకున్

---

190. 1. పెఱపలుకు - వీ. శ. ష. కొన్నిప్రతులు; వెఱపలుకు - వా.

191. 1. వచ్చితెటు పోయెదని తొలుత - వీ. శ. ష.; వచ్చి తని తొలుత - వా. - కొన్ని ప్రతులు.

మను జేంద్ర కలుగుఁ బొందా
పని నన్యోన్యసమధీనభావము గలదే.

193. ఆ. ఒక్కమేనియంద యుర్వీశ పంచభూ
తములు [1]దశమితేంద్రియములు మనసు
బుద్ధియును బ్రధానమును గల వివియొక్కఁ
డొకటి యవియె యేల యొండు సెప్ప.

194. వ. నిక్కంబునకు నెవ్వరునెవ్వరివారుం గామి [1]తెలియవే యని పలికి వెండియు.

195. తే. సకల[1]లోకము[2]లను సదశ్వంబుకరణి
[3]ధావనము సేయుచుండుఁ బ్రధానమింత
యెఱిఁగి జననాథ యెవ్వరి నెచటనుండు
వారలను వార [4]మమ్మాట వలను సెపుమ.

196. తే. నీవు నీయందు నినుఁ గను నెఱియ యొరుల
యందుఁ గానంగవలవదే యధిప తన్ను
నొరుల నొక్కటిగా (జూచు పురుషుఁ డెచట
మీర లుండుదు రెవ్వరివార లనునె.

197. తే. అరులు మిత్రులు లుదాసీను లనుచు సంధి
విగ్రహాది షడ్గుణముల వెరవు లొకరుఁ
డలవరించుచు విజయంబు నాసపడుచు
నుండు నటె ముక్తి తెఱఁ గిటులున్నె యరయ.

---

193. 1. దశేంద్రియములు - బ. వా(1969) వీ. శ. ష.

194. 1. తెలియవలదె - అ. ఏ. డ; తెల్లంబని - ల.

195. 1. భూతంబులను - బ. 2. కును సదస్సుకరణి - ప; కునుసదస్యంబుకరణి - ఆ. ఆ. ఏ బ ఇచ్చట మూలమునందు సదశ్వ. అనియే యున్నది.
"తస్యాప్యింవప్రభావస్య సదశ్వ స్యైవధావతః అజస్రం సర్వలోకస్య కః కుతో వాన వాకుతః" చిత్రశాలా ప్రతి 11-320-22.భండార్కరుప్రతి 12-303-123. దావళము - ఆ. ఆ. బ. ధారణము - ఐ. 4. మమ్మాట - బ.

198. ఉ. కావున నీవు ముక్తుఁడవు గావిటు గాకయు నిన్ను ముక్తుగా
భూవర చూచె దిక్కలఁకబుద్ధులు సెప్పి తగం దొలంగఁగాఁ
ద్రోవఁగ బాడి బంధులకు దుర్మతి వుట్టిన యట్టిమర్త్యు వా
రేవిధినైన మందులిడి యెప్పటిబుద్ధి ఘటింపు చాడ్పునన్.

199. వ. ఏనెట్లు ముక్తుండగా నంటేని విను మింకనుం జెప్పెద.

200. సీ. వర్గత్రయంబు నవలనను సప్తాంగ
ములయందుఁ జిత్తంబు మెలఁగుచుండ
రాజులు మజ్జనభోజననిద్రావ
సరములు లోనుగా జనులుసేయు
విజ్ఞాపనము విని యాజ్ఞాపనం బొన
రించుచు మంత్రులుఁ బ్రేమపాత్ర
తరుణులు నస్వతంత్రతఁ జేయ నర్థుల
కొసరి తిండియు ధనగుప్తిమీఁది
తే. భరముఁ దమలో విరోధులై పట్టిమనసుఁ
జిక్కువఱుపంగఁ బెక్కండ్రు సిరికి నడువఁ
బరిహరించుచు బహుదుఃఖపరులు నల్ప
సౌఖ్యులును నగుచునికి రాజ్యంబు తెఱఁగు.

201. వ. వారలు ముక్తులుగామి దెల్లం బది యట్లుండె నీకు విశేషించియు.

202 చ. సదయమనీషఁ బంచశిఖసంయమి మోక్షము దెల్పనంటి నీ
హృదయము నాదుచొచ్చుటకు నెంతయు రోసితి ముక్తు చందమే
యిది నిరపేక్షుఁడైన విను మెయ్యది యెట్లయినం బ్రశాంతిసం
పద నొకయింతయుం గలఁగబాఱకయుండఁడె నిర్వికారుఁడై.

203. క. విను శూన్యస్థానంబున
నునికి యతికిఁ గృత్యమగుట నుర్వీశ్వర ము
క్తుని మానసంబు శూన్యం
బని చొచ్చితి ముక్తిలేమి నది దప్పయ్యెన్.

204. వ. అట్లుంగాక.

205. ఆ. కాలుఁజేయు మొదలుఁగాగల నాయంగ
కములలోన నిన్నుఁ గలయదొకటి
యేని రిత్త యిప్పుడేటికిఁ గటకటం
బడుచు నిట్లు దూరఁ బలికి తధిప.

206. వ. అని యమాత్యుల దిక్కుసూచి.

207. ఆ. వీరు పెద్దవారు వీరలు విన నిట్టి
తులువమాటలాడ దొరకుఁ దగునె
యెదిరిఁ దూలపుచ్చుటే మంచి[1]వెరవు గాం
భీర్యహాని [2]దలఁచుపెంపు లేదె.

208. క. వనితల పురుషులయెడఁ బు
ట్టినయది [1]వెల్లివిరిసేఁత దిమ్మరితన మె
ట్టి నికృష్టుండైనను ని
ప్పనికిఁ జొరఁడు దగునె యిది నృపాలసుతునకున్.

209. చ. బిసరుహపత్ర లగ్నజలబిందువుచాడ్పున సంగవర్జితో
ల్లసనమునన్ వసించితి నిలావర నీమది నిట్టిదానిఁ గాఁ
బొసఁగనెఱుంగనైతి నను బొంకగు టేర్పడియెన్ విముక్తిచొ
ప్పు సదయవృత్తి నీకు మునిపుంగవు చెప్పుట మాటలేటికిన్.

210. క. నీవు గృహధర్మపరతయుఁ
బోవిడిచితి నీకు మోక్షమును విదితము గా
దేవలనికిఁ గాక్షిణ్యధ
రావర మిథ్యాప్రబోధరతుఁడై తరయన్.

211. క. ముక్తులు ముక్తులఁగలయుట
యుక్తమ యది నభమునభమునొందుతెఱఁగు నీ

---

207. 1. తనము – ఐ. ల; తగవు – బ. 2. తలపు – ఘ. ట. వ.

208. 1. తా వెల్లి విరిసె డిమ్మరి – ఖ ఘ. వ. ల. శ. ష; దిమ్మరి తనము (వా.1969) పెక్కుప్రతులు. ట. డలకు యతిమైత్రిని అప్పకవి అనుస్వార సంబంధముననే సూచించెను.

ము క్తత బొంకని దీనిని
స క్తతగా నీవు గనుట సాలదె [2]తెలుపన్,

212. వ. మనము ముక్తులము గాకున్నను మనకు సాంగత్యము గలుగుట నింద్యంబు గా దెట్లంటేని.

213. సీ. నిఖిలజన[1]శ్రోత్రసుఖకరం బగుచరి
త్రమునఁ బెం[2]పారెడు ప్రథనన్నృపతి
కులమునఁ బుట్టితి సులభ నా పేరు మ
త్పూర్వులు శతశృంగమునను ద్రోణ
మునను శక్రద్వారమున మహాధ్వరములు
సేసిరి విను పాకశాసనుండు
దమపాలికే తేరఁ దద్గోష్ఠిఁబరమార్థ
చింతసేయుదురు భూకాంత యేను
తే. నాకు నెనయైన పురుషుండు లేకయునికి
మోక్షధర్మప్రవర్తనమునఁ జరింతుఁ
గాన నీచూచువర్ణసాంకర్యమస్మ
దీయసాంగత్యమున లేమి దెల్లమరయ.

214. క. నను డాఁపనేల దానం
గని యెడునది గలదె ముక్తి గలదో లేదో
జనకున కరసెదఁ గాకని
చనుదెంచితిఁ దప్పె యది విచారింపంగన్.

215. క. అని యిట్లు వలుకుపలుకులు
విని పలుకక యున్న జనకవిభునాననముం
గనుఁగొని సులభ నగుచు ని
ట్లనియె నతనితోడఁ గౌరవాన్వయముఖ్యా.

---

211. 1. తలపన్ - కొన్నిప్రతులు.

213. 1. స్తోత్ర - బ 2 పారుప్రధానన్నృపతి - పీ మూలము నందు ప్రధాన అనియే యున్నది "ప్రధానో నామరా జర్షిర్వ క్తంతేశ్రోత్ర ముగతః" పి. పి. యస్. శాస్త్రి ప్రతి 12- 302-184.

216. తే. అగ్ని వెచ్చనొ చల్లనో యని మనమునఁ
గరము సందియ మందుట గాదె నిన్ను
నధిప ముక్తుండవో కావొ యనితలంచు
టది మదీయబాలిశభావ మని తలంపు.

217. చ. జనవర నీసుభాషల నసత్యమొకండును [1]లేదు నీవు స
న్మునిగణకీర్తనీయుఁడవు మోక్షము నీకఱచేతిలోనిదై
యునికి దృఢంబుగాఁ గనియు నొండొకచందము మాటలాడితిన్
నిను [2]నగుపింపఁగా వలసి నీదగుమన్నన శంక వాసినన్.

218. క. అవియెల్ల నసత్యంబుల
యవనీశ్వర యరయవచ్చుటది యొక్కఁడు ని
క్కువ మీయపరాధము భవ
దవిరళసౌజన్యమగ్న మగుఁగాక తగన్.

219. క. సులభానామము సంస్కృతి
పొలమొల్లక తిరుగుటయును భూలోకవరా
కలరూప నేఁటి కిచ్చట
నిలిచెద నీవు మునిసేవనీయుఁడ వగుటన్.

220. తే. అనినఁ దానును మంత్రులు నవ్విభుండు
సులభఁ గొనియాడె నాఁడెల్ల నలఘుగోష్ఠిఁ
బ్రియము రెట్టింప నయ్యోగినియును [1]దారు
నెమ్మి [2]నొక్కటనుండిరి నృపవరేణ్య.

221. వ. మఱునాఁ డజ్జనపతి యనుమతిసేయ నమ్మహానుభావ నిజేచ్ఛం జనియెనని
చెప్పిన నప్పారవోత్తముండు ప్రమోదాయత్త[1]స్వాంతుం డయి శాంతనవు

---

217. 1. గానరాదు - ఈ. ఘ. 2. నగియింపగా - వీ. స.

220. 1. వారు - వీ; తాను - ఇ. ఈ. ఊ ట బ. ఇచ్చట మూలము "యథాన్యే పరాగారే బిక్షు రేకాం నిశాం వసేత్, తథాహ్యచ్ఛ.రిరేఽస్మిన్ని మాం వత్స్యామి శర్వరీమ్" 2. నొక్కట నుండిరి - అ. ఓ. ప వీ. శ. ష: నొక్కడై యుండిరి- వా. పెక్కుప్రతులు.

221. 1. చిత్తుండయి - పెక్కుప్రతులు.

నితో శుకుని కెవ్విధంబున వైరాగ్యంబు సొప్పడియెం జెప్పవే యను టయు నతం డా ధర్మసుతున కిట్లనియె.

—: వేదవ్యాసుఁడు శుకున కుపదేశించిన వైరాగ్య ప్రకారము :—

సం. 12 - 509 - 8

222. సీ. ప్రాకృతజనులవర్తనములవెంటఁ జి
త్తమున జరామరణముల కలిమి
దలఁపక యేమఱి మెలఁగెడు శుకుఁ జూచి
[1]విపులధర్మజ్ఞాననిపుణధిషణుఁ
డైనవేదవ్యాసుఁ డాతని కిట్లను
మనసు నింద్రియములు మర్దితములు
గాఁ జేయు ముత్పథగాములుగా నీకు
మక్రోధసత్యశమార్జవములుఁ
తే. దపము దమము నహింసయు ధర్మమునకు
నాకృతులు వీనిఁ బాలింపు మాఁకలియును
నీరువట్టును దగియెడు నెఱి నడంచి
దేవతాతిథిశేషోపజీవి వగుము.

223. క. నురువున నొనరించినపం
జరంబులో నున్నపులుఁగుచాడ్పున మేనం
బురుషవర జీవముండుట
పరికింపక యేమఱంగఁ బాడియె నీకున్.

224. తే. ఎన్నికొనుచుండఁ జనుచుండు నేండ్లు లివ్వి
ధమున నాయువు దోడ్తోడఁ దఱిఁగి జీవ
హాని వాటిల్లఁగాఁ బుత్ర యనవధాన
నిద్రమోహితుఁడై యున్కి నీకుఁ దగునె.

225. క. విను మాంసశోణితవిస
ర్ధనమగు నైహికమునందుఁ దత్పరులు పరం

---

222. 1. సకల ధర్మజ్ఞాన - పెక్కుప్రతులు.

బని యొకటి కలిమి దలఁపరు
గొనరు బుధులమాట నాస్తికులు వినయనిధీ.

226. తే. బుద్ధిమంతుల తెరువునఁ బోక యుత్ప
థప్రవర్తుల నడచుపథంబునందుఁ
జనుట విను మప్పటికిఁ జూడఁ దనకుఁ జాల
నించి యుండు నాపద యొనరించుఁ బిదప.

227. చ. తన తన ధర్మమున్ నడపి దానన సంతసముంది శాంతభా
వన[1]రతి నుండువారిఁగని వారలచెప్పెడుధర్మవృత్తి ని
చ్చెనయుఁగ నూఁది సత్పదముఁ జెందుట కెక్కుము పొత్తిమూలి ప్రు
[2]వ్వునెనయుఁ గాకు బంధకుఁడవుం దనకజ్ఞుఁడు దాన యమ్మెయిన్.

228. తే. అస్థిరేంద్రియకలిలమయంబుఁ గామ
రోషదారుణగ్రాహ ప్రదూషితంబు
నైన సంసారసాగరమతుల ధైర్య
పోతపాత్రిక నిస్తరింపుము కుమార.

229. క. కామాదితృప్తుఁడై నరుఁ
డేమఱియుండంగ గొఱియనెత్తెడు పులియు
ద్దామత మృత్యువు గొని చను
నామూఢుని యట్లుగాకు మతులవివేకా.

230. తే. బ్రాహ్మణత్వంబు గడుదుర్లభంబు దాని
నెట్టకేలకుఁ గని కడయెద్దుఁ జేయ
వలదె తపము దమంబు నిశ్చలవివేక
సంపదయు నూఁది నరుఁడు దుస్సంగముడిగి.

231. క. విను విప్ర శరీరము సుఖ
మునకే బహునియమదుఃఖముల నిహమునఁ జెం
దను నిత్యసౌఖ్యముం బర
మునఁ బొందను బుట్టెఁగాక బోధప్రవణా.

---

227. 1. నిరతిమండు - ఇ. ఖ. గ. ద. న. ప. బ. ల. స. 2. ర్వునకెనగాను - స. కొన్ని ప్రతులు.

232. క. బలితపుటురి [1]గామంబున
నిలుచుట యారజ్జుద్రెవ్వ నీలిగి సుమతుల్
వెలువడి చని సుఖు లగుదు ర
వ్వల నెఱుఁగరు పడుదు రంద వత్స దురాత్ముల్.

233. తే. తాను దెగునేని బాంధవదారపుత్త్ర
మిత్త్రులను నజ్ఞనంబు లేమిటికి విగత
[1]చింతుఁడై గుహాసొచ్చి [2]యశ్రాంతబుద్ధిఁ
దడవి కానంగవలవదె తన్నుఁ దాన.

234. తే. జరయు మరణంబు మర్త్యుని జన్మమాది
గాఁగ వెనువెంటఁ దగులు [1]నగ్గంబువేచి
యెల్లిసేసెద ననక మేలిపుడ చేయు
తనయ [2]వార్చునె మృత్యువు జనుల పనులు.

235. ఆ. అశ్మశానగమను లంతియచుట్టంబు
లగ్నిఁ గలపి మరల నఖిలమైన
జ్ఞాతిజనము దీనిఁ జర్చింప కందఱ
యందు మమతఁ బెనుచు నజ్ఞుఁ డనఘ.

236. క. లోకము కాలముచేని
ట్లాకులపడుచునికి గాంచి యధికధృతిని ధ
ర్మైకాంతతానిరూఢిం
గైకొని త్రోవంగ వలదె కాలవికృతులన్.

237. క. మానుషము దుర్లభము సో
పానంబగు నది విముక్తిపదము గనుటకున్
దాని ఁగని తొంటిచందము
రానీక సముద్యమమునఁ బ్రాఁకఁగ వలదే.

---

232. 1. గామంబన - ఊ. ప. ల. శ.ష; కామఁబున - ఖ. గ్రామంబన - వా. కొన్ని ప్రతులు.

233. 1. చిత్తుడై - పెక్కుప్రతులు. 2. నిశ్చింతబుద్ధి - ఉ. ణ. పీ. శ. ష.స.

234. 1. నంగంబు వేచి - ద. న. ప. బ. ల. స. యోర్చునె - కొన్నిప్రతులు.

238. క. అనఘా తపోవనమునన
జననంబును మరణదశయు సంప్రాప్తము ల
య్యెనయేని వాఁడు ముక్తుఁడె
మనంబు బహుకామనికృతి మగ్నంబైనన్.

239. తే. భోగములు సంపరిత్యక్తములుగఁ జేసి
కేవలాంగుఁడై నిర్మలభావయుక్తిఁ
దపము గృహమున[1] నేనియుఁ దత్పరతఁ జ
రించి సంసారజలధిఁ దరించు నరుఁడు.

240. క. విను దారపుత్రమిత్రులు
సనిరి కొడుక మున్ను చనినజన్మంబుల నీ
కును వారు వారలకు నీ
వును మఱుపుట్టువులఁ గొఱయవుట గల్గెనొకో.

241. ఆ. ఏనకలను నాకు నెవ్వరివానిఁగా
నాత్మఁ దలఁతు నన్ను నట్టివాని
నెందుఁ గానఁ గాన యెవ్వరివాఁడను
గా ననంగ వలదె మాననీయ.

242. క. దారాపేక్షం గష్ట
ప్రారంభముఁ బూని యిహమునందుఁ బరమునన్
వారని సంక్లేశంబుల
గూరు నరుఁడు దానిఁ జేయ గొనకొంద్రె బుధుల్.

243. చ. ధనమదియేల భోగమును దానము లేదగునేని శత్రుమ
ర్దన మొనరింపఁడేని బలదర్పములేల సధర్మవృత్తికిన్
గొనకొనఁడేని విన్కి మునికుంజరయేల జితేంద్రియుండు గాఁ
డనఁ జనునేని నాత్మవిధ మారయు [1]నాక్రమమేల చెప్పుమా.

244. క. అని యిట్లుపదేశించిన
విని శుకుఁడు విముక్తిమార్గవిదుఁడై చనియెన్

---

239. 1. నైవద త్పరత నాచరించి - బ ల శ. ష. స. కొన్ని ప్రతులు.
243. 1 నాగ్రమేల - బ. ల. శ. ష. స. కొన్నిప్రతులు.

జనకుఁ దొఱఁగి నిశ్చలదీ
పనిభాత్ముం డగుచుఁ గురునృపాలవరేణ్యా.

245. క. అనిన విని దేవతటినీ
తనయుతోఁ బాండురాజతనయాగ్రజుఁ డి
టనుఁ బ్రీతియు వినయము నా
ననమునఁ దళుకొత్త నరతనయవంశవరా.

—: *భీష్ముఁడు ధర్మరాజునకు శుకుని జన్మప్రకారంబు సెప్పుట* :—

సం. 12-310-1.

246. వ. కృష్ణద్వైపాయనపుత్రుం డనుమాత్రమకాని శుకుని జన్మంబు తెఱంగును నతనితల్లిని నతండు బాల్యంబున మహానుభావుం డగుటకుం గతంబును నతండు సిద్ధివొందినభంగియు నెఱుంగ నవియెల్ల నెఱింగింపుము.

247. సీ. అనవుడు నతఁ డిట్టులను నాతనికిఁ గర్ణి
కారవనం బన గలదు మేరు
తటమున నం దద్రితనయయుఁ దానును
బశుపతి లీలమైఁ బ్రమథగణము
గొలువనుండఁ దనూజుఁ గోరి వేదవ్యాస
సంయమి దత్ప్రదేశమున యోగ
బలమూర్జితముగఁ దపం బొనరించె యో
గమునకు రాజసూయములు నశ్వ
ఆ. మేధములును నపరిమితములైనను సరి
గావుసూవె వినుము కౌరవేంద్ర
తత్తపోవిశిష్టతకు మెచ్చి శివుఁడు ప్ర
త్యక్షమై యభీష్ట మడుగు మనిన.

248. వ. అమ్మునీశ్వరుండు భక్తిసంభ్రమభరితుం డగుచుం దండప్రణామంబు సేసి.

249. క. జలపవనాంబరవసుధా
నల సమవీర్యుఁ డగుపుత్రు నాకొసఁగంగా
వలయు ననుఁడు నిచ్చితినని
పలికి చనియె నమ్మహాకృపామూర్తి నృపా.

250. వ. ఇట్లు లబ్ధవరుండగుచు సత్యవతీసుతుం డగ్నికార్యపరుండై యరణి వుచ్చి కొని మథింపం దొడంగిన ఘృతాచి యను నప్సరోవనిత లోచనగోచరం బగుటయుఁ దానును గామగోచరత్వంబు నొందిన నయ్యిందువదన యమ్మునితేజం గెఱింగి వంచనం జిలుక యయియుండె నతండును ధైర్యం బవలంబించి యరణికార్యప్రవణుండై యుండం బ్రబలుండగు నంగజునిచెయ్యి నప్సరోరూపాతిశయ సక్తచిత్తుం డైన యాసంయమి శుక్లం బయ్యరణి యందుఁ బడియె నవ్విప్రుండు నిర్విశంకం బగు నంతఃకరణంబుతో నరణి మథనం బొనరించిన.

251. తే. అయ్యరణిఁ బుట్టి జనకసమాకృతియును
[1]భూరికాంతయు వెలుఁగంగఁ బొలిచె శుకుఁడు
యాగకాల సుసంభృత హవిరవాప్తి
మహితతేజస్కుఁడగు హుతవహునిమాడ్కి.

252. సీ. అపుడు మందాకిని సాకారయైవచ్చి
మంగళస్నాన సమన్వితుఁడుగ
నొనరించె నాకసంబున నుండి పడియెఁ గృ
ష్ణాజినదండంబు లతనియెదుట
దివ్యదుందుభులను దేవాంగనాగాన
ములును వీతెంచె నద్భుతముగాఁగఁ
గుసుమవర్షంబులు గురిసె నింద్రాదిదే
వతలు గారవమున వచ్చి రంబి

తే. కాసమేతుఁడై యేతెంచి కామవైరి
యతని నుపనీతుఁ గావించె నమరనాథుఁ
డుజ్జ్వలంపుఁ గమండలు వొసఁగె నిచ్చి
రమరు లెన్నండు మాయనియంబరములు.

253. క. మృగపక్షిసమూహము లా
దిగఁ గల్గు చరాచరముల దివ్యప్రభవుం

---

251. 1. భూతి కాంతియు - వా. కొన్నిప్రతులు ; భూరి కాంతియు కొన్నిప్రతులు.

డగు శుకునిపుట్టొనర్చెం
బ్రగాఢతమ సంప్రమోదభరితంబులుగాన్.

254. క. జనియించిన మాత్రన య
మ్మునిపకిశోరమును వేదములు వొందెను ద
జ్జనకు మునుపొందినతెఱఁ
గున నబ్బాలుఁడు వరించె గురుఁడుగ ధిషణున్.

255. వ. ఆచారపరిపాటి యవలంబించి యి ట్లుపాధ్యాయవరణంబు సేసి.

256. తే. అతఁడు సదివింప వేదవేదాంగధర్మ
శాస్త్ర రాజనీత్యాదిక సకలవిద్య
లును గ్రమంబునఁ జదివి యమ్మునికుమారుఁ
డచ్చటన యుండె వ్రతచర్యలందుఁ దగిలి.

257. వ. దేవతలకు లోనుగా నామంత్రణీయుండును మాననీయుండును నగుచు నట్లుండు నయ్యారణీయుండు నిజాశ్రమంబున నున్న తండ్రిపాలికిం జను దెంచి తదనుసరణప్రక్రియం బ్రవర్తించు నెడ నచ్చేరువం జరియించు ముని కుమారులతోడి యాటలు మరిగి లోకంబుతోడిపాటియై యాత్మానుసంధా నంబు సేయ[1]లేక మెలంగుచున్నంజూచి యాసత్యవతీసుతుండు సాంఖ్య యోగశాస్త్రంబు లతనికి నధిగతంబులు గావించె మఱియు దేహంబునందలి యహంకారంబంతయు బంధులవలని మమతయుం బాయునట్టివాక్యంబు లుపదేశించె దానం బ్రబోధం బుదయించుటంజేసి యమ్మహామతికి బ్రహ్మ చర్య గార్హస్థ్య వానప్రస్థధర్మంబులను నాశ్రమంబులు మూఁటను బుద్ధి రమింపదయ్యె నయ్యుఁ బరమపరుం డప్పారాశర్యుతో మోక్షప్రదంబెయ్యది దాని నెఱింగింపవే యనుటయు.

258. ఆ. అతఁడు మోక్షదర్శియగుట నిరూపించి
యమ్మహామునీంద్రుఁ డతనితోడ
వత్సకానఁ బొమ్ము వై దేహుఁ డగుజన
కక్షితీశు వినయగౌరవమున.

---

257. 1. నేరక - కొన్నిప్రతులు.

259. క. గగనంబునఁ జను టుడుగుము
తగంగఁ బాదప్రచారితన చను మిథిలా
నగరమునకు నమ్మునిమా
న్యగుణుం గను మోక్షధర్మ మతఁ డెఱిఁగించున్.

260. క. ఆరాజన్యునెడ నహం
[1]కారిత [2]మమకారితయును గర్తవ్యముగా
దేరికి నైనను బూజ్యం
డారయనాతఁడు వినీతియ తగుం జుమ్మీ.

261. ఆ. అనిన నట్లకాక యని మేరుముఖనగం
బులు ననేకనదులుఁ బలుదెఱఁగుల
దేశములను వివిధతీర్థంబులును జుల్కఁ
గడచివచ్చె భరతఖండమునకు.

262. వ. వచ్చునప్పు డెయ్యెడ నేపదార్థంబులఁ జూచినం జూడనివాఁడపోలె [1]వచ్చె నిట్టువచ్చి విదేహజనపదంబు సొచ్చి మిథిలాపురంబు నుపవనంబుదఱిసి చని తదీయ ప్రాకారద్వారదేశంబు సేరిన సమయంబున.

263. ఆ. ద్వారపాలు రచట వారింప శాంతిపై
నూరకున్నఁ జూచి వారు వెఱచి
లోని కెఱుకచేసి [1]లోఁగుచు వారు ద
న్ననుప నరిగె నృపగృహంబు సేర.

264. క. అచటఁ బ్రతిహారు లాఁగిన
నచలితశమవృత్తిగుండె నవ్వేత్రధరుల్
ప్రచలితమతులై యాతెఱఁ
గుచితంబుగఁ జెప్పనృపతియుఁ బురోహితునిన్.

---

260. 1. కారము - మ వీ. శ. ష. కొన్నిప్రతులు. 2. మమకారరహిత కర్తవ్యము - అ. ఖ గ, ట బ ల వీ. స; మమకారసహిత - ఆ. ఇ. ఈ. ఊ. ఔ. క. న శ. ష. కొన్నిప్రతులు.

262. 1. వచ్చు - కొన్నిప్రతులు.

263. 1. మానవతోడ - అ. ఖ. న; మానితగతి దన్ననుప - క; మానితగుణుని దన్ననుప - ప.

265. తే. అరయఁ బు త్తెంచె నాతఁడు నరసిపోయి
నిజ మెఱింగింప భ క్తివినీతిసంభ్ర
మములు ముప్పిరిగొనఁగ నమ్మనుజనాథుఁ
డఖిలమంత్రులు బుధులుఁ దో నరుగుదేర.

266. చ. శిరమున నర్ఘ్యపాత్ర గొని చెచ్చెర వచ్చి ప్రియం బెలర్ప న
గ్గురుసుతుఁ గాంచి యంతిపురికోటకు లోనగు నొక్కసౌమ్యమం
దిరమున కమ్మునిం గొనుచు దేవసమప్రతిపత్తి నేఁగి ర
త్న రుచిరకాంచనాసనమునం దగనుంచి సునీతిపాద్యుఁడై.

267. క. లలితాక్షతములఁ గుసుమం
బులఁ బూజితుఁ జేసి యర్ఘ్యమును గోవును న
క్కులపతికి నిచ్చె విధిపరి
కలనజ్ఞుండైన యతఁడుఁ గైకొనియెఁ దగన్.

268. వ. జనకుండు సవినయంబుగా నిలుచుండి యమ్మని యనుమతిసేసిన మఱి
సహాయంద సమాసీనుండై తానును మంత్రులు విద్వజ్జనంబులు గొలిచి
యుండె నట్టియెడ నన్నరపతి పరివారజాతం బెల్లను గౌతుకంబునం జను
దెంచి యంతంత మ్రొక్కుచుం జూచుచుండ.

269. తే. రూపవిభ్రమముల నప్సరోజనంబుఁ
గ్రేణిసేయు వారాంగనాశ్రేణి గీత
నృత్యనిరతి నారాధింప నిర్విశేష
యోజితేంద్రియుఁడై యతఁడుండె నధిప.

270. చ. అతనికినన్నపానముల నంచితభ క్తి నొనర్పఁగాఁ బురో
హితు నియమించి యవ్వసుమతీశ్వరుఁ డద్దినశేషయామినుల్
చతురము భ క్తియు క్తమును సంప్రమదంబునుఁగా నయించె స
మ్మిత మృదుసారభాషణసమీరణతం దదుపాంతవ ర్తియై.

271. వ. మఱునాఁ డమ్మహీపాలుండు గాలోచితకృత్యంబు లాచరించి కృతకరణీ
యుండును సుఖాసీనుండును నై యున్న యమ్మునిపాలికి సూతిజనసమే
తంబుగాఁ జని పరివేష్టించి యుండి కేలు[1]మోడ్చి మీరిట విచ్చేయుటకుం

271. 1. రెమొగిడ్చి - పెక్కుప్రతులు.

గతంబేను యని సవినయంబుగా నడిగిన నమ్మహాత్ముండు మాతండ్రిపంపున మోక్షమార్గబోధార్థినయి వచ్చితి విప్రునకుం గర్తవ్యం బెయ్యది మోక్షం బేమిటం బడయ వచ్చు నెఱింగింపవే యనుటయు నతండు సవిశేష సమాదరుండై.

—: జనకుఁడు శుకున కుపదేశించిన మోక్షధర్మప్రకారము :—

సం. 12 – 319 – 9:

272. సీ. విను ముపనీతుఁడై విప్రుండు బ్రహ్మచ
ర్యంబు వేదాభ్యసనంబు [1]నడపి
దారసంగ్రహము సంతానసంపాదనం
బును నధ్వరక్రియయును నొనర్చి
దేవపిత్రతిథిపూజావిధిపరుఁడగు
చుండి వనమునకు హుతవహాప్ర
యుతముగఁ జనియందు నతిథులఁ గొనియాడి
వ్రతము [2]గషాయపక్వత నొనర్ప
ఆ. నగ్నులాత్మయంద యారోపితములుగఁ
జేసి వీతరాగచిత్తవృత్తిఁ
బరమశాంతిఁ బొంది బ్రహ్మాశ్రమపదంబుఁ
బొందువాఁడు లోకపూజ్యచరిత.

273. వ. అనిన విని యమ్మునివరుండు.

274. క. జ్ఞానోదయమై యుండఁగ
మానక వెండియును నాశ్రమత్రయవాసుం
డై నిలిచి తత్క్రియాను
ష్ఠానము గ్రమవృత్తి [1]నడపుటయు వలయునొకో.

275. తే. జ్ఞానవిజ్ఞానదృష్టి శాశ్వతకతత్త్వఁ
డయ్యెనేనియు విడువ రాదాశ్రమముల

---

272. 1. వడసి – మ. శ. ష. 2. కాషాయపక్వత – ద. న. ప. బ. మ. ల. స.

274. 1. జేయుటయు – పెక్కుప్రతులు.

గ్రమసమారూఢి యనునె వేదములు దీనిఁ
దెలియ జెప్పవె మోక్షవి[1]త్తిలకజన్మ.

276. వ. అనవుడు నతం డతని కిట్లనియె.

277. తే. జ్ఞానవిజ్ఞానములు మోక్షసాధనములు
గురుని యుపదేశమున కవి దొరకొనంగ
దానమోక్షంబు గాంచినవాఁడు విడుచు
నయ్యుపాయద్వయంబును నతులబుద్ధి.

278. క. లోకోచ్ఛేదముఁ గర్మ
వ్యాకులతయుఁగాక యుండ వలయుటకై సు
శ్లోకా చతురాశ్రమములు
గైకొని నడపిరి దృఢంబుగాఁ బూర్వమునుల్.

279. తే. అందుఁ దుదముట్ట నశచిన నందవచ్చు
ముక్తి బహుజన్మసంసిద్ధ మోక్షకార
ణముల శుద్ధుఁడై ప్రథమాశ్రమమున యంద
కాంచు మోక్షమెందేని నొక్కరుఁడు మునిప.

280. క, వానికి మూఁడాశ్రమముల
లో నిలువఁ బ్రయోజనంబులుం గలవె తమో
ధీనతను రజఃపరత
న్మానవలయుఁగాక సత్త్వనైష్ఠికమతియై.

281. తే. సత్త్వమార్గాభిరతి యాత్మతత్త్వదర్శ
నంబు గావింపఁ దనుఁ దాన నరుఁడు గాంచు
విశ్వమునఁ దాను దనయందు విశ్వమును వ
సించుటయుఁ జూచుచును ముక్తిఁ జెందియుండు.

282. వ. ఇవ్విషయంబున యయాతివాక్యంబులు గల వాకర్ణింపుము.

---

275. 1. వృతిని మహేశ - మ. ల. శ ప.

283. ఆ. జ్యోతియాత్మయంద యున్నది [1]కాన శ
క్యము సమాహితాత్ముఁడైన మునికి
నొరులవలనఁ దనకు నొరులకుఁ దనదెస
భయములేకయున్నఁ బరముఁ గాంచు.

284. క. కోరికయు నొల్లమియు లే
కేరూపున భూతములకు నెగ్గుతెఱఁగుం
జేరక యకామవృత్తి ద
పోరతి నున్నతఁడు బ్రహ్మముం బ్రాపించున్.

285. క. వినఁజూడం బడునం దె
ల్లను సమతంబరముఁగనుచు లౌల్యనిరసనం
బున సుఖదుఃఖాదిద్వం
ద్వనిరూఢుఁడు గాక యున్నతఁడు ముక్తిఁగనున్.

286. క. ఇనుమును గనకము నిందయు
వినుతియు సమములుగఁగొనుచు వివిధాంగకముల్
దనలోన నడఁచుకమఠము
ననువున నింద్రియము లడఁచునతఁడు గను శివున్.

287. వ. అని చెప్పి.

288. తే. అవ్యిశేషంబులెల్ల నీయందుఁ గలుగు
టనఘ భవదీయజనకదయాసమృద్ధి
సిద్ధదివ్యబోధంబునఁ జేసి
తోఁచె నవ్విధముకంటె నీచంద మధికతరము.

289. క. నీవట్టిఁడ వగుటెఱుఁగవు
భావంబున సంశయమును భయమును బాల్యం
బావేశింపఁగఁ జేయ న
భావితనిశ్చయుఁడ వగుటఁ బరమమునీంద్రా.

290. క. జ్ఞానము విజ్ఞానము నీ
మానితగుణములగునవి సమగ్రములైనం

283. 1 కాన శక్యము - ఏ. మ. ష; కాన్న శక్యము - వా. కొన్ని ప్రతులు.

గానేరదు మోక్షపదము
గానుపు దృఢనిశ్చయుండు గాకున్నేనిన్.

291. తే. ఒక్కకొఱంతయులేదు నీవుదితమోక్ష
బోధుఁడవు సంశయములెల్లఁబోవవిడిచి
నిశ్చయింపుము నీకన్న నెలవు శాశ్వ
తంపునెలవుగ విషయావికంపితాత్మ.

—: శుకుఁడు హిమవంతంబున నున్న వ్యాసునియొద్దకు వచ్చుట :—

సం. 12 - 314 - 2

292. క. అని బోధించిన జనకువ
చనములువిని శుకుఁడు విగతసంశయుఁడై శాం
తినిరూఢిఁ బరమసౌఖ్యం
బునొంది తనుఁ దానకనుచుఁ బోవుచునుండెన్.

293. తే. మారుతముతో సమానధర్మత్వమొంది
యత డుదఙ్ముఖుండై నిఖిలామరులును
మునులు గరుడగంధర్వాదులును గుతూహ
లమున వసియించు శిశిరశైలమున కరిగె.

294. సీ. కురువంశముఖ్య యగ్గిరిపుణ్యవిభవస
మేతంబు విను మమ్మహీధరమునఁ
బరమేశ్వరుండు దపం బేకపాదస్థుఁ
డై బహువర్షంబు లాచరించెఁ
బుత్రలాభార్థిత్వమునఁ గృష్ణుఁ డుత్కృష్ట
నియమాచరణములు [1]నిషసలిపె
షణ్ముఖుం డాత్మీయశక్తిప్రభావంబు
[2]దెలిపి దేవాధికతేజుఁడయ్యె
తే. మఱియుఁ బెక్కండ్రు మునులు నమర్త్యులును సు
చరితములఁ బెంపునొంది రాశైలమావృ

---

294. 1. నియతి సలిపె - కొన్నిప్రతులు. 2. తెలసి - ల.

పాంకునకుఁ గూఁతునిచ్చె [3]యాగాంగయోని
యగుట నజుఁడు దదాత్మత్వమర్థిఁబొందె.

295. వ. అట్టి మహామహిమగలుగునాహిమవంతంబునకు మున్నవచ్చి సుమంతు వైశం పాయనజైమినిపైల నామధేయు లగుశిష్యులం గరుణావిధేయుం డగుసాత్య వతేయుం డధ్యయనంబు సేయించుచుండం బుణ్యాతమంబుగుతదాశ్రమంబు భానుప్రభానిభంబగు నిజకాంతివిసరంబున వెలుంగ నయ్యారణేయుం డమ్మునిపాలికిం జని తానుయోగబలంబున ననేకంబులైన గిరిసరిదరణ్యంబులు గడచి యెందునుం దగలువడక కార్ముకజ్యానిర్ముక్తశరంబుచందంబున నేతెంచుటకుం బ్రీతుండగు నప్పరాశరనందనుపాదంబుల కభివందనంబు సేసిన నతండభినందింప నాసన్నతమాసీనుండై జనకజననాథసంవాదవిధంబు విన్నవించి విశేష సమ్మదం బావహించె నిట్లరణిసుతుసమాగమంబు నొంది.

296. క. అమ్మునియును శిష్యులతో
నమ్మహితాత్మునునచికొనియధ్యాపనశీ
లమ్మగుచిత్తముతోడ సు
ఖమ్మండఁగ నొక్కనాఁడు గౌరవమొప్పన్.

297. వ. కొలిచియుండు సుమంతుప్రభృతులు నలువు రతనితో దేవాశుకుండు మొదలుగాఁగలయేమేవురును వేదవిషయప్రఖ్యాతి నెల్లవారికంటె నెక్కుడు గావలయు మమ్ముంబోలె నొడ్లనాదరాధ్యంబున భరంపడి సవిశేషంబుగా నధ్యయనంబు సేయింపకుండుట మాకు వరంబని విన్నవించిన వీతపక్షపాత చిత్తుండగు నత్తాపసోత్తముండు.

298. తే. భక్తుఁడగుబ్రాహ్మణునకు వాగ్బ్రహ్మమఖిల
మును బ్రియంబున నిచ్చుజ్ఞానునిచేతి
లోనియది బ్రహ్మలోకంబు దిని మీర
లేర్పడఁగ నెన్నఁడును విని యెఱుఁగరెట్లు.

299. క. వినుఁడెల్లవారు [1]దుర్గం
బును గడచి శుభంబునొంది పురుషార్థములం

---

3. యజ్ఞాంగ యోని – అ; యోగాంగ యోని – ఆ. ఈ, ఉ. ప బ. కొన్నిప్రతులు; యాసంగయోగి – ద (అఖండ యతిగా చూడవలెను).

299. 1. దుఃఖంబును – మ ల. శ. ప.

గనువారకాక యనియెడు
ననుగ్రహము వలదె యిట్టులనఁ దగ వగునే.

300. చ. అనుటయు వారలొండొరుల యాననముల్ గనుఁగొంచు నవ్వి యి
ట్లని రటులేనిఁ బోదుమె దయాపరశైలముడిగ్గి భూమి నెం
దును జరియించి యధ్యయనదోహములం జదివించి యాజనం
బునడపి నీకృపారసముపొంగు నిగుడ్తుమె యెల్లచోటులన్.

301. చ. అనవుడు మున్న యిట్టులనరై తిరి వోవఁగ నీను మిమ్ము నెం
దును గడు[1]వెడ్డు వెట్టితిరి దోహల మిమ్మెయినుండ జాణలై
నిను నిటువేఱొకం డడిగి నావచనంబులు మీమనోరథం
బున కిటు సాధనంబులుగఁ [2]బోకలఁబోయితి రంచు నవ్వుచున్.

302. తే. తమ్ము సంప్రీతిఁ గనుఁగొను నమ్మునీంద్రు
చరణకమలంబులకుఁ జక్కఁజాఁగిమ్రొక్కి
రన్నలవురును వారల నతఁడు [1]దివిచి
కరుణ సిగురొత్త బిరియారఁగౌఁగిలించి.

303. వ. దీవించి యెయ్యదిసేసిన నప్రమాదాయత్తచిత్తులరై చేయుండు త్రిలోకంబు
లందును మీకుం బ్రియంబైనచోటుల వర్తిల్లుండని వీడుకొలిపిన జని వార
లధ్యాపనయాజనవిశేషంబుల నశేషదేశంబులు నలంకరించుచుండి రట్టియెడ.

304. క. నారదుఁడు వచ్చి ప్రీతిం
బారాశర్యమునిఁగాంచి బ్రహ్మనినాదం
బీరున్నచోట లేమికిఁ
గారణమేమియొకొ యనుడు గారవమెసఁగన్.

305. క. అతఁ డతనితోడ శిష్య
ప్రతతి యిచటలేమియనుడు బ్రహ్మర్షివరా

---

301. 1. వేడ్క బెట్టితిరి - మ ప:గుట్టు, బెట్టు, బెడు - అని పాఠములు. 2. బొంకుల - అ. ఖ. గ.

302. 1. దిగిచి - పెక్కుప్రతులు.

సుతుఁడును [1]నీవైనను ద
ద్వ్రతంబు సెల్లించుచుండ వలదే యనినన్.

306. క. నారదునివచనములుఁ బెం
పారంగొనియాడి భువనమంతయు నాదా
పూరితముం జేసె నమ్మని
సారాధ్యయనమునఁ బుత్రసంయుక్తుండై.

307. వ. ఇట్లయ్యిరువురు నధ్యయనంబుసేయ మహావాయువు బెట్టువీచిన నవ్విశేషజ్ఞుండు పుత్రుతో ననధ్యయనసమయంబగుట సెప్పి తదధ్యయనంబు వారించి తానును నూరకున్న నయ్యారణీయుండు నియ్యత్యధికమారుతం బెక్కడిది యని యడిగిన నఖిలభూతవేదియగు వేదవ్యాసుండు దేవయానంబున విష్ణుండును బితృయానంబున భానుండును నూర్ధ్వాధోగమనపర్యాయరూపంబునం బ్రవర్తిల్లుచురది పవనాలంబనకలితంబై చెల్లుఁ బవనుల వినుము చెప్పెద సమానుండు దైవతసంఘసంభవుం డతనికి నుదానుండును నుదానునికి వ్యానుండును వ్యానునికి నపానుండును నపానునికిఁ బ్రాణుండును జనియించిరి జగంబులు వీరిచేత సంవ్యాప్తంబులై యుండుం బ్రవహుం డావవహుం డుద్వహుండు సంవహుండు వివహుండు పవహుండు పరావహుండనం బవనులు సప్తసంఖ్యు లదితిపుత్రు లఖిలభువనవ్యాప్తులై చరియింతురు వారు సమానాదిపవనపంచక మహితాత్ములు వారలవలన వర్షంబులకుం బ్రవర్తననివర్తనంబులు గలుగుచుండు వివిధదైవతవిమానంబులకును మహితయానం బావహిల్లు నొక్కొక్కనాఁడు విష్ణుని నిశ్వాసవేగంబు.

308. క. అప్పవన[1]ములను గలఁచిన
నిప్పరుసగువిక్రతవాయు విది దీని రయం
బిప్పుడు మహనీయంబగు
నిప్పర్వతమును జలింప నెసకం బెసఁగెన్.

309. తే. ఇట్టి యప్పుడు సదివిన నెల్లభంగి
నెడరుపుట్టుఁ గావునఁ జదు వుడుగవలసె

---

305. 1. నీవును నైసము వ్రతమది - వీ స.

308. 1. నంబులు గలగగ నిప్పరు విసుమట్టి వాయునిది - ఆ. ఇ. ఉ.

ననియెఁ బదపడి ప్రకృతిస్థమయ్యెఁ బవన
మఖిలభూతంబులకు సౌఖ్య మావహిల్లె.

310. వ. స్నానకాలంబయ్యెనని పలికి పుత్రునకు నీవు చదువుచుండు మని చెప్పి యప్పారాశర్యుం డాకాశగంగా[1]ప్రపాతప్రదేశంబునకుం జనియె నయ్యారణీయుండును నారదుం డాకర్ణింపఁ గొంతసేపధ్యయనంబు సేసిన నద్దేవముని మెచ్చి యతనితో నీకు మేలొనర్చెద నిష్టంబు సెప్పుమనిన నతం డీలోకంబునం బుట్టిన వానికి హితం బెయ్యది దానిం జెప్పవే యనుటయు నమ్మహాత్ముండు దొల్లి సంయములకు సనత్కుమారుండు సెప్పినవాక్యంబు లేతత్ప్రయోజనంబు లయి యుండు వానిం జెప్పెద వినుమని యిట్లనియె.

—: నారదుఁడు శుకున కుపదేశించిన తత్త్వప్రకారము :—

సం. 12 - 816 - 5

311. తే. తపము సత్యంబు కన్ను విద్యయ సుఖంబు
విడువదుఃఖంబు రాగంబ వినుఁడు నరుఁడు
ముక్తికుత్సహింపక భవసక్తుఁడైన
నొందు పుట్టువునం దది యొంద రాదు.

312. క. ఆరయఁ గామముఁ గ్రోధము
వైరులు ముక్తికవి రెండు వారించిన సం
సార మనాకారంబగు
[1]నేరిమియొండేల ముక్తి నెలవు గనుటకున్.

313. క. అపరిగ్రహసర్వారం
భపరిత్యాగములు గలుగు పండితునకు దుః
ఖపుఁదెరువు వాటిలదు మో
క్షపదము [1]సొప్పడి తదాత్మకసుఖం బొందున్.

---

310. 1. ప్రవాహ - మ. శ. ష. స. కొన్నిప్రతులు.

312. 1. నేరుపు లొండెల - బ. మ శ ష.

313. 1. సొప్పడు సొప్పడతదాత్మ సౌఖ్యం బొందున్ - మ. స; సౌఖ్యం బందున్ - ల. శ. ష

314. క. భూతంబుల దర్శింపమి
భూతాస్పర్శనము భూతముల[1]యెడ సంభా
షాతరలత నొందమి సూ
రే తెరువు విమోక్షసుఖగరిష్ఠతవడయన్.

315. ఆ. హింసలేక యునికి యింద్రియజయము [1]వై
రాగ్యమచపలత్వమనుగుణములు
నాల్గుఁ గలుగు నట్టినరునకుఁ గరతలా
మలక మంతరాత్మ మహిమ యెల్ల.

316. క. అమ్మునిపతివాక్యము[1]లవి
ధమ్మిది దీనిం బ్రగాఢతత్పరతం జి
త్తమ్మున నిడి తెలిసినఁడవు
మిమ్మెయి సమకూరు నీకు నిహపరసుఖముల్.

317. వ. అని చెప్పి వెండియు.

318. ఆ. పుత్త్రదారబంధుమిత్త్రసక్తుఁడు రొంపిఁ
బడినగజమునట్ల యెడురు నొందు
భోగజాలపరుఁడు వాగురాజాలసం
పతిత మృగరుషములభంగిఁ దలరు.

319. వ. ధర్మాధర్మంబులును సత్యాసత్యంబులును దొఱంగ వలయుఁ దొఱంగు
టెట్లు సొప్పడు నంటేని.

320. సీ. విను మధర్మంబహింసనమున నెడలుధ
ర్మంబు సంకల్పవర్జనముచేత
నవ్యాప్తిఁబొందు సత్యాసత్యములు బుద్ధిఁ
గొని త్రోవ నగునని మునివరుండు
మఱియును జెప్పు నాత్మవిభావనంబున
బుద్ధివిలీనతఁ బొందు శోక

---

314. 1 గెడ, నెడ - అని పాఠములు.
315. 1. వైరాగ్యమ చపల - పెక్కుప్రతులు; నైరాశ్యమ చపల - వా. వీ.
316. 1. విదితమ్ముగ విని యును - ఖ. ఘ. ల;

భయ హేతువులు నిచ్చఁ బదివేలు వాటిల్లుఁ
బండితుం డందుఁ బొందండు భూత

తే. ములును నింద్రియములు నొక్కప్రోవుగట్టి
యున్నవీనికి వగఁబొందుటూరివారి
కొలయునెడరుల కెల్లఁ దానుమ్మలికము
గట్టికొని కుందునట్టులు గాదె వత్స.

321. చ. అన విని సంశయం[1]బురివి యమ్మునితో నరణీతనూజుఁ డి
ట్లను భవదీయదివ్యవచనామృత మాని యరోగచిత్తతం
గని కృతకృత్యతం బొరయఁగాంచితిఁ బొందెద యోగసిద్ధి సూ
ర్యునిమహితప్ర[2]సారమున నూని సమస్తము డిగ్గఁ ద్రావెదన్.

322. క. అనిపలికి యమ్మునీశ్వరు
ననుజ్ఞగొని తండ్రిఁ డకునరిగి వినతుఁడై
తననిశ్చయంబు సెప్పిన
విని యతఁ డలరెం దదీయవిజ్ఞానతకున్.

323. ఆ. సంప్రమోదమందు సాత్యవతేయునిఁ
గని ప్రదక్షిణంబు గాఁగవచ్చి
నరుగనుత్సహించె నారణేయుఁడు దానిఁ
గాంచి వత్సలత్వగౌరవమున

324. వ. ఆ బ్రహ్మర్షిసత్తముండు

325. క. ప్రమదమొనర్చెదు నానయ
నములకు నంతకటు నిలుము నాఁగా నిఃస్నే
హము నిస్సంశయముం దన
యనులమతిం బల్లవింప నాశుకుఁ డరిగెన్.

326. ఆ. జనకువిడిచి యిట్లు సనిసిద్ధచారణ
సముదయోపసేవితమును యోగ

---

321. 1. బురివి బురలి, బువిడి - అని పాఠములు. 2. సాదనమున - వెక్కుప్రతులు.

సేవనార్హవిధమునై వెలుఁగొందు కై
లాసశిఖరితట మలంకరించె.

327. సీ. విను మందుసమము వివిక్తంబు నగుచోటఁ
బ్రాఙ్ముఖాసీనుఁడై పరమయోగ
రతిఁ బదప్రభృతిగాత్రములఁ బ్రమంబుగ
నాత్మధారణముసేయంగ నంత
నినుఁ డుదయించినం గని పాణిపాదసం
యమ మొప్ప నద్దేవునాశ్రయించి
నిర్విషయంబగు సర్వాత్మతత్త్వంబు
గాంచి విశిష్టయోగక్రమంబుఁ
తే. బొంది నారదముని యలవోక యచటి
కరుగుదెంచిన వినతుఁడై యాత్మయోగ
సిద్ధి యెఱిఁగించి నీకృపఁ జేసి తెరువు
గంటి నరిగెద విగతసంగత్వమొంది.

328. క. అని పలికి విమలయోగం
బున నాకసమునకు నెగసిపోయె గరుత్మం
తునిభంగి నవుడు సాధ్యులు
మునులుంగని విస్మయమున మునుఁగుచుఁ దమలోన్.

329. తే. అచిరకాలంబునన యమ్మహాత్ముఁ డిట్లు
యోగసిద్ధిఁ బ్రాపించునె యుల్లమెంత
నిర్మలమొ పితృభక్తివినిశ్చలత్వ
సంపదన చూపె యీతఁడీపెంపు వడసె.

-: వ్యాసుఁడు వెసుకొన శుకుఁడు యోగమార్గంబున నదృశ్యుండగుట :-

సం 12 - 320 - 2,3

330. వ. అని మఱియు ననేకభంగులం బ్రస్తుతించు చుండి రట్టియెడ శుకుండు మృగ పక్షిశైల సరిత్సరసీతరుగుల్మలతలం గలయం గనుంగొని మాతండ్రి నావెను కం జనుదెంచి నాదగు పేరం బిలిచెనేని మీరెల్లనో యనవలయుంజుండీ యనిన

నవి యట్లచేసెదమనియె నాబ్రహ్మర్షివరుండు దమోరజస్సత్త్వంబులం గ్రమం
బున డిగ్గిఁద్రావియు యుత్తరాభిముఖుండయి పోవ నొక్కమహాపర్వతంబు
శృంగంబులు రెండత్యంతపీతశ్వేతంబులై మేరుహిమవంతంబులం దెగడుచుం
గదిసి యనేకయోజనాయామవిస్తారంబులు గలిగి మార్గంబున కడ్డపడియుండె
నతం డప్రతిహతగమనంబునం జన నవి దుత్తుములై రాలె నద్భుతభంగియగు
నాసిద్ధపుంగవుపైఁ బుష్పవర్షంబు గురియుచు నమరగణంబు బహువిధంబు
లం బ్రణుతించె నప్పారాశర్యపుత్రుం డయ్యెడం బ్రవహించు మందాకిని
మీఁదం జదలఁ జేరువం జనియె నట్లు సనుసమయంబున.

331. తే. నగ్నలై [1] యప్పరస్త్రీజనంబులు సలిల
కేలిసలుపుచునుండి శంకింపకమ్మ
హాత్ముఁ గనుఁగొని యెప్పటియట్ల నిర్వి
కారవృత్తి వర్తించిరి కౌరవేంద్ర

332. వ. అయ్యవసరంబున సత్యవతీసుతుండు నిజసుతువెనుక మహాయోగగమనంబు
గైకొని [1]తగిలె నంతకు నయ్యారణీయుండు వాయుపథం బతిక్రమించి
సర్వభూతాత్మకుం డయ్యె నప్పుడు.

333. తే. వెనుక నరుగుచునున్న నవ్వేదమూర్తి
తోడ సిద్ధచారణులు దత్సుతుఁడు శైల
శృంగవిధ్వంసియై పోకసెప్ప నెలుఁగు
పెంపుమిగుల శుకాయని పిలిచె నతఁడు.

334. వ. పిలిచిన నాసర్వగతుండు నిజ[1]ప్రకారం బంతర్హితం బగుటఁ దేటపడ బయ
ఱనో యనునాదంబు నిగుడునట్లు సేసెం దదనంతరంబ.

335. తే. సకలజంగమస్థావర[1]సమితులెల్ల
నో యనిన నద్భుతం [2]బెడ్డ నుద్భవింప

---

331. 1. తను నప్పర - ఒ. ఓ.

332. 1. యరిగె - కొన్నిప్రతులు.

334. 1. ప్రభావంబు - అ. ఇ. ద. బ. మ. ల. శ. ష. కొన్నిప్రతులు; ప్రచారంబు కొన్నిప్రతులు.

335. సమితియెల్ల - కొన్నిప్రతులు. 2. బెదనుద్భవింప - న. ల. శ. ష. - కొన్ని ప్రతులు.

సత్యవతికొడుకు కొడుకువిశాలమహిమ
దెలిసి యప్పర్వతముమీఁద నిలువఁబడియె.

336. వ. ఇట్లు నిలిచిన యవ్వేదవ్యాసమునీశ్వరుంగాంచి జలవిహారంబుసలుపు నయ్యప్స రోజనంబులు సిగ్గునగ్గలిక గ్రందుకొన నందఱు నంబరంబులు ధరియించి రద్దివ్యబోధమహనీయుండు నిజతనయు చనునప్పుడు వారు [1]శంకలేక యునికిగని యతనిముక్తతయుఁ దనసక్తతయు నిరూపించు ప్రియంబును లజ్జయు నొక్కటఁబొడమ నున్నంత.

337. క. సురమునిసిద్ధగుణంబులు
పరివేష్టింపంగ నతనిపాలికి గంగా
ధరుఁడేఁగుదెంచి నెవ్వగఁ
బొరయు నతనితోడఁ గరుణవొంపిరి వోవన్.

338. వ. అనునయపూర్వకంబుగా నిట్లనియె.

339. క. జలపవనాంబరవసుధా
నలసమవీర్యుఁడగు పుత్రునాకొసఁగంగా
వలయునని యడిగితిచ్చితి
నలఘుతపోవిభవయేను నట్టికుమారున్.

340. వ. వాఁడును [1]మత్ప్రభావంబునను భవత్తపో[2]విశేషంబునను బ్రహ్మతేజో మయుండై దేవతలకుం బొందరానిపరమగతిం బ్రాపించె దీనంజేసి [3]మోదంబు నందవలదె విషాదంబునకుం బనియేమియని పలికి వెండియు.

341. తే. ఇలయు గిరులును శరధులు నెంతదాఁకఁ
గలుగు నంతకాలంబును వెలయుచుండు
శుకునికీర్తియు నీదుయశోవిభూతి
యునుజనంబుల వీనుల కుత్సవముగ.

342. వ. అని నిర్దేశించి వలయునేని బుత్రసదృశయైన ఛాయ నిన్నెప్పుడు ననుగ మింప దర్శించువాఁడపుగాకనియె నిట్లనుగ్రహించి యాబ్రహ్మర్షిప్రవరుని

---

336. 1. శంక దక్కి - అ ఆ. ఇ. ఈ. కొన్నిప్రతులు.

340. 1. మత్ప్రసాదంబునను-అ. ఓ. ఖ. ట. ల. 2. విభవంబునను - ఈ. 3 మోదంబుం బొందవలదె - కొన్నిప్రతులు.

సంప్రీతునిం జేసి వీడుకొల్పి విశ్వేశ్వరుండు నిజేచ్ఛం జనియె నింతవట్టు నాలదుండు నాకుంజెప్పె.

343. క. ఇది యితిహాసవరము దనుఁ
జదివినవారలకు వినినజనముల కాయుః
ప్రదమగులక్ష్మీకీర్త్య
భ్యుదయంబుల నిచ్చు సుగతియుని గావించున్.

344. వ అనియె నద్దేవముని చేత నావినినచొప్పున నీకుం జెప్పితి నీవింక నేమివినవల దనుటయు ధర్మతనయుండు శంతనుతనయుతో బ్రహ్మచర్యాదు లగునాలు గాశ్రమంబులవారును దమకు నుత్తమపదసిద్ధిం గోరి యారాధించు దైవం బెయ్యది దయపల్లివింప నాకెఱింగింపుము.

345. క. అనియెననిచెప్పి గురుభ
క్తినిరూఢుఁడు లోకమాన్యతేజుఁడు విద్యా
[1]ఘనుఁ డగు నావైశంపా
యనమునివరుఁ డిట్టులనియె [2]నాతని తోడన్.

346. తే. వ్యాసమునినాథు [1]షడ్గుణైశ్వర్యధుర్య
నాగమ[2]వ్యాసకర్మఠు నమితతేజుఁ
గొలిచి తత్ప్రసాదంబున వలనుఁ బెంపుఁ
గలిగియేను నారాయణు[2]కథ ఘటింతు.

347. వ. అని భక్తిపూర్వకంబుగాఁ బలికి జనమేజయున కిట్లనియె నట్లజాతశత్రుం డడిగిన నయ్యాపగాపుత్రుం డతనితో నారాయణ నారదసంవాదం బను నితిహాసంబు మాతండ్రి నాకుం జెప్పె దాన నీయడిగిన యర్థంబు దేటపడం జెప్పెద.

---

345. 1. ఘనుడగు వైశంపాయనముని వరుడిట్లనియె మోదమునుదళుకొత్తన్ - అ.
2. హరిహరనాథా - ఉ. ఎ. ఐ. ఒ. ఓ. డ. ణ.

346. 1. సద్గుణైశ్వర్య - ఈ 2. మాభ్యాసకర్మఠు - ఆ, క. న. బ. బ. ల. శ. ష. 3 కథ ఐతింతు, కథ వచింతు - అని పాఠములు.

348. క. అని పలికి యాదరంబున
మనంబు [1]మేదురముగాఁగ మనుజేశ్వర య
జ్ఞనపతివీను లమృతరస
మున నించిన యట్టిచందముగ నిట్లనియెన్.

-: భీష్ముఁడు ధర్మజునకు నారదనారాయణ సంవాదంబు సెప్పుట :-

సం. 12 - 321 - 7.

349. సీ. విను మవ్యయుఁడు సనాతనుఁడు విశ్వాత్ముఁడు
నైన నారాయణుం డను మునీంద్రు
బదరికాశ్రమమున భక్తిమైఁ గొలిచి నా
రదుఁ డెద్ది సిద్ధికారాధనీయ
మానతి యిమ్మన్న నతఁడు ధ్రువంబచ
లం బింద్రియాగోచరంబు సూక్ష్మ
మనుపమ మనసర్వమున కంతరాత్మయై
వెలుఁగుతత్త్వము దక్క వేఱ కలదె
తే. యరయ నారాధ్యమై యజుఁ డాదిగాఁగ
సకలభూతంబులకును బూజ్యంబు దాన
యనియె [1]నిట్లన్న నరసఖుఁ డతికృపార్ద్ర
భావుఁడై చెప్ప నప్పద్మభవసుతుండు.

350. వ. సంప్రీతుండై సవిశేషవినయంబున నమ్మహాత్ముని కిట్లనియె.

351. క. లోకేశ నీవు ధర్మ
శ్రీకా[1]వలిగాఁగ నవతరించుట విద్వ
ల్లోకంబు సెప్పు నమ్మా
లాకృతి యెట్లుండునో దయాత్మ[2]కమూర్తి.

---

348. 1. మధురంబుగాగ - కొన్ని ప్రతులు.

349. 1. నీరీతి - ఉ ఎ. ణ. మ. శ. ష.

351. 1. వలిగావ - మ. 2. పరమూర్తి - బ మ. వీ. శ. ష. స.

352. క. శ్రుతిపరతయు గురుభక్తియు
మతిఁగల వొక కొంత కొంత మన్నింపఁగఁ బా
త్రత గలిగెనేని నాకొసఁ
గు తదీయాలోకనం బగు తెఱంగు కృపన్.

353. వ. అని వేఁడిన భక్తపరాధీనుండైన యమ్మహానుభావుం డద్దేవసంయమితోఁ బరమైకాంతి వగుము నీ కట్టి[1] పెంపు సంపాదించెదం బొమ్మని యత్యాదరం బున వీడుకొలిపినం బ్రీతుండై వియద్వీథిం జని యమ్ముని గనకనగంబు నందు నియతాత్ముం డయి యుండి దుగ్ధార్ణవంబు నుత్తరంబుచేరువ నున్న శ్వేతద్వీపంబునం దనాహారులు నింద్రియవృత్తిరహితులు నస్వేదులు సుగంధి శ్వేతాంగులు నగుపురుషులం గాంచె ననిన విని ధర్మపుత్రుం డవ్విశేషంబులు ముక్తలక్షణంబులై యున్నయవి యప్పురుషులతెఱం గెఱింగింపవే యని యడిగిన శంతనునందనుం డతని కిట్లనియె.

354. క. వారలకథ మాతండ్రికి
గారవమున బుధులు సెప్పగా నేవింటిం
గౌరవముఖ్య విశిష్టా
చారుఁడు నృపుఁడొక్కఁ డుపరిచరవసు వనఁగన్.

355. ఆ. [1]కలిగెఁ దొల్లి భూమిగలయంతయును నేలు
సత్యమును దమంబుశమము విష్ణు
భక్తియును నయంబు బలిమియుఁ గ్రతుకుతూ
హలము బ్రాహ్మణప్రియంబుఁ గలఁడు.

356. . మ్మహాత్ముండు.

357. చ. అలఘుతపంబుగోరి వసుధాధిపతిత్వముడిగ్గఁ ద్రావి కా
నలఁ జరియించుచుండ సురనాయకుఁడాతని పాలికేఁగి నె
చ్చెలి వయి నాకడందగవసింపుము వచ్చుచుఁ బోవుచున్న మే
లిలయును నేలు దివ్యతయు నిచ్చితి మెచ్చితి నీదునిష్ఠకున్.

---

353. 1 మేలిప్పుడు - గ. డ

355 1 కలిగి తొల్లి - వీ. శ. ష. స.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No. 1667

358. తే. దేవభావంబునకుఁ దగదీనినెక్కి
తిరుగుమెల్లడనని రత్నదీప్తమైన
యొకవిమానంబు సంప్రీతి నొసఁగెనతఁడు
నతనిమాటకు మిగులక యట్లచేసె.

359. వ. దానంజేసి వసునామధేయుండైన యతండు పరిచరుం డనం బరఁగె నదియు నుంగాక వేఱొక్కటి యవ్విభునివిశేషంబు వినుము కల్పాదియందు మరీచి యత్రి యంగిరసుండు పులహుండు పులస్త్యుండు క్రతువు వసిష్ఠుం డనియెడు మహామునులు చిత్రశిఖండినామధేయులు స్వాయంభువుండనుమనువుం దారు ననేకవర్షంబులు విష్ణునుద్దేశించి తపంబు సేసిననద్దేవుండదృశ్యరూపంబున వారల కట్టెదురనిలిచి వారితో మీరు ధర్మశాస్త్రకరణప్రవణులరై నన్నాశ్రయించితిరి భారతి మీయందు నిలువ నియోగించితి మీచేతం బ్రణీతంబై సకలజగంబులకు హితంబును మర్యాదాప్రవర్తకంబునునై శాస్త్రంబు వెలుంగు నంగిరసు వలన బృహస్పతి యనునొక్కమహామతి జన్మించు వానియందాసందర్భంబు ప్రతిష్ఠించునది యని యానతిచ్చి వెండియు.

360. తే. ఉపరిచరవసు వనునొక్కనృపతివుట్టు
నాతఁడర్హుఁడాశాస్త్రంబు నధిగమింప
నాబృహస్పతి సెప్పంగ నధిగమించి
తత్సమాచారనాయకత్వము వహించు.

361. వ. అమ్మహితాత్ముండు మద్భక్తుండు మీకుసంభావనీయుండని పలికి చనియె నత్తెఱంగున యాపెంపు నొందియట్టి యవ్వసువు హయమేధంబునకుం బ్రవర్తించిన నమ్మరీచ్యాదులగుసప్తసంఖ్యులును మఱియునుం దత్సములగు మహానుభావులును ఋత్విక్కరణంబు లాచరించిరి బృహస్పతి యుపదర్శనంబు నడపెఁ బ్రజాపతిపుత్రులగునే కతుండును ద్వితుండును త్రితుండును నను మునిసత్తములు సదస్యులైరిట్లు సెల్లు నయ్యధ్వరంబునందు.

362. తే. అన్నరేంద్రుం డహింసకుక డగుటఁజేసి
పశువిశసనంబు లేకుండఁ బరమనిష్ఠ
నాతఁడారణ్యకోద్గీతమైనవాక్య
సంచయము విష్ణుగుఱిచి పఠించె నధిప.

363. క. కరుణావిధేయుఁడగునా
హరి యతనికి ఁగానవచ్చునట్టులుగాఁ జె
చ్చెరవచ్చి హవిర్భాగా
హరణం బొనరించి చనుఁడు నతికుపితుండై.

364. వ. దివ్యధిషణుం డగు ధిషణుండు గన్నీరొలుక నన్నరపతితోఁ దనకై యెత్తిన పురోడాశభాగంబు విష్ణుం డెల్లవేలుపులుంబోలె నాకు దర్శన[1]గోచరుండై కొనక యదృశ్యుండై కొనియెనని యుగ్గడించిన నయ్యుపరిచరుండు భరిత వినయుం డై యతని ననునయించె సదస్యులు సంభ్రమంబు లేక యన్నాకేశ మంత్రితో నిట్లనిరి.

-: ఏకద్వీతత్రితులు బృహస్పతికి విష్ణుదేవుమహిమ సెప్పుట :-

సం. 12-323-19.

365. సీ. అలుకమానుము హరికై సముద్యతమైన
భాగంబు హరిగొన్నఁ బదరనేల
యతని దర్శింప శక్యమె నీకు మాకును
నజునిమానసపుత్రులైన యేము
హరిదర్శనము గోరి యధికతపం [1]బాచ
రించుచుండఁగ నశరీరవాణి
దుగ్ధార్ణవంబునందు విశాలరమణీయ
మగు నొక్కదీవి దెల్పారియుండు
ఆ నచటి కరుగుఁ డచట నతిసితవర్ణుల
స్వేదు లింద్రియప్రవృత్తివిముఖు
లధికసురభిదేహు లాహారరహితులు
హరిపరాత్ములైన నరులు గలరు.

366. క. వారలకుఁ జూపు నిజతే
జోరూపము విష్ణుఁడపుడు [1]సూడఁగనైనన్

---

364. 1. గోచరంబై - కొన్నిప్రతులు.
365. 1. బొనరించు చుండంగ - కొన్నిప్రతులు.
366. 1. చూపఁగ నైనన్ - బ మ. శ. ష.

మీరును జూతు రనినఁ బ్రియ
మారినచిత్తములతోడ నందఱము వెసన్.

367. వ. శ్వేతద్వీపంబునకుం జని యశరీరవాణి సెప్పినచందంబు మానవులం గంటి మట్టిదీప్తివిశేషంబు లేలోకంబుల నెజ్జాతులకు లేవు వారలు మానసజపపరాయణులై యున్నవా రేమయ్యెడ [1]నేకాంతిజనుల కింతనఁ తనున్నంత భానుసహస్రప్రభాభాసితం బగునొక్క దివ్యతేజోరూపంబు వారియగ్రభాగంబునం దోఁచిన వారుగూడుకొని భక్తిమయప్రణామంబులు సేయుచుం జేరి జయ పుండరీకాక్ష జయహృషీకేశ జయవిశ్వభావన నమస్తే నమస్తే యనునెలుంగులు నింగి మట్టం[2]గొల్పి రట్టియెడ.

368. క. మానయనంబులు దత్తే
జోనిహతము లగుడుఁ దెలియఁజూడ నశక్యం
బైనం జేర్పడి యుండం
గా నొకభూతంబు వలికె గగనతలమునన్.

369. క. ఈదేవునిఁ గన్నట్టుల
కాదే యిస్పురుషవరులఁ గాంచుట మీకుఁ
[1]ఖేదంబు వలదు నియమ త
పోదానము లితనిఁ జూపఁ బూఁట వడియెనే.

370. క. ఏకాంతికభక్తిరతిన
నేకములగువత్సరముల కివ్విష్ణుని నా
లోకింపంగా దొరకొనుఁ
గాకిటు వేగపడ మీకుఁ గానఁగ వశమే.

371. క. అని పలికిన విని బ్రహ్మఱఁ
జనుదెంచితి మేము విష్ణుచందం బిది నీ
కనఘా యలుగం బనిలే
దనూనములు గాఁగ నడపు మధ్వరవిధులన్.

---

367. 1. నేకాంతికజనుల - బ. మ. వా. (1961) శ. ష. 2. పొగడిరట్టిమెడ - ఈ. ఘ.

369. 1. ఖేదంబు వలదు - ఆ, ఈ. ఉ. ఊ. ఓ. ట. డ. వ. మ.

372. వ. అని యిట్లేకద్వితత్రితులు సెప్పినం బ్రశాంతుండై పురుహూతపురోహితుం డయ్యాగంబు సుప్రయోగంబుగాఁ జెల్లించె నాభూవల్లభుం డట్లు పుణ్యా పరుండగుచుఁ బ్రజాపరిపాలనం బొనరించె నట్టియెడ నాకలోకంబునన సుర మునిగోష్ఠియందు సుర లధ్వరంబుల నజంబుల విశ్వసింపవలయు నని పలికి మును లజంబు లన్నంతన యెల్లయుగంబులను ఛాగంబులఁ గాఁ గొనరాదు కృతయుగ విషయంబుగా వేదంబు [1]లజంబు లోషధులని చెప్పెం గాన యరిట్లు వివాదంబైన సమయంబున నలవోకవోలె నుపరి చరవసు వయ్యెడకుం జనిన నారెండుదెఱంగులవారును జయాపజయంబు లకు నతనిమాట పాటిగా నూఁది యడిగిన నాతండు.

373. క. ఛాగమ విశసనయోగ్యము
యాగంబుల నెల్లయుగములందును ననియెం
దా గీర్వాణులవఱుం
బై గెలుపది యపుడు వారి కగుటకు నధిపా.

374. వ. అనిన విని [1]వేదార్థాపలాపంబునకుం గోపంబు నొందిన మునులశాపంబున నతండు భూవివరపతితుండయి యుండ నమరులేతెంచి యతని యంతరంగం బునకుం[2] దెలివియును నంగంబునకు డప్పి లేకునికియు నొసంగి విష్ణుప్రసా దంబునఁ బ్రత్యాపన్నుండ వగుదని యూఱడించి యరిగి రన్నరవరుండును విష్ణుధ్యానజపపరాయణుం డగుచుండ నచిరకాలంబునకు విష్ణుండు విహగ పతిం బుత్తెంచి యెత్తించి కొనిపోయి శరీరంబుతోడన బ్రహ్మలోకగతుం గావించి సంభావించిన నమ్మహానుభావుండు పర[3]మానందంబు నొంది వెలింగె.

375. క. కురునాథ యుపరిచరవసు
చరితంబు ప్రసంగకలన సంప్రాప్తంబై
బెరసెను నీవడిగినయ
ప్పురుషుల దివ్యానుభావముం జెప్పంగన్.

---

372. 1. జలంబు లోషధులని - వా. కొన్నిప్రతులు.

374. 1. వేదార్థ ప్రలాపంబునకు, వేదార్థలోపంబునకు - అని పాఠములు 2 దెవులును- ఈ. ఘ. మ. శ. ష. 3. మగతి బొంది - బ. మ శ, ష.

376. వ. అని పలికి భీష్ముండాభూపతితో నారదు వృత్తాంతం[1]బు వివరించెద నాకర్ణింపుము.

377. సీ. అని చెప్పి యిట్లను నధిప నారదుఁ డట్టు
ఉద్దీవియును నద్భుతాంగులైన
యమ్మానవులుఁ దనయంతరంగంబునఁ
దోఁచినఁ బ్రీతి నందులకు నేఁగి
యమ్మహాత్ములు దన్ను నాత్మల నాదరిం
పంగఁ దానత్యంతభక్తిఁ బ్రణతుఁ
డై పరమైకాంతులగువారి[1]కింతింత
నిలిచి దుష్కరతపోనిష్ఠఁబూని
తే. యూర్ధ్వ [2]బాహుతఁ గదలకయుండి వివిధ
గూఢదివ్యనామోక్తిసంప్రౌఢి యచటి
సకలజీవుల నానందసభృతములఁ
జేయుచుండ విష్ణుస్తుతి సేయుచుండె

378. వ. ఇవ్విధంబున నేకాంతియై సంస్తుతింప సితాసిత పీతారుణ[1]పిశంగహరితవర్ణంబులను బహుశిరోబాహుపాదంబులను వేదికమండలుస్రుక్స్రువాగ్నిధారణంబున నోంకారసావిత్రీచతుర్వేదోచ్చారణంబులను మహాద్భుతంబయిన నిజదివ్యరూపంబు నారదునకు దర్శనగోచరంబుగా నిలిచి విష్ణుండు వినయసంభ్రమోపేతభక్తిప్రణతుం డగునప్పరమముని నాదరించి యిట్లనియె.

—: శ్వేత ద్వీపవాసియగు నారాయణుఁడు నారదున కుపదేశించిన తత్త్వము :—

సం 12 – 323 – 10,11

379. క. ననుఁగానఁ బడయరెవ్వరు
ననఘా యేకాంతికులక యన్హాను మద్ద
ర్శన మీవేకాంతికుఁడవు
ననహంకారుఁడవుఁ గాన యబ్బెం జూడన్.

---

376. 1. బాతయు నెరింగించెద – గ. మ. శ. ష.

377. 1. కంతంత – బ. మ. ల. శ. ష. 2. బాహుడై – అ. ఇ. ఉ.

378. 1 పింగళ హరిత – ఉ. ఎ. ఒ. ఓ. ణ. మ. శ. ష

380. వ. అని పలికి వరంబు వేఁడు మనుటయు నతండు దేవా భవద్దర్శనంబుకంటె మిగుల వరంబునుం గలదే యనుటయు నద్దేవుండు సవిశేషప్రసాదభరితుండై.

381. సీ. ఇంద్రియంబుల కంటఁ డెల్ల భూతంబులుఁ
దెగినను దెగకుండుఁ ద్రిగుణరహితుఁ
డఖిలంబునకు నాత్మయన సర్వసాక్షినా
నజుఁడన నిష్కలుండన వెలుంగు
క్షేత్రజ్ఞుఁ డాతండు జీవుండు వాసుదే
వుండును సంకర్షణుండుఁ జూవె
వారు మనంబహంకారంబు వరుసఁ బ్ర
ద్యుమ్నానిరుద్ధనామోపహితము
తే. లింతయును మన్మయంబ యే నిరువదియును
నాల్గునగు తత్త్వకోటికి నాథుఁడై న
పంచవింశకాభిఖ్యుండఁ బరుమపురుషుఁ
డనియు నాపేరు మఱి పర మరయలేదు.

382. క. విను మేకాంతికుఁ డెవ్వనిఁ
గని నిత్యానందపదము గను నప్పరమా
త్ముని వాసుదేవు నిష్కలు
ననుపముగా నను [1]నెఱుంగు టాత్మహిత మగున్.

383. క. భూతాత్మకమైన యఖిల
ధాతుచయము వెలిగలేదు తను నామొత్తం
బాతతజీవవ్యాప్తిస
మేతముగాకున్నఁ జేష్టనెసఁగదు వత్సా.

384. క. జీవశరీరములు పృథ
గ్భావాకలితములు గాఁగఁ గనుటయు వలయున్
జీవునిఁ గంటి ననుటమా
యావిలసన మస్మదీయ మది మునివర్యా.

---

382. 1. నెఱుంగు డాత్మ హితమగున్ - పెక్కుపతులు.

385. క. జీవుఁడు మత్సముపేతుఁడు
గావు టెఱుఁగవలయు దృఢముగా భక్తిమయుం
బై వఱలు నాశ్రయంబున
నేవాఁ డొందు నను వాని కిత్తు విముక్తిన్.

386. క. ఆదిత్యమరుద్వసుదు
ద్రాదిదివిజగణము నంబుజాసనుఁడు జతు
ర్వేదములు మదాత్మకతం
గాదే తత్త్వ విశేష గౌరవ మొందున్.

387. తే. కమలగర్భుసృజించి సకలజగద్ధు
రానియుక్తునిఁ గావించి యేనివృత్తి
పరత నేకాకినై [1]దివ్యభవ్య మగు స
హాయముగ సంచరింతు మధ్యస్థవృత్తి.

388. వ. ఒక్కొక్కకాలంబుల జగద్ధితంబుగా జన్మకర్మంబులం బూనుదు విను
వారాహరూపంబుదాల్చి హిరణ్యాక్షుని నారసింహమూర్తి ధరియించి
హిరణ్యకశిపుని భృగువంశంబున జామదగ్న్యుం డని జనియించి సర్వక్షత్రం
బును దశరథుం డనురాజునకు రామనామంబునం బుట్టి రావణాసురుం బరి
మార్పం గలవాఁడ భూభారంబు వాపుటకై యాదవకులంబున బ్రభవించి
పురందరనందనుండై యవతరించిన నరుండు దోడ్పడ నక్కార్యంబు నిర్వ
హింతు నేను దొల్లి నరనారాయణు లనియెడు నామంబుల మూర్తిద్వయం
బును ఋషిత్వంబును వెలయ నొలసి లోకరక్షణం బాచరించుచున్నవాఁడ
నమ్మూర్తుల పదంపడి కేలీమానుషత్వంబు గైకొని యిట్లు సేయు నయ్యవ
తారంబునఁ గంసకాలయవన మురనరక బాణప్రముఖులైన కంటకులం
జెఱుతు నందు బాణాసురుం గాతునని పూని మహాదేవుండు మహాసేనాని
సహితుండై యడ్డపడ నమ్మహాత్ముని జయించ బాణునిం బరాభవింతు
నింతకుమున్ను మత్స్యత్వకూర్మత్వంబుల నొంది నిఖిలచ్ఛందోబృందారక
హితం బొనర్చితి మచ్చరితంబులు నీకుం గర్ణగోచరంబులు గాకుండెడు

---

385. 1. మంబున – కొన్ని ప్రతులు.

387. 1. విద్యభవ్య – వా కొన్ని ప్రతులు.

నే మఱియు ధర్మరక్షణార్థంబుగా నేమేమి సేయవలయు నవియెల్లనుం జేయు వాఁడఁ గృత్యంబులు గృతంబులైన మదీయప్రకృతిం బొందుమఁ బరమేష్ఠి నందనా నీ వేకాంతికుండవగుట నీకు నా తెఱంగెల్ల నెఱింగించితినని చెప్పి యమ్మునిం గని యనాహారులు ననింద్రియులు నస్వేదులు సు[1]గంధిశ్వేత దేహులు నగునమ్మానవులం జూపి వీరేకాంతికులు మన్మయధ్యానపరులునై యున్నవారు వీరలకు సమ్మర్దంబుగా మెలంగం దగదు నీవింకం బొమ్మని పరమాదరంబునం బలికి వీడ్కొలిపిన నద్దేవమునిసత్తముండు పరమానంద భరితుండై బదరికాశ్రమంబునకుం జనుదెంచి నరనారాయణులం గాంచి.

339. తే భక్తివీడ్కొని చని మునిప్రతతి కెందు
నచ్యుతాననోద్గతము వేదార్థమయము
యోగసాంఖ్యాత్మకము నైన వాగమృతము
గర్ణపుటపేయముగఁ జేయు గారవమున.

340. వ. నారదుం డట్లు విష్ణుని దివ్యవాక్యవితతి విద్వజ్జనంబులకు వినిపించుచు బ్రహ్మ సభ కరిగి యందునుం బ్రకటించె ననుటయు నప్పద్మభవునకును నది వింతయే యనిన యక్కౌంతేయాగ్రజుతో శాంతనవుం డాశతానందునకు నపరిజ్ఞా తంబునుం గలదే యతనిం గొలువ వచ్చినట్టి సిద్ధసాధ్యాదులకు [1]వినిపించె గాక యని పలికి వెండియు నిట్లనియె.

341. క. క్రమమున వాఙ్మయమగున
య్యమృతము లోకమునఁ బరగె నది మజ్జనకుం
డమితదయఁ జెప్పె నాకును
శమయుత యేఁ జెప్పితిని విశద[1]ముగ నీకున్.

342. క. మునులును సురలును దీనిని
విని కొనియాడుదురు విషు వినుతింతురు భ
క్తినిరూఢులై జపింతురు
మనమునఁ జర్చింతు రతిసమాహ్లాతు లగుచున్.

---

338. 1. గంధశ్వేత - మ. ల. శ. ష. కొన్నిప్రతులు.

340. 1. వినిపించెంగాక - పెక్కుప్రతులు; విసిపించెదంగాన - వా. వీ,

341. 1. మతి - కొన్నిప్రతులు.

393. తే. నీవు నిట్టులచేయు వినీతిపరుఁడు
విష్ణుభక్తుండు శమదమాన్వితుఁడునైన
యట్టివానికిఁ జెప్పుమీ యచ్యుతాన
నోద్గతంబైన యిప్పురాణోత్తమంబు.

394. క. నీవినినయుపాఖ్యానము
లేవియు సరిగావు దీనికిది దీర్ఘాయు
శ్శ్రీవిభవారోగ్యములం
గావించుఁ బఠించినం దగం దను వినినన్.

395. క. అని శాంతనవుఁడు సెప్పిన
విని మోదమునొంది పాండవేయులు దీనిన్
వినుచుఁ బఠించుచు విష్ణుం
గొనియాడుదు రధికభక్తిఁ గురువంశవరా.

396. వ. అని చెప్పి వైశంపాయనుండు వెండియు

397. ఉ. సాత్యవతేయుఁ డీపరమజప్యము భక్తిఁ బఠించుచున్ విన
ద్గత్యభిరాముఁడై నియమతత్పరతం జను దుగ్ధవార్ధికిన్
నిత్యము విష్ణుఁగాంచి మహనీయతరం బగుపూజనంబు సం
స్తుత్యముగాఁగ జేఁతకుఁ గుతూహలసంపద పల్లవింపఁగన్.

398. వ. అనిన విని జనమేజయుండు మోదంబునొంది యమ్మునిసత్తమునితోడ నీవు మోక్షం బత్యంత సుఖం బని చెప్పుదు సకలజనంబులు నభ్యుదయకరంబులైన కర్మవిశేషంబులం దగిలి యుండుదు రొరుల ననేల దేవతలును దద్ధర్మంబు వాటింపక హవ్యభోజనపరత్వం బూని యుండుదు రమ్మహాత్ము లట్లగుట యెట్లొకో యని యేను విచారించు చుండుదు నత్తెఱంగు దేటపడ నెఱిం గింపవే యని యడిగిన నప్పారాశర్యశిష్యుం డాఘావరున కిట్లనియె.

399. క. విమలాత్ముఁడు పారాశ
ర్యమునీంద్రుఁడు శిష్యులను మహాభారతపం
చమములగు వేదముల మే
రుమహీధరవాసియై కరుణఁ జదివించెన్.

400. వ. అట్టియెడ నేనును సుమంతుపై లజై మినులు నీవిప్పుడు నన్నడిగిన చందంబున నమ్మహాత్ము నడిగితిమి దానికి సుముఖుండయి సర్వజ్ఞుండును సదయహృదయుండును నగు సాత్యవతేయుండు మాకు నిట్లని యానతిచ్చె.

401. తే ఏనతీతంబులును వర్తమానములు న
నాగతమ్ములు నగుచగడఖిలవర్త
నంబులును గను దివ్యబోధంబు గోరి
పాలకడలితీరంబునఁ దపంబు సేసి.

402. వ. నారాయణప్రసాదంబునం జేసి సిద్ధమనోరథుండనై తిం గావునం గల్పాదియందుఁ గమలసంభవప్రముఖబృందారకు లాచరించిన కృత్యంబులు గానవచ్చు[1]వానిం జెప్పెద దాన మీయడిగినయర్థంబు దేటపడు వినుండు.

403. క. ఆదిత్యమరుద్వసుగు
[1]ద్రాదిసురులు మునులు నంబుజాసనుఁగని మా
కేది కరణీయ మీశ ద
యావృష్టిని మమ్ముఁజూచి యానతియీవే.

404. వ. అని విన్నవించిన విని భరితాదరుండగుచు నప్పరమేష్ఠివారితో మీకెయ్యది కర్తవ్యంబో యనుతలంపు మున్న నాచిత్తంబునం బొడమి యున్నయది మీరు నిమ్మాట సెప్పి మేలుసేసితిరి మీకును నాకును బ్రబలత్వం బెద్దానం గలుగు దాని నుపదేశించుటకుం బురుషోత్తము శరణుసొత్తము రండని పలికి వారునుం దానును దగ్ధవారాశితీరంబునకుం బోయి ఘోరంబగుతపంబు బహుసహస్రసంఖ్యంబు లగు దివ్యవర్షంబు లాచరించిన వారలకు గంభీర మధురప్రకారయగు వాణి యిట్లని పీతెంచె.

-: విష్ణుఁ డదృశ్యరూపంబున బ్రహ్మాదిదేవతల కుపదేశించిన హితప్రకారము :-

సం. 12 - 327 - 47,48,49.

405. క. మీరచ్చినపనియెఱుఁగుదు
నీవనజభవుండు జగములన్నిటికి గురుం

---

402. 1. దానిం జెప్పెద - పెక్కుప్రతులు.

403. 1. రుద్రాదిసురలు - అ. ఆ ఇ ఉ. ఎ. ఏ.ఐ. వ. బ. కొన్నిప్రతులు. సంస్కృత సమాసమునందు సుర శబ్దమునకు స్త్రీత్వము రాదని బాలవ్యాకరణము.

డేవిధిఁ బనిచిన నదిశ్రుతి
భావితకర్మంబు దానఁబఁ[1]గుఁడు తగఁగన్.

406. వ. ఏనునుం జెప్పెద వినుండు [1]వేదహితంబగునొక్కయాగంబు సేయుండందు భాగంబు నాకుం కల్పింపవలయు ననిన వారుం [2]బ్రీతిఁ బొంది.

407. క. కమలజుపంచినక్రియ యా
గమువైష్ణవమనఁగ జేసి కల్పించిరి భా
గము విష్ణునకం దతఁడ
య్యమరుల మునివరులపై దయను గగనమునన్.

408. వ. అదృశ్యుండై నిలిచి వారలతో నిట్లనియె.

409. క. నాపంపునను బ్రవృత్తి
[1]వ్యాపకమైనట్టిసత్క్రియం జేసితిరి
ట్లీపుణ్యంబునకును ఫల
రూపంబగు దాని నేనిరూపింతుఁ దగన్.

410. వ. మరీచి యంగిరసుం డత్రిపులస్త్యుండు పులహుండు క్రతువు వసిష్ఠుం డను వీర లవ్వారిజభవునకు మానసపుత్రు లిమ్మహాత్ములు నట్టివార వేదాచార్యులు యజ్ఞకార్యధుర్యులు వీరు విధింప సర్వయజ్ఞంబులును మానవులు మాన నీయంబులుగా నడప మీకెల్లను నయ్యాగంబుల భాగంబులు గలిగి తద్భాగంబుల నాప్యాయితులై యుపబృంహణంబు నొందు వారలు సనక సనందన [1]సనాతనకంపిల సనత్కుమారులు పరమేష్ఠిమనోనిర్మితులు సహజజ్ఞానవిజ్ఞానులు నివృత్తిపరులు నై సాంఖ్యయోగంబులకుం బ్రవర్తకులగుచుండుదురు వీరలచేత మోక్షధర్మంబులు [2]సువ్యంజితంబు లగు మీకుం దల్లియుం

---

405. 1. గుఁడ - న. ప. బ. మ. వా. (189) వీ శ. ష; గుడు - వా.

406. 1. వేదహితంబుగా - మ. వా (99) వీ. శ ష; వేదవిహితంబగు - అ. ఇ. ఈ. ఉ. ఊ ఖ గ; వేదవిహితంబయి యొక్క - న; వేదవిదితంబుగా నొక్క - బ. 2. ప్రియంబొంది - కొన్నిప్రతులు.

409. 1. వ్యాపితమై - బ మ. శ ష; వ్యాపకమై - కొన్నిప్రతులు; వ్యాపితియై - ఖ. ల.

410. 1. సనత్సుజాత - ఊ. ప. మ శ. ష. 2. సువ్యక్తస్థిరంబగు - అ. ఆ. ఇ. ఊ. ప. మ. శ. ష; సువ్యక్తంబులగు - ల

దండ్రియు గురుండును నివ్విరించియ మదీయానుశాసనంబున నితండు సర్వానుశాసకుండై వర్తిల్లువాఁడు మత్ఫాలప్రభవుండైన రుద్రుండు సర్వ లోకారాధనీయుండును సకలవరప్రదుండునుం జుండీ మీరు వొండు వేదోదిత కర్మంబు లిక్కమలభవుండును మరీచ్యాదిప్రజావతులుం బంచినట్లు 3నడవం గలయని యిది కృతయుగం బనుపేరింటి యుత్తమకాలంబు దీనియందుఁ బశువులు హింస్యంబులు గావు సంశయంబు వలవదని నిర్దేశించిన.

411. క. మునులును సురలును విష్ణు
న్వినుతించి నమస్కరించి నిజపదములకుం
జనిరి పరమేష్ఠి[1]యొకరుఁడ
చన కచ్చట నిలిచె హరియు సన్నిహితుండై.

412. తే. హాయశిరోభాసితుండును హస్తకలిత
లలితదండకమండలూజ్జ్వలుఁడు సాంగ
వేదముఖరముఖుండునై యావరార్ధ
దృష్టి నిగుడంగ నిలిచి యద్దివిజముఖ్యు.

413. వ. కౌఁగిలించుకొని నీవు సర్వంబునకును విధాతవు గురుండవు ప్రభువవు నయి నడపుము నీయందు సర్వభారంబునుం బెట్టి సుఖనై యుండెద నడపుట నీకెప్పుడేనిఁ గడిందియైతోఁచె నప్పుడేను దోఁచి సమస్తంబును [1]సునీతంబు సేయంగలవాఁడ ననియెఁ దదనంతరం బావిష్ణుం డంతర్హితుండయ్యె నిట్లు యజ్ఞంబులం దగ్ర[2]భాగార్హుండును యజ్ఞధారియునైన యప్పద్మనాభుండు ప్రవృత్తిధర్మంబు బ్రహ్మాదులకుం గృత్యంబు సేసి నివృత్తిధర్మంబునందు నిష్ఠుండును విద్యాసహాయుండును నై సర్వగతుండగుచుఁ జరియించు నని చెప్పి యప్పారాశర్యుండు.

414. క. మొదలఁ గలిగించి జగముల
బదిలంబుగ నునిచి వానిఁ బదపడి తనయం

---

3. నడువంగలయని - కొన్నిప్రతులు.

411. 1. యొక్కడ - వీ. స; యొక్కడు - బ. శ. ష. కొన్నిప్రతులు.

413. 1. సుని హితము - ఉ. ఎ. 2. భాగహారుండును, భాగపరుండును - అని పాఠములు.

దొడిఁగించి మఱియు నెమ్మెయి
నుదారగతి నడపు చిన్మయుఁ[1]గొలుతు హరిన్.

415. ఆ. అజుని విశ్వరూపు నమరుని సర్వాత్మ
రాధినాథు నాద్యు సాంగవేద
వేదితవ్యు నాత్మవేద్యు నీశానున
వ్యయుఁ దపఃఫలాత్ము నాశ్రయింతు.

416. వ. అని మఱియు ననేకప్రకారంబుల నప్పరమముని యప్పుడు భావంబున నెల కొన్న నారాయణుం బ్రస్తుతించి మమ్ముం గలయ నవలోకించి పూర్వ వృత్తాంతంబు [1]ప్రజ్ఞాదృష్టిని నాకున్నయది మీకెఱింగించితి విష్ణుని దివ్యవచ నంబులచొప్పున నడచునది యప్పరమేశ్వరుం గొలువుండు వేదవాక్యంబులం దత్ప్రకీర్తనంబు సేయుం డనియె నేము నట్లకాక యని ఋగ్యజుస్సామం బుల నాత్రిధాముం బ్రస్తుతించి మనంబుల నారాధించితి మని చెప్పి వైశం పాయనుండు వెండియు.

417. సీ. సర్వజ్ఞుఁడగు పరాశరనదంనునిచేత
భాషితంబైన యిప్పరమ పుణ్య
వృత్తంబు సదివిన విన్నను విప్రుండు
వేదవేదియు రాజు విజయశాలి
యును వణిజుండు లాభోపేతుఁడును శూద్రుఁ
డత్యంతసుఖియును నగునరేంద్ర
కన్య సద్వరకరగ్రహణ బు వడయు గ
ర్భిణియైన కాంత సద్గుణునిఁ బుత్రుఁ
ఆ. గాంచుఁ బ్రసవ[1]కాలకలయందు నెఱదప్పి
యున్న బిడ్డగలుగు నువిద సుఖక

---

414. 1 హరిగొలుతన్ - బ. మ. వీ. శ. ష.

416. 1. ప్రజ్ఞాదృష్టి - కొన్నిప్రతులు.

417. 1. కాలంబునగనగ లేక బిట్టు నెఱిదప్పియున్నను బిడ్డగలుగు మువిదనుదకప్రసూతియై నొప్పిపడక వంధ్యసంతానసిద్ధి సంవసతనొందు - శ. ఇచ్చట తేటగీతిపద్యము వ్రాయ బడినది.

రప్రసూతి నిర్భరతనొందు వంధ్యసం
తానసిద్ధి సమ్మదంబు నొందు.

—: భగవన్నామనిర్వచన ప్రకారము :—

సం. 12-328-3

418. వ. మఱియు నెవ్విధంబు మనోరథంబులైనను సఫలంబులగు ననిన విని జనమేజయుండు గూఢంబులగు విష్ణునామంబుల నిర్వచనంబులు వినవలతు వివరింపవే యనుటయు వైశంపాయనుం డమ్మహీనాయకునితో నర్జునుం డడుగం గృష్ణుండు వివరించిన నిజనామంబుల నిరుక్తి తెఱం గెఱింగించెద నాకర్ణింపు మప్పార్థుని బోధించుటకై యద్దేవుం డిట్లనియె.

419. తే. నరుఁడు నారాయణుండు ననంగఁ బరగు
నిత్యపురుషులు నీవును నేనుఁ జుమ్ము
భువనహిత మాచరింపఁగాఁ బూని వేడ్క
వచ్చి యిమ్మహి బుట్టినవార మనఘ

420. వ. గూఢంబులగు మదీయాభిధానంబుల యర్థంబులు దేటపఱిచెద నాకర్ణింపుము.

421. క. నారము లనఁగా జలముల
పే రయనం బనఁగ నెలవు ప్రీతిగ నాకున్
నారము లనయం బగుటను
నారాయణుఁ డంద్రు జనులు నన్నుఁ గిరీటీ.

422. క. వసియింతు నే జగముల
న్వసియించున్ జగములెల్ల నాయం దిప్పై
పొసఁగి వెలుంగుచు నుండుట
నసదృశగుణ వాసుదేవుఁ డనఁగఁ బరగుదున్.

423. క. వ్యాపించి రోదసీకుహ
రాపూర్ణత్వమున నునికి నధికక్రమణ

శ్రీపొలుపున విష్ణుండను
దీపితనామంబునను [1]బ్రతీతుఁడ నగుదున్.

424. తే. దమము నాఁగల యుత్తమధర్మ మెడఁద
నలవఱిచి నన్నుఁ గామించు నార్యజనము
ఁవియు భువియు నానడుమున తేజరిల్లి
నట్టులగుట దామోదరుఁ డంద్రు నన్ను.

425. ఆ. అన్నమును జలంబు నమృతంబు వేదంబుఁ
బృశ్నియనఁగ నొప్పుపేరఁ బరగు
నది మదీయ గర్భమగుట విద్వజ్జను
లనఘ పృశ్నిగర్భుఁ డంద్రు నన్ను.

426. క. ఇనరశ్ములుఁ జంద్రాంశులు
ననలశిఖలు గేశసంచయము నాకుం గా
వునఁ గేశవాభిధానం
గొనియాడుదురు ననుఁ బ్రబుద్ధ జనంబుల్.

427. క. క్షత్రము బ్రహ్మము నై లో
కత్రాణన మాచరింపఁగా వలసి పృథా
పుత్రా[1]యగ్నిషోములు
చిత్రస్థితి వెలుఁగుదురు ప్రసిద్ధాకృతులన్.

428. వ. అనిచెప్పి బ్రహ్మక్షత్రపదంబులు విప్రరాజనిర్దేశంబు లగుట దేటపడం బలికి విప్రులరాజులమహానుభావంబులు విలసిల్లినయెడలు నిదర్శనంబులుగా నిరూపించి యుపన్యసించి యవియెల్ల [1]నగ్నిషోమమాహాత్మ్యంబు గావు టెఱింగించి.

---

423. 1. బ్రదీప్తుఁడనగుదున్ - ప. బ. వీ. శ. ష. స. పెక్కుప్రతులు.

427. 1. యగ్నిష్టోములు - అ. ఆ. న ప. బ. మ. శ. ష. కొన్నిప్రతులు. అగ్నియు సోముడును అను ద్వంద్వమున అగ్నిష్టోములు అ ను రూ ప ము ఆ ర్ష ము. అగ్ని + స్తోమ = అగ్నిష్టోమము - యజ్ఞ విశేషము. 'వీ' ప్రతియందు అగ్నిషోమ అనియే కలదు.

428. 1. నగ్నిష్టోమమహాత్మ్యంబు - శ. ష పెక్కుప్రతులు.

429. తే. [1]బోధనస్థాపనంబులు బుధవరేణ్య
యగ్నియును సోముఁడును జేసి యఖిలజగము
[1]నధికహర్షముఁబొందింతు రవ్యయప్ర
వర్తనత్వంబు దమయందు వఱలుచుండ.

430. క. అనఘా [1]యగ్నిషోముల
ననుఁగా భావింప జగమునకు నెపుడు హితం
బొనరింతుఁ దత్సంస్కృతములఁ
బొనరిన మద్భవ్యనామముల [2]వివరింతున్.

431. ఆ. పరమవరదలోకభావనేశ్వర హృషీ
కేశనామకము లహీనచిత్త
యనియు మఱియు నిట్టులను యాగములభాగ
[1]మాహరింతుఁ గాన హరియు నంద్రు.

432. సీ. [1]గోవనమహియది గుహలోనఁ బడకుండఁ
జెంది యెత్తుటను గోవిందుఁడనియు
[2]వీతలోమంబులచేత నొప్పార [3]నా
విష్ణుండగుట శిపివిష్టుఁడనియుఁ
గర్షణక్రియ భూమిఁ గావింతుఁ ఛాయయుఁ
గృష్ణంబు గావునఁ గృష్ణుఁ డనియు

---

429. 1. బోధనంస్థాపనంబులు - మ శ ష 2. సఖిల - అ. వీ. శ.

430. 1. యగ్నిష్టోమము - శ. ష. పెక్కుప్రతులు. 2. వినుపింతున్ - శ. ష. కొన్ని ప్రతులు.

431. 1. హరణయేనొనర్ప హరియు - అ. ఇ. ఉ.

432. 1. ఇచ ట మూలమిట్లున్నది. "నష్టాంచదగణీ పూర్వమువిందమ్ వైగుహాగతాం। గోవింద ఇతితేనాహమ్ దేవైర్వాగ్భిరభిష్టుతః" 2. వీతలోమంబులచేత - పీ. సః పీతలోమ బుల - న. ప. బ. మ. ఉ; పేతలోమంబులచేత నొప్పార నావిష్టుఁడగుట శిఖ విష్టుఁడనియు - శ ష. ఇచ్చటమూలము
"శిపి ః ప్రోక్తి చాఖ్యాయాం హీన రోమచ యోభవేత్ తేనాలిప్తింతు యత్కించిత్ శిపి ః ప్రోక్తి చ స్మృతః" 12 - 342 - 7 చిత్రశాలాప్రతి. దీని వైవ్యాఖ్యానమున గలదు. 3. నావిష్టుఁడగుట - తాళపత్రప్రతులు.

నలవడసస్సద్వ్యయంబును నాయందు
సమవేతమైయున్కి సత్యుఁ డనియుఁ
తే. దాత్త్వికంబైన నాకు జాతత్వవికృతి
లేమి నజుఁడనియును నదిలేకపోయి
నపుడు తదనంతరక్షయ మందకునికి
బుధుఁ ధోక్షజుఁడనియుఁ జెప్పుదురు నన్ను.

433. క. సత్త్వముననుండి తొలఁగమి
సత్త్వము నాచేతఁ జేసి [1]సత్తఁబొరయుటన్
సత్త్వమయజన్ముఁడగుటను
సాత్త్వతుఁ డనునామము య్యె జనవర నాకున్.

434. తే. చ్యుతములేకున్కి యచ్యుతుఁడ వాత
ముఖ్యధాతుత్రయాకారమున శరీర
ధారకుండ నై యున్కిఁ ద్రి[1]ధాతువును న
నంగఁ బరగుదు మునివచనంబులందు.

435. క. ఘృత మర్చిస్సంపదయు
ఘృతార్చిరభిధానమొందఁ గ్రీడి వృషము వి
శ్రుతధర్మము ధర్మమయ
స్థితితమున వృషుఁడనం బ్రసిద్ధి వహింతున్.

436. తే. ఆదిమ ధ్యాంతములు నాకు నరయలేమి
[1]నయ్యనాదియమధ్యుఁ డనంతుఁడనఁగఁ
జెల్లు [2]పేళ్లులు శుచులు నాచెవులకింపు
లగుట మునులు శుచిశ్రవుఁ డంద్రు నన్ను.

437. ఆ. ఒక్కశృంగమునన యుర్వియెత్తితి వరా
హావతారలీల యతిశయిల్ల

---

433. 1. సత్త్వము బొరయన్ - శ. ష; శాంతి బొరయుటన్ - ఏ. ఖ. ల.

434. 1 ధాతుడనగ - అ ఘ. న.

436. 1. నైయనాది - వా. వీ; నగుననాది - మ 2. నాపెళ్ళు - ప. వీ; పేళ్ళాశుచులు నాదుచెవుల - ఉ ణ మ శ. ష. ఆచ్చట మూలము "శుచిశ్రవణీయాని శృణోమిహాధనం జయ। నచపాపానిగృహ్ణామి। తతోఽహమ్వైశుచి శ్రవాః చిత్రశాలాప్రతి 12_342_91

నట్టులగుటఁ జేసి యార్యానప్రియ
నాకు నేకశృంగనామము యొ్య.

438. క. వినుతమగులోకరేచన
మున నన్ను [1]విరించుఁ డంద్రు బుధ[2]నుత [3]రవియం
దనుపాధిక విద్యాస్థితి
నునికిం గపిలాభిధాన ముల్లసిత మగున్.

439. క. విను యోగంబు హిరణ్యం
బనఁ బరగును యోగగర్భుఁడగుటను విద్వ
జ్జనములు హిరణ్యగర్భుం
డని నను గొనియాడుదురు మహాగుణశాలీ.

440. తే. నరుఁడు నారాయణుండు ననంగ లోక
రక్షణార్థంబుగాఁగ ధర్మమున కేను
బుట్టినాఁడఁ గావునఁ బాండుభూపతనయ
నాకు ధర్మజుఁ డనియెడు నామమయ్యె.

441. వ. [1]ఇట్లు వుట్టి గంధమాదనంబున నేను దపంబు సేయుచుండ నక్కాలంబునఁ గాలాంతకుండు దక్షునియజ్ఞంబున కలిగిన నది భీతిం బఱతెంచి నాయురస్థ్సలంబు నొందిన మదీయకేశంబులు ముంజనిభంబు లగుటం జేసి ముంజకేశుండను పేరుగలిగె నారుద్రుండు రౌద్రాకారంబున నయ్యజ్ఞంబు వెనుకొని నాపయిం గవిసిన నొక్కయుపీక పరశురూపంబుగా నభిమంత్రించి యతని పయిం బ్రయోగించిన నతండు దాని [2] ఖండితధారబు సేయుటం జేసి ఖండపరశు వను నభిధానంబునుం గలిగె ననుటయు.

442. క. విని పార్థుఁ డిట్లు గలిగిన
యనియం దారుద్రునకో జయము నీకో క

---

438. 1. వివరించియంద్రు - వీ. శ. ష. పెక్కుప్రతులు. 2. జనతతియందు - ల 3 కవియందు - ఈ. ఖ. ఘ ష ఇచ్చట మూలము "విద్యా సహాయవంతం మా మాదిత స్థంసనాతనం" అనుటచే రవియను పాఠమే యుక్తము.

441. 1. అట్లయి యుండి - బ. మ శ. ష 2. ఖండేభూతంబు - వీ స; ఖండిత ధారణంబు - బ మ. శ. ప,

గ్గెను దానితెఱం గేర్పడ
వినఁ గౌతుకమొలసెఁ జెప్పవే విశ్వాత్మా.

-: శివకేశవుల పరస్పర కోపప్రసాదముల విధము :-

సం. 12 - 509 - 8

443. వ. అనిన విష్ణుం డర్జునున కిట్లనియె.

444. సీ. రుద్రనారాయణ రూపప్రవర్తిత
మూర్తిద్వయము రణమునకుఁ జొచ్చి
పరమసంరంభంబు వాటింప నుద్వేజి
తములయ్యె నఖిలభూతములు శ్రుతులు
మునులకుఁ దోఁపవయనలంబులాహుతుల్
గొనవయ్యెఁ బగిలె దిక్కులు నభంబు
ధరణివడంకె భూధరములు దిర్దిరం
దిరిగె దేవతలకు దిగులుసొచ్చె
తే. [1]నానసము పల్లటిల్లంగ నజుఁడు గలఁగె
నిట్టులెందును సంక్షోభ మెసకబొసఁగ
నావిధాత మునీంద్రులు దేవతలును
దన్ను వేష్టింప వచ్చె సత్వరము గాఁగ.

445. వ. వచ్చి రుద్రునకుం బ్రణమిల్లి సంప్రార్థనంబు దోఁప నిట్లనియె.

446. క. శివుఁడవు నీవు జగములకు
శివమొనరింపంగ వలదె చేయుము క్రోధ
ప్రవిహతి విష్ణుం డనఁగా
శివుఁ డన నొఁకఁ డౌట దివ్యచిత్తము యెఱుఁగున్.

447. తే. నిగమవేద్య మద్వంద్వంబు నిర్గుణంబ
మూర్తమనియెడు తత్త్వంబు మూర్తిభేద
కలనమున [1]లోకమున ద్విధాకారియయ్యెఁ
గాక హరియన నీవనఁగలదె వేఱు.

---

444. 1. నానసము - ణ బ ఉ, స; నాకసము - కొన్ని ప్రతులు.
447. 1. లోక సంవిధాకారి - ణ. న. మ. ఉ. శ. ష.

448. వ. అని బోధించి వెండియు.

449. క. నరనారాయణు లనఁగాఁ
బురహర జగదాదియైనపురుషులు మనముం
బరికింపఁ దన్మయత్వ
స్ఫురితులము ప్రసన్న దివ్యబుద్ధిం గనుమా.

450. ఆ. [1]తెలుపు మితని నసుడుఁ దేటికోపంబు వో
విడిచి నన్ను [2]గెలిచె మృదుఁడు పార్థ
యేను నతనితోడ నిట్లంటి మృదుసత్య
[3]పథ్యమునిమనోజ్ఞ భంగికముఁగ.

451. క. విను నెవ్వఁడెఱిఁగె నాతఁడు
నను నెఱిఁగినవాఁడ నిన్ను నమ్మిగ సేవిం
చిన [1]నదియ నన్నుఁ గొల్చుట
యను[2]వాదిత లేదు భేద మరయఁగ మనకున్.

452. క. శ్రీవత్సము శూలాంకిత
మై వెలయుంగాక యిప్పు డాదిగ నాకున్
నీవును మత్పాణ్యంకో
ద్భావన శ్రీకంఠుఁ డనఁగఁ బరగుము [1]శర్వా.

453. వ. అని యివ్విధంబున.

454. క. ఇతరేతరమతిసంభా
వితలక్షణకలన [1]మొంది వృషవాహనుతో[6]

---

450. 1. తెలపుమితని - స. 2. తెలచె మృదుడు - ఆ. ఇ. ఊ. ఖ. ట. వా. (1962) ష; తెలిపె - బ. శ. స; దలచె - ఈ. క. గ. ఘ. ణ; తెలిసె - అ. ఓ. ల. 3. పదము నురుమనోజ్ఞ - స

451. 1. యవడు - బ. మ. శ. ష. స. 2, పాధికలేదు - ఆ; పాధిత - స; మానము - క. గ. ట. డ. చ. ప; వాసిగ - ఈ. ఒ. ఓ. ఖ. ల. స.

452. 1. చెలియా, చెలివై, శూలీ, రుద్రా - అని పాఠములు.

454. 1. మొలసి - క. బ. మ. శ. ష.

నతినిర్మలసఖ్యము సే
సితి బ్రహ్మాదులును [2]సంతసిల్లిరి విజయా.

455. వ. మదీయనామనిర్వచనంబులును రుద్రునితోడిరణంబున నైన జయంబు తెఱంగును నీ కెఱింగించితి.

456. క. నానారూపంబుల ని
ట్లేను బ్రవర్తింతు జగము లిన్నింటను నీ
శానుఁడు నభవుఁడు నమృతుఁడు
నైన శివుని నీవు గొలువు మర్జున యెపుడున్.

457. తే. ఏను రక్షింప జయము నీకెరకమెసఁగె
సమరమున శూలపాణివై శత్రుకోటి
నీదు మునుమున వధియించు నిరుపమాన
తేజు రుద్రుఁగా నెఱుఁగుము ధీరచిత్త.

458. వ. అనియె నని చెప్పిన విని జనమేజయుండు.

459. క. అరుదే సర్వేశ్వరుఁడగు
హరితోడుగ జయముగొనుట యర్జునునకు న
ప్పురుషోత్తము బాంధవులై
పరగిరి పెఱవినుతులేల పాండుసుతులకున్.

460. వ. అని పలికి యిట్లనియె.

461. క. నారదుఁడు పరమపురుషుని
కారుణ్యము వడసి వచ్చి క్రమ్మఱ నరునిన్
నారాయణునిం గాంచుట
సారమతిం జెప్పి తీవు సంయమివర్యా.

-: హరినారాయణ నారద సల్లాపప్రకారము :-

సం. 12 – 331 – 16

462. వ. తదీయసల్లాపవిశేషంబులు విన వలతుం జెప్పు మనిన నప్పుడమిఱేనికి వైశంపాయనుం డిట్లనియె.

---

2. సంతసించిరి – ఎ. క ఖ డ. ల.

463. క. నారదుఁడు వచ్చి నరునిన్
నారాయణుఁ గాంచి భక్తినమ్రుం డైనన్
వా రతనికి నాతిథ్యము
గారవమున నడపి యడుగఁ గా వారలతోఁ.

464. వ. అద్దేవముని యిట్లనియె.

465. క. శ్వేతద్వీపంబున భవ
దాతతకృపఁగానఁ బోలె నచ్యుతుఁ దద్రూ
పాతిశయము మీచందము
యాతనికడఁ గంటి మిమ్ము నద్భుత మెసఁగన్.

466. క. శ్వేతులు నింద్రియవర్జిత
చేతస్కులునైన నరులఁ జెలువుగ [1]మౌనో
పేతులఁ గంటి నచట వా
రా తేజోమూర్తికిని దయాపాత్రంబుల్.

467. వ. అద్దేవుండు వత్సలుండయి వారలతోడం గూడి విహరించుచుండు నామీఁదం గృపసేసి క్షేత్రజ్ఞప్రకారంబు సకలంబును దేటపడ ననుగ్రహించి యాగామి నిజప్రాదుర్భావంబుల తెఱంగెల్ల నెఱింగించె శ్వేతద్వీపం బనునది శాంతి స్వరూపం బందు సూర్యసోమాంశువ్యాప్తియు వాయుసంచారంబును లే దాలోకనాథునకు నేకాంతికజనంబులం గడచిన ప్రియులు లేకునికి యెఱింగి యేకాంతినై యుండితి నవ్విభుండు వీడుకొలుప మీకడకు వచ్చితి నిచ్చట మీకుం గారుణ్యభాజనంబనై యుండెద ననుటయు వార లతని కిట్లనిరి.

468. తే. పడసి తద్దేవుఁగానఁ దద్భాషణములు
వింటి నీవు ధన్యుండవు గంటి మేము
నచట నీయున్న తెఱఁగెల్ల నిచట మునికి
మేలకాకయుండుము పరమేష్ఠితనయ.

469. క. దైవముఁ బిత్ర్యంబును ద
ద్దేవసమారాధనంబు దెల్లము శ్రుతిసం

---

466. 1. మౌనస్పృతుల - ణ న. మ వీ. శ. ష; మౌనప్రీతులు - ఆ. ఆ. ఏ. క. డ. బ; మౌనివ్రాతుల - ఈ. ఓ. ఘ. చ.

భావిత మది తత్పరతన్
నీవేకాంతివయి నిలువు నిర్మలహృదయా.

470. ఆ. అనిన సంతసిల్లి యద్దేవముని వేయు
దివ్యవత్సరములు భవ్యతపము
నియతి నాచరించెఁ బ్రియమున వారు ద
న్నాదరింపఁగాఁ దదాశ్రమమున.

471. వ. అ ట్లేకాంతియై తపంబు సేసి యత్యంతశాంతి నొంది నారదుండు నరనారాయణుల వీడ్కొని హిమవన్నగంబునకుం జని తన యాశ్రమంబునందు బృందారకాది విశిష్టపూజితుం[1]డై యుండె నని చెప్పిన విని సంప్రీతుండైన జనమేజయుతో వెండియు వైశంపాయనుం డిట్లనియె.

472. ఉ. పాండవవంశవర్య పటుపాపవినాశని యైనయిక్కథన్
నిండుమనంబుతో వినుట నీవు కృతార్థుఁడ వైతి శాశ్వతా
ఖండసుఖాత్మ విష్ణు నధికస్థిరభక్తి సమాశ్రయింపు నీ
కొండొకఁడేల యిమ్మెయి మహోన్నతిఁ జేయు జగత్త్రయంబునన్.

473. క. లే వుభయలోకములు హరి
పై విద్వేషంబు గలుగు పాపాత్ములకున్
భూవర యిట్టిజనుల పితృ
దేవతలకు నరకమగుటఁ దెలుపును శ్రుతులున్.

474. క. హరి యాత్మయెల్ల వారికి
నరవర తనయాత్మపై మనంబున దృఢత
త్పరభావము లేని కుజనుఁ
బొరయవె యాపదలు వేఱ బోధన[1]మేలా.

475. క. మునివరుఁడు గంధవతినం
దనుండు నాగురుఁడు గరుణ దళుకొత్తఁగఁ జె
ప్పినవాక్యంబుల యర్థము
లనఘా యివి నీవు వీని నలవఱపు మదిన్.

---

471. 1. దగుచుండె - కొన్నిప్రతులు
474. 1. లేలా - కొన్నిప్రతులు.

476. శా. విద్వన్మోదవిధాయి నిర్మలవచోవిస్ఫూర్తి విఖ్యాతుఁ గృ
ష్ణద్వైపాయను నీవెఱుంగుము విభున్ నారాయణుంగా విప
శ్చిద్వంద్యం బగుభారతాధ్యయనముం జేయంగ శక్తుండు ధ
ర్మాద్వైతుండు సరోజలోచనుఁడ కాకన్యుండు తద్వాచ్యుఁడే.

477. క. బహువిధధర్మంబులు లో
కహితంబుగ నిట్లు సెప్పఁగా నిర్మలతా
మహనీయధిషణుఁ డగున
మ్మహాత్మునక [1]తీరుఁ గురుసమాజవరేణ్యా.

-: హయగ్రీవదేవ మాహాత్మ్యాభివర్ణనము:-

సం. 12 - 335 - 9, 10.

478. వ. అనిన విని సవిశేషసమ్మదుఁడై జనమేజయుండు వైశంపాయనుతో హయ
శిరోభాసితుం డగు విష్ణుండు వేదకు సన్నిహితుం డయ్యెనని చెప్పితి నప్పురు
షోత్తముం డప్పుడేమిటికై యామూర్తి వహించె నత్తెఱం గెఱింగింపు
మని యడిగిన నమ్మని యమ్మనుజపతి కిట్లనియె.

479. సీ. ప్రళయకాలంబున జలముల విష్ణుండు
యోగనిద్రారతి నొంది మేలు
కాంచి లోకంబులు గావింపఁ దలఁప న
హంకార మెసఁగె బ్రహ్మాభిధాన
కలితమై తన్నాభికమలంబునం దిట్లు
జనియించి యాబ్రహ్మకలసృష్టి
కాదిభూతములుగ వేదముల్ నాలుగు
గలిగించె నప్పు డక్కమలనాభు
ఆ. [1]నందు మను లయించినట్టి గుణంబులు
మూఁటఁదొలుతసత్త్వమునకుఁ [2]దోఁపు

---

477. 1. చెల్లు - అ ఆ బ మ. శ. ష. స.

479. 1. గీ. నందు మన్నుదయించిన యాగుణములు, మూట తొలుతను యాసత్త్వమున
నజుండు మరియు రాజసమునను తామసమువలన దానవద్వయ మయ్యెను ధారు
ణీశ - ఆ ప్రతిలో ఆటవెఱదిఒదులు తేటగీతిపద్యమున్నది. 2. ప్రాపు-ఖ. ల.

కలిమి దానసేనుండెఁ గమలోద్భవుఁడు రజ
స్తమము లసురలయ్యె ధరణినాథ.

480. క. విను కైటభుండు నామదు
వనఁ బేర్చిన యద్దురాత్ము లవ్వేదములం
గొని వేగ చని రసాతల
మున వైచిరి గాఢబంధములు సేసినృపా.

481. వ. దాన నవ్వేధ విహ్వలించి.

482. క. లావును దృష్టియు గతియును
నావేదచయంబ నాకు నవియడఁగిన నే
నే విధి సృజింతు లోకము
లేవాఁడీయెడరు [1]దలుఁగు నింకెట్లొక్కో.

483. వ. అని [1]పలవించి.

484. ఆ. విష్ణు బహువిధములు వినుతింప నజ్జల
శాయి హయశిరంబు సకలవర్ణ
భాసురంబునైన పరమాద్భుతంపు రూ
పంబుదాల్చి వేదపరత నొంది.

485. క. పాతాళమునకుఁ జని యం
దాతత మై ప్రణవరూపమగు నాదం బు
ద్యోతితము సేసె నది యా
దైతేయులు విని పటుప్రతాపం బెసఁగన్.

486. క. ఆనాదము దెసకుం జన
దానవరిపుఁ డొందువలనఁ దా నరిగి తదీ

---

3. నుండి కమలోద్భవుండు - కొన్నిప్రతులు.

480. 1. కైటభుడు మధువును ననబేర్చిన - స.

483. 1. మాన్పు - అ. వీ మ. ష; దలగనింకెట్లొక్కో - ఉ. ఒ. డ. ణ. ఖ ల; దలగు దలగునిది యెట్లొక్కో-ప.

483. 1. విలపించి - ఘ. ద. ప; పలవరించి - ఏ. క.

యానూన[1]బంధ[2]పీడిత
లైనశ్రుతులు విడిచి తెచ్చి యజునకు నిచ్చెన్.

487. తే. ఇచ్చి యెప్పటియట్ల యహీంద్రతల్ప
శయనుఁడై యుండె నట తమ చనినచోట
నెవ్వరిగానకాదైత్యు లెచటశ్రుతులు
దారు మును వెట్టి రందు సత్వరముగాఁగ.

488. ఆ. అరిగి యచట వాని నరసి కానక రభ
సమునఁ గలయఁ దిరిగి శార్ఙ్గిఁ గాంచి
యుద్ధమునకుఁ బిలువ నద్ధరణీధరుం
డడరి సమయఁజూచె నసురయుగము.

489. వ. ఇట్లు విష్టరశ్రవుండు సృష్టికార్యంబు [1]నిర్విఘ్నంబుఁ జేసిన విధాత యప్పని [2]సునీతంబు సేసె నాఁటనుండియు హయశిరోమహితయగునమ్మూర్తి దక్కిన మూర్తులంటె నెక్కుడయ్యె నాజగత్కర్తను వేదంబు[3]లు నాశ్రయించి యుండునని చెప్పి వెండియు.

490. క. హరిసత్త్వాదిగుణంబులఁ
బొరిఁబొరిఁ గలిగింప బెంపఁ బొలియింపఁగ భూ
వర యవి యెక్కువఁ దక్కువఁ
బొరయుచుఁ బరివర్తనంబు బొందుచు నుండున్.

491. క. గుణవంతుఁడు గుణరహితుఁడు
గుణకల్పనతత్పరుండు గుణనాశనవై
పుణశాలి గుణనిబద్ధుఁడు
గుణమోక్షణకరుఁడు శార్ఙ్గి కురుకులముఖ్యా.

492. క. వినునారాయణపరములు
జననాయక వేదములును [1]జన్నంబులుఁ ద

---

488. 1. బద్ధపీడితలైన - ఆ. ల. 2. పీడితమైన - అ. ఐ.

489. 1. నిర్వర్తించిన - ల. 2. సుహితము - ఉ. ణ. 3. లనుసరించి - కొన్నిప్రతులు; లునాదరించి - అ ఖ; లునావరించి - ప.

492. 1. శాస్త్రములు - ఏ. ఐ. క. ఖ; జన్మములు - మ.

క్కినపుణ్యసమారంభము
లును రసముఖ[2]గోచరంబులును భూతములున్.

493. వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనుతో నేకాంతికజనులు లోకోత్తరులని చెప్పి తయ్యేకాంతికత్వం బెట్టిది యెఱింగింపవే యనుటయు నతండతని కిటనియె.

494. ఆ. సాంఖ్యయోగ[1]పరమసారభూతం బిది
మున్ను వింటి యుద్ధమునకుఁ జొరక
కరుణనార్ద్రుడైన [2]గాండివి బోధింపఁ
గృష్ణుఁ చెప్పినట్టి గీతలందు.

-: వైశంపాయనుఁడు జనమేజయున కేకాంతికధర్మ మెఱింగించుట :-

సం- 12-336-8.

495. క. నిర్మలమగు నేకాంతిక
ధర్మము నారాయణోదితంబై క్రియలం
గర్మఠుఁడగు బ్రహ్మమతిని
ధార్మికవర యొలసె నతఁడు దయ సిగురొత్తన్.

496. క. దక్షునకు నెఱింగించిన
దక్షు డు బోధించెఁ దనదు ప్రౌహిత్రు జగ
చ్ఛక్షుని నాసవిత్రుండు మ
నుక్షితిపతి కిచ్చె నవ్వినుతధర్మంబున్.

497. క. మను విక్ష్వాకున కొసఁగె న
తనివలనఁ దదీయయోగ్యతాకలితులు స
జ్జనములు వడసి రనేకులు
విను నారాయణునిచేత విని నారదుఁడున్.

---

493. 2. గోచయంబులును - ఓ. ఖ. ల.

494. 1. మతము - అ. క. ఖ. 2. గాండివి (ఈ) బోధింప - కొన్నిప్రతులు.

498. క. తగియెడు శిష్యుల కొసఁగెను
జగతీశ్వర యిట్టులది ప్రశస్తంబై యి
జ్జగములను గలిగె విను మ
య్యగాధధర్మంబు దుష్కృతాప్రాప్యమగున్.

499. క. దాని కహింసయ మూలము
దానన హరిప్రీతుఁడగు నతండన ధరణీ
జానీక్షేత్రజ్ఞుం డనఁ
గా నొక్కఁడ యగుట దెలియఁగా వలయుఁ గడున్.

500. క. ఏకద్విత్రిచతుర్వ్యా
హాకారతఁ దోఁచుచుండు హరి భక్తజనా
[1]లోకమున వాసుదేవా
ద్యోకః ప్రాప్తముగఁ దత్తదుచితస్ఫూర్తిన్.

501. తే. వాసుదేవుండు ప్రథ[1]మంబు వసుమతీశ
యోలి సంకర్షణుండుఁ బ్రద్యుమ్నుఁడును ద్వి
తీయకంబుఁ దృతీయంబుఁ దెల్ల మచ్చ
తుర్థ మనిరుద్ధుఁ డిట్లు చతుర్విధములు.

502. క. ఈనెలవులఁ దోఁచును హరి
దానొక్కఁడ యింద్రియప్రతతి కందం డే
కానూనభక్తి కగపడు
దానికిఁ దపమును శమంబు దమమును వలయున్.

503. క. శాంతిపరినిష్ఠునకు నే
కాంతికధర్మంబు గరతలామలక మగుం
జింతాతంతుత్రుటనా
త్యంతవిదగ్ధంబు సూవె యది మనుజేంద్రా.

---

500. 1. లోకనము - ఆ ఐ. ఒ. క. బ శ. ష.

501. 1. ముందు - శ. కొన్నిప్రతులు.

504. క. అనిన నతఁ డిట్టిధర్మము
గొనియాడక వ్రతము లొందు గోరి నడపఁగాఁ
బనియేమి యెఱింగింపుము
జనములచందంబు నాకు సంయమివర్యా.

505. క. అని యడిగిన వైశంపా
యనుఁ డతనికి నిట్టులనియె నది గల దధిపా
విను సాత్త్వికమును రాజస
మును దామసమును వికార[1]ములు మానసముల్.

506. తే. వికృతులందును సత్త్వస్థవిధము మేలు
దాన హరిఁ బొందవచ్చు నతండు నడపుఁ
దత్ప్రకారుల కుశలంపుఁ దంత్రమెల్ల
వారలేకాంతికులు పెఱవారి వినుము.

507. క. కలగొన రాజసతామస
ములయిన భావములు వికృతిఁ బొందింపఁగ మ
ర్త్యుల కేకాంతికవృత్తిని
నెలకొనఁగా నెట్లు వచ్చు నిర్మలధిషణా.

508. క. వారికిఁ బ్రవృత్తిలక్షణ
తారూఢంబైన ధర్మ మలవడు హరికిం
గారుణ్యపాత్రములు గా
రారయ వారన్యపథసమాశ్రితు లగుటన్.

509. క. [1]ఏకాంతిజనంబులు సు
శ్లోకుం డగుహరి మనంబులో నుండుదు రా
లోకింప వారి కతనికి
నేకత్వము గలదు దెల్ల మిది వేదములన్.

---

505. 1. మూలములనుమి - ట.

509. 1. ఏకాంతిక జనములు - మ. ల. శ. ష, కొన్ని ప్రతులు.

510. క. ఈ తెరువు మద్గురుఁడు సం
ప్రీతిని దయ నన్ను నాదరించుచుఁ జెప్పెం
జేతశ్శుద్ధి[1]కలనమెయి
వీతదురిత మైనభంగి విన్నది యధిపా.

511. క. చాలిన నీవును హరి ని
ట్లాలోకింపుము నిరంతరానందశ్రీ
శాలి వగుదనిన నాభూ
పాలోత్తముఁ డాతపస్వి పతి కిట్లనియెన్.

512. తే. వేదములు సాంఖ్యమును యోగవిధియుఁ బాశు
పతముఁ బాంచరాత్రంబు నాబహువిధములఁ
జెల్లు బోధసాధనముల కెల్ల నిష్ఠ
యొక్కటియె యివి భిన్ననిష్ఠోదితములో.

513. వ. నాకెఱింగింపవే వీనికిం బ్రవర్తకు లెవ్వరు వారలం జెప్పు మని యడిగిన జనమేజయునకు వైశంపాయనుండు.

514. ఉ. ద్వీపమునం బ్రబోధపరిదీపుని వేదనిధానముఁ జగ
ద్వ్యాపక తేజు గంధవతియందుఁ బరాశరసంయమీశ్వరుం
డేపురుషోత్తముం [1]బడసి యీడ్యతమోన్నతి నొందె లోకశి
క్షాపరు భారతాధ్యయనకారకుఁ గొల్చెద నమ్మహాత్ముని న్.

515. వ. అనుచుం గృష్ణద్వైపాయనధ్యాన[1]పరాయణుం డగుచుం బలికి యా భూవిభున కభిముఖుండై.

516. క. విను మీతంత్రంబులకె
ల్లను నరయఁ బరాయణం బలఘుతరసంవి
త్తనుఁ డగునారాయణుఁడ య
తనిఁ బొందఁగ ఋజువులగు పథములివి యధిపా.

---

510. 1. వలన - ల.

514. 1. బడసె నీడ్యతమోన్నతులోన్ - కొన్నిప్రతులు.

515. 1. పరవశుండగుచు - బ. శ. ష.

517. వ. వేదంబులకుం బ్రవర్తకుండు నారాయణనందనుం [1]డపాంతరతముం డను పేరం బ్రసిద్ధుండగు వేదవ్యాసుండు సాంఖ్యంబునకుం గపిలుండును యోగంబునకు హిరణ్యగర్భుండును బాశుపతంబునకు శివుండును బాంచరాత్రంబునకు విష్ణుండును బ్రవర్తకులు పాంచరాత్రంబు వైష్ణవంబనం బరగు ననిన విని యజ్ఞపతి యమ్మునిపతితో వేదవ్యాసుండు పరాశర పుత్రుండని చెప్పి తత్పరమమునికి నారాయణనందనత్వం బెట్లు వచ్చె నను టయు నతం డతని కిట్లనియె.

518. సీ. హిమవన్నగంబుపాదమున మహాభార
తం[1]బొనర్చుపరిశ్రమంబుదోఁప
భావించి శిష్యులుగావించుపరిచర్యఁ
దద్వినోదనపరత్వమున [2]నొంది
వారికి వేదార్థభారతార్థంబులు
సాత్యవతేయుండు సదయబుద్ధి
నెఱిఁగించుచున్నట్టియెడ నేను లోనుగాఁ
గొందఱు తత్పాదవందనంబు
తే. భక్తిఁ జేసి నారయణప్రభువుఁడంద్రు
నిన్నుఁ గృపఁ జెప్పవే మాకు నిర్మలాత్మ

---

517. 1. డవాంతరతముండను - ఆ. ఇ. ఈ ఉ. ఏ. ఐ ఓ క. ఖ. న. బ. మ. వా. (1919). శ. ష. కాని యిచ్చట "అపాంతరతముడు" అనునదియే శుద్ధపాఠముగా తోచును. ఇచ్చట మూలము

"ఏవం సారస్వత మృషి మపాంతర తమం త దా ఉక్త్వా వచన మీశానః సాధయ స్వేత్యథా బవీత్ సోఽపి తస్యప్రసాదేన చేవ స్యహరిమేధసః అపాంతరత మానామ తతో జాతోఽజ్ఞ యాహరేః" భండార్కరు ప్రతి 13-337, 53, 54. చిత్రశాలా ప్రతి 12 - 349 - 53, 59 Apantaratama (3) 6 son of saraswati XII - 350 - 13675. Saraswatah created by Narayana distri buted the Vedas in the Manvantara of Manu swayambhava and shall do so in each Manva - ntara and when Kaliyuga has set in, he shall be reborn as Vyasa.

"అపాంతరతమాచైవ వేదాచార్యః ప్రఉచ్యతే, ప్రాచీనగర్భమ్ తం ఋషిం ప్రవదంతీహ కేచన"

Index to the names of Mahabharata, page 63. Sorenson.

518. 2. నుండి - పెక్కుప్రతులు.

యత్తెఱంగని యడిగిన నమ్మహాను
భావుఁ డత్యంత కరుణార్ద్రభావుఁ డగుచు.

519. వ. మాతోడ నిట్లనియె.

-: వేదవ్యాసునకు నారాయణ నందనత్వంబు గలిగిన ప్రకారము :-

సం. 12 - 336 - 24

520. సీ. ఆదికాలమునఁ బ్రజాభిసర్గమునకు
నారాయణు డు నిజనాభిపద్మ
మున బ్రహ్మఁగల్పింప భూతసంఘమ్ముల
నెల్ల నాతఁడు సృజియించె నతని
ముఖమున బహువేదములు ప్రసరింపఁగఁ
జేసి వానికి మేలుసేఁత బుద్ధిఁ
దలఁచి యవ్విష్ణుండు నలఘుబోధుని నపాం
తరతముం డనియెడు తనయుఁ జిత్త
తే. మునన కల్పించి యతిభక్తి మ్రొక్కి నిలిచి
యున్న యక్కుమారుని శ్రుతులన్నియును దృ
ఢావధానుండవై విని నీవు [1]వాని
నంచితవ్యాస [2]మొందింపు మనియెఁ బ్రీతి.

521. ఆ. అనిన నట్లకాక యని యయ్యుపాంతర
తముఁడు వేదభేదనము నొనర్చె
దాని కవ్విభుండు దద్దయుఁ బ్రీతుఁడై
వత్సలత్వగౌరవం బెలర్ప.

522. క. వేదవ్యాసుఁడ రమ్మని
యాదరమునఁ బిలిచి నాకు నాత్మజుఁడై సం
పాదించువాఁడ వధికా
హ్లాదము మన్వంతరంబు లన్నిటియందున్.

---

520. 1. లెన్న - మ. శ. ష. 2. మొరింపు - కొన్నిప్రతులు.

523. క. అని యానతిచ్చి మఱియును
జననంబులు నీకుఁగల్గు సంయమి[1]మాన్యా
యనియుఁ బలికి వెండియు ని
ట్లనియెను విష్ణుండు పేర్చునర్మిలితోడన్.

524. క. నాచరితంబులుఁ దెలో
క్యాచరణంబులును ధర్మసుఖలంబు మదిం
జూచి త్రికాలజ్ఞత్వస
మీచీనత వెలయు మునులు [1]మేటి యనంగన్.

525. క. ఉత్తరకాలంబున లో
కోత్తరుఁడు వసిష్ఠపౌత్రుఁ డుదితజ్ఞానో
దాత్తుఁడు పరాశరుండను
నుత్తమసంయమికిఁ బుట్టు దుజ్జ్వలతేజా.

526. క. నీవలనన కలిగి కురు
క్ష్మావలయం బేలునట్టిజనపతు లన్యో
న్యావిష్టరోషులై రణ
సేవనమునఁ గులము తఱచు సెఱుతురు వత్సా.

527. తే. కాలముల కీడుకతమునఁ గలఁగఁబడిన
వేదముల నీవు నాఁడును విమలబుద్ధి
నంచితవ్యాస [1]మొందించి యఖిలదివిజ
మునిగణముల కొనర్తు సమ్మోద మనఘ.

528. తే. ధర్మసందేహములు నీవు నిర్మలంపు
[1]వాక్యములఁ బాపి జగములవార లెల్ల
నఖిలసంశయచ్ఛేత్త పుణ్యాత్మకుండు
లోకహితవాణి యనఁగ సుశ్లోకుఁ డగుదు.

---

523. 1. వర్యా - కొన్ని పతులు.
524. 1. మేలిని యనగన్ - బ. మ. శ. ష.
527. 1. మొనరించి - పెక్కుప్రతులు.
528. 1. గుణములను.....లగణనకెక్కు - అ.

529. క. రాగిత్వము విడువదు నిను
రాగవి రూరుఁడగు సుతుఁడు ప్రభవించును నీ
కాగమ[1]విధానబుద్ధియు
యోగము సాంఖ్యంబు మది స[2]ముదితంబు లగున్.

530. వ. అని నిర్దేశించి నీవు నిజేచ్ఛం బ్రవర్తింపు మని పలికి యద్దేవుం డంతర్హితుం డయ్యె నిది మదీయనారాయణసంభవత్వంబు తెలుం గేను యమనియమ నిరూఢి నిర్మలతపః[1]కలనంబు చిరకాలం బాచరించి యప్పురుషోత్తము కారుణ్యంబు నామీఁద నంతకంతకు నెక్కుడగునట్లు సేసితి నని మద్గురుండును త్రికాలవేదియు నగు వేదవ్యాసుండు సెప్పెనని చెప్పి వైశంపాయనుండు జనమేజయునితో వెండియు నట్లనియె.

531. సీ. అట్లు ధర్మజుఁడు నారాయణనారద
సంవాదకథ విన్నసమయమునను
నారదుఁ డచ్యుతు కారుణ్య మమ్మెయిఁ
బడసి క్రమ్మఱి వచ్చి బదరికాశ్ర
మమున నారాయణు మన్ననతోడి సం
భాషణంబును గాంచి పరమ తపము
దాఁజేఁత యెఱిఁగించి తదనంతరంబ య
య్యమరమునీంద్రుఁ డేమడిగినట్ల
ఆ యమగ ధర్మనందనాదులుఁ గృష్ణుండు
వినఁగ మద్గురుం డతనికిఁ జెప్పె
సురలు మోక్షధర్మపరులు గాకధ్వరా
యత్తచిత్తులైన యత్తె అంగు.

532. వ. ఇట్లు సెప్పి.

---

529. 1. విభాగబుద్ధియు - మ. శ. ష; నిధానబుద్ధియు - న. 2. ముత్థితమగుచున్ - ఎ ఐ క. ణ.

530. 1. కరణంబు - ఒ. ఓ. బ. మ. శ. ష. స.

533. క. వేదవ్యాసుఁడు సుముఖత
నాద్వైతమునికిఁ జెప్పె హయశిరుఁ డగు దా
మోదరుని దివ్యలీల స
మాదరమున ధర్మనందనాదులు వినఁగన్.

534. వ. అని చెప్పి వెండియు.

535 క. నిజనామనిర్వచనములు
విజయుం డడుగంగ నెల్ల వియు నెఱిఁగించెం
ద్రిజగద్భజనీయపదాం
బుజుఁ డగుకృష్ణుండు భరితపుణ్యచరిత్రా.

536. వ. ఇట్లగుట మున్నె ఱింగించితి.

537. క. వేదాదు లైన [1]పథముల
భేదప్రాప్యంబు లగుట ప్రియ మెసఁగఁగ న
వ్వేదవ్యాసుఁడు చెప్పె స
మాదరమునఁ బార్థుఁ డడుగ నందఱు వినఁగన్.

538. క. ఏకాంతికధర్మము సు
శ్లోకుం డగునాతఁ డడుగ లోకోత్తర యా
లోకారాధ్యుఁడు చెప్పె ద
యాకరమతి కృష్ణధర్మజాదులు వినఁగన్.

539. క. దైవవశంబున నేఁడును
నీవడుగఁగ నింతవట్టు నిస్సందేహం
బై వఱలఁగ నేఁజెప్పితిఁ
బావన మిది యసదృశంబు పౌరవముఖ్యా.

540. వ. అని పలికి నారాయణనారద[1]సంవాదాదికం బైన యివ్వాఙ్మయం బంతయు బేర్కొని.

541. క. నారాయణీయమగు నీ
సారాఖ్యానంబు వినినఁ జదివిన సంప

---

537. 1. పదముల – మ. శ. ష. పెక్కుప్రతులు; తపముల – ఐ.

540. 1. సంవాదంబైన, సంవాదితంబై – అని పాఠములు.

త్యారోగ్యాయుస్సద్గతు
లేరికినై నం గురుక్షితీశ్వర కలుగున్.

542. వ. అనిన విని యత్యంతాహ్లాదభరితాంతఃకరణుం డయిన యక్కౌర వేంద్రుతో నమ్మునీంద్రుం డిట్లను నిట్లు సకలలోకసంభావనీయసత్కథ లాకర్ణించి సముదీర్ణసంప్రీతుం డగునప్పాండవాగ్రజుండు.

543. తే. అమరతటినీసుతున కిట్టులనియె రాజ
ధర్మముఖ్యంబులగుసర్వధర్మముల ను
దాత్తాకృప నెఱింగించి తత్యుత్తమంపు
ధర్మమెయ్యది సెప్పుము ధర్మ[1]నిత్య.

544. వ. అనుటయు నాదేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లనియె.

545. చ. అరయఁగ ధర్మతంత్రములయందు నిరర్థము లేదొకండు వె
వ్వరిమది యెందు వ్రాలెఁ దగవారలు దానిన పూని యాచరిం
తు రదియ వారి కిష్టఫల[1]దోహనకార్యమొనర్చు నెల్లెడం
బురుషులఁ జూడమే తమకుఁ బోలినధర్మములన్ వెలుంగఁగన్.

-:ఇంద్రునకు నారదుఁడు సెప్పిన భృగునామకవిప్రుని చరిత్రము:-

సం. 12_340_4.5

546. వ. అది యట్లుండె నప్రతిహతగతియై [1]చరించుచుండి యొక్కనాఁడు నారదుం డాఖండలుపాలికిం జనిన నతం డతనికి సముచితసత్కారంబు లాచరించి సుఖాసీనుండై యున్న యమ్మునివరునాననంబునం జూడ్కి నిలిపి నీవు మెలంగునెడ నెద్ది యేనియు నాశ్చర్యంబు గన్నయది గలదే యని యడిగిన నమ్మహితాత్ముం డమ్మహేంద్రునకుం జెప్పినకథ సెప్పెద నది భవత్ప్రశ్నం బున కుత్తరం[2]బై యుండు దాని వినుము భాగీరథీదక్షిణతీరంబున మహాపద్మం బనియెడు పురవరంబునఁ గులశ్రేష్ఠుండగు భృగుండను విప్రుండు గలం డప్పురుషవరుండు.

---

543. 1. చరిత - అ.

545. 1. దోహలకార్య - అ. ఆ. ఇ. ఉ. ఊ. ఎ. ఏ. ప. కొన్నిప్రతులు.

546. 1. విహరించుచుండి - కొన్నిప్రతులు. 2. బగుదానిని - అ. ఏ. ప.

547. సీ. ధర్మ[1]నిత్యుండు సత్యవ్రతపరుఁ డహిం
సాశాలి యింద్రియజయవిభాసి
నిజకర్మతృప్తుండు నిష్క్రోధుఁ డంచిత
న్యాయసంప్రాప్తధనముల దేవ
పితృతిథిజ్ఞాతి మిత్రకార్యములు ని
ర్వర్తించు సువినయవంతులైన
తనయులఁ గన్నాఁడు దన్నెల్ల వారును
వినుతింప మన్నాఁడు దనమనమున
తే. నెట్టికృత్యంబు మేలొ యేనెద్దిసేసి
కృతపరాయణధర్మతాస్థితి వహింతు
నొక్కొయని చింతఁ బొందుచునుండు నాత్మ
నిష్ఠ యలవాటు కాంక్షించి నృపవరేణ్య.

548. వ. అట్లుండ నొకనాఁడు

549. తే. తనగృహంబున కతిథి యుదాత్తుఁ డొక్క
బ్రాహ్మణుఁడు వచ్చె వచ్చినఁ బరమభక్తి
యుక్తి నాతిథ్య మొనరించి యున్నయప్పు
డమ్మహాద్విజుతోడ నిట్లనియె భృగుఁడు.

550. సీ. అనఘ నీమధురవాక్యంబులఁ జేసి మి
త్రత్వంబు [1]వొంది [2]మద్భావగతము
నీకెఱింగించెద నీవు నెయ్యమెలర్ప
హిత ముపదేశింపు మేను నియతి
నాత్మావలోకన మాచరించెద నని
తొడఁగుదు నది యలవడదు నాకు
లోకసామాన్యగుణాకలనంబున
బద్ధుండనగుట నెబ్బంగి నాత్మ

---

547. 1. రతుండుసత్య – ఒ. ఎ. ధర్మతృప్తుండు – ఐ. న. బ. మ. శ. ష.

550. 1. నొందె – మ. శ. ష. కొన్నిప్రతులు. 2. మద్భాగవతము – కొన్నిప్రతులు; మద్భాగవతము – వా. కొన్నిప్రతులు.

ఆ. నాత్మయంద కని యనామయత్వముఁ బొంది
ఖండరహిత మగుసుఖమున మునిఁగి
యుండువాఁడ భూసురోత్తమ చెప్పవే
యనిన నతని కిట్టు లనియె నతఁడు.

551. క. ఏనును నిట్టుల మోహా
ధీనుఁడనై యాత్మ గాంచు తెఱఁ గొలయుటకుం
బూని పడుదు నెయ్యదియో
కానం దెరు వాశుభప్రకలనంబునకున్.

552. ఉ కొందఱు బ్రహ్మచర్యమునఁ గొందఱు భవ్యగృహస్థధర్మముం
బొందుటఁ గొంద ఱిద్ధతపమున్ వనభూమిఁ దగం జరించుటం
గొందఱు [1]నిష్క్రియత్వమునఁ గొందఱు యజ్ఞవిధానశాలితం
గొంద అనూనదానములఁ గోరి యొనర్తురు నిత్యసౌఖ్యమున్.

553. క. జననీజనకారాధన
మున గురు[1]భక్తిని సువృత్తమున శాంతిని దాం
తిని సత్యమున నహింసను
విను కాంతురు మోక్షపదము [3]వేర్వేఱజనుల్.

554. వ. అట్లు బహువిధంబు లగు ధర్మద్వారంబులు గలవు గలిగిన కలుచ నెల్లవారికి
నాత్మానందం బలవడ నేర్చెనే యొకటి యుపదేశించెద నాకర్ణింపుము.

555. తే. నైమిశారణ్యమునయందు గోమతియనఁ
బరగు నుత్తమనది మహా[1]పద్మమనఁగఁ
గలదు పుణ్య[2]హ్రదము దాని యలఘుత[3]టత
లంబు నెలవుగానుండు నాగం బొకండు.

556. క. ఆతీర్థోత్తమమున మాం
ధాతృఁడు లోనుగ విశిష్టతపముల నిహలో

---

552. 1. సత్క్రియత్వమున - బ. మ శ. ష.

553. 1. శుశ్రూషవృత్తమున - కొన్నిప్రతులు. 2. వినుమతి వహింపన్ - అ.

555. 1. ప్రథితనవఘ - వీ. శ. స 2. పురము, ప్రదము - అని పాఠములు. 3. రుత టంబు తలమునవాగాహ్వాయం దొరండు - వీ. స

కాతిశయముఁ బరలోక
ద్యోతనముం బడసినారు దొల్లి యనేకుల్.

557. వ. అప్పుణ్యక్షేత్రంబున.

558. తే పద్ముఁ డనుపేరి యన్నాగపతి యుదాత్తుఁ
డఖిలధర్మజ్ఞుఁ డతుల దయాన్వితుండు
సుజనసంభావ్యమానుఁ డస్తోకపుణ్య
నియతి నిత్యుఁ డాగంతుక[1]ప్రియతముండు.

559. ఉ. ఆతనిఁ గానఁ బొమ్ము ప్రచురాదరణంబున నీదు కోర్కి సం
ప్రీతిగఁ దీర్చు నాగుణగరిష్ఠుఁడు నాపలు కూఁడు మన్న మో
దాతిశయంబు నొంది భృగుఁ డాధరణీసురవర్యుతో మహా
త్మా తెలివొందె నామనము తావక[1]పావన వాక్యసంపదన్.

560. క. అని పలికి యిట్లనియె ని
ద్దినశేషము రాత్రియును మదీయనివాసం
బున [1]నిలువు నిలిచి మత్పా
వనుఁడవు గావలయు గౌరవ[2]శ్రీభరితా.

561. క. అనిన నతఁ డట్ల చేయ న
తనిఁ బూజించుటను మధురతరసల్లాపం
బున ధర్మసత్కథావ
ర్తనమున నక్కాల మతఁ డుదాత్తతఁ గడపెన్.

562. క. వేగిన నామంత్రితుఁడై
యాగుణనిధి వీడుకొలిపి యతఁడు ప్రయాణో
ద్యోగంబు సమీచీన వి
ధాగరిమప్రౌఢవృత్తి దగనొనరించెన్.

---

558. 1. ప్రియుడుగలడు - వీ. శ.

559. 1. భాపణ భాగ్య - ఉ. ణ.

560. 1. నీవు నిలిచి - ఆ. ఇ. ఊ. ఐ. క. ఖ. బ. మ. వ. వీ. 2. వస్థితితోడన్ - ఉ. ఓ.

-:భృగుం డను విప్రుండు పద్మండను సర్పరాజుం గనవచ్చుట:-

సం. 12-34[1]-2

563. వ. ఇవ్విధంబున నుమ్యక్తుండై భృగుండు బంధుమిత్రజనసమ్మతం బగు తెఱంగునం గదలి యెడనెడ బహుతీర్థసేవనంబు సేయుచుం జని పుణ్యం బగు నైమిశారణ్యంబు సొచ్చి గోమతీతీరంబుసేరి సుప్రసిద్ధం బగు [1]మహా పద్మహ్రదంబు తటంబునం బొలుచు భుజగేంద్రమందిరంబు గాంచి తగం బ్రవేశించి నట్టియెడ.

564. తే. భక్తితోడ నన్నాగేంద్రుపత్ని యెదురు
వచ్చి తోడ్కొని చని యర్చ లిచ్చి మీర
లిందు రాకకుఁ గారణ మేమి సెప్పు
డెద్ది పనిచినఁ జేసెద నిద్ధచరిత.

565. వ. అనుటయు నమ్మహీదేవుండు దేవీ భవదీయ పతిం గానవచ్చితి నెచ్చో నున్నవాఁ డవ్విభుం గానిపింపు మనిన నతని కాభుజంగాంగన యిటనియె.

566. క. తనకు నెలవరుస వచ్చిన
నినరథవహనమున కాతఁ డేఁగినవాఁ డే
డెనిమిదిదివసములకు నిట
సనుదెంచుం దథ్యమిది ప్రసాద ప్రవణా.

567. క. అతని తెఱం గిట్టిది వాం
ఛిత మెయ్యది యిత్తు ననఘ చెప్పు మనుడు నా
సతి కిట్లను భృగుఁడు భవ
త్పతిఁ గనుటయ కాక వాంఛ దక్కును గలదే.

568. వ. అయ్యురగవల్లభు వచ్చునంతకు [1]నుల్లవనంబున నిలిచెద నవ్విభుండు వచ్చి నప్పుడ మఱవక నాతెఱం గెఱింగింపవలయు నని పలికి పోయి భృగుండు గోమతీతటపుణ్యారణ్యంబున జప్యపరుండును నిరాహారుండును నై యుండె నట్లుండ నా భుజంగపతి బాంధవులు దదీయపత్నీపుత్రసహితంబుగా

---

563. 1. నాగాహ్వాయ పురంబునం - వీ. న

568. 1. నల్లవనంబున - పెక్కుప్రతులు.

నమ్మహీసురవరుపాలికిం జనుదెంచి మృదుమధురవాక్యంబుల ననునయించి నీ వాహారంబు గొనక నిలువం దొడంగిననాఁటికి నేఁ డాఱవదినంబయ్యె నే మతిథిపూజాపరులము మాకు ధర్మవిరోధంబు గాకుండ మాచేయు నాతిథ్యంబు నాదరింపు మస్మత్ప్రార్థనంబున నన్నంబు ఫలంబు మూలంబు మఱియు నెయ్యదియైనను భజించి మమ్ము రక్షింపవే యనిన వారలతో నాసుప్రతశీలుం డిట్లనియె.

569. ఉ. ఇంతననేల యేను భుజగేశ్వరు రాకయ వార్చినాఁడ నా
కం తవునంతకుం గుడవ నాఁకలి నీళ్లులు ద్రావఁ దృష్ణ యొ
క్కింతయు లేదు గా కలిగి యే యటవీస్థలి కేఁగుదెంచి యే
[1]కాంతమ యున్నవాఁడ నియమాభిరతున్ నను నేఁప నేటికిన్.

570. క. మీకును ధర్మవిరోధము
గాకుండుట కేన పూఁట గారవమున నా
లోకింపుఁ డింక దివస యు
గాకలనముఁ గల్గ వ్రతసమాప్తియుఁ గలుగున్.

571. క. వినుఁ డష్టమమగు దివసం
బున ముదమారంగ నిందుభుజగేంద్రుఁడు రా
కునికి గలిగెనేనియుఁ బర
దినమునఁ గుడిచెద భవన్మతిం బ్రియమెసఁగన్.

572. వ. మీర లిత్తెఱంగున కనుజ్ఞ సేయ వలయునని సం[1]ప్రార్థనీయస్వరంబునం బలికిన వార లందఱు నొడంబడి నిజనివాసంబులకుం జని రయ్యష్టమదివసంబున.

573. క. వరుసదినంబులు [1]దీఱిన
నరవిందాప్తుండు దనకు ననుమతి సేయం
గురువంశముఖ్య తగ న
య్యురగాధీశుండు విభవమొప్పఁగ వచ్చెన్.

---

569. 1. కాంతతనున్నవాడ – బ. మ. శ. ష.

572. 1. ప్రార్థనస్వరంబున. ప్రార్థనారూపంబున; ప్రార్థనపూర్వకంబుగ – అనిపాఠములు

573. 1. దరిగిన – స; దిరిగిన – క. ఖ. శ.

574. ఉ. వచ్చిన సంభ్రమంబుగరువంపు టెలర్పున నుల్ల[1]సిల్లి మే
నచ్చుపడంగ జేయఁ జెలు వాభుజగేశ్వరుపత్ని యాతనిం
జెచ్చెరఁ దానెదుర్కొని విశిష్టసమాదరయై యుపాయనం
బిచ్చి తదీయచిత్తమున కింపెసలారఁగఁ బాద్యమిచ్చినన్.

575. వ. సంప్రీతుండై సముచితప్రకారమున నుండె నట్లున్న యన్నాగేంద్రుఁడు
సమీపాసీనయై నద్దేవి నాలోకించి.

576, తే. అతివసేమమె తగదేవతాతిథిప్ర
పూజనంబులు నడచునే పూర్వవృత్తి
యెడలి యేను లేకునికి నేమేని వికల
మయ్యెనో చెప్పు మనవుడు నామృగాక్షి.

577. ఉ. ఆతనితోడ నిట్లనియె నంతయెఱుంగమి రాదు నీదు శి
ష్టాతిశయంబుకల్మి భుజగాధిప నాకుఁ దగన్ సమస్తదే
వాతిథిపూజనంబులు సమగ్రములై [1]నడచెన్ సుహృజ్జన
ప్రీతియు మున్నపోలె నవిభేదత యొప్పఁగ నిర్వహించితిన్.

578. వ. అని వెండియు.

579. సీ. గురుభక్తి శిష్యులకును వేదపరత వి
ప్రులకును జనరక్ష భూపతులకు
న్యా[1]యార్జనంబు వైశ్యజనంబులకుఁ ద్రివ
ర్ణారాధనంబు శూద్రావలికిని
బతివాక్యకరణంబు భటులకు సర్వోప
కారక్షమం బైన సారభూత
మనఁగఁ బెంపొందు గృహస్థాశ్రమంబుపై
వారనిప్రియ మెల్లవారలకును
తే. [2]లోకమేల యేనేల యిట్టేకతంబ
యింద్రియంబులఁ గుదియించి యిచ్చ నడఁచి

---

574. 1. సిల్లుమైనచ్చు - మ. ల. వీ. స; సిల్లమైనచ్చు - ఇ. ఈ. బ. శ. ష.
577. 1. నడచున్ - అ. ఒ. ఓ. బ. మ. శ. ష
579. 1. యార్జితంబు - బ. ల. వీ. శ. ష. పెక్కుప్రతులు 2. లోకమెల్లనేనేల - డ. శ.

యుండువాఁడఁ గాకనుమతియోగికిని బ
తివ్రతాత్వంబు భార్యకు సువ్రతములు.

580. వ. కావున [1]ధర్మసూక్ష్మసంవేది వగు నీదుచిత్తంబున ఖేదం బొక్కింత యేనియు దొడరునట్టివిధంబున వర్తింతునే యొకఁడు విన్నపంబు సేయంగల దవధరింపుము పరమపావనమూర్తి యొక్కమహీసురోత్తముం డిచ్చటికి వచ్చి యభ్యర్చితుండై భవత్పతి దర్శింప వచ్చితిననియెఁ గార్యం బేమియని యడిగిన నాకుం జెప్పకుండె నేను [2]నీవట సనుటం జెప్పిన విని యట్లైన నా భుజంగవిభుండు వచ్చునంతకు నుల్లవనంబున నుండెద నతండు వచ్చిన నాతెఱం గెఱింగింపు మని చని యేడెనిమిది నాళ్లేని జప్యపరుండును నిరాహారుండును నై యున్నవాఁడు నీవచ్చటి కరిగి యతని సంభావింపవలయు నని చెప్పిన నాసర్పగ్రామణి గుపితచిత్తుండై.

581. క. ఏనలె యొక్కెడ కొక్కరుఁ
గానఁగఁ బోదునలె దేవగణము నసురలున్
లోనుగ నన్నేచందము
[1]మానుగ నడపుదురు తలఁపుమా చతురమతీ.

582. తే. అనిన నీరాక వార్చి మహాశతోడ
నున్న విప్రుని యభిలాష మొక్కభంగిఁ
దీర్పకుండుట [1]ధర్మమే ధీరశాంత
చిత్త నీయట్టి యాచార[2]విత్తమునకు.

583. క. ధరణిసురునాస సెఱిచినఁ
బొరసిన పాపాగ్నిఁ గాల్పఁ బూనెదవే నీ
పురుషార్థంబును సముచిత
పరత్వమును గృపయు ధర్మపాండిత్యంబున్.

584. క. విను మాశావిచ్ఛేదన
మునఁ బాటిలు బ్రహ్మహత్య భుజగోత్తమ ధ

---

580. 1. సూక్ష్మధర్మసంవేది - ఒ. ఓ. 2. మీరట - మ పీ శ. ష.
581. 1. మానక - అ ఆ. ఇ ప. మ. శ. ష.
582. 1. ధర్మమే - పెక్కుప్రతులు. 2. చిత్తునకును - ఒ. ఓ.

ర్మనిరూఢుఁడైన పురుషున
కును [1]దద్విజునాస దీర్పఁ గోరుట వలదే.

585. క. మౌనమున దృఢజ్ఞానము
దానంబున నభ్యుదయము ధర్మనిరత యా
శానిర్వహణంబున నర
కానీక [1]నిహరణసౌఖ్యమగ నంద్రు బుధుల్.

586. తే. చాతకము వానఁగోరెడు చందమొంద
నెదురుచూచుచు నున్నవాఁ డిందు నీదు
రాక కక్కట యడవిలో బ్రాహ్మణుఁడు
రోష ముడుగుము ధర్మనిరూఢహృదయ.

587. వ. అని పత్ని బోధించిన.

588. చ. అనయముఁ దేటి నాగపతి యక్కమాలాననమోము సూచి యి
ట్లను నొరుఁగానఁ బొమ్మనిన యంతన రోషము వచ్చి యిట్టులో
ప్పని పలుకుల్ సగర్వమునఁ బల్కితి దానికి శంకలేక చె
ప్పిన జతనంపుధర్మము[1]నఁ బేర్మియు నాకు నొనర్చి తుగ్మలీ.

589. ఆ. కార్తవీర్య దశముఖప్రముఖులు జమ
దగ్నితనయ రాఘవాదులైన
పురుషవరులచేతఁ బొలియరే సక్రోధ
వృత్తిఁ గాన యలుక విడుపు మేలు.

590. క. నీయట్టిభార్య గలుగుటఁ
దోయజదళనయన యిట్లు దొలఁగితి దురితా
పాయంబునఁ బొరయక యేఁ
బోయెద నవ్విప్రుకోర్కి పూర్ణము సేయన్.

591. క. అని పలికి సత్వరంబుగఁ
జని భృగుని గాంచె వినయసంభ్రమములతో

---

584. 1. సద్విజునాస - శ. ష. పెక్కుప్రతులు,

585. 1. కాహరణ - మ ల. శ. ష.

588. 1. నుబేరిమి నాకొనరించె నుగ్నవీ - మ. వీ. శ. ష. స.

త్తము యతఁ[1]డు న
జనోగని యుల్లమునఁ బ్రియము దళుకొత్తంగన్.

-: పద్మఁడను సర్పరాజు భృగుఁడను విప్రుం గానవచ్చుట :-

సం. 12 - 49 - 2, 3.

592. వ. అంగఁబులు వొదల నెదురుకొనియె నిట్లిరువురు సుసంగతులై సుసంగత పత్త్రప్రకరతరుచ్ఛాయాశీతల సికతాతలంబున సుఖాసీనులై రయ్య[1]హీంద్రుం డామహీసురవరునితో మధురస్వరంబున నిట్లనియె.

593. తే. అనఘ నారాకవార్చి నీవధికనిష్ఠ
నిట్టు లునికికిఁ గారణమేమి గోర్కి
యెవ్విధంబైన దాని నే నిపుడ నిర్వ
హించి పుచ్చెద నత్తెఱం గెఱుఁగఁ జెపుమ.

594. వ. స్వజనంబులచేత నిచ్చట నీయునికి విని యభిగమ్యుండ వగు నీకడకుం జను దెంచితి ననవుడు నద్ధరామరవరుండు ధర్మారణ్యంబుననుండి నిన్నుం గాన వచ్చితి మాననీయమహీసురసూనుండ భాను నారాధింప నీచనుట భవదీయ వల్లభవలన నెఱింగి వాడినచేనివాఁడు వానకెదురు చూచునట్లు భవదాగమ నంబు వార్చి నియతవృత్తి నున్నవాఁడ మదీయ మనఃక్లేశంబు నిరసింప నీవ యర్హుండ వనుటయు.

595. తే. నీవు కల్యాణమూర్తివి నీమనోర
థంబు సఫలంబుసేసి కదా మదీయ
జననసఫలతఁ గలిగింతు నను భుజంగ
మాధిపతిమోముఁ జూచి యిట్లనియె నతఁడు.

596. క. నాకొర్కి పిదపఁ జెప్పెద
లోకనుతా యొక్కటి యడుగ లోలత్వము చి
త్తాకలితమయ్యెఁ బ్రార్థన
సేకొని యది నాకు మున్ను చెప్పఁగలవలయున్.

---

591. 1 ఉన్కని యుల్లమునన్ బ్రియంబుగడలు కొనంగన్ - ఇ. ఉ.

592. 1. హేళుండా - కొన్నిప్రతులు.

597. వ. అనుటయు నయ్యుదగవల్లభుం డది యెయ్యది యడుగు
నీవు రవిరథంబు వహింపం జనినయెడఁ గనిన వినిన యట్లు మునిన భృగుండు
గలవేని [2]వాని నాకెఱింగింపవే యనిన నతం డతని కిట్లనియె నాశ్చర్యం[1]బులు

598. సీ. ఆశ్చర్యములకెల్ల నాస్పదం బాదిత్యుఁ
డాతనివలనన భూతజాల
మఖిలంబుఁ [1]జరియించు నది యచ్చెరువు గాదె
యద్దేవునంశువు లందుఁ బ్రీతి
నమరులు వాలఖిల్యాదిమునీంద్రులు
సిద్ధులు శాఖలఁ జెంది యుండు
విహగకులంబుల విధమున వసియింతు
రంతకంటెను నెక్కు డద్భుతంబు

ఆ. గలదె యమ్మహాత్ముఁవలనన వాయువు
వెడలి యతని నడిమి విపులరశ్మిఁ
బొంది వృష్టిగురియు నెందును నట్టిచో
ద్యములు గలవె భూసురాగ్రగణ్య.

599. క. రవి సృజియించును వర్షము
రవియ మగుడఁ గిరణతతుల రసమంతయుఁ దాఁ
దివుచును విస్మయకారక
మవనీసురవర్య దాని కధికము గలదే.

600. క. ఇనువేఁడిమి శోషించిన
జనముల యం దాత్మనిష్ఠశాశ్వతికత్వం
బున వెలుఁగుచుండు దానికి
ననఘా మిగులంగఁ జిత్రమైనది గలదే.

601. తే. సూర్యువలనన బీజంబు ధార్యమాణ
మగుఁ జరాచరధారిణియైన ధరణి

---

597. 1. బు గలదేని - ఇ. బ. మ. పీ. శ. ష 2. దాని - కొన్నిప్రతులు.

598. 1. జనియుంచునది - అ. ఆ. ఇ ఈ స కొన్నిప్రతులు.

చేత నంతకు మిగులఁ జర్చింప నక్క
జంబు లెందును గలవె నిష్ఠానిరూఢ.

602. క. పరముండు నిరంజనుఁడ
ఋరుఁడజరుం డద్వయుండు శాశ్వతుడగు న
ప్పురుషుఁడు రవియంద వెలుఁగు
నరుఁడంతటికంటెఁ గలదె యగ్రిమవర్ణా.

603. వ. అని వెండియు.

-: ఉంఛవృత్తి మహిమ :-

సం. 12-350-8

604. క. విను మత్యాశ్చర్యమొకటి
మనుజోత్తమ యొక్కనాఁడు మధ్యాహ్నమునం
దనవెలుఁ గినుని వెలుఁగుతో
నెనగా గగనమున నొక్కఁ డేతెంచె వడిన్.

605. క. అంబర[1]పాటనమునఁ బో
లెం బెద్దయు [2]మెఱయు తనదు లీలాగతి క
య్యంబరమణి యధికప్రమ
దంబున నభిముఖుఁడుగా నుదగ్రస్ఫూర్తిన్.

606. చ. కదియఁగఁ బాఱుతెంచిన వికాసవిభాసిముఖారవిందుఁడై
యెదురుగఁ జేయి సాఁచె దివసేశుఁ డతండును [1]లీలఁ గేలు నొ
ప్పిదముగఁ బట్టి రూపము లభిన్నతఁ బొందఁగఁ జొచ్చె బింబముఁ
సదనముఁ జొచ్చునట్ల విలసద్గతి నింకిట యేమి సెప్పుదున్.

607. వ. అట్టియెడ.

---

605. 1. పాటవమున - అ. ఇ. ఈ ఖ. గ; పాటనమునుబోలె - ఆ. వీ. శ. ష. స.
2. నొప్పుతనదు - ఆ. ఇ. ఉ. ఊ. ఖ. గ. ణ; బ్రొద్దు - ఆ. ఈ. ఒ. ఓ. ట.

606. 1. గేలుగేల నొప్పిదముగ - ఆ. ఒ. ఓ. వీ శ. ష. స.

608. చ. అరదము మీఁద ముఁపొలుచు నాతఁడో యిప్పటియాతఁడో దివా
కరుఁడను సందియంబు భుజగంబులచిత్తములందుఁ బుట్టి యొం
డొరువులతోడ వారు గడునొయ్యన పల్కఁగ నే వినీతి సు
స్థిరమృదుభాషినై యడిగితిం బ్రభువుఁ ధరణీసురోత్తమా.

609. క. ఇతఁ డెవ్వం డని యమ్మెయి
నతిచకితాత్ముండ నగుచు నడుగుటయు నహః
పతి నామీఁదఁ గృపాసం
గతమగు తన చూడ్కి వొలయఁగా వత్సలుఁడై.

610. సీ. సురయక్షగంధర్వగరుడోరగాదుల
లోన నెవ్వఁడు[1]గాఁ డ[2]లోలుపాత్ముఁ
డుంఛవృత్తి మహీసురోత్తముం డస్ఖల
నియముండు పలమూల[3]నిరమారు
తాహారుఁడగు ముని యాకాంక్షసేయఁడు
ప్రాప్తంబుగాని పదార్థములకు
సర్వభూతహితత్వశాలి యిమ్మెయి సిద్ధిఁ
బ్రాపించె నని చెప్పెఁ బ్రకటఫణితి
తే. ననఘ యిట్టివిశేషంబు గనుఁగొనంగ
వినను గాంచితి ననిన నవ్విప్రవరుఁడు
ప్రమదమెద నిండి పొంగారఁ బాఁపతేని
యాననము సూచి యిట్లను మానవేంద్ర.

611. క. ఇవి యన్నియు నాశ్చర్యము
లవుఁ దెరువును నాకుఁ జూపి తన్వర్థతనొ
ప్పు విధిశబ్దంబుల చో
ధవరేణ్యా పోయి వచ్చెదం బ్రియమొందన్.

612. క. నను మఱవక పనుపం దగు
పనులెల్లను బనుపుశిష్యభావ[1]శుభము నా

---

610. 1. గాథలోలుపాత్ముఁడు - గ. ట. 2. లోలహృదయు - అ. ఒ. ఓ. 3. నియమ, నిరత, నియతి - అని పాఠములు.

612. 1. సుఖము - ఉ. ణ; స్నేహం బనఘా - ఏ. ఖ.

కనఘూ కలిగెను నీదెస
ననూనభద్రములు నీకు [2]నయ్యెడు మెపుడున్.

613. చ. అన విని నన్నుఁ గాంచితి ప్రయత్నమునన్ వినిపింపు మీవు వ
చ్చినపని నాకు నీకొకటి సేసితిన్ యిటు వృక్షమూలవా
సునిక్రియ లేచిపోక తగుచొప్పగునే భవదీయవాంఛ సె
ప్పిన నది యేను దీర్తు మఱి పెంపెసఁగం జను భూసురోత్తమా.

614. వ. అని వెండియు.

615. తే. అనఘ నాయందు నీవు నీయందు నేనుఁ
గలము [1]నీకు నీసర్వలోకంబుగలదు
చింత కవకాశమెద్ది నిశ్చింతభావ
మొందు మనియె నానందభూకోత్తముండు.

616. వ. అనిన విని భృగుండు పద్మన కిట్లనియె.

617. తే. భోగివర యిది యిట్టిద భూతములను
నీవు నేనును సర్వగతావిశిష్ట
[1]విధములము వేదితవ్యంబు విదితమయ్యె
నిట్టి సందర్శనము వ్రత[2]మింక నాకు.

618. క. ఈవిధము నిశ్చయము నే
భావింపఁగఁగంటి నీకృపారతివలనన్
[1]నీవు కృతార్థుఁడవు సుజన
సేవిత యామంత్రణంబు సేసినవాఁడన్.

---

2. నయ్యెయ్యెడ మెపుడన్ - ఆ.

615. నీకును - అ ఇ. ఉ. ఓ ప మ. శ. ష

617. 1. విభవులము - ఈ. ల. 2. మెందుగలదు - బ. ల. శ. ష

618. 1. మూలమునందు బ్రాహ్మణుడు తానుకృతార్థుడైనట్లు చెప్పినాడు.
"ఏవమేనిశ్చయస్సాధో కృతం కారణ ముత్తమమ్ ఆమంత్రయావాభద్రంతే కృతార్థో ఽస్మి భుజంగమ" చిత్రశాలాప్రతి 12-364-10

619. వ. అని పలికి యివ్విధంబునఁ గృతనిశ్చయుండై భృగుండు భుజంగవిభు వీడ్కొని దీక్షావిశేషకాంక్షుం జేసి భార్గవకులపవిత్రుం జ్యవనుం గాంచి నిజవృత్తాంతంబు సెప్పి తత్కృతసంస్కారంబునం గృతకృత్యుండయ్యె నిష్పుణ్యకథ యబ్భార్గవుండు జనకసదనంబున నారదునకు వివరించె నద్దేవమునివరుండు దేవతావరునకు వినిపించె నమ్మహాత్ముండు వసువులకుం జెప్పె జామదగ్న్యతోడి సంగ్రామంబున నుద్దామచిత్తుండనై న నన్నుం దేర్చుటకై వసువులు సకలభూతసమదర్శిత్వసంపాదకంబై న యీయితిహాసంబు నాకుం జెప్పిరి నీవు పరమధర్మం బెయ్యది యని యడిగిన నేను నీకుం జెప్పితి సర్వసమతాసముపహితంబై న యనాకాంక్షిత్వంబు ధర్మోత్తమంబు నిరతిశయానందంబునకు నిధానంబు.

620. క. అని యిట్లు ధర్మసుతునకు
ననిమిషతటినీతనూజుఁ డధికప్రేమం
బునఁ జెప్పుట వైశంపా
యనుఁడును జనమేజయునకు నర్థిం జెప్పెన్.

621. వ. చెప్పిన విని జనమేజయుండు వైశంపాయనుతో నిత్తెఱంగునఁ బితామహుండు హితోపదేశంబు సేసిన నమ్మహీశుం డెవ్విధంబు దశావిశేషంబునొందె మునీంద్రా చెప్పవే యనుటయు.

622. ఉ. ఆగమ పుష్ప [1]సౌరభ శుభాంగనివాస బుధాంతరంగ వి
ద్యాగృహ మేధితా సుభగతామహనీయ సురార్చ నీయ ని
ర్భోగ[2]సభోగసంపదనిరూప్య సుసంవిదవాప్యభక్తి ల
క్ష్మీగురునిత్య[4]యోగిజనసేవిత శాంతిసుఖైకభావితా.

623. క. అభిమత[1]ఫలసంపా[2]దన
విభవమహీయఃప్రసాద విశ్రుతవేదా

---

622. 1. పట్పద - ఈ. ల 2. విశేష - అ: సుబోధ - ఈ శ: విబోధ - ఉ. ణ. 3. పదుపాస్య - అ: విదవాప్ర - ల. శ. ష 4. యోగ - శ. ష

623. 1. సుఖ - ఈ. ఖ. ల. 2 ధానావిభవ - ఒ. ఓ. శ.

[3]ఋక్షవిభులోచనాంబుజ
శుభ[4]దరవిత్వాహరిత్వ సుభగహరత్వా.

624. మాలిని. వరబహు[1]నుత వేద వ్యాస విశ్వాత్మ [2]భాసా
నిరుపమ[3]తనులీలా నిత్య[4]సత్యాధికృత్యా
నిరతిశయ సమత్వోన్నిద్రగారుణ్యభద్రా
భరితభువన[5]వర్గా భాస్వ[6]దానందమార్గా.

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్రి కొమ్మనామాత్య పుత్త్రి బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన శ్రీమహాభారతంబున శాంతిపర్వము నందు సర్వంబును షష్ఠాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతమునందలి శాంతిపర్వము సమాప్తము.

---

3. శుభ - కొన్నిపాఠములు 4 తర, కర - అని పాఠములు 5. చిత్వామరుత్వ - ఈ. ఒ. ఓ. ఖ. ల. (అర్థము విచార్యము)

624. 1. మతవేద - అ, ఇ. ఉ ఊ. గ. న. బ. వీ; తమవేద - ఈ. ఖ. ల. శ. ష. 2. హృద్యా - గ 3. సుశీలా - బ. 4 సత్యాదికత్యా - శ. ష; సత్యాధికత్యా, సత్యాధికృత్యా - అసిపాఠములు; సత్యాత్మకృత్యా - బ. వీ. 5. గర్భా - ఒ. ఓ. గ. 6. రానందమార్గా - అ. ఈ. ఒ. క. ఖ. గ. ట. డ. ఐ. ల. శ. ష

618

శ్రీమదాంధ్ర మహాభారతము

శాంతిపర్వము

గద్య పద్య ప్రథమ పాద సూచి

పద్యము	పుట
అ	
అంగంబులు వొదల నెదరు	611
అంగనాజనమ్ములకు	9
అంటి వట్టియెడ నింద్ర	52
అంతంతకు సత్కర్మము	459
అంతకు నియ్యఁతిథ్యంబు	284
అంత నద్దానవేంద్రుండు	222
అంత నాభిషేచనిక	79
అంత నిక్కడ	103
అంతశ్చరమారుతములు	47
అందంద మెడయుఁ దలయు	287
అందుఁ దుదముట్ట	552
అందు	157
అందు మూఁడేసి ఋతువుల	584
అంబర పాటనమునఁ బో	613
అంబరీషుండు నానా	185
అంబుదంబులు గేశంబు	68
అకట కూడి మెలఁగి	242
అకట భవచ్చిత్తనిర్వికార	3[illegible]3
అక్కపోతినాథుఁ డగ్నిలో	256
అక్కాలంబునందు	107
అక్కుమారుండు నిజ	54
అక్షరంబగు పంచ	529
అక్షరము విక్రియా	505
అఖిల కర్మఫలము	341
అఖిలరత్నపూర్ణయగు	515
అగుణం బయ్యును	508
అగు నీతత్త్వముసత్యా	310
అగ్గోవున కతం డిట్లనియె	436
అగ్నినోపధ వృక్ష	462
అగ్ని వెన్న నొచల్లనో	541
అచటఁ బ్రతివారు	519
అచరములు జరంబు	339
అచలభక్తినిత్యంబు	117
అచలు సూడ్కువరేణ్యు	324
అచిరకాలంబునన	561
అజగరచరితము	304
అజముల వ్రణంబు	528
అజుండు జగంబులు	416
అజుఁ డద్వరంబు	217
అజునివిశ్వరూపు	579
అటరాముఁ డెఱిఁగి	109
అటవీదేశములందు	85
అటుగాక కర్మగతి	13
అట్టివళఁ బట్టురుద్రుని	163

అట్టి పరవరంబునందు 176
అట్టి మహామహిమ 555
అట్టియవసరమున 55
అట్టి యెడ 7
అట్టి యెడ 63
అట్టియెడఁ జూడం 73
అట్టియెడఁ దత్త్వజ్ఞాన 356
అట్టియెడ నేమను 576
అట్టివిధైవకృతంబులు 40
అట్టిసమయంబున 247
అట్లకాకయని ప్రియంబు 427
అట్లగ్ని సంస్కారంబు 289
అట్లింద్రుండు ప్రత్యక్షం 147
అట్లుంగాక 9
అట్లుంగాక 28
అట్లుంగాక 257
అట్లుంగాక 533
అట్లుంగాక ధర్మా 312
అట్లుండ నొక్కనాఁడు 603
అట్లు కల్పించి జలముల 313
అట్లు కాముఖారిం 50
అట్లు జనమేజయుఁడు 259
అట్లు తమ్మందాన 268
అట్లు దండ ప్రణామంబులు 147
అట్లు దమము మహిమ 271
అట్లు ధర్మజుఁడు 600
అట్లు నియోగుల 172
అట్లు పనవి యేడ్చు 265
అట్లు బెబ్బులి వచ్చి 212
అట్లు మ్రోసిన విని 422
అట్లు లోకరక్షకుం 218
అట్లు సంతోషమున 286
అట్లు సంయమివర 122
అట్లు సమదెంచు 432
అట్లు సాకారమైవచ్చి 319
అట్లు సిద్ధుం డగుటయు 446
అట్లు హరిఁ బ్రస్తుతించి 103
అట్లైఱింగి 109
అట్లైకాంతియై తపంబు 471
అట్లొసంగినం గైకొని 278
అడలున రాజధర్మ 13
అడలెనఁ బొందఁగా 37
అడవి గోవులకై కాల్చు 61
అడవిలో నొక మఱ్ఱి 234
అడవి సొచ్చి యంత 347
అడవుల మీరున్న 32
అడిగితి లెస్సగ 493
అడిగిన నతం డతని 217
అడిగిన నమరవిభుండు 289
అడిగి మేలు సేసి 449
అడుగుటయు నమ్మహి 185
అతం డతని కిట్లనియె 356
అతం డతని కిట్లనియె 423
అతండు 288
అతండును గురునకు 6
అతఁ డతనితోడ శిష్య 556
అతఁడు కాలకలితమైన 343
అతఁడు గడంగ 461
అతఁడు చిరకాల 429
అతఁడు ననేకవర్షం 323
అతఁడును దివ్యబోధ 290
అతఁడును మందహాస 151
అతఁడు మోక్షధర్మ 548
అతఁడు రాత్రి నిద్రించు 387

అతఁడు సదివింప వేద 548
అతఁడు సమిత్కుశాభి 109
అతఁ డొడఁబడి 150
అతనిఁ దమకునెల్ల 429
అతనిఁ బొదువు సంకల్పం 390
అతని కిట్టు లనియె 164
అతనికి నన్నపానముల 550
అతనికి నాతఁ డిట్లను 277
అతనికి నీపయిం గరుణ 70
అతనికి సరిత్సముద్ర 493
అతనితలఁపున 308
అతని తెఱం గిట్టిది 606
అతని తోడ నిట్లనియె 608
అతని నాశ్రయించి 421
అతని మేను కుంతి 4
అతనివలన భూతములకు 404
అతని పిడ్కొని సంప్రీతి 53
అతిథి పితృ దేవతా 67
అతిథు లదీనకోటుల 148
అతివసేనమె తగ 608
అతిశయిత పుణ్య 251
అతులవేదాంతశాస్త్ర 406
అత్రిముని యింద్ర దైవత్య 450
అదికారణంబుగా ధరణి 11
అది కాశ్యప గౌతమాఖ్యానం 282
అది గోరిన దొరకొనునే 481
అది తదీయ స్వభావం 5
అది ధర్మంబుల కెల్లం 411
అది బెట్టిదంపువెరవున 227
అది భావనీయంబు 384
అది యట్టులుండె నీతో 368
అది యట్లుండె నృపతి 602
అది యట్లుండె భోగంబులు 205
అది యట్లుండె వినుము 438
అదియునుంగాక 146
అదియునుంగాక 244
అదియునుంగాక యొక్క 261
అదియును బుద్ధిమంతులు 129
అదియుని వినవలతు 186
అది యెట్లంచేని 170
అదియెట్లంచేని 213
అది యెట్లంచేని 518
అది యెట్లంచేని దేవ 386
అది యొకఁడేల వేద 143
అది యోగి కొప్పదు 353
అది యోగిజనంబుల 385
అది రత్నరుచుల 94
అది లెప్పగ విడిచి 530
అది సిద్ధత్వసంపదకు 523
అదృశ్యుండై నిలిచి 577
అద్దేవముని యిట్లనియె 464
అద్దేవుండు వత్సలుం డయి 467
అధికతపంబున నగ్ని 46
అధిపతైత్రివర్ణికుల 144
అధిప నారదు చెలియలి 49
అధిప పరశురాము 7
అధిప మీతల్లి యుల్లంబు 24
అధిప యివి ధార్తరాష్ట్ర 274
అధిప లఘ్వాశియై 454
అధిప సర్గముఁ బ్రళయంబు 517
అధ్యయన దానయజ్ఞంబు 148
అధ్వరంబు కంటె నధికంబు 163
అనఘ చరిత యిట్లు 30
అనఘ దివసంబు రాత్రియు 414

అనఘ దురన్నము 469
అనఘ దేహంబు కంటె 4 4
అనఘ ధర్మార్థ కామంబు 2[illegible]0
అనఘ నాయందు నీవు 6[illegible]5
అనఘ నారాక వార్చి 6 1
అనఘ నాలుగువర్ణము 142
అనఘ నీదు బుద్ధి 127
అనఘ నీవ ధురవాక్యం 603
అనఘ నీరు వట్టు 119
అనఘ బ్రహ్మంబు 337
అనఘ భయంబు నొందు 238
అనఘ మూఢాత్మ 461
అనఘ యనేకదోష 165
అనఘ యింద్రియముల 284
అనఘ యింద్రియములు 409
అనఘ యిది భాగ్యవుఁడు 441
అనఘ యిది యోగ 524
అనఘ యినుఁ డింక 117
అనఘ యుత్తర దక్షిణా 885
అనఘ విను కామ 393
అనఘ విష్ణు విహారంబు 459
అనఘ శ్రేయస్సునకు 124
అనఘ సుఖదుఃఖ 477
అనఘ సుఖాసీనుఁడైన 504
అనఘా తపోవనము 5[illegible]5
అనఘా దుఃఖాత్మక 312
అనఘా భవదీయ 445
అనఘా మర్త్యుల 474
అనఘా మృత్యువు 453
అనఘా మోక్షము తెఱఁగిది 514
అనఘా యగ్నిహోముల 582
అనఘా విధిహితంబుం 583
అనఘా విను మవ్యక్తం 554
అనఘుం డింద్రియహాయ 472
అనఘుఁ బరాశర 383
అనఘులార సంసిద్ధు 324
అనదతనంబును 197
అనధీయానుం డిత 134
అనయముఁ దేటినాగ 6 0
అనయముఁ జేర్చు కామ 220
అనయము నీవు వొనర్చిన 5[illegible]7
అనలము దోఁచునే 327
అనలము శమించు 93
అనలునకు రవికిని 3[illegible]5
అనవిని ధర్మతనూజుఁడు 220
అనవిని ధర్మసూనుఁడు 126
అనవిని నన్నుఁ గాంచితి 6 5
అనవిని యమ్మనుజేశ్వరుఁడు 184
అనవుడుఁ బిల్లి యిట్టు 235
అనవుడు గాధినందనుండు 250
అనవుడు ధర్మవృత్తము 261
అనవుడు నక్కరాఁ బనిచి 203
అనవుడు నజాతశత్రుండు 203
అనవుడు నట్లేల 236
అనవుడు నతం డతని 553
అనవుడు నతండు నీవీ 387
అనవుడు నతఁ డిట్టులను 543
అనవుడు నతనికి నత 3[illegible]0
అనవుడు నతనితో 492
అనవుడు నద్దేవ 578
అనవుడు ననిమిషపతి 363
అనవుడు నమ్మహాను 472
అనవుడు నరనాథుఁడు 322
అనవుడు నాతఁడిట్లును 4[illegible]3

అనవుడు నీళీలము 223
అనవుడు నుల్ల మెంతయు 254
అనవుడు నెగవెక్కి 265
అనవుడు పార్థుఁడిట్టులను 280
అనవుడు బ్రహ్మదత్తు 243
అనవుడు భయసంభ్రమ 76
అనవుడు భీష్ముఁ డిట్లనియె 470
అనవుడు మున్న యిట్లు 550
అనవుడు వాఁ డిట్లనియె 250
అనవుడు వాఁడు గువ్వ 254
అనవుడు సాంసారిక 147
అనహంకారమున ప్రార్థన 437
అన హంకారుఁడు నక్రో 440
అని కామం బనునది 801
అని కోపంబునఁ బల్క 263
అని గర్వంపుమాట 263
అని గురుఁ డుపదేశించిన 181
అని గురుఁడనం 221
అని చెప్పి 173
అని చెప్పి 554
అని చెప్పితపము పెంపును 473
అని చెప్పితాత యిట్లను 290
అని చెప్పి దేవేంద్రుండు 143
అని చెప్పినం బ్రమదంబు 428
అని చెప్పినం బ్రియం 517
అని చెప్పినం బ్రీతుండై 420
అని చెప్పిన నమ్ముని 452
అని చెప్పిన ముదితుండై 532
అని చెప్పిన యప్పుండరీ 48
అని చెప్పిన రాయంచల్ 487
అని చెప్పిన విని 314
అని చెప్పిన విని యజాత 293
అని చెప్పిన విని విద్య 401
అని చెప్పిన విని విశ్వా 59
అని చెప్పి నిజేచ్ఛ 81
అని చెప్పి పారాశర్యుం 390
అని చెప్పి పురోహితుని 162
అని చెప్పి ప్రకృతి 50
అని చెప్పి బ్రహ్మదత్తు 581
అని చెప్పి భీష్ముండు 288
అని చెప్పి భీష్ముండు 488
అని చెప్పి భీష్ముండు వెండియు 231
అని చెప్పి భీష్ముండు వెండియు 175
అని చెప్పి భీష్ముం డేను 135
అని చెప్పి భృగుండు 314
అని చెప్పి మఱియు నత 195
అని చెప్పి మఱియు నిట్ల 32
అని చెప్పి మఱియు నిట్లను 525
అని చెప్పి మఱియును 409
అని చెప్పి మీర లీధర్మా 230
అని చెప్పి యంత 372
అని చెప్పి యంత నిలువక 424
అని చెప్పి యనిమిష 368
అని చెప్పి యప్పరాశర 405
అని చెప్పి యప్పరాశర్యుం 398
అని చెప్పి యప్పార్థివుం 227
అని చెప్పి యప్పురుష 447
అని చెప్పి యబ్బలము 461
అని చెప్పి యమరతటినీ 466
అని చెప్పి యిట్లను 571
అని చెప్పి యిది యువ 199
అని చెప్పి యేను నీకు 69
అని చెప్పి యేనును 53
అని చెప్పి వెండియు 64

అని చెప్పి వెండియు 158
అని చెప్పి వెండియు 169
అని చెప్పి వెండియు 184
అని చెప్పి వెండియు 214
అని చెప్పి వెండియు 274
అని చెప్పి వెండియు 415
అని చెప్పి వెండియు 481
అని చెప్పి వెండియు 493
అని చెప్పి వెండియు 499
అని చెప్పి వెండియు 506
అని చెప్పి వె డియు 5 6
అని చెప్పి వెండియు 159
అని చెప్పి వెండియు 601
అని చెప్పి వె డియుం బరా 479
అని చెప్పి వెండియు నిట్ల 819
అని చెప్పి వెండియు నిట్లను 429
అని చెప్పి వైశంపాయన 75
అని చెప్పి వైశంపాయన 103
అని చెప్పె నంత బకపతి 290
అని చెప్పె నగ్గుణంబు 383
అని చెప్పె నచెప్పి 200
అని చెప్పె నప్పుడు 15
అని చెప్పె ననిన విని 800
అని చెప్పె ననిన విని 415
అని చెప్పె ననుడు 882
అని చెప్పె ననుడు 418
అని చెప్పె నిట్టు లయ్యని 842
అని చెప్పె నియతుండై 5 5
అని జపించి సర్వావస్థల 840
అని తనమహాత్మ్యంబునం 188
అని తనవచనంబులం 182
అని తనవైరాగ్యంబును 536
అని తలంచి 285
అని తూర వగచి యారయ 288
అని తెలిపి మఱియును 528
అని ధర్మం బగ్గించి 446
అనిన 163
అనిన జనకుడిట్టు 478
అనిన జాజలి యట్లేని 428
అనిన ధర్మపుత్రు 270
అనిన ధర్మసుతుండు 483
అనినం గర్మంబు విడువమి 402
అనిన గాంతేయాగ్రజు 208
అనినం దొల్లియునిది 4.9
అనినం బాంచాలితో 20
అనినం బితామహునితో 360
అనినన్ సంగ్రామకేళి 186
అనినఁ గపిలుఁ డిట్టు 438
అనినఁ దదీయబోధనంబు 422
అనినఁ దానను మంత్రులు 541
అనినఁ దేజస్వి జేసి 471
అనినఁ బిల్లి కిట్టులను 237
అనినఁ బ్రాప్తకాలజ్ఞు 231
అనినఁ బ్రియమంది 470
అనిన నచ్యుతుండు 41
అనిన నజాతశత్రుం 492
అనిన నజాతశత్రుం 55
అనిన నట్లు కాకయని 549
అనిన నట్ల కాకయని 598
అనిన నట్ల కాకయా 445
అనిన నట్ల కాకవినుము 453
అనిన నట్ల యగుట 285
అనిన నతండు ప్రీతుండై 463
అనిన నతఁ డట్లుచేయ 605

అనిన నతఁడతని 378
అనిన నతఁడిట్టిధర్మము 595
అనిన నతనికి శారిక 243
అనిన నద్దేవముని 333
అనిన నప్పాండవోత్తముండు 193
అనిన నభినందించి 427
అనిన నయ్యిరు దెఱఁగుల 231
అనిన నాతఁడు భయమంది 123
అనిన నాధర్మతనయుతో 160
అనిన నీరాక వార్త 609
అనిన భయంబునొంది 223
అనిన భీష్ముఁ డిట్టుఁను 252
అనిన భృగుఁ డిట్టుఁను 8 0
అనిన రోమశుఁకు 289
అనిన వారు కృతార్థులై 455
అనిన వారు మరాళంబున 487
అనిన విని కరుణాయత్త 259
అనిన విని కరుపతి 3 8
అనిన విని కౌంతేయా 241
అనిన విని కౌంతేయా 307
అనిన విని కౌంతేయా 681
అనిన విని కౌంతేయా 173
అనిన విని చండాలుండు 249
అనిన విని చండాలుం డిట్ల 651
అనిన విని జనకజన 857
అనిన విని జనకజనే 431
అనిన విని జనకపతి 532
అనిన విని జనకభూపతి 476
అనిన విని జనకుం డమ్మనీ 607
అనిన విని జనకుండు 4 7
అనిన విని జనమేజయుం 675
అనిన విని జనమేజయుం 593
అనిన విని జనమేజయుం 129
అనిన విని జాజలి 428
అనిన విని దేవతటినీ 546
అనిన విని దేవపిత్రు 272
అనిన విని దేవస్థానుం 26
అనిన విని ధర్మంబు 322
అనిన విని ధర్మజుఁడు 580
అనిన విని ధర్మతనయుం 273
అనిన విని ధర్మతనయుం 22
అనిన విని ధర్మతనయుండు 359
అనిన విని ధర్మతనయుండు 494
అనిన విని ధర్మతనయుండు 168
అనిన విన ధర్మనందనుండు 204
అనిన విని ధర్మనందనుండు 452
అనిన విని ధర్మనందనుండు 483
అనిన విని ధర్మనందనుండు 2.9
అనిన విని ధర్మనందనుండు 234
అనిన విని ధర్మనందనుండు 165
అనిన విని ధర్మపుత్రుండు 434
అనిన విని నిర్వర్ణ 27
అనిన విని పరమ 8 1
అనిన విని పవన 280
అనిన విని పాండవా 176
అనిన విని పాండవా 177
అనిన విని పాకశాసనుం 874
అనిన విని పౌలస్త్యుండు 164
అనిన విని ప్రీతిగ్మ 156
అనిన విని ప్రీతు డై పాండ 355
అనిన విని బలిదేవతా 895
అనిన విని బలియతని 371
అనిన విని బూరు నిట్లను 267
అనిన విని భరద్వాజుఁ డా 3 3
అనిన విని భరద్వాజుండు 313
అనిన విని భరిశా 334
అనిన విని భృగుండు 6 5
అనిన విని మేధావి 257

అనిన విని యంతి 53
అనిన విని యజాత 270
అనిన విని యజాత 184
అనిన విని యజాత 205
అనిన విని యజాత 247
అనిన విని యజాత 149
అనిన విని యజ్ఞపతి 204
అనిన విని యజ్ఞపతి 224
అనిన విని యజ్ఞవిభుం 2
అనిన విని యతండు 243
అనిన విని యతండు 229
అనిన విని యత్యంతా 602
అనిని విని యస్పలితుండు 233
అనిన విని యమ్మహా 418
అనిన విని యమ్మని 319
అనిన విని యమ్ముని 56
అనిన విని యమ్ముని 551
అనిన విని యవ్విపు 75
అనిన విని యానృప 517
అనిన విని యుధిష్ఠిరుండ 316
అనిన విని యుధిష్ఠిరుండు 489
అనిన విని యుధిష్ఠిరుండు 496
అనిన విని యుధిష్ఠిరుండు 211
అనిన విని యుధిష్ఠిరుండు 215
అనిన విని యుధిష్ఠిరుండె 454
అనిన విని యొండు 268
అనిన విని యోడకొడకు 257
అనిన విని వార లందఱు 281
అనిన విని వారలు 140
అనిన విని వారి రావించి 113
అనిన విని వాసుదేవునకు 126
అనిన విని విస్మయము 264
అనిన విని వృత్రుండ 460
అనిన విని వేదార్థా 670
అనిన విని శారిక 244
అనిన విని శుకుం డా 296
అనిన విని శుకుండు 400
అనిన విని శుకుండు 410
అనిన విని శోక 9
అనిన విని సంతోషించి 209
అనిన విని సంశయం 560
అనిన విని సవిశేష 478
అనిన విని సిగ్గువడి 240
అనిన విని స్యూమరశ్మి 437
అనిన విని స్యూమరశ్మి 441
అనిన విని హిరణ్య 262
అనిన విని విప్రుం 321
అనిన విష్ణుం 585
అనిన శంతనుపుత్రుతో 197
అనిన సంతసిల్లి యద్దేవ 470
అని నిందించి 248
అని నిర్దేశించె నట్లా 433
అని నిర్దేశించిన 340
అని నిర్దేశించి నీవు 600
అని నిర్దేశించి వలయు 563
అని నిర్దేశించి వెండియు 3 9
అని నిశ్చయించి యాతనికి 286
అని నిశ్చాయకుండై రణం 186
అని పత్ని బోధించిన 6 0
అని పలవించి 483
అని పలికి తొల్లి 421
అని పలికిన ధర్మం 320
అని పలికిన నాగృధ్రంబు 264
అని పలికిన నాపృథ్వీపతి 49
అని పలికిన విని 569
అని పలికి నారాయణ 601
అని పలికి పాండవా 116

అని పలికి పిల్లి పొదిగిట 255
అని పలికి పుత్త్రుండు 453
అని పలికి పురందరుం 148
అని పలికి పూర్వాచార 226
అని పలికి బంధుమరణ 87
అని పలికి బలుమొగంబు 263
అని పలికి భీష్ముండా 571
అని పలికి భీష్ముండు 463
అని పలికి భీష్ముఁడు 55
అని పలికి మఱిపలుక 53
అని పలికి మఱియు 176
అని పలికి మఱియు నిట్లను 454
అని పలికి మునీంద్రా 4
అని పలికి యగ్గోమాయువు 203
అని పలికి యగ్ని 255
అని పలికి యద్దేవి 112
అని పలికి యధిప 419
అని పలికి యపుడ 257
అని పలికి యప్పార 33
అని పలికి యమ్మునీంద్రు 560
అని పలికి యవిశ్వాసము 244
అని పలికి యాజ్ఞవల్క్య 526
అని పలికి యాదరంబున 565
అని పలికి యిట్లనియె 20
అని పలికి యిట్లనియె 343
అని పలికి యిట్లనియె 480
అని పలికి యిట్లనియె 605
అని పలికి యివ్విధంబున 66
అని పలికి యివ్విధంబున 303
అని పలికి యుచితముగ 375
అని పలికి యుద్ధామంబై 50
అని పలికి యెందేని 110
అని పలికి వరంబు 572
అని పలికి విమల 561
అని పలికి విష్ణు విశ్వాత్మ 84
అని పలికి వెండియు 41
అని పలికి వెండియు 663
అని పలికి వెండియు 173
అని పలికి వెండియు నిట్ల 289
అని పలికి సంఖ్యంబుచేసి 167
అని పలికి సత్వరంబుగ 610
అని పలికి సమగ్జ్ఞానంబు 329
అని పలికి సాధ్యులకు 488
అని పలికె ననిచెప్పి 103
అని పలికె నిట్లు లక్ష్మి 367
అన పలుకు జనకు 23
అని పలుకుటయు 419
అని పలుకుటయు నమ్మునీంద్ర 267
అని పలుకు పార్థు 21
అని పాసి యరణ్యము 203
అని ప్రార్థించె నప్పుడు 322
అని పుత్రుం డుపదేశించిన 298
అని పుత్రు నుద్దేశించి 432
అని బోధించిన జనకు 554
అని బోధించిన సగరుం 470
అని బోధించి వెడియు 449
అని బోధించె నిట్లు 339
అని భక్తి పూర్వకంబుగా 564
అని భీష్ముం డుపదేశించిన 348
అని భృగుండు సెప్పిన 209
అని మరుత్తుండను 192
అని మఱియు దయ 339
అని మఱియు ననేక 117
అని మఱియు ననేక 579
అని మఱియు ననేక 561
అని మఱియు నిట్లను 426
అని మఱియును 83
అని మఱియును 245

అని మఱియును 206
అని మఱియును 312
అని మఱియును 327
అని మఱియును 480
అని మఱియును 5 6
అనిమిత్తము భూతం 403
అని మట్టనాడి 18
అని మని వల్కిన 250
అనిమిషనాథు తోడి 457
అనిమిషాసురయుద్ధ 45
అనిమిషులున్ విభీతు 180
అని యంత నిలువక 19
అని యంత నిలువక 2 9
అని యంతరంగంబున 255
అని యడిగిన నతం 468
అని యడిగిన నతం 284
అని యడిగిన నతనికి 448
అని యడిగిన నప్పుడమి 156
అని యడిగిన నమ్మహా 46
అని యడిగిన నమ్మహీ 122
అని యడిగిన నయ్యార్య 258
అని యడిగిన నయ్యుధిష్ఠిరు 370
అని యడిగిన నాతం 38
అని యడిగిన నాదరించి 484
అని యడిగిన నాదేవ 142
అని యడిగిన వైశం 595
అని యడిగిన హంస 487
అనియతంబులైన 204
అని యతడు నిజనివా 447
అని యతని మనశ్శుద్ధి 457
అని యత్తెఱంగున వామ 183
అని యధ్యాత్మ ప్రకారం 317
అని యప్పురిదెప సెప్పిన 285
అని యభ్యర్థించిన 463
అని యమాత్యుల దిక్కు 5 9
అని యమ్ముని వలు 255
అని యానతిచ్చి మఱి 5 9
అని యాస పజ్జం బోవమి 227
అని యిట్లందఱు జెప్పగ 281
అని యిట్లతుల స్తోత్రం 108
అని యిట్లప్పక్షి ధ్వంస 252
అని యి ట్లప్పలితుండును 257
అని యిట్లాడిన మాటలు 273
అని యిట్లు కృతఘ్నతయు 291
అని యిట్లు చెప్పి యపాత్ర 67
అని యిట్లు ధర్మతనయు 375
అని యిట్లు ధర్మనంద 92
అని యిట్లు ధర్మసుతు 6 6
అని యిట్లు నకులునకు 279
అని యిట్లు నముచి 269
అని యి ట్లుపదేశించి 412
అని యి ట్లుపదేశించి 443
అని యి ట్లుపదేశించిన 545
అని యిట్లు పరమసంబోధన 513
అని యిట్లు పెక్కుభంగుల 432
అని యిట్లు పెక్కుభంగుల 483
అని యిట్లు ప్రబోధించి 514
అని యిట్లు బహుప్రకారం 262
అని యిట్లు బృహస్పతి 153
అని యిట్లు వలుకు పలుకులు 540
అని యిట్లు శరణాగత 258
అని యిట్లు సల్లాపంబు 114
అని యిట్లు సెప్పిన వాక్య 181
అని యిట్లేకద్విత 570
అని యిట్లొలయు వితర్కం 253
అని యివ్విధంబున 453
అని యుపదేశించి 407

అని యుపదేశించి 531
అని యుపదేశించి 393
అని యుపదేశించి 524
అని యుల్లంబునన 353
అని యుల్లసంబాడి సముల్ల 269
అని యూఁది పలికి 30
అని యూఱడిల్లబలికిన 53
అనియె నట్టియెడం 277
అనియె నద్దేవముని 564
అనియె ననిచెప్పి గురు 504
అనియె ననిచెప్పి భీష్ముం 324
అనియె నని చెప్పిన 435
అనియె నని చెప్పిన విని 458
అనియె నయ్యిరువుర 324
అనియె నాప్రబ్బలి 211
అనియె నాసేనజితుం 35
అనియె నిట్లు దమ్ములం 17
అనియె మఱియు 27
అని యెఱింగించి 41
అని యేర్పడ భాషించిన 253
అని యొకగుడిమీల 232
అనిలముఖదోషము 353
అని వసువాముఁడు 2.9
అని వాయుదేవుఁడిట్ల 160
అని విచారించి తలంచు 430
అని వితర్కించియు 430
అని వినతుండగు నా 263
అని విన్నవించిన విని 578
అని విప్రుం డుపదేశించిన 298
అని విశదంబుగా వివరించె 271
అని వీడ్కొల్పిన నీతఁ డుబ్బు 187
అని వెండియు 10
అని వెండియు 14
అని వెండియు 20
అని వెండియు 66
అని వెండియు 115
అని వెండియు 164
అని వెండియు 256
అని వెండియు 274
అని వెండియు 304
అని వెండియు 311
అని వెండియు 314
అని వెండియు 326
అని వెండియు 353
అని వెండియు 387
అని వెండియు 411
అని వెండియు 427
అని వెండియు 522
అని వెండియు 530
అని వెండియు 608
అని వెండియు 613
అని వెండియు 615
అని వెండియు విరోచన 366
అని వేఁడిన నమ్మునిం 503
అని వేఁడిన భక్తపరా 566
అని శాంతనవుఁడు 575
అని సత్యఋమాదము 486
అనుచు 536
అనుచుం గృష్ణద్వైపా 596
అనుచుం జనుదెంచి 433
అనుచుఁ దదీయ పాద 261
అనుచు లేచి నిలుచుటయు 266
అనుటయు 325
అనుటయు 457
అనుటయుం గౌంతేయా 151
అనుటయుం దెలిసి 40
అనుటయుఁ గౌంతేయా 193

అనుటయుఁ గౌంతేయా 57
అనుటయుఁ దెలుచని 287
అనుటయు గర్గా కర్గా 259
అనుటయు దేవవ్రతుం 305
అనుటయు దేవవ్రతుఁడ 450
అనుటయు ధనదుండు 164
అనుటయు ధర్మంబు 320
అనుటయు ధర్మజుండు 261
అనుటయు ధర్మజుండు 201
అనుటయు ధర్మతనయుం 174
అనుటయు నంత్యజుండు 250
అనుటయు నచ్యుతుండు 104
అనుటయు నచ్యుతుండు 128
అనుటయు నట్లకాక 5
అనుటయు నతఁడిట్టు 49
అనుటయు నతనితో 125
అనుటయు నత్తాపసో 26
అనుటయు నమ్మహా 167
అనుటయు నమ్మహీ 449
అనుటయు నమ్మహీ 606
అనుటయు నమ్మని 296
అనుటయు నమ్మనివరుం 33
అనుటయు నయ్యిన 321
అనుటయు నయ్యురగ 612
అనుటయు నవ్వచనం 9
అనుటయు నాకృష్ణుం 383
అనుటయు నాతఁడిట్టు 453
అనుటయు నాదేవవ్రతుం 602
అనుటయు నాపగా 220
అనుటయు నాపగా 204
అనుటయు నాపగేయుఁడు 128
అనుటయు నిది కర్జము 231
అనుటయు నెట్టివాఁడైన 158
అనుటయు నెల్కయిట్టు 236
అనుటయు బరాశరుం 478
అనుటయు బ్రహ్మదత్తుం 244
అనుటయు మహేంద్రుండు 363
అనుటయు మృగపతి 206
అనుటయు వారలొండొ 556
అనుటయు స్యూమరశ్మి 437
అనుటయు హంస మిట్టు 458
అనుడు నజాతశత్రుఁ డిట్టు 450
అనుడు నతఁడు కర్మమఖిలంబు 402
అనుడు ననపాయమగు 449
అనుడు నిట్లు దలఁపనగునె 239
అనునయపూర్వకంబుగా 563
అనుపమమజరమతీం 503
అనుభవము మింగుశాంతిం 360
అనుమని రని పలికి 75
అనుమానింపకు తోడ 58
అనులోమంబున సృష్టియు 510
అనువిచారంబు దివ్య 213
అనుష్ఠించి ద్రోణాచార్య 62
అనృతము పాతకమగు 276
అనృతోపచారకలనం 63
అన్న పతితుఁడైనటు 61
అన్నమును జలంబు 531
అన్నరనాథుండు నడచి 73
అన్నరపాలుఁడు దానున్ 147
అన్నరేంద్రుం డహింసకుం 567
అన్నలుఁ దమ్ములుఁ గలుగుట 163
అన్యాయంబునఁ బొదలిన 228
అపరిగ్రహసర్వారంభ 558
అపుడు మందాకిని సాకార 547
అపునరావృత్తి పదంబగు 531
అప్పటికిఁ దోఁచినట్టులు 533
అప్పని మనచేత నయ్యెడి 424
అప్పరమేశ్వరుండు 465

అప్పరుసునఁ బెరిగిన 113
అప్పవనములను గలఁచిన 557
అప్పుడ యసమర్థుండగు 431
అప్పుడిమఁడు మాసెనని 277
అప్పుడు చిత్తంబుత్తమ 80
అప్పుడు తదీయ బ్రహ్మ 325
అప్పుడు దొడంగి యంత 3
అప్పుణ్య క్షేత్రంబున 605
అప్పురుషుండు 30
అభినందించిరి దేవ 300
అభిమతఫల సంపా 66
అమర గరుడ గంధర్వ 160
అమరతటినీసుతున 602
అమరుం డవ్యయుఁ డజరుం 545
అమరులు విమలశ్రద్ధా 425
అమలంబగు నీయితి 859
అమల భవదీయ 83
అమల వాయు సేవనము 507
అమల హృదయ వేద్యా 375
అమృతం బచ్యుతమమలం 431
అమృతపానంబుఁ జేసిన 375
అమృతమథనమున 49
అమృతమయు బుగ్యజు 96
అమృతమున భవము 506
అమృతము మృత్యువు 298
అమృతము విద్యయు 275
అమ్మ చెల్ల యిట్టులన 267
అమ్మహాత్ముం డమ్మహీ 382
అమ్మహాత్ముండు 566
అమ్మహాత్ముని సాత్యకి 82
అమ్మహితాత్ముండు మధ్య 567
అమ్మహీపతి పూజ్య రాజ్యం 24
అమ్ముగ్ధ యతని కిట్లనియె 109
అమ్మునిపతివాక్యము 559
అమ్మునియును శిష్యు 555
అమ్మునీశ్వరుండు భక్తి 516
అమ్మెయి నిలుచుటకును 471
అమ్మెయిఁ బలితుండు 286
అయన వశంబునఁ దేజో 367
అయిదు దెఱఁగుల 386
అయినమ నాయెఱింగి 486
అయ్యరణిఁ బుట్టి జనక 547
అయ్యవసరంబున 562
అయ్యతిహాసంబు నెప్పెద 252
అయ్యుత్తమోత్తమునకు 70
అయ్యురగవల్లభు 66
అరణి నగ్ని వొడము 86
అరదము మీఁద మున్ 614
అరదము పన్నినవా 121
అరయంగా శబ్దంబును 389
అరయంగా శబ్దంబును 441
అరయఁగదళీ గర్భాసారము 482
అరయఁగ ధర్మ తంత్రముల 602
అరయఁగ రాజధర్మము 127
అరయఁగ విషయము 351
అరయఁగ సంస్పర్శము 350
అరయఁ బుత్తెంచె 550
అరయ మేలనంగ 481
అరయుం దప్పుకృతం 153
అరయుటఁ బ్రజవర్తిం 178
అరసిచూడ సత్త్వంబు 387
అరిగి యచట వాని 485
అరినృపాల పెంపు 211
అరిపయిఁ బోయివాని 184
అరిపయి వీఁక నెత్తి 196
అరిమిగులఁ గొనుట 177
అరియా అవపాలు 32
అరియెడ మిత్రభావ 239

అరివధము పాపమని 56
అరివీరుల ఘోరంబగు 21
అరుగుచుండు వాడొక 258
అరుగుదెంచితి ననియు 285
అరుదే సర్వేశ్వరుఁడగు 459
అరులకడ నిఁభూమి 154
అరులును మిత్రులు 233
అరులు మిత్త్రులు దాసీను 537
అర్జునపలుకు సత్యంబు 28
అర్థంబుల యస్థిరత్వంబ 456
అర్థధర్మంబు లితరేత 280
అర్థముల్ దుఃఖ దోషా 451
అర్థములు బంధువులు 88
అర్థవంతుఁడై భోగంబు 197
అర్థసిద్ధింపెఁ నరయ 181
అర్థాదులగు ఫలంబులు 226
అర్థివిశ్వావసుండాదిగా 44
అలఘుతపంబు గోరి 163
అలఘుమతిని యజ్ఞా 437
అలసుల ధ హీనులు 438
అలుక గూరిమిఫల 215
అలుక మానుము హరికై 563
అల్పకాల భోగ్యమైన 16
అల్పమైన యగ్ని 410
అల్లదనంబున యనువు 49
అవధరింపుము 21
అవనిఁబొందదు దివ 415
అవనీశ పాటి యాత్రా 28
అవనీశ యశ్వమేధము 63
అవమానమునకు 391
అవయవము లెట్లు 407
అవలేపంబునఁ గర్తవ్య 142
అవహిత మతియై 128
అవిగలిగి పరాక్రమ 367
అవి ప్రయోజనపడుట 458
అవియెల్ల నసత్యం 541
అవి వినఁగనెఱుఁగ 344
అవు బేహారముఁగృషి 177
అవ్యక్తశాశ్వతు నఖిల 334
అవ్యాక్యంబు లాదరింప 245
అవ్యాధంబున నేనునల్లుండు 51
అవ్యాధంబున మహాను 446
అవ్విప్రవరుం డతని 357
అవ్విప్రుండు ధనసంచ 299
అవ్విపుఁచొప్పు వట్టి 288
అవ్విశేషంబులెల్ల నీ 553
అశని నిర్ఘోషంబు 209
అశ్వమేధ యాగంబున 110
అశ్వమేధ సహస్రంబు 343
అష్టమియగు దేవత 379
అసమాలంబము శబ్దము 326
అసితుండగు దేవలుండు 381
అసితోత్పలచ్ఛాయమై 25
అస్థిరేంద్రియ సలిల 543

ఆ

ఆకర్ణింపుము 146
ఆకర్ణింపుము 385
ఆకసమును మనసు 390
ఆగమనునిం బాంధు 316
ఆగము పుష్పసౌరభ 66
ఆగమ సత్యధర్మాచార 311
ఆగమోక్త కర్మమాచ 59
ఆ గుణములు మఱియు 267
ఆ గుహసొచ్చెం జొచ్చి 210
ఆ గృధంబును జంబుకం 265
ఆచార నేమియుఁ బ్రాణ 394
ఆచార పరిపాటి 548

ఆ చూపు మరిగి చిత్తం 350
ఆతఁ డశిభక్తిఁ దలఁచె 446
ఆతఁడు దుర్యోధనునకు 3
ఆతత సంసారము తృష్ణా 355
ఆతనిఁ గానఁ బొమ్ము 605
ఆతీర్థోత్తమమున 604
ఆతురత నీవు నాకడ 280
ఆతెరువులు రెంటికి 489
ఆ తెఱఁ గఘములఁ బాచు 485
ఆత్మయం దగ్ని సమా 404
ఆత్మునకు రెండు రూపంబు 495
ఆదటఁ బూర్వ శాస్త్ర 25
ఆదికాలమున బ్రజాభి 598
ఆదిత్యమరుద్వసు 99
ఆదిత్యమరుద్వసు 375
ఆదిత్యమరుద్వసు 573
ఆదిత్యమరుద్వసు 576
ఆదిత్యు నుదయాస్తమయ 59
ఆదిని ధనరహితుఁడగు 40
ఆదిమధ్యాంతములు 583
ఆదిమపురుషుఁడ వగుట 54
ఆదియు మధ్యము నంతము 550
ఆదిజాపగాతనయు 103
ఆ దుర్జనుండు కర్జం 10
ఆ దుర్బ్రాహ్మణుండు దన 237
ఆ ధర్మతనయుతోడ 332
ఆనతవైరి యిట్టులను 487
ఆ నరయం దాచరిత 373
ఆ నరపతి శాంతనవుని 370
ఆ నాడీజంఘుండును 240
ఆ నాదముదెసకుం జన 486
ఆ నృపుల వంశముల 113
ఆ పనిఁ గీడు రోయుచు 178
ఆ పరమేశ్వరుం డితని 166
ఆ పొంతపల్లియకు 254
ఆ బ్రహ్మ యఖిల భూతా 318
ఆ బ్రహ్మర్షి సత్తముండు 560
ఆ భృగునందనుం డచ్చ 105
ఆమద్రవ్యము మణి 275
ఆయతికాఁడు వలయు 171
ఆయతికిమ్మెయిఁ గలు 179
ఆయనయుఁ గాందిశీకుం 283
ఆయమ దన పుత్రుఁ డవుట 3
ఆ యుగంబులు నాల్గు 357
ఆ యుపాయముల్ మూఁటి 182
ఆయువు దఱుఁగునంతం 453
ఆ యైశ్వర్యము గ్రమ్మఱ 457
ఆరయఁగామముఁ గ్రోధము 553
ఆరయ నధ్యాత్మ మహం 520
ఆరయ మిత్రద్రోహము 291
ఆ రాక్షసుఁ గనుగొని 76
ఆ రాజన్యునడ నహం 549
ఆ రాజు నగ్నిదేవుఁడు 107
ఆ రాజుఁ బట్టచేసి మహా 172
ఆ రాత్రి యిట్టివిధుని 171
ఆ రామాదిక నిజసం 154
ఆరోగ్యము గల యుత్తము 161
ఆర్జవంబు ప్రసన్నత 333
ఆర్తిగొంది యిటయట 248
ఆర్యులుఁ బ్రవృత్తిలక్షణ 347
ఆలస్యమును నసహ్య 203
ఆలును బిడ్డలు బంధులు 67
ఆలబ్ధుఁ డత్తరు 252
ఆవడిజుఁడు ధర్మస్థితి 427
ఆవాసవుచందంబున 163
ఆవిధము శుక్లగతి 310
ఆశయ యింద్రియజయ 296

ఆశ యింత దుర్నివార 2 5
ఆశ్చర్యములకెల్ల నాస్పదం 612
ఆశ్మశానగమను లంతియ 544
ఆశ్రమధర్మంబు లార్జిం 144
ఆ సభలోఁ బడినట్టి 22
ఆ సమయంబున నక్కడం 95
ఆసాసల వచ్చితి నను 2 5
ఆ సుకృతము గడయెయ్యి 447
ఆస్తికతా శ్రద్ధావినయం 6
ఆహితాగ్నిఁ బుణ్యుఁడను 474

ఇ

ఇంతకాలమేని యెఱుఁగక 5 2
ఇంతకు మును సూచితి 374
ఇంతకు మూలము దృష్ణా 3 8
ఇంతననేల యేను భుజ 607
ఇంత నిర్బంధమేటికి 70
ఇందుల తాత్పర్యము నీ 3 0
ఇందొక త్రాడు గఱచి 232
ఇంద్రియంబుల కంద 572
ఇంద్రియంబుల నాటింటి 411
ఇంద్రియంబులు దమ 328
ఇంద్రియంబులు నవ్యక్తం 517
ఇంద్రియంబులు మనము 5 3
ఇంద్రియముల గెల్చి హృద 582
ఇంద్రియములలో నొక్కటి 599
ఇంద్రియములెల్ల నట్టివ 518
ఇంద్రియార్థంబుల నేరింట 415
ఇందుఁ డజుడు విషు 203
ఇందుఁ డబ్జజుకడ 364
ఇందుఁ డజ్జ్వల రథం 460
ఇందునకు రుద్రుఁడ త్తఱి 461
ఇందు లెందఱు వోరిందు 572
ఇగురుజొంపంబుల 256
ఇచ్ఛానిరసనంబు 303
ఇచ్చిన నగ్ని దేవుండావో 107
ఇచ్చి యెప్పటి యట్ల 487
ఇచ్చు కృప కల్మి యొప్పదె 53
ఇటు గర్వించుట నీచత 366
ఇట్టి జనని వధించుట 431
ఇట్టిది బదుకుఁ దెరు 240
ఇట్టి మహిమగలిగి 388
ఇట్టి యప్పుడు పదివిన 557
ఇట్టి వాఁడు వెడల 393
ఇట్టివి కృత్రిమములు 207
ఇట్లనుటం దెలుపునది 166
ఇట్లనుటకు నుదాహరణం 228
ఇట్లనుట మున్నె యోఁగించితి 601
ఇట్లనంగఁ దగునె యిమ్మెయి 37
ఇట్లని విచారించి 112
ఇట్లయ్యిరువురు నధ్య 557
ఇట్లాయురంశంబులు 403
ఇట్లు కృతయుగంబునకు 386
ఇట్లు గలిగి వర్తిలుచున్న 369
ఇట్లు గృతయుగంబునకు 386
ఇట్లుత్తముండైన విప్రుం 15
ఇట్లుదయించిన సుధా 120
ఇట్లు నారదుండును 51
ఇట్లు నితాంత కాంత 72
ఇట్లు నిలిచిన యవ్వేద 563
ఇట్లు నిశ్శేషంబుగా 187
ఇట్లు పతివ్రతయై 51
ఇట్లు పెల్లయిన మోఁతను 74
ఇట్లు ప్రచారంబు సేసి 343
ఇట్లు ప్రీతుండై యజాత 77
ఇట్లు బహువిధంబులగు 604
ఇట్లు మహాతేజోధనుం 9

ఇట్లు మహనీయ ప్రభుత్వ 141
ఇట్లు ముక్తుండనై యున్న 5 5
ఇట్లు లబ్ధవరుండ గుచు 5 7
ఇట్లు విధాతృవంశంబున 187
ఇట్లు విష్టరశ్రవుండు 489
ఇట్లు వుట్టి గంధమాద 5 4
ఇట్లు సకలబాంధవ 83
ఇట్లు సమస్తి దండం 2 9
ఇట్లు సెప్పి 600
ఇట్లు సేసి పరమకృపా 109
ఇతఁ డజీజుండ దేహుం 508
ఇతఁ డెట్టిఁడైన నేమగు 2 6
ఇతఁ డెవ్వండని యమ్మెయి 6 5
ఇతరేతర మతి సంభావిత 454
ఇత్తెఱ గునఁ బురుషుం 4 8
ఇది కల్మష సామాన్య 59
ఇది కర్మభూమి భోగా 3 4
ఇది తిర్యఙ్మనుష్యాదు 507
ఇది దప్పనిప్పు డియ్యెడ 248
ఇది ధర్మ విరోధంబు 24
ఇది నాకయ్యెం గాఁగల 269
ఇది నాయదియనుఁ నూత 295
ఇది బ్రహ్మచారి ప్రకారం 403
ఇది బ్రహ్మవశిష్ఠునకు 5 5
ఇది మదీయధ్యానంబు 94
ఇది మేలపుమాట సుమి 263
ఇది యతురతుర వివేకం 509
ఇది యిట్లాలిని బంధులం 255
ఇది యితిహాస వరము 564
ఇది యేమి శోకమున 294
ఇది యోగప్రకారంబు 294
ఇది యోగప్రకారంబు 510
ఇది రాక్షస నాశనం 278
ఇది విజ్ఞానము కృత్యము 531
ఇది శమ ప్రకారంబని 204
ఇది సాంఖ్యప్రకారంబు 467
ఇది సాంఖ్యానుభావంబు 523
ఇది సిద్ధాంతంబన రా 213
ఇద్ధమైన యగ్ని యింధన 490
ఇనరశ్ములుఁ చంద్రాంశులు 581
ఇన రుచిఁ బాషాణము 482
ఇను నడుమ వెలుంగుచు 387
ఇనుమును గనకము 553
ఇనుము జాత నీర 129
ఇను రూపము జలముల 414
ఇనువేడిమి శోషించిన 612
ఇబ్భంగిం బుట్టిన యానక్క 204
ఇమ్మహాపాతకంబులే 31
ఇయ్యఖిలము సృజియిం 293
ఇరుప్రొద్దు గుడుచుచు 361
ఇరువది వేవురుపరి 46
ఇలజలంబుల జలం 239
ఇలనీకైకొన్న తెఱఁగు 21
ఇలయుగిరులును శర 563
ఇవి కర్మస్థుల తెఱంగులు 389
ఇవి దోఁడేరులభంగి 274
ఇవి పుణ్యలోక విషయ 8.4
ఇవి మీయన్న వోయిన 7
ఇవి యన్నియు నాశ్చర్యము 6 4
ఇవ్విధంబుగాక క్రోవ్వి 32
ఇవ్విధంబునకు శుక్రి 240
ఇవ్విధంబున నుద్యుక్తుం 606
ఇవ్విధంబున నేకాంతి 571
ఇవ్విధంబున విక్రమించు 8
ఇవ్విధంబున శాంతినొంది 412
ఇవ్విధంబున సదముం 187
ఇవ్విధమున నతండు 526
ఇవ్విషయంబునకు నొక్క 377

ఇవ్విషయంబున యయాతి 552
ఇవ్విషయంబున వృత్ర 451
ఇవ్వైరవునకు వైరాగ్యంబు 558

ఈ

ఈఁగ కాలిన యంత యేనియు 166
ఈకథ పూర్వాపర 203
ఈగతియెఱింగి చేసిన 163
ఈగియుమ ప్రియవచన 174
ఈచకంబున సకల 346
ఈచతుర్వింశతి తత్త్వం 505
ఈతాల్మిలేదు బ్రాహ్మణ 6
ఈతెరువునఁ జరియిం 500
ఈతెరువున వేదవిదుఁడు 393
ఈతెరువు మద్గురుఁడు 546
ఈతెఱంగు లేనెఱుంగుదు 203
ఈదేవునిఁ గన్నట్టుల 569
ఈనాలుగాశ్రమములకు 145
ఈనెఱి పురుషునకుం 514
ఈనెలవులఁ దోఁచును 594
ఈపగ దీర్చెద 242
ఈభంగియైనం గోశ 179
ఈమూఁడు వర్ణములకును 144
ఈయయిదింటనకాదె 209
ఈయర్థంబు నంద్రైల 161
ఈ యర్థంబున నితి 171
ఈ యాఖ్యానము విని 219
ఈ యాఱింటను 278
ఈ యితిహాస మర్థి 258
ఈ రెండవ దానంబులు 8
ఈ రెండు ప్రకారంబుల 395
ఈ లోకంబుల నెల్లం 358
ఈ లోకము దుఃఖము 314
ఈ వాక్యంబులం 611
ఈ వాక్యంబులు రెండు 130
ఈ విధము నిశ్చయము 615
ఈ వెరవూఁదుము 552
ఈ సర్వజనంబుల 71
ఈ సర్వము దేహాత్మా 545

ఉ

ఉండెం బాండవ 532
ఉచిత దండవృత్తి 19
ఉచితసల్లాపంబుల 55
ఉత్తమంబెద్ది 484
ఉత్తమకులజుఁడు 291
ఉత్తమధర్మము సత్యము 223
ఉత్తమమెయ్యది నావుడు 294
ఉత్తరకాలంబున లోకో 599
ఉత్తరాయణంబు వేచి 99
ఉత్తరాయణమును 480
ఉత్సవంబు మీఁద 306
ఉదధి సుఖగోష్ఠి 210
ఉదయమగు సూర్యు 35
ఉదిత సమగ్ర 524
ఉన్నంత భక్ష్య 206
ఉన్నంత వేఁట దీఱి 233
ఉపరమముం 97
ఉపరిచరవసువను 537
ఉముకదినుచు 365
ఉరగాదుల వలని 141
ఉరిఁ బాసియేమి 236
ఉరిద్రివ్వఁ గొఱికి 245

ఊ

ఊడ్చి బొందువు వచ్చి 287

ఎ

ఎందుండి యేమి 283
ఎందునుం జరించు 108
ఎక్కటిక్కటి పోరి 8
ఎక్కార్యములను గణ 201
ఎక్కుడుచాయ శుక్ల 410
ఎక్కువతక్కువ మాటలు 170
ఎగసి యచ్చోట నిలిచి 242
ఎచటినుండి యెచటి 533
ఎచటనున్నవి యొక్కొ 253
ఎచ్చోటనైన నధనుండు 289
ఎచ్చోటనైనను నిల్పు 145
ఎట్లంటేని 523
ఎన్నికొనుచుండఁ 542
ఎన్నిరూపులు గొని 513
ఎప్పుడు పురుషుండు 512
ఎరఁకైవచ్చి యిట్లు 214
ఎఱుఁగియైన నెఱుఁగ 208
ఎలమియు వాడుట 386
ఎలుకయు బొక్క 257
ఎల్లకడలకు వెలువడ 411
ఎవ్వఁడు రమించు 467
ఎవ్వఁడు సచరాచర 334
ఎవ్వఁడు పుట్టిన 125

ఏ

ఏకత్వం బన్యత్వము 338
ఏకద్విత్రి చతుర్వ్యా 594
ఏక రసమయక్షేత్ర 380
ఏకాంతికభక్తి రతి 569
ఏకాంతి జనంబులు 595
ఏకాంతిక ధర్మము 601
ఏడు దీవులయందు 43
ఏతద్విషయంబైన 370
ఏదియుఁ దలఁప 412
ఏనికలను నాకు 545
ఏ పెయొక్కెడ 609
ఏనడిగిన తెఱంగు 281
ఏ నతీతంబులును 676
ఏ నరుఁడు మానసము 226
ఏనిది యంతయు 457
ఏనుంగు హజ్జలోనెల్ల 146
ఏనుఁగులు నుట్టిరాఁ 265
ఏనుఁ గర్తనమట 362
ఏనుఁ గేనుంగుఁ 193
ఏనునుం జెప్పెద 577
ఏనును నిట్టులమోహ 604
ఏనును నిట్లగుదు 267
ఏను బుట్టివేయు 264
ఏను బోయిన కొఁడొక 54
ఏను రక్షింప జయము 457
ఏను వసిష్ఠు వచనముల 515
ఏను వేఁదుఅగుదు 295
ఏనెట్లుముక్తుండఁ 558
ఏపాపమేని లేనిది 276
ఏపారి తొల్లి తేతా 247
ఏమిగతి లక్ష్యభేదము 491
ఏమిట రూపగు 577
ఏమిట లోకం 486
ఏము సాధ్యులమని 484
ఏఱులుఁ జెఱువులు 247
ఏవాఁ డెమ్మెయిఁ 356
ఏవాని బంధుమిత్రులు 12
ఏ విధము కాంతనైనం 439
ఏ విధమున దుర్దశలకు 370

ఐ

ఐనను గాథనిరూపణ 307

ఒ

ఒండొరులకు రక్షకులై 196
ఒకఁడు గోదానమొనరింప 322
ఒకటి గలదు వత్తురు 264
ఒకటిగోరి దానికల్లంబు 881
ఒకటి దెసను దృష్ట 23
ఒకఁడు పంద్రెండు 96
ఒకనాఁ డజుండు 263
ఒకరునికి నలిగి యాతని 153
ఒక్క కొఱంతయులేదు 554
ఒక్కటియే ను జెప్పెద 2 3
ఒక్క మహాబకంబు 283
ఒక్క మేనియంద 5 7
ఒక్క శృంగమునన 5-3
ఒక్కొక్క కాలంబున 573
ఒడగూడిన సామ్రాజ్యము 21
ఒడఁబడి యీనివాని 227
ఒడలెట్లు విడువ 820
ఒడవుపృథ్వి రక్తమున 463
ఒప్పుకున్నను నాత్మ 56
ఒప్పని గుణములఁ 2-2
ఒరులకుఁ దా వెఱవక 418
ఒరుల పనికి గాని 482
ఒరులేమేమి యొనర్చిన 4 0
ఒలయు జరావ్యాధి 8 2
ఒలసి మనోవాక్కాయ 223
ఒలసి లోభమోహములు 357
ఒల్లనికార్యం బాసల 248

ఓ

ఓయన్న డస్సినాఁడవు 254
ఓర్వక పెక్కండ్రు 45
ఓహో యిట్టివిగలవే 11

క

కట్టిన చీరయునుం 354
కడపితే రాత్రిసులభ 91
కడిదిఁ మగండు కుంభజుఁడు 87
కడునమ్మి యునికియును 133
కడునర్మిలిఁ గ్రేపుం 289
కడుపలోనినుండి 471
కడ బెట్టిదుండు కాలుఁడు 264
కదియఁగలాటు తెంచిన 613
కదియుం గాష్ఠముఁ గాష్ఠము 294
కనకమయ యూపమొప్ప 865
కని భక్తిం బ్రణమిల్లుడు 255
కని యతఁడు సంభ్రమంబు 289
కనుఁ గనై ని విమఁ జెవియై 409
కనుఁగొని యించుక సేపు 527
కనుట వినుట యాదిగా 297
కపట ద్యూతమునం 22
కపటములేక వైభవము 184
కపిల ధర్మన విదులగు 493
కమలంబులుఁ దొవలు 34
కమలగర్భు సృజించి 573
కమఁజు పంచిన క్రియ 577
కమలభవుండు దాఁదపము 476
కమలాసనుండు నిజ 278
కయ్యమునకు వలదు 165
కరచరణాది సంఘటిత 489
కరణంబులు దొడరిన 4 4
కరము నియతుఁడై కొంతేసి 528
కరుణగలవేఁ బ్రాణంబు 251
కరుణాధేయుఁడగు 563
కర్తయును భర్తయును 116
కర్మంబునం గానిది 401
కర్మఫలం బీశ్వరుని 56
కర్మము మేలునావిగత 27

కర్మేంద్రియంబులకు 511
కర్ణమత్సంగమున 6
కలవునయిఁ గలవు 503
కలఁగిన పెద్ద మడువు 199
కలగొన రాజస తామస 595
కలఁడు జహ్నుండనఁగాఁ 105
కలదు నానాత్వమేకత్వ 509
కలదే యిమ్మెయి పౌషంబు 255
కలయంగ నెల్లయెడలుం 357
కలలోనఁ జరమధాతు 61
కలవాఁడు లేనివాఁడు 481
కలహంబుల్ దమలోన 183
కలికాల చలితధర్మము 101
కలిగెఁ దొల్లి భూమిగల 566
కలిగె లేకుండె నిట్లలఘు 80
కలిగె వినుమహంకారము 544
కలిమియు చుట్టలఁ జేర్చుం 11
కలిమియును లేమియును 456
కలిమి లేమి యనఁగఁ 562
కలుగుం దోఁపమి యమవసఁ 328
కల్లుద్రావిన పాతకం 62
కల్లుద్రావుట గురుపత్నిఁ 31
కళలుంగాష్ఠలు లోనుగఁ 573
కాంచనాలంకార కాంతంబు 43
కాంచి దండప్రణామం 259
కాంచి యతనితోనేఁ 285
కాదిది విక్రమకాలము 3 2
కానిచెయిదములు సేయక 181
కానిపథంబున జనక 143
కాని యటులుండి నెఱి 198
కాపవ్యుండను పేరను 229
కాపవ్యోపాఖ్యానము 230
కామంబుం బెడఁబాచు 398
కామ క్రోధాద్యములగు 293
కామ భోగముల్ యేలనఁ 23
కామము గ్రోధమున్ 27
కామసుఖ దివ్యసుఖములు 303
కామాది తృప్తుఁడైనరుఁ 543
కాయలఁబండ్ల నీళులను 21
కారణము గలిగియును 558
కారణములవలనఁ గృత 4 4
కారణములేక దాపలికను 526
కార్తవీర్య దశము 6 0
కార్యవిచారము చిరముగ 433
కాలంబెలిన విద్యో 590
కాలకబళనైక శీలుఁడై 526
కాలగతినుట శాంతికి 374
కాలచక్రంబు నిరవధికంబు 543
కాలప్రకారం బెఱుంగుదుం 373
కాల ప్రభావంబిట్టిన 157
కాలమడగించు ఁను 373
కాలమున కీడుకతమున 529
కాలము పర్జన్యుండను 335
కాలములకు భూతములకు 384
కాలవశంబునఁ గీడు 244
కాల విధములు భూత 384
కాల విపర్యయమున 197
కాలుఁజేయు మొదలుగా 5 3
కావున 19
కావున 32
కావున 165
కావున 301
కావున 405
కావున 459
కావునం గులహీనులు 213
కావునఁ గామ రోషములు 148
కావునఁ గురువంశోత్తమ 433
కావునఁ జండాల ధనం 249

కావునఁ బ్రకృతి యచేతన 522
కావున గర్మహీనత్వం 14
కావున గుణములు 509
కావున గుణములు ప్రకృతి 509
కావున గృహస్థ ధర్మంబ 16
కావున గృహస్థ వృత్తిన్ 470
కావున ధర్మసిద్ధి 210
కావున ధర్మసూక్ష్మ 609
కావున నర్థంబు ప్రధానం 280
కావున నర్థ సంపదలు 228
కావున నర్థోపార్జనంబులు 12
కావున నాకు దొరకొన్న 13
కావున నింద్రియ చేష్టలు 518
కావున నిట్లు సేసితి 125
కావున నిన్నుఁ బెద్ద 238
కావున నీకే జెప్పిన 542
కావుం నీవును 493
కావున నీవు ముక్తుఁడవు 558
కావున నెవ్వగ నొందం 38
కావున నెవ్వగ్ విడువు 40
కావున ఫలమిట్టిది 321
కావునఁ బ్రార్థన సెఱపం 34
కావున భూతానిత్యత 263
కావున భృత్యులయెడ 132
కావున మేలు సేయఁ దె 151
కావున లోకసంక్షయము 464
కావున వర్ణాశ్రమముల 166
కావున వినుపాత్రము 68
కావున శుద్ధస్థితికిం 361
కావున సకలజన 35
కావున సిద్ధసిద్ధుల 27
కాళింగుఁడాత్మీయ కన్యా 7
కిరణముల భంగి 24
కీడాడిన మేలాడుచు 465
కీడుగని యొకండు 534
కుక్క మృగములలోనెల్ల 249
కుడిచిన వాళ్లెరంబును 286
కుడువక పెట్టక భూదుర్గుఁడు 275
కుదురు సమస్తధర్మములకున్ 273
కపితుఁడగు నంతకుండు 491
కపితుఁడగువాని వ్రతము 453
కురిసెఁ బుష్పవృష్టి 550
కరునాథ యుపరిచర 570
కురుపితాపహుండు 69
కురువంశదురంధరుఁడగు 118
కురువంశ ముఖ్యయగ్గిరి 564
కులమనిపట్టి చిత్తమున 218
కులము శీలంబులు హిత 175
కులమును విద్యయు 205
కులమొక్కఁడైనఁ దేకువ 200
కృమిరి యకృతఁబిరి 453
కృష్ణ ద్వైపాయన పుత్త్రుండ 556
కృష్ణుండు మామీఁదగృప 2
కృష్ణుఁడు బ్రభవిష్ణుండగు 331
కెలనిఁ జూడఁగదైన్యా 374
కేవల నిష్కర్మత 14
కేవల వైరాగ్యము 557
కైలాసశైల శిఖరమున 207
కొంచెపు టశనంబు 510
కొండొక కాలంబునకు 205
కొందఱు కర్మకరణ 400
కొందఱు బ్రహ్మచర్యమున 604
కొందఱు బ్రాహ్మణుల్ 15
కొడుకు లేనిచోటఁ గూతు 58
కొనివచ్చి పుల్లపోవునఁ 254
కొనువారు ప్రవృత్తులు 321
కొలిచి యుండి సుమంతు 555
కోటయే మఱకెప్పుఁ 105

కోపంబును లోభంబును 299
కోపంబు లేమి సత్యా 142
కోరికయు నొల్లమియు 553
కోరి తోటవాడు కుసుమ 158
కౌఁగిలించుకొని నీపు 578
కౌరవులు దమ దురితమున 20
కౌరవులు సేయు నవనుతి 4
క్రతువులు సేఁతయు దేవ 372
క్రతువులఁ దీర్థయాత్రలను 506
క్రతువు లొనరించు 275
క్రతువుసేఁత సేయించుట 391
క్రమమునఁ గామము 186
క్రమమున జలపవనము 446
క్రమముననైన శాత్రవుల 32
క్రమమున వాఙ్మయమగు 574
క్రమమున సంధ్యలు 386
క్రమ యుక్తిని శబ్ద 368
క్రియ లహంకారమునఁ 348
క్రూరంబు గృధ్రమిట్టి 264
క్రూరుండగు కొడుకుం 103
క్రూరుఁడు లోభియున్ 283
క్షత్త్రమునకుఁ బుట్టఁగాఁ 162
క్షత్త్రము బ్రహ్మముసై 581
క్షత్రాత్ముఁగొలుతు దశరథ 100
క్షత్త్రియ ధర్మనిషా 27
క్షత్రియులకుఁ బ్రజా 65
క్షమఁ గ్రోధమకృత సంకల్పత 49
క్షమ క్రోధమునకు సంకల్ప 497
క్షమ మేలగునైన నతి 191
క్షమయును దమమును 481
క్షమయును సత్యంబును 349
క్షయవృద్ధులఁ బంద్రుఁడు 493
క్షరమంద్రు దాని వలనను 505
క్షరమయ్యిరువదినాలుగు 505

క్షరము నక్షరంబుఁగానంగఁ 529
క్షరము నక్షరమును నసఁ 511
క్షరము నక్షరమును నసం 597
క్షరము నక్షరమును నీవ 92
క్షరమును నక్షరమును 516
క్షరములైన భూతసంఘం 101
క్షితి నెందుంజరియించి 104
క్షుద్ర జంతువులకు గురులకు 431
క్షేత్రంబన నవ్యక్తంబనం 511
క్షేత్రజ్ఞుండనఁగ నిఖిల 310

ఖ

ఖగములకు జీవనం 254

గ

గంగ యెవ్వనిఁ దన గర్భంబు 92
గంధరసాదుల కాంక్ష 448
గగనంబువఁ జనుటుడుగు 549
గగనపవన తేజో 403
గతమునకును వగవ 198
గతహర్ష భయక్రోధుఁడు 593
గరదుని గృహదాహకు 19
గర్భంబులనున్న యగ్భకుల 110
గాంగేయుఁడట్లనుఁ గౌంతేయ 263
గాండివి నొవ్వఁబల్కితిటు 4
గాడిదరూపు దాల్చి 366
గుణములకు నాదియై 337
గుణమూర్తి మాయ వానిని 529
గుణవంతుఁడు గుణగ్రహితుఁడు 491
గుమ్మడిపువ్వుఁ దేనియ 400
గురుఁడెవ్వఁడైన నగు 532
గురుతల్పగుండు రణమున 63
గురు తల్పగుఘ్రాణహనున్ 130

గురునకు భక్తుఁడై 318
గురుని వచనంబు తెలుఁగు 499
గురుభక్తి నిరతులు 739
గురుభక్తి శిష్యులకును 608
గురులను బంధుమిత్రుల 125
గురునకు మాఱువల్కుటఁ 63
గురు శుశ్రూషయునాగ 144
గురు సంరక్షణమునకును 60
గుహాయందు నిహిత 271
గూఢంబులగు మదీయా 580
గోవస మహియది 682
గోవిందుండని శంబు 2
గోవులను ఘోటకంబులఁ 16
గ్రంథంబు ధరియింతు 508
గ్రద్ద మాటలకేల కడు 263
గ్రద్ద యిట్లనియె 264
గ్రస్తుండను వేరంబరగు 6

ఘ

ఘనరుషమున్ సముద్ధత 489
ఘనతర ప్రజ్ఞయను 893
ఘనభుజ విక్రమోన్నతుఁడు 2
ఘృతమర్చిస్సంపదయయి 583

చ

చంపఁగఁ జూచియు 495
చక్కఁగఁ జాఁగి మ్రొక్కుట 446
చతురాశ్రమముల వృత్త 467
చనినఁ జను నున్ననుండు 803
చని యద్దేవునిం గని 137
చని సంప్రార్థించి యతని 218
చనుదెంచి యా వ్యాఘ్రవరుని 207
చనునే సాహసమిట్లు 186
చరణాభి శీర్షంబులు 98
చరులఁ బనిచి యరుల 192
చలనంబు లేక జాజలి 421
చలనమేది పుటుఁజావు 304
చలిపందిరి చందంబున 24
చలిపందిరులును సత్త్రిం 83
చాతకము వాన గోరెడు 610
చారచక్షుఁడై కనునెల్ల 153
చాలిన నీవును హరి 593
చాలుదురు వారు నృపతికి 170
చింతించు నతనితో 226
చిత్త శుద్ధి మాత్రఁ జేసె 400
చిరకారి యెట్లునుం దన 432
చిరముగ గర్భవాసమున 432
చుట్టము పగయను భేదం 382
చెందుచునుండుఁ బుణ్యములు 493
చెట్టును బాయియు మిట్టయుఁ 192
చెప్పినట్ల యేను జేసెద 30
చెప్పిన విని జనమేజయుండు 616
చెప్పుచున్నాఁడఁ గాలంబు 873
చెప్పెద నాకర్ణింపుము 294
చెఱువు నడు మవిసినను 195
చెలిమి చేసి కొందఱు 282
చెలులుం జుట్టలును 371
చేసిన దానికి మాఱుగఁ 243
చేసె నఘము దత్ఫలముం 242
చైతన్యశక్తిఁ బురుష 844
చొరకున్న నజ్ఞనంబు 150
చోరులచేఁ జెడకుండ 177
చ్యవనుఁడు మార్కండేయుం 69
చుత్యములేకున్కిఁ జేసి 583

జ

జంతు పదములెల్ల 404
జగతీవరయోగ స్థూల 491

జగముల కెల్ల శరణ్యుం 405
జడనిధి చందంబున 231
జతనంబున నర్థము 16
జనకజనేశ్వరు బోధించు 504
జనకక్షాపతి యడిగినఁ 472
జనకుండు సవినయంబుగా 550
జనకుఁడయేనై జన్మించిన 430
జనకుఁడు దపమును 430
జనకుఁడు ప్రతర్దనునకుం 188
జనకుఁడు బోలెనర్మిలి 155
జనకుని కడకు మాండవ్యుండు 450
జనకుని వచనంబులు 23
జనకు విడిచి యిట్లు 560
జనన జరామరణగ్రాహ 40
జనన జరామృత్యుభయం 530
జనన మాదిగఁ బాక 44
జననముఁ దెల్పియేఁ బిలువ 9
జననము జరయును 351
జననాథ నీవు సెప్పిన 23
జననాథ మనోధారణ 523
జననాథ యక్షరం బెందును 505
జననాథునకు నవిశ్వాస 244
జనని కరములకుఁ 604
జననీ జనక సహోదర 244
జననీ జనకారాధన 604
జననీ జనకులును 198
జననీ వధంబుసేసిన 49
జననుత నీవుమం దగ 3
జనములను స్మృతిఁ 341
జనములు దను నవమానించి 485
జనమేజయనృపయంతకు 12
జనవర కృషిఁబశు 475
జనవర నీసుభాషల 541
జనవరయసిధారావత 493
జనవరశుక్లము లోహిత 506
జనవర సాంఖ్య మిట్టిది 499
జనవర సౌఖ్యముం 353
జన సంపూజ్య పదార 36
జనియించిన మాత్రన 548
జనియించి విప్రుండు 391
జనులొక్క తఱిఁదొల్లి 149
జనఫలమున సగమిచ్చెద 321
జపయజననిషేవ్యా 501
జమదగ్ని సర్వవిద్యా 107
జరయు మరణంబు 544
జలధితరంగల చాడ్పునఁ 316
జలపవనాంబర వసుధా 546
జలపవనాంబర వసుధా 568
జలముఁ గదిసియుండ 522
జలము పృథివికంటె 330
జలములందు నిలిచి 409
జాతుఁడు మృతుఁడగుట 480
జాపకులకు యోగులకును 325
జీవశరీరములు పృథ 572
జీవిత సంశయవేళను 60
జీవుండుఁ బ్రకృతియు 512
జీవుఁడు మత్సమవేతుఁడు 573
జీవుఁడు శుక్లచ్ఛాయా 460
జ్ఞాతి నాశనమునఁ గాదె 13
జ్ఞాతి వధమట్లుసేసియు 81
జ్ఞాతుల నందఱఁ జంపితి 10
జ్ఞాతుల నమ్మితోడుకొని 245
జ్ఞానంబు దృష్టివరునకుఁ 349
జ్ఞానంబు నాశయించిన 440
జ్ఞానంబు వడయుటకు 393
జ్ఞానధ్యాన పరాయణు 326
జ్ఞానపరుడుఁ బ్రాజ్ఞాన 173
జ్ఞానము యింధనముగ 353
జ్ఞానము గేవలకృప 342
జ్ఞానము ధర్మమున కధిష్ఠానము 442

జానమునకు నగ్గుణ 347
జ్ఞానమునన కాని జన్మ 532
జానమునన కాని మానిని 535
జ్ఞానమును గర్మమును 534
జ్ఞానము విజ్ఞానము 553
జ్ఞానయోగము కృపా 326
జ్ఞాన విజ్ఞానదృష్టి 551
జ్ఞానవిజ్ఞానములు మోక్ష 552
జ్ఞానాజ్ఞానంబులకుం 348
జ్ఞానోదయమై యుండగ 551
జ్వరకథ వినినఁ బఠించిన 466
జ్యోతి యాత్మయందయున్నది 552

డ

డెందమున కింద్రియములకు 337

త

తక్కిన మూఁఢాశ్రమములు 16
తక్కిన రెండునునంద 232
తగియెడు శిష్యులకొసఁగె 594
తగునే యిట్లు కృతార్థుఁడ 236
తగులువాసిషడ్వింశకత్వ 514
తత్త్వబోధంబు గలుగు 25
తత్ప్రకారం బెట్టిదనిన 387
తత్సంతతి జాతులెల్లను 141
తత్సమీపమునకు ధర్మ 122
తత్స్వభావ మెఱిఁగి 409
తదనంతరంబయంతర్హితుం 325
తదనంతరంబ యద్దేవుం 527
తదనుష్ఠాన ప్రకారంబు 510
తదీయసల్లాప విశేషంబులు 462
తద్దయుశాంతుఁడై తక్కువ 199
తథ్యములైనను దలఁప 17
తనకడకువచ్చి మొగమోడని 175
తనకుందా నెరవనిను 295
తనకుం దోడ్పడియని 184
తనకుఁ దానబంధమొనరించు 506
తనకు నెలవరుసవచ్చిన 608
తనకు మహితప్రసాదం 406
తనకు మేలొనరించు 169
తన కుసుమంబులన్ ఫల 411
తనకీడు వైదికపు 133
తనకొలఁది నుపాయంబులు 228
తనగృహంబున కతిథి 603
తనగృహమున నభ్యాసం 482
తన తనతెరువునఁ గర్మం 427
తన తనధర్మమున్ నడిపి 543
తనతోఁ గొందఱు గుక్కల 237
తనతోఁ దుల్యుండైనను 479
తనది యనక యేమి 413
తనదేహము దోషములిం 496
తనధన మిడియని 152
తనభటులు గలఁగి 183
తనభూమిఁ బరులభూమిని 227
తనయంద తోఁచువిషయము 316
తనయుఁ డొకండవాఁడు 225
తన యుచితాలాపములకు 91
తనయులనైనను నమ్మిన 175
తనయొడ లెరవనినను 40
తనలోచన దీప్తుల 538
తనవారు పెద్దసేయని 151
తనుఁ దనయందనిలిపి 340
తనుఁ దానతొలుత గెలువన్ 154
తను నెఱిఁగిన నవ్యక్తము 521
తనుయాత్రకుఁగానశనము 439
తనువు దొఱఁగినను 320
తనువొప్పెడు నదియేవన 536
తను సరకుసేయకిట్ల 536

తనుహీనుండని యెఱుఁగక 154
తన్ను నుత్తమ మధ్యమాధమము 459
తపంబుల దానంబుల 61
తపమునకు విద్యకును 102
తపము నిదానము ధర్మ 272
తపములును యజ్ఞములు 423
తపము సత్యంబ కన్న 558
తమతమ కలవడు 270
తమలో సరిధర్మము 280
తమలోనఁ బొందుగల 163
తమ్ములును విప్రవరులును 71
తమ్ముసంప్రీతిఁ గనుఁగొను 556
తరణి పొడిచి తమము 127
తరణి శశాంకులతేజ 152
తరణి శశినేత్ర జగదుప 291
తలఁచు మనమందు నిశ్చయ 408
తలఁపఁగ నాయువింతియ 494
తలఁపులు గ్రందుగఁ బొడముట 358
తల్లిఁదండ్రిఁ బాయఁదగ 276
తల్లి భస్త్రిక బీజంబు 429
తానసుతుఁ డగుటదెలియం 477
తానటె మాంసముఁ దినదటె 206
తానున్ భార్యయు నేఁగుఁ 145
తాను గ్రోధాదులెడలించుఁ 450
తాను దెగునేని బాంధవ 544
తాను బ్రకృతిఁ బ్రకృతి 522
తాను మున్న వినీతుఁడై 85
తాపసవర తీవ్రంబగు 260
తారు గొందఱకు బాధకు 34
తాలిమిఁ బేర్చువారలను 281
తాలిమిలేని జనంబులు 428
తినుఁడు తినకుఁడొండేమై 288
తురగియు నుష్ట్రియుఖరియు 65
తూఁగాడుచుం జనువాఁడు 248
తెగఁదీర్పక తగనార్పక 246
తెగిపోయిన వారేడ్పిన 263
తెరువాటున ప్రుచ్చిమి 228
తెలినీట రొంపివోవం 233
తెలియ మేల్కనియుండుట 354
తెలివొంది మనసునిశ్చల 317
తెలిసికొనఁబడయ రొరు 306
తెలుపుదురు సాంఖ్యులును 488
తెలుపుమితని నడుఁ 450
తేఁకువలేక మెలంగితిమి 84
తేజోరూపము బ్రహ్మము 388
తేనియకుండఁ గొనుచు 524
తేరకయుండఁగ జేరుం 362
తొడలపై నర్మిలినిడికొని 36
తొలి తొలియిమ్మంత్రము 333
తొల్లిటి సచ్చరిత్రము 367
తొల్లి తానదాఁచెఁదల్లి 3
తొల్లి మాంధాతృఁడను మహీ 146
తొల్లి సృంజయుఁడను మహీ 14
తోఁచిన నతండు 257
తోఁచిన నత్యంతభక్తిం 528
తోలు దిగవిడిచి నాగము 259
త్యాగమొక నెలవు 443
త్రినయనుఁడు వచ్చి 417
త్రిభువనవ్యాప్త విక్రముం 91
త్రైవిద్యులగు మహాత్ములు 24
త్వరితమునేయక కార్యము 428

ద

దండంబున సకలజన 21
దండంబు సాక్షాద్దేవుం 217
దండముఁ గాషాయంబును 535
దండార్హులైనవారల 19
దండించుట దానను 174

దతుండైతిటు బ్రహ్మశక్తిన 163
దతుండై భూపతిదండ 20
దతునకు నెఱింగించిన 593
దధిసారము చందంబున 280
దనుజనాథ యివ్విధంబునఁ 374
దనుజనాథుఁ డిట్టులను 222
దనుజవిభుఁడు ప్రహ్లాదుం 121
దనుజుందాఁకి కృపాణ 187
దమంబు సద్గుణంబుల 360
దమముం గడచిన సద్ధర్మ 271
దమమునఁ గర్మేంద్రియముల 485
దమమునాఁగల యుత్తమ 581
దమము నిశ్రేయసము 271
దమమును సత్యముం 115
దమియింపఁ దగినవార 178
దయఁ బ్రజరక్షించుటకు 159
దయమాలి పోవనేటికిఁ 264
దరికొను నాఁకలిందను 249
దాంతియు విజితాత్మత్వము 129
దాంతుఁడు బ్రజ్ఞావంతుఁడు 363
దానంజేసి దండంబు 217
దానంజేసి యన్నాడేజంఘుండు 290
దానంజేసి వసునామధేయుం 667
దానగుణము శ్రద్ధలేని 426
దాన నవ్వేధ విహ్వాలించి 481
దానములఁ బుణ్యతీర్థ 431
దాన విధి యరయ 68
దానాధ్యయన యజనము 393
దానాధ్యయ నాశథి 378
దానానుష్ఠానంబు సర్వ 391
దాని కహింసయ మూలము 594
దానికి నరవింద సంభవుం 417
దానికిరోసి బృహస్పతి 221
దానిశుక్రుండు సహస్రాధ్యాయ 133
దారధన మిత్రపుత్ర 476
దారాపేక్షం గష్టప్రారంభ 545
దారుకుఁడు వన్నితెచ్చిన 122
దిగ్విజయంబునం దేజస్వి 74
దినమునెల్ల నుష్ణకర 120
దివంబుననుండి దండ 142
దివికింజనినను నెవ్వని 35
దివ్యధిషణుండగు ధిషణుం 568
దీని నెఱిఁగించినపుడు 515
దీపమున ననేకములగు 520
దీవించి యెయ్యదిసేసిన 556
దుఃఖంబుఁబొమ్మని త్రోవ 33
దుఃఖంబు సుఖమును దోడివ 39
దురమునఁ గైదువుఁగొని 60
దురమున జయముఁగొనుట 479
దురితంబులు దొడరు 473
దురితములఁ జెఱుప 84
దురితముసేసి తాపము 262
దుర్గములనేక విధంబులు 131
దుర్జయ విక్రయోజ్జ్వలుఁడు 107
దుర్జయులగు విరోధుల 22
దుర్మతులామిష గతమగు 23
దూరమున నైదుమడువులు 101
దేవతల్ వేదవిధి 15
దేవతలకు లోనుగా 548
దేవతలచ్చెరువడి 335
దేవతలను బ్రార్థించిన 445
దేవ భవత్ప్రసాదమునఁ 128
దేవభావంబునకుఁ దగ 567
దేవదేవ పూజావిశేష 71
దేవర దివ్యచిత్తంబున 124
దేవా మోక్షార్థిజనము 333
దేవా వైశంపాయనుండు 1
దేవా వైశంపాయనుండు 89

దేవా వైశంపాయనుండు 191
దేవా వైశంపాయనుండు 293
దేవా వైశంపాయనుండు 377
దేవా వైశంపాయనుండు 503
దేవి చిత్తమెఱింగి దేవుండు 464
దేశ విశేషంబులాకర్ణింపు 193
దేహస్థునదేహు నఖిల 338
దైత్యుల నిట్లుగీటడఁచి 278
దైవతమానుష తిర్య 458
దైవముఁ బిత్ర్యంబును 469
దైవ వశంబున నేఁడును 601
దొరకొన్న ననుభవించు 451
దోషమరసి కామంబు 435
ద్వంద్వములు లేక పేర్మికి 440
ద్వారపాలు రచటవారింప 549
ద్వారములు నాల్గుమూయంగ 439
ద్విరదంబుల నరదంబులఁ 73
ద్వీపమునం బ్రబోధ 596
ద్వేష్యంబుఁ బ్రియమను 339

ధ

ధన దారాదికముల 134
ధన ధాన్యంబులు గూర్చు 144
ధన ధాన్య పశుసమగ్రుం 275
ధనమదియేల భోగము 545
ధనమపహరించుటయ 133
ధనమించుకేని ధర్మం 473
ధనము కలిమియు 299
ధనము గలవాఁడు 299
ధనచేటునవిసి 302
ధనమునకై ధర్మము 181
ధనములకు ధాన్యము 178
ధనము లుత్కృష్టంబు 28
ధనములు బంధులు 357
ధనము సవరించినఁ 179
ధనమేటికి నీవిప్రుని 445
ధనయోగము దుర్లభమని 469
ధనవత్త్వము దుఃఖకరం 300
ధరణి పాదంబులతని 458
ధరణి మొదలైన పంచ 380
ధరణియును ఋతువులుఁ 113
ధరణి యెందాఁకనుండు 124
ధరణి వల్లభచిత్త 520
ధరణీసురునాస 609
ధరణీశాన్యపధర్మ 147
ధరణీసుర విత్తము 60
ధరణీసురుఁడును జప 319
ధరణీసు రెస్వర్ణము 63
ధర్మంబుఁ బరిజ్ఞానము 516
ధర్మంబు తెఱంగిట్టిదని 419
ధర్మంబుతెఱంగు సూక్ష్మం 420
ధర్మంబు వెరుఁగువైదిక 157
ధర్మజునకు నీచెప్పెడు 124
ధర్మనిత్యుండు సత్య 603
ధర్మపథంబున ధరణి 11
ధర్మప్రవృత్తియయ్యును 182
ధర్మ మధర్మముభంగి 207
ధర్మ మధర్మమవోలె 398
ధర్మమార్గ ముల్లంఘింపఁ 80
ధర్మమునకు సిరికిఁదగ 180
ధర్మయమాదులను 324
ధర్మరతులు నర్థ 134
ధర్మారాముఁడు సంతత 424
ధర్మలబ్ధమైన ధనము 475
ధర్మవిదులు రాజుధర్మ 128
ధర్మ సందేహములు నీవు 599
ధర్మా ధర్మంబులును 559
ధర్మాధర్మంబులు సుఖ 216

ధాత నిన్ను నేమి ధర్మంబు 38
ధీరుఁడై యభేదదృష్టి 483
ధుర్యతన నాగతములగు 233
ధూతపాపుఁడైన పూతాత్మకుం 392
ధృతరాష్టుండు దనూజు 10
ధృతియారోగ్యము నొసగు 370
ధృతిలే మింగాదె మహాత్మి 517
ధైర్యంబునఁ వీర్యంబున 369
ధ్యానత్యాగ నిశ్చలము 329
ధ్యానైక తత్పరాత్ముఁడు 524
ధ్రువమండలమున 525

న

నకులమును లూకము 225
నకుల సహదేవనయ 5
నక్కకేటి వ్రతము 208
నగము లెల్లఁబుణ్య 424
నగుచుఁ బర్వతుండు 51
నగ్నలై యప్సర స్త్రీజనం 562
నదిరయము వారణేంద్రుఁ 490
నమఁగానఁ బడయరెవ్వరు 571
నమఁగని యొండుసత్త్వము 212
నమడాఁప నేలదానం 540
నమనీవు పదస్థుని 208
నను నెవ్వరాశ్రయించిన 446
నమబోఁటికిఁ బశుయజ్ఞం 453
నను మఱవక పనుపం 614
నన్నుం గృతకృత్యునిం 85
నమ్మాఱులు మున్నాఱులు 386
నమ్మఁదగనివారి 316
నమ్మమి మృత్యువు పెద్దయు 169
నయనముఖపాణిపాద 504
నరనాథ యమృతమగు 454
నరనాథ యుగ్రసేనుఁడు 382
నరనాథ యుత్క్రమణ 524
నరనాథ సుఖముదుఃఖము 295
నరనాయక శిశ్నోదర 482
నరనారాయణులనఁగాఁ 449
నరనారీ సంబంధము 507
నరసుత విమమీ స్త్ర 488
నరపతి దర్మోపేక్షా 157
నరరూపంబునఁ బరఁగెడు 18
నరవర దానముఁ 205
నరవర వాసవుం 262
నరవర సరసాన్నంబులుఁ 39
నరుఁడు నారాయణుండు 580
నరుఁడు నారాయనుండు 584
నరుఁడు సుఖదుఃఖముల 359
నరుల నెలలు నేఁడులుఁ 385
నలుకఁదగని ప్రమాను 64
నలుకుట యర్థముఁ 174
నవమగు రథమున 72
నాకలిమితోడ నిచ్చెద 320
నాకు నాతపంబునకు 462
నాకునీకు నేల నాకేశ 372
నాకును నీకు నేటికి 164
నాకుఁ బ్రజగతి నిచ్చు 298
నాకోర్కి పిదపఁ జెప్పెద 611
నాకెఱింగింపవే వీనికిం 596
నాచరితంబులు ద్రైలో 593
నాతోడి బాంధవంబు 205
నానారూపంబుల నిట్లేల 456
నానాశస్త్రంబులనర్థా 466
నాపంపునను ప్రవృత్తి 577
నామనంబు సందియంబుఁ 441
నాయం దచట నచట 111
నాయట్లు వడిన యంగన 20
నా యాఁకలి కోర్వవెపుడు 256
నారచీరయేనిఁ జారు 304

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA & P.R. I.
D 1973
Acc No 240

నారద పర్వతదేవల 473
నారదుం డట్లు విష్ణుని 574
నారదుఁడు పరమపురుషు 461
నారదుఁడు మదనబాణా 50
నారదుఁడు వచ్చి నరునిన్ 463
నారదుఁడు వచ్చి ప్రీతిం 556
నారదుని వచనములుఁ 557
నారము లనఁగా జలముల 580
నారసింహవపురుదార 100
నారాయణపదములు 102
నారాయణప్రణీతంబై 501
నారాయణప్రసాదంబు 676
నారాయణీయమగు 601
నాలుగింటను వెండియు 335
నాలుగు వర్ణంబులకును 116
నావలని రాగముననే 535
నావుడు నల్లనగుచు 465
నావుడు మదాత్మబ్రాహ్మణ 250
నాశరీరం బాహారంబు 255
నాశుండు విరూపాక్ష 285
నిక్కంబునకు నెవ్వరు 537
నిక్కమకాలంబు నీకు 297
నిఖిల జనశ్రోత్రసుఖ 540
నిగమ వేద్యమద్వంద్వంబు 447
నిచ్చలు వచ్చు రేపకడ 387
నిజదారైకపర్వత్వముం 144
నిజ ధర్మవర్తియగు 145
నిజనామ నిర్వచనము 601
నిత్యతృప్తి శౌచనిరతి 304
నిత్యతృప్తుఁడైన సత్య 423
నిదురపోవుచోట నీరు 192
నిమడాచి కుటిలభావం 535
నిను నెఱుఁగకున్న 337
నిను నెవ్వఁడెఱిఁగె 451
నిను నే గెలుచుట 613
నిను బోంట్లను నమ్మక 240
నిను సౌమ్యుఁడవని 205
నిన్ను నెప్పుడుఁ దలఁచెద 340
నిన్నొత్తి చెప్పుటకు 166
నియమాచరణ కృశం 543
నియతిమెయి నెవ్వఁడింద్రియ 153
నిరూపించి యిట్లనియె 91
నిర్మలమగు నేకాంతిక 593
నిశ్చయించి సముచిత 30
నిశ్చేతనయును నెంత 513
నీకడుపున జన్మించుట 471
నీకుం బాపంబునకుం 53
నీకు మున్నోలె నవ్యాకుల 114
నీమూలంబే నెఱిఁగితిఁ 301
నీయట్టి భార్యగలుగుటఁ 610
నీవచుట్టంబుఁ బక్కంబు 17
నీవట్టిఁడవగు టెఱుఁగవు 553
నీవడవి కరుగనొడఁబడి 14
నీవడిగితేను నిచ్చితి 321
నీవడిగిన పూర్వవృత్తాంతం 113
నీవలచిన యట్లుసేయు 251
నీవలనన కలిగి కురు 599
నీవలన నేనుబ్రదికితి 239
నీవార్య బోధంతుడవు 28
నీ వాశ్రయణీయుండవు 205
నీవాసపఱుప ధనములు 302
నీవినిన యుపాఖ్యానము 575
నీవు కల్యాణమూర్తివి 611
నీవుగృహధర్మ పరత 539
నీవు తపోవిశేషమహ 116
నీవుతక్కంగ మందాకినీ 129
నీవున్ ధర్మవిరోధులైన 58
నీవు నిట్టులచేయు 575

నీవు నీయందు నిమఁగను 537
నీవు బ్రాహ్మణుఁడనని 7
నీవు మనుహీనుఁడగుట 571
నీవు సమస్తధర్మ 21
నీవెవ్వండవన నప్పురుషుం 222
నుతియు నమస్కృతియు 401
నురుఘున నొనరించిన 542
నృపతి పురోహితు 168
నృప ధర్మములన్నియు 128
నృపధర్మ వైశ్యధర్మము 475
నృపనీపు మదీయం 328
నృపునందు విధిదండ 19
నృపులు గారెవారు 109
నెట్టనచూడమి నయ్యెడు 531
నెమకు పరివారమమ్మా 216
నెయ్యము నెడినను 243
నేతికుండ మోచియే తెలివు 491
నేరఁచేర నొక్కనిన 18
నేర్పరి పెక్కువిధంబుల 67
నేలయెల్లను నేలిన 469
నైమిశారణ్యమున 601
న్యాయంబులు ధర్మంబులు 887
న్యాయమున సంగరంబుం 479
న్యాయాద్యనేక తంత్రము 841

ప

పంచవిధ వృత్తులగు 272
పంచశిఖుండను పరమ 534
పంచాత్మకంబైన పవనం 91
పగయుఁ గల్గెనేని 243
పగవాఁడు బలములఁ 183
పట్టినఁ బ్రబలుండగు 167
పడరాని యాయువొడలి 473
పడసి తద్దేవుఁగానఁ 468
పడసి యింద్రుండుశీల 222
పడినంబాటినఁ గైదువు 479
పడియెను దుఃఖము 483
పతిమదికి నింత యెక్కిన 253
పతులు మృతులైనఁ 13
పదంపడి 255
పదపడి విప్రులు 110
పద్మభవ ముఖశాహులు 477
పద్మఁడను పేరియన్నాగ 605
పనివడి త్రవ్వికూపము 13
పనులేము సేయఁగా 28
పరతత్త్వోపాసనత 413
పరదారగమనదోష 64
పరనారీ గమనాది 180
పరపురుష సంగమంబు 14
పరపు లోఁతునుగల 176
పరమనియతి నొకఁ 166
పరమబ్రహ్మ పదము 396
పరమబ్రహ్మము భూతో 389
పరమమురుయశము 124
పరమమునీంద్ర సంయమన 815
పరమధర్మ భేదులును 44
పరమ వంద లోక 682
పరమ సుఖము దృష్ట 245
పరమాత్ముని నారాయణుఁ 340
పరమాయుః పరమార్థ 189
పరముండు నిరంజనుఁడ 613
పరము నతురు విష్ణు 633
పరమేశ పుణ్యమబ్రహ్మణ్య 101
పరశురాముఁ డనగ 110
పరహితము సిగుపాటుం 223
పరహితము సేయఁబూని 250
పరఘనాముఁ డైన 237
పరతాప మనఖితోషము 553

పరిపాటిఁ గర్మమెడలఁగ 418
పరిమెయిఁబాటి వానిఁ 283
పరిశుద్ధిలేని కుత్సిత 161
పరిహాసంబునఁ దేలి 133
పరిహాసము భాషణమును 349
పరుఁ డసంగుఁడు ధర్మ 216
పరుల పథింపక యెవ్వఁడు 16
పరుసందనము మెయి 158
పర్వములయందు విప్ర 463
పలుచి దిక్కుదప్పి 284
పలకల వార లగ్రమునఁ 193
పలుకఁ డసత్యము 489
పలుకకయుండు కంటెఁ 488
పలుకువడి నతనిఁ 466
పలుమాఱును రామికి 489
పవనంబేకము ప్రాణా 496
పవనమునకు నీకును 467
పసగన్ వేచి దోర్బలంబు 183
పసరపుటెంపు ప్రోవు 248
పాండవవంశవర్య 472
పాండవాగ్రజుండు పాపంబు 469
పాడియువాడియు బ్రదుకు 67
పాణిగ్రహణానంతరంబ 50
పాణియు పస్థంబుదరము 488
పాతాళమునకుఁ జని 454
పాద పాయూపస్థ పాణి 5.9
పాదములకుం బ్రణమిల్లి 843
పానము జూదము వేఁటయు 495
పాపంబు దొడరుటయు 258
పాపంబు బుద్ధిపూర్వ 258
పాపంబులుంబోలె నుండి 60
పాపకర్మంబు లెల్లను 467
పాపక్షయమున బోధం 328
పాపమించుక దొడరిన 474
పాపాత్ముఁడొక బోయ 253
పామెఱుఁగుఁ బాముకాళులు 327
పాఱెడు నీరెడ్రెవ్వఁగఁ 233
పింగళయను వేశ్యదన 245
పిచ్చికలుగూఁడు శిరమునఁ 423
పిలిచిన నాసర్వగతుండు 532
పుచ్చికొనఁడు ముందట 4.9
పుట్టి రక్షిణాభిముఖయై 4.7
పుడమియేలుట డిగ్గ 24
పుణ్యకర్మముల్ సేయుచు 65
పుణ్యతమము భోగా 188
పుత్త్రదార బంధుమిత్త్ర 459
పుత్రపినుము నవద్వార 3.5
పునరావర్తన రహితుం 499
పునుకఁ గుక్కతిత్తిఁ 68
పురపురఁ బొక్కుచు 289
పురము శరీరంబు 415
పురికయనఁగఁ నెగడు 204
పురుష వ్యాఘ్రమనంబు 41
పురుషుండే మిటఁబాపా 443
పురుషుఁడు చైతన్యాత్ముఁడు 521
పురుషుఁ డీశ్వరుండు 217
పురుషుఁడును నంగనయు 418
పురుషున కవ్యక్తపరి 530
పురుషునికల రూపెఱిఁగెడు 522
పురుషుని నవ్యక్తము 5.9
పురుషుని నింద్రియంబు 493
పురుషుని వలననిని 510
పురుష లక్షణభూతముల 449
పురుషోత్తమ షడ్వింశక 529
పురుషోత్తముండు బురుషుఁడు 531
పురుహూతుని కభిముఖయై 378
పులగముఁ బాయస 63
పులిగూరల చందము 173
పులినమలెడు మాంసము 2.6

పులుగులలోఁ బూత్యండక 306
పుష్టగో లక్షయొండెఁ 62
పూజారూపంబున నిచ్చిన 321
పెక్కండ్రతోడ నీరస 197
పెనుఁ బొలవల్చుచున్న 259
పేదమనసగుట ధర్మువు 18
పేదలకును సాధులకును 19
పొంతకు వచ్చినవాని 296
పొందుసత్త్వరజస్తమం 346
పొదలతఱచున జొంపమై 283
పొదలు దఱుఁగుటకై 37
పొనరిచి యాడెడు 133
పొరిఁబొరి భూతముల 413
పొరినర్థంబున నర్థము 366
పొలవలచె నేమికీడొకొ 287
పోరుడుగను సమకూరద 33
పౌరుషంబు సూవెఫలద 389
ప్రకృతికి నాకును నుదకము 512
ప్రకృతికిని గుణములం 521
ప్రకృతి గుణంబులఁగొని 512
ప్రకృతి దనయిచ్చఁగ్రీడా 510
ప్రకృతి దొఱగితన్నుఁ 530
ప్రకృతిదొఱఁగి తన్నుఁ 514
ప్రకృతిబదాఱు వికారము 495
ప్రకృతి పురుష యోగి 97
ప్రకృతి పురుషునిఁగానదు 530
ప్రకృతి యలింగతజ్జనిత 509
ప్రకృతియు బుద్ధ్యహంకృతులు 338
ప్రకృతి వాదులవ్యక్తంబు 510
ప్రకృతి వికృతులను 97
ప్రకృతినేసెనె యీయపరాధ 513
ప్రకృతులేడింటి నెఱి 129
ప్రజయేనకాన నన్నుం 454
ప్రఙల హరియించుటిది 418
ప్రజలు దల్లిఁజెందు పగిది 457
ప్రజ్ఞయ ప్రతిష్ఠలాభము 305
ప్రజ్ఞాకార్యంబు లైనవి 260
ప్రణవ పూర్వకమగు 333
ప్రతినకు నీడుగాభయద 268
ప్రత్యక్ష హేతువాదులు 489
ప్రభువుల నుపచారంబుల 179
ప్రమద మొనర్చెదు 560
ప్రయతులగు సద్ద్విజులు 64
ప్రసన్నుండ వగుము 92
ప్రసన్నైకాగ్రచిత్తుండవై 530
ప్రళయకాలంబున 479
ప్రళయప్రకారంబుం 518
ప్రాకృత జనులవర్తనము 542
ప్రాజ్ఞుడు రమించునొక్కఁడ 487
ప్రాణములు వోవకుండగఁ 548
ప్రాణహాని దప్పించుచోఁ 61
ప్రాణాయామ ముగ్రమమునఁ 523
ప్రాయోపవేశమున 37
ప్రియంబంది భీష్ముండతని 270
ప్రియమున ధర్మనందనుఁడు 168
ప్రియములు నప్రియములును 294
ప్రియములు నప్రియములును 357
ప్రీతింగడుఁ బొదలువిషాద 407
ప్రీతిగ నధ్యాత్మమునధి 519
ప్రేమ సంప్రీతివినయ 82
ఫలకాంక్షిగాక నియతిం 513
ఫలములయెడ బ్రహ్మార్పణ 14
ఫలములుగోరక కర్మం 538

బ

బంటు లుత్సహించి పగఱ 193
బంధనంబులలో నెల్లఁ 413
బలఁగముగల భూపాలుఁడు 170

బలమునునొప్పు బుద్ధియు 266
బలవంతుఁడైన శత్రుని 240
బలవంతులైన చుట్టం 238
బలవద్రిపులు ప్రయోజన 258
బలవిక్రమ సంపన్నుఁడ 259
బలితపు టురిగామంబున 544
బలి ప్రహ్లాద 305
బలుపగలి వలనియాపద 241
బలుపుటురిఁ జిక్కి పేరాకలితో 239
బహుబంధ మరణశోక 41
బహురత్నమయ ఘన 85
బహువిధ ధర్మంబులు 477
బహుళమగు గర్వమునఁ 246
బాలభాను బింబంబు 578
బాల మరణశోకంబునఁ 265
బాలుఁడైనఁ గొడుకు 431
బావలు మఱఁదులునమచు 84
బాసనేయవే యట్లుంగాక 208
బాహాగర్వము సూపఁగోరి 165
బాహుదానది యందవగాహ 31
బిగువెడలక నిలిచి 211
బిసరుహపత్రలగ్న 589
బుధుఁడు సూక్ష్మవిమల 311
బుద్ధికి మహత్తనుతత్త్వ 345
బుద్ధిఁగొని మనంబువోనీక 352
బుద్ధిమంతుని వలన 207
బుద్ధిమంతుల తెరువునఁ 543
బుద్ధి యధ్యాత్మమనఁజను 520
బుద్ధియు ధృతియును 379
బుద్ధియు ప్రాణమునన్నుఁ 340
బ్రదికియున్ననేఁ దపంబు 250
బ్రహ్మతత్త్వము లొంది 161
బ్రహ్మచర్యమహింస 355
బ్రహ్మచర్యసమేత తపంబు 401
బ్రహ్మచర్యాదులగు నాల్గు 442
బ్రహ్మతేజోనిహతి నిట్లు 76
బ్రహ్మదత్తుండనఁ బరగిన 241
బ్రహ్మరంధ్ర నిర్గతుఁడైన 325
బ్రహ్మవిద్వేషంబుఁ బరికించి 48
బ్రహ్మశక్తిఁ బేర్చి రాజు 163
బ్రహ్మహత్య దన్నుఁబట్టిన 462
బ్రాహ్మణ ఋతప్రాణ 141
బ్రాహ్మణత్వంబు గడు 543
బ్రాహ్మణ ప్రార్థితము 516
బ్రాహ్మణానుజ్ఞతోఁ గూట 82
బ్రాహ్మణి వియోగినివి 585
బ్రాహ్మణునకుఁ బ్రధాన 395
బ్రాహ్మణునకు దమము 143

భ

భక్తాంభోరుహ బాలసూర్య 86
భక్తిగలవునాకుఁ బ్రజ్ఞాన 343
భక్తితోడ నన్నాగేంద్రుపత్ని 605
భక్తిపీడ్కొని చనిముని 574
భక్తుఁడగు బ్రాహ్మణునకు 555
భల్లంబుల్ పరఁగించి 8
భవదీయ కృపనాశ్రయింప 260
భవదీయ వాక్యవైదగ్ధ్యం 5 6
భవదీయసభ యొప్పు 220
భవదుఃఖ భరనిరాస 86
భావమున నమ్మెయికి 53
భావములు నిజస్వభావం 882
భీతియొకటి గోరుట 260
భీమనాదుండు భీమ 419
భీరుఁడు శూరుఁడు జడుఁడు 297
భీష్ముండా భీమాగ్రజుం 127
భీష్ముపాలికిం బోదము 104
భువన భయంకరంబు 2

భూతంబులఁ బచరించుచు 47
భూతంబుల దర్శింపమి 659
భూతంబుల సంహరణ 114
భూతజాలంబులతో 344
భూత తారతమ్యంబులు 315
భూతదయయు నహంకారా 441
భూతములను గుణంబుల 449
భూతముల పుట్టుఁజేష్టయుఁ 469
భూతములమ్రింగి లోక 93
భూతము లవ్యక్తంబున 316
భూతములు జరామరణోపేతం 581
భూతంబులు నింద్రియ 430
భూతవృద్ధులు ధనలాభములు 180
భూతాత్మకమైన యఖిల 573
భూపాలక విను పంచమ 276
భూమి జయముదొడఁగి 594
భూమి మొదలుగఁ గల 57
భూముఖ్యంబగు భూత 310
భూరమణుఁడు గాఁడు 157
భూరుహులకెయ్యది 260
భూ స్తారము నాక్రమించి 39
భూవర నాకుం జూడంగా 473
భూసురవర వేదము 527
భేరీశంఖాదిక నానా 524
భోగంబుఁ దపముఁ బొరిఁబొరి 491
భోగములఁజాపి నిందా 14
భోగములు సంపరిత్యక్త 554
భోగివర యిది యిట్టిద 615
భ్రాతమహాత్ముఁడు గర్ణుం 36

మ

మంకినాఁబరగు బ్రాహ్మణుఁడు 300
మంగళ ప్రకారంబున 120
మంగళము విష్ణుదేవుఁడు 102
మంచి మగండవైన నిను 185
మంజు పాతకరవమును 120
మగువా దుఃఖము 535
మడువింకఁగఁ గాఁజెడు 231
మణిమయములుఁ గనక 319
మణిహేమ పర్యంకమహి 90
మతిగల సాంఖ్యులు 336
మత్తుఁబ్రమత్తుని విషయా 155
మత్ప్రసాదంబున నీవృశ 119
మత్సరాది చిత్తమాలిన్యములు 427
మదమును రాగమున్ 22
మదీయ నామ నిర్వచనం 587
మనకేటి రాజ్యమొండొక 10
మనఁజను నుప్పును నువ్వులును 167
మనమధ్యాత్మము దానికి 519
మనమునకు సుఖము 501
మనమున ధర్మమునర్థం 381
మనమున నెద్రియుఁగోరం 441
మనము ముక్తులముగాకున్న 540
మనసుగొని మనసు 330
మనసు చేతనయింద్రియ 518
మనసు నింద్రియములఁ 406
మనసును నింద్రియములు 399
మనసు నియమింప భూతా 587
మనసును వాక్కును గాయం 351
మనసును వాక్కును రక్షం 455
మనసేకాగ్రతఁ బొంద 589
మనుగడదప్పు నొక్కొ 268
మనుజుఁ హరించి బాంధవ 417
మనుజులు ధర్మము బొడ 138
మనుజులు సేయ నెవ్వరు 56
మనుజేంద్ర సంకల్పమునఁ 273
మను విజ్ఞాకునకొసఁగె 193

మనసుకున్ మదింప 169
మమతంగాదె బహు 518
మరల గాంగేయుకడకు 70
మరీచి యంగిరసుం 577
మరీచియు నత్రియునంగి 831
మఱవకయుండు నీబిరుదు 268
మఱవవచ్చునె నాకభిమన్యు 85
మఱియు జననమరణం 64
మఱియు నిత్తెఱంగు 600
మఱియును 78
మఱియు నెవ్విధంబు 590
మఱియు నొక్కతెఱంగు 899
మఱియు నొక్క విశేషంబు 418
మఱియు బృహస్పతి 164
మఱియు రాజునకు 156
మఱియు విదుర యుయుత్సు 86
మఱునాఁడజ్ఞనపతి 541
మఱునాఁడమ్మహీపాలుండు 550
మఱునాఁడు కల్యంబునం 72
మలమూత్రంబుల కాలం 510
మహనీయ తపమున 521
మహనీయ బహుళపూజా 283
మాంధాతృండు నాభాగుండు 221
మాతోడ నిట్లనియె 598
మాతృ పితృ దారపుత్ర 40
మానయనంబు లుదత్తేజో 569
మానలోభములఁ గామ 140
మానవపతి సత్తమ 581
మానవులకుఁ దలపఁగ 450
మానితముని యొకఁడు 643
మానుషజన్మము మేలది 480
మానుషము దుర్లభము 544
మానుషీరంబు నీనిన 66
మాయాశబలుండై యటు 407
మారుతముతో సమాన 551
మార్దవమున మృదువు 245
మాఱుకొన్నవారి నీఱు 77
మాలనిరాకచూచి భయ 266
మాసర్త్వయ నాబ్దమయో 98
మితభోజియై విరక్త 64
మిత్రత్వము శత్రుత్వముఁ 423
మిత్రుండెక్కుడు కాశ్యప 284
మిత్రుం డైహికములనా 291
మిత్రుల చెడ్డులన్ సుఖము 88
మిత్రులు భార్యలు భ్రాతలుఁ 453
మిఱ్ఱుబల్లంబునై మెలఁగ 47
మీకును ధర్మవిరోధము 607
మీనయి తానతలగతం 99
మీరవిత్తెఱంగున నకనుజ్ఞ 607
మీవచ్చిన పని యెఱుఁగుదు 176
ముంగికి గూబకునగపడి 235
ముక్కు వ్రాలుట కర్ణముల్ 526
ముక్తుల ముక్తులఁ గలయుట 589
ముట్టఁబడి దీర్ఘసూత్రుం 233
ముసిగోష్ఠివలని కొఱఁత 529
మునిజన వినుత చరిత్రా 232
మునిదత్తమగు మంత్రమున 4
మునిదివిజాదిక లోకము 69
మునిపతి విశ్వామిత్రుఁడు 243
మునివర ధర్మదేవత 425
మునివరుఁడు గంధవతి 589
మునుల వలన దత్త్వం 427
మునులును సురలును 574
మునులును సురలును 573
మున్నింద్రప్రస్థంబున 220
మూఁడు పదలు మహూర్తముల్ 884
మూఢతమ బుద్ధులగు 85

మూత్రమునఁ బురీషమున 348
మూలబలమున సంతుష్టంబై 182
మృగపక్షి సమూహము 547
మృగములుఁ బశులు 194
మృతిఁబొంది రాక్షసుండై 6
మృదు మధుర వాక్యముల 173
మేదినీ పతియతిమృదు 131
మేలనుభవించుఁ జుట్టము 274
మేలర్థింపను గీడున 303
మేలుగీడును నరుఁబొందు 363
మేలుదనకుఁ గోరుమేది 123
మేలు వేఱతలపనేల 117
మేలుసేసి తగినమిత్త్రుని 236
మేలొనరింపగ దొరకొను 459
మైత్రింబోలెడు ధర్మము 396
మొదల గలిగించి జగము 578
మొనదీర్చు వెరవు 175
మౌనమున దృఢజ్ఞానము 610
మ్రొక్కి వేఁడెదనను 76
ముచ్చిమియును అంకు 167
ముచ్చుల మూఢత్వమునం 53

య

యతువరునితోడ 445
యజనము దానకర్మము 143
యజ్ఞధరుడు రక్షకుఁడు 335
యజ్ఞపరుడు రక్షకుఁడు 475
యజ్ఞార్థమొక్క బ్రాహ్మణుడు 444
యదువంశంబునవాసు 101
యమని యమాద్యష్టాంగ 189
యాగంబునందు శ్రద్ధా 426
యాగములును భోగములు 152
యానాసనాన్నపాన 276
యోగంబుఁ దపంబు 453
యోగతంత్రంబు సకల 493
యోగబలము లేని యొక 499
యోగసాంఖ్యసిద్ధినొంది 527
యోగి చూచు భంగినుర్వీశ 500
యోగియెట్టి యాహారంబు 493
యోగులకు యాగబలము 489
యోగ్యులను సాంఖ్యులను 500
యౌవనంబున దపము 43

ర

రక్షః పిశాచగుహ్యాక 160
రక్షప్రజ గోరునిజ 16
రజతాచలంబురత్న 464
రథగమనరవంబు 121
రథికునకుఁ గలమరికి 491
రయంబున రాజసన్నిధి 29
రవిబింబము రాహువు 328
రవిసృజియించును వర్ష 612
రసకర్మజ్ఞుఁడు దారము 459
రసగంధాద్యనుభవము 159
రసగంధస్త్రీముఖంబుల 402
రాగపరిలిప్తమానస 349
రాగిత్వము విడువదు 600
రాచకూఁతుమీఁద రాగంబు 50
రాచకొడుకు గాఁడె 242
రాజటెరాగ హీనుఁడటె 115
రాజధర్మనిందలంచి 287
రాజధర్మోపాత్తంబై 28
రాజనామమునకు భాజనం 135
రాజభాగంబు తొడుసునఁ 456
రాజునకుఁ బ్రజశరీరము 153
రాజునకు ధర్మము 475
రాజనుత్తమగుణ 149

రాజు మూడుభాగముల 157
రాజులకు యుద్ధంబు 322
రాజోచిత ధర్మంబు 293
రాజ్యలాభలోభరతుఁడనై 16
రాజ్యాభిషేకశోభనం 77
రామం డుద్ధతరోష పావక 109
రుద్ర నారాయణరూప 555
రూఢవిభవముల నప్పరో 550
రోషముఁగామము రాగ 887
రోషము శోకము రాగ 270

ఱ

ఱేని యమమరణమునఁ 257

ల

లక్షభార్యల నుపలాలించి 45
లలితాక్షతములఁ గుసుమం 50
లాభంబు ధర్మముఖ్యము 181
లావును దృష్టియు గతియు 591
లావులు వెంపులుఁ దాల్మలుఁ 74
లీలమూఁగిలో నచ్చర 207
లీలాస్వీకృత చక్రశూల 501
లోకధయలోకములు 559
లోకంబంతయు నెవ్వ 886
లోకంబెల్లను నేఁ జిత్రాకార 428
లోకపాలాత్మీరు మీరు 148
లోకము కాలముచే నిట్లాకుల 514
లోకము చందము గనికొని 249
లోకమునఁ గలుగు భూసుర 58
లోకములు లోకధర్మంబు 152
లోకమెల్లను నఱచేతిలో 374
లోకేశ నీవుధర్మ 565
లోకోచ్ఛేదముఁ గర్మ 153
లోపల రాఁజుచుఁ బొగయుచుఁ 170

వ

వందిజనులుఁ జాతకులుం 78
వగచి వెలువెలంబాఱి 254
వచ్చినఁ దత్పదాంబురుహ 287
వచ్చినఁ దనమెడ సాఁగిన 210
వచ్చిన సంభమంబు 603
వచ్చి పోయిచూచువాఁడు 430
వచ్చిమట్టి కయ్యమిచ్చిన 108
వచ్చి యభిపూజితుండై 458
వచ్చి యరుణకమలం 31
వచ్చి రుదుగ్రకుం బ్రణమిల్లి 445
వచ్చునప్పుడెయ్యెడనే 594
వడఁబడి యీనివానియెడ 227
వడముడియును నీవు 25
వదన జాహూరుపదము 98
వధము ధర్మంబుగా బుధులు 484
వనకరి యొక్కటి యా 284
వనమునకెక్కటి నీవే 255
వనలతలకు సుమగంధము 283
వనితకుఁ బురుషునకుం 507
వనితగుణంబులు 507
వనితలపురుషులయెడ 539
వనితాచందనమున 534
వరద చరణలీలా 292
వరధర్మము నర్థంబును 477
వరబహుమత మేవ్యాస 67
వరుసగృత త్రేతా 307
వరుసదినంబులు దీఱిన 607
వరుసన ధరణి 384
వర్గత్రియంబు వలసను 588
వర్ణముల నాశ్రిమంబుల 55
వర్ణములు నాశ్రిమంబులు 146

వర్ణాశ్రమాచారవంతులు 208
వలదఁ గాష్ఠముల్ 318
వలదు శంకింప నింద్రుని 52
వల నధికంబుగాఁ గలుగు 89
వలమఁ గులంబులేని 214
వలయునేని యధిప 53
వలయురి యోదము 327
వలలోనమన్న పులుఁగుల 255
వసియింతునే జగముల 580
వసువులందును బెద్దవు 115
వాఁడియగు నలుక 18
వాఁడును మత్పభావంబు 663
వాఁడును మలమూత్ర 53
వాకును మనసులు 355
వాగ్విభుఁడవైన నీ 118
వాఙ్మనః కాయములు 351
వానప్రస్థ ప్రక్రియ 403
వానయు నీతునువర్జించి 191
వానింజూచి యాఋషులు 189
వానింజెప్పెద నవహితుండ 438
వానికి మూఁడాశ్రమ 552
వానినున్మూలింప మీకు 210
వామన రూపంబున 100
వాయువు చేష్టారూపము 505
వాయువుల నియత 324
వారక పడ్డికిచ్చికుడువన్ 46
వారలకథ మాతండ్రికి 566
వారలకుఁ జూపునిజ 563
వారలకు వేదవిహితా 486
వారల పెద్దలునాకై 112
వారలు మక్తుగామి 533
వారలు మెచ్చునట్టి 224
వారాహ రూపమున 00
వారికిఁ బ్రవృత్తిలక్షణ 595
వారికిట్లనియె నిష్ఠా 455
వారి యాశ్రమముల 29
వారుగ దాగుణములు 200
వారుమం దత్సమయ 189
వావిగాని యట్టివనిత 84
వావిరిమాటలఁ దేలక 209
వాసవునకును బలికి 364
వాసుదేవుండు ప్రథమంబు 594
వాహనాసన శయ్యా 161
వికచముఖుఁ డగుచు 345
వికసిత తృష్ణాలతికకు 355
వికృతులందును 595
వికృతులు మహాదాదిక 345
విడువరాదు దుర్మతు 461
విడువు ముమ్మలికఁబు 67
విదితము గర్భాదానము 438
విద్యత్సమూహంబు 78
విద్వన్మోద విధాయి 476
విద్యయనఁగఁ బంచ 51
వినఁజూడం బడునందె 553
వినయము విద్యయుం 397
వినినఁ బఠించిన 266
వినిపార్థుఁ డిట్లుగలిగిన 584
విని ప్రహ్లాదుఁడు గృప 222
విని భరద్వాజుండు 308
వినిహరు దెలిసిమరలం 15
విని విననివాఁడపోలె 246
విని సృంజయుండును 54
వినుఁ డష్టమమగు 607
వినుఁడు ధర్మార్థతత్త్వ 139
వినుఁడెల్ల వారుదుర్గం 655
విను కర్షకులును 177
విను కామముఁ గ్రోధము 497
విను కాలిన కొఱవి 189

వినుకుటుంబి భృత్య 274
వినుకుసుమంబుల 459
వినుకేవలుఁడగు జీవుఁడు 514
వినుకైటభుండు నా 480
వినుకొంద అల్పబుద్ధులు 259
వినుకొందఱైనఁ గడు 195
వినుగర్భవాసదుఃఖం 496
వినుగర్భిణి ప్రజ 131
వినుగుడిలోనున్న 525
వినుగుణములు 317
వినుచంపఁదగిన 454
వినుచల్లని మాటలలో 244
వినుచిల్లయిడిన 183
వినుజనమేజయ 103
వినుటకును గనుట 518
వినుడీ సుఖమును 35
వినుతప్రసాదవంతు 401
వినుతమగు లోక 584
వినుతల్లియును దండ్రి 201
వినుతవిజ్ఞానాభ్యాసం 352
వినుతించిన నిందించిన 381
వినుతీర్థయాత్రసని 225
వినుతెవులుఁడుపఁగ 347
వినుతొల్లికృతయుగం 186
వినుతొల్లిధర్మవర్తనము 478
వినుతృష్ణారాహిత్యంబున 442
వినుదారాపుత్రమిత్రులు 545
వినుదేవతాప్రసాదం 352
వినుదౌదవ్వులఁ గార్యము 283
వినుదుఃఖంబులఁ దెగ 313
వినుదృశ్యంబు నదృశ్యం 514
వినుధర్మంబున ధనమగు 279
వినుధర్మమునకు 180
వినునవద్వారపురమున 393
వినునారాయణపరములు 593
వినునిద్రాదోషంబున 523
వినునీకామిష యేను 289
వినునృపరాజ్యామిషముం 185
వినునృప సమ్రాట్టు 153
వినునృప హర్షంబు 357
వినుపర్జన్యుఁడు భూతము 164
వినుపర్యాయంబున 371
వినుపశు యజ్ఞము 293
వినుపశుహింసా కృత 21
వినుపాంసూదకముల 536
వినుపించునది యను 341
వినుపురుషున కింద్రియ 327
వినుప్రవృత్తి కర్మ 400
వినుబండారము వెరుఁగని 227
వినుబీజంబున బీజంబును 503
వినుబ్రహ్మవహ్ని నాకుం 249
వినుభావాభావంబులు 374
వినుమంచివారిచే 424
వినుమంతర్నాడింజన 318
వినుమందు నొకవిశేషం 397
వినుమందు సమము 561
వినుమకంపనుఁడను 416
వినుమగ్గోవిందుఁడు 203
వినుమచిరవృత్తిఁ జేసిన 484
వినుమజుఁడు శ్రద్ధ 423
వినుమజ్ఞానంబున 582
వినుమజ్జనకను 457
వినుమట్టి మంత్రిగ్రామం 169
వినుమత్యాశ్చర్యమొకటి 618
వినుమదియట్టిద 288
వినుమధర్మంబహింస 559
వినుమనము యింక 457
వినుమని ముని యిట్టులను 403

వినుమనేక విధంబుల 191
వినుమమకార వివర్జిత 34
వినుమరిం జంపనుం 196
వినుమరిష్టనేమియను 438
వినుమర్థార్జకులును 200
వినుమర్హుండగు నవర్హుం 474
వినుమలసుండును 437
వినుమవిద్యాగామము 356
వినుమవ్యయుడు 161
వినుమళననిగ్రహము 272
వినుమహంకార జయము 394
వినుమహంకారమా 505
వినుమహాత్మనో 368
వినుమహింస విప్ర 435
వినుమళియలరున 280
వినుమాంసశోణిత 142
వినుమాంసాస్థిమయం 349
వినుమాచార్యులు నూర్వురు 156
వినుమాత్మతీర్థ సంసే 405
వినుమాత్ముండు క్షేత్రజ్ఞుం 36
వినుమానస ప్రసన్నత 39
వినుమాయావిధ మిట్టిది 329
వినుమారాజు సమస్త 163
వినుమాలంచులు 405
వినుమాశా విచ్ఛేదన 109
వినుమాస్తికతా శ్రద్ధా 65
వినుమింద్రియ సహితము 49
వినుమిచ్ఛేదనని 322
వినుమిత్రుండును 284
వినుమివ్యాక్యము లెవ్వండు 214
వినుమీగోమాయువు 207
వినుమీ తంతంబుల 531
వినుమీ సంహారణం 390
వినుము 1
వినుము 149
వినుము ఋగ్వేదాది 218
వినుము కర్మము దెల్పుచు 61
వినుము గుణవంతు 226
వినుము ఘటము సేయుట 449
వినుము చెప్పెద శీలంబు 123
వినుము జీవావస్థలు 458
వినుము తన్ను గెలుచు 154
వినుము తమోమయం 16
వినుము తలవేదిపు 245
వినుము దృఢ జ్ఞానమున 494
వినుము దివస్పతి 26
వినుము దేహాభిమానికి 347
వినుము ముద్యోగము రెంటి 139
వినుము నరేంద్ర విప్రు 9
వినుము నరేంద్ర సర్వ 75
వినుము దనుజనాథ 458
వినుము మునివేషంబులు 184
వినుము మునివర వాగ్వృత్తి 425
వినుము నివాస స్థానం 406
వినుము నృప సత్త్వమును 329
వినుము నేలదోచికొని 243
వినుము ముపనీతుండై 151
వినుము ప్రకృతి పురుషుల 507
వినుము ప్రజ్ఞాధిరూఢుండై 23
వినుము ప్రతి గ్రహంబును 473
వినుము పాపముల కెల్లను 269
వినుము పురాతన జన్మం 295
వినుము బ్రహ్మోదితంబు 354
వినుము మయూరంబు 214
వినుము మహాభూతము 121
వినుము మృణాళంబున 483
వినుము యోగమథనమున 145
వినుము వినుతస్వర 57

వినుము విషకామార్థ 560
వినుము వివిధ సుఖము 165
వినుము విశేషించి జనన 162
వినుము శ్రద్ధగలుగు 426
వినుము సకలలోక 5.7
వినుము సత్త్వాది గుణముల 559
విను మూర్ణనాభి తంతువు 4 0
విను యెఱుకగలర 440
విను యేకాంతికుఁ డెవ్వని 572
విను మైదింద్రియములకును 408
విను మొక బ్రాహ్మణుండు 282
విను మొక్క కారణంబున 429
విను మొక్క యితిహాస 211
విను మోక్షము గార్హస్థ్యం 433
విను యోహబీజ 414
విను యోగంబు హిరణ్యం 584
విను యోగివరు డరిష్టము 526
విను రేఖా మాత్రపు 401
విను లోభమున జ్ఞానం 570
విను లోభము సంతోషం 477
విను విధికృత్యము 263
విను విప్ర శరీరము 543
విను విప్రులు వేదలగుట 275
విను విష్ణుని సంస్పర్శం 461
విను వీత కల్మషున 533
విను వేదవేద్యము 528
విను శంఖుండును 29
విను శాంతులైన విప్రులు 442
విను శూన్యస్థానంబున 538
విను సంసృతి మృత్యువు 597
విను సకల భూతముల 1 9
విను సత్త్వరజస్తమముల 354
విను సత్త్వరజస్తమముల 505
విను సర్వ భూతముల 461
విను సాంఖ్యమ్మును యోగము 500
విను సాంఖ్య సమజ్ఞానం 528
విను సాత్త్వికములు 348
విను సుమతి విషయముల 481
విను సురతోఁ గూడఁగ 66
విప్రుఁ డేమిట దేవత్వ 457
విప్రుని దండించు నెడలుమం 140
విప్రుల కధ్యయన ప్రదానా 126
విబుధుల పండ్రెండు 185
విభుఁడు లేకున్న జనములు 152
విభుని సకల ధర్మ 157
విమల జ్ఞానులు శమమును 25
విమలాత్ముఁడు పారాశర్య 575
విమ ఖుండగుటయు 493
విలయంబింద్రియము 353
విలుచుట నమ్మట 422
విధోత్పాతంబులకన్ 160
విశేషించి పురోహితుం 159
విశ్వసృజులను మునులచే 97
విషాద వివర్ణుండగుచు 2 5
విషానల సదృశంబులగు 118
విష్టుఁజూడ నీవు వేడుక 147
విష్టు ఒహువిధముల 484
విష్టు మయమగ్ని 102
వినాశాశుండై లజ్జా 238
వీడ్కొని చని జగతిం జరియించి 564
వీని నన్నింటి రిత్తవో విడిచి 17
వీరు పెద్దవారు వీరలు వినఁగట్టి 559
వీరె వస్తువులు విమానంబులతో 117
వీరోదారోగలీలన్ విదముఁడు 187
వీర్యవంతములగు వివిధ 79
వృద్ధక్షత్రంబు బుద్ధి 463
వెఁగోఁ తలనెత్తురొలుక 288
వెఱపనికి నాలిఁ జంప 432

వెడలిన నీవెవ్వెతవని 223
వెడలి సమరంబుసేయు 163
వెడలుమని తెరువుసూపిన 471
వెడవెడ యప్పలుకులు 12
వెనుఁబడు చిత్త వృత్తియును 50
వెనుక నరుగుచున్న 562
వెఱవునసూఁ తలనెత్తిల 232
వెఱవున లావును గలిగిన 193
వెలడునెడఁ దెలివితో 195
వెలివెలి వస్తువుల్ విడిచె 17
వెలుఁగుచుండెడి దీపంబు 327
వేఁట వేడుక నడవికి 516
వేగిన నామంత్రితుఁడై 605
వేదంబులకుం బ్రవర్తకుండు 597
వేదంబులు నిట్లుసెప్పు 12
వేదతాత్పర్య మారసి 443
వేదమాచారములఁ జెప్పు 421
వేదములవలన నాకు 486
వేదములుఁ దదంగములు 412
వేదములు డాంబికత్వా 435
వేదములు సాంఖ్యమును 595
వేదవిదుండగు విప్ర 286
వేదవేదాంగ సంవేది 319
వేదవ్యాసుఁడ రమ్మని 593
వేదవ్యాసు సుముఖత 601
వేదశాస్త్రపురాణ 500
వేదశాస్త్ర సరణి విడుచు 441
వేదసారంబు సత్యంబు 435
వేదాంతవిదు లనుమోదించు 318
వేదాంతవిదుఁడు దుర్లభు 346
వేదాదులైన సథముల 601
వేదాధ్యయనంబుఁ దదంగా 467
వేదితవ్యంబన విదితంబు 443
వేమఱు శత్రునిం 196
వేయేల సంభవించునె 115
వైదిక ధర్మచారి జన 19
వైరివధంబు నీకును 28
వైష్ణవియుఁ గల్మష 341
వ్యక్త మవ్యక్తము ను 354
వ్యక్తమునకుఁ బ్రభవం 386
వ్యక్తసత్తధార మవ్యక్త 346
వ్యక్తసత్తధారమవ్యక్త 346
వ్యవహారంబుద్ధి సర్వ 174
వ్రతచర్యయు భాగ్యం 74
వ్రతసమన్విత భూసుర 5
వ్యాకులతఁబొంది రూపలు 137
వ్యాపకుఁడు స్రష్టబ్రహ్మ 388
వ్యాపించి రోదసీకుహరా 380
వ్యాస మునినాథు 564
వ్రేఁగు పెద్దైనవోడ వారిధి 488

శ

శంతన నందనుఁడపర 123
శంతనసూను గౌరవము 94
శతమఖ కమలావాసా 310
శతశృంగుం డనియెను 185
శత్రుజనులు చెఱచుట 362
శమనిరతియు నాత్మ 40
శమము దమము లేమి 479
శమసంపద బ్రాహ్మణ 410
శరణముసొచ్చినం దగ 238
శరణాగత సంరక్షణ 251
శరణాగతుండ భక్తుఁడ 102
శరణాగతుఁ గాచియు 184
శరతల్పంబునఁ బొల్పు 122
శరతల్పగతుం డతఁడే 93
శరభ సింహోత్యుగ్ర 47
శరముల వలనను 118

శవంబు విడిచిపోవం 263
శాంత మానసుఁడైన 70
శాంతము ధర్మప్రచయం 412
శాంతి పరిష్ఠునకు 594
శాంతిమంతులైన సౌమ్యుల 381
శాంతుఁడవగు మని 567
శాంతుఁడుగాక నినాయుధ 130
శాకకణ మూలఫల 352
శాపప్రాప్తికి నోర్చి 50
శాపము గారణముగ 108
శారీర మానసములగు 312
శారీరస్థితికిఁ బ్రథమ 350
శాస్త్రతత్త్వ మెఱుంగక 466
శిరమున నర్ఘ్యపాత్ర 550
శిరమును నాభియు 492
శిలఁ బ్రెంపఁబోయి 120
శిల చేవమ్రాను దెప్పగ 68
శివకరము దపము 389
శివనారాయణ యచ్యుత 118
శివమును బరమబ్రహ్మము 615
శివుఁడవు నీవు జగములకు 446
శిశుజన మునిజన 280
శిశ్నము నుదరమును 398
శిలంబు మైత్రికరణ 271
శీలవంతులైన సిరి 221
శుకమతంబునం బంచమో 182
శుక్లమునకు మనసు 251
శుచియును హంసుఁడు 95
శూల ముద్గత నెత్తి 570
శైలాదులయందు నిట్లు 310
శోకప్రమదాది ద్వంద్వా 451
శోకశమ తృష్ణలకున్ 305
శోకాగ్నిదనికిన పొగయు 18
శౌచము కోధంబు సంతోష 310
శౌచాదిగుణము లెడలుట 318
శౌర్యమునకొ వృద్ధి 371
శౌర్యము సత్యంబును 218
శ్రద్ధయును బలంబు 324
శ్రద్ధరవితనయు సాత్త్వికి 415
శ్రద్ధవలయు మిథ్య 168
శ్రీ కరణనిపుణ 577
శ్రీ ధుర్యకరణ 191
శ్రీమంతుఁడును బల 261
శ్రీయును భూతియు 367
శ్రీవత్సము శూలాంకిత 452
శ్రీ శుచిశాధృతి కరణ 89
శ్రీ శ్రితపతస్థల 293
శ్రీ సంక్రామణ నిపుణ 1
శ్రీసంధాన ప్రౌఢదయా 503
శ్రుతము వాచారంబు 383
శ్రుతపరతయు గురు 566
శ్రుతివాక్యంబులు కర్మ 24
శ్రుతివిహిత కర్మజాత 13
శ్రోతకుఁ దనకుం 536
శ్వేతద్వీపంబునకుం 569
శ్వేతద్వీపంబున భవ 465
శ్వేతులు సింద్రియ 66

ష

షండునకు బిడ్డనిచ్చిన 68

స

సంగరంబునం జంపుట 33
సంతతోత్సాహవంతుఁడై 134
సంతసంబుతోడ 205
సంతోషంబున నేగిరి 443
సంతోషామృత సుఖత 443

సంపదలేమికి మది 561
సంప్రమోదమందు 560
సంపీతుండై సముచిత 608
సంపీతుండై సవిశేష 665
సంవగుప్తుఁడను మహా 42
సకల జంగమస్థావర 513
సకలదుఃఖ భేషజం 844
సకలధర్మ ప్రకారంబు 123
సకల భూతంబులకును 869
సకల రత్నపూర్ణ సర్వ 407
సకల లోకములను 537
సకలవర్ణ ధర్మసంకర 133
సగుణంబగుణంబగునే 522
సజ్జనులం దురాచార 815
సత్త్వగుణంబులు 531
సత్త్వమార్గాభి రతి 552
సత్త్వమునందుండి 583
సత్త్వరజస్తమోగుణ 531
సత్త్వరజస్తమోగుణ 503
సత్యంబు వలుకుట 202
సత్య క్షమాదమంబులు 864
సత్య ధర్మపరుండవగుటం 879
సత్యప్రకార ధర్మము 217
సత్యమ తపమును 322
సత్యమ బ్రహ్మము 312
సత్పాత్ర దానక్రియ 323
సత్యాదృతులగు గుణ 273
సదయమనీషఁ బంచ 538
సదోపవాసియు సదా 330
సద్వంశ జన్మంబు 19
సన్నిధిసేసి తపము 418
సన్మార్గమున రాజ్య 42
సమతయు దపము 272
సమదర్శియై యఖిల 473
సమదృష్టిని జాయియు 199
సమధిక నిరవద్య 189
సమయంబైనను గుసుమ 103
సమరము సాహసంబధిక 183
సముచితంబుగా నమ్మహా 279
సరకుసేయవను చనడ్డ 871
సరసాన్నముఁ బిణ్యాకము 814
సరిగా నెన్నుదు రార్యులు 11
సర్వజ్ఞుఁడగు పరాశర 579
సర్వమునందును దానన్ 99
సర్వ వర్ణాశ్రమములకు 159
సర్వసంకల్ప రహితుండై 406
సవినయంబునఁ దన 403
సాంఖ్యయోగ పరమ 593
సాంగ వేదవేదియగు 158
సాతులోనికటికి 282
సాత్యవతేయ డీఁ పరమ 655
సాదరవృత్తి సాధ్యుల 488
సారధ్యంబు వహింప 73
సారపుసిరి చేటు 193
సారమతిఁ బరికింపంగ 301
సారహీనములగు సంసార 12
సిత రక్తపీత నీలము 311
సిరిఁ బాసియును నొక్క 869
సిరిపెంపువఁగడు నొప్పెదు 873
సిరివిడచును బురుషుని 199
సుజనసంగతి కర్తవ్య 474
సుజనీవు సుప్రసన్నా 412
సుతవిరుద్ధ బ్రహ్మము 869
సుద్యమ్నుండను ధరణీ 28
సుమతిఁ ద్రైవర్ణికులకు 145
సుమహితమగు నీ 879
సురగురుఁడును శుక్రుం 20

సురతంబు గుప్తమగు 315
సురతటినీ పుణతమో 69
సురపతియుఁ దివిష్ట 290
సురపతి నిరవము 1406
సురపితృకోట్లం బూర్వా 9
సురపితృ పూజల 341
సురమకుట ఘటితరత్న 501
సురమునిసిద్ధ గణంబు 556
సురయక్ష గంధర్వ 614
సురలార్చిరి తూర్యం 46.
సురలును నసురులు 115
సురలు మునులు భయ 465
సురసంయమి గరుఁడోరగ 588
సుర సరిదాత్మజుతో 428
సులభమొ దుర్లభంబో 302
సులభామగు సంసృతి 541
సులభాభి ధానయగు 533
సువ్యక్త క్షేత్రంబున 97
సూర్యువలన బీజంబు 612
సృజయుం డుజ్జ్వల శ్రీ 54
సృష్టి తెఱంగు మున్నెఱిం 389
సేమపుఁదెరువొక్కటి 12
సైనికుల మనములు 194
సొమ్ముగోరిన యంతన 301
సోమార్కాగ్నిమయము 337
సౌమ్యు లసౌమ్యులభంగి 204
స్తవరాజం బనఁగముని 103
స్థల ముఖ్యులయ్యెడు 177
స్పర్శ సద్ధర్మమునకు 425
స్మయభయ దర్పితముఖిత 291
స్మృతియు సంప్రీతి 347
స్వజనంబులచేత 611
స్వతంత్రవై నీవుచేసిన 598
స్వస్థతయు దుఃస్థతయు 405
స్థావరముల జంగమ 397
స్థావరములు జంగమ 390
స్థావరములు జంగమ 334
స్నానకాలం బయ్యెనని 558
స్వాధ్యాయంబు దపంబు 389
స్వాప్నావస్థం బ్రకృతి 358
స్వామి కోపంబు 465
స్త్రీ పున్నపుంసకత్వము 320
స్ఫురిత విమానము మీఁద 256
స్నేహ సహవాసములు 539
స్రోతోవేగము పటుగతి 490

హ

హయ శిరోభాసితుండును 578
హర సురపతిమయ
హరిఫాలంబునఁ బుట్టి 142
హరియందేనుమనో 340
హరియాత్మ యెల్లవారికి 474
హరియుఁ బరాశరాత్ము 55
హరిసత్త్వాది గుణంబులు 490
హరి సహస్రశీర్షు 96
హరుఁడును సర్వమేధ 26
హరుఁడు బెట్టుగనవ్వె 278
హరునకు మ్రొక్కుమీ 472
హరునివలనఁ బడసి 137
హర్మ్యములనుండి పణ్య 73
హర్షంబును మానంబు 331
హస్తిమశకాంతరము 314
హలముసలధరుని 101

హింసలేక యునికి 559
హింసాదోషంబు గలుగు 16
హింసావిహారియైన 274
హితుఁడగుమంత్రిం 208
హిమవన్నగంబు పాదము 567
హీనప్రజ్ఞుఁడ కార్యము 259
హీనస్థానమున విభవ 371
హృదయవేదికయందు 405
హేతురహితుఁడ 339
హైహయుండు సుమిత్రు 224

BC1

AOUA 105B 153

మనము ఇండెంటెడ్ పుస్తకాల పంపిణీపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA105B153
పుస్తకం పేరు	కన్యాశుల్కము
తారీఖు	31 December 2025
ముందు లాట్	YES
వెనుక లాట్	YES
మొత్తం పేజీలు	569
పిల్ల పైజా పేజీలు	
ఖాళీ పేజీలు	C: 276618, BC:
లేని పేజీలు	71,72,
తయారు చేసినవి	
పేజీలు బదిలీచేసినవి	vedula
స్కాన్ చేసినవి	Nandini
పరీక్ష చేసినవి	SARANYA
పేజీలు పరిచూసినవి	
బైండింగు చేసినవి	
స్టాకింగు చేసినవి	
పరిస్థితి	9001)